అవినీతిపై 'యుక్తధార'

పైలట్ ప్రాజెక్టుగా ఏడు గ్రామాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పనులు, కొలతల్లో తేడా చూపి చేసిన పనులనే మళ్లీ చేసినట్లు బిల్లులు పెట్టేందుకు వీల్లేకుండా చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం యుక్తధార జియో స్పేషియల్ ప్లానింగ్ పోర్టల్ ద్వారా సర్వే చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ సిబ్బందికి దీనిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

■ రంపచోడవరం డివిజన్‌లో తొలుత ఏడు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా సర్వే చేపట్టారు. మారేడుబాబ (రాజవొమ్మంగి), ధాన్యంపాలెం (అడ్డతీగల), వై.రామవరం, ఆముదాలబంద (గంగవరం), డి.వెలమలకోట (రంపచోడవరం), ఇందుకూరుపేట (దేవీపట్నం), వేటుకూరు (మారేడుమిల్లి) గ్రామాలు ఎంపికైన వాటిలో ఉన్నాయి.

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనుల ప్రణాళికను ఇందుకు అనుగుణంగానే సిద్ధం చేస్తున్నారు. డివిజన్‌లో 52 మంది సాంకేతిక సిబ్బందికి శిక్షణ పూర్తయింది. ఒక్కో బ్యాచ్‌కు 5 నుంచి 15 మంది చొప్పున కాకినాడ జిల్లా సామర్లకోటలో శిక్షణ పొందారని అడ్డతీగల క్లస్టర్ ఏపీడీ రాంబాబు చెప్పారు.

ఉపాధి హామీ పథకంలో చేపట్టనున్న ప్రతి పనిని ప్రత్యేక యాప్‌తో సర్వే చేయనున్నారు. 50 మీటర్లకు ఒక ఫొటో తీసి.. పొడవు, వెడల్పు, లోతుల కొలతలను ఆటోమెటిక్ గూగుల్ ఎర్త్ మ్యాప్‌లతో గుర్తిస్తారు. వాటిని కంప్యూటర్‌లో నమోదు చేసి నిబంధనల ప్రకారం నిధులు మంజూరు చేస్తారు.

ఉపాధి పనులు చేస్తున్న శ్రామికులు

డే పాస్ గడువు నేటి నుంచి 24 గంటలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నం, విజయవాడ తదితర పట్టణాల్లో అమలులో ఉన్న ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ (డే పాస్) గడువును 24 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ప్రవీణ మంగళవారం తెలిపారు. పట్టణాల్లో పర్యాటకులు, సాధారణ ప్రయాణికులు ఈ టికెట్ తీసుకున్న సమయం నుంచి మరుసటి రోజు అదే సమయం వరకు నగర పరిధిలో ప్రయాణించవచ్చన్నారు. గతంలో ఈ టికెట్‌ను ఏ సమయంలో తీసుకున్నా.. రాత్రి 11.59 గంటల వరకే చెల్లుబాటు అయ్యేదని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు, బస్ స్టేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం

150 హోం స్టేలకు అనుమతి మంజూరు

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన ఉత్పత్తుల తయారీతో నిరుద్యోగ యువత, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ దినేష్‌కుమార్ చెప్పారు. పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లో రెండు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్‌గా మంగళవారం శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటైన సభలో కలెక్టర్ మాట్లాడుతూ.. పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో 15 ఎకరాల్లో రూ.11 కోట్లు, రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం ఎట్టపల్లి గ్రామంలో 25 ఎకరాల్లో రూ.13 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయని చెప్పారు. డుంబ్రిగుడలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ అవుట్‌లెట్‌ను ఐదు ఎకరాల్లో రూ.9 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఔత్సాహికులంతా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జిల్లాలో 150 హోం స్టేలకు అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు. రంపచోడవరం నియోజకవర్గంలో జీడిపిక్కల ఉత్పత్తి ఎక్కువగా ఉందని, ఎంఎస్‌ఎంఈ పార్కులో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే శిరీషాదేవి పేర్కొన్నారు. ఐటీడీఏ పీవో శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడారు. జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ గంగులయ్య, జిల్లా పారిశ్రామిక అధికారి రమణరావు పాల్గొన్నారు.

గంగవరం: ఏజెన్సీలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ చెప్పారు. ఏటిపల్లిలో ఏర్పాటు కానున్న ఎంఎస్‌ఎంఈ పార్కుకు సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటైన కార్యక్రమంలో ఏపీవో రమణ, ఎంపీపీ కృష్ణారెడ్డి, సర్పంచులు అక్కమ్మ, మల్లికార్జునరావు, కామరాజు, జడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

బాలికా.. భద్రం సుమా!

విద్యార్థినుల అదృశ్యంతో ఆందోళన

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

సంక్షేమ వసతిగృహాల నుంచి బాలబాలికలు తరచూ అదృశ్యమవుతుండటం పరిపాటిగా మారింది. మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అల్లూరి జిల్లాలో 210 గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలున్నాయి. సుమారు లక్ష మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో 60 వేల మంది బాలికలున్నారు. ఇటీవల వసతిగృహాల నుంచే బాలికలు అదృశ్యం అవుతున్నారు. ఇందుకు కారణం ఎవరన్నది పరిశీలిస్తే.. బాలబాలికలు, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల నిర్లక్ష్యమూ కనిపిస్తోంది.

1 గత నెల 31న గూడెంకొత్తవీధి మండలం రింతాడ బాలికల సంక్షేమ పాఠశాల వసతిగృహం నుంచి ముగ్గురు బాలికలు గోడ దూకి పారిపోయారు. వీరు ఆధార్ కార్డు చూపి ఆర్టీసీ బస్సులో విశాఖపట్నం వెళ్లారు. పాఠశాల సిబ్బంది, పోలీసులు వెంటనే స్పందించడంతో గంటల వ్యవధిలోనే వారి ఆచూకీ లభ్యమైంది.

2 చింతపల్లి మండలం వంగసార గిరిజన సంక్షేమ పాఠశాల వసతిగృహం నుంచి ఈ నెల 3న ఐదుగురు విద్యార్థినులు చెప్పకుండా బయటకు వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు గాలించి పట్టుకుని ఉపాధ్యాయులకు అప్పగించారు.

3 మారేడుమిల్లిలోని ఓ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన బాలిక చెప్పకుండా ఇంటికి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు తిరిగి పాఠశాలకు చేర్చడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

బాలికలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వంతులవారీ తంతు...

జిల్లాలో అధిక శాతం సంక్షేమ వసతిగృహాలకు పర్మినెంట్ వార్డెన్లు, వాచ్‌మెన్లు లేరు. అక్కడి సీనియర్ ఉపాధ్యాయులకు సంక్షేమాధికారి బాధ్యతలు అప్పగిస్తుంటారు. ఈ బాధ్యతలు ఏటా ఒకరు చొప్పున నిర్వహిస్తుంటారు. వారు బోధనతో పాటు హాస్టల్ వ్యవహారాలు చూడాల్సి ఉంటుంది. హాస్టల్ నిర్వహణ ఖర్చుతో కూడుకున్నది కావడం, సమయానికి బిల్లులు రాక కొందరు అధిక ఒత్తిడికి గురవుతున్నారు. బోధన, నిర్వహణ, పర్యవేక్షణలో కొంత నిర్లక్ష్యమూ కనిపిస్తోంది.

తల్లిదండ్రుల నిఘా అవసరమే..

వసతిగృహాల్లో పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులు వారిపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిదండ్రుల్లో చాలామంది నిరక్షరాస్యులు కావడంతో బాలలకు సరైన మార్గనిర్దేశం చేయలేకపోతున్నారు. వసతిగృహాల్లో అధికారులే చూసుకుంటారన్న ధీమా వారిలో ఉంది. పిల్లలు ఇంటికొస్తే ఉపాధ్యాయులకు చెప్పి వచ్చారా, లేదా అని అడగడం లేదు. ఈ పరిస్థితుల్లో బాలబాలికలు తాము ఇంటికెళ్లినా ఎవరూ అడగరన్న ధీమాతో చెప్పాపెట్టకుండా వచ్చేస్తున్నారు. వసతి గృహం నుంచి బయటకు వచ్చి ఇంటికి వెళ్తే ఇబ్బంది లేకున్నా.. మార్గమధ్యంలో ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. పిల్లలు ఏం చేస్తున్నారన్న దానిపై తల్లిదండ్రులూ ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన అవసరముంది.

ఒక్క నిమిషం ఆలోచించండి

వసతిగృహాల్లో ఉండే బాలికలు చదువు, ఆటలపై దృష్టిసారించాలి. వసతిగృహాల నుంచి బయటకు వెళ్లే ముందు ఒక్క నిమిషం ఆలోచించాలి. భవిష్యత్తును తీర్చిదిద్దుకునే క్రమంలో ఇలా చేయడం సరికాదని గుర్తించాలి. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో చదవాలి.
- నవ్‌జ్యోత్‌మిశ్రా, ఏఎస్పీ, చింతపల్లి

రెండు పూటలా హాజరుకు ఆదేశం

వసతిగృహాల బాలికలు చెప్పాపెట్టకుండా బయటకు వెళ్లడం బాధాకరం. విద్యార్థుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోజూ రెండుసార్లు హాజరు వేసి ఎవరైనా లేకపోతే వెంటనే తెలియజేయాలని ఆదేశించాం.
- పరిమళ, ఉప సంచాలకురాలు, పాడేరు

నేడు 11,598 గృహప్రవేశాలు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో 11,598 గృహాల ప్రారంభోత్సవాలు బుధవారం చేపట్టనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ చెప్పారు. అమరావతి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభిస్తారన్నారు. పాడేరు మండలం వంతాడపల్లి పంచాయతీ సప్పిపుట్టు, అరకులోయ మండలం కొత్తభల్లుగుడ పంచాయతీ సిమిలిగుడ, రంపచోడవరం పరిధిలోని అడ్డతీగలలో నియోజకవర్గ స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

సైకిల్ ర్యాలీకి శ్రీకారం నేడు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీ పోలీసులు చేపట్టనున్నారు. అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో బుధవారం నుంచి 25 రోజులపాటు ఈ ర్యాలీ సాగనుంది. యాత్రలో మాదక ద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరిస్తారు. ఈ యాత్రకు పాయకరావుపేట నుంచి శ్రీకారం చుట్టనున్నారు. హోంమంత్రి అనిత ర్యాలీని ప్రారంభిస్తారు. కలెక్టర్ విజయ్‌కృష్ణన్, డీఐజీ గోపీనాథ్, ఎస్పీ తుహిన్‌సిన్హా హాజరుకానున్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ర్యాలీ ముగియనుంది.

తగ్గనున్న ఉష్ణోగ్రతలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: రాబోయే అయిదు రోజులు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు తెలిపారు. పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు 31.8 సెల్సియస్ డిగ్రీల నుంచి 30.8, రాత్రి అత్యధిక ఉష్ణోగ్రతలు 22.8 నుంచి 21.6 డిగ్రీలకు తగ్గుతుందన్నారు.

మేఘ సోయగం

శీతాకాలం నేపథ్యంలో మన్యంలో ప్రకృతి అందాలు కట్టిపడేస్తున్నాయి. మంచు సోయగాలకు పర్యాటకులు మైమరిచిపోతున్నారు. పాడేరు నుంచి వంతాల వెళ్లే మార్గంలో కొండలన్నీ మంగళవారం ఉదయం మంచుతో నిండిపోయాయి. వంజంగి సమీపంలోని మేఘాలకొండ సందర్శనకు వచ్చిన వారంతా మేఘ సోయగాలను ఆస్వాదించారు. అరకులోయ సమీపంలోని మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ వద్ద పాల సముద్రాన్ని తలపించింది.
- న్యూస్‌టుడే, పాడేరు పట్టణం, అరకులోయ

అధికారులకో దండం.. మాకో బడి కావాలి

కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ జాజులబందలో పాఠశాలకు భవనం నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు మంగళవారం చేతులెత్తి దండం పెడుతూ విన్నవించారు. జాతీయ మానవ హక్కుల కమిషనర్ ఆదేశాలతో 2023లో కలెక్టర్ ఓ ఉపాధ్యాయుడిని ఇక్కడ నియమించారు. మాతృభూమి సేవా సంస్థ రేకుల షెడ్డు నిర్మించి పిల్లలకు పుస్తకాలు, బోర్డు ఏర్పాటు చేసింది. ఈ ఏడాది ఉపాధ్యాయుడిని నియమించకపోవడంతో స్థానికులే విద్యా వాలంటీరును ఏర్పాటు చేసుకున్నారు. భవనం మంజూరు చేస్తామన్నారే తప్ప.. ఆచరణకు నోచుకోలేదని సీపీఎం కార్యవర్గ సభ్యుడు గోవిందరావు చెప్పారు. సమస్యను ఎంఈవో రాంబాబు దృష్టికి తీసుకువెళ్లగా.. పాఠశాల మంజూరైందని, రెండు, మూడు రోజుల్లో జిల్లా విద్యాశాఖాధికారి ప్రారంభిస్తారని పేర్కొన్నారు.
- న్యూస్‌టుడే, కొయ్యూరు

చేతులు జోడించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆసుపత్రికొచ్చేందుకు గర్భిణి ససేమిరా

కొయ్యూరు, న్యూస్‌టుడే: నెలలు నిండిన గర్భిణిని ఆసుపత్రికి తీసుకొచ్చేందుకు వైద్య సిబ్బంది నానా పాట్లు పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బూదరాళ్ల పంచాయతీ గోధుమలంక గ్రామానికి చెందిన పాంగి మౌనిక నిండు గర్భిణి. ఈ నెల 9న ప్రసవం అవుతుందని వైద్యులు సూచించారు. ఆమె భర్తతో ఇటీవల బంధువుల ఇంటికి వెళ్లి మంగళవారం తిరిగి ఇంటికొచ్చారు. రాజేంద్రపాలెం పీహెచ్‌సీ హెచ్‌వీ భూలోక, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోత్స్న గోధుమలంక గ్రామానికి వెళ్లి ఆసుపత్రికి రావాలని మౌనిక, ఆమె భర్త కృష్ణను కోరారు. గ్రామ పెద్దలతో చెప్పించినా వారు వచ్చేందుకు సుముఖత చూపలేదు. పురిటినొప్పులు ప్రారంభమయ్యాక వస్తామని మొండికేశారు. ఆసుపత్రిలో భోజనం, వసతి సదుపాయం ఉందని ఎంత నచ్చజెప్పినా వినలేదు. మీరు రాకుంటే పోలీసులను తీసుకువస్తామని చెప్పడంతో బుధవారం తన భార్యను ఆసుపత్రికి తీసుకువస్తానని కృష్ణ చెప్పడంతో సిబ్బంది వెనుదిరిగారు. అనంతరం బూదరాళ్ల పంచాయతీ వంతమర్రిలో వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులిచ్చారు. పలువురు చిన్నారులకు టీకాలు వేశారు.

గర్భిణి, ఆమె భర్తతో మాట్లాడుతున్న హెచ్‌వీ భూలోక

పర్యాటక ప్రాంతాల్లో అప్రమత్తం

అరకులోయ, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో బాంబు పేలుళ్ల దృష్ట్యా పర్యాటక ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆంధ్రాఊటీ అరకులోయలో మంగళవారం ఎస్సై గోపాలరావు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అరకు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సామగ్రిని పరిశీలించారు. వాహనాలను తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను నమోదు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై చెప్పారు.

అరకు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సామగ్రిని తనిఖీ చేస్తున్న ఆర్పీఎఫ్ ఎస్సై గోపాలరావు, సిబ్బంది

మలుపుల్లో ముప్పుంది.. మేల్కోండి!

విశాఖపట్నం- అరకులోయ ఘాట్‌రోడ్డులో కొన్ని వృక్షాలు ఎప్పుడు కూలిపోతాయో అన్న స్థితిలో ఉండి.. ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. అనంతగిరి ఘాట్ రోడ్డులో ఆరో నంబరు మలుపు వద్ద ఓ భారీ వృక్షం మొత్తం ఎండిపోయి చెట్టు కొమ్మలు విరిగి రహదారిపై పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రా గుహలకు వెళ్లే మార్గంలో రైల్వే గేటు సమీపంలో కొండచరియ గత కొంతకాలంగా జారుతోంది. ఇటీవల తుపానుకు చాలావరకు కొంచరియపై ఉన్న మట్టి జారిపోయింది. ఈ ప్రదేశంలో ఉన్న ఓ భారీ వృక్షం కింద ఉన్న మట్టి జారిపోవడంతో ప్రస్తుతం వేర్లన్నీ బయటకు వచ్చి ఏ మాత్రం గాలి వీచినా కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. అసలే పర్యాటక సీజన్ కావడంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని అంతా ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి.. వీటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అనంతగిరి**

బొర్రా రహదారిలో రైల్వే గేటు సమీపంలో జారుతున్న మట్టిపెళ్లలు

వేడుక ఏదైనా అరకు కాఫీ వాడండి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మన అరకు కాఫీని అన్ని వేడుకల్లోనూ వినియోగించాలని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. నర్సీపట్నం మండలంలోని అమలాపురం స్వయం సహాయక సంఘానికి ప్రభుత్వం మంజూరు చేసిన అరకు కాఫీ స్టాల్‌ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. మన ప్రాంతంలో పండే కాఫీని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడి విమానాశ్రయంలో అరకు కాఫీ స్టాల్‌ను చూసినట్లు చెప్పారు. అనంతరం సతీమణి పద్మావతితో కలిసి కాఫీ రుచి చూశారు. ఫిల్టర్ కాఫీ ప్యాకెట్లు, తయారీ పరికరాలను కొనుగోలు చేశారు. నర్సీపట్నం మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ, జనసేన ఇన్‌ఛార్జి సూర్యచంద్ర, కౌన్సిలర్ రాజేష్, నేటివ్ అరకు కాఫీ సీఎండీ వర్మ, డైరెక్టర్ అనూష, వెలుగు డీపీఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభాపతి అయ్యన్న దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న నేటివ్ అరకు కాఫీ సీఎండీ వర్మ

(c) eenadu

లక్ష్య సాధనకు నిరంతర కృషి

పాడేరు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేపడుతున్న గ్రామీణ అనుసంధానం కార్యక్రమాన్ని మంగళవారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వీసీ, కలెక్టర్ దినేష్‌కుమార్ హాజరయ్యారు. 'గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు' అంశంపై వీసీ ప్రసంగించారు. మాతృభాషలో విద్యను అభ్యసించడంతో పాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా నిరంతరం సాధన చేయాలని సూచించారు. ఉన్నత విద్యలో బాలికల సంఖ్య తక్కువగా ఉంటుందని, దీనిని నివారించడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యతోపాటు కెరీర్ గైడెన్స్‌ను చిన్న వయస్సు నుంచి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్.. చిత్రంలో కలెక్టర్ దినేష్‌కుమార్ తదితరులు

విద్యార్థులకు అందించాలన్నారు. ఏయూ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజా శంకర్ నిత్య జీవితంలో ఔషధాలు భద్రపరిచే విధానం అంశంపై ప్రసంగించారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబ్బాయి మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా ఏయూ వీసీ స్వయంగా చొరవ తీసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఏయూ సీడీసీ డీన్ ఆచార్య టి.వెంకటకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులో ఈనెల 16న భగవాన్ బిర్సా ముండా విగ్రహావిష్కరణ చేయనున్నారు. చింతలవీధి కూడలిలోని జాతీయ రహదారికి సమీపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. మంగళవారం పలువురు అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఒడిశా సీఎం వచ్చే అవకాశం ఉండటంతో ఎస్పీ అమిత్ బర్దార్, ఇతర అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు

పాడేరు: జిల్లాలో సమయపాలన పాటించని సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఐటీడీఏ పీఓలు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో నిరుద్యోగ యువత సమాచారం సేకరించి. . వారికి అభిరుచి ఉన్న రంగాల్లో మండలాలవారీగా నైపుణ్య శిక్షణ ప్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ పీఓలు శ్రీపూజ, స్మరణ్‌రాజ్, సబ్ కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్ పాల్గొన్నారు.

చలితో చిన్నారులకు చేటు

నేటి నుంచి ఇంటింటా న్యుమోనియా పరీక్షలు

పాడేరు పట్టణం, నర్సీపట్నం, న్యూస్‌టుడే

» అనకాపల్లికి చెందిన 11 ఏళ్ల బాలుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడు. నడుస్తుంటే ఆయాసం వస్తోంది. మందులు వాడి తల్లిదండ్రులు మిన్నకుండిపోయారు. కొద్ది రోజులకు జ్వరం రావడంతో ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షించగా న్యుమోనియా అని తేలింది.

» కశింకోటకు చెందిన ఓ వ్యక్తి సిగరెట్లు ఎక్కువగా కాలుస్తున్నాడు. ఇతనికి తరచూ దగ్గు వస్తుండేది. నిర్లక్ష్యం చేయడంతో ఉపిరితిత్తులు దెబ్బతిని న్యుమోనియా బారిన పడ్డాడు. మార్టూరుకు చెందిన మహిళకు న్యుమోనియా సోకింది. క్రషర్ బుగ్గి, వాతావరణ కాలుష్యంతో పలువురు అనారోగ్యానికి గురవుతున్నారని పరిశీలనలో తేలింది.

పీహెచ్‌సీ వైద్యులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ వీరజ్యోతి

» చలికాలంలో చిన్నారులు తరచూ జలుబు, దగ్గుతో బాధపడుతుంటారు. శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుంటారు. ఈ సీజన్‌లో అప్రమత్తంగా లేకుంటే చిన్నారులు న్యుమోనియా గురయ్యే ప్రమాదముంది. గతేడాది జిల్లాలో 160 మంది ఈ వ్యాధి బారినపడ్డారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల్లో రోజూ 30 నుంచి 40 మంది తీవ్రమైన దగ్గు, ఆయాసం, ఊరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారే ఉంటున్నారు. ఈ వ్యాధి చిన్నారుల్లో అధికమవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ ఏడాది నవంబరు 12 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు సర్వే చేపట్టి రోగులను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

» జిల్లాలో 1,20,534 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారు. ఆరు నెలలు, 14 నెలలు, తొమ్మిదేళ్లలోపు వయసున్న చిన్నారులకు ఉచితంగా టీకాలు వేస్తారు. నేటి నుంచి ఇంటింటా సర్వే ప్రారంభంకానుంది. 1,467 మంది ఆశా కార్యకర్తలు ఒక్కొక్కరు తమ పరిధిలోని 1000 నుంచి 1500 ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించనున్నారు. శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్న చిన్నారులుంటే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తారని డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి చెప్పారు.

» కొవిడ్ అనంతరం చాలా మందిలో ఊపిరితిత్తుల సమస్యలు పెరుగుతున్నాయి. ఇది టీబీ, న్యుమోనియాకు దారితీస్తోంది. దగ్గు, ఆయాసం, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్యం అందించేలా ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మందులను అందుబాటులో ఉంచుతున్నాం. 50 ఏళ్లు దాటిన వారంతా ఈ టీకాలు వేయించుకుంటే మేలని డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణమూర్తినాయక్ పేర్కొన్నారు.

గంజాయి తరలింపు.. ఐదుగురి అరెస్టు

చీడికాడ, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి పల్నాడు జిల్లాకు గంజాయి తరలిస్తున్న ఐదుగుర్ని అనకాపల్లి జిల్లా చీడికాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారంతో మంగళవారం గదబురు వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. నాలుగు బైకుల్లో 18 కేజీల గంజాయితో వస్తున్న ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అల్లూరి జిల్లా పెదబయలు మండలానికి చెందిన ముగ్గురు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ఉన్నట్టు గుర్తించామని ఎస్సై పేర్కొన్నారు.

పట్టుబడిన గంజాయి, నిందితులతో పోలీసులు

చిరస్మరణీయుడు బిర్సా ముండా

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజనుల హక్కులు, చట్టాలతోపాటు భూముల కోసం పోరాటం చేసిన బిర్సా ముండాను గిరిజనులంతా గుర్తు పెట్టుకోవాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జన్ జాతీయ గౌరవ దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు ఉట్టిపడేలా 'మాక్ పార్లమెంటు'ను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటో తేదీ నుంచి 15 వరకు బిర్సా ముండా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 'మాక్ పార్లమెంటు' కార్యక్రమంలో రంపచోడవరం, అడ్డతీగల మండలాల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఏపీవో రమణ, డీడీ మల్లేశ్వరరావు, ఏటీడబ్ల్యూవో తులసీదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్‌లో ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, విద్యార్థులు

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తిదాయకమని ఏబీవీపీ రాష్ట్ర సహాయ సంయుక్త కార్యదర్శి సుబ్బారావు అన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా మంగళవారం పాడేరులో ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ.. ముండా ఆశయాల కోసం గిరిజన యువత, విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఆనంద్, జిల్లా ప్రముఖ్ ఎం.ఎం.ఎల్.పాత్రుడు, చింతపల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో ర్యాలీ చేపడుతున్న ఏబీవీపీ నాయకులు

కొనసాగిన శిక్షణ అధికారుల పర్యటన

వై.రామవరం, న్యూస్‌టుడే: వై.రామవరం మండలంలోని దాలిపాడు, యార్లగడ్డ పంచాయతీల్లో శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారుల పర్యటన మంగళవారం కొనసాగింది. స్థానిక ప్రజలు గ్రామాల్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. యార్లగడ్డ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం పాడైందని, నూతనంగా భవనాన్ని నిర్మించాలని కోరారు. దారవాడ, సులకమిడి, శేషరాయి గ్రామాలకు రోడ్లు నిర్మించాలని విన్నవించారు. దాలిపాడు పంచాయతీలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. అంతకు ముందు వై. రామవరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని ఎంపీడీవో బాపన్నదొర వారికి వివరించారు.

వై.రామవరంలో స్వచ్ఛభారత్‌లో శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు

లోక కల్యాణార్థం పాదయాత్ర

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వశాంతి, లోక కల్యాణార్థం భగవాన్ దామరాజు వెంకటరామ యోగేంద్రుల పీఠాధిపతి రామానందస్వామి పాదయాత్ర చేపడుతున్నారు. స్థానిక ముత్యాలమ్మ, రామాలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య తదితరులు స్వామిని కలిశారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు, జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట మండలాల మీదుగా ఈ పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు.

పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: పర్యాటక రంగాన్ని ప్రధాన వనరుగా మలుచుకుని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని మిషన్ తాజంగి అధ్యక్షుడు చెట్టి శంకర్ అన్నారు. తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని క్రీడా మైదానంలో మిషన్ తాజంగి సభ్యులు విలువిద్య(ఆర్చరీ) క్రీడను మంగళవారం పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానికంగా లభించే వెదురుతో తయారుచేసిన విల్లంబులు, బాణాలతో సాహస క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. దీనివల్ల స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మిషన్ తాజంగి సభ్యులు పాల్గొన్నారు.

విలువిద్య క్రీడను ప్రారంభిస్తున్న మిషన్ తాజంగి సభ్యులు

సీపీఆర్‌తో నిలిచిన ప్రాణం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: సీపీఆర్‌పై ప్రభుత్వం చేసిన ప్రచారం ఇప్పటికే ఎన్నో ప్రాణాలను కాపాడింది. తాజాగా వెంకంపాలెంలో మంగళవారం 'హెల్త్ అసిస్టెంట్' రత్తయ్య సమయస్ఫూర్తిగా వ్యవహరించి.. సీపీఆర్ ద్వారా బాలింత బందం కన్నమ్మ ప్రాణాలు కాపాడారు. రత్తయ్య బృందం ఇంటింటికి తిరుగుతూ గ్రామస్థుల ఆరోగ్యంపై ఆరా తీస్తుండగా.. కన్నమ్మ నీరసించి, అపస్మారక స్థితికి వెళ్లడం గమనించారు. కొన్ని నిమిషాలపాటు సీపీఆర్ చేసి.. నోటిద్వారా గాలిని పంపుతూ చేసిన ప్రయత్నం ఫలించి ఆమెలో కదలికలు వచ్చాయి. వెంటనే ఆటోలో రేఖపల్లి వైద్యశాలకు తీసుకొచ్చి వైద్యం అందించారు. రత్తయ్యను గ్రామస్థులు, వైద్య సిబ్బంది, అధికారులు అభినందించారు.

కన్నమ్మకు సీపీఆర్ చేస్తున్న రత్తయ్య

రహదారి నిర్మాణం పూర్తిచేయకపోతే ఆందోళన

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గెమ్మెలి పంచాయతీ గొడుగురాయి గ్రామంలో రహదారి నిర్మాణం పూర్తి చేయకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శన్‌పడాల్ అన్నారు. రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గిరిజనులు నిరసన చేపట్టారు. గత ప్రభుత్వంలో ఈ గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ. 49 లక్షలు మంజూరయ్యాయని, సగం పనులు చేసి వదిలేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో బీటీ రహదారి మంజూరైనా ప్రారంభించడం లేదన్నారు. గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

గొడుగురాయిలో నిరసన తెలుపుతున్న గిరిజన సంఘం నాయకులు, గ్రామస్థులు

కాఫీ కార్మికుల సమ్మె ఉద్ధృతం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. చింతపల్లిలో మంగళవారం కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. కూలి రేట్లు, పండ దరలు ఎప్పటినుంచి అమలు చేస్తారో స్పష్టత లేదని, రీజనల్ మేనేజర్‌కు పంపిన చామంతా గత ఏడాది ఒప్పందంలో తెలియజేశారని, ఇప్పటికీ అదే మాట చెబుతున్నారన్నారు. చాపగెడ్డ, లంకపాకలు, వంగసార, ఆర్వీనగర్ గ్రామాల్లో కాలనీలు శిథిలావస్థకు చేరాయని, వర్షం వస్తే కారిపోతున్నాయన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా పట్టించుకోకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. కాఫీతోట రక్షకు డివిజనల్ మేనేజర్లు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. సంఘ నాయకులు సుందర్రావు, రాజు, వెంకటేష్, కనకరాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాఫీ కార్మికులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్యపడాల్

అన్ని రంగాల్లోనూ రాణించాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో లక్ష్మీనారాయణ సూచించారు. వీఆర్‌పురంలోని ఉజ్వల్ కళా విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన కళాకృతులను పరిశీలించి ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నిర్వాహకులు సాదత్, కూటమి నాయకులు నరేశ్, సాయి, రాంబాబు, రామారావు, చంద్రశేఖర్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు ముస్తాబైన విద్యార్థినులు

నీటి సరఫరా పునరుద్ధరణ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాలకు తాగునీటిని అందించే సత్యసాయి రక్షిత తాగునీటి పథకం పైపులైన్లు తరచూ లీకవుతుండటంతో ప్రజలు అవస్థలు తప్పడం లేదు. కుట్రవాడ వద్ద పైపులైను లీకేజీ ఏర్పడడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. మంగళవారం సిబ్బంది మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరించారు.

కుట్రవాడ వద్ద పైపులైనుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఎట్టకేలకు పనులు ప్రారంభం

వాగును పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అన్నవరం వాగుపై ఎట్టకేలకు తాత్కాలిక రహదారి పనులను అధికారులు మంగళవారం ప్రారంభించారు. కొద్దినెలలుగా ఈ వాగుపై రహదారి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే శిరీషాదేవి జిల్లా అధికారులకు తెలిపారు. దీంతో వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభించారని తెదేపా మండల అధ్యక్షుడు బొర్రా నరేశ్, రంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యులు ముత్యాల రామారావు చెప్పారు. ఈ పనులను కూటమి నేతలు, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, శ్రీరామగిరి సర్పంచి సంతోశ్ వేర్వేరుగా పరిశీలించారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: లంబసింగి పంచాయతీ నూతిబంద నుంచి చెక్కరాయి బంద వరకు రూ.1.90 కోట్లతో రోడ్డు పనులకు ఐటీడీపీ మండల అధ్యక్షుడు మహేంద్ర, తెదేపా సీనియర్ నాయకులు కిముడు లక్ష్మయ్య శంకుస్థాపన చేశారు. గిరిజనులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సంస్కరణలకు ఆద్యుడు ఆజాద్

పాడేరు, న్యూస్‌టుడే: దేశ తొలి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి కృషి చేశారని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్, ఐటీడీఏ పీఓ శ్రీపూజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చింతూరులో ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

చింతూరు, న్యూస్‌టుడే: అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ రత్న మాణిక్యం చెప్పారు. విద్యా మంత్రిగా విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేపట్టారని కొనియాడారు. అధ్యాపకులు సాయికుమార్, శకుంతల, పద్మ, మౌనిక, ఆనంద్‌లు పాల్గొన్నారు.

కష్టపడే వారికే పట్టం

ఎటపాక, న్యూస్‌టుడే: తెదేపా అభివృద్ధికి కష్టపడిన నేతలు, కార్యకర్తలను గుర్తించి మంచి అవకాశాలు కల్పిస్తామని రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కొల్లిబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. లక్ష్మీపురంలో తెదేపా కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా పుల్లయ్యను సత్కరించారు. చింతూరు మండల అధ్యక్షులు జమాల్ ఖాన్, అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరావు, సొసైటీ ఛైర్మన్ మాచినేని రాజేష్, నాయకులు పాటి చలపతి రావు, వల్లభనేని చందు, పాయం దేవి, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెదేపా నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస యాదవ్ సూచించారు. రేఖపల్లి తెదేపా కార్యాలయంలో అధ్యక్షులు నరేశ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎస్టీ, బీసీ, ఎస్సీ, రైతు, మైనార్టీ మండల కమిటీల ఎన్నిక నిర్వహించారు. మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస యాదవ్

పిచ్చికుక్క స్వైరవిహారం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో మంగళవారం ఉదయం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. గ్రామంలో అయిదుగురిపై దాడిచేసింది. విచ్చలవిడిగా తిరుగుతూ కనిపించిన వారందరినీ కరిచింది. బాధితులంతా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకున్నారు. వీరిలో విద్యార్థులున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు పనుల పరిశీలన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ నిధులతో ముంజవరప్పాడు- కింద్రకాలనీ వరకు చేపడుతున్న తారురోడ్డు పనులను మంగళవారం ఎంపీపీ వెంకటలక్ష్మి పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రూ 6 లక్షల మండల ప్రజా పరిషత్తు నిధులతో రాజవొమ్మంగి శివాలయానికి, రూ 3.5 కోట్లతో ముంజవరప్పాడు-కింద్రకాలనీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

గంగవరం, న్యూస్‌టుడే: నెల్లిపూడిలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండోరోజు మంగళవారం ఉదయం నుంచి ఆలయంలో బుడ్డిగ సతీష్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి ప్రత్యేక భజన, కోలాటం కార్యక్రమం నిర్వహించారు. సీఆర్ఎల్‌టీ ఫౌండేషన్ ఛైర్మన్ సతీష్‌గౌడు, ఆలయ నిర్వాహకులు బుడ్డిగ నరసింహారావు గౌడు, శ్రీనివాసరావుగౌడు, రాంబాబుగౌడులు, కమిటీ సభ్యులు భానుస్వామి, అయ్యప్ప, దుర్గా, కామేశ్వరావు, లోవరాజు పాల్గొన్నారు.

HEALTH & CARE
గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి
టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255
9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే
ప్రతి ఆదివారం శెలవు

శక్తి యాప్‌తో మహిళలకు భద్రత

గంగవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని, దీనిపై అవగాహన అవసరమని అడ్డతీగల సీఐ నరసింహమూర్తి అన్నారు. గంగవరం ఎస్సై వెంకటేష్‌తో కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు మంగళవారం శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో అనర్థాలు వివరించారు. ఏఎస్సై మహర్షి, హెచ్ఎం శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్సైలు

పౌష్టికాహారం తప్పనిసరి

అడ్డతీగల, న్యూస్‌టుడే: గర్భిణులు సకాలంలో పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అడ్డతీగల సీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసన్న దేవి అన్నారు. స్థానిక సీహెచ్‌సీలో మంగళవారం ప్రధానమంత్రి మాతృవందన యోజనలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. రక్తశాతం తక్కువగా ఉన్న గర్భిణులను గుర్తించి.. పౌష్టికాహారంతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఐరన్ మాత్రలు సకాలంలో తీసుకోవాలన్నారు. కౌన్సిలర్ వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులతో మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

అగ్ని ప్రమాద బాధితులకు వితరణ

ఎటపాక, న్యూస్‌టుడే: నల్లకుంటలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. సర్వం కోల్పోయిన తెల్లం శ్రీను, తెల్లం సత్యరాజు కుటుంబసభ్యులను ఎటపాక ఎస్సై అప్పలరాజు మంగళవారం పరామర్శించారు. రూ.5 వేలు, 25 కేజీల చొప్పున బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు అందించారు.

బాధితులకు నగదు, వస్తువులు అందజేస్తున్న ఎస్సై అప్పలరాజు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: సీతంపేటలో అగ్ని ప్రమాద బాధితులు ముత్యాల జయలక్ష్మి, కోట్ల రమణయ్య కుటుంబాలకు కూనవరం మాంటిస్సోరీ హైస్కూల్ నిర్వాహకులు విక్కీసింగ్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసరాలు, దుస్తులు, రూ. 3157 చొప్పున ఆర్థిక సాయం అందించారు. గ్రామస్థులు అభినందించారు.

అర్హులందరికీ ఉపాధి పనులు

అడ్డతీగల, న్యూస్‌టుడే: దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని అడ్డతీగల ఎంపీడీవో ఏవీవీ కుమార్ సూచించారు. తిమ్మాపురం, అడ్డతీగల పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పనుల కొలతలు శ్రామికులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ ఈ-శ్రమ్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏపీవో చిరంజీవి రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి శ్రామికులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కుమార్

గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వొద్దు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జి. కరుణ సూచించారు. పెదవలస దిగువవీధిలో తాగునీటి కోసం స్థానిక మహిళలు ఊటగెడ్డకు వెళ్లడంపై మంగళవారం 'పేరుకే పథకం.. ఊటనీరే ఆధారం' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన డీఈఈ, ఏఈఈ కళ్యాణ్‌తో కలసి మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. సమస్యను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ.. పెదవలసలో 10 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు నుంచి ఈ గ్రామానికి పైపులైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ కారణాలతో ఆ పైపులు జామ్ అయ్యాయని తెలిపారు. వాటిని బాగు చేయించి ట్యాపులు ఏర్పాటు చేసి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, గిరిజనులు పాల్గొన్నారు.

పెదవలస దిగువవీధి గిరిజనులతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కరుణ, ఏఈఈ కళ్యాణ్

స్పందనకు వందనం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నామని గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ సునీల్‌కుమార్ అన్నారు. దోడిపుట్టు, రామ్‌పుట్టు, లబ్బూరు, బరడ, దారెల గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి నీటి పథకాలను పరిశీలించారు. సౌర విద్యుత్తు నీటి పథకాల నిర్మాణాలను చూశారు. పక్షంలో సౌర విద్యుత్తు పథకం ద్వారా గ్రామాల్లో నీటి సరఫరా చేపడతామని తెలిపారు. దారెల గ్రామంలో కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. లబ్బూరు గ్రామంలో ఏకలవ్య పాఠశాలలో నీటి ఎద్దడి నివారణకు సాంకేతిక సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రొంపల్లి పంచాయతీ దబ్బలపాడు గ్రామానికి రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి రహదారి నిర్మించాలి. – సింహాచలం, రాముడు, గ్రామస్థులు, ✓: రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తాం. – చిరంజీవి, సర్పంచి

వీధిదీపాలకు మరమ్మతు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: స్పందనకు వందనం మారేడుమిల్లిలో వీధిదీపాలకు ఎట్టకేలకు పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. బోదులూరు వెళ్లే రహదారిలో వీధిదీపాలు గత కొంతకాలంగా నిత్యం వెలుగుతూనే ఉంటున్నాయి. దీనిపై ఈనెల రెండున 'ఈనాడు'లో 'మేమున్నాం...మీకుతోడుగా...!' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి ఎట్టకేలకు స్పందించిన పంచాయతీ సిబ్బంది మంగళవారం మరమ్మతులు చేపట్టారు.

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో మండల పరిషత్తు సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్లు పూర్తిగా శిథిలస్థితికి చేరాయి. మరమ్మతులు చేయించాలి. – కృష్ణ, మారేడుమిల్లి, ✓: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – రవికిశోర్, ఎంపీడీవో

రహ 'దారుణాలు'

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలో ప్రధాన రహదారులు ఛిద్రంగా తయారయ్యాయి. పాడేరు, డుడుమ మార్గంలో బంగారుమెట్ట నుంచి సిత్రాయిపుట్టు వరకు రోడ్డు దయనీయంగా మారింది. విస్తరణ, మరమ్మతులు చేయకపోవడంతో రోడ్డు మధ్యలో పడిన గుంతలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. సంపంగిపుట్టు నుంచి కుజబంగి వరకు రోడ్డు విస్తరించిన అధికారులు.. తమరాడ, అడుగులపుట్టు, కుజబంగి సమీపంలో ఐదు చోట్ల పనులు చేపట్టలేదు. ఆ ప్రదేశాల్లో గుంతల్లో నీరు చేరి.. వాహనచోదకులు అవస్థలకు గురవుతున్నారు.

కుజబంగి, కుమడ రోడ్డు మధ్యలో గుంతలు

డుడుమ మార్గంలో సంపంగిపుట్టు వద్ద ఇలా..

▼ కుజబంగి కూడలి నుంచి బంగారుమెట్ట, రూఢకోట, కుమడ, బూసీపుట్టు వరకు రోడ్డు దారుణంగా తయారైంది. కుజబంగి కూడలి నుంచి రూఢకోట వరకు 11 కి.మీ.ల పొడవునా రాళ్లు తేలి, గుంతలు పడి రాకపోకలకు అంతరాయంగా మారింది. పెద్దాపుట్టు, గోమంగి ఘాటీలోని మలుపుల వద్ద రాళ్లు తేలి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉగ్రగరువు, పర్రెడ కూడలి వద్ద గుంతలు వరద నీటితో నిండి దర్శనమిస్తున్నాయి.

రోడ్డు మధ్యలో చెరువు

ముంచంగిపుట్టు నుంచి కరిముఖిపుట్టు, కుమడ వెళ్లే ప్రధాన రహదారిలో నందిమెట్ట సమీపంలో వంతెనకు ఆనుకుని పడిన గుంత నిత్యం నీటితో నిండి చెరువును తలపిస్తోంది. డేగలపుట్టు వద్ద గుంతలు ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. కరిముఖిపుట్టు, కుమడ, బాబుసాల, బూసీపుట్టు, జామిగుడ, ఇంజరి, గిన్నెలకోట పంచాయతీలకు చెందిన 80 గ్రామాలకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

సర్వసభ్య సమావేశం రేపు

కూనవరం, న్యూస్‌టుడే: ఈనెల 13న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగన్నాథరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తగు సమాచారంతో హాజరవ్వాలన్నారు.

సీఐగా సుధాకర్ బాధ్యతల స్వీకరణ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి సీఐగా బి. సుధాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన వరప్రసాద్ విశాఖ నగరానికి బదిలీ కావడంతో ఆ స్థానంలో విజయనగరంలో పనిచేస్తున్న సుధాకర్‌ను నియమించారు. అన్నివర్గాల సహకారంతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

బొర్రాగుహలు.. భలేభలే!

మన్యంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రాగుహలకు పర్యాటకుల తాకిడి పెరిగింది. వరుసగా సెలవులు రావడం, కార్తిక మాసం కావడంతో అధిక సంఖ్యలో సందర్శకులు ఇక్కడకు తరలివస్తున్నారు. ఇక్కడ వనసమారాధనలు జరుపుకొంటున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 2,500 మంది సందర్శించారని, గుహలకు రూ.3 లక్షల ఆదాయం చేకూరిందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. – అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

తుప్పలతో తిప్పలు

డుంబ్రిగుడ మండల పరిధిలోని బురదగెడ్డ మలుపులో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుప్పలతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అరకు- పాడేరు ప్రధాన రహదారి నిత్యం రద్దీ ఉంటోంది. ఈ తుప్పలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తుప్పలను తొలగించి ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

విశ్రాంతి భవనం.. వినియోగానికి దూరం!

పాడేరు నుంచి పెదబయలు, ముంచంగిపుట్టు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రయాణికుల విశ్రాంతి నిలయాలు శిథిలమై వినియోగానికి దూరంగా ఉన్నాయి. గంపరాయి, గలగండలో పైకప్పులు పోయాయి. ఈదులపుట్టు, బంగారుమెట్ట, మంగబంద, అరడకోట తదితర చోట్ల దారుణంగా తయారయ్యాయి. ప్రతి పంచాయతీలో ఈ విశ్రాంతి నిలయాలను బాగు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

పట్టించుకోక పాట్లు!

గిరిజన సహకార సంస్థ ద్వారా నడుస్తున్న నిత్యావసర సరకుల విక్రయశాలలు శిథిలావస్థకు చేరాయి. ప్రతినెలా సరకుల పంపిణీకి నిర్వాహకులకు పాట్లు తప్పడం లేదు. దశాబ్దాలుగా భవనాలు శిథిలావస్థకు చేరినా పట్టించుకునే నాథుడు కరవయ్యాడు. అద్దె భవనాల్లో సరకులు పంపిణీ చేయాల్సి వస్తోంది. లైగండలో విక్రయశాల శిథిలావస్థకు చేరడంతో స్థానికులు ఇలా పశువులశాలగా వినియోగించుకుంటున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

శిక్షణ తరగతులు 15 నుంచి

చింతపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 15, 16 తేదీల్లో గ్రామీణ విలేకరులకు చింతపల్లి కేంద్రంగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీతామహలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి సమావేశ మందిరంలో ఈ తరగతులు నిర్వహిస్తారన్నారు. ముఖ్య అతిథిగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన సీనియర్ పాత్రికేయులు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.

కాఫీ కార్మికుడిపై దాడి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కాఫీ ఎస్టేట్ అసిస్టెంట్ వెంకటేష్‌పై పండ్ల దొంగలు దాడి చేసి గాయపరిచారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ తెలిపారు. చెరుకుంపాకలు వద్ద సోమవారం రాత్రి 11 గంటల సమయంలో నలుగురు దొంగలు తోటలో ప్రవేశించి నాలుగు కవర్లలో 100 కేజీల కాఫీపండ్లను ఏరుకుని వెళ్తుండగా.. తోటలను పరిశీలించడానికి వెళ్లిన వెంకటేష్‌పై రాళ్లతో దాడి చేశారన్నారు. సమ్మెలో ఉన్నా తోటల రక్షణకు వెళ్లాడని, దొంగలు దాడి చేశారన్నారు. కుడిభుజానికి గాయమైనా యాజమాన్యం పట్టించుకోలేదని, వైద్యసహాయం చేయాలని పేర్కొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవం 26న

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఈ నెల 26న ఘనంగా జరుపుకోవాలని దళిత నాయకుడు మాదే రామచంద్రరావు పిలుపునిచ్చారు. రంపచోడవరంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ముందుగా స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పాఠ్యాంశాల్లో భారత రాజ్యాంగం అంశాన్ని చేర్చాలన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి

జి.మాడుగుల: పీఎం జన్‌మన్ గృహ నిర్మాణ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని గిరిజన ఐక్యవేదిక నాయకుడు వెంకటరమణ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన అదనపు నిధులను మంజూరు చేయాలన్నారు. జి.మాడుగుల ఏఈకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. గిరిజన ఐక్యవేదిక మండల నాయకులు ప్రవీణ్, బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.

భోజనం పెట్టకపోయినా ఫిర్యాదు చేయరా?

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వీఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వరుస పరిణామాలపై అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయడంలేదని తెదేపా, జనసేన మండల అధ్యక్షులు బి.నరేష్, ఎం.సాయికృష్ణ ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠశాలలో భోజనశాల, ముడిసరకుల నిల్వలను మంగళవారం వారు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు అజయ్‌తో మాట్లాడారు. కొందరు విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టకపోయినా, కోడిగుడ్లు బయటకు తరలిపోతున్నా ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. కొందరు విద్యార్థులు తమ సమస్యలను నాయకులకు వివరించారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

అరకులోయ, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తవుతాయని ఈగల్ బృందం సీఐ రవికుమార్ పేర్కొన్నారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందడుగు వేయాలన్నారు. గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతోనే కూడిన ప్రణాళికతోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటామని పాడేరు ఈగల్ విభాగం సీఐ రమేష్ రుద్ర అన్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ విభాగం ఆధ్వర్యంలో అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలతో అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత లక్ష్యాల సాధనలో విద్యార్థి దశ కీలకమని పేర్కొన్నారు. విద్యార్థినులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ చలపతిరావు, ఎస్ఐ పీఎస్ రవికుమార్, అరకు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అరకులోయలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి, నాటుసారా తదితర మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై గిరిజనులకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని ఈగల్ విభాగం పోలీస్ అధికారి ఎలీషా అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశమయ్యారు. సూపర్‌వైజర్లు సౌజన్య, జయభారతి, తులసి, లక్ష్మి పాల్గొన్నారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: స్థానిక సీడీపీవో కార్యాలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యాన పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ ధర్మ మాట్లాడుతూ.. గిరిజనులు గంజాయికి బదులు ప్రత్యామ్నాయ పంటలు పండించాలన్నారు. సీడీపీవో ఎస్తేరురాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లిలో గోడప్రతులు ప్రదర్శిస్తున్న సీడీపీవో శ్రీదేవి, పోలీసులు

ధారకొండ మండల ఏర్పాటుకు వినతి

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి మండల సాధన కమిటీ కోరింది. కమిటీ అధ్యక్షుడు శోభ జగన్ ఆధ్వర్యంలో బృందం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. ధారకొండ మండలంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. నాయకులు ధర్మారావు, రాంబాబు, సుందర్‌రావు, బాబ్, రాజు, పాంగి దుర్గో తదితరులు పాల్గొన్నారు.

గోమంగి మండలంతోనే అభివృద్ధి

పెదబయలు, న్యూస్‌టుడే: గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటుతోనే మారుమూల పంచాయతీల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గోమంగి మండలం ఏర్పాటు డిమాండ్ గత 35 ఏళ్లుగా ఉద్యమాలు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వం మండలాల పునర్విభజన వేగవంతం చేయాలని కోరారు.

మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం అందజేస్తున్న మండల సాధన కమిటీ నాయకులు

పకడ్బందీగా ఓటర్ల జాబితాల తయారీ

పెదబయలులో ఓటర్లతో మాట్లాడుతున్న ఆర్డీవో లోకేశ్వరరావు

అరకులోయ, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించాలని ఆర్డీవో లోకేశ్వరరావు ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సీనియర్ సిటిజన్లకు సంబంధించి సర్వే పూర్తి చేయాలన్నారు. బూత్‌వారీగా ఆయా ఓటర్లని గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదికని సిద్ధం చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎటువంటి అవకతవకలకు చోటులేకుండా జాబితాలను పునఃపరిశీలన చేయాలన్నారు. అనంతరం పెదబయలు, జోసుబెడ గ్రామాలను సందర్శించి ఓటర్లతో మాట్లాడారు. తహసీల్దార్ కుమారస్వామి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పద్దెనిమిదేళ్లు నిండిన యువతీ యువకులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దారు శంకరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం బూత్‌లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటు రెండుచోట్ల ఉన్నవారు ఒకటి రద్దు చేసుకోవాలన్నారు. డీటీ బాలరాజు, ఆర్ఐ కృష్ణమూర్తి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు శంకరరావు

సందడిగా కార్తిక వనసమారాధన

కృష్ణాపురం వనవిహారివద్ద వనసమారాధనలో పశుసంవర్ధకశాఖ అధికారులు, సిబ్బంది

చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో కార్తిక వనసమారాధన కార్యక్రమాలను పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఇటీవల అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం కృష్ణాపురం పైనస్ తోటల్లోని వనవిహారి వద్ద అటవీశాఖ అధికారులు వనసమారాధనకు ఏర్పాటు చేశారు. జిల్లాలోని పశుసంవర్ధకశాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతా కలిసి ఆటపాటలు, విందు భోజనాలతో సందడి చేశారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జయరాజు, చింతపల్లి ఏడీ చంద్రశేఖర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

గిరిజన విద్యాభివృద్ధికి కృషి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గిరిజన విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఎమ్మెల్యే మత్స్యలింగం అన్నారు. స్థానిక బాలికలు, బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. అంతకుముందు స్థానిక కిడారి సామాజిక భవన ప్రాంగణంలో పోతంగి పంచాయతీ యువజన విభాగం అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యాన సమావేశం జరిగింది. వ్యక్తిగత ప్రయోజనాలు మానుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీకి యువత కీలకమన్నారు. ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు చాణక్య, సర్పంచి వెంకటరావు, ఉప ఎంపీపీ ఆనందరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరాములు, నాయకులు అశోక్, సింహాచలం, జగ్గునాయుడు, విజయదశమి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే మత్స్యలింగం

కనీస వేతనాల అమల్లో విఫలం

దేవీపట్నం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ పేర్కొన్నారు. ఇందుకూరుపేట సత్యసాయి తాగునీటి పంపు హౌస్ వద్ద మంగళవారం సీఐటీయూ రెండో మండల మహాసభను పోశమ్మ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సీనియర్ నాయకురాలు రాధమ్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా వెంకటరెడ్డి, కో కన్వీనర్‌గా నరసింహాతోపాటు మరో 25 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. వాణిశ్రీ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం అమలుచేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శాంతిరాజు, రామలక్ష్మి, గంగాభవాని, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

గిరిజనులకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజనులకు ఉచితంగా కంటివైద్య పరీక్షలతోపాటు అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డీసీహెచ్ఎస్ డాక్టర్ నీలవేణి తెలిపారు. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో జిల్లా అంధత్వ నివారణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం గిరిజనులకు కంటి పరీక్షలు చేశారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విశ్వేశ్వరనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 67 మంది రోగులకు కంటి వైద్యనిపుణులు డాక్టర్ అనూష పరీక్షలు చేశారు. వారిలో 38 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి శస్త్రచికిత్సల కోసం విశాఖలోని అనిల్‌నీరుకొండ ఆసుపత్రికి తరలించారు. రోగులకు ఉచిత రవాణా, భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఆప్తాలిక్ సహాయకులు రమణబాబు పాల్గొన్నారు.

మహిళకు కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

బాధిత కుటుంబానికి బాసట

కొయ్యూరు, న్యూస్‌టుడే: బకులూరు గ్రామానికి చెందిన ఆర్.దేముడు ఇల్లు గత వారంలో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది. బాధిత కుటుంబానికి 40 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు, దుస్తులు, కొంత నగదును స్థానిక జనసేన నేతలు కె.దేవుడు, పి.రాంప్రసాద్ అందించారు. గ్రామపెద్దలు గోవింద్, బద్రి, చిన్నబ్బాయి, వీరస్వామి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ వసుధ అధ్యక్షతన ఐక్యూఏసీ కోఆర్డినేటర్ చక్రవర్తి పర్యవేక్షణలో 'మెంటల్ హెల్త్' అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. రాజమహేంద్రవరానికి చెందిన సైక్రియాట్రిస్టు డాక్టరు కర్రి రామారెడ్డి మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న విద్యార్థిని

అందరూ ఒక్కటయ్యారు.. అవస్థలు తీర్చుకున్నారు!

గుర్రాలగొంది రోడ్డును బాగు చేస్తున్న గిరిజనులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జీకేవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని గుర్రాలగొంది గ్రామం ప్రధాన రహదారికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది మట్టిరోడ్డు కావడంతో గోతులు, కోతకు గురై రాకపోకలు సాగించేందుకు వీలులేకుండా మారింది. అత్యవసర వైద్యం కోసం చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని గుర్తించిన స్థానికులు.. ఇంటికి రూ. వెయ్యి చొప్పున చందా వేసుకుని రూ. 70 వేలు సమకూర్చుకున్నారు. ఆ నిధులతో రోడ్డు మరమ్మతు పనులు మంగళవారం ప్రారంభించారు. అధికారులు స్పందించి తారురోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానిక వార్డు సభ్యుడు పాల్సు కోరారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: గిరిజనులు శ్రమదానంతో 8 కిలోమీటర్ల రహదారిని బాగు చేసుకున్నారు. మండలంలోని మత్స్యపురం పంచాయతీ మత్స్యపురం నుంచి బురుగుల మీదుగా దాదాపు 15 గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్డు వర్షాలకు కోతకు గురైంది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయంగా మారింది. హుకుంపేట మండలంలోని 10, అనంతగిరి మండలంలోని 5 గ్రామాలకు ఈ రహదారే ప్రధానం. దీంతో పెదబురుగుల గ్రామంలో 70 కుటుంబాలు ఇంటికి రూ.200 చొప్పున చందాలు వసూలు చేసుకొని 8 కిలోమీటర్ల మేర మట్టిరోడ్డును బాగు చేసుకున్నారు. ప్రభుత్వం స్పందించి శాశ్వత రహదారి నిర్మించాలని కోరారు.

పెదబురుగుల వెళ్లే రహదారికి మరమ్మతులు చేస్తున్న స్థానికులు

పార్క్ పేరుతో అభివృద్ధి నిలిపేస్తారా?

ఆకూరులో గిరిజనుల ఆందోళన

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాపికొండల అభయారణ్యం పేరుతో నేషనల్ పార్క్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆకూరు పంచాయతీ గిరిజనులు డిమాండ్ చేశారు. ఈమేరకు పంచాయతీ పరిధిలోని ఆకూరు, కొయ్యలగూడెం, యార్లమామిడి, లంకపాకలు, కింటుకూరు, ఈతపల్లి గ్రామాలకు చెందిన గిరిజనులు మంగళవారం అత్యవసరంగా సమావేశమై తీర్మానం చేశారు. వారు మాట్లాడుతూ.. నేషనల్ పార్క్ పేరుతో తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిపివేశారని, తమను గ్రామాల నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ పార్క్ ఏర్పాటుతో దేవీపట్నం, రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల్లో పలు గ్రామాల గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. సర్పంచి సరస్వతి, ఉప సర్పంచి పద్మ, మాజీ ఎంపీపీ మాధవరెడ్డి, భాస్కరరావు, కన్నమ్మ, జగ్గాయమ్మ, బాపిరెడ్డి, రామకృష్ణారెడ్డి, అబ్బాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

రంపచోడవరం, గంగవరం, దేవీపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ కమిషనర్(పరీక్షలు) శశికుమార్ ఆదేశించారు. రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత, గిరిజన సంక్షేమ గురుకుల బాలికల, ముసురుమిల్లి ఆశ్రమ బాలుర, గంగవరంలోని ఆశ్రమ బాలికోన్నత, బాలుర ఉన్నత, దామనపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల, ఇందుకూరుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంఈవోలు లక్ష్మీశ్రీనివాస్, నరసింహారావు, ముత్యాలరావు, చిన్నబాబుదొర, టి.మల్లేశ్వరరావు, బాలుదొర, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, రూన్సీరాణి పాల్గొన్నారు.

రంపచోడవరం పాఠశాలను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్

బాధ్యులపై చర్యలు తీసుకోండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఎల్‌టీఆర్‌పీ కేసులు నడుస్తున్న భూముల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు, గిరిజనేతరులు దౌర్జన్యాలు చేయడం దారుణమని, వీరిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కోరారు. గంగవరం మండలం రాజంపాలెం గ్రామానికి చెందిన కొంతమంది కేసుల్లో ఉన్న భూముల వద్దకు వచ్చి అవి తమవని దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. మంగళవారం రంపచోడవరంలో ఆర్డీవో అంబేడ్కర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సంఘ నేతలు ప్రదీప్‌కుమార్‌దొర, ప్రసాద్, శివరామకృష్ణ, జోగిరాజు, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఐకానిక్ టవర్ల కోర్ వాల్స్ నిర్మాణంపై నిపుణుల సూచనలు

అమరావతిలో పర్యటించిన బృందం

కోర్ వాల్‌ను పరిశీలించేందుకు వెళ్తున్న నిపుణులు, గుత్త సంస్థల ప్రతినిధులు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - తుళ్లూరు: రాజధానిలో కీలకమైన ఐకానిక్ టవర్లలోని కోర్ వాల్స్‌కు సంబంధించి నిర్మాణ పనులు ఎలా చేపట్టాలన్న దానిపై నిపుణుల బృందం దిశా నిర్దేశం చేసింది. ఐదు టవర్లను మంగళవారం నిపుణుల బృందం పరిశీలించింది. ఐఐటీ మద్రాసు సివిల్ ఇంజినీరింగ్ విభాగం సూచనల మేరకు పర్యటించిన బృందం ఒక్కో టవర్‌ను గంటల పాటు క్షుణ్ణంగా తనిఖీ చేసింది. తదుపరి నిర్మాణ పనులను ఎలా చేపట్టాలనే దానిపై పలు సూచనలు చేసింది. ఇదే నెలలో కిందట ఐఐటీ మద్రాసుకు చెందిన బృందం టవర్లను పరిశీలించింది. స్ట్రిడెంట్ టెక్నాలజీస్ ఛైర్మన్ కేపీఎస్ జయసింహ, బ్యూరో హెప్పాల్డ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సంజయ్ షిర్కెలతో కూడిన బృందం.. జీఏడీ, హెచ్ఓడీ టవర్లను పరిశీలించింది. ఐదేళ్ల కిందట ఆగిన కోర్ వాల్ నిర్మాణాలను ఎలా కొనసాగించాలి? అన్న దానిపై స్పష్టత ఇచ్చారు. ఇసుక రాఫ్ట్‌ను బలోపేతం చేసేందుకు మూడు రకాల పద్ధతులను ఆచరించవచ్చని సీఆర్‌డీఏ, ఎల్ అండ్ టి, షాపూర్జీ పల్లోంజీ, ఎన్‌సీసీ ప్రతినిధులకు సూచించారు. సవివరంగా డిజైన్లను త్వరలో అందిస్తామన్నారు. పరిశీలన అనంతరం సాయంత్రం రాయపూడిలోని సీఆర్‌డీఏ కేంద్ర కార్యాలయంలో కమిషనర్ కన్నబాబును కలిశారు. నిర్మాణాల పటిష్టతకు ఢోకా లేదనీ, కష్టర్ల విషయంలో పాటించాల్సిన సూచనల గురించి వివరించారు.

పెరిగిన కృష్ణా వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఉదయం ఆరు గంటలకు ఎగువ నుంచి 23,695 క్యూసెక్కులు వచ్చింది. 14,500 క్యూసెక్కులను సముద్రంలోకి, 9,195 క్యూసెక్కులను కృష్ణా డెల్టాకు విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటలకు ఎగువ నుంచి 53,780 క్యూసెక్కుల వరద వచ్చింది. 60 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. మిగతా 10 గేట్లు మూసి ఉన్నాయి. 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. పంట కాల్వలకు నీటిని పెంచి 10,280 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 6,034, గుంటూరు ఛానల్‌కు 226 క్యూసెక్కులు విడుదల చేశారు.

వర్సిటీ నిధులు.. విగ్రహాలపాలు

ఏఎన్‌యూలో బాగోతం

ఈనాడు – అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలకు రూ.30 లక్షల నిధులు వృథా అయ్యాయి. విగ్రహాల పేరుతో చేసిన వ్యయం ఎందుకూ కొరగాకుండా పోయింది. నాటి అధికారులు తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ ఏఎన్‌యూను శాపంగా వెంటాడుతున్నాయి.

ఏం జరిగిందంటే.....

వర్సిటీ ప్రాంగణంలో రూ.30 లక్షల పైబడి వ్యయంతో 80 విగ్రహాలను ఏర్పాటు చేయాలని గత వీసీ నిర్ణయించారు. ప్రముఖులు, మహనీయుల విగ్రహాల ఏర్పాటును ఎవరూ తప్పుపట్టరు. ఆ పేరుతో అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకోవడంపైనే అభ్యంతరాలొచ్చాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గ్రంథాలయానికి సమీపంలో అప్పట్లోనే 80 దిమ్మెలు నిర్మించారు. ఉత్తర్వుల్లో మాత్రం ఆ సంఖ్యను ప్రస్తావించలేదు. విజయవాడకు చెందిన ఓ సంస్థ ఒక్కో విగ్రహాన్ని రూ.60 వేలకు అందిస్తామని ముందుకురాగా ఆ మేరకు వర్సిటీ ఉత్తర్వులిచ్చింది. తొలి విడతలో 45 విగ్రహాలను ఏర్పాటు చేసింది. ఆ సమయంలో న్యాక్ బృంద పర్యటన హడావుడిలో ఉన్న నాటి అధికారులు మిగిలినవాటిని పట్టించుకోలేదు. తరువాత కూటమి ప్రభుత్వం రావడం.. ఆందోళనల నేపథ్యంలో నాటి వీసీ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి ఈ విగ్రహాల వ్యవహారం ఎటూ తేలకుండా ఉండిపోయింది.

విగ్రహాలు ఏర్పాటు చేయకుండా దిమ్మెలు కట్టి వదిలేశారిలా..

ఖాళీ దిమ్మెలు దర్శనం

గత రెండేళ్లుగా ఖాళీ దిమ్మెలు కనిపిస్తున్నాయి. సదరు సంస్థ రూ.27 లక్షలకు బిల్లులు పెట్టగా.. ఇందులో చాలావరకు చెల్లించినట్లు ఏఎన్‌యూవర్గాలు చెబుతున్నాయి. మిగిలిన మొత్తాన్ని ఇవ్వాలంటూ ఆ సంస్థ నుంచి ఒత్తిడి రావడంతో చెల్లించేందుకు వర్సిటీ వర్గాలు అడుగులేస్తున్నట్లు సమాచారం.

కొత్త కష్టాలు షురూ

దిమ్మెల ఏర్పాటుతో కొత్త కష్టాలొచ్చాయి. మట్టి తవ్వి, మెరక చేయకపోవడంతో కాస్త వర్షానికే రహదారి చెరువులా తయారవుతోంది. నీరంతా గ్రంథాలయంలో అడుగు భాగానికి చేరడంతో పుస్తకాలు తడిసిపోతున్నాయి. విదేశీతత్వవేత్తల విగ్రహాలను తొలగించాలని గతంలో విద్యార్థులు వినతులిచ్చారు. అందుకయ్యే ఖర్చు భరించలేక అధికారులు చర్యలు తీసుకోలేదు. తాజాగా విజిలెన్స్ విచారణ, నివేదికల్లోనూ విగ్రహాల ఏర్పాటును ప్రస్తావించడం గమనార్హం.

ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేని మల్కాపురం కోనేరు

మల్కాపురం దారి.. ప్రమాదకరంగా మారి..

రాజధాని ప్రాంతంలో మందడం-రాయపూడి మార్గంలోని మల్కాపురంలో ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న కోనేరు వద్ద ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేవు. పూర్తిగా నీటితో నిండి ఉండడం, కార్లు, చుట్టుపక్కల విశ్వవిద్యాలయాల బస్సులు, అధికారుల కార్లు, ఆర్టీసీ బస్సులు ఇలా పెద్దఎత్తున వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరగకముందే చెరువుకు రహదారి వైపు రక్షణ ఏర్పాట్లు చేయాల్సిన అవసరముంది.

- ఈనాడు, అమరావతి

రెండు ముందుకు.. ఒకటి వెనక్కి

పురపాలక ప్రజారోగ్య శాఖలో టెండర్ల తీరిది

ఈనాడు, అమరావతి

పురపాలక ప్రజారోగ్యశాఖలో టెండర్ల వ్యవహారం రెండడుగులు ముందుకు.. ఒక అడుగు వెనక్కి అన్న చందంగా ఉంది. అమృత్ 2.0 పథకంలో కదలిక లేకపోగా.. యూఐడీఎఫ్, ఏఐబీకి సంబంధించి కాస్త పురోగతి కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పుర, నగరపాలక సంస్థల్లో తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు నడుం బిగించింది. ఏళ్ల తరబడి ఎటూ తేలకుండా ఉన్న పనులను తిరిగి పట్టాలెక్కించేందుకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలోనే అమృత్ 2.0 కింద ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో నాలుగు నెలల క్రితం రూ.1096 కోట్ల విలువైన 86 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. గుత్తేదారుల నుంచి స్పందన రాలేదు. కారణం.. 2024-25 పాత ఎస్‌వోఆర్ ప్రకారం పిలవడమే. 2025-26 కొత్త ధరల ప్రకారం టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వానికి నివేదించగా.. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ పనులు పట్టాలెక్కితే అనేక పుర, నగరపాలక సంస్థల్లో నీటి కష్టాలు తీరతాయి.

ఈ రెండింట్లో స్పందన

1 ఏఐబీ నిధులతో కృష్ణా జిల్లాలోని పెడన, తిరువూరు, ఉయ్యూరు, నందిగామ, బాపట్ల జిల్లాలోని అద్దంకిలో టెండర్ల ప్రక్రియ పూర్తికాగా.. దాఖలైన వాటిని ఎవాల్యుయేషన్ చేసి ఉన్నతాధికారులకు పంపించారు.

2 అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్)తో జగ్గయ్యపేట, గుంటూరు, మాచర్ల, పిడుగురాళ్లలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టెండర్లు పిలవగా.. ఈ నెల 17 వరకు గడువు ఉంది. గుత్తేదార్లు ఆన్‌లైన్‌లో దాఖలు చేస్తున్నారు. ఇక్కడ ఆపరేషన్స్, మెయింటెనెన్స్ ఏడేళ్లు చూసేలా నిబంధనలు రూపొందించారు.

ఇదీ లెక్క

- యూఐడీఎఫ్ కింద 15 పనులకుగాను రూ.573.10 కోట్ల విలువతో టెండర్లు పిలిచారు.
- మంజూరైన రుణం రూ.405.17 కోట్లు.
- ఏపీ ప్రభుత్వ వాటా రూ.97.55 కోట్లు, ఆపరేషన్స్, మెయింటెనెన్స్ కింద పుర, నగరపాలికల వాటా రూ.70.38 కోట్లుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
- ఈ 15 పనుల్లో జగ్గయ్యపేటలో 2, గుంటూరు కార్పొరేషన్‌లో 5, మాచర్లలో 3, పిడుగురాళ్లలో 5 ఉన్నాయి.

భూగర్భ జలాలు పెంచుదాం.. భూసారం పరిరక్షిద్దాం..

వాటర్‌షెడ్ మహోత్సవంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కందుల దుర్గేష్

జిల్లా పరిషత్తు, కాకుమాను, గ్రామీణ గుంటూరు, న్యూస్‌టుడే: భూగర్భ జలాలు పెంచుకోవడంతో పాటు భూసార పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. వాటర్‌షెడ్ మహోత్సవంలో భాగంగా నల్లపాడు లయోలా పబ్లిక్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సభను కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసిపట్టకపోతే నష్టపోతామన్నారు.

రూ.1.20 కోట్లతో చెరువు అభివృద్ధి.. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ వెంగళాయపాలెం చెరువును రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేయడంతో పాటు 300 కొబ్బరి మొక్కలు నాటి ఏటా రూ.5 లక్షల ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. కేంద్రభూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్‌జోషి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.శశిభూషణ్ కుమార్, కేంద్ర భూ వనరుల విభాగం సంయుక్త కార్యదర్శి నితిన్ ఖడే, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, గ్రామీణాభివృద్ధి శాఖ వాటర్‌షెడ్ విభాగం సంచాలకుడు వై.వి.కె.షణ్ముఖకుమార్, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు, జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, పెమ్మసాని, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, నసీర్ తదితరులు

రైతుల హితమే మోదీ అభిమతం

ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్‌లో కేంద్ర మంత్రి చౌహాన్

ఈనాడు, అమరావతి, అరండల్‌పేట, న్యూస్‌టుడే: 'మోదీ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే పని చేస్తోంది. అభివృద్ధి మరింత వేగం పుంజుకుందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. గుంటూరులోని ఎల్వీఆర్ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ నగర ప్రముఖుల సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ట్రంప్ వేసే సుంకాలకు భారత్ భయపడేది లేదన్న ఆయన.. దేశం, రైతుల హితమే మోదీ అభిమతమన్నారు. బ్రహ్మోస్ క్షిపణిని ప్రపంచంలోని అనేక దేశాలు కొనబోతున్నట్లు చెప్పారు. మంగళగిరి చేనేత వస్త్రాలు బాగున్నాయని కొనియాడారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ.. స్వదేశీ జాగరణ పేరుతో దేశ ఆర్థిక ప్రణాళికలు, సంస్కృతి సంప్రదాయాలు కాపాడటమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు. సభకు భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. పెరల్స్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వందేమాతరం గేయం ఆలపించగా కేంద్ర మంత్రులు స్వరం కలిపారు. మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి జయప్రకాష్‌నారాయణ, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్‌నాయుడు, మట్లా ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధులు యామినీశర్మ, శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, జూపూడి రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు వై.వి.సుబ్బారావు, దేసు సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పక్కన కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, చంద్రశేఖర్ తదితరులు

భవానీద్వీపానికి నూతన శోభ..

- పీపీపీ పద్ధతిలో అభివృద్ధి
- ఏపీ మంత్రివర్గ సమావేశంలో తీర్మానం

భవానీపురం, న్యూస్‌టుడే

కృష్ణానది మధ్యలో ఉన్న భవానీద్వీపానికి నూతన శోభ చేకూరనుంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ద్వీపాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ద్వీపాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నారు. అమరావతి ప్రాంతానికే వన్నె తీసుకొచ్చేలా ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. విశ్వనాథ్ అవెన్యూస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు భవానీద్వీపం అభివృద్ధి బాధ్యతలను అప్పగించనున్నారు. ద్వీపంలో అభివృద్ధి పనులు చేపట్టేలా భూమిని కేటాయించారు. భూకేటాయింపులకు సంబంధించి ఏపీ క్యాబినెట్ సమావేశంలోనూ తీర్మానం చేశారు. చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు అందరినీ మెప్పించేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.

స్పోర్ట్స్ జోన్

★ ఈత కొలనులు, క్రీడామైదానాలు, ప్రార్థనా మందిరాలు, చిన్నారులు, పెద్దల కోసం అడ్వెంచర్ స్పోర్ట్స్, తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు.

★ హోటల్, రెస్టారెంట్లు, స్లైడర్, చిన్నారులు, పెద్దలు, వేవ్ పూల్స్, కేఫ్, స్నోపాయింట్, ఫన్ ఫ్యాక్టరీ, అడ్వెంచర్ స్పోర్ట్స్, కిడ్స్ జోన్, ఉద్యానాలు, గోకార్టింగ్, బుగ్గీ స్టేషన్, బ్యాడ్మింటన్ కోర్టులు, రోప్ కోర్స్, జిప్‌లైన్, 360 సైకిల్ తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రకకట్టడాల నమూనాలతో కూడిన మినీ వరల్డ్ ప్రాంతం ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నారు.



మినీ వరల్డ్ ప్రాంతం

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో..

పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నారు. ద్వీపానికి వచ్చిన వారు రోజంతా సంతోషంగా గడిపే విధంగా వివిధ రకాల సౌకర్యాలను కల్పించనున్నారు. ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టనున్నారనే విషయమై డిజైన్లను సైతం ప్రభుత్వ పెద్దలకు, ఏపీ పర్యాటక శాఖ అధికారులకు అందజేశారు.

కేఫ్ ప్రాంతం

నేటి నుంచి ఇన్నోవేషన్ ఎక్స్‌పో

ఎన్‌సీసీ క్యాడెట్‌లకు అవగాహన కల్పిస్తున్న అధికారి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నేటి నుంచి ఈ నెల 15 వరకు ఇన్నోవేషన్ కాంపిటీషన్ ఎక్స్‌పో నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనను రాష్ట్ర హోంమంత్రి అనిత ప్రారంభిస్తారని ఎన్‌సీసీ అధికారులు తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాల్లోని ఎన్‌సీసీ క్యాడెట్‌లు తయారు చేసిన 84 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనశాలలో ఉంచుతారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 340 మంది క్యాడెట్‌లు, త్రివిధ దళాలకు చెందిన అధికారులు పాల్గొంటారని అధికారులు వెల్లడించారు. ఈ నెల 15న విజేతల జాబితాను వెల్లడించనున్నట్లు చెప్పారు. మంగళవారం ఏఎన్‌యూకు చేరుకున్న క్యాడెట్‌లకు అంకురాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై అవగాహన కల్పించారు. కాకినాడకు చెందిన గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, కాంపిటీషన్ కోఆర్డినేటర్ కల్నల్ విజయంత్ శ్రీవాత్సవ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నారు.

గుంటూరు వెళ్దాం

స్వచ్ఛ పరిస్థితుల పరిశీలనకు పలు రాష్ట్రాల ఆసక్తి

ఈనాడు – అమరావతి

స్వచ్ఛలీగ్ సిటీస్, స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో ఇటీవల మెరుగైన స్థానాలు దక్కించుకున్న గుంటూరు నగరపాలక సంస్థలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు పలు రాష్ట్రాలు ఆసక్తి చూపుతున్నాయి. దాదాపు రూ.1,500 కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గుంటూరు నగర అభివృద్ధికి కొన్ని సమస్యలు ప్రతిబంధకంగా ఉండేవి. పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు, తాగునీటి సరఫరాలో అవస్థలు, కాలుష్య నగరాల జాబితాలో పదేళ్ల క్రితమే చోటు దక్కించుకుని ప్రమాద ఘంటికలు మోగించడం తెలిసిందే. కొంతకాలంగా చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న చర్యల కారణంగా కొన్ని అంశాల్లో మార్పులకు అవకాశం ఏర్పడినట్లయింది. ప్రధానంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద వాయు కాలుష్య కట్టడికి తీసుకున్న చర్యలు చాలావరకు సత్ఫలితాలిచ్చాయి. నాలుగు కాలుష్య పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధ్యయనం చేశారు. సిమెంటు రోడ్ల నిర్మాణం, ఈ-వాహనాల వినియోగం, మొక్కలు నాటడం.. ఇలా అనేక కార్యక్రమాలతో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో జాతీయస్థాయిలో మూడో స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకుంది.

టాప్-23 నగరాల్లో చోటు

స్వచ్ఛభారత్ మిషన్ ఏర్పాటు చేసి పదేళ్లయిన సందర్భంగా దేశంలో స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నతస్థానంలో నిలిచిన 23 నగరాలను కేంద్రం గత జులైలో ప్రకటించింది. 3 లక్షల నుంచి 10 లక్షలలోపు జనాభా ఉన్న నగరాల్లో జీఎంసీ మొదటివరుసలో నిలిచింది. రాష్ట్ర స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డు గెలుచుకుంది. గుంటూరు నగరంలో పరిస్థితులు మారడానికి తీసుకున్న చర్యలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్రాల పురపాలకశాఖ అధికారులు చొరవ చూపుతున్నారు. గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల నుంచి అధ్యయన బృందాలు సెప్టెంబరులో వచ్చేందుకు సన్నాహాలు జరిగా.. అనివార్య కారణాలతో వాయిదా పడింది. ఈ నెల 13, 14 తేదీల్లో పంజాబ్ అధికారులు వస్తున్నట్లు జీఎంసీ వర్గాలకు సమాచారం వచ్చింది. గుజరాత్ బృందం డిసెంబరులో రానుంది. ఇటీవల తమిళనాడుకు చెందిన పురపాలకశాఖ అధికారులు జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శించడం తెలిసిందే.

ప్రయాణికుల రద్దీ ప్రత్యేక రైళ్లు ఇవీ..

నగరపాలక సంస్థ (గుంటూరు), విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

★ **రైలు నంబరు 07455 నర్సాపూర్-సికింద్రాబాద్..** ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి 13వ తేదీ ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

★ **07179 అనకాపల్లి-సికింద్రాబాద్..** 15వ తేదీ సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 తేదీ ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

శబరిమలకు..

★ **07115/07116 చర్లపల్లి-కొట్టాయం..** ఈ నెల 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలు దేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, త్రిసూర్, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.

★ **20న రెండు రైళ్ల రద్దు..** విజయవాడ డివిజన్ పరిధిలోని తుని, హంసవరం, అన్నవరం, రావికమతం స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఈ నెల 20న రైలు నంబరు 17267/17268 కాకినాడపోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పేరుకే పెట్టుబడి.. అంతా లూటీ

కొత్తపేటకు చెందిన ఓ యువకుడు ఓ యాప్‌లో రూ.20 వేలు పెట్టుబడి పెడితే 15 నిమిషాల్లో రూ.10 వేల లాభం వచ్చింది. దీంతో దాచుకున్న రూ.2 లక్షలతోపాటు అప్పు చేసి మరో రూ.8 లక్షలు పెట్టుబడి పెట్టాడు. అంతా పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించాడు.

విద్యానగర్‌కు చెందిన ఓ వస్త్ర వ్యాపారి ఇదే తరహాలో యాప్‌లో రూ.50 లక్షలు పెట్టుబడి పెట్టి పోగొట్టుకున్నారు. చివరకు ఆత్మహత్యకు ప్రయత్నించారు.

న్యూస్‌టుడే – నెహ్రూనగర్

పెట్టుబడి యాప్‌ల పేరుతో సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తున్న ఉదంతాలకివి ఉదాహరణలు. టెలిగ్రామ్, వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు పంపించి వల విసురుతున్నారు. ప్రముఖ కంపెనీల పేర్లు చెప్పి అందులో రూ.20 వేలు పెట్టుబడి పెడితే గంటల్లోనే రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు లాభాలు వచ్చినట్టు నమ్మిస్తున్నారు. అలా రెండుమూడుసార్లు లాభాలను బాధితుల ఖాతాలకు జమ చేస్తున్నారు. ఆ తరువాత అత్యాశతో రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు. సైబర్ నేరగాళ్లు తెలివిగా ప్రముఖ కంపెనీల యాప్‌గా నమ్మించడంలో విజయవంతమవుతున్నారు. లాభాలు ఖాతాల్లో చూపించి.. ఆ మొత్తాన్ని డ్రా చేసుకోవడానికి వీల్లేనివిధంగా చేస్తున్నారు. ఇలా ఓ విశ్రాంత ఉద్యోగి రూ.కోటి వరకు మోసపోయినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంతా మోసం

ఇప్పటికే పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించారంటూ టెలిగ్రామ్ గ్రూపుల్లో వందల సంఖ్యలో సభ్యులను చూపిస్తున్నారు. అవి చూసి చాలామంది మోసపోతున్నారు.

బలైపోయిన యువకుడు

నగరంపాలేనికి చెందిన బీటెక్ పట్టభద్రుడు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని రూ.లక్ష పెట్టుబడి పెట్టాడు. వచ్చిన లాభం ఇవ్వాలంటే ఇంకా పెట్టుబడి పెట్టాలని నేరగాళ్లు ఒత్తిడి తేవడంతో అతను ఇంట్లో పెద్దలకు తెలియకుండా బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.13 లక్షల వరకు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. విషయం ఇంట్లోవాళ్లకు తెలిసి.. మందలించడంతో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

అత్యాశకు పోవద్దు -ఎస్పీ వకుల్ జిందాల్

యాప్‌ల ద్వారా పెట్టుబడి పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభం వస్తుందని ఆశకు పోవద్దు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు కనిపెడుతూ ఉండాలి. సామాజిక మాధ్యమాల్లో కనిపించే మోసపూరిత ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండాలి. మోసపోయిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయండి.

గృహ ప్రవేశాలకు వేళాయె

వింజనంపాడులో ప్రారంభం నేడు

జిల్లాపరిషత్తు, మేడికొండూరు, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వం పట్టణాల్లో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర చొప్పున ఇళ్ల స్థలాలతో పాటు గృహాలనూ మంజూరు చేసింది. నిర్మాణాల పనులను దీర్ఘకాలికంగా కొనసాగదీయడంతో సొంతిల్లు తీరని కలగానే మిగిలిపోయింది.

★ 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అసంపూర్తిగా మిగిలిపోయిన గృహాలను పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకుంది. 17 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహాలను ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా రాయచోటిలో నూతన గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించనున్నారు.

★ వట్టిచెరుకూరు మండలం వింజనంపాడులో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు హాజరు కానున్నారు.

మంగళగిరిపాడులో నూతన గృహం వద్ద షేక్ చిన్న సైదాబి

సాకారం కానున్న సొంతింటి కల.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024, జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 11,049 గృహాలకు 10,761 పూర్తయ్యాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలంలో 2, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 1, పశ్చిమ నియోజకవర్గంలో 1, తాడికొండ నియోజకవర్గంలో 3 నూతన గృహాల ప్రవేశాలు చేయనున్నారు. మంగళగిరి, పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల్లోనూ గృహ ప్రవేశాలు చేయనున్నారు. నూతన గృహాల మంజూరు పత్రాలు 26 మందికి అందజేస్తారు.

★ జిల్లాలో నూతనంగా పీఎంఏవై (అర్బన్) 2.0 బీఎల్‌సీ పథకంలో 2024-25 ఏడాదికి 1,122 గృహాలు, 2025-26లో 776 గృహాలు మంజూరయ్యాయి. ఒక్కో గృహానికి రూ.2.50 లక్షలు చొప్పున మంజూరు చేశారు.

★ పీఎంఏవై గ్రామీణ్ 2.0 పథకం కింద ఇప్పటికి 9,623 దరఖాస్తులు గృహనిర్మాణ సంస్థ లాగిన్‌లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేశారు. అర్హులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు. అర్హత కలిగిన వారు ఇళ్ల కోసం ఈనెల 30లోపు గ్రామ సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గడువు పొడిగించింది.

ఏర్పాట్లు పూర్తి చేశాం: ప్రసాద్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం నూతన గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి చేశాం. తర్వాత కూడా గృహ ప్రవేశాలు చేసుకోవచ్చు. ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యేలు అందజేస్తారు.

(c) eenadu

అంకితభావంతో కృషి.. పురస్కారంతో మెరిసి

తాడేపల్లి, మేడికొండూరు, న్యూస్‌టుడే

అంకిత భావం.. భాషాభిమానంతో వారు చేసిన కృషికి గుర్తింపు లభించింది. మౌలానా అబుల్ కలాం జయంతి, జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉర్దూ ఉపాధ్యాయులు, రచయితలకు ప్రభుత్వం పురస్కారాలు అందజేసింది.

తాడేపల్లి పరిధిలోని నులకపేట వద్ద ఉన్న మండల పరిషత్ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు మజూర్ బురాన్‌కు ఉత్తమ పురస్కారం లభించింది. 2002లో డీఎస్సీ ద్వారా ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయునిగా చేరారు. 2023 జూన్ నుంచి తాడేపల్లి పరిధిలోని బీఆర్‌పురం ఉర్దూ పాఠశాలలో పని చేస్తూ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు.

మజూర్ బురాన్

✤ ఉర్దూ భాషాభివృద్ధికి దక్కిన గుర్తింపు

చేబ్రోలు, న్యూస్‌టుడే: జిల్లా ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా చేబ్రోలు మండలం నడింపేట ఎంపీపీ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సిరాజ్ బేగం ఎంపికయ్యారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మహమ్మద్ ఫరూఖ్ చేతుల మీదుగా అవార్డు, రూ.10 వేల నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

మంత్రి ఫరూఖ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సిరాజ్ బేగం

మేడికొండూరు మండలం డోకిపర్రు తురకపాలెం ఉర్దూ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) షేక్ లాలమూన్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఆమె గత 28 ఏళ్లుగా బోధన చేస్తున్నారు. గతంలో అనేక చోట్ల సుదీర్ఘకాలం పని చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

షేక్ లాలమూన్

తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహ్మద్‌కు ఉర్దూ అకాడమీ జీవిత సాఫల్య పురస్కారం లభించింది. భారత స్వాతంత్రోద్యమంలో ముస్లిం జన సముదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను ఆయన రచించారు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా సాగిస్తున్న ఆయన కృషికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది.

సయ్యద్ నశీర్ అహ్మద్

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు గుజ్జనగుండ్ల ఎంసీ మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు షేక్ అర్షతుల్లా మంగళవారం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డుతో పాటు రూ.10 వేల నగదు అందుకున్నారు. ఈయన 2000లో డీఎస్సీ ద్వారా ఎంపికయ్యారు. ధర్మవరంలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. 2007లో 610 జీవో బదిలీల్లో భాగంగా గుంటూరుకు వచ్చారు. తనకు ఉర్దూ అంటే ప్రాణమని చెప్పారు. ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అవార్డు స్ఫూర్తితో ప్రతీ విద్యార్థిని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

షేక్ అర్షతుల్లా

అధిక పింఛన్ మంజూరు చేయాలి

గుంటూరులోని భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు అధిక పెన్షన్‌ను తక్షణమే మంజూరు చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆర్.ఆంజనేయులు డిమాండ్ చేశారు. గుంటూరులోని భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం వద్ద పలు జిల్లాల ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు మంగళవారం నిరసన తెలిపారు. ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు 2023వ సంవత్సరంలో అధిక పింఛను కోసం అప్పు చేసి మరీ రూ.లక్షలు చెల్లించారన్నారు. 18 నెలలు గడిచినా మంజూరు చేయలేదన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లించాల్సి వస్తోందన్నారు. 2014కు ముందు ఉద్యోగ విరమణ చేసిన వారికీ వర్తింపజేయాలన్నారు. మరీ తక్కువ పింఛను రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, కనీసం రూ.9,000కు పెంచాలన్నారు. ప్రచార కార్యదర్శి సీతారామయ్య మాట్లాడుతూ భవిష్య నిధి ప్రధాన కార్యాలయం తెలంగాణలోని బర్కత్‌పురాలో ఉందని, ఏదైనా ప్రధాన సమస్య ఉంటే విశ్రాంత ఉద్యోగులు అక్కడకు వెళ్లాల్సి రావడం భారంగా మారిందన్నారు. ఏపీకి సంబంధించి భవిష్యనిధి ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలన్నారు. 2013, 2017 సంవత్సరాల పే స్కేల్ సవరణ కేసుల్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. యూనివర్సల్ అకౌంట్ నంబర్లను కేటాయించడంతో పాటు 10-డి ఫారాల సెటిల్‌మెంట్ కేసుల్ని త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల్ని పరిష్కరించకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు దాసు, రాధాకృష్ణ, మాధవరావు, చలపతి, పోలేరయ్య, చంద్రశేఖర్, కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సముదాయాలకు చేరిన క్రీడా పరికరాలు

నిడుబ్రోలు హైస్కూల్‌కు ఆట వస్తువులు

పొన్నూరు, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో పాఠశాలల్లోని క్రీడాకారులకు కావాల్సిన పరికరాలు అందించలేదు. దీంతో విద్యార్థులు క్రీడలకు దూరమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి లోకేశ్ క్రీడలపై ప్రత్యేక దృష్టిపెట్టారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులకు ఇష్టమైన క్రీడకు సంబంధించిన పరికరాల జాబితాను రూపొందించారు. ఆ జాబితాకు అనుగుణంగా పరికరాలను అందిస్తామని చెప్పారు.

ఈనాడు కథనానికి స్పందన

★ క్రీడా పరికరాలకు నిధులు మంజూరు చేశారు కానీ క్రీడా పరికరాలు అందించలేదని ఈ ఏడాది మే 28వ 'పైసలొచ్చాయ్.. ఆట పరికరాలేవి..?' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి క్రీడా పరికరాలు రాగానే పాఠశాలలకు అందిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి సముదాయానికి 39 రకాల క్రీడా పరికరాల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి వెల్లడించారు. ఇప్పటికే జిల్లాల్లోని కొన్ని సముదాయాలకు పరికరాలు చేరాయి. పాఠశాలల వారిగా పంపిణీ చేసేందుకు సన్నద్ధం చేసినట్లు అధికారులు ప్రకటించారు.

పాడి.. కోళ్ల పరిశ్రమలతో మేలైన రాబడి

రైతేరాజు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

విశ్రాంత సైనికుడు ఇంటి పట్టునే ఉండి పాడి పరిశ్రమ, కోళ్ల ఫారం నిర్వహణతోపాటు వాటికి దాణా కోసం 10 ఎకరాల భూమి సాగు చేస్తూ మంచి రాబడి పొందుతున్నారు. తెనాలి మండలం ఖాజీపేట గ్రామానికి చెందిన తోట శివరామకృష్ణ 2004వ సంవత్సరంలో సైన్యంలో చేరి వివిధ ప్రాంతాల్లో పనిచేసి 2021వ సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేశారు. అదే ఏడాది 5 గేదెలతో డెయిరీ ప్రారంభించి మంచి నిర్వహణతో 2023 నాటికి గేదెల సంఖ్య 40కు పెంచుకున్నారు. దీంతోపాటు అనమర్లపూడిలో బాయిలర్ కోళ్ల ఫారంను ప్రారంభించారు. గేదెలకు నాణ్యమైన దాణా అందించాలన్న తపనతో 10 ఎకరాలు కౌలుకు తీసుకుని సూపర్ నేపియర్, జొన్న పండిస్తున్నారు. ఏడుగురు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తానూ శ్రమిస్తూ రెండు ఫారంలను పక్కాగా నిర్వహిస్తున్నారు. కోళ్లను తగిన సమయంలో విక్రయిస్తూ, రోజూ 250 నుంచి 300 లీటర్ల పాల దిగుబడి సాధిస్తూ వాటిని స్థానికంగా, తెనాలి, గుంటూరుల్లోని వ్యాపారులకు విక్రయిస్తున్నారు.

షెడ్డులో కోళ్లు..
ఫారంలో గేదెలు

నాణ్యమైన ఆహార ఉత్పత్తులకు డిమాండ్: తోట శివరామకృష్ణ

ఉన్న ఊరిలోనే ఒక ఎకరం పొలం తీసుకుని అందులో 100 నాటు కోళ్ల ఫాం, 10 గేదెలతో డెయిరీ ఏర్పాటు చేసుకుని పక్కాగా నిర్వహిస్తే అన్ని ఖర్చులు పోను నెలకు కచ్చితంగా రూ.50 వేలకు పైగానే ఆదాయం వస్తుంది. కాకుంటే ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడాలంతే. ప్రస్తుతం నాణ్యమైన ఆహార ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. మేము గేదెలు, కోళ్లను రోజూ పరిశీలిస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటాం. గేదెలకు పచ్చి, ఎండు గడ్డిలతో పాటు పత్తి చెక్క, కంది నూక, శనగ నూక, గోధుమ పొట్టు వంటి వాటిని సమపాళ్లలో కలిపి ఆహారంగా అందిస్తున్నాం. పశు వైద్యులు తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటిస్తాం. గేదెల ఫాం మీదనే నేను కుటుంబాన్ని నడుపుకుంటూ, సిబ్బందికి వేతనాలు ఇస్తూ, మూడు ఎకరాల పొలం కొన్నాను.

పశువులకు 28 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు

పెదరావూరులోని నియోజకవర్గ వ్యాధి నిర్ధారణ కేంద్రంలో పశువులకు 28 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యశాల సహాయ సంచాలకులు బొంతు నాగిరెడ్డి సూచించారు. ఈ కేంద్రంలో జబ్బు పడిన పశువుల రక్తం, పేడ, కళ్లె, చర్మంపై పొలుసులు, పాలు వినియోగించి వైద్య పరీక్షలు చేసి ఫలితాలను సంబంధిత పశువైద్యులకు పంపుతారు. వీటి ఆధారంగా వైద్యులు చికిత్స చేసి మందులు సూచిస్తారు. ★ కుందేటి వ్యాధికి గురైన పశువుల్లో గ్లూకోజ్, ఆక్సిజన్‌పై తీవ్ర ప్రభావం పడి బ్రెయిన్ సక్రమంగా పనిచేయదు. కిడ్నీ, కాలేయం, హిమోగ్లోబిన్, తెల్ల రక్త కణాల పరీక్షలు జరిపి లోపాలు గుర్తించి అవసరమైన చికిత్స అందించి నయం చేస్తున్నారు. ★ పాలలో తేడా కనిపించిన వాటికి యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష నిర్వహించి కచ్చితమైన యాంటీ బయాటిక్ సూచిస్తారు. ★ ఇక పేడలోని పరాన్న జీవుల్లో పశువులకు ముప్పు కలిగించే వాటిని గుర్తించి సరైన వైద్యం అందించి నయం చేస్తున్నారు. ★ వెంట్రుకలు ఊడడం, పశువుల చర్మం పొలుసులతో పరీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల గురించి సూచిస్తున్నారు. ★ వీటితోపాటు నేసల్ సిస్టో జోమియాసిస్, జెబీషియోసిస్, అనాప్లాస్మోసిస్ వంటి వ్యాధికారకాలను కూడా గుర్తించి తగిన వైద్యం అందిస్తున్నారు.

– తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

టమాటా సాగులో మెలకువలు



టమాటా పంటను సంవత్సరం పొడవునా అన్ని రుతువుల్లో పండించవచ్చు. బాగా నీరు ఇంకే నేలలు, బరువైన గరప నేలల్లో అక్టోబరు, నవంబరులో సాగుకు అనుకూలమని ఉద్యానాధికారి శ్రీనిత్య తెలిపారు. టమాటా సాగులో మెలకువలను ఆమె సూచించారు. అధిక దిగుబడికి శీతాకాలం అనుకూలమైనది. ఎరువుల యాజమాన్యానికి చివరి దుక్కిలో ఎకరాకు 6 నుంచి 8 టన్నులు పశువుల ఎరువు, 24 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువు వేసి బాగా కలియ దున్నాలి. నత్రజని 48-60 కిలోలు 3 సమపాళ్లుగా చేసి నాటిన 30వ రోజు, 45వ రోజు, 60వ రోజున వేయాలి. సంకర జాతి రకాలు వేసినప్పుడు రసాయన ఎరువులను 50 శాతం పెంచి వేసుకోవాలి. నాటే ముందు ఎకరాకు 8 నుంచి 12 కిలోల బొరాక్స్ వేస్తే.. పండ్లు పగలకుండా ఉంటాయి. ఎకరాకు పది కిలోల చొప్పున జింక్ సల్ఫేట్ వేసినట్లయితే జింక్ లోపం రాకుండా మొక్క పెరుగుతుంది. పూత దశలో ఎకరాకు మి.లీ. ప్లానోఫిక్స్‌ను 4.5 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేస్తే పూత, పిందె నిలిచి ఎండాకాలంలో కూడా మంచి దిగుబడి వస్తుందని ఆమె సూచించారు. -న్యూస్‌టుడే, దుగ్గిరాల

వరిలో ఆకుముడత, దోమ పోటు ఆశించి పంటను నష్ట పరుస్తున్నాయి. వీటి నివారణకు ఏం చర్యలు తీసుకోవాలి?
-సాంబశివరావు, ప్రత్తిపాడు

ఆకుముడత: వీటి ఆడ రెక్కల పురుగులు ఆకుల చివర గుంపుగా గుడ్లు పెడతాయి. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు మొదట ఆకు మీద గీకి, తరువాత రెండు ఆకులను ముడతగా చేసి..దానిలో ఉండి పత్ర హరితాన్ని గీకి తినేస్తాయి. ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలమంతా తెల్లగా కనిపిస్తుంది. దుబ్బుకు ఒకటి నుంచి రెండు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి లేదా కొరాజెన్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఉద్ధృతిని బట్టి 7 రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు పిచికారీ చేసుకోవాలి.

సుడిదోమ: వీటి పిల్ల, పెద్ద రెక్కల పురుగులు వరి దుబ్బుల మొదళ్లలో నీటి మట్టంపైన ఉండి రసం పీలుస్తాయి. దీనివల్ల పొలం సుడులు, సుడులుగా ఎండి పోతుంది. దీనిని సుడి దోమ అంటారు. దుబ్బు చేసే సమయంలో దుబ్బుకు 10-15 దోమలు, చిరు పొట్ట నుంచి పాలు పోసుకునే దశ వరకు దుబ్బుకు 20-25 దోమలు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు పేస్ 120 గ్రా. లేదా ఓషీన్ రింగ్రా లేదా పెక్సలాన్ 96 మి.లీ. ఎసిఫేటు 300 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. దోమ ఎక్కువగా ఉన్నప్పుడు నీరు తీసి ఆరబెట్టాలి. నత్రజని ఎరువులను తగ్గించి వేయాలి.

-డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త

– జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించండి


కేంద్ర మంత్రి చౌహాన్‌కు ప్రకృతి వ్యవసాయ కిట్ అందజేస్తున్న యడ్లపల్లి వెంకటేశ్వరరావు, చిత్రంలో పెమ్మసాని తదితరులు

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడులు పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్ సూచించారు. గుంటూరు ఎల్‌వీఆర్ క్లబ్‌లో మంగళవారం జరిగిన ఆత్మనిర్భర భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఈ ప్రాంగణంలో రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఆయన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. రసాయన రహితంగా పంటలు పండించడం వల్ల రైతులు సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. యడ్లపల్లి వెంకటేశ్వరరావు ఆ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లకు తేమ శాతంలో సడలింపు ఇవ్వాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సీసీఐ పత్తి కొనుగోళ్లకు సంబంధించి తేమ శాతం కొంత మేరకు సడలింపు ఇవ్వాలని ఏపీటీఎంసీ కన్సార్టియం అధ్యక్షుడు ఇక్కుర్తి శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి మన్నవ హరనాథబాబు కోరారు. గుంటూరు వెల్‌కమ్ హోటల్‌లో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మంగళవారం వారు కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. 'తేమ శాతం 8 నుంచి 12 ఉంటేనే పత్తి కొనుగోలు చేస్తామని సీసీఐ అధికారులు షరతులు విధిస్తున్నారు. తుపాను వల్ల భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పత్తిలో తేమ శాతం 15 నుంచి 20 వరకు ఉంటుంది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పత్తిని ఎంత ఆరబెట్టినా తేమ శాతం తగ్గడం లేదు. ఈ పరిస్థితుల్లో తేమ శాతాన్ని 12 నుంచి 20కి పెంచాలి. పత్తి దుమ్ము, ధూళి, వ్యర్థాలతో ఉంటుందని కొనుగోలు చేయకుండా అధికారులు మెలికలు పెడుతున్నారు. ఈ విషయంలోనూ కొంత సడలింపు ఇవ్వాలని కోరాం. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు'.. అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఏపీ ఆధ్వర్యంలో అండర్-19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు ఈ నెల 15, 16, 17 తేదీల్లో వినుకొండలో నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారు. ప్రతిభ చాటిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు. ఇందుకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పత్తి పూర్ణచంద్రరావు యంత్రాలను రప్పించి నేలను చదును చేయిస్తున్నారు. పోటీల పర్యవేక్షణకు 24 మంది వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శులు నాగభైరవ సురేష్‌కుమార్, ఉన్నం పద్మావతి తెలిపారు. క్రీడామైదానాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు చిరంజీవి, రాధాకృష్ణ, రాజేష్, వీరాంజి, చినరామయ్య మంగళవారం పరిశీలించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుట లేదు



ఎర్రిబోయిన నాగేశ్వరరావు
మక్కెనవారిపాలెం గ్రామం
సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా.
వయస్సు: 60 సంవత్సరాలు
పై ఫోటోలోని వ్యక్తి ది: 04-09-2025 నుంచి కనబడుటలేదు వీరి భార్య ఆరోగ్య పరిస్థితి విషమంగా వుంది. వీరి యొక్క ఆచూకి తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.
సం॥ 9959184248
9346486248
8897190197
9966901792

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబికేర్‌కు పర్మర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

REAL ESTATE

FLAT FOR SALE

BRUNDAVAN GARDENS

2 BHK for Sale near NTR stadium, Main Road. 820 Sft, UDS 39 Sq.Yds, 1 Car parking. Call owner at: 8499012140.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

Wanted Accountant with min 5 years exp and Good Knowledge in Tally Prime and Inventory, MS Office needed. 77998 11160.

Wanted Sales Officer for Oxyrich PDW Bottles Guntur, Tenali, 2-5 yrs of Beverage/FMCG. ✆ : 99632 44411.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్ : 94907 06437.

DSA ఏజెన్సీ గుంటూరు నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99489 35789, 80081 00872.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర: ఫోన్ నెంబర్: 89784 80429.

WANTED
CRDA & RERA అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మటానికి అనుభవం కలిగిన మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. బెస్ట్ కమీషన్ + స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.
CALIBER INFRA, GUNTUR ✆ 7799751199

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

వసతిగృహ విద్యార్థులకు స్వల్ప అస్వస్థత

నగరంపాలెం, న్యూస్‌టుడే: గుంటూరు లాడ్జి సెంటర్‌లోని బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంలో ఆహారం తిన్న ఓ విద్యార్థి వాంతులు చేసుకోవడంతో పక్కనే ఉన్న ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థి సాయం చేసేందుకు వెళ్లగా.. ఆ విద్యార్థి అస్వస్థతకు గురికావడంతో ఇద్దరినీ మంగళవారం జీజీహెచ్‌కు తరలించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యులు పరీక్షించి.. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో తిరిగి వసతి గృహాలకు పంపించారు. వసతి గృహంలో భోజనం చేస్తున్న సమయంలో విద్యార్థికి బల్లి ఆకారంలో ఏదో కనిపించిందన్నాడని, దీంతో అతడు వాంతులు చేసుకోవడంతో ఆసుపత్రికి తరలించినట్లు సహచర విద్యార్థులు తెలిపారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	53,391
అమ్మకాలు:	50,993
నిల్వలు:	10,744

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	10,000-14,300
273	10,500-14,200
341	10,000-16,800
సూపర్ 10	11,000-16,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,700
బాడిగ	10,500-16,700
దేవనూరు డీలక్స్	10,000-15,700
ఆర్మూర్	10,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,000
నంబర్ 5	10,000-14,600
341	10,000-17,200
4884	11,000-14,500
సూపర్ 10	11,000-13,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,500
బాడిగ	10,000-16,800
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,300-8,800

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

అనధికార లేఔట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలోని గ్రామాల్లోని అనధికార లేఔట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోవద్దని అధికారులు సూచించారు. అలాంటి వాటికి విద్యుత్, తాగు నీరు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల అనుమతులు ఇవ్వబోమని మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీఆర్డీఏ పరిధిలో భవన నిర్మాణాలు చేసే వారు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, అనధికారిక కట్టడాలు గుర్తిస్తే 70955 99838 నంబరుకు వాట్సప్ లేదా 0866 2527154కు ఫోన్‌కు చేసి ఫిర్యాదు చేయవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

మనస్తాపంతో బలవన్మరణం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: చరవాణి కొనివ్వలేదన్న కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నల్లపాడు పోలీసులు మంగళవారం తెలిపారు. నగరంలోని ఎల్ఆర్ కాలనీకి చెందిన డేరంగుల అంజి(19) చరవాణి కొనిపెట్టాలని తల్లిదండ్రులను కోరగా వారు అందుకు అంగీకరించలేదు. దీంతో మనస్తాపం చెందిన అతడు రెడ్డిపాలెంలో ఉంటున్న తాత దేవయ్య ఇంటికి వెళ్లాడు. అక్కడ ఈ నెల 2వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో శీతలపానీయంలో ఎలుకల మందు కలుపుకుని తాగాడు. స్థానికులు గుర్తించి హుటాహుటిన జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి గురవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

యువకుడి మృతదేహం లభ్యం

తుళ్లూరు: తుళ్లూరు మండలం రాయపూడి వద్ద ఈనెల 9న కృష్ణానది స్నానానికి దిగి గల్లంతైన ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన దినేష్ (23) మృతదేహాన్ని మంగళవారం ఉదయం పోలీసులు గుర్తించారు. గజఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి 1.5 కి.మీ దూరంలో లింగాయపాలెం వద్ద మృతదేహం కనిపించింది. దినేష్ ఎన్‌సీసీ సంస్థ నిర్మిస్తున్న 'హ్యాపీ నెస్ట్' ప్రాజెక్ట్‌లో ఉద్యోగి.

తక్కువ బరువుతో పుట్టిన శిశువుకు అరుదైన చికిత్స

మాట్లాడుతున్న ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్య బృందం సభ్యులు

గుంటూరు(నగరంపాలెం), న్యూస్‌టుడే: తక్కువ బరువుతో పుట్టిన శిశువుకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో నియోనేటాలజీ విభాగం ఆధ్వర్యంలో అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు గుంటూరు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి సీనియర్ నియోనేటాలజిస్ట్ డాక్టర్ చాగంటి అనిత తెలిపారు. గుంటూరు హిందూ కళాశాల కూడలిలోని ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో మంగళవారం డాక్టర్ అనిత మాట్లాడారు. గుంటూరు జిల్లా పిరంగిపురం మండలం వేములూరుపాడు గ్రామానికి చెందిన దంపతులకు జులైలో రెండో కాన్పులో తక్కువ బరువు (700 గ్రాములు)తో పుట్టిన మగ శిశువుకు కంటి, ఊపిరితిత్తులు, గుండె వంటి సమస్యలు తలెత్తాయని చెప్పారు. ఆ శిశువుకు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్య బృందం 127 రోజుల పాటు ఆధునిక వైద్య చికిత్సలు అందించి సాధారణ స్థితికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం శిశువు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంతో ఇంటికి పంపినట్లు తెలిపారు. చికిత్స అందించిన వైద్యులు మహేష్, అనురాధ, వసంత, భానుతేజ, తన్వీర్, జ్యోతిప్రకాష్, భరత్‌సిద్ధార్థ, పవన్, లోగన్నాథన్‌లను ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ పోతినేని రమేష్ బాబు, డిప్యూటీ ఎండీ డాక్టర్ రాయపాటి మమత అభినందించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 111, రిటైల్ ధర - 138, చికెన్ విత్‌స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 132, 142 చికెన్ విత్ స్కిన్ - 230 చికెన్ స్కిన్‌లెస్ - 240.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

గుంటూరు తూర్పు

పెన్షనర్లు, ఉద్యోగులకు ప్రత్యేక శిబిరం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డివిజనల్ రైల్వే మేనేజరు సుదేష్ణసేన్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టాభిపురం డీఆర్ఎం కార్యాలయంలోని అమరావతి అనెక్సర్‌లో పెన్షనర్లు, ఉద్యోగుల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్, ఆధార్ అప్‌డేషన్ ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం బుధవారం కూడా కొనసాగుతుంది. బ్యాంకులు, పెన్షన్ కార్యాలయాలను ప్రత్యక్షంగా సందర్శించాల్సిన అవసరం లేకుండానే పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని అధికారులు తెలిపారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 28, వంగ 47, బెండ 45, పచ్చిమిర్చి 39, కాకర 54, క్యారెట్ 70, క్యాబేజీ 30, బీర 40, దొండ 56, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 64, దోస 27, పొట్ల 40, చామదుంప 25, మునగ 8, గోంగూర 12, తోటకూర 20, చుక్కకూర 20, కొత్తిమీర 30, బీట్‌రూట్ 44, కీర 29, క్యాప్సికం 65, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 65, సొర 32, అరటి 7. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

★ ఇజ్రాయిల్‌పేట ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు రెండు రోజులుగా అలాగే ఉంచేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు కనకారావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు తీయించారు.

★ సాయినగర్ 2వ లైన్ సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదలకు ఆటంకం కలగడం వల్ల దోమల వ్యాప్తి అధికంగా ఉంటోందని స్థానికుడు రఫి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పూడికలు తీశారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు 18న

నెహ్రూనగర్: దేశంలో దళిత, గిరిజన, మైనార్టీలపై పెరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం కొత్తపేటలోని కార్యాలయంలో మాట్లాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం సీపీఐ నవంబరు 18న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పూడిక తీయరు.. మురుగు కదలదు..

పట్టాభిపురం, నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

సమస్య: ఇళ్ల ముందు భరించలేని దుర్వాసన. దోమల బెడద, రోగాల భయం. **కారణం:** డ్రెయిన్లలో నెలలుగా పూడిక తీయకపోవడం **అధికారులు ఏం చేస్తున్నారు:** సమీక్షల్లో ఆదేశాలు జారీ చేసి వదిలేస్తున్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షించడంలేదు. **సిబ్బంది పని చేయడంలేదా:** స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కోసం డంపర్‌బిన్లు తొలగించడంతో ఇంటింటి చెత్త సేకరణ, రోడ్లు ఊడ్చేందుకే సమయం సరిపోతుందంటున్నారు.

అధ్వానంగా అంతర్గత డ్రెయిన్లు

విద్యానగర్ నాలుగో లైను రెండో అడ్డరోడ్డులో సైడు కాలువల్లో పూడిక

రోడ్లు ఊడ్చడంతోనే సరి..

సైడుకాలువల్లో పూడిక తీయకపోవడం సమస్యగా మారింది. ఉదయం రోడ్లు ఊడ్చడం, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు వంటి పారిశుద్ధ్య పనులు చేయడానికే సిబ్బంది సతమతమైపోతున్నారు. మధ్యాహ్నం ప్రతి డివిజన్‌లోని ప్రధాన రహదారులు, అడ్డరోడ్లలో ఉండే డ్రెయిన్లలో కనీసం వారానికోసారైనా పూడిక తొలగించాలి. అటువంటిది నెలల తరబడి చేయడం లేదు. పలుచోట్ల సైడు కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీటి పారుదలకు ఆటంకంగా మారుతుంది. పారిశుద్ధ్యం దిగజారి దోమల వ్యాప్తి అధికమై రాత్రిళ్లు నిద్ర పోనివ్వడంలేదంటున్నారు. మరోవైపు రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి రావడంతో జేబులు ఖాళీ అవుతున్నాయంటున్నారు.

నగరంలో శానిటరీ డివిజన్లు:	57
పారిశుద్ధ్య కార్మికులు:	3,300
వార్డు సచివాలయాలు:	207
అంతర్గత కాలువలు:	1,600 కి.మీ

గ్యాంగ్‌వర్క్‌ల జాడే కనపడదాయె...

☛ గ్యాంగ్‌వర్క్‌లు పెట్టించి పూడికతీత పనులు చేపట్టాల్సి ఉంది. ఇదే విషయంపై పారిశుద్ధ్య సమీక్షల్లోనూ కమిషనర్ పలు మార్లు ఆదేశాలు జారీ చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాంగ్‌వర్క్ పనుల జాడ కనిపించడం లేదు. సైడు కాలువల్లో పూడిక పెరిగిపోవడంతో సమస్యలొస్తున్నాయి. అంతర్గత కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు ప్రతి డివిజన్‌లోనూ గ్యాంగ్‌వర్క్‌లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదు. సాధారణ స్వచ్ఛత కార్యక్రమాలతో పాటు కాలువల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఎక్కడెక్కడ ఎలాగంటే.. ★ ప్రధాన ప్రాంతాలైన విద్యానగర్, చంద్రమౌళినగర్, నవభారత్‌నగర్, ఎస్వీఎన్ కాలనీ, రాజేంద్రనగర్, కన్నావారితోట, నగరంపాలెం, బ్రాడీపేట, అరండల్‌పేటల్లో మొక్కుబడిగా పూడికతీత పనులు సాగుతున్నాయి. ★ విద్యానగర్ నాలుగోలైను రెండో అడ్డరోడ్డులో పూడిక తీసి నెలలవుతోందని స్థానికులు గోడు వెళ్లబోసుకున్నారు. ★ స్తంభాలగరువు రామాలయం నుంచి నర్సరెడ్డిపాలెం వెళ్లే రహదారిలోనూ ఇదే పరిస్థితి. ★ కల్యాణినగర్, రత్నగిరినగర్, కృష్ణబాబుకాలనీ, కేవీపీ కాలనీ, ఏటీ అగ్రహారం శివారుకాలనీలు, లక్ష్మీనగర్, దుర్గానగర్, రాజీవ్‌గాంధీనగర్, శివనాగరాజుకాలనీ, ఆదిత్యనగర్ తదితర ప్రాంతాల్లో కాలువల్లో పూడికలు తీయక మురుగు నీరు నిలిచిపోతుంది.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రేణుక

కష్టపడి చదవండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల కోసం ఇప్పటి నుంచే కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో సీవీ రేణుక అన్నారు. మంగళవారం డీఈవో ఎస్‌కేవీఆర్ఎన్ హైస్కూల్, ఎల్ఎంపీ హైస్కూల్‌లో తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పదోతరగతి విద్యార్థుల సిలబస్, బోధనతీరును తెలుసుకున్నారు. ఎస్ఏ- 1 పరీక్షల తీరు పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఎల్ఎంపీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించిన ఆహారంలో బల్లి పడిందని వదంతులు వచ్చాయని డీఈవో రేణుక తెలిపారు. అక్కడంతా పరిశీలించామని, పరిసరాలు చక్కగా ఉన్నాయని తెలిపారు. భోజన నిర్వహణలో లోపాలు లేవని చెప్పారు. బీసీ వసతిగృహానికి చెందిన ఓ విద్యార్థికి గత వారం నుంచి కడుపులో నొప్పి వస్తుండటంతో హాస్టల్ అధికారులు ఆసుపత్రికి పంపించారని తెలిపారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపేస్తాం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలుంటే బిల్లులు చెల్లింపులు నిలిపేసి, అధికారులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం ఆయన పట్టాభిపురం, స్తంభాలగరువు, లక్ష్మీపురం ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు నిర్దేశిత గడువులోగా పనులు చేయాలన్నారు. మౌలిక సదుపాయాల కార్యదర్శులు పనులు పర్యవేక్షించాలని చెప్పారు. పనుల్లో నాణ్యత లోపిస్తే మౌలిక సదుపాయాల కార్యదర్శులు, ఏఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. టెండర్లు ఆమోదం పొందిన పనులు ప్రారంభంకాకపోతే.. నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. లక్ష్మీపురంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చిన దరఖాస్తు పరిశీలనలో భాగంగా భవనం కొలతలు పరిశీలించారు. కమిషనర్ వెంట ఏసీపీ రెహ్మాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులు ఉన్నారు. ★ పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. సమస్యలేమైనా ఉంటే నోడల్ అధికారులు, ఏఈల దృష్టికి తీసుకురావాలన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

అనధికార కట్టడాలపై ఉక్కుపాదం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అనధికార నిర్మాణాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణ ప్రణాళిక సిబ్బంది పాత గుంటూరు, పెదపలకలూరు, గోరంట్ల, హిమనీనగర్, రెడ్డిపాలెం, బ్రాడీపేట ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించారు. సిటీ ప్లానర్ రాంబాబు మాట్లాడుతూ అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్) జీవో ప్రకారం 2025 ఆగస్టు 30 తర్వాత నగరపాలక సంస్థ పరిధిలో నిర్మిస్తున్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాను లేని నిర్మాణాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. జీఎంసీ పరిధిలో అనుమతులు లేకుండా కట్టినా, మార్పులు చేసినా తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వార్డు సచివాలయాల వారీగా అనధికార, ప్లానుకు విరుద్ధంగా చేస్తున్న నిర్మాణాలను గుర్తించామని తెలిపారు.

అక్రమ నిర్మాణం తొలగిస్తున్న ప్రణాళిక విభాగం సిబ్బంది

ఆజాద్‌కు నివాళి

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం చేసిన కృషి స్ఫూర్తిదాయకమని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, విద్యావేత్తగా, రచయితగా, దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేశారు.

ఆజాద్ చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్

జిల్లా పోలీసు కార్యాలయంలో....

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు కార్యాలయం పరిపాలనా విభాగ అధికారి అద్దంకి వెంకటేశ్వరరావు, సహాయ అధికారి జనార్దనరావు, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, ఆర్ఎస్సై సంపంగిరావు సిబ్బంది పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఏవో వెంకటేశ్వరరావు తదితరులు

వాటర్‌షెడ్ మహోత్సవం విశేషాలు..

గోరంట్ల, న్యూస్‌టుడే: వాటర్‌షెడ్ మహోత్సవం ప్రారంభం సందర్భంగా నల్లపాడు లయోలా స్కూల్‌లో నిర్వహించిన బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలి వచ్చారు. సభా ప్రాంగణంలోకి వచ్చే వారిని తనిఖీ చేసిన తర్వాతే గ్యాలరీల్లోకి పంపారు. ★ లయోలా ప్రాంగణంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లతో పాటు ప్రజలు సభను వీక్షించేందుకు ప్రత్యేకించి గ్యాలరీలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన స్నాక్స్, తాగునీరు అందించారు. ★ సభలో అతిథుల ప్రసంగాల సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరు పలికిన ప్రతి సందర్భంలోనూ జనం కేరింతలు కొట్టారు. ★ సభ ప్రారంభానికి ముందుగానే గ్యాలరీలన్నీ నిండినా.. అక్కడకు వచ్చిన ప్రజలు గ్యాలరీలకు వెలుపల ఉండి మరీ బహిరంగ సభను వీక్షించారు. ★ కేంద్ర మంత్రులు వేదికపైకి వచ్చే సమయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా వస్తున్నారని సభకు వచ్చినవారు ఆత్రుతగా ఎదురుచూశారు. ఆయన రాలేదని తెలియడంతో నిరుత్సాహానికి గురయ్యారు. ★ సభకు వచ్చిన వాహనాలను ఎంబీటీఎస్ కళాశాల మైదానంలో నిలపడంతో ప్రధాన రహదారిపై ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడలేదు.

విజయా టాకీస్ వెనుక రోడ్డులో వ్యర్థాలు

ఇదేం పద్ధతి?

**విజయా టాకీస్ వెనుక రోడ్డులో సైడు కాలువల నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మెట్లను తొలగించారు. రోజులు గడుస్తున్నా పనులు మొదలు పెట్టకపోవటంతో దుకాణాలు, ఇళ్లల్లోకి వెళ్లే వారు మెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. పైగా వ్యర్థాలను అక్కడే వదిలేశారు. ఈ పరిస్థితుల్లో వ్యాపారాలు దెబ్బతింటుతున్నాయని స్థానిక వ్యాపారులు తెలిపారు.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

ఇదీ నగర దుస్థితి

లాలాపేట హిమని సెంటర్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వ్యాపార సముదాయాలకు కేంద్రబిందువైన ఈ ప్రాంతంలోని వ్యాపారులు తమ దుకాణాల్లో మిగిలిన వ్యర్థాలను రోడ్లపై పడేస్తున్నారు. దాదాపు వారం రోజుల నుంచి ఈ ప్రాంతంలో చెత్తా చెదారం తొలగించలేదు. వీటి వద్దకు పశువులు చేరి చిందరవందర చేస్తున్నాయి. సమీపంలోనే కార్పొరేషన్ కార్యాలయం ఉన్నా.. అధికారులు పట్టించుకోకపోవటం గమనార్హం. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

రోడ్డెక్కిన వ్యర్థపు నీరు

కృష్ణామహల్‌రోడ్డులోని పచ్చల షాపుల వద్ద డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరుతోంది. ఈ ప్రాంతంలో డ్రైనేజీ పాడై రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరమ్మతులు చేయించాలని స్థానికులు పలుమార్లు కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన రాలేదు. ఈ డ్రైనేజీ నీటి నుంచి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

కొత్తపేట గాంధీ ఆసుపత్రి రహదారిలో డ్రైనేజీ నుంచి మురుగునీరు రోడ్డుపైకి ప్రవహిస్తోంది. రోజుల తరబడి ఇదే పరిస్థితి. దుర్వాసన భరించలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

ఈ గుంతను పూడ్చించరూ..

పాతబస్టాండ్ నుంచి ఎన్టీఆర్ కూడలికి వెళ్లే రహదారిలో గుంత ప్రమాదకరంగా మారింది. కోడిగుడ్డుసత్రం, బీఆర్ స్టేడియం, అమ్మవారి ఆలయం వైపు నుంచి వెళ్లే మలుపులో ఉన్న గుంతలో పడి వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నామని చోదకులు వాపోతున్నారు. వర్షం పడినప్పుడు అందులోకి మురుగునీరు చేరడంతో అక్కడ గుంత ఉన్న విషయం గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితాలు నాశనం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు బానిసలైతే ఆరోగ్యంతో పాటు జీవితాలు నాశనమవుతాయని నార్కోటిక్స్ విభాగం ఎస్ఐ ఎం.సునీల్‌బాబు అన్నారు. జిల్లా యువజన సేవలు- స్టెప్, గుంటూరు టీజేపీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై గ్రామీణ గుంటూరు మండలం చల్లావారిపాలెం గ్రామంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సునీల్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలను వినియోగిస్తే.. పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హత వేటు పడుతుందన్నారు. గ్రామంలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్టెప్ విభాగం మేనేజర్ బి.రాధిక, టీజేపీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధీర్, స్టెప్ జేఏ వి.సాయిసాత్విక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నార్కోటిక్స్ విభాగం ఎస్ఐ సునీల్‌బాబు

కృష్ణసూర్యకుమార్ కృషి ప్రశంసనీయం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఏడు పదుల వయసులో ఏడాదిలో మూడుసార్లు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడం అరుదైన విషయమని, ఈ విజయం సాధించిన పూసపాటి కృష్ణసూర్యకుమార్ కృషి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. గుంటూరుకు చెందిన పూసపాటి కృష్ణసూర్యకుమార్ 700 మంది తెలుగు ఉపాధ్యాయులకు, తెలుగు భాషా ప్రేమికులకు వాట్సప్ గ్రూపు ద్వారా పద్య రచనలో ఆన్‌లైన్ శిక్షణ అందించారు. అంతేకాక ఎంఎస్ ఎక్సెల్ షీట్ ద్వారా తక్కువ సమయంలో గణించడంలో మెలకువలను కనుగొన్నారు. దీనికిగాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఆయనకు పురస్కారం అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాధవి తన నివాసంలో ఆయన్ను, ఆయన భార్య నాగమణిని శాలువాలు, నూతన వస్త్రాలు బహూకరించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు పంపిన యోగ్యతాపత్రాలు, పతకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు మేడూరి రాజేంద్రప్రసాద్, నార్నె చంటి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణసూర్యకుమార్ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

సమావేశంలో సంఘాల నాయకులు

26న రైతు, కార్మిక సంఘాల నిరసన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిలో కొత్త చట్టాలు తీసుకొచ్చి దేశంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ప్రయత్నం చేస్తోందని, దీన్ని నిరసిస్తూ 26న నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు రైతు, కార్మిక సంఘాల నాయకులు చెప్పారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో రైతు, కార్మిక సంఘాల జిల్లా ఐక్యకార్యాచరణ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను సృష్టించే కార్మికులు, రైతుల శ్రమను దోచుకొని పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన సాగుతోందన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, రైతు కూలీ సంఘం నాయకుడు నరసింహారావు మాట్లాడుతూ కొత్త చట్టాలతో కార్మికుల పనిగంటలను ఎనిమిది నుంచి 13 గంటల వరకు పెంచారన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రంగారావు, విఠల్‌రెడ్డి, జగన్నాథం, భాస్కరరావు, చైతన్య పాల్గొన్నారు.

శారదాకాలనీలో చోరీ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శారదాకాలనీలో చోరీ జరిగినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రెండో లైనులో నివాసం ఉంటున్న పల్లా శ్రీనివాసరావు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 30న చెన్నై వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలకు వెళ్లారు. బీరువాను ధ్వంసం చేసి అందులోని రూ.15 వేల నగదు, 10 సవర్ల బంగారు ఆభరణాలు దొంగలు అపహరించుకుపోయారు. చెన్నై నుంచి తిరిగి వచ్చిన ఆయన ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించి అరండల్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో యూనియన్ బ్యాంకు కీలక పాత్ర

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: దేశ ఆర్థికాభివృద్ధిలో యూనియన్ బ్యాంకు కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ సభ జీటీరోడ్డులోని పొగాకు బోర్డు కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక సుస్థిరతకు బ్యాంకు అందిస్తున్న సేవలను అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ ఎస్.జవహర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ 107 సంవత్సరాల విజయయాత్రలో వినియోగదారుల విశ్వాసమే ప్రధాన బలమన్నారు. భవిష్యత్తులో మరింత ఆధునిక సేవలందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

జేడీఏగా పద్మావతి నియామకం

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం.పద్మావతిని నియమిస్తూ వ్యవసాయ శాఖ సంచాలకులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తున్న ఎ.నాగేశ్వరరావు నుంచి బాధ్యతలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆర్వీఆర్‌లో విద్యా దినోత్సవం

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాలలోని ఆర్వీఆర్ విద్యా కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. దేశానికి తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతిని విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు కళాశాల కార్యదర్శి గద్దె మంగయ్య విద్యార్థులకు తెలిపారు. ముఖ్య అతిథులు దశపతిరావు, మంగయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ మోటూరి రవికుమార్‌తో కలిపి కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దశపతిరావు నూతన విద్యావిధానం-2020లోని ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించారు.

మాట్లాడుతున్న దశపతిరావు

పంట నష్టాలకు తక్షణ సాయం అందించాలి

అరండల్‌పేట, న్యూస్‌టుడే: ఏపీలో మొంథా తుపాను కారణంగా సంభవించిన పంట నష్టాలకు కేంద్రం తక్షణ సాయం చేయాలని భాజపా రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. గుంటూరు పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా పత్తి, వరి పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వేల ఎకరాల్లో పండ్లు, కూరగాయల తోటలు, నర్సరీలు నాశనమయ్యాయని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం ప్రత్యేక సాయంగా రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయాలన్నారు. దీనికి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందిస్తూ.. రైతులకు జరిగిన నష్టాన్ని పరిశీలించి సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

రూ.10 లక్షలతో నిర్మించి.. తాళం వేశారు..

నిరుపయోగంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో శౌచాలయాలు

నగరంపాలెం, న్యూస్‌టుడే: నిత్యం వందలాది మంది వివిధ పనుల కోసం జిల్లా రిజిస్ట్రార్, విద్యాశాఖ కార్యాలయాలకు వస్తుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి అధికంగా ఈ రెండు కార్యాలయాకు వచ్చే పురుషులు, మహిళల సౌకర్యార్థం రిజిస్ట్రార్ కార్యాలయం ప్రధాన గేటు సమీపంలో ఏడాదిన్నర కిందట రూ.పది లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో వాటిని వినియోగించినా.. రాన్రాను నిర్వహణను గాలికి వదిలేశారు. తర్వాత మరుగుదొడ్లకు తాళాలు వేశారు. దీంతో ఇక్కడికి పని మీద వచ్చే మహిళలు, పురుషులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పురుషులైతే ఏదో విధంగా ఆరుబయట కాలకృత్యాలు తీర్చుకుంటారని, మహిళలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం రూ.లక్షలు వెచ్చించి ప్రజాసౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదంటున్నారు. మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని ఆయా కార్యాలయాలకు వచ్చే సందర్శకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

అశ్రుతాంజలి

సేవా తత్పరతకు చిరునామాగా ఐదు దశాబ్దాలుగా వైద్యసేవ సామాజిక సేవతో మానవత్వానికి మారుపేరుగా నిలిచిన పూజ్యులు, దైవ సమానులైన మా చిన్నాన్న కీ॥శే॥ డా॥ పులిపాటి కోటేశ్వర రావు గారి మరణం మా అందరికి ఎంతో తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం.

జననం: 01-07-1952 మరణం: 01-11-2025

కీ॥శే॥ డా॥ పులిపాటి కోటేశ్వర రావు గారు MBBS

భార్య: డా॥ జానకీ దేవి మరియు కుమార్తెలు: దీప్తి, కీర్తి

అన్న కుమారుడు: Prof. డా॥ పులిపాటి అనిల్ కుమార్ M.D., PH : 9440644248

పెద్దకర్మ: ది.13-11-2025 గురువారం ఉ॥గం॥11.30 ని॥లకు గుంటూరు, డొంక రోడ్, వల్లూరి వారితోట 9వ లైను లోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపర్చటమైనది.

KALYAN ADS

తెనాలి

●తెనాలి ●పొన్నూరు

నారాకోడూరు విద్యార్థుల ప్రతిభ

చేబ్రోలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నలుగురు బంగారు పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు ఏడు కొండలు తెలిపారు. ఇటీవల తెనాలిలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 17 విభాగంలో జిల్లా జట్టు తరుపున పాల్గొని ప్రతిభ కనబరిచారని చెప్పారు. వారికి శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, కుమారి, రత్నప్రకాష్, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, స్థానికులు అభినందించారు.

విజేతలతో ఉపాధ్యాయులు

దళారులకు ధాన్యం విక్రయించొద్దు..

కొల్లిపర, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. రైతులు తమ పేర్లను రైతుసేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న ప్రతి రైతు ధాన్యం తప్పని సరిగా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం విక్రయాలకు దళారులను ఆశ్రయించొద్దని పేర్కొన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1100
అత్యల్పం: 800
సగటు: 1000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

పోటీ పరీక్షల్లో రాణించాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధి చింతలపూడిలోని ఆయన స్వగృహంలో మాక్ అసెంబ్లీకి ఎంపికైన మాచవరం జడ్పీ హైస్కూలుకు చెందిన విద్యార్థులు రుద్రపాటి సౌమ్య, ఉప్పాల లక్ష్మీను అభినందించారు. మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

విద్యార్థినులకు ధ్రువపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు తెదేపా కార్యాలయంలో..

తెనాలిలో..

లిటిల్ హార్ట్స్ పాఠశాలలో..

అబుల్ కలాం కృషి స్ఫూర్తిదాయకం

న్యూస్‌టుడే బృందం: దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలాం విద్యారంగానికి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పలు పాఠశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

ఆర్థిక మోసాల నివారణలో కార్పొరేట్ గవర్నెన్స్ పాత్రపై సదస్సు

ఏఎన్‌యూ: ఏఎన్‌యూలో వాణిజ్య విభాగం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(ఐసీఎస్ఐ) ఆధ్వర్యంలో కార్పొరేట్ గవర్నెన్స్ పాత్రపై సదస్సు నిర్వహించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, ఐసీఎస్ఐ నుంచి సీఎస్ వెంకటరమణ, సీఎస్ వరప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ.. కంపెనీలు స్థాపించే సమయంలో వాళ్లు ఏ రకమైన ఆర్థిక విధానాలు పాటిస్తున్నారో కార్పొరేట్ గవర్నెన్స్ పరిశీలించాలన్నారు. అపుడే ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట పడే అవకాశముందన్నారు. సీఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ.. ఏఎన్‌యూలో చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఇస్తామన్నారు. సీఎస్ వెంకటరమణ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ సంస్థలు రూ.39,600 కోట్ల అక్రమ లావాదేవీలు నిర్వహించాయన్నారు. రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ఐసీఎస్ఐ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

పొన్నూరు, న్యూస్‌టుడే: ధాన్యం విక్రయించే రైతులు రైతు సేవ కేంద్రాల్లో పేరు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజవరపు వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చింతలపూడిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు సూచనలు చేశారు. పంట కోత సమయంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు సేవ కేంద్రంలో పేరు నమోదు చేసుకున్న ప్రతి రైతు ధాన్యం తప్పని సరిగా కొనుగోలు చేస్తామని వెల్లడించారు. పేరు నమోదు చేసుకోకపోతే ధాన్యం కొనుగోలు చేయడం కుదరదని చెప్పారు. ఏఈవో శ్రీకాంత్, సిబ్బంది దుర్గమ్మ, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన..

IN THE COURT OF THE IIND ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: TENALI
E.P.No.144/2024 In O.S.No.291/2014
Between: Movva Papa Rao ... **DHr**
Vs
Davuluru Venkata Ramaiah ... **JDR**

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నంబరు ఇ.పి. బాపతు డి. హెచ్. ఆర్ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువన పేర్కొనబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.28-11-2025వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఆవరణ నందు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు వేలము నందు పాల్గొనవచ్చును. వేలము షరతులు, వేలము సమయము నందు తెలియపరచబడును.

వేలము చేయు ఆస్తి వివరము

Guntur District, Kollipara Sub Registrar - Annavaram Gram Panchayat, D.No.249/1-Ac.0-99 cents of wet land, out of which an extent of Ac.0-33 cents of wet land i.e., undivided 1/3rd share of the J.Dr.bounded by: **East:** Davuluri Subba Rao and Peetha Venkata Swamy's land boundary, **South:** Circar Donka and Pilli Veera Raghavulu's land boundary, **West:** Kuchibotla Sujatha's land boundary, **North:** Addanki Ram Babu's land boundary.

Within these boundaries an extent of Ac.0-33 cents of wet land.

D.H.R.Value ... **Rs.50,000/-**
Ameena Value ... **Rs.6,00,000/-**
Further hearing Date ... **05-12-2025**
Tenali, Dt. 11.11.2025

దిండు శ్రీనివాస్, B.Com, B.L.,
డి. హెచ్. ఆర్స్ తరుపున న్యాయవాది,
తెనాలి. సెల్ నెం: 9849229704.

ఇసుక ట్రాక్టరు సీజ్

కొల్లిపర, న్యూస్‌టుడే: ఇసుక అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టరును సీజ్ చేశామని కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం బొమ్మువానిపాలెం రేవులో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతు సంఘం ఎన్నిక

నూతన కార్యవర్గం వీరే..

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైందని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఎన్ఎస్ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించిన సంఘం డివిజన్ మహాసభలో మాట్లాడారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా మద్దన సాంబశివరావు, ములకా శివసాంబిరెడ్డి మరోసారి ఎన్నికైనట్లు తెలిపారు. మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని, పాలు, కౌలు రైతులకు రుణాలు పంపిణీ చేయాలని మహాసభ డిమాండ్ చేసిందని పేర్కొన్నారు.

(c) eenadu

‘మొంథా’ తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణ తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. ‘ తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించేలా చూడాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటెనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి’ అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందానికి కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తామన్నారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు నిబంధనలను సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారు.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్ యూనిట్
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్

ఈనాడు, ఒంగోలు: ‘కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్ యూనిట్ రిలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’కు ఇదొక ఉదాహరణ’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో చురుగ్గా చేస్తున్నామని రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు అర్పన్ బసు ముఖ్యమంత్రితో చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి కూడా పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు

వేస్ట్ ఆయిల్‌ను రీసైక్లింగ్ చేసే యూనిట్ ప్రారంభించాం. ‘వన్ ఉమన్- వన్ ఆంత్రప్రెన్యూర్’ కింద దరఖాస్తు చేస్తే అవకాశం లభించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపింది: టి.అనుదీప్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త

బీటెక్ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి. అప్పట్లో ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్ బాటిల్ తయారీ యూనిట్ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్ అండ్ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

‘భాగస్వామ్య’ పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై ఏర్పాట్లు

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ‘భాగస్వామ్య సదస్సు’ పండుగకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదో పార్టనర్‌షిప్ సమిట్‌కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్) నినాదంతో నిర్వహించే సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్ హ్యాంగర్లతో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లు, బీచ్ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతోపాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళితం, స్థిరత్వం, నమ్మకం అనే ఇతివృత్తాల్ని సూచిస్తోంది. భాగస్వామ్యాలు వ్యూహాత్మకంగా ఎలా నడిపిస్తాయి? ఆర్థికాభివృద్ధిని ఎలా పెంపొందిస్తాయో? భారతదేశానికి సంపన్న భవిష్యత్‌ను ఎలా నిర్మిస్తుందో అర్థమయ్యేలా లోగోకు రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ అవకాశాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆకర్షణీయ పెట్టుబడి అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఏడు చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించే రంగులున్నాయి. మధ్యలో తిరుగుతున్న గ్లోబ్ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవోటెల్ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. అదేరోజు ఉదయం గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు సెషన్లలో కీలక ఉపన్యాసాలిచ్చేందుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరంతా 13కల్లా విశాఖ చేరుకుంటారు. మరో 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులొస్తున్నారు. తూర్పు, ఈశాన్య ఆసియాతో పాటు అరబ్ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ. 9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీ విభాగంలో తొలి 2 స్థానాలను సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణ అద్భుతంగా పనిచేసిన వ్యక్తుల కేటగిరీలో అవార్డుకు రాష్ట్రానికి చెందిన పొదిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగాల్లో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్ సంజయ్ జన్ భాగీదారీ కార్యక్రమ అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబరు 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్ షీట్లు, బార్‌కోడ్లు, కంట్రోల్ బండిల్స్ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణ పత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకనైనా పారదర్శకంగా వ్యవహరించాలని.. ఏదైనా తప్పు జరిగితే సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపుర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపుర్, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్(స్టేట్ టాస్క్‌ఫోర్స్) బృందాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు, ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో దాక్కున్న, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

టెండర్లు పూర్తి.. త్వరలోనే పనులు..

పొన్నూరు, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో నిడుబ్రోలు మంచి నీటి పథకంలో నీటి శుద్ధి చేసే పరికరాలు పాడైపోయాయి. నూతన పరికరాలు ఏర్పాటు చేసేందుకు అప్పటి వైకాపా ప్రభుత్వం సుమారు రూ.23 లక్షలు నిధులు మంజూరు చేసింది. వైకాపాలోని ఓ కీలక నేత పనులను అనుభవం లేని గుత్తేదారుడికి అప్పగించారు. లక్షలాది రూపాయిలు చేతులు మారినట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో ముడుపులు అప్పగించడంతో గుత్తేదారుడు నాణ్యత లేని పరికరాలతో పనులు ముగించారు.

★ గత వైకాపా పాలకులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదు. పరికరాలు ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే పాడయ్యాయి. నీటి శుద్ధి చివరకు కాగితాలకే పరిమితం చేశారు. నాసిరకం పరికరాలు వాడటంతో ప్రస్తుత అధికారులు బిల్లులు చెల్లించలేదు. ఆ టెండర్లును రద్దు చేసి

నిడుబ్రోలులో పనిచేయని నీటి శుద్ధి పరికరం

★ పట్టణం	: పొన్నూరు
★ వార్డులు	: 31
★ జనాభా	: 61,500
★ కుటుంబాలు	: 19,075
★ కుళాయిల సంఖ్య	: 5,530

నట్లు అధికారులు ప్రకటించారు. రక్షిత మంచి నీటి పథకం వద్ద నీటి శుద్ధి చేసేందుకు నూతన పరికరాలు కొనుగోలు చేసేందుకు పురపాలక సంఘ అధికారులు నిర్ణయించారు. అందుకుగాను రూ.26 లక్షలు మంజూరు చేసినట్లు డీఈ పి.వెంకయ్య వెల్లడించారు.

నీటిశుద్ధి పరికరాల కొనుగోలుకు రూ. 26 లక్షలు మంజూరు

గత వైకాపా పాలనలో నాణ్యతలేని పరికరాలు ఉపయోగించిన గుత్తేదారుడు

టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు. త్వరలోనే పనులను ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.

★ గత వైకాపా పాలనలో నీటి శుద్ధి పరికరాలను ఏర్పాటు చేసేందుకు రూ.23 లక్షల నిధులు మంజూరు చేశారు. పనులు చేసేందుకు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించాలని వైకాపాలోని కీలక నేత డిమాండ్ చేశారని 2024 ఫిబ్రవరి 20వ తేదీన ‘ముడుపులిచ్చుకో.. పనులు పుచ్చుకో’ అనే శీర్షికతో ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది.

సమస్యల పరిష్కారానికే విద్యుత్తు అదాలత్

సమస్యలు తెలియజేస్తున్న ది తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం, వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకే విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. తెనాలిలో మంగళవారం నిర్వహించిన విద్యుత్తు అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ది తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ ప్రతినిధులు హాజరై వినియోగదారుల సమావేశాలు నిబంధనల మేరకు నిర్వహించాలని, పెదరావూరుతో పాటు ఇతర గ్రామాల్లో ఉన్న వైరింగ్‌లను మార్చాలని కోరారు. మరి కొందరు తమ సమస్యలు వివరించారు. ఎస్ఈ రమేష్, రామిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల విద్యతోనే సమాజాభివృద్ధి

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: మహిళల విద్యతోనే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ చెప్పారు. మంగళవారం ఏఎన్‌యూలోని విద్యా విభాగం ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి వీసీ ముఖ్య అతిథిగా హాజరై అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దిల్లీలో జరిగిన పేలుళ్లలో మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. ప్రిన్సిపల్స్ సురేష్‌కుమార్, వీరయ్య, విభాగాధిపతి ఆచార్య బ్రహ్మాజీ, రూసా సమన్వయకర్త ఆచార్య మురళీమోహన్, ఆచార్య కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

చిలుమూరులో ఈ నెల 9న జరిగిన రాష్ట్రస్థాయి డాడ్జ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తమ విద్యార్థులు నందా నాయక్, ఇర్ఫాన్ మూడో స్థానం సాధించి గుజరాత్‌లో జరిగే పోటీలకు అర్హత సాధించారని సుల్తానాబాద్ భాష్యం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణికాంత్‌దత్ తెలిపారు. పాఠశాలలో మంగళవారం విజేతలను అభినందించారు. **- న్యూస్‌టుడే, తెనాలిటౌన్**

చెత్త తొలగదు.. నీరు పారదు

పెదకాకాని యాదవపాలెం నుంచి వడ్డెర కాలనీకి వెళ్లే రోడ్డు వెంట ఉన్న మురుగు కాలువలో చెత్త పేరుకుంది. దీంతో కాలువలో మురుగు ముందుకు పారడం లేదు. దుర్వాసన వస్తుండటంతో అటుగా రాకపోకలు సాగించే స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- పెదకాకాని, న్యూస్‌టుడే**

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

చెత్త నిల్వ గురించి ఆరా తీస్తున్న కమిషనర్ రామఅప్పలనాయుడు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కంపోస్టు యార్డుకు తరలించిన చెత్త గుట్టగా పేరుకుపోవడంపై కమిషనర్ రామ అప్పలనాయుడు అధికారులను ప్రశ్నించారు. మంగళవారం 14, 16 వార్డుల్లో ఆయన పర్యటించారు. అద్దె వాహనంలో చెత్త తరలిస్తున్నా ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీయగా అధికారులు బదులివ్వలేదు. ఎన్ని ట్రిప్పులు వేశారని మున్సిపల్ ఇంజినీరు శ్రీకాంత్‌ను ప్రశ్నించగా తెలీదని చెప్పినట్లు తెలిసింది. సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వారికి సూచించారు.

★ దోమల నిర్మూలనకు ఫాగింగ్.. రోడ్లపై సంచరిస్తున్న ఆవులను గోశాలకు తరలిస్తున్నట్లు, వీధి కుక్కలకు ఆపరేషన్లు చేయిస్తున్నట్లు ఎంహెచ్‌వో మొవ్వా ఏసుబాబు పేర్కొన్నారు.

సంతకాల సేకరణ

తెనాలి(కొత్తపేట): రాష్ట్రంలోని వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని న్యాయస్థానాల వద్ద నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమానికి స్పందన లభించిందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయానికి ప్రదర్శనగా వచ్చి వినతిపత్రం అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఆ పార్టీ లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు.

‘కాపుల సంక్షేమానికి కృషి చేస్తా’

మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో కాపుల సంక్షేమానికి కృషి చేస్తానని ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావు తెలిపారు. మంగళగిరిలోని తెదేపా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావును మంగళవారం కాపు నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తోట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి తీసుకుని భవనాలు నిర్మించుకోవాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘం నుంచి అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభించాలని పురపాలక సంఘం కమిషనర్ ఎం.రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని అంబేడ్కర్‌నగర్, శాంతినగర్‌లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవన శ్లాబు చెక్కలను తొలగించారు. ఆయన మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం భవన నిర్మాణ పనులు నిర్వహించాలని.. లేకుంటే భవనాన్ని తొలగిస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో శ్లాబు చెక్కలను తొలగించిన దృశ్యం

చరవాణి మాట్లాడుతూ వాహనం నడపొద్దు

తెనాలి టౌన్: వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని.. చరవాణి మాట్లాడడం, ఒకే వాహనంపై ముగ్గురు కూర్చోవడం, వేగంగా నడపడం వంటి పనులు మానుకోవాలని ఎంవీఐ రాఘవరావు తెలిపారు. తెనాలి ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రవాణా శాఖ నిబంధనలు, ఉల్లంఘనలపై చర్యల తీరును విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు పర్యవేక్షించారు.

అనధికార లేఔట్ల ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో మంగళవారం పలు అనధికార లేఔట్‌లను అధికారులు ధ్వంసం చేయించారు. తెనాలి జోన్ పరిధిలోని కొల్లూరులో సర్వే నంబరు 452(పి)లో 2.95 ఎకరాల భూమిలో అనుమతులు లేకుండా వేసిన ప్లాట్లను సీఆర్డీఏ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తొలగించారు. అనధికారికంగా లేఔట్‌లు నిర్మిస్తే ఉపేక్షించమని హెచ్చరించారు.

లారీ నుంచి పడి వ్యక్తి మృతి

తెనాలి టౌన్: లారీ నుంచి కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన తెనాలి మండలం అంగలకుదురులో మంగళవారం చోటుచేసుకుంది. అరటి గెలల లోడుతో వెళ్తున్న లారీ క్యాబిన్‌పై గుడివాడకు చెందిన కె.వెంకయ్య(43) కూర్చున్నాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కింద పడ్డారు. తలకు తీవ్ర గాయం కావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

నారసింహునికి పూజలు

మంగళగిరి: మంగళగిరి లక్ష్మీ నృసింహస్వామివారి ఆలయాన్ని హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ స్వాగతం పలికారు.

సీపీఐ శత వార్షిక వేడుకలు నిర్వహించండి

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20 నుంచి 26 వరకు సీపీఐ శత వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. మంగళగిరి సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సీపీఐ కమిటీ కౌన్సిల్ సమావేశం జాలాది జాన్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించడంలో జాప్యం తగదు

మంగళగిరి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు నిబంధనల పేరుతో పరిహారం అందించడంలో జాప్యం చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్నా శివశంకర్ అన్నారు. కాజలో మండల రైతు సంఘం మూడో మహాసభ గండికోట బాబూ వరప్రసాద్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత రైతు సంఘం పతాకాన్ని ఆళ్ల సాంబిరెడ్డి ఆవిష్కరించారు.

రోడ్డుకు మరమ్మతులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం అంగలకుదురు వద్ద సోమవారం రోడ్డుపై గుంత కారణంగా ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం అధికారులు గుంతను తాత్కాలికంగా పూడ్చివేయించారు.

పరిశ్రమలను సందర్శించిన విద్యార్థులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ, సోషల్‌వర్క్ విభాగం విద్యార్థులు అకడమిక్ టూర్‌లో భాగంగా పల్నాడు జిల్లాలోని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్, శివశక్తి, ఎంఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీలను మంగళవారం సందర్శించారు. ఏఎంజీ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఛైర్మన్ అరుణ్‌కుమార్ విద్యార్థులకు వివరించారు. శివశక్తి సంస్థలోని ఉద్యోగులతో విద్యార్థులు సమావేశమయ్యారు. వారికి అందుతున్న సేవలు, సౌకర్యాలు, వేతనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విభాగాధిపతి ఆచార్య త్రిమూర్తిరావు, అధ్యాపకులు రాజశేఖర్, రాజ్‌కుమార్, పరిశోధకులు చరణ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని 7వ వార్డులో రహదారి పగుళ్లిచ్చింది. మరమ్మతులు చేపట్టండి. **- పి.రాజేశ్‌బాబు, 7వ వార్డు**

✔ రహదారికి మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం. **- షేక్ హసీనా, సహాయ ఇంజినీరు**

? పొన్నూరు పట్టణ పరిధి విద్యానగర్‌లోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. **- ప్రదీప్, విద్యానగర్**

✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి.**

స్పందనకు వందనం

పట్టణ పరిధిలోని 20వ వార్డు శివారులో చెత్త పేరుకుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో చెత్తను తొలగింపజేశారు. ★ 25వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కరోష్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ చూపారు. అనంతపురంలో ఈ నెల 8 నుంచి 10 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14, 17 విభాగంలో వి.హర్ష, టి.అనూష, ఎస్‌కే మాబుసుభాని, యూ.వైష్ణవి, విజయ్ సంజయ్ వెండి పతకాలు, ఎస్‌కే మన్సైద, జి. మేఘనాథ్ సాయి, మోహన పవన్ కుమార్, అమూల్య, అల్లాభక్షు, బాజి, మోషే, సుస్మిత 8 మంది కాంస్య పతకాలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని హెచ్‌ఎం రంగారావు, పీఈటీలు అలపాటి సుజాత, విజయలక్ష్మి, ఆనంద్ తదితరులు అభినందించారు.

అనధికార లేఔట్ల ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలో మంగళవారం పలు అనధికార లేఔట్లను అధికారులు ధ్వంసం చేయించారు. తెనాలి జోన్ పరిధిలోని కొల్లూరులో సర్వే నంబరు 452(బి)లో 2.95 ఎకరాల భూమిలో అనుమతులు లేకుండా వేసిన ప్లాట్లను సీఆర్డీఏ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తొలగించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి

దుగ్గిరాల: మోరంపూడి వద్ద కారు ఢీ కొని గాయపడిన తెనాలి నాజరుపేటకు చెందిన కర్నాటి వెంకట్రావు(58) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. 10న కారు టైరు పగిలి పక్కకు దూసుకెళ్లి రెండు బైకులను ఢీకొన్న సంగతి తెలిసిందే. మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై వెంకటరవి తెలిపారు.

హత్యకేసులో ఇద్దరి అరెస్టు

దుగ్గిరాల: దుగ్గిరాలలో జరిగిన హత్య కేసుకు సంబంధించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సదరు విషయమై ఈ నెల 7న స్థానిక రజక కాలనీకి చెందిన నీలపు వీరబాబు అలియాస్ వీరయ్య నడిరోడ్డుపై హత్యకు గురయ్యాడు. ఈ కేసులో ప్రస్తుతం గుంటూరు శ్యామలానగర్‌లో నివాసం ఉంటున్న నీలం నవీన్, చింతలపూడికి చెందిన అత్తిలి గోపాలకృష్ణలను మంగళగిరి సీఐ వీరాస్వామి అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు. గుంటూరు సబ్‌జైలుకు తరలించామని ఎస్సై వెంకటరవి తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో కుక్కలను పెంచుకునే యజమానులు వాటికి పశువైద్యాధికారి నుంచి తప్పనిసరిగా లైసెన్సు పొందాలని కమిషనర్ అలీంబాషా సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ప్రకటన విడుదల చేశారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, క్రీడా సముదాయాలు, రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లోకి వీధి కుక్కులు ప్రవేశించకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. కాజ వద్ద ఏబీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 6,111 వీధి కుక్కలకు కు.ని ఆపరేషన్లు, యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ నిర్వహించినట్లు తెలిపారు. 08645- 295192, 7093912653కి ఫోన్ చేసి సమాచారం ఇస్తే శునకాలను పట్టుకుని తరలిస్తామని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు, లోకేశ్‌లపై నమ్మకంతోనే రాష్ట్రానికి పరిశ్రమలు

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, చిత్రంలో తెదేపా నాయకులు

ప్రత్తిపాడు(కాకుమాను): సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవం, మంత్రి లోకేశ్ దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. వారిపై ఉన్న నమ్మకంతో పరిశ్రమలు రాష్ట్రానికి పరుగున వస్తున్నాయన్నారు. గుంటూరు పార్లమెంట్ స్థాయిలో ప్రత్తిపాడు మండలంలోని నడింపాలెంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈ పార్కుకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడారు. గత వైకాపా అరాచక పాలనలో పలు పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయన్నారు. మళ్లీ వాటిని తిరిగి తీసుకురావడం అనేది కత్తి మీద సాములాంటిదని, అయినప్పటికీ సీఎం చంద్రబాబు సుసాధ్యం చేశారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని వెల్లడించారు. 5 వేల జనాభా పైన ఉన్న గ్రామాల్లో చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొన్ని చోట్ల అన్యాక్రాంతమైన భూములపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ఎమ్మెస్‌ఎంఈ పార్కు నిర్మాణానికి ఆస్తులను సంబంధించిన అధికారులు రూ. 36 లక్షలు కేటాయించామన్నారు. జెడ్పీటీసీ నరసింహారావు, జేసీ జయలక్ష్మి, సమన్వయకర్త నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు శివరాం ప్రసాద్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు, సర్పంచి కుమారి, నాయకులు పాల్గొన్నారు.

ఎదురుచూపులకు 18 ఏళ్లు..!

సాకారం కాని వంతెన నిర్మాణం

అన్నవరం (పెదనందిపాడు) న్యూస్‌టుడే

మధ్యలోనే నిలిచిపోయిన పనులు

అన్నవరం సమీపంలో ఒగేరు వాగులో పడవ ప్రమాదానికి గురై తొమ్మిది మంది వ్యవసాయ కూలీలు మృతి చెంది 18 ఏళ్లు గడిచింది. ప్రమాదం జరిగినప్పుడు అప్పటి మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు సంఘటనా ప్రదేశానికి వచ్చి వాగుపై వంతెన నిర్మిస్తామని మాట ఇచ్చారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు.

★ ఇక్కడ వంతెన నిర్మాణం 8 ఏళ్ల క్రితం రూ. 2.98 కోట్లు ఖర్చుతో పనులు చేపట్టారు. 26 శాతం పనులు మాత్రమే జరిగి మధ్యలో నిలిచిపోయాయి. వంతెన బేస్‌మెంట్‌కు అమర్చిన ఇనుప చువ్వలు తుప్పుపట్టాయి. దీంతో రైతులు, కూలీలకు కష్టాలు తప్పలేదు.

★ అన్నవరం గ్రామ పొలాలు ఒగేరు అవతల ఒడ్డున సుమారు 350 ఎకరాలున్నాయి. కర్షకులు, కూలీలు ప్రమాదం అని తెలిసినా పొలాలకు వాగులో దిగి వెళుతున్నారు. ఒకవేళ ఉద్ధృతి పెరిగితే మిట్టపాలెం సమీపంలోని వంతెన మీదుగా దాదాపు 15 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వారధిని పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు.

★ వాగు అవలి ఒడ్డు పొలాల్లో సాగు కష్టతరంగా మారింది. ఆ భూములకు కౌలు రేట్లు కూడా తగ్గిపోయాయి కొందరు రైతులు వ్యవసాయం వదిలేసి సాగు చేయడం లేదు. సకాలంలో విత్తనాలు పురుగు మందులు వేయలేకపోతున్నామని, దీని వల్ల దిగుబడులు తగ్గి తీవ్రంగా నష్టపోతున్నామని చెబుతున్నారు.

కూలీలు కూడా రావడం లేదు..

వాగు అవలి ఒడ్డున నాలుగు ఎకరాలలో పొలం ఉంది. పొలాలకు వెళ్లాలంటే 15 కిలోమీటర్లు చుట్టూ తిరిగి మిట్టపాలెం మీదుగా వెళ్తున్నాం. దూరం కావడంతో కూలీలు కూడా రావడం లేదు.

-పిన్నింటి ఉమాచౌదరి, రైతు, అన్నవరం

సస్యరక్షణ చర్యలపై ప్రభావం..

వాగు అవతలి పొలాల్లో సాగు చేయడం కష్టంగా ఉంది. వాగు అవలి ఒడ్డున 5 ఎకరాల పొలం ఉంది. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టలేకపోతున్నాం. దాని ప్రభావం దిగుబడులపై పడుతోంది.

-జి. వెంకటరావు, రైతు, అన్నవరం

గుత్తేదారుడి ఒప్పందం రద్దు చేస్తాం..

పనులు చేపట్టిన గత గుత్తేదారుడి ఒప్పందం రద్దు చేసి.. కొత్త అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. అనుమతులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

-మల్లికార్జునరావు, డీఈ, నీటిపారుదల శాఖ

రాకపోకలకు ఇక్కట్లు

వేమవరం వెళ్లే దారిలో

రైల్వే అండర్ పాసులు ప్రజలకు ఇక్కట్లు తెచ్చిపెడుతున్నాయి. ఫిరంగిపురం, నుదురుపాడు, వేమవరం వెళ్లే దారిలో అండర్ పాస్‌లు నిర్మించారు. అవి ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు వరద నీరు బయటకు పోయేందుకు పైపులు అమర్చలేదు. దీంతో వర్షం కురిసినప్పుడు నీరు భారీగా నిలిచి రాకపోకలు నిలిచిపోతున్నాయి. -న్యూస్‌టుడే, ఫిరంగిపురం గ్రామీణం

కదలని నీరు.. పట్టించుకోరూ..

మండలంలోని పేరేచర్ల బైపాస్ రోడ్డులో మురుగు పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. దీనికి తోడు అక్కడ కర్మాగారాలు నుంచి మురుగు బయటకు వస్తోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నెలలుగా ఈ సమస్య పట్టి పీడిస్తోంది.

-న్యూస్‌టుడే, మేడికొండూరు

రాళ్లే రక్షణ కవచం..

ఫిరంగిపురం - 113 తాళ్లూరు మధ్య నేరెళ్ల వాగుపై ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన వర్షాలకు పాడైపోయింది. ఒక చోట లోతుగా గుంత పడింది. దాన్ని గమనించక ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో స్థానికులు రాళ్లను తాత్కాలికంగా హెచ్చరికగా ఏర్పాటు చేశారు.

-న్యూస్‌టుడే, ఫిరంగిపురం గ్రామీణం

రోడ్డు తక్కువ.. గుంతలు ఎక్కువ

ఫిరంగిపురం కోనేటి చెరువు వద్ద రోడ్డు భారీ గుంతలతో దారుణంగా మారింది. వర్షానికి నీరు చేరి జనం పడుతున్న తిప్పలు అన్నీఇన్నీకావు. నెలలుగా సమస్య పట్టిపిడిస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, ఫిరంగిపురం

వ్యర్థాలమయం.. స్వచ్ఛతామాయం

గరుడాచలపాలెం గ్రామ శివారు రోడ్డు వెంబడి వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. అటుగా రాకపోకలు సాగించేవారు, స్థానికులు దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఫిరంగిపురం

సీపీఐ శత వార్షిక వేడుకలు నిర్వహించండి

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20 నుంచి 26 వరకు సీపీఐ శత వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. మంగళగిరి సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సీపీఐ కమిటీ కౌన్సిల్ సమావేశం జాలాది జాన్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

టెలీ మానస్‌పై అవగాహన కల్పించేలా చిన్నారి వేషధారణ

ఈనాడు, అమరావతి: టెలీ మానస్ కాల్ సెంటర్‌పై అవగాహన కల్పిస్తూ మంగళగిరిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్న రవిశ్రీ ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో వేసి వేషధారణను వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. చిన్న సమస్యలకే కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారికి టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416 ద్వారా మానసిక వైద్య నిపుణులు కౌన్సిలింగ్ ఇచ్చి జీవితంపై ఆశ చిగురించేలా చేస్తున్నారని తెలిపారు. ఎన్నో జీవితాలను నిలుపుతున్న టెలీ మానస్‌పై అవగాహన కల్పిస్తున్న చిన్నారికి శుభాశీస్సులు అంటూ వేషధారణతో ఉన్న చిత్రాన్ని మంత్రి 'ఎక్స్'లో పోస్టు చేశారు.

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల తనిఖీ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని కృష్ణ నగర్, పెనుమాక, పోలకంపాడు, సీతానగరం, ఉండవల్లిలో విద్యుత్ సర్వీసులను ఆ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమతించిన కేటగిరీ కంటే అధికంగా విద్యుత్తు వినియోగిస్తున్న నలుగురికి రూ. 45 వేలు, అనుమతి ఇచ్చిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 40 మందికి రూ. 3.75లక్షలు అపరాధ రుసుం విధించినట్లు మంగళగిరి డీఈఈ సురేష్‌బాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

వసతిగృహం పనులు పునఃప్రారంభం

నిర్మాణం కోసం తెచ్చిన యంత్రాలు, సామగ్రి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ కృషితో సీఎస్ఆర్ నిధులు కేటాయించిన దుగ్గిరాల ఎస్సీ బాలికల వసతిగృహం నిర్మాణ పనులు మంగళవారం తిరిగి మొదలయ్యాయి. గత నెల 13న 'శంకుస్థాపనలు సరే నిర్మాణాలు ఎప్పుడు' శీర్షికన ఈనాడులో వసతి గృహం పనులు ఆగిన విషయంపై కథనం వెలువడింది. దీంతో మంత్రి స్పందించి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. సుమారు రూ. 4 కోట్లు నిధులు కేటాయించారు. కొంత సామగ్రి, యంత్రాలు ఇప్పటికే చేరుకున్నాయి. తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావ్ పనులను పర్యవేక్షిస్తున్నారు.

స్పందనకు వందనం

కరెంటు స్తంభాలు సరి చేశారు

ఫిరంగిపురం గ్రామీణం: గరుడాచలపాలెం శివారు పొలాల్లో విద్యుత్తు స్తంభాలు వరసగా పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. దీనిపై ఈ నెల 10న 'పొంచి ఉన్న ప్రమాదం' అను శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ ఏఈ పుల్లారెడ్డి స్తంభాలను సరిచేయించారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో

EP. No. 47/2023 in OS No. 575/2022

Between

శెట్టి అంజమ్మ ...D.H.R

V/s

పయ్యావుల రాంబాబు,S/o అప్పయ్య, R/o మూడు పంపుల వీధి, ఇందిరానగర్ మంగళగిరి పోస్టు& మండలం,గుంటూరు జిల్లా. ... JDR

పైనంబరు EP నందు J.D.R అయిన మీకు Order-21, రూల్-66 నోటీసుల నిమిత్తం శ్రీకోర్టు వారి నుండి అనేక పర్యాయములు సదరు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుట వలన ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది.18/11/2025న వాయిదా అయి వున్నది. కావున మీరు ది.18/11/2025న ఉ॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుగొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియ పరచడమైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా. 18/11/2025

సొలిమెట్ల అరుణ లత కుమారి, D.H.R. తరపు న్యాయవాది మంగళగిరి. Cell. 77991 42837

కాపుల సంక్షేమానికి కృషి చేస్తా

శ్రీనివాసరావును సత్కరిస్తున్న పోతినేని శ్రీనివాసరావు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో కాపుల సంక్షేమానికి కృషి చేస్తానని ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావు తెలిపారు. మంగళగిరిలోని తెదేపా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావును మంగళవారం కాపు నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తెదేపా నాయకులు తోట సాంబశివరావు, రంగిశెట్టి నరేంద్ర, కంకణాల శంకర్, చిట్టెం అవినాష్, తిరుమలశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ కాపురస్థులు భీమిరెడ్డి శివకోటిరెడ్డి తండ్రి: సూర్యనారాయణ రెడ్డి మరియు గుంటూరు జిల్లా, తాడేపల్లి మునిసిపాలిటీ, తాడేపల్లి గ్రామంలోని సర్వే. నెం. 53రులో నిర్మాణదశలో ఉన్న క్యాపిటల్ వ్యూ అపార్ట్‌మెంట్స్ తాలూకు ఎ-బ్లాకు యొక్క చట్టబద్ధహక్కుదారుల యొక్క సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు పై తెలిపిన క్యాపిటల్ వ్యూ అపార్ట్‌మెంట్లు పేరున నిర్మాణం జరుగుతున్న ప్లాట్లు యొక్క భూస్వాములు, యజమానులు, రిజిష్టర్డు అగ్రిమెంటు దారులు, అన్ రిజిష్టర్డ్ అగ్రిమెంట్‌దారులు మరియు వారి యొక్క శ్రేయోభిలాషులు కలిసి సదరు అపార్ట్‌మెంట్ల నిర్మాణ నిమిత్తమై మెస్సర్స్ చేతన్ బిల్డర్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్ అయిన హైదరాబాద్ కూకట్‌పల్లి, ధర్మారెడ్డి కాలనీ, ఎం.ఐ.జి 29, కె.ఎస్ టవర్స్, ప్లాట్ నెం. 401 నివాసి లేటు దాసరి నాగేశ్వరరావు గారి కుమారుడు వెంకట కృష్ణారావుతో అగ్రిమెంటు అయ్యివున్నారు, దరిమిలా సదరు వెంకట కృష్ణారావు పై తెలిపిన క్యాపిటల్ వ్యూ అపార్ట్‌మెంట్స్ నిర్మాణము కొనసాగిస్తూ నా క్లయింట్లను పలు ఇబ్బందులు పెట్టి, మోసపూరితముగా మరియు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్మాణాన్ని ఆపేసి వెళ్ళిపోయినారు, నా క్లయింట్లు ఎన్నిమార్లు అతనిని కలిసి కట్టడాన్ని పూర్తిచేయమని అడిగినను నిర్మాణాన్ని కొనసాగించలేదు, సదరు దాసరి వెంకట కృష్ణారావు కారణంగా నా క్లయింట్లు భారీగా నష్టపోయినారు సదరు దాసరి వెంకట కృష్ణారావు AP RERA కోర్టు CP No. 48/2022, 90/2022, 91/2023 మరియు 96/2023 కేసులలో జారీ చేసిన ఆర్డరును కూడా ఖాతరు చేయలేదు. నా క్లయింట్లు సదరు బిల్డరుపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు కంప్లైంటు ఇవ్వడం కూడ జరిగినది కావున నా క్లయింట్లు అందరు కలసి M/s చేతన్ బిల్డర్స్‌తో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసి వారు అందరూ కలసి ఒక కమిటీగా ఏర్పడి పై తెలిపిన క్యాపిటల్ వ్యూ అపార్ట్‌మెంట్స్‌లోని బిల్డర్ వెంకట కృష్ణారావు యొక్క ప్లాట్లను స్వాధీనం చేసుకొని ఎ- బ్లాకుకు సంబంధించిన నిర్ణయాలు, అగ్రిమెంట్లు, వగైరాలు మరియు ఇతర లావాదేవీలు కూడ వారే జరుపుకునేటట్లు మరియు కోర్టులో నడిచే వ్యాజ్యములను కూడ వారే కొనసాగించుకునేటట్లు నిర్ణయించుకొనుట జరిగినది. సదరు వెంకట కృష్ణారావు గారు కామన్ వర్క్సు పూర్తి చేయుటకు గాను మాలంపాటి రామశేషు గారికి క్యాపిటల్ వ్యూ అపార్ట్‌మెంట్స్ తాలూకు ఎ-బ్లాకు ప్లాట్.నెం.401రును బదలాయించియున్నారు మరియు సదరు కామన్ వర్క్సు వగైరాలకు అయ్యే అదనపు ఖర్చులు అన్ని కూడ నా క్లయింట్లు భరించి అపార్ట్‌మెంటు నిర్మాణం పూర్తిచేసియున్నారు కావున సదరు బిల్డరు చేసిన మోసమునకు గాను తిరిగి సదరు బిల్డరును కొనసాగించకుండా వుండే విధంగా నిర్ణయించడం జరిగింది.

క్యాపిటల్ వ్యూ అపార్ట్‌మెంట్స్ ఎ-బ్లాకులోని ప్లాట్ల తాలూకు హక్కుదారులు:

క్ర.సం	పేరు	దస్తావేజు.నెం.	ప్లాటు నెం.	విస్తీర్ణం. (చ.అ.)
1.	బి. నాగిరెడ్డి	19270/2018	G/1	1620
2.	డి.వి.కె ప్రసాదు	16084/2019	G/2	1175
3.	హర్షిద పటేల్	394/2019	G/3	1175
4.	డి. ఫణి విక్రమ్	17942/2023	101	1620
5.	జె. ఆదిలక్ష్మి	347/2019	102	1175
6.	బి. శివ కోటి రెడ్డి	19270/2018	103	1175
7.	వి.యేడుకొండల రెడ్డి	347/2019	201	1620
8.	కె.వెంకటేశ్వరరావు	13155/2019	202	1175
9.	టి.యస్.ఎన్ మహేష్	12617/2023	203	1175
10.	పొణ్యం సుగుణ	6370/2023	301	1620
11.	బి. శివ కోటి రెడ్డి	19270/2018	302	1175
12.	డి.వి.కృష్ణారావు	19270/2018	303	1175
13.	డి.వి.కృష్ణారావు	19270/2018	401	1620
14.	బి.నాగిరెడ్డి	19270/2018	402	1175
15.	వి.యేడుకొండల రెడ్డి	347/2019	403	1175

పై తెల్పిన నా క్లయింట్లు సదరు బిల్డర్ వల్ల ఆరోగ్య పరంగా మరియు ఆర్థికంగా నష్టపోయి ఉన్నవారై సదరు బిల్డర్ తో ఉన్న లావాదేవీలు రద్దుచేసుకొని ఉన్నారు. కావున పై తెలిపిన బిల్డర్ తాలూకు ప్లాట్లను సాధీనం చేసుకొని అసంపూర్తిగా ఉన్న కట్టడాన్ని స్వయంగా పూర్తి చేసుకొనుటకు నిర్ణయించుకొనినారు. సదరు విషయమై ఎవరికైన ఎటువంటి అభ్యంతరాలు, దావా తగాయిదాలు మరియు క్లైములు వగైరాలు ఏమైన ఉన్నచో నేటి నుండి 15 రోజుల లోపల నాకు గాని పై తెలిపిన నా క్లయింట్లకు గాని తెలియచేయగలరు, అటు పిమ్మట చేయు ఎటువంటి క్లైములు మరియు దావా తగాయిదాలు నా క్లయింట్లను బైండు చేయజాలవని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు : V. N. D. V. గంగాధర బాబు, M.C.A, LLB, అడ్వకేట్, షాప్.నెం.3, M.M.R కాంప్లెక్స్, Opp. బస్టాండ్, మంగళగిరి, గుంటూరు జిల్లా.

మౌలానా సేవలు నిరుపమానం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు చేశారని, ఆయన సేవలు నిరుపమానమని వైకాపా మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. మంగళవారం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక ముర్తుజానగర్ జెండా చెట్టు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉప ప్రిన్సిపల్ ప్రతాప్‌కుమార్, అధ్యాపకుల ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు.

నారసింహునికి పూజలు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి లక్ష్మీ నృసింహస్వామివారి ఆలయాన్ని హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ స్వాగతం పలికారు.

పాఠశాల స్వర్ణోత్సవానికి ఆహ్వానం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: యర్రబాలెంలోని డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవానికి హాజరుకావాలని మంత్రి నారా లోకేశ్‌కు మంగళవారం ఆ పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఆహ్వాన పత్రిక అందించారు. డైరెక్టర్ చిన్నప్ప, ఫాదర్ జోష్, ప్రధానోపాధ్యాయురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

చైతన్య తపోవన్‌లో మాస శివరాత్రి ఉత్సవాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: నులకపేట చైతన్య తపోవన్‌లో కార్తిక మాసం పురస్కరించుకుని మాస శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు మాత శివచైతన్యానంద సరస్వతి మంగళవారం తెలిపారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం స్వామివార్ల కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

దాతకు సత్కారం

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: రేవేంద్రపాడు కేసంనేని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కేసంనేని శ్రీధర్ దళితవాడలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణ మెరక చేయించారు. గతంలోనూ ఆయన స్కూలుకు వితరణ చేశారు. స్కూలు హెచ్‌ఎం నరసింహారావు, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ నూతక్కి రత్నబాబు, ఉపాధ్యాయులు దాతను మంగళవారం సత్కరించారు.

అవీ ఇవీ

వరిలో మానిపండు తెగులు

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: వరిలో మానిపండు తెగులు కనిపిస్తోందని మండల వ్యవసాయాధికారి ఆర్.విజయ్ బాబు తెలిపారు. మంగళవారం చిలువూరు, కంఠంరాజుకొండూరులలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ తెగులు వస్తే కంకుల్లో గింజలు తొలిదశలో ముదురు నారింజరంగు, తర్వాత నలుపు రంగులోకి మారతాయన్నారు. దీని నివారణకు ప్రొపికొనాజోల్ 200 మి.లీ.ఎకరాకు పిచికారీ చేసుకోవాలన్నారు.

కాలువలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని గుంటూరు కాలువలో ఈ నెల 10వ తేదీ గల్లంతైన యువకుడి మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు మంగళగిరి ఎస్సై శ్రీహరి తెలిపారు. మృతదేహం వంతెనకు సమీపంలో ముళ్లకంపకు చిక్కుకుని ఉండటంతో గుర్తించి బయటికి తీసినట్లు చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు ఏసుబాబుగా గుర్తించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నదిలో గుర్తు తెలియని వ్యక్తి ...

తాడేపల్లి, న్యూస్‌టుడే: కృష్ణానదిలో సీతానగరం వద్ద గుర్తుతెలియని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఖాజావలి మంగళవారం తెలిపారు. మృతుడికి సుమారు 30 ఏళ్లు ఉంటాయని, మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వ వైద్యశాలలో భద్రపరిచినట్లు చెప్పారు.

హాకీ పోటీల్లో సత్తా

మంగళగిరి, న్యూస్‌టుడే: చినకాకాని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నక్కపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పెండెం రామారావు మంగళవారం తెలిపారు. ఇటీవల నందిగామలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని జగన్‌మోహన్‌రెడ్డి, షేక్ మునీరా, కీర్తిశ్వేత, వర్షిణి సత్తా చాటారన్నారు. ఎంపికైన వారిని వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, సునీత అభినందించారు.

పరిహారం అందించడంలో జాప్యం తగదు

మంగళగిరి: తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు నిబంధనల పేరుతో పరిహారం అందించడంలో జాప్యం చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్నా శివశంకర్ అన్నారు. కాజలో మండల రైతు సంఘం మూడో మహాసభ గండికోట బాబూ వరప్రసాద్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత రైతు సంఘం పతాకాన్ని ఆళ్ల సాంబిరెడ్డి ఆవిష్కరించారు.

ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిపై ఫిర్యాదు

కాకుమాను: కొల్లిమర్లకు చెందిన ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు తోట రామకృష్ణపై పలువురు గ్రామస్థులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పనులకు హాజరుకాని వారికి కూడా మస్తర్లు వేసి డబ్బులు వసూలు చేస్తున్నారని, అతని కుటుంబ సభ్యులకు, పిల్లలకు కూడా జాబ్ కార్డులు పుట్టించి వారిని ఓసీ, ఎస్టీ కేటగిరీగా చూపించి ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకోవాలి

కాకుమాను, న్యూస్‌టుడే: పత్తి కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు రైతులు 'కపాస్ కిసాన్'యాప్ డౌన్‌లోడ్ చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని తహసీల్దారు వెంకట స్వామి అన్నారు. కొమ్మూరులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏవో సుధాకర్, మార్కెట్ కమిటీ పర్యవేక్షకుడు అబ్దుల్ కీరం, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్ఎంఇ, అరండల్‌పేట బ్రాంచ్ (63652), 2వ అంతస్తు, రామ్స్ ప్రిమియా, 18/1, అరండల్‌పేట, గుంటూరు-522 002.

మొబైల్ నెం. 8297728999 | ఇ-మెయిల్: sbi.63652@sbi.co.in

స్వాధీనత ప్రకటన - నిబంధన (8(1) (స్థిరాస్తి కొరకు)

తేది : 10-11-25

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3/2002) క్రింద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎంఇ బ్రాంచ్, అరండల్‌పేట, గుంటూరు, గుంటూరుజిల్లా వారు దిగువ సంతకందారును ఆథరైజ్డ్ ఆఫీసర్‌గా నియమించడమైనది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 3వ నిబంధనతో చదివే 13(12) విభాగంక్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదినుండి 60 రోజుల్లోగా అనగా

నోటీసులో తెలిపిన ప్రకారం 09-09-2025 నాటికి రూ. 1,12,43,905/- (ఒకకోటి పన్నెండులక్షల నలభైమూడువేల తొమ్మిదివందల అయిదురూపాయలు మాత్రమే)మరియు భవిష్యవడ్డీ మరియు వాటిపై ఖర్చులు (చెల్లింపులు పోను) తిరిగి చెల్లించవల్సిందిగా బకాయిదారులు మరియు హామీదారులు అయిన (1) మెసర్స్ లక్ష్మిశ్రీనివాస కాటన్స్, దీని ప్రొప్రయిటర్ శ్రీ గుండారపు శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహించబడుతున్నది. ఆఫీసు డి.నెం. 19-9-176/పి, బొంతపాడుడొంక, కమ్మ శేషయ్యగ్రౌండ్, ఏటుకూరురోడ్, గుంటూరు మరియు c/o శ్రీ సాయి శ్రీనివాసా జిన్నింగ్‌మిల్స్ ప్రై.లిమిటెడ్, ప్లాట్ నెం. 255(ఎ), రెవిన్యూ వార్డ్ నెం. 22, అసెస్‌మెంట్ నెం. 29016/5/2, ఎన్‌హెచ్-5, బొంతపాడురోడ్, గుంటూరు-522 003 (3) శ్రీ గుండారపు శ్రీనివాసరావు (హామీదారు) S/o శ్రీ గుండారపు నాగేంద్రం, డి.నెం. 4-82, యనమదలగ్రామం, గుంటూరుజిల్లా (3) శ్రీమతి గుండారపు విమల (హామీదారు) W/o శ్రీ గుండారపు సాంబశివరావు డి.నెం. 3-64ఎ, యనమదలగ్రామం, గుంటూరుజిల్లా వారిని కోరుతూ 10-09-2025న ఒక డిమాండ్‌నోటీసు జారీచేయడమైనది.

ఈ బకాయిమొత్తం తిరిగి చెల్లించడంలో బకాయిదారు మరియు హామీదారులు విఫలమైనందున, సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని 8వ నిబంధనతో చదివే చట్టంలోని 13వ విభాగంలోని 4వ ఉపవిభాగంక్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారుచే 2025 నవంబరు 10వ తేదిన స్వాధీనం చేసుకోవడమైందని బకాయిదారు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరపరాదని, ఏవేని లావాదేవీలు జరిపినపక్షంలో అవి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఛార్జికి అనగా 09-09-2025 నాటికి గల బకాయిమొత్తం రూ. 1,12,43,905/- (ఒకకోటి పన్నెండులక్షల నలభైమూడువేల తొమ్మిదివందల అయిదురూపాయలు మాత్రమే) మరియు వాటిపై భవిష్యవడ్డీ, ఖర్చులు (ఏవేని చెల్లింపులు వుంటే అవిపోను) మొ॥ వాటికి లోబడి వుంటాయని బకాయిదారు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

తనఖాలోని ఆస్తుల్ని విడిపించుకునేందుకు, లభించిన గడువుకు సంబంధించి, చట్టంలోని 13వ విభాగపు 8వ ఉపవిభాగంలోని నిబంధనలు గమనించవల్సిందిగా బకాయిదారులు/హామీదారు కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ : ఆస్తి నెం.-1 : గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్‌డివిజన్, 220.00 చ.గజాలు లేదా 184.00 చ.మీటర్ల నివాసయోగ్యమైన స్థలం, డి.నెం. 232/1, ప్లాట్‌నెం. 18, ప్రత్తిపాడుగ్రామం మరియు మండలంవద్ద వున్నది.02-05-2008 తేదినాటి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 960/2008 ద్వారా శ్రీ గుండారపు శ్రీనివాసరావుపేరున రిజిస్టర్ కాబడినది. తూర్పు: ప్లాట్‌నెం. 19 - 36.00 అడుగులు. దక్షిణం : ప్లాట్‌నెం. 17 - 55.00 అడుగులు. పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు - 36.00 అడుగులు. ఉత్తరం : మునికుట్ల వీరమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 55.00 అడుగులు.

ఆస్తి నెం.-2 : గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్‌డివిజన్, 220.00 చ.గజాలు లేదా 184.00 చ.మీటర్ల నివాసయోగ్యమైన స్థలం, డి.నెం. 232/1, ప్లాట్‌నెం. 36, ప్రత్తిపాడుగ్రామం మరియు మండలంవద్ద వున్నది.02-05-2008 తేదినాటి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 958/2008 ద్వారా శ్రీ గుండారపు శ్రీనివాసరావుపేరున రిజిస్టర్ కాబడినది. తూర్పు: డోగిపర్తి వీరయ్యకు చెందిన ఆస్తి - 36.00 అడుగులు. దక్షిణం : ప్లాట్‌నెం. 35 - 55.00 అడుగులు. పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు - 36.00 అడుగులు. ఉత్తరం : మునికుట్ల వీరమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 55.00 అడుగులు.

ఆస్తి నెం.-3 : గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్‌డివిజన్, 240.00 చ.గజాలు లేదా 200.00 చ.మీటర్ల నివాసయోగ్యమైన స్థలం, డి.నెం. 232/1, ప్లాట్‌నెం. 19, ప్రత్తిపాడుగ్రామం మరియు మండలంవద్ద వున్నది. 02-05-2008 తేదినాటి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 959/2008 ద్వారా శ్రీ గుండారపు శ్రీనివాసరావుపేరున రిజిస్టర్ కాబడినది. తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు - 36.00 అడుగులు. దక్షిణం : ప్లాట్‌నెం. 20 - 60.00 అడుగులు. పడమర: ప్లాట్‌నెం. 18 - 36.00 అడుగులు. ఉత్తరం : మునికుట్ల వీరమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 60.00 అడుగులు.

ఆస్తి నెం.-4 : గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్‌డివిజన్, 215.00 చ.గజాల నివాసయోగ్యమైన స్థలం, ఇది డి.నెం. 679/ఎ1, ఎన్‌టిఆర్ విగ్రహం, బొడ్డురాయి సెంటర్, యనమదల గ్రామం, ప్రత్తిపాడు మండలంవద్ద వున్నది. 22-06-2007 తేదినాటి పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2039/2007 ద్వారా శ్రీ గుండారపు శ్రీనివాసరావుపేరున రిజిస్టర్ కాబడినది. తూర్పు: సర్కారు బజారు. దక్షిణం : గుండారపు విమల యొక్క బి-షెడ్యూలు ఆస్తి. పడమర: మల్లంపాటి వెంకటేశ్వర్లు యొక్క ఇంటిస్థలం. ఉత్తరం : జిల్లాపరిషత్ రోడ్డు.

ఆస్తి నెం.-5 : గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్‌డివిజన్, 215.00 చ.గజాల నివాసయోగ్యమైన స్థలం, ఇది డి.నెం. 679/ఎ1, ఎన్‌టిఆర్ విగ్రహం, బొడ్డురాయి సెంటర్, యనమదల గ్రామం, ప్రత్తిపాడు మండలంవద్ద వున్నది. 22-06-2007 తేదినాటి పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2039/2007 ద్వారా శ్రీమతి గుండారపు విమల పేరున రిజిస్టర్ కాబడినది. తూర్పు: సర్కారు బజారు. దక్షిణం : తరిగోపుల హనుమంతరావు యొక్క ఇంటిస్థలం. పడమర: మల్లంపాటి వెంకటేశ్వర్లు యొక్క ఇంటిస్థలం. ఉత్తరం : గుండారపు శ్రీనివాసరావు యొక్క సి-షెడ్యూలు ఆస్తి.

ప్రదేశం : గుంటూరు
తేది : 10-11-2025.

సం/-ఆథరైజ్డ్ ఆఫీసర్,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

అనధికార కట్టడాలపై ఉక్కుపాదం

అక్రమ నిర్మాణం తొలగిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అనధికారిక నిర్మాణాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణ ప్రణాళిక సిబ్బంది పాతగుంటూరు, పెదపలకలూరు, గోరంట్ల, హిమనీనగర్, రెడ్డిపాలెం, బ్రాడీపేట ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించారు. సిటీ ప్లానర్ రాంబాబు మాట్లాడుతూ అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్) జీవో ప్రకారం 2025 ఆగస్టు 30 తర్వాత నగరపాలకసంస్థ పరిధిలో నిర్మిస్తున్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాను లేని నిర్మాణాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. జీఎంసీ పరిధిలో అనుమతులు లేకుండా కట్టినా, మార్పులు చేసినా తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వార్డు సచివాలయాల వారీగా అనధికార, ప్లానుకు విరుద్ధంగా చేస్తున్న నిర్మాణాలను గుర్తించామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

కాలువల్లో పూడికతీత: గుండారావుపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.

స్పందనకు వందనం

చెత్త, వ్యర్థాల తొలగింపు: రైలుపేట 1 నుంచి 3వ లైను వరకు వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలు తొలగింపజేయించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

జేడీఏగా పద్మావతి నియామకం

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం.పద్మావతిని నియమిస్తూ వ్యవసాయ శాఖ సంచాలకులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తున్న ఎ.నాగేశ్వరరావు నుంచి బాధ్యతలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితాలు నాశనం

మాట్లాడుతున్న నార్కోటిక్స్ విభాగం ఎస్‌ఐ సునీల్‌బాబు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు బానిసలైతే ఆరోగ్యంతో పాటు జీవితాలు నాశనమవుతాయని నార్కోటిక్స్ విభాగం ఎస్‌ఐ ఎం.సునీల్‌బాబు అన్నారు. జిల్లా యువజన సేవలు- స్టెప్, గుంటూరు టీజేపీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై గ్రామీణ గుంటూరు మండలం చల్లావారిపాలెం గ్రామంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సునీల్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలను వినియోగిస్తే.. పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హత వేటు పడుతుందన్నారు. గ్రామంలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్టెప్ విభాగం మేనేజర్ బి.రాధిక, టీజేపీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధీర్, స్టెప్ జేఏ వి.సాయిసాత్విక్, విద్యార్థులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు పూర్తి చేయించరూ..!

నగరంలోని బ్రాడీపేట నాలుగో లైన్ కీలకమైంది. వాణిజ్య, వ్యాపార సంస్థలు ఈ లైన్‌లోనే ఉండడంతో వేల సంఖ్యలో వాహనాల్లో విద్యార్థులతో పాటు నగరవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. బ్రాడీపేట 11వ లైన్ నుంచి 17వ లైన్ వరకు తారురోడ్డు పనులు నిలిపివేయడంతో కంకర రాళ్లు పైకి లేవకుండా బుసక చల్లారు. వాహనాలు వెళ్లేటపుడు దుమ్ము పైకి లేస్తుండడంతో వెనుక వాహనాల్లో వస్తున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ముతో దుస్తులు పాడవడంతో పాటు కళ్లలో, తలపై పడడంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. రెండు రోజులుగా స్థానికులు దుమ్ము పైకి లేవకుండా నీళ్లు చల్లుతున్నారు. జీఎంసీ అధికారులు స్పందించి అసంపూర్తి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు(గుంటూరు)**

పూడిక తీయరు.. మురుగు కదలదు..

పట్టాభిపురం, నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

సమస్య: ఇళ్ల ముందు భరించలేని దుర్వాసన. దోమల బెడద, రోగాల భయం. **కారణం:** డ్రెయిన్లలో నెలలుగా పూడిక తీయకపోవడం **అధికారులు ఏం చేస్తున్నారు:** సమీక్షల్లో ఆదేశాలు జారీ చేసి వదిలేస్తున్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షించడంలేదు. **సిబ్బంది పని చేయడం లేదా:** స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కోసం డంపర్‌బిన్లు తొలగించడంతో ఇంటింటి చెత్త సేకరణ, రోడ్లు ఊడ్చేందుకే సమయం సరిపోతుందంటున్నారు.

అధ్వానంగా అంతర్గత డ్రెయిన్లు

రోడ్లు ఊడ్చడంతోనే సరి..

సైడుకాలువల్లో పూడిక తీయకపోవడం సమస్యగా మారింది. ఉదయం రోడ్లు ఊడ్చడం, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు వంటి పారిశుద్ధ్య పనులు చేయడానికే సిబ్బంది సతమతమైపోతున్నారు. మధ్యాహ్నం ప్రతి డివిజన్‌లోని ప్రధాన రహదారులు, అడ్డరోడ్లలో ఉండే డ్రెయిన్లలో కనీసం వారానికోసారైనా పూడిక తొలగించాలి. అటువంటిది నెలల తరబడి చేయడం లేదు. పలుచోట్ల సైడు కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీటి పారుదలకు ఆటంకంగా మారుతుంది. పారిశుద్ధ్యం దిగజారి దోమల వ్యాప్తి అధికమై రాత్రిళ్లు నిద్ర పోనివ్వడంలేదంటున్నారు. మరోవైపు రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి రావడంతో జేబులు ఖాళీ అవుతున్నాయంటున్నారు.

విద్యానగర్ నాలుగో లైను రెండో అడ్డరోడ్డులో సైడు కాలువలో పూడిక ఇలా..

నగరంలో శానిటరీ డివిజన్‌లు:	57
పారిశుద్ధ్య కార్మికులు:	3,300
వార్డు సచివాలయాలు:	207
అంతర్గత కాలువలు:	1,600 కి.మీ

గ్యాంగ్‌వర్క్‌ల జాడే కనపడదాయె...

☛ గ్యాంగ్‌వర్క్‌లు పెట్టించి పూడికతీత పనులు చేపట్టాల్సి ఉంది. ఇదే విషయంపై పారిశుద్ధ్య సమీక్షల్లోనూ కమిషనర్ పలు మార్లు ఆదేశాలు జారీ చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాంగ్‌వర్క్ పనుల జాడ కనిపించడం లేదు. సైడు కాలువల్లో పూడిక పెరిగిపోవడంతో సమస్యలొస్తున్నాయి. అంతర్గత కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు ప్రతి డివిజన్‌లోనూ గ్యాంగ్‌వర్క్‌లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదు. సాధారణ స్వచ్ఛత కార్యక్రమాలతో పాటు కాలువల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఎక్కడెక్కడ ఎలాగంటే.. ★ ప్రధాన ప్రాంతాలైన విద్యానగర్, చంద్రమౌళినగర్, నవభారత్‌నగర్, ఎస్వీఎన్ కాలనీ, రాజేంద్రనగర్, కన్నావారితోట, నగరంపాలెం, బ్రాడీపేట, అరండల్‌పేటల్లో మొక్కుబడిగా పూడికతీత పనులు సాగుతున్నాయి. ★ విద్యానగర్ నాలుగోలైను రెండో అడ్డరోడ్డులో పూడిక తీసి నెలలవుతోందని స్థానికులు గోడు వెళ్లబోసుకున్నారు. స్తంభాలగరువు రామాలయం నుంచి నర్సిరెడ్డిపాలెం వెళ్లే రహదారిలోనూ ఇదే పరిస్థితి. ★ కల్యాణినగర్, రత్నగిరినగర్, కృష్ణబాబుకాలనీ, కేవీపీ కాలనీ, ఏటీ అగ్రహారం శివారుకాలనీలు, లక్ష్మీనగర్, దుర్గానగర్, రాజీవ్‌గాంధీనగర్, శివనాగరాజుకాలనీ, ఆదిత్యనగర్ తదితర ప్రాంతాల్లో కాలువల్లో పూడికలు తీయక మురుగు నీరు నిలిచిపోతుంది.

పెన్షనర్లు, ఉద్యోగులకు ప్రత్యేక శిబిరం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డివిజనల్ రైల్వే మేనేజరు సుదేష్ణ సేన్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టాభిపురం డీఆర్ఎం కార్యాలయంలోని అమరావతి అనెక్సర్‌లో పెన్షనర్లు, ఉద్యోగుల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్, ఆధార్ అప్‌డేషన్ ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం బుధవారం కూడా కొనసాగుతుంది. బ్యాంకులు, పెన్షన్ కార్యాలయాలను ప్రత్యక్షంగా సందర్శించాల్సిన అవసరం లేకుండానే పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని అధికారులు తెలిపారు.

రోడ్డుపైనే వాహనాలు.. ప్రయాణికులకు వెతలు

అమరావతి రోడ్డు అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. అయితే ఇసుక లారీలు, ట్రాక్టర్లు రోడ్డు పక్కన నిలిపి ఉంచుతున్నారు. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు రోడ్డుపై నిలుపుదల చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గోరంట్ల**

పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపేస్తాం

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలుంటే బిల్లుల చెల్లింపులు నిలిపేసి, అధికారులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం ఆయన పట్టాభిపురం, స్తంభాలగరవు, లక్ష్మీపురం ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు నిర్దేశిత గడువులోగా పనులు చేయాలన్నారు. మౌలిక సదుపాయాల కార్యదర్శులు పనులు పర్యవేక్షించాలని చెప్పారు. పనుల్లో నాణ్యత లోపిస్తే మౌలిక సదుపాయాల కార్యదర్శులు, ఏఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. టెండర్లు ఆమోదం పొందాక పనులు ప్రారంభంకాకపోతే.. నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. లక్ష్మీపురంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చిన దరఖాస్తు పరిశీలనలో భాగంగా భవనం కొలతలు పరిశీలించారు. కమిషనర్ వెంట ఏసీపీ రెహ్మాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులు ఉన్నారు.

★ పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. సమస్యలేవైనా ఉంటే నోడల్ అధికారులు, ఏఈల దృష్టికి తీసుకురావాలన్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి **ధరలు(కిలో రూ.ల్లో): ట**మాట 28, వంగ 72, బెండ 45, పచ్చిమిర్చి 39, కాకర 65, బీర 59, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 30, క్యారెట్ 70, దొండ 56, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 29, గోరుచిక్కుళ్లు 63, దోస 27, సొర 40, పొట్ల 36, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 98, చామదుంప 29, మునగ 10, బీట్‌రూట్ 44, కీరదోసకాయ 29, బీన్స్ 64, క్యాప్సికమ్ 69, కొత్తిమీర 30, ఆకుకూరలు 20, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

వాటర్‌షెడ్ మహోత్సవం విశేషాలు..

గోరంట్ల, న్యూస్‌టుడే: వాటర్‌షెడ్ మహోత్సవం ప్రారంభం సందర్భంగా నల్లపాడు లయోలా స్కూల్‌లో నిర్వహించిన బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలి వచ్చారు. సభా ప్రాంగణంలోకి వచ్చే వారిని తనిఖీ చేసిన తర్వాతే గ్యాలరీల్లోకి పంపారు. ★ లయోలా ప్రాంగణంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లతో పాటు ప్రజలు సభను వీక్షించేందుకు ప్రత్యేకించి గ్యాలరీలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన స్నాక్స్, తాగునీరు అందించారు. ★ సభలో అతిథుల ప్రసంగాల సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరు పలికిన ప్రతి సందర్భంలోనూ జనం కేరింతలు కొట్టారు. ★ సభ ప్రారంభానికి ముందుగానే గ్యాలరీలన్నీ నిండినా. . అక్కడకు వచ్చిన ప్రజలు గ్యాలరీలకు వెలుపల ఉండి మరీ బహిరంగ సభను వీక్షించారు. ★ కేంద్ర మంత్రులు వేదికపైకి వచ్చే సమయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా వస్తున్నారని సభకు వచ్చినవారు ఆత్రుతగా ఎదురుచూశారు. ఆయన రాలేదని తెలియడంతో నిరుత్సాహానికి గురయ్యారు. ★ సభకు వచ్చిన వాహనాలను ఎంబీటీఎస్ కళాశాల మైదానంలో నిలపడంతో ప్రధాన రహదారిపై ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడలేదు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రేణుక

కష్టపడి చదవండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల కోసం ఇప్పటి నుంచే కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో సీవీ రేణుక అన్నారు. మంగళవారం డీఈవో ఎస్‌కేబీఆర్ఎన్ హైస్కూల్, ఎల్ఎంపీ హైస్కూల్‌లో తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పదోతరగతి విద్యార్థుల సిలబస్, బోధనతీరును తెలుసుకున్నారు. ఎస్ఏ-1 పరీక్షల తీరు పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఎల్ఎంపీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించిన ఆహారంలో బల్లి పడిందని వదంతులు వచ్చాయని డీఈవో రేణుక తెలిపారు. అక్కడంతా పరిశీలించామని, పరిసరాలు చక్కగా ఉన్నాయని తెలిపారు. భోజన నిర్వహణలో లోపాలు లేవని చెప్పారు. బీసీ వసతిగృహానికి చెందిన ఓ విద్యార్థికి గత వారం నుంచి కడుపులో నొప్పి వస్తుండటంతో హాస్టల్ అధికారులు ఆసుపత్రికి పంపించారని తెలిపారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు ఎనలేనివి

అబుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించడంతో పాటు స్వతంత్ర భారతదేశం తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు ఎనలేనివని పలువురు ప్రశంసించారు. ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీలో వీసీ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

★ జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో జడ్పీ గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీ విభాగాల ఏవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

★ అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సభ జరిగింది. సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీ లక్ష్మి, సీనియర్ సహాయకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

★ బృందావన్ గార్డెన్స్‌లోని వైకాపా జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆజాద్ జయంతి వేడుకలు జరిగాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, తాడికొండ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పఠాన్ సైదాఖాన్, కార్పొరేటర్లు, అనుబంధ విభాగం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖా మంత్రిగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేశారని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

తెదేపా జిల్లా కార్యాలయంలో..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ ఛైర్మన్ దాసరి రాజా మాస్టారు, తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కంచర్ల శివరామయ్య, గోళ్ల ప్రభాకర్, షేక్ చినబాజి, నాయుడు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దాసరి రాజామాస్టారు, షేక్ లాల్‌వజీర్

రూ.10 లక్షలతో నిర్మించి.. తాళం వేశారు..

నిరుపయోగంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో శౌచాలయాలు

నగరంపాలెం, న్యూస్‌టుడే: నిత్యం వందలాది మంది వివిధ పనుల కోసం జిల్లా రిజిస్ట్రార్, విద్యాశాఖ కార్యాలయాలకు వస్తుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి అధికంగా ఈ రెండు కార్యాలయాకు వచ్చే పురుషులు, మహిళల సౌకర్యార్థం రిజిస్ట్రార్ కార్యాలయం ప్రధాన గేటు సమీపంలో ఏడాదిన్నర కిందట రూ.పది లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో వాటిని వినియోగించినా.. రాన్రాను నిర్వహణను గాలికి వదిలేశారు. తర్వాత మరుగుదొడ్లకు తాళాలు వేశారు. దీంతో ఇక్కడికి పని మీద వచ్చే మహిళలు, పురుషులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పురుషులైతే ఏదో విధంగా ఆరుబయట కాలకృత్యాలు తీర్చుకుంటారని, మహిళలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం రూ.లక్షలు వెచ్చించి ప్రజాసౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదంటున్నారు. మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని ఆయా కార్యాలయాలకు వచ్చే సందర్శకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

మాట్లాడుతున్న కామేశ్వరశాస్త్రి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు అన్నారు. టీజేపీఎస్ కళాశాలలో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలతో ఆరోగ్యం పాడవడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. విద్యార్థులు సరైన అవగాహనతో జీవితాలను చక్కదిద్దికోవాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కామేశ్వరశాస్త్రి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయని, వాటిపై యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ సమన్వయకర్త ఎం.కవిత మాట్లాడుతూ మత్తుకు బానిసలైన వారిని డీ-ఎడిక్షన్ కేంద్రాల్లో చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో యూనియన్ బ్యాంకు కీలక పాత్ర

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: దేశ ఆర్థికాభివృద్ధిలో యూనియన్ బ్యాంకు కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ సభ జీటీరోడ్డులోని పొగాకు బోర్డు కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక సుస్థిరతకు బ్యాంకు అందిస్తున్న సేవలను అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ ఎస్.జవహర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ 107 సంవత్సరాల విజయయాత్రలో వినియోగదారుల విశ్వాసమే ప్రధాన బలమన్నారు. భవిష్యత్తులో మరింత ఆధునిక సేవలందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆర్వీఆర్‌లో విద్యా దినోత్సవం

మాట్లాడుతున్న దశపతిరావు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాలలోని ఆర్వీఆర్ విద్యా కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. దేశానికి తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతిని విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు కళాశాల కార్యదర్శి గద్దె మంగయ్య విద్యార్థులకు తెలిపారు. ముఖ్య అతిథులు దశపతిరావు, మంగయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ మోటూరి రవికుమార్‌తో కలిపి కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దశపతిరావు నూతన విద్యావిధానం-2020లోని ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించారు.

కృష్ణసూర్యకుమార్ కృషి ప్రశంసనీయం

కృష్ణసూర్యకుమార్ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఏడు పదుల వయసులో ఏడాదిలో మూడు సార్లు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడం అరుదైన విషయమని, ఈ విజయం సాధించిన పూసపాటి కృష్ణసూర్యకుమార్ కృషి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. గుంటూరుకు చెందిన పూసపాటి కృష్ణసూర్యకుమార్ 700 మంది తెలుగు ఉపాధ్యాయులకు, తెలుగు భాషా ప్రేమికులకు వాట్సప్ గ్రూపు ద్వారా పద్య రచనలో ఆన్‌లైన్ శిక్షణ అందించారు. అంతేకాక ఎంఎస్ ఎక్సెల్ షీట్ ద్వారా తక్కువ సమయంలో గణించడంలో మెలకువలను కనుగొన్నారు. దీనికిగాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఆయనకు పురస్కారం అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాధవి తన నివాసంలో ఆయన్ను, ఆయన భార్య నాగమణిని శాలువాలు, నూతన వస్త్రాలు బహూకరించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు పంపిన యోగ్యతాపత్రాలు, పతకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు మేడూరి రాజేంద్రప్రసాద్, నార్నె చంటి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: MEDCHAL-MALAKJGIRI DISTIRCT :: AT KUKATPALLY
I.A. No. 389 OF 2023
IN
O.S. No.684 OF 2022
BETWEEN:
Mr. Allavarapu Seeta Rama Ramesh ... PETITIONERS / PLAINTIFFS
AND
Namana Dinesh ...RESPONDENT / PROPOSED DEFENDANT NO.4
AND
Smt. Alla Bhulakshmi & Ors. ...RESPONDENTS / DEFENDANTS
To,
Namana Dinesh, S/o Sri N.Shankar Rao, Aged about: 40 years, Occ: Pvt. Employee, R/o H.No. 3-29/107/A, Krishnanagar, Ramanujakutam, VTC: Guntur, PO: Pattanhipuram, Guntur, A.P -522 006.
Please take the notice that you the above-named Sri Namana Dinesh, is hereby informed that Mr. Allavarapu Seeta Rama Ramesh has filed the above I.A. No.389 of 2023, to implead you in the above suit.
The above I.A. No.389 of 2023., stands posted on 24-11-2025 for your appearance. You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on the 24th day of November, 2025 at 10.30 O' clock before the above court i.e., Hon'ble Senior Civil Judge, Medchal-Malakjgiri Distirct, at Kukatpally and submit your grievances.
// BY ORDER OF THE COURT //
(M/s. G. Shanti) Advocates
COUNSEL FOR PETITIONERS
+91 9849619000

పంట నష్టాలకు తక్షణ సాయం అందించాలి

అరండల్‌పేట, న్యూస్‌టుడే: ఏపీలో మొంథా తుపాను కారణంగా సంభవించిన పంట నష్టాలకు కేంద్రం తక్షణ సాయం చేయాలని భాజపా రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. గుంటూరు పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా పత్తి, వరి పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వేల ఎకరాల్లో పండ్లు, కూరగాయల తోటలు, నర్సరీలు నాశనమయ్యాయని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం ప్రత్యేక సాయంగా రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయాలన్నారు. దీనికి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందిస్తూ.. రైతులకు జరిగిన నష్టాన్ని పరిశీలించి సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

శారదాకాలనీలో చోరీ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శారదాకాలనీలో చోరీ జరిగినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రెండో లైనులో నివాసం ఉంటున్న పల్లా శ్రీనివాసరావు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 30న చెన్నై వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలకు వెళ్లారు. బీరువాను ధ్వంసం చేసి అందులోని రూ.15 వేల నగదు, 10 సవర్ల బంగారు ఆభరణాలు దొంగలు అపహరించుకుపోయారు. చెన్నై నుంచి తిరిగి వచ్చిన ఆయన ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించి అరండల్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

దుగ్గిరాల: దుగ్గిరాలలో జరిగిన హత్య కేసుకు సంబంధించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నగదు విషయమై ఈ నెల 7న స్థానిక రజక కాలనీకి చెందిన నీలపు వీరబాబు అలియాస్ వీరయ్య నడిరోడ్డుపై హత్యకు గురయ్యాడు. ఈ కేసులో ప్రస్తుతం గుంటూరు శ్యామలానగర్‌లో ఉంటున్న నీలం నవీన్, చింతలపూడికి చెందిన అత్తిలి గోపాలకృష్ణలను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారని, గుంటూరు సబ్‌జైలుకు తరలించామని ఎస్సై వెంకటరవి తెలిపారు.

ఇలా తవ్వేస్తే.. రాకపోకలు ఎలా..?

బ్రాడీపేట 6వ లైను 17వ అడ్డరోడ్డు వద్ద పనుల కోసమని గతంలో రోడ్డును తవ్వి వదిలేశారు. తర్వాత రోడ్డుపై వేగనిరోధకాన్ని ఏర్పాటు చేశారు. అది కూడా ధ్వంసమైపోవడంతో ప్రస్తుతం రహదారి పొడవునా గుంతగా మారింది. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని చోదకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గోరంట్ల**

అశ్రుతాంజలి



సేవా తత్పరతకు చిరునామాగా ఐదు దశాబ్దాలుగా వైద్యసేవ సామాజిక సేవతో మానవత్వానికి మారుపేరుగా నిలిచిన పూజ్యులు, దైవ సమానులైన మా చిన్నాన్న కీ॥శే॥ డా॥ పులిపాటి కోటేశ్వర రావు గారి మరణం మా అందరికి ఎంతో తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం.

జననం: 01-07-1952
మరణం: 01-11-2025
కీ॥శే॥ డా॥ పులిపాటి కోటేశ్వర రావు గారు MBBS

భార్య: డా॥ జానకీ దేవి
మరియు కుమార్తెలు: దీప్తి, కీర్తి
అన్న కుమారుడు: Prof. డా॥ పులిపాటి అనిల్ కుమార్ M.D., PH : 9440644248

పెద్దకర్మ: ది.13-11-2025 గురువారం ఉ॥గం॥11.30 ని॥లకు గుంటూరు, డొంక రోడ్, వల్లూరి వారితోట 9వ లైను లోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపర్చటమైనది.

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..! ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థి ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా వీవీఐటీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, కానూరులో ఈనెల 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

నిబంధనలు: ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : నవంబరు 17**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు.

చందన వర్ణ శోభితం...

నాగాయలంక శ్రీరామ పాద క్షేత్రంలో మంగళవారం ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. కృష్ణానది ఒడ్డున కొలువైన గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామికి 108 కేజీల చందనంతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. - నాగాయలంక, న్యూస్‌టుడే

చితికిన మోములు.. చెదిరిన ఆశలు..!

☛ నిశీధిలో ఉసురు తీసిన అతివేగం

☛ నాలుగు కుటుంబాల్లో తీరని శోకం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే ఉయ్యూరు, గ్రామీణం, విజయవాడ సిటీ

'చదువుల్లో చలాకీ ఒకరు.. ఉద్యోగాల్లో కుదురుకున్న ఇద్దరు.. బాల్యం నుంచీ స్నేహం వారిని కలిపింది.. ఆటలైనా, పాటలైనా, ఆనందమైనా అన్నీ కలిసే...అమ్మానాన్నలకు చేదోడు మరొకరు.. ఎదిగొచ్చిన బిడ్డలను చూసి అమ్మానాన్నలూ, ఆప్తులూ మురిసేవారు...'

ఉయ్యూరు సీహెచ్‌సీలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

'సోమవారం రాత్రి... అప్పటి వరకు అందరూ ఆనందంగా గడిపారు.. ఎప్పటిలాగే పిల్లలు స్నేహితులతో కలిసి బయటకు వెళ్లారు.. తిరిగొస్తారనే నమ్మకంతో.. అలా కన్నవారు కునుకు తీశారు. ఇంతలోనే మీ బిడ్డలు ఇక లేరనే వార్తతో.. ఉన్నఫళంగా పరుగులు తీశారు'

'అపురూపంగా పెంచుకున్న బిడ్డల శరీరాలు ఛిద్రమైన వేళ... కన్నోళ్ల గుండెలు పగిలాయి. కలలు కల్లలుగా మారిన వేళ.. ప్రతి కన్నూ సంద్రమైంది. ఆశలన్నీ నీ పైనే బిడ్డా.. ఒక్కసారి లేవండి కన్నా... అని తల్లిదండ్రులు కుమిలిన తరుణాన ప్రతి హృదయం బరువెక్కింది. పాతికేళ్లు కూడా నిండని బిడ్డలు మరి లేరని తెలిసి బంధువులు, ఆప్తుల రోదనలు మిన్నంటాయి.'



గండిగుంట వద్ద ప్రమాదమిలా.. ఊహా చిత్రం

మృత్యువులోనూ స్నేహితులతోనే..

1 మొగల్రాజపురం బందులదొడ్డి ప్రాంత వాసి **గొరిపర్తి పాపారావు** చిరుద్యోగి. తండ్రి శివయ్య ట్రాక్టర్ డ్రైవరు. ఎప్పుడూ స్నేహితులతోనే కలిసి ఉండే పాపారావు.. దుర్ఘటన వేళా వారితోనే ప్రాణాలు విడిచాడు. కుటుంబానికి అండగా ఉండే.. అందొచ్చిన కొడుకు దూరమయ్యాడని కుటుంబం శోక సంద్రంలో మునిగింది.

చదువులో చురుకు...

2 మొగల్రాజపురం బందుల దొడ్డి సమీపంలో ఉండే దస్తావేజు లేఖరి చాట్రగడ్డ చక్రపాణి కుమారుడు **రాకేశ్..** డిగ్రీ ప్రైవేటుగా చదువుతూ తండ్రికి అన్ని పనుల్లో సహాయపడేవాడు. రాకేశ్ ఇకలేడని తల్లిదండ్రులు స్వప్న, చక్రపాణిలు గుండెలు పగిలేలా విలపించారు.

పెళ్లి చేసుకునే తరుణంలో...

3 విజయవాడ గిరిపురంవాసి **ఈటే ప్రిన్స్** ఓ ప్రైవేటు వైద్యశాలలో క్యాథ్ ల్యాబ్‌లో పని చేస్తూ.. అందరితో సరదాగా ఉండేవాడు. ఇద్దరు చెల్లెళ్ల వివాహం చేశాడు. ప్రస్తుతం ప్రిన్స్‌కు పెళ్లి సంబంధాలు చూస్తుండగా.. అతడిని మృత్యువు కబళించింది. తమ పెళ్లిళ్లకు ఎంతో బాధ్యత వహించిన అన్న ఇక లేడని ఆ చెల్లెళ్ల రోదన చూపరులను కంటతడి పెట్టించింది. తండ్రి రమేష్‌బాబు, తల్లి రత్నశ్రీ రోదనలు ఆపడం ఎవరి తరం కాలేదు. అప్పటి వరకు అందరితో కలివిడిగా ఉండే యువకుడు ఇకలేడని తెలిసి బంధువులు, స్నేహితులు విలవిల్లాడారు.

ఎదిగొచ్చిన బిడ్డ ఎళ్లిపోయాడే...

4 కంకిపాడు మండలం కుందేరు యువకుడు **కొణతం చింతయ్య** పదో తరగతితో ఆపేసి కౌలుకు సాగు చేసే తండ్రి బాలకృష్ణకు చేదోడు వాదోడుగా ఉండేవాడు. సోమవారం అర్ధరాత్రి విజయవాడ నుంచి కారులో వచ్చిన సమీప బంధువు పాపారావు చింతయ్యను ఎక్కించుకెళ్లారు. అప్పటి వరకు ప్రశాంతంగా నిద్రపోతున్న కుమారుడు బయటకు వెళ్లిన అర గంటలోనే మృత్యువు కబళించిందనే వార్త తల్లిదండ్రులకు తెలియగానే కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో సహాయకారిగా ఉండే బిడ్డ లేడని తల్లిదండ్రులు రామలక్ష్మి, బాలకృష్ణ గుండెలవిసేలా విలపించారు.

విజయవాడ-బందరు జాతీయ రహదారిపై గండిగుంట వద్ద సోమవారం అర్ధరాత్రి దాటాక వేగంగా దూసుకొచ్చిన కారు పల్టీ కొట్టిన ప్రమాదం నాలుగు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద కన్నవారు.. బంధువుల రోదనలతో తీవ్ర విషాదం నెలకొనగా.. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మృతదేహాల్ని పరిశీలించి తల్లిదండ్రులను పరామర్శించారు.

కదిపితే కన్నీటి వరదే..

నిర్మాణ లోపం.. నిర్లక్ష్య శాపం

బెజవాడ-బందరు దారిపై రుధిర ధారలు

2025 (జనవరి- అక్టోబరు)	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
పెనమలూరు	46	22	28
కంకిపాడు (ఠాణా)	18	9	12
ఉయ్యూరు	14	8	11
ఉయ్యూరు గ్రామీణం	7	5	8
పమిడిముక్కల	12	11	13
పామర్రు	19	10	19
కూచిపూడి	6	2	5
గూడూరు	18	10	47
ఇనకుదురుపేట	4	0	4

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, పామర్రు గ్రామీణం

"విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి-65పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారులు అభివృద్ధికి చిహ్నాలు. కానీ... ఏళ్ల అవసరాలకు తగ్గట్లుగా.. ముందుచూపుతో నిర్మాణాలు లేక ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ప్రస్తుత అవసరాలకు తగినట్లు అండర్‌పాస్‌లు లేవు.. వీధి దీపాలు వెలగవు.. యూటర్న్‌. . సర్వీసు రోడ్లు లేవు. ఈ లోపాలకు చోదకుల నిర్లక్ష్యం తోడై రక్తమోడుతోంది."

తాడంకి: వానొస్తే చెరువులా అండర్‌పాస్

నిర్మాణ లోపాలతో నరకం...

విజయవాడ ఆటోనగర్ నుంచి మచిలీపట్నం వరకు 63 కి.మీ. మేర ఉన్న ఈ రహదారి నిర్మాణంలో లోపాలు, మానవ తప్పిదాలు, అతివేగం, చోదకుల నిర్లక్ష్యం.. నిత్య నరకంలా మారింది. గ్రామాల మధ్య నుంచే రహదారి నిర్మించారు. ప్రజలు ఇంటి నుంచి బయటకు వస్తే నేరుగా జాతీయ రహదారిపై అడుగు పెట్టాల్సిందే. చాలా చోట్ల రోడ్డు దాటేందుకు, యూటర్న్ వంటివి ఐదారు కి.మీ.., కొన్నిచోట్ల 10 కి.మీ దూరంలో కానీ లేవు. దీంతో అవసవ్య దిశలోనే ప్రయాణిస్తున్నారు. అక్కడక్కడ నిర్మించిన అండర్ పాస్‌లు వానొస్తే చెరువులా మారుతున్నాయి.

అడుగడుగునా ఇబ్బందులే ...

ఆటోనగర్ నుంచి ఈడుపుగల్లు వరకు... అండర్ పాసులు, సర్వీసు రోడ్లు లేక ఏడు కూడళ్లు నిత్యం రద్దీగా ఉంటున్నాయి. నిడుమోలు, గూడూరు తదితర చోట్ల సర్వీసు రోడ్డు లేదు. చాలా గ్రామాల్లో గృహాలు, దుకాణాలు రహదారిని ఆనుకుని ఉన్నాయి. కంకిపాడు, తాడంకి, పామర్రు తదితర చోట్ల అండర్ పాస్‌లు వానొస్తే చెరువులా మారుతున్నాయి. ✦ కానుమూరు, నిమ్మకూరు, నిడుమోలు, గూడూరు, రామరాజుపాలెం తదితర చోట్ల యూటర్న్ దూరంగా ఉండటంతో రాంగ్‌రూట్‌లో వాహనాలు వస్తున్నాయి. ✦ పలు ఫ్లైవంతెనల నుంచి ఒకేసారి తగ్గు ఉండటంతో వాహనాలు వేగంగా కిందకు వస్తూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ✦ మచిలీపట్నం, గూడూరు, నిడుమోలు, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, పోరంకి వరకు వీధి దీపాలు సరిగా వెలగట్లేదు.

ఇదీ పరిష్కారం...

ఆరు వరుసలుగా రహదారి విస్తరించనున్న వేళ.. రోడ్డుకు ఆనుకుని ఉన్న గ్రామాలకు సర్వీసు రోడ్లు.. చెరువులా మారకుండా అండర్‌పాస్‌లు.. సరైన డ్రెయినేజీ వ్యవస్థ.. అనుకూలంగా యూటర్న్‌.. రాత్రుళ్లు వెలిగేలా సెంట్రల్ లైటింగ్.. భారీ వాహనాలు నిర్దేశిత ట్రక్ బేలకు తరలించడం.. నిరంతరం ఎన్‌హెచ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలి.

దశల వారీగా చక్కదిద్దుతాం..

బందరు-బెజవాడ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు డివైడర్లు ఎత్తు పెంచేలా.. సెంట్రల్ లైటింగ్ సక్రమంగా ఉంచాలని ఎన్‌హెచ్ అధికారులతో చర్చించాం. రహదారిపై నీరు నిలవడం తదితర సమస్యలు విస్తరణలో పరిష్కారం అవుతాయి. అత్యవసర సమస్యలు పరిష్కరిస్తాం.

- బాలాజీ, కలెక్టర్ - విద్యాసాగర్, ఎస్పీ

రూ.100 టికెట్‌తో నగరమంతా ప్రయాణం

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ నగర పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ట్రావెల్ యాస్ యూలైక్ టికెట్లు రూ.100 టికెట్ తీసుకొని నగర పరిధిలో 24 గంటల వరకు ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి ఎం.వై దానం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ అవకాశం అందుబాటులో ఉంటుందన్నారు. బుధవారం నుంచి ఈ టికెట్‌లు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. కండక్టరు వద్ద టికెట్ అడిగి తీసుకోవచ్చన్నారు.

జోగి, జనార్దనరావుల బంధం దృఢమైనది

★ కస్టడీలో కీలక వివరాలు రాబట్టిన సిట్, ఎక్సైజ్

★ నిందితుల ఫోన్లలో తొలగించిన ఆధారాలు లభ్యం

ఈనాడు - అమరావతి: వైకాపా నేత జోగి రమేష్, అద్దేపల్లి జనార్దనరావుల మధ్య ఎప్పటి నుంచో వ్యాపార బంధం ఉందనీ.. రమేష్ అతని సోదరుడు రాముతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నకిలీ మద్యం కేసులో నిందితులు కస్టడీలో వెల్లడించారు. జనార్దనరావుకు ఈ కేసులో నిందితుడైన రవి సమీప బంధువు. నకిలీ మద్యం వ్యవహారంలో ప్రధాన నిందితుడితోపాటు గోవా వెళ్లాడు. లేబుళ్ల డిజైన్, ముద్రణలో కీలకంగా వ్యవహరించాడు. దీంతో జోగి, అద్దేపల్లి మధ్య సంబంధ వివరాలను రాబట్టేందుకు పోలీసులు దృష్టి సారించారు. అక్రమ, నకిలీ మద్యం అమ్మకాలు సాగించినందుకు రమేష్‌కు పలు దఫాలు ముడుపులు కూడా ఇచ్చేవాడని చెప్పాడు. మరో నిందితుడు కల్యాణ్ కీలక వివరాలు వెల్లడించాడు.

జనార్దనరావు భాగస్వామిగా ఉన్న శ్రీనివాస వైన్స్‌లో నిర్వహణ బాధ్యతలను చూసేవాడు. ఇబ్రహీంపట్నం నుంచి నకిలీ మద్యాన్ని ఈ దుకాణంలో విక్రయించారు. వీరితోపాటు మిగిలిన నిందితుల నుంచి ముఖ్య విషయాలను రాబట్టారు.

గోవా నుంచి తెద్దామని .. నకిలీ మద్యం తయారీకి ముందు.. గోవా నుంచి అక్రమ మద్యం తెచ్చి ఇబ్రహీంపట్నంలో అమ్ముదామని జనార్దనరావు ప్లాన్ చేసుకున్నాడు. వైకాపా ఏలుబడిలో ఏపీలో మద్యం ధరలు మిగిలిన రాష్ట్రాల కంటే అధికంగా ఉండడంతో ఈ ప్రణాళిక సిద్ధం చేశాడు. ఇందుకు గోవా వెళ్లినప్పుడు బాలాజీతో చర్చించాడు. అక్కడి నుంచి ఇబ్రహీంపట్నం తీసుకొచ్చి అమ్మకాలు సాగించాలంటే కష్టమని భావించి ప్రణాళికను పక్కనపెట్టారు. దీనికి బదులుగా గోవా నుంచి స్పిరిట్ తెచ్చి ఇబ్రహీంపట్నంలోనే నకిలీ మద్యం తయారీకి సాయం చేస్తానని బాలాజీ చెప్పడంతో దీనికి అంగీకరించాడు.

మొబైళ్లలో కీలక ఆధారాలు... నిందితుల ఫోన్లలో ఆధారాలను తొలగించినా.. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో వీటిని తిరిగి రాబట్టారు. మొబైళ్లలో కాల్ రికార్డులు, లావాదేవీల స్క్రీన్ షాట్‌లు, ఫొటోలు, తదితరాలను రిట్రీవ్ చేశారు. హైదరాబాద్‌లో జనార్దనరావు ప్రారంభించిన ఈ7 బార్ నుంచి అక్రమంగా మద్యాన్ని క్యాన్లలో ఇబ్రహీంపట్నం తెచ్చినట్లు కాగితాల్లో రాసుకున్న వివరాలు కూడా బయటకు వచ్చాయి. బార్ ఏర్పాటుకు ముందు హైదరాబాద్‌లో మద్యం కొని తరలించిన ఆధారాలూ లభించాయి. 2021 నుంచి ఎన్డీపీఎల్‌ను జిల్లాకు తెచ్చి సీసాల్లో నింపినట్లు తేలింది. నిందితుల ఫోన్లలో వాట్సాప్ చాట్స్ కూడా లభ్యమయ్యాయి. వీటిలో నకిలీ లేబుళ్ల డిజైన్లు, ప్రింటింగ్ ఆర్డర్లు కూడా దొరికాయి.

కోర్టులో హాజరు... నిందితులు రవి, బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్ష్‌ల కస్టడీ ముగియడంతో మంగళవారం విజయవాడ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. తర్వాత వారిని నెల్లూరు, విజయవాడ కారాగారాలకు తరలించారు. నిందితుల నేర అంగీకార స్టేట్‌మెంట్లు, వీడియోలను సిట్ అధికారులు కోర్టులో సమర్పించారు.

అడ్డగోలుగా కట్టి.. ముడుపులు కొల్లగొట్టి!

ఈనాడు, అమరావతి

☛ విద్యుత్తు టవర్ల ఎలైన్‌మెంట్ మార్చి భారీగా వసూళ్లు

☛ ఎన్‌హెచ్‌ఏఐ, ట్రాన్స్‌కో, పవర్‌గ్రిడ్ సిబ్బంది చేతివాటం

ఇది నున్న సమీపంలో నిర్మించిన విద్యుత్తు టవర్ల ఎలైన్‌మెంట్ చిత్రం. అప్రూవ్‌డ్ ఎలైన్‌మెంట్ ప్రకారం **ఆకుపచ్చ గీత వెళ్లిన మార్గంలో టవర్లు నిర్మించాలి. ఇక్కడ మాత్రం ఎరుపు గీత గుండా అడ్డగోలుగా.. అడ్డదిడ్డంగా టవర్లు నిర్మిస్తున్నారు.** ఇలా నున్నలో ఓ టవర్ ప్రైవేట్ లేఔట్‌లో నిర్మిస్తుండగానే వివాదం చెలరేగింది.

'పశ్చిమ బైపాస్ పరిధిలో వెళుతున్న విద్యుత్తు టవర్ల నిర్మాణం అడ్డగోలుగా చేపడుతున్నారు. అధికారిక ఎలైన్‌మెంట్‌కు, క్షేత్రంలో నిర్మాణాలకు పొంతన లేదు. ఎన్‌హెచ్‌ఏఐ, ఏపీ ట్రాన్స్‌కో, పవర్ గ్రిడ్‌లో కొందరు ఒప్పంద సిబ్బంది చేతివాటం వల్లే ఈ అతిక్రమణలు జరుగుతున్నాయి. ఫలితంగా పశ్చిమ బైపాస్‌పై హైటెన్షన్ వైర్ల వివాదాలు కొలిక్కి రావడం లేదు.'

రూ.లక్షల్లో ముడుపులు...

పశ్చిమ బైపాస్ రావడంతో సమీపంలో భూముల విలువ భారీగా పెరిగింది. బైపాస్‌పై 13 చోట్ల విద్యుత్తు టవర్ లైన్లు దాటుకుంటూ వెళ్లాల్సి ఉంది. ఇదే అదనుగా ఎన్‌హెచ్‌లో కొందరు ఒప్పంద ఉద్యోగులు.. పవర్‌గ్రిడ్, ట్రాన్స్‌కో సిబ్బందిలతో కుమ్మక్కయ్యారు. విద్యుత్తు టవర్ల నిర్మాణానికి ఇచ్చిన ఎలైన్‌మెంట్ ప్రకారం టవర్ల నిర్మాణం, లైన్లు వెళ్లే భూముల యజమానులతో మాట్లాడారు. రూ.కోట్ల విలువైన మీ భూముల్లో టవర్లు నిర్మించినా, లైన్లు వెళ్లినా విలువలు పాతాళానికి పడిపోతాయని భయపెట్టారు. ఎలైన్‌మెంట్ మార్చేస్తామని బేరం తెగ్గొట్టారు. ఒక్కొక్కరి నుంచి భూమి విలువ బట్టి రూ.20-30 లక్షలు వసూలు చేశారు. తర్వాత కొందరు భూ యజమానులతో జాయింట్ వెంచర్‌గా అభివృద్ధి చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. 7 నుంచి 10 టవర్ల వరకు ఇలా ఎలైన్‌మెంట్ మార్చి నిర్మించారు. దీంతో మార్చిన ఎలైన్‌మెంట్ పరిధిలోకి వచ్చే రైతులు భూములు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్నా ఎన్‌హెచ్‌ఏఐ, ట్రాన్స్‌కో, పవర్‌గ్రిడ్ అధికారులు మిన్నకుండటంపై అనుమానాలు వస్తున్నాయి.



ఇదీ సూరంపల్లి సమీపంలో పశ్చిమ బైపాస్‌పై వెళ్లిన విద్యుత్తు టవర్ల నిర్మాణ చిత్రం. అప్రూవుడ్ ఎలైన్‌మెంట్ ప్రకారం **(ఆకుపచ్చ గీత)** రోడ్డు నుంచి 41 మీటర్ల దూరంగా టవర్ల నిర్మించాలి. ఇక్కడ మాత్రం రోడ్డుకు 19 మీటర్ల దూరంలోనే **(ఎరుపు గీత)** టవర్లు నిర్మించారు.

దుర్గగుడి అంతరాలయ దర్శనం నిలుపుదల

ఇంద్రకీలాద్రి: దుర్గగుడి అంతరాలయ దర్శనం నిలిపి వేస్తున్నట్లు ఆలయ ఈవో శీనానాయక్ తెలిపారు. కార్తిక మాసం ముగుస్తుండడంతో భక్తుల రద్దీ దృష్ట్యా ఈనెల 14, 15, 16 తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంతరాలయ దర్శనం రూ.500 టికెట్ల విక్రయం నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ఈ మూడు రోజులు భక్తులందరికి బంగారు వాకిలి దర్శనం మాత్రమే ఉంటుందని తెలిపారు. వీఐపీ సిఫార్సు లేఖలు కూడా అనుమతించమని భక్తులు సహకరించాలని కోరారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

✦ **రైలు నంబరు 07455 నర్సాపూర్-సికింద్రాబాద్‌కు:** ఈ నెల 12న సాయంత్రం 6.30 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి 13న ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది. ✦ **07179 అనకాపల్లి-సికింద్రాబాద్‌కు:** 15 సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నల్గొండలో ఆగుతుంది.

శబరిమలకు.. **07115/07116** చర్లపల్లి-కొట్టాయంకు: 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలు దేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, త్రిసూర్, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.

✦ **20న రెండు రైళ్ల రద్దు..** తుని, హంసవరం, అన్నవరం, రావికమతం స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా 20న రైలు నంబరు 17267/17268 కాకినాడ పోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: పారిశ్రామికాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను యువత, నూతన పారిశ్రామికవేత్తలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. రాష్ట్రంలో 50 ఎంఎస్‌ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన కార్యక్రమానికి కృష్ణా యూనివర్సిటీ నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలోని బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో రూ.12 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న శ్రీవేద ఇన్నోవేషన్ పార్కు ప్రైవేట్ లిమిటెడ్‌కు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.

కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

చిరువ్యాపారులకు రుణసాయం..

కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ మంచి ఆలోచనలతో ముందుకొస్తే వ్యాపారవేత్త కావడం సులభమే అన్నారు. పీఎంఈజీపీ పథకం ద్వారా 40, 60 శాతం రాయితీలతో బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో గుర్తించిన చిన్న వ్యాపారులకు సహకారం అందించే లక్ష్యంతో ఎంపిక చేసిన 300 మందిలో 70 మందికి రుణసహాయం అందించేలా చర్యలు తీసుకున్నట్టు వివరించారు. శ్రీవేద ఇన్నోవేషన్స్ రాష్ట్రంలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ అన్నారు.

ఓడరేవు ఆధారిత పరిశ్రమలు రానున్నాయ్..

ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ మచిలీపట్టణానికి మహర్దశ రాబోతోందని, ఓడరేవు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్టు చెప్పారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ మొదటి దశలో భాగంగా పామర్రు నియోజకవర్గంలో శంకుస్థాపన చేసిన ఎంఎస్ఎంఈ పార్కు వచ్చే 6 నెలల్లో పూర్తికానుందన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ వ్యాపారవేత్తగా ఎదుగుదలలో తన అనుభవాలను వివరించారు. సిఫ్రాల్యాబ్స్ లిమిటెడ్ ఎండీ, శ్రీవేద ఇన్నోవేషన్స్ అధినేత సత్యన్నారాయణ మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలకు తన ప్రోత్సాహం ఉంటుందని చెబుతూ..తన పరిశ్రమ ద్వారా 4,500 మంది నిరుద్యోగులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాంజీ, డీఐసీ జీఎం వెంకట్రావు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దీవన్, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడలో విద్యుత్తు విజిలెన్స్ తనిఖీలు

రూ.12.86 లక్షల జరిమానాల విధింపు

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తప్పక వారి లోడును అప్‌గ్రేడు చేయించుకోవాలని విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సీహెచ్.వాసు పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో విద్యుత్ విజిలెన్స్ వారు 40 బృందాలుగా ఏర్పడి 3340 గృహ సర్వీసులు, 396 వాణిజ్య సర్వీసుల్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీ చేసిన వాటిలో 443 సర్వీసులకు అదనపు లోడు 643 కిలోవాట్లు ఉందని, దీనికిగాను వారికి రూ.12,86,000లను జరిమానా విధించామన్నారు. విద్యుత్ చౌర్యం చేసిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. విద్యుత్ చౌర్యంపై 9440812091, 9440812362, 9440812363 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అధికారులు జి.బి.శ్రీనివాసరావు, నాగ బాపిరాజు, కె.ఉషా, సిబ్బంది పాల్గొన్నారు.

వినోద ప్రపంచం

పీపీపీ పద్ధతిలో భవానీద్వీపం అభివృద్ధి

వాటర్ పార్కు

ఈతకొలను

ఆకర్షణీయమైన కేఫ్

భవానీపురం, న్యూస్‌టుడే

కృష్ణానది మధ్యలో ఉన్న భవానీద్వీపానికి నూతన శోభ చేకూరనుంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ద్వీపాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ద్వీపాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నారు. అమరావతి ప్రాంతానికే వన్నె తీసుకొచ్చేలా ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. విశ్వనాథ్ అవెన్యూస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు భవానీద్వీపం అభివృద్ధి బాధ్యతలను అప్పగించనున్నారు. ద్వీపంలో అభివృద్ధి పనులు చేపట్టేలా భూమిని కేటాయించారు. భూకేటాయింపులకు సంబంధించి ఏపీ క్యాబినెట్ సమావేశంలోనూ తీర్మానం చేశారు. చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు అందరినీ మెప్పించేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.

అత్యున్నత స్థాయి ప్రమాణాలతో..

పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నారు. ద్వీపానికి వచ్చిన వారు రోజంతా సంతోషంగా గడిపే విధంగా వివిధ రకాల సౌకర్యాలను కల్పించనున్నారు. ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టనున్నారనే విషయమై డిజైన్లను సైతం ప్రభుత్వ పెద్దలకు, ఏపీ పర్యాటక శాఖ అధికారులకు అందజేశారు.



అభివృద్ధి నమూనా చిత్రం

మినీ వరల్డ్

ఈత కొలనులు, క్రీడామైదానాలు, ప్రార్థనా మందిరాలు, చిన్నారులు, పెద్దల కోసం అడ్వెంచర్ స్పోర్ట్స్, తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు.

వివిధ రకాల క్రీడా సముదాయం

హోటల్, రెస్టారెంట్లు, షెడ్‌లు, చిన్నారులు, పెద్దలు, వేవ్ పూల్, కేఫ్, స్నోపార్క్, షన్ ఫ్లావర్, అడ్వెంచర్ స్పోర్ట్స్, కిడ్స్ జోన్, ఉద్యానాలు, గోకార్టింగ్, బగ్గీ స్లైడర్, బ్యాడ్మింటన్ కోర్టులు, రోప్ కోర్స్, జిప్‌లైన్, 360 సైకిల్ తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రకకట్టడాల నమూనాలతో కూడిన మినీ వరల్డ్ ప్రాంతం ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నారు.

నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ హారిక

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం దక్కేలా చర్యలు తీసుకోవాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధికారులకు సూచించారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాల్లో వివిధ అంశాలను ఆయా సంఘాల సభ్యులు ప్రస్తావించారు. పంట నష్టం లెక్కింపు విషయంలో వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని కొందరు సూచించగా, మరికొందరు పడిపోయిన పైరే కాకుండా..నిలుచుని ఉన్న పంట దెబ్బతిన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులను ఆదుకోవాలని కోరారు. కోఆప్షన్ సభ్యుడు గౌస్ మాట్లాడుతూ నూతన పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడానికి కారణాలు చెప్పాలని ప్రశ్నించారు. గూడూరు మండలంలో గృహాలు నిర్మించుకున్న పలువురు లబ్ధిదారుల బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో వారు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక జడ్పీటీసీ సభ్యుడు సమావేశం దృష్టికి తీసుకురాగా పరిశీలిస్తామని అధికారులు స్పష్టం చేశారు. పీఎంఏవై పథకం ద్వారా గృహం నిర్మించుకునేందుకు దరఖాస్తు గడువును కేంద్రం ఈనెల 30 వరకూ పొడిగించిందని చెప్పారు.

ఆసుపత్రులు అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయండి .. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా వైద్యం చేయించుకున్న వారి నుంచి కొన్ని ఆస్పత్రుల్లో అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సభ్యులు చెప్పడంతో ఆరోగ్యశ్రీ సమన్వయ అధికారి స్పందిస్తూ.. ఎవరికీ అదనంగా ఒక్క రూపాయి చెల్లించనవసరం లేదన్నారు. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే 9281068152, 9440701873 నంబర్లకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సభ్యులు సమావేశాల్లో లేవనెత్తిన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఉమ్మడి కృష్ణా పరిధిలో అపరిష్కృతంగా ఉన్న తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి తదితరాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అధికారుల గైర్హాజరుపై.. కొందరు అధికారులు స్థాయీ సంఘ సమావేశాలకు రావడం లేదన్న ఫిర్యాదుపై జడ్పీ సీఈవో కన్నమనాయుడు స్పందిస్తూ బాధ్యుడైన ప్రతి అధికారి సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరైన వారి వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. సభ్యుల 15 నెలల గౌరవేతన బకాయిల గురించి మాట్లాడుతూ ప్రస్తుతం రాబోయే 3 నెలలకు బడ్జెట్ ఉందని, పాత బకాయిల విడుదల కోసం కృషి చేస్తున్నట్టు వివరణ ఇచ్చారు. డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, ఆయా స్థాయీ సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అనధికార లేఔట్లు క్రమబద్ధీకరించాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలోని అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని ముడ, సీఆర్‌డీఏ అధికారులను కలెక్టర్ బాలాజీ ఆదేశించారు. భూమి క్రమబద్ధీకరణ పథకం అమలుపై జేసీ నవీన్, డీఆర్వో చంద్రశేఖరరావుతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం భూమి క్రమబద్ధీకరణ పథకాన్ని మరో 3 నెలలు పొడిగించిందన్నారు. జేసీ మాట్లాడుతూ ముడ పరిధిలో ఆమోదం పొందని లేఔట్లు 413 ఉన్నట్టు తెలిపారు. వీటిలో 205 మంది ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్నారన్నారు. సీఆర్డీఏ సంయుక్త సంచాలకులు ఇందుప్రియ, డీడీ వరహాలబాబు, డీపీవో అరుణ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ, ప్రణాళికాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం ఆరుగొలను వద్ద 216 హెచ్ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఓ రైతు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరుగొలనుకు చెందిన ఈడ్పుగంటి బాలరాజు(74) ఉదయం తన ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై పొలానికి బయలుదేరారు. గ్రామ శివారులోని పొలానికి వెళ్లేందుకు మలుపు తిరుగుతుండగా, అదే గ్రామానికి చెందిన జంపాన అంకారావు వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో బాలరాజు ఒక్కసారిగా తన వాహనంపై నుంచి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. తలకు బలమైన గాయాలవడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన అంకారావుకు గాయాలవడంతో గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆత్కూరు వద్ద వృద్ధురాలు..

గన్నవరం గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉంగుటూరు మండలం ఆత్కూరు వద్ద సోమవారం రాత్రి కటికల జోజమ్మ(60) జాతీయ రహదారి దాటుతున్నారు. ఈ క్రమంలో విజయవాడ నుంచి ఏలూరు వెళ్తున్న వాహనం ఆమెను బలంగా ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పెరిగిన కృష్ణా వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్: నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో వరద ప్రవాహం మంగళవారం పెరిగింది. ఉదయం ఆరు గంటలకు ఎగువ నుంచి 23,695 క్యూసెక్కులు వచ్చింది. ఈ క్రమంలో 14,500 క్యూసెక్కులను సముద్రంలోకి, 9,195 క్యూసెక్కులను కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు విడుదల చేశారు. తర్వాత క్రమేపీ పెరిగింది. సాయంత్రం ఆరు గంటలకు ఎగువ నుంచి 53,780 క్యూసెక్కుల వరద వచ్చింది.

ఆర్డీవో కార్యాలయానికి వంశీ రాక

గుడివాడ, న్యూస్‌టుడే: బాపులపాడు, గన్నవరం మండలాల లోని పలు చోట్ల మైనింగ్ తవ్వకాలపై తనకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని గతంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యంకు ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా ఆయన మంగళవారం గుడివాడ ఆర్డీవో కార్యాలయానికి విచారణ నిమిత్తం వచ్చారు. ఆర్డీవో 24న కూడా ఆయన ఇదే వ్యవహారంపై వచ్చారు. సమాచారం పరిశీలించుకోవడానికి ఒక రోజు ముందుగా తెలిపి వెళ్లవచ్చని ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం వంశీకి సూచించారు. వంశీతో పాటు ఆయన అధ్వకేటు కూడా ఉన్నారు.

విలువల రాజకీయవేత్త కృష్ణారావు

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, తదితరులు

బర్రంకుల(నాగాయలంక), న్యూస్‌టుడే: విలువలతో కూడిన రాజకీయాలతో ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తారని, దానికి ఉదాహరణ దివంగత మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలేనని ఆర్టీసీ చైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు నాగాయలంకలో మంగళవారం నాటికి వంద రోజులు పూర్తయిన సందర్భంగా నాగాయలంక, భావదేవరపల్లి, తలగడదీవి, బర్రంకుల గ్రామాల్లో మండలి వెంకట కృష్ణారావు విగ్రహాల వద్ద పలు కార్యక్రమాలు జరిగాయి. బర్రంకుల పీఏసీఎస్ అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మార్క్‌ఫెడ్ చైర్మన్ బండి రామకృష్ణ ప్రారంభించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి లక్ష్మణరావు, సర్పంచ్ మండలి బాలకృష్ణ రావు, మండలి వెంకట్రామ్, గోపాలం వెంకటేశ్వరరావు, ఆర్.డి.విల్సన్, తదితరులు పాల్గొన్నారు. సంజీవని హాస్పిటల్ వైద్యులు సీతా చైతన్య సాయిదుర్గ, చలపతి, యు.ప్రదీప్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. తొలుత నాగాయలంక సాయిబాబా ఆలయం వద్ద మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం వసతిగృహాల సంక్షేమాధికారులు, గురుకుల పాఠశాలల డిప్యూటీ వార్డెన్లకు విద్యార్థుల సంక్షేమంపై శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారం, మంచినీరు సక్రమంగా ఉండాలన్నారు. వసతిగృహ ప్రాంగణాల పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం పనికిరాదని చెప్పారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్యులు, ఏఎన్ఎంల పర్యవేక్షణలో వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆహారం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆహార భద్రతాధికారి గోపాలకృష్ణ తెలిపారు. మంచినీటి పరీక్ష నిర్వహించే పరికరాల పనితీరు వివరించిన వైద్యారోగ్యశాఖ అధికారులు వసతిగృహాలకు అవసరమైన పరికరాలను అందజేశారు. ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డీటీడబ్ల్యూవో ఫణిధూర్జటి, బీసీ సంక్షేమాధికారి రమేష్, డీఎంహెచ్‌వో యుగంధర్ పాల్గొన్నారు.

చెరువులో పడిన చిన్నారి.. రక్షించిన పారిశుద్ధ్య సిబ్బంది

కానూరు, న్యూస్‌టుడే: కానూరు సిద్ధిఖ్‌నగర్-2 అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యంతో మూడేళ్ల వయసున్న చిన్నారి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి.. పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తతో సురక్షితంగా బయటపడ్డాడు. సేకరించిన వివరాల మేరకు.. సదరు చిన్నారిని.. అతడి తల్లిదండ్రులు మంగళవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రంలో వదిలి వెళ్లిపోయారు. అనంతరం చిన్నారి బయటకు వచ్చేసి ఆడుకుంటూ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి అందులో పడిపోయాడు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు పనిచేస్తున్న సిబ్బంది గమనించి బయటకు తీసి రక్షించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి చేరుకుని తమ బిడ్డను చూసుకొని ఊపిరి పీల్చుకున్నారు. బాలుడిని గమనించి కేంద్రంలో కూర్చోబెట్టాల్సిన అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలి నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని బాధిత తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కేంద్రానికి గేటు లేకపోవడం కూడా ఘటనకు కారణమని తెలిసింది.

అర్జీలు పరిష్కరించని వారికి మెమోలు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు పరిష్కారం చూపని వారికి మెమోలు ఇవ్వాలని, అందుకు వీలుగా నమూనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ చెప్పారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఏఎస్పీ వీవీ నాయుడుతో కలిసి ఆయన ప్రజా అర్జీల పరిష్కారంపై ముఖ్యమైన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులకు సక్రమంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోయినా, అర్జీదారునితో మర్యాదగా వ్యవహరించ లేదని గుర్తించినా.. అటువంటి లోటుపాట్లు ఉన్న అర్జీలను ఆడిట్ బృందం పరిశీలించవచ్చన్నారు. పోలీస్‌శాఖ పరంగా ఎండార్స్‌మెంట్లను అర్జీదారునికి అందచేయడం లేదన్న ఫిర్యాదులున్నాయని, అలా జరగకుండా సరిచేసుకోవాలని సూచించారు. ఆడిట్ బృందం అవగాహనా లోపంతో అనవసరంగా అర్జీలను తెరిచే ప్రయత్నం చేయవద్దని స్పష్టం చేశారు.

భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీఆర్డీఏ పరిధిలోని గ్రామాల్లోని అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోవద్దని అధికారులు సూచించారు. అలాంటి వాటికి విద్యుత్, తాగు నీరు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల అనుమతులు ఇవ్వబోమని మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీఆర్డీఏ పరిధిలో భవన నిర్మాణాలు చేసే వారు తప్పని సరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, అనధికారిక కట్టడాలు గుర్తిస్తే 70955 99838 నంబరుకు వాట్సప్ లేదా 0866 2527154కు ఫోన్‌కు చేసి ఫిర్యాదు చేయవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు,

సింగపూర్ పర్యటనకు నాగాయలంక జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు

డాక్టర్ కొమ్మినేని ఉదయ్‌కుమార్

నాగాయలంక, న్యూస్‌టుడే: మును పెన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ప్రభుత్వ ఖర్చులతో సింగపూర్ పంపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నాగాయలంక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కొమ్మినేని ఉదయ్‌కుమార్ ఈ సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. ఈయన ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి పురస్కారం అందుకున్నారు. ఈ నెల 27న ఈయన సింగపూర్ వెళ్లనున్నారు. డిసెంబర్ 2 వరకు ఆ దేశంలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్‌లో అమలు చేస్తున్న అధునాతన విద్యా విధానాలపై అధ్యయనం చేస్తారు. ఆ దేశంలోని ప్రముఖ పాఠశాలలను సందర్శిస్తారు.

అదృష్టంగా భావిస్తున్నా... సింగపూర్ పర్యటన రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన గొప్ప అవకాశం. దీన్ని అదృష్టంగా భావిస్తున్నా. అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసి, తద్వారా రాష్ట్ర విద్యా వ్యవస్థ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. **-డాక్టర్ కొమ్మినేని ఉదయ్‌కుమార్**

వరి రైతు ఉరుకులు పరుగులు

వరి కోత కోస్తున్న యంత్రం

గుట్టగా పోసిన వరి ధాన్యం

వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో జిల్లాలో అన్నదాతల వెన్నులో వణుకు పుడుతోంది. చల్లని గాలులకు వరి పంట నేల వాలుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే డెల్టాలో కొన్ని చోట్ల వరి కోత కోశారు. మరికొన్ని చోట్ల యంత్రాలతో కోత కోసి పరదాలపై ధాన్యం ఆరబోశారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి ఎన్నో ఒడుదొడుకులు లోనైనా పంట బాగా పండింది. జిల్లాలో సుమారు 1.60 లక్షల హెక్టార్లలో రైతులు ఖరీఫ్ వరి సాగు చేశారని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తోట్లవల్లూరు మండలంలో సుమారు 8,500 ఎకరాల్లో వరి పంటను సాగుచేశారు. కొంతమేర నష్టం వాటిల్లగా మిగిలిన వరి పంటకు సుమారు ఎకరాకు 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వస్తోందని రైతులు చెబుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో 35 శాతం వరకు పంట కోత కోసి పొలాల్లో ఉంది. ఎకరానికి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కొద్దిగా ముందుగా విత్తిన వారు కోతలు కోయగా, చాలా మంది కోతలు కోయటానికి సిద్ధమయ్యారు.

- తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

ములాఖత్‌లు పెంచాలన్న జోగి పిటిషన్‌పై ముగిసిన వాదనలు

13న వెలువడనున్న తీర్పు

ఈనాడు - అమరావతి: ములాఖత్‌లు పెంచాలన్న వైకాపా నేత జోగి రమేష్ పిటిషన్‌పై విజయవాడ ఎక్సైజ్ కోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. నకిలీ మద్యం కేసులో నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న జోగి.. ములాఖత్‌లు పెంచాలని పిటిషన్ వేయగా మంగళవారం విచారణ జరిగింది. తీర్పు నిమిత్తం ఈనెల 13వ వాయిదా పడింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై కౌంటర్లు దాఖలు చేసేందుకు 13వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. జనార్దనరావు, జగన్మోహనరావుల రెండో విడత కస్టడీ కోసం సిట్ దాఖలు చేసిన పిటిషన్లపై నిందితుల తరఫు న్యాయవాదులు కౌంటర్లు దాఖలు చేసేందుకు వీలుగా 17వ తేదీకి వాయిదా పడింది. జోగి రమేష్, రాముల కస్టడీ పిటిషన్లపై విచారణ గురువారానికి వాయిదా వేశారు. ములకలచెరువు కేసులో అరెస్టు అయి మదనపల్లి కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మిథున్‌దాస్, అంతదాస్, హాజి, రాజులను పీటీ వారెంట్‌పై విజయవాడ కోర్టులో హాజరుపర్చేందుకు తీసుకొస్తున్నారు. వీరిని బుధవారం న్యాయస్థానంలో హాజరుపర్చి, రిమాండ్ విధించిన తర్వాత మదనపల్లికి తరలించే వీలుంది. ఈ కేసులో అరెస్టు అయిన సతీష్ (ఏ17)ను కస్టడీకి ఇస్తూ కోర్టు బుధవారం ఉత్తర్వులిచ్చింది. ఈనెల 13 నుంచి 17 వరకు కోర్టు అనుమతించింది.

మదర్సాలో ముగ్గురు బాలికలు అదృశ్యం

పెడన, న్యూస్‌టుడే: పెడనలోని మదర్సాలో ముగ్గురు బాలికలు అదృశ్యమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచి బాలికలు కన్పించడం లేదని ప్రిన్సిపల్ అహ్మద్ షబీర్ మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ విచారణ చేపట్టారు. బంటుమిల్లి, విజయవాడ, కాకినాడల నుంచి ముగ్గురు బాలికలు జూన్ నెలలో మదర్సాకు వృత్తి విద్యాకోర్సులు నేర్చుకునేందుకు వచ్చారు. మదర్సాలోని హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. ఈనేపథ్యంలో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు స్కూలు విడిచే సమయంలో డేస్కాలర్లతో బయటకు వచ్చిన ఈముగ్గురు బాలికలు తిరిగి రాలేదు. హాస్టల్ నుంచి అదృశ్యమైనట్లు గుర్తించిన యాజమాన్యం తల్లితండ్రులకు సమాచారం ఇచ్చింది. మంగళవారానికి కూడా ఇళ్లకు వెళ్లకపోవడంతో పోలీసులకు ప్రిన్సిపల్ ఫిర్యాదు చేశారు. దీనిపై వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించామని సీఐ చెప్పారు. కాకినాడకు చెందిన బాలిక వద్ద సెల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించి..సాంకేతిక పరిజ్ఞానంతో ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈసంఘటనపై ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి దర్యాప్తు వేగవంతం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 246 చికెన్ స్కిన్‌లెస్ - 256.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

విజయ్‌భాస్కర్‌రెడ్డికి ఒక్క రోజు మధ్యంతర బెయిల్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం : సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా పలువురు మహిళలపై అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డికి ఒక్కరోజు మధ్యంతర బెయిల్ మంజూరైంది. తన తండ్రి పెదకర్మకు 5 రోజులకు అనుమతిస్తూ మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని నిందితుడి తరఫు న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం ఇరువర్గాల వాదనలను రెండో ఏసీఎంఎం కోర్టు న్యాయాధికారి రాధిక విన్నారు. కనీసం రెండు రోజులైనా మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని నిందితుడి తరఫు న్యాయవాది కోరారు. ఈ నెల 13న ఒక్కరోజు మధ్యంతర బెయిల్‌ను న్యాయాధికారి మంజూరు చేశారు. పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్, నిందితుడి తరఫు న్యాయవాది వేసిన బెయిల్ పిటిషన్ విచారణ బుధవారానికి వాయిదా పడ్డాయి.

☛ మరోవైపు మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి సోదరుడు ఓబుల్‌రెడ్డికి ఈ నెల 12 నుంచి 15 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆరో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ లెనిన్‌బాబు ఉత్తర్వులు ఇచ్చారు. 15న సాయంత్రం 5 గంటలకు కోర్టులో లొంగిపోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

91.9FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2023 model AP40 AL 1616 Maruti Dzire VXI ... ✆ 94409 09792.

PEOPLE CARE
OLD AGE HOME
గాయత్రి గ్రూప్, VJA వృద్ధులకు ... ✆ 97040 21122, 96038 42233

BUSINESS SERVICES
బంగారం కొనబడును ... ✆ 87907 41166
బంగారం కొనబడును ... ✆ 81422 92071

REAL ESTATE
PLOT FOR SALE
4999 to 8999/- CRDA, ... ✆ 83749 36634

FOR SALE

JOBS

DTP ఆపరేటర్స్ ... ✆ 77028 02126, 98484 07654.
ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు వార్డెన్‌గా పనిచేయుటకు డిగ్రీ అర్హత గల లేడీ కావలెను. శాలరీ 10k + వసతి సదుపాయం కలదు. ✆ 95733 38778.
VJA మొగల్‌రాజ్‌పురంలో ప్రముఖ ... ✆ 9177817557
GV ... ✆ 94402 31326
... ✆ 77309 58410.
... ✆ 99664 27765.
... ✆ 96493 55009.
... ✆ 91772 95201.

TOURS AND TRAVELS
ఇండియన్ రైల్వేస్ ... 10.12.25 ... రూ. 8,500- 2SL, 3AC, 2AC, 1AC ... 93550 21516, www.tourtimes.in

Book your 5 lines Classified Colour Rs.1200/- 3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/- 3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జీ.ఎస్.టి. అదనం
PH: 98496 97616

గమనిక

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

దాతల తోడ్పాటుతో రహదారికి మరమ్మతులు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: చినగొల్లపాలెం-కాళీపట్నం రహదారి అధ్వానంగా తయారవడంతో మరమ్మతులకు గ్రామంలోని దాతలు ముందుకొచ్చారు. కరింశెట్టి చిన్నారి, బొల్లా అబద్ధం, సూరగాని బ్రహ్మం, కొక్కిలిగడ్డ పరమేశ్, యాళ్ల దాసు, మాజేటి మోహన్‌కృష్ణ, పెంటపాటి సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీను, సానా రాంబాబుల తోడ్పాటుతో రహదారికి మరమ్మతులు చేశారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గూడూరు, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి అన్నారు. తుపాను కారణంగా గూడూరు పునరావాస శిబిరాల్లో ఉన్న వారికి ప్రభుత్వం అందించిన సాయాన్ని మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను సాయాన్ని వెంటనే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. కూటమి నాయకులు ఎన్‌ఏబేగ్, బాసంశెట్టి విజయ్, బేతాళస్వామి, తమ్మన శ్రీను, వీఆర్వో కరీముల్లా పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న పోతన స్వామి, నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

❖ నగరంలోని హౌసింగ్‌బోర్డు బైపాస్ సర్కిల్ సమీపంలో రహదారి పక్కన వేసిన చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే వారు పడుతున్న ఇబ్బందులను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

❖ సర్కారుతోట సమీపంలో రహదారి పక్కన చెట్లకొమ్మల వ్యర్థాలు గుట్టగా వేసి వదిలేయడంతో స్థానికులతోపాటు అటుగా వెళ్లేవారు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా.. అధికారులకు వివరించగా సంబంధిత విభాగ సిబ్బందిని పంపి వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

–న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

అందుబాటులో వైద్యం.. అందరికీ ఆరోగ్యం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణాలు చేపట్టింది. వాటిల్లో చాలాచోట్ల అసంపూర్తిగా మిగిలిపోయాయి. అవసరం ఉన్న చోట్ల నిర్మించకపోగా.. నిర్మించిన చోట అసంపూర్తిగా వదిలేయడంతో ఆయాప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తిచేయడంతోపాటు అవసరం ఉన్న చోట్ల నూతన కేంద్రాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా బందరు, పెడన నియోజకవర్గాల్లో పలు కేంద్రాల నిర్మాణాలకు నిధులు విడుదల చేయడంతో అధికారులు ఆదిశగా కార్యాచరణ చేపట్టారు.

21 కేంద్రాలకు రూ.7.56 కోట్లు

గూడూరు మండలంలో కంకటావ, ముక్కొల్లు, ఆకులమన్నాడు, గూడూరు-1, లేళ్లగరువు, మల్లవోలు-2 ఆరోగ్య కేంద్రాలకు కొత్త భవనాల నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. పెడన మండలంలోని చెన్నూరు, కమలాపురం, ఉరివి, కొంకేపూడి, బంటుమిల్లి మండలంలో బంటుమిల్లి-2, కృత్తివెన్ను మండలంలోని చినపాండ్రాక, కృత్తివెన్ను, చినగొల్లపాలెం-1, చినగొల్లపాలెం-2, పడతడిక, బందరు మండలంలోని పోలాటితిప్ప, వాడపాలెం, అరిశేపల్లి, గోకవరం, పెదపట్నం గ్రామాల్లోని కేంద్రాలకు నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఆయా ప్రాంతాల్లో మొత్తం 21 కేంద్రాలకు రూ.7.56 కోట్లు విడుదల చేసింది. దీంతో పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలు కేంద్రాల నిర్మాణానికి స్థలాలు సేకరించగా, మిగిలిన వాటికి కూడా స్థలాల అన్వేషణలో ఉన్నారు.

గూడూరు మండలం ఆకులమన్నాడులో శిథిలావస్థకు చేరిన ఆరోగ్యకేంద్రం

అసంపూర్తి భవనాలకు రూ.2.67 కోట్లు

రెండు నియోజకవర్గాల పరిధిలో వైకాపా ప్రభుత్వ అలసత్వ వైఖరితో వివిధ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలకు కూడా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. 19 భవనాలకు రూ.2.67 కోట్లు కేటాయించారు. కొత్త భవనాలకు ఆర్థిక సంఘం నుంచి, అసంపూర్తి భవనాలకు జాతీయ ఆరోగ్యమిషన్ నుంచి నిధులు విడుదల చేశారు.

పనులు సత్వరం చేపడతాం



విడుదలైన నిధులతో త్వరితగతిన ఆరోగ్య కేంద్రాల పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నూతన భవనాల పనులకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నాం. మిగిలిన పనులను గుత్తేదారులకు కేటాయించి, వేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నాం. ఆదిశగా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు కూడా జారీ చేశాం.

- నగేష్‌కుమార్, డీఈ, మచిలీపట్నం

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

39వ డివిజన్‌లో చెక్కు అందజేస్తున్న కూటమి నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట వరమని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్ అన్నారు. నగరంలో 34వ డివిజన్‌కు చెందిన అబ్దుల్‌సత్తార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అతని ఆర్థిక పరిస్థితిని హసీమ్‌బేగ్ మంత్రి రవీంద్ర దృష్టికి తీసుకెళ్లగా.. ప్రభుత్వం రూ.20 వేలు మంజూరు చేయగా ఆమొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. 39వ డివిజన్‌కు చెందిన జె.జ్వాలానరసింహం అనారోగ్య సమస్యతో శస్త్రచికిత్స చేయించుకోగా అతనికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ1,01,428 విడుదలయ్యాయి. ఆమొత్తాన్ని తెదేపా నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జి అక్కుమహంతిరాజా, డివిజన్ ఇన్‌ఛార్జి కట్టా అంజిబాబు తదితరులు కలిసి మంగళవారం అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిన్నాపురం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం మండలంలోని చిన్నాపురం పీఏసీఎస్‌లో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెదేపా నాయకులు ప్రారంభించారు. తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, సర్పంచి కాగిత గోపాలరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు లంకే నారాయణప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు పినిశెట్టి నిరంజన్, నీటి సంఘం అధ్యక్షుడు చలమలశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

16న తెదేపా కమిటీల ప్రమాణస్వీకారం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని వివిధ స్థాయిల తెదేపా కమిటీల ప్రతినిధుల ప్రమాణస్వీకార సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఈనెల 16న ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. నగర, మండల కమిటీల సభ్యులు అందరూ పాల్గొనాలన్నారు. ఆరోజు ఉదయం బస్టాండ్ కూడలిలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పించి, పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. తెదేపా నగర, మండల అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, కాగిత వెంకటేశ్వరరావు, అప్కాబ్ డైరెక్టర్ లంకే నారాయణప్రసాద్, నాయకులు గోపు సత్యనారాయణ, పల్లపాటి సుబ్రహ్మణ్యం, ఐలియాస్‌పాషా, తలారి సోమశేఖర్, కాగిత గోపాలరావు, లంకే హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల తనిఖీ

పెడన: బల్లిపర్రు ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఈవో వైవీ హరినాథ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థుల ప్రమాణాలను ఎంఈవో పరిశీలించారు. 2026-27 నుంచి ఈపాఠశాలలో పదో తరగతి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈఏడాది తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఇప్పటినుంచే ఫౌండేషన్ కోర్సు ప్రారంభించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కులను ఎంఈవో పరిశీలించారు. హైస్కూలు హెచ్ఎం లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సత్కారం

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పీవీ ఫణికుమార్‌ను మంగళవారం న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయనతోపాటు న్యాయవాద గుమస్తాల సంఘ రాష్ట్ర కమిటీకి ఎన్నికైన దోమతోటి నాగేశ్వరరావును సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు దివి పోతురాజు, పీపీ లంకె వెంకటేశ్వరరావు, న్యాయవాదులు, గుమస్తాల సంఘం అధ్యక్షుడు బేతవ గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, సభ్యులు టి.బాబూరావు, పి.శివరామకృష్ణ, ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పూజలు అందుకుంటున్న ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి..

ఎస్.ఎన్.గొల్లపాలెంలో..

మంగినపూడిలో..

బచ్చుపేట ఆంజనేయస్వామి ఆలయంలో దీపారాధన

పూజలో పాల్గొన్న మహిళలు

ప్రత్యేక పూజలు.. అన్నసమారాధన

మచిలీపట్నం(గొడుగుపేట): నగరంలోని పలు ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరాసుపేట సువర్చలాసమేత ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో విశేషపూజలు, అన్న సమారాధన జరిగాయి. ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి, బచ్చుపేట ప్రసన్నాంజనేయస్వామి, వలందపాలెం ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు జరిగాయి.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : పాతబజారులోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. విశేష పూజలు జరిపారు.

మచిలీపట్నంరూరల్: ఎస్.ఎన్.గొల్లపాలెంలోని శ్రీఉమాసమేత సోమేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకరుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించారు. మంగినపూడిలో నగరేశ్వరస్వామికి, పోతేపల్లిలో విజయకనకదుర్గ మల్లేశ్వరస్వామికి, తపసిపూడిలో శ్రీపార్వతీ సమేత నాగేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మల్లికార్జున స్వామి

పరాసుపేట సువర్చలాసమేత ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

అబుల్‌కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కొనకళ్ల, ఎమ్మెల్యే కుమార్‌రాజా, కలెక్టర్, వీసీ తదితరులు

సత్కారం అందుకున్న ప్రముఖులు, విద్యార్థులతో అతిథులు, కూటమి నాయకులు

రాజుపేట ఆజాద్ టవర్ వద్ద..

మైనారిటీ సెల్ ప్రతినిధుల ఆధ్వర్యంలో..

ఆజాద్ ఆశయ సాధనకు కృషి

జిల్లా పోలీసు కార్యాలయంలో...

మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆజాద్ ఆశయసాధనకు కృషిచేయాలని పలువురు పిలుపునిచ్చారు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని మంగళవారం కృష్ణావిశ్వవిద్యాలయంతోపాటు మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. కృష్ణా వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఉపకులపతి కె.రాంజీ, రెక్టార్ ఎం.బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఎన్.ఉష తదితరులు ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

❖ మైనారిటీశాఖ ఆధ్వర్యంలో రాజుపేట షాదీఖానాలో జరిగిన కార్యక్రమంలో జేసీ ఎం.నవీన్, జిల్లా మైనారిటీశాఖాధికారి అబ్దుల్‌రబ్బానీ, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్, తెదేపా నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ విభాగంలో..

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

పెడన, న్యూస్‌టుడే: పెడన పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పటిష్ఠ చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం డీఎస్పీ చప్పిడి రాజా చెప్పారు. పెడన పోలీసుస్టేషన్ వార్షిక తనిఖీకి మంగళవారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. త్వరలో మున్సిపల్ అధికారులతో కలిసి దీనిపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు రెండు గ్రామాల్లో ఒక కానిస్టేబుల్‌కు శాంతి భద్రతల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తామని, ఏడురోజులకు ఒక రాత్రి ఆగ్రామంలో నిద్ర చేసే రీతిలో మార్గదర్శకాలు సిద్ధం చేశామన్నారు. జూదాలు, కోడి పందేలు తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సహించేదిలేదని, ఆకస్మిక దాడులు నిర్వహించి కట్టడి చేస్తామన్నారు. పెడన పోలీసుస్టేషన్‌లో గతం కంటే క్రైం రేటు తగ్గిందన్న డీఎస్పీ మరింత సమర్థంగా విధులు నిర్వర్తించాలని ఎస్సైని ఆదేశించామన్నారు. 216 జాతీయ రహదారిపై పెడన రూరల్ సర్కిల్ పరిధిలో ప్రమాదాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని, హైవే పెట్రోలింగ్ మరింత సమర్థంగా నిర్వర్తిస్తామన్నారు. సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గంట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ రాజా, పక్కన రూరల్ సీఐ

క్రీడా దినోత్సవం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నారాయణ స్కూల్‌లో స్పోర్ట్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రిన్సిపల్ సిహెచ్.సాయిసుధీర్ పాల్గొన్నారు.

కీ॥శే॥ శ్రీమతి కుంచే శ్రీమన్నారాయణమ్మ గారు

శ్రద్ధాంజలి

మా పెద్దమ్మ గారు!
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారులు - కోడళ్ళు
కుంచే దుర్గా ప్రసాద్ (నానిబాబు)- శ్రీమతి లక్ష్మి
మార్కెట్ కమిటీ ఛైర్మన్, మచిలీపట్నం
కుంచే ప్రశాంత్ - శ్రీమతి మహాలక్ష్మి
మరియు
వడ్లమూడి పార్వతీశరావు, Ex. కౌన్సిలర్
మచిలీపట్నం టౌన్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు

దాళ్వాపై స్పష్టత ఇవ్వాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే : సార్వా కోతలు ప్రారంభమైనప్పటికీ దాళ్వాపై స్పష్టత లేదని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా మండలాల రైతులు మంగళవారం కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి అడ్డురోడ్డు వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాళ్వాలో వరిసాగుకు అనుమతులు ఇవ్వడంతోపాటు సాగునీరు అందించాలని కోరుతూ గత నెలలోనే ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని, దీనిపై నేటికీ స్పష్టత లేదన్నారు. దీనిపై వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. త్వరగా ప్రకటన వెలువడకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న రైతులు

విద్యార్థులకు తోడ్పాటు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: విశ్రాంత అదనపు ఎస్పీ శాయన సుశీలరావు సేవలు ఆదర్శనీయమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శాయన వీరభద్రయ్య, వీరరాఘవమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభ కలిగిన విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, జనసేన నాయకుడు ఈవన మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మరిన్ని విజయాలు సాధించండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: క్రీడల్లో రెవెన్యూ ఉద్యోగులు విజయాలు సాధించడం ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఈనెల 7 నుంచి 9వ తేదీవరకు అనంతపురంలో నిర్వహించిన 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల్లో జిల్లా జట్టు సత్తా చాటింది. ఈసందర్భంగా జిల్లా జట్టు అందుకున్న బహుమతిని మంగళవారం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు. ఏపీ రెవెన్యూసర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వీరాంజనేయప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎంపీ శ్యామ్‌నాథ్‌ల ఆధ్వర్యంలో జిల్లా నుంచి 40 మంది రెవెన్యూ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనగా క్రికెట్, షార్ట్‌పుట్ విభాగాల్లో ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రతినిధులు తెలిపారు. జ్ఞాపికలు, పతకాలు, ధ్రువీకరణ పత్రాలు అందించిన కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించి ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కలెక్టర్ నుంచి బహుమతులు అందుకుంటున్న రెవెన్యూ ఉద్యోగులు

ముగిసిన రెండురోజుల శిక్షణ

కృత్తివెన్ను: ఉపాధ్యాయుల నైపుణ్యం పెంచడానికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఈవో-2 ప్రసాదరావు అన్నారు. రెండు రోజులుగా జరుగుతున్న టీచ్‌టూల్‌ప్రోగ్రాం మంగళవారం ముగిసింది. కార్యక్రమానికి కో-ఆర్డినేటర్‌గా ఎంఈవో ప్రసాదరావు వ్యవహరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్పీఎస్‌లుగా వై.జగన్‌మోహనరావు, పి.గణేష్, డి.ధర్మారావు, జి.ఉషాలక్ష్మి పాల్గొని శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వైకాపా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రయివేటీకరణ యత్నాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం వైకాపా లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. జిల్లా కోర్టు సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేర్ని కిట్టు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్‌సిలార్‌దాదా, లీగల్‌సెల్ నాయకులు అంకరాజు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈపంట నమోదుకు చివరిరోజు నేడు

పెడన, న్యూస్‌టుడే: ఈపంట నమోదుకు ఈనెల 12వ తేదీ తుది గడువుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని మండల ఏవో సజ్జా జెన్నీ చెప్పారు. మండలంలోని ధాన్యం సేకరణ కేంద్రాలను మంగళవారం తనిఖీచేసిన ఏవో రైతులకు ఈపంట నమోదుపై అవగాహన కల్పించారు. ఇప్పటికీ ఈప్రక్రియను పూర్తిచేయని రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రానికి బుధవారం వెళ్లాలని సూచించారు. మంగళవారం నాటికి 18 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 2029 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించామని చెప్పారు. రైతులు తమ ధాన్యం నమూనాలను సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి ట్రక్ షీట్లు పొందాలని సూచించారు.

నిధులు మంజూరుపై హర్షం

గూడూరు, న్యూస్‌టుడే: ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. పెడన నియోజకవర్గంలో అధికంగా ఆరు కేంద్రాలకు నిధులు కేటాయించారని, ఆదిశగా కృషిచేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాదుకు డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, నాయకులు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

చెరువు గట్టుపై చెట్ల కూల్చివేత

పెడన: చేవేండ్ర పంచాయతీ మంచినీటి చెరువు గట్టుపై మంగళవారం కొన్ని చెట్లను కూల్చేశారు. కూల్చిన చెట్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా గ్రామస్థులు ప్రతిఘటించి అడ్డుకున్నారు. పంచాయతీలో వృక్షాలను విక్రయించేందుకు వేలం నిర్వహించాలి. అత్యధిక మొత్తానికి హక్కులు పొందిన వ్యక్తికి అప్పగించాలి. ఇందుకు విరుద్ధంగా కూల్చివేయడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి స్పందిస్తూ..చెట్ల కూల్చివేత తమ దృష్టికి రాలేదని, విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అమృతమూర్తికి
అశ్రునివాళి

చెరగని చిరునవ్వుతో ఎనలేని ప్రేమను, అనురాగాన్ని మాకు పంచి, మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి అకస్మాత్తుగా మమ్మల్ని అందరినీ విడిచి దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కీ॥శే॥ శ్రీమతి కుంచే శ్రీమన్నారాయణమ్మ గారు
W/o (లేటు) శ్రీ కుంచే శ్రీరామచంద్రమూర్తి గారు (LIC)

శోకతప్త హృదయాలతో...

కుమారులు - కోడళ్ళు
కుంచే వెంకటరంగారావు - శ్రీమతి విజయశ్రీ (లేటు)
కుంచే వి.కె.బి. పరశురామారావు - శ్రీమతి భవాని
కుంచే సీతారామారావు (సాయి) - శ్రీమతి విజయలక్ష్మి
కుంచే దత్తు (ఉమా) - శ్రీమతి రాజేశ్వరి
కుంచే మురళి - శ్రీమతి రత్నకుమారి

కుమార్తె: విజయలక్ష్మి, W/o కొనిశెట్టి నాగేశ్వరరావు (లేటు)

మునిమనుమరాళ్ళు
కుంచే యోగాంజలి
కుంచే వినూత్నాంజలి
మునిమనుమళ్ళు
కుంచే హన్సల్‌కుమార్ U.S.A
కుంచే మివాన్ష్‌కుమార్ U.K

మనుమళ్ళు-మనుమరాండ్రు: కుంచే బాలాజీ, కుంచే భాస్కర్
కుంచే యోగానంద్‌కుమార్ U.K - శ్రీమతి నాగ జయదీపిక U.K
కుంచే నిఖిలేష్‌కుమార్ USA - శ్రీమతి నాగశైలజ USA
కుంచే సాయికిరణ్ U.K - శ్రీమతి సౌమ్య U.K
కుంచే అభిలాష్ Software - శ్రీమతి మౌనిక Software
కుంచే హరీష్, కుంచే శ్రీ చందు, కుంచే శ్రీ వంశీ
దోసపాటి సూర్యతేజ Swedeen - శ్రీమతి ఉదయభాను Swedeen

పెద్దకర్మ తేది: 12-11-2025 బుధవారం మచిలీపట్నం రాజా గారి సెంటర్, కరూర్ వైశ్యా బ్యాంక్ పైన, శివాలయం స్ట్రీట్, వేమూరి వెంకట సుబ్బయ్య ఫంక్షన్ హాల్ నందు జరుగును.

(c) eenadu

చైర్మన్ వేమూరి శ్రీనివాసరావుకు విరాళం అందజేస్తున్న దాతలు

అభయాంజనేయస్వామి ఆలయానికి విరాళం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్ జంక్షన్ శ్రీఅభయాంజనేయ స్వామికి ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన పీవీఎస్ఎస్ రాంప్రసాద్, తేజశ్రీ దంపతులు, కుమార్తె నిఖిర అదోక్షజ రూ.3.50 లక్షలు విరాళంగా అందించారు. ప్రతి మంగళవారం ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్నదాన ట్రస్టుకు ఈ మొత్తాన్ని ఇవ్వాలని దాతలు కోరారు. మంగళవారం సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ మొత్తాన్ని ఈవో తారకేశ్వరరావు, ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావుకు అందజేశారు.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

వైభవంగా లక్షదీపార్చన

మద్దూరు (కంకిపాడు), న్యూస్‌టుడే: కృష్ణా కరకట్టపై మద్దూరు పరిధిలో కొలువైన అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణం మంగళవారం రాత్రి కార్తిక దీప కాంతులతో వెలుగులీనింది. ఇక్కడ ఏర్పాటు చేసిన లక్ష దీపార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశేషపూజలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కాల్ : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

పెనమలూరు, న్యూస్‌టుడే: ❖ పెనమలూరు మహిళా మండలి కట్ట రహదారిపై వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామకార్యదర్శి అర్షద్ స్పందించి.. ఎనిమిది కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు.

❖ గంగూరు ప్రధాన రహదారిలో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్థులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామకార్యదర్శి ప్రకాష్‌నాథ్ స్పందించి 10 కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు.

❖ చింతలచెరువు ప్రాంతంలో ముళ్ల కంపలు, చెట్లు పెరిగిపోయి విష పురుగులకు ఆవాసంగా మారాయని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి అర్షద్ స్పందించి శుభ్రం చేయించారు.

❖ పెనమలూరు పేరంటాళ్ల చెరువు కట్టపై పేరుకుపోయిన పాచి పోగులు పడేయటంతో దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామకార్యదర్శి అర్షద్ స్పందించి.. సమస్య పరిష్కరించారు.

❖ పెదపులిపాక ఎన్టీఆర్‌నగర్, గజపతినగర్‌లో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగటం లేదంటూ ఆ ప్రాంత నివాసితులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా సోమవారం గ్రామకార్యదర్శి వెంకటరత్నం కు ఫిర్యాదు చేయగా స్పందించిన కార్యదర్శి మంగళవారం ఆయా ప్రాంతాల్లో 10 కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు.

❖ గంగూరు మహిత కళాశాల రహదారిలో రెండు చోట్ల తాగునీటి పైపులైన్లు పగిలిపోయి నీరు వృథాగా పోతోందంటూ స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామకార్యదర్శి ప్రకాష్ నాథ్ స్పందించి.. మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

★ అత్యంత పెద్ద గ్రామ పంచాయతీ రామవరప్పాడులో చెత్త సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై దుమ్మెత్తిపోస్తూ స్థానికులు తరచుగా సామాజిక మాధ్యమాల్లో తమ ఆవేదన వెళ్లగక్కుతున్నారు. కనీసం ప్రధాన రహదారులు, పాఠశాలల వద్ద కూడా పరిశుభ్రత కరవైందంటూ మండిపడుతున్నారు.

★ నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో ఏ వీధి చూసినా చెత్త పేరుకుపోయి కన్పిస్తోంది. చెత్త తరలించేందుకు ప్రత్యేకంగా అధునాతన వాహనం సమకూర్చినా పెద్దగా ప్రయోజనం కన్పించడం లేదన్నది ప్రజల అసంతృప్తిగా ఉంది.

★ ఉంగుటూరు మండలం తేలప్రోలులో జనావాసాలకు దగ్గరగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంపై ఏకంగా గ్రామస్థులు ఆందోళనకు దిగారు. తక్షణమే దీనిని దూర ప్రాంతానికి తరలించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

★ బాపులపాడులో మండల కేంద్రంతో సహా 27 గ్రామ పంచాయతీల్లోనూ నిత్యం అపరిశుభ్రత తాండవిస్తోంది. చెత్త

గన్నవరంలో నిత్యం ఇదే దుస్థితి

ఎక్కడి చెత్త అక్కడే

గ్రామాల్లో అక్కరకు రాని సంపద కేంద్రాలు

కలపాడు: రిక్షాలో చెత్త తెచ్చి రహదారి వెంట పోస్తున్న కార్మికులు

కూటమి ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో హడావుడి చేసిన అధికారులు, ప్రస్తుతం యాప్‌లో మొక్కుబడి రీతిలో ఫొటోలు పెట్టి 'మమ' అన్పించేస్తున్నారు. సేకరణ తరలింపు మొక్కుబడి చందంగా తయారైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మారని తీరు: ప్రజారోగ్యానికి, పారిశుద్ధ్యానికి విఘాతం కల్గించే వ్యర్థాల నిర్వహణ గ్రామ పంచాయతీల్లో ఘోరంగా మారింది. చెత్త నుంచి సంపద సృష్టించే పేరుతో నిర్మించిన కేంద్రాలు అందుబాటులోకి రావడం మాట అటుంచి వ్యర్థాల సేకరణ, తరలింపు ప్రక్రియ కూడా సక్రమంగా అమలు చేయడం లేదు.

ఇప్పటికీ రహదారులపైనే..: గన్నవరం నియోజకవర్గంలో 84 పంచాయతీలుంటే సగానికి పైగా గ్రామాల్లో ఇప్పటికీ శివారున ఉన్న రహదారి అంచులు, శ్మశానవాటికలే డంపింగ్ యార్డులుగా కొనసాగుతున్నాయి. మిగతా చోట్ల సంపద కేంద్రాలున్నా, వాటిల్లో ఎలాంటి నిర్వహణ జరగడం లేదు. దీంతో చాలాచోట్ల సేకరించిన వ్యర్థాలను, శివారుకు తరలించి నిప్పంటించేస్తున్నారు. దీనివలన కాలుష్య సమస్య ఉత్పన్నమవుతుంది.

గ్రామ పంచాయతీలు	- 84
నివాసాలు	63,814
రోజూ ఉత్పత్తయ్యే చెత్త -	6-8 టన్నులు

నేటికీ నిరుపయోగమే..: స్వచ్ఛభారత్‌లో భాగంగా పల్లెల్లో చెత్త సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో గత తెదేపా ప్రభుత్వం హయాంలోనే సంపద కేంద్రాలను నిర్మించారు. వీటి ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరడం, రైతులకు సేంద్రియ ఎరువు అందుబాటులోకి తేవడం వంటి ప్రయోజనాలు కలిగేలా ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలోనే మండలానికి 40 నుంచి 60కు పైగా చెత్త సేకరణ ఆటోలు, మేజర్ పంచాయతీలకు ట్రాక్టర్లు, చెత్తబుట్టలు పంపిణీ చేశారు. కానీ వైకాపా ప్రభుత్వంలో తగు కార్యాచరణ లోపించడంతో ఇవన్నీ మూలకు చేరాయి. కూటమి హయాంలో వీటిని గాడిన పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు నేటికీ కొలిక్కి రాలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి గ్రామసభలు

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాల్లో నివసిస్తున్న ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు సర్వే పూర్తయిన గ్రామాల్లో స్వమిత్వ యోజన గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు జబర్లపూడి, 13న కడవకొల్లు, 15న ఆకునూరు, బోళ్లపాడు గ్రామ సచివాలయాల్లో సభలు ఉంటాయని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సామాజిక భవన నిర్మాణానికి పరిశీలన

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పునాదిపాడు ఎస్సీ కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్ కావాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఇటీవల వినతిపత్రం అందజేశారు. ఆ సమయంలో అవసరమైన స్థలాన్ని చూడాలని చెప్పడంతో.. స్థానికంగా ఉన్న శిథిల భవనం చూపడంతో మంగళవారం గ్రామానికి వచ్చి దాన్ని పరిశీలించారు. అవసరమైతే నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.విజయకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు జంపన వెంకటేశ్వరరావు, కాసరనేని కరుణ, మద్దాలి సాయిబాబు, బాబూజీ పాల్గొన్నారు.

ఆంజనేయా నమోస్తుతే..

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ పంచమ వార్షిక మహోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారికి విశేషార్చన, పంచామృతాభిషేకం, గంధ సింధూరంతో స్వామివారికి పూజ, తమలపాకులతో అర్చనలు చేశారు. స్వామి వారిని అందంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. విజయవాడకు చెందిన పట్నాల ప్రసన్నకుమార్, వినీత దంపతుల ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారుడిగా నూకల

వెంకట సాంబశివరావు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారుడిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజిక సేవకుడు నూకల వెంకట సాంబశివరావు నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామమోహనరావు, అధికార ప్రతినిధి వెంట్రప్రగడ వీరాంజనేయులు నూకలను అభినందించారు.

అంతర్ వర్సిటీ యోగా పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్లు

విజయవాడ క్రీడలు: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన వర్సిటీ స్త్రీ, పురుషుల యోగా జట్ల ఎంపిక పోటీలో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపిక పోటీలో మెరుగైన ప్రతిభ చూపిన ఏడుగురు మహిళలు, ఏడుగురు పురుషులను వర్సిటీ జట్లకు ఎంపిక చేశామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికరెడ్డి అభినందిస్తూ.. అంతర్ వర్సిటీ పోటీల్లో కూడా క్రమశిక్షణతో మంచి ప్రతిభ కనబరచి డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలని సూచించారు. వర్సిటీ జట్ల ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములుకండి

క్విజ్ పోటీల్లో విద్యార్థులు

కానూరు, న్యూస్‌టుడే : సాంకేతిక విద్యార్థులు తమ ప్రతిభతో దేశాభివృద్ధికి కృషి చేయాలని సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం జాతీయ విద్యాదినోత్సవం పురస్కరించుకుని దేశ మొదటి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. మౌలానా వేసిన పునాదులతోనే నేటి విద్యా వ్యవస్థ పటిష్ఠంగా ఉందన్నారు. విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోవైస్ ఛాన్సలర్ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శివరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు ఘన నివాళి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్, తెదేపా కార్యకర్తలు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాసనసభ్యుడు మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం ఆజాద్ విశిష్ట సేవలందించడంతో పాటు విద్యా రంగాన్ని పటిష్ఠ పరిచారన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నే ధనయ్య, కోయ ఆనంద్, లింగాల భాస్కర్, అక్బర్‌బాషా, అబ్దుల్ గౌస్, షేక్‌బుజ్జి, సలాం పాల్గొన్నారు.

మద్దతు ధరలపై విస్తృత ప్రచారం

కంకిపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయోత్పత్తుల మద్దతు ధరలపై పెనమలూరు, కంకిపాడు మండలాల్లో విస్తృత ప్రచారం చేస్తామని ఏఎంసీ ఛైర్మన్ ధనయ్య చెప్పారు. కంకిపాడు ఏఎంసీ కార్యాలయంలో మంగళవారం మద్దతు ధరల వివరాలతో కూడిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు రంగ ప్రవేశం చేయకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను కోరారు. 'రైతుబంధు' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాల్లో సహకరిస్తామన్నారు. కార్యదర్శి, సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

గోడ పత్రాలు ఆవిష్కరించిన ఏఎంసీ ఛైర్మన్ ధనయ్య, కార్యదర్శి, సభ్యులు

ధ్యానం విశ్వవ్యాప్తం కావాలి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ కోరికలు లేకుండా ధ్యానం చేసి జీవన్ముక్తులు కావాలని ఎన్టీఆర్ జిల్లా పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూమెంట్ ఉపాధ్యక్షుడు జక్కా రాఘవరావు అన్నారు. విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన గురువు పత్రీజీ జయంతి సందర్భంగా మంగళవారం మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ధ్యానశక్తితో ఆత్మజ్ఞానం పెంపొందించుకోవాలని, పత్రీజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

క్రీడలతో మానసికోల్లాసం

కానూరు, న్యూస్‌టుడే : క్రీడలు, ఆటపాటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కానూరు నారాయణ ఈ టెక్నో క్లస్టర్ ప్రిన్సిపల్ ముత్తారెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో ఈ కిడ్స్ చిన్నారులకు ప్రీమియర్ లీగ్ స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు చదువుతో పాటు ఆటలూ ముఖ్యమేనని చెప్పారు. ఆర్‌అండ్‌డీ హెడ్ మారియాపాట్రిక్ క్రీడాజ్యోతి వెలగించారు. చిన్నారులకు ఆటలపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సరళ, ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, సంధ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారు తీసుకెళ్లి ఇవ్వని వ్యక్తిపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: కారు తీసుకెళ్లి తిరిగి ఇవ్వని వ్యక్తిపై పెనమలూరు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. కానూరుకు చెందిన సాయిబాబు కొన్నాళ్ల క్రితం ఓ ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకొని కారు కొనుగోలు చేశాడు. క్రమం తప్పకుండా నెలవారీ వాయిదాలు చెల్లిస్తున్నాడు. అతడికి పరిచయం ఉన్న కామేశ్వరరావు అనే వ్యక్తి కొద్ది రోజులు కారు కావాలని చెప్పి.. రెండేళ్ల క్రితం సాయిబాబు కారు తీసుకెళ్లాడు. తిరిగి ఇవ్వకపోగా అడిగితే స్పందించడం లేదు. దీంతో బాధితుడు మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కామేశ్వరరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వసతిగృహానికి దోమతెరలు అందజేత

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దావాజీగూడెం బాలికల హాస్టల్-1కు 15 దోమతెరలు, మూడు కూలింగ్ వాటర్ క్యానులు, ఆరు ఆల్ అవుట్ మిషన్లు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మానవత ఛైర్మన్ బాలకృష్ణమూర్తి, వీసం ప్రసాదరావు, కర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదుల విభాగం

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైతులు ఏవిధమైన సమస్యలు ఎదుర్కొంటున్నా పరిష్కారానికి, సలహాలకు ఉయ్యూరు డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటుచేశామని ఉయ్యూరు ఆర్డీవో హేలాషారోన్ తెలిపారు. డివిజన్ స్థాయిలో తమ సమస్యలపై 7207303862, మండల స్థాయిలో 9908664623, 8331056849లలో సంప్రదించాలని ఆర్డీవో తెలిపారు.

బీమా దూరం.. ధీమా మాయం!

కంకిపాడు, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు భరోసా కల్పించే పంటల బీమా పథకం క్రమంగా దూరమవుతోంది. గత ప్రభుత్వంలో ఎదురైన అడ్డంకులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మార్గదర్శకాల మేరకు పైరును బట్టి ఏడాదికోసారి బీమా ప్రీమియం చెల్లించాలి. వరికి ఎకరాకు రూ.730, పసుపు, తమలపాకు, కంద, అరటి తదితర పైర్లకు రూ.1200 వరకు ఒకేసారి చెల్లించాలి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పేరుతో అమల్లో ఉన్న ఈ పథకం ద్వారా గత ఫసలీల్లో రైతులకు నష్టపరిహారం అందలేదు. ఇటీవల సంభవించిన మొంథా తుపాన్, భారీ వర్షాలతో పెనమలూరు నియోజకవర్గంలో దాదాపు 10వేల ఎకరాల్లోని వరిపైరు, వెయ్యి ఎకరాల్లోని ఉద్యాన పంటలకు నష్టం జరిగింది.


పసుపు పంటకు బీమా సొమ్ము చెల్లించిన రసీదు

అయితే 33 శాతం కంటే అధికంగా నష్టం జరిగితేనే.. అదీనూ మండలాన్ని ప్రాతిపదికగా పథకాన్ని అమలు చేస్తున్నారు. అంచనాలో వాస్తవ నష్టం అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

నష్టపరిహారానికి దూరం

పథకంలో నమోదైన రైతులకు గతేడాది సంభవించిన భారీ వర్షాలు, తుపాన్ల కారణంగా జరిగిన నష్టానికి బీమా సొమ్ము చెల్లించలేదు. దీనిపై పలు పర్యాయాలు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా స్పందన కరవైందని బాధిత రైతులు చెబుతున్నారు. మొంథా తుపానుతో నష్టం జరిగి 15 రోజులైనా ఇంతవరకు బీమా ప్రతినిధులు తమ పొలాల పరిశీలనకు రాలేదని మద్దూరుకు చెందిన యనమదల శోభారాణి (పసుపు పంట బీమాదారు), శ్రీఅర్చన (వరి) 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

మొంథా తుపానుకు మద్దూరులో నేలవాలిన వరి

10 శాతం లోపే

ఎకరాకు సగటున రూ.వెయ్యి చెల్లించాల్సి రావడంతో రైతులు బీమా సొమ్ము చెల్లించడానికి ముందుకు రాలేదని చెబుతున్నారు. పథకంలో చేరిన వారు 5శాతం లోపే ఉండగా, ఉద్యాన పంటల సాగుదారులు 25 శాతానికి పైగా ఉన్నారు. సరాసరిన నియోజకవర్గంలో బీమాకు అర్హులు 10శాతంలోపేనని అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

హామీలు అమలు చేయాలి

గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలి. సన్న, చిన్న కారు, కౌలు రైతులు ఎకరానికి రూ.వెయ్యి చెల్లించే స్థితిలో లేరు. - రంగారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

వరి కోతల వివరాలు తెలపండి

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : వరి కోత కోసే రైతులు ముందస్తుగా వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చి సహకరించాలని తహసీల్దార్ ఎం.సురేశ్‌కుమార్ కోరారు. మంగళవారం ఆయన గండిగుంటలోని కార్యాలయంలో మాట్లాడారు. గతేడాది 28,500 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 35వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పెద ఓగిరాల, ముదునూరు, కలవపాముల గ్రామాల్లో రైతుల నుంచి 30 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు పంపించినట్లు వెల్లడించారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గుణదల డివిజన్ ఈఈ హరిబాబు తెలిపారు. గన్నవరం విద్యుత్తు సర్కిల్ పరిధిలో మంగళవారం ఆశాఖ అధికారులు 39 బృందాలుగా 3,062 సర్వీసులను తనిఖీ చేశారు. అధిక లోడ్ వినియోగిస్తున్న 81 సర్వీసులపై కేసులు నమోదు చేసి రూ.4.40 లక్షలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ..విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. సర్వీసులకు అనుమతించిన కేటగిరీ కాకుండా ఇతర కేటగిరీ కింద వాడితే కేసులు, జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. విజిలెన్స్ డీఈఈ పి.నాగేశ్వరరావు, గుణదల డివిజన్ డీఈఈ ఈ.రామమూర్తి, గన్నవరం ఏఈఈ ఎం.వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఈఈ హరిబాబు, పక్కన ఇతర అధికారులు

పుస్తకాల పంపిణీ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం బాలురు, బాలికల ఉన్నత పాఠశాల, గొల్లనపల్లి, దావాజీగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు తయారుచేసిన 'ఎన్ఎంఎంఎస్ పార్ట్-1' అధ్యయన సామగ్రి పుస్తకాలను యూటీఎఫ్, జనవిజ్ఞానవేదిక, బాలోత్సవ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ అధ్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్, మండల అధ్యక్షులు రవిబాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కీలక సమయంలో సర్వీసులేవీ?

కంకిపాడు, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే సమయంలో ఆర్టీసీ బస్ సర్వీసులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. కంకిపాడు బస్టాండ్‌లో ఉదయం 8 నుంచి 10, సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఫుట్‌బోర్డ్‌పై వేలాడుతుండగానే కదులుతున్నాయి. ఇరుకైన మార్గం నుంచి బయటకు వచ్చేటపుడు పక్కనే వచ్చే వాహనాలు వేలాడుతున్న వారిని ఢీకొన్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఒత్తిడి ఎక్కువగా ఉండే ఈ కీలక సమయంలో అదనంగా రెండు మూడు బస్సులు వచ్చేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కిక్కిరిసిన బస్‌లో ఎక్కడానికి ప్రయత్నిస్తున్న ప్రయాణికులు

గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించండి

గుడివాడ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో మాట్లాడుతూ పాఠశాలల్లో వసతుల లేమి ఉందని వెంటనే సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇటీవల మోటూరు గురుకుల పాఠశాలలో పెచ్చులు ఊడి విద్యార్థులపై పడ్డాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేతకు ప్రత్యేక కార్యక్రమం

కానూరు, పోరంకి, యనమలకుదురు, న్యూస్‌టుడే: ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ కట్టడాల తొలగింపు నిమిత్తం నాలుగు సర్కిల్స్ పరిధిలో తాడిగడప పురపాలక సంఘ ప్రణాళికా విభాగం అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి వాటిని గుర్తించే పనిలో ఉన్నారు. పురపాలక సంఘం ఏర్పాటైన ఐదేళ్లలో వెయ్యికి పైగా అక్రమ కట్టడాలు నిర్మించారు. బిల్డింగ్ పీనలైజేషన్ పథకం(బీపీఎస్)అమలుకు ప్రభుత్వం తాజాగా గెజిట్ విడుదల చేసింది. త్వరలో అమలు ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఈలోపే హడావుడిగా నిర్మాణాలు చేపడుతున్నారు. దళారులు, కొందరు బిల్డర్లు కాసులు దండుకుని వీటిని ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయమై పురపాలక శాఖ ఉన్నతాధికారులకు లెక్కలేనన్ని ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. అనుమతిలేని నిర్మాణాలు, అపార్టుమెంట్ల అంతస్తులు, ఖాళీ స్థలాల్లో రేకుల షెడ్లు, ప్లాన్లు లేని ఆర్‌సీసీ కట్టడాల లెక్క తేలుస్తున్నారు. ఆయా వివరాలను రోజూ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు పంపుతున్నారు. వారి ఆదేశాల మేరకు తొలగింపు ప్రక్రియ చేపట్టారు.

కానూరులో కూల్చివేసిన కట్టడం

ఆగస్టు 31 తరువాత నిర్మించిన వారిపై చర్యలు

ప్రభుత్వం ఆగస్టు 31 వరకు నిర్మించిన అక్రమ నిర్మాణాలను మాత్రమే బీపీఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేస్తుంది. తరువాత నిర్మించిన అనధికార కట్టడాలపై చర్యలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదు. - షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం

డిసెంబరు 14న విజయవాడలో ఫిల్మ్ ఫెస్టివల్

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 14న నగరంలో ఆంధ్రప్రదేశ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లిపెద్ది రవళి అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించి.. గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత, ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అంబికా కృష్ణ, సినీ నిర్మాత, ఆంధ్రప్రదేశ్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు అంబటి మోహన్ కృష్ణ, సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు పాలూరి శేషమాంబ, డాక్టర్ పద్మిని నాగులపల్లి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : సర్వసభ్య సమావేశం అనంతరం సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా స్టార్ మస్తాన్, అధ్యక్షురాలిగా మల్లిపెద్ది రవళి, ఉపాధ్యక్షురాళ్లుగా బిమ్మిబాల, పెద్దోళ్ల లక్ష్మీకుమారి, మెరుగు ఉమామహేశ్వరి, కార్యదర్శిగా నెట్టి అనిల్‌బాబు, కోశాధికారిగా మల్లంపాటి రామలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా కొమ్మోజు మోహన్ శివరాంకుమార్, పరిహారం కల్యాణి, ఆర్.జ్యోతి, తెలగరెడ్డి నిహారిక, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వెంకటలక్ష్మి, పద్మ, వనితను ఎన్నుకున్నారు.

వైభవంగా గ్రామోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడులో కొలువైన శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయ మొదటి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా విశేష పూజలు నిర్వహించడంతోపాటు నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ, శ్రీవిజయగణపతి, శ్రీశేష భగవానుని ఆలయ ప్రవేశ కార్యక్రమాలు వైభవంగా జరిపారు. చివరి రోజైన మంగళవారం ఉదయం శివపార్వతులను కోలాహలంగా ఊరేగించారు. సాయంత్రం ఉత్సవాలకు ముగింపు పలికారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

విద్యార్థులతో ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసాద్ తదితరులు

టేబుల్ టెన్నిస్‌లో విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా అండర్ 15 టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపికల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో మంగళవారం విజేతలను అభినందించారు. వీరు ఈనెల 17 నుంచి 19 వరకూ జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు.

స్వామి సేవలో ఐఏఎస్ అధికారి

మోపిదేవి, న్యూస్‌టుడే: రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేవీఎన్ చక్రధర్‌బాబు దంపతులు శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వామి చిత్రపటం అందించి, సత్కరించారు. మంగళవారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. రూ.11.66 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

చక్రధర్‌బాబు దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

స్పందనకు వందనం

పామర్రు, న్యూస్‌టుడే: ● కోటిరెడ్డి పేటలో డ్రెయినేజీ పారక చెడు వాసన వస్తోందని ఆ ప్రాంత ప్రజలు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు తెలియజేశారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి డ్రెయినేజీ పూడిక తీయించి సమస్యను పరిష్కరించారు. ● వాణిసదన్ ఎదురుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోన్న నేపథ్యంలో చెత్తను తొలగించారు. ● మచిలీపట్నం రోడ్డులో వీధిదీపాలు వెలగడం లేదని ఆ ప్రాంత ప్రజలు పంచాయతీ కార్యదర్శి సలీమ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.

దోకిపర్రు-నిడుమోలు రహదారికి మోక్షం

దోకిపర్రు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

కౌతవరం నుంచి దోకిపర్రు, నిడుమోలు మీదుగా ఐలూరు వద్ద విజయవాడ కరకట్టకు చేరే రహదారికి కేఎన్ఐ పరిధిలో గుడ్లవల్లేరు, పామర్రు, మొవ్వ, తోట్లవల్లూరు మండలాలు ఉన్నాయి. పూర్తిగా ధ్వంసమైన ఈ రహదారి అభివృద్ధికి 2020లో ₹29 కోట్లు మంజూరు కాగా 2021 ఫిబ్రవరి నెలాఖరులో గుత్తేదారు పనులు చేపట్టారు. జూన్‌లో మొదటి దశ జీఎస్బీ లేయర్ వేసి చదును చేసి నిధులు రాక జులై నుంచి పనులు నిలిపివేశారు. ఎట్టకేలకు 2023 సెప్టెంబరులో నిధులు వస్తాయని అధికారులు చెప్పడంతో దోకిపర్రు నుంచి కౌతవరం వైపు రెండో లేయర్ జీఎస్బీ నిర్మాణం పూర్తి చేశారు. ఇక చివరగా రెండు లేయర్లుగా తారు (బీటీ) మాత్రమే వేయాల్సి ఉంది. ఐతే నిధులు రాకపోవడంతో గుత్తేదారుడు నెల రోజులకే పనులు నిలిపివేశారు. దీంతో రెండేళ్లుగా ఈ రహదారి అత్యంత దారుణంగా మారింది. వేసవిలో కంకర లేచి వాహనదారులు, ప్రయాణికులు నరకం చూస్తున్నారు. వాహనాల వెనుక వెళ్తే దుమ్ము లేచి ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. వాహనాల టైర్లకు పంక్చర్లు పడి తోసుకుంటూ అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో రహదారిపై మోకాలి లోతు గుంతలలో నీరు నిలిచి నరకం చేస్తున్నారు.

జీఎస్బీ పోసి దోజర్, రోలర్‌తో పనులు చేస్తున్న దృశ్యం

★ కొన్ని రోజులుగా ఈ రహదారిలో దోకిపర్రు నుంచి కౌతవరం చెక్‌పోస్టు వరకూ జీఎస్బీ గుట్టలు తోలి రహదారిని పరిచి రోలర్లతో తొక్కి చదును చేశారు. అపై బీటీ వేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఇదంతా దోకిపర్రుకే చెందిన మేఘా సంస్థ యజమానులు పూనుకుని పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆర్అండ్‌బీ డీఈఈ కామేశ్వరరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తమకు పనులు జరుగుతున్న సమాచారం లేదన్నారు.

కౌలురైతు సంఘాన్ని బలోపేతం చేయాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: కౌలురైతుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని బలోపేతం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. మంగళవారం చల్లపల్లిలోని గుంటూరు బాపనయ్య భవన్‌లో చల్లపల్లి మండల రెండవ మహాసభను నిర్వహించారు. నష్టపోయిన కౌలురైతులకు పంటనష్టాన్ని అందించాలన్నారు. చల్లపల్లి మండల కౌలు రైతుసంఘం అధ్యక్షులుగా లంకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పసుపులేటి నాంచారమ్మ, కార్యదర్శిగా కోలా హరిబాబు, సహాయ కార్యదర్శిగా ముమ్మనేని సాయిబాబు ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, మేడంకి వెంకటేశ్వరరావు, మధు, మరీదు సురేష్, సౌహార్ద్రలు పాల్గొన్నారు.

ఎన్నికైన కౌలురైతు సంఘం చల్లపల్లి మండల కమిటీ నేతలు

కొవ్వొత్తులతో నివాళి

చల్లపల్లి, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా చల్లపల్లిలో ప్రజాసంఘాల నేతలు చల్లపల్లిలోని మహాత్ముని స్మృతివనంలో కొవ్వొత్తులతో మృతులకు మంగళవారం నివాళులర్పించారు. ఉగ్రవాదుల్ని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, కాంగ్రెస్‌నేత మీర్ రిజ్వాన్, ఉప్పల సాంబశివరావు, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నేతలు

గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించండి

గుడివాడ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో మాట్లాడుతూ పాఠశాలల్లో వసతుల లేమి ఉందని వెంటనే సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇటీవల మోటూరు గురుకుల పాఠశాలలో పెచ్చులు ఊడి విద్యార్థులపై పడ్డాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం కాజ గ్రామంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పొందారు. ప్రకృతి వ్యవసాయ ఆదర్శ రైతు పేకేటి సీతారామిరెడ్డి వద్ద ప్రకృతి వ్యవసాయంలో ద్రవజీవామృతం తయారు చేయటంపై శిక్షణ పొందారు. గూడూరు మండలంలోని తరకటూరులో విజయరామ గోశాలలో పొల్యూషన్ కంట్రోలు బోర్డు ఛైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్యతో కలిసి సేంద్రియ వ్యవసాయంపై చర్చించారు.

ఆరబోసిన ధాన్యానికే మంచి ధర

మంటాడ (పమిడిముక్కల): ధాన్యానికి మంచి ధర పలకాలంటే ఆరబోసి తేమశాతం తగ్గించి కొనుగోలు కేంద్రాలకు పంపాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గణేష్‌రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచామన్నారు.

ఏపీఎన్జీజీవో దివి యూనిట్ ఎన్నికలు 14న

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఏపీఎన్జీజీవో దివి యూనిట్ ఎన్నికలు ఈనెల 14న అవనిగడ్డ కార్యాలయంలో జరుగుతాయని ఎన్నికల అధికారి శీలం రమేష్ మచిలీపట్నంలోని ఎన్జీజీవో కార్యాలయంలో మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. స్థానిక ఎన్జీజీవో కార్యాలయంలో ప్రస్తుత అధ్యక్షుడు సనకా సురేష్ విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణ ఎన్జీజీవో అధ్యక్షుడు ఆకూరు శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బి.రాజేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

అయ్యప్పస్వామికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

అయ్యప్ప భజనలతో మార్మోగిన కురుమద్దాలి

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కురుమద్దాలిలో మంగళవారం అయ్యప్ప భక్తులు పడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

అవనిగడ్డ గ్రామీణం: మండలంలోని తుంగలవారి పాలెం మంగళవారం అయ్యప్ప స్వామి శరణుఘోషతో మారుమోగింది. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు, కన్నెస్వాములు పాల కావిళ్లతో పాదయాత్ర చేస్తూ మోపిదేవిలోని శ్రీవల్లీదేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకునేందుకు తరలి వెళ్లారు. తొలుత స్థానిక కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పీఠం వద్ద పూజలు చేశారు.

కావిడి యాత్ర చేస్తున్న అయ్యప్పస్వాములు

తుపానులో అందించిన సేవలు అభినందనీయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో పశు సంవర్ధక శాఖ యంత్రాంగం అందించిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన పశు వైద్యులు, సిబ్బందిని సత్కరించారు. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సిహెచ్.నరసింహులు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణరావు, అసిస్టెంట్ డైరెక్టర్ బి.సాంబశివరావులను సత్కరించి, సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు.

ఉన్నతాధికారులను సత్కరించి ప్రశంసాపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

నెమ్మలూరులో 'పొలం పిలుస్తోంది'

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెమ్మలూరులో మంగళవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. మండల వ్యవసాయశాఖాధికారిణి వి.శివనాగరాణి పాల్గొని వరిపైరుని పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చి రబీలో విత్తన శుద్ధిపై అవగాహన చేశారు.

రైతులతో ఏవో శివనాగరాణి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అశోక్‌కుమార్

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని వల్లూరుపాలెం గ్రామానికి చెందిన జిడుగు అశోక్‌కుమార్‌ను నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఉచిత ఉపకరణాలకు బాలల ఎంపిక

చల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల బాల, బాలికలకు రాష్ట్రప్రభుత్వం ఉపకరణాలను అందిస్తున్నట్లు కృష్ణాజిల్లా సహిత విద్య సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు తెలిపారు. మంగళవారం చల్లపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో శిబిరాన్ని నిర్వహించారు. అలింకో నుంచి వచ్చిన డాక్టర్ రుక్మిణి పిల్లల్లో వైకల్యాలను పరీక్షించి వారికి అవసరమైన వీల్‌ఛైర్స్, సీపీఛైర్స్, హియరింగ్ ఎయిడ్స్, వాకర్స్, ఎమ్మార్ కిట్లు నమోదు చేయించారు. ఆరు మండలాలకు చెందిన 120 మంది బాల, బాలికలు హాజరయ్యారు. ఎంఈఓలు సుజాత, పి.వెంకటేశ్వరరావు, శివశంకర్, మోమిన్, రమణ, భానుప్రకాష్, ఏఎంవో శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు

ప్రమాదాల నివారణకు తాత్కాలిక ఏర్పాటు

విరిగిన చోట కర్రలతో కట్టారిలా..

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డ-పెనుమూడి వారధి రెయిలింగ్స్‌ను చిన్నకారు ఢీకొట్టడంతో విరిగిపోయిన చోట మంగళవారం అవనిగడ్డ పోలీసులు ప్రమాదాల నివారణకు తాత్కాలిక ఏర్పాటు చేయించారు. కర్రలతో పటిష్టంగా కట్టారు. హెచ్చరికల సూచిక ఏర్పాటు చేశారు.

ఘనంగా మండలి శతజయంతి వేడుకలు

మాచవరంలో కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న అభిమానులు

అవనిగడ్డ, కోడూరు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు 100వ రోజును పురస్కరించుకుని అవనిగడ్డ, కోడూరు, మాచవరం గ్రామాలలో మంగళవారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. వక్తలు ఆయన చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలను వివరించారు.

శిథిలావస్థకు చేరిన వంతెన

నాగాయలంక మండలంలోని కమ్మనమోలు-నాలిల మధ్య ఉప్పుకాల్వపై 1989లో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన రెయిలింగ్స్ విరిగిపోయాయి. కొన్ని వేలాడుతున్నాయి. వంతెన స్లాబు పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. పిల్లర్లపై గడ్డిమొక్కలు మొలిచి బీటలు వాలేటట్లు ఉన్నాయి. రైతులు ఈ వంతెన మీదుగానే వ్యవసాయ ఉత్పత్తులను తరలిస్తూ ఉంటారు.

\- కమ్మనమోలు(నాగాయలంక), న్యూస్‌టుడే

'యూనియన్ బ్యాంకు సేవలు ఉత్తమం'

గుడివాడ, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతోందని ఏలూరు రోడ్డులోని శాఖ మేనేజర్ మూడెడ్ల దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక యూనియన్ బ్యాంకులో 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఖాతాదారులు బొప్పన వెంకట విజయ భాస్కర్, బి.సత్యనారాయణ, రాము, చలసాని స్పందన, పోలవరపు శరత్‌బాబు, రాంబాబు, శ్రీనివాస్, తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ అశోక్, స్వప్న, సీఎస్ఏ సుధాకర్, సౌమ్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న బ్యాంకు మేనేజర్ దుర్గాప్రసాద్ తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు 107వ వ్యవస్థాపక దినోత్సవం, విజిలెన్స్ వారోత్సవాలను పామర్రు శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ టి.దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ప్రిన్సిపల్ పూర్ణచంద్రారెడ్డితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ఆలయ సమస్యపై వినతి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఘంటసాల మండలం, శ్రీకాకుళం గ్రామంలోని ప్రాచీన ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జునస్వామి దేవాలయం వర్షాలు పడితే నీటితో నిండిపోతూ భక్తులకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు గ్రామస్థులు మంగళవారం వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు, కుంపటి చిట్టిబాబు, దాసం రామకృష్ణ, తదితరులు సమస్యను వివరించారు. ఎమ్మెల్యే స్పందించి దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఆలయ నిర్మాణానికి కృషిచేస్తానని చెప్పారు.

పేదల వైద్యానికి చంద్రబాబు భరోసా

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. మంగళవారం అవనిగడ్డలోని ఆయన కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు రూ.34,59,941 సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

పశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ చూపాలి

గుడివాడ, న్యూస్‌టుడే: గ్రామాలలోని పశు పోషకులు సీజనల్‌గా పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ ఎన్.బసవపున్నయ్య పేర్కొన్నారు. మండలంలోని శేరీ గొల్వేపల్లిలో పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, లయన్స్ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ సి.శ్రీనివాస్, సహాయ సంచాలకులు డాక్టర్ ఏ.లక్ష్మీ నారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వి.హనుమంతరావు, రాంబాబు పాల్గొన్నారు.

అశ్రుతాంజలి

మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషి, పెదపారుపూడి మండల TDP అధ్యక్షులు శ్రీ చలసాని రమేష్ చౌదరి గారి తల్లిగారైన **చలసాని సరోజిని** గారి మరణానికి చింతిస్తూ... ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ చలసాని సరోజిని గారు
వెంట్రప్రగడ

చలసాని చక్రపాణి డైరెక్టర్: విజయడెయిరీ, వెంట్రప్రగడ	మసిముక్కు రాంబాబు TDP మండల ప్రచార కార్యదర్శి, చినపారుపూడి
కూచిపూడి సుబ్బారావు చౌదరి (సుబ్బయ్య) PACS అధ్యక్షులు, వెంట్రప్రగడ	కాగిత లక్ష్మీనారాయణ నీటి సంఘం అధ్యక్షులు, వానపాముల
జాజుల ప్రసాద్ TDP గ్రామ పార్టీ అధ్యక్షులు, వెంట్రప్రగడ	కొసరాజు సుధాకర్ పెదపారుపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు, అప్పికట్ల
నూతక్కి విశ్వేశ్వరరావు TDP మండల నాయకులు, జమీదింటకుర్రు	చిలకా ఆంజనేయులు Ex. ZPTC వైస్ ఛైర్మన్: వ్యవసాయ మార్కెట్ కమిటీ, జువ్వనపూడి
అట్లూరి వెంకటరమణ చౌటపల్లి	కలపాల కిషోర్ బందరు పార్లమెంట్ SC సెల్, మహేశ్వరపురం
కొమ్మా నారాయణస్వామి గ్రామ పార్టీ అధ్యక్షులు, వింజరంపాడు	దానబోయిన వెంకటనారాయణ AMC డైరెక్టర్, చినపారుపూడి
పాగోలు కాటన్‌రాజు TDP మండల పార్టీ SC సెల్ అధ్యక్షులు, జువ్వనపూడి	నాగదేశి విజయప్రకాష్ SC సెల్, నాగాపురం
కనుమూరి ఈశ్వరరావు TDP అధ్యక్షులు, ఈడులమద్దాలి	గొరిపర్తి రవికుమార్ మండల లీగల్‌సెల్ అధ్యక్షులు, వెంట్రప్రగడ
కూచిపూడి సత్యనారాయణ (చంటి) TDP నాయకులు. వెంట్రప్రగడ	పోలిశెట్టి సురేష్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు, భూషణగుళ్ళ
పోనుగోటి సత్యనారాయణ TDP నాయకులు. వెంట్రప్రగడ	నాగదేశి సునీత మండల TDP మహిళా అధ్యక్షురాలు, నాగాపురం
మంగాదొడ్డి శ్రీనివాసరావు TDP Sr. నాయకులు, వింజరంపాడు	జుఝవరపు భానుప్రసాద్ (బాజీ) విద్యా కమిటీ ఛైర్మన్, వానపాముల
శాఖమూరి ఉమామహేశ్వరరావు వెంట్రప్రగడ	యడవల్లి దుర్గారావు (ముసిలి) వెంట్రప్రగడ
శాఖమూరి దుర్గారావు వెంట్రప్రగడ	గుళ్ళపల్లి సతీష్ కలవపాముల

ఉత్తమ విద్యావేత్త ఆజాద్

గుడివాడ, న్యూస్‌టుడే: ఉత్తమ విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశాభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. స్థానిక మదర్సాలో మంగళవారం ఆజాద్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ ఇబ్రహీం, సయ్యద్ జబీన్, షేక్ సర్కార్, షేక్ జానీ షరీఫ్, అబ్దుల్ మున్వర్, తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: మంగళవారం ఏఎన్ఎం ఆంగ్లమాధ్యమ పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకటమురళీకృష్ణ, ప్రిన్సిపల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్, హేమంత రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మొవ్వ(కూచిపూడి): మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి, ఆచార్యుడు డాక్టర్ ఎం.సుందరరావు, కెప్టెన్ ఆర్.వెంకయ్య, రత్నమేరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మైనారిటీ నేతలు

రక్త పరీక్షల శిబిరం పరిశీలన

గుడివాడ, న్యూస్‌టుడే: స్థానిక కైకాల కళా మందిరంలో మెప్మా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త పరీక్షల శిబిరాన్ని మంగళవారం జనసేన గుడివాడ బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్ పరిశీలించారు. తెదేపా నేత చేకూరు జగన్ మోహన్‌రావు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ఫ్యాన్ల బహూకరణ

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పాటిమీదగల శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి అడుసుమిల్లి వెంకట శ్రీనివాస సుబ్బారావు నాలుగు సీలింగ్ ఫ్యాన్‌లను మంగళవారం బహూకరించారు. ఈవో కందుల వేణుగోపాలరావు ప్రసాదం అందించారు.

లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం లక్ష్మీపురం పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యువనేత మండలి వెంకట్రామ్ మంగళవారం ప్రారంభించారు. సొసైటీ ఛైర్మన్ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్(లంకబాబు), ఏవో కె.మురళీకృష్ణ, డైరెక్టర్‌లు సూదాని పూర్ణచంద్రరావు, తోట రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

17న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ

చల్లపల్లి: దిల్లీలో ఈనెల 17న జరగనున్న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి జలదంకి నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం చల్లపల్లి మండలం రామానగరంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కొక్కిలిగడ్డ నవీన్, అనిల్, కొడాలి ఏలియా, రవీంద్ర, అశ్విని, కొల్లూరి కుట్టి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పత్రీజీ మహా అవతరణ దినోత్సవం

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ రూరల్ మండలం తట్టివర్రులో శ్రీరమణ మహర్షి పిరమిడ్ ధ్యాన క్షేత్రంలో బ్రహ్మర్షి పత్రీజీ మహా అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తట్టివర్రు, పెదఎరుకపాడు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీకి తాడంకి విద్యార్థినులు

తాడంకి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: ఇటీవల స్కూలుగేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గూడూరులో జరిగిన బాలికల జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపికలో తాడంకి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు అంబటి దుర్గా కోమల, రౌతు సాయి కుమారి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తెలిపారు. జిల్లా కబడ్డీ సబ్‌జూనియర్స్ టీముకు బి.వెంకటలక్ష్మి, పి.పల్లవి ఎంపికయ్యారని తెలిపారు.

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

వెంట్రప్రగడ, మోపర్రులో రెవెన్యూ గ్రామసభలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని వెంట్రప్రగడ, మోపర్రు గ్రామ సచివాలయాలలో తహసీల్దారు శ్రీనునాయక్ అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. ఆర్.ఐ.శ్రీనివాసరావు, వీఆర్వో ఫణి, నీటిసంఘం అధ్యక్షుడు కూచిపూడి శ్రీనివాసరావు, పునుకొల్లు వెంకట రత్నప్రసాద్, సర్వేయర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక పూజలు

పామర్రు గ్రామీణం: మండలంలోని కొండిపర్రులో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కార్తిక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తోలేటి రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమ్మకూరులో శ్రీ గంగాపార్వతి సమేత బుద్ధేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు సుబ్బారావు స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు.

నిమ్మకూరులో స్వామి, అమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చక బృందం

జనసేనలో చేరిక

బర్రంకుల(నాగాయలంక), న్యూస్‌టుడే: మండలంలోని గణపేశ్వరం వైఎస్ ఎంపీటీసీ సభ్యుడు బర్మా రాంబాబు జనసేన పార్టీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కండువా వేసి స్వాగతం పలికారు. పీఏసీఎస్ ఛైర్మన్లు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదుల విభాగం

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైతులు ఏవిధమైన సమస్యలు ఎదుర్కొంటున్నా పరిష్కారానికి, సలహాలకు ఉయ్యూరు డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశామని ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్ తెలిపారు. డివిజన్ స్థాయిలో తమ సమస్యలపై 7207303862, మండల స్థాయిలో 9908664623, 8331056849లలో సంప్రదించాలని ఆర్డీవో తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

మాతృమూర్తికి అశ్రుతాంజలి

కీ॥శే॥ చలసాని సరోజిని గారు
కీ॥శే॥ చలసాని సుబ్బారావు గారి భార్య, వెంట్రప్రగడ
జననం: 1941, మరణం: 31-10-2025

అనురాగం, ఆప్యాయతలు మా అందరికీ పంచి కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ..

కుమారులు — కోడళ్ళు
చలసాని సురేష్ చౌదరి - పద్మజ
చలసాని రమేష్ చౌదరి (చంటి) - కవిత
పెదపారుపూడి మండల TDP అధ్యక్షులు

కుమార్తె — అల్లుడు
వీరమాచనేని శైలశ్రీ - రాజబాబు (లేటు)

మనుమరాలు : బొబ్బా శ్రీదేవి - సుజయ్
మునిమనుమలు : బొబ్బా రాజ్‌వీర్, బొబ్బా అమీర్
మనుమలు : చలసాని నరేన్ - శ్రావణి
చలసాని రాజేష్ - అర్చన, చలసాని సాహిత్ - ---
మునిమనుమడు : క్రిషివ్
మరియు కుటుంబ సభ్యులు

వదిన : కూచిపూడి అమ్మాజీ - నాగేశ్వరరావు (లేటు)
మేనకోడలు : బొబ్బా నాగరత్నం - సురేష్‌కుమార్
మేనల్లుళ్ళు : కూచిపూడి వెంకటేశ్వరరావు - రాణి
కూచిపూడి సత్యనారాయణ - షర్మిల

పెద్దకర్మ : ది. 12-11-2025 బుధవారం నాడు వెంట్రప్రగడ గ్రామంలో మా స్వగృహమునందు జరుగును. సెల్: 99665 77775

(c) eenadu

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..! ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, కానూరులో ఈనెల 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : నవంబరు 17**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

చదువుల తల్లికి చిరుకానుక!

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి.. బస్‌పాస్, రూట్‌పాస్, రెన్యువల్ అని నెలకు రూ. వందల్లో ఖర్చుచేసే విద్యార్థినులకు... కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంది. అక్షర కోవెలలకు వచ్చీ వెళ్లే తరుణంలో సిటీ, మెట్రో, ఎక్స్‌ప్రెస్.. తేడా లేకుండా ఏది వస్తే అది ఎక్కి ఉచితంగా ప్రయాణించి గమ్యానికి చేరుతున్నారు. 'అమ్మాయి చదువు ఇంటికి వెలుగు' అనేలా పూర్తిగా చదువుపైనే ధ్యాస ఉంచి ప్రయాణం, ఖర్చులనే జంజాటం లేకుండా సాఫీగా సాగిపోతున్నారు. **- ఈనాడు, అమరావతి**

ఈనాడు అమరావతి ఎన్టీఆర్

బుధవారం నవంబరు 12, 2025

చితికిన మోములు.. చెదిరిన ఆశలు..!

ప్రమాద తీవ్రతకు నుజ్జయిన వాహనం

- నిశీధిలో ఉసురు తీసిన అతివేగం
- నాలుగు కుటుంబాల్లో తీరని శోకం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే ఉయ్యూరు, గ్రామీణం, విజయవాడ సిటీ

'చదువుల్లో చలాకీ ఒకరు.. ఉద్యోగాల్లో కుదురుకున్న ఇద్దరు.. బాల్యం నుంచీ స్నేహం వారిని కలిపింది.. ఆటలైనా, పాటలైనా, ఆనందమైనా అన్నీ కలిసే...అమ్మానాన్నలకు చేదోడు మరొకరు.. ఎదిగొచ్చిన బిడ్డలను చూసి అమ్మానాన్నలూ, ఆప్తులూ మురిసేవారు...'

ఉయ్యూరు సీహెచ్‌సీలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

'సోమవారం రాత్రి... అప్పటి వరకు అందరూ ఆనందంగా గడిపారు.. ఎప్పటిలాగే పిల్లలు స్నేహితులతో కలిసి బయటకు వెళ్లారు.. తిరిగొస్తారనే నమ్మకంతో.. అలా కన్నవారు కునుకు తీశారు. ఇంతలోనే మీ బిడ్డలు ఇక లేరనే వార్తతో.. ఉన్నఫళంగా పరుగులు తీశారు'

'అపురూపంగా పెంచుకున్న బిడ్డల శరీరాలు ఛిద్రమైన వేళ... కన్నోళ్ల గుండెలు పగిలాయి. కలలు కల్లలుగా మారిన వేళ.. ప్రతి కన్నూ సంద్రమైంది. ఆశలన్నీ నీ పైనే బిడ్డా.. ఒక్కసారి లేవండి కన్నా... అని తల్లిదండ్రులు కుమిలిన తరుణాన ప్రతి హృదయం బరువెక్కింది. పాతికేళ్లు కూడా నిండని బిడ్డలు మరి లేరని తెలిసి బంధువులు, ఆప్తుల రోదనలు మిన్నంటాయి.'



గండిగుంట వద్ద ప్రమాదమిలా.. ఊహా చిత్రం

మృత్యువులోనూ స్నేహితులతోనే.. 1

మొగల్రాజపురం బందులదొడ్డి ప్రాంతవాసి **గొరిపర్తి పాపారావు** చిరుద్యోగి. తండ్రి శివయ్య ట్రాక్టర్ డ్రైవరు. ఎప్పుడూ స్నేహితులతోనే కలిసి ఉండే పాపారావు.. దుర్ఘటన వేళా వారితోనే ప్రాణాలు విడిచాడు. కుటుంబానికి అండగా ఉండే.. అందొచ్చిన కొడుకు దూరమయ్యాడని కుటుంబం శోకసంద్రంలో మునిగింది.

చదువులో చురుకు... 2

మొగల్రాజపురం బందుల దొడ్డి సమీపంలో ఉండే దస్తావేజు లేఖరి చాట్రగడ్డ చక్రపాణి కుమారుడు **రాకేశ్..** డిగ్రీ ప్రైవేటుగా చదువుతూ తండ్రికి అన్ని పనుల్లో సహాయపడేవాడు. రాకేశ్ ఇకలేడని తల్లిదండ్రులు స్వప్న, చక్రపాణిలు గుండెలు పగిలేలా విలపించారు.

పెళ్లి చేసుకునే తరుణంలో... 3

విజయవాడ గిరిపురంవాసి **ఈటే ప్రిన్స్** ఓ ప్రైవేటు వైద్యశాలలో క్యాథ్ ల్యాబ్‌లో పని చేస్తూ.. అందరితో సరదాగా ఉండేవాడు. ఇద్దరు చెల్లెళ్ల వివాహం చేశాడు. ప్రిన్స్‌కు పెళ్లి చేసే తరుణంలో సంబంధాలు చూస్తుండగా.. అతడిని మృత్యువు కబళించింది. తమ పెళ్లిళ్లకు ఎంతో బాధ్యత వహించిన అన్న ఇక లేడని ఆ చెల్లెళ్ల రోదన చూపరులను కంటతడి పెట్టించింది. తండ్రి రమేష్‌బాబు, తల్లి రత్నశ్రీ రోదనలు ఆపడం ఎవరి తరం కాలేదు. అప్పటి వరకు అందరితో కలివిడిగా ఉండే యువకుడు ఇక లేడని తెలిసి బంధువులు, స్నేహితులు విలవిల్లాడారు.

ఎదిగొచ్చిన బిడ్డ ఎళ్లిపోయాడే... 4

కంకిపాడు మండలం కుందేరు యువకుడు **కొణతం చింతయ్య** పదో తరగతితో ఆపేసి కౌలుకు సాగు చేసే తండ్రి బాలకృష్ణకు చేదోడువాదోడుగా ఉండేవాడు. సోమవారం అర్ధరాత్రి విజయవాడ నుంచి కారులో వచ్చిన సమీప బంధువు పాపారావు చింతయ్యను ఎక్కించుకెళ్లారు. అప్పటి వరకు ప్రశాంతంగా నిద్రపోతున్న కుమారుడు బయటకు వెళ్లిన అరగంటలోనే మృత్యువు కబళించందనే వార్త తల్లిదండ్రులకు తెలియగానే కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో సహాయకారిగా ఉండే బిడ్డ లేడని తల్లిదండ్రులు రామలక్ష్మి, బాలకృష్ణ గుండెలవిసేలా విలపించారు.

విజయవాడ-బందరు జాతీయ రహదారిపై గండిగుంట వద్ద సోమవారం అర్ధరాత్రి దాటాక వేగంగా దూసుకొచ్చిన కారు పల్టీ కొట్టిన ప్రమాదం నాలుగు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద కన్నవారు.. బంధువుల రోదనలతో తీవ్ర విషాదం నెలకొనగా.. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మృతదేహాల్ని పరిశీలించి తల్లిదండ్రులను పరామర్శించారు.

పుట్టెడు దుఃఖం

కదిపితే కన్నీటి వరదే..

నిర్మాణ లోపం.. నిర్లక్ష్య శాపం

బెజవాడ-బందరు దారిపై రుధిర ధారలు

2025 (జనవరి- అక్టోబరు)

స్టేషన్	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
పెనమలూరు	46	22	28
కంకిపాడు (థాణా)	18	9	12
ఉయ్యూరు	14	8	11
ఉయ్యూరు గ్రామీణం	7	5	8
పమిడిముక్కల	12	11	13
పామర్రు	19	10	19
కూచిపూడి	6	2	5
గూడూరు	18	10	47
ఇనకుదురుపేట	4	0	4

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, పామర్రు గ్రామీణం

"విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి-65పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారులు అభివృద్ధికి చిహ్నాలు. కానీ... ఏళ్ల అవసరాలకు తగ్గట్లుగా.. ముందుచూపుతో నిర్మాణాలు లేక ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ప్రస్తుత అవసరాలకు తగినట్లు అండర్‌పాస్‌లు లేవు.. వీధి దీపాలు వెలగవు.. యూటర్న్. . సర్వీసు రోడ్లు లేవు. ఈ లోపాలకు చోదకుల నిర్లక్ష్యం తోడై రక్తమోడుతోంది."

తాడంకి: వానొస్తే చెరువులా అండర్‌పాస్

గృహాలు, దుకాణాలు రహదారిని ఆనుకుని ఉన్నాయి. కంకిపాడు, తాడంకి, పామర్రు తదితర చోట్ల అండర్ పాస్‌లు వానొస్తే చెరువులా మారుతున్నాయి. ✦ కానుమూరు, నిమ్మకూరు, నిడుమోలు, గూడూరు, రామరాజుపాలెం తదితర చోట్ల యూటర్న్ దూరంగా ఉండటంతో రాంగ్‌రూట్‌లో వాహనాలు వస్తున్నాయి. ✦ పలు పైవంతెనల నుంచి ఒకేసారి తగ్గు ఉండటంతో వాహనాలు వేగంగా కిందకు వస్తూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ✦ మచిలీపట్నం, గూడూరు, నిడుమోలు, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, పోరంకి వరకు వీధి దీపాలు సరిగా వెలగట్లేదు.

నిర్మాణ లోపాలతో నరకం...

విజయవాడ ఆటోనగర్ నుంచి మచిలీపట్నం వరకు 63 కి.మీ. మేర ఉన్న ఈ రహదారి నిర్మాణంలో లోపాలు, మానవ తప్పిదాలు, అతివేగం, చోదకుల నిర్లక్ష్యం.. నిత్య నరకంలా మారింది. గ్రామాల మధ్య నుంచే రహదారి నిర్మించారు. ప్రజలు ఇంటి నుంచి బయటకు వస్తే నేరుగా జాతీయ రహదారిపై అడుగు పెట్టాల్సిందే. చాలా చోట్ల రోడ్డు దాటేందుకు, యూటర్న్ వంటివి ఐదారు కి.మీ.., కొన్నిచోట్ల 10 కి.మీ దూరంలో కానీ లేవు. దీంతో అవసవ్య దిశలోనే ప్రయాణిస్తున్నారు. అక్కడక్కడ నిర్మించిన అండర్ పాస్‌లు వానొస్తే చెరువులా మారుతున్నాయి.

అడుగడుగునా ఇబ్బందులే ...

ఆటోనగర్ నుంచి ఈడుపుగల్లు వరకు... అండర్ పాసులు, సర్వీసు రోడ్లు లేక ఏడు కూడళ్లు నిత్యం రద్దీగా ఉంటున్నాయి. నిడుమోలు, గూడూరు తదితర చోట్ల సర్వీసు రోడ్డు లేదు. చాలా గ్రామాల్లో

ఇదీ పరిష్కారం...

ఆరు వరుసలుగా రహదారి విస్తరించనున్న వేళ.. రోడ్డుకు ఆనుకుని ఉన్న గ్రామాలకు సర్వీసు రోడ్లు.. చెరువులా మారకుండా అండర్‌పాస్‌లు.. సరైన డ్రెయినేజీ వ్యవస్థ.. అనుకూలంగా యూటర్న్‌.. రాత్రుళ్లు వెలిగేలా సెంట్రల్ లైటింగ్.. భారీ వాహనాలు నిర్దేశిత ట్రక్ బేలకు తరలించడం.. నిరంతరం ఎన్‌హెచ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలి.

దశల వారీగా చక్కదిద్దుతాం..

బందరు-బెజవాడ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు డివైడర్లు ఎత్తు పెంచేలా.. సెంట్రల్ లైటింగ్ సక్రమంగా ఉంచాలని ఎన్‌హెచ్ అధికారులతో చర్చించాం. రహదారిపై నీరు నిలవడం తదితర సమస్యలు విస్తరణలో పరిష్కారం అవుతాయి. అత్యవసర సమస్యలు పరిష్కరిస్తాం.

- బాలాజీ, కలెక్టర్- విద్యాసాగర్, ఎస్పీ

రూ.100 టికెట్‌తో నగరమంతా ప్రయాణం

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ నగర పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ట్రావెల్ యాస్ యూలైక్ టికెట్లు రూ.100 టికెట్ తీసుకొని నగర పరిధిలో 24 గంటల వరకు ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి ఎం.వై దానం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ అవకాశం అందుబాటులో ఉంటుందన్నారు. బుధవారం నుంచి ఈ టికెట్‌లు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. కండక్టరు వద్ద టికెట్ అడిగి తీసుకోవచ్చన్నారు.

జోగి, జనార్దనరావుల బంధం దృఢమైనది

★ కస్టడీలో కీలక వివరాలు రాబట్టిన సిట్, ఎక్సైజ్
★ నిందితుల ఫోన్లలో తొలగించిన ఆధారాలు లభ్యం

ఈనాడు - అమరావతి: వైకాపా నేత జోగి రమేష్, అద్దేపల్లి జనార్దనరావుల మధ్య ఎప్పటి నుంచో వ్యాపార బంధం ఉందనీ.. రమేష్, అతని సోదరుడు రాముతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నకిలీ మద్యం కేసులో నిందితులు కస్టడీలో వెల్లడించారు. జనార్దనరావుకు ఈ కేసులో నిందితుడైన రవి సమీప బంధువు. నకిలీ మద్యం వ్యవహారంలో ప్రధాన నిందితుడితోపాటు గోవా వెళ్లాడు. లేబుళ్ల డిజైన్, ముద్రణలో కీలకంగా వ్యవహరించాడు. దీంతో జోగి, అద్దేపల్లి మధ్య సంబంధ వివరాలను రాబట్టేందుకు పోలీసులు దృష్టి సారించారు. అక్రమ, నకిలీ మద్యం అమ్మకాలు సాగించినందుకు రమేష్‌కు పలు దఫాలు ముడుపులు కూడా ఇచ్చేవాడని చెప్పాడు. మరో నిందితుడు కల్యాణ్ కీలక వివరాలు వెల్లడించాడు.

జనార్దనరావు భాగస్వామిగా ఉన్న శ్రీనివాస వైన్స్‌లో నిర్వహణ బాధ్యతలను చూసేవాడు. ఇబ్రహీంపట్నం నుంచి నకిలీ మద్యాన్ని ఈ దుకాణంలో విక్రయించారు. వీరితో పాటు మిగిలిన నిందితుల నుంచి ముఖ్య విషయాలను రాబట్టారు.

గోవా నుంచి తెద్దామని .. నకిలీ మద్యం తయారీకి ముందు.. గోవా నుంచి అక్రమ మద్యం తెచ్చి ఇబ్రహీంపట్నంలో అమ్ముదామని జనార్దనరావు ప్లాన్ చేసుకున్నాడు. వైకాపా ఏలుబడిలో ఏపీలో మద్యం ధరలు మిగిలిన రాష్ట్రాల కంటే అధికంగా ఉండడంతో ఈ ప్రణాళిక సిద్ధం చేశాడు. ఇందుకు గోవా వెళ్లినప్పుడు బాలాజీతో చర్చించాడు. అక్కడి నుంచి ఇబ్రహీంపట్నం తీసుకొచ్చి అమ్మకాలు సాగించాలంటే కష్టమని భావించి ప్రణాళికను పక్కనపెట్టారు. దీనికి బదులుగా గోవా నుంచి స్పిరిట్ తెచ్చి ఇబ్రహీంపట్నంలోనే నకిలీ మద్యం తయారీకి సాయం చేస్తానని బాలాజీ చెప్పడంతో దీనికి అంగీకరించాడు.

మొబైళ్లలో కీలక ఆధారాలు... నిందితుల ఫోన్లలో ఆధారాలను తొలగించినా.. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో వీటిని తిరిగి రాబట్టారు. మొబైళ్లలో కాల్ రికార్డులు, లావాదేవీల స్క్రీన్ షాట్‌లు, ఫొటోలు, తదితరాలను రిట్రీవ్ చేశారు. హైదరాబాద్‌లో జనార్దనరావు ప్రారంభించిన ఈ7 బార్ నుంచి అక్రమంగా మద్యాన్ని క్యాన్లలో ఇబ్రహీంపట్నం తెచ్చినట్లు కాగితాల్లో రాసుకున్న వివరాలు కూడా బయటకు వచ్చాయి. బార్ ఏర్పాటుకు ముందు హైదరాబాద్‌లో మద్యం కొని తరలించిన ఆధారాలూ లభించాయి. 2021 నుంచి ఎన్డీపీఎల్‌ను జిల్లాకు తెచ్చి సీసాల్లో నింపినట్లు తేలింది. నిందితుల ఫోన్లలో వాట్సాప్ చాట్స్ కూడా లభ్యమయ్యాయి. వీటిలో నకిలీ లేబుళ్ల డిజైన్లు, ప్రింటింగ్ ఆర్డర్లు కూడా దొరికాయి.

కోర్టులో హాజరు... నిందితులు రవి, బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్ష్‌ల కస్టడీ ముగియడంతో మంగళవారం విజయవాడ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. తర్వాత వారిని నెల్లూరు, విజయవాడ కారాగారాలకు తరలించారు. నిందితుల నేర అంగీకార స్టేట్‌మెంట్లు, వీడియోలను సిట్ అధికారులు కోర్టులో సమర్పించారు.

పారిశ్రామిక... ప్రగతి వీచికలు!

జిల్లాలో స్థాపనకు రూ.42 కోట్ల కేటాయింపు

ఈనాడు - అమరావతి: జిల్లాలో పారిశ్రామిక ప్రగతి పరవళ్లు తొక్కించేందుకు కూటమి సర్కారు నడుం బిగించింది. ఏపీఐఐసీ ద్వారా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి జిల్లాకు రూ.42 కోట్లు కేటాయించింది. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటికే స్థల సేకరణ పూర్తవగా ఆరు నెలల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు అడుగులు వేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం వర్చువల్ విధానంలో వీటికి శంకుస్థాపనలు చేశారు. మిగిలిన నియోజకవర్గాల్లో సైతం స్థల సమీకరణ చేసి త్వరలో ప్రాజెక్టులను పట్టాలెక్కించనున్నారు.

జిల్లాలో మూడు చోట్ల.... నియోజకవర్గానికి ఓ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలనే కూటమి సర్కారు ఆశయం సాకారం దిశగా సాగుతోంది. విజయవాడ సెంట్రల్, మైలవరం, జగ్గయ్యపేట మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కిస్తున్నారు. విజయవాడ వాంబే కాలనీ, మైలవరం పరిధిలోని చంద్రగూడెం ప్రాంతాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ విధానంలో రూ.42 కోట్ల అంచనా వ్యయంతో రెండు నిర్మాణాలు చేపడతారు. దీనికి ప్రభుత్వం నిర్దేశించిన సాధారణ ధరలు చెల్లిస్తే ఆయా కాంప్లెక్స్‌ల్లో వ్యాపారం నిర్వహించవచ్చు.

ఆరు నెలల్లో పూర్తి... జగ్గయ్యపేట మండలం జయంతిపురంలో 20 ఎకరాల ప్రభుత్వ స్థలం పారిశ్రామిక పార్కుకు కేటాయించారు. ఇక్కడ పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలకు స్థాపన కోసం స్థలాలు ఇస్తారు. ఈ మూడు ప్రాజెక్టులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పని చేస్తున్నారు. విజయవాడ పశ్చిమ, తూర్పు, తిరువూరు, నందిగామ నియోజకవర్గాల్లో కూడా అధికారులు భూములు గుర్తించే పనిలో ఉన్నారు. అక్కడ సైతం అందుబాటులో ఉన్న భూమిని బట్టి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలా లేదా పారిశ్రామిక పార్కును అందుబాటులోకి తేవాలా అని నిర్ణయిస్తారు.

వాంబే కాలనీలో ఎంఎస్ఎంఈ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, విప్ బొండా ఉమా తదితరులు

యువతకు సువర్ణావకాశం... కూటమి ప్రభుత్వం ఎంఎస్ఎంఈ స్థాపన ఆలోచన యువతకు వరంగా మారనుంది. పరిశ్రమలు స్థాపించాలనే తలంపు ఉండి పెట్టుబడి, ప్రోత్సాహం లేని ఎందరో యువతకు మంచి అవకాశాలు దొరుకుతాయి. ఏపీఐఐసీ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు ఇచ్చే పెట్టుబడి, పరిశ్రమల స్థాపన రాయితీలు వీటికి కూడా వర్తిస్తాయి.

విజన్-2047 దిశగా అడుగులు...

తక్కువ పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్లను స్థాపించి తమ కాళ్లపై తాము నిలబడటమేకాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు, యువత ఎదగాలనే విజన్-2047 దిశగా అడుగులు వేస్తున్నాం.. పారిశ్రామిక వికేంద్రీకరణకు, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, ఎంఎస్ఎంఈ పార్కులు వేదికలుగా నిలుస్తాయి. **- లక్ష్మీశ, కలెక్టర్**

అడ్డగోలుగా కట్టి.. ముడుపులు కొల్లగొట్టి!

ఈనాడు, అమరావతి

- విద్యుత్తు టవర్ల ఎలైన్‌మెంట్ మార్చి భారీగా వసూళ్లు
- ఎన్‌హెచ్ఏఐ, ట్రాన్స్‌కో, పవర్‌గ్రిడ్ సిబ్బంది చేతివాటం

ఇది నున్న సమీపంలో నిర్మించిన విద్యుత్తు టవర్ల ఎలైన్‌మెంట్ చిత్రం. అప్రూవ్డ్ ఎలైన్‌మెంట్ ప్రకారం ఆకుపచ్చ **గీత వెళ్లిన మార్గంలో టవర్లు నిర్మించాలి. ఇక్కడ మాత్రం** ఎరుపు **గీతగుండా అడ్డగోలుగా.. అడ్డదిడ్డంగా టవర్లు నిర్మిస్తున్నారు.** ఇలా నున్నలో ఓ టవర్ ప్రైవేట్ లేఔట్‌లో నిర్మిస్తుండగానే వివాదం చెలరేగింది.

'పశ్చిమ బైపాస్ పరిధిలో వెళుతున్న విద్యుత్తు టవర్ల నిర్మాణం అడ్డగోలుగా చేపడుతున్నారు. అధికారిక ఎలైన్‌మెంట్‌కు, క్షేత్రంలో నిర్మాణాలకు పొంతన లేదు. ఎన్‌హెచ్ఏఐ, ఏపీ ట్రాన్స్‌కో, పవర్‌గ్రిడ్‌లో కొందరు ఒప్పంద సిబ్బంది చేతివాటం వల్లే ఈ అతిక్రమణలు జరుగుతున్నాయి. ఫలితంగా పశ్చిమ బైపాస్‌పై హైటెన్షన్ వైర్ల వివాదాలు కొలిక్కి రావడం లేదు.'

రూ.లక్షల్లో ముడుపులు...

పశ్చిమ బైపాస్ రావడంతో సమీపంలో భూములు విలువ భారీగా పెరిగింది. బైపాస్‌పై 13 చోట్ల విద్యుత్తు టవర్ లైన్లు దాటుకుంటూ వెళ్లాల్సి ఉంది. ఇదే అదనుగా ఎన్‌హెచ్‌లో కొందరు ఒప్పంద ఉద్యోగులు.. పవర్‌గ్రిడ్, ట్రాన్స్‌కో సిబ్బందిలతో కుమ్మక్కయ్యారు. విద్యుత్తు టవర్ల నిర్మాణానికి ఇచ్చిన ఎలైన్‌మెంట్ ప్రకారం టవర్లు నిర్మాణం, లైన్లు వెళ్లే భూముల యజమానులతో మాట్లాడారు. రూ.కోట్ల విలువైన మీ భూముల్లో టవర్లు నిర్మించినా, లైన్లు వెళ్లినా విలువలు పాతాళానికి పడిపోతాయని భయపెట్టారు. ఎలైన్‌మెంట్ మార్చేస్తామని బేరం తెగ్గొట్టారు. ఒక్కొక్కరి నుంచి భూమి విలువ బట్టి రూ.20-30 లక్షలు వసూలు చేశారు. తర్వాత కొందరు భూ యజమానులతో జాయింట్ వెంచర్‌గా అభివృద్ధి చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. 7 నుంచి 10 టవర్ల వరకు ఇలా ఎలైన్‌మెంట్ మార్చి నిర్మించారు. దీంతో మార్చిన ఎలైన్‌మెంట్ పరిధిలోకి వచ్చే రైతులు భూములు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్నా ఎన్‌హెచ్ఏఐ, ట్రాన్స్‌కో, పవర్‌గ్రిడ్ అధికారులు మిన్నకుండటంపై అనుమానాలు వస్తున్నాయి.

ఇదీ సూరంపల్లి సమీపంలో పశ్చిమ బైపాస్‌పై వెళ్లిన విద్యుత్తు టవర్ల నిర్మాణ చిత్రం. అప్రూవుడ్ ఎలైన్‌మెంట్ ప్రకారం **(ఆకుపచ్చ గీత)** రోడ్డు నుంచి 41 మీటర్ల దూరంగా టవర్ల నిర్మించాలి. ఇక్కడ మాత్రం రోడ్డుకు 19 మీటర్ల దూరంలోనే **(ఎరుపు గీత)** టవర్లు నిర్మించారు.

దుర్గగుడి అంతరాలయ దర్శనం నిలుపుదల

ఇంద్రకీలాద్రి: దుర్గగుడి అంతరాలయ దర్శనం నిలిపి వేస్తున్నట్లు ఆలయ ఈవో ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్తిక మాసం ముగుస్తుండడంతో భక్తుల రద్దీ దృష్ట్యా ఈనెల 14, 15, 16 తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంతరాలయ దర్శనం రూ.500 టికెట్ల విక్రయం నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ఈ మూడు రోజులు భక్తులందరికి బంగారు వాకిలి దర్శనం మాత్రమే ఉంటుందని తెలిపారు. వీఐపీ సిఫార్సు లేఖలు కూడా అనుమతించమని భక్తులు సహకరించాలని కోరారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

✦ **రైలు నంబరు 07455 నర్సాపూర్-సికింద్రాబాద్‌కు:** ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి 13వ తేదీ ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది. ✦ **07179 అనకాపల్లి-సికింద్రాబాద్‌కు:** 15వ తేదీ సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 తేదీ ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

శబరిమలకు...

07115/07116 చర్లపల్లి-కొట్టాయంకు: ఈ నెల 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలు దేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, త్రిసూర్, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.

✦ **20న రెండు రైళ్ల రద్దు..** విజయవాడ డివిజన్ పరిధిలోని తుని, హంసవరం, అన్నవరం, రావికమతం స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఈ నెల 20న రైలు నంబరు 17267/17268 కాకినాడ పోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించాలి

మచిలీపట్నం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం దక్కేలా చర్యలు తీసుకోవాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధికారులకు సూచించారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాల్లో వివిధ అంశాలను సభ్యులు ప్రస్తావించారు. పంట నష్టం లెక్కింపు విషయంలో వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని కొందరు సూచించగా, మరి కొందరు పడిపోయిన పైరే కాకుండా. .నిలుచుని ఉన్న పంట దెబ్బతిన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులను ఆదుకోవాలని కోరారు. కోఆప్షన్ సభ్యుడు గౌస్ మాట్లాడుతూ నూతన పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా మంజూరు కాలేదన్నారు.

డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి: ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా వైద్యం చేయించుకున్న వారి నుంచి కొన్ని ఆస్పత్రుల్లో అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సభ్యులు చెప్పడంతో ఆరోగ్యశ్రీ సమన్వయ అధికారి స్పందిస్తూ..ఎవరికీ అదనంగా ఒక్క రూపాయి చెల్లించనవసరం లేదన్నారు. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే 9281068152, 9440701873లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

అధికారుల గైర్హాజరుపై.. కొందరు అధికారులు స్థాయీ సంఘ సమావేశాలకు రావడం లేదన్న ఫిర్యాదుపై సీఈవో కన్నమనాయుడు స్పందిస్తూ బాధ్యుడైన ప్రతి అధికారి సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరైన వారి వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.

(c) eenadu

వినోద ప్రపంచం

పీపీపీ పద్ధతిలో భవానీద్వీపం అభివృద్ధి

వాటర్ పార్కు

ఈతకొలను

ఆకర్షణీయమైన కేఫ్

భవానీపురం, న్యూస్‌టుడే

కృష్ణానది మధ్యలో ఉన్న భవానీద్వీపానికి నూతన శోభ చేకూరనుంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ద్వీపాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ద్వీపాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నారు. అమరావతి ప్రాంతానికే వన్నె తీసుకొచ్చేలా ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. విశ్వనాథ్ అవెన్యూస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు భవానీద్వీపం అభివృద్ధి బాధ్యతలను అప్పగించనున్నారు. ద్వీపంలో అభివృద్ధి పనులు చేపట్టేలా భూమిని కేటాయించారు. భూకేటాయింపులకు సంబంధించి ఏపీ క్యాబినెట్ సమావేశంలోనూ తీర్మానం చేశారు. చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు అందరినీ మెప్పించేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.

అత్యున్నత స్థాయి ప్రమాణాలతో..

పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నారు. ద్వీపానికి వచ్చిన వారు రోజంతా సంతోషంగా గడిపే విధంగా వివిధ రకాల సౌకర్యాలను కల్పించనున్నారు. ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టనున్నారనే విషయమై డిజైన్లను సైతం ప్రభుత్వ పెద్దలకు, ఏపీ పర్యాటక శాఖ అధికారులకు అందజేశారు.



అభివృద్ధి నమూనా చిత్రం

మినీ వరల్డ్

ఈత కొలనులు, క్రీడామైదానాలు, ప్రార్థనా మందిరాలు, చిన్నారులు, పెద్దల కోసం అడ్వెంచర్ స్పోర్ట్స్, తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు.

వివిధ రకాల క్రీడా సముదాయం

హోటల్, రెస్టారెంట్లు, స్లైడర్, చిన్నారులు, పెద్దలు, వేవ్ పూల్స్, కేఫ్, స్నోపాయింట్, ఫన్ ఫ్యాక్టరీ, అడ్వెంచర్ స్పోర్ట్స్, కిడ్స్ జోన్, ఉద్యానాలు, గోకార్టింగ్, బుగ్గీ స్టేషన్, బ్యాడ్మింటన్ కోర్టులు, రోప్ కోర్స్, జిప్‌లైన్, 360 సైకిల్ తదితర వాటిని ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రకకట్టడాల నమూనాలతో కూడిన మినీ వరల్డ్ ప్రాంతం ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

పాయకాపురం, న్యూస్‌టుడే : మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను చైతన్య పరచాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులను

సభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లో నషాముక్త్ భారత్ అభియాన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 217 డ్రగ్ హాట్‌స్పాట్‌లను గుర్తించినట్లు తెలిపారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. గత మూడు నెలల్లో జిల్లా ఈగల్ బృందం.. రైళ్లు, బస్సులు, బైకులు, గోదాంలలో తనిఖీలు చేసి, డ్రగ్స్‌ని సీజ్ చేసినట్లు తెలిపారు. దాదాపు 200 మంది బాధితులను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న పరిస్థితిపై దృష్టి సారించి, నియంత్రించాలని కోరారు. ఆటోనగర్‌లో ఇటీవల ఓ ముఠాను అరెస్టు చేసిన ఈగల్ బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ సంబంధిత సమాచారాన్ని ఈగల్ నంబర్-1972కు తెలపాలని కోరారు. బాధితులకు ఆర్ఆర్‌పేటలో, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచితంగా కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. సామాజిక బాధ్యతగా తమ వంతు కర్తవ్యం నిర్వర్తిస్తామని సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. గోడ పత్రికలు ఆవిష్కరించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ కామరాజు, ఈగల్ సీఐ ఎం.రవీంద్ర, ఎస్సై ఎం.వీరాంజనేయులు, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో కేసుల దర్యాప్తు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : వివిధ రకాల కేసుల దర్యాప్తులో సాంకేతికతను వినియోగించడం ద్వారా ప్రజలకు మేలైన సేవలు అందించవచ్చని.. తద్వారా పోలీసులపై పని భారం తగ్గుతుందని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తుపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు, సోషల్ మీడియా కేసులను త్వరితగతిన ఏ విధంగా ఛేదించాలి.. సైబర్ నేరాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి? సైబర్ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలతో తమ తమ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. నేరాల నివారణలో పలు చిట్కాలు, జాగ్రత్తలు తెలియజేశారు. డిజిటల్ అరెస్టు అనేది అసలు లేనేలేదని.. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరూ వాట్సాప్, వీడియో కాల్స్ ద్వారా అరెస్టు చేయరని.. అలాంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు కె.జి.వి.సరిత, కె.తిరుమలేశ్వర్‌రెడ్డి, కృష్ణప్రసన్న, కృష్ణకాంత్ పాటిల్, బి.లక్ష్మీనారాయణ, ఏడీసీపీలు, ఏసీపీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సూచనలిస్తున్న సీపీ రాజశేఖరబాబు

దుర్గగుడి భద్రతపై అప్రమత్తత అవసరం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో దుర్గగుడి భద్రతపై సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఈవో శీనానాయక్ సూచించారు. మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎజిల్ సెక్యూరిటీ సిబ్బందికి ఈవో దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారాన్ని ఆలయ అవుట్ పోస్టు పోలీసులకు తెలియచేయాలన్నారు. దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడిని తనిఖీ చేసి పంపించాలని చెప్పారు. మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్స్ వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారికి స్థానిక పరిస్థితులపై అవగాహన ఉండదని వారితో ఆత్మీయంగా ఉండాలని చెప్పారు. లగేజ్, ఫోన్లు భద్రపరిచే సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

సెక్యూరిటీ సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్న ఈవో శీనానాయక్

బహుభాషా ప్రావీణ్యుడు.. అబుల్ కలాం ఆజాద్

పాయకాపురం, న్యూస్‌టుడే : మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యార్థులకు నిత్యస్ఫూర్తి అని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మౌలానా బహుభాషా ప్రావీణ్యుడని, భారత తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించారని కొనియాడారు. ఆయనకు భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించిందన్నారు. 35ఏళ్ల వయసులోనే భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ సూపరింటెండెంట్ కోటేశ్వరమ్మ, జిల్లా ఈగల్ సీఐ ఎం.రవీంద్రనాథ్, మైనార్టీ సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి మౌలానా బాటలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డీసీపీ కృష్ణకాంత్ పాటిల్‌తో కలిసి సీపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యారంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు. 11 సంవత్సరాల పాటు విద్యాశాఖామంత్రిగా పని చేశారని కొనియాడారు. కార్యాలయం సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న డీసీపీ కృష్ణకాంత్ పాటిల్

ప్రభుత్వ ఉర్దూ కళాశాల అధ్యాపకుడికి అవార్డు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కబేళా సెంటరు సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఎం.డి.నిజాముద్దీన్‌కు బెస్టు లెక్చరర్ అవార్డును మంత్రి ఎండీ ఫరూక్ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. 2025 అక్టోబరు 26న దిల్లీలో ఖుమై ఉర్దూ సహిక్షక్ కరమ్‌చారి సంఘం నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ ఉర్దూ అవార్డును నిజాముద్దీన్ అందుకున్నారు. ఉర్దూ భాష అధ్యాపకుడిగా విద్యార్థులను ఆకట్టుకున్న నిజాముద్దీన్‌కు ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఉర్దూ అవార్డు, రాష్ట్ర ప్రభుత్వ అందజేసిన ఉత్తమ అధ్యాపక అవార్డులను 15 రోజుల వ్యవధిలో పొందడం పట్ల ఉర్దూ కళాశాల అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

అవార్డుతో నిజాముద్దీన్

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేద్దాం

పాయకాపురం: జిల్లాలో కుష్ఠువ్యాధి నివారణకు సమష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వ్యాధిగ్రస్థులను గుర్తించి అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు. వ్యాధి నివారణకు ప్రభుత్వపరంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి, వైద్యం పొందితే నివారణ సాధ్యమని పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనికోసం 1296 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ప్రత్యేక సర్వే చేస్తున్నట్లు చెప్పారు. శిబిరాలకు సంబంధించిన గోడపత్రికలను కలెక్టర్ తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.సుహాసిని, జిల్లా కుష్ఠువ్యాధి నివారణ అధికారి బి.భానునాయక్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎం.రమాదేవి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఇందుమతి, అధికారులు స్నేహాసమీరా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జోగి పిటిషన్‌పై ముగిసిన వాదనలు

13 న వెలువడనున్న తీర్పు

ఈనాడు - అమరావతి: ములాఖత్‌లు పెంచాలన్న వైకాపా నేత జోగి రమేష్ పిటిషన్‌పై విజయవాడ ఎక్సైజ్ కోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. నకిలీ మద్యం కేసులో నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న జోగి.. ములాఖత్‌లు పెంచాలని పిటిషన్ వేయగా మంగళవారం విచారణ జరిగింది. తీర్పు నిమిత్తం ఈనెల 13వ వాయిదా పడింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై కౌంటర్లు దాఖలు చేసేందుకు 13వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. జనార్దనరావు, జగన్మోహనరావుల రెండో విడత కస్టడీ కోసం సిట్ దాఖలు చేసిన పిటిషన్లపై నిందితుల తరపు న్యాయవాదులు కౌంటర్లు దాఖలు చేసేందుకు వీలుగా 17వ తేదీకి వాయిదా పడింది. జోగి రమేష్, రాముల కస్టడీ పిటిషన్లపై విచారణ గురువారానికి వాయిదా వేశారు. ములకలచెరువు కేసులో అరెస్టు అయి మదనపల్లి కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మిథున్‌దాస్, అంతదాస్, హాజి, రాజులను పీటీ వారెంట్‌పై విజయవాడ కోర్టులో హాజరుపర్చేందుకు తీసుకొస్తున్నారు. వీరిని బుధవారం న్యాయస్థానంలో హాజరుపర్చి, రిమాండ్ విధించిన తర్వాత మదనపల్లికి తరలించే వీలుంది. ఈ కేసులో అరెస్టు అయిన సతీష్ (ఏ17)ను కస్టడీకి ఇస్తూ కోర్టు బుధవారం ఉత్తర్వులిచ్చింది. ఈనెల 13 నుంచి 17 వరకు కోర్టు అనుమతించింది.

నిడిగుంట అరుణ కస్టడీపై..

విజయవాడ (సూర్యారావుపేట): ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడిని రూ.24.5 లక్షల మేర మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. గత నెల 13న విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం ఆమెను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సూర్యారావుపేట పోలీసులు ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది మంగళవారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. అనంతరం కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు న్యాయమూర్తి బుధవారానికి(నేటికి) వాయిదా వేశారు.

'జగన్‌కు పీపీపీ అంటే అర్థం తెలుసా?'

మాట్లాడుతున్న యామిని శర్మ

విజయవాడ(భవానీపురం), న్యూస్‌టుడే: పీపీపీ అంటే అర్థం తెలియకుండా వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లు వైకాపా అధినేత జగన్ ప్రజల్లో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భాజపా అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ పేర్కొన్నారు. వైకాపా నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మంగళవారం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'అబద్ధాల ప్రజల్లోకి తీసుకు వెళ్లగలిగే నైపుణ్యం మాజీ సీఎం జగన్, ఆయన పార్టీ నాయకులకు ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని భవనాలు కట్టారో.. చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసాన్నారు. కూటమి ప్రభుత్వం నిర్మిస్తున్న వాటిని తానే కట్టించినట్లు చెబుతున్నాడని పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు కొల్లగొట్టాడని, గత వైకాపా పాలనలో అన్నీ దోచుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలనే ఉద్దేశంతో రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తున్నారని చెప్పారు. వైద్య కళాశాలలకు గ్రాంట్ల కింద కేంద్రం నిధులు ఇస్తే ఖర్చు చేయకుండా పునాదుల్లోనే వదిలేశారని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో భూములు, ఫీజులు, వైద్యం, బెడ్లు ఉంటాయని, నిర్వహణ మాత్రం ప్రైవేట్‌కు ఉంటుందని' ఆమె పేర్కొన్నారు. మరో భాజపా ఏపీ అధికార ప్రతినిధి బుచ్చిరాజు మాట్లాడుతూ.. కేంద్రం ఇచ్చే నిధులతో వైద్య కళాశాలలను ఎప్పుడో పూర్తి చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం నిధులు సరిగా ఖర్చు చేయకుండా దుర్వినియోగం చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక దగ్గర నుంచి ప్రభుత్వ యంత్రాంగం వరకు అన్నీ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారనే విషయం వారికి తెలిదా అని ప్రశ్నించారు.

ధర వరలు

వంకాయలు-50/60/64, టమాటా-28, బెండ-44, పచ్చిమిర్చి-38, కాకర-48, బీర-48/50, క్యాలీ ఫ్లవర్-20/25, క్యాబేజీ-30, క్యారెట్-50/78, దొండ-48, బంగాళదుంప-30, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-54, దోస-26, సొర-35/30, పొట్ల-28/30, అరటికాయ-5/6, చామదుంప-28, అల్లం-80, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-4/10, కంద-48, బీట్ రూట్-50, కీరదోస-38, బీన్స్-80/70, క్యాప్సికమ్-70, చింతకాయలు-70, (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

న్యాయవాదుల రక్షణ చట్టం తేవాల్సిందే

విజయవాడ (గవర్నర్‌పేట): న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ డోన్ బార్ అసోసియేషన్ సభ్యులు ఎల్.కృష్ణప్రసాద్, కె.ఈశ్వరయ్య చేపట్టిన పాదయాత్ర మంగళవారం మధ్యాహ్నం విజయవాడకు చేరుకుంది. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా ఇతర న్యాయవాదులు సాదర స్వాగతం పలికారు. బాషా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ చట్టం అమలయ్యే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. డోన్ సభ్యుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ చట్టం తప్పనిసరి, అని దీని అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కృష్ణప్రసాద్, ఈశ్వరయ్యలకు స్వాగతం పలుకుతున్న బీబీఏ సభ్యులు

కార్యాచరణ కమిటీ ఏర్పాటు.. బెజవాడ బార్ అసోసియేషన్ నుంచి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కార్యాచరణ కమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్, సభ్యులుగా బత్తుల సాయి, బైపూడి నాగేశ్వరరావు, పి.జయలక్ష్మిలను నియమించారు. ఈ కార్యక్రమంలో జి.వరాహలక్ష్మి, ఎ.రాజా, పి.రాంబాబు పాల్గొన్నారు.

పెరిగిన కృష్ణా వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో వరద ప్రవాహం మంగళవారం పెరిగింది. ఉదయం ఆరు గంటలకు ఎగువ నుంచి 23,695 క్యూసెక్కులు వచ్చింది. ఈ క్రమంలో 14,500 క్యూసెక్కులను సముద్రంలోకి, 9,195 క్యూసెక్కులను కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు విడుదల చేశారు. తర్వాత క్రమేపీ పెరిగింది. సాయంత్రం ఆరు గంటలకు ఎగువ నుంచి 53,780 క్యూసెక్కుల వరద వచ్చింది. 60 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. మిగతా 10 గేట్లు మూసి ఉన్నాయి. 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. పంట కాల్వలకు నీటిని పెంచి 10,280 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 4,020, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 6,034, గుంటూరు ఛానల్‌కు 226 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్ 2,283, ఏలూరు 937, కేఈబీ 500, బందరు కాల్వలకు 300 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.

డిసెంబరు 16న సీసీఎల్‌ఏ కార్యాలయం ముట్టడి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబరు 16న మంగళగిరిలోని సీసీఎల్‌ఏ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ తెలిపారు. వీఆర్‌ఏలకు తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు, అర్హులకు పదోన్నతులు, కారుణ్య నియామకాలు తదితర ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మంగళవారం దాసరిభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని ఏడాది నుంచి వీఆర్‌ఏలు కోరుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. రూ.10,500తో ఎలా బతుకుతారని ప్రశ్నించారు. వీఆర్‌ఏల సంఘాలన్నీ ఒకే వేదికపైకి వచ్చి ఐకాసగా ఏర్పడడం శుభపరిణామమన్నారు. ఐకాస ఛైర్మన్‌గా ఎన్నికైన ఎన్.పెద్దన్న మాట్లాడుతూ.. సమస్యలను రెవెన్యూ శాఖామంత్రితో పాటు మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమన్నారు. ఐక్య ఉద్యమాల కోసం ఐకాసగా ఏర్పడినట్లు తెలిపారు. చలో సీసీఎల్‌ఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐకాస నూతన కమిటీలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.బాలకాశి, వైస్ ఛైర్మన్లుగా టి.అంజి, ఎన్.నాగేష్, జి.ధైర్యం, మర్రి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా గణేష్, ఈశ్వరయ్య, సురేష్, రాజు, వీరభద్రరావు, వివేకానంద నియమితులయ్యారు.

ఐక్యత చాటుతున్న రవీంద్రనాథ్, బాలకాశీ, పెద్దన్న, ఐకాస నాయకులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 246 చికెన్ స్కిన్‌లెస్ - 256.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

విలాసాలకు అలవాటు పడి చోరీలు

సూర్యాపేట (హుజూర్‌నగర్ (గ్రామీణం): విలాసాలకు, బెట్టింగులకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరానికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి అలియాస్ మల్లి బీటెక్ చదివి ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో విలాసాలకు అలవాటు పడి బెట్టింగ్‌కు బానిసయ్యాడు. చేతిలో డబ్బులు లేకపోవడంతో చోరీలు చేసి ఆ సొత్తును అమ్ముకొని వాటితో జల్సా చేస్తూ, బెట్టింగ్‌లకు పాల్పడుతూ డబ్బు పోగొట్టుకున్నాడు. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో ఈనెల 5న ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లడాన్ని గమనించిన మల్లికార్జున్‌రెడ్డి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదును దొంగిలించాడు. గోపిరెడ్డి ఫిర్యాదుతో పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి విచారణ చేపట్టారు. మంగళవారం మిర్యాలగూడ రోడ్డులో ఎస్సై మోహన్‌బాబు వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మల్లికార్జున్‌రెడ్డిని పట్టుకొని విచారించగా వేపలసింగారంలో దొంగిలించిన బంగారాన్ని కరిగించి అమ్మడానికి మిర్యాలగూడ వెళ్తున్నట్లు అంగీకరించాడు. అనంతగిరి మండలంలోని అమీనాబాద్‌లో, ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఇలాగే తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి ఇంట్లోని నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు విచారణలో తేలిందని సీఐ పేర్కొన్నారు. నేరస్థుడి వద్ద నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, స్కూటర్, చరవాణిని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు.

91.9FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2023 model AP40 AL 1616 Maruti Dzire VXI [illegible] ✆ 94409 09792.

BUSINESS SERVICES

[illegible] ✆ 87907 41166

[illegible] ✆ 81422 92071

FOR SALE

[illegible] 94400 36242, 73374 41975.

PEOPLE CARE

OLD AGE HOME

[illegible] ✆ 97040 21122, 96038 42233

REAL ESTATE

PLOT FOR SALE

4999 to 8999/- CRDA, [illegible] 2KM [illegible] BH [illegible] ✆ 83749 36634

JOBS

[illegible] ✆ 98493 55009.

[illegible] ✆ 91772 95201.

DTP ఆపరేటర్స్ (F) [illegible] ✆ 77028 02426, 98484 07654.

[illegible] ✆ 77309 58410.

[illegible] ✆ 99664 27765.

ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు వార్డెన్‌గా పనిచేయుటకు డిగ్రీ అర్హత గల లేడీ కావలెను. శాలరీ 10k + వసతి సదుపాయం కలదు. ✆ 95733 38778.

VJA మొగల్‌రాజపురంలో [illegible] ✆ 9177317557

GV [illegible] ✆ 94402 31326.

TOURS AND TRAVELS

[illegible] 10.12.25 [illegible] ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC [illegible] 93550 21516, www.tourtimes.in

Book your 5 lines Classified Colour Rs.1200/- 3Ads Package Rs.3250/-

5 lines Classified B/W Rs.1025/- 3Ads Package Rs.2575/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

PH: 98496 97616

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

14న డయల్ యువర్ డాక్టర్

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఈ నెల 14న 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో డయల్ యువర్ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు, కాలుష్యంతో వచ్చేవి, దీర్ఘకాలిక వ్యాధుల గురించి, మందుల లభ్యత, కుక్కకాటు టీకాల వివరాలు వంటివి వైద్యుల దృష్టికి తీసుకురావచ్చు. కొండపల్లి పీహెచ్‌సీ పరిధిలోని కొండపల్లి పురపాలక, ఈలప్రోలు, గొల్లపూడి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

సమయం: శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలో, ఫోన్ చేయాల్సిన చరవాణి నంబర్: 9182022206

రహదారి మరమ్మతులకు నిధుల మంజూరు

గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు-రాజవరం ఆర్‌అండ్‌బీ రహదారి ప్రత్యేక మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వం రూ.7.80 కోట్లు మంజూరు చేసినట్లు ఆ శాఖ ఏఈ ఒ.అచ్చారావు మంగళవారం తెలిపారు. తిరువూరు జీరో కి.మీ నుంచి 4వ కి.మీ వరకు, సత్యాలపాడు సమీప 12వ కి.మీ నుంచి రాజవరం 29వ కి.మీ వరకు మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. పనుల నిర్వహణకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఏఈ తెలిపారు.

తిరువూరు-రాజవరం మార్గం

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని మూడో వార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేయించాలని స్థానికుడు వరప్రసాద్ 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించి.. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

★ తిరువూరు ఒకటో వార్డులో డ్రెయినేజీల్లో పూడిక పేరుకుపోయి.. మురుగునీరు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు పద్మప్రియ 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. శానిటరీ అధికారి సంతోష్ స్పందించి.. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట పంచాయతీ కార్యాలయం రోడ్డులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. పంచాయతీ ఈవో కేశవ హరికృష్ణ కుమార్ స్పందించి.. పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు.

ఖరీఫ్ వరి కోతలు ముమ్మరం!

గంపలగూడెం, న్యూస్‌టుడే

తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో ఖరీఫ్ వరి కోతలు ఊపందుకున్నాయి. ముందస్తుగా సాగు చేసిన రైతులు పంటను యంత్రాలతో నూర్పిడి చేయిస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా చెల్లించే ధర గిట్టుబాటుగా ఉన్నా.. కొందరు పచ్చి వడ్లు కల్లాల్లో ప్రైవేటు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మద్దతు ధర ఆశించిన సాగుదారులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని రెండు రోజుల పాటు తేమ తగ్గేందుకు ఆరబెట్టి ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయిస్తున్నారు.

కోకిలంపాడు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాల వద్ద ఏవో పద్మ, రైతులు

21వేల హెక్టార్లలో..

తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో 21వేల హెక్టార్లలో వరిసాగు చేశారు. పలు గ్రామాల్లో వారం రోజుల నుంచి పంట నూర్పిడులు చేస్తున్నారు. ఐదు మండలాల్లో 59 పీఏసీఎస్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం 18 చోట్ల ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. మంగళవారం నాటికి 1183 టన్నులు కొనుగోలు చేశారు. రెవెన్యూ డివిజన్‌లో ఈ ఏడాది ఖరీఫ్‌లో 1.31 లక్షల టన్నులు వడ్లు కొనుగోలు లక్ష్యంగా ఉంది. ప్రస్తుతానికి వావిలాల కేంద్రం 320, కోకిలంపాడులో 260, చింతలపాడు 94, కలగర 102 టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేశారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు సరుకు విక్రయించకుండా ప్రభుత్వ మద్దతు ధరపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో కరపత్రాలు, మైక్ ద్వారా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మంగళవారం వరకు కొనుగోళ్లు ఇలా.. (టన్నుల్లో..)

మండలం	కేంద్రాలు	ధాన్యం
తిరువూరు	7	818
విస్సన్నపేట	4	184
గంపలగూడెం	2	40
ఎ.కొండూరు	3	71
రెడ్డిగూడెం	2	70

తాగునీటి పథకంలోకి మరోసారి బూడిదనీరు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

మైలవరం నియోజకవర్గ ప్రజలకు కలుషిత తాగునీరే దిక్కయ్యింది. రక్షిత తాగునీటి పథకంలోకి మంగళవారం మరోసారి బూడిద నీరు వచ్చి చేరింది. దీనిపై స్థానికులు గగ్గోలు పెడుతున్నా ఏ ఒక్కరికీ పట్టడం లేదు. అదేమంటే.. పథకం ఎన్టీటీపీఎస్ పరిధిలో ఉన్నందున బూడిద వస్తుందనడం అధికారులకు పరిపాటిగా మారింది. అక్టోబర్ 5న బూడిద నీరు రావడంతో స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ సందర్భంగా ఆర్డీవో చైతన్య, పురపాలక కమిషనర్ రమ్యకీర్తనలతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్టీటీపీఎస్ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆర్డీవో స్థానిక అధికారులను ఆదేశించారు. నెల రోజుల తరువాత మళ్లీ భారీగా బూడిద నీరు రావడంతో రక్షిత పథకం నిర్వహణ అక్కడి సిబ్బంది మోటార్లను ఆపేశారు. ఉన్నతాధికారులు స్పందించి.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

కుంటముక్కల గురుకులంలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ప్రియాంక తదితరులు

మైలవరంలో..

జి.కొండూరు, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలో విద్యార్థులు భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండి.. రైతులను చైతన్యవంతులను చేయాలని భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారిణి పాగోలు ప్రియాంక అన్నారు. కుంటముక్కల డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో మంగళవారం విద్యార్థులకు భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. నేల ఆరోగ్యం, స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సువర్ణకుమారి, సురేష్, ప్రిన్సిపల్ బ్యూలా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: భూసార పరిరక్షణ పథకంలో భాగంగా స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు మంగళవారం గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పి.ప్రియాంక.. విద్యార్థినులకు పలు అంశాలను వివరించారు. పథకం ద్వారా పాఠశాలలో మినీ సాయిల్ ల్యాబ్‌ను ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని, విద్యార్థులు రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి, విశ్లేషణ చేసి.. నేలలో పోషకాలపై రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.రాజశేఖర్, ఏవో సురేష్, సహాయకులు పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతో మెరుగైన ఉపాధి అవకాశాలు

మైలవరం, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య పేర్కొన్నారు. ప్రభుత్వం 'ఒక కుటుంబం, ఒక స్థాపకుడు' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా, నియోజకవర్గానికి సంబంధించి చంద్రగూడెంలో ఎంఎస్ఎంఈ పార్కును నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించగా, చంద్రగూడెంలో ఆర్డీవో పాల్గొని నిర్మాణ వివరాలను వెల్లడించారు. గ్రామంలో మొత్తం 6.21 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మించనున్నారు. తొలి విడతలో 2 ఎకరాల్లో 26 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక సదుపాయాలతో పరిశ్రమ సముదాయాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.14.50 కోట్లు కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి బి.శ్రీనివాసరావు, గృహనిర్మాణ సంస్థ జిల్లా పీడీ రజనీకుమారి, తహసీల్దార్ అబ్దుల్ దరియా, ఎంపీడీవో అనురాధ, ఏఎంసీ ఛైర్మన్ నవ్యశ్రీ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.రోశాలు తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఆర్డీవో చైతన్య

ఉచిత పశువైద్య సేవలు

పశువుల దాణా అందజేస్తున్న శ్రీహరి తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: కుంటముక్కల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించగా.. విశేష స్పందన లభించింది. పీఏసీఎస్ అధ్యక్షుడు సుఖవాసి శ్రీహరి ప్రారంభించారు. మైలవరం పశుసంవర్ధక శాఖ ఏడీఏ హరిహరనాథ్ ఆధ్వర్యంలో పశువులకు పరీక్షలు నిర్వహించారు. గర్భకోశ వ్యాధులపై అవగాహన కల్పించి, ఉచితంగా మందులు, దాణా అందజేశారు. కార్యక్రమంలో మండల పశుసంవర్ధకశాఖ అధికారులు వి.శ్రీకాంత్, సీహెచ్ దుర్గా మహేష్, పశుపోషకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడి అక్రమ నిర్మాణాలను సీఆర్‌డీఏ అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది తొలగించారు. గొల్లపూడి దేవాదాయ శాఖ ఆలయ ప్రాంతంలో రెండు భవనాలను అక్రమంగా నిర్మాణం చేసినట్లు సీఆర్‌డీఏ అధికారుల దృష్టికి వెళ్లింది. వాటిని పరిశీలించగా ప్లాన్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వాటి యజమానులకు నోటీసులు జారీ చేశారు. అనధికారికంగా చేపట్టిన నిర్మాణాలను మంగళవారం తొలగించారు. ప్లాన్ లేకుండా భవన నిర్మాణాలను చేపడితే చర్యలు తీసుకుంటామని, కూలగొడతామని హెచ్చరించారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

జి.కొండూరు, న్యూస్‌టుడే: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని రమాదేవి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆజాద్ కృషితోనే దేశంలో ఐఐటీ, యూజీసీ తదితర సంస్థలు స్థాపించబడ్డాయని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసు, నాగరాజు, కిరణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఆజాద్ కృషి

గొల్లపూడి, న్యూస్‌టుడే: దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషిచేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యా రంగం అభివృద్ధే లక్ష్యంగా ఆజాద్ కృషి చేశారన్నారు.

చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రమాదేవి తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె.సుశీలాదేవి తెలిపారు. వ్యవసాయ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో మద్దులపర్వ, ముచ్చనపల్లి గ్రామాల్లో మంగళవారం 'పొలంపిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఏవో డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సీడ్ మొక్కజొన్న సాగు చేసే రైతులు కంపెనీలతో ముందస్తు ఒప్పందం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి.నరేంద్రకుమార్, ఆర్ఐ జి.పుల్లయ్య, రైతులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్దులపర్వలో ధాన్యం కొనుగోలు గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో టిప్పు సుల్తాన్ రైతులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్ వరిని కర్రపచ్చిగా ఉన్నప్పుడే కోయాలని చెప్పారు. ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, తేమ శాతం 17 లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో పంట అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాయల సురేష్, ఏఈవో జి.ఉషారాణి, గ్రామ ఉద్యాన సహాయకుడు ఎం.వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: కుంటముక్కల గ్రామంలో వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలంపిలుస్తోంది' కార్యక్రమంలో ఖరీఫ్ పంటలను పరిశీలించి పాటించాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు లంకా రామకృష్ణ, అసిస్టెంట్ ఏవో నాగరాజు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ల శిక్షణతో ఉపాధి అవకాశాలు

మైలవరం, న్యూస్‌టుడే: ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లోకి విస్తరించిన డ్రోన్ల నిర్వహణపై శిక్షణ పొందడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇల్లా రవి పేర్కొన్నారు. పీఎం ఉషా పథకం కింద కళాశాలలో ఐ క్వాక్, ఐఐసీ ఆధ్వర్యంలో ఏరీస్ ఆగ్రోస్ సంస్థ సహకారంతో డ్రోన్లపై శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ బీఎస్సీ, బీకాం విద్యార్థులకు ఐదు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయం, పర్యావరణ పరిశీలన, లాజిస్టిక్స్ రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిందన్నారు. ఉప ప్రిన్సిపల్ రంగారావు, కళాశాల దాత లకిరెడ్డి హనిమిరెడ్డి, ఐక్వాక్ ఇన్‌ఛార్జి సుభాషిణి, ఐఐసీ కోఆర్డినేటర్ ఉమాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రవి

పొదలు.. ప్రమాదాలు!

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నూజివీడు-గంపలగూడెం ఆర్అండ్‌బీ రహదారిలో ఇరువైపులా పెరిగిన పిచ్చిపొదల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సందర్భంలో తప్పుకొనే ప్రయత్నంలో అంచుల్లోకి దిగిన సందర్భాల్లో వాహనదారులు పడిపోతున్నారు. మలుపుల వద్ద పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మృతి

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రముఖుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి వెంకటకృష్ణ రామారావు(72) మంగళవారం ఆయన నివాసంలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందారు. పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన.. ఉద్యోగ విరమణ అనంతరం మైలవరం పీఏసీఎస్ అధ్యక్షుడి గానూ మూడేళ్ల పాటు పనిచేశారు. పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాలు వెంకటకృష్ణ రామారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

నీళ్లిచ్చి ముఖం కడిగించారు

ఇబ్రహీంపట్నం, గ్రామీణం, న్యూస్‌టుడే: తెల్లవారుజామున జరిగే రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం గుంటుపల్లి నుంచి దొనబండ వరకు మంగళవారం తెల్లవారుజామున ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించారు. సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు.. సిబ్బందితో కలిసి తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, మూలపాడు, దొనబండ కూడళ్ల వద్ద రహదారిపై వెళుతున్న వివిధ వాహనాలను ఆపి వాటి చోదకులను కిందకు దింపి ముఖం కడిగించి పంపారు.

మధిర కాలువకు 653 క్యూసెక్కుల నీరు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు మంగళవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం వద్ద 72వ కి.మీ నియంత్రిక నుంచి 653 క్యూసెక్కుల నీరు విడుదలైనట్లు ఏఈ మహేశ్‌బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 294 క్యూసెక్కులు చేరగా దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 20, ఊటుకూరు-1కి 40, పెదకొమర 20, మధిర 15, నిదానపురం 40 క్యూసెక్కులు సరఫరా చేసినట్లు ఏఈ తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గంపలగూడెం: కనుమూరు, అనుముల్లంక, వినగడప తండా గ్రామాల పరిధిలో బుధవారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం త్రీఫేస్ సరఫరా ఆపేస్తున్నట్లు ఏఈశ్రీనివాసరావు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సడక్ రోడ్డులోని వరి పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు మంగళవారం గుర్తించారు. వీరయ్య అనే వ్యక్తి వరి పొలాలకు పురుగుల మందు కొట్టడానికి వెళ్లిన సమయంలో.. 40 సంవత్సరాల వయసు కలిగిన మగ వ్యక్తి చనిపోయి ఉండటాన్ని గమనించి.. వీఆర్వో బసవేశ్వరరావుకు తెలియజేశారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్థలాన్ని అప్పగించి.. న్యాయం చేయాలి

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడి నల్లకుంట సమీపంలోని తమకు సంబంధించిన స్థలాన్ని అప్పగించి అధికారులు న్యాయం చేయాలని స్థల యజమాని బొమ్మసాని సాంబశివరావు కోరారు. గొల్లపూడిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో తహసీల్దార్, సర్వేయర్ తమకు హద్దులు నిర్ణయించి స్థలం అప్పగించారని తెలిపారు. ఆ మేరకు తాము హద్దుల్లోనే ఉన్నట్లుగా పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గొల్లపూడి మాజీ సర్పంచి బొమ్మసాని సుబ్బారావు ప్రమేయం లేదన్నారు. ఆయనపై అనవసరంగా కొందరు లేనిపోని ఆరోపణలు చేయటం తగదన్నారు.

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
రెండున్నర దశాబ్దాలుగా
తెలుగుదేశం పార్టీ
అభివృద్ధికి నిరంతరం
శ్రమిస్తున్న మా ఆత్మీయుడు
శ్రీ పెదర్ల రవి గారు
ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ
అధ్యక్షులుగా నేడు పదవీ బాధ్యతలు
చేపడుతున్న శుభ తరుణంలో వారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ పెదర్ల రవి గారు
ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, NTR జిల్లా
భూక్యా కవిత, సర్పంచ్, గుంటుపల్లి
చెరుకూరి అప్పారావు, కృష్ణా కో-ఆపరేటివ్ ఇరిగేషన్ అధ్యక్షులు
చెరుకూరి శంకరరావు, ప్రియాంక ఆటో ఫైనాన్స్
చెరుకూరి రామకృష్ణచౌదరి, PACS అధ్యక్షులు, గుంటుపల్లి
చెరుకూరి వెంకట తిరుమలరావు, గ్రామ TDP అధ్యక్షులు, గుంటుపల్లి
చెరుకూరి వెంకటకృష్ణ, Ex Vice MPP, ఇబ్రహీంపట్నం మండలం
నల్లూరి సూర్యనారాయణ (సూరిబాబు), TDP సీనియర్ నాయకులు
జాస్తి గోపాలకృష్ణ, TDP సీనియర్ నాయకులు
కిలారు నరేంద్రదత్, TDP సీనియర్ నాయకులు
గొట్టుముక్కల రవీంద్రనాధ్ ఠాగూర్, Ex వైస్ ప్రెసిడెంట్, కృష్ణా ఇరిగేషన్ సొసైటీ
గొట్టుముక్కల సుమంత్‌కుమార్ (బాపు), Ex PACS అధ్యక్షులు, గుంటుపల్లి
పెదర్ల వెంకటేశ్వరరావు (PVR), TDP నాయకులు
చెరుకూరి సాంబశివరావు (శివ), కృష్ణా కో-ఆపరేటివ్ ఇరిగేషన్ డైరెక్టర్
నర్రా సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్, కృష్ణా కో-ఆపరేటివ్ ఇరిగేషన్
ఇరుకులపాటి సతీష్, కృష్ణా కో-ఆపరేటివ్ ఇరిగేషన్ డైరెక్టర్
షేక్ జిలాని బాషా, మైనార్టీ మండల TDP అధ్యక్షులు
పిన్నబోయిన నాగబాబు, కృష్ణా కో-ఆపరేటివ్ ఇరిగేషన్ డైరెక్టర్
నర్రా సునీల్‌కుమార్
పెదర్ల కుటుంబరావు (నాని), కృష్ణా కో-ఆపరేటివ్ ఇరిగేషన్ డైరెక్టర్
నర్రా సాంబశివరావు, Rtd. Electrical Employee
ఆరేపల్లి గోపాలరావు
కందుల తిరుపతిరావు, గ్రామ TDP వైస్ ప్రెసిడెంట్, గుంటుపల్లి
వల్లూరు కిషోర్‌కుమార్, PACS ఛైర్మన్, ఈలప్రోలు
గూడవల్లి మురళీకృష్ణ, క్రీమ్ హిల్స్ ఐస్ క్రీమ్
దొప్పల కోటేశ్వరరావు (తంబి), గ్రామ TDP కార్యదర్శి, గుంటుపల్లి
బండ్లమూడి నాగేశ్వరరావు
కుంటముక్కల శ్రీధర్
కొమ్మ మణికుమార్
గోగినేని కోమల్‌కృష్ణ
నర్రా సాంబశివరావు (మూర్తి), PACS డైరెక్టర్, గుంటుపల్లి
దొక్కా వెంకటేశ్వరరావు
దొక్కా శరత్
పరిమి దేవిడ్
కొల్లిమర్ల బాల అయ్యప్ప (బాబి)
ధర్మవరపు పుల్లారావు
భూక్యా రవి, గ్రామ వార్డు మెంబర్, గుంటుపల్లి
భూక్యా హరికృష్ణ, Ex. AMC డైరెక్టర్, మైలవరం
G.మునేశ్వరరావు, Rtd. పంచాయితీ E.O.
పెదర్ల నాగేశ్వరరావు, Rly. Employee

(c) eenadu

విజయవాడ తూర్పు

పలు అక్రమ కట్టడాలు కూల్చివేత

గురునానక్ కాలనీలో అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తున్న సిబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని పలు ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను నగరపాలక సంస్థ ప్రణాళికాధికారులు మంగళవారం తొలగించారు. ప్రభుత్వ ఆదేశాలపై ఇటీవల నిర్మించిన అనుమతి లేని నిర్మాణాలను అధికారులు సిబ్బంది సాయంతో కూల్చివేశారు. చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్ సూచనల మేరకు తూర్పులోని హైటెక్షన్ రోడ్డు, గురునానక్ కాలనీ, రామలింగేశ్వరనగర్, కొత్తపేట, హిందూ హైస్కూల్ రోడ్డు, పున్నమిఘాట్, మొగల్రాజపురం, కస్తూరి బాయిపేట, పాయకాపురం, కేటీ రోడ్డు ప్రాంతాల్లోని అనధికారిక కట్టడాలను గుర్తించి తొలగించారు.

* ఈ సందర్భంగా చీఫ్ సిటీప్లానగర్ మాట్లాడుతూ నగరంలో ఎవరైనా అనధికారిక కట్టడాలు చేపట్టినా, అనుమతి లేకుండా భవన నిర్మాణాల్లో పలు మార్పులు చేసినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, ఆయా నిర్మాణాలను వెంటనే కూల్చివేస్తామని హెచ్చరించారు. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలు కొనసాగనున్నందున భవన నిర్మాణదారులు ఎవరూ అనుమతి లేని కట్టడాల జోలికి వెళ్లవద్దని ఆయన తెలిపారు.

29న స్థాయీ సంఘ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ స్థాయీ సంఘం సమావేశం 29న మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నారు. సమావేశంలో అధికారులు ప్రతిపాదించే పలు అంశాలపై చర్చిస్తారు. కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల అధికారులు తమ పరిధిలోని వివిధ అంశాల ప్రతిపాదనలు మూడు రోజుల్లోగా తయారు చేసి పంపాలని కార్యదర్శి విభాగం అధికారులు మంగళవారం ఉత్తర్వులు పంపారు.

అసలే ఇరుకు.. ఆపై చిరాకు

రాణిగారితోటలో రహదారుల ఆక్రమణ

రాధాకృష్ణమూర్తి రోడ్డులో విద్యుత్తు ఉప కేంద్రం ముందు నిలిపిన వాహనాలు

రాణిగారితోట (కృష్ణలంక), న్యూస్‌టుడే

రాణిగారితోట 17, 18 డివిజన్లు ఆక్రమణలతో ఉన్నాయి. రోడ్లు ఆక్రమించడంతో రాకపోకలు గగనంగా మారాయి. అసలే ఇరుకైన వీధులు.. ఆపై వాహనాల అనధికార పార్కింగ్, ఇష్టానుసారం టిఫిన్ బండ్ల ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీర్ఘకాలంగా సమస్య పీడిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

● సుమారు దశాబ్దం క్రితం 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం కృష్ణా పుష్కరాల పనుల్లో భాగంగా రూ.కోట్లతో వీఎంసీ ఆధ్వర్యంలో రాణిగారితోటలో రహదారుల విస్తరణ చేపట్టింది. అనంతరం టిఫిన్, తోపుడు బండ్ల నిర్వాహకులు ఎవరికి తోచిన విధంగా రోడ్లను ఆక్రమించారు. రెండు డివిజన్లలో ప్రధానమైన సిద్ధం కృష్ణారెడ్డి, రాధాకృష్ణమూర్తి రోడ్లు పూర్తిస్థాయిలో వాహనాల ఆక్రమణలతో ఉన్నాయి. కాగా అంతర్గత వీధుల్లోనూ ఇదే పరిస్థితి కారణంగా ప్రవేశం దుర్లభంగా మారుతోంది.

● అత్యవసర పరిస్థితుల్లో ఫైరింజన్, అంబులెన్స్ తదితర వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. రాణిగారితోటను ఆనుకుని ఉన్న కృష్ణా పరివాహక ప్రాంతాలైన భూపేష్ గుప్తానగర్, తారకరామానగర్ ఉండటం.. అక్కడి వారిలో అధికులు ఆటో డ్రైవర్లు అవడంతో వారి ఆటోలను రాణిగారితోటలోని వీధుల్లో నిలుపుతున్నారు.

● పట్టణ ప్రణాళిక తదితర విభాగాలు స్పందించి ఆక్రమణలను అరికట్టకుంటే భవిష్యత్తులో సమస్య మరింత జఠిలంగా మారుతోందన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌సీఎం పాఠశాల వద్ద ఇలా..

పొంచి ఉన్న ప్రమాదం.. పట్టేదెవరికి?

తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలు

19వ డివిజన్ లబ్బీపేట వైవీరావు హాస్పిటల్ రోడ్డు చివరన క్వార్టర్స్‌లో ఒరిగిన చెట్టుతో జనం బెంబేలెత్తుతున్నారు. ఇటీవల చెట్టులోని ఒక కొమ్మ ఇంటి ప్రహరీ, కారుపై పడగా అవి ధ్వంసమయ్యాయి. మరో కొమ్మ కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో పాటుగా చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలకు తగులుతున్నాయి. సంబంధిత అధికారులు చెట్లకొమ్మలను తొలగిస్తే ప్రమాదాన్ని ముందస్తుగా నివారించవచ్చు. **-కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించండి

డివిజన్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్-6 పేరుతో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధిని కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ నాయకులతో గద్దె రామ్మోహన్ సమావేశం నిర్వహించారు. స్థానికులతో మాట్లాడే సమయంలో ప్రజలు తెలిపే సమస్యలు నమోదు చేసుకుని, వాటిని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటి తీవ్రతను బట్టి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. డివిజన్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నాయకులు బొప్పన భవకుమార్, ముమ్మనేని ప్రసాద్, గొరిపర్తి నాగేశ్వరరావు, రత్నం రమేష్, దాసరి గాబ్రియేల్, రాయి రంగమ్మ, రమణ, కొక్కెర తిరుపతయ్య. దాసరి బాబి, కోనేరు రాజేష్, వేముల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడేతత్వం అలవర్చుకుంటే విజయాలు

దక్కను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సునీత తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విద్యార్థులు నీతి, నిబద్ధతతో పాటు కష్టపడేతత్వాన్ని అలవర్చుకుంటే జీవితంలో విజయాలు సాధిస్తారని విశ్రాంత మేజర్ జనరల్ ఎస్.ఎస్. దక్క అన్నారు. సిద్ధార్థ ఫార్మసీ కళాశాల జాతీయసేవా విభాగం ఆధ్వర్యంలో 'నువ్వు ఈ దారిలో ఒక్కసారే నడుస్తావు' అనే అంశంపై సదస్సు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దక్క మాట్లాడుతూ విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితమే కాదని, వ్యక్తిత్వాన్ని మలిచే శక్తి అని సూచించారు. విద్యార్థి దశ జీవితానికి ఎంతో కీలకమని, సమయాన్ని వృథా చేయకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ సభ్యులు నార్ల విజయ్ కుమార్, ప్రిన్సిపల్ ఆచార్య సునీత, కార్యక్రమ నిర్వాహణాధికారి పి.శ్రీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్కూల్ గేమ్స్ జూడోలో జిల్లాకు ఓవరాల్ రన్నరప్ ట్రోఫీ

ట్రోఫీ అందుకుంటున్న జిల్లా క్రీడాకారులు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే : కాకినాడలోని డీఎస్ఏ స్టేడియంలో 9న జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్- 17 బాల, బాలికల జూడో ఛాంపియన్‌షిప్‌లో జిల్లా బాలుర జట్టు ఓవరాల్ రన్నరప్ ట్రోఫీ సాధించినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్య నిర్వాహక కార్యదర్శులు ఎల్. దుర్గారావు, రాంబాబు తెలిపారు. అండర్- 17 బాలుర విభాగంలో రెండు పసిడి, ఒక రజత, నాలుగు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులను, శిక్షకుడు ఇ.శ్రీనును పలువురు అభినందించారు.

డిసెంబరు 14న నగరంలో ఫిల్మ్ ఫెస్టివల్

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 14న నగరంలో ఆంధ్రప్రదేశ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లి పెద్ది రవళి అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించి.. గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత, ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అంబికా కృష్ణ, సినీ నిర్మాత, ఆంధ్రప్రదేశ్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు అంబటి మోహన్ కృష్ణ, సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు పాలూరి శేషమాంబ, డాక్టర్ పద్మిని నాగులపల్లి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఎన్నిక : సర్వసభ్య సమావేశం అనంతరం సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా స్టార్ మస్తాన్, అధ్యక్షురాలిగా మల్లిపెద్ది రవళి, ఉపాధ్యక్షురాళ్లుగా బిమ్మిబాల, పెద్దోళ్ల లక్ష్మీకుమారి, మెరుగు ఉమా మహేశ్వరి, కార్యదర్శిగా నెట్టి అనిల్‌బాబు, కోశాధికారిగా మల్లంపాటి రామలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా కొమ్మోజు మోహన్ శివరాంకుమార్, పరిహారం కల్యాణి, ఆర్.జ్యోతి, తెలగరెడ్డి నిహారిక, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వెంకటలక్ష్మి, పద్మ, వనితను ఎన్నుకున్నారు.

అంతర్ వర్సిటీ యోగా పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్లు

యోగా జట్లతో ఉప కులపతి చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికరెడ్డి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి త్రిమూర్తి, ఎంపిక కమిటీ సభ్యులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన వర్సిటీ స్త్రీ, పురుషుల యోగా జట్ల ఎంపిక పోటీలో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపిక పోటీలో మెరుగైన ప్రతిభ చూపిన ఏడుగురు మహిళలు, ఏడుగురు పురుషులను వర్సిటీ జట్లకు ఎంపిక చేశామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికరెడ్డి అభినందిస్తూ.. అంతర్ వర్సిటీ పోటీల్లో కూడా క్రమశిక్షణతో మంచి ప్రతిభ కనబరచి డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలని సూచించారు. వర్సిటీ జట్ల ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లౌకిక విద్యా విధానానికి ఆజాద్ బలమైన పునాదులు

చిత్రపటానికి నివాళి అర్పించిన మేయర్ భాగ్యలక్ష్మి, అదనపు కమిషనర్, ఉద్యోగులు

విజయవాడ నగరపాలక సంస్థ : విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కృషి చేశారని మేయర్ రాయన భాగ్యలక్ష్మి, అదనపు కమిషనర్ (జి) ఎ.రవీంద్ర రావు అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. తదుపరి మాట్లాడుతూ దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ఆయన గట్టి పునాదులు వేశారని అన్నారు. సాహిత్య, లలిత కళలు, సంగీత నాటక అకాడమీ స్థాపించారని పేర్కొన్నారు. బ్రిటీష్ వలస పాలకులను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని, పలు ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు సత్యకుమారి, వెంకటనారాయణ, ప్రభావతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్బీపేటలో చిత్రపటానికి పూలమాల వేస్తున్న మునీర్ అహ్మద్, మతీన్

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని లబ్బీపేటలోని అల్ మునీర్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. చిత్రపటానికి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు షేక్ మునీర్ అహ్మద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి ప్రగతికి మాత్రమే కాదని, జాతి నిర్మాణానికి, పురోగతికి పునాది లాంటిదని అబుల్ కలాం సూచించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతీన్, జమాతే అహిలే హదీస్ నగర అధ్యక్షుడు నసీర్ అహ్మద్ ఉమ్రి, షఫి అహ్మద్, బ్రైట్ హారైజన్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్‌బాషా, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం

● నాలుగో డివిజన్ ఎల్ఐసీ కాలనీ, జయప్రకాష్ నగర్ ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి నాగేంద్ర ప్రసాద్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ● 3వ డివిజన్ శ్రీరామచంద్ర నగర్ ఆయుష్ ఆసుపత్రి వెనుక దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి సుధాకర్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందు పిచికారీ చేయించారు.

● మూడో డివిజన్ శ్రీరామచంద్రనగర్ 3-9/173 విద్యుత్తు స్తంభానికున్న వీధి దీపం వెలగడం లేదని స్థానిక నివాసి ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **-న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

క్వారీ వద్ద పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

చెత్త తొలగిస్తున్న సిబ్బంది

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : రెండో డివిజన్ మాచవరం యారం వారి వీధిలో క్వారీలో విష పురుగుల సంచారం ఎక్కువగా ఉందని, ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వస్తున్నాయని 'విష ప్రాణుల భయం.. వణుకుతున్న జనం' శీర్షికతో మంగళవారం 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. ఉదయమే సిబ్బందితో చెత్తా చెదారం తొలగించారు. రంగు మారిన నీళ్లపై మందులు చల్లారు.

దోమల నివారణకు చర్యలు

నిల్వ నీటిలో చేపలు వదులుతున్న ఉద్యోగి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : దోమలను లార్వా దశలో నిర్మూలించేందుకు వీలుగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లోని వర్షపునీటి కుంటల్లో గంబూషియా చేపలు వదులుతున్నట్లు నగరపాలక సంస్థ బయోలజిస్టు కామేశ్వరరావు అన్నారు. న్యూ రాజ రాజేశ్వరి పేట ప్రాంతంలోని పలు ఇళ్ల మధ్య నీటి గుంతల్లో చేపలను మంగళవారం వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నిర్మూలనకు నిత్యం యాంటీ లార్వాల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దోమలు పెరగకుండా కాలువల్లో ఎంఎల్ ఆయిల్ పిచికారీ చేస్తున్నామని, ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

రాష్ట్ర స్థాయి పోటీలో జిల్లా షూటర్లకు పతకాలు

విజేతలతో చీఫ్ కోచ్ సుబ్రహ్మణ్యేశ్వరరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : ఒంగోలులో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ (అండర్- 14, 17, 19) బాల, బాలికల షూటింగ్ పోటీల్లో నగరంలోని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌కు చెందిన పలువురు షూటర్లు మొత్తం 15 పతకాలు సాధించినట్లు అకాడమీ డైరెక్టర్, చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. అండర్- 14 బాలికల 10 మీటర్ల పిస్టల్ విభాగంలో జాహ్నవి నాగిశెట్టి పసిడి, బాలుర విభాగంలో మెంగు మోక్షిత్ పసిడి, అండర్- 17 బాలికల 10 మీటర్ల పిస్టల్ విభాగంలో వేజండ్ల గ్రీష్మ సందేశి పసిడి, బాలుర విభాగంలో ఒంటెద్దు నాగ లోహిత్ కుమార్‌రెడ్డి కాంస్యం, అండర్- 19 బాలికల 10 మీటర్ల పిస్టల్ విభాగంలో ఎరబోలు రాజ రాజేశ్వరి పసిడి పతకం సొంతం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అండర్- 14 బాలుర 10 మీటర్ల పీప్ సైట్ విభాగంలో యశ్వంత్ సూర్య కాంస్యం, బాలికల విభాగంలో దంతిబోయిన దీక్షిత పణి రజత, అండర్- 17 బాలుర 10 మీటర్ల పీప్ సైట్ విభాగంలో పి. ధరణీధర్‌రెడ్డి పసిడి, బాలికల విభాగంలో పులివర్తి కార్తికేయ పసిడి, గంగిశెట్టి ప్రణవి సాయి రజత, అండర్- 19 బాలుర 10 మీటర్ల పీప్ సైట్ విభాగంలో నేరెళ్ల శోభన్ ఈషాన్ రజత, బాలికల విభాగంలో దాయం అక్షయి పసిడి, తమన్యు సిరంగి రజత, తన్యు సిరంగి కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. రైఫిల్ షూటింగ్ ఒలింపిక్ విభాగాల్లో జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహించి 15 పతకాలు సాధించారని తెలిపారు. షూటర్లను అభినందించారు.

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంప్ కేసీపీ సిద్ధార్థ ఆదర్ష

పట్టాభిరామ్ నుంచి పతకాలు అందుకున్న అథ్లెట్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన అంతర్ పాఠశాలల అథ్లెటిక్స్ పోటీల్లో కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్ష రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ జట్టు 61 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌తో పాటు రూ.20 వేల బహుమతిని కైవసం చేసుకుంది. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లోని 29 పాఠశాలలకు చెందిన అథ్లెట్లు పోటీల్లో తలపడ్డారు. బాల, బాలికలకు వేర్వేరుగా 100, 200, 400, 800 మీటర్ల పరుగు, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్, హైజంప్ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడల్లో అత్యధిక ప్రతిభ కనబరుస్తున్న వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు ట్రైమెట్రిక్స్ వ్యవస్థాపకుడు, కోచ్ డాక్టర్ బి. రుషిల్, అంతర్జాతీయ స్కేటర్ రియా సాబు, జాతీయ స్థాయి అథ్లెట్ వీకే విశాల్‌ను కార్యక్రమంలో సత్కరించారు. ఉదయం జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ద.మ. రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ దొమ్మరాజు నరేంద్రవర్మ, గౌరవ అతిథులుగా సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు చనుమోలు కృష్ణారావు, గవర్నింగ్ బాడీ సభ్యుడు శ్రీహరిరావు, కేసీపీ సిద్ధార్థ ఆదర్ష రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ శశికళ పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ, ప్రధానోపాధ్యాయిని జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాదచారి.. ఏదీ నీకు దారి?

★ నడకదారులు ఆక్రమించి వ్యాపారాలు ★ రాకపోకలకు తప్పని ఇక్కట్లు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని పాదచారులకు నడకదారులు ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో అవి ఆక్రమణలకు గురవుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీటిని నియంత్రించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

★ తూర్పు నియోజకవర్గంలోని 21 డివిజన్లలో అయిదు లక్షల మందికి పైగా నివసిస్తున్నారు. వివిధ అవసరాలకు నగరానికి రోజూ 50 వేల వరకు ప్రయాణికులు వస్తారని అంచనా. స్థానికులతో పాటు వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, కళాశాలల విద్యార్థులు, వైద్యశాలలకు వచ్చే రోగులు తదితరులతో నగరం నిత్యం రద్దీగా ఉంటుంది. రహదారులు జనం, వాహనదారులతో కళకళలాడుతాయి. ఇలాంటి ప్రాంతాల్లో పాదచారులకు రహదారుల పక్కన నడకదారులు ఏర్పాటు చేశారు. వాటిపై పాదచారులకు అవకాశం లేకుండా తోపుడుబండ్లు, దుకాణాలు ఏర్పాటు చేశారు.

పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో తోపుడు బండ్లు, దుకాణాలు

ప్రధాన, అంతర్గత రహదారుల పక్కనున్న ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. వీటి వల్ల ప్రజలకు, ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

అడ్డుగా తోపుడు బండ్లు

సిద్ధార్థ ఫార్మసీ, హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల వద్ద మురుగు కాలువ మీద నుంచి ప్రధాన రహదారి మార్జిన్ వరకు నూడిల్స్, బిర్యానీ, ఇతర ఆహార పదార్థాల దుకాణాలు, పీబీ సిద్ధార్థ కళాశాల గోడ పక్కన, నిర్మలా కాన్వెంట్ వద్ద నడకదారుల్లో పండ్ల వ్యాపారులు తోపుడుబండ్లు ఏర్పాటు చేశారు. లబ్బీపేటలో నందమూరి రోడ్డు, సిద్ధార్థ మహిళా కళాశాల, వైవీ రావు హాస్పిటల్ రోడ్డులో ఇదే పరిస్థితి. దీని వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది.

★ నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే టిక్కిల్ రోడ్డులో నడకదారులను ఆక్రమించి వివిధ దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారు. పాదచారుల రాకపోకలకు అడ్డంగా మారాయి. లబ్బీపేట, పటమట, గురునానక్ కాలనీ, గుణదల ప్రాంతాల్లో నడకదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ఈ మార్గాల్లో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి.. పాదచారులకు దారి చూపాల్సి ఉంది.

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : మొగల్రాజపురం సెక్షన్, 33 కేవీ బృందావన విద్యుత్తు ఉప కేంద్రం, 11 కేవీ లబ్బీపేట ఫీడర్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు, నిర్వహణ వల్ల బుధవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పి. రవీంద్రబాబు తెలిపారు. దీని వల్ల వైవీరావు హాస్పిటల్ రోడ్డు, మసీదు రోడ్డు, దుర్గా రైస్‌మిల్లు, పైడయ్యవీధి ప్రాంతాల్లో సరఫరా ఉండదని వెల్లడించారు.

విద్య, శాస్త్రంతో సమాజాభివృద్ధి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల, ఐక్యూఏసీ, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాలు జాతీయ విద్యా దినోత్సవం, ప్రపంచ విజ్ఞాన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఆన్‌లైన్‌లో డీఆర్‌డీవో మాజీ అధికారి, శాస్త్రవేత్త మణిమొళి థియోడోర్ మాట్లాడుతూ శాస్త్రం, విద్య పరస్పరం అనుబంధమని, వాటితోనే సమాజాభివృద్ధి సాధ్యమని చెప్పారు. సీనియర్ రీసెర్చ్ అసోసియేట్ సందీప్ బైరవ్ శాస్త్రీయ అవగాహనపై విద్యార్థులతో చర్చించారు. కళాశాల డైరెక్టర్ జోజిరెడ్డి, ప్రిన్సిపల్ ఒ.మహేష్, పరీక్షల నియంత్రణాధికారి ఇమ్మాన్యుయేల్, వై.సుధాకర్ మాట్లాడారు.

ధ్యానం విశ్వవ్యాప్తం కావాలి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ కోరికలు లేకుండా ధ్యానం చేసి జీవన్ముక్తులు కావాలని ఎన్టీఆర్ జిల్లా పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ ఉపాధ్యక్షుడు జక్కా రాఘవరావు అన్నారు. విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన గురువు పత్రీజీ జయంతి సందర్భంగా మంగళవారం మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు. [illegible] నజీర్ బాషా (నెల్లూరు) మాట్లాడుతూ భగవద్గీత ప్రతి ఇంటా విధిగా ఉండాలని సూచించారు. ప్రకృతి వ్యాలీ వ్యవస్థాపకుడు (విశాఖ) రాయ జగపతిరాజు మాట్లాడుతూ ధ్యానం, అహింస.. అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాయని అన్నారు. కళ్లం రామిరెడ్డి, జక్కా పద్మ, చెన్న కేశవరావు, వల్లూరి శివ, సుష్మ, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. [illegible] అనంతరం ర్యాలీ చేశారు.

ప్రకటన

నా క్లయింటు కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామ కాపురస్తులు రాపాక సూరిబాబు గారి కుమారుడు శివ ప్రభాకర్ గారి నుండి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా..

ఈ దిగువ షెడ్యూలులో ఉదహరించిన స్థిరాస్తిని నా క్లయింటు క్రయము చేయుటకు నిర్ణయించుకొని విక్రయదారులు అయిన భారతీనగర్, [illegible]

SISTLA SIVA SANKARA PRASAD, B.Com. B.L

ADVOCATE & NOTARY

Off: #30-13-17/1, 2nd Floor, Katragadda Raja Gopal Rao Street, Durga Agraharam, VIJAYAWADA-2

Cell: 98492 79760

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

గ్రామ కార్యాలయాల పరిశీలన

ముప్పాళ్లలో వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లు

చందర్లపాడు, న్యూస్‌టుడే : ముప్పాళ్లలో శిక్షణ ఐఏఎస్‌లు మంగళవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శించి పని తీరు, రైతులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రానికి వెళ్లి వానపాముల ఎరువును పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పలు వీధుల్లో పర్యటించారు. సహకార సంఘ అధ్యక్షుడు నల్లాని రవికుమార్, పంచాయతీ కార్యదర్శి సాయిరాం, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

దాసరి సంక్షేమ, అభివృద్ధి సొసైటీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీరామ్

నందిగామ, న్యూస్‌టుడే : రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తెదేపా సీనియర్ బీసీ నాయకుడు మనబోతుల శ్రీరామ్ నియమితులయ్యారు. నందిగామకు చెందిన ఆయన తెదేపా ఆవిర్భావం నుంచి పని చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాలుగు దశాబ్దాల్లో పార్టీలో అనేక పదవుల్లో పని చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు. తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి దేవినేని ఉమాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో ప్రిన్సిపల్ కార్తీక్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ‘ఈనాడు’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులకు ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఎన్.ప్రజ్ఞ (ప్రథమ ఎంపీసీ), బి.గాయత్రి గీతిక (ప్రథమ ఎంపీసీ), ఎస్.పవన్ మణికంఠ వెంకటసాయి (సీనియర్ ఇంటర్) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ అమరనేని కార్తీక్ అందజేశారు.

తెమ్మంటారు.. తెస్తే.. గుంటూరు పొమ్మంటారు

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో లేని పత్తి కొనుగోళ్లు ❖ ఖరారు కాని రవాణా టెండర్లు

నందిగామ, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

ఆర్భాటంగా ప్రారంభించిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనడం లేదు. అకాల వర్షాలతో పత్తి దెబ్బతిని నష్టపోయిన రైతులు సీసీఐ నిబంధనలతో మరింత నష్టపోతున్నారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఎంపిక చేసిన జిన్నింగ్ మిల్లులకు తీసుకెళ్తేనే సీసీఐ బయ్యర్లు కొంటున్నారు. దీనివల్ల అదనంగా రవాణా ఛార్జీల భారం అన్నదాతలపై పడుతోంది.

◆ జిల్లాలో 75 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. నందిగామ, కంచికచర్ల, గంపలగూడెం, మైలవరం, జగ్గయ్యపేట మార్కెట్ యార్డుల్లో సీసీఐ కేంద్రాలు ప్రారంభించారు. కేవలం జగ్గయ్యపేట యార్డు పరిధిలో మాత్రమే సమీపంలోని అనుమంచిపల్లి వద్ద జిన్నింగ్ మిల్లును ఎంపిక చేశారు. మిగిలిన యార్డుల్లో సీసీఐకి పత్తి అమ్మాలంటే గుంటూరుకు తీసుకెళ్లాల్సిందే. రెండు రోజుల క్రితం యార్డుల్లో కొనుగోళ్లు ప్రారంభించారే కానీ కొనట్లేదు. ఎమ్మెల్యేలతో ప్రారంభోత్సవాలకే పరిమితమయ్యారు. గుంటూరులోని ఎంపిక చేసిన జిన్నింగ్ మిల్లుకు తీసుకొస్తేనే కొంటారన్న షరతు విధించారు. అక్కడికి వెళ్లాలంటే క్వింటాకు రూ.400 పైన రవాణా ఖర్చు అవుతుంది. నాలుగైదు, పది క్వింటాళ్ల లోపు ఉన్న రైతు అక్కడి దాక తీసుకెళ్లటం సాధ్యం కాని పని. సీసీఐ మద్దతు ధర క్వింటాకు రూ.8110 ఉంది. ఇళ్ల వద్ద క్వింటా రూ.6,500 లోపే ప్రైవేటు వ్యాపారులకు అమ్మాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

పత్తి లోడింగ్ చేస్తున్న కూలీలు

యార్డులే భరించాల్సి ఉన్నా..

మార్కెట్ యార్డుల్లో పత్తి కొనాల్సి ఉంది. ఇక్కడి నుంచి జిన్నింగ్ మిల్లులకు పత్తి బోరాలు తీసుకెళ్లే రవాణా ఖర్చులను మార్కెట్ యార్డులు భరించాలి. అయితే రవాణా టెండర్లు ఇంకా ఖరారు చేయలేదు. దీనివల్ల మార్కెట్ యార్డుల్లో కొనడం లేదు. మిల్లులు వద్దకు తీసుకొస్తేనే కొంటామని సీసీఐ బయ్యర్లు ప్రకటించటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

యాప్‌ల్లో నమోదు కాని వివరాలు

సీసీఐకి పత్తి విక్రయించాలంటే రైతుసేవా కేంద్రాల్లో సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేయాలి. తర్వాత రైతులు తమ మొబైల్‌లో కేంద్రం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసి స్లాట్ బుక్ చేయాలి. గతంలో రాష్ట్రంలో సీఎం యాప్‌లో నమోదు చేస్తే సరిపోయేది. ఈసారి మార్పు చేయడంతో సాంకేతిక ఇబ్బందులు వస్తున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

త్వరలో ఖరారు కాగానే చర్యలు

యార్డుల్లో కొనుగోలుకు రవాణా టెండర్లు త్వరలో ఖరారవుతాయి. తర్వాత ఇక్కడే కొంటాం. అప్పటి వరకు గుంటూరు మిల్లుకు తీసుకెళ్లాలి. ఇప్పటి వరకు అక్కడికి తీసుకెళ్లిన వంద క్వింటాళ్లు కొన్నారు. **-ఎ.వెంకటేశ్వరరావు, యార్డు కార్యదర్శి, నందిగామ**

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

నధియాతో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఇటీవల నిర్వహించిన అంతర్ సరిహద్దు జిల్లాల బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో టి.నధియా అండర్-14 విభాగంలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా బాలిక, కోచ్ గోపీలను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తన స్వగృహంలో మంగళవారం అభినందించారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

వత్సవాయి న్యూస్‌టుడే: పోలంపల్లిలోని ఎంపీపీ పాఠశాలకు పూర్వ విద్యార్థి, పాఠశాల విద్యా కమిటీ వైస్‌ఛైర్మన్ బత్తుల గోపి నాలుగు కుర్చీలు బహూకరించారు. కుమారుడు లికేంద్ర పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు కుర్చీలు వితరణ చేసినట్లు ఆయన చెప్పారు. గోపికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని లింగాలపాడు- పాత బెల్లంకొండవారిపాలెం పంచాయతీ రాజ్ రహదారిపై గుంతలకు మరమ్మతులు చేయించారు. ఈనెల 9న ‘ఈనాడు’లో ‘రహదారికి కోత..ప్రయాణానికి వ్యథ’ శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీరాజ్ ఏఈ రమేష్ స్పందించారు. రహదారి కోతకు గురైన ప్రదేశం, గుంతలను గ్రావెల్‌తో పూడ్పించారు. తారుతో మరమ్మతులకు కృషి చేస్తానని చెప్పారు.

అభివృద్ధి చేశాక రహదారి ఇలా..

వీధుల్లో వ్యర్థాలు.. రోగాలకు మార్గాలు

హనుమాన్‌పేటలో రహదారి పక్కన వ్యర్థాలు

కంచికచర్లలోని పలు వీధుల్లో వ్యర్థాలు పేరుకుని స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. హనుమాన్‌పేట, అరుంధతీ కాలనీ, మోడల్ కాలనీ, గొట్టుముక్కల రోడ్డులో సమస్య తీవ్రంగా ఉంది. వీటి వల్ల దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. వ్యర్థాల కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయని, రోగాల బారిన పడుతున్నామని ఆరోపిస్తున్నారు. వీటిని తొలగించాలని అధికారులను కోరుతున్నారు. **- కంచికచర్ల, న్యూస్‌టుడే**

ఉత్తమ సేవలకు పురస్కారాలు


జాకీర్ హుస్సేన్ ఖాన్

కంచికచర్ల, న్యూస్‌టుడే : దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మోగులూరు ఎంపీపీ ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పఠాన్ జాకీర్ హుస్సేన్ ఖాన్ ఎంపికయ్యారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ఆయన ఈ అవార్డు అందుకున్నారు.

సయ్యద్ మహ్మద్ గులామ్ అబ్బాస్

చందర్లపాడు : తోటరావులపాడు ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మహ్మద్ గులామ్ అబ్బాస్ ఉర్దూ భాషాభివృద్ధికి చేసిన కృషికి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. 2019 నుంచి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉర్దూ భాషాభివృద్ధికి తీర్చిదిద్దారు. ఆయన కృషిని గుర్తించిన ఉర్దూ అకాడమీ అవార్డుకు ఎంపిక చేసింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

బోర్డు పెట్టిస్తున్న సీఐ నాయుడు

విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ వై జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు డీసీపీ ఆధ్వర్యంలో సీఐ వైవీవీఎల్ నాయుడు మంగళవారం నిర్మాణంలో అండర్ పాస్ వంతెన అప్రోచ్ రోడ్ల వద్ద వాహనాల మళ్లింపు బోర్డులు పెట్టించారు. అండర్ పాస్ వంతెన అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తికాలేదు. ఈ పరిస్థితుల్లో కొందరు వాహనదారులు తెలియక వంతెన పైకి వాహనాలతో వెళ్తుండటంతో ప్రమాదకరంగా ఉంది. దీన్ని గమనించిన పోలీసు అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. **-నందిగామ, న్యూస్‌టుడే**

తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సౌమ్య

కొణతాలపల్లి (వీరులపాడు), న్యూస్‌టుడే : సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న మహనీయుడు నందమూరి తారక రామారావు అని ప్రభుత్వ విప్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. మండల పరిధి కొణతాలపల్లిలోని బీసీకాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, తెదేపా జెండా దిమ్మె ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మంగళవారం ఆమె పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని, జెండా దిమ్మెను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కొండగుంట శ్రీనివాస్ కుమార్, గ్రామ అధ్యక్షుడు బండమిది నవీన్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట

కీసర (కంచికచర్ల) : లక్షల మంది కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండేందుకు తెదేపా నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన పార్టీ కార్యకర్త ఆకుల పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున మంజూరైన బీమా నగదు రూ.5 లక్షల మంజూరు పత్రాన్ని మంగళవారం పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులకు ఆమె అందజేశారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కోగంటి బాబు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ సౌమ్య, తెదేపా నేతలపై కేసులు కొట్టివేత

నందిగామ, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, పార్టీ పరిశీలకుడు, ఇతర తెదేపా నాయకులపై పోలీసులు నమోదు చేసిన రెండు కేసులను నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి రియాజ్ కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. మంగళవారం ఆయా కేసుల విచారణ సందర్భంగా సౌమ్య, నాయకులు కోర్టుకు వచ్చారు. కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో మూడు రాజధానులకు వ్యతిరేకంగా 2020 జనవరి 9న సౌమ్య తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కోగంటి బాబుతో పాటు పది మంది ఆందోళన చేయగా.. పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కాకపోవటంతో కేసు కొట్టివేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులకు నిరసనగా కంచికచర్ల మండలం పేరకలపాడు అడ్డరోడ్డు వద్ద 2023 నవంబరు 4న ఆందోళన చేసినందుకు తంగిరాల సౌమ్యతో పాటు, 25 మందిపై కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కేసు కొట్టివేస్తూ జడ్జి రియాజ్ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఎప్పటికైనా కోర్టులో న్యాయమే గెలుస్తుందని చెప్పారు. న్యాయవాదులు షేక్ కరీముల్లా, బొందలపాటి రామకృష్ణ, బి.బాస్కరరావు, మన్నెం నారాయణరావు, సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాదు, యార్డు ఛైర్మన్ కోగంటి బాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

మునగచర్లలో..

★ మునగచర్లలో పక్కా కాలువల్లో మురుగు పారడం లేదని స్థానికులు ‘ఈనాడు’ మేమున్నాం మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి పూడిక తీయించారు. ★ రాఘవాపురం ఎస్సీకాలనీలో మురుగు కాలువలు పూడాయని స్థానికులు పంచాయతీ కార్యదర్శి ఆకుల హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు.

మార్కెట్ యార్డుల్లో పత్తి కొనాలి

నందిగామ, న్యూస్‌టుడే: మార్కెట్ యార్డుల్లోనే సీసీఐ పత్తి కొనాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు, ప్రతినిధులు ఆందోళన చేశారు. నందిగామ మార్కెట్ యార్డు వద్ద మంగళవారం రైతు సంఘం నాయకులు నిరసన తెలిపారు. అనంతరం యార్డు కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘ జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఈనెల 7న యార్డుల్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సీసీఐ ప్రారంభించినా.. కొనుగోళ్లు లేక అన్నదాతలు తక్కువ ధరకు అమ్ముతున్నారని తెలిపారు. సంఘ జిల్లా నాయకుడు చనుమోలు సైదులు మాట్లాడుతూ స్థానికంగా కొనకపోవడం వల్ల గుంటూరు వెళుతున్నారని, ఇది ఇబ్బందిగా ఉందని విమర్శించారు. సీఎం యాప్ ద్వారా పత్తి కొనాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు గడిపూడి వీరప్రసాద్, కమతం పుల్లారావు, సయ్యద్ ఖాశీం, సీఐటీయూ కార్యదర్శి కటారపు గోపాల్ పాల్గొన్నారు.

రైతుల నిరసన: నందిగామ గ్రామీణం : మండలంలోని అడవిరావులపాడు, లింగాలపాడు గ్రామాల రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని కొనడం లేదని మంగళవారం నిరసన తెలిపారు. నందిగామ సీసీఐ కేంద్రానికి వెళితే గుంటూరు జిన్నింగ్ మిల్లులకు తరలించాలని చెబుతున్నారని, అక్కడికి వెళితే నాణ్యత లేదని కొనడం లేదని రైతులు ఆకుల శ్రీనివాసరావు, గాడిపర్తి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, నరసింహారావు పత్తి పొలాన్ని చూపించి ఆవేదన చెందారు.

సేంద్రియ సేద్యంతో ఆరోగ్యం

జగ్గయ్యపేట : పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ద్వారా ప్రోత్సహిస్తున్న సేంద్రియ కూరగాయల సేద్యం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం లభిస్తుందని ఎంఈఓ ఎల్.చిట్టిబాబు అన్నారు. ప్రతి పాఠశాలకు రూ.5 వేలు కేటాయించి ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్, దాని ద్వారా పండే రసాయన రహిత కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని చెప్పారు. మంగళవారం ఆయన పట్టణంలోని బాలుర హైస్కూల్లో కిచెన్‌గార్డెన్‌ను పరిశీలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల తనిఖీ

తనిఖీ చేస్తున్న ఎంపీడీవో ప్రసాదరావు, నామేశ్వరరావు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని రామిరెడ్డిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలను ఎంపీడీవో ఆర్జీ ఎస్ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. వెల్‌నెస్ కేంద్రంలో వైద్యసేవలు మెరుగు పరచాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు నమోదును పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు. ★ మునగచర్ల గ్రామంలో పారిశుద్ధ్య పనులను డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు పరిశీలించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ పనులను పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికో పారిశ్రామిక వేత్త

మాట్లాడుతున్న జేసీ ఇలక్కియా, వేదికపై ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రఘురాం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబంలో ఒక ఆంత్రప్రెన్యూర్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని జాయింట్ కలెక్టర్ ఇలక్కియా తెలిపారు. నియోజకవర్గంలోని జయంతిపురంలో 20 ఎకరాల్లో రూ.15 కోట్లతో నిర్మిస్తున్న ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఆర్డీఓ బాలకృష్ణ తదితరులతో కలిసి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియా మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. త్వరలో పనులు కూడా ప్రారంభిస్తారన్నారు. ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఆంత్రప్రెన్యూర్ భాగంగా ప్రతి కుటుంబంలో ఒక ఆంత్రప్రెన్యూర్ ఉండాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం పరిశ్రమల దిశగా వేగంగా ముందుకు సాగుతుందన్నారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ.. ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, జగ్గయ్యపేట ప్రాంతం పరిశ్రమల హబ్‌గా అభివృద్ధికి దోహద పడుతుందన్నారు.

వేడుకగా చంద్రమౌళీశ్వరుడి దొంగలతోపు ఉత్సవం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పురాతన చంద్రమౌళీశ్వరాలయం కల్యాణ వేడుకల్లో భాగంగా నిర్వహించే దొంగలతోపు ఉత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. పెద్ద రామాలయం వద్ద రహదారిపై నిర్వహించే ఈ క్రతువులో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, భక్తులు పాల్గొని పూజలు చేశారు. స్వామి విహారానికి వెళ్లినప్పుడు జరిగే దొంగల దోపిడీ అర్చకులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ వివరించారు. ప్రధానార్చకుడు పల్లికూన కేశవప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాంసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ ఎస్సైగా మోహన్‌రావు బాధ్యతల స్వీకరణ

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై-2 గా బి.మోహనరావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సీఐ వైవీవీఎల్ నాయుడును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్తిక సమారాధనకు ఆహ్వానం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆదివారం చేపట్టిన కార్తిక సమారాధనకు హాజరు కావాలని ఆ సంఘ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను సహా పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందించారు.

మఠం శివాలయానికి విరాళాలు

జగ్గయ్యపేట : పట్టణంలోని కృష్ణశిలలతో నిర్మిస్తున్న మఠం శివాలయం కోసం పట్టణంలోని చందు భానుప్రకాష్ విజయలక్ష్మి దంపతులు, ఓరుగంటి నాగమణి కుమార్తె అభయ నాగసాయి గ్రీష్మ, కొఠారి శేషగిరిరావు కుటుంబ సభ్యులు రూ.11 వేలు చొప్పున విరాళాలను అందించారు. కమిటీ ప్రతినిధులు వారికి జ్ఞాపికలు అందించారు.

గోసంరక్షణ చేపట్టాలని ఫిర్యాదు

జగ్గయ్యపేట, జగ్గయ్యపేట గ్రామీణం : పట్టణంలోని రోడ్లపై తిరిగే ఆవులు ప్రమాదాలకు గురవుతుండటంతో చర్యలు తీసుకోవాలని గోసంరక్షణ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి ఆవు దూడ కాలుపై నుంచి ఆర్టీసీ బస్సు వెళ్లడంతో దూడ ప్రమాదానికి గురైందని తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని హిందు చైతన్య వేదిక ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు

నందిగామ : రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయటాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదుల నుంచి వైకాపా మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు సంతకాలు సేకరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ రోడ్డులో మంగళవారం వైకాపా లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పరిటాల (కంచికచర్ల) : పరిటాలలో ప్రధాన రహదారిలో వైకాపా నేతలు సంతకాలు సేకరించారు. వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గురునాథ స్వామి ఆలయ వార్షికోత్సవం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని గురునాథ స్వామి (గురప్ప) ఆలయం వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. ఈ క్రతువులో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలతో పూజలు, పొంగళ్ల సమర్పణ తదితర కార్యక్రమాలు చేపట్టారు.

మురుగు సాగదు.. తాగునీరు రాదు

నవాబుపేట (పెనుగంచిప్రోలు), న్యూస్‌టుడే

దశాబ్దాలు గడుస్తున్నా మండలంలోని నవాబుపేటలో మురుగు కాలువలు సక్రమంగా లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గృహాల మధ్య మురుగు గుంతలు, దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ, వీరయ్య మోడల్ కాలనీ, మేరీమాత కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ దారుణంగా ఉంది. సిమెంట్ రోడ్లు నిర్మించినా వాటి పక్కన డ్రెయిన్లు నిర్మించలేదు. దీని వల్ల మురుగునీరు ముందుకు వెళ్లక నిలిచిపోతోందని ఆయా ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ నవాబుపేట నుంచి పాతబెల్లం, కొండవారిపాలెం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రజలు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు రూ.రెండు కోట్లు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేశారు. ఎన్నికల సమయం కావడంతో నిర్మాణానికి నోచుకోలేదు. ★ నవాబుపేట గ్రామానికి ప్రస్తుతం కొల్లికుళ్ల గ్రామంలోని సీపీడబ్ల్యూ స్కీమ్ నుంచి తాగునీరు సరఫరా అవుతుంది. ఈ పథకం గ్రామానికి ఎగువన దూరంగా ఉండటం వల్ల తాగునీరు పూర్తిస్థాయిలో అందక అవస్థలు పడుతున్నారు.

అధ్వానంగా కేబీకే పాలెం రోడ్డు

★ గ్రామంలో గత ప్రభుత్వంలో మూడు లే అవుట్‌ల్లో ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు చేశారు. మొదటి లేఅవుట్‌లో 112 మందికి, రెండో ఫేజ్ కాలనీలో 60 మందికి గృహాలు మంజూరు చేశారు. వీటిల్లో కొంత మంది మాత్రమే ఇళ్లు నిర్మించారు. ఆయా కాలనీల్లో ప్రస్తుతం పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా ఉంది. కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల లబ్ధిదారులు ఉండేందుకు ముందుకు రావట్లేదు. కేవలం ఫేజ్-2 కాలనీలో మాత్రమే పది మంది నివాసముంటున్నారు. మూడో లే అవుట్‌లో 112 గృహాలు మంజూరు చేసి, విద్యుత్తు లైన్‌లు ఏర్పాటు చేశారు. దీనిలో మూడు బోర్లు వేసినా వాటికి మోటార్లు అమర్చలేదు. ఆయా కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

చీకటి పడితే ప్రయాణం ప్రమాదమే

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

బలుసుపాడు- అన్నవరం రహదారికి ఇరువైపులా కంపచెట్లు

బలుసుపాడు నుంచి అన్నవరం వెళ్లే రహదారిలో కంపచెట్లు రోడ్డుకు ఇరువైపులా అధికంగా పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకల సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో భారీ వాహనాలు ఎదురుగా వస్తే ద్విచక్ర వాహనదారులు రోడ్డు మార్జిన్ దిగడానికి కూడా వీలు లేకుండా పోయిందని వాహన చోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు.

కాలువలు లేక అవస్థలు: మండలంలోని బలుసుపాడు గ్రామంలో మురుగు వ్యవస్థ సరిగా లేక గ్రామస్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా గ్రామంలోని సీసీ రోడ్లపై వర్షం నీరు నిలిచి ఉండడంతో స్థానికులు వాటి వల్ల దుర్వాసన, దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రైతు నేస్తం రుణాలు పంపిణీ

రుణాలు అందిస్తున్న బ్యాంక్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని అనిగండ్లపాడు సొసైటీ మంజూరు చేసిన రైతు నేస్తం రుణాలను కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ పారుపల్లి దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. సొసైటీలో మంగళవారం తొమ్మిది మంది సభ్యులకు రైతు నేస్తంలో సంఘ మంజూరు చేసిన రూ.86 లక్షలు రుణాలను సంఘ అధ్యక్షుడు అత్తలూరి అచ్యుతరావు, చీఫ్ మేనేజర్‌లు అందజేశారు. అనంతరం ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయనున్నట్లు మేనేజర్ తెలిపారు. దళారులకు తక్కువ ధరకు విక్రయించొద్దని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సూపర్‌వైజర్ బాలాజీ, కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి
నర్రా కృష్ణమూర్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు నెంబర్ 2714/2024, తేది: 05-07-2024, ఒరిజినల్ క్రయ దస్తావేజు నెంబర్ 444/2002, తేది 08-04-2002 మరియు క్రయ దస్తావేజు నెంబర్ 23/2002, తేది. 15-05-2002, ది: 20-10-2025 న నందిగామ, రైతుపేట, కాకతీయ హోటల్ నుండి గాంధీ సెంటర్‌కి బైకుమీద వెళుతుండగా జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించి దస్తావేజులు అప్పజెప్పిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును.
Cell: 90003 34590

(c) eenadu

విజయవాడ పశ్చిమ

నగరాల సామాజికవర్గానికి అండగా కూటమి ప్రభుత్వం

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని శ్రీనగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పర్యవేక్షణను రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల పాటు పొడిగించినట్లు ఆ దేవస్థానం కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఎం.పి కేశినేని శివనాథ్, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవ తీసుకుని తమ దేవస్థానం నిర్వహణ మరో ఐదేళ్ల పాటు తమకే దక్కే విధంగా కృషి చేశారని అన్నారు. వారికి, దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డికి తమ సామాజిక వర్గం, ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ చిట్టినగర్ విమలాబేకరీ పక్క వీధిలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. ★ పాతరాజరాజేశ్వరీపేట బీరువాల కంపెనీ రోడ్డులో మురుగు రోడ్డుపై పొంగిపొర్లుతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ★ పంజాసెంటర్ ఉర్దూ పాఠశాల ఆవరణలో చెత్త కుప్పలు పేరుకున్నాయని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తరలించారు.
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? ఎర్రకట్ట ఫ్లైవంతెన మార్గంలో రోడ్డుపై గుంతల వల్ల ఇబ్బందులు పడుతున్నాం. - **రంగారావు, స్థానికుడు.** ✔ పరిశీలించి వాటిని పూడ్చివేస్తాం. - **శ్రీనివాస్, సర్కిల్-1 ఈఈ.**
? గొల్లపాలెం గట్టు ఆర్‌సీఎం స్కూల్ ప్రాంతంలో కుక్కలు దాడులు చేస్తున్నాయి. - **పద్మావతి, స్థానికురాలు.** ✔ పరిశీలించి వాటిని పడతాం. - **సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.**
? వాగుసెంటర్ వద్దపేట ప్రాంతంలో చెత్త సేకరించేందుకు సిబ్బంది రావడం లేదు. - **త్రిమూర్తులు, స్థానికుడు.**
✔ పరిశీలించి సిబ్బందిని పంపుతాం. - **నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి.** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఎల్‌ఓసీ అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న కొత్తపేటకు చెందిన గొన్న రామయమ్మకు మంజూరైన రూ.5.52 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని జనసేన పార్టీ 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, మాజీ కార్పొరేటర్ ఖాదర్‌లు భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

డిసెంబరు 14న నగరంలో ఫిల్మ్ ఫెస్టివల్

విజయవాడ సిటీ: ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 14న నగరంలో ఆంధ్రప్రదేశ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లి పెద్ది రవళి అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించి.. గోడప్రతులను ఆవిష్కరించారు.

నిత్యం యోగా.. జీవనం సాఫీగా..

కేఎల్‌రావు పార్కులో సాధన

చిట్టినగర్, న్యూస్‌టుడే

ఆరోగ్య పరిరక్షణకు యోగా ఒక సంజీవని.. నిత్యం సాధన చేస్తే ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చు. ఈ నేపథ్యంలో 5 నెలల కిందట ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు 'యోగాంధ్ర' పేరుతో యోగా శిబిరాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చారు. ఆ క్రమంలో నాటి నుంచి నేటి వరకు కేఎల్‌రావు పార్కులో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ సహకారంతో శ్రీరామాంజనేయ యోగా సేవా కేంద్రం గురువు జె.సుబ్బారావు ఆధ్వర్యంలో ఉచితంగా యోగా శిక్షణ శిబిరం కొనసాగుతుంది. దైనందిన జీవితంలో ఉరుకుల పరుగులతో ఒత్తిడికి గురవుతూ పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. యోగానే ఆ సమస్యలకు పరిష్కారమని భావించి నిత్యం సాధన చేస్తున్న వారిని 'న్యూస్‌టుడే' పలకరించింది...

అనారోగ్య సమస్యలకు పరిష్కారం

నేను కేఎల్‌రావునగర్‌లో ఉంటున్నాను. నాకు పీసీఓడీ సమస్య ఉంది. వైద్యులను సంప్రదిస్తే యోగా వల్ల సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. దీంతో 4 నెలలుగా యోగా సాధన చేస్తున్నాను. ఒత్తిడి తగ్గి మానసిక సమస్యల నుంచి ఉపశమనం లభించింది.
- పి.చంద్రకళ, గృహిణి

మనసు ప్రశాంతంగా ఉంది

నేను టైలరింగ్ చేస్తాను. దీంతో శరీరంలో కొన్ని చోట్ల నొప్పులు మొదలయ్యాయి. ఎడమ భుజం నొప్పితో కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నాను. కొన్ని రోజులు పనులు కూడా చేయడం లేదు. ఉచితంగా యోగా శిక్షణ గురించి తెలియడంతో 3 నెలలుగా యోగా ప్రాక్టీస్ చేస్తున్నాను. ప్రస్తుతం నొప్పుల నుంచి ఉపశమనం దొరికింది. ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుముఖం పట్టడంతో తిరిగి టైలరింగ్ పనులు చేసుకుంటున్నాను. యోగా కొనసాగిస్తాను. **- వి.నారాయణరావు, టైలర్**

ప్రస్తుతం మందులు వాడటం లేదు

నాకు గ్యాస్ సమస్య ఉంది. చాలా కాలంగా దానితో బాధపడుతున్నాను. మందులు వాడుతున్న తగ్గడం లేదు. క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తున్నాను. గ్యాస్ ఇబ్బంది తగ్గింది. ప్రస్తుతం మందులు వాడడం లేదు. భారమైనా అశ్రద్ధ చేయకుండా దంపతులిద్దరం యోగా చేస్తున్నాం. **- టి.వెంకటలక్ష్మి, గృహిణి**

ఐక్యతతో ముందుకు సాగాలి

పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిని కలిసిన ఏపీ నగరాల సంఘం నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: నగరాల సామాజిక వర్గం ఐక్యతతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాయన బాబూజీ, పోతిన వెంకటేశ్వరస్వామి పిలుపునిచ్చారు. కార్తికమాస వనసమారాధన అందుకు ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈనెల 16న ఏపీ రాష్ట్ర నగరాల సంఘం, ఏపీ నగరాల యువజన సంఘం సంయుక్తంగా విజయవాడ నగర శివారు ప్రాంతం జక్కంపూడి రోడ్డులోని పాముల కాలువ సమీపంలోని అటవీశాఖ ఉద్యానంలో వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమారాధనకు హనుమద్దీక్షాపీఠమ్ పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిని ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ఉపాధ్యక్షుడు బెనర్జీ, జిల్లా అధ్యక్షుడు మణికంఠ, గౌరవ అధ్యక్షుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పలు అక్రమ కట్టడాల కూల్చివేత

గురునానక్ కాలనీలోని అనుమతి లేని నిర్మాణం తొలగిస్తున్న సిబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని పలు ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను నగరపాలక సంస్థ ప్రణాళికాధికారులు మంగళవారం తొలగించారు. ప్రభుత్వ ఆదేశాలపై ఇటీవల నిర్మించిన అనుమతి లేని నిర్మాణాలను అధికారులు సిబ్బంది సాయంతో కూల్చివేశారు. చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్ సూచనల మేరకు తూర్పులోని హైటెక్షన్ రోడ్డు, గురునానక్ కాలనీ, రామలింగేశ్వరనగర్, కొత్తపేట, హిందూ హైస్కూల్ రోడ్డు, పుష్పమహల్, మొగల్రాజపురం, కస్తూరి బాయి పేట, పాయకాపురం, కేటీరోడ్డు ప్రాంతాల్లోని అనధికారిక కట్టడాలను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీప్లానర్ మాట్లాడుతూ నగరంలో ఎవరైనా అనధికారిక కట్టడాలు చేపట్టినా, అనుమతి లేకుండా భవన నిర్మాణాల్లో పలు మార్పులు చేసినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, ఆయా నిర్మాణాలను వెంటనే కూల్చివేస్తామని హెచ్చరించారు. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలు కొనసాగుతున్నందున భవన నిర్మాణదారులు ఎవరూ అనుమతి లేని కట్టడాల జోలికి వెళ్లవద్దని ఆయన తెలిపారు.

దుర్గగుడికి కంప్యూటర్ పరికరాల విరాళం

ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌కు కంప్యూటర్ పరికరాలు అందజేస్తున్న దాత హరికృష్ణారెడ్డి కుటుంబం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా రూ.3 లక్షల విలువ చేసే కంప్యూటర్ పరికరాలను ముంబైకి చెందిన హరికృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ స్థానాచార్య సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

వైభవం.. మల్లన్న సహస్ర లింగార్చన

పాతశివాలయంలో..

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ ప్రాంగణంలో సహస్ర లింగార్చన పూజలు రుత్వికులు వైభవంగా నిర్వహించారు. మంగళవారం మల్లేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులకు సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల్ సేవ నిర్వహించారు. పలువురు భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. ✤ వన్‌టౌన్‌లోని శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అమ్మవారిని సర్వ మంత్రాత్మక దేవి అలంకారం చేశారు. అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక కుంకుమార్చనల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మల్లేశ్వర స్వామికి మహాలింగార్చన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముఖం, అర్చకులు మురళీధర్ నంబూద్రి, సాయికృష్ణ శర్మ, రామచంద్ర శర్మ పాల్గొన్నారు.

ఆశాలను ఆసుపత్రిలోకి అనుమతించాలి

ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న సభ్యులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలోనికి ఆశా కార్యకర్తలను అనుమతించేలా చూడాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. సుదూర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆశాలు గర్భిణులను తీసుకొస్తున్నారని, ఈ క్రమంలో ఆసుపత్రి ద్వారం వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డులు యూనిఫామ్‌లో ఉన్న ఆశాలను నిలిపేస్తున్నారని ఆయనకు వివరించారు. కొంత మంది ఆశాలతో గొడవలు సైతం పడుతున్నారని.. వారితో మర్యాద పూర్వకంగా ఉండేలా సూచనలు చేయాలని కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు శ్రీలక్ష్మీ, జ్యోత్స్న, కమల తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : దోమలను లార్వా దశలో నిర్మూలించేందుకు వీలుగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లోని వర్షపునీటి కుంటల్లో గంబూషియా చేపలు వదులుతున్నట్లు నగరపాలక సంస్థ బయోలజిస్టు కామేశ్వరరావు అన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేట ప్రాంతంలోని పలు ఇళ్ల మధ్య నీటి గుంతల్లో చేపలను మంగళవారం వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నిర్మూలనకు నిత్యం యాంటీ లార్వాల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దోమలు పెరగకుండా కాలువల్లో ఎంఎల్ ఆయిల్ పిచికారీ చేస్తున్నామని, ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిల్వ నీటిలో చేపలు వదులుతున్న ఉద్యోగి

29న స్థాయీ సంఘ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ స్థాయీ సంఘం సమావేశం 29న మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నారు. సమావేశంలో అధికారులు ప్రతిపాదించే పలు అంశాలపై చర్చిస్తారు. కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల అధికారులు తమ పరిధిలోని వివిధ అంశాల ప్రతిపాదనలు మూడు రోజుల్లోగా తయారు చేసి పంపాలని కార్యదర్శి విభాగం అధికారులు మంగళవారం ఉత్తర్వులు పంపారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ తిప్పలు

భవానీపురం, న్యూస్‌టుడే

నిలిచిన వాహనాలు

భవానీపురం పరిధిలో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నిత్యం ట్రాఫిక్ స్తంభించిపోతుంది. దీంతో వాహనచోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. చీకటి పడితే చాలు వాహనాలు బారులు తీరి ఆగిపోతున్నాయి. భవానీపురం బ్యాంకు సెంటర్ వద్ద నుంచి వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డు వరకు వాహనాలు బారులు తీరి ఉంటున్నాయి. దీంతో స్థానిక ప్రజలతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చి, వెళ్లే వారు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. ✤ లారీ స్టాండు వద్ద నుంచి ప్రారంభమయ్యే కనకదుర్గ ఫ్లైవంతెనను ఆరులైన్లుగా నిర్మించారు. ఎన్‌హెచ్-65 మాత్రం నాలుగులైన్లుగానే ఉంది. దీంతో ఫ్లైవంతెన మీద నుంచి సజావుగా వచ్చే వాహనాలు దిగువన జాతీయ రహదారిపై నిలిచిపోతున్నాయి. ✤ కనకదుర్గ ఫ్లైవంతెన దిగిన తర్వాత వాహన చోదకులు స్వాతి కూడలి వద్దనే రోడ్డు దాటుతారు. ఆ విధంగా రోడ్డు దాటడం వల్ల జంక్షన్ వద్ద వాహనాలు స్తంభించిపోతుండడంతో ఆ కూడలిని ట్రాఫిక్ పోలీసులు మూసి వేస్తున్నారు. ✤ ఈ నేపథ్యంలో వాహనచోదకులు వెంకటేశ్వర ఫౌండ్రీ వరకు వెళ్లి అక్కడ యూటర్న్ తీసుకుని రావాల్సి వస్తోంది. ఫలితంగా అక్కడ ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తెదేపాకు కార్యకర్తలే బలం

సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న వెంకన్న, వేదికపై పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, నిజాయతీ కలిగిన కార్యకర్తలే పార్టీకి బలమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న అన్నారు. మంగళవారం చిట్టినగర్‌లోని శ్రీనగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి కల్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీకి చెందిన కార్యకర్తల అభిప్రాయాలు సేకరించిన అనంతరం బూత్ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులుగా నియమించామని చెప్పారు. ఎం.పి కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. నూర్‌బాషా, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో తెదేపా అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పార్టీ కోసం పని చేశారని అన్నారు. ఎంపీగా శివనాథ్ గెలిచిన అనంతరం పార్టీని ప్రజల దగ్గరకు తీసుకు వెళ్లేందుకు కార్యకర్తలు బాగా పని చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సోలంకి రాజు, కామదేవరాజు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు దోహదం

సీసీ కెమెరాలతో ఎస్‌ఐ సుమన్, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజల భద్రత, నిఘాకు సీసీ కెమెరాలు దోహదపడతాయని భవానీపురం స్టేషన్ సీఐ ఉమామహేశ్వరరావు, ఎస్‌ఐ సుమన్ పేర్కొన్నారు. మంగళవారం భవానీపురం ఊర్మిళానగర్ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కేసుల దర్యాప్తులో సీసీ కెమెరా దృశ్యాలు ఎంతో కీలకంగా మారాయని వెల్లడించారు. భవానీపురం స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కెమెరాల ఏర్పాటుకు పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి, తెదేపా 43వ డివిజన్ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబులు సహకారం అందించడం సంతోషకరమన్నారు. ఏకలవ్యనగర్, ప్రజాశక్తినగర్, సీతారెడ్డి, బొమ్మరెడ్డినగర్, నులకపేట తదితర ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీధర్, తెదేపా 43వ డివిజన్ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

NTR జిల్లా, విజయవాడ, కంసాలిపేట, డోర్ నెం: 19-4-8 కాపురస్తులు నందిపు వెంకట దుర్గా విజయకుమారి, W/o నారాయణశెట్టి తెలియజేయునది. గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు పరిధిలో చినకాకాని గ్రామమునందు డి. నెం: 33/ఎ, 33/బి, 33/సి ప్లాట్ నెంబర్ 17 నందు 141.33 గజముల స్థలమునకు సంబంధించిన 6890/2010 నెంబరుగల దస్తావేజు మరియు లింకు డాక్యుమెంట్ ది. 9-11-2025న మా స్వగృహము నుండి బైక్ మీద వన్‌టౌన్ సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

ఫోన్ : 94939 28880

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. భవానీపురంలోని ఊర్మిళానగర్ ప్రాంతంలో చల్లా విజయ మణికంఠ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. గత నెల 22న టిఫిన్ తీసుకు వచ్చేందుకు ద్విచక్రవాహనంపై భవానీపురం మానవమందిరం రోడ్డులో వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. గమనించిన స్థానికులు అతడిని నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. మంగళవారం ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో..

భవానీపురం: భవానీపురం ఆర్టీసీ వర్క్ షాపు రోడ్డులో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడ్డారు. ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులోని ఒక కార్ల షోరూంలో పని చేసే సిబ్బంది ఒకరు కారును బయట తీసే క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో యువకుడికి తలకు గాయమైంది. స్థానికులు అతడిని 108 వాహనంలో నగరంలోని ఆసుపత్రికి తరలించారు.

సైక్లిస్టును తప్పించే క్రమంలో..

చిట్టినగర్: సైక్లిస్టును తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనంపై నుంచి పడిపోయిన వ్యక్తి గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ఆర్ కాలనీకి చెందిన గాటి అచ్చుతరావు ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో మార్కెటింగ్ చేస్తారు. ఈనెల 10న ద్విచక్ర వాహనంపై డ్యూటీకి పైపుల రోడ్డు మీదుగా వెళ్తుండగా.. విక్రమ్ పబ్లిషర్స్ భవనం ప్రాంతానికి వచ్చే సరికి ఎదురుగా సైక్లిస్టును తప్పించే క్రమంలో పడిపోయాడు. ఈ ఘటనలో అచ్చుతరావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడి భార్య సప్తిక కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

మదర్సాలో ముగ్గురు బాలికల అదృశ్యం

పెడన, న్యూస్‌టుడే: పెడనలోని మదర్సాలో ముగ్గురు బాలికలు అదృశ్యమయ్యారు. సోమవారం నుంచి బాలికలు కన్పించడం లేదని ప్రిన్సిపల్ అహ్మద్ షబీర్ మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ విచారణ చేపట్టారు. బంటుమిల్లి, విజయవాడ, కాకినాడల నుంచి ముగ్గురు బాలికలు జూన్ నెలలో మదర్సాకు వృత్తి విద్యాకోర్సులు నేర్చుకునేందుకు వచ్చారు. మదర్సాలోని హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు స్కూలు విడిచే సమయంలో డేస్కాలర్లతో బయటకు వచ్చిన ఈముగ్గురు బాలికలు తిరిగి రాలేదు. హాస్టల్ నుంచి అదృశ్యమైనట్లు గుర్తించిన యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. మంగళవారానికి కూడా ఇళ్లకు వెళ్లకపోవడంతో పోలీసులకు ప్రిన్సిపల్ ఫిర్యాదు చేశారు. దీనిపై వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించామని సీఐ చెప్పారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం కృషి

భవానీపురంలో..

పాతబస్తీ బ్రాహ్మణ వీధిలో..

ఆర్టీసీ హౌస్‌లో..

విజయవాడ బస్ స్టేషన్, విద్యాధరపురం, భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం కృషి చేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆర్టీసీ హౌస్‌లో మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవివర్మ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈడీ అప్పలరాజు, ఎఫ్ఏ అండ్ సీఏఓ ఎన్.సుధాకర్, విజిలెన్స్ ఏడీ శోభా మంజరి, చీఫ్ మేనేజర్ పర్సనల్ వి.శ్రీధర్ పాల్గొన్నారు. ✤ భవానీపురంలోని ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ ఖాదర్, పాల్గొన్నారు. ✤ పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వైకాపా కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, మనోజ్ కొఠారి, రాంబాబు, కార్పొరేటర్లు రహంతున్నీసా, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై చర్చ

సమావేశంలో ప్రజాప్రతినిధులు, విశ్రాంత అధికారులు

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు, విశ్రాంత అధికారులతో భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనాచౌదరి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని 37, 46, 47, 50, 51, 52, 53 డివిజన్ల నాయకులతో ఆయా డివిజన్లలో చేపడుతున్న, చేపట్టబోయే పనులపై చర్చించారు. ప్రజల సౌకర్యార్థం రహదారులు, డ్రెయినేజీ, తాగునీరు, భూగర్భ పనులు చేపట్టాల్సిన ప్రాంతాలను గుర్తించారు. ఆయా పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. విశ్రాంత ఎస్ఈ ఉదయ్‌కుమార్, విశ్రాంత ఈఈ నారాయణమూర్తి, ఈఈ శ్రీనివాస్, శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్లపై ప్రభుత్వం మాట తప్పింది'

గాంధీహిల్ విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం నాయకుల నిరసన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లను బిగించకుండా ఉంటామని గత ఎన్నికల సమయంలో నారా లోకేష్, కూటమి నేతలంతా ప్రజలకు హామీ ఇచ్చి మాట తప్పారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు ఆరోపించారు. మంగళవారం పాతబస్తీ గాంధీహిల్ విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు హామీ ఇచ్చిన కూటమి నాయకులు, ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.రమణరావు, బోయి సత్యబాబు, గాదే ఆదిలక్ష్మి, సూరిబాబు, కొండారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన నా క్లయింటు, విజయవాడ, గవర్నరుపేట, డోరు నెం. 27-12-44 కాపురస్తులున్నూ అయిన రికబ్ చంద్ జైన్ గారి కుమారుడు, ప్రవీణ్‌కుమార్ జైన్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు విజయవాడ, మల్లిఖార్జునపేట, బ్రాహ్మణవీధి, డోరు నెం. 10-19-100 కాపురస్తులు అయిన వెలంపల్లి రామచంద్రరావు గారి కుమారుడు వెలంపల్లి సుధీర్‌కుమార్ గారి వద్ద నుండి క్రయం పొందు నిమిత్తము ది. 06-11-2025న విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాయించుకొనియున్నారు. సదరాస్తిని వారు ది. 22-12-2018వ తేదీన విజయవాడ, భవానీపురం కాపురస్తులు చిన్ని సుబ్బరాయుడు గారి కుమారుడు చిన్ని కామేశ్వరరావు వగైరాల వలన క్రయం పొంది అతని పేరుతో విక్రయ దస్తావేజు నెం. 14077/2018రుగా విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు చేయించుకొని స్వాధీన హక్కు భుక్తములో వున్నదని తెలియజేయుచున్నారు. కావున, షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల 10 రోజులలోపు ఈ క్రింది అడ్రస్సుకు తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. ఆ తదుపరి చేయు అభ్యంతరములు ఏవియున్నా నా క్లయింటును ఏవిధముగా బైండు చేయజాలవు.
షెడ్యూలు: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 430/1రు, ప్లాటు నెం. 12 దాఖలా చ.గ. 322.22లు స్థిరాస్తి నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** రోడ్డు - అ. 48.4లు, **దక్షిణం:** ప్లాటు నెం. 11రు దాఖలా కొల్లి ప్రవీణ్‌కుమార్ గారి ఆస్తి - అ. 60.0లు, **పడమర:** ప్లాటు నెం. 6 - అ. 48.4లు, **ఉత్తరము:** మహంకాళి మణికుమార్, బాదం లోవరాజు గారల ఆస్తి - అ. 60.0లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 322.22లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహాయున్నూ.
CHANDU NAGARAJU B.Sc., L.L.M., Advocate,
502, Ratna Siri Castles, D.No. 59A-21/3-2/11A, Vijayanagar Colony,
Patamata, Vijayawada-520 010. Cell: 94403 27326, 63047 78991
విజయవాడ, ది. 10-11-2025

ప్రకటన నా క్లయింటు, విజయవాడ, గవర్నరుపేట, డోరు నెం. 27-12-44 కాపురస్తులున్నూ అయిన రికబ్ చంద్ జైన్ గారి కుమారుడు, ప్రవీణ్‌కుమార్ జైన్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు విజయవాడ, మల్లిఖార్జునపేట, బ్రాహ్మణవీధి, డోరు నెం. 10-19-100 కాపురస్తులు అయిన వెలంపల్లి రామచంద్రరావు గారి కుమారుడు వెలంపల్లి సుధీర్‌కుమార్ గారి వద్ద నుండి క్రయం పొందు నిమిత్తము ది. 06-11-2025న విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాయించుకొనియున్నారు. సదరాస్తిని వారు ది. 22-12-2018వ తేదీన విజయవాడ, భవానీపురం కాపురస్తులు చిన్ని సుబ్బరాయుడు గారి కుమారుడు చిన్ని కామేశ్వరరావు వగైరాల వలన క్రయం పొంది అతని పేరుతో విక్రయ దస్తావేజు నెం. 14077/2018రుగా విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు చేయించుకొని స్వాధీన హక్కు భుక్తములో వున్నదని తెలియజేయుచున్నారు. కావున, షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల 10 రోజులలోపు ఈ క్రింది అడ్రస్సుకు తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. ఆ తదుపరి చేయు అభ్యంతరములు ఏవియున్నా నా క్లయింటును ఏవిధముగా బైండు చేయజాలవు.
షెడ్యూలు: ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామములో గల ఆస్తికి రీ. సర్వే నెం. 430/1రు, ప్లాటు నెం. 12 దాఖలా చ.గ. 322.22లు స్థిరాస్తి నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** రోడ్డు - అ. 48.4లు, **దక్షిణం:** ప్లాటు నెం. 11రు దాఖలా కొల్లి ప్రవీణ్‌కుమార్ గారి ఆస్తి - అ. 60.0లు, **పడమర:** ప్లాటు నెం. 6 - అ. 48.4లు, **ఉత్తరము:** మహంకాళి మణికుమార్, బాదం లోవరాజు గారల ఆస్తి - అ. 60.0లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 322.22లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహాయున్నూ.
CHANDU NAGARAJU B.Sc., L.L.M., Advocate,
502, Ratna Siri Castles, D.No. 59A-21/3-2/11A, Vijayanagar Colony,
Patamata, Vijayawada-520 010. Cell: 94403 27326, 63047 78991
విజయవాడ, ది. 10-11-2025

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

పాయకాపురం: కృష్ణాహోటల్ సెంటర్ ఆరోగ్య కేంద్రం వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో చెత్త తొలగింపజేశారు.

పూడిక తొలగింపు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక నందమూరినగర్ తోటవారి వీధి ప్రధాన రహదారిలో యూజీడీ పొంగి పొర్లుతోంది. ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను వీఎంసీ సిబ్బందికి తెలియజేయగా.. వెంటనే స్పందించారు. వాహనం ద్వారా పూడిక తీయించి, సమస్య పరిష్కరించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

165 మందికి జరిమానా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా 2, 4, 5, 6 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల అధికారులు.. మద్యం తాగి వాహనాలు నడిపిన 165 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని సంబంధిత న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టారు. 30 మందికి రూ.15వేలు, 135 మందికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తులు ఆర్.వి.ఎస్.శర్మ, లెనిన్‌బాబు తీర్పు చెప్పారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించండి

మాట్లాడుతున్న పున్నారావు. వేదికపై సాంబిరెడ్డి, ఆంజనేయులు

కస్తూరిబాయిపేట (సీతారాంపురం), న్యూస్‌టుడే : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వీధి కుక్కల తొలగింపునకు నగర పాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి అవనిగడ్డ పున్నారావు కోరారు. కస్తూరిబాయిపేటలోని బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసుపత్రులు, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, క్రీడా సముదాయాలు, బహిరంగ ప్రదేశాల నుంచి వాటిని తరలించి ఆశ్రయం కల్పించాలని కోరారు. నగర వీధుల్లో పిల్లలు, వృద్ధులు నడవడానికి భయపడుతున్నారని చెప్పారు. తమ సంఘం 2021, జులై నుంచి ఇప్పటి వరకు 67 పర్యాయాలు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని వాపోయారు. కుక్కలను పట్టుకున్నట్లే పట్టుకొని వదిలేస్తున్నారని విమర్శించారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని కోరారు. ట్యాక్స్ పేయర్స్ సంఘం అధ్యక్షుడు వి.సాంబిరెడ్డి, కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మాణం షురూ..!

మధురానగర్, న్యూస్‌టుడే :

మధురానగర్ రైల్వేలైను వెంబడి ముదిరాజ్ కల్యాణ మండపం వద్ద ప్రహరీ నిర్మాణ పనులకు మార్గం సుగమం అయింది. బావిరోడ్డు చివర ట్రాక్ వెంబడి ఓపెన్ డ్రెయిన్ ప్రమాదకరంగా ఉంది. మూడున్నర సంవత్సరాల క్రితం ముదిరాజ్ కల్యాణ మండపం రోడ్డులో ఒక వ్యక్తి రాత్రి వేళ ఇక్కడి ఓపెన్ డ్రెయిన్‌లో ద్విచక్ర వాహనంతో సహా పడిపోయాడు. ఎవరూ చూడకపోవడంతో మృతి చెందాడు. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో.. రక్షణ గోడ లేక ప్రమాదకరంగా ఉన్న వైనంపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించారు.

'ఈనాడు' అనుశీలన ఫలితం

రక్షణ గోడను నిర్మించేందుకు బీమ్‌లు వేసి పిల్లర్లు వేశారు. పనులు అక్కడితో ఆగిపోవడంతో అధికారుల నిర్లిప్తతపై ఈ ఏడాది సెప్టెంబరు 29న 'పనులు పడక.. అధికారులు చూడక..' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. తొలుత రక్షణ గోడ పక్కనే ఓపెన్ డ్రెయిన్ పూర్తి చేయాల్సి ఉండటంతో.. ఆ దిశగా పనులు ప్రారంభించారు. మధురానగర్ రైల్వేస్టేషన్ నుంచి ముదిరాజ్ కల్యాణ మండపం వరకు రైల్వేట్రాక్ వెంబడి రక్షణ గోడ నిర్మించాల్సి ఉంది. దీనికి ఆనుకునే ఓపెన్ డ్రెయిన్ నిర్మించి, వర్షపు నీటిని రైవస్ కాలువలోకి మళ్లించేందుకు రంగం సిద్ధం చేశారు. గతంలో ఉన్న ఓపెన్ డ్రెయిన్ కూలిపోగా.. తాజాగా అక్కడ కాంక్రీట్‌తో డ్రెయిన్ నిర్మిస్తున్నారు. ఇది పూర్తయితే బీమ్‌లపై రక్షణగోడ పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

ప్రతిపాదిత స్థలంలో ఏర్పాట్లు ఇలా..

పనులు పడక.. అధికారులు చూడక..
సెప్టెంబరు 29న 'ఈనాడు' ప్రచురించిన కథనం

ఓపెన్ డ్రెయిన్ పనులు ప్రారంభం

డివిజన్	29 (మధురానగర్)
జనాభా సంఖ్య	60 వేల మంది
కల్యాణమండపం రోడ్డులో రాకపోకలు	1500 మంది
ద్విచక్ర వాహనాలు	500

పోలీస్ కేంద్రం ఇక్కడే...

ముదిరాజ్ కల్యాణ మండపాన్ని మధురానగర్ వాసులకు పోలింగ్ కేంద్రంగా వినియోగిస్తారు. గత ఎన్నికల సమయంలో ఇక్కడ తాత్కాలికంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వచ్చే ఏడాది నగరపాలకసంస్థ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ లోగా గోడ నిర్మాణం పూర్తి చేస్తే ప్రమాదాలు జరగకుండా చూడవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తొలగించిన ఇళ్లకు ప్రత్యామ్నాయం

మధురానగర్, న్యూస్‌టుడే : ప్రజలకు భద్రత కల్పించడంలో అలసత్వం లేకుండా తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల వర్షాలకు 1వ గుణదల మురళీనగర్ కాలువగట్టుపై ధ్వంసమైన నివాసాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కొన్ని ఇళ్లు రైవస్ కాలువలోకి జారిపోగా.. వాటిని పరిశీలించారు. ప్రజల దీర్ఘకాలిక భద్రతను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కాలువగట్ల పటిష్టతలో భాగంగా ప్రస్తుత ప్రమాదాన్ని నివారించటమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. కాలువగట్టుపై ఉన్న మట్టి గుల్లబారటంతో ఇళ్ల గోడలు పగుళ్లిచ్చి పడిపోతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని కలెక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన స్పందించారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను తొలగించి వారికి కొత్త ఇళ్లను కేటాయిస్తామన్నారు. ప్రజలు కూడా ఇదే కోరుకుంటున్నారని ఉమా పేర్కొన్నారు.

డిసెంబరు 14న ఫిల్మ్ ఫెస్టివల్

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 14న నగరంలో ఆంధ్రప్రదేశ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లిపెద్ది రవళి అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించి.. గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత, ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అంబికా కృష్ణ, సినీ నిర్మాత, ఆంధ్రప్రదేశ్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు అంబటి మోహన్ కృష్ణ, సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు పాలూరి శేషమాంబ, డాక్టర్ పద్మిని నాగులపల్లి పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి మౌలానా..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

★ కండ్రికలోని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్‌మీరా ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. విద్యాసంస్కరణలతో ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులను చేశారని పేర్కొన్నారు. సభ్యులు సాజిద్ అలీ, కరీమ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

★ ఆంధ్రప్రభ కాలనీలోని వైకాపా కార్యాలయంలో మౌలానా చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

★ ఆంధ్రరత్నభవన్‌లో కాంగ్రెస్ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఉమా, గౌస్ బాషా తదితరుల నివాళి

ఆంధ్రరత్నభవన్‌లో కాంగ్రెస్ నాయకులు

ఆంధ్రప్రభ కాలనీలో..

కండ్రికలో నాగుల్‌మీరా తదితరులు

మర్యాదపూర్వక కలయిక

గాంధీనగర్, న్యూస్‌టుడే : భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ బాషాను అమరావతి బీసీ ఐకాస అధ్యక్షుడు బోను హరిబాబు నేతృత్వంలో నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. ఐకాస నాయకులు బీవీఎన్ మూర్తి, ప్రసాద్, ఇంతియాజ్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

బాషాను సత్కరిస్తున్న నాయకులు

దోమల నివారణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : దోమలను లార్వా దశలో నిర్మూలించేందుకు వీలుగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లోని వర్షపునీటి కుంటల్లో గంబూషియా చేపలు వదులుతున్నట్లు నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య కామేశ్వరరావు అన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేట ప్రాంతంలోని పలు ఇళ్ల మధ్య నీటి గుంతల్లో చేపలను మంగళవారం వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నిర్మూలనకు నిత్యం యాంటీ లార్వాల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దోమలు పెరగకుండా కాలువల్లో ఎంఎల్ ఆయిల్ పిచికారీ చేస్తున్నామని, ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామిక యూనిట్లకు ప్రోత్సాహం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘాల మహిళలు రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ వంటి పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం అజిత్‌సింగ్‌నగర్ వాంబేకాలనీలోని ఎక్సెల్ ప్లాంట్‌లో ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు సీఎం చంద్రబాబు కనిగిరి నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. స్థానికంగా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ యూనిట్లతో పాటు అంతర్గత రహదారులు, డ్రైనేజీ, నీటి సరఫరా వ్యవస్థ, వాహనాల పార్కింగ్ తదితర వసతులు సమకూరతాయని తెలిపారు. విజయవాడ అర్బన్ క్లస్టర్‌లో కీలక ప్రాంతంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు రావడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు. పక్కన కలెక్టర్ లక్ష్మీశ

ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలని ఆకాంక్షించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. రూ.13.78 కోట్లతో ఇక్కడ ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇక్కడ పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్లు స్థాపించి.. తమ కాళ్లపై తాము నిలబడడమే కాకుండా పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు, యువత ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. నాగవంశం సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, కార్పొరేటర్ దుర్గ, జిల్లా పరిశ్రమల శాఖాధికారి మధు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జి.జ్యోతి పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ కిషోర్‌బాబు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు అన్నారు. సీపీ రాజశేఖరబాబు, ట్రాఫిక్ డీసీపీ షరీన్‌బేగం ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక చైతన్య కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు వివరించారు. శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవింగ్ చేయరాదన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.వి.ఎన్.కుమార్, కిషోర్, రాజేష్, అశోక్, సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెత్త బండి వచ్చిందో.. ఆగిపోవాల్సిందే..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నగరంలోని మ్యూజియం రోడ్డులోని చెత్త సేకరణ కేంద్రం (లోడర్ పాయింట్) వాహన చోదకులకు చుక్కలు చూపిస్తోంది. ఉదయం వేళల్లో దుకాణాలు, నివాసాల నుంచి సేకరించిన వ్యర్థాలను ఈ లోడర్ పాయింట్ వద్దకు తీసుకువస్తారు. ఉదయం 11 గంటల సమయంలో అక్కడి నుంచి వాహనం ద్వారా చెత్తను తరలిస్తారు. కీలకమైన రహదారి కావడంతో ఇటుగా నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. లోడర్ పాయింట్ ఏర్పాటుతో ఇరుకుగా మారింది. ఒకేసారి రెండు కార్లు ఎదురుపడితే తప్పుకోలేని పరిస్థితి. ఖాళీ లేక ముందుకు వెళ్లలేక.. వెనక్కి రాలేక వాహనాలు ఆగిపోవాల్సిందే. మంగళవారం ఉదయం ఇదే పరిస్థితి నెలకొంది. ఒకే సమయంలో పలు కార్లు ఎదురెదురుగా రావడంతో ఇతర వాహనాలు నిలిచిపోయాయి. దాదాపు 20 నిమిషాల తర్వాత పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. కొందరు ప్రత్యామ్నాయ రహదారులను ఆశ్రయించారు. ఇక్కడ డంపింగ్ వాహనాన్ని రోడ్డు అంచుల్లో నిలిపేందుకు హాకర్లు అడ్డుగా ఉండడంతో.. లోడర్ పాయింట్ వద్దే చెత్త తరలించే వాహనాన్ని నిలుపుతున్నారు. దీంతో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతోందని స్థానికులు అంటున్నారు. రోడ్డు అంచుల్లో నిలిపి, చెత్తను సేకరిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తవని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్త వాహనం నిలపడంతో నెమ్మదిగా వెళుతున్న వాహనాలు

లోడర్ పాయింట్ వద్ద పరిస్థితి..

బీసెంట్ రోడ్డులో హాకర్ల బాహాబాహీ

తోపుడు బళ్లు పెట్టే విషయమై ఘర్షణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బీసెంట్ రోడ్డులో తోపుడు బళ్లు పెట్టే విషయమై సోమవారం రాత్రి రెండు వర్గాలు ఘర్షణ పడ్డారు. ఒక పక్క దిల్లీ బాంబు పేలుళ్ల నేపథ్యంలో నగరంలో రెడ్ ఎలర్ట్ కొనసాగుతుండగా.. ఇక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో వ్యాపారులు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరకొట్టారు. వివరాల్లోకి వెళితే.. బీసెంట్ రోడ్డు రామాలయం వద్ద మూడు రోజుల క్రితం ఒక మహిళ కొత్తగా మూడు తోపుడు బళ్లు తీసుకువచ్చి పెట్టారు. అక్కడే ఎప్పటి నుంచో వ్యాపారాలు చేసుకుంటున్న పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళ పెట్టిన బళ్లకు పోటీగా.. మరో మూడింటిని తీసుకువచ్చారు. రాత్రి 9 గంటల సమయంలో ఇరు వర్గాలు తెచ్చిన తోపుడు బళ్లపై సరకులు పెట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేశారు. వారి ఎదుటే ఇరువర్గాలు బాహాబాహీకి దిగడంతో.. మరింత మంది పోలీసులు వచ్చి, అందరినీ పంపించివేశారు. అర్ధరాత్రి సమయంలో మళ్లీ వచ్చి బళ్లపై సరకులు పెడుతుండగా.. పోలీసులు జోక్యం చేసుకుని 6 తోపుడు బళ్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇరువర్గాలను విచారిస్తున్న పోలీసులు

పరస్పర ఫిర్యాదులతో కేసులు

ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఇచ్చిన ఫిర్యాదులపై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. అయోధ్యనగర్‌కు చెందిన సత్య అనే మహిళ.. తనను వ్యాపారం చేయనీయకుండా ఉల్లి ప్రసాద్, బెవర శ్రీను, బెవర దుర్గ, బెవర వంశీ, బెవర రాంబాబు, విక్రం రమేష్ మరికొందరు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. డబ్బులు చెల్లిస్తేనే వ్యాపారం చేయనిస్తామని.. లేకపోతే ఏమైనా చేస్తామని బెదిరించారని పేర్కొన్నారు. కాగా దావుబుచ్చయ్య కాలనీకి చెందిన బెవర సుధ తనను బీసెంట్‌రోడ్డు రామాలయం వద్ద వ్యాపారం చేయనీయకుండా సత్య, మున్నా, బాబి, కిషోర్, రవి, మరికొందరు అడ్డుకుంటున్నారని.. చంపుతామని బెదిరిస్తున్నారని గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలతో స్థానిక వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

జ్ఞానంతోనే ఆలోచనా శక్తి

మాచవరం, న్యూస్‌టుడే : అక్షరాస్యత అంటే అక్షర జ్ఞానం మాత్రమే కాదని, ఆలోచించే శక్తి అని మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి ఎన్.జాన్ సుకుమార్ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జ్ఞానాన్ని సమాజ సేవలో ఉపయోగించి, ఇతరులను చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు అజ్ఞానాన్ని తొలగించి, సమాజంలో సానుకూల మార్పునకు దోహదపడాలని కోరారు. విలువలతో కూడిన జ్ఞానాన్ని అలవరుచుకోవాలని సూచించారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

'చిత్తూరు కలెక్టర్ పరుషంగా మాట్లాడడం తగదు'

గాంధీనగర్, న్యూస్‌టుడే : చిత్తూరు జిల్లాలో పాత్రికేయుడిని అక్కడి కలెక్టర్ పరుషంగా మాట్లాడడం తగదని ఐజేయూ సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక ఉద్యోగి పాత్రికేయుడిపై ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ అసభ్యకరంగా మాట్లాడడం దారుణమన్నారు. ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, షేక్ బాబు, కె.అజయ్‌కుమార్, దాసరి నాగరాజు తదితరులతో కలిసి డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను కలిశారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని వినతి పత్రం సమర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. విజయవాడ మధ్య నగర సంఘం మహాసభలు మంగళవారం ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యాయి. సభలో వారు మాట్లాడుతూ.. నగరంలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్ల సమస్యలపై సంఘం పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. వారికి ఎలాంటి సమస్య తలెత్తినా.. ఐక్యంగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. పని గంటలు పెంచడాన్ని సీఐటీయూ వ్యతిరేకిస్తోందన్నారు. హాకర్స్, భవన నిర్మాణ, దుకాణ ఉద్యోగులు, ముఠా, మున్సిపల్, ఆటో, కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. స్కీం వర్కర్లకు పథకాలు అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. తొలుత సంఘం జెండాను నగరాధ్యక్షుడు కె.దుర్గారావు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, సీతారాములు, సుబ్బారావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఎగురవేస్తున్న సంఘం సభ్యులు

'విశాఖ భాగస్వామ్య సదస్సు ఎజెండా మార్చాలి'

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక): విశాఖ భాగస్వామ్య సదస్సు ఎజెండా మార్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం బాలోత్సవ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ సీఐఐ సదస్సులో కార్మికుల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి కల్పన హామీల గురించి లేదని, వీటిని ఎజెండాలో చేర్చి ప్రత్యేక సెషన్ నిర్వహించాలని కోరారు. పౌరసత్వంతో ఓటు హక్కును ముడి పెట్టరాదని తెదేపా ప్రకటించి.. ఇప్పుడు దానికి విరుద్ధంగా మాట్లాడుతోందన్నారు. ఎస్ఐఆర్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, వైఎస్సార్‌సీపీ తన వైఖరిని వెల్లడించాలని పేర్కొన్నారు. మొంథా తుపానుకు సంబంధించి కేంద్రం రూ.1000 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించడంతో పాటు ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రారంభించాలని కోరారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన పథకం వల్ల ప్రైవేటు బీమా కంపెనీలకు లబ్ధి చేకూరుతుందన్నారు. తెదేపా వాగ్దానం మేరకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటి స్థలాన్ని కేటాయించాలని సూచించారు. కల్తీ మద్యాన్ని ప్రభుత్వం అరికట్టి, బెల్టు షాపులను మూసేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వివాదాలు, భూ సమస్యల్లో ఎమ్మెల్యేల జోక్యాన్ని ప్రభుత్వం నివారించాలని, . విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించుకుని ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలన్నారు. నాయకులు వై.వెంకటేశ్వరరావు, ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

యోగా పోటీలకు వర్సిటీ జట్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన వర్సిటీ స్త్రీ, పురుషుల యోగా జట్ల ఎంపిక పోటీలో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపిక పోటీలో మెరుగైన ప్రతిభ చూపిన ఏడుగురు మహిళలు, ఏడుగురు పురుషులను వర్సిటీ జట్లకు ఎంపిక చేశామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికరెడ్డి అభినందిస్తూ.. అంతర్ వర్సిటీ పోటీల్లో కూడా క్రమశిక్షణతో మంచి ప్రతిభ కనబరచి డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలని సూచించారు.

శరవేగంగా రహదారుల నిర్మాణం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : స్థానిక 23వ డివిజన్, సూర్యారావుపేటలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. మంగళవారం సూర్యారావుపేట వెంకటరత్నం వీధిలో రూ.39.2 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. బొండా ఉమామహేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి డివిజన్ అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుత్తేదారు బాలాజీ, సచివాలయ కార్యదర్శి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బాలస్వామి

26వ డివిజన్‌లో..

చుట్టుగుంట, న్యూస్‌టుడే : స్థానిక 26వ డివిజన్‌లోని అనుమోలు శేషగిరిరావు వీధిలోని రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం తెదేపా డివిజన్ ఇన్‌ఛార్జి వల్లభనేని సతీష్, అధ్యక్షుడు తోట పాండు పరిశీలించారు. ఈ నెల 8వ తేదీన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. పటేల్ రోడ్డు నుంచి రైవస్ కాలువ గట్టు వరకు వీధిని పునర్నిర్మిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారు సూచించారు.

(c) eenadu

అత్తానికి 60

సాధారణంగా అరటి గెలలో అత్తానికి (పెడకు) 14 నుంచి 18 వరకు కాయలు దిగుతుంటాయి. గొలుగొండ మండలం లింగంపేటలో రైతు సాయికిరణ్ తోటలో కాసిన అరటి గెలలో ఓ అత్తానికి 60 కాయలు ఉన్నాయి. అరటి చెట్లలో కొన్నింటికి గెలలు దిగినప్పుడు రెండు, మూడు అత్తాలు ఒకటిగా కలిసిపోవడంతో ఇలా జరుగుతుందని విశ్రాంత ఉద్యానాధికారి రమేష్ చెప్పారు.

– న్యూస్‌టుడే, గొలుగొండ

డే పాస్ గడువు 24 గంటలకు పెంపు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విశాఖపట్నం, విజయవాడ తదితర పట్టణాల్లో అమలులో ఉన్న ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ (డే పాస్) గడువును 24 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిణి **ప్రవీణ** తెలిపారు. అనకాపల్లి ఆర్టీసీ డిపోలోని కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ.. పట్టణాల్లో పర్యాటకులు, సాధారణ ప్రయాణికులు ఈ టికెట్ తీసుకున్న సమయం నుంచి మరుసటి రోజు అదే సమయం వరకు నగర పరిధిలో ప్రయాణించవచ్చన్నారు. గతంలో ఈ టికెట్‌ను ఏ సమయంలో తీసుకున్నా.. రాత్రి 11.59 గంటల వరకే చెల్లుబాటు అయ్యేదని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్ల వద్ద, బస్ స్టేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

తగ్గనున్న ఉష్ణోగ్రతలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: రాబోయే అయిదు రోజులు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు తెలిపారు. పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు 31.8 సెల్సియస్ డిగ్రీల నుంచి 30.8, రాత్రి అత్యధిక ఉష్ణోగ్రతలు 22.8 నుంచి 21.6 డిగ్రీలకు తగ్గుతుందన్నారు.

మీ బ్యాంకు ఖాతా భద్రమేనా?

★ లావాదేవీలపై ఓ కన్నేయండి
★ ఎవరికీ వివరాలు, ఓటీపీలు చెప్పొద్దు
★ చెబితే సైబర్ నేరాలకు సహకరించనట్లే!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు విడతల వారీగా రూ.16 లక్షలు కాజేశారు. ఖాతాలో నగదు నిల్వలు నిండుకున్నాక బాధితుడు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. అతడి ఖాతా నుంచి వేర్వేరు ఖాతాలకు నగదు బదిలీ అయినట్లు కేసు దర్యాప్తులో తేలింది. సంబంధిత వ్యక్తులను విచారించే వరకు ఆ విషయం వారిలో కొందరికి తెలియకపోవడం గమనార్హం. ఆ ఖాతాల్లోని నగదును సైబర్ నేరగాళ్లు విదేశీ కరెన్సీగా మార్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతా నంబర్లు ఇచ్చి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న పది మందిని విశాఖ సైబర్ క్రైం పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. తెలంగాణలో 84 మందిని అదుపులోకి తీసుకోగా.. ఏపీకి చెందిన వారు తమ బ్యాంకు ఖాతాలిచ్చారని తేలడంతో ఆరా తీస్తున్నారు.

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతా నంబర్లు ఇచ్చి పరోక్షంగా సహకరిస్తున్న వారిపై పోలీసులు నిఘా పెట్టారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటివరకు 105 కేసులు నమోదయ్యాయి. పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి నగదు కాజేస్తున్నారు. పోలీసుల విచారణలో ఎలాంటి సంబంధం లేని వ్యక్తుల ఖాతాల నుంచి నగదు లావాదేవీలు జరుగుతున్నట్లు తేలింది. ఇలా చాలామంది సైబర్ కేసుల్లో ఇరుక్కుని పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

ముందుగా ఎంచుకున్న బ్యాంకు ఖాతాలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు సైబర్ నేరగాళ్లు వేర్వేరు వ్యక్తుల ఖాతాల నుంచి నగదు జమ చేస్తున్నారు. 'మీకు నగదు వచ్చిందా' అంటూ ఫోన్ చేస్తున్నారు. 'వచ్చింది. మీరు ఎవరు' అని అడిగితే 'లాటరీలో మీ నంబరు తగిలింది. మీ ఖాతాకు జమ చేశాం. ఓటీపీ చెప్పమ'ని అడుగుతారు. వారి మాటలు విని ఓటీపీ చెబితే అంతే సంగతులు. సంబంధిత ఖాతాల నుంచి లావాదేవీలు చేసేందుకు సైబర్ నేరగాళ్లకు అవకాశం ఇచ్చినట్లవుతుంది.

చాలా కాలంగా వినియోగంలో లేని బ్యాంకు ఖాతాలను ఎంచుకుని నగదు లావాదేవీలు చేయడం చేస్తున్నారు. దీనికి కొంతమంది బ్యాంకు సిబ్బంది సహకారం అందిస్తున్నట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. కొంతమంది ఉద్దేశపూర్వంగానే బ్యాంకు ఖాతా నంబర్లు ఇస్తూ లావాదేవీల్లో కొంత కమీషన్ తీసుకుంటున్నట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. సైబర్ నేరగాళ్లు విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో ఉంటూ ఇక్కడున్న బ్యాంకు ఖాతాల ద్వారా స్థానికంగా ఉన్న వారిని మోసం చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.

సహకరిస్తున్న వారిపై చర్యలు: ఇటీవల జిల్లాలో సైబర్ నేరాలపై విచారణ చేయగా బ్యాంకు ఖాతా వివరాలను కొంతమంది అవగాహన లేకుండా ఇస్తున్నట్లు గుర్తించాం. ఖాతా వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వకూడదు. ఒకవేళ అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తెలిసి మిన్నకుండిపోతే సైబర్ నేరగాళ్లను ప్రోత్సహించినట్లే అవుతుంది. ఇలా చేసే వారిపై చర్యలు తీసుకుంటాం. సైబర్ మోసాలకు సంబంధించి 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. – **తుహిన్‌సిన్హా, ఎస్పీ**

అతివల్లో ప్రజ్ఞ.. అన్నింటా ప్రగతి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పొదుపు మహిళలు డిజిటల్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. వర్చువల్‌గా సమావేశమయ్యేందుకు 'ప్రజ్ఞ' యాప్ వేదికగా నిలుస్తోంది. ప్రగతి బాటలో సాగుతూ అవగాహన పెంపొందించుకునేందుకు దోహదపడుతోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక గ్రూపు మహిళల కోసం 'మన మిత్ర' ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. వీరంతా 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'తో అనుసంధానమై పలు విషయాలపై పట్టు సాధిస్తున్నారు.

ప్రజ్ఞ యాప్‌తో ఫోన్లో వీడియోలు తిలకిస్తున్న మహిళలు

నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక సంఘాల్లో 2,680 పొదుపు సంఘాలు ఉండగా.. 28 వేల మంది సభ్యులు ఉన్నారు. వీరంతా ఇప్పటికే వాట్సాప్ సేవలు పొందడంతోపాటు ఓటీపీతో లాగిన్ అయ్యే ప్రజ్ఞ ద్వారా ఏఐ సాంకేతికతతో కూడిన వీడియోలను వీక్షిస్తున్నారు. వ్యాపార అభివృద్ధి చిట్కాలు, ఆన్‌లైన్లో సమావేశాల నిర్వహణ, సైబర్ మోసాలను గుర్తించడం, వాటిని అధిగమించడం, డిజిటల్ లావాదేవీల నిర్వహణ, మెప్మా ఉత్పత్తుల ఆన్‌లైన్ ట్రేడింగ్ తదితర విషయాలను తెలుసుకుంటున్నారు. చివరిగా వీటన్నింటిపై ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పే సభ్యులు ప్రశంసాపత్రాలు అందుకుంటున్నారని మెప్మా పీడీ సరోజిని పేర్కొన్నారు.

★ 'మన మిత్ర'లో హాయ్ అని మెసేజ్ పెడితే వాట్సాప్ సేవలతో సంబంధిత శాఖల సమస్త సమాచారం కనిపిస్తుంది. పొదుపు మహిళలంతా ఇప్పటికే ఈ సేవలు పొందుతున్నారు. ఈ క్రమంలోనే ప్రజ్ఞ అకాడమీ సేవలు చేరువవుతున్నాయి. సభ్యులకు వచ్చే ఓటీపీల ద్వారా ఈ యాప్ ఓపెన్ అవుతుంది. పది మంది చొప్పున మహిళలు వర్చువల్ శిక్షణలో పాల్గొంటున్నారు. ఇందులో ప్రదర్శితమయ్యే పది వీడియోల ద్వారా అవగాహన పెంపొందించుకుంటున్నారు.

కుటుంబానికో పారిశ్రామికవేత్త

గూగుల్ రాకతో పక్క రాష్ట్రాలకు అసూయ
జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర

ఈనాడు డిజిటల్, అనకాపల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. జగన్ జమానాలో పారిశ్రామికవేత్తలు భయపడి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదన్నారు. తద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కుపోయాయన్నారు. అచ్యుతాపురం సెజ్‌లో యోకోహోమా టైర్ల తయారీ పరిశ్రమ వద్ద సెజ్, నాన్‌సెజ్ పరిధిలో సీఎం చంద్రబాబు వర్చువల్‌గా మూడు పరిశ్రమలను ప్రారంభించి, ఆరు పరిశ్రమలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. మంత్రి రవీంద మాట్లాడుతూ పలు జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, పోర్టులు, విమానాశ్రయాలు, రహదారుల అభివృద్ధి, అనుసంధానం చేస్తూ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

★ అనకాపల్లి జిల్లాను పరిశ్రమల కేంద్రంగా మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు హోం మంత్రి అనిత చెప్పారు. యోకోహోమా పరిశ్రమలో మహిళలకే సింహభాగం ఉపాధి కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా దిల్లీ పేలుళ్ల మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కలెక్టర్ విజయకృష్ణన్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, యోకోహోమా ప్లాంట్ హెడ్ ప్రహ్లాదరెడ్డి, కృష్ణంరాజు, లారస్ హెచ్‌ఆర్ జీఎం నర్సింగరావు, యాక్షన్ షూ కంపెనీ ఛైర్మన్ ఎన్‌కే అగర్వాల్, బయోఫోర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు ఉదయశెట్టి, స్టైరెక్స్ లైఫ్ సైన్స్ కంపెనీ గ్రూప్ డైరెక్టర్ కేవీమోహనరావు, నాయకులు రత్నాకర్, రంగనాయకులు పాల్గొన్నారు.

పేలుళ్ల మృతులకు సంతాపంగా మౌనం పాటిస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, అనిత, ఎమ్మెల్యే విజయకుమార్, కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో ఆయిషా, ప్రహ్లాదరెడ్డి, ఎన్‌కే అగర్వాల్

1650 మందికి ఉద్యోగావకాశాలు : అయ్యన్న

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెం మండలాన్ని పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు చెప్పారు. జి.కోడూరు రెవెన్యూ సర్వే నంబరు 737లో రూ.1234 కోట్లతో ఏర్పాటు కానున్న ఎంఎస్ఎంఈ పార్కుకు సీఎం చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. 150 ఎకరాల్లో ఏర్పాటయ్యే డోజ్‌కో పరిశ్రమలో 1,650 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. నియామకాల్లో నిర్వాసితుల తర్వాత మాకవరపాలెం మండలానికి చెందిన వారికి అవకాశం ఇవ్వాలని అధికారులకు సూచించారు. 410 ఎకరాల్లో పారిశ్రామికవాడ ఏర్పాటు కానుందని, మొదటి దశలో 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేస్తారన్నారు. భూములన్నీ ప్రభుత్వానికి చెందినవి అయినప్పటికీ దశాబ్దాలుగా సాగు చేస్తున్న రైతులకు అన్యాయం జరగకుండా ధరలో సగం చెల్లించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించినట్లు తెలిపారు. శెట్టిపాలెం వద్ద ప్రారంభం కానున్న కాఫీపొడి పరిశ్రమలో 500 మంది మహిళలకు ఉద్యోగాలొస్తాయన్నారు. ఏలేరు కాలువ వంతెన నుంచి దుంగలవానిపాలెం శివారు జడ్.గంగవరం వరకు తాళ్లపాలెం రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మాకవరపాలెం మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఏర్పాటైన సభలో మాట్లాడుతూ.. మహిళా మార్టు ద్వారా 22 నెలల్లో రూ.14.32 లక్షల లాభం రావడం సంతోషకరమన్నారు. డోజ్‌కో పరిశ్రమ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్డీవో రమణ, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో ఛాయాసుధ తదితరులు పాల్గొన్నారు.

యరకన్నపాలెం సభలో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

పేట నుంచి సైకిల్ ర్యాలీకి శ్రీకారం నేడు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీ పోలీసులు చేపట్టనున్నారు. అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో బుధవారం నుంచి 25 రోజులపాటు ఈ ర్యాలీ సాగనుంది. యాత్రలో మాదక ద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరిస్తారు. ఈ యాత్రకు పాయకరావుపేట నుంచి శ్రీకారం చుట్టనున్నారు. హోంమంత్రి అనిత ర్యాలీని ప్రారంభిస్తారు. కలెక్టర్ విజయ్‌కృష్ణన్, డీఐజీ గోపీనాథ్, ఎస్పీ తుహిన్‌సిన్హా హాజరుకానున్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ర్యాలీ ముగియనుంది.

TSR & TBK DEGREE & PG COLLEGE
(Affiliated to Andhra University, Recognised by APSCHE, Approved by UGC & AICTE)
D.NO. 27-1-235/1, MANGO GROVE, SRINAGAR, GAJUWAKA, VISAKHAPATNAM -530026
FEW SEATS ARE AVAILABLE IN PG & UG COURSES FOR 2025-26
PG COURSES
M.Sc.
M.Sc. Computer Science
M.Sc. Analytical Chemistry
M.Sc. Organic Chemistry
M.Sc. Microbiology
APPGCET - 2025 & WITHOUT APPGCET ARE ALSO ELIGIBLE
UG COURSES
BBA BCA
B.Com Computers
B.Sc Chemistry, Microbiology, Artifical Intelligence, Computer Science, Data Science, Quantam Technology, Bio-Technology
FOR SPOT ADMISSIONS CONTACT 9346434347, 9000451803

చలితో చిన్నారులకు చేటు

నేటి నుంచి ఇంటింటా న్యుమోనియా పరీక్షలు

అనకాపల్లి పట్టణం, నర్సీపట్నం, న్యూస్‌టుడే

» అనకాపల్లికి చెందిన 11 ఏళ్ల బాలుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడు. నడుస్తుంటే ఆయాసం వస్తోంది. మందులు వాడి తల్లిదండ్రులు మిన్నకుండిపోయారు. కొద్ది రోజులకు జ్వరం రావడంతో ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షించగా న్యుమోనియా అని తేలింది.

» కశింకోటకు చెందిన ఓ వ్యక్తి సిగరెట్లు ఎక్కువగా కాలుస్తున్నాడు. ఇతనికి తరచూ దగ్గు వస్తుండేది. నిర్లక్ష్యం చేయడంతో ఉపిరితిత్తులు దెబ్బతిని న్యుమోనియా బారిన పడ్డాడు. మార్టూరుకు చెందిన మహిళకు న్యుమోనియా సోకింది. క్రషర్ బుగ్గి, వాతావరణ కాలుష్యంతో పలువురు అనారోగ్యానికి గురవుతున్నారని పరిశీలనలో తేలింది.

పీహెచ్‌సీ వైద్యులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వీరజ్యోతి

▸▸ చలికాలంలో చిన్నారులు తరచూ జలుబు, దగ్గుతో బాధపడుతుంటారు. శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుంటారు. ఈ సీజన్‌లో అప్రమత్తంగా లేకుంటే చిన్నారులు న్యుమోనియా గురయ్యే ప్రమాదముంది. గతేడాది జిల్లాలో 160 మంది ఈ వ్యాధి బారినపడ్డారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల్లో రోజూ 30 నుంచి 40 మంది తీవ్రమైన దగ్గు, ఆయాసం, ఊరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారే ఉంటున్నారు. ఈ వ్యాధి చిన్నారుల్లో అధికమవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ ఏడాది నవంబరు 12 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు సర్వే చేపట్టి రోగులను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

▸▸ జిల్లాలో 1,20,534 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారు. ఆరు నెలలు, 14 నెలలు, తొమ్మిదేళ్లలోపు వయసున్న చిన్నారులకు ఉచితంగా టీకాలు వేస్తారు. నేటి నుంచి ఇంటింటా సర్వే ప్రారంభంకానుంది. 1,467 మంది ఆశా కార్యకర్తలు ఒక్కొక్కరు తమ పరిధిలోని 1000 నుంచి 1500 ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించనున్నారు. శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్న చిన్నారులుంటే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తారని డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి చెప్పారు.

▸▸ కొవిడ్ అనంతరం చాలా మందిలో ఊపిరితిత్తుల సమస్యలు పెరుగుతున్నాయి. ఇది టీబీ, న్యుమోనియాకు దారితీస్తోంది. దగ్గు, ఆయాసం, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్యం అందించేలా ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మందులను అందుబాటులో ఉంచుతున్నాం. 50 ఏళ్లు దాటిన వారంతా ఈ టీకాలు వేయించుకుంటే మేలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌దేవ్ పేర్కొన్నారు.

కథల పోటీల విజేతలు వీరే...

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెలుగు భాషా పరిరక్షణ సమితి వార్షికోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యువతీ, యువకులకు కథల పోటీలు నిర్వహించారు. విజేతల వివరాలను సమితి సమన్వయకర్త రామ్మోహనరావు, సహ సమన్వయకర్త రంగబాబు ప్రకటించారు. అంజనా సాత్విక (విశాఖ) - ప్రథమ, ఎ.అశ్రితరెడ్డి (హైదరాబాద్)- ద్వితీయ, ఎం.శర్వాణి (విశాఖ)- తృతీయ బహుమతులు సాధించారు. జె.మోహన వెంకట హరిణి (అనకాపల్లి), కె.సంజన (నూజివీడు), పి.వి.ఎ.వర్ధన్‌వర్మ (కాకినాడ)కు ప్రోత్సాహక బహుమతులు లభించాయి. అనకాపల్లికి చెందిన కె.నివాస్, ఎ.దినేష్ ప్రశంసాపత్రాలు ఈ నెల 18న అందజేయనున్నారు.

'తమలపాకు' పరిహారంలో అనర్హులు

జాబితాలపై ఫిర్యాదుల వెల్లువ

పాయకరావుపేట, న్యూస్‌టుడే

మొంథా తుపాను పరిహారం జాబితాల్లో అనర్హులు చొరబడ్డారు. తమలపాకు సాగు చేయకపోయినా కౌలు రైతులుగా పేర్లు నమోదు చేసుకున్నారు. నష్టపోయిన వారితోపాటు భూములు లేకున్నా, తోటలు లేకున్నా పేర్లు రాయించుకున్నారు. గత నెలలో పంజా విసిరిన మొంథా తుపాను ధాటికి అన్నదాతకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఊహించిన స్థాయిలో తుపాను ప్రభావం లేకపోవడంతో కొద్దిపాటి నష్టాలతో రైతులు గట్టెక్కారు.

★ పాయకరావుపేట మండలం కొత్తూరు, మాసాహెబ్‌పేట, సత్యవరం, మంగవరం తదితర గ్రామాల పరిధిలో అక్కడక్కడ ముదురు తమలపాకు తోటలు నేలకూలాయి. ఉద్యాన శాఖ అంచనా మేరకు సుమారు 140 ఎకరాల్లో తోటలు దెబ్బతిన్నాయని, 555 మందికి రైతులకు నష్టం వాటిల్లినట్లు జాబితాలు సిద్ధం చేశారు. తొలివిడతలో చేపట్టిన సర్వేలో విస్తీర్ణం తక్కువే. రైతులూ తక్కువగానే ఉన్నారు. కొంతమంది స్వార్థం వాస్తవంగా నష్టపోయిన వారికి చేటు చేస్తోంది.

నేలకొరిగిన తమలపాకు తోట

మాసాహెబ్‌పేట, సత్యవరం గ్రామాల్లో అనర్హుల పేర్లు జాబితాల్లోకి ఎక్కాయి. ఇసుక తిన్నెలు, తోటలు లేకుండానే ఉన్నట్లుగా రాయించుకున్నారు. ఈ రెండు గ్రామాల పరిధిలో 40 మందికిపైగా అనర్హులు ఉంటారని కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. మాసాహెబ్‌పేట గ్రామంలో జాబితాలో పేర్లను ఫ్లెక్సీలు వేసి ప్రదర్శించారు. దీంతో అనర్హుల గుట్టు బయటపడింది.

ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో మరోసారి సర్వే చేయాలని ఆదేశాలొచ్చాయి. ఉద్యానశాఖ సిబ్బంది మంగళవారం నుంచి తోటల పరిశీలన చేపట్టారు. మొక్కుబడిగా సర్వే చేయడంతోనే అనర్హుల పేర్లు జాబితాల్లోకి వచ్చాయన్న ఆరోపణలున్నాయి. ఉద్యానాధికారిణి సాయిప్రియ మాట్లాడుతూ.. మరోసారి గ్రామాల్లో సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

సభాపతి అయ్యన్న దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న నేటివ్ అరకు కాఫీ సీఎండీ వర్మ

వేడుక ఏదైనా అరకు కాఫీ వాడండి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మన అరకు కాఫీని అన్ని వేడుకల్లోనూ వినియోగించాలని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. నర్సీపట్నం మండలంలోని బలిఘట్టంలో స్వయం సహాయక సంఘానికి ప్రభుత్వం మంజూరు చేసిన అరకు కాఫీ స్టాల్‌ను మంగళవారం స్వయంగా ప్రారంభించారు. మన ప్రాంతంలో పండే కాఫీని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐటీలాంటి సంస్థల్లో పనిచేస్తున్న వారితో పాటు అక్కడి విమానాశ్రయంలో అరకు కాఫీ స్టాల్‌ను చూసినట్టు చెప్పారు. అనంతరం సతీమణి పద్మావతితో కలిసి కాఫీ రుచి చూశారు. ఫిల్టర్ కాఫీ ప్యాకెట్టు, తయారీ పరికరాలను కొనుగోలు చేశారు. నర్సీపట్నం మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆదిలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ, జనసేన ఇన్‌ఛార్జి సూర్యచంద్ర, కౌన్సిలర్ రాజేష్, నేటివ్ అరకు కాఫీ సీఎండీ వర్మ, డైరెక్టర్ అనూష, వెలుగు డీపీఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో ప్రధాన 'భూమి'క!

★ ఎంఎస్‌ఎంఈ పార్కులకు స్థలాలు ★ యువతకు అవకాశాలెన్నో ★ ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు

ఈనాడు, విశాఖపట్నం

నిరుద్యోగ సమస్యను తీర్చడంతో పాటు ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దశల వారీగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) పార్కులు, ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్‌ఎఫ్‌సీ)లను అభివృద్ధి చేయనున్నారు.

★ భూములు అందుబాటులో ఉన్న చోట పారిశ్రామిక పార్కులు, తక్కువ భూమి ఉంటే ఎఫ్‌ఎఫ్‌సీగా నిర్మిస్తున్నారు. గాజువాక నియోజకవర్గంలోని పెదగంట్యాడలో నిర్మించిన ఎఫ్‌ఎఫ్‌సీని త్వరలో ప్రారంభించనున్నారు. విశాఖ పశ్చిమ, పెందుర్తి నియోజకవర్గాల్లో ఎఫ్‌ఎఫ్‌సీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా పార్కుల్లో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో..

1. 70 శాతం కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వీటి నిర్మాణం చేపడుతున్నారు. ఆయా పార్కుల్లో అభివృద్ధి చేసిన దుకాణాలను అద్దె ప్రాతిపదికన కేటాయించనున్నారు.
2. ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసే పార్కులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది. ఇవి అందుబాటులోకి వస్తే.. పెట్టుబడులు రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. చిన్న పరిశ్రమల నిర్వాహకులకు పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.
3. వెంకటాపురం, ముడసర్లోవలో ఎఫ్‌ఎఫ్‌సీలు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి రావచ్చు. విశాఖ ఉత్తరం, దక్షిణ నియోజకవర్గాల్లో ఏర్పాటుకు స్థలాలు గుర్తించే పనిలో ఉన్నారు.
4. 'పెదగంట్యాడ ఎఫ్‌ఎఫ్‌సీలో మొత్తం 29 దుకాణాలను నిర్మించారు. వాటి వివరాలను ఏపీఐఐసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. అవసరమైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి కేటాయిస్తాం' అని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం తెలిపారు.

'భీమిలి'లో రెండు నెల్లోనే..: భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు 63 ఎకరాలు ఎంపిక చేశారు. రూ.12.4 కోట్లతో పనులను ఈ ఏడాది మేలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ● మొదటి విడతగా 23.72 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. 12.83 ఎకరాల్లో 163 ప్లాట్లు, మిగిలిన స్థలాన్ని రోడ్లు, పార్కింగ్, ఇతర సదుపాయాలకు కేటాయించనున్నారు. ప్రస్తుతం రోడ్లు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. రెండు నెలల్లో అందుబాటులోకి రావొచ్చు.

జిల్లాలో అభివృద్ధి చేస్తున్న పార్కుల వివరాలు..

నియోజకవర్గం: గాజువాక
పేరు: పెదగంట్యాడ ఎఫ్‌ఎఫ్‌సీ
విస్తీర్ణం: 1.22 ఎకరాలు
దుకాణాలు: 29
నిర్మాణ వ్యయం: రూ. 8.14 కోట్లు

నియోజకవర్గం: తూర్పు
పేరు: ముడసర్లోవ ఎఫ్‌ఎఫ్‌సీ
విస్తీర్ణం: 2.18 ఎకరాలు
దుకాణాలు: 31
అంచనా వ్యయం: రూ. 14.85 కోట్లు

నియోజకవర్గం: పశ్చిమ
ఎక్కడ: వెంకటాపురం
మొత్తం విస్తీర్ణం: 1.45 ఎకరాలు
దుకాణాలు: 23
అంచనా వ్యయం: రూ. 15.20 కోట్లు

పెదగంట్యాడ ఎఫ్‌ఎఫ్‌సీలో నిర్మించిన దుకాణాలు

నియోజకవర్గం: పెందుర్తి
పేరు: జె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (ప్రైవేటు పారిశ్రామిక పార్కు)
స్థలం: గుర్రంపాలెం
విస్తీర్ణం: 63.37 ఎకరాలు
ఉద్యోగాలు (అంచనా): 5000
పెట్టుబడి అంచనా: రూ. 237.71 కోట్లు

అవంతి వేర్‌హౌసింగ్ సర్వీసెస్ (ప్రైవేటు)
స్థలం: గుర్రంపాలెం
విస్తీర్ణం: 16.47 ఎకరాలు
ఉద్యోగాలు (అంచనా): 1200
పెట్టుబడి అంచనా: రూ. 114.37 కోట్లు

అనిశా వలలో ఎం.అలమండ వీఆర్వో

రూ. 20 వేల లంచం తీసుకుంటూ చిక్కిన అధికారి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఏసీబీ అధికారుల వలలో దేవరాపల్లి మండలం ఎం.అలమండ వీఆర్వో దుక్క సూర్యనారాయణ చిక్కాడు. రూ.20 వేల లంచం తీసుకుంటుండగా డీఎస్పీ బీవీఎస్ఎస్ రమణమూర్తి ఆధ్వర్యంలోని ఏసీబీ బృందం మంగళవారం సాయంత్రం పట్టుకుంది. దీనికి సంబంధించి ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన ప్రకారం.. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం పెదనందిపల్లికి చెందిన ఓ రైతు మృతి చెందాడు. అతనికి ఎం.అలమండ రెవెన్యూ పరిధిలో కొంత భూమి ఉంది. దాన్ని అతని కుమారుడి పేరు మీదకు మార్చడానికి ఆన్‌లైన్‌లో మ్యుటేషన్‌కి అర్జీ పెట్టారు. ఈ పని కోసం వీఆర్వో రూ.25వేలు లంచం అడిగాడు. అంత సొమ్ము ఇచ్చుకోలేమని, రూ.20 వేలు ఇస్తామని చెప్పడంతో దానికి అతను అంగీకరించాడు. దీంతో బాధితుడి తరపున అతని బంధువు ఏసీబీ అధికారులకు ఈనెల 9న ఫిర్యాదు చేశారు.

పట్టుబడ్డ వీఆర్వో సూర్యనారాయణ (తెల్లచొక్కా ధరించిన వ్యక్తి), ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి

★ ఏసీబీ అధికారులు వీఆర్వోపై నిఘా పెట్టారు. బాధితుడి నుంచి డబ్బు తీసుకుంటుండగా విజయనగరం జిల్లా వావిలపాడు రోడ్డులో వలపన్ని పట్టుకున్నారు. అనంతరం దేవరాపల్లి తహసీల్దారు కార్యాలయానికి తీసుకొచ్చి విచారించి పలు దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. వీఆర్వోపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని, బుధవారం ఉదయం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

వేధింపులు తట్టుకోలేక ఏసీబీని ఆశ్రయించాం: తండ్రి పేరుమీద ఉన్న భూమిని కొడుకు పేరుమీద మార్చడానికి వీఆర్వో సూర్యనారాయణ రూ.25 వేల లంచం డిమాండు చేశారు. లంచం ఇవ్వకపోతే మిగతా భూములకు సంబంధించిన పని చేయనంటూ బెదిరించాడు. అతని వేధింపుల వల్లే మా మేనమామ కుమారుడి తరపున ఏసీబీ అధికారుల్ని ఆశ్రయించాల్సి వచ్చింది. **– సోమిరెడ్డి అమ్మతల్లి నాయుడు, బాధిత రైతు బంధువు, పెదనందిపల్లి**

వైభవంగా వేంకటేశ్వర కల్యాణం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరంలో కొలువైన వైభవ వేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా జరిగింది. స్వామి వారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి వీధుల్లో ఊరేగించారు. ఈ వేడుకలో కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేశారు. అనంతరం అలివేలు మంగమ్మ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామివారికి కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బొలిశెట్టి గోవిందరావు, శారదడిప, కొణతాల శ్రీనివాసరావు, సోమిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

భారీగా హాజరైన స్వాములు

సారిపల్లిపాలెంలోని తన నివాసం ఎదుట మంత్రి వంగలపూడి అనిత మంగళవారం రాత్రి భారీ పడిపూజ నిర్వహించారు. గురుస్వామి చంటి, ప్రదీప్ శర్మ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నక్కపల్లి

కుటుంబ సభ్యులతో మంత్రి అనిత

ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరుగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ సందర్భంగా భద్రత విషయంలో ప్రతిక్షణం పోలీసులంతా అప్రమత్తంగా ఉండాలని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. సారిపల్లిపాలెంలోని తన క్యాంపు ఆఫీసు నుంచి మంగళవారం పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబునాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ క్రమంలో భద్రత చర్యలు ప్రతిష్ఠాత్మకంగా ఉండాలన్నారు. నగరంలో సీసీ కెమెరాలు, డ్రోన్‌తో పర్యవేక్షణ చేయాలన్నారు. అవసరమైతే ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచాలన్నారు. శాఖలతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపైనా దృష్టి సారించాలని ఆదేశించారు.

APS RTC
పల్లె వెలుగు

టెండరు ప్రకటన

అనకాపల్లి జిల్లాకు సంబంధించిన వివిధ బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు మొ॥ వ్యాపారములు నిర్వహించుటకు అనుభవము, ఆసక్తిగల వ్యాపారస్తులు/సంస్థల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.12-11-2025 నుండి తేది.20-11-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం గం॥10.30 ని॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు మరియు 21-11-2025న మధ్యాహ్నం గం॥12.00 ని॥ల వరకు అనకాపల్లి డిపో నందు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.21-11-2025న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, అనకాపల్లి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.JA/797(05)/2025-DPTO/AKP, తేది:10-11-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, అనకాపల్లి.

పేదల సొంతింటి కల సాకారం

అనకాపల్లి: పేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు చెప్పారు. 16 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయనగరంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-19 విభాగంలో ఎస్.శశికిరణ్, కె.కావ్యసుధ ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. కాకినాడలో జరిగిన రోలర్ స్కేటింగ్ 500 మీటర్ల మిక్స్‌డ్ రిలే పోటీల్లో టి.కళానిధి సత్తా చాటి రెండు రజత పతకాలు సాధించాడు. వీరిని విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ మూర్తి మంగళవారం అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై దృష్టి

నక్కపల్లి, న్యూస్‌టుడే: పేట నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు. నక్కపల్లి మండలం నల్లమట్టిపాలెంలో వరాహ ఆక్వా ఇండస్ట్రియల్ పార్కుకు కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. పరిశ్రమల ద్వారా అభివృద్ధి జరుగుతుందని, ఇదే సమయంలో రైతులు, గ్రామస్థుల త్యాగం ఎంతో ఉందన్నారు. వరాహ పరిశ్రమ ద్వారా సుమారు ఐదు వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, కురందాసు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లమట్టిపాలెంలో శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. Contact Ph: 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

Give your home a fresh new look complete Home Renovation, Painting & Interior work quality, Timely & Budget. ✆ 9885824528.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

HEALTH & CARE

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి
టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255
9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే
ప్రతి ఆదివారం శెలవు

REAL ESTATE

GENERAL

విశాఖలో ప్లాట్స్/ప్లాట్ కొనాలన్నా లేదా అమ్మాలన్నామరియు ఓపెన్ ప్లాట్స్, కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నా, సంప్ర॥ AP RERA ఏజెంట్. Contact: 9948477979.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

PLOT FOR SALE

ANANDAPURAM

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఉడా ప్లాట్స్ అన్ని డెవలప్మెంట్స్‌తో బ్యాంక్ లోన్ సదుపాయంతో తక్కువ ధరకే అమ్మకం స్పాట్ రి. & భోగాపురం దగ్గర ప్లాంటేషన్‌తో కేవలం 6 లక్షలకే ప్లాట్ 9398216663.

BHOGAPURAM

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ ఐనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటితో సేల్ Contact Phone: 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. Contact: 8686997700.

MADHURAWADA

2250 Sq.Y Plot 65 Ft Road @ Near to Narayana IAS Academy, IT Hub Junction, Madhurawada. Contact Cell: 6303650549.

600/1200 Sq.Y. 33 Ft. Rd. Prime Resi. Bit @ Madhurawada Midhilapuri Clny, VSP 50 Mtrs. Near to 100 Ft Road. ✆ 7731819589.

GENERAL

363.77 గజాలు, 2వ బిట్ జరుగుతున్న 80/100 Ft రోడ్ ఇళ్ల స్థలం అమ్మబడును @ మునగపాక, అనకాపల్లి జిల్లా. Contact Phone: 9666796999.

TO LET

COMMERCIAL

GENERAL

VZM Town, Siddartha Nagar, (Opp) CTO (GST), Near RTC complex Road Suitable Banks & Offices 5600sft Total ✆ 9701129889.

JOBS

JOB OPPORTUNITY
A Fast Growing Org. No.1 Position in AP Shortly Open New Branches at Vizag.
★ CHIEF MANAGERS: 5 Nos. - M/F
Qlf: Working, Retd., State, Central and Private / Public Ltd., Companies
Yearly Package : 10 Lakhs (As per Company Norms)
This Packages decided at the time of Interview on 12-11-2025
Con: B. CHANDRA SEKHAR-GM Doctors Colony, VSP
Ph: 8309310521 9246674326

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైవ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. ✆ 9462555999.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ: 18-35. Contact Ph: 77309 58410.

శ్రీతిరుమల ఆటో ఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15K+ పెట్రోల్ అలవెన్స్. వర్క్ లొకేషన్: పాయకరావుపేట. Contact Ph: 9100960677.

వాంటెడ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ 10 M/F DTP/Tally ఫ్యాకల్టీ-1 M/F ఎగ్జిక్యూటివ్స్ (F) 5 cmsvizag.com@gmail.com Contact Ph: 8465870102.

టోల్‌గేట్‌వద్ద పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, స్టాఫ్ ఇన్‌ఛార్జ్, ఫైర్&సేఫ్టీ, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. Qlf: 10th-డిగ్రీ, ITI, B.టెక్. జీతం: 18K to 25K. Contact Ph: 9121044796, 9573635594.

కౌంటర్ సేల్స్‌మెన్స్ Q: ఇంటర్ /డిగ్రీ, వ॥ 30 సం॥లోపు భువనేశ్వరీ పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, మర్రిపాలెం, వైజాగ్. Contact Ph: 9703009555.

కళాసీలు కావలెను. భువనేశ్వరీ పెయింట్స్ & హార్డ్‌వేర్, మర్రిపాలెం, పెందుర్తి, వైజాగ్. Contact Phone: 8886571718.

స్టార్ హోటల్ (బీచ్)లో పనిచేయుటకు రూమ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ కావలెను. జీతం: 12,500+PF + ESI / 10hrs/26డేస్ / ఫుడ్, యూనిఫామ్ ఫ్రీ. Contact: 8500248956.

FACULTY/ TEACHERS

Required Content Writer and Fluent English Speaker for the reputed Junior Colleges. Contact Phone: 8978271399.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్. 93550 21516, www.tourtimes.in

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాక్సింగ్ తేజం

నాతవరంకు చెందిన ఏడిద లక్ష్మి తేజస్విని జాతీయ స్థాయిలో బాక్సింగ్ ఆడేందుకు అర్హత సాధించింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ మరియు సైన్స్ ఆధ్వర్యంలో వివిధ క్రీడలకు సంబంధించిన ఎంపికను ఆంధ్రయూనివర్సిటీలో మంగళవారం నిర్వహించారు. నర్సీపట్నం ఏబీఎం డిగ్రీ కళాశాల్లో ప్రథమ సంవత్సరం చదువుతున్న తేజస్విని ఈపోటీల ఎంపికకు హాజరైంది. గతంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచినట్లు తేజస్విని తెలిపింది. త్వరలోనే పంజాబ్‌లో జరగబోతున్న పోటీల్లో ఆడనున్నట్లు పేర్కొంది. **– నాతవరం, న్యూస్‌టుడే**

తేజస్వినికి జ్ఞాపిక అందిస్తున్న నిర్వాహకులు

వైభవంగా దల్లమాంబ ఉత్సవం

రాంబిల్లి, న్యూస్‌టుడే: దిమిలి గ్రామంలో దల్లమాంబ జాతర వేలాదిగా తరలివచ్చిన భక్త జనసందోహం మధ్య మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. భక్తులు పది బృందాలుగా ఏర్పడి వెదుర్లు కొట్టడంలో పోటీపడ్డారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, సర్పంచి బంగారు చిలుకు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో 40 జట్లు పాల్గొనగా ఒకటి నుంచి నాలుగు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. సీఐ నరసింగరావు బందోబస్తు నిర్వహించారు.

వెదుర్లను కొడుతున్న భక్తులు

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ★ రైలు నంబరు 07455 నర్సాపూర్-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి 13వ తేదీ ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

★ 07179 అనకాపల్లి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు: 15వ తేదీ సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 తేదీ ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

★ శబరిమలకు ప్రత్యేక రైళ్లు

07115/07116 చర్లపల్లి-కొట్టాయం ప్రత్యేక రైలు: ఈ నెల 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలు దేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, త్రిసూర్, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.

★ 20న రెండు రైళ్ల రద్దు..

తుని, హంసవరం, అన్నవరం, రావికంపాడు స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఈ నెల 20న రైలు నంబరు 17267/ 17268 కాకినాడపోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఆటోలో బంగారం చోరీ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఆటోలో ఇంటికి హాయిగా వెళ్లిపోదామనుకున్న మహిళలను అడ్డంగా దోచేసిన సంఘటన ఎలమంచిలి-కశింకోట మధ్య మంగళవారం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలమంచిలికి చెందిన గోకివాడ చినతల్లి విశాఖపట్నం వెళ్లి సొంతగ్రామానికి రావడానికి కశింకోటలో ఆటో ఎక్కింది. ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో తాళ్లపాలెం వద్ద దించేసి వెళ్లిపోయాడు. అక్కడ నుంచి మరో ఆటోలో ఎలమంచిలిలోని తన పనిచేస్తున్న పాఠశాల వద్ద దిగింది. దిగిన తరవాత తన చిక్కంలో ఉంచుకున్న బంగారం తాడును చూడగా చిక్కం తెగిపోయి కనిపించింది. కశింకోటలో ఆటో ఎక్కే సమయంలో తనతోపాటు మరో నలుగురు మహిళలు ఉన్నారని ఎలమంచిలిలో దిగిన వెంటనే తులంన్నర బంగారతాడు కనిపించలేదని బాధితురాలు పట్టణ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చెల్లారావు తెలిపారు.

మూడు టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వాకపాడు శివారు బంగారమ్మపాలెంలో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. మొంథా తుపాన్‌లో మత్స్యకారులకు అందజేసిన ఉచిత బియ్యం గ్రామానికి చెందిన కేర్ రెబెన్, మైలపలి ధనమ్మ ఇళ్లల్లో అక్రమంగా నిల్వ చేసి ఉంచారు. పట్టుబడిన బియ్యం సుమారు 3 టన్నులు ఉంటుందని అధికారులు వెల్లడించారు. బాధ్యులపై కేసు నమోదు చేసి పట్టుబడిన బియ్యాన్ని నక్కపల్లి ప్రభుత్వ గోదాంకు తరలించారు. ఈదాడుల్లో నందకిశోర్, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం

చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కశింకోట, న్యూస్‌టుడే: బయ్యవరంలోని పెద్దచెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. సీఐ అల్లు స్వామినాయుడు కథనం ప్రకారం.. చెరువులో మృతదేహం తేలియాడుతున్నట్లు వీఆర్వో ఆర్.నారాయణరావు ఫిర్యాదు చేశారు. గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. మృతుడు 45-50 సంవత్సరాల మధ్య ఉంటుదని, ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

మూడుకు చేరిన మృతులు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఈ నెల 3న ప్రేమ సమాజం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి చెందింది. దీంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఆగి ఉన్న ఆటోను మరో వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో మాకవరపాలెం మండలం రామన్నపాలేనికి చెందిన కొరుప్రోలు కనక (37) కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని గ్రామీణ ఎస్సై ఉపేంద్ర చెప్పారు.

కనక (పాతచిత్రం)

కంటైనర్‌ను ఢీకొన్న బస్సు

19 మంది మహిళలకు గాయాలు

గాయపడిన మహిళా కార్మికులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మహిళా కార్మికులతో వెళ్తున్న బస్సు కంటైనర్‌ను ఢీకొన్న ఘటనలో 19 మంది గాయపడ్డారు. తాళ్లపాలెం నుంచి 40 మంది మహిళా కార్మికులు అచ్యుతాపురం సెజ్‌లోని దుస్తుల కంపెనీలో విధులకు మంగళవారం బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న బస్సు ఐదు నిమిషాల్లో కంపెనీకి చేరుతుందనే సమయంలో దిబ్బపాలెం సెజ్ కాలనీ వద్ద ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీకొంది. బస్సులో ఉన్న వారిలో 19 మంది గాయపడగా మరి కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్సై సుధాకరరావు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగ్రాతులను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మహిళా కార్మికులను సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము పరామర్శించారు. నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది రాకపోకలు సాగించే అచ్యుతాపురం ఫ్లైవంతెన నిర్మాణ పనులు నత్తనడక జరుగుతుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించాలని కోరారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్‌డ్	196	220
స్కిన్‌లెస్	223	230

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మాస్ జాతర,** సత్యనారాయణ స్క్రీన్2: **బేడ్‌లాండ్స్,** పర్తిసాయి: **కృష్ణలీల,** షిర్డిసాయి: **గర్ల్ ఫ్రెండ్,** రామచంద్ర: **ప్రేమిస్తున్నా,** సత్య నారాయణ స్క్రీన్1: **జటాధర,** వెంకటేశ్వర: **ఆర్యన్, అచ్యుతాపురం:** ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 **జటాధర,** స్క్రీన్-2: **గర్ల్‌ఫ్రెండ్**

ప్రైవేటు ఆసుపత్రుల్లో తనిఖీలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యసిబ్బంది తనిఖీలు చేపట్టారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జ్యోతి ఆధ్వర్యంలో రికార్డులు పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదని హెచ్చరించారు. బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దడాల నెహ్రూ, ఎం. శ్రీవిద్య, ఎ. లలిత, కె. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ధాన్యం కొనుగోలు

మాట్లాడుతున్న జయంతి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రైతులకు సేవలు అందుబాటులో ఉండాలని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి. జయంతి పేర్కొన్నారు. పట్టణంలోని రైతు సేవాకేంద్రంలో ధాన్యం సేకరణపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోతలు మొదలైన తర్వాత రైతుల నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. నిబంధనల మేరకు సకాలంలో సొమ్ము ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. రవాణా, సంచులు, కూలీ ఛార్జీలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్ రవితేజ, తహసీల్దారు మహేశ్వరరావు, ఏఓలు సౌజన్య, సరోజిని, రాజ్‌కుమార్, జి.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పురుషోత్తపురంలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

టెలికం సలహా కమిటీ సభ్యుడిగా కుమార్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: టెలికం సలహా కమిటీ సభ్యుడిగా పట్టణానికి చెందిన కువల కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన భాజపా పట్టణశాఖ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. ఈసందర్భంగా ఆయన ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

గృహ నిర్మాణ ఏఈగా విజయ్‌రాజు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేట గృహ నిర్మాణ సంస్థ ఏఈగా కె.విజయరాజు నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన ఏఈ వై. ప్రతాప్ ఇటీవలే పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో నక్కపల్లి ఏఈ జగ్గుబాబుకు కొద్దిరోజులు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. తాజాగా విజయరాజును నియమించారు.

రాజవరంలో పశువైద్య శిబిరం

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాజవరంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 84 పశువులకు పరీక్షలు చేసి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు వడ్డీ శ్రీధర్, వైద్యులు గుప్తా, శరణ్య, నాయకులు కాశీవిశ్వనాథ్, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవాలని బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ విజయ్‌కుమార్ కోరారు. దొప్పెర్ల శివారు కొత్తగరువులో బ్యాంకు ఆధ్వర్యంలో రుణాలపై మంగళవారం అవగాహన కల్పించారు. నాయకులు పల్లి వెంకటరావు, గండి బాబూరావు, కొల్లి సన్నిబాబు, కొల్లి వరహాల రావు, కొల్లి వెంకటలక్ష్మి, సురేష్ పాల్గొన్నారు.

ఆటస్థలాలకు కొత్తరూపు

పాయకరావుపేటలో ఆటస్థలం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

నియోజకవర్గంలో ఒక వైపు పారిశ్రామిక వెలుగులు.. మరోవైపు అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. ఇప్పటికే నక్కపల్లి మండలం పరిశ్రమలకు చిరునామాగా మారుతున్న తరుణంలో పాయకరావుపేట, ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నారు. ముందస్తుగా ఆటస్థలాలకు కొత్తరూపు తీసుకువచ్చేందుకు హోంశాఖమంత్రి వంగలపూడి అనిత దృష్టి సారించారు. తొలివిడతలో రెండు మినీ స్టేడియాల నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. పాయకరావుపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న ఆట స్థలంలో రూ.3 కోట్లతో ఇండోర్ స్టేడియం, ఇతర వసతులు కల్పించనున్నారు. బ్యాడ్మింటన్, షటిల్, వాలీబాల్ తదితర క్రీడలు ఆడేందుకు వీలుగా కోర్టులు ఏర్పాటు చేస్తారు. క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ఆటస్థలంలో పిచ్ రూపొందిస్తారు. రన్నింగు ట్రాకు, ఇతర ఆటలు ఆడేందుకు సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రహరీ నిర్మాణం చేపడతారు. ఆధునిక హంగులతో కోటవురట్లలోనూ స్టేడియం ఏర్పాటు కానుంది. దీనికి నిధులు సిద్ధంగా ఉన్నాయి. త్వరలోనే పూర్తిస్థాయి సర్వే చేపట్టి అనంతరం ఆటస్థలాలకు కొత్త రూపు తీసుకురానున్నారు.

తీరనున్న కొరత: పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల, ఎస్. రాయవరం మండలాల్లో ఆటస్థలాలు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఇప్పటివరకు అభివృద్ధి జరగలేదు. ఆటలు ఆడేందుకు యువతకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతిభ ఉన్న క్రీడాకారులున్నా సాధనకు వసతులు మృగ్యంగా మారాయి.

ఆధునిక వసతులతో..: ఆధునిక వసతులతో స్టేడియాలు నిర్మిస్తాం. నిధుల కొరత లేదు. ముందుగా పాయకరావుపేట, కోటవురట్లలో వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలని లక్ష్యంతో ఆటస్థలాలు ఆధునికీకరిస్తాం. అన్ని వసతులు అందుబాటులోకి తెస్తాం.
– వంగలపూడి అనిత, హోంమంత్రి

యువత, మహిళలకు కమిటీల్లో ప్రాధాన్యం

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దాడి, చిత్రంలో పీలా

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెదేపా కమిటీలలో యువత, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవిందసత్యనారాయణ తెలిపారు. కష్టపడిన వారికే పదవులు దక్కుతాయన్నారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్‌లోని ఐదు వార్డులకు నూతనంగా ఎన్నికైన కమిటీ పాలకవర్గ సభ్యులతో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి దాడి, పీలా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దిల్లీ తీవ్రవాదుల బాంబు దాడిలో మృతి చెందిన వారికి, ఇటీవల చనిపోయిన పార్టీ నాయకులకు సంతాపంగా కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో దాడి, పీలా మాట్లాడుతూ తెదేపా నాయకులను తయారు చేసే విద్యాలయం వంటిదన్నారు. పార్టీ బలోపేతానికి నూతన కమిటీలు కృషి చేయాలన్నారు. జీవీఎంసీ 80, 81, 82, 83, 84వ వార్డు పార్టీ అధ్యక్షులుగా బొడ్డేడ వరలక్ష్మి, మళ్ల కృష్ణకుమారి, దాడి జగన్‌మోహనరావు, యండ్రా రామకృష్ణ, తలారి లక్ష్మీప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా యల్లపు సత్యనారాయణ, కాండ్రేగుల చిన్న, కొల్లు శ్రీనివాసరావు, బర్నికాన శ్రీనివాసరావు, సాలాపు మోహన్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ పాల్గొన్నారు.

మారుతున్న రోడ్డు రూపురేఖలు

దర్జీనగర్ వద్ద సీసీ రోడ్డు పూర్తి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి-చోడవరం రహదారికి మోక్షం లభించనుంది. అనకాపల్లి మండల పరిధిలోకి వచ్చే దర్జీనగర్, బవులవాడ, మామిడిపాలెం ప్రాంతాల్లో రహదారి పూర్తిగా పాడైపోయింది. ఈ మార్గంలో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో ఈ రహదారి పనులకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దర్జీనగర్ వద్ద అర కిలోమీటరు మేర సీసీ రోడ్డు పనులు పూర్తిచేశారు. బవులవాడ, మామిడిపాలెం వద్ద 1.4 కిలోమీటర్ల మేర తారురోడ్డు పనులు జరుగుతున్నాయి. పనులు నెమ్మదిగా సాగడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సంక్రాంతి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని చెబుతున్నారు. ఏఈ బాలరాజును వివరణ కోరగా రహదారి పనులు వేగవంతంగా చేస్తామన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి పూజారి శైలజ తెలిపారు. జార్జిక్లబ్‌లో జిమ్, టెన్నిస్‌కోర్టును మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఈమెను క్లబ్ పాలకవర్గ సభ్యులు సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారుల వసతిగృహం ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. మండలాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జాతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఎంఎస్ఎస్ అప్పారావు, జార్జిక్లబ్ అధ్యక్షులు బీఎస్ఎంకే జోగినాయుడు. కార్యదర్శి బుద్ధ కాశీవిశ్వేశ్వరరావు, కోశాధికారి విల్లూరి చంద్రశేఖర్. డాక్టర్ విష్ణుమూర్తి, పగడాల వీరభద్రరావు, పెంటకోట సుబ్రహ్మణ్యం, దాడి బుజ్జి పాల్గొన్నారు.

శైలజను సత్కరిస్తున్న సభ్యులు

క్రమబద్ధీకరణ తప్పనిసరి

సిబ్బందికి సూచనలిస్తున్న అమ్మాజీరావు

పాయకరావుపేట, నక్కపల్లి, న్యూస్‌టుడే: అక్రమ లేఅవుట్లు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించాలని వీఎంఆర్డీఏ సహాయ ప్లానింగ్ అధికారి పి.అమ్మాజీరావు తెలిపారు. పట్టణ పరిధిలో అక్రమ లేఅవుట్లు పరిశీలించారు. గ్రామసచివాలయంలో మంగళవారం పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 31 లోగా నిర్మించిన అనుమతులు లేని భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ కె.డేవిడ్, వరహాలు తదితరులు పాల్గొన్నారు. నక్కపల్లి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పీపీపీ రాజశేఖర్‌తో నక్కపల్లి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పీపీపీ రాజశేఖర్‌తో ఏపీఓ సమావేశమయ్యారు. అనుమతి లేని లేఅవుట్లపై నివేదిక ఇవ్వాలని సూచించారు.

పాలిథిన్ సంచులు వాడితే కఠిన చర్యలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పాలిథిన్ సంచులు వాడినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజు అన్నారు. ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వ్యాపారులతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులకు ఎన్నిసార్లు చెప్పినా మార్పు రావడం లేదన్నారు. ఇకపై ఎవరు పాలిథిన్ సంచులు వాడినా విక్రయించినా కేసులు పెడతామన్నారు. గుడ్డ సంచులు వాడాలని సూచించారు. కూరగాయలకు వచ్చే వారు సంచులు తెచ్చుకోవాలన్నారు. ఈనెల 15 వరకు గడువు ఇవ్వాలని వ్యాపారులు కోరగా ఆయన అంగీకరించారు. 15 తరవాత కేసులు తప్పవని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కమిషనర్ ప్రసాదరాజు

వైద్యకళాశాలల ప్రైవేటీ కరణ విరమించుకోవాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: వైద్యకళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కోరారు. మంగళవారం ఎలమంచిలి వైకాపా కార్యాలయంలో ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బొడ్డేటి ప్రసాద్, బొద్దు ఎర్రయ్యదొర, బొడెపు గోవింద్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల నాయకుల అరెస్టు సరికాదు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: దళ్లపూడిలో ఉన్న బంధువుల ఇంటికి వెళుతున్న వారిని సహా, ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టులు సరికాదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి. మాణిక్యం ఒక ప్రకటనలో విమర్శించారు. గృహ నిర్బంధాలు, అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోవాలని చూడటం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ప్రజా వాక్కుకు విలువ ఇవ్వాలని కోరారు. పోలీసులతో బలవంతపు చర్యలను విడనాడాలని ఆమె హితవులు పలికారు.

ఓటరు జాబితా సరిచూడాలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఓటరు జాబితాల్లో తప్పుల్లేకుండా చూడాలని తహసీల్దారు ఎస్.ఎ.మహేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలోని సభ్యుల ఓట్లన్నీ ఒకే బూత్‌లో ఉండేవిధంగా నమోదు చేయాలన్నారు. దీనికోసం ఎన్నికల కమిషన్ కొత్తగా యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సకాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జాబితాలు సరిచూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానంతో ఆనందమయ జీవనం

పూడిమడకలో ఏర్పాటు చేసిన వేదికపై ప్రతినిధులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ధ్యానంతోనే ఆనందదాయకమైన జీవితం పొందవచ్చనని ప్రాణేశ్వరి పిరమిడ్ ధ్యానమందిరం వ్యవస్థాపకులు సన్యాసిరావు తెలిపారు. పూడిమడక సముద్రతీరాన్ని ఆనుకొని నిర్మించిన ప్రాణేశ్వరీ పిరమిడ్ ధ్యానకేంద్రాన్ని మంగళవారం విశాఖకు చెందిన చిలుకూరి పట్టాభి రామారావు, ఇందిరమ్మ దంపతులు ప్రారంభించారు. ధ్యానంపై ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం బోధించాలన్నారు. మనిషిలో ఆనందమైన శక్తి దాగి ఉందని దీనిని గుర్తిస్తే మనిషి జీవితం ప్రకాశవంతమవుతుందన్నారు. శాకాహారం, సత్యాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ధ్యానం, శక్తి కేంద్రలను ఏర్పాటు చేయాలన్నారు. పూడిమడక ధ్యాన కేంద్ర వ్యవస్థాపకులు సన్యాసిరావు ఆధ్వర్యంలో ఈ ధ్యాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎస్ఎస్ఎం అధ్యక్షులు పీవీ రెడ్డినాయుడు, ప్రతినిధులు పుల మరియమ్మ గోపాలకృష్ణ, సతీష్, జ్యోతి, దట్ల రామ జగపతిరాజు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో ముమ్మర తనిఖీలు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: దిల్లీలో భారీ పేలుడు నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై నవీన్, ఏఎస్సై వెంకట నాయుడు మంగళవారం సిబ్బందితో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాంలు, రైలు బోగీల్లో ప్రయాణికుల బ్యాగులు, అనుమానాస్పద వస్తువులను తనిఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు తనిఖీలు చేస్తున్నట్లు ఆర్పీఎఫ్ పోలీసులు చెప్పారు.

బోగీలో బ్యాగులు తనిఖీ చేస్తున్న ఏఎస్సై వెంకట నాయుడు

ఘనంగా అభయాంజనేయస్వామి వార్షికోత్సవం

ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: బాపిరాజు కొత్తపల్లిలో అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం సర్పంచి పెట్ల లింగన్ననాయుడు దంపతులు స్వామికి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సంతర్పణ చేశారు.

అనకాపల్లి, న్యూస్‌టుడే: గవరపాలెం భక్తాంజనేయ దేవస్థానం వద్ద మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు ఎనిమిది వేల మంది భక్తులు దీనిలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగజగదీశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలిమేర సింహాచలం కుటుంబ సభ్యులు ఏటా కార్తిక మాసం మంగళవారం నిర్వహిస్తున్నారు.

రామలింగేశ్వరస్వామికి బంగారం వితరణ

మునగపాక, న్యూస్‌టుడే: పాటిపల్లి రామలింగేశ్వరస్వామి కల్యాణం సందర్భంగా గ్రామానికి చెందిన సూరిశెట్టి వెంకట సూరిఅప్పారావు, దేవకి దంపతులు పావు తులం బంగారు మంగళసూత్రాలు మంగళవారం అందజేశారు.

గౌరీ పరమేశ్వరుల ఉత్సవం..

అచ్యుతాపురం: హరిపాలెం శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవానికి సంబంధించిన గోడపత్రికను మండలకేంద్రంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రహదారి అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

మునగపాకలో పడిపూజ మండపం

అరకొర యూరియా సరఫరాపై ఆగ్రహం

మునగపాక, న్యూస్‌టుడే: యూరియా కోసం రెండో రోజు మంగళవారం మునగపాక రైతు సేవాకేంద్రానికి వందలాదిమంది రైతులు తరలివచ్చారు. పంటలకు అవసరమైనంత ఎరువులను సరఫరా చేయలేని స్థితిలో అధికారులు ఉన్నారని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వైకాపా కన్వీనర్ బొడ్డేడ ప్రసాద్ వ్యవసాయ సిబ్బందిపై ధ్వజమెత్తారు.

కొత్తూరు (అనకాపల్లి): రైతులకు ఎరువులను సకాలంలో అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు తుపాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. రైతాంగ పాలిట యూరియా కొరత మరింత ఇబ్బందిగా మారిందన్నారు. వీరికి అవసరమైనంత యూరియా ప్రభుత్వం, అధికారులు అందజేయలేక పోయారని ఆరోపించారు. ఎలమంచిలి, మునగపాక వంటి ప్రాంతాల్లో రైతులు ఇబ్బందుల పాలు అవుతున్నారన్నారు.

సిబ్బందిని ప్రశ్నిస్తున్న నాయకులు

విద్యలో మహిళల రాణింపు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యలో మహిళలు రాణిస్తున్నారని జిల్లా ఖజానా శాఖ అధికారి వి. లక్ష్మీ సుభాషిణి అన్నారు. అనకాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బళ్లా నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. అబ్దుల్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ప్రిన్సిపల్ ఎస్. కుసుమావతి, పీఎంఎల్ నర్సింహమూర్తి, వినకోట నీలేష్ గుప్తా, రొబ్బి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు శ్రీధరాల కృష్ణపేర్రాజు, పెంటకోట వెంకట రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు ఈ విద్యార్థులను సత్కరించారు.

బహుమతులు ఇస్తున్న సుభాషిణి

మోసాలకు కళ్లెం వేయాలి

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాములవాకలో డ్వాక్రా సంఘాల మహిళలకు మన డబ్బులు, మన లెక్కలపై మంగళవారం అవగాహన కలించారు. రామాలయ ఆవరణలో, వెలుగు సీసీ వలి డ్వాక్రా మహిళలతో సమావేశమయ్యారు. బ్యాంకుల్లో మహిళలు చేసుకుంటున్న పొదుపుల్లో, రుణాల చెల్లింపుల్లో మోసాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. అనంతరం మహిళలతో ర్యాలీ నిర్వహించారు.

పాములవాకలో డ్వాక్రా మహిళల ర్యాలీ

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అక్రమ నిర్మాణాల తొలగింపు జీవీఎంసీ ప్రణాళికా విభాగం అధికారులు మంగళవారం కూడా కొనసాగించారు. స్థానిక గవరపాలెం, సంతబయల కూడలి, పూల్‌బాగ్ రహదారిలో అనధికారికంగా నిర్మిస్తున్న షెడ్డు, భవనం, పెంట్ హౌస్‌లను టీపీఓ వరప్రసాద్ సిబ్బందితో వెళ్లి తొలగించారు.

కట్టడాలు తొలగిస్తున్న సిబ్బంది

ఒరిగిన విద్యుత్తు స్తంభం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: దర్జీనగర్ వద్ద రహదారికి పక్కగా ఉన్న విద్యుత్తు స్తంభం ఒరిగిపోయింది. నిత్యం వందలాది వాహనాలు ఈ ప్రాంతంలో రాకపోకలు సాగిస్తుంటాయి. స్తంభాన్ని సరిచేసి సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

స్పందనకు వందనం

కల్వర్టు పనులు ప్రారంభం

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని విజయరామరాజుపేట శ్రీకృష్ణ మందిరం సమీపంలో కల్వర్టు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈనెల 9న 'తవ్వేసి.. నిర్లక్ష్యంగా వదిలేసి' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ అధికారులు స్పందించారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు మంగళవారం పనులు ప్రారంభించారు. త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పనులను ప్రజా సంఘాల నాయకులు పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి నూకాలమ్మ రహదారిలో మురుగు నిలిచిపోతుంది. – బీఎంఎల్ ప్రసాద్, అనకాపల్లి. ✓: రహదారికి ఇరువైపులా కాలువలు నిర్మిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: విద్యుత్తునగర్‌లో వీధి లైట్లు వెలగడం లేదు. – కోన వరహా నర్సింహమూర్తి, విద్యుత్తు నగర్ ✓: అన్ని లైట్లు వెలిగేలా పనులు చేయిస్తాం. – ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేట లక్ష్మీనగర్‌లో ఇళ్ల మధ్యే మురుగు నిలిచిపోతోంది. – నరేష్, పాయకరావుపేట ✓: మురుగును తొలగించేందుకు చర్యలు చేపడతాం. – కె.డేవిడ్, ఈవో

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: మోసయ్యపేటలో కొండగెడ్డలను ఆక్రమించి భవనాలు నిర్మించడం వల్ల వర్షం కురిస్తే ఇళ్లల్లోకి నీరు చేరుతోంది. – సన్యాసిరావు, మోసయ్యపేట ✓: ఈ సమస్యను రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్తాను. – శ్రీను, పంచాయతీ కార్యదర్శి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి పాత వీధిలో వీధి దీపాలు వెలగడంలేదు. – రామారావు, పాతవీధి ✓: అన్ని చోట్ల వీధి దీపాలు వెలిగేలా చేస్తాం. – బాకూరి ప్రసాదరాజు, కమిషనర్

ఘనంగా యూనియన్ బ్యాంకు వార్షికోత్సవం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో యూనియన్ బ్యాంకు వార్షిక వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉడ్‌పేటలోని బ్రాంచి కార్యాలయంలో గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర కేక్ కోశారు. ఖాతాదారులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. బ్రాంచి మేనేజర్ ఆడారి గోవిందరావు, సిబ్బంది సత్యనారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న మళ్ల సురేంద్ర

భారత విద్యా వ్యవస్థకు కలాం పునాది

కలెక్టరేట్: భారత విద్యావ్యవస్థకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పునాది వేశారని డీఆర్వో సత్యనారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఆజాద్ జయంతిని మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యనిర్వాహక సంచాలకురాలు బేగం, ముస్లిం మతపెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకృష్ణ ఏ1: డీయస్ ఈరే బాహుబలిఆరిజిన్ ఏ2: మాస్ జాతర, ఏ3: ది గర్ల్ ఫ్రెండ్ ఏ4: ప్రిడేటర్: బ్యాడ్ ల్యాండ్స్, జటాధర, బంగార్రాజు: మాస్ జాతర రాజు: ది గర్ల్ ఫ్రెండ్
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కె.ర్యాంప్
సాయిలక్ష్మి: బాహుబలి, పూర్ణ: జటాధర

నేడు 'తాండవ'లో చేపపిల్లల విడుదల

నాతవరం: మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను జలాశయంలోకి విడిచే కార్యక్రమానికి సభాపతి అయ్యన్నపాత్రుడు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హాజరవుతున్నట్లు సభాపతి కార్యాలయం నుంచి సమాచారం వెలువడింది. ఏటా తాండవ మత్స్యకారుల జీవనోపాధి కోసం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను జలాశయంలోకి విడుదల చేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా మత్స్యకార కుటుంబాలకు భరోసా కలుగుతుందని తెదేపా నాయకులు తెలిపారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

చిత్రాల్లో సంక్రాంతి శోభ

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న శ్రీ విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి

చోడవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి ఊళ్లలో ఎటువంటి సందడి.. ఈ పండగపై తమకున్న మక్కువను చిన్నారులు చక్కటి బొమ్మలుగా గీసి ప్రతిభ చాటుకున్నారు. గాంధీగ్రామంలోని శ్రీవిజ్ఞాన్ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం మీకు ఇష్టమైన పండగ అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. తెలుగువారి ప్రధాన పండగైన సంక్రాంతి విశిష్టతను చిత్రాలుగా గీసి విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఇందులో కె.తేజశ్రీ, కె.శ్రీహర్షిత, బి.రాజేశ్వరి విజేతలుగా నిలిచారు. వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను శ్రీ విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి అందజేశారు. కరస్పాండెంట్ ఎం.ఎ.కె.రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రసాద్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

చోడవరం పట్టణం: స్థానిక శాఖా గ్రంథాలయం ఈనెల 14వ తేదీ నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి జోగేశ్వరి మంగళవారం తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవం, శనివారం జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులకు క్విజ్‌పోటీలు, ఆదివారం సాహిత్య సమ్మేళనం, గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు, సోమవారం చిత్రలేఖనం పోటీలు, మంగళవారం పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు, బుధవారం మహిళా దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం అనంతరం బహుమతులను ప్రదానం ఉంటుందని తెలిపారు.

సాగునీరు విడుదల

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాం జలాశయం నుంచి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేశారు. జలాశయం నుంచి దిగువకు స్పిల్‌వే తూము నుంచి మొత్తం 160 క్యూసెక్కులు, ఎగువ కాలువకు 50 క్యూసెక్కుల చొప్పున నీరు వదిలారు. దీంతో ఆయకట్టులో సాగునీటి కాలువల్లో నీరు పరుగులు తీస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 101.25 మీటర్లు కాగా, ప్రస్తుతం 97.45 మీటర్ల వద్ద ఉందని ఏఈ సత్యనారాయణరావు చెప్పారు.

అక్షరయజ్ఞం ఆరంభమెప్పుడు ?

● జిల్లా అక్షరాస్యత 60.55 శాతమే
● అక్షర సేవకులపై సామాజిక బాధ్యత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రగతిపథంలో పయనించాలంటే అందరూ అక్షరాయుధం అందుకోవాల్సి ఉంది. జిల్లాలో అక్షరాస్యత కేవలం 60.55 శాతమే ఉండటం గమనార్హం. జాతీయ అక్షరాస్యత సగటు కంటే వెనుకంజలో ఉండటం ప్రస్తుతం కలవరపాటుకు గురిచేస్తోంది.

▮ బాల్యంలో చదువుకోవడానికి వీలు దొరకని వారికి 2009 నుంచి 2018 వరకు సాక్షరభారతి కార్యక్రమం ద్వారా 3,20,903 మందిని, నవభారత 2021 నుంచి మార్చి 2022 వరకు పఢనా-లిఖనా అభియాన్‌లో 5492 మంది, 2024-25లో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్‌ఎస్‌ఏలో 10503 మందిని అక్షరాస్యులను చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 'అక్షర ఆంధ్ర' పేరిట రెండో విడత అక్షరాస్యత కార్యక్రమంలో 89,944మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని యంత్రాంగం సన్నద్ధమవుతోంది.

మండలం	అక్షరాస్యత శాతం
నర్సీపట్నం	50.63
నాతవరం	52.15
రావికమతం	52.91
దేవరాపల్లి	53.80
చీడికాడ	53.07

అక్షర సేవకులు

పురపాలకలో ఇదీ పరిస్థితి: ఎలమంచిలి పురపాలికలో 3998మంది మహిళల్లో అక్షరాలున్నా అక్షరాస్యులుగా మార్చాలన్నది లక్ష్యం. ఇందుకుగాను అక్షర వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి సంసిద్ధ వాచకాలు, నిరక్షరాస్యులకు కోసం సాధనపత్రాల పుస్తకాలు పంపిణీ చేశారు. అక్షరాలు నేర్చే కార్యక్రమం మొదలు పెట్టినప్పటికీ కొద్దిరోజుల తరువాత అనివార్య కారణాలతో పక్కన పెట్టేశారు. నర్సీపట్నం పురపాలికలో 4,602 మంది మహిళలను ఈ విడతలో అక్షరజ్ఞానం అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం 461మంది వాలంటీర్లకు మూడు నెలల క్రితమే శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఇప్పటి వరకు 19 మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. మరో 5 మండలాలకు బుధవారం నుంచి ప్రారంభం కానుంది.

అక్షరాస్యత సామాజిక బాధ్యత..: అక్షరాస్యత సామాజిక బాధ్యతగా అందరు గుర్తించాలి. అందరు విద్యావంతులైతేనే అభివృద్ధి సాకారమవుతుంది. చదువులేని వ్యక్తికి అభివృద్ధి శాతం తక్కువగా ఉంటుంది. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా శ్రద్ధ చూపి పక్షానికొకసారి సమీక్ష చేస్తున్నారు. నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక సంఘాల్లో అక్షరాస్యత కార్యక్రమాలు మొదలు పెట్టేందుకు అక్షర వాలంటీర్లు సన్నద్ధమవుతున్నారు. - డి.విన్ని కృష్ణ, ఏడీ, వయోజన విద్యాశాఖ

వైభవంగా వేమాలమ్మ జాతర

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వేములపూడి వాసుల ఆరాధ్యదైవం వేమాలమ్మతల్లి జాతర మంగళవారం వైభవంగా జరిగింది. మూడేళ్లకు ఓసారి జరిగే ఈఉత్సవం కోసం సుదూర ప్రాంతాల నుంచి బంధువులంతా రావడంతో గ్రామం కళకళలాడింది. ఆలయ పరిసరాలన్నీ భక్తజనంతో కోలాహలంగా మారాయి. మధ్యాహ్నం నిర్వహించిన ఉత్తరాంధ్ర ఎడ్లబండ్ల పోటీకి వివిధ జిల్లాల వచ్చారు. విజేతలకు మాజీ మండలాధ్యక్షుడు బోళం వెంకటరమణమూర్తి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. బాజాపా నాయకులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ, శీరం రెడ్డి సూర్యనారాయణ తదితరులు పోటీలో పాల్గొన్నారు. గ్రామ పెద్ద, ఎంపీటీసీ సభ్యుడు బోళం రామప్రసాద్ జాతర పర్యవేక్షించారు. బాజాపా నాయకులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ, శీరంరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పందెంలో ఎద్దు బండి పరుగులు

ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భారత ప్రథమ విద్యామంత్రి మౌలానా అబుల్‌కలాం జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శాస్త్రి అబుల్‌కలాం ఆజాద్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, కళాశాల ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం అందించిన సేవలు ఆదర్శనీయమని ఎంఈఓ సత్యనారాయణ, అయ్యన్న విద్యాసంస్థల అధినేత ఖాసీం పేర్కొన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు అయ్యన్న విద్యాసంస్థల్లో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ సూర్యకాన్, ప్రిన్సిపల్ సుమతి పాల్గొన్నారు.

మౌలానా గురించి వివరిస్తున్న కళాశాల ఉపన్యాసకులు

మ్యాజిక్‌డ్రైన్‌తో ప్రజలకు ప్రయోజనం

చీడికాడ, న్యూస్‌టుడే: మ్యాజిక్‌డ్రైన్‌తో మురుగునీరు నిల్వ ఉండదని, దోమల బెడద అసలే ఉండదని ఎంపీడీఓ హేమసుందరరావు అన్నారు. చీడికాడ మండలం బి.సింగవరంలో ఉపాధిహామీ పథకం నిధులతో తొలి సారిగా మ్యాజిక్‌డ్రైన్ నిర్మాణం చేపట్టారు. రూ.65వేల నిధులతో వందల మీటర్ల వరకు మ్యాజిక్ డ్రైనేజీ నిర్మించినట్లు చెప్పారు. ఈ మేరకు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాజిక్ డ్రైనేజీ ఉపయోగాలు, సద్వినియోగంపై ప్రజలకు ఎంపీడీఓ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపీడీ శ్రీనివాసరావు, ఏపీఓ గంగునాయుడు, ఈసీ సతీశ్, టీఏ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బి.సింగవరంలో మ్యాజిక్ డ్రైన్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ హేమసుందరరావు

విధేయతతో పనిచేసే వారికి సముచిత స్థానం

రావికమతం, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని, పార్టీని నమ్ముకున్నవారికి అన్యాయం జరగదని అందరికీ భవిష్యత్తులో సముచిత గౌరవం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్.రాజు చెప్పారు. నియోజకవర్గంలో తెదేపా మండల, గ్రామ, బూత్, క్లస్టర్, యూనిట్ స్థాయిలో పార్టీ బాధ్యతలు చేపట్టిన రథసారథుల ప్రమాణస్వీకార కార్యక్రమం మంగళవారం కల్యాణమండపంలో జరిగింది.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

▼ రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన రాజాన కొండనాయుడు, గవర కార్పొరేషన్, గ్రంథాలయసంస్థ డైరెక్టర్లను ఎమ్మెల్యే రాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీకి విధేయతగా ఉంటామని వారంతా ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడి బలమైన నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రజలతో మమేకమవుతూ వారి సంక్షేమం కోసం కృషి చేయడమే నిజమైన నాయకత్వ లక్షణమని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, నాలుగు మండలాల తెదేపా అధ్యక్షులు శంకరరావు, నాగ సూర్య చంద్ర, మత్స్యరాజు, ఎం.వి.వి.సత్యనారాయణ, పార్టీ మాజీ అధ్యక్షుడు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు.

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణవాసులకు తాగునీటి ఎద్దడి లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చెప్పారు. శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మంగళవారం ప్రారంభించారు. తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, ఎంపీటీసీ సభ్యురాళ్లు రూపాదేవి, పెదబాబు, సూర్యనారాయణ, భూమిరెడ్డి శ్రీను, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గూనూరు సురేష్ తదీతరులు పాల్గొన్నారు.

ఎన్నికలొస్తేనే హామీలు గుర్తొస్తాయా ?

మాకవరపాలెం, న్యూస్‌టుడే: నారాయణరాజుపేట గ్రామానికి పొలాలకు మధ్యలో ఉన్న సర్పానది కారణంగా గ్రామస్థులు దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు పొలాల నదికి అవతలివైపు ఉండటంతో రోజూ నదిలో దిగి పొలాలకు వెళ్లాల్సి వస్తోంది. పశువుల పాకల నదికి ఆటువైపు ఉండడంతో వరదలు వచ్చినప్పుడు పశువుల ఎలా ఉన్నాయో తెలియక రైతులు భయంతో వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నదిలో ప్రవాహం పెరిగితే పీకల్లోతు నీటిలో వెళుతూ ఒడ్డుకు చేరుకోవాల్సి ఉంటుంది. వంతెన నిర్మాణం కోసం 2014, 2019 ఎన్నికల్లో సర్పంచి అభ్యర్థులను ప్రభుత్వానికి అనుకూలంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలో 421 పోలింగ్ కాగా కూటమికి 181 వచ్చాయి. ఈ స్థానిక ఎన్నికల్లో సర్పంచి అభ్యర్థి ఏకగ్రీవం కావాలంటే వంతెన నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని చెబుతున్నారు.

సర్పానది దాటి పొలంలోకి వెళ్తున్న నారాయణరాజుపేట గ్రామస్థులు

ఈ-నారీతో అతివల ఆర్థికవృద్ధి

చోడవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నివసించే యువతులకు జీవనోపాధి కలిగేలా ఈ-నారీ దోహదపడుతుంది. ప్రస్తుతం గ్రామాల్లో డ్వాక్రా సంఘాల సభ్యురాళ్లతో సమావేశాల ఏర్పాటు చేసి ఈ-నారీల ఎంపిక చేయడంలో వెలుగు సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎంపికైన వారు డ్వాక్రా సంఘంలోని మహిళలకు బ్యాంకింగ్, రికార్డుల నిర్వహణ వంటి అంశాల్లో వారికి తర్ఫీదు ఇవ్వడం, సహకరించడం వంటి పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియ ఈనెల 15తో ముగుస్తుంది.

▮ గ్రామాల్లో డ్వాక్రా గ్రూపులను ఇప్పటి వరకు సీఏ పర్యవేక్షించే వారు. ఇకపై ఈ-నారీగా ఒకరిని చేసి ఈ బాధ్యతలను పర్యవేక్షిస్తారు. దీనికోసం పది సంఘాలకు ఒక మహిళను ఎంపిక చేసి వారికి గౌరవవేతం ఇవ్వనున్నారు. ఎంపికైన మహిళ తమ పరిధిలోకి పది సంఘాల బాధ్యతలు చూడాల్సి ఉంటుంది. సభ్యురాళ్లు పొదుపు చేసేలా రుణనగదు సకాలంలో చెల్లించడం, సంఘాల రికార్డులను నిర్వహించడం వంటి పనులు చేస్తారు. ఈ-నారీగా ఎంపిక కావాలంటే తప్పని సరిగా డ్వాక్రా గ్రూప్‌లో సభ్యులుగా ఉండాలి. పదో తరగతి తప్పక ఉత్తీర్ణులు కావాల్సి ఉంది.

గ్రామాల్లో ఈ-నారీ ఎంపిక కోసం సమావేశమైన సభ్యురాళ్లు

▮ చోడవరం వెలుగు కార్యాలయం పరిధిలో 2,200 వరకు డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు దాదాపు 200మంది ఈ-నారీల ఎంపిక కార్యక్రమం జోరుగా సాగుతోంది. వెలుగు సిబ్బంది గ్రామాలకు వెళ్లి గ్రూప్ సభ్యురాళ్లతో సమావేశమైన ఆసక్తి కలిగిన వారిని ఎంపిక కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. ఈ కార్యక్రమం పై వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు బి.డి.తిలక్ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యల్లో భాగంగా దీన్ని చేపడుతున్నట్లు తెలిపారు. చోడవరంలో ఇప్పటి వరకు 58 మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

'పది' పరీక్ష కేంద్రాల పరిశీలన

కె.కోటపాడు, న్యూస్‌టుడే: పది పరీక్షలను పకడ్బందీగా జరిపేందుకు కేంద్రాలను గుర్తిస్తున్నామని పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ పరీక్షల విభాగం అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ పేర్కొన్నారు. కె.కోటపాడు ఉన్నత పాఠశాల, అయ్యన్న విద్యాసంస్థలలోని పరీక్షలు నిర్వహించనున్న గదులను ఇతర వసతులను మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎంఈఓలు సత్యనారాయణ, ప్రసాదు, అయ్యన్న విద్యాసంస్థల అధినేత ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు ఉన్నతపాఠశాలను పరిశీలించిన కమిషనర్ శ్రీధర్

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్ష కేంద్రాలను శ్రీధర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. పలు పరీక్ష కేంద్రాల్లోని పరిస్థితులను పరిశీలించారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఎంఈఓలు పాండురంగారావు, సింహాచలం, హెచ్ఎంలు శేషగిరిరావు, రామిరెడ్డి, మల్లికార్జునరావు, శేషుబాబు, కావ్య, కె.వి.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కానరాని స్వచ్ఛత

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం చోడవరం తహసీల్దారు కార్యాలయం ఆవరణ గోతులు, చెత్తచెదారంతో అధ్వానంగా ఉంది. వర్షం కురిస్తే ఆవరణంతా చిన్నపాటి తటాకం మాదిరిగా కనిపిస్తోంది. ఇక పారిశుద్ధ్యం పట్ల కార్యాలయంలో పని చేసే ఉద్యోగులకు ఏమాత్రం శ్రద్ధ లేదు. కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహించుకొని వెళుతున్నారే తప్ప అక్కడి పరిసరాల శుభ్రత గురించి పట్టించుకోవడం లేదు. ప్రధాన రహదారిని అనుకొని ఉన్న ప్రహరీ లోపలి వైపు వ్యర్థాలు కనిపిస్తున్నాయి. దీంతో దుర్గంధం వ్యాప్తి చెందుతోందని కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న వారంతా వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలే ఇలా ఉండే ఇక పాలనాపరమైన విషయాల్లో ఎంత నిబద్ధతతో పని చేస్తున్నారో అని ముక్కున వేలేసుకుంటున్నారు.

నాణ్యమైన భోజనం పెట్టకుంటే చర్యలు

కె.కోటపాడులో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంఈఓలు సత్యనారాయణ,ప్రసాదు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుంటే చర్యలు తీసుకుంటామని ఎంఈఓలు సత్యనారాయణ, ప్రసాద్ నిర్వాహకులను హెచ్చరించారు. వీరు మంగళవారం కె.కోటపాడు ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణను ఆకస్మికంగా పరిశీలించారు. వంటలు సరిగాలేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొతాదు మేరకు సరకులు వేసి నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

జి.కొత్తపల్లిలో జాతీయ దత్తత అవగాహన సదస్సు

చీడికాడ, న్యూస్‌టుడే: జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం చీడికాడ మండలం జి.కొత్తపల్లిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారిని అధికారిక దత్తత చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని డీసీపీయూ పి.మంగ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హేమసుందరరావు, సర్పంచి సూర్యనారాయణ, ఏఓ శ్రీనివాస్, కొల్లి పైడినాయుడు, కొల్లి అప్పలనాయుడు, జిల్లా మెంటల్ హెల్త్ అనీల్‌కుమార్, మహిళా పోలీస్ సంతోషికుమారి పాల్గొన్నారు.

ఘనంగా రెట్లమ్మ పండగ

నాతవరం, న్యూస్‌టుడే: వెదురుపల్లిలో గ్రామదేవత రెట్లమ్మ పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి కైలాసకొండ ప్రాంతంలో ఆలయం వద్దకు భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని సాయంత్రం వరకూ పూజలు చేశారు. అనంతరం ఊర్లో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

71వేల దీపాలతో దీపోత్సవం 14న

చోడవరం/పట్టణం: స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయంలో శుక్రవారం కార్తిక బహుళదశమి సందర్భంగా సాయంత్రం 6గంటలకు 71వేల దీపాలతో దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ గూనూరు సురేష్, అర్చకులు కొడమంచిలి చలపతి మంగళవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక దీపం వెలిగించి తోటి భక్తులకు కూడా దీపారాధన చేసే అవకాశం ఇవ్వాలని తెలిపారు.

గంజాయి తరలింపు.. ఐదుగురి అరెస్టు

చీడికాడ: అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి పల్నాడు జిల్లాకు గంజాయి తరలిస్తున్న ఐదుగుర్ని చీడికాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారంతో మంచాల గదబూరు వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. నాలుగు బైక్‌లపై 18 కేజీల గంజాయితో వస్తున్న ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అల్లూరి జిల్లా పెదబయలు మండలానికి చెందిన ముగ్గురు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ఉన్నట్లు గుర్తించామని ఎస్సై పేర్కొన్నారు.

పట్టుబడిన గంజాయి, నిందితులతో పోలీసులు

క్వారీల అనుమతులు రద్దు చేయాలి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో కొత్తగా గ్రానైట్ క్వారీలకు అనుమతులు రద్దు చేయాలని సీపీఎం కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, నాయకులు ధర్నా చేశారు. మండలంలోని అవురువాడ పంచాయతీ పరిధిలో పర్యావరణ అనుమతి సభ నర్సీపట్నం ఆర్డీఓ వీవీ రమణ, ఏఈ పైడి వెంకట ముకుందరావు పొల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పటికే అవురువాడ పంచాయతీలో పరిధిలో చాలా గ్రానైట్ క్వారీలు ఉన్నాయని ఈ క్వారీల వల్ల 40అడుగులకే నీరు వచ్చే చేతి పంపులు, బోరు బావులు ఇంకిపోతున్నాయని, 200 మీటర్లు రిగ్గ తీసిన కలుషిత నీరే వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యురాలు కె.భవాని గిరిజనులు పాల్గొన్నారు.

కలుషిత నీటిని చూపిస్తూ నినాదాలు చేస్తున్న నాయకులు, గిరిజనులు

బల్క్‌డ్రగ్ వ్యతిరేక పోరాటానికి ఐద్వా మద్దతు

గొలుగొండ, న్యూస్‌టుడే: రాజయ్యపేటలో మత్స్యకారుల జీవితాలను విషపూరితం చేసే బల్క్‌డ్రగ్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నట్లు ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు గౌరీ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల మహిళా సంఘం సభ్యులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. దీనికి సంఘీభావం తెలుపుతున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు సూర్యప్రభ, సత్య తదితరులు పేర్కొన్నారు.

గణనీయంగా తగ్గిన చెరకుసాగు

▮ రెండేళ్లుగా చెరకు సాగు గణనీయంగా తగ్గిందనే చెప్పుకోవాలి. గతంలో ఒమ్మలికాటా నుంచి 20 వేల టన్నుల వరకు పరిశ్రమకు వెళ్లేది. ఈ ఏడాది దాదాపు 10వేల టన్నులు మాత్రమే వెళ్లింది. కూలీల ఖర్చులు కూడా పెరుగుతుండటంతో క్రమంగా సాగు నుంచి రైతులు వారంతట వారే వైదొలగుతున్నారు.

ఖాళీగా చెరకు తూనిక కేంద్రం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఏటా సాగుకోసం పెట్టుబడి పెరిగిపోతుండటంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కక ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టినా ఆశించిన ఫలితాలు రావట్లేదు. చెరకు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గతంలో జిల్లాలోని గోవాడ చక్కెర పరిశ్రమపై ఆధారపడి ఎందరో రైతులు చెరకు సాగువైపు కదిలారు. ప్రస్తుతం అక్కడ గానుగాట నిలిపివేయడంతో ఇప్పటికే పంట వేసిన వారంతా అయోమయంలో పడ్డారు.

▮ రెండేళ్లుగా చెరకు రైతులు తీవ్ర నష్టాలు చూస్తున్నారు. మాడుగుల మండలంలోని కేజే పురం, ఎం.కె వల్లాపురం, ఒమ్మలిలో చెరుకు కాటాలున్నాయి. కాటాలున్నాయి. గతంలో సుమారుగా రెండువేల హెక్టార్లలో పంట వేసేవారని ఈ ఏడాది మాత్రం 650 ఎకరాల్లో మాత్రమే పరిమితమైందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఆర్య వైశ్యుల వనసమారాధన

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రం దేవరాపల్లిలో ఆర్య వైశ్యుల కార్తిక వన సమారాధన మంగళవారం జరిగింది. కుటుంబ సమేతంగా జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విందు, వినోదంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీపీ భాస్కరరావు తదితరులు హాజరయ్యారు. వారిని నిర్వాహకులు సత్కరించారు. దేవరాపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కన్యక పరమేశ్వరి ఆలయాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.

దేవరాపల్లి: ప్రజలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ పేర్కొన్నారు. చింతలపూడి పంచాయతీలోని నేరళ్లపూడి, బోడిగరువు తదితర గ్రామాల్లోని మొంథా తుపాను బాధితులకు నిత్యావసర సరకులను మంగళవారం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల తెదేపా అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఔషధ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లిలోని వివిధ మందుల దుకాణాల్లో ఔషధ అధికారుల బృందం మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేసింది. అనకాపల్లి జిల్లా ఔషధ అధికారి కె.ఇందిరా భారతి ప్రభుత్వ ఆసుపత్రిలోని మందుల్ని తనిఖీ చేశారు. మిగతా జిల్లాల నుంచి వచ్చిన అధికారులు గ్రామంలోని మందులషాపుల్ని తనిఖీ చేశారు. అధికారులు వచ్చారన్న సమాచారం తెలుసుకున్న కొందరు దూకాణాలు మూసి ఉడాయించారు. తనిఖీ అధికారులు వెళ్లిపోయిన తరువాత యధావిధిగా షాపులు తెరిచారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఔషధ అధికారి కె.ఇందిరా భారతి మాట్లాడుతూ.. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే వెంటనే 7382934394కు ఫోను చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల్ని తనిఖీ చేస్తున్న ఔషధ అధికారి ఇందిరా భారతి

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర
స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

శునకాల దాడిలో నలుగురికి గాయాలు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం గండివారి వీధిలో మంగళవారం శునకాలు రెచ్చిపోయాయి. రోడ్డులో నడిచి వెళ్తున్న నలుగురిపై దాడి చేశాయి. గాయాలపాలైన దుర్గ (45), గంగేంద్ర(12), మోక్ష (7), దీపిక (6)లను స్థానికులు పీహెచ్‌సీకి చికిత్స నిమిత్తం తరలించారు. వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పెందుర్తి

నేడు వేపగుంటలో ఎమ్మెల్యే పర్యటన

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం వేపగుంటలో పర్యటిస్తారని 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు కార్యాలయ వర్గం మంగళవారం తెలిపింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ (పీఎంఏవై) బీఎల్‌సీ 2.0 కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10.30 గంటలకు వేపగుంట ముత్యమాంబకాలనీలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు హాజరుకావాలని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం పంచాయతీ పరిధి కాశారం కాలనీలో చెత్త పేరుకుపోయింది. - రమేశ్. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: పెదగొల్లలపాలెం పంచాయతీ కార్యాలయం వెనుక గెడ్డలో వ్యర్థాలు పడేస్తున్నారు. - కె.శ్రీను. ✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. -వై.రాజేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ ఇన్‌ఛార్జి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వ వార్డు శేషాద్రినగర్‌లోని పలు రోడ్లు నిర్మాణానికి నోచుకోవడం లేదు. మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నాం. - మహేశ్. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం, ఈఈ

భారీ వృక్షం తొలగింపు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయం వెనుక నేలకొరిగిన భారీ వేపచెట్టును జీవీఎంసీ సిబ్బంది తరలించారు. చెట్టుపడిపోయి స్థానికులకు అసౌకర్యంగా మారడంతో ఈనెల 10న 'నేలకొరిగిన భారీ వృక్షం' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి జోనల్ ఇన్‌ఛార్జి జడ్సీ శంకర్రావు స్పందించి చెట్టు తొలగించాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సిబ్బంది చెట్టును తొలగించారు.

★ మొంథా తుపాను కారణంగా రవినగర్‌లో నేలకొరిగిన చెట్లను రహదారులపక్కన వదిలేయడంతో ఈనెల 8న 'ఎక్కడి చెట్ల కొమ్మలు అక్కడే' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు స్పందించి సిబ్బందితో వాటిని మంగళవారం తొలగించారు. రెండు ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అద్దంలాంటి దారులు.. అధ్వానంగా తవ్వేస్తున్నారు..

ధ్వంసమైన పెందుర్తి జనచైతన్య లేఅవుట్ - చినముషిడివాడ రోడ్డు కూడలి

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన నూతన రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. ప్రణాళిక, ముందుచూపు లేని యంత్రాంగం పనితీరుతో డబ్బు వృథా అవుతోంది. దీంతో ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. జీవీఎంసీ జోన్-8 పరిధిలోని పలు కాలనీల్లో కొత్తగా నిర్మించిన రహదారులను భూగర్భ మురుగు నీటి వ్యవస్థ పనులకు తవ్వేస్తున్నారు.

ఎప్పటికి పూర్తవునో..?

జోన్-8 పరిధిలోని పలు వార్డుల్లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ పనులు 2018లో ప్రారంభమయ్యాయి. ఏడేళ్లు పూర్తవుతున్నా ఇంకా పలు ప్రాంతాల్లో పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూగర్భ పైపుల ఏర్పాటుకు బాగున్న రోడ్లను తవ్వేశారు. గొట్టాలు అమర్చిన తర్వాత మట్టితో పూడ్చి కొన్నాళ్లు వదిలేశారు. అనంతరం కాంక్రీటుతో గోతులు పూడ్చారు. ఆయా పనులు సక్రమంగా జరగకపోవడంతో పలుచోట్ల కాంక్రీటు కుంగిపోయి ఇప్పటికీ రోడ్లు గోతులుగానే ఉన్నాయి.

కొన్ని చోట్ల తారు రోడ్లను సైతం కాంక్రీటుతో మరమ్మతులు చేశారు. పైపులు అమర్చే పనులు ఎట్టకేలకు పూర్తయితే మరో కొత్త సమస్య వచ్చిపడింది. భవనాలకు యూజీడీ కనెక్షన్లు ఇచ్చేందుకు మరోసారి తవ్వకాలు జరుపుతున్నారు. 95, 96, 97 వార్డుల పరిధిలో ఎక్కడ చూసినా ఇవే పనులు కనిపిస్తున్నాయి.

ముందే మేల్కొంటే ప్రయోజనం

ఏళ్లుగా జరుగుతున్న యూజీడీ పనుల నేపథ్యంలో రహదారి నిర్మాణానికి ముందే కనెక్షన్లు మంజూరు, ఇతర తవ్వకాలు పనులు చేపడితే మేలని పలువురు అభిప్రాయపడుతున్నారు. శాఖల మధ్య సమన్వయం లోపించడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకపై జరగబోయే పనులను ప్రణాళికతో చేపట్టి ప్రజాధనం వృథాగా పోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

యూజీడీ కనెక్షన్లకు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు కాలనీల్లో రహదారుల నిర్మాణ పనులు చేపట్టింది. అయితే తాజాగా యూజీడీ కనెక్షన్ల కోసం రెండేళ్ల క్రితం నిర్మించిన అద్దం లాంటి దారులను తవ్వేస్తున్నారు. దీంతో పరిస్థితి మొదటికొచ్చేసిందని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. గోతుల దారుల సమస్య పరిష్కారానికి కొత్త నిర్మాణాలు చేస్తే మళ్లీ వాటిని తవ్వేసి ధ్వంసం చేస్తున్నారని వాపోతున్నారు. కొన్ని చోట్ల యూజీడీ మ్యాన్‌హోళ్లు కుంగిపోయి మురుగు బయటకు వస్తోంది. అలాంటప్పుడు కూడా మరమ్మతులు చేపట్టేందుకు రోడ్లు తవ్వేస్తున్నారు. తవ్వకాలు చేసిన తర్వాత వాటిని శాస్త్రీయ పద్ధతిలో ప్రమాణాలు పాటించి మరమ్మతు చేయడం లేదు.

ఉపాధి కల్పనే లక్ష్యం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: ఉపాధి కల్పన లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఏపీఐఐసీ ఫేజ్-2 పరిశ్రమలు-ఉపాధి కల్పనలో భాగంగా ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరవాడలో పరిశ్రమల స్థాపించడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్నారు. దీంతో చిన్న వ్యాపారాలకు ఊతం లభిస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. పారిశ్రామిక వాతావరణం సృష్టించి నిరుద్యోగ సమస్య తీర్చడమే ప్రభుత్వ ఎజెండా అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ సూర్యనారాయణ, పరవాడ మండల స్పెషల్ ఆఫీసర్ సరోజిని, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, బాబాయ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్లబాబూరావు, తానాం సర్పంచి కన్నూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుష్కర వార్షికోత్సవం

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం మారుతి జంక్షన్‌లో కొలువైన అభయాంజనేయ స్వామి 12వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం చేశారు. గోత్ర నామాలతో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా హనుమత్ పంచక శాంతి కల్యాణం, మహా కుంభాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పంచకర్ల ప్రసాదరావు, స్థానిక, 84, 85వ వార్డుల కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసరావు, మాడుగుల చిన్నతల్లి, ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

గాలిలో దీపం.. తప్పదు ప్రమాదం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరానికి సమీపంలో విద్యుత్తు స్తంభానికి ఉన్న విద్యుత్తు దీపం గాలిలో వేలాడుతోంది. దీపాన్ని సరిగ్గా బిగించకపోవడంతో అవి ఊడిపోయి ప్రస్తుతం విద్యుత్తు వైర్లపై ఆధారపడి ఉంది. ఏమాత్రం పెద్దగా గాలి వేసినా పడిపోయే ప్రమాదం ఉంది. ఈ మార్గంలో నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మురుగు కూపంగా రహదారి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ప్రకాశ్‌నగర్ పోర్టు కాలనీలోని మూడవ లేఅవుట్ రహదారిపై మురుగు తిష్ట వేసింది. పది రోజులుగా ఈ ప్రాంతంలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థకు సంబంధించిన మ్యాన్‌హోల్ నుంచి మురుగు బయటకు ప్రవహిస్తోందని కాలనీవాసులు తెలిపారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జీవీఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా మాకు సంబంధం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై పెద్దఎత్తున నిలిచిపోయిన మురుగు అపరిశుభ్రంగా మారింది. తీవ్రమైన దుర్వాసనతో నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

గుంతలు పూడ్చండి సారూ..!

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మీదుగా వెళ్తున్న పినగాడి- కోటపాడు రహదారి దారుణంగా ఉంది. అడుగడుగునా గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు సమస్య తీవ్రత ఇంకా పెరిగింది. గుంతల్లో నీరు నిలిచిపోయి రహదారి చెరువును తలపిస్తుంది. దీంతో ద్విచక్రవాహనాలు అందులో కూరుకుపోయి ముందుకు కదలడం లేదు. దేవరాపల్లి, కె.కోటపాడు, మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారి మీదుగానే నగరానికి ప్రయాణం సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో చోరీ

పరిశీలిస్తున్న సీఐ మల్లికార్జునరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి పెదముషిడివాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాల మేరకు.. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి 1200 గ్రాముల వెండి ఆభరణాలు, హుండీలోని రూ.3వేల నగదును దొంగిలించారు. ఈ మేరకు మంగళవారం స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పిల్లలు రోజూ పోషకాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని డాక్టర్ చక్రవర్తి పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో చినముషిడివాడ లక్ష్మీనగర్ లోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో పోషకాహారంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నిపుణులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని చైతన్య, ఐటీసీ సంస్థ ప్రతినిధి సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న ఐటీసీ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: లారస్ ల్యాబ్ యూనిట్ -3లోని ఉద్యోగులకు పోలీసులు మంగళవారం సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ.. డిజిటల్ అరెస్టు, తప్పుడు పెట్టుబడి యాప్‌లు, వర్క్‌ఫ్రం హోం ఆఫర్స్ ద్వారా జరిగే మోసాలను వివరించారు. నేరస్థులు తప్పుడు లింకులు పంపించి బ్యాంకు అకౌంటులో డబ్బులు దోచుకునే విధానాన్ని తెలిపారు. ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ మహిళా ఎస్సై విజయకుమారి, పోలీసు సిబ్బంది లారస్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్లు చంద్రశేఖర్, పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల నిత్య కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

12 నుంచి వాహనాల మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో 12 నుంచి 16 వరకు పలు ప్రాంతాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని సీపీ శంఖబ్రతబాగ్చీ మంగళవారం తెలిపారు. మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనదారులకు ప్రవేశం ఉండదని, విశాఖ కంటి ఆసుపత్రి నుంచి సిరిపురం వరకు ఉన్న రహదారిలో వాహన రాకపోకలు ఉండవన్నారు. నగరంలోని ముఖ్య హోటల్స్ పరిసరాల్లో సందర్భానుసారంగా ట్రాఫిక్‌ను నిలిపేస్తామన్నారు. 14 నుంచి 15 వరకు శ్రీకాకుళం, విజయనగరం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా, అలాగే అనకాపల్లి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి మీదుగా ప్రయాణించాలన్నారు.

ఉగ్రదాడి నేపథ్యంలో పోలీసుల అప్రమత్తత

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

పెందుర్తి, న్యూస్‌టుడే: దిల్లీలో ఉగ్రదాడి నేపథ్యంలో పెందుర్తి పోలీసులు అప్రమత్తమయ్యారు. సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ప్రధాన రహదారుల్లో వాహనాల తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరించే వారిపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పరిచయం లేని వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వడం, ఆశ్రయం కల్పించడం చేయవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 112 నంబర్ ద్వారా పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

పనులు ప్రారంభిస్తున్న సర్పంచి అమ్మలు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని గొర్లెవానిపాలెం సర్పంచి గొర్లి అమ్మలు అన్నారు. పంచాయతీ నిధులు రూ. 5 లక్షలతో పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో రోడ్డు నిర్మాణానికి మంగళవారం పనులు ప్రారంభించారు. మిగిలిన పంచాయతీ నిధులతో గ్రామంలోని విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తరుణశ్రీ, ఉప సర్పంచి రామారావు, గొర్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని చీమలాపల్లి గ్రామపెద్దలు పిలుపునిచ్చారు. గోపాలపట్నం ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరాల నిర్వహణలో భాగంగా మంగళవారం కాలనీలోని పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రోగ్రాం అధికారి గణపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎర్రయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న స్థానికులు, విద్యార్థులు

విద్యార్థులకు అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ, అధ్యాపకులు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులు ఎన్.ఆనంద్‌బాబు, టి.పయానిలు భువనేశ్వర్‌కు చెందిన ఎస్పీ లీక్ టెస్టింగ్, ఆటోమేషన్ ఎలక్ట్రికల్ కోర్ కంపెనీలో ఉద్యోగ అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ, అధ్యాపకులు సత్కరించి అభినందించారు.

ఫార్మా ఉద్యోగి ఆత్మహత్య

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. ఆ వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం దూసి గ్రామానికి చెందిన చందక శ్రీనివాస్ (33)కు ఏడాది కిందట వివాహం జరిగింది. చిప్పాడ ప్రాంతంలోని ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ తగరపువలసలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా కొద్ది నెలల కిందట భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పట్నుంచి శ్రీనివాస్ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందాడు. ఈక్రమంలో చిట్టివలస రామాలయం మలుపు వద్ద సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తన సమీప బంధువుకు ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబీకులు హుటాహుటిన చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను సమీప ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం వేకువజామున మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నరవ కాలనీలు.. అపరిశుభ్రతకు ఆనవాళ్లు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవలోని పలు కాలనీలు అపారిశుద్ధ్యంగా ఉంటున్నాయి. ఈ ప్రాంతంలోని కాలనీలు నగరానికి దూరంగా ఉన్న గాజువాక జీవీఎంసీ జోనల్ కార్యాలయం పరిధిలో ఉన్నాయి. దీంతో అధికారులు పట్టించుకోవడం లేదు. గండిపేట, దుర్గానగర్, ఎల్‌జీనగర్, శివాలయం, పైడిమాంబ కాలనీలు ఒక్క రోజు కూడా పారిశుద్ధ్యానికి నోచుకోవడం లేదని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రధాన రహదారులను, కాలువలను మాత్రమే శుభ్రం చేసి కాలనీలను కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

ఇదీ పరిస్థితి..

ప్రధాన వైద్యాధికారి, శానిటరీ సూపర్‌వైజర్లు ఆయా కాలనీలను సందర్శించిన సందర్భాలు ఎక్కడా కనిపించడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు మాత్రమే కాలనీలకు వస్తున్నారు. తరువాత మరి రావడం లేదు. శివారు ప్రాంతాలు కావడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడా ప్రణాళిక ప్రకారం శుభ్రత చర్యలు చేపట్టడం లేదని. నచ్చిన చోట ఏదో తూతూమంత్రంగా పనులు చేయించి వెళ్లిపోతున్నారని స్థానికులు తెలిపారు.

నరవ గండిపేట కాలనీలో కాలువ దుస్థితి

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

కాలనీల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.
–మొల్లి ముత్యాల నాయుడు, 88 వార్డు కార్పొరేటర్

ప్రథమ వర్ధంతి

మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి,
మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం స్వర్గస్తులై
నేటికి సంవత్సరం పూర్తయిననూ మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో....

కీ॥శే॥ శ్రీమతి సుఖవాసి రాజేశ్వరి గారు
జననం : 10-10-1944 మరణం : 24-11-2024
Wo కీ॥శే॥ సుఖవాసి సత్యనారాయణ
(చిట్టిబాబు) గారు

కుమారులు - కోడళ్ళు
సుఖవాసి గోపాల్ (లేటు) - విజయలక్ష్మి
సుఖవాసి కిరణ్‌కుమార్ - లావణ్య
సుఖవాసి లీలాకుమార్ (లేటు) - రోజారమణి
సుఖవాసి సతీష్‌కుమార్ - రమాదేవి
కీ॥శే॥ సుఖవాసి వెంకటరమణ గారు, కుటుంబసభ్యులు
కీ॥శే॥ సుఖవాసి నారాయణరావు గారు, కుటుంబసభ్యులు

మనమలు
సుఖవాసి రవిసత్య - రాజ్యలక్ష్మి
సుఖవాసి పవన్‌సాయి దినేష్
సుఖవాసి చైతన్యగోపాల్

ముని మనుమరాలు, ముని మనుమలు:
సుఖవాసి అధ్యశ్రీ, సుఖవాసి తన్విక రాజ్, చౌదరి లౌక్య,
రాంపిళ్ళ జియాన్ష్, రాంపిళ్ళ రుద్విక్ మురారి, పోతిన ధన్విశ్రీ

మనుమరాళ్ళు: చౌదరి రాజీ - చౌదరి నరేష్
రాంపిళ్ళ చందన - రాంపిళ్ళ స్వరూప్
పోతిన దీప - పోతిన అభిషేక్‌రాజ్
గరి సాయిరాజ్ మౌనిక - గరి సాయి రాహుల్
గరి నాగరమణి - గరి శ్రవంత్
సుఖవాసి ప్రియాంక

సంవత్సరీకం: తేది: 12-11-2025 బుధవారం
ఉదయం 10.00 గం॥లకు పెందుర్తి మండలం,
గుర్రమ్మపాలెం గ్రామంలో మా స్వగృహము
నందు జరుగును.
విందు: మధ్యాహ్నం 12-00 గం॥లకు

(c) eenadu

సత్యసాయి శత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిద్దాం

పుట్టపర్తి : సత్యసాయి శత జయంత్యుత్సవాలను వైభవంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఉత్సవాల కమిటీ సభ్యులైన మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు కృష్ణబాబు, అజయ్ జైన్‌తోపాటు జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో భేటీ అయ్యారు. వేడుకల వేదిక హిల్‌వ్యూ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 13 నుంచి 23 వరకు జరిగే ఉత్సవాలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. మంత్రి పయ్యావుల మాట్లాడుతూ భక్తులకు అనుగుణంగా సదుపాయాలు కల్పించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. మంత్రి సవిత మాట్లాడుతూ సమగ్ర ప్రణాళికతో ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి రఘునాథరెడ్డి పలు సూచనలు చేశారు.

ప్రధాని మోదీ, రాష్ట్రపతి రాక

ఈనెల 19న మహిళ దినోత్సవానికి ప్రధాని మోదీ 22న సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, 23న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు సీఎం చంద్రబాబు, వేడుకల్లో పాల్గొంటారని మంత్రులు పేర్కొన్నారు.

స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు అనగాని, ఆనం, పయ్యావుల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు

విద్యార్థి.. అయోమయస్థితి

ఆత్మకూరు మండలంలోని వేపచెర్ల ప్రాథమిక పాఠశాలలో 5తరగతులకు 22 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి చదువులు చెప్పేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా 1, 2 తరగతులను ఒక గదిలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను మరో గదిలో ఉంచి పాఠాలు చెబుతున్నారు. ఆ గదిలో ఉపాధ్యాయుడు ఎవరికి పాఠం చెబుతున్నారో పిల్లలకు అర్థం కాని పరిస్థితి కొనసాగుతోంది. విద్యాశాఖాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, ఆత్మకూరు

పశుసంవర్ధకశాఖలో నిధులు మేసేశారు!

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం): జిల్లా పశుసంవర్ధక శాఖలో భారీ అవినీతి వెలుగులోకి వచ్చింది. ఎవరు అడుగుతారులే అనే ధైర్యంతో రూ.కోట్లు పక్కదారి పట్టించారు. వివిధ పథకాలకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఖాతాల్లో ఉన్న సొమ్మును విభాగంలోని కొందరు అధికారులు పంచేసుకున్నారు. పలు దఫాలుగా నిధుల్ని నేరుగా కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి మళ్లించినట్లు తెలుస్తోంది. ఆడిట్ అధికారులను సైతం మచ్చిక చేసుకుని విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇటీవల డిపార్ట్‌మెంట్‌లో ఆడిట్ నిర్వహించారు. నిధుల వినియోగానికి సంబంధించిన రెండు పుస్తకాలను ఉద్దేశపూర్వకంగా దాచేసినట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల కిందట సదరు లెక్కలను పరిశీలించగా గోల్‌మాల్ జరిగినట్లు బయటకు వచ్చింది.

కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి..

జిల్లా పశుసంవర్ధక శాఖకు సంబంధించిన నిధులను పలు బ్యాంకుల్లో ఖాతాల్లో జమ చేస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా

రూ.2 కోట్లు పక్కదారి పట్టించిన వైనం

వచ్చిన సొమ్ము ఖాతాలో మిగిలిపోయింది. ఈ సొమ్ముపై వచ్చే వడ్డీని అత్యవసరాలకు వాడుకునే వెసులుబాటు ఉంది. గతంలో జిల్లాలో పనిచేసిన ఓ జాయింట్ డైరెక్టర్ నిధులపై కన్నేశారు. కిందిస్థాయి సిబ్బంది సహకారంతో 4 నెలల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాల నుంచి రూ.2 కోట్ల వరకు కాజేసినట్లు సమాచారం. సొమ్మును ఎందుకు ఖర్చు చేస్తున్నారనే వివరాలు నమోదు చేయకుండానే భారీ మొత్తాన్ని తన కుటుంబ సభ్యుడి ఖాతాలోకి నేరుగా జమ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారమంతా ఈ ఏడాది జూన్ వరకు కొనసాగినట్లు తెలుస్తోంది.

సీనియర్ అసిస్టెంట్ సహకారం

నిధుల మళ్లింపులో జేడీకి ఓ సీనియర్ అసిస్టెంట్ సహకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈయన ద్వారానే పలు దఫాలుగా నిధుల్ని ఇతర ఖాతాల్లోకి జమ చేశారు. సీనియర్ అసిస్టెంట్ సైతం తన కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి రూ.లక్షల్లో నిధుల్ని జమ చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అవినీతి బాగోతం బయటకు రావడంతో సదరు సీనియర్ అసిస్టెంట్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

విచారించి చర్యలు తీసుకుంటాం

- ఆనంద్, కలెక్టర్, అనంతపురం

పశుసంవర్ధక శాఖలో నిధులు పక్కదారి పట్టించిన విషయం మా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో విచారిస్తాం. నిజమని తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటాం.

కస్తూర్బాలకు మహర్దశ

కొత్తపల్లి కేజీబీవీలో అదనపు వసతి గదుల పనులు

న్యూస్‌టుడే, కణేకల్లు, కళ్యాణదుర్గం గ్రామీణం

కూటమి ప్రభుత్వం రాకతో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల(కేజీబీవీ)కు మహర్దశ పట్టింది. ఒక్కో కేజీబీవీకి అదనంగా 6 గదుల సముదాయంలో కూడిన వసతి భవనాలు నిర్మిస్తుండటంతో ఇరుకు గదుల కష్టాలు తీరనున్నాయని ఉపాధ్యాయులు, విద్యార్థినులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 32 కేజీబీవీలు ఉన్నాయి. ఇందులో 6 నుంచి 10 తరగతుల్లో మొత్తంగా సుమారు 200 మంది విద్యార్థినులున్నారు. మూడేళ్ల కిందట వైకాపా ప్రభుత్వం అన్ని కేజీబీవీలను జూ.కళాశాలలుగా ఉన్నతీకరించడంతో మరో రెండు తరగతులు, ప్రయోగశాలలు పెరిగినప్పటికీ ఉన్న గదుల్లోనే సర్దుకోవాల్సిన స్థితి నెలకొంది.

జిల్లాలో 22 చోట్ల అదనపు భవనాలు

భోజనశాలల్లోనే బోధన

అదనపు గదులు నిర్మించకుండా ఇంటర్‌లో ప్రవేశాలు తీసుకోవడంతో విద్యార్థినుల కష్టాలు రెట్టింపయ్యాయి. 'నాడు-నేడు' పథకంలో అదనపు గదులు మంజూరు చేసినా... నిధులు మాత్రం మంజూరు కాకపోవడంతో పనులు పూర్తికాలేదు. ప్రతీ కేజీబీవీలో ఇంటర్ తరగతులను వసతి గృహాలు, భోజనశాల గదుల్లో తరగతులు కొనసాగించాల్సి వస్తోంది. రాత్రుళ్లు సుమారు 280 మంది విద్యార్థినులు తరగతి గదుల్లో నిద్రిస్తూ... అవస్థలు పడుతున్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు

కూటమి ప్రభుత్వం కేజీబీవీలలో వసతి గదుల నిర్మాణంపై దృష్టి సారించింది. గతంలో నిర్మించిన 10 కేజీబీవీలను మినహాయించి కణేకల్లు, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, డి.హీరేహాళ్, ఉరవకొండ, కూడేరు తదితర ప్రాంతాల్లోని 22 కేజీబీవీలకు అదనంగా 6 గదుల సముదాయ వసతి భవనాలు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలో విద్యార్థులకు గదులు అందుబాటులోకి తెచ్చేలా పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. దీని వల్ల ఇంటర్‌లో విద్యార్థినులు ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు పొందడానికి ఆసక్తి చూపుతారు.

అనంత ఆర్టీసీ బస్టాండులో తనిఖీలు చేస్తున్న త్రీటౌన్ పోలీసులు

రెండో రోజూ తనిఖీలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: దిల్లీ పేలుళ్ల ఘటనతో పోలీసు శాఖ జిల్లా అంతటా హైఅలర్ట్ ప్రకటించింది. ఎస్పీ జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అధికారులు ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. ఆలయాలు, రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, వాణిజ్య కేంద్రాలు, రద్దీ ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో క్షుణ్నంగా తనిఖీలు చేశారు. జిల్లా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వదిలివేయబడిన వస్తువులు, వ్యక్తుల కదలికలపై దృష్టి సారించారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు, వాహనాలు గమనించినట్లైతే పౌరులు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు, డయల్ 100 లేదా 112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

మంత్రి పయ్యావుల కేశవ్

ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేసిన మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్, తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో యువతకు విస్తృతంగా ఉపాధి, ఉద్యోగాల అవకాశం కల్పించడమే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం అనంత జేఎన్‌టీయూ దారిలో పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయ ఆవరణలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు శంకుస్థాపన చేశారు. ఇందుకు ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పెద ఉల్లగల్లులో 50 ఎంఎస్‌ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి ఆయన వర్చువల్ ద్వారా మాట్లాడారు. ఈనెల 13 నుంచి మూడు రోజులపాటు విశాఖ నగరంలో సీఐఐ సమ్మేళనం జరగనుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలు విరివిగా ఏర్పాటు చేసేందుకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కులను నెలకొల్పుతామన్నారు. తర్వాత మంత్రి రాప్తాడు సమీపంలో గాయిత్రీ మిల్క్ డైయిరీని ప్రారంభించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి ఛైర్మన్ సాంబశివుడు యాదవ్, కలెక్టర్ ఆనంద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగకుమార్, మేనేజర్లు సాయిసాగర్, శివమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలతో జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూకు ప్రత్యేక గుర్తింపు సాధిద్దాం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: మెరుగైన బోధన, నాణ్యమైన పరిశోధనలతో జేఎన్‌టీయూ ఖ్యాతిని జాతీయస్థాయిలో నిలపాలని ఆ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో ఉత్తమ సేవలు అందించిన అధ్యాపకులు, ఆచార్యులకు వర్సిటీ తరఫున పురస్కారాలు అందజేశారు. మంగళవారం వర్సిటీలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 30 ఏళ్లుగా బోధనలో సేవలు అందిస్తున్న 9 మంది ఆచార్యులు, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ఆరుగురికి, పేటెంట్లు సాధించిన 32 మంది, బోధన, పరిశోధన ప్రతులు ప్రచురించిన 12 మందికి పురస్కారాలు అందజేశారు.

వైద్యులు, సిబ్బందికి తాఖీదులు

ఈనాడు కథనానికి స్పందన

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే : విధులకు హాజరుకాని పలువురు వైద్యురాళ్లకు, సిబ్బందికి డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తాఖీదులు జారీ చేశారు. ఈనెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఆసుపత్రులు.. కొన్ని గంటలే సేవలు! అనే శీర్షికతో వచ్చిన కథనానికి ఆమె స్పందించి మంగళవారం అనంతపురంలోని పలు యూపీహెచ్‌సీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాయక్‌నగర్ కేంద్రం వైద్యురాలికి, ఆదిమూర్తినగర్ కేంద్రం స్టాఫ్ నర్సు, డేటా ఆపరేటర్‌కు తాఖీదులు జారీ చేశారు. హమాలీకాలనీ కేంద్రం వైద్యురాలు విధులకు హాజరుకాకుండా గ్రీవెన్స్‌కు వెళ్లానని చెప్పటంపై విచారణ చేస్తామన్నారు. నాయక్‌నగర్ కేంద్రంలో చక్రాల కుర్చీలకు వేసిన ముసుగులు తొలగించి అందుబాటులోకి తెచ్చారు. కేంద్రాల్లో రక్తపోటు ఔషధాలు, కామెర్ల పరీక్షలకు అవసరమైన కిట్లను సరఫరా చేశారు.

ఆయకట్టు రైతుల్లో కలవరం

- స్తంభించిన హెచ్చెల్సీ, ఎంపీఆర్‌ల దక్షిణ కాలువ గేటు
- ఆగిపోయిన నీటి ప్రవాహం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే : హెచ్చెల్సీ-ఎంపీఆర్ దక్షిణ కాలువ గేటు ఉన్నఫళంగా కిందకు దిగిపోయింది. దీంతో ఒక్కసారిగా కాలువలో నీటి ప్రవాహం పూర్తిగా ఆగిపోయింది. ఆ గేటును మళ్లీ పైకి ఎత్తడానికి నానా కష్టాలు పడుతున్నా ఫలితం కనిపించడం లేదు. ఐదు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

రాడ్ విరిగిపోవడంతో...

నీటి సరఫరా ఆగడంతో ఆయకట్టుదారుల్లో ఆందోళన నెలకొంది. కాలువ కింద దాదాపు 35వేల ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. పంటకు నిరంతరం నీరు అందించాల్సి ఉంది. నీటి ప్రవాహం కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. మొన్నటి మొంథా తుపాన్ సమయంలో ఎంపీఆర్ జలాశయం దక్షిణ కాలువ గేటును కొద్దిమేర కిందకు దించి నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తగ్గించారు. మళ్లీ ఈనెల 7వ తేదీన నీటి ప్రవాహ సామర్థ్యాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఆ గేటును పైకి ఎత్తడానికి యత్నించే సమయంలో ఒక్కసారిగా కిందకు దిగింది. గేటుకు కింద ఉండే రాండ్ విరిగిపోవడంతోనే ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది.

రూ.5.32 కోట్లు కేటాయింపు

ప్రస్తుత నీటి సీజన్ ముగియగానే ఎంపీఆర్ డ్యాం గేట్లకు మరమ్మతు చేయనున్నారు. దీనికి గాను వారం క్రితమే రూ.5.32కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. టెండర్ల ఖరారు ప్రక్రియలో ఉంది. స్తంభించిన గేటును పైకి ఎత్తుతున్నామని హెచ్చెల్సీ లొకలైజేషన్ ఈఈ పార్థసారథి తెలిపారు. బుధవారం నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

మొరాయించిన ప్రధాన గేట్లు

ఎంపీఆర్ జలాశయం దక్షిణ కాలువకు మూడు ప్రధాన గేట్లు ఉన్నాయి. ఇవన్నీ గత వైకాపా పాలనలోనే మొరాయించాయి. ఏ ఒక్కదానికీ మరమ్మతు చేయించలేదు. ప్రస్తుత తెదేపా కూటమి ప్రభుత్వం రాగానే గతేడాది ఒక గేట్‌కు మరమ్మతు చేశారు. ఇప్పుడు ఒక్క గేటు మాత్రమే పని చేస్తుండగా తాజాగా అది కూడా మొరాయిస్తోంది.

దక్షిణ కాలువ గేటు పైకి ఎత్తడానికి శ్రమిస్తున్న సిబ్బంది

నేడు ఇంటి కల సాకారం

9,954 గృహాల్లో ఏర్పాట్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 9,954 ఇళ్ల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. 3 లక్షల ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఈ నెల 12న జరుగనుందన్నారు. అందులో భాగంగా బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే రాష్ట్ర స్థాయి గృహ ప్రవేశ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని గుత్తిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో జరిగే సామూహిక గృహ ప్రవేశాలు ఎక్కడికక్కడ ఎంపీ, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఇళ్లులేని పేదలకు ఇదొక గొప్ప అవకాశమన్నారు. ప్రజల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఒక పండగలా జరపాలని అధికారులకు సూచించారు.

అరుగుల మీదే మాంసం విక్రయం

ఊసేలేని లైసెన్సులు, నిబంధనల బేఖాతరు

నగరంలో మాంసం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న తస్లీమ్

అరవిందనగర్ (అనంతపురం), గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: చికెన్, మటన్ విక్రయశాలల్లో నిబంధనల ఉల్లంఘనల తీరు మారడం లేదు. వాటిని వండి వారుస్తున్న తీరు చూస్తే కంగారు పడాల్సిందే. అనంతపురం నగరం పాతూరులో మాంసం విక్రయిస్తున్న దుకాణాల సముదాయంలో ఇరవై మంది వ్యాపారులు ఆహార భద్రత శాఖ లైసెన్స్ తీసుకోకుండానే మాంసం అమ్మేస్తున్నారు. గుత్తి పట్టణంనూ మాంసం దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.

కడగడం, ఉడికించడంలోనూ..

పశువైద్యుల ధ్రువీకరణ, గొర్రె, మేక ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాకే జంతువధ చేయాల్సి ఉంది. గుత్తి పట్టణంలోని కర్నూలు రోడ్డులో పొట్టేళ్లను పదుల సంఖ్యలో కోసి రోడ్డుకు ఇరువైపులా దుమ్ము ధూళి, మురుగు కాలువలున్న చోటే అమ్ముతున్నా అడిగేవారు లేరు.

- హోటళ్లలో చికెన్, మటన్ రెండు రోజులకు మించి మాంసాన్ని నిల్వ చేయకూడదు. కొనుగోలు చేసిన ఒకటి రెండ్రోజుల్లోపు ఉడికించాలి. ఇవన్నీ ఎవరూ పాటించలేదు.

అడ్డుకట్ట పడేనా.?

- గుత్తిరోడ్డులోని మార్కెట్‌లో ఆదివారం నాడు పెద్ద సంఖ్యలో మేకలు, పొట్టేళ్లు తదితర వాటిని అమ్ముతున్నారు. ఏనాడు ఏ అధికారి ఈ అమ్మకాలను తనిఖీ చేసింది లేదు. కొందరు హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు అనుమతి తీసుకోకుండా చికెన్, మటన్, చేపలు అమ్ముతున్నారు.
- కళ్యాణదుర్గం రోడ్డు మార్గంలో ఎక్కడ పడితే అక్కడ ఆరు బయట, అరుగుల మీద మాంసం కుప్పలు పోసి అమ్ముతున్నారు. నాసిరకం మాంసం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలంటే పశుసంవర్ధకశాఖ వైద్యులు, నగరపాలక సంస్థ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేస్తే ఈ బాగోతాలకు అడ్డుకట్ట పడుతుందని వినియోగదారుల భావన.

తనిఖీలు, తాఖీదులు...

- **ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు చేసిన తనిఖీలు :** 60
- **జిల్లా జేసీ కోర్టులో నాసిరకం ఆహార పదార్థాలు అమ్మిన వారిపై కేసులు:** 20
- **నాసిరకం మాంసం విక్రయిస్తున్న వారిపై కేసులు:** 8
- నగరంలో ఏడు చికెన్, మటన్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేశాం. జీఆర్ ఫంక్షన్ హాలు సమీపాన ఇర్ఫాన్ చికెన్ సెంటర్లో శీతల పెట్టెలో నిల్వ చేసిన 25 కిలోలు కోడిమాంసాన్ని గుర్తించి బయట పారబోయించాం. నిర్వాహకుడిపై కేసు నమోదు చేశాం. నిబంధనలు పట్టించుకోకుండా మాంసం విక్రయిస్తున్న ఏడుగురు వ్యాపారులకు తాఖీదులు జారీ చేశాం. నాసిరకం మాంసాన్ని అమ్మిన ఏడుగురిపై జేసీ కోర్టులో తదుపరి విచారణకు పంపించాం.

- తస్లీమ్, ఫుడ్ సేఫ్టీ అధికారిణి

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు (బుధవారం) ఉదయం పది గంటలకు శ్రీవారికి అష్టోత్తర కల్యాణోత్సవం జరుగుతుంది. ఆరు గంటలకు సాధారణ దర్శనం, ఏడుగంటల నుంచి తొమ్మిది గంటల మధ్య అభిషేకం, సహస్రకలశ సేవలు ఉంటాయి. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కీర్తి

డి.హీరేహాళ్: అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 కబడ్డీ పోటీల్లో డి.హీరేహాళ్ మండలం పులకుర్తి పాఠశాల విద్యార్థిని కె. కీర్తి జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఈ విద్యార్థినిని అభినందించి జ్ఞాపికను అందజేశారు.

అంతరిక్ష విజ్ఞానం.. విద్యార్థులకు అవకాశం

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో..

గోరంట్ల, కొత్తచెరువు, లేపాక్షి, న్యూస్‌టుడే: ఢిల్లీలో జరిగిన మూడురోజుల అంతరిక్ష విజ్ఞాన కేంద్రం సందర్శనలో పాల్గొనే అవకాశం శ్రీసత్యసాయి జిల్లాలోని సాధారణ కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు దక్కించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఇద్దరు చొప్పున మొత్తం 52 మందిని ఎంపికచేసి

విమానంలో మూడురోజుల ఢిల్లీ పర్యటన

విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకెళ్లే ఏర్పాట్లు చేసింది. ఆ పర్యటనకు గోరంట్ల మండలం కోరేవాండ్లపల్లి, లేపాక్షి మండలం శిరివరం ఉన్నత పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు వనజ, రూపిక ఎంపికై సదస్సులో పాల్గొని సోమవారం తిరిగొచ్చారు. వీరిద్దరు జిల్లాస్థాయిలో నిర్వహించిన ఎంపిక పరీక్షలో ప్రతిభ చూపడంతో ఈ అవకాశం దక్కింది.

అతిసాధారణ కుటుంబాలకు చెందిన తమకు అరుదైన అవకాశం లభించిందని, ఎంతో ఉత్తేజం నింపిందని, మంత్రులు లోకేశ్, రామ్మోహన్‌నాయుడును కలవడం కొత్త అనుభూతి నింపిందంటున్నారు. ఈసందర్భంగా రాకెట్ ఎలా తయారు చేస్తారు. అందులో ఏఏ పదార్థాలు వాడతారు, రాకెట్ ఎలా పంపిస్తారు, ప్రయాణంలో ఏకక్షలు పనిచేస్తాయి, మొదట ఎక్కడ లాంచ్ అవుతుంది తదితర విషయాలను తెలుసుకున్నట్లు 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఈ పర్యటనకు ఎంపికైన 52 మంది విద్యార్థులు వారివారి ప్రాంతాల నుంచి రైళ్లలో విజయవాడ చేరుకున్నారు. అక్కడ లోకేష్ వారిని అభినందనలు తెలిపిన అనంతరం విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. నవంబరు ఆరోతేదీ నుంచి తొమ్మిది వరకు పర్యటన సాగింది. మూడురోజుల పర్యటనలో అంతరిక్ష విద్యాలయం, నెహ్రూ ప్లానిటోరియం, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయం సందర్శించారు. ఒకరోజు రాత్రి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో విందు ఇచ్చారు. ఢిల్లీలో రాష్ట్రపతి భవన్, ఇండియాగేట్, ప్రధాన మంత్రి సంగ్రహాలయం, జాతీయ సైన్స్ సెంటర్, రష్యన్ ఎంబసీ చూశారు.

విద్యార్థి:	వనజ (9వ తరగతి)	రూపిక (9వ తరగతి)
పాఠశాల:	జడ్పీహెచ్‌ఎస్, కోరేవాండ్లపల్లి, గోరంట్ల మండలం	జడ్పీహెచ్‌ఎస్, శిరివరం, లేపాక్షి మండలం
తల్లిదండ్రులు:	రత్నమ్మ, నాగేష్	భారతి, ఈశ్వరయ్య
వృత్తి:	రాళ్లుకొట్టే పని	వ్యవసాయం
లక్ష్యం:	సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేసే విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడం	మంచి శాస్త్రవేత్తగా దేశానికి సేవలందించడం

వైభవంగా హొన్నూరుస్వామి సవారీ

హొన్నూరు స్వామి సవారీలో భక్తులు

దర్గాహొన్నూరు(బొమ్మనహాళ్), న్యూస్‌టుడే: దర్గాహొన్నూరు స్వామి దేవుని సవారీ మంగళవారం తెల్లవారుజామున అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా సాగింది. ప్రధాన వీధుల్లో గుర్రం సవారీ ఊరేగింపుగా ప్రారంభమైంది. అడుగడుగునా భక్తులు స్వామి వారికి కర్పూర చదివింపులతో మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి గుర్రానికి పొర్లు దండాలు పెట్టారు. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. హొన్నూరు స్వామిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రార్థనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామీణ సీఐ వెంకటరమణ, బొమ్మనహాళ్, కణేకల్లు, డి.హీరేహాళ్ ఎస్సైలు భద్రత చర్యలు చేపట్టారు.

25న కుడి కాలువకు నీరు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఈనెల 25న తేదీన పీఏబీఆర్ కుడి కాలువకు నీరు విడుదల చేయనున్నారు. కాలువ గేట్ల మరమ్మతు, నీటి సామర్థ్యం వంటి అంశాలపై బుధవారం హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌బాబు అధ్యక్షతన సమీక్ష జరిపారు. ఉప ఎస్ఈ పెంచలయ్య, డీఈ విజయ్ ఈఈ వెంకటేశ్వర్లు, తదితర అధికారులతో సుదీర్ఘంగా మాట్లాడారు. డ్యాం వద్ద ఉన్న కుడి కాలువ రెండు గేట్లు ఉన్నాయి. ఈ రెండింటికి మరమ్మతు చేయాల్సి ఉందన్నారు. మూడు రోజుల క్రితమే రూ.20లక్షల ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఐఏబీ తీర్మానం ప్రకారం ఈనెల 15న కుడి కాలువకు నీరు విడుదల చేయాల్సి ఉండగా, గేట్ల మరమ్మతు కారణంగా ఈనెల 25న విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ కాలువ కింద ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో 40 దాకా చెరువులు ఉన్నాయన్నారు.

వాణిజ్య పన్నుల శాఖలో పదోన్నతులు

అరవిందనగర్ (అనంతపురం): వాణిజ్య పన్నుల శాఖలో జీఎస్టీఓలకు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆశాఖ రాష్ట్ర కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో అనంతపురం డివిజన్‌లో జీఎస్టీఓలు నలుగురికి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు జిల్లా కార్యాలయానికి అందాయి. అనంతపురం డివిజన్‌లో జిలాన్‌బాషాను చిత్తూరు డివిజన్, పోతులయ్యను కడప డివిజన్, అనిల్ కుమార్‌ను అనంతపురం డివిజన్, విజయలక్ష్మిని చిత్తూరు డివిజన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

స్నేహపూరిత పోలీసింగ్‌తో సత్ఫలితాలు

ఎస్పీ జగదీష్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అనంతపురం రూరల్ సీఐ శేఖర్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసుల పట్ల సదాభిప్రాయం, విశ్వాసం ఏర్పడి ఫలితాలు రాబట్టవచ్చని ఎస్పీ జగదీష్ సూచించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీసు కాన్ఫరెన్సు హాల్లో మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో అలసత్వం ప్రదర్శించకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాత్రివేళల్లో గస్తీ పెంచి దొంగతనాలు జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ , డీఎస్పీలు శ్రీనివాసరావు, రవిబాబు, శ్రీనివాస్, వెంకటేశులు, మహబూబ్‌బాషా, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

13న జిల్లాస్థాయి సీనియర్, జూనియర్ ఆర్చరీ ఎంపిక పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నూజివీడులో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్, జూనియర్ ఆర్చరీ పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్లను ఈ నెల 13న ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి ఎస్. శివకుమార్ తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆర్డీటీ స్టేడియంలో పోటీలు నిర్వహించి అందులో ప్రావీణ్యం చూపిన క్రీడాకారులను తుది జట్లకు ఎంపిక చేస్తామని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌తో హాజరు కావాలని ఆయన సూచించారు.

రైతుల అభిప్రాయం మేరకే భూములు సేకరించాలి

రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రతినిధులు

హిందూపురం, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుకు రైతుల అభిప్రాయం మేరకే వారి భూములు సేకరించాలని రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. మంగళవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం పంక్షన్ హాల్లో ప్రభుత్వ భూసేకరణపై రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 11 లక్షల ఎకరాల భూమిని వివిధ కారణాలతో కొనుగోలు చేస్తోందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఇప్పటికే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్నారు. చిలమత్తూరు, పరిగి మండలాల్లో వేలాది ఎకరాల భూములు రైతుల వద్ద నుంచి సేకరించి ఇప్పటివరకు ఆ భూముల్లో ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. సమావేశంలో రాష్ట్ర ఐక్య ఉద్యమాల వేదిక కన్వీనర్ మహదేవ్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు గిరీశ్, చైతన్య స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గంగిరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, రంగనాయకులు, నరసింహప్ప, శ్రీనివాసరెడ్డి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

11 మండలాల్లో ఎనర్జీ టవర్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని జేసీ శివనారాయణ శర్మ తెలిపారు. టవర్ల నిర్మాణానికి తగిన భూమిని రైతుల నుంచి సేకరించాలని, వారికి తగిన పరిహారం సత్వరమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష జరిపారు. జిల్లాలో కణేకల్లు, బొమ్మనహాళ్, ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, బీకే సముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు, రాయదుర్గం, డి.హీరేహాళ్ మండలాల్లో ఎనర్జీ టవర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పునరుత్పాదక ఇంధన జోన్ నుంచి విద్యుత్తును తరలించేందుకు ఈ టవర్లు అవసరమన్నారు. అనంత నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం చేస్తారన్నారు. యల్లనూరు, పుట్లూరు, నార్పల, గార్లదిన్నె, బీకే సముద్రం వంటి ప్రాంతాల్లో పండ్లతోటలు ఎక్కువ ఉన్నాయి. రైతులు నష్టపోకుండా తగిన పరిహారం ఇచ్చేలా చూడాలన్నారు. ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్పీ శ్రీనివాస్, కలెక్టరేట్ తహసీల్దారు రియాజుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేశ్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

రైల్వే క్రీడా సంబరాలు ప్రారంభం

బుడగలు ఎగురవేసి క్రీడలను ప్రారంభిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ తదితరులు

పోటీలకు హాజరైన క్రీడాకారులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఆటలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్త, ఏడీఆర్ఎం సుధాకర్, గతిశక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజరు రామకృష్ణ అన్నారు. రైల్వే క్రీడా మైదానంలో అయిదు రోజుల పాటు జరిగే డివిజనల్ అంతర్ విభాగాల క్రీడా పోటీలు మంగళవారం కోలాహలంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైల్వే ఉద్యోగులైన క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. పోటీలతో వివిధ విభాగాల నడుమ స్నేహభావం ఏర్పడుతుందన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. పురుషులకు 13, మహిళలకు 11 రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డివిజన్ నుంచి 2వేలమందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. ఆటగాళ్లు మార్చ్‌ఫాస్ట్ చేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డీఆర్ఎం క్రీడా జ్యోతి వెలిగించారు. తొలిరోజు గుంతకల్లు ఇంజినీరింగ్, గుత్తి డీజిల్ షెడ్డు జట్ల మధ్య క్రికెట్ పోటీ మొదలైంది. కార్యక్రమంలో సీనియర్ డీఓఎం, డివిజన్ క్రీడాధికారి శ్రావణ్‌కుమార్, కో-ఆర్డినేషన్ శ్రీనివాస్, సీఎంఎస్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డీఎస్‌టీఈ చంద్రశేఖర్, గుంతకల్లు ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఆర్.ఎన్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నెట్టికంటి ప్రాకారోత్సవం

పల్లకీలో ఊరేగుతున్న ఆంజనేయస్వామి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురంలో మంగళవారం రాత్రి నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. వందల సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అర్ధ మండల దీక్షలు మొదలయ్యాయి. వేదపండితులు, అర్చకులు భక్తులకు మాలధారణ చేశారు. రాత్రి స్వామి ఉత్సవమూర్తిని పల్లకీలో ఉంచి ఆలయ ప్రాంగణంలో మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఊరేగించారు. కార్యక్రమాలను ఈఓ విజయరాజు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

పశుసంవర్ధకశాఖలో ఇద్దరు డీడీఏహెచ్‌ల నియామకం

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : రాష్ట్రంలో పశుసంవర్ధకశాఖలో సహాయ సంచాలకులకు, ఉప సంచాలకులుగా పదోన్నతులు కల్పించారు. వారిలో ఇద్దరు డీడీఏహెచ్‌లను ఉమ్మడి జిల్లాలోని ఖాళీగా ఉన్న రెండు స్థానాల్లో నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆశాఖ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో చిత్తూరు జిల్లాలోని వెటర్నరీ పాలక్లినిక్‌లో పనిచేస్తున్న డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిని హిందూపురం వెటర్నరీ పాలక్లినిక్‌కు, అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో పని చేస్తున్న ఉమామహేశ్వరరెడ్డిని ఉరవకొండ డివిజన్ డీడీఏహెచ్‌గాను నియమించారు. తక్షణమే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కేజీబీవీలకు ప్రయోగ పరికరాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: కస్తూర్బా బాలికా విద్యాలయాలకు ప్రభుత్వం ప్రయోగ పరికరాలు సరఫరా చేసింది. కేజీబీవీల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోగాలకు ఉపయుక్తంగా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ పరికరాలు పంపిణీ చేశారని ఏపీసీ శైలజా తెలిపారు. బైపీసీ, ఎంపీసీ గ్రూపులకు సంబంధించి 74 రకాలు, జంతుశాస్త్రానికి సంబంధించిన 96, భౌతికశాస్త్రానికి విభాగానికి 67, రసాయనశాస్త్రానికి సంబంధించి 117 రకాల పరికరాలు సరఫరా చేశారు.

పప్పుసెనగలో పచ్చపురుగు

పుట్లూరు: పప్పుసెనగ, మొక్కజొన్న తదితర పంటల్లో పచ్చపురుగు కనిపిస్తోందని, దాని నివారణకు తగు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేశారు. తెగుళ్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పచ్చపురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి.లీ పిచికారీ చేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రేకులకుంట శాస్త్రవేత్తలు నరసింహులు, లక్ష్మణ్, జాహ్నవి, ఏడీఏ రవి, ఏఓ కాత్యాయని, ఏఈఓ చిన్న నాగిరెడ్డి, ఎంపీఈఓ నాగలింగేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తం : జేడీఏహెచ్

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయ ఆవరణలోని డివిజన్ కార్యాలయంలో ఏడీఏహెచ్‌లు, పశువైద్యులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమచంద్ ఉదయం 10.30 గంటలకు వచ్చారు. ఆ సమయానికి 10-12 మంది మాత్రమే వచ్చారు. మరికొంత మంది ఆలస్యంగా వచ్చారు. సమీక్షకు వచ్చిన జేడీఏహెచ్ ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఆలస్యంగా వచ్చిన పశువైద్యులపై జేడీఏహహచ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోతే ఎలా అని ప్రశ్నించారు. చలికాలం ప్రారంభమైంది. పశువులు, జీవాలకు అనేక వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. రైతులను, కాపర్లను ఆయా వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూడు నెలలు కాలం రైతులకు అందుబాటులో ఉండాలని పశువైద్యులకు సూచించారు.

హత్య కేసులో ఐదుగురి అరెస్ట్

నిందితుల అరెస్టు చూపుతున్న పట్టణ సీఐ రెడ్డప్ప

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్సార్ కాలనీలో ఈనెల 9న జరిగిన షేక్ మలాన్‌బాషా హత్య కేసులో ఐదుగురు నిందితులను మంగళవారం ధర్మవరం రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రెడ్డప్ప వివరాల మేరకు.. తన సోదరిని హింసిస్తున్నాడని నిందితుడు జనార్దన్ పథకం ప్రకారం.. తన స్నేహితులైన ఇందిరానగర్‌కు చెందిన మనోజ్‌కుమార్, లక్ష్మీచెన్న కేశవపురానికి చెందిన దాసరి ఆనంద్, ఇర్ఫాన్‌తో పాటు మరో మైనర్ బాలుడితో కలిసి మలాన్‌బాషాపై దాడి చేశారు. ఇంట్లో నుంచి మృతుడిని స్నేహితులు బయటకు లాక్కురాగా, బయట జనార్దన్ పూలకుండీతో తలపై కొట్టి హతమార్చాడు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన పూలకుండీని, వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. కోర్టులో హాజరుపరిచి, రిమాండుకు తరలించామన్నారు.

అగ్నిమాపక యంత్ర సిలిండర్ పేలి ఒకరి దుర్మరణం

నిబంధనలకు విరుద్ధంగా నింపుతుండటంతో ఘటన

జిలాన్ బాషా

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా కేంద్రంలోని తపోవనంలో నివాసం ఉంటున్న జిలాన్ బాషా (32) మంగళవారం అనుమతుల్లేకుండా అగ్నిమాపక యంత్ర సిలిండర్లకు (ఎక్స్‌టింగ్విషర్) మోనో అమ్మోనియం పాస్ఫేట్‌ను నింపుతుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించి అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయా వివరాలను నాలుగో పట్టణ సీఐ జగదీశ్ వెల్లడించారు. తపోవనంలో శివాలయం వెనుక భాగంలో విశ్రాంత పోలీసు అధికారి ఇంటిని గుంతకల్లుకు చెందిన జిలాన్‌బాషా అద్దెకు తీసుకున్నాడు. ఎలాంటి అనుమతులు లేకుండా సిలిండర్లకు మోనో అమ్మోనియం పాస్ఫేట్‌ను రీఫిల్లింగ్ చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో పెద్ద సిలిండర్లలో ఉన్న మోనో అమ్మోనియం పాస్ఫేటును చిన్న సిలిండర్లలోకి నింపుతుండగా పేలుడు సంభవించింది. ఈఘటనలో జిలాన్ తల, ఛాతి భాగాలకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలో కుప్పకూలిపోయాడు. స్థానికులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలాడు. మృతుడి భార్య ఇటీవల పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని కుటుంసభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

దెబ్బతిన్న యంత్రం

సనప గ్రామంలో రెయిన్ గేజ్

రాలే చినుకులు.. నమోదు చిక్కులు!

ప్రభుత్వం నుంచి రైతులకు ఎలాంటి ఆర్థిక సాయం రావాలన్నా వర్షపాతం నమోదు ఆధారంగా చేసుకుంటారు. వర్షపాతాన్ని అధికారులు పలు ఉపకరణాలతో లెక్కించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అలా లెక్కించే వాటినే రెయిన్ గేజ్‌లు అంటారు. అయితే ఇవి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. అధికారులు ఎట్లా లెక్కిస్తారో అన్నది అర్థం కాని విషయం. ఆత్మకూరు మండలం తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయశాఖ కార్యాలయం, సనప గ్రామంలో రెయిన్ గేజ్‌లును ఏర్పాటు చేసినా ఇవి పని చేయడం లేదు. రెయిన్ గేజ్‌ల ప్రవేయం లేకుండా లెక్కించి నమోదు చేసే వివరాల్లో తేడా వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

యువకుడిపై పోక్సో కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసిన యువకుడు రామాంజనేయులుపై కదిరి గ్రామీణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు బాలికతో చనువుగా ఉంటూ అసభ్యకరంగా వేధించాడు. ఆమె నిరాకరించడంతో ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేశాడు. దీనిని గుర్తించిన బాధితురాలి తండ్రి పోలీసులను ఆశ్రయించారు. బాలిక తండ్రి ఫిర్యాదుతో నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073,	ఫోన్: 040-23755686/23745686 ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com వెబ్‌సైట్: : www.karnatakabank.com CIN: L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి **23.06.2025** తేదీన పేర్కొన్న చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులైన: **(1) మెస్సర్స్ ఎస్ఎల్ఎన్ఎస్ పౌల్ట్రీ ఫామ్ ప్రతినిధిగా దాని భాగస్వాములు: ఏ) శ్రీ ఆది నారాయణ బోయనేని, బి) శ్రీ బాయినేని, నరేష్, సి) శ్రీ రామకృష్ణ బి, డి) శ్రీ నరసింహులు బాయినేని,** చిరునామా: నెం. 1-54, కణేకల్ క్రాస్, కణేకల్ మం॥, హులికెర, బొమ్మనహాల్ - 515871, బొమ్మనహాల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, **(2) శ్రీ ఆది నారాయణ బోయనేని తండ్రి శ్రీ నాయుడు బి, (3) శ్రీ బాయినేని నరేష్ తండ్రి శ్రీ బాయనేని ఆదినారాయణ,** ఇరువురి (2) & (3)ల చిరునామా: ఇంటి నెం. 3-34, కణేకల్ క్రాస్ & మం॥, బొమ్మనహాల్ - 515871, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, **(4) శ్రీ రామకృష్ణ బి తండ్రి నాయుడు బి, (5) శ్రీ నరసింహులు బాయినేని తండ్రి బాయినేని నాయుడు, (6) శ్రీమతి పుష్పలత బి భర్త శ్రీ ఆదినారాయణ,** క్ర.సంలు. (4) నుండి (6) వరకు గల చిరునామా: ఇంటి నెం. 5-32, గోపులాపురం గ్రా॥, కణేకల్ మం॥, బొమ్మనహాల్ - 515871, ఆంధ్రప్రదేశ్, **(7) శ్రీ బాయినేని నవీన్ తండ్రి శ్రీ బాయినేని నరసింహులు,** చిరునామా: డి.నెం. 6-272, గోపులాపురం గ్రా॥, కణేకల్ మం॥, హులికెర, బొమ్మనహాల్ - 515871, ఆంధ్రప్రదేశ్ మరియు **(8) శ్రీమతి లత బి భర్త శ్రీ ఆదినారాయణ,** చిరునామా: ఇంటి నెం. 3-34, కణేకల్ క్రాస్, కణేకల్ మం॥, బొమ్మనహాల్ - 515871, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారిని నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తము రూ. **8,02,04,156.49 (రూపాయలు ఎనిమిది కోట్ల రెండు లక్షల నాలుగు వేల నూట యాభై ఆరు మరియు పైసలు నలభై తొమ్మిది మాత్రమే)** ఈ క్రింది విధంగా

స్వభావం & ఖాతా నెం.	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ రేటు (నెలవారి చక్ర వడ్డీతో)	వడ్డీతో లెక్కించిన తేదీ వరకు	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSTL A/c No. 0927001800654901	6,57,17,805.51	11.75%	31.03.2025	01.04.2025
PSOD A/c No. 0927000600011701	1,13,71,524.00	13.20%	31.05.2025	01.06.2025
PSTL A/c No. 0927001600183701	31,14,826.98	9.25%	10.06.2025	11.06.2025
మొత్తం	8,02,04,156.49			

సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని రుణగ్రహీత, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **11 నవంబర్, 2025**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలు, తనఖాదారులు, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత, తనఖాదారులు, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, బొమ్మనహాల్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం రూ. **8,51,66,040.49 (రూపాయలు ఎనిమిది కోట్ల యాభై ఒక్క లక్షల అరవై ఆరు వేల నలభై మరియు పైసలు నలభై తొమ్మిది మాత్రమే)** ఈ క్రింది విధముగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSTL A/C NO. 0927001800654901	6,97,25,927.51	01.10.2025
PSOD A/C NO. 0927000600011701	1,21,93,535.00	01.11.2025
PSTL A/C NO. 0927001600183701	32,46,577.98	11.11.2025
మొత్తం	8,51,66,040.49	

+ వ్యయాలు, బ్యాంకు యొక్క చార్జీకి లోబడియుండునని తెలియజేయడమైనది.
(సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది).

స్థిరాస్తి వివరణ:

ఐటం నెం. (1): శ్రీ ఆది నారాయణ బి కి చెందిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం రెవెన్యూ జిల్లా, కణేకల్ మం॥, హులికెర గ్రా॥ వద్ద సర్వే నెం. 151 లో 5.00 ఎకరాల భూమి విస్తీర్ణములోని వాణిజ్య ఖాళీ ప్లాట్ యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** వన్నప్ప కు చెందిన భూమి మరియు నా భూమి, **పడమర:** సుంకన్న మరియు ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం:** పుష్పలత కు చెందిన భూమి మరియు **దక్షిణం:** రంగస్వామి మరియు ఇతరులకు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 14.742202° & 77.014663°.**

ఐటం నెం. (2): శ్రీ ఆది నారాయణ బి కి చెందిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం రెవెన్యూ జిల్లా, కణేకల్ మం॥, హులికెర గ్రా॥ వద్ద సర్వే నెం. 403-ఏ1 (1.69 ఎకరాలు), సర్వే నెం. 404-1 (3.20 ఎకరాలు), సర్వే నెం. 405-బి1 (5.02 ఎకరాలు), మొత్తం భూమి విస్తీర్ణము 9.91 ఎకరాల పౌల్ట్రీ ఫామ్ యూనిట్ మరియు వాణిజ్య ఖాళీ ప్లాట్ యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** కళ్యాణదుర్గం నుండి బళ్ళారి వరకు ఆర్ & బి రోడ్డు, **పడమర:** కుమ్మరి నారాయణ & ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం:** గోల్ గిరియప్ప & ఇతరులకు చెందిన భూమి మరియు **దక్షిణం:** కుర్ర శనిసుల కు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 14.742206° & 77.014669°.**

ఐటం నెం. (3): శ్రీమతి పుష్పలత బి కి చెందిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం రెవెన్యూ జిల్లా, కణేకల్ మం॥, హులికెర గ్రా॥ వద్ద సర్వే నెం. 151 లో 5.06 ఎకరాల భూమి విస్తీర్ణములోని వాణిజ్య ఖాళీ ప్లాట్ యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** సర్వే నెం. 156లోని నా భూమి మరియు పంద్రప్ప భూమి, **పడమర:** సుంకన్న కు చెందిన భూమి, **ఉత్తరం:** పి. వీరారెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి మరియు **దక్షిణం:** బి. ఆదినారాయణకు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 14.742202° & 77.014663°.**

గమనిక 1: పైన పేర్కొన్న సెక్యూరిటీలతో పాటు, మీరు పొందిన పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాల కోసం కింది వ్యవసాయ ఆస్తులను కూడా బ్యాంకుకు తనఖా పెట్టారు. మీలోని నెం. 1) మెస్సర్స్ ఎస్ఎల్ఎన్ఎస్ పౌల్ట్రీ ఫామ్ ప్రతినిధిగా దాని భాగస్వాములు.

1. మీలోని నెం. (8) **శ్రీమతి లత** బి కి చెందియుండి అనంతపురం, కణేకల్ మం॥, హులికెర గ్రా॥ వద్ద సర్వే నెం. 313-బి (0-71 ఎకరాలు), సర్వే నెం. 314-బి (4-29 ఎకరాలు), మొత్తం 5-00 ఎకరాల విస్తీర్ణముతో వ్యవసాయ భూమి యావదాస్తి.
2. మీలోని నెం. (2) **శ్రీ ఆది నారాయణ బోయనేని** పేరున ఉండి అనంతపురం, కణేకల్ మం॥, హులికెర గ్రా॥ వద్ద సర్వే నెం. 545/3లో 4-19 ఎకరాల వ్యవసాయ భూమి యావదాస్తి.
3. మీలోని నెం. (4) **శ్రీ రామకృష్ణ బి** కి చెందియుండి అనంతపురం, కణేకల్, రాయదుర్గం మం॥, నాగిరెడ్డిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 43లో 6-00 ఎకరాల వ్యవసాయ భూమి యావదాస్తి.
4. మీలోని నెం. (3) **శ్రీ బాయినేని నరేష్** కి చెందియుండి అనంతపురం, రాయదుర్గం మం॥, కొండాపురం గ్రా॥ వద్ద సర్వే నెం. 275-బి లో 4-00 ఎకరాల వ్యవసాయ భూమి యావదాస్తి.

పైన పేర్కొన్న అన్ని సందర్భాలలోనూ విడిగా రికవరీ చర్యను ప్రారంభించే హక్కు బ్యాంకుకు కలదు.

ప్రదేశం: అనంతపురం
తేది: 11.11.2025

సం/- ఛీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, ఏఆర్ఎంబి హైదరాబాద్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిప్పింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

Wanted Sales Executives - FMCG, Soap Factory (Seasons Soap). Anantapur. Contact: 8247025142.

జి-డిజిటల్ షోరూం కదిరిలో పనిచేయుటకు షోరూం మేనేజర్ కావలెను. జీతం: 15,000 + ఇన్సెంటివ్స్. Age: 19-30 yrs. Qly. డిగ్రీ. కదిరి.ఫోన్:70193 33148.

ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు కం. ఆపరేటర్లు, అటెండర్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీతం. 16,500/-. ✆ 98487 71117.

Data Entry Operator (M/F) with Good knowledge in MS Excel. One year Experience. Location: Anantapur. Email: giri.fomra@gmail.com ✆ 93902 07565, 99432 05000.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

పాఠశాలలకు సామగ్రి వితరణ

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం ఛాయాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామ వాసి కారక్ల మురళీమోహన్ రెండు టీవీలు, ఒక ప్రింటర్ రూ.50 వేల ఇతర వస్తువులు వితరణ చేశారు. ఈయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీ సీఈఓగా పనిచేస్తున్నారు.

విడపనకల్లు: కరకముక్కల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థుల సౌకర్యం రిటైర్డ్ ఈఓఆర్‌డీ చంద్రశేఖరయ్య భార్య కే.కే.సదాశివమ్మ జ్ఞాపకార్థం స్టడీ మెటీరియల్ అందజేశారు.

కుందుర్పి: అపిలేపల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ నాయకుల స్వాతంత్ర్యోద్యమ నాయకుల చిత్రపటాలు ఏర్పాటుకు గ్రామవాసి యోగానంద రూ.10 వేలు విరాళం అందించారు. దీంతో మంగళవారం చిత్రపటాలను ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం తిమ్మప్ప, సిబ్బంది పేర్కొన్నారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు తహసీల్దారు కార్యాలయంలో పంటకోత ప్రయోగాలపై మంగళవారం ఆర్ఎస్‌కే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏవో వాసుకీరాణి, తహసీల్దారు ఈశ్వరమ్మ సిబ్బంది, ఏఎస్‌వోలు, వీఆర్వోలు పాటించాల్సిన నిబంధనలు, సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోని వరి పొలాల్లో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వరి పొలాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కుళ్లాయి నాయక్, రైతులు గంగన్న, వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ- గుంతకల్లు దారిలో రాగులపాడు వద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులకు రాకపోకలకు కష్టంగా ఉంది. మరమ్మతులు చేయించండి. **-మోహన్, ఉరవకొండ**

సమాధానం: గుంతలు పరిశీలించి, తగిన మరమ్మతులు చేయిస్తాం. **-నాగభూషణం, ఆర్‌అండ్‌బీ ఏఈఈ – న్యూస్‌టుడే, ఉరవకొండ**

సమస్య: ఉద్దేహాళ్ నుంచి తిమ్మలాపురం వెళ్లే దారిలో కల్వర్టుకు రంధ్రం పడి ప్రమాదం పొంచి ఉంది. వెంటనే మరమ్మతులు చేయాలి. **-కాలనీ వాసులు, ఉద్దేహాళ్**

సమాధానం: కల్వర్టును పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం. **- శివన్న, కార్యదర్శి, ఉద్దేహాళ్**

సమస్య: బొమ్మనహాళ్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా ఉన్న విద్యుత్తు నియంత్రిక దిమ్మె శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేయాలి. **- పయ్యావుల హనుమంతరాయ, బొమ్మనహాళ్**

సమాధానం: విద్యుత్తు నియంత్రిక దిమ్మెను పరిశీలించి మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మిరెడ్డి, ఏఈఈ - న్యూస్‌టుడే, బొమ్మనహాళ్**

సమస్య: కురుకుంటపల్లిలో తాగునీటి బోర్లు పని చేయక గ్రామస్థులు తాగునీటి ఎద్దడి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- గంగప్ప, స్థానికుడు**

సమస్య: అయ్యంపల్లిలో తాగు నీటితోపాటు వీధుల్లో అపరిశుభ్రత నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే అపరిశుభ్రత సమస్యను పరిష్కరించాలి. **- శీను, స్థానికుడు**

సమాధానం: కొత్తగా విధుల్లో చేరా. వెంటనే పై రెండు గ్రామాలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం. **-శ్రీరాములు, కార్యదర్శి**
– న్యూస్‌టుడే, కంబదూరు

వీధికుక్కల బెడద తీరేనా?

వినాయక కూడలిలో గుంపులుగా ఇలా..

దుర్గంలో 817 శునకాలు

న్యూస్‌టుడే, రాయదుర్గం

జనవాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కమిషనర్లను ఇటీవల టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు.

ఒక్కొంటికి రూ.1650లు!

పట్టణంలో 817 వీధి కుక్కలు ఉన్నట్లుగా మున్సిపల్ అధికారులు గుర్తించారు. వాస్తవంగా వేయికిపైగా ఉంటాయని పట్టణ ప్రజలు అంటున్నారు. ఒక్కో కుక్కకు కు.ని శస్త్రచికిత్సలు చేసేందుకు, ర్యాబిస్ వ్యాధి సోకకుండా టీకాలు వేసేందుకు మున్సిపల్ అధికారులు రూ.1650లను కేటాయించారు. ఈ లెక్కన మొత్తం కుక్కల నియంత్రణకు రూ.13.48 లక్షలు వెచ్చించాల్సి వస్తోంది.

నియంత్రణకు ముందుకురాని కంపెనీలు

పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు మున్సిపల్ అధికారులు శ్రద్ధ చూపటం లేదని పట్టణ ప్రజలు విమర్శిస్తుండగా.. కుక్కల నియంత్రణకు, బర్త్ కంట్రోల్ శస్త్ర చికిత్సలు చేసేందుకు కంపెనీలు ముందుకు రావటం లేదని అధికారులు పేర్కొంటున్నారు. ఆరంభంలో 'సంతులన్ జీవన్ సొసైటీ, తదుపరి 'స్నేహ కంపెనీ' గతంలో ముందుకొచ్చాయి. ప్రస్తుతం ఏ కంపెనీ కూడా అగ్రిమెంట్ చేసుకోవడానికి ఆసక్తి చూపకపోవడంతో బ్లూక్రాస్ కంపెనీని మున్సిపల్ అధికారులు సంప్రదిస్తున్నారు. సంతులన్, స్నేహ కంపెనీలు అనంతపురంలో బర్త్ కంట్రోల్ చికిత్సలకు ఒప్పుకోగా బ్లూక్రాస్ సొసైటి మాత్రం రాయదుర్గంలో మాత్రమే శస్త్రచికిత్సలు చేసేందుకు ముందుకొచ్చింది.

ప్రత్యేక కార్యాచరణ

పట్టణంలోవీధి కుక్కల నియంత్రణకు బ్లూక్రాస్ సంస్థతో చర్చలు జరుపుతున్నాం. ఆకంపెనీతో ఒప్పందం పూర్తి కాగానే త్వరలో రాయదుర్గంలోనే కుక్కలకు కు.ని.శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాం. దీంతో రవాణా ఛార్జిలు కలిసి వస్తాయి.
- దివాకర్‌రెడ్డి, కమిషనర్, రాయదుర్గం

న్యాయవాదులకు రక్షణ కల్పించండి

విధులు బహిష్కరించి నిరసన చేస్తున్న న్యాయవాదులు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, రక్షణ చట్టాన్ని అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధి చౌదరి డిమాండ్ చేశారు. మంగళవారం కోర్టు విధులు బహిష్కరించి ఆవరణంలో నిరసన తెలిపారు. అరాచకాలు, దాడుల నుంచి కాపాడాలన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు రామాంజినేయులు, వెంకటేశులు, కరణం తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక పూర్తి

ఎంపికైన క్యాడెట్లతో అధ్యాపకులు, బెటాలియన్ ప్రతినిధులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: కళాశాల నుంచి 21 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర-6 బెటాలియన్ సుబేదార్‌లు రాజేశ్, కైలాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. నూతన క్యాడర్, అధ్యాపకులు సునీల్, బాలనరసింహులు, వినోద్, మల్లికార్జున, సీనియర్ క్యాడెట్లు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

బహుమతులు అందుకున్న విజేతలతో హెచ్‌ఎం, సిబ్బంది

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఫణీంద్ర తెలిపారు. మంగళవారం మండలంలోని 74ఉడేగోళం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా.. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో 9వ తరగతికి చెందిన డి.సింధుకు ప్రథమ స్థానం, 10వ తరగతికి చెందిన కె.ప్రశాంత్‌కు ద్వితీయ స్థానం, 9వ తరగతికి చెందిన డి.చైత్ర తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకటనాయుడు, నాగేంద్ర, గోపికృష్ణ, నాగరాజు, గోవిందు, పర్వీన్, గీత, లక్ష్మి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి భావోద్వేగం.. గురువు ఆశీర్వాదం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం చేయించిన గురువు గంగాధర్‌శాస్త్రిని మంత్రి పయ్యావుల కేశవ్ కలిసి, పాదాభివందం చేసి ఆశీర్వాదం పొందారు. మంగళవారం సత్యసాయి శత జయంతి వేడుకల ఏర్పాట్లు పరిశీలించి, అధికారులతో సమీక్షించేందుకు మంత్రి పుట్టపర్తి విచ్చేశారు. శాంతిభవన్ అతిథి గృహంలో మంత్రిని గురువు వచ్చి కలిశారు. నా దగ్గర చదువుకున్న వ్యక్తి రాష్ట్ర ఆర్థిక మంత్రి కావడం ఎంతో సంతోషంగా ఉందని గురువు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి భావోద్వేగానికి గురయ్యారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారిణి ఈబీ దేవి

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణం పాత ప్రయాణ ప్రాంగణం సమీపంలో ఓ ఆర్ఎంపీ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న విషయాన్ని గుర్తించినట్లు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఈబీ దేవి పేర్కొన్నారు. మంగళవారం సదరు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి సీజ్ చేయడంతో పాటు ఆర్ఎంపీకి నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పట్టణంలోని మరో ప్రైవేటు ఆసుపత్రిని కూడా ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో డెమో నాగరాజు, హెచ్ఈఈవో త్యాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

బోరు బావుల కేబుల్ తీగలు చోరీ

రాయదుర్గం గ్రామీణం: కాశీపురంలో 30 మంది రైతులకు చెందిన బోరు బావుల విద్యుత్తు కేబుల్ తీగలు, 3 స్టాటర్లు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుని వెళ్లినట్లు బాధితు వాపోయారు. వీరంతా మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆదమరిస్తే.. అంతే సంగతులు

ఉరవకొండ- బొమ్మనహాల్ దారిలో విడపనకల్లు మండలం ఉండబండ వంకపై కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఒకవైపున కల్వర్టు మధ్య వరకే నిర్మించి వదిలేశారు. వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురవ్వాల్సిందే. పెద్ద వర్షాలు పడినపుడు ఆ వంక మీదుగా వర్షపు నీటి ప్రవాహం ఉంటుంది. అలాంటపుడు మరింత ప్రమాదకర పరిస్థితి. ఆర్అండ్‌బీ అధికారులు గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ఏఈఈ నాగభూషణం మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తామన్నారు. **– న్యూస్‌టుడే, ఉరవకొండ**

భవనం పూర్తయ్యేదెన్నడు?

గుమ్మఘట్ట మండలం బీటీ ప్రాజెక్టు సమీపంలో నిర్మాణం చేపట్టిన గ్రామ సచివాలయ భవన నిర్మాణం రెండేళ్లుగా అర్ధాంతరంగా ఆగిపోయింది. సంబంధిత అధికారులు వెంటనే సచివాలయ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ జయరాములు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఆగిన భవనాల వివరాలు సేకరించి వెంటనే పనులు కొనసాగేలా చూస్తామన్నారు.
– న్యూస్‌టుడే, గుమ్మఘట్ట

ఒరిగిన స్తంభాలు.. రైతుల బెంబేలు

విడపనకల్లు మండలం ఎన్.తిమ్మాపురం గ్రామం నుంచి గడేకల్లు గ్రామానికి వెళ్లే రహదారిలో రెండు చోట్ల ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభాలు పొలాల్లోకి ఒరిగిపోయాయి. వర్షాలకు నేల తడిసిపోవడంతో ఈ స్తంభాలు ఎప్పుడు నేల కూలుతాయోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు వెళ్లడానికి రైతులు భయపడుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి తక్షణం స్తంభాలను సరి చేయాలని రైతులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, విడపనకల్లు**

ఎన్.తిమ్మాపురం వద్ద...


గడేకల్లు దారిలో..

ఎన్నాళ్లీ నీటి వృథా?

విడపనకల్లు మండలం గడేకల్లులోని శ్రీమారెమ్మ ఆలయం సమీపంలో ట్యాంకు నుంచి నీరు గంటల తరబడి వృథాగా పోతున్నా.. పట్టించుకునే వారే కరవయ్యారు. ట్యాంకుకు నీటిని పంపించడానికి మోటారు ఆన్‌చేసి మరిచిపోవడంతో అది నిండిపోయి వృథాగా జాతీయ రహదారిపై వరకు వరద వెళ్తుంది. నీటిని వృథా చేయొద్దని చెబుతున్నా.. పట్టించుకొనేవారు కరవయ్యారు. సంబంధిత అధికారులు నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, విడపనకల్లు

కడ్లే గౌరమ్మకు చక్కెర హారతులు

బొమ్మనహాళ్: గోవిందవాడలో కడ్లేగౌరమ్మ అమ్మవారికి మంగళవారం చక్కెర హారతులతో మహిళలు పెద్దఎత్తున పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో చెక్కభజన, కోలాటం తదితరాలు నిర్వహించారు.

విడపనకల్లు: విడపనకల్లు మండలం హావళిగిలో శ్రీకడ్లే గౌరమ్మ పూల రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున ఎద్దుల బండిపై శ్రీకడ్లే గౌరమ్మను పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం మధ్యాహ్నం ఊరి బావిలో నిమజ్జనం చేశారు.

ఆకట్టుకున్న శ్రీవీరభద్రస్వామి వేషధారణ

ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ రాలేదు: అమిలినేని

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క పరిశ్రమను తీసుకొచ్చింది లేదని, కూటమి ప్రభుత్వం కృషితోనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం శెట్టూరు రోడ్డులో ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉత్పత్తి గాలిమరల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్‌కు ఐదేళ్లు సంపాదనకే కాలం సరిపోయిందన్నారు. శెట్టూరు, కంబదూరు మండలాల్లో ఎకొరన్ సంస్థ ఆధ్వర్యంలో మూడు కంపెనీలు గాలిమరల ఏర్పాటుకు ముందుకొచ్చాయన్నారు. తిమ్మసముద్రంలో ఎంఎస్ఎం ఈ-పార్క్ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు నిధులు వచ్చాయని, పలు పరిశ్రమలు అక్కడే ఏర్పాటు కానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉప్పర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌కు సన్మానం

కణేకల్లు: ఉప్పర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరుగా ఎంపికైన మండల తెదేపా నాయకుడు ఉప్పర ఆనందరాజును స్థానిక నాయకులు, ఉప్పర కులసంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, నాయకులు, చంద్రశేఖరగుప్త, రమేష్, మాబుసాబ్, చాంద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీవో తాలూకా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

రాయదుర్గం, రాయదుర్గం పట్టణం: రాయదుర్గం ఏపీఎన్‌జీవో సంఘం తాలూకా అధ్యక్షులుగా డా.లక్ష్మీనారాయణ ఏడోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కిశోర్‌బాబు, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, వీరేశ్, డా.శ్రవణ్, రవి కుమార్, సహాయ కార్యదర్శులుగా గంగాధర, హనుమాన్, జి.రావు, కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. ● పట్టణంలోని ఏపీఎన్‌జీవో భవనంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జమ్మిలాబేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తాలూకా సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాళ్లుగా చంద్రకళ, శ్వేత(సచివాలయం), లిజి(మున్సిపల్), సుచిత్ర(స్టాంప్స్), కొల్లమ్మ (ఆరోగ్యశాఖ), సరోజ(సచివాలయ ఆరోగ్యం), ఉమారాణి (శిశుసంక్షేమం)లను ఎన్నుకున్నారు.

నాయీబ్రాహ్మణ కమిటీ ఎన్నిక

కణేకల్లు, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ మండల నాయీబ్రాహ్మణ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా కొండన్న, వన్నూరుస్వామి, వెంకటేసులు ఎన్నికయ్యారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట: కాలవ

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

రాయదుర్గం, గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. అబుల్ కలాం అజాద్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. షాదీ ఖానాల నిర్మాణం, మసీదుల మరమ్మతులకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెదేపా నాయకులు జీలాన్ బాషా, జావీద్, కడ్డి పుడి మహబూబ్‌బాషా, గాజుల వెంకటేశులు, పోరాళు పురుషోత్తం పాల్గొన్నారు. ● మున్సిపల్ కార్యాలయంలో జన్మదినోత్సవాన్ని ఛైర్‌పర్సన్ పోరాళు శిల్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు శారదమ్మ, లావణ్య, దివాకర్, నజీర్ అహమ్మద్, శ్రీరామరెడ్డి, బషీర్, గోల్డ్ ఇస్మాయిల్, నిజాముద్దీన్, అరవింద్‌బాబులు పాల్గొన్నారు. ● గుమ్మఘట్ట మండలం గలగల గ్రామానికి చెందిన శివమ్మ అత్యవసర చికిత్స నిమిత్తం రూ.3.50 లక్షల పీఎంఆర్ఎఫ్ అనుమతి పత్రాన్ని ఎమ్మెల్యే బాధితులకు అందచేశారు. మండల కన్వీనర్ గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, నాగరాజు, రాజులు పాల్గొన్నారు. ● పట్టణంలోని బాలగంగాధరతిలక్ పాఠశాల నుంచి బైలాంజనేయ స్వామి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. డీఈ సురేష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: పైదొడ్డికి చెందిన శివమ్మ కుటుంబానికి ప్రభుత్వ విప్ శ్రీనివాసులు సీఎం సహాయ నిధి రూ3.50లక్షల చెక్కు పత్రాల మంగళవారం అందించారు. కార్యక్రమంలో కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జి కాలవ సన్నన్న, సర్పంచి నాగరాజు, బేలోడు సంజీవ, దాసరి రాజ్ కుమార్, లోకేష్ పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు విడుదల చేయండి

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు ఆధ్వర్యంలో ముప్పలకుంట, పిల్లలపల్లి, చెలిమేపల్లి, బుడిమేపల్లి, గుండిగానిపల్లి, గోవిందయ్యదొడ్డి, వేపులపర్తి, గుడిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి సభ్యత్వ నమోదు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఆనంద్‌రెడ్డి, సుధాకర్, బ్రహ్మసముద్రం నాయకులు చంద్రశేఖర్, తిప్పేస్వామి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సంపద.. తగలబడుతోంది

చెత్త ద్వారా సంపదను సృష్టించాలని ప్రభుత్వం ఒకవైపు ప్రయోగాలు చేస్తుంటే. . స్థానిక ఉరవకొండలో మాత్రం కొన్నాళ్లుగా చెత్తను తగలబెడుతుండటం గమనార్హం. ఇక్కడ నిత్యం పోగయ్యే 15 ట్రాక్టర్ల వ్యర్థాలను గుంతకల్లు దారిలోని డంపింగ్ యార్డులో నిల్వ చేస్తున్నారు. దీనినుంచి తడి, పొడి చెత్తను వేరుచేసి విక్రయించడం ద్వారా సంపదను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే ఇక్కడ ఈ చర్యలు కనిపించడం లేదు. కొన్నాళ్లుగా డంపింగ్ యార్డులో వ్యర్థాలు కాల్చివేస్తుండటంతో వచ్చే పొగ వల్ల గుంతకల్లు దారిలో వెళ్తున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాతావరణం కలుషితం అవుతోంది. గాలి పెద్దగా వీచినప్పుడు పొగ దూర ప్రాంతాలకు విస్తరించడంతో కలుషిత వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని అధికార యంత్రాంగం గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో రవిప్రసాద్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. **– న్యూస్‌టుడే, ఉరవకొండ**

డంపింగ్ యార్డులో తగలబడుతున్న వ్యర్థాల నుంచి భారీగా వెలువడుతున్న పొగ

పశుగ్రాసం దగ్ధం

బెళుగుప్ప, న్యూస్‌టుడే: రైతు కృష్ణ పశువుల మేతను కణేకల్‌లో కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తీసుకొస్తుండగా విద్యుత్తు తీగలు రాసుకోవడంతో దగ్ధమైన ఘటన బ్రాహ్మణపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. డ్రైవర్ అప్రమత్తమై ట్రాక్టర్ లిఫ్ట్ ఎత్తి మేతను కిందకు వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దారిలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని ఏడాదిగా చెబుతున్నా... ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

ఉత్తమ మార్గంలో నడవాలి

ఉరవకొండ: మనుషులు దేవుడు చూపిన మార్గంలో నడిచి ఉత్తమ విజయాలు అందుకోవాలని పాస్టర్ ప్రసాద్ తోపాటు పలువురు మంగళవారం పేర్కొన్నారు. ఉరవకొండ మండలం లత్తవరం సీఎస్ఐ చర్చి వార్షికోత్సవంలో బైబిల్ సూక్తులు సమాజానికి తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి, తెదేపా నాయకుడు బోదపాటి గోవిందు, పాస్టర్లు దేవదానం, ప్రమీళమ్మ, జేకరయ్య, ఎలిషమ్మ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

పీపీపీ విధానం ఉపసంహరించుకోవాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మెడికల్ కళాశాలల పీపీపీ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వైకాపా విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులతో సంతకాలను సేకరించారు. మంగళవారం విద్యార్థి విభాగం నాయకుడు షేక్షావలి ఆధ్వర్యంలో పట్టణంలో పలు కళాశాలల్లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

రేపు ప్రత్యేక విద్యుత్తు అదాలత్

కళ్యాణదుర్గం, ఉరవకొండ, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్య పరిష్కారానికి ఈనెల 13న ఉరవకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఈఈ రాజశేఖర్ తెలిపారు. ● విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'విద్యుత్తు అదాలత్'ను నిర్వహించనున్నట్లు డీఈఈ భాస్కర్ మంగళవారం పేర్కొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ఉరవకొండ: రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులకు డాక్టర్ పావని వైద్య పరీక్షలు నిర్వహించారు. వారు మెరుగైన ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ చేశారు. పోషకాహారాన్ని భుజించాలని సూచించారు. అనంతరం వారికి సామూహిక సీమంతాలను నిర్వహించారు. వారందరికీ భోజనాలను పెట్టారు. ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, స్టాఫ్‌నర్సు సునీత దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, హెచ్ఈ షఫీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు

శెట్టూరు, కుందుర్పి, న్యూస్‌టుడే: శెట్టూరులో తహసీల్దారు ఈశ్వరమ్మ మంగళవారం గ్రామసభ నిర్వహించారు. భూ విస్తీర్ణాల వ్యత్యాసాలు, వాటి స్థితిగతులు, జాయింట్ ఎల్పీఎం, రెవెన్యూ సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ, విఆర్వోలు, రైతులు, పాల్గొన్నారు.

నేడు గ్రామసభలు: మొదటి విడతగా భూ రీసర్వే జరిగిన నిజవల్లి, ఎస్.మల్లాపురం గ్రామాల్లో 12న గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఓబిళేషు తెలిపారు.

ఆస్తి హక్కు కల్పనకు చర్యలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: గ్రామకంఠాల్లో ప్రజలు నిర్మించుకున్న ఇళ్లతో పాటు ఇతరాలకు ఆస్తి హక్కును కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీడీవో రవిప్రసాద్, ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మైలారంపల్లిలో జరిగిన గ్రామసభలో వారు మాట్లాడారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి వాటిని సరిచేస్తామన్నారు.

ప్రకటన

బలిజ లక్ష్మి W/o బలిజ రమేష్, D.No. 5-53, యర్రగుంట గ్రామం, కణేకల్లు మం॥, అనంతపురం జిల్లా. Doct. No. 2338/2024, సర్వే నం. 221-1, 221-1Aలో 17వ ప్లాటుకు చెక్కుబంది **తూర్పు:** 32వ ప్లాటు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** పి.రాజమహేంద్రరెడ్డి భూమి, **దక్షిణం:** 18వ ప్లాటు. పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.
కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

పులకుంట వడ్డే లక్ష్మక్క W/o పులకుంట వడ్డే ఆంజినేయులు, D.No. 1-397B, గోనబావి గ్రా॥, గుమ్మఘట్ట మం॥, రాయదుర్గం (తా), అనంతపురం జిల్లా. Doct. No. 2883/2023, సర్వే నం. 436-1Bలో 51, 52వ ప్లాట్లకు ఒకే చెక్కుబంది **తూర్పు:** రోడ్డు, **పడమర:** కోదండ హులుకుంటప్ప భూమి, **ఉత్తరం:** 50వ ప్లాటు, **దక్షిణం:** 53వ ప్లాటు పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.
కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

వడ్డే సునీతమ్మ W/o వడ్డే పూజారి రాజు, D.No. 2-132, పులకుంట గ్రా॥, గుమ్మఘట్ట మం॥, రాయదుర్గం (తా), అనంతపురం జిల్లా. Doct. No. 3158/2019, సర్వే నం. 319, 3వ నెంబరు ప్లాటులో 1/2 సగం ప్లాటుకు చెక్కుబంది. **తూర్పు:** రోడ్డు, **పడమర:** వెంకటేశులు భూమి, **ఉత్తరం:** ఎం.తిమ్మప్ప ప్లాటు, **దక్షిణం:** టి.రిజ్వాన్ గారి ప్లాటు పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.
కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

సి.శ్రీనివాస S/o వడ్డే చంద్రయ్య, D.No. 15-1-13/1, కణేకల్లు రోడ్డు, రాయదుర్గం టౌన్ అనంతపురం జిల్లా. Doct. No. 244/2025, సర్వే నం. 196, 197-2Bలో 11వ ప్లాటులో సగం ప్లాటుకు చెక్కుబంది **తూర్పు:** రోడ్డు, **పడమర:** 10వ ప్లాటు, **ఉత్తరం:** జాలేటి భసమ్మ 1/2 ప్లాటు, **దక్షిణం:** రోడ్డు. పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.
కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

అపరిశుభ్రత కనబడదా..!

పట్టణంలోని చుక్కలూరు క్రాస్‌లో రహదారిపైకి మురుగునీరు చేరుతోంది. ఇటీవల ఎన్‌హెచ్ఏఐ అధికారులు రోడ్డుపైనే మట్టి వదిలారు. అక్కడున్న వంతెన మరమ్మతుల్లో భాగంగా భారీ వాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేయడానికి మట్టి తొలడంతో మురుగు నిల్వ ఉంటోంది. దీనిపై పంచాయతి కార్యదర్శి రామకృష్ణను వివరణ కోరగా, వెంటనే మురుగును తొలగించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, తాడిపత్రి

అబుల్ కలాం ఆశయాలు అనుసరణీయం

తాడిపత్రి: పఠనా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

గుంతకల్లు: అబుల్ కలాం విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: దేశ తొలి విద్యాశాఖ మంత్రి, సమరయోధుడు అబుల్‌కలాం ఆజాద్ ఆదర్శప్రాయుడని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ముస్లిం సోదరులతో కలిసి అబుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. అనంతరం మైనార్టీ విద్యార్థులకు పఠనా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షెక్షావలి, పలువురు కౌన్సిలర్లు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని అబుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు రహీం, సీపీఐ, తెదేపా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుంతకల్లు, గుత్తి: అబుల్ కలాం జయంతిని గుంతకల్లులో ఘనంగా నిర్వహించారు. తెదేపా, భాజపా, అంజుమన్ కమిటీ నాయకులు వేర్వేరుగా భాగ్యనగర్‌లోని అబుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా పట్టణ ఇన్‌చార్జి నారాయణస్వామి, కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

● గుత్తిలోని పెన్షనర్ల భవనంలో విశ్రాంత ఉద్యోగులు మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెన్షనర్లు కుళ్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, నారాయణశెట్టి, దేవదాసు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

* **సమస్య:** పాత గుంతకల్లులో మస్తాన్‌వలిస్వామి దర్గా ప్రాంతంలో రాత్రివేళల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది.
-కుమార్, స్థానికుడు

* **సమాధానం:** దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. -అంజనేయులు, శానిటేషన్ కార్యదర్శి, 9వ సచివాలయం
–న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

అడకత్తెరలో అరటి సాగు

ధరలు పతనం..దళారీల పెత్తనం

పుట్లూరు, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలోని అరటి రైతులు ఈ ఏడాది తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. అడకత్తెరలో పోగులా తమ పరిస్థితి మారిందని ఆవేదన చెందుతున్నారు. రూ.లక్షలు పెట్టుబడి పెడితే కనీసం వేల రూపాయలు కూడా రావడం లేదని వాపోతున్నారు. నియోజకవర్గంలో సుమారు 14వేల ఎకరాల్లో అరటి సాగవుతోంది. పుట్లూరులో 3,560, యల్లనూరులో 3,480, నార్పలలో 3,430, బుక్కరాయసముద్రంలో 2,500, శింగనమలలో 460, గార్లదిన్నెలో 560 ఎకరాల్లో కర్షకులు అరటి వేశారు. నెల రోజులుగా టన్ను ధర దారుణంగా పడిపోయింది. కేవలం రూ.3వేల నుంచి రూ.7వేలు పలుకుతోంది. ఐఎన్ఐ, ఎస్కే, సన్‌డ్రియా, చీటా, నోవా, పహుజి, దేహాథ్ తదితర వాణిజ్య సంస్థలు అరటి కాయలు ఎగుమతి చేయలేమంటూ చేతులెత్తేశాయి. ఇదే అదునుగా దళారీలు ధరలను అమాంతం తగ్గించేశారు. మరోవైపు సిగటోమా, గార, ఈగమచ్చ, మాగుడు తదితర తెగుళ్లు కలవరపెడుతున్నాయి. ఫలితంగా కాయలు కోయకపోవడంతో చెట్టుపైనే మాగి పడిపోతున్నాయి. ప్రభుత్వం సాయం చేయాలని అరటి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇలాగైతే బతకడం కష్టమే

నాకున్న మూడెకరాల్లో సుమారు 4వేల అరటి చెట్లు వేశా. కాయలు కోతకొచ్చినా కొనేవారు రాక, అడిగేవారు లేక ఏం చేయాలో పాలుపోవడం లేదు. అరటి వ్యాపారులను బతిమాలుతుంటే తక్కువ ధరకు అడుగుతున్నారు. మనసొప్పక తోటపైనే గెలలను వదిలి వేయడంతో రకరకాల తెగుళ్లు వ్యాపిస్తున్నాయి. ఇదే విధంగా ఉంటే భవిష్యత్తులో అరటి సాగు చేయడం అనుమానమే. ఎలా బతకాలో తెలియడం లేదు. అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.
-ఎం.విజయమునిరెడ్డి, కర్షకుడు, సంజీవపురం, పుట్లూరు

తోటలోనే మాగిపోతున్న అరటి

ఆశలు అడుగంటాయి

నేను ఐదెకరాల్లో అరటి పంట వేశా. 7వేల చెట్లున్నాయి. పంట బాగా వచ్చింది. త్వరలోనే అప్పులు తీర్చవచ్చని అనుకుంటుంటే ఒక్కసారిగా ధరలు దారుణంగా పడిపోయాయి. కాయలు కోతకు సిద్ధంగా ఉన్నా వ్యాపారులు రావడం లేదు. మరోవైపు దళారీలు రూ.3వేలకు టన్ను ఇస్తావా అంటూ బాధిస్తున్నారు. ఇప్పటి వరకు ఒక టన్ను కాయలు కొట్టా. అదీ అరకొర ధరకే. ప్రభుత్వం సాయం చేయాలి.
-బి.నాగేశ్వరరెడ్డి, రైతు, కడవకల్లు, పుట్లూరు

పప్పుసెనగలో తెగుళ్ల నివారణకు చర్యలు తప్పనిసరి

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి ప్రాంతంలో పప్పుసెనగ పంటకు తెగుళ్లు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ మధు అన్నారు. ఆయన తేరన్నపల్లిలో పర్యటించి పప్పుసెనగ పంటపొలాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఎండు తెగులు, పచ్చరబ్బరు పురుగు నివారణకు ఎలాంటి మందులు వాడాలో తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో ఆంజనేయులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి పాటుపడాలి

తాడిపత్రి, న్యూస్‌టుడే: స్వదేశంలో తయారైన వస్తువులను కొని దేశాభివృద్ధికి పాటుపడాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌లో నిర్వహించిన 'ప్రతి ఇంటా స్వదేశి..ఇంటింటా స్వదేశి' కార్యక్రమంలో భాగంగా ఆన ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేసి మాట్లాడారు. విదేశీ ఉత్పత్తులను కొంటే ఆ దేశాలకు ఆదాయం లభిస్తుందన్నారు. కాలనీల్లో మహిళలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయవద్దని, పురపాలిక వాహనాలకు అందించి పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు రంగనాయకులు, నాయకులు ఓబిరెడ్డి, వంశీ, రంగా, ఆనంద్ రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక విద్యుత్తు అదాలత్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులు దీర్ఘకాలిక సమస్యలను బుధవారం గుంతకల్లు పట్టణంలో నిర్వహించే 'ప్రత్యేక విద్యుత్తు అదాలత్' దృష్టికి తేవాలని ఆ శాఖ ఏఈ షఫీఉద్దీన్ తెలిపారు. గుంతకల్లు, గుత్తి డివిజన్ పరిధి మండలాల విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి, ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో గుంతకల్లులోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అదాలత్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సాంకేతిక పరిజ్ఞానంతో పనులు సులభం

గుంతకల్లు, న్యూస్‌టుడే: పని సులభంగా పూర్తి కావాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్త, సీనియర్ డివిజనల్ రైల్వే ఫైనాన్స్ మేనేజరు సందీప్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను బ్యాంకులకు ఆన్‌లైన్ ద్వారా ఎలా అందించాలో అవగాహన కల్పించేందుకు ఎస్‌బీఐ ప్రధాన శాఖ మంగళవారం సదస్సు నిర్వహించింది. దీనికి హాజరైన డీఆర్ఎం మాట్లాడుతూ ఇప్పటివరకు పింఛన్‌దారులు ప్రతి ఏడాది తాము బతికి ఉన్నామని నిరూపించుకునేందుకు లైవ్ సర్టిఫికెట్లు పొందాలన్నా, బ్యాంకులకు సమర్పించాలన్నా ఇబ్బందులు పడేవారన్నారు. ఇకపై చరవాణుల ద్వారానే ఆ ధ్రువపత్రాలను బ్యాంకు అధికారులకు పంపడానికి ప్రభుత్వం సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా ధ్రువపత్రాలను ఎలా పంపాలో అధికారులు పింఛనుదారులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఎం శివప్రసాద్, బ్యాంకు చీఫ్ మేనేజరు సురేశ్ కుమార్, రైల్వే అకౌంట్స్ విభాగం సీనియర్ సెక్షన్ అధికారి ప్రకాశ్, డీపీఓ ప్రసాద్, పెన్షనర్ల సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకప్ప, రైల్వే మజ్దూర్ యూనియన్‌కు చెందిన పెన్షనర్ల సంఘం కార్యదర్శి మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ధ్రువపత్రం ఎలా పొందాలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

అక్షరాస్యత పెంపు లక్ష్యం

మాట్లాడుతున్న పురపాలిక కమిషనర్ జబ్బార్‌మియా

గుత్తి, న్యూస్‌టుడే: వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వాలంటీర్లు ముందుకు రావాలని గుత్తి పురపాలిక సంఘం కమిషనర్ జబ్బార్‌మియా పిలుపునిచ్చారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం పురపాలిక కార్యాలయంలో వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల్లోని నిరక్షరాస్య సభ్యులకు రాత్రివేళల్లో అక్షరాలు నేర్పించాలన్నారు. అక్షరాస్యతతోనే సమాజంలో మనుగడ సాధ్యమవుతుందన్నారు. మెప్మా, డ్వాక్రా సంఘాల్లోని సభ్యులు ప్రతి ఒక్కరూ అక్షరాలు నేర్చుకోవాలన్నారు. ఇందుకు వాలంటీర్లు సాయపడాలని కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ కొనసాగింది. వాలంటీర్లకు పలు పుస్తకాలు ఇచ్చారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు చంద్రశేఖర్, ఏపీఎం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కసాపురంలో దాతలతో సమావేశం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం గదుల నిర్మాణాలపై దాతలతో సమావేశం జరిగింది. తెదేపా మండల ఇన్‌చార్జి నారాయణస్వామి, ఈవో విజయరాజు పాల్గొన్నారు. నారాయణస్వామి మాట్లాడుతూ ఆలయాభివృద్ధిలో భాగంగా 23 మంది దాతలు గదుల నిర్మాణానికి సాయం చేయడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం గదుల నిర్మాణ స్థలాలను దాతలు, తహసీల్దారు రమాదేవితో కలిసి వారు పరిశీలించారు.

ఉపాధి కల్పించి ఆదుకోండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు పురపాలికలో పాతికేళ్ల ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన, చనిపోయిన వారి స్థానంలో తమకు ఉపాధి కల్పించాలని ఆయా కుటుంబ సభ్యులు కోరారు. మంగళవారం వారు పురపాలిక కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. కుటుంబ పెద్దలు ఉద్యోగ విరమణ చేయడం, చనిపోవడంతో పస్తులుండాల్సి వస్తోందని వాపోయారు.

మురుగు పారదు.. దుర్వాసన ఆగదు

గుత్తి పట్టణంలోని పైమాల వీధిలో కొన్ని నెలలుగా ప్రధాన మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఫలితంగా సమీప కాలనీవాసులు భరించలేని దుర్వాసనతో వివిధ రోగాలబారిన పడుతున్నారు. నెల తరబడి మురుగు కాలువ శుభ్రతను పురపాలిక అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. మరో వైపు దోమల దండయాత్రను తట్టుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే శుభ్రం చేయించాలని కాలీవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

గంగిరెడ్డి కాలువలో జమ్ముగడ్డి

పామిడిలోని మాలదిగువ కాలనీలో నివాస గృహాల మధ్య నుంచి వెళ్తున్న గంగిరెడ్డి కాలువను జమ్ము గడ్డి, ముళ్లకంపలు కమ్మేశాయి. మరోవైపు చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీరు పారడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. గంగిరెడ్డి కాలువపై అండర్‌పాస్ డ్రైనేజీ వ్యవస్థను తేవాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ మేస్త్రీ సురేశ్‌ను వివరణ కోరగా కాలువలోని చెత్తాచెదారం, జమ్ముగడ్డిని తొలగిస్తామన్నారు. –న్యూస్‌టుడే, పామిడి

కల్వర్టు ఇలా.. రాకపోకలు ఎలా

కసాపురం గ్రామంలో బస్సులు నిలిచే రోడ్డుపై కల్వర్టు దెబ్బతింది. మరోవైపు ఈ మార్గం మధ్యలో పెద్ద గుంత పడటంతో వాహనాలు, పాదచారుల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఇక్కడే ఆలయం ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఫలితంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు స్పందించి కొత్త కల్వర్టు నిర్మించాలని స్థానికులు, వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.
–న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

చెత్త తీయరు.. ఇబ్బందులు తొలగవు

గుత్తి గ్రామీణ మండలం గొందిపల్లిలో పారిశుద్ధ్య పనులు పడకేశాయి. ఫలితంగా చెత్తాచెదారం నిండిపోయి దోమలు పెరిగి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. డ్రైనేజీల్లో మురుగు ముందుకు కదలక వాసన వస్తోంది. రోడ్లపైకి చేరుకుని రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. గ్రామంలో ఇంటింటా విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద శుభ్రం చేయడం లేదు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

మోగని సైరన్ ఎందుకో?

పట్టణవాసులను మేల్కొల్పడానికి, పారిశుద్ధ్య కార్మికులు సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడటానికి పురపాలిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సైరన్ మోగడం లేదు. గతంలో అధికారులు రోజూ వేకువన, సాయంత్రం పూట సైరన్‌ను మోగించేవారు. ఇప్పుడు రంజాన్ మాసానికి పరిమితం చేశారు. ఇకనైనా రోజూ సైరన్ మోగించేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గుంతకల్లు

ఎర్రమట్టి తరలింపునకు విజ్ఞప్తి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం పంచాయతీలో ట్రాక్టర్లను నమ్ముకుని 400 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎర్రమట్టి తరలించడానికి అనుమతులు ఇవ్వాలంటూ ట్రాక్టర్ల చోదకులు, హమాలీ సంఘం సభ్యులు కలిసి తహసీల్దారు శ్రీధరమూర్తికి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం సభ్యులు నారాయణస్వామి, పటేల్‌బాషి మాట్లాడారు. 20 ఏళ్లుగా ట్రాక్టర్లను నమ్ముకొని హమాలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. నెల రోజులుగా పోలీసులు, రెవెన్యూ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేయడంతో ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహసీల్దారు చట్టబద్ధంగా అనుమతులు తీసుకుంటే ఎర్రమట్టి తరలింపునకు ఇబ్బందులు ఉండవని చెప్పారు.

న్యాయవాదులపై దాడులు దారుణం

విధులను బహిష్కరించిన న్యాయవాదులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా పుత్తూరులో న్యాయవాది రాజశేఖర్‌ను కోర్టు ఆవరణలో ప్రత్యర్థి క్లైంట్ కారుతో చంపడానికి ప్రయత్నించడం దారుణమని గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరాం అన్నారు. దాడికి నిరసనగా న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. బుధవారం కూడా విధులకు రామన్నారు. దాడికి బాధ్యులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటేశ్వర్లు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కృష్ణారెడ్డి, భాస్కర్‌గౌడ్, వెంకటనాయుడు, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి, న్యూస్‌టుడే: తిరుపతి న్యాయవాది రాజశేఖర్‌పై జరిగిన దాడికి నిరసనగా గుత్తిలోని న్యాయవాదులు విధులు బహిష్కరించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు రత్నం, చలపతి, చంద్రశేఖర్, మనోహర్‌బాబు, శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, చంద్రకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ సెలూన్లు వద్దు'

గుంతకల్లు: క్షౌర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని, ఉపాధి కోల్పోకుండా ఉండాలంటే కార్పొరేట్ సెలూన్లను రద్దుచేయాలని ఏపీ క్షౌరవృత్తిదారుల సంఘం గుంతకల్లు శాఖ నాయకులు ఎమ్మెల్యే జయరామ్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బ్రహ్మ, నవీన్, అంజి, మురళి పాల్గొన్నారు.

నార్పలలో ఇద్దరిపై దాడి

నార్పల, న్యూస్‌టుడే: నార్పలకు చెందిన ఇద్దరు వ్యక్తులపై ధర్మవరానికి చెందిన పదిమంది దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాలు.. నార్పలలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన యువతి, ధర్మవరం పట్టణ యువకుడి వివాహం ఆదివారం జరిగింది. ఊరేగింపు సందర్భంగా నార్పలకు చెందిన సూరి, వివేక్ అనే వ్యక్తులు మద్యం మత్తులో పెళ్లికి వచ్చిన ధర్మవరం వాసులను దూషించారు. దీనిపై వారు నార్పల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అక్కడికి చేరుకొని ఇరు వర్గాలకు సర్ది చెప్పి వెళ్లారు. అనంతరం సూరి, వివేక్ మరింత రెచ్చిపోయి మాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారా అంటూ గొడవకు దిగారు. ఈ నేపథ్యంలో ధర్మవరం వాసులు ఊరేగింపును మధ్యలోనే ఆపేసి వధూవరులను తీసుకొని స్వగ్రామానికి వెళ్లిపోయారు. మంగళవారం ధర్మవరం నుంచి నార్పల వచ్చిన పదిమంది వ్యక్తులు సూరి, వివేక్ ఇళ్ల వద్దకు వెళ్లి విచక్షణారహితంగా దాడిచేసి పారిపోయారు. సూరి తలకు తీవ్ర గాయమవడంతో పది కుట్లు పడ్డాయి.

ఇరువర్గాల ఘర్షణ ఎనిమిది మందికి గాయాలు

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: మండలంలోని నిదనవాడలో పొలం దారి విషయంగా తెదేపా, వైకాపా మద్దతుదారులు పరస్పరం దాడులు చేసుకోవడంతో ఎనిమిదిమంది గాయపడ్డారు. వివరాలు.. వైకాపా నాయకుడు సూర్యనారాయణరెడ్డి, తెదేపా మద్దతుదారు రామకృష్ణారెడ్డి నడుమ కొన్ని నెలలుగా పొలం దారి వివాదం నెలకొంది. మంగళవారం ఇరువురు వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటికి ఇరు వర్గాలకు చెందిన వారు అక్కడికి చేరుకోవడంతో కర్రలు, రాళ్లతో కొట్టుకున్నారు. దాడుల్లో తెదేపా మద్దతుదారులు రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి, నరేష్ రెడ్డి, పెద్దిరెడ్డి, వైకాపా వర్గీయులు సత్యనారాయణరెడ్డి, ప్రేమనాథరెడ్డి, పెద్దిరెడ్డి, రామకృష్ణారెడ్డి గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

మద్యం స్వాధీనం

యల్లనూరు (పుట్లూరు): యల్లనూరు మండలంలో అక్రమంగా రవాణా చేస్తున్న మద్యాన్ని మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపారు. మండలంలోని బుక్కాపురం క్రాస్ వద్ద తిమ్మంపల్లి గ్రామానికి చెందిన బియ్యం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం రవాణా చేస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ సిబ్బందితో కలిసి దాడులు చేసినట్లు ఎస్సై చెప్పారు. నిందితులను అదుపులోకి తీసుకుని 60 మద్యం పెట్టెలు, బొలెరో, స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

64 గడుల ఆటలో ప్రావీణ్యం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు చదరంగంలో సత్తా చాటుతూ అభినందనలు అందుకుంటున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఓపెన్ టోర్నీల్లో పతకాలు కైవసం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తూ శిక్షకుల వద్ద చేర్పించి ఆటలో మెలకువలు నేర్పిస్తున్నారు. తమ అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు. అవి వారి మాటల్లోనే.

చిన్నప్పటి నుంచి ఇష్టం

నా పేరు సాయివరుణ్‌కృష్ణ. చిన్నప్పటి నుంచి చెస్ అంటే ఇష్టం. పట్టణంలోని చైతన్య స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నా. నా ఆసక్తిని గమనించిన నాన్న రాజగోపాల్ కోచ్ వినోద్ వద్ద చేర్పించారు. ఆయన వద్ద మెలకువలు నేర్చుకున్నారు. 2024లో ధర్మవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 4 పాయింట్లు, ఈ ఏడాది అక్టోబరులో బళ్లారిలో జరిగిన పోటీల్లో 6 రౌండ్లలో 4.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచా. ఇదే నెలలో కర్నూలులో జరిగిన ఫిడే అంతర్జాతీయ బ్లిట్జ్ టోర్నీలో పెద్ద ఆటగాళ్లను ఓడించి 5 పాయింట్లు తెచ్చుకున్నా. భవిష్యత్తులో విశ్వనాథ్ ఆనంద్‌లా ప్రపంచ ఛాంపియన్ కావాలన్నది లక్ష్యం.

గ్రాండ్‌మాస్టర్ నార్మ్ సాధించాలి

నా పేరు హర్షవర్ధన్. చైతన్య స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నా. నాన్న సోమలింగప్ప ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఆయన ప్రోత్సాహంతో 7వ తరగతి నుంచి కోచ్ అనిల్ వద్ద చదరంగంలో శిక్షణ తీసుకుంటున్నా. మెలకువలు నేర్చుకొని ఈ ఏడాది జనవరిలో కర్ణాటకలోని సిరగుప్పలో జరిగిన టోర్నీలో పాల్గొన్నా. ఇదే ఏడాది కర్ణాటకలోని గదగ్‌లో జరిగిన టోర్నీలో 4వ స్థానంలో నిలిచా. చెన్నైలో ఆగస్టులో జరిగిన అంతర్జాతీయ టోర్నీలో 9 రౌండ్లు పోరాడి 5 పాయింట్లు తెచ్చుకున్నా. అక్టోబరులో కర్నూలులో జరిగిన ఫిడే ఇంటర్నేషనల్ టోర్నీలో ప్రతిభ చాటా. గ్రాండ్‌మాస్టర్ నార్మ్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా.

రీసర్వే సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

పెద్దవడుగూరు: మండలంలో మొదటి విడతలో రీసర్వే జరిగిన గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. రీసర్వే ఉప తహసీల్దారు జయమ్మ, మండల సర్వేయర్ ప్రసాద్ హాజరయ్యారు. కోనాపురం, నాగలాపురం మేడిమాకులపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరిపి జాయింట్ ఎల్పీఎం, విభజన, ఎల్పీఎం నంబర్ల సవరణకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని దత్తాపీఠంలో మంగళవారం ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని మంగళవారం మాలధారులు వైభవంగా ఊరేగించారు. ఉదయం స్వామికి విశేష పూజలు చేశారు. అనంతరం దత్తాత్రేయ ఆలయం నుంచి పట్టణ పురవీధుల గుండా మారుతి ఉత్సవమూర్తిని ఊరేగించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వైకాపా నాయకుడిపై దాడి

బాధితుడు ఓబుళరెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో సీనియర్ వైకాపా నాయకుడు, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు ఆర్‌సీ ఓబుళరెడ్డిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి మండలం బోడాపల్లికి చెందిన ఆర్‌సీ ఓబుళరెడ్డి కొంతకాలంగా పట్టణంలోని కృష్ణాపురం 3వ రోడ్డులో ఉంటున్నారు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం యల్లనూరు బైపాస్ రోడ్డు వద్ద వాకింగ్‌కు వెళ్లారు. అక్కడ గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి రాడ్లు, కర్రలతో విచక్షణరహితంగా ఆయనపై దాడి చేశారు. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని ముళ్లపొదల్లో పడేసి వెళ్లిపోయారు. అటువైపుగా వచ్చిన స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ ఆరోహనరావు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేస్తామని చెప్పారు.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

అధికారులకు అవగాహన కల్పిస్తున్న కమిషనరు బాలస్వామి

వినతుల పరిష్కారానికి చొరవ చూపాలి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి సమస్యకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని కమిషనరు బాలస్వామి సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై అన్ని విభాగాల అధికారులకు, బాధ్యులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ కమిషనరు పావని, ఎస్ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బి.యాలేరులో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రదర్శన

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ప్రజలందరూ కలిసి కట్టుగా ఉంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కార్యనిర్వహణ అధికారి ఆనంద్ పేర్కొన్నారు. మండలంలోని బి.యాలేరులో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళవారం చైతన్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలు వీధుల్లో చెత్తను తొలగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య : పాతూరు మార్కెట్ వద్ద ఆవుల గుంపు ఉంటోంది. ఆప్రాంతంలో వాహనాల్లో వెళ్లలేక పోతున్నాం. **- శివప్రసాద్**

సమాధానం : ఆవుల యజమానులకు తాఖీదులు ఇస్తాం.

సమస్య : సాయినగర్ కనకదుర్గ ఆలయం సమీపంలో ప్రధాన రోడ్డులో చెత్తంతా పడేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. **- ఆనంద్**

సమాధానం : వీలైనంత త్వరగా పరిసరాలను శుభ్రం చేయిస్తాం.

సమస్య : జీసస్‌నగర్‌లో బాలికల వసతి గృహం సమీపంలో విద్యుత్తు స్తంభానికి తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. **-మంజుల**

సమాధానం : క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఎంహెచ్ఓ నరసింహ సమాధానాలు ఇచ్చారు.)

-న్యూస్‌టుడే, అశోక్‌నగర్, కమలానగర్

సమస్య : రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో ప్రధాన రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. రోడ్డుపై నడవాలన్నా ఇబ్బందిగా ఉంది. **-సూరి,హంపాపురం**

సమాధానం : పరిశీలించి రోడ్డుపై మురుగు వెళ్లకుండా చూస్తాం. **-మమత,పంచాయతీ కార్యదర్శి,హంపాపురం**

- న్యూస్‌టుడే, రాప్తాడు

సమస్య : మండలంలోని పర్వతదేవరపల్లి వద్ద ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరింది. **-మల్లికార్జున**

సమాధానం : నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేపడతాం. **-సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

సమస్య : మండలంలోని మామిళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలోకి పశువులను వదులుతున్నారు. అవి అక్కడి మొక్కలను నాశనం చేస్తున్నాయి. **- నారాయణస్వామి**

సమాధానం : పాఠశాల మైదానంలోకి పశువులను రాకుండ చర్యలు తీసుకుంటాం. **- స్నేహలత,హెచ్ఎం**

- న్యూస్‌టుడే, కనగానపల్లి

సంక్షేమం.. అంతా విస్మయం!

● వసతిగృహాల్లో పేరుకుపోయిన సమస్యలు

అనంతపురం (అశోక్‌నగర్), ఆత్మకూరు, రాప్తాడు: సంక్షేమ వసతి గృహాల్లో అసౌకర్యాలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రధానంగా అనంతపురం నగరం, ఆత్మకూరు, రాప్తాడులోని సాంఘిక, బీసీ సంక్షేమ వసతి గృహాలను మంగళవారం 'న్యూస్‌టుడే' క్షేత్ర స్థాయిలో పరిశీలించగా పలు అసౌకర్యాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతుండటం వెలుగు చూసింది. ఆయా వసతిగృహాల్లో వార్డెన్లు ఉదయం 6గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు విధిగా ఉండాలి. వాస్తవానికి ఎవరూ ఉండటం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

నగరంలోని విద్యుత్తునగర్-2లో ఉన్న బీసీ వసతి గృహంలో 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 88 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ తలుపులకు ఉన్న ఇనుప గ్రిల్ సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులకు కడ్డీలు గుచ్చుకొనే పరిస్థితి ఉంది. గదుల్లో దీపాలు లేక చీకటిలో ఉండాల్సి వస్తోంది. కొందరికే అల్పాహారం అందుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.

● ఫెర్రర్‌నగర్‌లో ఉన్న బీసీ బాలుర వసతి గృహంలో ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ 96మంది విద్యార్థులు ఉన్నారు. కనీసం వసతి గృహానికి బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. కోడి గుండ్ల పంపిణీ సక్రమంగా లేదు. ప్రాంగణమంతా అపరిశుభ్రత నెలకొంది.

ప్రాంతం	వసతి గృహాలు	విద్యార్థులు
అనంతపురం	21	4012
రాప్తాడు	3	430
ఆత్మకూరు	1	116

అక్కడ తాగునీరు కొనాల్సిందే!

● ఆత్మకూరు బీ.సీ బాలుర వసతి గృహంలో 116మంది విద్యార్థులు ఉన్నారు. 8 మరుగుదొడ్లు ఉన్నాయి. ఉదయాన్నే వరుసలో నిలబడాల్సిన పరిస్థితి ఉంది. ఉప్పు నీరు ఉండటంతో శుద్ధ జలాన్ని కొనుగోలు చేయాల్సి వస్తోంది.

వంద మందికి మూడు మరుగుదొడ్లు!

నగరంలోని హౌసింగ్ బోర్డు శివారులో సాంఘిక సంక్షేమ నంబరు-2 వసతి గృహంలో 100మంది ఉన్నారు. ఉదయం 8.05 గంటలకే వార్డెన్ వెళ్లిపోయారు. ఆరు మరుగుదొడ్లు ఉండగా మూడు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. విద్యార్థులు ఉదయం లేవగానే కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బందిగా మారింది.

● ఇక్కడ తాగునీరు కావాలంటే విద్యార్థులే వంతుల వారీగా బిందె తీసుకొని సమీపంలోని శుద్ధ జలం వద్ద తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఒక్కోసారి అల్పాహారం తిన్నాక నీరు తాగకుండానే వెళ్లాల్సి వస్తోంది.

కుళ్లిన టమాటా... బూజు పట్టిన క్యాబేజీ

రాప్తాడు మండలం హంపాపురం బీసీ వసతి గృహంలో 150మంది ఉన్నారు. కుళ్లిన టమాటాలు, బూజు పట్టిన క్యాబేజీలో కూరలు వండుతున్నారు. కిటికీలకు మెస్ లేకపోవడంతో దోమలతో ఇబ్బంది పడుతున్నారు. రాప్తాడులోని వసతిగృహంలో నీటిట్యాంకు లను ఆరునెలలకోసారి కూడా శుభ్రం చేయడం లేదు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

ప్రసంగిస్తున్న హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఉమా మహేశ్వరరావు

ఆజాద్‌నగర్ (అనంతపురం),న్యూస్‌టుడే: హమాలీల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలే మార్గమని సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం హమాలీ యూనియన్ ఐదో రాష్ట్ర మహాసభ స్థానిక గణేనాయక్ భవనంలో జరిగింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా కర్నూలుకు చెందిన ఆర్.కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉదయభాస్కరరావు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, కృష్ణ ,శేఖర్, రమేశ్.. రాష్ట్ర కార్యదర్శులుగా రత్నరాజు, బి.రమేశ్, నాగరాజు, శ్యామ్, రమేశ్, కోశాధికారిగా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కుంటిమద్ది విద్యార్థులు

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు

రామగిరి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కుంటిమద్ది ఉన్నతపాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్రా ఓబిలేసు తెలిపారు. ఈ నెల 10న ఆర్డీటీ స్టేడియంలో జరిగిన స్కూల్‌గేమ్స్ పోటీల్లో కుంటిమద్ది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపడంతో అండర్-17 హాకీ విభాగంలో పదో తరగతి విద్యార్థి సాత్విక్, అండర్-17 హ్యాండ్‌బాల్ విభాగంలో పవన్‌కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 23న తెనాలి, పులివెందులలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంత పద్మనాభం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : **ఫోనిక్స్,** గౌరి : **మాస్ జాతర,** గాయత్రి : **కృష్ణలీల, కె-ర్యాంప్,** తరంగిణి : **జటాదర,** ఎస్వీ సినిమా : **ఆర్యన్,** నీలిమ : **ప్రీడియేటర్ బ్యాడ్‌ల్యాండ్స్,** త్రివేణి, శాంతి : **ది గర్ల్‌ఫ్రెండ్,** తేజశ్విని, సుధా : **ప్రీవెడ్డింగ్ షో, డైస్ ఏరియా.**

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

విజేతలతో శ్రీచైతన్య పాఠశాల డీన్ సత్యనారాయణ తదితరులు

చిత్రలేఖనం.. సృజనాత్మక వికాసం!

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: చిత్రలేఖన పోటీలు సృజనాత్మక వికాసానికి తోడ్పడతాయని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సమీనాఖాన్ పేర్కొన్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో మంగళవారం హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీచైతన్య బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో 9వ తరగతి విద్యార్థినులు సాయిలీల ప్రథమ, మెర్సీ స్వరూప ద్వితీయ, గాయత్రి తృతీయ బహుమతులు అందుకున్నారు. విజేతలకు డీన్ సత్యనారాయణ బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

వైఎస్ఆర్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: వైఎస్ఆర్ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర కమిటీలో ఉమ్మడి అనంత జిల్లా నుంచి పలువురికి చోటు దక్కింది. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా గోవిందరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, రవీంద్రరెడ్డి, శివయ్య, సహాయ కార్యదర్శిగా గంగాధర్‌రెడ్డి, రాజేష్‌ను ఎన్నుకున్నారు. నూతన నాయకులకు అభినందనలు, రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డికి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE DISTRICT JUDGE: ANANTAPURAMU
(In the matter of property relating to minors 1. Shaik Mohammad Nauheer and Shaik Mohammed Janveer Ahamed)
G.W.O.P. No: 52/2025
Between:-
Singavaram Habiba ...Petitioner
And
NIL ...Respondent
PUBLIC NOTICE
ఈ క్రింది షెడ్యూలు ఆస్తికి సంబంధించి పిటిషనర్ శింగవరం హబీబ పై తెలిపిన కోర్టులో మైనర్ ప్రాపర్టీ అమ్మడానికి కేసు వేసినది. ఆమె మైనర్ బెనిఫిట్స్ కోసము ఈ ప్రాపర్టీకి సంబంధించి చెరకూరి సురేష్ S/o చెరకూరి అప్పన్న, D.No: 6-5-691, శ్రీనగర్ కాలనీ, అనంతపురం అను అతనితో అగ్రిమెంట్‌లో ఎంటర్ అయినది. కావున ఈ క్రింది షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై తెలిపిన కోర్టులో 27-11-2025 తేది నాడు ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును.
SCHEDULE
The Property situated within Municipal corporation limits of Anantapuramu and within SRD and RD of Anantapuramu
Babu: Govt dry, **S.No:** 359, **A.C:** paiki 3.00, **A.C:** paiki 2.25 cents, **H.S:** paiki 0.2.71 0.011, **Plot No:** 15, 17 **Bounded by: East:** 30 feet Road, **South:** Plot No. 16, **West:** land in S.No 359, **North:** Plot No.14. **Measurements East-West:** 65 1/2 feet, **North-South:** 18 feet.
K.Sreenatha Reddy,
Advocate for Petitioner Ananthapuramu

వందేమాతర గీతం.. ప్రాణపదం

నృత్యం చేస్తున్న విద్యార్థిని

ఎస్కేయూ, న్యూస్‌టుడే : వందేమాతర గీతం దేశభక్తికి ప్రాణమని కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్‌షఫి పేర్కొన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాల మహోత్సవాలను మంగళవారం ఆ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఆంధ్రాగర్ల్ బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థినులు దేశభక్తికి సంబంధించిన వివిధ పాటలకు నృత్యాలు ఆకట్టుకున్నారు. వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీరంగయ్య, ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి రోడ్రిగజ్, అధ్యాపకులు పర్వీన్, రాధ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకే పదవులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : తెదేపాలో కష్టపడే కార్యకర్తలను గుర్తించి, కమిటీల్లో స్థానం కల్పించడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామ, పోలింగ్‌బూత్, యూనిట్, క్లస్టర్, మండల కమిటీలను ఎంపిక ప్రక్రియ పూర్తి అయింది. వారందరికీ ఈనెల 13న ప్రమాణాస్వీకారం ఉంటుందని తెలిపారు. మంగళవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో ప్రత్యేక సమావేశమై ఎమ్మెల్యే మాట్లాడుతూ కక్కలపల్లి కూడలిలోని ఆర్.కన్వెన్షన్ హాలులో ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణను ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వెంకటనారాయణకు శాలువా కప్పి, పూలదండ వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వేగ నిరోధకాన్ని బాగు చేయరూ!

నగర శివార్లలోని మైసూరు నరిగమ్మ ఆలయ సమీపంలోని నెట్టేకంటి ఆంజనేయస్వామి గుడి వద్ద వేగ నిరోధకం ప్రమాదకరంగా మారింది. ద్వారకా విల్లాస్ వెళ్లే రోడ్డుపై ఉన్న వేగనిరోధకం దారుణంగా తయారైంది. ద్విచక్ర వాహన చోదకులు ఏమరు పాటుగా నడిపితే ఆసుపత్రికి, వాహనాలు గ్యారేజ్‌కు తరలించే పరిస్థితి ఉంది. అధికారులు స్పందించి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

- శారదానగర్, న్యూస్‌టుడే

ఎర్రమట్టి తరలింపునకు విజ్ఞప్తి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం పంచాయతీలో ట్రాక్టర్లను నమ్ముకుని 400 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎర్రమట్టి తరలించడానికి అనుమతులు ఇవ్వాలంటూ ట్రాక్టర్ల చోదకులు, హమాలీ సంఘం సభ్యులు కలిసి తహసీల్దారు శ్రీధరమూర్తికి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం సభ్యులు నారాయణస్వామి, పటేల్‌బాషి మాట్లాడారు. 20 ఏళ్లుగా ట్రాక్టర్లను నమ్ముకొని హమాలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. నెల రోజులుగా పోలీసులు, రెవెన్యూ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేయడంతో ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహసీల్దారు చట్టబద్ధంగా అనుమతులు తీసుకుంటే ఎర్రమట్టి తరలింపునకు ఇబ్బందులు ఉండవని చెప్పారు.

నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ అన్నారు. అంబికా, దగ్గుపాటి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలోని వాల్మీకి భవనంలో జాబ్ మేళా నిర్వహించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబ్‌మేళాకు 10-డిగ్రీ వరకు చదువుకున్న మహిళలు సుమారు 300 మంది మహిళలు హాజరయ్యారని, వారిలో 82 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగమేళాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన మహిళా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికులను తొలగింపు అన్యాయం

సర్వజన వైద్యశాల ఎదుట మోకాళ్లపై నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్యకార్మికులను విధుల నుంచి తొలగించటం అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం సర్వజన వైద్యశాల ఎదుట కార్మికులతో కలిసి మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. 50ఏళ్లకు పైబడిన వారిని, డిగ్రీ అర్హత లేదని సూపర్‌వైజర్లను విధుల నుంచి తొలగించటం దారుణమన్నారు.

స్పందించారు.. చక్కదిద్దారు!

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న బస్సు షెల్టర్ పూర్తిగా దెబ్బతిన్నది. నిల్చోవాలన్నా ఇబ్బందే.. అంటూ ఈ నెల 7న 'ఈనాడు'లో వచ్చిన కథనానికి సర్పంచి భర్త వన్నూరప్ప, పంచాయతీ కార్యదర్శి సాదిక్ వలి స్పందించారు. దెబ్బతిన్న రేకులను పూర్తిగా తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు.

ప్రమాద హెచ్చరిక

రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో ప్రధాన రహదారి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల, పాతఅంగన్‌వాడీ కేంద్రానికి సమీపంలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. స్కూల్ పిల్లలకు చేతికి అందే ఎత్తులో ఉండటంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. దీనికి రక్షణ కంచె లేకపోవడం గమనార్హం. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, రాప్తాడు

భయానకంగా ప్లాస్టిక్ వ్యర్థాలు

రుద్రంపేట పంచాయతీ పరిధి నాల్గో పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో జాతీయ రహదారి-44 సమీపంగా నిర్మించిన డ్రైనేజీ కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో మూసుకుపోయింది. దీనివల్ల మురుగు నీరు ముందుకు కదలకుండా స్తంభించిపోయింది. ముగునీరు కదిలేందుకు చెత్త, ప్లాస్టిక్ కవర్లు తొలగించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

ఆలమూరు చెరువుకు జలకళ

అనంతపురం గ్రామీణ పరిధిలోని ఆలమూరు చెరువుకు జలకళ సంతరించుకుంది. చెరువు మరువ పొంగి పొర్లుతోంది. ఈకారణంగా భూగర్భ జలాలకు ఊతమిచ్చాయి. రెండు, మూడు గ్రామాల పరిధి వరకు భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాడి పశువులకు నీటి సమస్య తీరిందంటున్నారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

'నీళ్లు ఎప్పుడిస్తారో చెప్పాలి'

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గ పరిధిలో అనేక ప్రాంతాలకు ఇప్పటికీ హెచ్చెల్సీ జలాలు అందని పరిస్థితి నెలకొందని వైకాపా నేత డాక్టర్ సాకే శైలజానాథ్ తెలిపారు. మంగళవారం ఆయన హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావును కలిసి వినతి అందించారు. ఎంపీఆర్ దక్షిణ కాలువకు నీరు విడుదల చేసినా ఇప్పటికీ ఆఖరుకు చేరలేదని ఆయన ఎస్ఈతో అన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
E.P. No. 10/2025 in O.S. 82/2024
Between:
G.Rangappa S/o G.Linganna, Hindu, Residing at D.No. 13-3-206, Srinivasa Nagar, Anantapuramu **..Petitioner/ D.Hr**
V/s
Ch.Visranthamma, W/o Late Ch.Devadanam, D.No. 1-458, IInd Road, Anantapuramu **..Respondent/J.Dr.**
వేలం ప్రకటన
అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు J.Dr. కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 01-12-2025 వ తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.
SCHEDULE
Property situated in within Municipal corporation limits of Anantapuramu and within SRD and RD of Anantapuramu Ward: Old-2, New-2, Present-1, S.No: 135/1, A.C: 5.44 paiki, Plot No. 41, A.C 0.06 cents paiki A.C 0.03 cents, D.No. 1-458, Asst. No:1001012689. **Bounded by: East:** House of Krishna Reddy and others. **South:** Houses in plot No 42. **West:** Road. **North:** Foundation of chakali Mareppa. **Measurements:** East-West: 65 feet or 19.81 meters. North-South: 20 feet or 6.09 meters 144.44 Sq yards plot, 1300 Sq feet R.C.C. house.
అమీనా వాల్యూ: రూ. 50,00,000/-
డి.హెచ్.ఆర్. వాల్యూ: రూ. 30,00,000/-
మార్కెట్ వాల్యూ: రూ. 67,62,800/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
M.Ramu, Advocate, Ananthapuramu
Cell: 9441241322

మౌలానా సేవలు అజరామరం

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే : హిందూ, ముస్లింల ఐక్యత కోసం అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి అమోఘమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గడియార స్తంభం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన జయంతిని ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా, జాతీయ విద్యాదినంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. జేసీ శివనారాయణ శర్మ తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కమిషనరు బాలస్వామి పాల్గొన్నారు.

● జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు చిరస్మరణీయమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ భవన్‌లో అబుల్ కలామ్ జయంతి వేడుకలను జరిపారు.

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: భారత తొలి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా జేఎన్‌టీయూ పరిపాలన భవనంలో మంగళవారం అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

✧ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, ఓటీఆర్ఐలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, డైరెక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ✧ ఆర్ట్స్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వైస్‌ప్రిన్సిపల్ సహదేవుడు, అధ్యాపకులు విష్ణుప్రకాష్, నాగభూషణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

✧ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ, శర్మాస్‌వలి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

ప్రతిభావంతులకు అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ

అనంతపురం(వైద్యం),న్యూస్‌టుడే : అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాలలో యూజీ ఎంబీబీఎస్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఇందులో భాగంగా ఎంబీబీఎస్ 2024 బ్యాచ్‌కు సంబంధించి ప్రథమ సంవత్సరం యూజీ పరీక్షాఫలితాల్లో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వీరిలో 17మంది డిస్టింక్షన్ సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ తెలిపారు. 2023 యూజీ ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఇందులో తొమ్మిదిమంది డిస్టింక్షన్ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్‌సోనియా, విభాగాధిపతులు శాంతిరెడ్డి, శివశంకర్‌నాయక్, వైద్యురాలు భవానీ తదితరులు అభినందించారు.

'డబుల్ ఇంజిన్ సర్కారుతో ప్రగతి శూన్యం'

ఆర్కేనగర్ (అనంతపురం): డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆయన పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా అనంతపురం జిల్లాకు వచ్చారు. ఆ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో పాత్రికేయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఆరాధ్యులు శ్రీ వి.ఆంజినేయులు గారు తేది: 11-11-2025 మంగళవారం స్వర్గస్థులైనారని తెలియజేస్తూ.. దైవ సన్నిధికి చేరిన వారి పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో.. మీ..

కీ॥శే॥ శ్రీ వి.ఆంజినేయులు గారు
Retd. SDE, BSNL
అరవిందనగర్, అనంతపురము
జననం: 01-07-1950 మరణం: 11-11-2025

అంత్యక్రియలు: 12-11-2025వ తేది బుధవారం ఉదయం: 11 గంటలకు అనంతపురము టౌన్, అరవింద్ నగర్, సిరి హాస్పిటల్ దగ్గర గల సన్‌షైన్ అపార్ట్‌మెంట్ నుండి అంతిమయాత్ర బయలుదేరును.

విన్నపము: సకాలంలో సమాచారం అందనివారు ఇదే మా మనవిగా భావించగలరు.

భార్య: **శ్రీమతి ఎస్.సుగుణమ్మ,** Retd. H.M.,
కుమారులు: **వి.సుకర్ణ** - కోడలు: **వి.గిరిజా**
Software Eng. AUSTRIA
వి.కిరణ్‌కుమార్, B.Tech., LLB., న్యాయవాది, అనంతపురం
మనుమరాలు: **వి.శివాని**
కూతురు: **వి.ఝాన్సీరాణి** - అల్లుడు: **వి.ఈశ్వరయ్య**
మనుమరాలు: **వి.ఆశ్రితసాయి**
సమస్త బంధుమిత్రులు & కుటుంబ సభ్యులు, అనంతపురము

(c) eenadu

గతం చీకటి.. నేడు వెలుగు
బాబుతోనే భవిష్యత్తు



నేడు రాయచోటి నియోజకవర్గం,
చిన్నమండెం మండలం, దేవగుడిపల్లె గ్రామంలో
PMAY-NTR గృహప్రవేశాల ప్రారంభం
మరియు పక్కా ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి
విచ్చేయుచున్న దార్శనికుడు
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి
హృదయపూర్వక స్వాగతం

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
రవాణా, యువజన & క్రీడల శాఖ మంత్రివర్యులు

(c) eenadu

విజయవాడకు నకిలీ మద్యం నిందితులు

నిందితులను కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేసుకు సంబంధించిన పలువురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి మదనపల్లె సబ్ జైలులో ఉంచారు. వీరిలో నలుగురిని విజయవాడ కోర్టులో హాజరుపరిచేందుకు పీటీ వారెంట్‌పై ఎక్సైజ్ పోలీసులు మంగళవారం తీసుకెళ్లారు. గత నెల 3న ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు దాడులు నిర్వహించారు. నకిలీ మద్యంతో పాటు పరికరాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటి వరకు 25 మందిపై కేసు నమోదు చేయగా 21 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఏ1 అయిన అద్దేపల్లి జనార్దన్‌రావు ప్రధాన అనుచరుడు నకిలీ మద్యం తయారీలో కీలక వ్యక్తిగా వ్యవహరించినట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. దీంతో ఇబ్రహీంపట్నంలోను దాడులు నిర్వహించి జనార్దన్‌రావుతో పాటు మరికొందరిపై 171/25 కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నంతో పాటు ములకలచెరువు కేసులోనూ నిందితులుగా ఉండి మదనపల్లె సబ్‌జైలులో ఉన్న కట్టా రాజు(ఏ2), ఇబ్రహీంపట్నంకు చెందిన సయ్యద్‌హాజీ(ఏ3), ఒడిశా రాష్ట్రానికి చెందిన మిధున్ దాస్(ఏ10), అంతాదాస్(ఏ11)లను విజయవాడకు ఎక్సైజ్ పోలీసులు తీసుకెళ్లారు.

లక్ష్య సాధనకు బ్యాంకుల ప్రత్యేక దృష్టి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : వ్యవసాయం, వ్యాపారం, సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి బ్యాంకు సిబ్బంది కృషి చేయాలని లీడ్ బ్యాంకు మేనేజరు ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక మంగళవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటి వరకు 20 వేల దరఖాస్తులు అందాయని, ఇందులో 800 పరిష్కరించామన్నారు. మిగిలిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మూడు నెలలకోసారి ఈ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ మధ్యలో సాధించిన ప్రగతిని పరిగణలోకి తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న మూడు నెలల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయడానికి బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. మెప్మా సీఎంఎం మధుసూదనరెడ్డి మాట్లాడుతూ పీఎం స్వానిధి దరఖాస్తులు బ్యాంకుల్లో చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం విజయవిహారి, పలు బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లీడ్‌బ్యాంకు మేనేజరు ఆంజనేయులు

కూరవ్వని పంట.. గొర్రెలకు మేతగా

గొర్రెలకు ఆహారమవుతున్న ఈ క్యాబేజీ తోట రామసముద్రం మండలం కాప్లపల్లెలోనిది. ఇటీవల కురిసిన వర్షాలతో తోటల్లో తేమ శాతం ఎక్కువైంది. మొక్కల్లో ఎదుగుదల లోపించడంతో పాటు తెగుళ్లు ఆశించాయి. గడ్డ పెరుగుదల లోపించింది. నాణ్యత పడిపోయింది. దీంతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన రైతులు దిగుబడి తోటల్లోనే వదిలేయాల్సిన దురిస్థితి తలెత్తింది. గిట్టుబాటు ధరలున్నా దిగుబడి లేకపోవడంతో జీవాలకు మేతగా తోటలను కొందరు రైతులు వదిలేస్తున్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఇదే పరిస్థితి కనిపిస్తోంది. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం వాయిదా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు ఈ నెల 12న నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక సమావేశం వాయిదా పడింది. సీఎం చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 14న తేదీ సమావేశం నిర్వహించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ అబ్దుల్ మూకీర్‌కు మంగళవారం సబ్ కలెక్టర్ నుంచి ఆదేశాలు అందాయి. ఇదే విషయాన్ని ఎంపీటీసీ సభ్యులకు ఎంపీడీఓ సమాచారాన్ని పంపారు. బి.కొత్తకోట మండల పరిధిలో 11 మంది వైకాపా ఎంపీటీసీ సభ్యులు ఉండగా అందులో పది మంది ఎంపీపీపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని సబ్ కలెక్టర్‌కు లేఖను అందించిన నేపథ్యంలో అవిశ్వాస తీర్మానానికి జిల్లా అనుమతి లభించిన విషయం తెలిసిందే.

ఎంసెట్, నీట్‌లో తర్ఫీదుకు అవకాశం

● ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలు

ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి

పీలేరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాపరంగా వినూత్న మార్పులు తీసుకొస్తున్న క్రమంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ప్రభుత్వంగా ఎంసెట్, నీట్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేస్తోంది. జిల్లాలో 30 మండలాల్లో 25 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. మొదటి ఏడాదిలో చేరిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు పంపిణీ చేసేందుకు నాలుగు రోజుల కిందట కళాశాలలకు పుస్తకాలు పంపారు. ఈ పుస్తకాల్లో ఎంపీసీలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బైపీసీలో బోటనీ, జువాలజీ, బయాలజీ సబ్జెక్టులకు సంబంధించిన ఎంసెట్, నీట్ సంబంధించిన ప్రశ్నలను ముద్రించారు. ప్రవేశ పరీక్షలకు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టును ఏ విధంగా బోధించాలన్న విషయాలను ఇప్పటికే అధ్యాపకులకు రాయచోటిలో విడతల వారీగా శిక్షణ కూడా ఇచ్చారు. బోధనకు ప్రత్యేకంగా కళాశాల సమయంలో ఒక పిరియడ్‌ను కేటాయించారు. గతంలో ఇంటర్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేటు శిక్షణ సంస్థలకు వెళ్లి సొంత నిధులతో శిక్షణ పొందేవారు. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు శిక్షణ పొందిన అధ్యాపకులు కూడా అందుబాటులో ఉండటంతో విద్యార్థులు ఎంసెట్, నీట్‌లో తర్ఫీదు పొందేందుకు అవకాశం వచ్చింది. విద్యాశాఖ మంత్రి లోకేశ్ చొరవతో వినూత్నంగా ప్రవేశ పరీక్షల పుస్తకాలు సరఫరా చేయడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పీలేరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తొలిసారి సైన్సు విద్యార్థులకు ప్రవేశ పరీక్షల రాసేందుకు ప్రభుత్వం పుస్తకాలు సరఫరా చేయడం వల్ల అదనంగా శిక్షణకు వెళ్లి వేల రూపాయాలు ఖర్చు చేసే ఇబ్బంది విద్యార్థులకు తప్పిందన్నారు. కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు కూడా ప్రవేశ పరీక్షలకు సంబంధించిన శిక్షణ పూర్తి చేసినందున తొలిసారి ఎంసెట్, నీట్‌లో మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

15 నుంచి గురువులకు క్రీడా పోటీలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఈ నెల 15 నుంచి ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, ఎంఈఓ రాజగోపాల్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వ్యాయామ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు జరుగుతాయన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో 22, 23న, జిల్లా స్థాయిలో 28, 29వ తేదీల్లో పోటీలు జరుగుతాయన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబరు 13 నుంచి 15 వరకు జరుగుతాయన్నారు. ఈ క్రీడా పోటీల్లో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు హాజరు కావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేశ్‌బాబు, మండల, డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్, భద్రయ్య, తాజ్‌బాషా, మహేంద్ర, జోహార్, గౌస్, అన్సర్‌బాషా, లత, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, ఎంఈఓ రాజగోపాల్ తదితరులు

అభ్యంతరాల పరిష్కారానికి గ్రామసభలు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : స్వామిత్వ సర్వేలో అభ్యంతరాల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేశ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రాచవేటివారిపల్లె పంచాయతీలో సర్పంచి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన స్వామిత్వ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

చింతపర్తిలో ఐదు ఇళ్లలో చోరీ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : మండలంలోని చింతపర్తిలో సోమవారం తెల్లవారుజామున ఐదు ఇళ్లల్లో గుర్తు తెలియని దుండగులు వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇళ్లల్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి ఇంటి తాళాలు పగులగొట్టి చొరబడి దుండగులు చోరీకి పాల్పడ్డారు. చింతపర్తి బీసీ కాలనీకి చెందిన టైలర్ మురాషా ఇంట్లో రూ.20 వేలు నగదుతో పాటు 20 గ్రాముల నల్లపూసల హారం, 200 గ్రాముల వెండి పట్టీలు చోరీ చేశారు. అలాగే ఇదే ప్రాంతానికి చెందిన ప్రసాద్ ఇంట్లో 15 గ్రాముల బంగారం, రూ.15 వేలు నగదు, చింతపర్తి ఆర్ఎస్ఎస్ రోడ్డుకు చెందిన సచివాలయ ఉద్యోగి దుర్గా ఇంట్లో రూ.25 వేలు నగదు, 12 గ్రాముల బంగారు వస్తువులు, అలాగే మరో ఇద్దరి ఇళ్లల్లో సైతం తలుపులు పగులగొట్టి విలువైన దుస్తులు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలిపై అత్యాచారం.. కేసు నమోదు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలంలో ఓ వృద్ధురాలిపై అత్యాచారం చేసిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల తొమ్మిదో తేదీ అర్ధరాత్రి సమయంలో ఈశ్వర్ తన ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారం చేసినట్లు బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు కేసు చేసి విచారణ చేపట్టామన్నారు. వృద్ధురాలు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మదనపల్లెలోని సైదాపేటకు చెందిన కార్పెంటర్ జాఫర్ హుస్సేన్ (37) మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంపై వస్తుండగా బైపాస్‌రోడ్డులో కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని మొదట మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం తిరుపతికి తీసుకెళ్లారు. రెండో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు. ★ మదనపల్లె మండలం జౌకుపల్లెకు చెందిన రామచంద్ర (47) సోమవారం రాత్రి రాయల్పాడు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కారు ఢీకొంది. గాయపడిన ఆయన్ను గౌనిపల్లె 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తీసుకెళ్లారు.

బహిరంగ వేలం

వేలంపాట తేదీ : 12-11-2025, 19-11-2025 & 26-11-2025

Vehicle No.	Description	Year
KA51AF3901	TATA HEXA-P	2018
AP03TE7435	AL DOST	2017
AP39UD3374	EICHER 11.10 FBT	2012
KA07N7412	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TC7258	TATA ACE	2014
AP04TX6151	MAHINDRA BOLERO PICK UP	2017
KA07A5059	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2014
AP27UA1182	TATA ACE XL	2017
AP09CV4959	SWIFT DZIRE ZDI DIESEL 5 SEATER	2014
AP03TC2198	TATA LPT 909 FBT	2012
AP03TE8595	AL DOST	2017
AP03TE0068	TAFE 241	2015
AP03X9519	AL TUSKER SUPER 2214 FBT	2010
AP03CW5629	TAFE 241	2018
AP03TE9679	TATA LPT 3718 CUMMINS FBT	2017
AP03BK6549	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
AP03TE9153	TATA ACE	2017
AP07TC6273	TAFE 241	2016
AP26TT5610	TATA LPT 1109 FBT	2010
AP40CZ8373	SONALIKA DI 740	2024
AP31BS3339	INNOVA EURO 4 2.5 V DIESEL 8 SEATER	2011
AP39UY8129	TATA SUMO GOLD-P	2017
AP07CB3334	XUV 500 W8 FWD DIESEL 7 SEATER	2014
AP03BL3469	TAFE 1035 DI	2014
AP39TE7274	MAHINDRA BOLERO CITY PIK-UP	2019
AP04AC6789	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2010
AP39UX2408	TATA INTRA V70 BS6	2024
AP03BT6179	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2013
AP39UB5698	TATA INTRA V30 BS6	2021
AP16CC3238	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2011
AP40DK4325	ETIOS VX D DIESEL 5 SEATER	2011
AP16BR4569	INNOVA EURO 3 2.5 V DIESEL 8 SEATER	2010
AP27TX4729	EICHER PRO 1095 FBT	2015
AP39X7056	EICHER PRO 1110 FBT	2019
AP09CP8056	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2013
AP03TD6366	SWARAJ 744	2016
AP39UP3929	AL 3116 IL FBT	2014
AP27TT2579	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP03TH1673	MAHINDRA BOLERO PICK UP	2018
AP26TV2283	MARUTI DZIRE TOUR DIESEL-P	2015
AP39KA8385	SWARAJ 843 XM	2021
AP03BX1156	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP16TY7657	AL 3116 H FBT	2011
AP03TE7446	TAFE 241	2015
AP39VE7174	TATA SUMO GOLD-P	2015
AP39VB7629	TATA LPT 3118 CUMMINS FBT	2016
AP39UF2681	FORCE TEMPO TRAVELLER-P	2012
AP03TD7893	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2016
AP02AF8282	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2009
AP16TE2557	TATA LPT 3118 CUMMINS FBT	2015
AP16TS2164	AL DOST PLUS	2018
AP39TN3706	MAHINDRA 275 DI TU	2020
AP39JV6937	SWARAJ 735	2016
AP39UC9546	MAHINDRA 275 DI XP PLUS	2021
AP28DU0144	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2013
AP39T-3822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసుటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్థాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517320

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యం

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడంతోపాటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తహసీల్దారు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని కుక్కరాజుపల్లి సచివాలయం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రూ.770 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మదనపల్లె ఏపీఐఐసీ ఐపీవో శంకర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుతో తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి నాగార్జున, జిల్లా ఉపాధి కల్పనాధికారి దోనప్ప మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుతో స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి రామరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మదన్‌మోహన్, శేఖర్‌రెడ్డి, ఏపీఎం గంగాధర్, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

మదనపల్లె గ్రామీణ : ఈ నెల 16న మదనపల్లెలో జరగనున్న మాలమహానాడు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శనం కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణంలోని మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేసి ఆయన మాట్లాడారు.

భయపెట్టి కేసును తారుమారు చేస్తున్నారు

● సీఎంవో కార్యదర్శి, హోంమంత్రి, ఎస్పీలకు ఫిర్యాదు

రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసేందుకు ములకలచెరువు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితుడి తండ్రి దస్తగిరి

ములకలచెరువు, న్యూస్‌టుడే : భయపెట్టి కేసును తారుమారు చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారని.. ఫిర్యాదు చేసేందుకు వెళ్తే తమను భయపెట్టారని, తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని రోడ్డు ప్రమాద బాధితుడు సుల్తాన్ కుటుంబీకులు మంగళవారం సీఎంవో కార్యదర్శులు పి.ఎస్.ప్రద్యుమ్న, ముద్దాడ రవిచంద్ర, కార్తికేయ మిశ్రా, హోంమంత్రి అనిత, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పత్రాలను మెయిల్, ఫ్యాక్స్ ద్వారా పంపారు. బాధితుడు సుల్తాన్ తండ్రి దస్తగిరి ఫిర్యాదు మేరకు.. తాను 15 ఏళ్లుగా వైకల్యంతో బాధపడుతున్నానని, ఎంతో కష్టపడి చదివించిన ఒక్కగాన ఒక్క కుమారుడు సుల్తాన్‌ను పీటీఎం ఎస్సై వాహనం ఢీకొందని దస్తగిరి పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన తన కుమారుడిని మానవత్వంతో అయిన ఆసుపత్రికి చేర్చాల్సింది పోయి ఎస్సై కారు నంబర్ ప్లేట్లను తొలగించి ఘటనా స్థలాన్ని తారుమారు చేశారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ఆదివారం ములకలచెరువు పోలీస్‌స్టేషన్‌కు తాను కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన సమయంలో పోలీసులు అవమానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. కారు పీటీఎం ఎస్సై హరిహరప్రసాద్ పేరుపై ఉందని, ఈ కారుకు ఎలాంటి ఇన్స్యూరెన్స్ లేదని తెలిపారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా ఎస్పీ ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధితుడి తండ్రి దస్తగిరి కోరారు. కేసును నీరుగార్చేందుకు పోలీసులు ప్రమాద ఘటన స్థలంలో వాహనాన్ని పక్కన పెట్టారు. దీనిపై కూడా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

డేటా విశ్లేషణ విధానాలపై అవగాహన అవసరం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఇంజినీరింగ్ విద్యార్థులకు డేటా విశ్లేషణపై అవగాహన అవసరమని బెంగళూరుకు చెందిన మైండ్ ఎక్స్ సొల్యూషన్స్ సీఈఓ ఎం.నాగభూషణం, సొనాటా లిమిటెడ్ డేటా సైంటిస్ట్ పి.లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, మిట్స్ అల్యూమిని వెల్ఫేర్ అసోసియేషన్ డేటా, సైన్స్ అండ్ డేటా ఎనాలిసిస్ అనే అంశంపై హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డేటా విశ్లేషణ, డేటా సైన్స్ ప్రాముఖ్యత, పరిశ్రమల్లో వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. మోషిన్ లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి సాంకేతికతల సమన్వయం ఎలా జరుగుతుందో విద్యార్థులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో వైజాగ్ ప్రాంతంలో గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయన్నారు. అందుకు డేటా సైంటిస్టుల అవసరం ఎంతైనా ఉందన్నారు. పైతాన్, జావా, బేసిక్స్ వంటి కోర్సులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిలేషన్స్ అధికారి డాక్టర్ జి.నాగశ్వేత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఆర్.కిరణ్‌కుమార్, జి.చరణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మైండ్ ఎక్స్ సొల్యూషన్స్ సీఈఓ నాగభూషణం

మహమ్మద్‌ఖాన్‌కు ఉర్దూ సేవా పురస్కారం

జిల్లా రెవెన్యూ అధికారి నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న మహమ్మద్‌ఖాన్

రామసముద్రం, న్యూస్‌టుడే : రామసముద్రం మండలం ఎన్.కమతంపల్లె పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఇటు విద్యా రంగానికి.. అటు సాహితీ ప్రపంచానికి సేవలు అందిస్తున్న ఉర్దూ కవి మహమ్మద్‌ఖాన్‌కు సేవా పురస్కారం వరించింది. రాయచోటిలో జరిగిన దేశ తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఆయన సేవలను అభినందించారు. అవార్డు స్వీకరణపై రామసముద్రం మండల విద్యాశాఖ, ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

REAL ESTATE

WANTED

రాజంపేట శ్రీ సత్యా గార్డెన్‌లో టెలీకాలర్స్, ఆఫీసు ఇన్‌ఛార్జ్, అకౌంటెంట్‌లుగా పని చేయుటకు ఆసక్తిగల యువతీ యువకులు కావలెను. #9688888179.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ఆర్.ఓ.సి.నెం. 1394/MGF/E1/2025 తేదీ: 11.11.2025

మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	కాల్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Est. మొత్తము
1	1st Call	సాధారణ నిధులు & SAC Funds (పనులు)	863164, 863135, 863118, 863099, 863049, 863046, 863042, 863033,	రూ.87.15 లక్షలు
02	2nd Call	సాధారణ నిధులు (పనులు)	863182, 863174, 863169	రూ.13.48 లక్షలు
03	3rd Call	సాధారణ నిధులు (పనులు)	863362, 863365, 863369	రూ.14.75 లక్షలు
04	1st Call	సాధారణ నిధులు (పనులు)	863026, 860321	రూ.9.97 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం. 1 to 03

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 11.11.2025: 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేదీ : 26.11.2025: 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేదీ : 26.11.2025: 11:15 AM

వరుస నెం. 04

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 11.11.2025: 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేదీ : 14.11.2025: 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేదీ : 14.11.2025: 11:15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు /నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కమిషనర్, మదనపల్లె పురపాలక సంఘము

ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మూడు సార్లు ఎంపీగా గెలిచిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మదనపల్లెకు చేసింది శూన్యమని తెదేపా నాయకులు ఆర్.జె.వెంకటేశ్, మోడెం సిద్ధప్ప, ఆర్.మధుబాబు, నవీన్‌చౌదరి, నాగూర్‌వలి, నాగయ్య అన్నారు. మదనపల్లె జిల్లా కాకుండా ఆయన అడ్డుకున్నారని ఆరోపించారు. ఆయన ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తారని వారు ప్రశ్నించారు. మంగళవారం మదనపల్లెలో వారు విలేకరులతో మాట్లాడారు. మదనపల్లె వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేస్తున్నారని నేడు వైకాపా ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి ఎంపీ రావడం సిగ్గు చేటన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు నుంచి రోడ్లు వేశారా..? లేక ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన మదనపల్లె జిల్లా ఏర్పాటుపై ఏనాడైనా మాట్లాడారా..? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్‌చౌదరి, మహేశ్, మహాలక్ష్మి, రాధ, కృష్ణ, వెంకటరమణారెడ్డి, నాగవేణి, జాన్‌బాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చరవాణి అతి వినియోగంతో అనర్థం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలని గుంటూరుకు చెందిన వెల్‌నెస్ ట్రైనర్ పి.విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ సంసిద్ధత, చరవాణి వ్యసనాన్ని అరికట్టడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసుత్తం యువత చరవాణిపై అధికంగా ఆధారపడటం వల్ల చదువుపై, వ్యక్తిగత సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికతను పూర్తిగా నిరాకరించకుండా దాన్ని సమతుల్యంగా వినియోగించడం నేర్చుకోవాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, డిజిటల్ పరికరాల వినియోగం తగ్గించడం అలవాటు చేసుకోవడం, వృత్తి అభివృద్ధి దిశగా అత్యుత్తమ ఆలోచన పద్ధతులను అవలంబించడమే బంగారు భవిష్యత్తుకు, విజయానికి కారణమవుతుందన్నారు. ఎక్కువగా చరవాణిపై ఆధారపడటం వల్ల మానవ సామర్థ్యాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, విభాగాధిపతి డాక్టర్ టి.అమర్‌నాథ్‌రెడ్డి, అధ్యాపకులు ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ నాగార్జునలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఆదిత్య ఇంజినీంగ్ కళాశాల అధ్యాపకులు

భద్రతా ఏర్పాట్లు తెలుసుకుంటున్న డీఐజీ ప్రవీణ్.. చిత్రంలో ఎస్పీ ధీరజ్

నేడు చిన్నమండేనికి సీఎం చంద్రబాబు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- చిన్నమండెం: ముఖ్య మంత్రి చంద్రబాబు చిన్నమండెం మండల పర్యటనకు బుధవారం రానున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో దేవగుడిపల్లి చేరుకుంటారు. ఆ తర్వాత పేదలకు ప్రభుత్వం నిర్మించిన గృహ ప్రవేశాల్లో పాల్గొం టారు. ఇక్కడి నుంచే రాష్ట్రంలో 3 లక్షల ఇళ్లను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. ఆ తర్వాత ప్రజావే దిక వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి లబ్ధి దారులతో ముఖాముఖి మాట్లాడతారు. మధ్యాహ్నం తర్వాత ప్రజావేదిక వద్ద సామాజిక మాధ్యమ ప్రతిభావంతులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి పార్టీ కార్యకర్త లతో భేటీ అవుతారు. ఈ మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్ నిశాం త్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కర్నూలు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.

ట్రయల్ రన్‌లో భాగంగా సెరికల్చర్ ప్రాంగణంలో దిగిన హెలికాప్టర్

వైకాపా తరిమేస్తే.. తెదేపా తెస్తోంది

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటి, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుతో జిల్లా మరింతగా అభివృద్ధి చెందుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి మండలం శిబ్యాలలోని 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు సీఎం చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. స్థానికంగా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని.. పరిశ్రమలను తరిమేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తోందన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా తొలగిస్తున్నారంటూ వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటే జిల్లా కేంద్రంగా ఉంటుందన్నారు. ఏడాది లోపు కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో బంగ్లా భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, పాల ఏకిరి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ కమలాకర్, ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి, తెదేపా నాయకులు గాజుల ఖాదర్‌బాషా, బోనమల ఖాదర్‌వలీ, సుధాకర్, కోడి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

తెదేపా గూట్లో వైకాపా జలగలు!

● అన్నమయ్యలో కోవర్టులదే పెత్తనం

ఈనాడు, కడప: ప్రతిపక్షంలో ఉండగా అప్పటి ప్రభుత్వ అరాచకాలకు తెదేపా నేతలు, కార్యకర్తలు ఎదురొడ్డి నిలిచారు. కేసులకు భయపడకుండా నిజాలు బహిర్గతం చేశారు. ‘భూ’చోళ్ల అవతారమెత్తిన వారి వికృత చేష్టలను ప్రజల ఎదుట ఉంచారు. ప్రతిఫలంగా ప్రజాక్షేత్రంలో ఆ పార్టీ పరాభవాన్ని చవి చూడాల్సి వచ్చింది. పరిస్థితులు మారుతాయని తెదేపా శ్రేణులు ఆశించాయి. అధికారం మారినా ఇంకా వైకాపా నేతల పెత్తనమే సాగుతుండటంతో జీర్ణించుకోలేకపోతున్నారు. నిజమైన శ్రేణులు మాత్రం ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో తరహా ఇబ్బందులతో నలిగిపోతున్నారు.



● రాయచోటి: తెదేపాకు అంకితభావంతో పని చేసే నేతలు, కార్యకర్తలకు ఇక్కడా తావులేకుండా పోతోంది. వైకాపా నుంచి ఎన్నికల ముందు, గెలిచిన తర్వాత వచ్చిన వారికే పెద్దపీట లభిస్తోంది. లభిస్తున్న దన్నుతో వైకాపా నేతల భూకబ్జాలు, అరాచకాలకు అడ్డుకట్ట పడటం లేదు. సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లె శ్రీమంచాలమ్మ ఆలయ భూములు, దేవపట్ల రెవెన్యూ భూములను వైకాపా నేతలు కొందరు ఆక్రమించారు. వీరికి తెదేపాలోకి కొత్తగా వచ్చిన నేతలు మద్దతు ఇవ్వడం గమనార్హం.

● తంబళ్లపల్లె: కూటమి అధికారంలో ఉన్నప్పటికీ ఇక్కడ తెదేపా ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి. ఎన్నికలకు ముందు చేరిన కొందరు నేతలతో ఆ పార్టీ శ్రేణులకు తలనొప్పిగా మారింది. అసలైన వారిని అణచి వైకాపాకు సహాయకారిగా నేతలు నిలిచారు. నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జయచంద్రారెడ్డి తెదేపా నుంచి సస్పెన్షన్‌కు గురైనా.. ఆయన అనుచరులు ఇంకా పెత్తనం చెలాయిస్తున్నారు

● మదనపల్లె: ఆదాయమే ధ్యేయంగా వైకాపాతో కొందరు అంటకాగుతున్నారు. భూదందాలు ఆపై అధికారులను అడ్డుపెట్టుకుని నిబంధనల ఉల్లంఘన సాగిస్తున్నారు. ఈ పరిస్థితిపై తెదేపా అధిష్ఠానం గతంలో తీవ్ర హెచ్చరికలు చేసినా తీరు మారలేదు.

● రైల్వేకోడూరు: ఇక్కడా పెత్తనమంతా వైకాపా వలస నాయకులదే కనిపిస్తోంది. కనిపించిందంతా కొట్టేయాలనే కుయుక్తులు తప్ప పార్టీకి పేరు ప్రతిష్ఠలు తేవాలనే ప్రయత్నం పాత నేతలకు లేదు. ఎమ్మెల్యే జనసేన నుంచి ఎన్నికైనా ఆ పార్టీ బలోపేతానికి కూడా అంతగా పాటుపడటం లేదు. వైకాపాకు ప్రత్యక్షంగానే అండగా నిలుస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు.

పీలేరు ఆసుపత్రికి నగదు అవార్డు

పీలేరు, న్యూస్‌టుడే: పర్యావరణ స్నేహపూర్వక ఆసుపత్రిగా కాయకల్ప విభాగంలో పీలేరు వంద పడకల ఆసుపత్రి ఎంపికైనట్లు సూపరింటెండెంట్ పేట చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్రంలోని 54 ప్రాంతీయ ఆసుపత్రులు పోటీ పడగా.. పీలేరు రూ. మూడు లక్షల నగదు బహుమతి దక్కించుకుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, సేవల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఈ అవార్డుకు ఎంపికైందని తెలిపారు. జిల్లాలో కాయకల్పలో పీహెచ్‌సీల్లో సుండుపల్లె మండలం జీకే రాచపల్లె పీహెచ్‌సీకి రూ. లక్ష, దేవపట్ల పీహెచ్‌సీకి రూ. 50 వేలు, పెద్దమండ్యం రూ. 25 వేల నగదు అవార్డులకు ఎంపికైనట్లు వివరించారు.

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి

ఆర్థోపెడిక్స్
మా క్లినిక్ దిగువ స్పెషాలిటీస్‌ని కవర్ చేస్తుంది:
• వంకర కాళ్లు సరి చేయడం (పీడియాట్రిక్ & యాక్సిడెంట్‌లు)
• జాయింట్ రీప్లేస్‌మెంట్ (భుజాలు, మోచేయి, తుంటి మరియు మోకాలు)
• వెన్ను మరియు స్పోర్ట్స్ మెడిసిన్

డాక్టర్ ఎన్ అఖిలేష్ MBBS, D.Ortho
ఆర్థోపెడిక్ నిపుణుడు

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

తేదీ మరియు సమయం: 15 నవంబర్ 2025 శనివారం (10am - 4pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333

*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

వాటర్‌షెడ్‌లో భాగంగా సుండుపల్లిలో నిర్మించిన నీటి కుంట

కేంద్ర మంత్రి చౌహాన్ నుంచి అవార్డు అందుకుంటున్న డ్వామా పీడీ వెంకటరత్నం

జల సిరులకు జై కొట్టారు

రాయచోటి, సుండుపల్లి, మదనపల్లె గ్రామీణం- న్యూస్‌టుడే: పరుగెత్తే నీటికి నడకలు నేర్పి భూగర్భ జలాల వృద్ధికి తోడ్పడేలా సంరక్షణ పనులు చేపట్టినందుకు జిల్లాను అవార్డులు వరించాయి. మదనపల్లె మండలం దుబ్బిగానిపల్లె మైక్రో వాటర్‌షెడ్‌కు జాతీయ స్థాయిలో అందిస్తున్న జన్ బాగిదారి అవార్డుకుగాను మొదటి స్థానంలో నిలవగా.. సుండుపల్లి వాటర్‌షెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. వాటర్‌షెడ్ మహోత్సవంలో భాగంగా విజయవాడలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) పీడీ వెంకటరత్నం కేంద్ర మంత్రి శివాజీరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

రూ. 23.31 కోట్లతో 37 ఆలయాల పనులు



పీలేరు, న్యూస్‌టుడే: జిల్లాలో 54 ఆలయాల పనులకు రూ. 37,85,75,000 మంజూరవ్వగా.. ఇప్పటి వరకు 37 ఆలయాల పనులకు సంబంధించి రూ. 23,31,75,000 ఖర్చు చేసినట్లు జిల్లా దేవాదాయ శాఖ అధికారి టి.విశ్వనాథం తెలిపారు. పీలేరు పంచాయతీ వినాయక నగర్‌లో రామాలయానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదుపై ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఉప తహసీల్దార్ ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ స్థలాల్లో ఆక్రమణలు తొలగిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో కనీసం ఇరవై అయిదు సంవత్సరాల క్రితం శిలా విగ్రహాలు ప్రతిష్ఠితమై.. ఐదు ఎకరాల మాగాణి లేక పది ఎకరాల మెట్ట భూములుండి సంవత్సరాదాయం రూ. లక్షకు మించని ఆలయాలకు ప్రభుత్వం ధూప దీప నైవేద్య పథకం కింద నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.

(c) eenadu

‘మొంథా’ తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్‌ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్‌, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. ‘తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించేలా చూడాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటెనింగ్‌ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి’ అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పొసుమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజంటేషన్‌ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తామన్నారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలను సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారని.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్‌ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్‌ విజయానంద్‌, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్‌ యూనిట్‌
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్‌

ఈనాడు, ఒంగోలు: “కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్‌ యూనిట్‌ రిలయన్స్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ ‘స్పీడ్‌ ఆఫ్‌ డూయింగ్‌ బిజినెస్‌’కు ఇదొక ఉదాహరణ’’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్‌ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్‌ ప్లాంట్‌ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో చురుగ్గా చేస్తున్నామని రిలయన్స్‌ కన్స్యూమర్‌ ప్రోడక్ట్స్‌ లిమిటెడ్‌ ఉపాధ్యక్షుడు అర్పన్‌ బసు ముఖ్యమంత్రితో చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి కూడా పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు

వేస్ట్‌ ఆయిల్‌ను రీసైక్లింగ్‌ చేసే యూనిట్‌ ప్రారంభించా. ‘వన్‌ ఉమన్‌- వన్‌ ఆంత్రప్రెన్యూర్‌’ కింద దరఖాస్తు చేస్తే అవకాశం లభించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపింది: టి.అనుదీప్‌, ఔత్సాహిక పారిశ్రామికవేత్త

బీటెక్‌ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి. అప్పట్లో ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్‌ బాటిల్‌ తయారీ యూనిట్‌ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్‌ అండ్‌ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

‘భాగస్వామ్య’ పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్‌ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై లోగో

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్‌-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ‘భాగస్వామ్య సదస్సు’ పండుగకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్‌ ఆఫ్‌ ఇండియన్‌ ఇండస్ట్రీ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదో పార్టనర్‌షిప్‌ సమిట్‌కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్‌, ట్రేడ్‌) నినాదంతో నిర్వహించే సదస్సుకు విశాఖ ఏయూ ఇంజినీరింగ్‌ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్‌ హ్యాంగర్లతో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లను, బీచ్‌ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతోపాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళితం, స్థిరత్వం, నమ్మకం అనే ఇతివృత్తాల్ని సూచిస్తోంది. భాగస్వామ్యాలను వ్యూహాత్మకంగా ఎలా నడిపిస్తాం? ఆర్థికాభివృద్ధిని ఎలా పెంపొందిస్తాం? అనేది భారతదేశానికి సంపన్న భవిష్యత్తును ఎలా నిర్మిస్తుందో అన్న ఆలోచనలను ఈ లోగోకు రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌ అవకాశాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆకర్షణీయ పెట్టుబడి అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్‌ ఇంటెలిజెన్స్‌(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఈ చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్‌, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించేలా రంగులున్నాయి. మధ్యలో తిరుగుతున్న గ్లోబ్‌ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవాటెల్‌ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. అదేరోజు ఉదయం గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు సెషన్లలో కీలక ఉపన్యాసాలిచ్చేందుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరితో 13కుపైగా విభాగ చేకూరుతారు. మొత్తం 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులున్నారు. తుర్కీ, ఈశాన్య ఆసియాతో పాటు అరబ్‌ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ.9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీల విభాగంలో తొలి 2 స్థానాలనూ సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణకు అద్భుతంగా పనిచేసిన వ్యక్తులకు కేటాయించిన అవార్డుకు రాష్ట్రానికి చెందిన పొదిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగంలో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్‌ సంజయ్‌ జన్‌ భాగీదారి కార్యక్రమం అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్‌ కార్పొరేషన్‌ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్‌ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్‌-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్‌ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్‌ జనరల్‌ దమ్మాలపాటి శ్రీనివాస్‌ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబర్‌ 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్‌ షీట్లు, బార్‌కోడ్లు, కంట్రోల్‌ బండిల్స్‌ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్‌ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణపత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్‌ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకనైనా పారదర్శకంగా వ్యవహరించాలని.. ఏదైనా తప్పు జరిగితే సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌ బట్టు దేవానంద్‌, జస్టిస్‌ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్‌-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్‌ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్‌ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపుర్‌ జిల్లా నేషనల్‌ పార్క్‌ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్‌ జితేంద్ర కుమార్‌ యాదవ్‌ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్‌ పార్క్‌ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపుర్‌, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్‌(స్టేట్‌ టాస్క్‌ఫోర్స్‌) బృందాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్‌ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్‌ ఆయుధాలు, ఇన్సాస్‌, స్టెన్‌గన్‌లు, 303 రైఫిల్స్‌, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో దాక్కున్న, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్‌రాజ్‌ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్‌ వాంటెడ్‌ మావోయిస్టు కమాండర్‌ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

సీఎం దృష్టికి సమస్యలు

సీఎంకు సమస్యలు వివరిస్తున్న శ్రీరామ్‌చినబాబు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబును సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సీఎంకు పలు సమస్యలు వివరించారు. వాటి పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించారని శ్రీరామ్‌చినబాబు పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు విన్నపాలు

లబ్ధిదారుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రజాదర్బార్‌ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌ బాషా తెలిపారు. మంగళవారం ఉదయం తన నివాసం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని, రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. వీటిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మదనపల్లె మండలం కోటవారిపల్లెకు చెందిన లబ్ధిదారుకు రూ.24 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అధికారులపై ఆరోపణలు తగదు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అధికారులపై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని కోళ్లబైలు గ్రామస్థులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోళ్లబైలు పంచాయతీకి చెందిన కొందరు గ్రామస్థులు డీపీవో నిర్మలాదేవికి అర్జీ సమర్పించారు. తమ పంచాయతీలో సిమెంట్‌ రోడ్లు, పారిశుద్ధ్యం, పంచాయతీ అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన చర్యలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు అధికారులపై అనవసరమైన అభియోగాలు వేస్తున్నారని ఆరోపించారు. దురుద్దేశంతోనే కొందరు సర్పంచులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసులు, గ్రామస్థులు చంద్రమోహన్‌, శ్రీనాథ్‌, మధు, శంకర తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలు.. ప్రాణదాతలు

రక్తదానానికి ముందుకొస్తున్న యువతులు

రక్తదానం చేస్తున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రక్తం చూస్తూనే చాలా మంది అమ్మాయిలు కళ్లు తిరిగి పడిపోతుంటారు. అయితే అందుకు భిన్నం ఈ అమ్మాయిలు. ధైర్యంగా ముందుకొచ్చి రక్తదానం చేస్తున్నారు. అవసరార్థులకు రక్తమిచ్చి వారి ప్రాణాలు నిలుపుతున్నారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు. ఇటీవల ఆ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తమిచ్చి తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు.

నాన్నలా మరొకరికి జరగకూడదని..

మా నాన్న సుబ్రహ్మణ్యం. నేను చిన్నగా ఉన్న సమయంలో బ్రెయిన్‌ ట్యూమర్‌తో మృతి చెందారు. శస్త్రచికిత్స చేసే సమయంలో రక్తం కోసం చాలా చోట్ల తిరగాల్సి వచ్చింది. రక్తం కోసం నాన్నలా ఎవరూ రక్తం లభించక చనిపోకూడదని చిన్నప్పుడే రక్తదానం చేయాలనుకున్నాను. గత ఏడాది నుంచి కళాశాలలో ఏర్పాటు చేసే శిబిరాల్లో పాల్గొని మూడుసార్లు రక్తమిచ్చాను. ప్రతి ఆరు నెలలకోసారి అవసరమైన వారికి రక్తమిస్తూ.. సహాయపడుతున్నా.

- గాయత్రి, బీబీఏ ద్వితీయ సంవత్సరం

నా వంతు సాయం అందించాలని..

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి నా వంతు సాయం అందించాలనే రక్తదానం చేస్తున్నాను. ఇప్పటికి రెండుసార్లు రక్తమిచ్చాను. కళాశాలలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో పాల్గొంటున్నాను. కళాశాల అయిపోయిన తర్వాత కూడా దీన్ని కొనసాగిస్తాను. నా రక్తం మరొకరి ప్రాణాలు నిలిపేందుకు ఉపయోగపడుతుందంటే ఎంతో తృప్తినిస్తోంది.

- పి.సరిత, తృతీయ సంవత్సరం

అవసరార్థులు ఇబ్బందులు పడుతున్నారు..

బాధితులకు అవసరమైన రక్తం లభించక ఇబ్బందులు పడుతున్నారు. రక్తాన్ని మరో వ్యక్తి ఇస్తే తప్ప దాన్ని తయారు చేయలేరు. అందుకే నావంతుగా రెండు సార్లు రక్తదానం చేశాను. అందుకు నా కుటుంబ సభ్యులు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. సాధ్యమైనన్ని ఎక్కువ సార్లు రక్తదానం చేసి సహాయ పడతాను.

- నందిని, బీకాం ద్వితీయ సంవత్సరం

అందరికీ ఆదర్శనీయుడు మౌలానా ఆజాద్‌

మదనపల్లె విద్య : మౌలానా ఆజాద్‌ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీటీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : అందరికీ ఆదర్శనీయుడు మౌలానా ఆజాద్‌ అని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ డాక్టర్‌ జి.శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఆ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్‌ జ్ఞాపకార్థం ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. ప్రతి విద్యార్థి స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని కోరారు. అనంతరం మౌలానా ఆజాద్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ ప్రిన్సిపల్‌ డాక్టర్‌ ఎం.రాఘవరెడ్డి, అధ్యాపకులు డాక్టర్‌ శైలజ, డాక్టర్‌ శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా రామకోటి ఉత్సవం

రామకోటి భజన చేస్తున్న ఆర్యవైశ్యులు

రామసముద్రం, న్యూస్‌టుడే : చెంబకూరులోని రామాలయంలో ఐదు రోజులపాటు రామకోటి ఉత్సవాన్ని ఆర్యవైశ్యులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో కోదండరామునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కోదండరామున్ని జపిస్తూ భజనలు చేశారు. గ్రామం రామనామంతో మార్మోగింది. ఆలయం వద్ద నిత్య అన్నదానం చేపట్టారు.

ఇరువర్గాల బైండోవర్‌

రామసముద్రం, న్యూస్‌టుడే : భూసమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించుకోవాలని ఎస్‌ఐ రమేశ్‌బాబు సూచించారు. మండలంలోని కమ్మవారిపల్లె, చిట్టెంవారిపల్లెలో నెలకొన్న భూవివాదాలపై మంగళవారం ఇరువర్గాలతో చర్చలు జరిపారు. చిట్టెంవారిపల్లె వివాదంలో ఇరువర్గాలను తహసీల్దారు కార్యాలయంలో బైండోవర్‌ చేయించినట్లు తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని ఆహ్వానం

మదనపల్లె పట్టణం : మార్కెట్‌ యార్డు పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమారను యార్డు ఛైర్మన్‌ జంగాల శివరామ్‌ ఆహ్వానించారు. పుట్టపర్తిలో ఉన్న మంత్రిని ఛైర్మన్‌ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ నెల 13వ తేదీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారని శివరామ్‌ తెలిపారు. ఛైర్మన్‌ వెంట జనసేన పార్టీ నాయకులు జగదీశ్‌బాబు, రెడెప్ప, భానుమూర్తి ఉన్నారు.

నిమ్మనపల్లె : మదనపల్లెలో ఈ నెల 13న జరగబోయే మార్కెట్‌ యార్డు ఛైర్మన్‌ జంగాల శివరాం ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని నిమ్మనపల్లె జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్‌సింగ్‌ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రులు నాదేండ్ల మనోహర్‌, సత్యకుమార్‌, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరవుతున్నారన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు, పదవులు

దాముర్డెడ్డిని అభినందిస్తున్న తెదేపా నాయకులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : గ్రామస్థాయిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడంతోపాటు పదవులు కట్టబెట్టడం తెదేపాతోనే సాధ్యమని పీలేరు నియోజకవర్గ తెదేపా సీనియర్‌ నాయకులు, మార్కెట్‌ కమిటీ మాజీ ఛైర్మన్‌ కంభం నిరంజన్‌రెడ్డి అన్నారు. వాల్మీకిపురం తెదేపా మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దాముర్డెడ్డికి మంగళవారం స్థానిక నాయకులు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సింగిల్‌ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్‌ కమిటీ ఛైర్మన్‌ చంద్రమౌళిలు మాట్లాడుతూ తెదేపాలో కష్టపడి పనిచేసే కార్యకర్తకు వందశాతం గుర్తింపుతో పాటు పదవులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రాజేంద్రచారి, తెదేపా రాజంపేట పార్లమెంటరీ ఎస్సీసెల్‌ అధ్యక్షుడు గాంధీపేట రమణ, తెదేపా నాయకులు సయ్యద్‌, పీవీ, చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డిరాం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు - చిత్తూరు మార్గంలోని జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్‌ ఏకురున్నీసా మంగళవారం తెలిపారు. ఇటీవల చిత్తూరు జిల్లా సదుం పోలీసు క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సబ్‌ జూనియర్స్‌ విభాగంలో లిఖిత, గాయత్రి, చందన, రెడ్డికుమారి, అశ్విని పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వారిని పీడీ అమరావతి, ఈ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.

తెదేపా మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

కలికిరి, న్యూస్‌టుడే : పీలేరు నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన కలికిరి, వాల్మీకిపురం మండల అధ్యక్షులు షాబుద్దీన్‌, దామోదర్‌రెడ్డిలతో పాటు క్లస్టర్‌, యూనిట్‌, విలేజ్‌, బూత్‌ కమిటీల సభ్యులు మంగళవారం నగిరిపల్లెలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మండల అధ్యక్షులతోపాటు క్లస్టర్‌ యూనిట్‌ విలేజ్‌ బూత్‌ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తెదేపా కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేశారన్నారు.

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న క్లస్టర్‌ మండల అధ్యక్షులు

ఆర్‌ఎంపీ నిర్వాకం.. కార్మికుడికి చూపు దూరం

శ్రీనివాస్‌ కంటి చూపును కోల్పోయాడని చూపుతున్న భార్య అంజలి

జర్రావారిపల్లె (వాల్మీకిపురం), న్యూస్‌టుడే : మండలంలోని జర్రావారిపల్లెకు చెందిన శ్రీనివాస్‌ యాదవ్‌, అంజలి దంపతులు.. భవన నిర్మాణ కార్మికులు.. పని చేస్తేనే పూట గడవని పరిస్థితి. కూలి చేస్తూ.. ఇద్దరు బిడ్డలను చదివిస్తూ.. జీవనం సాగిస్తున్నారు. కొన్నేళ్ల కిందట భవన నిర్మాణ పని చేస్తుండగా కుడి కంటికి రాయి తగలడంతో శ్రీనివాస్‌ యాదవ్‌ కుడి కంటి చూపు కోల్పోయాడు. ఎడమ కంటి చూపుతోనే జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సెప్టెంబరు 24న తన ఎడమ కన్ను నొప్పి రావడంతో అతను వాల్మీకిపురంలోని ఓ ఆర్‌ఎంపీ వద్దకు వెళ్లాడు. ఆర్‌ఎంపీ కన్ను నొప్పి నివారణకు రెండు ఇంజెక్షన్‌లు, కంటి చుక్కల మందు వేశాడు. రాసి ఇచ్చిన మందులు ఒక రోజు వాడాడు. అదే రోజు రాత్రి కన్ను విపరీతమైన నొప్పి రావడంతో భరించలేక, మదనపల్లె, తిరుపతి అరవింద్‌ ఆసుపత్రి, బెంగళూరు తదితర నగరాల్లో తన ఎడమ కంటికి చికిత్సలు చేయించేందుకు సొమ్ము ఖర్చు చేసినా కంటి చూపు బాగాకాలేదని బాధితుడు వాపోయారు. అయితే బెంగళూరు వైద్యులు ఎడమ కంటికి శస్త్ర చికిత్స చేయించుకోవాలని, అందుకు రూ.2 లక్షల దాకా ఖర్చవుతుందని తెలిపారు. శస్త్ర చికిత్స చేయించుకున్నప్పటికీ దగ్గర చూపు మాత్రమే ఉంటుందని చెప్పడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు. రెండు కళ్లూ కనపడక, ఉన్న డబ్బులు ఖర్చు చేసుకుని కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఉండిపోయానని శ్రీనివాస్‌ యాదవ్‌ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన కంటిచూపు పోయేలా చికిత్స చేసిన ఆర్‌ఎంపీపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నారు. తన కంటి శస్త్ర చికిత్సకు దాతలు సాయమందించాలని వేడుకొంటున్నారు.

(c) eenadu

చూలాలికి భరోసా.. జోలాలి కులాసా!

● అంబులెన్స్... అధునాతనం
● 108లో మెరుగైన సదుపాయాలు

ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే సంజీవని 108 వహనాలు మరింత మెరుగైన సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. కొత్తవాటిని అందించడంతో పాటు ప్రస్తుతం మరమ్మతుకు గురైన వాహనాల స్థానంలో అత్యాధునిక సదుపాయాలు కల్గిన వాహనాలను తీసుకోస్తోంది. వీటిలో రోగులు, క్షతగాత్రులను వైద్యశాలకు తీసుకెళ్లేలోపు ప్రాణాపాయం జరగకుండా అత్యాధునిక వెంటిలేటర్‌తో పాటు అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు (ఏఎల్ఎస్) పరికరాలున్నాయి. పాడైన వాటి స్థానంలో కొత్తవాటి మంజూరు చేయనున్నారు. త్వరలో అన్ని మండలాలకు ఇలాంటి సదుపాయాలు ఉన్న వాహనాలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు అంటున్నారు. **- న్యూస్‌టుడే, పుల్లంపేట, నందలూరు**

అంబులెన్స్‌లో అధునాతన పరికరాలు

విభిన్న పరికరాలతో..

108 వాహనంలో అనేక రకాల అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వెంటిలేటర్, ఇంక్యుబేటర్, ఇన్‌ఫ్యూషన్ పంపు, సిరంజీ పంపు, ఆక్సిజన్ సిలిండర్, షాక్ ఇచ్చే యంత్రం ఉంటుంది. ఒక్కో వాహనానికి ఈఎంటీ, పైలెట్ ఉంటున్నారు. బాధితుల నుంచి 108 వాహన సేవలకు ఫోన్ రాగానే వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు తరలిస్తున్నారు. జిల్లాలో ఈ సేవలు 2020 జూన్ నుంచి అందుబాటులోకి వచ్చాయి. సకాలంలో ఆసుపత్రులకు తీసుకెళ్లడంతో ఎంతోమంది ప్రాణాలు నిలిచాయి. ఈ సేవలతో మరణాలు మునుపటి కంటే కాస్త తగ్గుముఖం పట్టాయని వైద్యాధికారులు చెబుతున్నారు. వాహనంలోని సీసీ కెమెరా ద్వారా మంగళగిరిలోని కాల్ సెంటర్ అధికారులు వీటిని నిత్యం పర్యవేక్షిస్తుంటారు. ఏఈడీ పరికరాలతో పాటు అత్యవసర సూది మందులు అందుబాటులో ఉంచారు.

జిల్లాకు 10 నూతన వాహనాలు

జిల్లాలో 30 మండలాలు ఉండగా 108 వాహనాలు 31 ఉన్నాయి. అందులో పది కాలం చెల్లిన వాహనాలు కావడంతో వాటి స్థానంలో కొత్తవాటిని మంజూరు చేశారు. అందులో పుల్లంపేట, రాజంపేట, రాయచోటి, చిన్నమండెం, పెద్దమండెం, సంబేపల్లె, పీలేరు, మదనపల్లె, కొత్తకోట, ములకలచెరువు మండలాలకు కొత్త వాహనాలను కేటాయించగా మిగిలిన 21 వాహనాలను ఆధునికీకరించారు. గత వైకాపా ప్రభుత్వం అంబులెన్స్‌ల నిర్వహణను గాలికి వదిలేయడంతో చాలా వరకు పాతబడిపోవడంతో పాటు మరమ్మతులు లేక మూలకు చేరాయి. నేడు కొత్త వాహనాల రాకతో పేదల సంజీవనికి ఊపిరిపోసినట్లయింది.

పుల్లంపేటకు కేటాయించిన కొత్త వాహనం

కూరవ్వని పంట.. గొర్రెలకు మేత

గొర్రెలకు ఆహారమవుతున్న ఈ క్యాబేజీ తోట రామసముద్రం మండలం కాప్పల్లెలోనిది. ఇటీవల కురిసిన వర్షాలతో తోటల్లో తేమ శాతం ఎక్కువైంది. మొక్కల్లో ఎదుగుదల లోపించడంతో పాటు తెగుళ్లు ఆశించాయి. గడ్డ పెరుగుదల లోపించింది. నాణ్యత పడిపోయింది. దీంతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన రైతులు దిగుబడి తోటల్లోనే వదిలేయాల్సిన దుస్థితి తలెత్తింది. గిట్టుబాటు ధరలున్నా దిగుబడి లేకపోవడంతో జీవాలకు మేతగా తోటలను కొందరు రైతులు వదిలేస్తున్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఇదే పరిస్థితి కనిపిస్తోంది. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

జీవనోపాధులపై శిక్షణ ఐఏఎస్‌ల పరిశీలన

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల ప్రజల జీవనోపాధులపై ఆయా శాఖల అధికారులతో శిక్షణ ఐఏఎస్‌లు తరుణ్ యాదవ్, హర్షవర్ధన్, తన్మయ్, సౌరవ్ కుమార్, వినీత్ యాదవ్, తన్మీ.డి. ఆనందిలు ఆరాతీశారు. మంగళవారం మండల పరిధిలోని బి. యర్రగుడిలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై చర్చించారు. శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. భూ సమస్యలు, రెవెన్యూ విధానం పంచాయతీ అభివృద్ధి విషయాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బి.యర్రగుడి పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డెన్న, ఈవో పీఆర్డీ ఉషారాణి, పంచాయతీ సెక్రటరీ నాగమణి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బి.యర్రగుడి సచివాలయంలో మొక్కలు నాటుతున్న శిక్షణ ఐఏఎస్‌లు

కోడూరులో తెలంగాణ పోలీసుల గాలింపు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసుకు సంబంధించి నిందితుల కోసం రైల్వేకోడూరు పరిధిలో గాలిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం పోలీసులు తెలిపారు. భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు ప్రసాద్, భద్రయ్య మంగళవారం తెలిపిన వివరాల మేరకు... మండల పరిధిలోని బుడుగుంటపల్లెకు చెందిన గంధికోట సూర్యం (50) 2010లో భద్రాచలం పట్టణ పరిధిలో ఓ మహిళను కత్తితో పొడిచారని చెప్పారు. అప్పట్లో పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా బెయిల్‌పై బయటకు వచ్చాడని చెప్పారు. సుమారు 15 సంవత్సరాలుగా కోర్టు వాయిదాలకు హాజరుకావడంలేదని ఈ కేసుపై భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు ఆదేశాల మేరకు అతడి ఆచూకీ తెలుసుకోవడానికి విచారణ చేస్తున్నామని కానిస్టేబుళ్లు వివరించారు. స్థానిక పోలీసుల సహకారంతో నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

రాయచోటి, న్యూస్‌టుడే: మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు, డీఈవో సుబ్రహ్మణ్యం వేర్వేరు కార్యక్రమాల్లో తెలిపారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో, డైట్ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత విద్యా వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడన్నారు. సమగ్ర విద్యాభివృద్ధి దిశగా చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ.. అబ్దుల్‌కలాం ఆజాద్ భారత విద్యా రంగంలో చేసిన సంస్కరణలు భారత భవిష్యత్తును నిర్మించాయన్నారు. అబ్దుల్‌కలాం చూపిన మార్గంలో మైనార్టీ విద్యార్థులు పయనించి విద్యారంగంలో రాణించాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ మస్తాన్‌బీ తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు అసదుల్లా హుసేన్, మహమ్మద్‌అలీ, మహమ్మద్‌ఖాన్, షామీర్, సిబాతుర్ రెహమాన్, విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందచేసి ఘనంగా సత్కరించారు. మైనార్టీ సంక్షేమ కార్యాలయ అధికారులు డేవిడ్, కరీముల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో మధుసూదన్‌రావు, పక్కన మైనార్టీ కార్పొరేషన్ అధికారులు

బహిరంగ వేలం

నవంబర్ నెల తేది : 12-11-2025, 19-11-2025 & 26-11-2025

Vehicle No.	Description	Year
KA51AF3901	TATA HEXA-P	2018
AP03TE7435	AL DOST	2017
AP39UD3374	EICHER 11.10 FBT	2012
KA07N7412	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TC7258	TATA ACE	2014
AP04TX6151	MAHINDRA BOLERO PICK UP	2017
KA07A5059	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2014
AP27UA1182	TATA ACE XL	2017
AP09CV4959	SWIFT DZIRE ZDI DIESEL 5 SEATER	2014
AP03TC2198	TATA LPT 909 FBT	2012
AP03TE8595	AL DOST	2017
AP03TE0068	TAFE 241	2015
AP03X9519	AL TUSKER SUPER 2214 FBT	2010
AP03CW5629	TAFE 241	2018
AP03TE9679	TATA LPT 3718 CUMMINS FBT	2017
AP03BK6549	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
AP03TE9153	TATA ACE	2017
AP07TC6273	TAFE 241	2016
AP26TT5610	TATA LPT 1109 FBT	2010
AP40CZ8373	SONALIKA DI 740	2024
AP31BS3339	INNOVA EURO 4 2.5 V DIESEL 8 SEATER	2011
AP39UY8129	TATA SUMO GOLD-P	2017
AP07CB3334	XUV 500 W8 FWD DIESEL 7 SEATER	2014
AP03BL3469	TAFE 1035 DI	2014
AP39TE7274	MAHINDRA BOLERO CITY PIK-UP	2019
AP04AC6789	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2010
AP39UX2408	TATA INTRA V70 BS6	2024
AP03BT6179	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2013
AP39UB5698	TATA INTRA V30 BS6	2021
AP16CC3238	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2011
AP40DK4325	ETIOS VX D DIESEL 5 SEATER	2011
AP16BR4569	INNOVA EURO 3 2.5 V DIESEL 8 SEATER	2010
AP27TX4729	EICHER PRO 1095 FBT	2015
AP39X7056	EICHER PRO 1110 FBT	2019
AP09CP8056	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2013
AP03TD6366	SWARAJ 744	2016
AP39UP3929	AL 3116 IL FBT	2014
AP27TT2579	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP03TH1673	MAHINDRA BOLERO PICK UP	2018
AP26TV2283	MARUTI DZIRE TOUR DIESEL-P	2015
AP39KA8385	SWARAJ 843 XM	2021
AP03BX1156	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP16TY7657	AL 3116 H FBT	2011
AP03TE7446	TAFE 241	2015
AP39VE7174	TATA SUMO GOLD-P	2015
AP39VB7629	TATA LPT 3118 CUMMINS FBT	2016
AP39UF2681	FORCE TEMPO TRAVELLER-P	2012
AP03TD7893	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2016
AP02AF8282	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2009
AP16TE2557	TATA LPT 3118 CUMMINS FBT	2015
AP16TS2164	AL DOST PLUS	2018
AP39TN3706	MAHINDRA 275 DI TU	2020
AP39JV6937	SWARAJ 735	2016
AP39UC9546	MAHINDRA 275 DI XP PLUS	2021
AP28DU0144	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2013
AP39T-3822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసుటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్థాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517320

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

ప్రజావేదిక వద్ద ఏర్పాట్ల పరిశీలన

ప్రజావేదిక వద్ద ఎస్పీ, జేసీ, తెదేపా నేత లక్ష్మీప్రసాద్‌రెడ్డితో చర్చిస్తున్న సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెంలో బుధవారం సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలను ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ మంగళవారం రాత్రి పరిశీలించారు. ఈయన వెంట తెదేపా నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఉన్నారు. ప్రజావేదికను పరిశీలించిన ఆయన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌లతో చర్చించారు. రాజీవ్ కాలనీలో పక్కాగృహాల లబ్ధిదారులతో మాట్లాడారు. హెలిప్యాడ్, క్యాడర్ సమావేశ ప్రాంగణాలను తనిఖీ చేశారు. హాజరయ్యే జనాలకు ఏర్పాటు చేస్తున్న భోజన ప్రాంతాన్ని పరిశీలించారు.

జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కడప - చెన్నై జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజాము నుంచి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రహదారికి మరమ్మతులు ఒకవైపు జరుగుతుండగా వాహనాలను పక్క నుంచి మళ్లిస్తున్నారు. రేణిగుంట సమీపంలో ఓ లారీ బోల్తా కొట్టడంతో ఆ దారి కూడా మూసుకుపోయింది. దీంతో వాహనాలు ఒకదాని వెనుక మరొకటిగా సుమారు పది కిలోమీటర్ల మేర ఎక్కడివక్కడే ఆగిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకుని పడిపోయిన లారీని క్రేన్ల సాయంతో పక్కకు లాగి వాహనాలకు దారి కల్పించడంతో సమస్య పరిష్కారమైంది

కోడూరు-కుక్కలదొడ్డి మధ్య ఆగిపోయిన భారీ వాహనాలు

రాయచోటిలో పట్టపగలే గొలుసు చోరీ

అన్నమయ్యవీధి (రాయచోటి), న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలో పట్టపగలే గొలుసు దొంగలు చెలరేగిపోయారు. పట్టణంలోని అన్నమయ్య వీధిలో ఉండే సుస్మిత ఉదయం 6.30 గంటలకు నిద్ర లేచి ఇంటి ముందు పూల మొక్కలు నీళ్లు పడుతోంది. ఆ సమయంలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో అక్కడికి చేరుకొన్నారు. హెల్మెట్ ధరించి ఒక వ్యక్తి సుస్మిత వద్దకు వెళ్లి పలకరించారు. ఆమె సమాధానం చెప్పేలోపే మెడలోని అయిదు తులాల బంగారు గొలుసు, తాళిబొట్టు లాక్కెళ్లారు. పెనుగులాటలో సుస్మిత గొంతుకు గాయమైంది. కేకలు పెట్టడంతో స్థానికులు అక్కడికి చేరుకొనేలోపు సుస్మిత చేతిలోని చరవాణిని కూడా దొంగ తీసుకొని అప్పటికే ద్విచక్ర వాహనంపై సిద్ధంగా ఉన్న మరో వ్యక్తితో కలిసి పారిపోయారని బాధితురాలు వాపోయారు. సమాచారం అందుకున్న వెంటనే పట్టణ ఎస్సై జహీర్, సిబ్బందితో అక్కడికి చేరుకుని విచారించారు. బాధితురాలిని విచారించి సీసీ కెమెరాల ఆధారంగా దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

అన్నమయ్య వీధిలో బాధితురాలిని విచారిస్తున్న పోలీసులు

చెరువులు అభివృద్ధి చేయాలని మంత్రికి వినతి

నందలూరు, న్యూస్‌టుడే: మండలంలోని చెరువుల అభివృద్ధికి కృషి చేయాలని జలవనరులశాఖ మంత్రి రామానాయుడుకు మంగళవారం వినతిపత్రం అందజేసినట్లు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని పెద్ద చెరువు, కుప్పచెర్ల చెరువు, కందులవాండ్లపల్లి చెరువు, వళ్లివేడు దిగువ చెరువుల్లో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేస్తే నందలూరు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతకు మునుపు నందలూరు నుంచి టంగుటూరు వరకు రోడ్డు విస్తరణకు సహకరించాలని సీఎం చంద్రబాబు నాయుడికి వినతి పత్రం అందజేయడంతో ఆ ప్రతిపాదనలు ఆమోదించి రూ.40 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

మంత్రికి వినతిని అందజేస్తున్న కోడూరు బాల సుబ్రహ్మణ్యం

స్మార్ట్ గ్రిడ్ ప్రోగ్రాం గోడపత్రాల ఆవిష్కరణ

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న వీసీ సాయిబాబారెడ్డి, కళాశాల సిబ్బంది

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో క్వాంటం సెక్యూర్ స్మార్టు గ్రిడ్లపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వీసీ సాయిబాబారెడ్డి మాట్లాడుతూ.. స్మార్ట్ గ్రిడ్ల భద్రతతో క్వాంటం సాంకేతికత అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం వల్ల అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలోనూ, నూతన పరిశోధనలు చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఇందులో ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్టు గ్రిడ్ల సైబర్ ఫిజికల్ సిస్టమ్స్‌పై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ మల్లికార్జున రావు, వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ నారాయణ, ఈఈఈ విభాగాధిపతి బాల చెన్నయ్య ప్రోగ్రామ్, కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

రైతులూ.. లాభాల్లో మునగండి

వీరబల్లి, న్యూస్‌టుడే: ఇతర పంటల కన్నా మునగ సాగు ఎంతో లాభదాయకమని జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరబల్లి మండలానికి మునగ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరైందన్నారు. ఈ యూనిట్ ద్వారా పచ్చి మునగ ఆకు కొనుగోలు చేసి పౌడర్ చేసి విక్రయించనున్నట్లు చెప్పారు. అనంతరం తమిళనాడు రాష్ట్రం పెరియాకులం నుంచి తెప్పించిన విత్తనాలను కిలో రూ. 3 వేలు చొప్పున రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం ఖాదర్‌వలీ, సీసీలు గంగాధర్, నాగేంద్ర, మండల యాంకర్ పర్సన్ అనిత, సీఆర్పీలు జ్యోతి, అనురాధ, రెడ్డెమ్మ, రైతు మిత్రలు జనమేజయుడు, వెంకటేష్, లీగల్ కోఆర్డినేటర్ ఆనందబాబు, మండల వ్యవసాయ సమాఖ్య కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి రామయ్య, ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మునగ విత్తనాలు పంపిణీ చేస్తున్న జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున

విశాఖలో సీఐటీయూ అఖిల భారత మహాసభలు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్ బుధవారం కార్మిక సంఘాలకు తెలిపారు. రాజంపేట పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం వద్ద మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. కార్మిక, కర్షక ఐక్యతతో పెట్టుబడిదారీ విధానాన్ని కూల్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించడమే సీఐటీయూ లక్ష్యమని చెప్పారు. జిల్లాలోని ప్రతి కార్మికుడు ఈ సభలు విజయవంతం చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పురపాలక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణ, కోశాధికారి లక్ష్మీదేవి, ఎం. రమణ, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఒకే పంట వద్దు.. అంతర పంటలే ముద్దు

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : రైతులందరూ 32 రకాలు కలిసిన నవధాన్యాల విత్తలనాలను భూమిలో చల్లితే భూమి బాగా గుల్లబారుతుందని జిల్లా వ్యవసాయాధికారి జి.శివనారాయణ తెలిపారు. మండల పరిధిలోని చిన్నఓరంపాడు, ఓబులవారిపల్లె గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎరువుల వాడకం తగినంత ఉండాలని రైతు సేవా కేంద్రంలో కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పంట పొలాలకు రాయితీతో సోలార్ పరికరాలు అందించే విషయంపై చర్చ జరుగుతుందన్నారు. ఏక పంట వద్దని, అంతర పంటలపై దృష్టి ఉంచాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు మణి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ శ్రీరాములు, అభ్యుదయ రైతు డా.జి వెంకట్రామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం. 1394/MGF/E1/2025 తేదీ: 11.11.2025

మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	కాల్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Est. మొత్తము
1	1st Call	సాధారణ నిధులు & SAC Funds (పనులు)	863164, 863135, 863118, 863099, 863049, 863046, 863042, 863033,	రూ. 87.15 లక్షలు
02	2nd Call	సాధారణ నిధులు (పనులు)	863182, 863174, 863169	రూ. 13.48 లక్షలు
03	3rd Call	సాధారణ నిధులు (పనులు)	863362, 863365, 863369	రూ. 14.75 లక్షలు
04	1st Call	సాధారణ నిధులు (పనులు)	863026, 860321	రూ. 9.97 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం. 1 to 03

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 11.11.2025: 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేదీ : 26.11.2025: 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేదీ : 26.11.2025: 11:15 AM

వరుస నెం. 04

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 11.11.2025: 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేదీ : 14.11.2025: 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేదీ : 14.11.2025: 11:15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు /నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- **కమిషనర్,** మదనపల్లె పురపాలక సంఘము

వారు ఉద్యమించారు.. వీరు ఆక్రమించారు!

గాలివీడు, న్యూస్‌టుడే: రాయచోటి రోడ్డుపై రూ.కోట్ల విలువైన 1.68 ఎకరాల ప్రభుత్వ భూమిపై అక్రమార్కుల కన్ను పడింది. ప్రభుత్వ అవసరాలకు ఇవ్వకుండా మోకాలడ్డారు. లోకాయికారి ఒప్పందం మేరకు బడికి కొంత కేటాయించి మిగిలిన స్థలాన్ని ఇష్టారీతిన సొంత స్థలాలకు ఆటంకం కలుగకుండా సర్దుబాటు చేసుకున్నారు. స్థిరాస్తి వ్యాపారుల పేరు మీద ఇంటి నివాస స్థలాల పట్టాలు తీసుకున్నారు. సొంత భూములకు అనువుగా 30 సెంట్ల దారిని ప్రభుత్వ స్థలంలో వేయించుకున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీపై కొందరు న్యాయస్థానానికి వెళ్లడంతో పేదల కోటాలో పట్టాలు పొందినట్టు నమ్మబలికారు. శాశ్వత భవనాలను శరవేగంగా నిర్మిస్తున్నారు. వ్యవహారం తెలిసిప్పటికీ అధికారులు నివేదికలకే పరిమితమయ్యారు.

గాలివీడు: రాయచోటి రోడ్డులో విలువైన ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన రహదారి

★ 40 ఏళ్ల కిందట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు స్థలం కేటాయించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉద్యమం చేశారు. అప్పట్లో హైస్కూల్‌కు స్థలం దక్కలేదు. ఆ స్థలం విలువ రూ.కోట్ల ధర పలుకుతోంది. కొందరు సొంతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అనుకూలమైన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పావులు కదుపుతున్నారు. ఆర్థిక రాజకీయ పలుకుబడితో రెవెన్యూశాఖపై ఒత్తిడి తెచ్చి యథేచ్ఛగా శాశ్వత కట్టడాలను నిర్మిస్తున్నారు. గతంలో ప్రజా సంఘాలు ఆందోళన చేసినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోయారు.

★ స్థానిక రాయచోటి రోడ్డులోని గాలివీడు పెద్దచెరువు వద్ద సర్వే నంబరు 945-1లో 1.68 ఎకరాలు ప్రభుత్వ స్థలం ఉంది. ఉర్దూ పాఠశాలకు కొంత స్థలం మంజూరు చేయించారు. ప్రభుత్వ నిధులతో భవనం, ప్రహరీ నిర్మించారు. చెరువుకు వెళ్లడానికి దారి అవసరమని సుమారు 30 సెంట్లు దారి కోసం కేటాయించారు. ప్రభుత్వ భూమిని గతంలో నివాస స్థలాల పట్టాలు పొందారు. మిగిలిన స్థలంలో గుడి, గ్రంథాలయం, ఉద్యానవనం ఏర్పాటుకు నిర్ణయించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక సూచిక తొలగించారు. పోటీ పడి శాశ్వత నిర్మాణాలు మొదలెట్టారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు కేటాయించాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

WANTED

రాజంపేట శ్రీ సత్యా గార్డెన్‌లో టెలీకాలర్స్, ఆఫీసు ఇన్‌ఛార్జ్, అకౌంటెంట్‌లుగా పని చేయుటకు ఆసక్తిగల యువతీ యువకులు కావలెను. #9688888179.

JOBS

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

‘మొంథా’ తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. ‘ తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించేలా చూడాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి’ అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తామన్నారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలను సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారని.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్ యూనిట్
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్

ఈనాడు, ఒంగోలు: “కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్ యూనిట్ రిలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’కు ఇదొక ఉదాహరణ” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో చురుగ్గా చేస్తున్నామని రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు అర్పన్ బసు ముఖ్యమంత్రితో చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి కూడా పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు

వేస్ట్ ఆయిల్‌ను రీసైక్లింగ్ చేసే యూనిట్ ప్రారంభించాం. ‘వన్ ఉమన్- వన్ ఆంత్రప్రెన్యూర్’ కింద దరఖాస్తు చేస్తే అవకాశం లభించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపింది: టి.అనుదీప్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త

బీటెక్ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి. అప్పట్లో ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్ బాటిల్ తయారీ యూనిట్ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్ అండ్ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

‘భాగస్వామ్య’ పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై లోగో

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ‘భాగస్వామ్య సదస్సు’ పండుగకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదో పార్టనర్‌షిప్ సమిట్‌కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్) నినాదంతో నిర్వహించే సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్ హ్యాంగర్లతో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లను, బీచ్ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతోపాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళతం, స్థిరత్వం, నమ్మకం అనే ఇతివృత్తాల్ని సూచిస్తోంది. భాగస్వామ్యాలు వ్యూహాత్మకంగా ఎలా నడిపిస్తాయి? ఆర్థికాభివృద్ధిని ఎలా పెంపొందిస్తాయో? భారతదేశానికి సంపన్న భవిష్యత్‌ను ఎలా నిర్మిస్తుందో అర్థమయ్యేలా లోగోకు రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ అవకాశాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆకర్షణీయ పెట్టుబడి అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఏడు చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించే రంగులున్నాయి. మధ్యలో తిరుగుతున్న గ్లోబ్ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవోటెల్ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. అదేరోజు ఉదయం గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు సెషన్లలో కీలక ఉపన్యాసాలిచ్చేందుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరంతా 13కల్లా విశాఖ చేరుకుంటారు. మరో 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులొస్తున్నారు. తూర్పు, ఈశాన్య ఆసియాతో పాటు అరబ్ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ.9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీల విభాగంలో తొలి 2 స్థానాలనూ సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణకు అద్భుతంగా పనిచేసిన వ్యక్తులకు కేటాయించిన అవార్డుకు రాష్ట్రానికి చెందిన పొదిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగంలో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్ సంజయ్ జన్ భాగీదారి కార్యక్రమం అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబర్ 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్ షీట్లు, బార్‌కోడ్లు, కంట్రోల్ బండిల్స్ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణపత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకనైనా పారదర్శకంగా వ్యవహరించాలని.. ఏదైనా తప్పు జరిగితే సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపుర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపుర్, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్(స్టేట్ టాస్క్‌ఫోర్స్) బృందాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు, ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో దాక్కున్న, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

భక్తిశ్రద్ధలతో అంబుళం పూజ

వీరబల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన వీరబల్లి హరిహరాదుల ఆలయంలో సోమవారం రాత్రి అంబుళం పూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు భక్తి శ్రద్ధలతో జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు ఆలపిస్తూ పుర వీధుల్లో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. అనంతరం అంబుళం పూజ నిర్వహించారు. ఈ పూజలకు ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, వైకాపా నాయకులు వీరనాగిరెడ్డి, మదన్‌రెడ్డి హాజరయ్యారు. మండలంలోని అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

వేలంతో ఆలయానికి ఆదాయం

సంబేపల్లె, న్యూస్‌టుడే : వేలం ద్వారా శ్రీదేవరరాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయానికి రూ.4.78 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో కొండారెడ్డి తెలిపారు. మంగళవారం సంబేపల్లె గ్రామం శ్రీదేవర రాయి నల్ల గంగమ్మ తల్లి దేవస్థానంలో దేవాదాయశాఖ తనిఖీ అధికారి శివయ్య ఆధ్వర్యంలో వేలం నిర్వహించామన్నారు. ఈ వేలంలో టెంకాయల విక్రయానికి రూ.3.75 లక్షలు, తలనీలాల సేకరణ రూ.23 వేలకు, ల్యామినేషన్ ఫొటోలు, దారాలు, యంత్రాల విక్రయానికి రూ.24 వేలకు ప్రసాదం, కొబ్బరి చిప్పల సేకరణ రూ.11 వేలకు మాంసం కొట్టు నిర్వహణ రూ.45 వేలకు ఏడాది కాలానికి వేలం ద్వారా హక్కులు లభించాయన్నారు. అర్చకులు అరుణాచలం, సిబ్బంది శంకర రాజు, శివ శంకర పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా తల్లిశెట్టి రమేష్

రాజంపేట గ్రామీణ: అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా తల్లిశెట్టి రమేష్ ఎంపికయినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. రాజంపేటకు చెందిన తల్లిశెట్టి రమేష్‌ను జిల్లా అధ్యక్షుడుగా మంగళవారం ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడంతో ఆర్యవైశ్య సంఘం నేతలు అభినందనలు తెలిపారు.



రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

జీవాల సంతలో సదుపాయాలు

వ్యాపారులతో కిటకిటలాడుతున్న జీవాల సంత

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో మంగళవారం పశు వులు, జీవాల సంత కిటకిటలాడింది. ప్రతి వారం రూ.లక్షల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. గేటు వసూలు చేయకూడదని ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్ తెలి పారు. సంతకు వచ్చిన వ్యాపారులకు భోజన ఉచితంగా అందిస్తున్నామని, త్వరలో కూరగా యలు, కోళ్లు, చేపలు వ్యాపారం చేసుకునేందుకు వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థిని పవిత్రను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం గుండ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పవిత్ర రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచరిత, పీడీ వెంకట సుహాసిని తెలి పారు. జిల్లాస్థాయి క్రీడల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి ఖోఖో టీంకు ఎంపిక చేసినట్లు తెలి పారు. నవంబరు 21 నుంచి 23 వరకు అనకా పల్లిలో జరిగే ఈ పోటీల్లో ఆమె పాల్గొంటు న్నట్లు హెచ్‌ఎం సుచరిత వెల్లడించారు.

సేవలకు డబ్బులు డిమాండ్ చేస్తే చర్యలు

శ్రీనివాసులు
పురపాలక కమిషనర్

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట పుర పాలక సంఘంలో పనిచేస్తున్న సిబ్బంది జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మంజూరు, ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం, ఇంటి నిర్మాణ తదితర సేవలకు కార్యా లయంలో పని చేసే సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే చర్యలు తప్పవని పుర కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. అలాంటి వారిపై పట్టణ ప్రజలు కార్యాలయంలోని 08565-240336కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పాసుపోర్టు పోయినది

పాసుపోర్టు నెం.P4551931, బండి జీవ ప్రకాష్, తండ్రి బండి శంకరయ్య, R/o D.No.5/344, ధర్మాపురం, రైల్వేకోడూరు టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లాకు చెందిన నా పాసుపోర్టు 5.11.2025న ఇల్లు కొంగలించినప్పుడు పోయినది. దొరికిన వారు పై అడ్రస్ వారికి తెలుపగలరు.

సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాక

రేపటి శుక్రవారం 14.11.2025వ తేదీన "C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్" రాజంపేట నందు

డా॥ సి.యస్.శ్రీనివాసరాజు, M.D., D.M (CARD)

గుండె వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్

టీసీ, గుండెదడ, చెమటపట్టడము, ఆంజియోగ్రామ్, ఆంజియోప్లాస్టీ, స్టంట్లు వేయబడును.

C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్

మెయిన్ రోడ్, R&B బంగ్లా ఎదురుగా, రాజంపేట

08565-251424. Cell : 9959681295

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా: క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి రైల్వేకోడూరు, శాంతినగర్, గోవింద స్వామి వీధి వాస్తవ్యులు శ్రీ॥ మండల భుజంగేస్వరరావు గారికి కొండేటి మల్లీశ్వరి అను నాకు సం॥ 1995లో పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన రోజు నుండి అనుభవంలో ఉన్నది. లోగడ తేదీ: 13/09/2025న సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి కోర్టులో సదరు ఆస్తిపై నా హక్కును ధృవీకరిస్తూ అవార్డు LAC. No. 71/2025 దాఖలా అయింది. సదరు ఆస్తితో సంబంధం లేని వ్యక్తులు హక్కులు వున్నట్లు అగ్రిమెంట్ సృష్టించి నా హక్కు, కలిగిన భూములు ఎవరు కొన్నను వారి పైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనగలనని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు గ్రామ పొలంలోని శాంతినగర్, గోవిందస్వామి వీధి భూమి 1) సర్వే నంబరు 1590/1ఎ పైకి యి. 0.19 సెంట్లు, 2) సర్వే నంబరు 1581/ఎ2 పైకి 0.035 సెంట్లు.

ఇట్లు: ఎస్.నరసింహారావు, అడ్వకేట్, రైల్వేకోడూరు.
కొండేటి మల్లీశ్వరి, భర్త కొండేటి ఓబుల్‌కుమార్

పరిసరాల శుభ్రత.. అందరి బాధ్యత

జాతీయ సేవా పథకం వాలంటీర్లతో ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : అనంతరాజుపేట ఉద్యాన విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు, ఓబుల వారిపల్లె మండలంలోని కొర్లకుంట గ్రామంలో వారం రోజులు పాటు నిర్వహించే సేవా కార్యక్రమాన్ని మంగళ వారం ప్రారంభించారు. మొదటి రోజు సచి వాలయం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులు గ్రామంలో సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించారు. గ్రామంలోని కుటుంబాలతో మాట్లాడి వారి అవసరాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఆచార్యులు డాక్టర్ కె.గిరిధర్ మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో యువత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు డాక్టర్ ఎ.నిశ్చల, మల్లికార్జునరెడ్డి, సర్పంచి సావిత్రమ్మ, కార్యదర్శి వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న జయరామయ్య, శివశంకర్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె: మండల పరిధిలోని చౌటపల్లె ఆదర్శ పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య, విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో చెత్తను తొలగిస్తున్న వాలంటీర్లు

రాజంపేట గ్రామీణ: రాజంపేట మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం గుండ్లూరు శివాలయం వద్ద పది రోజులుగా పేరుకుపోయిన చెత్తను అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు శుభ్రం చేశారు. కార్తిక మాసం సందర్భంగా దేవాలయంలో దీపారాధనలు, ప్రత్యేక పూజల కారణంగా ఆలయంలో ఉన్న చెత్తను తొలగించినట్లు ప్రిన్సిపల్ స్వర్ణలత తెలిపారు. విద్యార్థులు బాల్యం నుంచే సేవా కార్యక్రమాలు చేయడం అలవాటుగా పెట్టుకోవాలని ఆమె చెప్పారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరిశ్రమలతోనే ఉద్యోగావకాశాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, పక్కన తాతంశెట్టి నాగేంద్ర, నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపనతో అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు. రైల్వేకోడూరు మండల పరిధిలోని శెట్టిగుంట గ్రామంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కు (ఎంఎస్ఎంఈ పార్క్) ఏర్పాటులో భాగంగా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న 2025 పార్టనర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఈ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుకు పరిశ్రమల శాఖ నుంచి రూ.13.40 కోట్లతో వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ప్రగతికి ఇది మైలురాయిగా నిలుస్తుందని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జనసేన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, సర్పంచి శైలజ, తహసీల్దారు అమర్‌నాథ్, ఎంపీడీవో నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి

జనసేన పార్టీ కార్యాలయంలో చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న జన సైనికులు

భారతరత్న, స్వాతంత్ర సమరయోధుడు, మొదటి కేంద్ర విద్యాశాఖ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో మంగళవారం వైభవంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ బాధ్యుడు యల్లటూరు శ్రీనివాసరాజు మౌలానా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తొలి విద్యాశాఖ మంత్రిగా, ప్రముఖ రచయితగా, భారత విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. సుండుపల్లి మండలం మడితాడులో హెచ్‌ఎం అబిదుల్లా ఆధ్వర్యంలో పూలమాలవేసి ఆయన సేవలను విద్యార్థులకు వివరించారు. పుల్లంపేట మండలం బావికాడపల్లె ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన స్వాతంత్ర సమరయోధులన్నారు. విద్యావ్యవస్థలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తిని స్మరించుకోవడం బాధ్యతన్నారు. **- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ, పుల్లంపేట, సుండుపల్లి**

పూర్వ ఏడీఏకు ఇంక్రిమెంట్ల కోత

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులుగా 2022-24 మధ్య పనిచేసిన సావిత్రికి ప్రభుత్వం రెండు ఇంక్రిమెంట్లు కోత విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి ఏడీఏగా పనిచేస్తున్న సమయంలో ఆమె పలు అవకతవకలకు పాల్పడినట్లు అప్పట్లో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. విచారణ సందర్భంలో అవకతవకలపై పూర్తిస్థాయిలో వాస్తవ విషయాలు బయటకు రాలేదు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న సావిత్రికి రెండు ఇంక్రిమెంట్లు కోత విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. సావిత్రి ప్రస్తుతం చిత్తూరులో ఏడీఏగా పని చేస్తున్నారు.

వంతెన మరమ్మతులకు వినతి

పింఛ (సుండుపల్లి), న్యూస్‌టుడే: పింఛ జలాశయంలోకి వస్తున్న నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. మంగళవారం జలాశయంలోకి 697 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా జలాశయం గేటు ద్వారా 632 క్యూసెక్కుల నీటిని నదిలో దిగువకు విడుదల చేస్తున్నామని జలాశయ ఏఈఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. నదిలో నీటి ప్రవాహం తుగ్గుముఖం పట్టినందున రాచపల్లి-చిన్నబిడికి మధ్య లోలెవెల్ వంతెన పునరుద్ధరణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అయోడిన్ ఉప్పు తప్పనిసరి

నందలూరు: విద్యార్థులు అయోడిన్ ఉప్పును తప్పనిసరిగా వాడేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మండల ప్రభుత్వ వైద్యులు శరత్ కమాల్ తెలిపారు. మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఆడపూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాల విద్యార్థినులకు అయోడిన్ లోపం పైన డాక్టర్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. వైద్యులు కార్తీక్ విశ్వనాథ్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వెంకట నారాయణ, వైద్య సిబ్బంది సబిత, ఆరీఫ్, శాంత కుమారి, నాగ సుబ్బమ్మ పాల్గొన్నారు.



(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

18న సీపీఐ ఆత్మగౌరవ నిరసనలు

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి మహేష్

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 18న సామాజిక న్యాయం- ఆత్మగౌరవం కోసం చేపట్టే నిరసనల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్ కోరారు. రాయచోటిలోని కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిరసనలు చేపట్టాలని నిర్ణయించారన్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాసామ్య వ్యతిరేక పాలన కేంద్రంలో సాగుతోందన్నారు. జిల్లాలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, పట్టణ కార్యదర్శి జగన్‌బాబు, నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

చిన్నారికి సామగ్రి అందజేస్తున్న అధికారులు

పెద్దినేనికాలువ (సుండుపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేసి దాతృత్వం చాటుకున్న దాత శ్రీనివాసులను ఎంఈవో వెంకటేశునాయక్ అభినందించారు. బెస్తపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కురవపల్లెకు చెందిన ఎం.శ్రీనివాసులు విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎక్కాల పుస్తకాలు, విద్యాబోధనకు అవసరమైన సుద్దముక్కలు, బలపాలు అందజేశారు. పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయడంతో పాటు గ్రామస్థులతో సత్సంబంధాలు పెంచుకొని దాతల సాయం పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాత మంగిర శ్రీనివాసులును శాలువతో సత్కరించారు. హెడ్ టీచరు ధనమ్మ, ఉపాధ్యాయురాలు వెంకట సుబ్బమ్మ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు బి.పార్వతమ్మ, ఎన్.వెంకట సిద్దయ్య, విద్యాకమిటి అధ్యక్షులు సయ్యద్ పీరా, మాజీ అధ్యక్షులు యు.శ్రీనివాసులు, హెచ్‌ఎం యూసఫ్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే సీఎం ధ్యేయమని రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం కస్తూరిరాజుగారి పల్లె పంచాయతీలో రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ఉలవలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీసీబీ ఛైర్మన్ దేవేంద్రారెడ్డి, యాగంటి పాపాయ్య, జనార్దన్‌రెడ్డి, శంకారపు జయరామ, సిద్దక వెంకట్రామిరెడ్డి, ఆరీఫ్, ముక్తార్ అహమ్మద్, ఘోరా, పత్తి గంగయ్య, మాజీ డీలర్ రామయ్య పాల్గొన్నారు.

గాలివీడు: గాలివీడు మండలానికి 300 క్వింటాళ్ల ఉలవలు మంజూరు చేశారని ఏవో గౌతమి తెలిపారు. మండల పరిధిలోని పందికంట, కొర్లకుంటలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. 80 శాతం రాయితీతో ఉలవలు అందిస్తామన్నారు. వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు.

(c) eenadu

రథం తయారీ సామగ్రి రూపకల్పనలో దంపతులు

ఉలితో మలిచి.. రథంగా నిలిపి..

అద్దంకి, న్యూస్‌టుడే: వంశపారంపర్యంగా చేపట్టిన కులవృత్తిని నమ్ముకున్న దంపతుల రథాలు తయారు చేయడంలో ప్రత్యేకత కనబరుస్తున్నారు. సాధారణ కూలీ డబ్బులు మాత్రమే తీసుకుంటూ ఇప్పటి వరకు 12 రథాలు తయారు చేశారు. మార్టూరు మండలం వలపర్లకు చెందిన మధుసూదనరావు, అరుణ దంపతులు మూడు దశాబ్దాలుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు. దేవతామూర్తులకు సంబంధించిన రథం తయారీ వేళ నియమనిష్ఠలతో ఉంటున్నారు. మాంసాహారానికి దూరంతోపాటు చన్నీటి స్నానాలు ఆచరిస్తున్నారు. ఒక్కో రథం తయారీకి రెండేళ్లు పడుతోంది. భర్త మధుసూదనరావుకు తోడుగా భార్య అరుణ కూడా ఉలి, బాడిశె వంటి పరికరాలతో పనిచేస్తూ చేదోడుగా నిలుస్తున్నారు. చెక్కలపై బొమ్మలు గీయాలనుకున్నపుడు మాత్రం మరో వ్యక్తి సహాయం తీసుకుంటున్నారు. అద్దంకిలోని గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి 45 అడుగుల రథాన్ని మహాశివరాత్రి నాటికి సిద్ధం చేసే పనిలో ముందుకు సాగుతున్నారు.

ఎంఎస్‌ఎంఈ పార్కులతో ప్రగతి

బాపట్ల: ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కుల ద్వారా మధ్య, చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపనను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం గోవాడలో 6.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.12 కోట్ల వ్యయంతో ఎంఎస్‌ఎంఈ పార్కు కింద ఫ్యాక్టరీ క్లాంపెక్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నంలో 3.93 ఎకరాల్లో రూ.15 కోట్ల వ్యయంతో ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల వృద్ధికి దోహదపడుతుందన్నారు. రెండు పార్కులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారన్నారు. మారుమూల ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు.

అపార నష్టం.. అందించాలి ఆపన్న హస్తం

బాపట్ల, చీరాల అర్బన్, కారంచేడు, న్యూస్‌టుడే

తుపాను ప్రభావిత ప్రాంతాలు పరిశీలించిన కేంద్ర బృందానికి కలెక్టర్ విజ్ఞప్తి

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు వాడరేవు-రామాపురం- పొట్టిసుబ్బయ్యపాలెం బీచ్ రోడ్డు కొట్టుకుపోయి, కల్వర్టులు కూలిపోయాయని కేంద్ర బృందానికి కలెక్టర్ వినోద్‌కుమార్ వివరించారు. తుపాను ప్రభావిత వేటపాలెం, కారంచేడు మండలాల్లో కేంద్ర బృంద సభ్యులైన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పొసుమి బసు, ఆర్థిక శాఖ ఎఫ్‌సీడీ ఉపసంచాలకులు మహేష్‌కుమార్, ఎన్‌హెచ్ ఎస్ఈ శశాంక్ శేఖర్‌రాజ్, ఎన్ఆర్ఎస్సీఐ ఎస్ఆర్వో శాస్త్రవేత్త సాయిభగీరథ్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ పర్యటించి దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, పంటలు, కొమ్మమూరు కాలువ, పర్చూరు, కప్పలవాగులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ తుపాను వల్ల నష్టపోయిన జిల్లాను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. పర్యాటకపరంగా బీచ్ రోడ్డు కీలకమన్నారు. కల్వర్టులు కూలిపోయి, రోడ్డు దెబ్బతినటంతో పర్యాటకుల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. మత్స్యకారులు చేపలను విక్రయించలేక, రవాణాకు ఆటంకం ఏర్పడి జీవనోపాధి కోల్పోతున్నారని వివరించారు. కప్పల వాగు, పర్చూరు వాగు, నల్లమడ వాగులో వరద నీరు పొంగిపొర్లి 129 చోట్ల గండ్లు పడి రూ.23.13 కోట్ల నష్టం జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. వాగుల కట్టలు పటిష్ఠం చేయటానికి రూ.కోట్లు కావాల్సి ఉందన్నారు. తుపాను సమయంలో వరద ప్రవాహ ఉద్ధృతితో తీసిన వీడియోను బృందానికి రైతు బంగారుబాబు చూపించారు. ఆర్డీవోలు చంద్రశేఖర్, గ్లోరియా, ఎస్‌డీసీ లవన్న, జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ రాజన్‌బాబు, ఈఈ మురళీకృష్ణ, డీఈలు ప్రసాదరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

కేంద్ర బృందానికి కలెక్టర్ అందజేసిన నివేదిక వివరాలు :

- నష్టపోయిన మత్స్యకార కుటుంబాలు: 13,974
- చేనేతలవి : 8,260
- రైతులు : 18,768
- వ్యవసాయ పంటలకు నష్టం: రూ.31.21కోట్లు
- ఉద్యాన పంటలకు రూ.3.01 కోట్లు,
- చెరువులు, కాలువలు, వాగులు దెబ్బతిని నష్టం: రూ.53.04 కోట్లు
- ఆర్అండ్‌బీ రోడ్లు 147.86 కి.మీ. కోతకు గురై రూ.139 కోట్లు
- పంచాయ తీరాజ్ రహదారులు 147.86 కి.మీ. మేర దెబ్బతిని రూ.76 కోట్లు

తుపాను నష్టాన్ని కేంద్ర బృందానికి వివరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, అధికారులు

రబీ విత్తనం అందేనా!

రాయితీ కోసం రైతుల ఎదురుచూపు

న్యూస్‌టుడే, బాపట్ల

రబీలో సాగుకు రాయితీ విత్తనాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ శాఖ కేవలం శనగలు మాత్రమే పంపిణీ చేయటానికి సన్నాహాలు చేస్తోంది. అపరాలతో పాటు మొక్కజొన్న, వేరుశనగ విత్తనాలు సరఫరా చేసే పరిస్థితి లేదు.

❖ మొంథా తుపాను, భారీవర్షాల కారణంగా రబీ సాగులో జాప్యం చోటుచేసుకుంటోంది. పర్చూరు, కారంచేడు, బాపట్ల, చీరాల, ఇంకొల్లు, చినగంజాం మండలాల్లో మెట్ట భూముల్లో నుంచి నీరు ఇంకా పూర్తిగా పోలేదు. పంట భూములు చిత్తడిగా ఉన్నాయి. వరి పంట పూర్తిగా కుళ్లిపోయింది. నీటి వసతి ఉన్న వారు మొక్కజొన్న వైపు మొగ్గు చూపుతుండగా కొందరు శనగపై ఆసక్తి చూపుతున్నారు. డెల్టాలో పెసర, మినుముతో పాటు ఇసుక భూముల్లో వేరుసెనగ పండించటానికి సన్నద్ధమవుతున్నారు.

❖ అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల పరిధిలో శనగ సాగుకు 12,111 క్వింటాళ్ల శనగలు 25 శాతం రాయితీపై సరఫరా చేయటానికి వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. పొగాకు లేకపోవటం వల్ల ఈ సారి శనగ సాగు విస్తీర్ణం పెరగనుంది. 35 వేల ఎకరాలు దాటే పరిస్థితి ఉంది. ఎకరాకు ఎర్రశనగలు 45 నుంచి 50 కిలోలు, తెల్ల శనగలు 65 నుంచి 70 కిలోల వరకు అవసరం. విత్తనాలు కావాల్సిన రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు.

❖ అయితే మార్కెట్లో ప్రస్తుతం శనగల ధర రూ.5500లోపు మాత్రమే ఉంది. విత్తనాభివృద్ధి సంస్థ ఎక్కువ ధర చూపి విత్తనాలు విక్రయించటం సరికాదని రైతులు అంటున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి డీఏవో అన్నపూర్ణ మాట్లాడుతూ జిల్లాకు అదనంగా శనగ విత్తనాలు తెప్పిస్తామని, రైతులు పేర్లు నమోదుకు ఇంకా అవకాశం ఉందన్నారు. మండలాల వారీగా కేటాయింపులు చేసి త్వరలో రాయితీ విత్తనాల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు.

శనగ విత్తనాలు కేటాయింపు ఇలా..

- జేజీ-11: 7,245 క్వింటాళ్లు
- కాక్-2: 4866 క్వింటాళ్లు
- క్వింటా విత్తనాల ధర: రూ.7800
- వ్యవసాయ శాఖ ఇస్తున్న 25 శాతం రాయితీ: రూ.1950

❖ మొంథా తుపానుతో నష్టపోయి ఉన్నామని ప్రభుత్వం రైతులకు రాయితీపై శనగ విత్తనాలు అందజేయాలని కోరుతున్నారు. కనీసం 20 వేల క్వింటాళ్లు అయినా అందజేయాల్సి ఉంది. డెల్టా రైతులు అపరాల విత్తనాలు కావాలని అడుగుతున్నారు. అయితే మినీ కిట్లు మినహా రాయితీ విత్తనాలు పంపిణీ చేయటం లేదని వ్యవసాయ శాఖ వర్గాలు తెలిపాయి. వేరుశనగ సైతం రైతులు కోరుతున్న రకం అందుబాటులో లేదని జిల్లాకు తెప్పించటం లేదు. మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేసే పరిస్థితి లేదు. కేవలం శనగకు మాత్రమే వ్యవసాయ శాఖ పరిమితమవుతోంది.

ఫొటో ప్రదర్శన తిలకించిన కేంద్ర బృందం

చీరాల అర్బన్, కారంచేడు, న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను దాటికి దెబ్బతిన్న పంటలు, కోతకు గురైన రహదారులు, కల్వర్టుల ఫొటోల ప్రదర్శన చీరాల ఐటీసీ అతిథిగృహంలో మంగళవారం ఏర్పాటు చేశారు. వీటిని కేంద్ర బృంద సభ్యులు పరిశీలించారు. కలెక్టర్ వినోద్‌కుమార్ నష్ట వివరాలను క్షుణ్ణంగా వారికి వివరించారు. అనంతరం చీరాల మండలం వాడరేవు, వేటపాలెం మండలం రామాపురంలో తీరం వెంట కోతకు గురైన పీఆర్ రహదారులను పరిశీలించారు. అంతకుముందు అతిథిగృహంలో కేంద్ర బృందాన్ని ఎమ్మెల్యే కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న నష్టం వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గోపికృష్ణ, తదితరులున్నారు.

కప్పలవాగు వద్ద కోతకు గురైన రహదారి..

వాడరేవు- పిడుగురాళ్ల జాతీయ రహదారి167(ఏ) మార్గంలో కారంచేడు మండలం కప్పల వాగు వద్ద కోతకు గురైన సర్వీసురోడ్డు ప్రాంతాన్ని కేంద్ర బృంద సభ్యులు మంగళవారం పరిశీలించారు. కేంద్ర, హోంమంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పొసుమిబసు, కేంద్ర ఆర్థికశాఖ ఎఫ్‌సీడీ ఉపసంచాలకులు మహేష్‌కుమార్, తదితరులు ముంపు నష్టం వివరాలు తెలుసుకున్నారు.

పూర్తిగా దెబ్బతిన్నాం.. ఆదుకోండి

కేంద్ర బృందానికి రైతన్నల వినతి

కారంచేడు: మొంథా తుపాను వరద ప్రభావిత ప్రాంతాల్లో ముంపునకు గురైన వరి పొలాలు, కొమ్మమూరు కాలువకు పడిన గండ్లను పరిశీలించేందుకు మంగళవారం కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పి. పొసుమీ బసు, మహేష్‌కుమార్, శశాంక్‌శేఖర్‌రాజ్, సాయిభగీరథ్‌తో పాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్‌లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌తో కలిసి వచ్చారు. కేంద్ర బృందానికి రైతులు తమ గోడు వినిపించారు. నీట మునిగి పాడైన పంటను తీసుకొచ్చి చూపించారు. రైతులకు, కేంద్రబృంద సభ్యులకు సంభాషణ జరిగింది.

కేంద్ర బృంద సభ్యులకు కుళ్లిన వరి పైరు చూపుతున్న రైతు

ఈ పంట కింద నమోదు

ప్రభుత్వం రైతుల కోసం ఈ -పంట విధానాన్ని అమలు చేసిందని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ కేంద్ర బృందానికి తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో పంటలు వేసే ప్రతి రైతు వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులతో నమోదు చేస్తాం. దీంతో విపత్తుల సమయంలో ఎంత మంది నష్టపోయారనే వివరాలను త్వరితగతిన తెలుసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం పంట నష్ట వివరాలను ఇలాగే నమోదు చేశామని కలెక్టర్ వారికి వివరించారు.

కేంద్ర బృందం (?): ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు
రైతులు (✔): రూ.20 వేల వరకు ఖర్చుచేశాం

? : పంట ఏ దశలో ఉంది
✔: మొక్క ఎదిగే దశలో ఉండటంతో వరద కారణంగా పూర్తిగా కుళ్లిపోయింది.

? : ఏడాదికి ఎన్ని పంటలు వేస్తారు
✔: చివరి ఆయకట్టు కావడంతో ఒక పంట వేస్తాం

? : ముంపునకు గురైన పంటల్లో మందులు చల్లితే ఎంత దిగుబడి వస్తుంది
✔ : పంటలకు బలాన్నిచ్చినా 10 బస్తాల కంటే ఎక్కువ దిగుబడి రాదు. మిగ్‌జాం తుపాను సమయంలోనూ ఇదే పరిస్థితి ఎదురైంది.

? : వ్యవసాయం ఏ పద్ధతిలో చేస్తారు
✔: దున్ని, రొటోవేటర్‌తో సాగు చేసి విత్తనాలను వెద పెడతాం.

? : ఆ పరికరాలు ఇక్కడ ఉన్నాయా
✔: వర్షాలు కావడంతో ఇళ్ల దగ్గర పెట్టాం.

గుండ్లకమ్మలో శివలింగం, నందీశ్వరుడు

నూజెండ్ల: గుండ్లకమ్మ నదిలో శివలింగం, నందీశ్వర విగ్రహాలు బయటపడ్డాయి. మండలంలోని తంగిరాల గ్రామ సరిహద్దుగా ప్రవహిస్తున్న నదిలో విగ్రహాలు బయటపడటాన్ని గ్రామస్థులు గుర్తించారు. ఇక్కడ నది రెండు పాయలుగా చీలి ప్రవహిస్తుంది. వరదల సమయంలో మట్టి మేట వేయడంతో ఏళ్ల తరబడి ఇక్కడ పెద్ద గుట్టలా తయారైంది. మొంథా తుపాను వర్షాలకు నదికి వరద పోటెత్తి మట్టి గుట్ట మొత్తం కొట్టుకుపోయింది. ప్రస్తుతం ఇక్కడ నీటి ప్రవాహం తగ్గడంతో పురాతన శివలింగం, నందీశ్వరుని విగ్రహాలు బయటపడ్డాయి. కార్తిక మాసంలో శివలింగం బయటపడటంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. గతంలో ఇక్కడో శివాలయం ఉండి ఉంటుందని.. కాలక్రమంలో నది ప్రవాహంలో కలిసిపోయి ఉండొచ్చని భావిస్తున్నారు.

సాగర్ ఇన్‌ఫ్లో 34,104 క్యూసెక్కులు

విజయపురిసౌత్: సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం సా.7 గంటలకు 588.40 అడుగులకు చేరింది. ఇది 307.2834 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్‌కు 34,104 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 34,104, కుడి కాలువకు 10 వేలు, ఎడమ కాలువకు 5654, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

చిక్కీల్లో.. పురుగులు

ఎంఈవోకు ఫిర్యాదు

వేమూరు, చుండూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందజేస్తున్న చిక్కీల్లో పురుగులు ఉండటంపై చుండూరు మండలం ఆలపాడుకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితిని వెంటనే మండల విద్యాశాఖాధికారికి తెలియజేయడంతో ఆయన పాఠశాలకు చేరుకుని సరఫరా అయిన ప్యాకెట్‌ను పరిశీలించారు. అక్కడే ఉన్న తల్లిదండ్రుల ముందు ఓ ప్యాకెట్‌ను తెరిచి చిక్కీలను పరిశీలించారు. వాటిలో ఉన్న కొన్నింటిల్లో పురుగులు ఉన్నాయి. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కె.రాజశేఖర్ కుమార్తె స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. పాఠశాలలో మెనూ ప్రకారం బాలికకు సోమవారం చిక్కీ ఇచ్చారు. దాన్ని తీసుకుని ఇంటికి వెళ్లింది. పైనున్న కవరును బాలిక తండ్రి చించి చూడగా అందులో రెండు పురుగులు కనిపించాయి. చిక్కీని పక్కన పెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి, ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంఈవో సాల్మన్ పాఠశాలకు చేరుకుని చిక్కీ ప్యాకెట్లను పరిశీలించి, విషయాన్ని మంగళవారం డీఈవోకు వివరించారు. ఈ నేపథ్యంలో మండలానికి ఈనెలలో సరఫరా చేసిన చిక్కీల ప్యాకెట్లను వెనక్కు తీసుకోవాలని వాటి సరఫరా ఏజెన్సీ నిర్వాహకుడికి చెప్పారు.

గొప్ప దేశ భక్తుడు మౌలానా అబుల్ కలాం

బాపట్ల, న్యూస్‌టుడే: మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప దేశ భక్తుడని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ భారత విద్యా వ్యవస్థకు ఆజాద్ బలమైన పునాది వేశారన్నారు. ఏవో శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ జానీ, పీజీఆర్ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి ఐలవరం

ఐలవరం(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: కాలానుగుణంగా చేనేత కార్మికులు వృత్తి నైపుణ్యంలో మార్పులు చేసుకుంటున్నారు. మిల్లు వస్త్రాలకు పోటీగా మహిళలను ఆకర్షించే డిజైన్లలో చీరలు తయారు చేస్తున్నారు. ఆధునిక ప్రపంచంలో రకరకాల వస్త్రాలు తయారవుతున్నా చేనేత వస్త్రాలకు ఆదరణ ఉంటూనే ఉంది. మండలంలోని ఐలవరంలో 650కి పైగా మగ్గాలపై చేనేత వస్త్రాలు రూపొందుతున్నాయి. ఇటీవల కాలంలో పంజాబీ డ్రెస్‌లు, చొక్కాలకు సంబంధించిన వస్త్రాలు తయారు చేస్తుండటంతో కార్మికులకు ఉపాధి ఉంటోంది. గ్రామంలో తయారు చేసిన వస్త్రాలు దూరప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. మంగళగిరి తర్వాత ఐలవరం చేనేత వస్త్రాలకు ఆదరణ ఉంది. ఇక్కడ తయారు చేస్తున్న జాకార్డు చీరలకు మహిళల ఆదరణ ఉంటోంది. రూ.25 వేలు ఖరీదు చేసే చీరల వరకు కార్మికులు రూపొందిస్తున్నారు. గతంలో విజయవాడలోని చేనేత సర్వీస్ సెంటరు వారు కార్మికులకు వివిధ రకాల డిజైన్లపై శిక్షణ ఇవ్వడం మేలైంది.

వర్సిటీ నిధులు.. విగ్రహాలపాలు

ఏఎన్‌యూలో బాగోతం

ఈనాడు - అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలకు రూ.30 లక్షల నిధులు వృథా అయ్యాయి. విగ్రహాల పేరుతో చేసిన వ్యయం ఎందుకూ కొరగాకుండా పోయింది. నాటి అధికారులు తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ ఏఎన్‌యూను శాపంగా వెంటాడుతున్నాయి.

ఏం జరిగిందంటే..

వర్సిటీ ప్రాంగణంలో రూ.30 లక్షలపైబడి వ్యయంతో 80 విగ్రహాలను ఏర్పాటు చేయాలని గత వీసీ నిర్ణయించారు. ప్రముఖులు, మహనీయుల విగ్రహాల ఏర్పాటును ఎవరూ తప్పుపట్టరు. ఆ పేరుతో అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకోవడంపైనే అభ్యంతరాలొచ్చాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గ్రంథాలయానికి సమీపంలో అప్పట్లోనే 80 దిమ్మెలు నిర్మించారు. ఉత్తర్వుల్లో మాత్రం ఆ సంఖ్యను ప్రస్తావించలేదు. విజయవాడకు చెందిన ఓ సంస్థ ఒక్కో విగ్రహాన్ని రూ.60 వేలకు అందిస్తామని ముందుకురాగా ఆ మేరకు వర్సిటీ ఉత్తర్వులిచ్చింది. తొలి విడతలో 45 విగ్రహాలను ఏర్పాటు చేసింది. ఆ సమయంలో న్యాక్ బృంద పర్యటన హడావుడిలో ఉన్న నాటి అధికారులు మిగిలినవాటిని పట్టించుకోలేదు. తరువాత కూటమి ప్రభుత్వం రావడం.. ఆందోళనల నేపథ్యంలో నాటి వీసీ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. విగ్రహాల వ్యవహారం ఎటూ తేలలేదు.

విగ్రహాలు ఏర్పాటు చేయకుండా దిమ్మెలు కట్టి వదిలేశారిలా..

ఖాళీ దిమ్మెలు దర్శనం

గత రెండేళ్లుగా ఖాళీ దిమ్మెలు కనిపిస్తున్నాయి. సదరు సంస్థ రూ.27 లక్షలకు బిల్లులు పెట్టగా.. ఇందులో చాలావరకు చెల్లించినట్లు ఏఎన్‌యూవర్గాలు చెబుతున్నాయి. మిగిలిన మొత్తాన్ని ఇవ్వాలంటూ ఆ సంస్థ నుంచి ఒత్తిడి రావడంతో చెల్లించేందుకు వర్సిటీ వర్గాలు అడుగులేస్తున్నట్లు సమాచారం.

కొత్త కష్టాలు షురూ

దిమ్మెల ఏర్పాటుతో గ్రంథాలయ పరిసరాల్లో కొత్త కష్టాలొచ్చాయి. మట్టి తవ్వి, మెరక చేయకపోవడంతో రహదారి గుంతగా మారి.. కాస్త వర్షానికే చెరువులా తయారవుతోంది. ఆ నీరంతా గ్రంథాలయంలో అడుగు భాగానికి చేరడంతో పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఉన్నతాధికారులు ఇంజిన్లతో నీటిని తోడిస్తుండడం పరిపాటిగా మారింది. విదేశాలకు చెందిన తత్వవేత్తల విగ్రహాలను తొలగించాలని గతంలో విద్యార్థులు వినతులు అందజేశారు. అందుకు ఖర్చు తడిసి మోపెడయ్యే అవకాశం ఉండటంతో అధికారులు ఆ దిశగా అడుగేయలేదు. తాజాగా జరిగిన విజిలెన్స్ విచారణ, నివేదికల్లోనూ విగ్రహాల ఏర్పాటును ప్రస్తావించడం గమనార్హం.

నేడు సామూహిక గృహ ప్రవేశాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పేదలు నిర్మించుకున్న పక్కా గృహాలకు గృహనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో బుధవారం ఉదయం 11.02 గంటలకు సామూహిక గృహ ప్రవేశాల వేడుక నిర్వహిస్తున్నారు. అద్దంకి పట్టణం రాజీవ్ నగర్, చీరాల పట్టణం రెండో వార్డు ఎస్సీ కాలనీ, మార్టూరు, బాపట్ల మండలం గోపాపురం, వేమూరు మండలం చదలవాడ గ్రామంలో గృహ ప్రవేశాల వేడుకలు జరుగుతాయని గృహనిర్మాణ సంస్థ జిల్లా పీడీ వెంకటేశ్వరరావు తెలిపారు. రేపల్లె పురపాలక కార్యాలయంలో పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తారన్నారు.

రెండు ముందుకు.. ఒకటి వెనక్కి

పురపాలక ప్రజారోగ్య శాఖలో టెండర్ల తీరిది

ఈనాడు - అమరావతి

పురపాలక ప్రజారోగ్యశాఖలో టెండర్ల వ్యవహారం రెండడుగులు ముందుకు.. ఒకడుగు వెనక్కి అన్న చందంగా ఉంది. అమృత్ 2.0 పథకంలో కదలిక లేకపోగా.. యూఐడీఎఫ్, ఏఐఐబీకి సంబంధించి కాస్త పురోగతి కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పుర, నగరపాలక సంస్థల్లో తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు నడుం బిగించింది. ఏళ్ల తరబడి ఎటూ తేలకుండా ఉన్న పనులను తిరిగి పట్టాలెక్కించేందుకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలోనే అమృత్ 2.0 కింద ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో నాలుగు నెలల క్రితం రూ.1096 కోట్ల విలువైన 86 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. గుత్తేదారుల నుంచి స్పందన రాలేదు. కారణం.. 2024-25 పాత ఎస్‌వోఆర్ ప్రకారం పిలవడమే. 2025-26 కొత్త ధరల ప్రకారం టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వానికి నివేదించగా.. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ పనులు పట్టాలెక్కితే అనేక పుర, నగర పాలక సంస్థల్లో నీటి కష్టాలు తీరతాయి.

ఈ రెండింట్లో స్పందన

❖ ఏఐఐబీ నిధులతో కృష్ణా జిల్లాలోని పెడన, తిరువూరు, ఉయ్యూరు, నందిగామ, బాపట్ల జిల్లాలోని అద్దంకిలో టెండర్ల ప్రక్రియ పూర్తికాగా.. దాఖలైన వాటిని ఎవాల్యుయేషన్ చేసి ఉన్నతాధికారులకు పంపించారు. ❖ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్)తో జగ్గయ్యపేట, గుంటూరు, మాచర్ల, పిడుగురాళ్లలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టెండర్లు పిలవగా.. ఈ నెల 17 వరకు గడువు ఉంది. గుత్తేదార్లు ఆన్‌లైన్‌లో దాఖలు చేస్తున్నారు. ఇక్కడ ఆపరేషన్స్, మెయింటెనెన్స్ ఏడేళ్లు చూసేలా నిబంధనలు రూపొందించారు.

ఇదీ లెక్క : యూఐడీఎఫ్ కింద 15 పనులకుగాను రూ.573.10 కోట్ల విలువతో టెండర్లు పిలిచారు. మంజూరైన రుణం రూ.405.17 కోట్లు. ఏపీ ప్రభుత్వ వాటా రూ.97.55 కోట్లు, ఆపరేషన్స్, మెయింటెనెన్స్ కింద పుర, నగర పాలికల వాటా రూ.70.38 కోట్లుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ 15 పనుల్లో జగ్గయ్యపేటలో 2, గుంటూరు కార్పొరేషన్‌లో 5, మాచర్లలో 3, పిడుగురాళ్లలో 5 ఉన్నాయి.

15 నుంచి అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

వినుకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఏపీ ఆధ్వర్యంలో అండర్-19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు ఈ నెల 15, 16, 17 తేదీల్లో వినుకొండలో నిర్వహించనున్నారు. సా.5 గంటల నుంచి ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారు. ప్రతిభ చాటిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు. ఇందుకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. పోటీల పర్యవేక్షణకు 24 మంది వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శులు నాగభైరవ సురేష్‌కుమార్, ఉన్నం పద్మావతి తెలిపారు.

కొండుబొట్లవారిపాలెం రేషన్ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న దేవి

అవకతవకలకు పాల్పడితే చర్యలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : రేషన్ డీలర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు అవకతవకలకు పాల్పడితే చర్యలు ఉంటాయని రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యురాలు జి.దేవి అన్నారు. మంగళవారం ఆమె బాపట్ల గురుకుల పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కొండుబొట్లవారిపాలెం ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, రేషన్ దుకాణం, ఎస్.ఎం.బి.పాఠశాల, వెదుళ్లపల్లి బధిరుల పాఠశాల, ఆసుపత్రి, దరివాద కొత్తపాలెం ఉన్నత పాఠశాలల్లో ఆమె విస్తృత తనిఖీలు చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత పాటించాలన్నారు. అన్నం వండే విషయంలో గంజి వంచితే అందులో ఉండే పోషకాలు పోతాయని గంజి వంచకుండానే విద్యార్థులకు వండి వడ్డించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరిగ్గా జావ తాగటం లేదని ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తెచ్చారు. దానిపై అవగాహన కలిగించాలన్నారు. ఆమె వెంట జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి దేవరాజు, తూనికలు, కొలతల జిల్లా అధికారి లిల్లీ, సివిల్ సప్లై డీఎం శివపార్వతి, డీఎస్‌వో బాషా, సీఎస్ఆర్ఐ సుధీర్, ఎంఈవో ప్రసాదరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలి

వేటపాలెం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఒకరు వ్యాపార వేత్తగా ఎదగాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి ఎంఎస్‌ఎంఈ పార్కుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని కలెక్టరు వినోద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో వేమూరు, రేపల్లె, చీరాల నియోజకవర్గాల్లోని గోవాడ, నిజాంపట్నం, నాయునిపల్లిలో రూ.35.50 కోట్లతో నిర్మించే ఎంఎస్‌ఎంఈ పార్కుల నిర్మాణ పనులకు ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పి.సి.పల్లె నుంచి సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభించినట్లు చెప్పారు. ఈపూరుపాలెం ఆటోనగర్‌లో 400 మందికి ప్లాట్లు, చీరాల ఏరియా వైద్యశాలలో రూ.23 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్, ఇప్పుడు నేతన్నలు చిరకాలంగా ఎదురు చూస్తున్న చేనేత పార్కు పనులకు శ్రీకారం చుట్టానని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య అన్నారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ 23.82 ఎకరాల్లో చేనేత పార్కు నిర్మాణానికి రూ.8.5 కోట్లతో అన్ని రకాల అనుమతులు వచ్చాయన్నారు. హ్యాండ్లూమ్ కోపరేటివ్ సొసైటీ ఛైర్మన్ సజ్జా హేమలత, ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్దనరావు, చేనేత నాయకులు నాసిక వీరభద్రయ్య, సిద్ధి బుచ్చేశ్వరరావు మాట్లాడారు. అంతకు ముందు పార్కు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సంయుక్త కలెక్టరు వి.భావన, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, హ్యాండ్లూమ్ ఏడీ రఘునందన, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, తహసీల్దార్ గీతారాణి, ఎంపీడీవో రాజేష్‌బాబు, నేత కీర్తి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. చంద్రబాబు ప్రసంగాన్ని అధికారులు, నాయకులు, ప్రజలు వీక్షించారు.

(c) eenadu

వ్యవసాయ పరిశోధనలను కొత్త పుంతలు తొక్కించాలి

మాట్లాడుతున్న డీన్ రామచంద్రరావు

బాపట్ల, న్యూస్‌టుడే: ఏజీ బీఎస్సీ విద్యార్థులు ఏకాగ్రతతో కష్టపడి చదివి రైతుల సమస్యలు పరిష్కరించేలా వ్యవసాయ పరిశోధనలను కొత్త పుంతలు తొక్కించాలని ఆంగ్రూ విస్తరణ కార్యకలాపాల విభాగం డీన్ జి.రామచంద్రరావు అన్నారు. మంగళవారం ఏజీ కళాశాలలో కొత్త విద్యార్థులకు స్వాగతం పలుకుతూ దీక్షారంభ్ కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏజీ కళాశాల దేశంలో ప్రముఖ వ్యవసాయ కళాశాలల్లో ఒకటన్నారు. వ్యవసాయ డీన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఓ విషయ నిపుణుడితో అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏజీ బీఎస్సీలో చేరిన విద్యార్థుల్లో భయం, ఆందోళనను పోగొట్టేందుకు ఇవి ఉపకరిస్తాయన్నారు. ఏడీ ప్రమానరాణి మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ పూర్తిగా నిషేధించామన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ కొత్త విద్యార్థులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆచార్యులు చంద్రశేఖర్, జయలలిత, శ్రీదేవి, లాల్ అహ్మద్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మనోబంధుకు పూర్తి సహకారం అందిస్తాం

మనోబంధు ఫౌండేషన్ గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: మానసిక రుగ్మతలతో బాధపడుతూ వీధుల్లో నిరాశ్రయులుగా సంచరించే వారికి వైద్య సేవలు అందించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న మనోబంధు ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మనోబంధు ఫౌండేషన్ సేవా కార్యక్రమాల గోడపత్రికలను ఎస్పీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మానసిక వైకల్యంతో బాధపడుతూ వీధుల్లో తిరుగుతున్న వారి సమాచారం సేకరించి సంస్థకు అందజేస్తామన్నారు. వీరిని రక్షించి తగిన వైద్యం చేయించి ఆహారం, వసతి కల్పిస్తూ ఫౌండేషన్ చేస్తున్న సేవ గొప్పదన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు, సంస్థ ప్రతినిధులు బాల సురేష్, నారాయణ, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కన్వీనర్ సాయిబాబు, జీవీ తదితరులు పాల్గొన్నారు.

ఇది రహదారే నమ్మండి!

గంగవరం-చందలూరు మధ్య రోడ్డు ఇలా..

గంగవరం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: గంగవరం-చందలూరు మధ్య రహదారికి గండ్లుపడి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మొంథా తుపాను కారణంగా రెండు గ్రామాల మధ్య పీఆర్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డుపై నీరు ప్రవహించి, తారులేచి కంకర రాళ్లు బయటపడ్డాయి. పలుచోట్ల వరద నీటి కారణంగా గండ్లు పడ్డాయి. పది రోజులుగా రెండు గ్రామాల మధ్య ద్విచక్ర వాహనాలు సైతం తిరగడంలేదు. రహదారి నిర్మాణం జరిగి దశాబ్దకాలం కావడం, నిర్వహణ లేనందున రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. నాలుగు కిలోమీటర్ల రహదారిని నూతనంగా నిర్మించాలని, అవసరమైన చోట వంతెనలు నిర్మించి రోడ్డును పటిష్ఠం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పేదింటి బిడ్డలు.. క్రీడల్లో విజేతలు

రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: వ్యవసాయ కుటుంబంలో పుట్టిన విద్యార్థులు అటు చదువులోనూ ఇటు క్రీడల్లో ప్రతిభ చాటుతున్నారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు యువకులు కబడ్డీ, బేస్‌బాల్, నెట్‌బాల్, హ్యాండ్ బాల్, సాఫ్ట్‌బాల్ ఆటల్లో రాణిస్తున్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికై సౌత్ జోన్, అఖిల భారత విశ్వవిద్యాలయాలకు నిర్వహించిన పోటీల్లో పాల్గొని సత్తాచాటుతున్నారు. త్వరలో జరిగే అఖిల భారత విశ్వవిద్యాలయాల మధ్య నిర్వహించే పోటీలకు సాధన చేస్తున్నారు. తాము ఎంచుకున్న క్రీడల్లో ప్రావీణ్యం సాధించి జీవితంలో స్థిరపడేందుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు విద్యార్థులు వారి మనోభావాలు న్యూస్‌టుడేతో పంచుకున్నారు.

సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడతా

చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత ఉంటుందని వ్యాయామ గురువులు ప్రోత్సహించేవారు. బేస్‌బాల్ ఆటపై ఉన్న ఆసక్తితో పోటీల్లో పాల్గొని పట్టు సాధించా. అందుకు తగ్గట్టుగా గతేడాది నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యా. రాజస్థాన్‌లో అఖిల భారత విశ్వవిద్యాలయాల మధ్య నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నా. సాఫ్ట్‌బాల్ క్రీడలో మరింత నైపుణ్యం సాధించి యూనివర్సిటీ జట్టు విజయానికి తోడ్పడేలా కసరత్తు చేస్తున్నా. ఎంఎస్సీ కంప్యూటర్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడతా.

- మస్తానరావు, బీఎస్సీ కంప్యూటర్స్, ద్వితీయ ఏడాది

కబడ్డీ అంటే ఇష్టం

చిన్ననాటి నుంచి కబడ్డీ అంటే ఇష్టం. పాఠశాల స్థాయి నుంచి అనేక పోటీల్లో పాల్గొని జట్టు విజయం సాధించేలా కృషి చేశాను. డిగ్రీలో చేరిన తర్వాత కళాశాల తరఫున అంతర యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని మెలకువలు నేర్చుకున్నా. 2024లో నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికై చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ పోటీల్లో పాల్గొన్నాను. త్వరలో జరిగే అఖిల భారత విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు సాధన చేస్తున్నా. చదువు పూర్తైన తర్వాత క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే ధ్యేయం.

- మన్యం భరత్ కుమార్, బీకాం కంప్యూటర్స్, తృతీయ సంవత్సరం

ఎయిర్ ఫోర్స్ టీంలో ఆడాలని

మాది కడప జిల్లా వేంపల్లి నన్ను వ్యాయామ అధ్యాపకుడు బుజ్జిబాబు ఇక్కడి కళాశాలలో చేర్పించారు. ఆయన ప్రోత్సాహంతో నెట్‌బాల్, హ్యాండ్ బాల్ ఆటల్లో పాల్గొంటున్నా. గతేడాది నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచా. 2024లో జైపూర్‌లో నెట్‌బాల్, చెన్నైలో అఖిలభారత యూనివర్సిటీల మధ్య జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్నా. ఎయిర్ ఫోర్స్ టీం హ్యాండ్ బాల్ పోటీల్లో ఆడాలని లక్ష్యం పెట్టుకుని సాధనచేస్తున్నా.

- మురళీకృష్ణ, బీకాం సెకండ్ ఇయర్

క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలి

గతేడాది నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో తృతీయ బహుమతి పొందాను. 2024లో సేలంలో నిర్వహించిన అఖిలభారత విశ్వవిద్యాలయాల పోటీల్లో నాగార్జున యూనివర్సిటీ జట్టులో ఉన్నాను. త్వరలో జరిగే అఖిలభారత విశ్వవిద్యాలయాల మధ్య జరిగే పోటీల్లో పాల్గొనేందుకు పీడీ బుజ్జిబాబు సాధన చేయిస్తున్నారు. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలని లక్ష్యం పెట్టుకున్నా.

- శ్రీమనోహర్, బీఏ, ద్వితీయ ఏడాది

పీఎం ఆదర్శ గ్రామ యోజన పనుల పూర్తికి ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపికైన 56 గ్రామాల్లో తొలి విడతగా మంజూరైన రూ.2.80 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనుల్లో జాప్యం తగదన్నారు. ప్రభుత్వ లేఔట్లలో లబ్ధిదారులు నిర్మించిన గృహ ప్రవేశాలు వేడుక పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వారానికి గ్రామానికి పది చొప్పున మరుగుదొడ్లు కేటాయించి నిర్మించేలా చూడాలని పేర్కొన్నారు. జిల్లాకు మంజూరైన 46 సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలన్నారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సమర్థంగా ఉండాలన్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఎంపీడీవోలు సెలవు తీసుకోవటానికి కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని చెప్పారు. గృహనిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డీఎస్‌డబ్ల్యూవో రాజా దిబోరా, డీఎల్డీవో పద్మ, జీడబ్ల్యూఎస్ జిల్లా సమన్వయకర్త యశ్వంత్ పాల్గొన్నారు.

పీపీపీ పద్ధతిలో ఆసుపత్రుల నిర్మాణంతో పేదలకు మేలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : పీపీపీ పద్ధతిలోనే ఆసుపత్రుల నిర్మాణం వల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు అన్నారు. బాపట్లలో నిర్మాణ దశలో నిలిచిపోయిన ప్రభుత్వ వైద్యకళాశాల ప్రాంగణంలో మంగళవారం భాజపా నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా బంగారుబాబు మాట్లాడుతూ వైకాపా కావాలని కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. వారి పాలనలో ప్రజలకు మేలు చేయకపోగా ప్రజలకు మంచి చేసే సీఎం చంద్రబాబుపై 2021 మే 21న బాపట్ల వైద్యకళాశాలకు భూమిపూజ చేసినట్లు ఆయన గుర్తుచేశారు. ఇక్కడి మాజీ ఎమ్మెల్యే 2023 నాటికి నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. 20శాతం మాత్రమే పని జరిగిందని, నిర్మాణ దారులకు డబ్బులు ఇవ్వకపోవటంతో వారు వదిలేసినట్లు చెప్పారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

యువతలో స్ఫూర్తి నింపేలా ఐక్యత పాదయాత్ర

మాట్లాడుతున్న మై భారత్ ఉప సంచాలకురాలు దేవిరెడ్డి కిరణ్మయి

బాపట్ల, న్యూస్‌టుడే: దేశ ప్రథమ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బాపట్లలో ఈ నెల 13న నిర్వహిస్తున్న ఐక్యత పాదయాత్ర యువతలో స్ఫూర్తి నింపుతుందని మై భారత్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉప సంచాలకురాలు దేవిరెడ్డి కిరణ్మయి అన్నారు. పురపాలక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏక్ భారత్- ఆత్మ నిర్భర్ భారత్ నినాదంతో దేశాన్ని ఏకతాటిపై నిలబెట్టేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. పురపాలక ఉన్నత పాఠశాల నుంచి అంబేడ్కర్ విగ్రహ కూడలి వరకు నిర్వహించే ఐక్యత పాదయాత్రలో విద్యార్థులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో రీల్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తారన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు మాట్లాడుతూ యువశక్తే దేశ బలమన్నారు. భాజపా జిల్లా కార్యదర్శి కేవీ రామకృష్ణ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పర్యాటకాభివృద్ధికి మార్గమేదీ?

గురజాల, న్యూస్‌టుడే

నాగార్జునసాగర్‌తోపాటు పరిసరాల్లో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రాంతం అటు తెలంగాణ, ఇటు ఆంధ్రకు సరిహద్దున ఉంది. నిత్యం సందర్శకులు వస్తున్నారు. సెలవులు, పండగల రోజుల్లో పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. ఇంతటి కీలకమైన పర్యాటక ప్రాంతంపై నిర్లక్ష్యం నెలకొంది. అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా సరైన రవాణా సదుపాయం లేదు. ఆంధ్ర వైపు నాగార్జునసాగర్ జలాశయం, అనుపు, ఎత్తిపోత జలపాతం, మేరిమాత ఆలయం వద్దకు చేరుకోవాలంటే బస్సు సౌకర్యం లేదు. రైలు మార్గం లేదు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మాచర్ల నుంచి సిమెంట్, ఇతర పరికరాలు తరలించేందుకు రైలు మార్గం ఉండేది. నిర్మాణం పూర్తైన తర్వాత ఆ మార్గం నిరుపయోగంగా మారడంతో పట్టాలు చోరీకి గురయ్యాయి. స్థలం ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం గుంటూరు నుంచి మాచర్ల వరకే ప్యాసింజర్ రైలు నడుస్తోంది.

సాగర్‌కు రవాణా సదుపాయం అంతంతే..

22 కి.మీ. రైలు మార్గం నిర్మిస్తే..

అనుపు ప్రాంతంలో బౌద్ధుల నాటి కట్టడాలు

మాచర్ల నుంచి నాగార్జునసాగర్‌కు 22 కిలోమీటర్ల మేర రైలు మార్గం నిర్మిస్తే పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భూసేకరణ గతంలోనే చేశారు. మాచర్ల నుంచి రైలు మార్గాన్ని పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మాచర్ల నుంచి నల్గొండ వరకు రైలు మార్గం ప్రతిపాదన దశల్లో ఉంది. సాగర్ వద్ద సరైన వసతులు లేవు. హోటల్స్, గెస్ట్‌హౌస్‌లు లేకపోవడంతో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు.

సొంత వాహనం ఉంటేనే..

మాచర్ల నుంచి కొత్తపల్లి మీదుగా, కుడికాలువ గట్టుపై నుంచి, సాగర్ వద్ద కొత్త వంతెన నుంచి విజయపురిసౌత్‌కు చేరుకోవాలి. ఆయా మార్గాల్లో కేవలం కొత్తపల్లి మీదుగా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆర్టీసీ బస్సు నడుస్తోంది. మిగతా దారుల్లో వెళ్లాలంటే సొంత వాహనం లేదా ప్రైవేటు వాహనం, ఆటోలే ఆధారం. అనుపు, ఎత్తిపోతల జలపాతం వద్దకు బస్సు సౌకర్యం లేదు.

బాధితులందరికీ పరిహారం అందజేయాలి

చీరాల అర్బన్: మొంథా తుపాను దాటికి నష్టపోయిన బాధితులందరికి తక్షణమే పరిహారం అందించాలని కోరుతూ వైకాపా జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, బాపట్ల, రేపల్లె, చీరాల నియోజకవర్గాల బాధ్యులు కోన రఘుపతి, ఇ.గణేష్, కరణం వెంకటేష్‌లు కలెక్టర్ వినోద్ కుమార్‌కు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నీటి మునిగిన పొలాలు, దెబ్బతిన్న మగ్గాల వివరాలను చీరాల వచ్చిన కేంద్ర బృందానికి అందించాలని కోరారు. వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పొలం బీడువారే.. రైతు క'న్నీ'రే

బల్లికురవ, న్యూస్‌టుడే: నీరందక బీడు బారిన పొలాలు చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని చెన్నుపల్లిలో చెన్నుపల్లి-1, 2 కాలువల కింద సుమారు 700 ఎకరాల ఆయకట్టు ఉంది. దీనిలో సుమారు 500 ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం నీరందక బీడు భూములను తలపిస్తూ, నాట్లు ఎండిపోతున్నాయని రైతులు కంటతడి పెడుతున్నారు. ఇప్పటికే ఎకరాకు సుమారు రూ.12 వేలు ఖర్చు చేసినట్లు కర్షకులు చెబుతున్నారు. పది రోజులుగా నీరు లేక ఎండుముఖం పడుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నీరందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరి పొలం ఇలా..

కుంకలమర్రులో భారీ చోరీ

18.5 సవర్ల బంగారు ఆభరణాలు అపహరణ

ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ మొయిన్, సీఐ రమణయ్య

కుంకలమర్రు(కారంచేడు), న్యూస్‌టుడే: మండలంలోని కుంకలమర్రులో మంగళవారం వేకువజామున చోరీ జరిగింది. కారంచేడు పోలీసుల కథనం మేరకు గ్రామంలో పెద్దబజార్‌కు చెందిన అరవపల్లి కోటేశ్వరరావు కిరాణా షాపు పెట్టుకుని జీవిస్తున్నారు. ఈనెల సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి ద్వారకాతిరుమల వెళ్లి అదే రోజు అర్ధరాత్రి దాటిన తరువాత 1:45 గంటలకు తిరిగి ఇంటికి వచ్చారన్నారు. ఆ సమయంలో లోపలకు వెళ్లే క్రమంలో ఇంటి తాళం పగలగొట్టి ఉండటం, లాకర్‌లో చూడగా బంగారు నగలు కనిపించలేదన్నారు. సుమారు రూ.9.25 లక్షల విలువైన 18.5 సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి, కోటేశ్వరరావు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ వై.వి రమణయ్య, ఎస్సై ఖాదర్‌బాషాలు ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఫోరెన్సిక్ నిపుణులతో వేలిముద్రలు సేకరించారు. మంగళవారం రాత్రి ఘటనా స్థలాన్ని డీఎస్పీ మొయిన్ పరిశీలించి, బాధితులతో మాట్లాడారు. ఇంటి పరిసరాలు పరిశీలించారు. చోరీకి వినియోగించిన వస్తువులను సీజ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దొంగలు తాళాలు పగలగొట్టి చోరీ చేసేందుకు పెట్రోలు, సిరంజ్, సుత్తి, కటింగ్ ప్లేయర్, స్క్రూడ్రైవర్, గునపం వాడారు. వీటిని చూసి స్థానికులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ తరహా దొంగతనాలు ఎక్కువగా సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయని కొందరు గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

దొంగతనానికి వినియోగించిన వస్తువులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

వేటపాలెం, చినగంజాం, న్యూస్‌టుడే: వేటపాలెం, చినగంజాం, సంతారావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా అదనపు వైద్యాధికారి సోమల నాయక్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీబీఎంబీఏ, ఎన్ఎల్ఈపీ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ల్యాబ్‌లో రిజిస్టర్లను పరిశీలించారు. వారంలో ఒకసారి పీహెచ్‌సీ సిబ్బందితో జూమ్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. డాక్టరు సాయి వైష్ణవి, ఆరోగ్య విస్తరణాధికారి జె.సుధాకర్, వైద్య, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు చేయకపోతే నష్టపోతాం

పర్చూరు, బాపట్ల,న్యూస్‌టుడే: నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌ను నల్లబర్లీ పొగాకు రైతుల ప్రతినిధి కొల్లా శ్రీనివాసరావు కోరారు. మంగళవారం కేంద్ర బృంద పర్యటన ముగిసిన అనంతరం కారంచేడు పరిధిలోని కప్పలవాగు వద్ద కలెక్టర్‌ను నల్లబర్లీ సాగుదారులు కలిశారు. వర్షాల కారణంగా మండెలపై ఉన్న పొగాకు తడిచిందని, కొనుగోలు పూర్తిస్థాయిలో చేపట్టకపోతే రైతులు నష్టపోవాల్సి వస్తోందని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రెండో విడత కింద పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రైతులకు రూ.56 కోట్ల మేర నిధులు ఖాతాల్లో జమచేయాల్సి ఉందని కర్షకులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన అక్కడే ఉన్న డిప్యూటీ కలెక్టర్ ఎస్.లవన్నకు మార్క్‌ఫెడ్ డీఎంతో మాట్లాడి వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో రైతుల నుంచి అదనంగా పొగాకు కొనుగోలు కోసం ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించామన్నారు. త్వరలో అనుమతి వస్తుందని కలెక్టర్ తెలిపారు. మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న పొగాకు వివరాలు ప్రత్యేకంగా సేకరించామని, రైతులకు నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు.

సెంట్రింగ్ కర్రలు తీస్తూ ప్రమాదవశాత్తు కూలీ మృతి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: డాబాకు వేసిన శ్లాబు సెంట్రింగ్ కర్రలను ఊడదీస్తూ జారిపడి ఓ కూలి మృతి చెందారు. ఎస్సై సురేష్ అందించిన వివరాల ప్రకారం... ఇంకొల్లు వడ్డెర కాలనీకి చెందిన గుంజి సూర్యనారాయణ (39) భవనాలు సెంట్రింగ్ పనుల కూలీగా చేస్తుంటారు. రోజూ వారీ పనిలో భాగంగా మంగళవారం ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రామంలో ఓ ఇంటి శ్లాబు కర్రలు ఊడదీస్తూ ప్రమాదవశాత్తు జారి పడి, తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలోని ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఇంకొల్లు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. మృతుడికి భార్య సుమాంజలి, 14 ఏళ్ల కుమార్తె వెంకట పద్మావతి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వివరించారు.

ప్రైవేటు కళాశాల బస్సు డ్రైవర్‌పై దాడి

కంకటపాలెం(బాపట్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కంకటపాలెం రోడ్డులో మరుప్రోలువారిపాలెం సామాజిక నీటి పథకం చెరువు సమీపంలో ప్రైవేటు కళాశాల బస్సు డ్రైవర్ కొమ్మినేని అనిల్ చౌదరిపై మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కర్రతో దాడి చేసి గాయపరిచారు. చెరుకూరు వెళ్లేందుకు దారి ఎటూ అంటూ ద్విచక్రవాహనంపై వెళ్తున్న అతడిని వ్యక్తులు ఆపి ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. గాయాలపాలైన బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు. అతడి ఫిర్యాదు మేరకు నిందితులపై బాపట్ల గ్రామీణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు.

అంతర్రాష్ట్ర సరిహద్దులో హైఅలర్ట్

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: దిల్లీలో బాంబు పేలుడు నేపథ్యంలో నాగార్జునసాగర్ అంతర రాష్ట్ర సరిహద్దులో మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీజ్ బాషా, విజయపురిసౌత్ ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం నిఘా పెట్టారు. వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టు పరిధిలో డ్రోన్ కెమెరాతో పరిశీలన జరిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే తమకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

వసతిగృహ విద్యార్థులకు స్వల్ప అస్వస్థత

నగరంపాలెం, న్యూస్‌టుడే: గుంటూరు లాడ్జి సెంటర్‌లోని బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంలో ఆహారం తిన్న ఓ విద్యార్థి వాంతులు చేసుకోవడంతో పక్కనే ఉన్న ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థి సాయం చేసేందుకు వెళ్లగా.. ఆ విద్యార్థి అస్వస్థతకు గురికావడంతో ఇద్దరినీ మంగళవారం జీజీహెచ్‌కు తరలించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యులు పరీక్షించి.. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో తిరిగి వసతి గృహాలకు పంపించారు. వసతి గృహంలో భోజనం చేస్తున్న సమయంలో విద్యార్థికి బల్లి ఆకారంలో ఏదో కనిపించిందన్నాడని, దీంతో అతడు వాంతులు చేసుకోవడంతో ఆసుపత్రికి తరలించినట్లు సహచర విద్యార్థులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుట లేదు

ఎర్రిబోయిన నాగేశ్వరరావు
మక్కెనవారిపాలెం గ్రామం సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా.
వయస్సు: 60 సంవత్సరాలు
పై ఫోటోలోని వ్యక్తి ది: 04-09-2025 నుంచి కనబడుటలేదు వీరి భార్య ఆరోగ్య పరిస్థితి విషమంగా వుంది. వీరి యొక్క ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
సం॥ 9959184248, 9346486248, 8897190197, 9966901792

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూప్, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబీకేర్‌కు పర్మర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

REAL ESTATE

FLAT FOR SALE

BRUNDAVAN GARDENS

2 BHK for Sale near NTR stadium, Main Road. 820 Sft, UDS 39 Sq.Yds, 1 Car parking. Call owner at: 8499012140.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

Wanted Accountant with min 5 years exp and Good Knowledge in Tally Prime and Inventory, MS Office needed. 77998 11160.

Wanted Sales Officer for Oxyrich PDW Bottles Guntur, Tenali, 2-5 yrs of Beverage/FMCG. ✆ : 99632 44411.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్ : 94907 06437.

DSA ఏజెన్సీ గుంటూరు నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99489 35789, 80081 00872.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర: ఫోన్ నెంబర్: 89784 80429.

WANTED
CRDA & RERA అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మటానికి అనుభవం కలిగిన మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. బెస్ట్ కమీషన్ + స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.
CALIBER INFRA, GUNTUR ✆ 7799751199

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 111, రిటైల్ ధర - 138, చికెన్ విత్‌స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 132, 142 చికెన్ విత్ స్కిన్ - 230 చికెన్ స్కిన్‌లెస్ - 240.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వెల్లటూరు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే : వెల్లటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బిర్సా ముండా జయంతి నిర్వహించారు. విద్యార్థినులు గిరిజనుల వేషాలతో చేసిన నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు వి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం పోరాడిన ముండా సేవలు మరువలేనివని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం నేడు

రాజోలు (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: రాజోలులో ఈనెల 12న ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గూడవల్లి పశువైద్యురాలు జోత్స్న మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మొదలవుతుందని ఆమె తెలిపారు. మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

17 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కావూరు (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌కు గాను ఈ నెల 17 నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనుందని మండల వ్యవసాయాధికారి ఫరూక్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కావూరు, ఆరుంబాక వద్ద ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. కనగాల, గూడవల్లి, నడింపల్లి, రాంబొట్లపాలెం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోళ్లు మొదలవుతాయన్నారు. మద్దతు ధర కోసం రైతులు ప్రమాణాలను పాటించాలని సూచించారు. వివరాలకు ఆయా రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌ఛైర్మన్ మండవ తాతాజీ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలతో పల్లెల అభివృద్ధి

నిజాంపట్నం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలతో పల్లెలు అభివృద్ధి చెందుతాయని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. మండల కేంద్రం నిజాంపట్నంలో మంగళవారం ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ పార్క్ భూమి పూజలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ మందిరం వద్ద తెరపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని అధికారులు, నేతలతో కలిసి ఆమె వీక్షించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, తెదేపా నేత అనగాని శివప్రసాద్, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఆర్డీవో రామలక్ష్మి, రామకృష్ణ, శివప్రసాద్ తదితరులు

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: అంకితభావంతో ప్రజలకు సేవలందించిన అధికారులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని వక్తలు అన్నారు. రేపల్లె శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆకురాతి రామచంద్రరావు కమిషనర్‌గా పదోన్నతి పొంది రాజాం వెళ్తున్న సందర్భంగా స్థానిక సీతారామ యోగిని కల్యాణ మండపంలో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. పూలమాలలు, శాలువలు బహూకరించి సత్కరించారు. కమిషనర్ సాంబశివరావు, ఏఐటీయూసీ నేతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వాణిశ్రీ, శ్రీనివాసరావు, బిక్షాలు, సుబ్రహ్మణ్యం, మొహిద్దీన్, సుదర్శన్, కిశోర్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతతో పారిశుద్ధ్య కార్మికులు

అక్రమ లేఔట్‌లో నిర్మాణాలు ధ్వంసం

కొల్లూరు, న్యూస్‌టుడే: ఎటువంటి అనుమతులు లేకుండా కొల్లూరు శివారులో బొద్దులూరుపాడు రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన అక్రమ లేఔట్‌లోని నిర్మాణాలను మంగళవారం సీఆర్‌డీఏ అధికారులు జేసీబీ సహాయంతో ధ్వంసం చేశారు. అనధికారికంగా 2.95 ఎకరాల్లో లేఔట్ ఏర్పాటు చేసి అందులో ఇళ్ల ప్లాట్లు, సరిహద్దు రాళ్లు, అంతర్గత రహదారులను ఏర్పాటు చేసినట్లు గుర్తించిన అధికారులు ఈ చర్యలు చేపట్టారు. నిర్ణీత రుసుం చెల్లించి, అవసరమైన అనుమతులు పొందిన అనంతరం లేఔట్ నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులు తెలిపారు. తెనాలి జోన్ సీఆర్‌డీఏ అధికారులు సుబ్బారావు, వెంకటేష్, స్టాలిన్, పంచాయతీ కార్యదర్శి శంకర్రావు పాల్గొన్నారు.

సరిహద్దు రాళ్లు తొలగిస్తున్న జేసీబీ

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించండి

వెదుళ్లపల్లి (బాపట్ల టౌన్) న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయాలని రూరల్ సీఐ హరికృష్ణ అన్నారు. మంగళవారం వెదుళ్లపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. పరిమితి వేగంతో వాహనాలు నడపాలన్నారు. యువత మద్యం తాగి, చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్సై భాగ్యరాజు సిబ్బంది ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ హరికృష్ణ

ఘనంగా శ్రీనివాస కల్యాణం

కల్యాణానికి తరలివస్తున్న మహిళలు

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం శ్రీనివాస కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేమూరి శ్రీనివాసరావు, కొత్త దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, గ్రంధి శ్రీనివాసరావు దంపతులు కల్యాణం జరిపించారు. కార్తిక మాసం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఆర్యవైశ్య కల్యాణ మండపం కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

హనుమాన్ చాలీసా పారాయణం

తుమ్మలపాలెం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని తుమ్మలపాలెం పంచాయతీ పరిధి, పులిగడ్డవారి పాలెంలోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద కార్తిక మాసం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. మంగళవారం ఆలయం వద్ద స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ చేశారు.



పూజలందుకున్న అభయాంజనేయస్వామి

సెల్‌ఫోన్‌తో కంటి సమస్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎక్కువగా సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు చూస్తే కంటిపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని షణ్ముక నేత్రాలయ వైద్యుడు కె.వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని అక్షర విద్యాభవన్‌లో షణ్ముక నేత్రాలయ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

వరిలో సుడి దోమను నివారించాలి

అమృతలూరు, న్యూస్‌టుడే: వరిపైరులో సుడిదోమ అధికంగా వ్యాపిస్తోందని ఏవో భరత్‌కుమార్ అన్నారు. అమృతలూరు, పాంచాళవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగిన సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పాలు పోసుకుని గింజలు గట్టిపడే దశలో ఉందని సుడి దోమను నివారించకుంటే నష్టం వాటిల్లుతుందని రైతులు గమనించాలని సూచించారు. నివారణకు ఇమిడా క్లోప్రేడ్ లేదా పైమెట్రిజోన్ 0.6గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

రోడ్డు నిర్మాణం ఎప్పుడో?

కనగాల యాదవపాలెం నుంచి జాతీయ రహదారి బైపాస్‌ను కలిపే 180 మీటర్ల మట్టి రోడ్డును రూ.40 లక్షలతో సీసీ రహదారిగా అభివృద్ధి పరచాల్సి ఉంది. పనుల్లో భాగంగా రోడ్డుకు ఒక పక్కన ఉన్న చెరువు వైపు రిటైనింగ్ వాల్ పనులు మొదలు పెట్టి ఇటీవల పూర్తిచేశారు. సీసీ రహదారి పనులు మొదలు కావాల్సి ఉంది. చెరువు పక్కనే ఏర్పాటు చేసిన గోడకు అప్రోచ్‌గా మట్టితో లెవలింగ్ చేయాల్సి ఉందని, వ్యవసాయ పనులు పూర్తైతే మట్టి తోలే అవకాశం ఉందని, డిసెంబర్‌లో పనులు మొదలు పెడతామని ఎంపీడీవో సభాని తెలిపారు. పనులు త్వరగా పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కనగాల (చెరుకుపల్లి గ్రామీణ)**

మలుపులో జాగ్రత్త సుమా

మండలంలో రహదారులు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటితోపాటు రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చందోలు నుంచి భవనంవారిపాలెం వెళ్లే ప్రధాన రహదారికి చోడిపాలెం మలుపు వద్ద పిచ్చి మొక్కలు పెరిగి ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా పోతున్నాయి. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి అభివృద్ధి పనులతో పాటు, మలుపుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే చందోలు(పిట్టలవానిపాలెం)**

రక్షణ గోడలు లేక ప్రమాదాలు

రేపల్లె- బాపట్ల ఆర్అండ్‌బీ రహదారి పెదమట్లపూడి అడ్డరోడ్డు సమీపంలో కొమరవోలు పంట కాలువపై నిర్మించిన వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేవు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటాయని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఆర్టీసీ బస్సులు, పాఠశాలలకు చెందిన వాహనాలు, లారీలు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు నిర్వహించే రహదారిలోని వంతెనకు కనీసం మరమ్మతులు నిర్వహించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక రైతులు తాటి బొంతలను కాలువపై రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నగరం

జనరల్ నోటీసు

మహారాజశ్రీ రేపల్లె (సీనియర్ డివిజన్) సివిల్ జడ్జి వారి కోర్టులో

CREDITOR I.P.No:13/2025

బిట్వీన్: మునిపల్లి వాసుకిరణ్ ... పిటీషనర్

ఎదిరి

1.దూబా పద్మా, 2.జానం లక్ష్మీ కామేశవరరావు, 3.ఆఫీషియల్ రిసివర్, గుంటూరు.

... రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్లో, పిటిషనర్‌కు 1వ రెస్పాండెంట్ అప్పు బాకీ తీర్చకుండా ఎగవేయుటకు, తన పేరున వున్న ఖాళీ నివేశన స్థలం 2వ రెస్పాండెంట్ పేరున విక్రయ దస్తావేజు ద్వారా రిజిష్టరు చేసినందున, పిటిషనరు 1,2 రెస్పాండెంట్లు పై (CREDITOR I.P.) అనగా పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, అందుపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల ది.28-11-2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరుబడి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును అని ఇందుమూలముగా యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయుటమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది: 28-11-2025

ఎ.వి.ఎల్.ఎన్.శర్మ, పిటిషనర్ తరపు న్యాయవాది

రేపల్లె. సెల్: 93921 26938.

అభివృద్ధి జాడలేక.. అవస్థలు తీరక

కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: తీరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీలు వందల సంఖ్యలో ఉన్నాయి. కానీ ఎక్కడా పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లేవు. ఆయా కాలనీల్లో అంతర్గత రహదారులు, తాగునీరు, రోడ్ల అభివృద్ధిని పాలకులు, అధికారులు విస్మరించారు. దీంతో దశాబ్దాలుగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు మారిన ప్రతిసారి తమ కాలనీకి మంచి రోజులు వస్తాయని ఎదురు చూడటం తప్ప అభివృద్ధి జరగడం లేదని వాపోతున్నారు.

తీరంలో మండలాలు	– 12
పంచాయతీలు	– 190
ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార కాలనీలు	– 590
ఆయా కాలనీల్లో మొత్తం జనాభా	– దాదాపు 2.95 లక్షల మంది
రోడ్డు సౌకర్యం లేనివి	– 380
అతర్గత రోడ్లు లేనివి	– 410

❖ ఆరేళ్లుగా నిర్లక్ష్యమే

మండలంలోని గుళ్లపల్లికి ఉత్తరంగా కి.మీ దూరంలోని ఎస్టీ కాలనీకి వెళ్లాలంటే బురదమయంగా మారిన రోడ్డే దిక్కు. 2019లో ఈ మట్టి రోడ్డును ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ రూ.44లక్షల వ్యయంతో మెటల్ రోడ్డుగా అభివృద్ధి చేయించారు. తర్వాత తారు వేయాల్సి ఉండగా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ఆ దారి అధ్వానంగా మారింది. కాలనీలో ఉన్న రెండు మట్టి రోడ్లలో ఒకదానికి 2018-19లో సీసీ రహదారిగా అభివృద్ధి పరిచేందుకు అప్పటి తెదేపా హయాంలో శంకుస్థాపన చేశారు. కానీ తరువాత పాలకులు పట్టించుకోలేదు. కాలనీ నల్లరేగడి భూమిలో ఏర్పాటు కావడంతో ఇక్కడి రోడ్లు పూర్తిగా నల్లమట్టితో ఉన్నాయి. వానలకు తడిస్తే బురదగా మారి కాళ్లకు, బైక్‌లకు, వాహనాలకు మట్టి చుట్టుకుని ముందుకు కదలనీయడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు.

❖ ప్రతిపాదనలు పంపాం

మండలంలోని ఆయా కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి పంపాం. వచ్చే ఏడాది మార్చి తరువాత నిధులు, అనుమతులు వచ్చే అవకాశం ఉంది. నిధుల విడుదల బట్టి కాలనీల్లో అభివృద్ధి పనులను చేపడతాం. **- షేక్ మహబూబ్ సుభాని, ఎంపీడీవో, చెరుకుపల్లి**

కర్లపాలెం మండలంలో ఇలా..

కర్లపాలెం మండలంలోని కర్లపాలెం, చింతాయపాలెం, నక్కలవారిపాలెం, గణపవరంలోని సుమారు రెండు వేల ఎకరాల్లో మురుగు పోయే నడిమి మురుగు కాలువకు ఐదేళ్ల నుంచి మరమ్మతులు చేయకపోవడంతో జమ్ము, గుర్రపుడెక్కతో నిండింది. గత ఖరీఫ్‌లో కురిసిన వర్షాలకు మురుగు పోక రైతులు నష్టపోయారు. మొంథా తుపాను వల్ల పొలాల్లో నీరు నిలిచాయి. ఈ విషయమై ఏఈ పాండురంగారావు మాట్లాడుతూ మురుగు కాలువలో గుర్రపుడెక్క, తూటికాడ తొలగించి, తాత్కాలిక మరమ్మతుల చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.

ఫిల్టర్ బెడ్‌లో పిచ్చిచెట్లు తొలగించండి

మండల పరిధిలోని జమ్ములపాలెంలో తాగునీటి ఫిల్టర్ బెడ్‌లో పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా ఉంది. చెరువులో తామర ఆకులు, నాచు ఫిల్టర్ బెడ్‌లో పిచ్చిమొక్కలు ఉండటంతో కుళాయి నీరు పచ్చగా ఉండి వాసన వస్తున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. చెరువు, ఫిల్టర్ బెడ్‌లోని వాటిని తొలగించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జమ్ములపాలెం (బాపట్ల టౌన్)**

అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు కళ్లెం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా సైబర్ నేరాలకు కళ్లెం వేసేలా చైతన్య పరచాలని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్‌క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ డిజిటల్ ఫోరెన్సిక్‌పై సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల కార్యశాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. కార్యశాల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యశాల ద్వారా విద్యార్థులు సైబర్ భద్రతలో నిపుణులుగా ఎదగాలన్నారు. బీఈఎస్ ఉపాధ్యక్షుడు పారేపల్లి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీఈఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్

పుస్తకావిష్కరణ

నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయస్థాయిలో పుస్తక ప్రచురణ చేయడం అభినందనీయమని వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి అన్నారు. కళాశాల అధ్యాపకుడు ప్రసన్న బాబు రచించిన ఎసెన్సియల్ ఆర్గానిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ పుస్తకాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ, కళాశాల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రసన్న బాబును ఘనంగా సత్కరించారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్ బుచ్చియ చౌదరి పక్కన అధ్యాపకులు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

రేపల్లె బ్రాంచ్ (00911), రేపల్లె, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:

ఋణగ్రహీత : శ్రీ మోర్ల జగదీష్, తండ్రి: ఉమామహేశ్వరరావు, డి.నెం.5-29-87/7, లంబాడీ కాలనీ, వార్డ్ నెం. 23, ఉమామహేశ్వర నిలయం, రైల్వేస్టేషన్, రేపల్లె, గుంటూరు జిల్లా-522265.

HTL అకౌంట్ నెం. 38219597701 & 38219604471

డియర్ సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **భారతీయ స్టేట్ బ్యాంక్, రేపల్లె బ్రాంచ్, బాపట్ల జిల్లా** యొక్క అధీకృత అధికారి **తేది.16.07.2025 న (డిమాండ్ నోటీసును తేది.21.07.2025 న ఈనాడు & ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది)** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.16.07.2025 నాటికి రూ. 18,54,927/- (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 22.09.2025 న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.25.09.2025 న ఇంగ్లీష్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) మరియు తెలుగు (ఈనాడు) దినపత్రికలలో** రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది. 16.07.2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు "అక్కడ ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏది ఉన్నదో అదే" ప్రాతిపదికన బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, రేపల్లె మున్సిపల్ ఏరియా, రేపల్లె, లంబాడి కాలనీ, డి.నెం. 5-29-87/6 & సర్వే నెం. 41/5A లో 145.2 చ॥గ॥ల స్థలంలో నిర్మాణపు (గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు & రెండవ అంతస్తు తో ఆర్‌సిసి రూఫు బిల్డింగ్ మరియు యావత్తు ఆస్తి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5548/2011. తేది: 10.10.2011 ప్రకారం శ్రీ మోర్ల జగదీష్, తండ్రి: (లేటు) ఉమామహేశ్వరరావు గారికి చెందిన ఆస్తి. హద్దులు: **తూర్పు:** వడమటి బసవవెంకటేశ్వరమ్మ యొక్క ఆస్తి, **దక్షిణం:** మోర్ల వేణుగోపాల్ యొక్క ఆస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** జన్నవీర వెంకటమోహనరావు యొక్క మిగిలిన స్థలం (అమ్మకందారు).

తేది : 10.11.2025 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం: రేపల్లె — భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించండి.. ఆదుకోండి

ఎమ్మెల్యే ఏలూరి లేఖను కేంద్ర బృందానికి అందజేసిన నేతలు

లేఖను చూస్తున్న కేంద్ర బృంద సభ్యురాలు పౌసుమీ బసు, పక్కన కలెక్టర్ వినోద్‌కుమార్

పర్చూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వరద ముంపునకు గురై పంట పొలాలు, కాలువలు, రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాసిన లేఖను మంగళవారం కేంద్ర బృంద సభ్యులకు తెదేపా నాయకులు అందజేశారు. కారంచేడు పరిధిలోని కప్పలవాగును పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృంద సభ్యురాలు, కేంద్రహోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ పౌసుమీ బసుకు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కారుమంచి వెంకట కృష్ణారావు, షేక్ షంషుద్దీన్, ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, వైస్‌ఛైర్మన్ శంకరశెట్టి చిరంజీవిలు అందజేశారు. కృష్ణా పశ్చిమడెల్టాలోని కొమ్మమూరు కాలువ పరిధిలో లక్షలాది ఎకరాలు సాగవుతున్నాయని, వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయని తెలిపారు. వరద ముంచెత్తడంతో నియోజకవర్గంలోని వరి, పత్తి, మినుము, మిరప రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయకపోతే రైతులు రబీ పంటను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కొమ్మమూరు కాలువకు, పోతుకట్ల-సాకివాగు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. నియోజకవర్గాన్ని తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించి కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించి, వందశాతం పంట నష్టపరిహారాన్ని అందించేలా కేంద్రబృంద సభ్యులను కోరుతూ లేఖలో ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారని నాయకులు వివరించారు.

రాతి ముఖమండప నిర్మాణానికి విరాళం

విరాళం అందిస్తున్న ట్రస్టీ దంపతులు, కుటుంబ సభ్యులు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి రాతి ముఖమండపం నిర్మాణానికి ట్రస్టీ ధూళిపాళ్ల వెంకటరత్నం-నాగేశ్వరరావు దంపతులు రూ.1,01,116 విరాళం అందించారు. ఆ మేరకు కమిషనర్ మదమంచి తిమ్మానాయుడు తగు రసీదు అందించారు. దాత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు శేషవస్త్రం అందించి, ఆశీర్వదించారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీ సుధాకర్, ట్రస్టీ నూతి ప్రసాద్, వెంకటరత్నం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆజాద్ చిత్రపటానికి నివాళులు

అద్దంకి, సంతమాగులూరు, మార్టూరు, న్యూస్‌టుడే: భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని శింగరకొండలోని కేబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఆజాద్ విద్యాభివృద్ధికి కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మజారాణి ఆధ్వర్యంలో ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.మోహనరావు మాట్లాడారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

★ అద్దంకి పట్టణ తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరీముల్లాతో పాటు మైనార్టీ నేతలు హాజరయ్యారు. జబ్బార్, కరీముల్లా, మొహిద్దీన్, మాలిక్, రసూల్, వలి, అహ్మద్, ఖాసిం పాల్గొన్నారు. ★ సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథపాలకుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ★ మార్టూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి తెదేపా నేతలు నివాళులర్పించారు.

మార్టూరు: మాట్లాడుతున్న తెదేపా నేత

భారీ రక్షిత నీటి పథకం పూర్తయ్యేనా?

అద్దంకి, న్యూస్‌టుడే

ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిధులతో చేపట్టిన భారీ రక్షిత మంచినీటి పథకం నత్తనడకన కొనసాగుతోంది. రివర్స్ టెండరింగ్ ప్రభావంతో పనుల్లో తీవ్రజాప్యం, గుత్తేదారుకు బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడం వంటి కారణాలతో ఐదేళ్ల పాటు పథకం కొనసాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పాత గుత్తేదారు చేసిన సుమారు రూ.20 కోట్ల పనుల బిల్లులు చెల్లించారు. పథకం పూర్తి అయ్యేందుకు అదనంగా మరో రూ.100 కోట్లతో టెండర్లు పిలిచారు. ప్రస్తుతం టెండరు దశ దాటి పనులు నిర్వహించేందుకు గుత్తేదారు సిద్ధమవుతున్నారు.

అద్దంకి పురపాలక సంఘంలో 50732 మంది జనాభా ఉన్నారు. వీరికి రక్షిత మంచి నీటి సరఫరా కోసం గుండ్లకమ్మ నదిలో ఊటబావులు తవ్వి, పైపులైన్ ద్వారా వచ్చిన నీటిని ట్యాంక్‌ల వద్ద శుద్ధి చేసి, ప్రజలకు కుళాయిల ద్వారా నీటిని అందిస్తారు. 11 వేల గృహాలు ఉండగా ఇందులో సుమారు నాలుగు వేల కుళాయిలు మాత్రమే ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయం ట్యాంక్(తొలగించారు) పరిధిలో ప్రజలకు గుండ్లకమ్మ నీటిని నేరుగా కుళాయిల ద్వారా ప్రతిరోజూ 10 లక్షల లీటర్లు ఇస్తున్నారు. కాకానిపాలెం, రామ్‌నగర్‌లోని ట్యాంక్‌ల ద్వారా 17.5 లక్షల లీటర్ల నీరు అందుతోంది. ప్రస్తుతం రెండు పూటలా 27.5 లక్షల లీటర్ల నీరు మాత్రమే పురవాసులకు అందుతుంది. 50732 మంది జనాభాకు ఒక్కొక్కరికి 135 లీటర్ల చొప్పున 68.48 లక్షల లీటర్ల నీరు ఇవ్వాలి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మించిన పథకం ట్యాంకు

ఆశతో ప్రజల ఎదురుచూపులు

ఈ పథకం రాబోయే 30 ఏళ్లకు పెరిగే జనాభాను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాకానిపాలెం, రామ్‌నగర్ ట్యాంక్‌లతో పాటు నిర్మాణాలు పూర్తయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్సెస్సీ కాలనీ, ఏఎంసీ ఆవరణలోని మూడు ట్యాంక్‌లతో పాటు ఎన్టీఆర్ నగర్, మరో ప్రదేశం వద్ద ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు నిర్మించాలి. మొత్తం ఏడు ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల ద్వారా రోజుకు రూ.1.20 కోట్ల లీటర్ల నీటిని పట్టణ ప్రజలకు అందించాలనేది లక్ష్యం. వీటిని అందుకోవాలంటే గుత్తేదారు వేగంగా నిర్మాణాలు పూర్తి చేయాలి. పైపులైన్లు 20 శాతం పూర్తయ్యాయి. మొత్తం మీద రెండేళ్లలో భారీ రక్షిత మంచినీటి పథకం పూర్తి అవుతుందనే ఆశతో పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

మంచి, చెడు స్పర్శలపై అప్రమత్తంగా ఉండాలి

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: బాలికలు ముఖ్యంగా మంచి, చెడు స్పర్శలపై అప్రమత్తంగా ఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు అన్నారు. ఆమోదగిరిపట్నం ఎంపీపీ, ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. శక్తి యాప్‌తో కలిగే ఉపయోగాలు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.శేఖరరావు, కానిస్టేబుళ్లు సుబ్బారావు, మధుబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ పాల్గొన్నారు.

శక్తి యాప్, సైబర్ నేరాల కరపత్రాలు ప్రదర్శిస్తున్న పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

13న జాతీయ లోక్ అదాలత్

అద్దంకి, న్యూస్‌టుడే: స్థానిక కోర్టు భవనాల సముదాయం వద్ద ఈనెల 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి/మండల న్యాయసేవా కార సంస్థ ఛైర్మన్ డి.నాగవెంకటలక్ష్మి తెలిపారు. రాజీ చేయదగిన అన్ని క్రిమినల్, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్, కుటుంబ, ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరిస్తారని చెప్పారు.

నేడు గృహ ప్రవేశం

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజీవ్ కాలనీ వద్ద బుధవారం గృహనిర్మాణ సంస్థ ద్వారా నిర్మించిన ఇళ్లకు గృహ ప్రవేశం జరుగుతుందని పురపాలక కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. నూతన గృహాల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారని చెప్పారు.

రొంపేరు కాలువ గట్టుపై నడవలేం!

కాలువ తూర్పు గట్టంతా ఇలా..

చినగంజాంలోని రొంపేరు కాలువ తూర్పు వైపు గట్టు గుంతలమయంగా, ముళ్ల చెట్లతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. 216 జాతీయ రహదారి నుంచి చినగంజాం ఎత్తిపోతల పథకం వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల పరిధిలో కాలువ గట్టు అధ్వానంగా తయారైంది. నడిచి వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పడంలేదు. అధికారులు గట్టును పరిశీలించి గుంతలు పూడ్చి, ముళ్ల చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- చినగంజాం, న్యూస్‌టుడే**

మొక్కజొన్నల నూర్పిళ్లు ప్రారంభం

శింగరకొండపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: మొక్కజొన్నల నూర్పిళ్లు ప్రారంభమయ్యాయి. మరోవైపు వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 3125 ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు. ఇప్పటికే తుపానుకు నేలకొరిగిన మొక్కజొన్నను యంత్రాలతో నూర్పిళ్లు చేపట్టారు. అయినా కొన్ని కంకులు పొలంలో ఉండిపోవడంతో కూలీలతో ఏరిస్తున్నారు. ఎకరాకు రూ.40 వేలు ఖర్చయిందని, తుపాను కారణంగా దిగుబడులు తగ్గినట్లు రైతు ఎర్రిబోయిన గురవయ్య తెలిపారు. యంత్రాలతో నూర్పిడికి ఎకరాకు రూ.3,500, పడిపోయిన మొక్కల్ని లేపేందుకు మరో రూ.3,500 వెరసి రూ.7వేలు అవుతుందని చెబుతున్నారు. మార్కెట్‌లో మొక్కజొన్నల ధర సరాసరి రూ.రెండు వేలకు మించకపోవడంతో నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వాపోతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొండాయపాలెంలో చాలాచోట్ల వీధి దీపాలు లేవు. రాత్రి వేళలో చీకటిమయంగా ఉంది. **- గ్రామస్థులు**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. వెంటనే వీధి దీపాలు అమర్చుతాం. **-సుబ్రాహ్మణ్యం, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి** – బల్లికురవ, న్యూస్‌టుడే

చెత్తాచెదారం తొలగింపు

స్పందనకు వందనం

చెరుకూరు(పర్చూరు), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపాలెం-చెరుకూరు రహదారిలో చెత్తాచెదారం పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై ఈనెల 9న 'చెత్త కేంద్రానికి చేరేదెలా?' అనే శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మంగళవారం పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించారు. చెత్తాచెదారం తొలగించి సంపద కేంద్రానికి తరలించారు. ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఈ ప్రాంతంలో చెత్త వేయవద్దని సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేటపాలెం, న్యూస్‌టుడే: ఓరుగంటిరెడ్డి వీధి నుంచి మార్కెట్ వరకు ఉన్న మురుగు కాలువలో చెత్త పేరుకుపోయింది. పారుదల లోపించి దుర్వాసన వస్తోందని ఆ ప్రాంతవాసులు 'మేమున్నాం-మీకు తోడుగా' దృష్టికి సోమవారం తీసుకొచ్చారు. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర మంగళవారం పారిశుద్ధ్య సిబ్బందిని పంపి, అక్కడ శుభ్రం చేయించారు.

ధేనువకొండ చెరువు కట్ట విస్తరణ

ధేనువకొండ చెరువు కట్ట విస్తరణతో విశాలమైన రహదారి ఏర్పడింది. కొన్నేళ్లుగా చెరువు కట్ట విస్తరణ, అభివృద్ధి గురించి పట్టించుకున్న వారు లేరు. ఆర్టీసీ బస్సు ప్రయాణానికి వీల్లేని పరిస్థితి. గ్రామస్థుల కోరిక మేరకు పంచాయతీ పాలక మండలి, సిబ్బంది ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈనేపథ్యంలో వారం రోజులుగా చెరువు కట్టపై చిల్లచెట్లను తొలగించారు. ఎత్తు పల్లాలను కొండమట్టితో చదును చేశారు. సుమారు 15 అడుగుల వెడల్పుతో రోడ్డు ఏర్పడటంతో వాహన చోదకులకు ఆటంకాలు తొలగాయి. **- ధేనువకొండ (అద్దంకి) న్యూస్‌టుడే**

అనుమానితుల సమాచారం ఇవ్వండి

ఇంకొల్లు బస్టాండ్‌లో ఓ వ్యక్తి బ్యాగ్‌ను పరిశీలిస్తున్న సీఐ రమణయ్య, సిబ్బంది

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు ప్రాంతంలో అనుమానిత వ్యక్తులు కన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ వైవీ రమణయ్య అన్నారు. స్థానిక బస్టాండ్‌లో మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొందరి లగేజిలను పరిశీలించారు. సినిమా థియేటర్, పెట్రోల్ బంకుల వద్ద కార్లను తనిఖీ చేశారు. ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న స్త్రీ నిధి మేనేజర్ నాగశంకర్

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యులు స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ నిధి మేనేజర్ నాగశంకర్ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ఏపీఎం సీహెచ్.కోటేశ్వరరావు అధ్యక్షతన వీవోఏలతో సమావేశం నిర్వహించారు. సీసీలు సల్మాన్, చంద్ర, సురేష్ పాల్గొన్నారు.

ప్రజానీకానికి ప్రభుత్వ సాయం

అద్దంకి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఇబ్బంది పడిన ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వం సాయం అందించింది. తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని గుర్తించి అప్పట్లో వసతి, భోజన సదుపాయం కల్పించారు. ఇలాంటి వారికి తాజాగా నిత్యావసర సరకులు, వారి బ్యాంక్ ఖాతాకు నగదు అందిస్తుందని, ఆ మేరకు వివరాలను తహసీల్దార్ జీ.శ్రీచరణ్ తెలిపారు. ★ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న 70 మందికి గాను 65 మందికి 25 కిలోల బియ్యం, పంచదార, కందిపప్పు, పామాయిల్, బంగాళాదుంప, ఉల్లిపాయలు కిలో చొప్పున సమకూర్చారు. వీరి బ్యాంక్ ఖాతాకు ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున నగదు అందించనున్నట్లు తహసీల్దార్ శ్రీచరణ్ తెలిపారు.

★ 18 మంది చేనేతలకు సాయం అందించింది. కలవకూరులో 14, అద్దంకిలోని నాలుగు కుటుంబాలకు కలిపి 50 కిలోల బియ్యం, మిగిలిన ఐదు రకాల నిత్యావసరాలు అందించారు.

★ 112 మంది మత్స్యకారులకు ఇదే తరహాలో సాయం అందించారు. 50 కిలోల బియ్యం, ఐదు రకాల నిత్యావసరాలు అందజేశారు.

జీతం ఇక్కడ... విధులు అక్కడ!

ఇదీ వేటపాలెం తహసీల్దార్ కార్యాలయంలో పరిస్థితి

తహసీల్దార్ కార్యాలయం

వేటపాలెం, న్యూస్‌టుడే: రెవెన్యూ కార్యాలయం అంటే నిత్యం అనేక మంది తమ సమస్యలకు సంబంధించిన వినతులు అందజేస్తుంటారు. వీటికి కావాల్సిన అన్ని రకాల దస్త్రాలను అందుబాటులో ఉంచుకోవాలి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రధాన పోస్టుల్లో ఉండే ఉద్యోగులు డిప్యూటేషన్లపై ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. దీంతో ఇక్కడ విధులు నిర్వహించే వారి సంఖ్య తక్కువగా ఉండటంతో సమస్య ఏర్పడుతోంది. కొన్నాళ్ల క్రితం ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ నిజాంపట్నంకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఆయన అక్కడ నుంచి అద్దంకి ఎన్‌ఫోర్సుమెంట్ డీటీగా పనిచేస్తున్నారు. నాలుగు నెలలుగా ఈ పోస్టు ఖాళీగానే ఉంది. ఇక రీసర్వే డీటీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కలెక్టరేట్‌లో చాలాకాలంగా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఒక్క జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు. దీనివల్ల కార్యాలయంలో ఏ ఫైలు పూర్తి కావాలన్నా రోజుల తరబడి ఆలస్యం అవుతోంది. ఫలితంగా సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయి. ఇవి కాకుండా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జరుగుతోంది. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఇతరత్రా సమస్యల కోసం ప్రజలు నిత్యం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే ఉద్యోగులను వెనక్కి రప్పించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

రాష్ట్రస్థాయి పోటీల్లో పతకం

క్రీడాకారిణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు శ్రీకాకుళం జిల్లా పలాసలో జరగ్గా తమ విద్యార్థిని ఎల్.వైష్ణవి లాంగ్ జంప్‌లో తృతీయస్థానంతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నట్లు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సరోజిని తెలిపారు. మంగళవారం జరిగిన అభినందన సభలో బాలికను వ్యాయామోపాధ్యాయులు దేవభిక్షం, శ్రావణి, స్టాఫ్ సెక్రటరీ సోమశేఖర్, వేణుగోపాల్, సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రసన్నాంజనేయుడికి భక్తుల పూజలు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం భక్తులు విశేష పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్రం 'రెరా' అధికారి, పూర్వపు అద్దంకి ఎక్సైజ్ సీఐ ఎన్.తిరుపతయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వదించగా, పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్‌రావు సత్కరించి, స్వామి వారి శేషవస్త్రం సమర్పించారు. ధ్వజ స్తంభం వద్ద మహిళా భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు.

నిదానంగా వాహనాలు నడపాలి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: వాహనాలను నిదానంగా నడిపితే ప్రమాదాలు జరగవని ఇంకొల్లు ఎస్సై సురేష్ చోదకులకు సూచించారు. శిరస్త్రాణం ధరించాలన్నారు. లైసెన్సులు వెంట ఉండాలన్నారు. వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. పూసపాడు వద్ద రహదారిపై వాహనాలను చెక్ చేసి చోదకులకు మంగళవారం సూచనలు ఇచ్చారు.

లింకు దస్తావేజులు పోయినవి

రాచుమల్లు పెద్దబ్బాయి తండ్రి శ్రీదర్ చిలకలూరిపేట, పల్నాడు జిల్లా వారికి చెందిన - చిలకలూరిపేట సబ్‌రిజిష్ట్రార్ ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన, 5593/2022 నెంబరు గల దస్తావేజుకు సంబంధించిన, 2966/2021 నెంబరు గల లింకు దస్తావేజులు చిలకలూరిపేట నుండి పర్చూరు మార్గమధ్యంలో అన్నంబొట్లవారిపాలెం గ్రామం వద్ద పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు.

సెల్ నెం: 96181 67171

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

అద్దంకి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంచాలకుడు చిన్ని శ్రీనివాసరావు అన్నారు. అద్దంకి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వరూధినితో మంగళవారం మాట్లాడారు. ఇంటింటి చెత్త సేకరణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, చెత్తసంపద కేంద్రాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు అవసరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవచ్చని మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.సుదర్శన్‌రాజు అన్నారు. మండలంలోని కొండమంజులూరు, కోటపాడు గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది'లో మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. వరి పంటను పరిశీలించారు. చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, రావుల శింగరకొండ, గడ్డం నాగేశ్వరరావు, పవిత్ర, రోజా పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

యద్దనపూడి: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ఏవో కుమారి రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చిమటావారిపాలెం, మున్నంగివారిపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు.

గోవాడ(అద్దంకి), న్యూస్‌టుడే: విచ్చలవిడి రసాయనాల వాడకంతో లాభం కంటే నష్టం కలుగుతుందని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకుడు బి.ఎర్రాయిం అన్నారు. మండలంలోని గోవాడ, చిన్నకొత్తపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటను ఏవో కొర్రపాటి వెంకటకృష్ణతో కలిసి పరిశీలించారు. చిన్నకొత్తపల్లి సచివాలయం వద్ద రైతులతో మాట్లాడారు

అవీ ఇవీ

అకడమిక్ ఫోరం సమావేశం

మార్టూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం మండల అకడమిక్ ఫోరం సమావేశం నిర్వహించారు. దీనిలో ఎంఈవో వస్రామ్ నాయక్ మాట్లాడుతూ ఫోరంనకు ఎంపికైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో తనిఖీలు చేసి, విద్యార్థుల విద్య సామర్థ్యాలను, బడిలో సౌకర్యాలు నమోదు చేయాలని సూచించారు. ఎంఈవో-2 ప్రేమలత పాల్గొన్నారు.

16న సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కారంచేడు, న్యూస్‌టుడే: స్థానిక తిరుమలనగర్‌లోని శ్రీ భూ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 16న సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వై.వెంకటేశ్వర్లు, వి.అయోధ్యరామయ్యలు మంగళవారం తెలిపారు. భక్తులు వీటిలో పాల్గొనాలని కోరారు.

పేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ

చినగంజాం: చినగంజాం పంచాయతీ పరిధిలో మహాలక్ష్మి ఎస్టీ కాలనీలోని 100 మంది పేద కుటుంబాలకు ఉప ఎంపీపీ తుమ్మల పెంట ప్రసన్నలక్ష్మి, మండల తెదేపా నాయకుడు తుమ్మలపెంట శ్రీనివాసరావు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కుంభా కోటేశ్వరరావు, ఆలూరి స్వప్న పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకూ టీకా తప్పనిసరి

అద్దంకి: పెంపుడు కుక్కలకైనా టీకా తప్పనిసరి అని పశువైద్యాధికారి కేవీ.బ్రహ్మయ్య అన్నారు. స్థానిక పశువైద్యశాలలో ఆయన మాట్లాడారు. కలుషిత నీరు తాగిన కుక్కలు పిచ్చిగా ప్రవర్తిస్తుంటాయని, వాటి బారిన పడిన పెంపుడు కుక్కలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు టీకా వేయించుకోవాలన్నారు. పశువుల్లో వచ్చే అన్ని రకాల వ్యాధులకు తమ వద్ద మందులు ఉన్నాయని చెప్పారు.

నిషేధిత భూముల జాబితాలు సిద్ధం చేయాలి

పర్చూరు: గ్రామాల్లోని నిషేధిత భూముల జాబితాలను సిద్ధం చేయాలని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. త్వరితగతిన భూములు గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.

13న శిక్షణ తరగతులు

యద్దనపూడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎమ్మార్సీలతో పాటు సిబ్బందికి ఈనెల 13న శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జావెద్ తెలిపారు. తప్పక హాజరు కావాలని సూచించారు.

సంతకాల సేకరణ

చీరాల, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడాన్ని అంగీకరించమని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్‌బాబు పేర్కొన్నారు. పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. వెంకటేశ్వరరెడ్డి, జైసన్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రీసర్వేపై గ్రామ సభ

పర్చూరు: ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం అడుసుమల్లిలో రీ సర్వే ప్రక్రియపై స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

చీరాల అర్బన్: పట్టణంలోని దండుబాటకు చెందిన ఓ వివాహిత ఈనెల 7న బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద విచారించినా ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

హిజ్రాలపై కేసు నమోదు

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు-జొన్నతాళి కూడలి మధ్య జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వేగనిరోధకాల వద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న ఇరువురు హిజ్రాలపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై బాషా తెలిపారు. వాహనాలను నిలిపి నగదు వసూలు, రాకపోకలకు ఆటంకం వంటి అంశాలపై కేసు నమోదైందన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇంకొల్లు బ్రాంచ్, పర్చూర్ రోడ్డు, వార్డ్ నెం. 8, ఇంకొల్లు, బాపట్ల జిల్లా,-523167, ఫోన్: 95500 40563, ఈ-మెయిల్: ubin0802328@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

1	రిజర్వు ధర: రూ. 9,98,000/- ధరావత్తు: రూ. 99,800/- బిడ్ పెంపుదల: రూ. 9,980/-
2	రిజర్వు ధర: రూ. 11,48,000/- ధరావత్తు: రూ. 1,14,800/- బిడ్ పెంపుదల: రూ. 11,480/-

https://baanknet.com, www.unionbankofindia.co.in

తేది : 10.11.2025
స్థలం: ఇంకొల్లు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్

ఈనాడు
చిత్తూరు
బుధవారం నవంబరు 12, 2025

కార్తిక దీపం.. ఓంకార నాదం

☛ వైభవంగా ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ కార్తిక దీపోత్సవం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఆయన తండ్రి గురజాల చెన్నకేశవుల నాయుడు, తల్లి రజిని, భార్య ప్రతిమ, చిత్రంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు

చిత్తూరు(క్రీడలు) : ఓంకార నాదాలు.. శివకేశవుల కీర్తనలు.. వేద మంత్రాలతో చిత్తూరు నగరంలో ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసింది. అష్టోత్తరాలతో భక్తుల హృదయాలు పరవశించగా, ప్రమిదల కాంతులతో కార్తిక శోభ ఇనుమడించింది. 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో నగరంలోని పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆతిథ్యంలో కార్తిక దీపోత్సవం కనుల పండువగా జరిగింది.

పరమశివుని స్మరణలో..

దీపోత్సవంలో భాగంగా జ్యోతి వెలిగించే కార్యక్రమంలో గురజాల జగన్మోహన్ దంపతులు, కలెక్టర్ సుమిత్‌కుమార్, గురజాల చెన్నకేశవులునాయుడు దంపతులు, గురజాల జీవన్ దంపతులు

తదితరులు పాల్గొన్నారు. శంభో శంకర.. హరహర మహాదేవ.. అంటూ భక్తులు తన్మయం చెందారు. సుమారు రెండుగంటల క్రతువులో మహిళలు భక్తిప్రపత్తులతో దీపాలు వెలిగించి కైలాస నాథుడిని ప్రార్థించారు. సామూహికంగా మహిళలంతా కలిసి పూజలు చేశారు. మహాహారతితో దీపోత్సవం ముగిసింది.

కాంతుల్లో లక్ష్మీపూజ..

తొలుత వెంకట రాకేశశర్మ, సుబ్బారావు బృందం వేదపఠనం గావించారు. వైదిక నిర్వహణకర్త బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్ శర్మ బృందం గణపతిపూజ, జ్యోతి ప్రకాశనం, లక్ష్మీపూజ, దీపలక్ష్మి పూజా సంకల్పం, వేదస్వస్తి కార్యక్రమాలు చేపట్టారు. శాస్త్రబద్ధంగా దీపారాధన చేయించి ఆ కాంతుల్లో లక్ష్మీపూజ చేశారు. మహిళలందరూ ఒకే సమయంలో దీపాలు వెలిగించడంతో దీపోత్సవం కోటి కాంతులతో కళకళలాడింది. వినాయక అష్టోత్తరంపై ఉప్పల దడియం భరత్‌శర్మ ప్రవచనాలు చేశారు. దైవారాధనకు ప్రత్యేకమైన కార్తిక మాసంలో చేసే పూజలతో ప్రశాంతత, ఆధ్యాత్మిక ఉద్దీపన దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.

జ్ఞాపికల ప్రదానం..

దీపోత్సవానికి ఆతిథ్యమిచ్చిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్ జ్ఞాపికను ప్రదానం చేశారు. సహకరించిన వ్యాపార, వాణిజ్యసంస్థల ప్రతినిధులు వేము ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు, ఏఎస్ బ్రాండ్ పూజ నూనె డిస్ట్రిబ్యూటర్ కుమార్‌లు ఎమ్మెల్యే చేతులమీదుగా జ్ఞాపికలు అందుకున్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, మేయర్ అముద, శాప్ ఛైర్మన్ రవినాయుడు, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, తెదేపా జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా నాయకులు చంద్రప్రకాష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వేము కళాశాల అధినేత చంద్రశేఖర్ నాయుడుకు జ్ఞాపిక ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ దగ్గుమళ్ల

పీఎంజేవై లింకుతో రైతుకు బురిడీ

రూ. 7.5 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పీఎంజేవై కిసాన్ యోజన పేరుతో ఓ లింకును పంపి రైతును సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం ఎగువరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు పదేళ్లుగా పిల్లల చదువుల నిమిత్తం తిరుపతి రూరల్ మండలం కోటేరు పంచాయతీ శ్రీవాణి నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇటీవల గుండె చికిత్స నిమిత్తం బంగారం తాకట్టుపెట్టి రూ.10.81 లక్షలు రుణం తీసుకున్నారు. రైతు చరవాణి వాట్సప్‌నకు లింకు పంపిన నేరగాళ్లు ఫోన్ హ్యాక్ చేసి ఖాతాలోని రూ.7.5 లక్షలు కాజేశారు. రైతు పోలీసులను ఆశ్రయించడంతో మిగిలిన రూ.3.9 లక్షలు ఫ్రీజ్ చేశారు.

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి



ఆర్థోపెడిక్స్
మాక్లినిక్ దిగువ స్పెషాలిటీస్‌ని కవర్ చేస్తుంది:
- వంకర కాళ్లు సరి చేయడం (పీడియాట్రిక్ & యాక్సిడెంట్‌లు)
- జాయింట్ రీప్లేస్‌మెంట్ (భుజాలు, మోచేయి, తుంటి మరియు మోకాలు)
- వెన్ను మరియు స్పోర్ట్స్ మెడిసిన్

డాక్టర్ ఎన్ అఖిలేష్ MBBS, D.Ortho
ఆర్థోపెడిక్ నిపుణుడు

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

తేదీ మరియు సమయం: 15 నవంబర్ 2025 శనివారం (10am - 4pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111, +91 70953 85333

*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పలార్లపల్లె : వర్చువల్‌గా మాట్లాడుతున్న చంద్రబాబు

4 పార్కులు.. రూ. 56.76 కోట్లు

☛ ఎంఎస్‌ఎంఈలకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన

శంకుస్థాపన జరిగిన ఏపీఐఐసీ పార్కులు

ప్రాంతం	ఎకరాలు	పెట్టుబడి (రూ.కోట్లలో)
5.వెంకటాపురం	68	14.30
చదళ్ల(పుంగనూరు)	21.80	9.50
మాంగాడు(నగరి)	20	17.30
పలార్లపల్లె(కుప్పం)	18.5	15.66

చిత్తూరు గ్రామీణం, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపనతో ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరిలో ఎంఎస్‌ఎంఈ పార్కులను ప్రారంభించి అన్ని జిల్లాల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. చిత్తూరు గ్రామీణ మండలం 5.వెంకటాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు. మేయర్ అముద, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ మురళీమోహన్, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, శాప్ ఛైర్మన్ రవినాయుడు, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా జిల్లా అధ్యక్షుడు సీఆర్‌రాజన్, నాయకులు చంద్రప్రకాష్, కోదండయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

5.వెంకటాపురం : సీఎం ప్రసంగం వింటున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

నైపుణ్యాలకు నెలవు.. పరిశోధనల కొలువు...
KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA | KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD ● Azeez Nagar ● Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం 46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో 99 పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు



మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్శిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025
75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC
8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE
5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year
IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆవిష్కరణ

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase I November 14th to 18th
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

(c) eenadu

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం ఏపీ సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్ర, తమిళ సినీ హీరో విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, భారత మాజీ క్రికెటర్ ఎంవీ నరసింహారావు దర్శించుకున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in

బ్రాంచ్ కార్యాలయము : పుత్తూరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెస్ట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: పుత్తూరు

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా అపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖా దారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) శ్రీ వెంకటేష్ శారీస్ ప్రొప్రయిటర్ జె.వెంకటేష్, తండ్రి జె.వెంకటసుబ్బయ్య, డి.నెం.10-33ఎ, రామానాయుడు కాలనీ, పుత్తూరు, చిత్తూరు జిల్లా - 517583
2) జె.వెంకటేష్, తండ్రి జె.వెంకటసుబ్బయ్య, డి.నెం.10-33ఎ, రామానాయుడు కాలనీ, పుత్తూరు, చిత్తూరు జిల్లా - 517583
3) జె.శ్రీదేవి అనే ఎ.శ్రీదేవి భర్త జె.వెంకటేష్, డి.నెం.10-33ఎ, రామానాయుడు కాలనీ, పుత్తూరు, చిత్తూరు జిల్లా - 517583
4) ఎం.మునిశేఖర్ ఆచారి, తండ్రి ఎం.దొరస్వామి ఆచారి, డి.నెం.1-6, కదిరిమంగళం, వడమాలపేట పోస్ట్, చిత్తూరు జిల్లా - 517551

ఎన్‌పిఏ తేది: 28.02.2018 **డిమాండ్ నోటీసు తేది: 24.09.2025**

ఋణ మొత్తం రూ.**15,00,000** (పదహైదు లక్షల రూపాయలు మాత్రమే)

అగ్రిమెంటు నెం: **PUTTRTF1610310004**

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **47,57,443/-** (నలభై ఏడు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

శ్రీమతి ఎ.శ్రీదేవి అనే జె.శ్రీదేవి భర్త జె.వెంకటేష్ పేరున వున్న పత్రం నెం. 2718/2016 లోని ఆస్తి వివరములు:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, పుత్తూరు మండలం, పుత్తూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, డి.నెం.1-115/1కు ఉత్తరం వైపునున్న రామనాథంశెట్టి ఎక్స్‌టెన్షన్ సర్వేనెం.132/4 లో ఎ.0.85 సెంట్లు లేదా 0.344 హెక్టార్ల భూమిని మార్పు చేసి "ఎం.ఎస్.ఎం.నగర్" పేరుతో వేసిన లేఅవుట్ ప్లాట్లలో ప్లాటు నెం.74కు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.67, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.75, దక్షిణం: ప్లాటు నెం.73. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.620మీ. వెరశి 138.88 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: పుత్తూరు సం/- అధీకృత అధికారి,
తేది: 11.11.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పది పరీక్షల ఫీజు గడువు 25.. చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు ఈనెల 25లోపు చెల్లించాలని డీఈవో వరలక్ష్మి మంగళవారం తెలిపారు. రూ.50 అపరాధ రుసుంతో డిసెంబరు 3వరకు, రూ.200తో డిసెంబరు 10, రూ.500తో డిసెంబరు 15 లోపు చెల్లించే అవకాశం ఉందన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు, మూడుకంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125, మూడు కంటే తక్కువ సబ్జెక్టులకు రూ.110, వృత్తి విద్య విద్యార్థులు రెగ్యులర్ ఫీజుతోపాటు అదనంగా రూ.60, వయసు తక్కువ ఉన్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు రూ.300 చొప్పున ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

బహిరంగ వేలం

నవంబర్ నెల తేది : 12-11-2025, 19-11-2025 & 26-11-2025

Vehicle No.	Description	Year
KA51AF3901	TATA HEXA-P	2018
AP03TE7435	AL DOST	2017
AP39UD3374	EICHER 11.10 FBT	2012
KA07N7412	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TC7258	TATA ACE	2014
AP04TX6151	MAHINDRA BOLERO PICK UP	2017
KA07A5059	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2014
AP27UA1182	TATA ACE XL	2017
AP09CV4959	SWIFT DZIRE ZDI DIESEL 5 SEATER	2014
AP03TC2198	TATA LPT 909 FBT	2012
AP03TE8595	AL DOST	2017
AP03TE0068	TAFE 241	2015
AP03X9519	AL TUSKER SUPER 2214 FBT	2010
AP03CW5629	TAFE 241	2018
AP03TE9679	TATA LPT 3718 CUMMINS FBT	2017
AP03BK6549	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
AP03TE9153	TATA ACE	2017
AP07TC6273	TAFE 241	2016
AP26TT5610	TATA LPT 1109 FBT	2010
AP40CZ8373	SONALIKA DI 740	2024
AP31BS3339	INNOVA EURO 4 2.5 V DIESEL 8 SEATER	2011
AP39UY8129	TATA SUMO GOLD-P	2017
AP07CB3334	XUV 500 W8 FWD DIESEL 7 SEATER	2014
AP03BL3469	TAFE 1035 DI	2014
AP39TE7274	MAHINDRA BOLERO CITY PIK-UP	2019
AP04AC6789	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2010
AP39UX2408	TATA INTRA V70 BS6	2024
AP03BT6179	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2013
AP39UB5698	TATA INTRA V30 BS6	2021
AP16CC3238	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2011
AP40DK4325	ETIOS VX D DIESEL 5 SEATER	2011
AP16BR4569	INNOVA EURO 3 2.5 V DIESEL 8 SEATER	2010
AP27TX4729	EICHER PRO 1095 FBT	2015
AP39X7056	EICHER PRO 1110 FBT	2019
AP09CP8056	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2013
AP03TD6366	SWARAJ 744	2016
AP39UP3929	AL 3116 IL FBT	2014
AP27TT2579	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP03TH1673	MAHINDRA BOLERO PICK UP	2018
AP26TV2283	MARUTI DZIRE TOUR DIESEL-P	2015
AP39KA8385	SWARAJ 843 XM	2021
AP03BX1156	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP16TY7657	AL 3116 H FBT	2011
AP03TE7446	TAFE 241	2015
AP39VE7174	TATA SUMO GOLD-P	2015
AP39VB7629	TATA LPT 3118 CUMMINS FBT	2016
AP39UF2681	FORCE TEMPO TRAVELLER-P	2012
AP03TD7893	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2016
AP02AF8282	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2009
AP16TE2557	TATA LPT 3118 CUMMINS FBT	2015
AP16TS2164	AL DOST PLUS	2018
AP39TN3706	MAHINDRA 275 DI TU	2020
AP39JV6937	SWARAJ 735	2016
AP39UC9546	MAHINDRA 275 DI XP PLUS	2021
AP28DU0144	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2013
AP39T-3822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసుటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్థాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517520

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్: 0877-2221287, 90000 80798

కిట్టు ఉంటే ఒట్టు

● ఆర్టీసీ బస్సుల్లో పెట్టెలే తప్ప మందుల్లేవ్

చిత్తూరు (కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: ప్రమాదాల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో అత్యవసర ఏర్పాట్లు కరవయ్యాయి. ప్రధానంగా ప్రథమ చికిత్స కిట్లు లేకపోవడం విడ్డూరంగా ఉంది. కొన్ని బస్సుల్లో పెట్టెలున్నా మందుల్లేవు. మరికొన్నింట్లో పెట్టెలే లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరుగుతున్న బస్సు ప్రమాదాలు కలవరపెడుతున్నాయి.

జిల్లాలోని డిపోలు : చిత్తూరు-1,2, పలమనేరు, పుంగనూరు, కుప్పం

ప్రయాణికులు: నెలకు 46 లక్షల మంది, ఆదాయం రూ.20 కోట్లు

● చిత్తూరు జిల్లాలో ఆర్టీసీ బస్సులు 452 ఉన్నా.. అందులో 90 శాతం పైగా ఫస్ట్‌ఎయిడ్ కిట్ పెట్టెలు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. కొందరు డ్రైవర్లు గ్యారేజీ అధికారులను కిట్లు కావాలని అడుగుతున్నా లేవని చెబుతున్నట్లు సమాచారం. వీటిపై ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది. అయితే.. పల్లెవెలుగు మొదలు దూరప్రయాణం చేసే ఇంద్ర బస్సుల వరకు కిట్లు ఉండటం లేదు. ప్రతిరోజూ డ్యూటీ ఎక్కే డ్రైవర్, కండెక్టర్లు బస్సు చక్రాల మొదలు ఇంజిన్, ఫస్ట్‌ఎయిడ్ కిట్ తదితర వాటిని పరిశీలించుకుని ఆపై బస్సు నడపాలి. అయితే. . జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రధానంగా అవసరమైన కిట్లను విస్మరించి ప్రయాణం సాగిస్తున్నారు. ప్రమాదాలే వైనా జరిగితే.. ఎక్కడో ఉండే ఆస్పత్రికి వెళ్లేవరకు రక్తపుమడుగులోనే ప్రయాణించే పరిస్థితి.

కిట్‌లో ఉండాల్సినవి

కాటన్ బ్యాండేజీ, దూది, వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్, టించర్, యాంటీసెప్టిక్ క్రీం వంటివి

మొత్తం బస్సులు- 452 (ఆర్టీసీ 381, అద్దెవి 71)

ఈ ఏడాదిలో ఇప్పటి వరకు బస్సు ప్రమాదాలు
మొత్తం : 32, మరణాలు : 18, క్షతగాత్రులు : 67

చెరుకువారిపల్లె వాటర్‌షెడ్డు ప్రాజెక్టుకు జాతీయ అవార్డు

సదుం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా పంచాయతీ పీఎం కేఎస్‌వై 2.0 డబ్ల్యూసీసీ సదుం మండలం చెరకువారిపల్లె వాటర్‌షెడ్డు ప్రాజెక్టు రూ.3.28కోట్లు ఖర్చుతో 2,500 అభివృద్ధి పనులు చేపట్టి ప్రత్యక్షంగా పరోక్షంగా 617 మంది రైతులకు లబ్ధి పొందేలా కృషి చేసి ఏపీలో మొదటిస్థానం సాధించింది. మంగళవారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా చిత్తూరు జిల్లా నీటి యాజమాన్యం సంస్థ పథక సంచాలకుడు రవికుమార్, సదుం మండలం పథక అధికారిణి శోభారాణి అవార్డు అందుకున్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేకంగా రూ.20లక్షలు అదనపు నిధులు మంజూరు చేశారు.



చెక్కు అందుకుంటున్న రవికుమార్, శోభారాణి

తాఖీదులు.. మాకోలెక్కా!

విద్యుత్తు శాఖలో ఏఈఈల నిర్వాకం

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో ఉన్నతాధికారుల ఆదేశాలను కొందరు క్షేత్రస్థాయి ఇంజినీర్లు ఏమాత్రం లెక్కచేయడం లేదు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఇద్దరు ఇంజినీర్లకు నోటీసులు జారీచేసి సత్వరమే వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశించారు. రెండునెలలు అవుతున్నా వారి నుంచి స్పందనలేదు. వాటిపై మళ్లీమళ్లీ ఆదేశాలు ఇస్తున్నా వారి నుంచి వివరణ రావడం లేదు. **అంతా వారిష్టమే :** భైరెడ్డిపల్లె, గంగవరం మండలాల ఏఈఈలు వ్యవసాయ సర్వీసుల జారీలో రైతులను ముప్పుతిప్పలకు గురిచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నియంత్రికలు అమర్చకపోవడంతో అన్నదాతలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారు. వారి సమస్యపై 'ఈనాడు'లో గతంలో కథనాలు ప్రచురితమవగా శాఖ జిల్లా అధికారులు స్పందించి ఒకరిని సస్పెండ్ చేశారు. ఆయన తిరిగి అదేస్థానంలో మళ్లీ చేరారు. నియంత్రికల అమరికలో జాప్యంపై సమగ్ర వివరణ ఇవ్వాలని వారికి మెమోలు జారీ చేసి నెలలు గడుస్తున్నా స్పందించడం లేదు. ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ వద్ద ప్రస్తావించగా.. వారికి మరోసారి నోటీసులు ఇస్తామని చెప్పారు.

మైదానంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

రూ.2.59 కోట్లతో స్టేడియం అభివృద్ధి

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: చిత్తూరులో క్రీడా సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జి.జగన్మోహన్‌తో కలిసి మంగళవారం చిత్తూరులోని మైదానాన్ని పరిశీలించారు. ఇండోర్‌లో మరమ్మతులు, వసతుల కల్పనకు రూ.2.59 కోట్లతో ప్రతిపాదించినట్లు చెప్పారు. కుస్తీ, యోగా, ధ్యానం సాధనకు మల్టీ పర్పస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ.వందల కోట్లు వృథా చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 108 శిక్షకుల ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. డీఎస్‌డీవో బాలాజీ, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్లు

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం తిరుపతి మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ద.మ. రైల్వే తిరుపతి రైల్వేస్టేషన్ మేనేజర్ చిన్నప్పరెడ్డి తెలిపారు. ఈనెల 24న చర్లపల్లి-కొట్టాయం(07115), 25న కొట్టాయం- చర్లపల్లి(07116) రైళ్లను నడపనున్నట్లు వివరించారు. ఈ రైళ్లు చర్లపల్లి, ఖాజీపేట, వరంగల్, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, సేలం, ఈరోడ్, తిరుపూర్ మీదుగా కొట్టాయంకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు.

సంజీవని ప్రాజెక్టుతో ఆరోగ్య సేవలు

చిత్తూరు కలెక్టరేట్: సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు సులభంగా అందించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం వైద్యశాఖ అధికారులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఆరోగ్యానికి సంబంధించి వ్యక్తుల వివరాల్ని డిజిటల్ రికార్డుల రూపంలోకి మార్చడం ద్వారా వైద్య సేవలపై సమీక్ష చేయవచ్చన్నారు. కుప్పంలో చేపట్టిన ఈ ప్రాజెక్టును జిల్లా వ్యాప్తంగా పటిష్ఠంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఆజాద్ ఆలోచనలు.. విద్యావ్యవస్థకు పునాది

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి ఎస్పీ తుషార్‌డూడి, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. విద్య, సాహిత్య, సామాజిక, సమానత్వ రంగాల్లో ఆయన విశేష కృషి చేశారని ఎస్పీ కొనియాడారు. ఆయన ఆలోచనలు దేశ విద్యా వ్యవస్థకు పునాదిగా నిలిచాయన్నారు. ఏఎస్పీలు రాజశేఖర్‌రాజు, శివానందకిశోర్, డీఎస్పీలు చిన్నికృష్ణ, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

'సమస్యలు పరిష్కరించకపోతే.. అక్రమాలు బహిర్గతం'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కింది స్థాయి ఉద్యోగులతో అనుచితంగా ప్రవర్తించిన వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ రవీంద్రనాథ్‌రెడ్డిపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఉద్యోగులు, వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం కట్టమంచిలోని ఆ శాఖ కార్యాలయంలో సిబ్బందితో కలిసి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. అటెండర్లను కులం పేరుతో దూషించడంతో పాటు, తిరుపతిలో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో విచారణ చేపడుతున్నట్లు ప్రకటించారని, కానీ విచారణకు ఎవరిని నియమించారో అధికారికంగా ప్రకటించలేదన్నారు. వెంటనే జేసీని సస్పెండ్ చేయాలన్నారు. ఈనెల 21లోపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే గత రెండున్నరేళ్లలో శాఖలో జరిగిన అక్రమాలను బహిర్గతం చేస్తామన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు శివయ్య, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్యనారాయణ, రమేష్‌కుమార్

'కల్తీ నెయ్యి దోషులు తప్పించుకోలేరు'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తితిదే లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో దోషులెవరూ తప్పించుకోలేరని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే జగన్మోహన్‌తో కలిసి మాట్లాడారు. భోలేబాబా ఏజెన్సీ ద్వారా కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, తితిదే మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప హైదరాబాద్‌లో భోలేబాబా సంస్థ డైరెక్టర్‌తో ఎందుకు రహస్యంగా సమావేశమయ్యారో చెప్పాలన్నారు. 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేశారని విమర్శించారు. పరకామణి వ్యవహారంలో భూమన కరుణాకర్‌రెడ్డి, కల్తీ నెయ్యి వ్యవహారంలో వై.వి.సుబ్బారెడ్డికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డికి, వైకాపా నాయకులెవరికీ వెంకటేశ్వరస్వామి అంటే భక్తి లేదని, వారందరూ జెరూసలెం భక్తులని ఎద్దేవా చేశారు. రూ.700 పలికే కిలో నెయ్యిని రూ.400కు సరఫరా చేస్తే ఎలా తీసుకున్నారని, అందులో జగన్మోహన్‌రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి కమీషన్లు పోనూ రూ.300 లేదా రూ.250కి మాత్రమే నెయ్యి సరఫరా చేశారని ఆరోపించారు. చుడా ఛైర్‌పర్సన్ హేమలత, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఒకరి మృతి

నిండ్ర, న్యూస్‌టుడే: దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ఆటో బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని నెట్టేరి కూడలి సమీపంలో జరిగింది. తిరుపతి జిల్లా నాగలాపురం మండలం నందనం దళితవాడకు చెందిన దంపతులు మహేంద్ర (55), మల్లిక, కుమారుడు కాంతారావు, కోడలు ఇందు, చిన్నారులు ఈక్షిత, యోగి, యశ్వంత్ నిండ్రలోని దేశమ్మతల్లి ఆలయానికి వెళ్లారు. తిరిగి ఆటోలో ఇంటికి వెళ్తుండగా ఎదురుగా ఉన్న మలుపును చోదకుడు కాంతారావు గుర్తించలేదు. దీంతో నేరుగా ఆటో పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. తీవ్రగాయాలతో మహేంద్ర అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన వారు గాయపడగా నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

నెట్టేరి కూడలి వద్ద బోల్తాపడిన ఆటో

పోలీసుల అదుపులో హత్యకేసు నిందితుడు..?

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లె బీసీ కాలనీలో సోమవారం మహిళ హత్యకు గురైన విషయం విదితమే. బంగారు నగల చోరీ కోసం వచ్చి మహిళను గుర్తు తెలియని వ్యక్తి హత్య చేశాడు. ఆ వ్యక్తిని ప్రస్తుతం కల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన వృద్ధురాలు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇదే గ్రామంలోని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇంత దారుణానికి స్థానికుడే పాల్పడ్డాడని తెలియడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.

బ్రాంచ్ కార్యాలయము : పలమనేరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెస్ట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: పలమనేరు

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా అపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) జి.చంద్రశేఖర్ తండ్రి మోహన్‌శెట్టి, డి.నెం.7-95, వేణుగోపాలస్వామి గుడి వీధి, చిత్తూరు జిల్లా - 517408
2) కె.మోహన్ కుమారి, భర్త చంద్రశేఖర్, డి.నెం.7-95, వేణుగోపాలస్వామి గుడి వీధి, చిత్తూరు జిల్లా - 517408
3) ఎం.గణేష్ తండ్రి మంగళరామ్, డి.నెం.16-7, జవిలి వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా, 517408

ఎన్‌పిఏ తేది: 07.10.2024 **డిమాండ్ నోటీసు తేది: 11.10.2025**

ఋణ మొత్తం రూ.**18,00,000** (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే)

అగ్రిమెంటు నెం: **PLMNRTF2303160013**

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **22,76,533/-** (ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల ముప్ఫై మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు టౌన్ మరియు మున్సిపాలిటీ, పలమనేరు గ్రామలెక్కదాఖలా వార్డు నెం.7, వేణుగోపాలస్వామి వీధి, దక్షిణ పరుస, సర్వేనెం.308/2 లో 99.55చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం. 7/103 అసెస్‌మెంట్ నెం.1117002596 గల ఆర్.సి.సి. బిల్డింగ్ హద్దులు: తూర్పు: సయ్యద్ మెయిద్దీన్ బాషా సాహెబ్ ఖాళీ స్థలం, పడమర:శ్రీ వేణుగోపాలస్వామి గుడి వీధి,ఉత్తరం: ఆరీఫున్నీసా ఇల్లు, దక్షిణం: మునిరత్నం ఇల్లు, ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 64అ. లేదా 19.507మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 14అ. లేదా 4.268 మీ. వెరశి 99.55 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర:30అ., ఉత్తరం నుండి దక్షిణం: 14అ. వెరశి 420 చ.అ. మరియు షాపు రూము ఇందుకు అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలం లోని దక్షిణంవైపు గోడలోని అర్ధ భాగం

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: పలమనేరు సం/- అధీకృత అధికారి,
తేది: 11.11.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.

బ్రాంచ్ కార్యాలయము : పలమనేరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెస్ట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: పలమనేరు

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా అపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) సి.ఇబ్రహీం బాషా తండ్రి ఖాదర్ బాషా, ఇ.నెం.1-14/2, కోటూరు గ్రామం, వి.కోట, చిత్తూరు జిల్లా- 517424
2) సి.మహమ్మద్ సలీయా భర్త బాబా సాబ్, ఇ.నెం.1-14/1, కోటూరు గ్రామం, వి.కోట, చిత్తూరు జిల్లా- 517424

ఎన్‌పిఏ తేది: 31.07.2012 **డిమాండ్ నోటీసు తేది: 11.10.2025**

ఋణ మొత్తం రూ.**8,00,000** (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)

అగ్రిమెంటు నెం: **PLMNRTF11300007**

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **24,09,142/-** (ఇరవై నాలుగు లక్షల తొమ్మిది వేల ఒక వంద నలభై రెండు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ డివిజన్, వి.కోట మండలం, వి.కోట గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా వార్డునెం.1, చౌడేపల్లి రెసిడెన్షియల్ ఏరియా సర్వేనెం.9/1 లో ఎ.2.16 సెంట్లలోని ప్లాటు నెం.18 (పార్ట్) స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 40అ. లేదా 12.192 మీ. ఉత్తరం నుండి దక్షిణం: 15అ. లేదా 4.572మీ. వెరశి 600 చ.అ. లేదా 66.66 చ.గ. మరియు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.17, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.10, దక్షిణం: మంగమ్మకు విక్రయించిన ప్లాటు నెం.18 (పార్ట్),

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: పలమనేరు సం/- అధీకృత అధికారి,
తేది: 11.11.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

JOBS

ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు కం. ఆపరేటర్లు, అటెండర్స్ సూపర్‌వైజర్లు కావలెను. జీతం.16,500/-. ✆ 98487 71117.

శ్రీరామదూత కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ మరియు టెలికాలర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 93904 14081

శారీస్ & ఫ్యాబ్రిక్స్ షాపుకు అనుభవజ్ఞులైన ఇద్దరు Salesman కావలెను. జీతం 15,000 to 24,000/-. శ్రీ వెంకటరమణ కట్‌పీసెస్ 8-3287, కొత్తవీధి, తిరుపతి ✆ 9440397253

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

తిరుపతి APSRTC బస్టాండులోని పార్శిల్ కౌంటర్ నందు పనిచేయుటకు బాయ్/గర్ల్స్ కావలెను. సంప్ర: ✆ 86888 18881.

గ్యాస్ స్టౌవ్ మరియు చిమ్మిల షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్‌మెన్ లేడీ/జెంట్ కావలెను. అన్నమయ్య సర్కిల్, తిరుపతి. ✆ 99494 17341

శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ నెల్లూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ & టెలికాలర్స్ కావలెను. ✆ 9989866066, 7680886106

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

THE EENADU CLASSIFIEDS WAY — B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

క్రీడా పోటీల్లో కానిస్టేబుల్ సత్తా

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: శ్రీనగర్‌లో జరిగిన పదో ఆల్ ఇండియా పోలీసు జూడో క్లస్టర్-2025 పోటీల్లో కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ షంషీర్‌ను ఎస్పీ తుషార్‌డూడి మంగళవారం అభినందించారు. పోలీసులు విధి నిర్వహణలోనే కాకుండా క్రీడా పోటీల్లోనూ సత్తా చాటి శాఖ గౌరవాన్ని పెంచాలని సూచించారు. క్రీడల్లో రాణించే పోలీసులను ప్రోత్సహిస్తామన్నారు.

కానిస్టేబుల్ షంషీర్‌ను అభినందిస్తున్న ఎస్పీ

ఆగమోక్తం.. పవిత్రోత్సవం

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు రెండో రోజు మంగళవారం ఆగమోక్తంగా నిర్వహించారు. అలంకార మండపం వద్ద రెండు, మూడు కాల పూజలు చేశారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు చిట్టిబాబు, బాలాజీనాయుడు, భక్తులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్, నాయకులు

నగరి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. నగరిలో ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. మాంగాడు వద్ద 100 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి సిద్ధం చేశామని, 87 ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నగరిలో మరమగ్గం పరిశ్రమకు అవకాశంగా పార్కును మలుచుకోవాలన్నారు. రసాయనాల రంగు నీటి వ్యర్థాల సమస్యకు పరిష్కారం లభించనుందన్నారు. డైయింగ్ యూనిట్లు తరలించేలా ఈటీపీ ప్లాంటు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడి పార్కుకు తిరుపతి- చెన్నై జాతీయ రహదారిని అనుసంధానం చేసేలా భూసేకరణ పూర్తి చేశామన్నారు. భవిష్యత్తులో మరో 100 ఎకరాలు సేకరిస్తామన్నారు. ఆర్డీవో అనుపమ, పుర కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఏపీఐఐసీ ప్రతినిధులు సయ్యద్ ఇస్మాయిల్, వినోద్, పరిశ్రమల శాఖ అధికారి మునినాథుడు, ఎంపీడీవో వాణి, జనసేన కన్వీనర్ మహేశ్, తెదేపా పట్టణ, మండలాధ్యక్షులు గుణశేఖర్, జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనలు విభిన్నం.. ప్రాజెక్టులతో గుర్తింపు

ఆవిష్కరణలు అద్భుతం

పుత్తూరు, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో భావి ఇంజినీర్లు మేధస్సుకు పదును పెడుతూ ప్రాజెక్టులు రూపొందిస్తున్నారు. నమూనాలు రూపొందించి మన్ననలు పొందుతున్నారు పుత్తూరు సిద్ధార్థ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు.

వాహనదారులకు మేలు..

● **విద్యార్థులు:** మానస, దేవి, మోహిత, ఉదయ్ ✪ **ప్రాజెక్టు:** ఆటోమేటిక్ కార్ పార్కింగ్ సిస్టమ్ ✧ **గైడ్:** చందనక్క, అసిస్టెంట్ ప్రొఫెసర్ **ప్రయోజనం:** ఈ ప్రాజెక్టు పూర్తిగా స్మార్ట్ పార్కింగ్ సిస్టమ్. మొత్తం స్థలం ఎంత ఉంది, ఎన్ని వాహనాలు పార్కింగ్ చేయొచ్చో తెలుపుతోంది. లోపల ఖాళీ లేకపోతే నో స్పేస్ అవైలబుల్ అని డిస్‌ప్లేలో చూపుతుంది. దీంతో వాహనదారులు ఆ స్థలంలోకి రాకుండా రద్దీని నియంత్రించవచ్చు.

సులభంగా వైద్యం..

● **విద్యార్థులు:** ప్రణవి, అశ్విని, మోక్షజ్ఞ, సుమ ✧ **గైడ్:** కిశోర్ ✪ **ప్రాజెక్టు:** హెల్త్ మానిటరింగ్ సిస్టమ్ **ప్రయోజనం:** మైక్రో కంట్రోలర్ బేస్డ్ ఆర్డీనోతో తయారు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా డాక్టర్ ప్రమేయం లేకుండా రోగులు రక్తపోటు, మధుమేహం, గుండె పనితీరు, శరీర ఉష్ణోగ్రత ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. అవసరానికి అనుగుణంగా మందులు వాడొచ్చు. దీంతో సమయం ఆదా అవుతుంది. ఆరోగ్యం సిద్ధిస్తుంది. ప్రతి ఇంట్లోనూ కిట్ ఉంటే సులభంగా వైద్య సేవలు పొందొచ్చని విద్యార్థులు చెబుతున్నారు.

తక్కువ ఖర్చుతో మేలు..

● **విద్యార్థులు:** వైశాలి, రేవతి, విష్ణు ✧ **గైడ్:** శోభ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ✪ **ప్రాజెక్టు:** ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ టెస్టర్ **ప్రయోజనం:** ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ టెస్టింగ్‌కు రూ.20 వేలు ఖర్చు అవుతుంది. కానీ ఈ ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ టెస్టర్‌ను రూ.1000తో తయారు చేయొచ్చని విద్యార్థులు నిరూపించారు. వోల్టేజీ, కరెంట్ ఫ్రీక్వెన్సీ, రెసిస్టర్, కెపాసిటర్ వాల్యూస్, తయారీ విధానం, టెక్నికల్ డేటా మొదలైనవి తెలుసుకునే వీలుందని విద్యార్థులు తెలిపారు.

నేడు మామిడి రైతులకు అవగాహన

వడమాలపేట, న్యూస్‌టుడే: మామిడి పంట పూత, పిందె దశలో సస్యరక్షణపై రైతులకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఎస్వీపురం చెంబక్కు గుడి సమీపంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏవో సౌజన్య తెలిపారు. బుధవారం ఉదయం రైతులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలు

చిత్తూరు (వ్యవసాయం): ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ సూచించారు. నూతన జనితాభివృద్ధి ఆయుధ రోజుల శిక్షణను చిత్తూరులో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు 219 మంది ఎఫ్‌సీఆర్‌లను ఎంపిక చేశామన్నారు. వీరిని నాలుగు బృందాలుగా విభజించినట్లు చెప్పారు. సిబ్బంది నేరుగా రైతులతో మాట్లాడి లాభాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించాలన్నారు. వ్యవసాయ పథకం జిల్లా మేనేజరు వాసు ఉన్నారు.

పరిసరాల శుభ్రత మన బాధ్యత

పూతలపట్టు: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీపీవో సుధాకరరావు సూచించారు. ఆకణాంబట్టులో చెత్త సేకరణను పరిశీలించారు. ఇటీవల వర్షాలు కురిసిన నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సర్పంచి మణి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యదర్శి నిర్మల ఉన్నారు.

పంటలపై ఏనుగుల దాడులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని టేకుమందలో అటవీ ప్రాంత సరిహద్దుల్లోని పంటలపై సోమవారం 13 ఏనుగులు దాడులు చేశాయి. వరిపంటను తొక్కేశాయని, అరటి, మామిడి చెట్లను విరిచేశాయని రైతులు కృష్ణయ్య, గోవిందయ్య, వెంకటయ్య వాపోయారు. మామిడి చెట్లు పాడు చేయడంతో తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. ఆయా పంటలను ఎఫ్‌బీవో పద్మావతి పరిశీలించారు.

కష్టపడే అందరికీ న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తెదేపా బలోపేతమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గంలోని క్లస్టర్, టౌన్, యూనిట్, అనుబంధ కమిటీల కార్యవర్గాల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పదవులు రాని వారు నిరాశ చెందొద్దని, అందరికీ న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, మేయర్ అముద, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో మహిళల ఉన్నతి

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

తవణంపల్లె, న్యూస్‌టుడే: మహిళలను మహారాణులుగా చేసేలా కూటమి పాలన సాగుతోందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. తవణంపల్లె వెలుగు మహిళా మార్టులో వచ్చిన లాభాలను వాటాదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి మాట్లాడుతూ రూ.26 లక్షల లాభాన్ని డ్వాక్రా మహిళల్లో ఒక్కొక్కరికి రూ.200 పంపిణీ చేశామన్నారు. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కరనాయుడు, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి, డీపీఎం రవికుమార్, ఏపీఎంలు రమణ, నాగరత్నం, రవి పాల్గొన్నారు.

నేడు కుప్పంలో ఉద్యోగమేళా

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కడా కార్యాలయంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు. హోసూరులో రాండ్‌స్టాడ్ ఆపరేషనల్ పరిశ్రమలో ఎలక్ట్రానిక్స్ తయారీ, అసెంబ్లింగ్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాల్గొనాలని కోరారు.

మహాసభ విజయవంతానికి పిలుపు

పుంగనూరు, చౌడేపల్లె, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఈ నెల 16న నిర్వహించనున్న మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. పుంగనూరు, చౌడేపల్లెలో మాలమహానాడు సంఘ నాయకులు అశోక్, మణి సమావేశాలు నిర్వహించారు.

కంకర తేలినా.. కనికరించరా?

వెదురుకుప్పం మండలంలోని పాతగుంట, కురివికుప్పం పంచాయతీలను కలిపే ప్రధాన రహదారి కంకర తేలి అధ్వానంగా మారింది. ఏళ్ల తరబడి నిర్వహణ లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో పాతగుంట నుంచి బందార్లపల్లె, కురివికుప్పం, కురివికుప్పం ఎస్సీ కాలనీ, ఏఏడబ్ల్యూ, తిమ్మిరెడ్డికండ్రిగకు చెందిన ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బాగోలేక ఆర్టీసీ సర్వీసు సైతం నిలిపేసినట్లు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, వెదురుకుప్పం

ప్రమాదాలను పట్టించుకోరేం?

ఇటీవల కాలంలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నా కొందరిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మంగళవారం పెనుమూరు నుంచి చౌడేపల్లి వెళ్తున్న లగేజీ వాహనంపైన, చివరలో కొందరు ఇలా ప్రమాదకరంగా కూర్చొని ప్రయాణం చేస్తున్నారు. వాహనం అదుపుతప్పినా, ఏదైనా ప్రమాదం జరిగినా నష్ట తీవ్రత భారీగా ఉంటుంది. ఇలాంటి వారిపై పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, పెనుమూరు

ఏడేళ్లుగా నిరుపయోగం

పంచాయతీల ఆదాయం పెంచేందుకు గత తెదేపా పాలనలో చిత్తూరు మండలంలోని 17 పంచాయతీల్లో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త సేకరించి ఎరువు తయారు చేయాలని నిర్ణయించారు. కానీ అన్ని పంచాయతీల్లో ఏడేళ్లుగా సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. చిత్తూరు గ్రామీణ ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న కుండీలను చిత్రంలో చూడొచ్చు.– న్యూస్‌టుడే, చిత్తూరు గ్రామీణం

ఈ గుంత ప్రమాదకరం

మండలంలోని పెనుమూరు పెద్దచెరువు మొరవలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గతేడాది బాగు చేసి తారు వేసి పూడ్చారు. ఇటీవల వర్షాలతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. దీంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల చోదకులు అవస్థలు పడుతున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో అదుపు తప్పుతున్నారు. అధికారులు స్పందించి సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెనుమూరు

మురుగు కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

గుడిపాల: మండలంలోని మండికృష్ణాపురం ఎస్సీకాలనీలోని మురుగు కాలువలను శుభ్రం చేశారు. ఇక్కడ సమస్యపై 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితవగా ఈవోపీఆర్డీ కృష్ణప్రసాద్ స్పందించారు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కాలువలను శుభ్రం చేయించారు.

శాకాహారంతో ఆరోగ్యం

శాకాహారం ఆరోగ్యానికి మంచిదని, జీవహింస చేయకూడదని, ధ్యానంతో మనసుకు శాంతి లభిస్తుందని కుప్పాలపల్లిలోని బ్రహ్మర్షి ప్రతిజీ పిరమిడ్ ధ్యాన ఆశ్రమం సభ్యులు పేర్కొన్నారు. బంగారుపాళ్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

అబుల్ కలాం సేవలు స్ఫూర్తిదాయకం

మాట్లాడుతున్న డీఆర్‌వో మోహన్‌కుమార్, చిత్రంలో అధికారులు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని డీఆర్‌వో మోహన్‌కుమార్ అన్నారు. ఆజాద్ జయంతిని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి చిన్నారెడ్డి, నాయకులు చిట్టిబాబు, అర్షద్ అయూబ్‌ఖాన్, రెహమాన్, జాకీర్, అన్సర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. ● పుత్తూరు, పాలసముద్రం: విద్య ద్వారా అభివృద్ధి సాధ్యమని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాళ్లు కోటేశ్వరయ్య, నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

పాడి రైతులూ.. ప్రోత్సాహం అందుకోండి

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధి హామీ అధికారులు

తవణంపల్లె, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసం పెంచే వారికి అవసరమైన నిధులు ఇచ్చే ప్రణాళికపై పశు సంవర్ధక శాఖ పోషకులకు అవగాహన కల్పిస్తోంది. వ్యవసాయం తర్వాత పశు పోషణకు అన్నదాతలు ప్రాధాన్యం ఇస్తారు. పాడి దిగుబడిపై వచ్చే ఆదాయంతో ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ తరుణంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పచ్చగడ్డి పెంపునకు రాయితీలు అందజేస్తోంది.

జిల్లాలో పశుగ్రాసం సాగు వివరాలు..

మండలం	రైతుల సంఖ్య	విస్తీర్ణం (ఎకరాల్లో..)
తవణంపల్లె	8	4
ఐరాల	137	82.25
పూతలపట్టు	79	36.75
బంగారుపాళ్యం	43	15.75
యాదమరి	86	34.5

జాబ్‌కార్డు ఉంటేనే రాయితీ..

అయిదు ఎకరాల్లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ, చిన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 50 సెంట్ల వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంటుంది. జాబ్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రాయితీ వర్తిస్తుంది. రైతు సేవా కేంద్రం, మండలంలోని పశు వైద్యాధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు భూమిని పరిశీలించి నీటి వసతి కలిగిన రైతులను పథకానికి ఎంపిక చేస్తారు.

● 50 సెంట్ల భూమికి కూలీల వేతనం, సామగ్రి కలిపి రూ.32,992 ఖర్చు. 40 సెంట్లకు రూ.26,394, 30కి రూ.19,790, 20కి రూ.13,195, 10కి రూ.6,559 చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి..

పశువుల కోసం రైతులు అయిదేళ్ల పాటు గ్రాసం పెంచుకోవచ్చు. రైతులకు వ్యవసాయ, విత్తన, ఎరువుల ఖర్చులకు ప్రభుత్వం పూర్తి రాయితీ ఇస్తుంది. ఆసక్తి ఉన్న వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- బాల, ఏపీవో, తవణంపల్లె

శ్మశానవాటికకు దారి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: మండలంలోని చౌటూరులో శ్మశానవాటికకు దారి కల్పించారు. ఇటీవల గ్రామంలో జరిగిన ప్రజా దర్బారులో గ్రామస్థులు ఎమ్మెల్యే థామస్‌కు సమస్య తెలియజేయడంతో ఆయన స్పందించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో తహసీల్దారు నాగరాజు మంగళవారం గ్రామానికి చేరుకొని రైతులతో చర్చించారు. దారి ఏర్పాటు చేయించారు. 50 ఏళ్ల సమస్య పరిష్కారం అయ్యిందని గ్రామస్థులు ఆనందించారు.

ఆలయ అభివృద్ధికి కృషి

పుత్తూరు, న్యూస్‌టుడే: ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని కామాక్షీ సమేత సదాశివేశ్వరాలయం అధ్యక్షుడు దిలీప్‌కుమార్, ఈవో జయకృష్ణ కోరారు. పుత్తూరులోని ఆలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. భక్తులు సంప్రదాయ దుస్తులతో రావాలన్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకొని తాత్కాలిక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. చిల్లర నాణేల కొరతతో ఫోన్‌పే ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఇరువర్గాల ఘర్షణపై కేసు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరం అప్పాచ్చారి వీధికి చెందిన ప్రమీల, పుష్ప వర్గాల మధ్య స్థల విషయమై ఘర్షణ జరిగిందని సీఐ హనుమంతప్ప మంగళవారం తెలిపారు. వారు దాడులు చేసుకోవడంతో ప్రమీల, వెంకటేష్‌కు గాయాలైనట్లు చెప్పారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

రోడ్డుపై వివాహిత బైఠాయింపు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: చిత్తూరు- పలమనేరు జాతీయ రహదారిపై వివాహిత రోడ్డుపై బైఠాయించిన ఘటన మంగళవారం జరిగింది. సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు. . ఎద్దులవారిపల్లెకు చెందిన వివాహిత (30), నల్లగాంపల్లెకు చెందిన వ్యక్తి (41) నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. ఆయన దూరంగా పెట్టడంతో వివాహిత రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. గతంలోనే వేర్వేరుగా వివాహాలు జరిగాయని సీఐ చెప్పారు. ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చామని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు చేపడతామన్నారు.

ప్రమాణాలు పాటించకపోతే కేసులు

బస్సు పరిశీలిస్తున్న ఎంవీఐ చంద్రశేఖర్, డీఎస్పీ రవికుమార్

పుత్తూరు, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని ఎంవీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. పుత్తూరులో ప్రైవేటు పాఠశాలల, కళాశాలల బస్సులను మంగళవారం డీఎస్పీ రవికుమార్, సీఐ శేఖర్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మానవ తప్పిదాలతో ప్రాణాలు పోతున్న నేపథ్యంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. సమస్యలు గుర్తించి యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లామని, 10 రోజుల్లో మార్పు రాకపోతే చర్యలు చేపడతామన్నారు.

బాధితులకు పరిహారం ఇవ్వాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: కేవీబీపురం మండలంలోని రాయలచెరువుకు గండి పడటంతో నిరాశ్రయులుగా మారిన కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగరాజు డిమాండ్ చేశారు. కళ్లత్తూరు ఎస్సీ కాలనీలో మంగళవారం మహిళలకు చీరలు, పిల్లలకు దుస్తులు, వస్తువులు పంపిణీ చేశారు. దళితవాడను మెట్ట ప్రాంతానికి తరలించి 5 సెంట్ల భూమి, రూ.5 లక్షలు, సాగు భూమి పంపిణీ చేయాలన్నారు. నాయకులు జనార్దన్, వెంకటేష్, రాజేశ్వరి, జ్ఞానమ్మ, కవిత, సరళ, మునిశంకర్ ఉన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న నాగరాజు, వెంకటేష్

రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వడమాలపేట, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 జూడో పోటీల్లో వడమలపేట పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అన్నపూర్ణ బంగారు పతకం సాధించినట్లు హెచ్‌ఎం కరుణానవనీతం, పీడీ చంద్రశేఖర్‌రాజు తెలిపారు. అండర్-14 రెజ్లింగ్‌లో ఎన్.వినయ్‌కుమార్ రజతం, యోగేశ్వర్, షణ్ముగం కాంస్యాలు, అండర్-17 జూడోలో గీతిక రజత పతకాలు సాధించారని తెలిపారు. డిసెంబరులో మణిపుర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో అన్నపూర్ణ పాల్గొనున్నట్లు హెచ్‌ఎం తెలిపారు.

ప్రపంచకప్ విజయమే స్ఫూర్తి

పాలసముద్రం, న్యూస్‌టుడే: మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచకప్ విజయమే అందరికీ స్ఫూర్తి అని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తిరుమలరాజపురం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం మురళీకృష్ణమరాజు పేర్కొన్నారు. మంగళవారం అదే గ్రామానికి దాత యువరాజు పాఠశాలకు రూ.45 వేల విలువైన క్రీడా పరికరాలు అందజేశారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గ్రామ పెద్ద నరసరాజు, ఉపాధ్యాయులు మురుగదాసు, విజయకుమార్ పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు ఇస్తున్న దాత యువరాజు

కార్తిక వన మహోత్సవం

పూజలు చేస్తున్న సంఘ సభ్యులు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలికలోని రాచపాళెం సమీపంలో ఉన్న లక్ష్మీకనకదుర్గమ్మ ఆలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బ్రాహ్మణ సేవా సమాజం సభ్యులు కార్తిక వన మహోత్సవం నిర్వహించారు. శ్రీశివానందస్వామి పర్యవేక్షణలో గణపతిపూజ, మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం చేపట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మహేష్‌శర్మ, కోశాధికారి నవీన్ కుమార్‌శర్మ, వేదపండితులు సుమన్‌కుమార్‌శర్మ, నవీన్, తిప్పావజ్జుల శ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

పారిశ్రామిక ప్రగతికి ప్రాధాన్యం

పలార్లపల్లెలో శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. పురపాలిక పరిధిలోని పలార్లపల్లెలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్(ఎఫ్ఎఫ్‌సీ) నిర్మాణాన్ని సీఎం వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పలార్లపల్లెలో 18.5 ఎకరాల భూమిని కేటాయించి, రూ.15.66 కోట్ల పెట్టుబడితో పరిశ్రమను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేష్‌బాబు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరుకు మహర్దశ

పుంగనూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో పుంగనూరుకు మహర్దశ కలగనుందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని చదళ్ల వద్ద మంగళవారం ఎంఎస్ఎంఈ పార్కుకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. పలమనేరు ఆర్డీవో భవాని, తహసీల్దారు రాము, కమిషనరు మధుసూదనరెడ్డి, మాజీ ఎంపీపీ రత్నమ్మ, సింగిల్ విండో ఛైర్మన్ పగడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

13న అయ్యప్పస్వామి పడిపూజ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: నెల్లిపట్లలో ఈ నెల 13న అయ్యప్పస్వామి పడిపూజ, అగ్నిగుండ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు.. సోమల, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఆలసత్వం వహించకుండా సకాలంలో స్పందించి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంతో పాటు నివేదికలు, సర్వేలు పూర్తి చేయాలని ఎంపీడీవో ప్రసాద్, ఈవోపీఆర్డీ లక్ష్మీదేవి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు జరిగిన సమావేశంలో తగు సూచనలు ఇచ్చారు.

నూతన కమిటీ ఏర్పాటు

కుప్పం పట్టణం: కుప్పం గ్రామదేవత శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ పాలకవర్గ ఛైర్మన్‌గా బీ.ఎం.కె రవిచంద్రబాబుతో పాటు మరో 11 మందికి పాలకవర్గంలో అవకాశం కల్పించారు. పాలకవర్గానికి రెండేళ్ల పదవీకాలం కల్పిస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు.

కమ్మపల్లెలో ఏనుగుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలోని కమ్మపల్లె పంచాయతీలో పంటలపై సోమవారం రాత్రి ఏనుగుల గుంపు దాడులు చేశాయి. బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన మోహన్‌రెడ్డి, మనోజ్, రామిరెడ్డి, తిమ్మారెడ్డి, దేశిరెడ్డిగారిపల్లె సహదేవరెడ్డి, కేశవులురెడ్డి, రవీంద్రరెడ్డి, గరుడారెడ్డి, నారాయణరెడ్డి, కమ్మపల్లె సిద్ధయ్యనాయుడు రైతులకు చెందిన పంటలను నాశనం చేశాయి.

జాతీయ రహదారి.. గుంతలతో నిండెనోయి..!

▸ ప్రమాదకరంగా రోడ్లు
▸ ఇబ్బందుల్లో వాహనదారులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కృష్ణగిరి-పలమనేరు జాతీయ రహదారి అడుగడుగునా గుంతలతో దర్శనమిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్రాంతి నాటికి రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలు.. మరో వైపు అక్రమంగా అధిక లోడ్లతో వెళ్తున్న గ్రానైట్ లారీల కారణంగా రహదారులు ధ్వంసమయ్యాయి. కుప్పం నుంచి వి.కోట వరకు జాతీయ రహదారి దెబ్బతినడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. పలు ప్రాంతాల్లో అడుగు లోతుకు గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనాలు రాత్రిళ్లు కనిపించక గుంతల్లో దించి ప్రమాదాల పాలవుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

కుప్పం బైపాస్‌లోని ఫ్లైఓవర్ వంతెన వద్ద అడుగు లోతులో గుంతలు ఏర్పడ్డాయి. వంతెన పై నుంచి వాహనాలు వేగంగా వస్తూ గుంతలను గమనించక వాటిలో దిగుతూ అదుపు తప్పుతున్నాయి. అసలే ప్రమాదాలకు కేంద్రంగా మారిన వంతెన కూడలికి గుంతలు తోడవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ✦ కుప్పం మండలంలోని గణేశ్‌పురం, శాంతిపురం మండలం పోడూరు, కడపల్లె వద్ద అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఇంకా గంగవరం మండలం మన్నారునాయనపల్లె, బంగారుపాళ్యం బలిజపల్లె వద్ద రోడ్డు గుంతలతో దర్శనమిస్తోంది.

కడపల్లె వద్ద ఏర్పడిన గుంతలు..

పదిహేను రోజుల్లో పూర్తి..

జాతీయ రహదారిలో వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను పదిహేను రోజుల్లో పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. వర్షాలు తగ్గడంతో ఇప్పటికే పెద్ద గుంతలను పూడ్చుతున్నాము. జాతీయ రహదారిలో ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకుంటాం.
- నాగేంద్ర, ఏఈ, జాతీయ రహదారుల శాఖ

చామంతి ధరహాసం..!

దసరా.. దీపావళి పండుగలకు చామంతికి గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిలింది. మొదటి విడతలో పండించిన చామంతి పూలు కిలోకు కనీసం రూ.3 కూడా పలకని స్థితిలో నష్టాలను మిగుల్చుకున్నారు. ప్రస్తుతం రెండో విడత చామంతిని సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధరతో చక్కటి లాభాలు చేకూరుతున్నాయి. కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో చామంతి తోటలు సాగులో ఉన్నాయి. మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.150 వరకు ధర పలుకుతోంది.
– న్యూస్‌టుడే, శాంతిపురం

ఆగమోక్తం.. పవిత్రోత్సవం

కాణిపాకం: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు రెండో రోజు మంగళవారం ఆగమోక్తంగా నిర్వహించారు. అలంకార మండపం వద్ద రెండు, మూడు కాల పూజలు చేశారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు చిట్టిబాబు, బాలాజీనాయుడు, భక్తులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో తాత్కాలిక దారి

సోమల: మండలంలోని నంజంపేట-సూరయ్యగారిపల్లె మార్గంలో తుగడంవారిపల్లె వద్ద దెళవాయిచెరువులో తాత్కాలిక దారి ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయింది. నెలరోజులకు పైబడి ఆ మార్గంలో తుగడంవారిపల్లె, ఎం.వడ్డిపల్లె, సి.వడ్డిపల్లె, పొదలకుంటపల్లె గ్రామాల ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం జనసేన మండల అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో తాత్కాలిక దారిని బాగు చేయడంతో రాకపోకలు కొనసాగుతున్నాయి.

బాధితురాలిని పరామర్శిస్తున్న హరిప్రసాద్

అండగా ఉంటాం

పలమనేరు, న్యూస్‌టుడే: ముసలిమడుగులోని కుంకీ ఏనుగుల శిబిరాన్ని సందర్శించడానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వచ్చిన సమయంలో హేమలత అనే మహిళ గాయపడిన విషయం విదితమే. డిప్యూటీ సీఎం పంపిన బహుమతిని బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఆమెకు అందించారు. ఎలాంటి కష్టమొచ్చినా అండగా ఉంటామని బాధితురాలికి పవన్‌కల్యాణ్ పంపిన ఉత్తరాన్ని కూడా అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మంగళం పంచాయతీ గెరిగిపల్లెలో రోడ్డుపై చెత్తను తొలగించాలి.
– వెంకటరమణ, గెరిగిపల్లె

సమాధానం: చెత్త వ్యర్థాలను తొలగించి సమస్య పరిష్కరిస్తాం. – మహేష్ కుమార్, కార్యదర్శి

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని అంగడి వీధిలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. – ఆనంద, పలమనేరు

సమాధానం: సిబ్బంది పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

వీధి దీపం ఏర్పాటు

స్పందనకు వందనం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పాతపేట గుడుపల్లె రోడ్డు కూడలి వద్ద ప్రధాన రహదారిలో వీధి దీపం ఏర్పాటు చేసేందుకు అధికారులు గుంతను తవ్వారు. రోడ్డు మధ్యలో రోజుల తరబడి ఉన్న గుంత ప్రమాదకరంగా మారడంతో స్థానికులు సమస్యను 'ఈనాడు'కు తెలిపారు. సమస్యపై 'మేమున్నాం.. మీకు తోడుగా..'లో వార్త ప్రచురితం కావడంతో స్పందించిన పుర అధికారులు విద్యుత్తు వీధి దీపం ఏర్పాటు చేశారు.

పారిశుద్ధ్య చర్యలు..

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం జమిందారు పార్కులో మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు.

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పల్లెవీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలు అధ్వానంగా ఉన్నాయని 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త రావడంతో అధికారులు ఆ మేరకు స్పందించారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ నాగరాజ్, డా.సునీల్‌రాజ్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీసీ నాగరాజ్ మాట్లాడుతూ.. అబుల్ కలాం విద్యాశాఖ మంత్రిగా ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. **చౌడేపల్లె, కల్లూరు, న్యూస్‌టుడే:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేకేపేట నందవనం ప్రభుత్వ ఇంటర్ కళాశాల మౌలానా అబ్దుల్‌కలాం అజాద్ జయంతి సందర్భంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ జయప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కుప్పం గ్రామీణ:** కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలోని విద్యావిభాగంలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆచార్యులు యశోద, విజయవర్ధిని, సహాయ ఆచార్యులు మెర్సీజ్యోతి పాల్గొన్నారు. **పుంగనూరు గ్రామీణ:** స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

కౌశల్ పరీక్షకు ఆనిగానూరు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

రామకుప్పం, న్యూస్‌టుడే: కౌశల్ పరీక్షకు మండల పరిధిలోని ముగ్గురు ఆనిగానూరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఆదిశేషయ్య బుధవారం తెలిపారు. 9వ తరగతికి చెందిన కార్తిక్, నవీన్, ఉదయశ్రీ జిల్లాస్థాయిలో ఈ నెల 27, 28న నిర్వహించనున్న కౌశల్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

నీటి వృథా.. కట్టడి పట్టదా..?

పురపాలిక పరిధిలోని కమతమూరులో అమ్మవారి ఆలయం వద్ద ఉన్న తాగునీటి బోరు పైపు పగిలి పోవడంతో నీరు వృథాగా పోతోంది. నీరు నిల్వ ఉండటంతో పరిసరాలు అధ్వానంగా ఉంటున్నాయి. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. తాగునీటి పైపులను మరమ్మతు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

రూ.లక్షలు పెట్టి.. నిర్లక్ష్యంగా వదిలి

కుప్పం పురపాలికలో సుందరీకరణలో భాగంగా ప్రధాన కూడళ్లు, డివైడర్ల మధ్యలో రూ.లక్షలు వెచ్చించి మొక్కలు నాటారు. అయితే సంరక్షణ విస్మరించడంతో మేకలు, ఆవులు తింటూ నాశనం చేస్తున్నాయి. దీంతో అనుకున్న లక్ష్యం నీరుగారుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా మొక్కల రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

పొంచి ఉన్న ప్రమాదం

పుంగనూరు-మదనపల్లె మార్గంలోని లక్ష్మీనగర్ సమీపంలో ఫుట్‌పాత్ ఆనుకుని విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఎలాంటి రక్షణ ఏర్పాట్లు చేయకుండా నియంత్రికను దిమ్మెపై పెట్టి వదిలేశారు. ఏ మాత్రం ఆజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం బారిన పడే అవకాశముందని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ విషయమై విద్యుత్తుశాఖ ఏఈ శ్రీనివాసులును వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

గ్రామాల్లో రోడ్లకు సొబగులు

మండల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గ్రామాల్లో వీధుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చింది. మొదటి విడతలో రూ.6 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లను నిర్మించారు. రెండో విడతలో సిమెంటు రోడ్లకు రూ.13 కోట్ల అంచనాలతో నిధులు మంజూరు కావడంతో నిర్మాణాలు సాగుతున్నాయి. ప్రస్తుతం గుంజార్లపల్లె పంచాయతీ పెద్దబొమ్మనపల్లె రోడ్డు నిర్మాణాన్ని రూ.43 లక్షలతో చేపడుతున్నారు. అబకలదొడ్డి పంచాయతీలోని ఎల్లప్ప కొటాలకు రూ.15లక్షలతో సిమెంటు రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. - న్యూస్‌టుడే, శాంతిపురం

మహాసభను విజయవంతం చేయాలి

పుంగనూరు, చౌడేపల్లె, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఈ నెల 16న నిర్వహించే మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని పుంగనూరు, చౌడేపల్లె మాలమహానాడు సంఘ నాయకులు అశోక్, మణి వేర్వేరు ప్రకటనల్లో కోరారు.

13న మండల సర్వసభ్య సమావేశం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల స్థాయి అధికారులు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

గుడుపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు సిద్ధం కావాలని నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధి గుండ్లసాగరం, కనమనపల్లె, యామగానిపల్లె పంచాయతీ కేంద్రాల్లో తెదేపా సమావేశాలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు అమలుచేస్తున్న పథకాలు, అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఏఎంసీ ఛైర్మన్ జీఎం.రాజు, నాయకులు హేమాంబరగౌడు, శ్రీనివాసులు, ఉదయ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి బాలాజీ, యూనిట్ ఇన్‌ఛార్జి రాఘవేంద్ర, రెస్కో డైరెక్టరు బాలగంగాధర్ పాల్గొన్నారు.

చదువుతోనే జీవితాల్లో మార్పు

విద్యార్థినికి సైకిల్ అందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పలమనేరు, న్యూస్‌టుడే: చదువుతోనే అందరి జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని దొడ్డిపల్లె ఎస్టీ కాలనీలో రోప్స్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చేతుల మీదుగా గ్రామంలోని ఐదుగురికి పేద విద్యార్థులకు సైకిళ్లు, 50 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ద్రవిడ వర్సిటీ వైస్‌ఛాన్సలర్ దొరస్వామినాయుడు, నాయకులు కిషోర్‌గౌడు, వెంకటమునిరెడ్డి, నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉద్యోగమేళా

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కడా కార్యాలయంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హోసూరులో రాండ్‌స్టాడ్ ఆపరేషనల్ పరిశ్రమలో ఎలక్ట్రానిక్స్ తయారీ, అసెంబ్లింగ్ ఆపరేటర్‌గా పని చేసేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాల్గొనాలని కోరారు.

శెభాష్ షంషీర్.. చిత్తూరు (నేరవార్తలు): శ్రీనగర్‌లో జరిగిన పదో ఆల్ ఇండియా పోలీసు జూడో క్లస్టర్-2025 పోటీల్లో కాంస్యం సాధించిన కానిస్టేబుల్ షంషీర్‌ను ఎస్పీ తుషార్‌డూడి మంగళవారం అభినందించారు. పోలీసులు విధి నిర్వహణలోనే కాకుండా క్రీడా పోటీల్లోనూ సత్తా చాటి శాఖ గౌరవాన్ని పెంచాలని సూచించారు.

కోర్టు పోలీసులపై బార్ సభ్యుల ఫిర్యాదు

సమావేశంలో పాల్గొన్న బార్ సభ్యులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కోర్టు కానిస్టేబుళ్లు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. మంగళవారం వారు ఆ మేరకు బార్ కార్యాలయంలో ఓ తీర్మానం చేశారు. కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుళ్లు ముఖ్యమైన కేసు పత్రాలను కొందరు న్యాయవాదులకు అందజేస్తున్నారని... ఆ పత్రాలు ప్రత్యేక న్యాయవాదికి మాత్రమే ఇవ్వాల్సి ఉండగా ఆ నిబంధనలను వారు పాటించడం లేదన్నారు. దీంతో కోర్టు కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతోందని ఆరోపించారు. ఈ విషయాన్ని పలమనేరు డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.

అందరి ఆమోదంతో రోడ్డు విస్తరణ

పలమనేరు: పెద్దపంజాణి మండలం రాయలపేటలో రోడ్డు విస్తరణ పనులు అందరి ఆమోదంతోనే చేపట్టాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో రోడ్డు ఇరుకుగా ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే రోడ్డు వెడల్పు చేయడానికి అందరి ఏకాభిప్రాయం తీసుకోవాలని చెప్పారు. అందరి ఆమోదం తెలిపిన తర్వాత పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పోటీ ఏదైనా.. గెలుపే లక్ష్యం

✦ వివిధ క్రీడల్లో రాణిస్తున్న బాలికలు

పుంగనూరు, చౌడేపల్లె, న్యూస్‌టుడే: నిరంతర సాధన, సాధించాలన్న తపన, చిత్తశుద్ధి ఉంటే ఏ క్రీడలోనైనా రాణించవచ్చు.. దీన్ని బాగా వంటబట్టించుకున్నారు ఈ విద్యార్థినులు. చిన్నతనం నుంచే చదువుతో పాటు తమకు ఆసక్తి ఉన్న రంగంపై అడుగులు వేస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సొంతం చేసుకుంటున్నారు.

పోటీపడుతున్న విద్యార్థినులు

అండర్-17లో రాష్ట్రస్థాయి

ఇందు

చౌడేపల్లె మండలం మర్రిమాకులపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఇందు తొమ్మిదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు ప్రమీల, మురళి. క్రీడల పట్ల మొగ్గుచూపుతున్న కుమార్తెను తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు. అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటింది. అండర్-17లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.

జాతీయస్థాయిలో సత్తా చాటుతూ..

అనుశ్రీ

చౌడేపల్లె మండలం మర్రిమాకులపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అనుశ్రీ తల్లిదండ్రులు రమేష్, వసంత. వాలీబాల్ పోటీల్లో అండర్-14లో జాతీయస్థాయిలో సత్తా చాటింది. అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తుండటంతో తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు

కబడ్డీ పోటీల్లో బంగారు

పల్లవి

పుదిపట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పల్లవి తల్లిదండ్రులు శేఖర్‌రెడ్డి, మంజుల. కబడ్డీ క్రీడపై మక్కువ ఉండటంతో ఆరో తరగతి నుంచే పోటీల్లో పాల్గొంటోంది. తొమ్మిదో తరగతి చదువుతున్న ఆమె కబడ్డీ పోటీల్లో జాతీయస్థాయిలో ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించింది.

షాట్‌పుట్‌లో ప్రతిభ

లాస్య

పుదిపట్ల ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న లాస్య తల్లిదండ్రులు రమణ, షాహీన. షాట్‌పుట్‌లో పాల్గొంటూ తనదైన ప్రతిభ చూపుతోంది. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించి ప్రశంసాపత్రం, పతకం అందుకుంది.

దాడి చేయడం అన్యాయం

పుంగనూరు, న్యూస్‌టుడే: చౌడేపల్లె మండలం కాటిపేరికి చెందిన భాస్కర్‌పై దాడి చేసి గాయపరచిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శనం డిమాండు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని మంగళవారం ఆయన పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలం వద్ద బాధితుడిపై ఓ వర్గానికి చెందిన కొందరు దాడి చేశారన్నారు. నాయకులు ఎన్ఆర్ అశోక్, మోహన్, మనోహర్ పాల్గొన్నారు.

గాయపడ్డ నెమలి స్వాధీనం

పుంగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని మంగళంలో మంగళవారం ఉదయం ఓ నెమలి గాయపడటంతో గుర్తించిన స్థానికులు అటవీశాఖ సిబ్బందికి అందించారు. పశు వైద్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యసేవలు నిర్వహించారు.

పోలీసులకు ఫిర్యాదు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: కాటిపేరికి చెందిన భాస్కర్‌కు చెందిన భూమిలోకి పక్కనే ఉన్న అగస్తిగానిపల్లెకు చెందిన జయశంకర్, వెంకట్రమణ, గంగిరెడ్డిలు అక్రమంగా ప్రవేశించి పొలాన్ని దున్నుతుండగా భాస్కర్ అడ్డుకొన్నారు. దీంతో అతనిపై దాడి చేసి గాయపరిచారు. బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

(c) eenadu

‘మొంథా’ తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. ‘ తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించేలా చూడాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి’ అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తామన్నారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలను సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారని.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్ యూనిట్
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్

ఈనాడు, ఒంగోలు: “కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్ యూనిట్ రిలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతోంది. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’కు ఇదొక ఉదాహరణ” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో చురుగ్గా చేస్తున్నామని రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు అర్జున్ బసు ముఖ్యమంత్రితో చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు

వేస్ట్ ఆయిల్‌ను రీసైక్లింగ్ చేసే యూనిట్ ప్రారంభించా. ‘వన్ ఉమెన్- వన్ ఆంత్రప్రెన్యూర్’ కింద దరఖాస్తు చేస్తే అవకాశం లభించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించగలుగుతున్నా.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపించింది: బి.అనుదీప్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త

బీటెక్ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి. అప్పట్లో ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్ బాటిల్ తయారీ యూనిట్ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్ అండ్ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

‘భాగస్వామ్య’ పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై లోగో

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ‘భాగస్వామ్య’ సదస్సుకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్) నినాదంతో నిర్వహించే సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్ హ్యాంగర్‌తో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లను, బీచ్ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతో పాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళితం, స్థిరత్వం, నమ్మకం అనే ఆలోచనల్ని సూచిస్తోంది. భాగస్వామ్యాలు వృద్ధిని ఎలా నడిపిస్తాయో, ఆవిష్కరణలు ఎలా పెంపొందిస్తాయో.. సాంకేతికత భవిష్యత్తును ఎలా నిర్మిస్తుందో అర్థమయ్యేలా లోగోను రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ అవకాశాలను ప్రతిబింబించారు. వాణిజ్య అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఏదు చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞాన శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించే రంగులున్నాయి. మధ్యలో భారతదేశాన్ని గ్లోబ్ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవోటెల్ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. ఆరోజు ఉదయం గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు నిర్వహణ వేదిక ఏర్పాటుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరంతా 13కల్లా విశాఖ చేరుకుంటారు. మరో 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులొస్తున్నారు. తూర్పు, తూర్పు ఆసియాతో పాటు అరబ్ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ.9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీల విభాగంలో తొలి 2 స్థానాలనూ సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణకు అద్భుతంగా పనిచేసిన వ్యక్తులకు కేటాయించిన అవార్డుకు రాష్ట్రానికి చెందిన పొదిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగంలో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్ సంజయ్ జన్ భాగీదారి కార్యక్రమం అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబర్ 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్ షీట్లు, బార్‌కోడ్లు, కంట్రోల్ బండిల్స్ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణపత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకనైనా పారదర్శకంగా వ్యవహరించాలని.. ఏదైనా తప్పు జరిగితే సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపూర్, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్‌ఫోర్స్) బృందాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు, ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో దాక్కున్న, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

బాలల విజ్ఞాన ఉత్సవానికి ఆహ్వానం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో తిరుపతి బాలోత్సవం, సైన్స్‌సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే నాలుగో విడత బాలల విజ్ఞాన ఉత్సవానికి విద్యార్థులు హాజరవ్వాలని సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీనివాసనెహ్రూ తెలిపారు. మంగళవారం ఆహ్వాన గోడప్రతులను ఆవిష్కరించారు. డిసెంబరు 6, 7న నిర్వహించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైన్స్ ఫెయిర్, సైన్స్‌డ్రామా, ఐడియాథాన్ పోటీలు నిర్వహిస్తామని, ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులను ఈనెల 30వ తేదీ లోపు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 0877-86202, 79896 94681 నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఆనంద నిలయాన్ని శుభ్రం చేస్తున్న అధికారులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఉదయం ఆరు నుంచి 9 గంటల వరకు అమ్మవారి గర్భాలయం, ఆనందనిలయం, ధ్వజస్తంభం, అనుబంధ ఆలయాలను పరిమళ ద్రవ్యాలతో శుభ్రం చేశారు. తితిదే జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు. ● తిరుమంజనం పురస్కరించుకుని హైదరాబాదుకు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి ఏడు పరదాలు, తిరుపతికి చెందిన మణి మూడు పరదాలను అధికారులకు అందజేశారు.

సమష్టిగా పని చేద్దాం

అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలను అన్నిశాఖల అధికారులు సమష్టిగా పని చేసి విజయవంతం చేద్దామని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. మంగళవారం తిరుచానూరులో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈనెల 17 నుంచి ప్రారంభం బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 20న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అమ్మవారి దర్శనానికి వస్తున్నారని.. ఆమె పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ఈనెల 17న రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు, వీసీ నరసింగరావు తదితరులు

ర్యాగింగ్ విడనాడాలి

తిరుపతి(ఎస్వీయూ): ర్యాగింగ్ విడనాడి.. సోదర భావంతో మెలగాలని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. మంగళవారం ఎస్వీయూలో ర్యాగింగ్ నిరోధకంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీసీ నరసింగరావు మాట్లాడుతూ ఎవరైనా ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, డీఎస్పీ భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

నిలకడలేని టమాటా ధరలు

● కిలో రూ.15లే

ఎగుమతికి సిద్ధం చేసిన టమాటాలు

పుంగనూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ వాణిజ్య పంటల్లో టమాటా సాగుకు రైతులు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఇక్కడ పండించే పంటను తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరితో పాటు తెలుగు రాష్ట్రాలకు ఎగుమతి చేయడంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం టమాటా ధరలు వారం రోజులుగా 10 కిలోల పెట్టె రూ.120 నుంచి రూ.150ల మధ్య ఊగిసలాడుతోంది. 10 కిలోల టమాటా ఈ అక్టోబరులో రూ.180-రూ.200ల వరకు పలికాయి.

● పరిస్థితులు అనుకూలించడంతో..

సాగుకు వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో జిల్లాలో ప్రస్తుతం 1,733 హెక్టార్లలో టమాటా సాగు చేశారు. సాధారణ విస్తీర్ణం కంటే తక్కువగా సాగు చేసినా పొరుగు రాష్ట్రాల్లో దిగుబడులు రావడంతో ఇక్కడ ధరలు తగ్గుముఖం పట్టాయి. పుంగనూరు ప్రాంతంలో సాగు చేసిన తోటల్లో సైతం వర్షాల కారణంగా పూత, పిందెలు రాలిపోవడం తెగుళ్లు అధికమవుతున్నాయి.

● రైతుల్లో ఆందోళన

ఆర్థిక ఇబ్బందులు, పెరిగిన సాగు పెట్టుబడుల మధ్య టమాటా సాగు చేసిన రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ధరలు లేని కారణంగా సొంత ట్రాక్టర్లు, ఆటోలు ఉపయోగించినా, ఇంటి మనుషులు కష్టపడినా సాగు చేసిన పంటకు పెట్టుబడులు దక్కే పరిస్థితి లేదని వాపోతున్నారు. పుంగనూరు, పలమనేరు, వి.కోట మార్కెట్‌లకు రోజుకు సరాసరి 70 టన్నుల టమాటాలు వస్తున్నాయి.

పెట్టుబడులు దక్కని పరిస్థితి

టమాటా సీజన్‌లో ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఇతర పంటలను సాగు చేయకుండా రెండెకరాల్లో మొత్తం టమాటా సాగు చేశా. అప్పుచేసి రెండు రూ.లక్షల పెట్టుబడి పెట్టాను. ప్రస్తుత ధరలతో పెట్టుబడులు దక్కని పరిస్థితి ఉంది.

- రమణ, టమాటా రైతు, పుంగనూరు

అరుణ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

విజయవాడ(సూర్యారావుపేట), న్యూస్‌టుడే: ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడిని రూ.24.5 లక్షల మేర మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. గత నెల 13న విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం ఆమెను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సూర్యారావుపేట పోలీసులు ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది మంగళవారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. అనంతరం కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు న్యాయమూర్తి బుధవారానికి వాయిదా వేశారు.

భక్తులను మోసగిస్తున్న తితిదే ఉద్యోగి అరెస్ట్



శంకరయ్య

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులను దర్శనాలు, వసతి పేరుతో మోసగిస్తూ పోలీసులకు దొరక్కుండా తప్పించుకుని తిరుగుతున్న తితిదే ఉద్యోగిని తిరుమల టూటౌన్ పీఎస్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. తితిదేలోని ఇంజినీరింగ్ విభాగంలో మజ్దూర్‌గా మాలే శంకరయ్య పనిచేసేవాడు. ఇతను కొందరు దళారులతో కలిసి భక్తులకు తాను తితిదే ఉద్యోగినని నమ్మించేవాడు. శ్రీవారి బ్రేక్ దర్శనం, అర్చనసేవ, తోమాలసేవ, వసతి గదులు ఇప్పిస్తామని భారీగా మొత్తంలో నగదు వసూలు చేసి మోసగించేవాడు. ప్రజాప్రతినిధుల పీఆర్వోలు, పీఏలతో సన్నిహిత సంబంధాలు పెంచుకుని తప్పుడు సిఫార్సు లేఖలు తయారుచేసి భక్తుల నుంచి నగదు వసూలు చేసేవాడు. రెండేళ్లుగా ఉద్యోగానికి హాజరు కాకుండా పరారీలో ఉంటూ భక్తులను మోసగించడం, వచ్చిన నగదుతో జల్సాలు, బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించేవాడు. ఈ క్రమంలో దీర్ఘకాలంగా పరారీలో ఉన్న మోసగాడిని తిరుమల టూటౌన్ పీఎస్ సీఐ శ్రీరాముడు అరెస్ట్ చేసి అతని నుంచి ఫోన్, రెండు బ్యాంక్ పాస్ పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి సహకరించిన పీఆర్వోలు, ప్రజాప్రతినిధుల పీఏలపైన దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. దళారులు, మోసగాళ్లను గుర్తిస్తే తిరుమల వన్‌టౌన్ పీఎస్ సీఐ నం. 94407 96769, టూటౌన్ పీఎస్ సీఐ 94407 96772 లేదా 112 నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

చిత్తూరు జిల్లా వార్తలు

పూర్వ ఏడీఏకు ఇంక్రిమెంట్ల కోత

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా 2022-24 మధ్య పని చేసిన సావిత్రికి ప్రభుత్వం రెండు ఇంక్రిమెంట్లు కోత విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి ఏడీఏగా పనిచేస్తున్న సమయంలో ఆమె పలు అవకతవకలకు పాల్పడినట్లు అప్పట్లో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. విచారణ సందర్భంలో అవకతవకలపై పూర్తిస్థాయిలో వాస్తవ విషయాలు బయటకు రాలేదు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న సావిత్రికి రెండు ఇంక్రిమెంట్లు కోత విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. సావిత్రి ప్రస్తుతం చిత్తూరులో ఏడీఏగా పని చేస్తున్నారు.

అలిపిరిలో విస్తృత తనిఖీలు

దిల్లీ పేలుడు నేపథ్యంలో తిరుమల, తిరుపతిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. శ్రీవారి దర్శనార్థం నిత్యం వేలసంఖ్యలో భక్తులు వస్తుండటంతో సాయుధ తనిఖీలు పెంచారు. అలిపిరిలోని టోల్‌గేట్ వద్ద తిరుమలకు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అనుమతిస్తున్నారు. దీంతో మంగళవారం ఉదయం వాహనాలు బారులు తీరాయి. తగిన పత్రాలు లేకపోతే వెనక్కి పంపుతున్నారు. కాలినడక మార్గంలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. బస్టాండుతోపాటు రైల్వే స్టేషన్‌లోనూ ప్రత్యేక దళాలు తనిఖీలు చేపట్టాయి. **- ఈనాడు, తిరుపతి**

విద్యార్థినిపై ఉపాధ్యాయుడి అఘాయిత్యం

రోడ్డుపై నిందితుడిని తీసుకెళ్తున్న పోలీసులు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు వక్రబుద్ధితో బాలికను వంచించాడు. మూడేళ్లుగా మాయమాటలు చెప్పి లోబరుచుకుని అఘాయిత్యానికి పాల్పడిన ఘటన తిరుపతిలో వెలుగులోకి వచ్చింది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. తిరుపతి వైకుంఠపురానికి చెందిన చెన్నంపల్లి జలపతిరెడ్డి(55) నగరంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. అదే స్కూల్లో 8వ తరగతి చదువుతున్న బాలికను వంచించి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఉపాధ్యాయుడు తరచూ అఘాయిత్యానికి పాల్పడేవాడు. ప్రస్తుతం బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. బాలికలో మార్పును గమనించిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి నిందితుడు జలపతిరెడ్డిని అరెస్టు చేసి.. పోక్సో, అత్యాచారం కేసు నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం అరెస్టు చేసి నగరంలోని రోడ్లపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు.

రెప్పపాటులో అంతులేని శోకం

- ప్రమాదంలో తల్లీకుమారుడి దుర్మరణం

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని చిదిమేసింది. మృత్యురూపంలో దూసుకొచ్చిన ఓ లారీ అంతులేని శోకం మిగిల్చింది. ఘటనలో తల్లీకుమారుడు మృతిచెందడం.. భార్య, కుమార్తె ఆసుపత్రి పాలుకావడం క్షణాల్లో జరిగిపోయాయి. రేణిగుంట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం అందరినీ కలచివేసింది... పట్టణ పోలీసుల కథనం మేరకు... కర్నూలు నగరానికి చెందిన కె.ఎన్.చంద్రభానుసింగ్ (37) చెన్నైలోని సిప్లా మెడికల్ పరిశ్రమలో, శ్రీదివ్య బ్యాంకులో పనిచేస్తున్నారు. వీరికి త్రీక్షణసింగ్ అనే కుమార్తె ఉంది. ఈ ముగ్గురితోపాటు చంద్రభానుసింగ్ తల్లి సరస్వతీబాయి (63) సోమవారం రాత్రి కారులో చెన్నైకి బయలుదేరారు. సరిగ్గా మండలంలోని శ్రీనివాసపురం చెక్‌పోస్టు దాటాక అర కిలోమీటరు దూరంలో వీరి కారును రేణిగుంట నుంచి కడప వైపు వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా చంద్రభానుసింగ్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన సరస్వతిబాయితోపాటు స్వల్పగాయాల పాలైన శ్రీదివ్యను, త్రీక్షణసింగ్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తరలించగా మధ్యలో సరస్వతిబాయి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీదివ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా కుమార్తె క్షేమంగా బయటపడినట్లు వారు వెల్లడించారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు. సీఐ జయచంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గొడవలో పసికందు మృతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. చంద్రగిరి మండలం మిట్టపాలెంకు చెందిన కృష్ణానాయక్ ఏడాది క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కృష్ణానాయక్ భార్య ప్రసన్న తన ఇద్దరి పిల్లలతో పాతపేటలోని శ్రీమూలస్థానమ్మ గుడివీధిలో నివసిస్తోంది. తిరుపతి కొర్లగుంటకు చెందిన సుబ్రహ్మణ్యంతో ఏడు నెలల క్రితం పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న సుబ్రహ్మణ్యం భార్య ఉమ, మరదలు దుర్గ మంగళవారం చంద్రగిరిలోని ప్రసన్న ఇంటికి వచ్చారు. ప్రసన్నపై ఉమ, దుర్గ దాడి చేశారు. ఈ సమయంలో ప్రసన్న చేతిలోని ఏడాది వయసు పసికందు దీక్షిత కింద పడి తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందిందని చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిత తెలిపారు.

అఖిలాండం వద్ద అగ్నిప్రమాదం: యువతికి గాయాలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం ఎదుట ఉన్న అఖిలాండం వద్ద మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన ఓ జంటలోని యువతి దుస్తులు అంటుకుని స్వల్పంగా గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కర్నూలుకు చెందిన ఓ యువతి భర్తతో కలిసి అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి, కర్పూరం వెలిగించే సమయంలో ఆమె చీర కొంగు దీపానికి తగిలి అంటుకుంది. సమీపంలోని భక్తులు మంటలు ఆర్పేశారు. అనంతరం ఆమెను వైద్య చికిత్సల నిమిత్తం తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఆమె కుడి కాలికి స్వల్పంగా కాలిన గాయాలు కాగా చికిత్స అందించి పంపేశారు.

సులభంగా.. సురక్షితంగా..

అందుబాటులోకి శివకోటి- పాశర్లపూడి మార్గం

న్యూస్‌టుడే, మలికిపురం, రాజోలు

కత్తిపూడి- ఒంగోలు మధ్య చేపట్టిన 216 జాతీయ రహదారిలో శివకోటి- పాశర్లపూడి మధ్య రహదారి నిర్మాణం పూర్తయింది. దిండి- చించినాడ వశిష్ఠ వారధి నుంచి పాశర్లపూడి- బోడసకుర్రు వంతెన వరకు 10 మీటర్ల వెడల్పుతో 20.823 కిలోమీటరుల నిర్మించారు. రూ.132 కోట్ల అంచనా వ్యయంతో 2017లో ప్రారంభించగా ఇప్పటికి పూర్తయింది.

బైపాస్ రోడ్డుగా..

రెండు వరుసలు నిర్మిస్తే శివకోడు, రాజోలు, జగ్గన్నపేట, నగరం, మామిడికుదురు కూడళ్లలో పలు దుకాణాలు, గృహాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్న కారణంతో ఎలైన్‌మెంట్‌ను మార్చారు. శివకోటి-పాశర్లపూడి మధ్య దీనికి బైపాస్ రహదారి ఏర్పాటుకు నిర్ణయించారు. దీనికోసం మామిడికుదురు, రాజోలు మండలాల్లో 125 ఎకరాల భూమిని సేకరించారు. కొందరు రైతుల నుంచి అభ్యంతరాలు రావడంతో తీవ్ర జాప్యం ఏర్పడింది. దిండి- పాశర్లపూడి మధ్య 216 జాతీయ రహదారి నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రావడంతో నర్సాపురం, పాలకొల్లు తదితర ప్రాంతాల నుంచి అమలాపురం, కాకినాడ వైపు వెళ్లే ప్రయాణికులకు సులభంగా ఉంది. సమయం బాగా కలిసొస్తుంది. గోదావరిపై దిండి- చించినాడ, పాశర్లపూడి- బోడసకుర్రు, ఎదుర్లంక- యానాం వద్ద వంతెనలను అనుసంధానిస్తుంది. దీంతో కాకినాడ రెండు గంటల కన్నా తక్కువ సమయంలో వెళ్లవచ్చు.

రక్షణాత్మకంగా...

ఈ రహదారి వెంబడి ఎత్తుగా ఉన్న ప్రాంతాల్లో, మలుపుల్లో ఇరువైపులా రక్షణ చర్యలు చేపట్టారు. శివకోటి, పాలగుమ్మి, కడలి తదితర ప్రాంతాల్లో విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. చిన్న చిన్న పనులు పూర్తి చేసి పది రోజుల్లోగానే అధికారికంగా రోడ్డుపై రాకపోకలను అనుమతిస్తామని ఎన్‌హెచ్‌ఏఐ ఏఈ ఎం. వెంకటరమణ తెలిపారు.

అక్షర బీజానికి.. 150 ఏళ్లు

అమలాపురంలో అక్షర వెలుగులకు 150 ఏళ్ల క్రితమే బీజం పడింది. 1875లో ఏర్పాటు చేసిన బడి ప్రస్తుతం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలగా కొనసాగుతోంది. ప్రస్తుత ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు తాత సూర్యనారాయణ, కుడిపూడి ప్రభాకరరావు, కళా వెంక్రటావు వంటి ఎంతో మంది ప్రముఖ రాజకీయ నాయకులు ఇక్కడే ఓనమాలు దిద్దారు. బాలబాలికలకు కలిసి విద్యాబోధన చేసే సమయంలో ఇక్కడ 1,850 మందికి పైగా చదివేవారు. ప్రతి తరగతిలో నాలుగు నుంచి అయిదు సెక్షన్లు ఉండేవి. ప్రస్తుతం 490 మంది ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు. వచ్చే నెలలో 150 ఏళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



-న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్/పట్టణం

ఇల్లు.. చూడాలంటే చాలవు కళ్లు

పి.గన్నవరం మండలం ముంగండ గ్రామంలో మంత్రవాది సుబ్బారాయుడు నిర్మించిన గృహం రాజప్రాసాదాన్ని తలపిస్తోంది. 1938లో నిర్మించిన ఈ ఇల్లు నేటికీ చెక్కు చెదరలేదు. సుమారు 30 గదులు, 50 వరకు కిటికీలు ఉన్నాయి. గోడలు 24 అంగుళాల వెడల్పున, సుమారు 20 అడుగుల ఎత్తుతో నిర్మించారు. లోపలికి వెళితే చల్లగా ఉంటుంది. సుమారు 300 అడుగుల పొడవున అద్భుతమైన ప్రాకారంతో భారీ సినిమా సెట్టింగ్‌ను తలపిస్తుంది. ఒకేసారి 200 మంది నివాసం ఉండేలా సదుపాయాలు ఉన్నాయి. ప్రస్తుతం రెండు కుటుంబాలు మాత్రమే నివసిస్తున్నాయి. సుబ్బారాయుడు వారసులు ఈ వారసత్వ సంపదను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.

-న్యూస్‌టుడే, పి.గన్నవరం

14 నుంచి ప్లషింగ్

ఆత్రేయపురం: రబీ పంటకు సాగునీరు సక్రమంగా అందించేందుకు ఈ నెల 14 నుంచి 16 వరకు గోదావరి డెల్టా ప్రధాన కాలువల చెంతన ఉన్న స్కవర్ స్లూయిస్ వద్ద ఫ్లసింగ్ ఆపరేషన్(బురద తొలగింపు) నిర్వహించనున్నట్లు ఏఈ డి.రాధాకృష్ణ వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీ ఎగువన, పరిసరాల్లో నిలిచిన బురదను దిగువకు పంపేందుకు ఈ ప్రక్రియ చేపడతామన్నారు. 14న ఉదయం పశ్చిమ డెల్టా, 15న మధ్యడెల్టా, 16న తూర్పుడెల్టా స్కవర్ స్లూయిస్‌ల వద్ద జరుగుతుందన్నారు. ఆ సమయంలో నీరు అధిక వేగంతో వెళ్తుందన్నారు.

భక్తులు కొండంత.. భద్రత గోరంత

అన్నవరం, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్నవరం దేవస్థానం ఎంతో ప్రత్యేకం. ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకునేందుకు రోజూ వేల మంది భక్తులు వస్తుంటారు. పర్వదినాల్లో లక్షల్లో ఉంటారు. అయినా భద్రత అంతంతమాత్రమే.

ఇవీ ప్రధాన సమస్యలు..

● పక్కాగా తనిఖీలు జరగట్లేదు. ● కొంతమంది భక్తులు బ్యాగులతోనే నేరుగా ఆలయంలోకి వచ్చేస్తున్నారు. ● టోల్‌గేటు వద్ద తూతూ మంత్రంగానే జరుగుతున్నాయి. ● కొన్ని సందర్భాల్లో అవేమీ లేకుండానే కొండపైకి వాహనాలను అనుమతిస్తున్నారు. ● ఇక మెట్లమార్గంలో ఎలాంటి నిఘా లేదు. ● ఆలయంలో మెటల్, హ్యాండ్ డిటెక్టర్లు లేవు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ఉండట్లేదు.

అన్నవరంలో తీరిదీ..!

నివేదిక బుట్టదాఖలు

2012, 2020లో ఇంటెలిజెన్స్ విభాగ అధికారులు తనిఖీలు చేశారు. పలు సూచనలతో నివేదికను అందజేశారు. తర్వాత ఒక్క అడుగూ పడలేదు.

తీరం గుండె చెరువు

అడ్డంగా తవ్వేసినా అడిగేదెవరు..?

ఈనాడు పరిశీలన

న్యూస్‌టుడే, అల్లవరం

సువిశాల తీరం కోనసీమ సొంతం. దీనికి అనుకుని అటవీ, దేవాదాయ, పట్టాభూములు అధికంగా ఉన్నాయి. కొన్నాళ్లుగా వీటిపై అక్రమార్కుల కన్నుపడింది. గతంలో ఇసుక తిన్నెలు.. సరుగుడు తోటలతో మనోహరంగా ఉండే తీరం నేడు అక్రమ చెరువుల తవ్వకాలతో కళావిహీనంగా మారింది.

చూసినా.. చేసేదేం లేదు..!

జిల్లాలో అంతర్వేది నుంచి భైరవపాలెం వరకు సముద్ర తీరం ఉంది. ఈ ప్రాంతంలో ఎక్కడబడితే అక్కడ అనధికారిక చెరువులు వెలుస్తున్నాయి. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, సఖినేటిపల్లి మండలం అంతర్వేది, మలికిపురం మండలం పరిధిలో కేశనపల్లి, చింతలమోరి, ఉప్పలగుప్తం పరిధిలో వాసాలతిప్ప, ఎస్.యానాం, కాట్రేనికోనలో చిర్రాయానాం, పండిపార, భైరవ పాలెం తదితర ప్రాంతాల్లో ఈ అక్రమ చెరువులు యథేచ్ఛగా సాగులో ఉన్నాయి.

అంతర్వేది పల్లిపాలెంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి చెందిన 350 ఎకరాల్లో 275కు పైగా చెరువులు తవ్వేశారు. వీటిని తొలగించాలని జాతీయ హరిత ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చినా స్పందన లేదు.

నిబంధనలు తుంగలో తొక్కి..

తీరం వెంబడి చెరువులన్నీ సీఆర్‌జడ్, పట్టా భూముల్లో నిర్మించినవే. నిబంధనలు తుంగలో తొక్కి విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చేస్తున్నారు. పట్టా భూముల స్వరూపం మార్చకూడదనే నిబంధన ఉన్నా.. కొందరికి పట్టడం లేదు.

ఓడలరేవులో అక్రమ చెరువు

తీరం వెంబడి ఆక్రమణల తీరిది..

వందల ఎకరాల్లో..

☛ అంతర్వేది తీరం వెంబడి సుమారు 350 ఎకరాల్లో 270 చెరువులు తవ్వారు. ☛ గొల్లపాలెం, తూర్పుపాలెం తీరం వెంబడి 300 ఎకరాల్లో, గోగన్నమఠం పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో 180 ఎకరాల్లో చెరువులున్నాయి.

మలికిపురం మండలం పరిధిలో తీరం వెంబడి అక్రమ చెరువులను గుర్తించి తొలగింపునకు చర్యలు తీసుకున్నా, కొన్నిచోట్ల ఇంకా సాగు జరుగుతోంది.

ఇవీ నష్టాలు

★ తీరం వెంబడి అనధికారిక సాగు వల్ల భూగర్భ జలాలు ఉప్పగా మరుతున్నాయి. ★ తీర ప్రాంత వాసులకు గుక్కెడు నీళ్లు దొరకడం కష్టంగా మారుతుంది. ★ పరిసరాల్లోని కొబ్బరి చెట్లు మోడుబారిపోతున్నాయి. ★ మడచెట్లను ఇష్టాను సారంగా నరికేస్తున్నారు.

అల్లవరం మండలం పరిధిలో ఓడలరేవు, కొమరగిరిపట్నం పంచాయతీల పరిధిలో తీరం వెంబడి వందల ఎకరాల్లో అక్రమ చెరువులు ఉన్నాయి.

నివేదిక ఇస్తాం..

జిల్లా వ్యాప్తంగా ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఆక్వా జోన్‌లో లేనివాటిని గుర్తించి సమగ్ర వివరాలతో నివేదిక తయారు చేస్తారు. వాటిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. -కె.మాధవి, డీఆర్వో

● తీరం పొడవు: 93 కి.మీ. ● తీర మండలాలు: 7 ● గ్రామాలు: 34 ● అక్రమ చెరువులు: 7 వేల ఎకరాలు

రాజమహేంద్రవరం మీదుగా ప్రత్యేక రైళ్లు

విజయవాడ, సాంబమూర్తినగర్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ❖ అనకాపల్లి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు (07179): 15 సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. ❖ తుని, హంసవరం, అన్నవరం, రావికమతం స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఈ నెల 20న రైలు నంబరు 17267/17268 కాకినాడపోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పట్టా.. ఆనంద బావుటా

అమలాపురం మండలం భట్లపాలెంలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ వేడుకలో విద్యార్థులు సందడి చేశారు. 2023-25 బ్యాచ్ ఎం.టెక్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. -న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఆహా.. అల్పాహారం!

అందరూ ఇష్టపడే కోనసీమ పొట్టిక్కలు, దిబ్బరొట్టెలు, ఇడ్లీలు

న్యూస్‌టుడే, అంబాజీపేట, రాజోలు

రూ.25 దిబ్బరొట్టె

కోనసీమ అనగానే ఎన్నో ప్రత్యేకతలు.. అందులో ప్రధానమైనది ఇక్కడి వంటకాలు. వీటిలోనూ కొన్ని అల్పాహారాలకు ఎంతో గుర్తింపు ఉంది. అటువంటి వాటిలో నిత్యం ఇష్టంగా ఆరగించే ఇడ్లీ, పొట్టిక్కలు, దిబ్బరొట్టెలు ముందు వరుసలో ఉంటాయి. పల్లె నుంచి పట్నం వరకు హోటళ్లలో ఇవి మెనూలో ఉంచాల్సిందే. ఇదీ వీటి ప్రత్యేకత.

పొట్టిక్కలు

రూ.30 ఇడ్లీ (4)

❖ తాటాకుపాకల్లోని చిన్నచిన్న హోటళ్లలో వేడివేడి ఇడ్లీలు పొగలు కక్కుతూ.. కొబ్బరి, అల్లం, దబ్బకాయల పచ్చళ్లు, బొంబాయి చెట్నీతో నోరూరిస్తుంటాయి. ❖ పొట్టిక్కలు.. సుమారు 60 ఏళ్ల నుంచి వీరి ఇష్టమైన అల్పాహారం. వివాహాది శుభకార్యక్రమాలతో పాటు మిగిలిన సందర్భాల్లోనూ దీని ప్రత్యేకతే వేరు. ❖ దిబ్బరొట్టె అంటే లొట్టలేసుకుని ఆరగించేందుకు ఇక్కడి ప్రజలు ముందు వరుసలో ఉంటారు. పెనంపై కింద మంట.. పైన ఇనుప రేకుపై మండే కొబ్బరిడొక్కలతో ఉడికించడంతో ప్రత్యేక రుచిని సంతరించుకుంటుంది. ❖ మూడు దశాబ్దాలకు పైబడి తాను కొబ్బరిడొక్కలపైనే దిబ్బరొట్టిని వండుతున్నట్లు అంబాజీపేటకు చెందిన కాకా హోటల్ యజమాని సుందరనీడి తాతారావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

రూ.35 పొట్టిక్కలు (4)

రూ.2.50 35 ఏళ్ల క్రితం దిబ్బరొట్టె ధర

కొబ్బరి, బొంబాయి చట్నీతో దిబ్బరొట్టె

తరతరాల రుచులు..

ఆరోగ్యపరంగా ఈ మూడు అల్పాహారాలు మంచివే. తరాలు మారినా ప్రజల ఆసక్తి మారలేదు. ఇక్కడి ప్రజలకు ఇవే మంచి అల్పాహారాలుగా గుర్తింపు పొందాయి.

-డాక్టర్ యండమూరి ఫణీంద్రనాథ్, హోమియో వైద్యుడు, అంబాజీపేట

గెలవాలంటే కష్టమే!

దిండి సర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు ఇంటి ఆవరణలో పొడవాటి అరటి గెల అబ్బురపరుస్తోంది. ఆరు అడుగుల పైబడి ఎత్తు సుమారు 200 వరకు అత్తాలు, 2 వేల కాయలతో ఉంది. 'పిసాంగ్ సెరిబు శిశిర్' రకానికి చెందిన దీనిని మలేషియా, ఇండోనేషియా దేశాల్లో అలంకరణ కోసం పెంచుతారని కొవ్వూరు అరటి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త కె.రవీంద్ర తెలిపారు.

–న్యూస్‌టుడే, మలికిపురం

12 గంటలు 160 కిలోమీటర్లు

బాలిక కిడ్నాప్ సుఖాంతం

అమలాపురం పట్టణం: అమలాపురంలో సోమవారం అపహరణకు గురైన విద్యార్థిని కముజు నిషిత(10) క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేరింది. నిందితుడు చంటి చిన్నారిని తీసుకుని సోమవారం రాత్రి 10.30కు పి.గన్నవరం మండలం కారుపల్లిలోని అమ్మమ్మ ఇంటికి చేరుకున్నాడు. తర్వాత బాలికతో బయటకు వచ్చేశాడు. వాహనం వదిలి కాసేపు అరటితోటల్లో దాక్కొన్నాడు. పాపను 5 కి.మీ నడిపించి మంగళవారం ఉదయం రోడ్డుపైకి చేరుకున్నాడు. భవానీ భక్తులు ప్రశ్నించగా రాళ్లు విసిరి పాపను వదిలి పరారయ్యాడు. డీఎస్పీ ప్రసాద్, సీఐ వీరబాబు, ఎస్సై కిషోర్‌బాబు బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడి వద్ద డబ్బు లేక బాలికను 12 గంటలపాటు 160 కి.మీ. తిప్పి ఆహారం పెట్టలేదు.

చిన్నారి నిషితతో పట్టణ సీఐ వీరబాబు, డీఎస్పీ ప్రసాద్, అమ్మాయి తండ్రి కముజు రమణ

☛ ఈనెల 10న సాయంత్రం 4.30: నిందితుడు మట్టపర్తి మీరా సత్యమూర్తి(చంటి) బాలిక చదువుతున్న ప్రైవేటు పాఠశాలకు వెళ్లాడు.
☛ 4.40: ఇంటికని చెప్పి బాలికను తీసుకుని కాకినాడ బయలుదేరాడు.
☛ 7.10: కాకినాడకు..
☛ 7.30: కాకినాడలో బయలుదేరాడు.
☛ రాత్రి 10.30: ద్వారపూడి, మండపేట, రావులపాలెం మీదుగా పి.గన్నవరంలలోని కారుపల్లికి..
☛ 11న ఉ.4.30: బాలికను రోడ్డుపై విడిచిపెట్టి పరారయ్యాడు.

అన్నయ్యకు వీడ్కోలు చెబుతూ.. అందరినీ వీడి వెళ్లిపోయావా..!

బస్సు కిందపడి చిన్నారి మృత్యువాత

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: బుడిబుడి అడుగులు వేసుకుంటూ.. ఆటపాటలు.. అల్లరి చేష్టలతో ఇల్లంతా సందడి చేసే ఆ చిన్నారి అందనంత దూరాలకు వెళ్లిపోయింది. అన్నయ్యను పాఠశాలకు పంపించేందుకు తల్లితో పాటు వచ్చిన మూడేళ్ల చిన్నారి అదే బడి బస్సు చక్రాల కింద పడి మృతి చెందింది. వెలిచేరు పంచాయతీ కార్యాలయ సమీపంలో నివాసం ఉంటున్న నాగిరెడ్డి సురేఖ, రాజుల కుమారుడు పవన్ ఆత్రేయపురంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. మంగళవారం ఉదయం పవన్‌ను పాఠశాలకు పంపించేందుకు తల్లి వరలక్ష్మి బయలుదేరింది. ఆమె వెంట మూడేళ్ల కుమార్తె హారిణి సైతం వెళ్లింది. సోదరుడు బస్సు ఎక్కిన తర్వాత హారిణి ప్రమాదవశాత్తూ బస్సువెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరితరమూ కావడం లేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

(c) eenadu

దామోదరుడి దివ్య దర్శనం

కార్తికమాసం సందర్భంగా మాచవరంలోని పార్వతీ(కందుల) మల్లేశ్వర స్వామికి మంగళవారం లక్షపత్రి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఏకాదశ రుద్రులను శ్రీవాసు దేవా నంద భారతి స్వామి దర్శించు కున్నారు. ఆయా ఆలయాల్లో మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

గచ్చుదారి.. గుచ్చుకుంటోంది..!

అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలోని గ్రామీణ రహదారుల దుస్థితికి నిదర్శనమీ చిత్రం. పల్లం నుంచి నీలరేవుకు వెళ్లే సీసీరోడ్డు మొత్తం పాడైపోయి కంకరరాళ్లు పైకి తేలడంతో రాకపోకలకు ఇబ్బందిపడుతున్నామని స్థానికులు, పర్యాటకులు వాపోతున్నారు. 15 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. రాకపోకలు సాగించే మత్స్యకారులు, సముద్ర తీరానికి వెళ్లే పర్యాటకులు ఇబ్బందిపడుతున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

రైతేరాజు

వరి కోతలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కొత్తపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవీ రామారావు వివరించారు. గాలులకు పడిపోకుండా ఉన్న చేలో కంకి పూర్తిగా ఎండే వరకు పొలానికి నీరు పెట్టకూడదు. 80 శాతం గింజలు గోధుమ రంగులోకి మారుతుంటే నీరు పారించడం ఆపేయాలి. పూర్తిగా ఎండిపోయిన తర్వాత కోస్తే గింజ పొలంలోనే రాలిపోయే అవకాశం ఉంటుంది. మరో పది రోజుల్లో కోతకు వస్తుందను కుంటే ముందు నుంచే పొలాన్ని ఆరనివ్వాలి. దీంతో గింజ గట్టిపడి కోత సమయంలో రాలకుండా ఉంటుంది. మరీ పచ్చిగింజను కోస్తే నూక ఎక్కువవుతుంది. ఫలితంగా నాణ్యత తగ్గుతుంది. నూర్పిడి చేసిన తర్వాత ఐదారు రోజుల పాటు ఎండలో ఆరబోయాలి. రెండు, మూడు సార్లు తిరగబోసి ఆరబెడుతుండాలి. దీంతో ధాన్యం ఆరిపోయి తేమ తగ్గుతుంది. మట్టిపెళ్లలు ఉన్నా తొలగించే వీలుంటుంది. కోత మిషన్‌తో కోసినప్పటికీ తాలు, మట్టిపెళ్లలు లేకుండా చర్యలు తీసుకోవాలి. ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి. ఒక్కసారిగా వర్షం కురిసినా ధాన్యం తడవకుండా కాపాడుకోవచ్చు.

ఆత్రేయపురంలో కోతకు వచ్చిన చేను

తెలుసుకుందాం..

సగానికి తగ్గిన అంచనా దిగుబడి

పామర్రులో పంటకోత ప్రయోగాలు చేస్తున్న వ్యవసాయ, రెవెన్యూ అధికారులు

పామర్రు, న్యూస్‌టుడే: మొంథా తుపాను నిలువునా ముంచేసిందని రైతులు వాపోతున్నారు. పంటకోత ప్రయోగ ఫలితాలే దీనికి నిదర్శనమని చెబుతున్నారు. మంగళవారం పామర్రులో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఓ పొలంలో 5×5 అడుగుల్లో పంటకోసి మాసూళ్లు చేసి దిగుబడులు పరిశీలించారు. ఎకరాకు సగటున 21.5 బస్తాలొచ్చాయని చెప్పారు. వాస్తవానికి తుపాను ప్రభావంతో పంటకు నష్టమొచ్చినా కనీసం 40 బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేసినా సగమే వచ్చిందన్నారు. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, గాలులుతో పంట నేలవాలిందని దిగుబడి దారుణంగా తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయోగాల్లో ఏవో సద్గురుమూర్తి, వీఆర్వో మాగాపు వీరభద్రరావు, రైతులు పిల్లి ధనేశ్వరరావు, వ్యవసాయ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి ఆర్‌సీహెచ్ వెంకటరావు మంగళవారం తెలిపారు. వారోత్సవాలను కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభలు నిర్వహిస్తారన్నారు.

నిమ్మలో ఆకుముడత, వేరుకుళ్లు నివారణ ఇలా..

మీ కోసం

నల్లజర్ల, న్యూస్‌టుడే: నిమ్మలో ఆకుముడత, వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాల సీనియర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. ఆకుముడత పురుగు లేత ఆకులను ఎక్కువగాను, ముదురు ఆకులను అరుదుగాను ఆశిస్తుంది. అజాడిరక్టిన్(వేపనూనె) 10 వేల పీపీఎం లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఉద్ధృతి తీవ్రంగా ఉంటే లీటరు నీటిలో ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ కలిపి చల్లుకోవాలి. వేరుకుళ్లు తెగులు ఆశిస్తే పోషకాలు, నీరు సక్రమంగా అందక చెట్టు ఎండిపోతుంది. నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా కార్బండిజమ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి చెట్టంతా తడిచేలా వేయాలి.

రుచిలో చేదు.. లాభాల్లో తీపి

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మలికిపురం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలంలోని కేశనపల్లి తీర గ్రామంలో ఇసుక నేలల్లో కాకర పంట సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు రైతు దొమ్మేటి శ్రీనివాస్. గ్రామంలో అరెకరా పొలాన్ని కౌలుకు తీసుకుని అందులో సాగు ప్రారంభించారు. బీర, వంగ, బెండ తదితరాలతో పాటు అంతర పంటగా కాకర వేశారు.

కేశనపల్లిలో కాకర పాదులు

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

విజయనగరం నుంచి ఈస్ట్‌వెస్ట్ రకానికి చెందిన విత్తనాలు(పొట్టి రకం) తెప్పించి నాటారు. ట్రైకోడెర్మాతో శుద్ధి చేసిన విత్తనాలను నాటడానికి ముందు పశువుల పెంట, బలవర్ధక ఎరువును వాడారు. బిందుసేద్యం విధానంలో పాదులకు నీరందిస్తున్నారు. విత్తనాలు నాటిన తర్వాత 50 రోజులకు కాయలు కోతకొచ్చాయి. అరెకరా పాదుల నుంచి కోత కోసిన ప్రతిసారి 60 నుంచి 70 కేజీల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 20 కోతలు తెగాయని, మరో పది కోతల వరకు కాయలు కోసే అవకాశం ఉన్నట్లు రైతు చెబుతున్నారు.

దొమ్మేటి శ్రీనివాస్, రైతు

మంచి ఆదాయం

అరెకరాలో కాకర సాగుకు అన్నీ కలిపి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు శ్రీనివాస్ చెప్పారు. ఇక్కడ పండిన కాయలకు రాజోలు, మలికిపురం తదితర కూరగాయల మార్కెట్లలో కిలో రూ.30-35 వరకు గిట్టుబాటు వస్తుండగా తోట దగ్గరికి వచ్చిన వినియోగదారులకు రూ.40 వరకు విక్రయిస్తున్నానన్నారు. రెండు నెలల్లో ఖర్చులన్నీపోను రూ.50 వేల నుంచి రూ.60 వేల ఆదాయం లభిస్తోందని చెబుతున్నారు. కాకర సాగు చేయడానికి అన్ని కాలాలూ అనుకూలమే అన్నారు.

ముమ్మిడివరం నగర పంచాయతీ

ఆర్.ఓ.సి.నెం.210/2025/ఇ1 ది.11-11-2025

ఇప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయతీ, ఇంజినీరింగ్ విభాగమునకు సంబంధించి ఎస్.సి.ఎస్.పి. 2022-23, 2023-24, 2024-25 నిధులు & సాధారణ నిధులతో ఎనిమిది (8) అభివృద్ధి పనులకు సుమారు రూ.102.725 లక్షల అంచనాలతో ఇప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండరు పిలువబడినవి.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేది :12-11-2025 ఉదయం గం॥ 11.00ల నుండి

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరు తేది :19-11-2025 సాయంత్రం గం॥ 3.00ల వరకు

బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు ఆఖరు తేది: 19-11-2025 సాయంత్రం గం॥ 4.00లకు

మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పని వేళలలో ఇంజినీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- **కమిషనర్**, ముమ్మిడివరం నగర పంచాయతీ

తుపాను నష్టాలపై కేంద్ర బృందం పరిశీలన

కొత్తపేట గ్రామంలో బాధిత అరటి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న సభ్యులు, చిత్రంలో కలెక్టర్ మహేష్‌కుమార్

కొత్తపేట, రావులపాలెం గ్రామీణం న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో జరిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మంగళవారం కేంద్ర బృందం పర్యటించింది. ఆలమూరు మండలం పెనికేరులో వరి, కొత్తపేట మండలం కొత్తపేటలో అరటి, ఇతర ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాను కోనసీమ జిల్లాకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని, ప్రత్యక్షంగా పరిశీలించి నివేదిక ఆధారంగా పరిహారం, సహాయం నిర్ణయిస్తారని వెల్లడించారు. తుపానుకు తీసుకున్న ముందస్తు జాగ్రత్తలు, పునరావాస కేంద్రాలు, తాత్కాలిక సహాయం, ఉపశమన చర్యలను కలెక్టరు మహేష్‌కుమార్ వివరించారు. వీటితో పాటు ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రోడ్లు, ఆక్వా చెరువులు, విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయన్నారు. నష్టాలకు సంబంధించి ఛాయాచిత్రాల ప్రదర్శనను బృంద సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, ఉద్యాన అధికారి బి.వి.రమణ, ఆర్డీవో పి.శ్రీకర్, పలు శాఖలు అధికారులు పాల్గొన్నారు. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ పౌసుమీ బసు నేతృత్వంలో సీడబ్ల్యూసీ డైరెక్టర్ శ్రీనివాస్ బెర్రీ, కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తిసింగ్, గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్‌కుమార్ మీనా, రాష్ట్ర పౌరసరఫరాల సంచాలకులు ఢిల్లీరావుతో కూడిన బృందం జిల్లాకు విచ్చేసింది.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

డి.నెం.3-2-16, బ్యాంకు వీధి, కూచిమంచి అగ్రహారం, అమలాపురం, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా. ఫోన్ : 08856-233444

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) మరియు (6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది)

సర్ఫేసి చట్టం 2002 ప్రకారం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) r/w 9(1) కింద నోటీసు

ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించబడిన బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన సురక్షిత ఆస్తులు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తర్వాత ... విక్రయించబడతాయని దయచేసి గమనించండి. ... ప్రత్యేక పబ్లిక్ ఇ-వేలం నోటీసు పంపబడుతుంది.

వ.నెం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు ఆస్తి వివరములు
1)	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: ... తండ్రి : సత్యనారాయణ, 8-174, పల్లపు వీధి, పేరూరు, అమలాపురం మండలం, తూ.గో.జిల్లా. (ADVIMMOV A/C.NO:2 కు చెందిన బకాయి మొత్తము తేది.28-02-2025 నాటికి రూ. 6,95,988/-) డిమాండ్ నోటీసు తేది : 10-03-2025; స్వాధీనత నోటీసు తేది : 08-08-2025; ముందస్తు అమ్మకం ప్రకటన తేది.06-11-2025. ... 8-174 తో గల ఆర్‌సిసి భవనము అన్ని యీజిమెంట్ హక్కులతో కలదు. [illegible]
2)	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: ... గాలిదేవర సూర్యనారాయణ, ... 2) శ్రీ గాలిదేవర కాశీ విశ్వనాథం, తండ్రి : గాలిదేవర ... మండలం, మునుపటి తూ.గో.జిల్లా, ఆం.ప్ర.-533201 (MORTLN A/C.NO:498 ...) డిమాండ్ నోటీసు తేది : 04-02-2025; స్వాధీనత నోటీసు తేది : 08-08-2025; ముందస్తు అమ్మకం ప్రకటన తేది.06-11-2025. ... ఎ0.23 సెంట్లు (1113.2 చదరపు గజాలు) ... కోసూరు రామకృష్ణ రాజు గారి భూమి ... [illegible]
3)	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: ... సత్యనారాయణ ... శ్రీ మురమళ్ల ... నాగ లక్ష్మి, తండ్రి : సత్యనారాయణ. ... మునుపటి తూ.గో. జిల్లా, ఆం.ప్ర.-533201. (MORTLN A/C.NO:93 ...) మరియు MORTLN A/C.NO:47 కు చెందిన బకాయి ... 6,819/-) డిమాండ్ నోటీసు తేది : 04-02-2025; స్వాధీనత నోటీసు తేది : 08-08-2025 [illegible]
4)	[illegible] స్వాధీనత నోటీసు తేది : 13-08-2025 [illegible]
5)	[illegible] (MORTLN (CON) ...) డిమాండ్ నోటీసు తేది : 12-12-2024; స్వాధీనత నోటీసు తేది : 08-08-2025 [illegible]
6)	[illegible] (MORTLN A/C. NO. 133 ...) డిమాండ్ నోటీసు తేది : 07-06-2025; స్వాధీనత నోటీసు తేది : 13-08-2025 [illegible]

తేది : 06.11.2025, ప్రదేశం : అమలాపురం సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ఉద్యాన పంటలను కాపాడుకుందాం

ప్రశ్న సమాధానం

అంబాజీపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వీచిన బలమైన గాలులు, వర్షానికి దెబ్బతిన్న ఉద్యాన పంటలను కాపాడుకోవడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త **ఎ.కిరీటి** సూచించారు. కొబ్బరి, అరటి, పోక, కోకో, కంద, చామ, పసుపుతో పాటు కూరగాయల పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

? కొబ్బరి తోటలో అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలు తెలపండి. - డి.అశోక్‌కుమార్, అంబాజీపేట

✔ ముందుగా నిల్వనీరు బయటకు పంపాలి. మొవ్వకుళ్లు సోకిన చెట్టు మొవ్వ, దానిపక్కన కుళ్లిన భాగం తీసేసి నిప్పుపెట్టాలి. గిడసబారిన చెట్ల మొవ్వలోని పీచు కోసేసి ఆకులు సులభంగా బయటకు వచ్చేలా వదులు చేయాలి. కాయకుళ్లు సోకిన గెలలను తొలగించి ఇతర గెలలు, మొవ్వ భాగం తడిచేలా కాపర్‌ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. తెగులు సోకిన చెట్లు తీసేసి కాల్చివేయాలి.

? కూరగాయల పంటల్లో ఏం చర్యలు తీసుకోవాలి. - పి.సత్యనారాయణ, వాకలగరువు

✔ వర్షాలు తగ్గిన తరువాత నేల ఆరేలా చూసి 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి సూక్ష్మపోషకాలను కూడా పిచికారీ చేసుకోవాలి. ఆకులను తినే పొగాకు లద్దెపురుగు నివారణకు విషపు ఎరలను ఉపయోగించాలి. మిరప, టమాటా, చిక్కుడు, ఆకుకూరల్లో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బండిజం ఒక గ్రాము లీటరు నీటికి లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

సామూహిక గృహ ప్రవేశాలు నేడు

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో బుధవారం 8,869 సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీనిలో 1,726 ఇళ్లు ప్రధాన మంత్రి అర్బన్, 7,143 నివాసాలు గ్రామీణ పథకంలో నిర్మాణం చేశారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా రాయచోటిలో బహిరంగ సభ ద్వారా ప్రారంభిస్తారు. దానికి అనుగుణంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు కార్యక్రమం నిర్వహిస్తారు. నాలుగు పురపాలికల పరిధిలో అర్హులకు ప్రధాన మంత్రి అర్బన్ పథకంలో 475 మందికి నివాస మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. నియోజకవర్గాల వారీగా ఇళ్లు ఇలా.. అమలాపురం పాలగుమ్మిలో 1,597, ముమ్మిడివరం 9వ వార్డులో 1,198, రాజోలు పొదలాడలో 961, పి.గన్నవరం వీరవల్లిపాలెంలో 1,378, కొత్తపేట వెలిచేరిలో 1,315, రామచంద్రపురం వెల్లలో 295 మందికి ఇస్తారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

రూ.13.50 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్

వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు

ఎఫ్‌ఎఫ్‌సీ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు తదితరులు

ఉప్పలగుప్తం: కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికీకరణ దిశగా అడుగుల పడుతున్నాయని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మండలంలోని ఉప్పలగుప్తం గ్రామంలో గోడివారిపేటలో రూ.13.50 కోట్లతో నిర్మించే ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే పరిశ్రమలతో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగి, మౌలిక వసతులు సమకూరి, ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు భవన నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కాంప్లెక్సు పూర్తయితే 300 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ ప్రాంతానికి శాశ్వత రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. క్వాయర్, ఆక్వా, కొబ్బరి పరిశ్రమలను ఏర్పాటు చేసి ప్రజలకు జీవనోపాధి కల్పిస్తామన్నారు. ఏపీడీ డి.రాంబాబు, ఆర్డీవో కె.మాధవి, పరిశ్రమల శాఖ డీజడ్ఎం పద్మజ, డీఐవో అరుణ, తహసీల్దార్ దివాకర్, ఎంపీడీవో కృష్ణ, సర్పంచి చిన్నవరాజు, సోంబాబు, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి పాల్గొన్నారు.

ప్రభల తీర్థానికి గుర్తింపుపై త్వరలో ప్రభుత్వ ప్రకటన

అంబాజీపేట: ఏటా కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా గుర్తించేందుకు మరికొన్ని రోజుల్లో ప్రభుత్వం అధికారిక ప్రకటన వెలువరించనుందని రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మంగళవారం వెల్లడించారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో చర్చించినట్లు చెప్పారు. ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా గుర్తించాలన్న కోనసీమ వాసుల ఆకాంక్షపై 'ఈనాడు' ప్రధాన సంచికలో ఈ నెల 11న 'పట్టించుకుంటేనే రాష్ట్రోత్సవ ప్రభ' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే.

వైకల్య ధ్రువీకరణకు స్లాట్ బుకింగ్

ద్రాక్షారామ: విభిన్న ప్రతిభావంతుల వైకల్య నిర్ధారణతోపాటు సదరం ధ్రువపత్రాల జారీకి సంబంధించి నవంబరు, డిసెంబరు నెలల స్లాట్ల బుకింగ్‌ను ఈ నెల 14 నుంచి ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా ఆసుపత్రుల్లో మంగళవారాల్లో శారీరక, మానసిక, బధిరులు, దృష్టి లోపాలు ఉన్నవారు, ఏరియా ఆసుపత్రుల్లో శారీరక, దృష్టిలోపాలు ఉన్నవారికి, సీహెచ్‌సీలలో సోమవారాల్లో శారీరక వైకల్యం ఉన్నవారు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	109-00
రిటైల్ లైవ్	134-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆9493338823

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

కాట్రావులపల్లె—తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, దేవాలయం వీధిలో అమృతా జ్యూయలరీ పక్కన, CMR జ్యూయలరీ మాల్ ఎదురుగా 330 చ॥గ॥ల ప్లాట్ 6 అడుగుల దారితో అమ్మకమునకు కలదు. సంప్ర: 99495 07969.

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD road; Contact: 9391711101

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి – తుమ్మలవ, జయరాం థియేటర్ పక్కన ఖాళీ స్థలం అమ్మకానికి. ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి ఫోన్: 9848419062.

TO LET

COMMERCIAL

హాస్పిటల్/ కమర్షియల్‌కు Rjy, దానవాయిపేట, మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లా ప్రక్కన, వకుళ చిల్డ్రన్స్ హాస్పిటల్ క్యాంపస్, II ఫ్లోర్, 3500 sft, BED Liftతో అద్దెకు కలదు. సెల్: 98481 83919.

JOBS

Wanted Collection Field Executives for Bank. Experience and Freshers can WhatsApp your details 7207502157.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో + వ + జీతం: 16- 18K ✆ 97052 97788, 9515108830.

శాఖాహార(వెజిటేరియన్) వంటలు చేయుటకు కాకినాడలో ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం॥ల లోపు స్త్రీ కావలెను. Contact Cell: 99853 57819.

MARKETING/ SALES

ప్రముఖ MNC లో మేనేజర్‌గా పనిచేయుటకు డిగ్రీ బైక్ కలిగిన వారు సంప్రదించండి. +9191218 56488 రాజమండ్రి.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరం గ్రామీణం కోలమూరుకు చెందిన పిన్నమరెడ్డి ఈశ్వర్, లక్ష్మీదేవి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని మంగళవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మలికిపురం: ఈ నెల 14 నుంచి మలికిపురం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి బి.నాగేంద్రకుమార్ చెప్పారు. పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు, కవి సమ్మేళనం, మ్యూజికల్ ఛైర్, డిజిటల్ గ్రంథాలయాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులివ్వనున్నట్లు పేర్కొన్నారు.

నేడు క్యాన్సర్ వైద్యశిబిరం

ఆత్రేయపురం: ఆత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కల్యాణ మండపంలో ఈ నెల 12న ఉదయం 9 గంటల నుంచి ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్, కిమ్స్ ఆసుపత్రి, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సర్వికల్, రొమ్ము, నోటి, లంగ్, ప్రోస్టేట్ క్యాన్సర్లను ఆధునిక పరీక్షల ద్వారా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు.

గుంతల రోడ్లతో అవస్థలు పడుతున్నారా..?

రాజోలు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో రాజోలు పంచాయతీ రాజ్ సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.వి.కృష్ణంరాజుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం జరగనుంది. రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల ప్రజలు గుంతల రోడ్లతో ఎదుర్కొంటున్న అవస్థలు, సూచనలు ఫోన్ ద్వారా తెలపొచ్చు. పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు. పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించిన సమస్యలను మాత్రమే వివరించాలి.

తేదీ: ఈ నెల 13(గురువారం)
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు
సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 98661 34456

ఏకాగ్రతతో చదివేస్తున్నారు

ఏకాగ్రతతో చదువుతున్న వీరంతా పి.గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో మంగళవారం ఉపాధ్యాయులు వీరిని ప్రత్యేకంగా చదివించారు. ఆవరణలోని చెట్ల చుట్టూ ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మలపైన, వరండాలోను, తరగతి గదుల్లో బెంచీలపై కూర్చొని పట్టుదలతో చదువుతున్నారు. గత నెల 21 నుంచి వంద రోజుల ప్రణాళిక రూపొందించి రోజువారీ పాఠాలపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. - న్యూస్‌టుడే, పి.గన్నవరం

పాదలాడలో 'ఇంటింటా అంబేడ్కర్'

రాజోలు, న్యూస్‌టుడే: పాదలాడలో దళిత చైతన్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం 'ఇంటింటా అంబేడ్కర్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంజేటివారిపేట, అరుంధతీపేట, పాలగుమ్మి, పాదలాడ రోడ్లలోని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకపాటి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు లిఖితపూడి బుజ్జి, మండల అధ్యక్షుడు మందపాటి మధు, ఉప ఎంపీపీ పొలమూరి శ్యాంబాబు, విప్పర్తి సాయిబాబు పాల్గొన్నారు.

బాలబాలాజీ హుండీ ఆదాయం రూ.42.90 లక్షలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: బాల తిరుపతి అప్పనపల్లి బాలబాలాజీ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు మంగళవారం జరిగింది. 73 రోజులకు గాను రూ.42,90,035 ఆదాయం వచ్చింది. ఇందులో 4 గ్రాముల బంగారం, 35 గ్రాముల వెండి లభ్యమైంది. దేవాదాయశాఖ జిల్లా అధికారి వి.సత్యనారాయణ పర్యవేక్షణాధికారిగా విచ్చేశారు. ఆలయ ఏసీ ఎం.సత్యనారాయణరాజు, సేవకులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు: ఎమ్మెల్యే బండారు

కట్టుంగ(ఆత్రేయపురం), రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. మంగళవారం కట్టుంగ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపానుకు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తగువిధంగా ఆదుకుంటుందన్నారు. ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎంవీ రామారావు, తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ● కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం నర్సిపూడిలో రూ.3.85 కోట్లతో నిర్మించనున్న రహదారికి, రూ.2.75 కోట్లతో చేపట్టనున్న జొన్నాడ-మండపేట ప్రధాన రహదారి మరమ్మతు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

లక్కవరంలో పారిశుద్ధ్య పనులు

మలికిపురం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలతో లక్కవరం ఎస్సీపేటలో నీరు నిల్వ ఉండి అపరిశుభ్ర పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి అబ్బాస్‌అలీ దృష్టికి తీసుకువెళ్లగా బ్లీచింగ్ చల్లించి శుభ్రం చేయించారు.

చెత్తాచెదారం శుభ్రం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం కొమరాజులంకలో రోడ్డు చెంతన చెత్తాచెదారం పేరుకుపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పేరవరం గ్రామంలోని పలుచోట్ల చెత్తాచెదారం పేరుకుపోవడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి గంటి విజయభారతి వద్ద ప్రస్తావించగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

చినుకుపడితే తిప్పలే..

రాయితీ బరకాల కోసం అన్నదాతల నిరీక్షణ

- న్యూస్‌టుడే, అయినవిల్లి

ఖరీఫ్ వరి నూర్పిళ్లకు అన్నదాతలు సమాయత్తం అవుతున్నారు. అకాల వర్షాలకు చేతికి అందొచ్చిన పంట నోటికి దక్కుతుందో లేదోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో కష్టనష్టాలు అధిగమించి దిగుబడులు సాధించినా ఏటా వర్షార్పణం తప్పడం లేదంటున్నారు. ఈ ఇబ్బందులను తొలగించేందుకు 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రాయితీపై బరకాలు (టార్పాలిన్లు) అందించేది. వీటి రాయితీని గత వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ధాన్యం రాశులు, బస్తాలు తడిసిపోయి మొలకలొచ్చి ఏటా నష్టం తప్పడం లేదు.

అయినవిల్లిలో అద్దె బరకాలపై ధాన్యం ఆరబోత

పి.గన్నవరం నియోజకవర్గంలో...

మండలం	రైతులు	వరి (ఎకరాల్లో)
అయినవిల్లి	4,105	8,089
పి.గన్నవరం	4,151	6,058
అంబాజీపేట	2,134	3,116
మామిడికుదురు	1,342	2,410

గత ప్రభుత్వం మొండిచేయి

పి.గన్నవరం నియోజకవర్గంలో సుమారు 19,673 ఎకరాల్లో 11,732 మంది రైతులు వరిసాగు చేస్తున్నారు. ఎకరా పంట మాసూళ్లు, ధాన్యం ఆరబోతకు సుమారుగా రూ.600 నుంచి రూ.1,000 వరకు బరకాలకు అద్దె చెల్లించాల్సి వస్తోంది. నవంబర్, డిసెంబర్ నెలల్లో కోతల సమయంలో తుపాన్లు, అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడంతో నష్టపోతున్నారు. గత వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాయితీ బరకాల నిలిపివేసి మొండిచేయి చూపింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.

వారం రోజుల్లో అందిస్తాం

మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం బరకాలు కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలిచింది. ఇవి రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపడుతున్నాం. పంట మాసూళ్ల సమయంలో అవసరమైన రైతులు వినియోగించుకున్న అనంతరం తిరిగి ఇచ్చేయాలి. ఎటువంటి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు.
- శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్

రైతులను తక్షణమే ఆదుకోవాలి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకరరావు కోరారు. ఆలమూరు మండలం పెనికేరులో పర్యటించిన కేంద్ర బృంద సభ్యులు, అధికారులకు ఆయన మంగళవారం వినతిపత్రాలను, నష్ట వివరాలను తెలిపారు. ఎకరానికి రూ.25 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి షరతులు లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు కాటూరి అమ్మినీడు చౌదరి, పర్వతిన వీరవెంకటసత్యనారాయణ, ఆకుల వెంకటేశ్వర్లు, వల్లభదాసు వీరవెంకటసత్యనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృంద సభ్యులకు వివరాలను తెలుపుతున్న ప్రభాకరరావు

అంతర్వేదికరలో తాగునీటికి కటకట

సఖినేటిపల్లి మండలం అంతర్వేదికర ప్రకాశపురంలో గత కొన్ని రోజులుగా తాగునీరు రాక ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులను అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్‌గా 20 లీటర్లను రూ.25కు కొనుగోలు చేసుకోవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొళాయి నీరు అందించాలని కోరారు. దీనిపై కార్యదర్శి ప్రత్యూషను వివరణ కోరగా మోటర్లతో తాగునీటిని కొందరు తోడేయడంతో ఇబ్బంది ఏర్పడిందన్నారు. - న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

ఆలయాల్లో కార్తిక పూజలు

రావులపాడులో లక్ష బిల్వార్చనలో భక్తులు

మామిడికుదురు, మలికిపురం, రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా మండలంలోని మగటపల్లి నుంచి 45 మంది భక్తుల బృందం అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయానికి మంగళవారం పాదయాత్రగా తరలివెళ్లారు. దారి పొడవునా ఆధ్యాత్మిక కీర్తనలు ఆలపించారు. ✦ మలికిపురంలోని ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తిక మాసం సందర్భంగా శ్రీరమాసత్యనారాయణస్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.

మగటపల్లి నుంచి అప్పనపల్లికి బయలుదేరుతూ..

మలికిపురం ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు

అధ్వానంగా రహదారి

పి.గన్నవరం మండలం నరేంద్రపురం శివారు పోలమ్మపేట నుంచి అంబాజీపేట మండలం చిరతపూడి గ్రామాల మధ్య ఉన్న పంచాయతీరాజ్‌శాఖ రహదారి గత ఆరేళ్లుగా అధ్వానంగా ఉంది. రైతులు వ్యవసాయోత్పత్తులను ఆయా గ్రామాల నుంచి ఈ మార్గంలో బయటకు తీసుకొచ్చి ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. దీనిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేస్తామని పంచాయతీరాజ్ డి.ఇ.ఇ.(ప్రాజెక్టు విభాగం) అన్యం రాంబాబు తెలిపారు. - న్యూస్‌టుడే, పి.గన్నవరం

తుప్పలతో ట్రాఫిక్ ఇక్కట్లు

విశ్వేశ్వరాయపురం-మట్టపర్రు-శివకోటి రోడ్డు ఇరువైపులా తుప్పలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అసలే ఇరుకు రోడ్డు.. ఆపై తుప్పల కారణంగా ఎదురెదురుగా వచ్చే కార్లు, వాహనాలు తప్పుకోవడానికి వీలులేక వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు కాలువ ఉండటం ప్రమాదకరంగా పరిణమిస్తోంది. తుప్పలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని విశ్వేశ్వరాయపురం కార్యదర్శి డి.సీతారాముడు, మట్టపర్రు సర్పంచి కడలి దుర్గాదేవి చెప్పారు. - న్యూస్‌టుడే, మలికిపురం

కాలువలో పడిన చెట్ల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

పాశర్లపూడి ఇంటేక్ వెల్‌కు సమీపంలో పంటకాలువలో తుపానుకు విరిగిపడిన చెట్లను జలవనరులశాఖ సిబ్బంది మంగళవారం తొలగించారు. మానేపల్లి ఛానల్‌లో పలుచోట్ల విరిగిపడి ఉన్న చెట్లకొమ్మలు, తుప్పలను బయటకు తీసివేశారు. దీనికి సంబంధించి ఈ నెల 9న 'కాలువలో చెట్లు.. నీటిపారుదలకు ఇక్కట్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టడంతో రైతులకు ఇబ్బందులు తొలగిపోయాయి. - న్యూస్‌టుడే, మామిడికుదురు

అసత్య ఆరోపణలపై నిరసన

నగరంలో నినదిస్తున్న కూటమి నాయకులు

మామిడికుదురు, అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో అవినీతి జరుగుతోందని, కార్యకర్తలకే ఇస్తున్నారంటూ వైకాపా పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గన్నవరపు శ్రీనివాసరావు అసత్య ఆరోపణలు చేశారని కూటమి నాయకులు మామిడికుదురు మండలం నగరంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పార్టీలకు అతీతంగా చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలా విమర్శలు చేశారన్నారు. జనసేన, తెదేపా మండల శాఖ అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా, మొల్లేటి శ్రీనివాస్, నగరం ఏఎంసీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు తదితరులు పాల్గొన్నారు. ● రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ అరిగెల సూరిబాబు, మహిపాల తాతాజీ, కొర్లపాటి గోపి, అయినవిల్లి మండల తెదేపా అధ్యక్షుడు వస్కా శ్యాసుందర్, పి.గన్నవరం ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, వాసంశెట్టి కుమార్, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ తదితరులు గన్నవరపు వ్యాఖ్యలపై మండిపడ్డారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

రాజోలు: రాజోలు కాటన్ పార్క్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. తాటిపాక నుంచి రాజోలు మీదుగా గూడపల్లి వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ఒన్‌వే మలుపు వద్ద పోలీస్ హోర్డింగ్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. గూడపల్లికి చెందిన పెచ్చెట్టి మీనాక్షి తీవ్రంగాను, ములికిపల్లికి చెందిన దొమ్మేటి శివకు స్వల్పంగాను గాయాలయ్యాయి. క్షతగాత్రులను రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువతి తలకు తీవ్ర గాయాలవ్వడంతో అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎస్సై రాజేష్‌కుమార్‌ను వివరణ కోరగా ప్రమాద వివరాలు సేకరిస్తున్నామన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఆందోళన

రాజోలు: రాజోలు వశిష్ఠ ఏటిగట్టుపై ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో పలువురు యువకులు నిత్యం జూదం ఆడుతున్నారు. కార్తిక మాసం సందర్భంగా గోదావరిలో స్నానమాచరించేందుకు వచ్చే మహిళలు, సమీపంలోని ఉద్యానానికి వచ్చే పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి సమయంలో మద్యం తాగి సీసాలు పగలకొడుతున్నారని మధ్యలంక వెళ్లే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని రాజోలు ఎస్సై రాజేష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.

చరవాణుల రికవరీ.. బాధితులకు అందజేత

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం పరిసర ప్రాంతాల్లో పోగొట్టుకున్న చరవాణులను పోలీసులు రికవరీ చేశారు. వాటిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సీఐ శేఖర్‌బాబు బాధితులకు అందించారు. రూ.4.20 లక్షలు విలువ గల 11 చరవాణులను రికవరీ చేశామన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రమణారెడ్డి, నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాడపల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్ మృతి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం పాలక మండలి మాజీ ఛైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు మంగళవారం ఉదయం గుండెపోటుతో రాజమహేంద్రవరంలోని ఓ ఆసుపత్రిలో మృతిచెందారు. వెదిరేశ్వరం గ్రామానికి చెందిన ఈయన దేవస్థానం ఛైర్మన్‌గా ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. మృతదేహానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నివాళులు అర్పించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి నివాళులు అర్పించి పాడెను మోశారు. అంతిమ యాత్రలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

రుద్రరాజు రమేష్‌రాజు (పాత చిత్రం)

పేదలకు సేవ చేయడం అభినందనీయం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పేద ప్రజలకు సాయం చేయడం అభినందనీయమని వాసవి క్లబ్ గవర్నర్ యెండూరి రాఘవకుమారి అన్నారు. రావులపాలెంలో మంగళవారం పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవిక్లబ్ అధ్యక్షుడు పులవర్తి గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ రాఘవకుమారి, వైస్ గవర్నర్ బోడ వీర్రాజు హాజరయ్యారు. 20 మంది పేదలకు చీరలు, చదువు నిమిత్తం ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నగదు అందజేశారు. అనంతరం గవర్నర్, వైస్ గవర్నర్, నారాయణరావు, చినబాబు, రాంబాబును సత్కరించారు.

విద్యార్థినికి సాయం అందిస్తున్న రాఘవకుమారి

ఆజాద్ జయంతి కార్యక్రమం

చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, ఇతరులు

కొత్తపేట, న్యూస్‌టుడే: భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలు అజరామరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం వాడపాలెం కార్యాలయంలో ఆజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో అదరగొట్టారు

కొత్తపేట, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో బాపట్లలో జరిగిన టెన్నికాయిట్ పోటీల్లో కె.అనిత ఐదో స్థానాన్ని సాధించి 26 నుంచి 30 వరకు జమ్మూకశ్మీర్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. మరో విద్యార్థి గుమ్మడి శ్యామ్ కాకినాడ, అనపర్తి, కొవ్వూరుల్లో జిల్లాస్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాడు. వీరిని మంగళవారం ప్రిన్సిపల్ యాళ్ల లక్ష్మణరావు, సిబ్బంది అభినందించారు.

కె.అనిత

గుమ్మడి శ్యామ్

బాక్సింగ్‌లో బంగారు పతకం

రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న పి.నిర్మలకుమార్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. రాజోలులో జరిగిన బాక్సింగ్ పోటీల్లో 81 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించాడన్నారు. ఈ విద్యార్థిని ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

నిర్మలకుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

నిర్యాణం

కీ॥శే॥ వలవల రంగనాయకులు గారు
టేకిశెట్టిపాలెం
మరణం: 2-11-2025

మా తండ్రి గారు శ్రీ వలవల రంగనాయకులు గారు
ది. 2-11-2025న స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
మా కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మీ ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ... మీ జ్ఞాపకాలను ఎల్లవేళలా స్మరించుకుంటూ...
భార్య: వలవల వెంకాయమ్మ
కుమారుడు : వలవల సత్యవరప్రసాద్ (రాజబాబు) కోడలు : జాహ్నవి చంద్రరేఖ
కుమార్తె : కాసా ఈశ్వరిఏసురాణి (రాణి) అల్లుడు : త్రినాథరావు
తోడల్లుళ్లు : గుద్దటి అయ్యప్పనాయుడు మరదళ్లు : అమ్మి రాజామణి
కొర్లపాటి రెడ్డి నాయుడు - ఆదిలక్ష్మి (లేటు)
ఆచంట ఆదివెంకటనారాయణరావు - లలిత
కొండ్రెడ్డి సూర్యనారాయణమూర్తి - K.V.శ్రీరామకుమారి (బేబి)
తోడల్లుళ్ల కుమారులు : సత్య శ్రీనివాస్, సుభాష్, తనోజ్ కుమార్, రాజగోపాల్, సత్య ప్రకాష్, వెంకట సుబ్బారావు, తిరుమల శ్రీకేష్, సుబ్రహ్మణ్య పవన్ కృష్ణ
తోడి అల్లుడి కుమార్తె : అరుణరాణి
పెద్దకార్యం: ది. 12-11-2025 బుధవారం, సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెంలోని మా స్వగృహమునందు జరుపబడును.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

అమరవీరులకు నివాళి

యుద్ధవీరుల స్మృతి చిహ్నం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

యానాం, న్యూస్‌టుడే: నాలుగేళ్లకు పైగా జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసి 107 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని పుదుచ్చేరి బీచ్‌రోడ్డులో యుద్ధవీరుల స్మృతి చిహ్నం వద్ద మంగళవారం ప్రముఖులు నివాళి అర్పించారు. భారత, ఫ్రెంచి జాతీయ పతాకాల్ని ఈ సందర్భంగా ఎగురవేశారు. ఫ్రెంచి రాయబారి థియెరీ మాథ్యూ, కౌన్సిల్ జనరల్ ఎటెన్నే రోలెండ్ పియాగ్, జిల్లా కలెక్టర్ కుళోత్తుంగన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న పృధ్వీరాజు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరం మండలం మురమళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.1.56 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజకవర్గానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు తెదేపా సీనియర్ నాయకులు దాట్ల పృధ్వీరాజు అందజేశారు. పేదలు వైద్య సేవలకు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సాయం అందిస్తోందని ఆయన అన్నారు. జంపన బాబు, ఏలూరి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా యువజనోత్సవం

వివేకానంద చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ హరీష్‌మాధుర్

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లాస్థాయి యువజనోత్సవాలను కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కథలు, చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ వివేకానంద స్ఫూర్తితో యువత నడుచుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. యువతీయువకులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. సెట్రాజ్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సఖి సురక్ష వైద్య సేవలపై అవగాహన

మాట్లాడుతున్న కమిషనర్ నిర్మల్‌కుమార్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్య సంరక్షణ, సేవలు, వ్యాధుల నివారణపై సఖి సురక్ష కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ అన్నారు. మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో అమలాపురం నల్లవంతెన దిగువన అంబేడ్కర్ భవన్‌లో కార్యక్రమం నిర్వహించారు. 30 సంవత్సరాలు నిండిన మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు, సర్వైకల్ బ్రెస్ట్ క్యాన్సర్, మానసిక సమస్యలు తదితర వాటికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు అందజేశారు. మెప్మా, నిపుణ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో 14 కంపెనీలు పాల్గొని 123 మందిని ఎంపిక చేశాయి. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డి.పెంచలయ్య, మోహన్‌కుమార్, శ్యామల పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయంలో ఇద్దరిని కరిచిన కుక్క

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం రాత్రి మున్సిపల్ కమిషనర్ వి.నిర్మలకుమార్‌ను కలిసేందుకు వెళ్లిన ఇద్దరిని పిల్లలతో ఉన్న శునకం గాయపరిచింది. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు వెళ్లిన మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు కె.సత్తిబాబు, ఉపాధ్యాయుడు నల్లా రామకృష్ణలను గాయపరచడంతో చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పాల్ ల్యాబ్‌కు జిల్లా ప్రథమ స్థానం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాల పాల్ ల్యాబ్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించింది. ఇందుకుగాను సమగ్ర శిక్ష అడిషనల్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీధి సురేష్‌బాబుకు మంగళవారం అవార్డును అందించారు. పాల్ ల్యాబ్ ఇన్‌ఛార్జి శ్రీను, తెలుగు, గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులను అభినందించారు. ఎస్‌ఎంసీ ఛైర్మన్ వీర్రాజు, కో-ఆప్షన్ సభ్యులు సూరిబాబురాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మకు ఆరోగ్యం అందించేలా..!

పీఎంఎంవీవైలో కొత్త దరఖాస్తులకు ఆహ్వానం

నడిపూడిలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సత్కరిస్తున్న దృశ్యం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు, పోషక పదార్థాలు అందించి, వారి అభివృద్ధికి 'ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం' అండగా నిలుస్తోంది. అర్హత కలిగిన మహిళలు తమ పేర్లు నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటునూ అందించనుంది. ఇందుకు సంబంధించి జిల్లా నుంచి మొదలుకుని గ్రామస్థాయిలో పనిచేసే అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ అందించారు. అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇప్పటి వరకు 300 మంది లబ్ధిదారులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.

ప్రాజెక్టు పరిధిలో..

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అమలాపురం గ్రామీణం, పట్టణం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలున్నాయి. వీటి పరిధిలో 235 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. మూడు మండలాల పరిధిలో మొత్తం 900 మంది వరకు లబ్ధిదారులు ఉండగా.. కొత్తగా 300 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పథకంలో కేంద్రం నుంచి రూ.5 వేలు, రాష్ట్రం నుంచి రూ.వెయ్యి కలిపి మొత్తం రూ.6 వేలు ప్రోత్సాహకం కింద అందిస్తారు. తల్లీబిడ్డకు మెరుగైన ఆరోగ్యాన్ని కల్పించడం, పోషణ లోపాన్ని నివారించేందుకు ఏకైక లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. ఐసీడీఎస్‌కు ఈ పథకం అప్పగించిన తొలినాళ్లలో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో జాప్యం నెలకొంది. దీనికితోడు సర్వర్ సమస్యలు, చరవాణిలు పనిచేయకపోవడం వంటి కారణాలు అక్కడక్కడా తారసపడుతున్నాయి.

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో..

అంగన్‌వాడీ కేంద్రాలు	235
గర్భిణులు	1,092
బాలింతలు	969
ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు	5,490
మూడేళ్ల నుంచి ఆరేళ్ల చిన్నారులు	2,320

నమోదు చేస్తున్నాం..

పీఎంఎంవీవై పథకాన్ని ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఐసీడీఎస్‌కు అప్పగించారు. అప్పటి నుంచి లబ్ధిదారులను యాప్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నాం. అర్హులైన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం.

- యర్రా రమాదేవి, సీడీపీవో, అమలాపురం

యాప్‌లతో నగదు చెల్లించుకోవాలి

గ్రూపు సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఎం శ్రీనివాస్

కాట్రేనికోన, న్యూస్‌టుడే: స్త్రీనిధి వంటి రుణాలు తీసుకున్న మహిళలు ఇతరుల ద్వారా కాకుండా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లలో నగదు చెల్లిస్తే అవకతవకలకు ఆస్కారం ఉండదని వెలుగు ఏపీఎం వి.శ్రీనివాసరాజు పేర్కొన్నారు. వీవోఏగా పనిచేస్తూ, గౌతమి పొదుపు సంఘం అధ్యక్షురాలిగా ఉన్న మహిళ గతేడాది చనిపోవడంతో ఆమెతోపాటు వారి కుటుంబానికి చెందిన మరో ఇద్దరు సభ్యులు తీసుకున్న అప్పు సంఘానికి చెల్లించలేదని ఆరోపిస్తూ ఇటీవల సంఘ సభ్యులు పోలీసుస్టేషనులో, అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పల్లంకుర్రులో సంఘానికి సంబంధించిన సభ్యులతో ఏపీఎం, సీసీ తదితర సిబ్బంది సమావేశం నిర్వహించారు. సదరు సభ్యులు తీసుకున్న అప్పు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు తీర్మానం చేసి ఏపీఎంకు అందించారు. ఆ తీర్మానాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామని ఆయన సభ్యులకు తెలిపారు. రఘురాం, వీవోఏలు పాల్గొన్నారు.

ఎస్పీ రాహుల్‌మీనాకు సత్కారం

ఎస్పీ రాహుల్‌మీనాను సత్కరిస్తున్న ది.అసోషియేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ రాహుల్‌మీనా పేర్కొన్నారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ది.అసోషియేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో సభ్యులు ఎస్పీని సత్కరించారు. తాతాజీ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వివిధ కేసులలో ఎస్పీ రాహుల్‌మీనా వేగవంతమైన చర్యల ద్వారా పోలీసులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

అమలాపురం పట్టణం: ఆజాద్ చిత్రపటం వద్ద ఏఎస్పీ ప్రసాద్, పోలీస్ అధికారులు

అమలాపురం పట్టణం, యానాం, అమలాపురం కలెక్టరేట్, కాట్రేనికోన, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ మహాత్మాగాంధీ ఆదర్శాలకు అనుగుణంగా అవిశ్రాంతంగా కృషి చేశారని జిల్లా ఏఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, ఎస్బీ సీఐ పుల్లారావు, ఆర్ఐ బ్రహ్మానందం పాల్గొన్నారు. ✦యానాంలోని ఫెర్రీరోడ్డులో కలాం విగ్రహానికి పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, ఎస్పీ వరదరాజన్ నివాళి అర్పించారు. ✦ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా విద్యాభివృద్ధికి అనేక ప్రణాళికలు రచించారని కలెక్టరేట్ ఏవో విశ్వేశ్వరరావు అన్నారు. ✦ ఎంపీ గంటి హరీష్‌మాధుర్ అమలాపురంలోని గొల్లగూడెం మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో కోనసీమ ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ బషీర్ ఆధ్వర్యంలో మౌలానా విగ్రహానికి నివాళులర్పించారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సభ్యులు హాజీ ముఖరం, మీర్జా హుస్సేన్, షరీఫ్ పాల్గొన్నారు.✦ చెయ్యేరులోని శ్రీనివాస స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీనివాస యుమీ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

ఆకట్టుకున్న కళాఉత్సవ్ పోటీలు

ప్రదర్శనలో విద్యార్థులు

యానాం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత, కళల్లో వారికున్న నైపుణ్యం, అభినివేశం గుర్తించి ప్రోత్సహించేందుకు పుదుచ్చేరి విద్యాశాఖ సోమ, మంగళవారాలు నిర్వహించిన కళాఉత్సవ్ పోటీలు ఆకట్టుకున్నాయి. స్థానిక సమగ్రశిక్ష సమావేశ మందిరం, పీఎం శ్రీరాజీవ్‌గాంధీ ప్రభుత్వ హైస్కూలులో జరిగిన పోటీల్లో 16 విద్యాసంస్థల నుంచి 132 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిత్రలేఖనం, బొమ్మల తయారీ, గరగాట్టం, తదితర సంప్రదాయ, జానపద కళారూపాల ప్రదర్శన పోటీలు జరిగాయి. విజేతలకు ఈ నెల 19, 20లలో పుదుచ్చేరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కమిడి ప్రభాకరరావు తెలిపారు.

యానాం వాసికి ఉత్తమ ఆక్వారైతు అవార్డు



విష్ణువర్ధనరావుకు జ్ఞాపిక అందజేస్తున్న తెలంగాణా మంత్రి శ్రీహరి, మత్స్యశాఖ ఛైర్మన్ సాయికుమార్ బృందం

యానాం: జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, ప్రపంచ ఆక్వా కల్చర్ సొసైటీలు హైదరాబాద్‌లోని ఓ హోటల్ నిర్వహించిన ప్రపంచ ఆక్వా రైతుల సమ్మేళనంలో యానాం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి, ప్రగతిశీల ఆక్వా రైతు ఈలప్రోలు విష్ణువర్ధనరావును మంగళవారం సత్కరించారు. యానాంలో ఆక్వా ఉత్పత్తులను సాగు చేస్తూ స్ఫూర్తిగా నిలిచిన ఆయనకు ఉత్తమ ఆక్వారైతు అవార్డు, జ్ఞాపిక అందజేశారు. తెలంగాణా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య సంపద తదితర శాఖల మంత్రి వాకేటి శ్రీహరి, రాష్ట్ర మత్స్యశాఖ ఛైర్మన్ ఎం.సాయికుమార్, ఎన్‌ఎఫ్‌డీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ బిజయ్ కుమార్ బెహరా ఈ అవార్డును అందించారు.

కాలిబాటలో గోతుల గండం

యానాం ముఖ ద్వారం వద్ద కోరింగ నదిపై పొట్టి శ్రీరాములు వారధి [illegible] ఉంది. రహదారి కాలిబాటలో కొన్ని చోట్ల సిమ్మెంటు పలకలు లేవు. అజాగ్రత్తగా నడిస్తే ప్రమాదమే. అధికారులు తగిన శ్రద్ధ చూపి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, యానాం

చెత్త తొలగించరూ..!

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మూలతూము ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను తరలించడం లేదు. దుర్వాసన వస్తోందని ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ముమ్మిడివరం

రాకపోకలు ఇలాగైతే ఎలా..?

కాట్రేనికోన మండలం పల్లంకుర్రు నుంచి బలుసుతిప్ప వెళ్లే మార్గంలో ఆర్ అండ్ బీ తారు రోడ్డుపై దమ్ము ట్రాక్టర్లు ఇనుప చక్రాలతో తిరగడంతో రోడ్డు పాడవుతోంది. ఈ మార్గంలో పలుచోట్ల రహదారి ఇలాంటి వాహనాల కారణంగా దెబ్బతింది. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని వాహన చోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

కొళాయిలున్నా.. చెలమల నీరే మిన్న

కాట్రేనికోన మండలంలో తీరగ్రామం నీలరేవులో ఇసుక తిన్నెల మధ్యన చెలమలు తవ్వుకుని గ్రామస్థులు ఆ నీటినే తాగుతుంటారు. తీరంలో చుట్టూ ఉప్పునీటి చెరువులు, కాలువలు, ఉప్పుటేరులు ఉంటాయి. దీంతో ఇసుక తిన్నెల మధ్య నాలుగు నుంచి అయిదు అడుగుల లోతు తవ్వితే మంచి నీరు ఊరుతోంది. ప్రస్తుతం గ్రామంలో కొళాయిలు ఉన్నప్పటికీ ఈ నీరే రుచిగా ఉండటంతో తాగుతున్నామని, చెలమలు పాడవ్వకుండా సిమెంట్ వరలను ఏర్పాటుచేసుకున్నామని స్థానికులు అంటున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

న్యాయవాదిపై హత్యాయత్నం దారుణం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పుత్తూరు కోర్టు ఆవరణలో ఇటీవల న్యాయవాదిపై హత్యాయత్నం జరగడం దారుణమని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ఖండించింది. దీనికి నిరసనగా మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణకు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు కోరారు. ఎం.వెంకటేశ్వరరావు, డి.ఆంజనేయులు, కె.రామకృష్ణంరాజు, జీవీ వెంకటరామారావు, కేఎల్‌వీ ప్రసాద్, పి.నరేష్, కోనా అఖిల్, ఎం.రమ్య పాల్గొన్నారు.

రైతులకు తక్షణ సాయం అందించాలి

కేంద్ర బృందం సభ్యులకు వినతి ఇస్తున్న వైకాపా నాయకులు

అల్లవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకి తక్షణం సాయం అందేలా చూడాలని వైకాపా రైతు విభాగం నాయకులు కేంద్ర బృందానికి వినతి పత్రం ఇచ్చారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టం రావడంతో రైతులు రబీసాగుకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని, కేంద్ర నుంచి రాయితీలు, పరిహారం వెంటనే అందేలా చూడాలన్నారు. మాజీ ఎంపీ చింతా అనురాధ, నాయకులు రామారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి

సూరిబాబు (పాత చిత్రం)

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మండలంలోని మొక్కలతిప్పకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు బోనం సూరిబాబు(77) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. సూరిబాబు కంటి ఆపరేషన్ నిమిత్తం ఈ నెల 6న రాజమహేంద్రవరంలోని రాజానగరంలో ఉంటున్న పెద్ద కుమారుడి ఇంటికి వెళ్లారు. శస్త్ర చికిత్స అనంతరం అక్కడే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం సమీప రోడ్డుపై వ్యాయామ నడక చేస్తుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి మరింత విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై రాజానగరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆయన మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

స్కూటర్ డిక్కీలో నగదు చోరీ

అల్లవరం, న్యూస్‌టుడే: స్కూటర్ డిక్కీలో ఉంచిన నగదు చోరీ చేసిన ఘటన కోడూరుపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గూడాల గ్రామానికి చెందిన మోకా వెంటకటేశ్వరరావు, అతని భార్య సత్యవతి మంగళవారం మధ్యాహ్నం అమలాపురం పట్టణంలో ఉన్న ఓ బ్యాంకు నుంచి రూ.5 లక్షలు తీశారు. వాటిని స్కూటర్ డిక్కీలో పెట్టుకుని కోడూరుపాడు కూడలిలో మిఠాయి దుకాణం వద్ద ఆగారు. దుకాణం నుంచి వచ్చి చూసేసరికి బండి తాళాలు కనిపించక పోవడతంతో, ఇంటికి నుంచి మరో తాళం తీసుకువచ్చి స్కూటర్‌పై వెళ్లారు. అక్కడ డిక్కీ తెరిచి చూడగా దానిలో పెట్టిన నగదు, చరవాణి కనిపించలేదు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల ఛైర్మన్ కృష్ణసతీష్

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ వేడుకలను కళాశాల ఛైర్మన్ బోనం కృష్ణసతీష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. 2023-25 బ్యాచ్‌కు చెందిన ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. విద్యార్థులంతా సందడిగా గడిపారు. పట్టభద్రులైన విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో మెలగాలని వక్తలు సూచించారు. కళాశాల కార్యకలాపాల నివేదికను ప్రిన్సిపల్ డాక్టర్ జె.వి.జి.రామారావు సమర్పించారు. కాకినాడ జేఎన్‌టీయూకే ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర సాంకేతిక పరిజ్ఞానాల అవగాహన, నైతిక విలువల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. ఎ.ఎన్.వి.జె.రాజగోపాల్, బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఆధునికీకరణకు ప్రతిపాదన

ఈనాడు కథనానికి స్పందన

అల్లవరం: అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో పంచనదీ డ్రెయిన్ నుంచి ఓఎన్జీసీ టెర్మినల్ వరకు రోడ్డు మిగిలి పోయింది. ఈ రహదారి దుస్థితిపై ఈనెల 3న 'ఆ దారిలో వెళ్లాలంటే వణుకు' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీనికి కలెక్టర్ మహేష్‌కుమార్ స్పందించారు. పంచాయతీ రాజ్, విద్యుత్తు శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి రహదారి ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓడలరేవు పంచనదీ డ్రెయిన్ వంతెన నుంచి ఓఎన్జీసీ టెర్మినల్ వరకు 1.25 కి.మీ పొడవు రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంది. మార్గమధ్యలో రెండు కల్వర్టులు, రెండు చోట్ల రక్షణ గోడ నిర్మాణం, 200 మీటర్ల భూగర్భం మురుగు కాలువ వ్యవస్థ నిర్మాణం చేయాల్సి ఉంటుందని అధికారులు పరిశీలనలో గుర్తించారు. అవసరమైన నిధుల సమీకరణకు ఉన్నతాధికారులు నివేదిక ఇవ్వనున్నట్లు పంచాయతీ రాజ్ ఎస్‌ఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. విద్యుత్తు శాఖ జిల్లా అధికారి రాజేశ్వరి, పీఆర్ డీఈఈ అన్యం రాంబాబు, నాయకులు దెందుకూరి సత్తిబాబురాజు, విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాల ప్రారంభం

పాఠశాలను ప్రారంభిస్తున్న తెదేపా నేత సాయి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచాయతీ అగ్రహారంలో కల్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేద పాఠశాల, గోశాలలను తెదేపా నాయకులు గుత్తుల సాయి, తాడి నరసింహారావు, చెల్లి అశోక్‌లు మంగళవారం ప్రారంభించారు. గోవుల సంరక్షణ, హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి హిందువు పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.

రమణబాబు సేవలు అభినందనీయం

కొమరగరిపట్నంలో కేకు కోస్తున్న నాయకులు

అల్లవరం, న్యూస్‌టుడే: తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను మంగళవారం కొమరగిరిపట్నం గ్రామంలో కూటమి నాయకులు నిర్వహించారు. మెట్ల రామమూర్తి సహకార సంఘం వద్ద, మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద, గుర్రం వారి వీధిలో కేకు కోసి కార్యకర్తలకు, నాయకులకు పంచారు. మెట్ల ఆధినారాయణ 100 మంది అయ్యప్ప భక్తులకు స్థానిక శివాలయంలో భిక్ష పెట్టారు. దాట్ల గోపీరాజు, సురేష్ రాజు, కొమ్మూరి సత్తిబాబు, నల్లారాము, గుర్రం నరసింహమూర్తి, గునిశెట్టి రోహిణీకుమార్, బాబులు, సగీతం తాతాజీ, పరసా కిరణ్, బల్ల సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి పొన్నపల్లిలోని ఓ ఇంట్లో గతంలో రూ.1.50 లక్షల విలువైన సొత్తు అపహరణకు గురైంది. ఈ కేసులో పోలీసులు గతంలోనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో పరారీలో ఉన్న అల్లవరం మండలం తుమ్మలపల్లి వాసి యాలంగి కృష్ణబాబు(20)ను తాజాగా అరెస్టు చేసినట్లు నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండు విధించారని ఎస్సై పేర్కొన్నారు.

నేలకొరిగిన అన్నదాతల ఆశలు

చేలో కుళ్లిపోతున్న పంటను చూపిస్తున్న రైతు పట్టాభిరామయ్య

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించే రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పండిన పంట చేతికొచ్చిందనుకునే సమయంలో మొంథాతుపాను అన్నదాతల ఆశలను చిదిమేసింది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పలుచోట్ల చేలు నేలవాలిపోయాయి. వారం రోజులుగా చేలల్లో నీరు దిగక పోవడంతో కుళ్లిపోయే పరిస్థితి నెలకొంది. కొందరు వ్యయ ప్రయాసలకోర్చి కోసే ప్రయత్నం చేస్తున్నారు.

● సరిపల్లి గ్రామానికి చెందిన రైతు టి.శ్రీనివాసరావు రెండు ఎకరాల్లో తొలకరి సాగు చేపట్టారు. ఎకరాకు రూ.20వేల వరకూ పెట్టుబడి అయ్యింది. మొంథా తుపానుకు పంట చేలోనే ఒరిగిపోయింది. నీరు దిగే మార్గం లేక పోవడంతో చేలోనే వదలేశారు.

● మరో కౌలురైతు సీహెచ్ పట్టాభిరామయ్య రెండు ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. నీరు దిగక చేలోనే పంట నానిపోయింది. కోస్తే కూలీ ఖర్చులు కూడా రావని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

1,567 ఎకరాలో పంటనష్టం..

ఉప్పలగుప్తం మండలంలోని గ్రామాల్లో 4,500 ఎకరాల్లో రైతులు తొలకరిసాగు చేపట్టగా తుపాను ప్రభావంతో 1,567 ఎకరాల్లో పంటకు నష్టం సంభవించింది. ఈ పంట నష్టాన్ని నమోదు చేశాం. నేలవాలిన వరి, మొలకాలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని అవగాహన కల్పిస్తున్నాం.

- గుత్తుల కుమార్‌బాబు, వ్యవసాయాధికారి, ఉప్పలగుప్తం మండలం

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

యానాం: రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి ఆటో డ్రైవర్లు నిబంధనలను సక్రమంగా పాటించాలని యానాం ఎస్పీ వరదరాజన్ స్పష్టం చేశారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. డ్రైవర్లు తప్పనిసరిగా ఖాకీ దుస్తులు ధరించాలని, పేరు, బ్యాడ్జ్ చొక్కాపై ఉండాలని, పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించవద్దన్నారు. కొత్త వాహన చట్టం అమలుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. సమావేశంలో ట్రాఫిక్ ఎస్సై నూకరాజు, ఎస్సైలు పునీత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY
E.A No. 85 OF 2025
IN
E.P No. 538 OF 2022
Between:
M/s. The Irrigation Employees Co-Operative Housing Society Ltd. ...Petitioner/DHR
AND
A.S.C. Bose & Another ...Respondent/JDR's
To
A.S.C. Bose S/o Venkata Narayana,
H.No. 614/7770/1, Ashok Nagar,
Amalapuram, East Godhavari Dist.
...Respondent/JDR No. 1
The DHR has filed the above Executive Petition for recovery of arrears pending in the Petition Schedule Property which is against you and the said matter is posted to 19.11.2025 for your appearance in E.A.No: 85 OF 2025. You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- S. NAGESH REDDY, ADVOCATE
Somajiguda, Hyderabad – 82.

(c) eenadu

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మండపేట: పట్టణంలో విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా అంతరాయం కలుగుతుందని రాయచంద్రపురం ఈఈ రత్నాలరావు, డీఈఈ సీహెచ్.శ్రీధర్ తెలిపారు. గొల్లపుంతకాలనీ, రావులపేట, టిడ్కో గృహాలు, మరువీధి, శంకరవీధి, కృష్ణకృష్ణకాలనీ, ఆలమూరు రోడ్డు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

నేడు

పీఎంఏవై లబ్ధిదారులకు మంజూరు పత్రాలు

మండపేట: ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా గృహాలు మంజూరైన 59 మంది లబ్ధిదారులకు బుధవారం మంజూరు పత్రాలు అందిస్తామని మున్సిపల్ కమిషనర్ టీ.వి. రంగారావు తెలిపారు. మైనింగపేటలో గృహం నిర్మించనున్న లబ్ధిదారుకు ఎమ్మెల్యే జోగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారని వివరించారు.

మండపేట

•మండపేట •రామచంద్రపురం

ఉత్సాహంగా యువజనోత్సవం

అమలాపురం గ్రామీణం, న్యూస్టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లాస్థాయి యువజనోత్సవాలను కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కిమ్స్ వైద్య కళాశాలలో మంగళవారం నిర్వహించారు. తొలుత అమలాపురం ఎంపీ గంటి హరీష్మాధుర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కథలు, చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ వివేకానంద స్ఫూర్తితో యువత నడుచుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. యువతీయువకుల నృత్యాలతో ఆకట్టుకున్నారు. సెట్రాజ్ ముఖ్యకార్యనిర్వహణాధికారి కె.ఎస్.వి.కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | కపిలేశ్వరపురం: 97044 16418 | పామర్రు: 80085 74228

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం జడ్.మేడపాడు గ్రామం రక్షితనీటి ట్యాంకు వద్ద రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాపిస్తోంది. **- శ్రీహరిరావు, జడ్.మేడపాడు**

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి అమలేశ్వర్ చౌదరి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగించే పనులు చేయించారు. **– న్యూస్టుడే, ద్వారపూడి**

దీపాలు వెలిగాయి..

స్పందనకు సందనం

రాయవరం: రాయవరం చెల్లాయమ్మపేటలో వీధి దీపాలు వెలగడం లేదని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి పి.వెంకటరత్నం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. విద్యుత్తు సిబ్బందిని పిలిపించి మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

అష్ట దిక్కుల్లో శివాలయాలు

ద్రాక్షారామ నుంచే సోమేశ్వరాలయాల దర్శనం

న్యూస్టుడే, పామర్రు

పవిత్ర కార్తికమాసంలో అష్ట సోమేశ్వరాలయాల దర్శనాలకు భక్తులు విశేషంగా తరలివస్తున్నారు. ఎనిమిది ఆలయాలను ఒకే రోజులో దర్శించుకునేలా భక్తులు ఏర్పాట్లు చేసుకుని యాత్రగా బయలుదేరుతున్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి ఎనిమిది దిక్కుల్లోని గోదావరి నది పాయలకు సమీపంలోనే ఈ ఆలయాలు కొలువుదీరాయి. చంద్రుడు ప్రతిష్ఠించడం వల్ల సోమేశ్వరాలయాలుగా పేరొందాయి. ఈ క్షేత్రాల్లో శివ, కేశవులిద్దరూ ఒకే మండపంపై కొలువై ఉన్నారు. ద్రాక్షారామ కేంద్రంగా భక్తులు ఉదయమే బయలుదేరి భీమేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం అష్ట సోమేశ్వరాలయాలను సందర్శిస్తారు. మొత్తం 96 కిలోమీటర్లుగా యాత్ర సాగుతుంది.

అష్ట సోమేశ్వరాలయాల వివరాలతో శిలాఫలకం

పెనుమళ్లలోని పార్వతీ సమేత సోమేశ్వరుడు

నేరుగా బస్సు సౌకర్యం లేని కారణంగా ప్రత్యేక వాహనాలు, ఆటోల్లో ఆయా ఆలయాలకు వెళ్తారు. భక్తుల్లో ఎవరైనా 34 మంది బృందంగా సంప్రదిస్తే ఆర్టీసీ బస్సు సిద్ధంచేస్తామని రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కరరావు తెలిపారు.

ఆ ఎనిమిది ఇవే..

ద్రాక్షారామానికి తూర్పు దిక్కున 13 కి.మీ దూరంలోని కోలంకలో ఉమా సమేత సోమేశ్వరస్వామి, ఆగ్నేయంగా 11 కి.మీ దూరంలోని దంగేరులో పార్వతి సమేత సోమేశ్వరస్వామి, దక్షిణ దిక్కున 11 కి.మీ దూరంలో కోటిపల్లి రాజరాజేశ్వరి సమేత ఛాయాసోమేశ్వరస్వామి, నైరుతిలో 21 కి.మీ దూరం కోరుమిల్లి రాజరాజేశ్వరి సమేత సోమేశ్వరస్వామి దర్శనమిస్తారు. పశ్చిమ దిక్కున 8 కి.మీ దూరంలోని వెంటూరులో పార్వతి సమేత సోమేశ్వరస్వామి, వాయవ్య దిక్కు 14 కి.మీ దూరంలోని సోమేశ్వరంలో బాలాత్రిపురసుందరి సమేత సోమేశ్వరస్వామి, ఉత్తరాన 5 కి.మీ దూరంలోని వెల్లలో బాలాత్రిపురసుందరి సమేత సోమేశ్వరస్వామి, ఈశాన్య దిక్కులో 9 కి.మీ దూరంలో పెనుమళ్లలో పార్వతి సమేత సోమేశ్వరస్వామి కొలువయ్యారు. అన్ని క్షేత్రాల్లోనూ గర్భాలయాల్లో శివలింగాలు 4, 5 అడుగుల ఎత్తులో భక్తులు దర్శనం చేసుకునేలా ఉంటాయి.

వినియోగదారుల సేవలో యూనియన్ బ్యాంకు

కేకు కోస్తున్న ఉద్యోగులు, ఖాతాదారులు

పామర్రు, న్యూస్టుడే: ఆంధ్రాబ్యాంకును ఇదే రోజున డా.భోగరాజు పట్టాభిసీతారామయ్య ప్రారంభించారని, ప్రస్తుతం యూనియన్ బ్యాంకుగా మారి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని పామర్రు బ్రాంచి మేనేజర్ జ్యోతి అన్నారు. మంగళవారం బ్యాంకు శాఖ కార్యాలయంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. బంగారం, పంట, గృహ రుణాలు సులభంగా జారీచేస్తున్నామని ఆమె వివరించారు. ప్రజా సంక్షేమ పథకాల్లో రాయితీల గురించి సహాయ మేనేజర్ సుధీర్ వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. సిబ్బంది మెర్సీ, పుణీంద్రకుమార్, ప్రసాద్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరం గ్రామీణం కోలమూరుకు చెందిన పిన్నమరెడ్డి ఈశ్వర్, లక్ష్మీదేవి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని మంగళవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

21 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పామర్రు: మండలంలో 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీ వి.నాగకుమార్ చెప్పారు. కుందూరులో మంగళవారం రాష్ట్ర స్వర్ణాంధ్ర మిషన్ డైరెక్టర్ సరాధి రమేష్తో కలిసి ఆయన కేంద్రాన్ని ప్రారంభించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి నిబంధనలు సడలింపుకు అధికారులు సూచించారు. ఎక్కువ కేంద్రాలు ఏర్పాటుతో రైతులకు దూరభారం తప్పుతుందని ఏర్పాటుచేసిన నీటి సంఘం అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షుడు బలుసు శివప్రసాద్ మాట్లాడారు. ఎంపీపీ పంపన నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జగతా వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరిపాద చిన్నకృష్ణ, ప్రజాప్రతినిధులు పల్ల చినబాబు, పామలూరి సాయిరాం, నెక్కంటి సాయి, కడియాల దనరాజు, సుంకర రాంబాబు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలని వినతి

మండపేట, న్యూస్టుడే: మొంథా తుపానుతో పంటలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు కోరారు. పంటల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం అధికారులకు మంగళవారం ఆయన ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఆలమూరు మండలంలో పర్యటిస్తున్న బృందం సభ్యులు డాక్టర్ కె.పొన్నుస్వామి, శ్రీనివాస్ బైరి, అర్జునన్, మనోజ్కుమార్ మీనాలను కలిసి కోనసీమ జిల్లాలో అధిక సంఖ్యలో రైతులు నష్టపోయారని వివరించారు. జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.10 వేల కోట్ల సాయాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర బృందానికి వినతిపత్రం అందిస్తున్న ప్రభాకరరావు

టిడ్కో గృహాల్లో త్వరితగతిన పనులు

మండపేట, న్యూస్టుడే: టిడ్కో గృహాల్లో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ టీ.వి.రంగారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్లో ఏర్పాటుచేసిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్, విద్యుత్తు, ఇంజినీరింగ్ పనులు, మరమ్మతులు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ బి.రవికిరణ్, టీపీవో శ్రీదేవి, జేపీఎ సత్యనారాయణమూర్తి, ఏఈ డి.పవన్కుమార్, టిడ్కో ఏఈ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న కమిషనర్ రంగారావు

శెట్టిబలిజలు ఐకమత్యంతో మెలగాలి

రామచంద్రపురం, న్యూస్టుడే: పట్టణంలో మంగళవారం సెలవుదినం కావడంతో వన సమారాధనల సందడి నెలకొంది. తిలక్ మెమోరియల్ టౌన్హాలులో జరిగిన నియోజకవర్గ శెట్టిబలిజ కార్యక్రమానికి తెదేపా పొలిట్బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సంఘీయులు ఐకమత్యంతో మెలగాలని కోరారు. మంత్రి సుభాష్ తెదేపా టికెట్ ఇచ్చినప్పుడు మన సామాజికవర్గానికే సీటు దక్కిందని సంతృప్తి చెందాలన్నారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్చంద్రబోస్, తనయుడు [illegible] పిలుపునిచ్చారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కోనసీమ జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాశ్, సత్య స్కానింగ్ అధినేత కాదా వెంకటరమణ, డాక్టర్ యనమదల మురళీకృష్ణ, మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం తదితరులు బహుమతులు అందించారు. ✦ గండేపల్లి వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కిరాణా వర్తక సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో పొన్ఫోర్స్ అసోసియేషన్ వనసమారాధనలు ఉత్సాహంగా సాగాయి.

సమారాధనలో మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

అభివృద్ధి పనులపై వివక్ష సరికాదు..

మండల సర్వసభ్య సమావేశంలో వాగ్వాదం

ఎమ్మెల్యే వేగుళ్లను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అంగర, న్యూస్టుడే: కూటమి, వైకాపా ప్రజాప్రతినిధుల పరస్పర వాగ్వాదాలతో కపిలేశ్వరపురం మండల పరిషత్తు సమావేశం మంగళవారం రసాభాసగా సాగింది. ఎంపీపీ తాతా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అభివృద్ధి పనులపై మాట్లాడారు. వైకాపా పాలనలో తెదేపా, జనసేన సభ్యుల గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతున్నారని కపిలేశ్వరపురం, వల్లూరు, అద్దంకివారిలంక, కాలేరు, కేదార్లంక సర్పంచులు సాకా శ్రీనివాస్, దాస్ మీనాకుమారి, నాతి గవర్రాజు, దాయం కాంతి, అనంతపల్లి సత్యనారాయణ తదితరులు పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. వైకాపా గెలిచిన గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు. వివిధ పథకాల్లో మంజూరైన రూ.3 కోట్లను మండలంలోని 19 గ్రామాలకు సమానంగా పంచాలని జడ్పీటీసీ సభ్యుడు అబ్బు ఎమ్మెల్యేను కోరారు. గతంలో జరిగిన అభివృద్ధి పనులకు పంచాయతీ తీర్మానం చేసి మండల పరిషత్తుకు పంపించిన నిధులను మళ్లీ ఎలా పంచుతారని అధికార పార్టీ నేతలు నిలదీశారు. దీనిపై ఎమ్మెల్యే ఓటింగ్కు సిఫార్సు చేయగా వైకాపా సభ్యులు అంగీకరించకుండా వెళ్లిపోయారు. [illegible] గించామన్నారు. మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసే ప్రక్రియ 90 శాతం పూర్తయిందని ఎమ్మెల్యే చెప్పగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను సత్కరించారు. వైస్ ఎంపీపీ గుణ్ణం భానుప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోడియం వద్ద వైకాపా, తెదేపా సభ్యుల వాగ్వాదం

బస్ స్టేషన్లో బల్లలు

స్త్రీ శక్తి పథకం అమలుతో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దాత సౌజన్యంతో రామచంద్రపురం ఆర్టీసీ బస్స్టేషన్లో వసతులు సమకూర్చారు. మహిళలు, విద్యార్థినులు బస్సుల కోసం నిరీక్షించే సమయంలో కాసేపు కూర్చోనేందుకు వీలుగా 40 బల్లలు ఏర్పాటుచేశారు. శ్రీభక్తాంజనేయ రుచి అభిరుచి స్వీట్ స్టాల్ యజమాని చోడిశెట్టి వీరభద్రరరావు వారి తండ్రి నాగేశ్వరరావు, సోదరుడు ప్రకాశ్రావు జ్ఞాపకార్థం బల్లలను వాడపల్లి, రావులపాలెం, యానం తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు నిలిపే చోట్ల ఏర్పాటుచేయించారు. డిపో మేనేజర్ పి.భాస్కరరావు మాట్లాడుతూ గతంలో బస్పాస్లకు అవసరమైన కార్డులు ముద్రించి అందించారని దాత వీరభద్రరావును అభినందించారు. **– న్యూస్టుడే, రామచంద్రపురం**

ఎండొచ్చినా.. వానొచ్చినా నిరీక్షణే

ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధి చెందిన ద్వారపూడి అయ్యప్ప ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికులు బస్టాపులో ఇబ్బందులెదుర్కొంటున్నారు. షెల్టర్ లేకపోవడంతో నిత్యం వందల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చే భక్తులు ఎండకు ఎండుతూ.. వర్షంలో తడుస్తూ అవస్థలు పడుతున్నారు. ఆలయానికి నిత్యం రాజమహేంద్రవరం, కాకినాడ, మండపేట నుంచి బస్సులు తిరుగుతుంటాయి. దిగేవారు, ఎక్కేవారు రహదారిపైనే నిరీక్షించాల్సి వస్తోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పంచాయతీ అధికారులు స్పందించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. **– న్యూస్టుడే, మండపేట గ్రామీణం**

విస్తృతంగా వాహనాల తనిఖీ

రాయవరం, న్యూస్టుడే: దేశ రాజధాని దిల్లీలో సోమవారం బాంబు పేలుడు నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. రాయవరం ఎస్సై డి.సురేష్బాబు రాయవరం ప్రధాన రహదారిపై వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. ఎక్కువగా కార్లు, జీపులపై దృష్టిసారించి డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ కార్డు, బీమా, కాలుష్య నియంత్రణ పత్రాలు పరిశీలించారు. ఆయా వాహనాల్లో తరలిస్తున్న లగేజీలను క్షుణ్ణంగా తనిఖీచేశారు.

పత్రాలు పరిశీలిస్తున్న ఎస్ఐ సురేష్బాబు

ఆస్తులపై హక్కు కల్పించేందుకే స్వామిత్వ

పామర్రు, న్యూస్టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా నమోదైన స్థిరాస్తుల వివరాలను గాడిలో పెట్టి, వాటిపై సంబంధిత వ్యక్తులకు హక్కు కల్పించేందుకు స్వామిత్వ సభలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ ఎంపీడీవో భవానిశంకర్ అన్నారు. కె.గంగవరం మండలం శివలలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ లెక్కల్లో లేని, ఆక్రమణలకు గురైన ఆస్తులను గుర్తించి హక్కుదారులకు స్థిరాస్తి కార్డులు ఇస్తామని వివరించారు. ఇదో అరుదైన అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సర్పంచి అనుసూరి సాయి, ఎర్రపోతవరం నీటి సంఘం అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు (సుబ్బు), సచివాలయం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్షపత్రి పూజ

అంగర, న్యూస్టుడే: కపిలేశ్వరపురం ఏటిగట్టు సమీపంలో కొలువైన అగస్త్యేశ్వర, పాపవినాశేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం లక్ష పత్రిపూజ ఘనంగా నిర్వహించారు. అర్చకులు యేన్నూతుల కిరణ్శర్మ ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, జ్యోతిర్లింగార్చన, సూర్య నమస్కారాలు తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో పాపవినాశేశ్వరస్వామి

వెదురుపాకలో భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన..

రాయవరం: రాయవరం మండలం వెదురుపాకలో గీతాజ్ఞాన మందిర సభ్యులు మంగళవారం హరినామ స్మరణతో నగర సంకీర్తన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గీతాజ్ఞాన మందిరం నిర్వాహకులు సత్తి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గత పదేళ్లుగా కార్తికమాసంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఆలయాన్ని సందర్శిస్తూ సంకీర్తనలు ఆలపిస్తున్నారు. కార్యక్రమంలో చిట్టూరి వెంకటరమణ, కొవ్వూరి నాగిరెడ్డి, గుడిమెట్ల గోవిందరెడ్డి, మహిళలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

ఏడిదలో రుద్రాక్షల అలంకరణలో సంగమేశ్వరుడు

సంగమేశ్వరస్వామికి రుద్రాభిషేకం

మండపేట గ్రామీణం: మండలంలోని ఏడిద స్వయంవర పార్వతి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం లక్ష రుద్రాక్షలతో అభిషేకం నిర్వహించారు. అర్చకుడు అయినవిల్లి నాగభూషణ శర్మ, శివానందశర్మ మంత్రోచ్చారణలతో పూజలు చేశారు.

ద్వారపూడిలో బిల్వార్చన..

ద్వారపూడిలోని శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం లక్ష బిల్వార్చన, శాంతిహోమాలు అర్చకుడు యలమంచిలి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పిఠాపురం జనసేన పార్టీ ఇన్ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, దేవస్థానం ఛైర్మన్ ఎన్ఎస్సార్ నాయుడు ప్రత్యేక పూజలుచేశారు.

15న ఉపాధి భవనంలో ఉద్యోగ మేళా

రామచంద్రపురం, న్యూస్టుడే: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఉపాధి కార్యాలయం, సీఆఫ్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న రామచంద్రపురం ఉపాధి భవనంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నామని ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం తెలిపారు. ఉద్యోగ మేళా వివరాలతో గోడపత్రికలను మంగళవారం తెదేపా కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, ఫార్మసీ అభ్యర్థులు హాజరుకావచ్చని కోరారు. మేళాలో మొత్తం 10 కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న సత్యం, నాయకులు

బాలబాలాజీ హుండీ ఆదాయం రూ.42.90 లక్షలు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు మంగళవారం జరిగింది. 73 రోజులకు గాను రూ.42,90,035 ఆదాయం వచ్చింది. ఇందులో 4 గ్రాముల బంగారం, 35 గ్రాముల వెండి లభ్యమైంది. దేవాదాయశాఖ జిల్లా అధికారి వి.సత్యనారాయణ పర్యవేక్షణాధికారిగా విచ్చేశారు. ఆలయ ఏసీ సత్యనారాయణరాజు, సేవకులు పాల్గొన్నారు.

కొలతల్లో తేడాపై 7 ఫిర్యాదులు

ద్రాక్షారామ, న్యూస్టుడే: రామచంద్రపురం మండలం జగన్నాయకులపాలెం, హసనబాద గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన స్వామిత్వ ప్రత్యేక గ్రామసభల్లో భూమి కొలతల్లో తేడాపై ఏడుగురు ఫిర్యాదులు చేశారు. జగన్నాయకులపాలెంలో ఎంపీడీవో పద్మజ్యోతి, హసనబాదలో ఈవోపీఆర్డీ శివప్రసాద్ ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. హసనబాదలో భూమి కొలతల విషయంలో తేడాలు వచ్చాయని ఆరు ఫిర్యాదులు స్వీకరించారు. జగన్నాయకులపాలెంలో ఇదే విషయమై గ్రామస్థుడు సభలో అధికారుల దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించేలా సిబ్బందికి సూచనలిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు అనిశెట్టి రామకృష్ణారావు, నాగిరెడ్డి సతీష్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ శివప్రసాద్

మొంథాని తట్టుకున్నా.. నష్టం తప్పలేదు

కాజులూరు, న్యూస్టుడే: ఆరుగాలం శ్రమించిన రైతులకు అష్టకష్టాలు తప్పడం లేదు. అక్టోబర్ నెలలో మొంథా తుపానుతో చాలావరకు స్వర్ణ రకం వరి నేలవాలినా 1318 రకం పంట తట్టుకుని నిలబడింది. ఆ సమయంలో ఈనిక దశలో పంట ఉండటంతో వరి కంకుల్లోకి నీరు చేరి గట్టిపడకుండా పొల్లులా తయారయింది. వరి దుబ్బులను దూరం నుంచి చూస్తే ఆకర్షణీయంగా ఉన్నా దగ్గరకి వెళ్లి పరిశీలిస్తే ధాన్యం గింజలు నల్లగా కనిపిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలను తట్టుకుని నిలిచిన పంటను చూసి ఏమీ కాలేదని ఊపిరి పీల్చుకున్న రైతులు ప్రస్తుతం దాదాపు 60 శాతం వరకు నష్టపోయినట్లు గుర్తించారు.

పరిహారం అందించాలని కోరుతున్న రైతులు

కోలంకలో పొల్లుపోయిన వరి పంట

ఎకరాకు రూ.35 వేల వరకు..

వరిపంటే జీవనాధారం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పెట్టుబడి పెట్టి ఎరువులు, పురుగు మందులు, కూలీల వ్యయాలకు భారీగా అప్పులు తెస్తే ప్రస్తుతం ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.35 వేల వరకు పంటనష్టం ఎదురైందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మరోసారి పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని గుర్తించి రైతులకు తగిన పరిహారం అందించాలని వరి రైతులు కోరుతున్నారు. దీనిపై వ్యవసాయాధికారి వి.అశోక్ను వివరణ కోరగా పూర్తిస్థాయిలో పంటనష్టాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వివరించారు.

పాస్పోర్ట్ పడిపోయినది

డా॥ B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మండపేట పట్టణమునకు చెందిన వల్లూరి వెంకట సూర్య సత్యనారాయణ చౌదరి, S/o సాయికుమార్, D.No.15-6-11, వల్లూరి వారి వీధి, మండపేట, Pin: 533308, ఆంధ్రప్రదేశ్. నా యొక్క ఒరిజినల్ పాస్పోర్ట్ నెంబర్ T8549183 గలది ది. 25-10-2025 తేదీన మా ఇంటి నుండి కలువపువ్వు సెంటర్లో జిరాక్స్ కాపీలను తీసుకొనుటకు వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరు.

వల్లూరి వెంకట సూర్య సత్యనారాయణ చౌదరి
S/o సాయికుమార్, D.No.15-6-11, వల్లూరి వారివీధి, మండపేట
Pin: 533308, Cell: 99498 04444

పాస్పోర్ట్ పడిపోయినది

డా॥ B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మండపేట పట్టణమునకు చెందిన వల్లూరి గోవింద్, S/o సాయికుమార్, D.No.15-6-11, వల్లూరి వారి వీధి, మండపేట, Pin: 533308, ఆంధ్రప్రదేశ్. నా యొక్క ఒరిజినల్ పాస్పోర్ట్ నెంబర్ T8549182 గలది ది.27-10-2025 తేదీన మా ఇంటిదగ్గర నుండి కలువపువ్వు సెంటర్లో జిరాక్స్ కాపీలను తీసుకొనుటకు వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరు.

వల్లూరి గోవింద్, S/o సాయికుమార్
D.No.15-6-11, వల్లూరి వారివీధి మండపేట,
Pin: 533308, Cell: 99498 04444

స్కూటర్ డిక్కీలోని నగదు చోరీ

అల్లవరం, న్యూస్టుడే: స్కూటర్ డిక్కీలో భద్రంగా దాచిపెట్టిన నగదు చోరీ చేసిన ఘటన కోడూరుపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గూడాల గ్రామానికి చెందిన మోకా వెంకటేశ్వరరావు, అతని భార్య సత్యవతి మంగళవారం మధ్యాహ్నం అమలాపురం పట్టణంలో ఉన్న ఓ బ్యాంకు నుంచి రూ.5 లక్షలు తీశారు. వాటిని స్కూటరు డిక్కీలో పెట్టుకుని కోడూరుపాడు కూడలిలో మిఠాయి దుకాణం వద్ద ఆగారు. దుకాణం నుంచి వచ్చి చూసేసరికి బండి తాళాలు కనిపించక పోవడతంతో, ఇంటికి నుంచి మరో తాళం తీసుకువచ్చి స్కూటరుపై వెళ్లారు. అక్కడ డిక్కీ తెరిచి చూడగా దానిలో పెట్టిన నగదు, చరవాణి కనిపించలేదు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదలకు సేవలు అభినందనీయం

రావులపాలెం పట్టణం, న్యూస్టుడే: పేద ప్రజలకు సాయం చేయడం అభినందనీయమని వాసవి క్లబ్ గవర్నర్ యెండూరి రాఘవకుమారి అన్నారు. రావులపాలెంలో మంగళవారం పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవిక్లబ్ అధ్యక్షుడు పులవర్తి గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ రాఘవకుమారి, వైస్ గవర్నర్ బోడ వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా 20 మంది నిరుపేదలకు చీరలు, చదువు నిమిత్తం ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి నగదు సాయం అందజేశారు. అనంతరం గవర్నర్, వైస్ గవర్నర్, నారాయణరావు, చినబాబు, రాంబాబును సత్కరించారు.

(c) eenadu

చారిత్రక విద్యాలయం..
నిర్లక్ష్యంతో శిథిలం..!

పొదల మధ్య కళాశాల ఇలా..

తరగతి గదిలో విద్యార్థులు

సాంస్కృతిక రాజధానిగా ఖ్యాతిగాంచిన రాజమహేంద్రవరంలో నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం చేసిన సామాజిక సేవలకు సజీవ సాక్ష్యంగా ఎన్నో నిర్మాణాలు ఇప్పటికీ సేవలందిస్తున్నాయి. వాటిలో ఒకటి ఇన్నీసుపేటలోని ఆయన స్థాపించిన జూనియర్ కళాశాల. దశాబ్దాలుగా వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పిన ఆ విద్యాలయం నేడు శిథిలావస్థలో కునారిల్లుతోంది. అప్పట్లో లండన్ నుంచి తెప్పించిన క్రీడా పరికరాలతో.. విద్యార్థుల ఆటలతో కళకళలాడుతుండే మైదానం నేడు పొదల మధ్య అధ్వానంగా ఉంది. ప్రస్తుతం సుమారు 120 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాల భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని దీనావస్థకు చేరుకుంది. భయం నీడలో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, దాతలు స్పందించి, కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కోటగుమ్మం, ఏవీఏ రోడ్డు

గుండె గూటికి పండగొచ్చింది..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నేడు వేడుకగా గృహ ప్రవేశాలు

సీతానగరం మండలం ముగ్గళ్లలో సిద్ధమైన ఇల్లు

పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై)లో భాగంగా 8,773 నిర్మాణాలు పూర్తి చేసింది. జిల్లాలో పీఎంఏవై(బీఎల్‌సీ) పథకం కింద 7,200 ఇళ్లు, పీఎంఏవై(గ్రామీణ్)లో భాగంగా 1,573 గృహ నిర్మాణాలు పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలకు సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సామూహిక గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేసింది.

మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు

రాజమహేంద్రవరం నగరం, కొవ్వూరు, నిడదవోలు పట్టణాల్లో 757 గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. గృహప్రవేశాలు, కొత్త గృహాల మంజూరు పత్రాల పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్(పీడీ) నాతి బుజ్జి తెలిపారు. గోకవరం మండలం కామరాజుపేటలో నిర్వహించే కార్యక్రమానికి కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తదితరులు హాజరవుతారని తెలిపారు.

నిర్మాణం పూర్తి చేసినవి

◆ నియోజకవర్గం	● సిద్ధమైన గృహాలు
◆ రాజమహేంద్రవరం అర్బన్	● 3,097
◆ రాజమహేంద్రవరం గ్రామీణం	● 375
◆ అనపర్తి	● 776
◆ రాజానగరం	● 631
◆ కొవ్వూరు	● 1,119
◆ నిడదవోలు	● 702
◆ గోపాలపురం	● 1,760
◆ జగ్గంపేట (గోకవరం మండలం)	● 168

❛ గత నెల 9న రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ వద్ద బస్సు దిగుతుండగా అదుపుతప్పి ప్రయాణికురాలు జారి రోడ్డుపై పడి, తీవ్రంగా గాయపడ్డారు. ❜

❛ ఈ 1న రాజమహేంద్రవరం నుంచి తుని వెళ్తున్న బస్సు దివాన్ చెరువు సమీపంలో కదులుతుండగా ఓ యువకుడు ఎక్కడానికి ప్రయత్నించి అదుపు తప్పి బస్సు ఫుట్‌బోర్డు నుంచి పడి గాయపడ్డారు. ❜

పెట్టెలు సరే..
కిట్లు ఏవీ..?

ఆర్టీసీ బస్సుల్లో కానరాని ప్రథమ చికిత్స సామగ్రి

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఈనాడు పరిశీలన

ప్రయాణ సమయాల్లో ఎవ్వరైనా ప్రయాణికులు ప్రమాదానికి గురైతే అత్యవసర ప్రథమ చికిత్స అందించడానికి ఆర్టీసీ బస్సుల్లో ఏర్పాటు చేసే ప్రథమ చికిత్స పెట్టెలు (ఫస్ట్ ఎయిడ్ బాక్సులు) అలంకార ప్రాయంగా మారాయి. బాక్సులు ఉన్నా వాటిలో ప్రథమ చికిత్స అందించడానికి అవసరమైన సామగ్రి మాత్రం ఉండటం లేదు. కొన్ని బస్సుల్లో అసలు పెట్టెలే లేని పరిస్థితి.

రాజమహేంద్రవరం-తుని రూట్‌లో తిరిగే పల్లెవెలుగు బస్సులో ప్రథమ చికిత్స పెట్టె దుస్థితి ఇది. 103 కి.మీ పరిధిలో 23 స్టేజీల్లో ఆగే బస్సు రోజుకు రెండు ట్రిప్పులు తిరుగుతుంది. సగటున 250 నుంచి 300 మంది రాకపోకలు సాగిస్తారు. ఇలాంటి బస్సులో ఫస్ట్‌ఎయిడ్ బాక్సులో మెడికల్ కిట్ లేకుండా ఖాళీగా దర్శనమిస్తోంది.

ఏం ఉండాలంటే

ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో స్టెరిలైజ్డ్ కాటన్ బండిల్స్, ఎలస్టిక్ బాండేజ్ రోలర్స్, బెటాడిన్ ఆయింట్‌మెంట్ (యాంటీ సెప్టిక్ క్రీమ్), డెటాల్ బాటిల్, నియోస్ప్రిన్ పౌడర్ డబ్బా, కొత్త బ్లేడ్, బర్నాల్ ఆయింట్‌మెంట్, బ్యాండ్ ఎయిడ్ ప్లాస్టర్, స్టెరిలైజ్డ్ ఎలస్టిక్ ప్లాస్టర్ ఉండాలి. కొన్ని బస్సుల్లో కాటన్(దూది) బండిల్స్ తప్ప మిగతావేమీ కన్పించడం లేదు. కొన్నింటిలో ఏవో కొద్దిగా ఉన్నా అవి కాలం చెల్లినవే అవుతున్నాయి. 50 శాతానికి పైగా బస్సుల్లో ఇదే పరిస్థితి.

ఇది తణుకు-రాజమహేంద్రవరం రూట్‌లో తిరిగే పల్లెవెలుగు షెడ్యూల్ సర్వీసు. 50కి.మీ మేర 11 ప్రాంతాల్లో ఆగుతుంది. రోజుకు నాలుగు ట్రిప్పులు తిరుగుతుంది. 200 నుంచి 250 మంది వరకు రాకపోకలు సాగిస్తారు. దీనిలో అసలు ప్రథమ చికిత్స పెట్టే లేదు.



మొక్కుబడిగా..

వాహన సామర్థ్య పరీక్ష (ఫిట్‌నెస్) చేయించే సమయాల్లో రవాణా అధికారులు అభ్యంతరం తెలపకుండా ఉండేందుకు మొక్కుబడిగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. మెడికల్ కిట్లను ఏపీఎస్ ఆర్టీసీ సరఫరా చేయకపోవడంతో డిపో అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. ఆర్టీసీ అధికారులు మాత్రం అన్ని బస్సుల్లో ఏర్పాటు చేస్తున్నామని చెబుతుండటం గమనార్హం.

14 నుంచి బురద తొలగింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రబీకి సాగునీరు సక్రమంగా అందించాలన్న ఉద్దేశంతో 14 నుంచి 16 వరకు పూర్వ గోదావరి జిల్లాల డెల్టా ప్రధాన కాలువల చెంతన ఉన్న స్కవర్ స్లూయిస్ వద్ద ఫ్లషింగ్ ఆపరేషన్ (బురద తొలగింపు) నిర్వహించనున్నట్లు ఏఈ డి.రాధాకృష్ణ మంగళవారం వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీ ఎగువన, పరిసరాల్లో నిలిచిన బురదను అధిక వేగంతో దిగువకు పంపేందుకు నిర్వహిస్తున్నామన్నారు.

రైతేరాజు అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

బాలికలను వేధిస్తే స్పందించొచ్చు..!

పోక్సో ఈ-బాక్స్ రక్షణ..

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ప్రత్యేకంగా బాలికలపై లైంగిక వేధింపులు.. వారిపై సైబర్ బెదిరింపులు.. దాడులు.. అఘాయిత్యాలు వంటి ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. చాలా వరకు ఘటనల్లో బాధితుల తల్లితండ్రులు స్పందించేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఇంచుమించుగా నెలలో ప్రతి స్టేషను నుంచి పోక్సో కేసు ఒకటైనా నమోదు కావడం చూస్తున్నాం. ఇక నుంచి ఈ అకృత్యాలపై సురక్షిత, సులభతర విధానంలో ఫిర్యాదు చేసే అస్త్రం అందుబాటులోకి వచ్చింది. పోలీసుల వద్దకు వెళ్లకుండా.. వివరాలను రహస్యంగా ఉంచి బాధ్యులను శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం పోక్సో ఈ-బాక్స్ పేరుతో ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో ఈ యాప్ పని చేసే వ్యవస్థను రూపకల్పన చేశారు.

సులభరీతిలో ఫిర్యాదు..

మీ కోసం

ఆండ్రాయిడ్ చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి పోక్సో ఈ-బాక్స్ యాప్‌ను నిక్షిప్తం చేయాలి. యాప్ తెరిచాక ఎరుపు రంగులో ఉన్న పోక్సో పేరుతో ఉన్న విభాగాన్ని క్లిక్ చేయాలి.

● అందులో ప్లేగ్రౌండ్/షాప్/రోడ్/స్కూల్, ట్యూషన్, బ్లాక్‌మెయిల్.. స్కూల్ బస్సు/వ్యాను/ఫ్యామిలీ మెంబరు/రిలేటివ్/ ఇతరులు.. ఇంటర్నెట్/ఫోను ఇలా ఆరు అంశాలు చిత్రాలతో కనిపిస్తాయి.

● ఘటనకు సంబంధించిన చిత్రంపై క్లిక్ చేయాలి. తర్వాత పేరు, మెయిల్ ఐడీ, మొబైల్ నంబరు నమోదు చేయాలి. ఆ తర్వాత ఆయా ఘటన వివరాలు పొందుపర్చాలి.

ప్రత్యేక పర్యవేక్షణ

పోక్సో ఈ-బాక్స్ యాప్‌లో వచ్చిన ప్రతి ఫిర్యాదును దిల్లీ నుంచి ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తుంది. ఆ ఘటన వివరాలు, అదనపు సమాచారాన్ని రాష్ట్ర, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయాలకు ఒకేసారి ఆన్‌లైనులో పంపిస్తారు. పూర్తి పారదర్శకతతో బాలల సంరక్షణ అధికారులు విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తారు.

ఫిర్యాదికి రక్షణ.. లైంగిక వేధింపులు, దాడులకు సంబంధించి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. ఫిర్యాదు చేసిన వారికి రక్షణ కల్పించి నేరం చేసిన వారికి శిక్ష పడనుంది. ఫిర్యాది వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంటాయి. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పర్యవేక్షణ ఉంటుంది. **- ఎన్.శ్రీదేవి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారిణి**

పరీక్ష రుసుముకు గడువు పెంపు

కాకినాడ నగరం: వచ్చే మార్చిలో జరగనున్న 10వ తరగతి పరీక్షా రుసుముల (ఫీజు) చెల్లింపునకు ప్రభుత్వం గడువు పెంచిందని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. ఆలస్య రుసుము లేకుండా ప్రధానోపాధ్యాయులు పరీక్ష రుసుమును ప్రభుత్వ ఖాతాకు 13 నుంచి 25 లోగా చెల్లించాలన్నారు. రూ.50 ఆలస్య రుసుముతో 26 నుంచి డిసెంబర్ 3లోగా, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 4 నుంచి 12లోగా, రూ.500తో డిసెంబర్ 11 నుంచి 15లోగా ప్రధానోపాధ్యాయులు చెల్లించాలని సూచించారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులున్నవారు రూ.125, మూడు కంటే తక్కువ సబ్జెక్టులున్న వారు రూ.110 చొప్పున ఫీజును చెల్లించాలన్నారు. వృత్తి విద్య విద్యార్థులు సాధారణ పరీక్ష ఫీజు కంటే అదనంగా చెల్లించాలన్నారు.

బూరుగుపూడి గేటు వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

విమానాశ్రయం..
భద్రత కట్టుదిట్టం

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. దిల్లీలో పేలుడు నేపథ్యంలో హైఅలర్ట్ ప్రకటించడంతో తనిఖీలను విస్తృతం చేశారు. పోలీసు, ఎస్పీఎఫ్, ప్రత్యేక రక్షణ దళాలతో బందోబస్తు పెంచారు. 18 మంది ఎస్పీఎఫ్, 12 మంది పోలీసులతో బందోబస్తు అదనంగా పెంచారు. విమానాశ్రయం, పోలీసు, ఎస్పీఎఫ్, ప్రైవేటు రక్షణ ఏజెన్సీ నుంచి ఒక్కొక్కరు చొప్పున రక్షణ కమిటీని నియమించారు. వీరు రోజూ రాత్రిళ్లు రక్షణ వ్యవస్థను పర్యవేక్షిస్తారు. విమానాశ్రయంతోపాటు జిల్లాలో 21 ప్రధాన ప్రాంతాలను ఎంచుకుని తనిఖీలు నిర్వహించారు. విమానాశ్రయం చుట్టూ శివారు ప్రాంతాల్లో రక్షణ సిబ్బందితో రేయింబవళ్లు గస్తీ పెంచారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. విమానాశ్రయం ప్రధాన రహదారి, ముఖద్వారం, బూరుగుపూడి గేటు వద్ద వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేశారు. ఉత్తర మండల డీఎస్పీ వై.శ్రీకాంత్, సీఐ వై.సత్యకిషోర్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఉదయం నుంచి రాత్రి వరకు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులపై ఆరా తీశారు.

ప్రయోగం..
శూన్యం

ప్రైవేటు కళాశాలల్లో మరీ దారుణం

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రయోగ విద్య అటకెక్కింది. ఇప్పటికే ఇంటర్ ప్రయోగ పరీక్షల షెడ్యూల్‌ను వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఈ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే నిధులు విడుదల కాకపోవటంతో ఇదంతా మొక్కుబడి తంతుగా మారుతోంది. రసాయనాలు, చిన్న చిన్న పరికరాలు ఇప్పటి వరకు కొనుగోలు చేయలేదు.

గత ఏడాది 1000 మంది విద్యార్థులు దాటిన కళాశాలలకు రూ.75 వేలు మంజూరు చేశారు. చిన్న కళాశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.25 వేల వరకు కేటాయించారు. అయితే ఈ ఏడాది ఇప్పటివరకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదని అధ్యాపకులు వాపోతున్నారు. వైకాపా హయాంలో హైస్కూలు ప్లస్‌లను ఏర్పాటు చేశారు కానీ వాటిలో ప్రయోగాల ఊసే లేదు. వీటికి దగ్గర్లోని ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ ఏ ప్రైవేటు కళాశాలల్లోనూ ప్రయోగ విద్య బోధిస్తున్న దాఖలాలు లేవు. ప్రైవేటు కళాశాలల్లో వీటికి సంబంధించిన మార్కులు అధ్యాపకుల చేతుల్లోనే ఉండటంతో వారికి నచ్చినట్లుగా మార్కులు వేసి పంపిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ కళాశాలలను నిధుల కొరత వెంటాడుతోంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	15
ప్రైవేటు	84
హైస్కూలు ప్లస్	21
సోషల్ వెల్ఫేర్ కళాశాలలు	6
ఎయిడెడ్	2
విద్యార్థులు	14500

15న జిల్లా మీదుగా ప్రత్యేక రైలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వివిధ గమ్యస్థానాల మధ్య ఈ నెల 15న ప్రత్యేక రైలు నడపనున్నట్లు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి-సికింద్రాబాద్(07179) ప్రత్యేక రైలు ఆరోజు సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు ఉమ్మడి జిల్లా పరిధిలోని తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు రైల్వేస్టేషన్లలో ఆగుతుంది.

20న నాలుగు రైళ్లు రద్దు

డివిజన్‌లోని విజయవాడ-దువ్వాడ సెక్షన్‌లోని తుని, హంసవరం, అన్నవరం, రావికంపాడు రైల్వేస్టేషన్ల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 20న నాలుగు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. రాజమహేంద్రవరం-విశాఖపట్నం (67285), విశాఖపట్నం-రాజమహేంద్రవరం (67286), కాకినాడ పోర్టు-విశాఖపట్నం (17267), విశాఖపట్నం-కాకినాడ పోర్టు(17268) రైళ్లు ఆ రోజు రద్దవుతాయన్నారు..

భక్తి కొండంత..
భద్రత గోరంత..

అన్నవరంలో భక్తులకు తప్పని వెతలు

ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు లేకుండా వెళ్తున్న వాహనాలు

అన్నవరం, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఖ్యాతిగాంచిన అన్నవరం దేవస్థానంలో భక్తుల భద్రత మాత్రం అంతంతమాత్రంగానే ఉంది.

నివేదిక ఏం చెప్పిందంటే

దేవస్థానం భద్రతపై (2012, 2020లో ఇంటెలిజెన్స్ విభాగ అధికారులు తనిఖీలు చేశారు. పలు సూచనలతో నివేదికను అందజేశారు. కొండపైకి వెళ్లే టోల్‌గేటు, మెట్లమార్గం వద్ద స్కానర్లతో లగేజీని పరిశీలించాలి. తూర్పు, పశ్చిమ రాజగోపురాలు, క్యూలైన్లలో మెటల్, హ్యాండ్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలి. దీనికి ప్రత్యేక భద్రతా సిబ్బందిని నియమించాలి. ఆలయంలో లోపలికి వచ్చే, బయటకు వెళ్లే మార్గాలు రెండే ఉండాలి. సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉండాలి. ఏళ్లు గడచినా ఇవేమీ అమలు కాకపోవడం గమనార్హం.

సమస్యలివే:

● తనిఖీలు పక్కాగా జరగడం లేదు. ● కొంతమంది భక్తులు బ్యాగులతోనే నేరుగా ఆలయంలోకి వచ్చేస్తున్నారు. ● టోల్‌గేటు వద్ద వాహనాల పరిశీలన సైతం నామమాత్రమే ● మెట్లమార్గంలో నిఘా శూన్యం ● ఆలయంలో ఎక్కడా మెటల్, హ్యాండ్ డిటెక్టర్లు లేవు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ఉండటం లేదు.

వెదురు ఒరవడి..
అదనపు రాబడి..!

అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీలు

రాజమహేంద్రవరంలోని పరిశోధన కేంద్రంలో వెదురు నర్సరీ

ఈనాడు, రాజమహేంద్రవరం : సాధారణ సాగుతోపాటు వెదురు సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడంపై అటవీ శాఖ కసరత్తు చేస్తోంది. అత్యంత నాణ్యమైన విత్తనాలను త్రిపుర, ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో కొనుగోలు చేసి, స్థానిక రైతులకు అందుబాటులో ఉంచుతున్నారు.

10 లక్షల మొక్కలు నాటాలని..

త్రిపుర, ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 250 కిలోల విత్తనాలు తెచ్చి తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, ఏఎస్ఆర్ తదితర జిల్లాల్లోని అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సీలు సిద్ధం చేస్తున్నారు. కిలో విత్తనం రూ.3,500కు కొనుగోలు చేశారు. ఈ విత్తనాలు ప్రస్తుతం మొక్కదశకు చేరగా, మల్టిపుల్ చేసి రానున్న సీజన్‌నాటికి రైతులకు అందించనున్నారు.

లాభాలు ఇవీ

వినూత్నం

● స్టీల్‌ప్లాంట్, విద్యుత్తు కేంద్రాలు, ఇతర పరిశ్రమల్లో బొగ్గుకు బదులు వెదురుతో చేసే విలువ ఆధారిత పదార్థాలను (పెల్లెట్స్, బయోచార్, బ్రికెట్స్) తయారు చేసి మండించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ● రైతులు సాగు చేసిన నాలుగో ఏట నుంచే దిగుబడి ప్రారంభమవుతుంది. 40 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 54 ఏళ్ల వరకు రైతుకు మంచి ఆదాయ వనరుగా ఉంటుంది. ● ఒక చెట్టు సాధారణంగా 40 ఏళ్లకు విత్తనాలు ఇస్తుంది. రోజుకు సగటున 50 సెం.మీ మేర పెరగడం వెదురు ప్రత్యేకత. ● ఒక హెక్టారులో 5 మీటర్ల దూరంతో 400 మొక్కలు వేసుకోవచ్చు. పొలం, కాలువ గట్లపై వేసుకుంటే అదనపు ఆదాయవనరుగా ఉంటుంది.

రెట్టింపు ఆదాయం..

ఈశాన్య రాష్ట్రాల నుంచి తెచ్చిన రకాల నుంచి అత్యంత నాణ్యమైన వెదురు ఉత్పత్తి అవుతుందని, స్థానిక రకాలతోపోల్చితే రెట్టింపు ధర లభిస్తుందని అటవీశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. రైతులకు ఒక్కో మొక్క రూ.25 కంటే తక్కువ ధరకు ఇచ్చేందుకు ప్రణాళిక చేస్తున్నారు. ఉపాధి హామీతో అనుసంధానం చేసి ఉద్యానశాఖ ద్వారా రాయితీపై వీటిని పంపిణీ చేయనున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

వెదురు సాగుపై ఆసక్తి ఉన్న రైతులు స్థానిక అటవీశాఖ అధికారులను సంప్రదిస్తే మొక్కలు అందజేస్తాం. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

- బీఎన్ఎన్ మూర్తి, సీఎఫ్‌వో, రాజమహేంద్రవరం

(c) eenadu

కాలసర్పదోష నివారణ పూజలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం 382 మంది కాలసర్పదోష నివారణ పూజలు నిర్వహించారు. కార్తిక మాసం కావడంతో రాష్ట్ర నలువైపుల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విడతల వారీగా అర్చకులు పూజలు చేశారు. భక్తులందరికీ దేవస్థానం ఉచిత అన్నప్రసాదం సమకూర్చింది.

బాలల విన్యాసం.. సత్యసాయి రూపం

ధవళేశ్వరం: భగవాన్ శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాజమహేంద్రవరంలోని శ్రీసత్యసాయి గురుకులం విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 1304 మంది విద్యార్థులు సత్యసాయిబాబా ఆకృతిలో ఒదిగి ఆకట్టుకున్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అనే మానవతా విలువలను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో అలవరచుకోవాలని తద్వారా సమాజ సంక్షేమం సాధ్యమని విద్యార్థులు నినదించారు. గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ గుర్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరి కోతలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తెలుసుకుందాం..

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కొత్తపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవీ రామారావు వివరించారు. గాలులకు పడిపోకుండా ఉన్న చేలో కంకి పూర్తిగా ఎండే వరకు పొలానికి నీరు పెట్టకూడదు. 80 శాతం గింజలు గోధుమ రంగులోకి మారుతుంటే నీరు పారించడం ఆపేయాలి. పూర్తిగా ఎండిపోయిన తర్వాత కోస్తే గింజ పొలంలోనే రాలిపోయే అవకాశం ఉంటుంది. మరో పది రోజుల్లో కోతకు వస్తుందనుకుంటే ముందు నుంచే పొలాన్ని ఆరనివ్వాలి. దీంతో గింజ గట్టిపడి కోత సమయంలో రాలకుండా ఉంటుంది. మరీ పచ్చిగింజ ఉన్నప్పుడు కోస్తే నూక ఎక్కువవుతుంది. ఫలితంగా నాణ్యత తగ్గుతుంది. నూర్పిడి చేసిన తర్వాత ఐదారు రోజుల పాటు ఎండలో ఆరబోయాలి. రెండు, మూడు సార్లు తిరగబోసి ఆరబెడుతుండాలి. దీంతో ధాన్యం ఆరిపోయి తేమ తగ్గుతుంది. మట్టిపెళ్లలు ఉన్నా తొలగించే వీలుంటుంది. కోత మిషన్‌తో కోసినప్పటికీ తాలు, మట్టిపెళ్లలు లేకుండా చర్యలు తీసుకోవాలి. ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి. ఒక్కసారిగా వర్షం కురిసినా ధాన్యం తడవకుండా కాపాడుకోవచ్చు.

ఆత్రేయపురంలో కోతకు వచ్చిన చేను

ఇంటికో పారిశ్రామికవేత్త ఆవిర్భావమే లక్ష్యం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త అవతరించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మంగళవారం ధవళేశ్వరం ఎంఎస్‌ఎంఈ పార్కులో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ) భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే 12 పరిశ్రమలు విజయవంతంగా పనిచేస్తున్నాయని, రెండు ఎకరాల్లో నిర్మించే ఈ ప్రాజెక్టులో 26 యూనిట్లు స్థాపించనున్నట్లు గోరంట్ల తెలిపారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 34,444.51 చదరపు అడుగులుకాగా ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.5.15 కోట్లుగా ఉంటుందన్నారు. ఇది సూక్ష్మ, చిన్నస్థాయి యూనిట్లకు ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలను అందించే ఆధునిక పారిశ్రామిక భవనం అవుతుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ యువత పారిశ్రామిక రంగంలో తమ భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్‌ఎంఈ రంగంలో రూ.15 కోట్లతో చిన్న, మధ్యతరహా యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. జేసీ మేఘస్వరూప్, ఏపీఐఐసీ లిమిటెడ్ జోనల్ మేనేజరు రమణారెడ్డి, ఛైర్మన్ మంతెన రామరాజు, డీఐవో శ్రీవనిధర్ రామన్, కడియం ఎంపీపీ ప్రసాద్, ఆర్డీవో కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ వీర్రాజు, కలెక్టరు కీర్తి తదితరులు

నిమ్మలో ఆకుముడత, వేరుకుళ్లు నివారణ ఇలా..

మీ కోసం

నల్లజర్ల, న్యూస్‌టుడే: నిమ్మలో ఆకుముడత, వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాల సీనియర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. ఆకుముడత పురుగు లేత ఆకులను ఎక్కువగా, ముదురు ఆకులను అరుదుగాను ఆశిస్తుంది. అజాడిరక్టిన్(వేపనూనె) 10 వేల పీపీఎం లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి తీవ్రంగా ఉంటే లీటరు నీటిలో ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ కలిపి చల్లుకోవాలి. వేరుకుళ్లు తెగులు ఆశిస్తే పోషకాలు, నీరు సక్రమంగా అందక చెట్టు ఎండిపోతుంది. నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా కార్బెండిజమ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి చెట్టంతా తడిచేలా వేయాలి.

రుచిలో చేదు.. లాభాల్లో తీపి

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మలికిపురం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలంలోని కేశనపల్లి తీర గ్రామంలో ఇసుక నేలల్లో కాకర పంట సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు రైతు దొమ్మేటి శ్రీనివాస్. గ్రామంలో అరెకరా పొలాన్ని కౌలుకు తీసుకుని అందులో పంట ప్రారంభించారు. బీర, వంగ, బెండ తదితరాలతో పాటు అంతర పంటగా కాకర వేశారు.

కేశనపల్లిలో కాకర పాదులు

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

విజయనగరం నుంచి ఈస్ట్‌వెస్ట్ రకానికి చెందిన విత్తనాలు(పొట్టి రకం) తెప్పించి నాటారు. ట్రైకోడెర్మాతో శుద్ధి చేసిన విత్తనాలను నాటడానికి ముందు పశువుల పెంట, బలవర్థక ఎరువును వాడారు. బిందుసేద్యం విధానంలో పాదులకు నీరందిస్తున్నారు. విత్తనాలు నాటిన తర్వాత 50 రోజులకు కాయలు కోతకొచ్చాయి. అరెకరా పాదుల నుంచి కోత కోసిన ప్రతిసారి 60 నుంచి 70 కేజీల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 20 కోతలు తెగాయని, మరో పది కోతల వరకు కాయలు కోసే అవకాశం ఉన్నట్లు రైతు చెబుతున్నారు.

దొమ్మేటి శ్రీనివాస్, రైతు

మంచి ఆదాయం

అరెకరాలో కాకర సాగుకు అన్నీ కలిపి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు శ్రీనివాస్ చెప్పారు. ఇక్కడ పండిన కాయలను రాజోలు, మలికిపురం తదితర కూరగాయల మార్కెట్లలో కిలో రూ.30-35 వరకు గిట్టుబాటు వస్తుండగా తోట దగ్గరికి వచ్చిన వినియోగదారులకు రూ.40 వరకు విక్రయిస్తున్నానన్నారు. రెండు నెలల్లో ఖర్చులన్నీ పోను రూ.50 వేల నుంచి రూ.60 వేల ఆదాయం లభిస్తోందని చెబుతున్నారు. కాకర సాగు చేయడానికి అన్ని కాలాలూ అనుకూలమే అన్నారు.

రూ.13.12 కోట్లతో కాంప్లెక్స్ నిర్మాణం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణ పరిధిలో బసివిరెడ్డిపేట జలవనరులశాఖ కార్యాలయ ఆవరణలో కేటాయించిన రెండెకరాల్లోని 3200 చదరపు మీటర్ల స్థలంలో రూ.13.12 కోట్లతో కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. ఏపీ ఇండస్ట్రియల్ ప్లాటెడ్ పరిశ్రమ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ) నిర్మాణ పనులను మంగళవారం సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆదినారాయణ ముందుగా జ్యోతిప్రజ్వలన చేశారు. కమిషనర్ తోట కృష్ణవేణి, తహసీల్దారు బి.నాగరాజునాయక్, ఎంపీడీవో జగన్నాథరావు, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇంజినీర్ సుధా పద్మిని, కౌన్సిలర్ మేడపాటి సరిత, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో ఎఫ్ఎఫ్‌సీ శిలాఫలకం వద్ద పురపాలక సంఘ ఛైర్మన్ ఆదినారాయణ, అధికారులు

ఐక్యతతో పనిచేసి పార్టీకి మంచిపేరు తేవాలి

మంత్రి నారాయణ

కాకినాడ నగరం: ఐక్యతతో పనిచేసి తెదేపాకు మంచి పేరు తేవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఆయన కాకినాడలోని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ నివాసానికి వెళ్లారు. ఆయనకు వర్మతో పాటు జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ వారితో పార్టీ పరమైన అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, సంస్థల గురించి ప్రజలకు వివరించాలన్నారు. వైకాపా సాగిస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణను వర్మ సత్కరించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాజాసూరిబాబురాజు పాల్గొన్నారు.

మంత్రి నారాయణను సత్కరిస్తున్న వర్మ, చిత్రంలో జిల్లా ఎమ్మెల్యేలు నెహ్రూ, కొండబాబు, తదితరులు

ఉద్యాన పంటలను కాపాడుకుందాం

ప్రశ్న సమాధానం

అంబాజీపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వీచిన బలమైన గాలులు, వర్షానికి దెబ్బతిన్న ఉద్యాన పంటలను కాపాడుకోవడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎ.కిరీటి సూచించారు. కొబ్బరి, అరటి, పోక, కోకో, కంద, చామ, పసుపుతో పాటు కూరగాయల పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

ఎ.కిరీటి

? కొబ్బరి తోటలో అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలు తెలపండి. - డి.అశోక్‌కుమార్, అంబాజీపేట

✔ ముందుగా నిల్వనీరు బయటకు పంపాలి. మొవ్వకుళ్లు సోకిన చెట్టు మొవ్వు, దానిపక్కన కుళ్లిన భాగం తీసేసి నిప్పుపెట్టాలి. గిడసబారిన చెట్ల మొవ్వులోని పీచు కోసేసి ఆకులు సులభంగా బయటకు వచ్చేలా వదులు చేయాలి. కాయకుళ్లు సోకిన గెలలను తొలగించి ఇతర గెలలు, మొవ్వు భాగం తడిచేలా కాపర్‌ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. తెగులు సోకిన చెట్లు తీసేసి కాల్చివేయాలి.

? కూరగాయల పంటల్లో ఏం చర్యలు తీసుకోవాలి. - పి.సత్యనారాయణ, వాకలగరువు

✔ వర్షాలు తగ్గిన తరువాత నేల ఆరేలా చూసి 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి సూక్ష్మపోషకాలను కూడా పిచికారీ చేసుకోవాలి. ఆకులను తినే పొగాకు లద్దెపురుగు నివారణకు విషపు ఎరలను ఉపయోగించాలి. మిరప, టమాటా, చిక్కుడు, ఆకుకూరల్లో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బండిజం ఒక గ్రాము లీటరు నీటికి లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

గోపాలపురం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి కల్పన, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. ఏపీ ఐఐసీ ఆధ్వర్యంలో చెరుకుమిల్లి పంచాయతీ పరిధిలో ప్లాంటెడ్ ఫ్యాకరీ కాంప్లెక్స్ నిర్మాణానికి కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితతో కలిసి ఆయన మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి కల్పన- పరిశ్రమలు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కనిగిరిలో వర్చువల్ విధానంలో ప్రారంభించగా అదే సమయంలో చెరుకుమిల్లిలో 13 ఎకరాల విస్తీర్ణంలో రూ.11.15 కోట్ల వ్యయంతో ప్లాంటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తి అయిన తరువాత సుమారు 26 యూనిట్లు ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గంలో పలు చోట్ల చిన్న పెద్ద తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా, భాజపా మండల పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము, పిల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో రాజ్‌మనోహర్, తహసీల్దార్ సాయిప్రసాద్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తదితరులు

డీఎంహెచ్‌వో డా.వెంకటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీదేవి

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా శ్రీదేవి

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: జిల్లా వైద్యో ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా డా.బి.శ్రీదేవి, డిప్యూటీ డెమోగా పి.సత్యవతి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీఎంహెచ్‌వో డా.వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

అపార్ ఐడీతో మెరుగైన సేవలు

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు అపార్ ఐడీ ద్వారా మెరుగైన సేవలు పొందవచ్చని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో వర్సిటీలో మంగళవారం ఆటోమోటెడ్ పర్మినెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ (ఏపీఏఏఆర్) కార్యశాలను ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ప్రతి అభ్యాసకుడికి ప్రత్యేకమైన 12 అంకెల గుర్తింపుతో అపార్ ఐడీ ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు అపార్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటున్నాయని చెప్పారు. ఏపీ ఉన్నత విద్యామండలి ప్రిన్సిపల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ అపార్ ఐడీలు వంద శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కార్యశాలకు కన్వీనర్‌గా వ్యవహరించిన నన్నయ విశ్వవిద్యాలయ ఎగ్జామినేషన్స్ డీన్ డి.కళ్యాణి మాట్లాడుతూ అపార్ ఐడీ లక్ష్యాలను సాధించే దిశగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు కృషి చేయాలన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి ఏబీసీ నోడల్ ఆఫీసర్లు, కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు సుమారు 300 మంది హాజరయ్యారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ రీజినల్ కో ఆర్డినేటర్ రవి పాండే, యాప్షీ అకడమిక్ కన్సల్‌టెంట్ బి.ఎల్లారెడ్డి, శ్రీకాంత్, సీఈ ఎస్.లింగారెడ్డి, కె.దీప్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.విజయకుమార్, సిస్టమ్ మేనేజర్ ఎ.వి.ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆9493338823

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

కాట్రావులపల్లె—తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, దేవాలయం వీధిలో అమృతా జ్యూయలరీ పక్కన, CMR జ్యూయలరీ మాల్ ఎదురుగా 330 చ॥గ॥ల ప్లాట్ 6 అడుగుల దారితో అమ్మకమునకు కలదు. సంప్ర: 99495 07969.

EENADU Classifieds

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD road; Contact: 9391711101

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి – తుమ్మలవ, జయరాం థియేటర్ పక్కన ఖాళీ స్థలం అమ్మకానికి. ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి ఫోన్: 9848419062.

TO LET

COMMERCIAL

హాస్పిటల్/ కమర్షియల్‌కు Rjy, దానవాయిపేట, మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లా ప్రక్కన, పకుళ చిల్డ్రన్స్ హాస్పిటల్ క్యాంపస్, II ఫ్లోర్, 3500 sft, BED Liftతో అద్దెకు కలదు. సెల్: 98481 83919.

JOBS

Wanted Collection Field Executives for Bank. Experience and Freshers can WhatsApp your details 7207502157.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో + వ + జీతం: 16- 18K ✆ 97052 97788, 9515108830.

శాఖాహార(వెజిటేరియన్) వంటలు చేయుటకు కాకినాడలో ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం||ల లోపు స్త్రీ కావలెను. Contact Cell: 99853 57819.

MARKETING/ SALES

ప్రముఖ MNC లో మేనేజర్‌గా పనిచేయుటకు డిగ్రీ బైక్ కలిగిన వారు సంప్రదించండి. +9191218 56488 రాజమండ్రి.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి ఆర్‌సీహెచ్ వెంకటరావు మంగళవారం తెలిపారు. వారోత్సవాలను కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభలు నిర్వహిస్తారన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.ల్లో

ఫారంరేటు	109-00
రిటైల్ లైవ్	134-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

92.7FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఐక్యత ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు భాజపా నాయకులు

ప్రజలందరం ఐక్యంగా సాగుదాం

దేవీచౌక్, న్యూస్‌టుడే: దేశంలో విభిన్న సంస్కృతులు, మతాలు, కులాలు, వర్గాలు ఉన్నా.. విస్తృత ప్రయోజనాల కోసం ప్రజలంతా ఐక్యంగా సాగాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పిలుపునిచ్చారు. భారత మాజీ ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మై భారత్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ(ఐక్యత ర్యాలీ) నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటేల్ 500కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఐక్యం చేశారని కొనియాడారు. ర్యాలీ ఆనం కళాకేంద్రం నుంచి వై జంక్షన్ వరకు కొనసాగింది. అనంతరం వీటీ కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, అడబాల రామకృష్ణారావు, కురగంటి సతీష్, రవిశంకర్, తగరం సురేష్, అడపా వరప్రసాద్, పైబోయిన సురేంద్ర, కాలెపు సాయిరాం, బూర రామచంద్రరావు, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

తాగిన మత్తులో కత్తులతో హల్‌చల్

సాంబమూర్తినగర(కాకినాడ), మసీదుసెంటర్: కాకినాడ డెయిరీఫారం కూడలి సమీపంలో మంగళవారం రాత్రి ఇద్దరు యువకులు మద్యం మత్తులో కత్తులతో హల్‌చల్ చేశారు. అక్కడున్న దుకాణ యజమానులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. డెయిరీఫారం కూడలి సమీపంలోని ఓ దుకాణం వద్ద మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు అక్కడే ఉన్న మరొక యువకుడిపై కత్తితో దాడి చేశాడు. 'మా వాడినే చంపేస్తావా.. నిన్నే చంపేస్తాను' అంటూ కత్తితో తొడ భాగాన రెండుసార్లు దాడి చేయడంతో ఆ యువకుడు కిందకు పడిపోయాడు. అంతలో మరొకరు వచ్చి కిందపడిన వ్యక్తిపై దాడి చేయడానికి ప్రయత్నించాడు. ఆ తర్వాత ఎవరికి వారు వెళ్లిపోయారు. బాధిత వ్యక్తికి తొడ భాగంలో గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు ముందు మద్యం మత్తులో నలుగురు యువకులు గొడవ పడినట్లు సమాచారం. దీనిపై పోర్టు పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. దాడి వీడియో తమ దృష్టికి వచ్చిందని, మూడో పట్టణ పోలీసులకు, జీజీహెచ్ పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు.

ప్రభల తీర్థానికి గుర్తింపుపై త్వరలో ప్రభుత్వ ప్రకటన

అంబాజీపేట: ఏటా కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా గుర్తించేందుకు మరికొన్ని రోజుల్లో ప్రభుత్వం అధికారిక ప్రకటన వెలువరించనుందని రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మంగళవారం వెల్లడించారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో చర్చించినట్లు చెప్పారు. ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా గుర్తించాలన్న కోనసీమ వాసుల ఆకాంక్షపై 'ఈనాడు' ప్రధాన సంచికలో ఈ నెల 11న 'పట్టించుకుంటేనే రాష్ట్రోత్సవ ప్రభ' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే.

'మద్యం సిండికేట్'లో వివాదం

వైరల్‌గా మారిన సీఐ ఆడియో

టి.నగర్, న్యూస్‌టుడే : మద్యం దుకాణాల విషయంలో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫోన్ సంభాషణలు వైరల్‌గా మారుతున్నాయి. గతంలో మద్యం సిండికేట్‌లో లావాదేవీలపై కొందరు రాజకీయ నేతల ఫోన్ సంభాషణలు బయటకొచ్చాయి. తాజాగా సీఐ పేరుతో నేరుగా ఫోన్‌లో మామూలు అడుగుతున్నట్లు ఉన్న సంభాషణలు హల్‌చల్ చేస్తున్నాయి. మద్యం సిండికేట్‌లో రేగిన వివాదం కారణంగా కొందరు ఇలాంటి వివాదాస్పద అంశాలను బయట పెడుతున్నారు. ప్రస్తుతం వైరల్‌గా మారిన సంభాషణ ఏడాది కిందట జరిగినట్లు తెలుస్తుంది. ఆయన ప్రస్తుతం విధుల్లో లేకపోవడం గమనార్హం. మద్యం దుకాణాలు ఏర్పాటు చేసిన మొదట్లో పర్మిట్ రూమ్ కోసం ఎక్సైజ్ పోలీసులు, మద్యం దుకాణదారుల మధ్య జరిగిన విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మద్యం మాఫియాకు ఎక్సైజ్ పోలీసుల నుంచి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందుతున్నట్లు తేటతెల్లమవుతోంది.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

రాజమహేంద్రవరం

రోడ్డుపై వ్యర్థాలు వేస్తే చర్యలు

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ: బహిరంగ ప్రదేశాలు, రోడ్ల పై వ్యర్థాలు వేస్తే తక్షణం వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. మంగళవారం ఆరోగ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటింటా చెత్త సేకరణ పూర్తి స్థాయిలో అమలు జరగాల్సి ఉందన్నారు. రోడ్డు బయట వ్యర్థాలు వేయడం వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంహెచ్‌వో వినూత్న, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

13న పేపర్‌మిల్‌లో ఎంపికలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఏపీ పేపర్‌మిల్‌లో అప్రెంటిస్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎంవిజి.వర్మ తెలిపారు. ఫిట్టర్, డ్రాఫ్ట్‌మాన్ సివిల్, వెల్డర్, టర్నర్ ట్రేడుల్లో ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈనెల 13న బొమ్మూరు ప్రభుత్వ ఐటీఐలో రాత పరీక్ష, ముఖాముఖి జరుగుతాయన్నారు. ఐటీఐ ఉత్తీర్ణులై, రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, జెరాక్స్ కాపీలతో బొమ్మూరులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో హాజరు కావాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1 83282 39927, 80089 02897

సమస్య : స్థానిక త్యాగరాజనగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి పూట బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. - తిలక్‌కుమార్

సమాధానం: వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.
- వినూత్న, ఎంహెచ్‌వో - న్యూస్‌టుడే, టి.నగర్

వైద్య శిబిరాలతో పేదలకు మేలు

కడియం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు మేలు చేకూరుతుందని ఆంధ్రా పేపరు మిల్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖర్జీ అన్నారు. ఆంధ్రా పేపరు మిల్లు సంస్థ ఆధ్వర్యంలో వరమహాలక్ష్మి నేత్రాలయ సౌజన్యంతో మంగళవారం మాధవరాయుడుపాలెంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచి అన్నందేవుల వంటితో కలిసి ప్రారంభించారు. గ్రామంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలతో పాటు మందులు పంపిణీ చేశారు. మిల్లు సెక్రటరీ విజయకుమార్, దాసరి తాతారావు, ఎంపీటీసీ సభ్యుడు గొల్లపల్లి శ్రీను, అన్నందేవుల రాజీవ్‌కృష్ణ, ఏవో చలం తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పెరుగుతున్న బ్లేడ్‌బ్యాచ్‌ల ఆగడాలు : భరత్

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో బ్లేడ్ బ్యాచ్‌ల ఆగడాలు పెరిగిపోతున్నాయని మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆరోపించారు. ఈ నెల 5న రాజమకుటం థియేటర్ వద్ద ఎలుకల ధనుంజయ్ అతని కుమారుడిపై దాడి జరిగిందని మంగళవారం చందన రమేష్, పార్టీ నాయకులతో కలిసి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం స్టేషన్ బయట విలేకరులతో మాట్లాడారు. కేవలం రూ.200 కోసం 2వ తరగతి చదువుతున్న బాలుడిపైనా ఆతడి తండ్రిపై కత్తితో దాడి చేసిన తీరు దారుణమన్నారు. గతంలో మోరంపూడి ఫ్లైఓవర్ వద్ద శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు.

పర్యాటకరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): పర్యాటక రంగ అభివృద్ధి, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హోమ్‌స్టే విధానాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విధానం ద్వారా పర్యాటకులకు తక్కువ ఖర్చుతో మంచి వసతి లభించడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వెందుతాయన్నారు. స్వదేశ్ దర్శన్ (గిరిజన పర్యాటక) పథకం కింద కొత్త హోమ్‌స్టే యజమానులకు రూ.5 లక్షల ప్రోత్సాహకం, పాత హోమ్‌స్టే పునరుద్ధరణకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు.

ఉద్యోగ మేళా నేడు

వి.ఎల్.పురం: వికాస ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్ వద్ద వికాస కార్యాలయంలో నిర్వహించే ఉద్యోగ మేళాలో హెచ్‌సీఎల్(సాఫ్ట్ బ్రెయిన్స్) కంపెనీలో నెట్‌వర్క్ ఇంజినీర్, డెస్క్‌టాప్ ఇంజినీర్, ఎల్-1 సపోర్ట్, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు వికాస పీడీ లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్(అల్‌స్ట్రీమ్స్), బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్స్, ఎంసీఏ విద్యార్హతలు కలిగి 2019-2025 మధ్య ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి ఆరు నెలల శిక్షణ ఉంటుందని, అనంతరం ఏడాదికి రూ.3.5 లక్షల నుంచి రూ.3.8 లక్షల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 766 082 3903 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నిద్దరోతున్న నిఘా నేత్రం..!

గత పుష్కరాలకు నగరంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో ప్రస్తుతం 50 శాతం మాత్రమే పని చేస్తున్నాయి. అప్పట్లో 180 చోట్ల కెమెరాలు ఏర్పాటు చేశారు. నగర విస్తీర్ణం, పెరుగుతున్న జనాభా దృష్ట్యా వీటి సంఖ్యను పెంచాల్సి ఉంది.

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో నేరాల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రధానంగా బ్లేడ్ బ్యాచ్‌లు, చైన్ స్నాచింగ్ సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇక బైక్ దొంగతనాలకు అంతే లేకుండా పోయింది. నేరం జరిగిన తర్వాత విచారణలో కీలకంగా మారేది సీసీ కెమెరా వ్యవస్థ. కానీ ఇవి అంతంత మాత్రంగానే పని చేస్తున్నాయి.

పెరుగుతున్న నేరాలు

నగర విస్తీర్ణం పెరుగుతోంది. చుట్టుపక్కల గ్రామాలు నగరంలో అనధికారికంగా విలీనమైపోతున్నాయి. అదే రీతిలో నేరాలు పెరుగుతున్నాయి. కొందరు అడ్డదారిలో సులువుగా జల్సాల కోసం డబ్బు సంపాదించే క్రమంలో దారి దోపిడీలకు అలవాటుపడుతున్నారు. వీరికి రాజకీయ అండదండలు ఉండటంతో మరింత రెచ్చిపోతున్నారు. శివారు ప్రాంతాలు వీరికి అడ్డా అవుతున్నాయి.

దారి దోపిడీ చేస్తూ..

గంజాయి మత్తులో దారి కాయడం, వచ్చీ పోయే వారిని బెదిరించి డబ్బులు గుంజుకునే ముఠాలు నగరంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కనీసం ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద కూడా కెమెరాలు పని చేయని పరిస్థితి. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వంద వరకు సీసీ కెమెరాలు ఉన్నాయి.

కంబాలచెరువు వద్ద సీసీ కెమెరాలు

ఎక్కడెక్కడ ..

- క్వారీ ఏరియా,
- సుబ్బారావునగర్,
- రాందాసు పేట,
- కోటిలింగాల పేట,
- గోదావరి గట్టు,
- ఆవ ప్రాంతం,
- రైల్వేస్టేషన్,
- ఆల్కటుగార్డెన్స్,
- ఎయిర్ పోర్టు రోడ్డు

కార్యరూపం దాల్చని ప్రతిపాదనలు

పరిశీలన

నగర పరిస్థితులను బట్టి నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాల్సి ఉంది. ఇక్కడ ఆర్టీసీ కాంప్లెక్స్, ప్రధాన రైల్వే మార్గాలు ఉన్నాయి. దీంతో రాత్రి పగలు తేడా లేకుండా ప్రయాణికులు వస్తుంటారు. కనీసం 256 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉందని గతంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అటు పోలీసులు, ఇటు నగరపాలక సంస్థ సంయుక్తంగా శాంతి భద్రతలు, పౌర సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక రూపొందించారు. దీని కోసం రూ. కోటి ఖర్చవుతుందని అంచనా వేశారు.

మొదలైన సమ్మెటివ్-I పరీక్షలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: సమ్మెటివ్-1 పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. శ్రీనగరాజ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని డీఇ.టి.డీటీ విజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన మూల్యాంకన పుస్తకాల్లో విద్యార్థుల అభిప్రాయం తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మూల్యాంకన పుస్తకాల్లో టూల్స్ అన్నీ పూర్తి చేయాలని సూచించారు.

వందేమాతరం జాతీయ చైతన్యానికి ప్రతీక

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : వందేమాతరం గీతం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా రాజమహేంద్రవరం కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విద్యార్థుల దానవాయిపేట వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ రాఘవ కుమారి మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.

వీరభద్రేశ్వరస్వామి ఉత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృ: రాజమహేంద్రవరం కె.వి.ఆర్.స్వామి రోడ్డులో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం తెదేపా నాయకుడు గన్ని కృష్ణ, రెడ్డి మణీశ్వరరావు, కురగంటి సతీష్ తదితరులు హాజరై దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందిస్తున్నాం

కోటగుమ్మం: రవాణా శాఖ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని రవాణా శాఖ అధికారి సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో సేవలకు ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా నేరుగా సేవలు పొందే అవకాశం ఉందన్నారు.

విద్యాభివృద్ధికి ఆజాద్ సేవలు ఎనలేనివి : కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : తొలి భారత విద్యా మంత్రిగా విద్యావ్యవస్థ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో మైనార్టీల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ కీర్తి చేకూరి, గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జేసీ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సునీల్ కుమార్, డీఈవో వాసుదేవరరావు, మైనార్టీ ప్రతినిధులు చాంద్‌బాషా, సయ్యద్ అన్సారీ, ముంతాజ్‌బేగం, సయ్యద్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్యామలాసెంటర్, రాజమహేంద్రవరం సాంస్కృతికం, దేవీచౌక్ : విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని డీఈవో వాసుదేవరావు అన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా డీఈవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేంద్రంలో తొలి విద్యాశాఖామంత్రిగా ఆజాద్ సుదీర్ఘ సేవలందించారన్నారు. డీఈవో దిలీప్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● ప్రభుత్వ బీఈడీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ అనేక విద్యా సంస్కరణలు ఆజాద్ చేపట్టారన్నారు. ● జాంపేట మార్కెట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ కొవ్వూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి, చిత్రంలో ఎమ్మెల్యే గోరంట్ల

నగర అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే శ్రీనివాస్

టి.నగర్, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నేపథ్యంలో నగరంలో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జాగృతి జంక్షన్ వద్ద రూ.32 లక్షలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రోడ్ల విస్తరణ, కాలువల నిర్మాణం, ముంపు సమస్యలపై దృష్టి సారించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కూటమి నేతృత్వంలో ప్రజా అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోమువీర్రాజు

16 నుంచి కార్యశాల

రాజమహేంద్రవరం సాంస్కృతికం : రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో 'ఇంటర్నేషనల్ ఇంటెన్సివ్ థీసిస్ రైటింగ్' పై కార్యశాల జరుగుతుందని ప్రిన్సిపల్ తిరుపణ్యం తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఆంగ్ల విభాగాధిపతి సర్వజ్ఞ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకుల్లో పరిశోధనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన థీసిస్ రైటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇది వేదికగా నిలుస్తుందన్నారు.

గోడ పత్రం ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ప్రమాదకరంగా పలక

రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు మిలిటరీ కాలనీ ప్రాంతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో రోడ్డు మలుపులోని మురుగు కాలువపై పలక పూర్తిగా దెబ్బతింది. సుమారు ఎనిమిది నెలల నుంచి ప్రమాదకరంగా మారింది. నిత్యం విద్యార్థులు, పాదచారులు, వాహనాలతో రద్దీగా ఉండేలా ఈ మార్గంపై ఏమరుపాటుగా ఉంటే కాలువలో పడిపోయే ప్రమాదముంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తేలిన నాణ్యత

గత ప్రభుత్వ హయాంలో నగరంలోని వై జంక్షన్ నుంచి లాలాచెరువు కూడలి వరకు రూ. కోట్ల ఖర్చుతో ప్రతిష్ఠాత్మకంగా చేయించిన అభివృద్ధి పనులు నేడు చాలా వరకు దెబ్బతిన్నాయి. పూల కుండీలు విరిగి, అధ్వానంగా మారాయి. విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయాయి. పనుల్లో నాణ్యత లోపించడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ఒరిగిన స్తంభాలు

నగరంలోని చాలా ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు సరైన నిర్వహణ, రక్షణ చర్యలు లేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల ఒరిగి అడుగు భాగం చాలా వరకు దెబ్బతింది. ఎటువంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి పరిస్థితి చక్కదిద్దాలని నగర ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ఫీజు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడం తగదు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కన్వీనర్ కోటాలో సీటు పొందిన ఇంజినీరింగ్ విద్యార్థులను ఫీజు చెల్లించాలంటూ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ(జీజీయూ) యాజమాన్యం ఒత్తిడికి గురిచేయడం సరికాదంటూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

జీజీయూ యాజమాన్యం తీరుపై మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జీజీయూ యజమాన్య ప్రతినిధులను పిలిపించి ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల సమక్షంలో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం నుంచి వచ్చే వరకు కన్వీనర్ కోటాలో సీటుపొందిన విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని సూచించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై. భాస్కర్, ఎన్.రాజా తదితరులు పాల్గొన్నారు

వృత్తి నైపుణ్య కోర్సుల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన(పీఎంకేవీవై)లో భాగంగా నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) డిప్యూటీ డైరెక్టర్(అడ్మిన్), జోనల్ అధికారి పి.మురళీధర్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ వద్ద ఉన్న న్యాక్ కార్యాలయాన్ని సందర్శించి వృత్తి నైపుణ్య కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతుల నిర్వహణపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో ఇక్కడి న్యాక్‌లో ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, రోడ్డు సర్వే, అసిస్టెంట్ సర్వే, కన్‌స్ట్రక్షన్ ఫిట్టర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరేందుకు ఎస్ఎస్‌సీ నుంచి పీజీ వరకు విద్యార్హతలు కలిగి 18 నుంచి 45 ఏళ్లలోపు వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆయన తెలిపారు.

కరిగిన కాలం.. నెరవేరని లక్ష్యం..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరంలో ప్లాస్టిక్ నిషేధం విధించి దాదాపు దశాబ్దం అవుతోంది. గత పుష్కరాల సమయంలో దీనిని అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత నగరంలో అప్పటి కమిషనర్ విజయ్‌రామరాజు హయాంలో రెండేళ్ల పాటు పకడ్బందీగా అమలు చేశారు. ప్రస్తుతం వీటిని యథేచ్ఛగా వినియోగిస్తుండటంతో గోదావరి నదిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ప్రస్తుతం ప్రతి అవసరానికి ప్లాస్టిక్ కవర్లపై ఆధారపడుతున్నారు. అవన్నీ చివరకు గోదావరికి చేరుతున్నాయి. దీంతో నదీ కాలుష్యం పెరుగుతోంది. ఈ వ్యర్థాల వల్ల 10 రెట్లు ఎక్కువగా బ్యాక్టీరియా పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాలో కేవలం తాగునీటి కాలుష్యం వల్ల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నట్లు ఓ అధ్యయనంలో తేలింది.

నగరంలో ప్రస్తుత జనాభా :	సుమారు 5 లక్షలు
రోజువారీ విడుదలయ్యే చెత్త :	160 మెట్రిక్ టన్నులు
అందులో ప్లాస్టిక్ వ్యర్థాలు :	40 మెట్రిక్ టన్నులు
పదేళ్లలో కేసుల నమోదు :	8124
సచివాలయాలు :	96

తనిఖీలు ఘనం..నియంత్రణలో విఫలం

మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో పది మంది పర్యవేక్షక కమిటీని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. డివిజన్ల వారీగా సబ్ కమిటీలను సైతం నియమించారు. వీరు ఆయా డివిజన్లలో దుకాణాలు పరిశీలించి నివేదిక అందించాల్సి ఉంది. ఆయా సచివాలయం సెక్రటరీతోపాటు, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సైతం క్షేత్ర స్థాయిలో పరిశీలించాల్సి ఉంది. గతంలో ఒక నెలకు రూ.25 లక్షల వరకు అపరాధ రుసుం వసూలు చేశారు. అయితే నియంత్రణలో మాత్రం విఫలమవుతున్నారు. దీని స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను అందుబాటులోకి తీసుకురావడంలో యంత్రాంగం వెనుకంజ వేస్తోంది.

నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలు

ఈపీఎఫ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆందోళన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల , సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజమహేంద్రవరం వి.ఎల్.పురంలోని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) ప్రాంతీయ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పరిధిలోని సుమారు 300 మంది ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పాల్గొని నినాదాలు చేశారు. షరతులు లేకుండా హైయర్ పెన్షన్ మంజూరు చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈపీఎఫ్‌వో కార్యాలయంలో అధికారులకు అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కొండలరావు, కార్యదర్శి ఓ.ఆర్.బాబు, ట్రెజరర్ ఉప్పు సుబ్రహ్మణ్యం, వల్లి అప్పలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

కోటగుమ్మం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగరంలోని కొటక్ మహీంద్రా బ్యాంకు వద్ద తూర్పుగోదావరి జిల్లా బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. సంఘం నాయకుడు లక్ష్మీపతిరావు మాట్లాడుతూ ప్రైవేటు బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసు, సోమరాజు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

దివాన్‌చెరువులో పల్లెబాట నేడు

రాజానగరం: దివాన్‌చెరువులో బుధవారం నిర్వహించనున్న పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొంటారని ఆయన కార్యాలయం మంగళవారం ప్రకటించింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తారని పేర్కొంది. భూమి హెచ్చుతగ్గులు, భూ వివాదాలు, సంక్షేమ పథకాల సమస్యలు, రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు, విద్య, వైద్యం వంటి సమస్యలను ఆయన దృష్టి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొంది.

నిడదవోలులో పోలీసుల తనిఖీలు

నిడదవోలు: దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన భారీ పేలుడు దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిడదవోలులో వివిధ ప్రాంతాల్లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా రైల్వేస్టేషన్, బస్టాండ్, జనసంచారం ఉన్న ప్రాంతాలతోపాటు ద్విచక్ర వాహనాలు, కార్లు తనిఖీలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు జగన్మోహనరావు, పరమహంస, శిక్షణ ఎస్సై కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

మాదకద్రవ్యాలతో జీవితం అస్తవ్యస్తం

రాజానగరం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం అస్తవ్యస్తం అవుతుందని, వాటికి యువత దూరంగా ఉండాలని సీఐ పి.వి.సూర్యమోహన్‌రావు అన్నారు. మంగళవారం రైట్ కళాశాల, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భూపాలపట్నంలోని రైట్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల నష్టాలు, జీవనంపై దుష్ప్రభావాలను వివరించారు. మహిళల హక్కులు, వారికి గౌరవం ఇవ్వాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఎస్ఐ వి.నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ గరుడ అనే ప్రత్యేక కార్యక్రమం గురించి వివరించారు. కళాశాల ఛైర్మన్ జి.సాయిరాధాకృష్ణ, కార్యదర్శి, కరస్పాండెంట్ అడ్డాల శ్రీహరి, కోశాధికారి పి.రవికిరణ్, ప్రిన్సిపల్ కె.భాస్కర్‌ముత్యాలు, వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీధర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2025లో జిల్లా రెవెన్యూ సిబ్బంది ప్రతిభ చూపారు. అనంతపురం ఆర్‌డీటీ స్టేడియంలో ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి రెవెన్యూ స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌లో పాల్గొని బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కడియం తహసీల్దారు సునీల్‌కుమార్, రాజానగరం సీఎస్ డీటీ జి.బాపిరాజు జట్టు రన్నర్ అప్‌గా నిలిచారు. వాలీవాల్ విభాగంలో జిల్లా జట్టు రన్నర్‌అప్ స్థానాన్ని సాధించగా, స్పీడ్ వాకింగ్ విభాగంలో సీఎస్ డీటీ బాపిరాజు ద్వితీయ స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన జిల్లా రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి అభినందించారు.

బహుమతులు అందుకుంటున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది

హుకుంపేటలో స్వచ్ఛభారత్ ఏదీ..?

హుకుంపేటలో జాతీయ రహదారి పక్కన చెత్తనిల్వలతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. బస్తాలతో నిండిన వ్యర్థాలను రోడ్డు పక్కనే వేస్తుండటంతో దుర్వాసనతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో చెత్తను పంచాయతీ ట్రాక్టర్లలో తీసుకువెళ్లి అక్కడ వేస్తుండటం గమనార్హం. స్థానిక కల్వర్టు వద్ద కాలువలో పూడిక తొలగించి గుట్టలు అక్కడే వదిలేశారు. బాటసారులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యపై గ్రామ కార్యదర్శి కాశీ స్పందిస్తూ పూడికలు, చెత్త తీయిస్తామన్నారు. చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు (హుకుంపేట)

జాతీయ రహదారి పక్కన వ్యర్థాలు

తప్పిపోయిన వ్యక్తి గుర్తింపు

టి.నగర్, న్యూస్‌టుడే : బాపట్లకు చెందిన తన్నీరు ప్రభుదేవా అదృశ్యమయ్యారని కేసు నమోదైంది. ఈ మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంగాదేవి ఆధ్వర్యంలో శక్తి యూనిట్ నగరంలో విచారించింది. రైల్వే స్టేసన్ ప్లాట్‌ఫామ్‌పై అతడిని గుర్తించారు. అనంతరం విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం : గౌతమఘాట్ రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా వీవర్స్ కాలనీలోని నాగరాజా మున్సిపల్ పాఠశాలకు సామగ్రి బహూకరించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించేందుకు రూ.60 వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్, మెగాఫోన్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మద్దుల మురళీకృష్ణ, యియ్యపు మురళీధర్ తదితరుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు చక్రధర్, ఉపాధ్యాయుడు రవిబాబుకు అందించారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

ఇంటింటా స్వదేశీ ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న భాజపా నాయకులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులో భాజపా ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి దుకాణానికి వెళ్లి స్వదేశీ వస్తువులే విక్రయించాలని కోరారు. ఇళ్లకు వెళ్లి స్వదేశీపై ప్రచారం చేశారు. ఎంపీపీ తేతలి సుమ, మండల భాజపా అధ్యక్షుడు దుర్గారెడ్డి, జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు మల్లిడి సురేంద్రరెడ్డి, మండల ఇన్‌ఛార్జి హేమతులసి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రిమ్‌జిమ్ వేడుకలు

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల ప్రదర్శన

రాజానగరం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో రిమ్‌జిమ్ పేరిట రోరింగ్ టాలెంట్స్ కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరుస్తున్నారు. విచిత్ర వేషధారణ, బృందగానం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సైన్స్ ప్రాజెక్టుల్లో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

చెత్త తొలగించండి

సమస్య: పిడింగొయ్యి కృష్ణుడి గుడి వీధిలో పలువురు చెత్త వేస్తున్నారు. రోజులు తరబడి తీయడంలేదు. దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – పంచకట్ల సత్యవతి

పరిష్కారం: కార్మికులను పంపించి చెత్తను తొలగించే ఏర్పాట్లు చేస్తాం. – దాసరి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి

తాగునీరు రావడంలేదు..

సమస్య: పిడింగొయ్యిలో రెండు రోజుల నుంచి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా కావడం లేదు. పిల్లలు, వృద్ధులతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. – ఎన్. శ్రీదేవి

పరిష్కారం: బోర్ వెల్ మోటర్ పాడైపోయింది. బాగు చేయించడానికి పంపించాం. త్వరలో అమర్చి నీరు సరఫరా చేస్తాం. – దాసరి సూర్యనారామణ

వీధి దీపాలు వెలగక ఇక్కట్లు

సమస్య: బొమ్మూరు మురళీకొండ వాటర్ ట్యాంకు వెనుక, ప్రశాంతినగర్ శివారులో వీధి దీపాలు వారం నుంచి వెలగక ఇబ్బంది పడుతున్నాం. – స్థానికులు

సమాధానం: ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు కొత్తవి ఏర్పాటు చేస్తాం. – కాశీ, గ్రామ కార్యదర్శి

– న్యూస్‌టుడే, బొమ్మూరు

వరి కోతలు ప్రారంభం..
కొనుగోలు కేంద్రాలు సిద్ధం

న్యూస్‌టుడే–బిక్కవోలు

ఆటుపోట్ల మధ్య సార్వా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ధాన్యం విక్రయానికి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. అనపర్తి నియోజకవర్గంలో 30,549 ఎకరాల్లో వరి సాగయింది. ప్రస్తుతం నియోజకవర్గంలో మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎకరా సరాసరి దిగుబడి 30 నుంచి 35 బస్తాల వస్తోందని రైతులు చెబుతున్నారు. వాస్తవంగా ఎకరాకు 40 బస్తాల పైబడి దిగుబడి వస్తుందని అంచనా వేయగా, మొంథీ తుపాను దెబ్బకు వరి నేలవాలి గింజ రాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆశాజనకంగా దిగుబడి

నియోజకవర్గంలో 28..

నియోజకవర్గంలో 28 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ధాన్యం విక్రయానికి రెండు, మూడు కి.మీ మించి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఏర్పాటు చేయడంతో రైతులు ప్రశాంతంగా పంటను ఒబ్బిడి చేసుకుంటున్నారు. కొందరు రైతులైతే గింజ పచ్చిగా ఉండగానే నేరుగా మిల్లుకు విక్రయిస్తున్నారు. 75 కిలోల ధాన్యం బస్తా సన్నరకాలు రూ.1,791.75, ముతకరకం రూ.1,776.75కు కొనుగోలు చేస్తున్నారు. 48 గంటల్లోనే సొమ్మును రైతు బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. కొనుగోలు కేంద్రాల్లో సంచులకు కూడా కొరత లేదు. అనపర్తిలో రెండు, దుప్పలపూడి, కొప్పవరం, మహేంద్రవాడ, కుతుకులూరు, పెడపర్తి, పులగుర్త, రామవరం, పొలమూరులో, బిక్కవోలులో రెండు, బలభద్రపురం, కొమరిపాలెం, కొంకుదురు, మెళ్లూరు, కాపవరం, పందలపాక, ఊలపల్లి, రంగాపురంలో, రంగంపేట, వడిశలేరు, చంద్రేడు, జి. దొంతమూరు, సుభద్రపేట, సింగంపల్లి, పెదరాయవరం, వెంకటాపురంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.

వరి కోస్తున్న యంత్రం

మండలం	విస్తీర్ణం (ఎకరాల్లో)	కొనుగోలు కేంద్రాలు
అనపర్తి	8,900	10
బిక్కవోలు	15,041	10
రంగంపేట	7,508	08

తుపాను ప్రభావంతో అదనపు భారం

ఎకరం పొలంలో యంత్రం సాధారణంగా 75 నిమిషాల్లో వరి కోసి మాసూళ్లు చేస్తుంది. ఇటీవల వచ్చిన తుపాను వరి నేలవాలటంతో మూడున్నర గంటలకుపైగా సమయం తీసుకుంటోందని రైతులు వివరించారు. యంత్రానికి అధికంగా సొమ్ము చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల రోజు కూలీ రూ.1,200 ఉండటంతో అధిక భారం పడుతోందని అంటున్నారు.

కొత్త వంగడాలను సాగులోకి తేవాలి

బిక్కవోలు, న్యూస్‌టుడే: రైతులు కొత్త వరి రకాలను సాగులోకి తీసుకువచ్చి లబ్ధి పొందాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం కొంకుదురులో వేసిన కొత్తరకం వరి రకాలను వారు పరిశీలించారు. ఎంటీయూ 1443, ఆర్‌జీఎల్ 7030, 7034, 7045, 7038, 7039 రకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ చల్లా వెంకటనరసింహారావు, డా.మానుకొండ శ్రీనివాస్ తెలిపారు. దాళ్వాలో సాగుకు అనుకూల రకాలైన ఎంటీయూ 1121, 1293, ఎన్‌ఎల్ఆర్ 34449 వంటి రకాలు వేసుకోవాలని సూచించారు. సొసైటీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, ఏవో శామ్యూల్‌జాన్, ఏఈవో ఎం.భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దుప్పలపూడి రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అనపర్తి సొసైటీ ఛైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

గోకవరం: పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం. అమలాకుమారి తెలిపారు. ఎంఈవో బి.గౌరమ్మతో కలిసి మంగళవారం గోకవరంలో సిద్ధం చేస్తున్న పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు.

మండల తెదేపా అధ్యక్షుడిగా కాంతారావు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండల తెదేపా అధ్యక్షుడిగా గాదరాడ సర్పంచి దూది కాంతారావు ఎన్నికయ్యారు. తెలుగు యువత, ప్రజాప్రతినిధుల నియోజకవర్గ అధ్యక్షుడిగా పని చేశారు. స్థానిక ఎన్నికల్లో గాదరాడ మూడు, ఒకటో వార్డుల సభ్యుడిగా, ఎంపీటీసీ సభ్యుడిగా సేవలందించారు. ఈయన నియామకంపై తెదేపా శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

వాణిజ్య విభాగ ఛైర్మన్‌గా మూర్తి

రాజానగరం, న్యూస్‌టుడే: తెదేపా రాజానగరం మండల వాణిజ్య విభాగం ఛైర్మన్‌గా కంకటాల సత్యనారాయణమూర్తి నియమితులయ్యారు. ఆయన దివాన్‌చెరువు వర్తక సంఘం పూర్వ కోశాధికారిగా వ్యవహరించారు. తెదేపాలో చురుకుగా పనిచేస్తున్నారు. ఆయనను పలువురు తెదేపా నాయకులు అభినందించారు.

ఆజాద్‌తో విద్యా వ్యవస్థలో సంస్కరణలు

అనపర్తి గ్రామీణం, రాజానగరం, బొమ్మూరు, న్యూస్‌టుడే: భారత విద్యా వ్యవస్థలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా అనపర్తి మండలం రామవరంలో మంగళవారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళి అర్పించారు. ● విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకోవాలని, తల్లిదండ్రుల ఆశలకు విలువనిచ్చి వారికి మంచి పేరు తీసుకురావాలని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ సూచించారు. నన్నయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఎ. మట్టారెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు. ● గైట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆజాద్ చిత్రపటానికి గైట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.జి.రామానుజం, వైస్‌ప్రిన్సిపల్ బి.కిరణ్, పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు వక్తృత్వం, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జీజీయూలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవంలో డీన్ బి.శ్రీనివాసరాజా, ఎన్ఎస్ఎస్ పీవో బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ● బొమ్మూరు డైట్‌లో జాతీయ విద్యా దినోత్సవం, డైట్ వ్యవస్థాపక దినోత్సవాలను నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ రాజు, సీనియర్ అధ్యాపకుడు కె.వి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆజాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

నివాళి అర్పిస్తున్న డైట్ యాజమాన్యం

దివాన్‌చెరువులో ఎమ్మెల్యే పల్లెబాట

నేడు

రాజానగరం: దివాన్‌చెరువులో బుధవారం నిర్వహించనున్న పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొంటారని ఆయన కార్యాలయం మంగళవారం ప్రకటించింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తారని పేర్కొంది. భూమి హెచ్చుతగ్గులు, భూ వివాదాలు, సంక్షేమ పథకాల సమస్యలు, రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, విద్య, వైద్యం వంటి సమస్యలను ఆయన దృష్టి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొంది.

కామరాజుపేటలో కలెక్టర్ పర్యటన

గోకవరం: కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం మండలంలోని కామరాజుపేటలో పర్యటించనున్నారు. గ్రామంలో నిర్మించిన రెండు గృహాలను, జల్‌జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంకును ప్రారంభిస్తారు.

బిక్కవోలులో గృహప్రవేశాలు..

బిక్కవోలు: రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సామూహిక గృహ ప్రవేశాలు బిక్కవోలులో బుధవారం నిర్వహించనున్నట్లు గృహనిర్మాణ సంస్థ ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొంటారని చెప్పారు.

బలభద్రపురంలో తెదేపా సమావేశం..

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలుతో నల్లమిల్లి మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తెదేపా మండల కమిటీల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మండల, గ్రామశాఖ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జుల ప్రమాణ స్వీకారం ఉంటుందని పేర్కొంది. ఈకార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉత్తమ ఖాతాదారు పురస్కారం అందజేత

కడియం, న్యూస్‌టుడే: కడియపులంకకు చెందిన వీరహనుమాన్ నర్సరీ అధినేత, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణకు ఉత్తమ ఖాతాదారు పురస్కారాన్ని యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ విశ్వేశ్వరరావు మంగళవారం రాజమహేంద్రవరంలో జరిగిన బ్యాంకు వార్షికోత్సవంలో అందజేశారు.

సందడిగా వనసమారాధన

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తిలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా గడిపారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ఉసిరిచెట్టు వద్ద పూజలు చేశారు.

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
మా కుటుంబ శ్రేయోభిలాషి, మా మావయ్య గారు శ్రీ గెడ్డం తిమ్మారావు గారు నేడు సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభసందర్భంగా మా శుభాకాంక్షలు
శ్రీ గెడ్డం తిమ్మారావు గారు సీతానగరం మండల TDP అధ్యక్షులు
ముసునూరి వెంకటేశ్వరరావు
మాజీ DCCB డైరెక్టర్, ముగ్గుళ్ళ

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
నేడు శ్రీరంగపట్నం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మాకు అత్యంత ఆప్తులు, యువనాయకులు శ్రీ దాడి శ్రీనువాసు గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ దాడి శ్రీనువాసు శ్రీరంగపట్నం గ్రామ TDP అధ్యక్షులు
తేనికాల వెంకట రామలింగేశ్వరరావు (బాబు) Ex. సర్పంచ్, శ్రీరంగపట్నం
సూరిశెట్టి అప్పలరాజు శ్రీరంగపట్నం
కర్రి శ్రీనువాసు TDP యువ నాయకులు, శ్రీరంగపట్నం
మళ్ళ నాగమల్లిఖార్జునరావు (నాగరాజు) TDP యువ నాయకులు, శ్రీరంగపట్నం

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, సుదీర్ఘకాలం TDP పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తింపుగా సీతానగరం మండల TDP అధ్యక్షులుగా నియమించబడి నేడు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ గెడ్డం తిమ్మారావు గార్కి మా శుభాకాంక్షలు
శ్రీ గెడ్డం తిమ్మారావు గారు సీతానగరం మండల TDP అధ్యక్షులు
గద్దె వెంకటకృష్ణ చౌదరి (Nalli) TDP సీనియర్ నాయకులు సీతానగరం మండలం
గద్దె శ్రీనివాసరావు TDP సీనియర్ నాయకులు, వంగలపూడి
నీరుకొండ శివరామప్రసాద్ TDP సీనియర్ నాయకులు, వంగలపూడి
మద్దిపోటి సుజీరాజు PACS ఛైర్‌పర్సన్ వంగలపూడి

ప్రమాణస్వీకార శుభాకాంక్షలు
TDP పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించబడి నేడు పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న సొమ్ములు, అందరి శ్రేయోభిలాషి శ్రీ గెడ్డం తిమ్మారావు గార్కి మా శుభాకాంక్షలు.
శ్రీ గెడ్డం తిమ్మారావు గారు సీతానగరం మండల TDP అధ్యక్షులు
గారపాటి రత్నభాస్కరరావు TDP సీనియర్ నాయకులు, ముగ్గుళ్ళ
ఒబిలినేని కృష్ణచైతన్య ముగ్గుళ్ళ
గారపాటి వంశీ ముగ్గుళ్ళ
గెడ్డం గెరటయ్య గారు (లేటు) & సన్స్ ముగ్గుళ్ళ, సెల్: 94941 59572
నిడదవోలు సత్యనారాయణ నీటి సంఘం అధ్యక్షులు, ముగ్గుళ్ళ
పాలడుగు రాము ముగ్గుళ్ళ
గెడ్డం కోటేశ్వరరావు ముగ్గుళ్ళ
ముసునూరి శేషయ్య ముగ్గుళ్ళ
మన్యం శ్రీనివాస్ మెంబర్ ఆఫ్ పంచాయతీ, ముగ్గుళ్ళ
మల్లి సత్యనారాయణ PACS డైరెక్టర్, ముగ్గుళ్ళ
గంగుల సురేష్ BC నాయకులు, ముగ్గుళ్ళ
గెడ్డం గంగారావు (నాని) ముగ్గుళ్ళ
మండా రాంబాబు యూనిట్ ఇన్‌ఛార్జ్, రామచంద్రపురం
మండా వెంకటేశ్వరరావు PACS డైరెక్టర్, రామచంద్రపురం
పండు వెంకటరమణ ముగ్గుళ్ళ
కొర్రా రాంబాబు మాజీ దేవస్థానం కమిటీ ఛైర్మన్, ముగ్గుళ్ళ
కూచిపూడి బాబి ముగ్గుళ్ళ
శ్రీ మారుతీ ఏజెన్సీస్

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.43/2025 in O.S.No.57/2019
Between:
తేతలి సూరారెడ్డి, S/o సత్తిరెడ్డి, 55 సం॥లు, వ్యవసాయం మరియు వ్యాపారం, డోర్ నెం.7-82, తేతలి గొల్లారెడ్డి వీధి, అనపర్తి, అనపర్తి మండలం, అనపర్తి JCJC ...DHR
And
పడాల సూర్యతేజోవతి, W/o సూర్యనారాయణరెడ్డి, 44 సం॥లు, వ్యాపారం, డోర్ నెం.4-49 (4-266) ఇందిరానగర్, BSNL ఎక్ఛేంజ్ వీధి, అనపర్తి, [illegible] ...JDR
వేలం ప్రకటన
[illegible] E.P. [illegible] 26-11-2025 [illegible] 10.30 [illegible]
SCHEDULE
District: East Godavari Mandal: Anaparthi
Sub-Registry: Anaparthi Village: Anaparthi
In Anaparthi Grampanchayat Area in Anaparthi Village in Zeroyat Dry in R.S.No.259/1A, in 4th Block, bearing Door No.4-266, a removed mangalored tiled house and in the said site newly constructed a RCC rakes shed etc., vacant site is measurements and boundaries as follows.
East: 33-00 Feet - House Wall belongs to Karri Venkata Reddy; West: 33-00 Feet - Panchayat Road; North: 33-00 Feet - House Wall belongs to Amalakanti Sathi Raju; South: 33-00 Feet - Site belongs to Mondi Ramakrishna in the above stated boundaries an extent of 121 Sq. yards = 101-64 Sq. meters of Vacant site, and in ACC Rakes shed etc., water ways and all other easementary rights there on.
DHR Value : Rs. 4,00,000/-
F.A. Value : Rs. 5,00,000/-
వేలం తేది: 26-11-2025
Further hearing : 03-12-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
T.V.నారాయణరెడ్డి
DHR తరపు అడ్వకేట్
అనపర్తి, సెల్: 98494 84239

మాదకద్రవ్యాలతో జీవితం అస్తవ్యస్తం

రాజానగరం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం అస్తవ్యస్తం అవుతుందని, వాటికి యువత దూరంగా ఉండాలని సీఐ పి.వి.సూర్యమోహన్‌రావు అన్నారు. మంగళవారం రైట్ కళాశాల, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో [illegible]

కొనసాగుతున్న పటేల్ జయంతి ఉత్సవాలు

రంగంపేట, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు రంగంపేట మండలంలో కొనసాగుతున్నాయి. మంగళవారం సుభద్రంపేటలో పటేల్ చిత్రపటానికి జడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, రాజకీయ విశ్లేషకుడు అడబాల మరిడయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కృత్రిమ మేధను సక్రమంగా వినియోగించుకోవాలి

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూలో గ్లోబల్ సైబర్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. సైబర్ భద్రత-విశ్వసనీయ డిజిటల్ ప్రపంచం అనే [illegible] అవగాహన కల్పించారు. కేపీఎంజీ అస్యూరెన్స్ అండ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డిజిటల్ ట్రస్ట్ డైరెక్టర్ అస్మితాకుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్ భద్రత, మొబైల్ ఫోన్ల [illegible]

సదస్సుకు హాజరైన విద్యార్థులు

వైద్య శిబిరాలతో పేదలకు మేలు

కడియం, న్యూస్‌టుడే: [illegible] ఆంధ్రా పేపర్ మిల్లు సంస్థ ఆధ్వర్యంలో పరమహంస నేత్రాలయ సౌజన్యంతో మంగళవారం మాధవరాయుడుపాలెంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచి అన్నందేవుల చంటితో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలతోపాటు మందులు పంపిణీ చేశారు. మిల్లు సెక్రటరీ విజయకుమార్, దాసరి తాతారావు, ఎంపీటీసీ సభ్యుడు గొల్లపల్లి శ్రీను, అన్నందేవుల రాజీవ్‌కృష్ణ, ఏవో చలం తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

'సర్వే చేయమంటే నంబర్లే మార్చేశారు'

బిక్కవోలు: రీసర్వేలో ఏడు సెంట్ల భూమి తగ్గిందని, సరిచేయాలని రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేస్తే సర్వే నంబర్లు, సరిహద్దులు మార్చేశారని బలభద్రపురం సొసైటీ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ బిక్కవోలులో తన తండ్రి నల్లమిల్లి వెంకటరెడ్డి పేరుమీద 83 సెంట్ల పంట భూమి ఉందన్నారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం లేదని, స్వయంగా ఎమ్మెల్యే ఫోన్ చేసి చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఒక గ్రామస్థాయి అధికారి అనేక ఏళ్లుగా బదిలీ లేకుండా ఉండిపోవడంతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఈ విషయమై తహసీల్దారు స్పందిస్తూ వివరాలను రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్‌కు పంపించినట్లు తెలిపారు.

ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడి మృతి

కాత్రేనికోన, న్యూస్‌టుడే: మొక్కలతిప్పకు చెందిన తెదేపా నాయకుడు బోనం సూరిబాబు(77) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. కంటి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన రాజానగరంలో పెద్ద కుమారుడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం సాయంత్రం రోడ్డుపై నడక వ్యాయామం చేస్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి, తదుపరి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజానగరం పోలీసులు కేసు నమోదు చేశారు.

సూరిబాబు (పాత చిత్రం)

అక్రమంగా తరలిస్తున్న చౌక బియ్యం స్వాధీనం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: అక్రమంగా వ్యానులో తరలిస్తున్న 2,895 కేజీల చౌక బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఎంఎస్‌వో కె.ప్రభాకర్ కొంతమూరు సమీపంలో తనిఖీ చేయగా మినీ వ్యాన్‌లో పోలవరం నుంచి ఆలమూరుకు చౌక బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. బియ్యాన్ని కోరుకొండ మండలంలో సప్తగిరి రైస్‌మిల్లుకు తరలించారు. వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్ ఆదివిష్ణుపై రాజానగరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బియ్యం విలువ రూ.1.33 లక్షలు ఉంటుందని ఎంఎస్‌వో తెలిపారు.

హుకుంపేటలో స్వచ్ఛభారత్ ఏదీ..?

జాతీయ రహదారి పక్కన వ్యర్థాలు

హుకుంపేటలో జాతీయ రహదారి పక్కన చెత్తనిల్వలతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. బస్తాలతో నిండిన వ్యర్థాలను రోడ్డు పక్కనే వేస్తుండటంతో దుర్వాసనతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో చెత్తను పంచాయతీ ట్రాక్టర్లలో తీసుకువెళ్లి అక్కడ వేస్తుండటం గమనార్హం. హుకుంపేట కల్వర్టు వద్ద కాలువలో పూడిక తొలగించి గుట్టలు అక్కడే వదిలేశారు. బాటసారులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యపై గ్రామ కార్యదర్శి కాశీ స్పందిస్తూ పూడికలు, చెత్త తీయిస్తామన్నారు. చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు (హుకుంపేట)

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే' "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:28-11-2025న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.
ఇ-వేలం తేది&సమయం: 28-11-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు
ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.201ఎ, గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్స్, ఖాజగూడ, మణికొండ, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్ – 500032. శ్రీ సాయి రాజ్ జంపాన, ఎస్.ఎఫ్.నెం.2/4, 5, 3/1, 2, 3, పోతుకూరు గ్రామం, బిక్కవల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా – 533577. శ్రీ సాయి రాజ్ జంపాన, ఫ్లాట్ నెం.302, డి.నెం.ఎ-2-293/82/ఏ/594, ప్లాట్ నెం.594, రోడ్ నెం.29, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500033. శ్రీమతి ఉషా గాంధీ జంపాన, ఎస్.ఎఫ్.నెం.2/4, 5, 3/1, 2, 3, పోతుకూరు గ్రామం, బిక్కవల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా – 533577. శ్రీమతి ఉషా గాంధీ జంపాన, డి.నెం.ఎ-2-293/82/ఏ/594, ఫ్లాట్ నెం.302, ప్లాట్ నెం.594, రోడ్ నెం.29, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500033. శ్రీమతి ఉషా గాంధీ జంపాన, మెస్సర్స్ శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.2-62-8, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ – 533003. శ్రీ సాయిరాజ్ జంపాన, మెస్సర్స్ శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.2-62-8, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ – 533003. మెస్సర్స్ కెవిఆర్ అసోసియేట్స్, డి.నెం.59ఎ-9-7/2, సాయిబాబా గుడి వీధి, ఆర్‌టిసి కాలనీ, విజయవాడ – 520010. మెస్సర్స్ కెవిఆర్ అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ సాయిరాజ్ జంపాన, ఆర్.ఎస్.నెం.135/2, డి.నెం.1-414, ప్రస్తుత డి.నెం. 1-385, దుప్పలపూడి గ్రామం, పీరాయి రామచంద్రాపురం పంచాయితీ పరిధి, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా. శ్రీ సాయిరాజ్ జంపాన (హామీదారు), తండ్రి : జంపాన బాల గాంధీ రాజు, డి.నెం.65-9-1/సి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ ఎదురుగా, మెహర్ నగర్, కాకినాడ – 533004. శ్రీమతి ఉషా గాంధీ జంపాన, తండ్రి : జంపాన బాల గాంధీ రాజు, డి.నెం.65-9-1/సి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ ఎదురుగా, మెహర్ నగర్, కాకినాడ – 533004.
బకాయి మొత్తం: తేది.30-09-2025 నాటికి రూ.19,31,22,537.28 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ఆస్తి వివరములు: తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, పీరాయి రామచంద్రాపురం గ్రామ పంచాయితీ, దుప్పలపూడి గ్రామం, అసెస్మెంట్ నెం.412, డి.నెం.1-414, ఆర్.ఎస్.నెం.135/2 వద్ద ఎ.4.52 సెంట్లు లేదా 21876.80 చ॥గ॥ల విస్తీర్ణంలో రెండు ఆర్‌సిసి షెడ్స్‌తో గల గోడౌన్ భవనములు మరియు భూమి యావత్తు ఆస్తి మెస్సర్స్ కెవిఆర్ అసోసియేట్స్ (రిజిష్టర్డు నెం.5/2010) ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ జంపాన సాయిరాజ్ పేరున కలదు. స్థలం హద్దులు : తూర్పు : అనపర్తి నుండి రాజానగరం పోవు రోడ్డు, దక్షిణం : చిటికెన నాగమణి, మట్టె అనంతలక్ష్మి, కొవ్వూరి రామకృష్ణారెడ్డి మరియు ఇతరుల భూమి, పడమర : నల్లమిల్లి వనమా రెడ్డి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : తిరుపతి వెంకటేశ్వర రైస్ మిల్ కొంత భాగం & నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి మరియు ఇతరుల భూమి కొంత భాగం.
రిజర్వు ధర: రూ.8,61,00,000/-, ధరావత్తు: రూ.86,10,000/-, బిడ్ పెంపుదల : రూ.8,61,000/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం
ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.
తేది : 11.11.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

(c) eenadu

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

కొవ్వూరు పట్టణం: జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నివాళి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు మంగిన శ్రీరామారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభం

నల్లజర్ల: ప్రకాశరావుపాలెం ఎస్సీ కాలనీలో రూ.65 లక్షలతో భూగర్భ డ్రెయిన్ నిర్మాణ పనులను గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సర్పంచి కొత్తగిరి జాన్‌విక్టర్‌బాబు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ పోశమ్మ, పంచాయతీ కార్యదర్శి లావణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

నిడదవోలులో పోలీసుల తనిఖీలు

నిడదవోలు: దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన భారీ పేలుడు దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిడదవోలులో వివిధ ప్రాంతాల్లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా రైల్వేస్టేషన్, బస్టాండ్, జన సంచారం ఉన్న ప్రాంతాలతోపాటు ద్విచక్ర వాహనాలు, కార్లు తనిఖీలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు జగన్మోహన రావు, పరమహంస, శిక్షణ ఎస్సై కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోను నంబరు: తాళ్లపూడి: 80085 74498
ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112
ఉ॥ 10 - మ॥ 1

పరిసరాలు శుభ్రం..

స్పందనకు స్పందన

తాళ్లపూడి: గజ్జరం బీసీ ప్రాంతంలోని తాగునీటి మోటారు పరిసరాలు అధ్వానంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సర్పంచి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిబ్బందితో శుభ్రం చేయించారు.

వ్యర్థాలు పేరుకుపోయి ఇక్కట్లు..

సమస్య: ప్రక్కిలంక ఏటిగట్టు నుంచి కిందకు వెళ్లే ఏటవాలు రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. దారి గుంతలమయంగా మారింది. అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - స్థానికుడు

సమాధానం: వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపడతాం. - నందిగామ, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, తాళ్లపూడి

మెరుగుపడిన పుంత రహదారి

ఈనాడు కథనానికి స్పందన

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని వేగేశ్వరపురం వినాయకుని ఆలయం నుంచి అన్నదేవరపేట వెళ్లే పుంత రహదారిలో పేరుకుపోయిన వ్యర్థాలను పొక్లెయిన్ ద్వారా తొలగించారు. ఈ రహదాకి దుస్థితిపై గతనెల 25న 'ఈనాడు'లో 'పుంత దారి.. అవస్థ దారి' శీర్షికన ప్రచురితమైన కథనానికి సర్పంచి పరశురామారావు, సచివాలయ ఇన్‌ఛార్జి కార్యదర్శి సతీష్ స్పందించారు. రైతులు, కూలీలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టారు.

చెత్త తొలగించారు...

నిడదవోలు: స్థానిక అన్నా క్యాంటీన్ పక్క నుంచి సంజీవయ్యనగర్‌కు వెళ్లే మార్గంలో పక్కనే వేస్తున్న చెత్తను పురపాలక అధికారులు తొలగించారు. రహదారి పక్కనే వేస్తున్న చెత్త కారణంగా రాకపోకలు సాగించడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 11న 'ఈనాడు'లో 'చెత్త కుప్పలు.. దుర్వాసనతో అవస్థలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు చెత్త తొలగించారు. భవిష్యత్తులో చెత్త అక్కడ వేయకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

గుంతలు పూడ్చారు..

నల్లజర్ల: ఎట్టకేలకు పోతవరం-నల్లజర్ల బీటీ రహదారిలో గుంతలు పూడ్చారు. ఈ రహదారి ఛిద్రమై గుంతలు పడడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చోదకులు గాయాలపాలవుతున్నారు. ఈ మార్గం ఆర్టీసీ, విద్యాసంస్థల బస్సులు, లారీల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. దీనిపై పలుసార్లు 'ఈనాడు'లో చిత్ర కథనాలు ప్రచురితం కావడంతో ర.భ.శాఖ డీఈ వెంకటరమణ స్పందించి మంగళవారం సిబ్బందితో గుంతలు పూడ్చించారు.

చిట్యాలలో ఉచిత వైద్య శిబిరం

గోపాలపురం: మండలంలోని చిట్యాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల, ఆసుపత్రి వైద్యులు శిబిరంలో 250 మందికి పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాంబాబు, జోగేంద్రప్రసాద్, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు కృపావరరెడ్డి, పాల్గొన్నారు.

నేలనంటిన వరి చేలు.. భారమైన కోతలు

ఖర్చు పెరిగి అన్నదాతలు సతమతం

న్యూస్‌టుడే, తాళ్లపూడి, నిడదవోలు

పంట చేతికొచ్చే సమయంలో మొంథా తుపాను విరుచుకుపడింది. వర్షం, ఈదురు గాలుల తీవ్రతకు వరి చేలు నేలవాలాయి. కోతలు తలకుమించిన భారమయ్యాయి. యంత్రాలు మొరాయిస్తున్నాయి. గంటలో పూర్తి కావాల్సిన ఎకరం విస్తీర్ణంలోని పంట కోతకు మూడున్నర గంటలకుపైనే పడుతోంది. సమయం వృథాతో పాటు అదనపు భారం తప్పడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో కొవ్వూరు డివిజన్‌లోని కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలో సుమారు 99,178 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇటీవల తుపాను తాకిడికి 13,782 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. ఇందులో స్వల్పకాలిక రకాలైన స్వర్ణ, సంపతి, గోల్డ్ స్వర్ణ తదితర రకాలు ఎక్కువగా ఉన్నాయి.

కొవ్వూరు డివిజన్ పరిధిలో నష్టం ఇలా..

మండలం	విస్తీర్ణం (ఎకరాలు)
తాళ్లపూడి	1729
కొవ్వూరు	926
చాగల్లు	988
నిడదవోలు	4446
పెరవలి	1136
ఉండ్రాజవరం	2618
గోపాలపురం	852
నల్లజర్ల	482
దేవరపల్లి	605

వరి చేలు నేలంటాయి. గాలి తగలక నేల ఆరడం లేదు. కోత కోసే సమయంలో యంత్రం దిగబడిపోతోంది. సాధారణంగా ఎకరం విస్తీర్ణంలో కోతలు పూర్తి చేయడానికి 1.15 గంటల సమయం పడితే ఇప్పుడు మూడున్నర గంటలపైనే పడుతోంది. దీనివల్ల సుమారు రూ.3,500తో పూర్తి కావాల్సిన కోత ఖర్చు రూ.10 వేల వరకు అవుతోందని రైతులు చెబుతున్నారు.

తాళ్లపూడిలో పడిపోయిన చేను

రాలిపోతున్న ధాన్యం..

సాధారణంగా వరికోత యంత్రం రోజుకు 9 గంటలు పని చేస్తే 8 ఎకరాల విస్తీర్ణంలో వరి కోతలు పూర్తి చేయవచ్చు. ప్రస్తుతం చేలు నేలకు ఒరగడంతో 3 నుంచి 4 ఎకరాల మాత్రమే కోత పూర్తవుతున్నాయి. నేలంటిన వరి చేను కోసే సమయంలో యంత్రాలు మరమ్మతులకు గురై మొరాయిస్తున్నాయి. ఈదురుగాలులకు నేలంటిన క్రమంలో సుమారు రెండు బస్తాల ధాన్యం రాలిపోతుందని, మరో 6 బస్తాలకు పైగా పాడవుతుందని రైతులు చెబుతున్నారు. ఎకరానికి సుమారు రూ.15 వేలకు పైగా నష్టం వాటిల్లగా... యంత్రంతో కోతలకు అదనపు ఖర్చు మరింత భారంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరు బస్తాలకు పైగా నష్టం..

మూడు ఎకరాల్లో కౌలుకు తీసుకుని స్వర్ణ వరిపంటను సాగు చేశా. ఇటీవల తుపాను ప్రభావంతో పంట నేలకొరిగింది. ఎకరం విస్తీర్ణంలో పంట యంత్రంతో కోయడానికి మూడు గంటల సమయం పట్టింది. సాధారణంగా అయితే గంటలో పూర్తవుతుంది. కోత కోసే సమయంలో గింజ రాలిపోయి సుమారు ఆరు బస్తాలకు పైగా నష్టం వాటిల్లింది. అధికారులు నష్టం వివరాలు నమోదు చేసుకున్నారు.

- తోలేటి గంగన్న, కౌలురైతు, వేగేశ్వరపురం

వేగేశ్వరంలో కార్తిక సమారాధన

తాళ్లపూడి: వేగేశ్వరపురంలోని ఆంజనేయ స్వామి ఆలయ వద్ద మంగళవారం కార్తిక సమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకుని, సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పూజలు

ఉండ్రాజవరం: వేలివెన్నులోని అయ్యప్ప మందిరంలో మంగళవారం స్వామికి అభిషేకాలు, పూజలు, ప్రత్యేక అలంకరణ చేశారు. స్థానిక, పరిసర గ్రామాల నుంచి వచ్చిన మాలధారులు నదీ హారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

సోమేశ్వరస్వామికి లక్షపత్రితో..

పెరవలి: ముక్కామలలో కొలువైన పార్వతీ సమేత సోమేశ్వర ఆలయంలో స్వామికి మంగళవారం రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

రసాయన ఎరువుల వినియోగంతో దుష్ఫలితాలు

ఉండ్రాజవరం: రసాయన ఎరువులు విచ్చలవిడిగా వాడటం వల్ల అనారోగ్యకరమైన ఆహార ఉత్పత్తులతోపాటు దుష్ఫలితాలు వస్తాయని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు అన్నారు. భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా మోర్త, పాలంగి, కె.సావరం, ఉండ్రాజవరం, తాడిపర్రు, వెలగదుర్రు, చివటం తదితర గ్రామాల్లో మంగళవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ధర్తీ మాతా బచావో నిగ్రాణి సమితి కమిటీలను ఎంపిక చేశారు. ప్రదర్శనలు నిర్వహించారు. భూమాత రక్షణ కార్యక్రమ ధ్యేయాన్ని రైతులకు వివరించారు.

పార్టీ పటిష్టతే అందరి లక్ష్యం : ముప్పిడి

చాగల్లు, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచి కూటమి పటిష్టమే లక్ష్యంగా కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నెలటూరులోని కల్యాణ మండపంలో మండల కమిటీ, క్లస్టర్, యూనిట్‌తోపాటు బూత్ ఇన్‌ఛార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి మండల కమిటీ అధ్యక్షుడిగా చిటికిన చిన పెంటారావు, ఉపాధ్యక్షుడిగా ప్రతిపాటి వెంకటసుబ్బారావు, కార్యదర్శులుగా తాళ్లూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా సత్యమణికంఠతో పాటు వివిధ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని, నియమ, నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ ఛైర్మన్ ఆళ్ల హరిబాబు, నాయకులు బొల్లిన శివనాగేంద్ర, కరుటూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

నల్లజర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. ప్రకాశరావుపాలెం తెదేపా కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులతో ఆయన మంగళవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా పాలనంతా అరాచకం, దౌర్జన్యాలేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాదిలో ఎన్నో సంక్షేమ పథకాలు, రూ. వేలకోట్ల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నూతనంగా ఎన్నికైన వారంతా కూటమి ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, నల్లజర్ల, గోపాలపురం మండలశాఖల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, కొర్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరాజు

వజ్రోత్సవాల నిర్వహణపై అఖిలపక్షం ఏర్పాటుచేయాలి

నిడదవోలు: స్థానిక పురపాలక సంఘ వజ్రోత్సవాల నిర్వహణకు సంబంధించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజల సంక్షేమ సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు మంగళవారం కోరారు. పురపాలక సంఘంగా ఆవిర్భవించి 60 ఏళ్లు పూర్తయ్యిన సందర్భంగా వేడుకలు నిర్వహించాలనే నిర్ణయాన్ని తమ సంఘం స్వాగతిస్తోందన్నారు. ఉత్సవాల్లో పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు, మేధావులను ఇందులో భాగస్వాములు చేయాలని కోరారు.

బాధితులకు భరోసా అభినందనీయం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : పట్టణ పరిధి 4వ వార్డు సెయింట్‌పాల్స్ చర్చి సమీపంలో విప్పర్తి సుబ్బాయమ్మకు చెందిన ఇల్లు విద్యుత్తు షార్టు సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఎఫ్రాయిము గ్లోబల్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎల్‌ఓసీ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ ఆ ఇంటి నిర్మాణానికి ముందుకొచ్చి మంగళవారం భూమిపూజ చేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ రత్నకుమారి హాజరై మాట్లాడుతూ ట్రస్ట్ తరపున బాధితులకు భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. జి.మనీష, జి.మధుబాబు, రాహుల్, కె.జోసఫ్, సంతోష్, పాస్టర్స్ ఫెలోషిప్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ ఇలా.. శుభ్రం చేసేదెలా..?

వేములూరు పుంత ప్రధాన మురుగు కాలువ పొడవునా చెత్త చెదారం, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. తొలగించిన చెట్ల కొమ్మలు, భవన నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచిపోతున్నాయి. వీటికి తోడు పలు చోట్ల డ్రెయిన్ వెంబడి పిచ్చి మొక్కలు పెరిగి శుభ్రత పనులకు ఆటంకం కలుగుతోంది. వీటిని శుభ్రం చేయించడంలో అలక్ష్యం కనిపిస్తోంది. దీనిపై ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి రవికుమార్‌ను అడగ్గా అవరోధాలను తొలగించి మురుగు పారుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

తుప్పలు తొలగక.. మురుగు దిగక

మండలంలోని ప్రధాన డ్రెయిన్‌లో మోర్త, దమ్మెన్ను, ఉండ్రాజవరం ప్రాంతంలో తూడు, గుర్రపు డెక్క అలముకోవటంతో మురుగు ప్రవాహానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో పొలాల్లో మురుగు దిగక ఇబ్బందులు ఎదువుతున్నాయని రైతులు అంటున్నారు. తుప్పల తొలగింపు, పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు. డ్రెయిన్‌ను పరిశీలించి శుభ్రం చేయించి, అభివృద్ధికి చర్యలు చేపడతామని డ్రెయిన్ విభాగం ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

ఈ దారిలో నడక కష్టం

నిడదవోలు పట్టణంలోని పైవంతెన నడకదారి(ఫుట్‌పాత్) పలు ప్రాంతాల్లో గుంతపడి, ఊచలు పైకితేలడంతో రాకపోకలకు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడ్డి, పిచ్చిమొక్కలు పురగడంతో గుంతలు బయటకు కనిపించడం లేదు. దీనివల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సమిశ్రగూడెం నుంచి నిడదవోలుకు పలువురు మహిళలు నిత్యం నడిచి వస్తుంటారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నడక దారికి మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

చెత్త కుప్పలు.. రాకపోకలకు తిప్పలు

దేవరపల్లి మండలం సుబ్బరాయపురంలో ప్రధాన రహదారి పక్కన చెత్త చెదారం కుప్పలుగా పేరుకుపోయింది. నల్లజర్ల నుంచి రాజమహేంద్రవరం వెళ్లడానికి ప్రధాన మార్గం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. శునకాలు, పందులు వ్యర్థాల్లో చేరి చిందరవందర చేసి రోడ్డుపైకి లాగుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ వై.రాజారావును సంప్రదించగా పరిశీలించి వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

తాగునీరు అందించాలని వినతి

దేవరపల్లి, న్యూస్‌టుడే: తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మండలంలోని దుద్దుకూరు సీతమ్మ చెరువు సమీపంలోని జగనన్న కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం ఎంపీపీ ఎంపీపీ కె.వి.కె.దుర్గారావుకు వినతిపత్రం అందించారు. కాలనీలో సుమారు 180 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని, ప్రస్తుతం 50 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నట్లు నవీన్‌కుమార్, నాగరాజు, సత్యవతి, కుమారి, రేష్మ, శ్రీలక్ష్మి, సత్యవతి తెలిపారు. గతంలో బోరు వేసినా పైపులైన్, ట్యాంక్ నిర్మించలేదన్నారు. పంచాయతీ అధికారులను అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. మండల పరిషత్తు నుంచి నిధులు మంజూరు చేసి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తెలిపారు.

ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

పనులు అడ్డుకున్న బస్టాండు పరిసర ప్రాంత నివాసితులు

'జనావాసాల మధ్య సెల్ టవర్ వద్దు'

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక బస్టాండు సమీపంలోని రంగా కాంప్లెక్స్ భవనం పైభాగంలో సెల్ టవర్ ఏర్పాటు పనులను మంగళవారం స్థానికులు అడ్డుకుని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. నున్న సాయి, మద్దుకూరి దొరయ్య, మహిళలు మాట్లాడుతూ గతంలో టవర్ ఏర్పాటు పనులను అడ్డుకుని అధికారులు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో కొంతకాలం నిలిపివేసి మళ్లీ మొదలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని టవర్ నిర్మాణాన్ని శాశ్వతంగా నిలిపివేయాలన్నారు. భవన యజమానులు మాట్లాడుతూ గతంలో ఒప్పందం జరిగిందని, పనులు ఆపివేయాలని తాము చెప్పామన్నారు. స్థానికుల ఆందోళనతో పనులు నిలిచిపోయాయి. 22వ వార్డు కౌన్సిలర్ కంఠమణి రమేష్‌బాబు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

నిడదవోలు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ అంతిమ తీర్పని.. అప్పీలు చేసుకునే అవకాశం కూడా లేదని, రాజీ మార్గం రాజమార్గం కాబట్టి క్షక్షిదారులు చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని అదనపు సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి ఖ్వాజా రెహ్మాన్ అన్నారు. వచ్చేనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మంగళవారం నిడదవోలులో కోర్టు ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్, రాజీ కాదగ్గ క్రిమినల్, చెక్కుబౌన్స్, మనోవర్తి, చిట్‌ఫండ్, ఎక్సైజ్, బ్యాంకు, బీఎస్‌ఎన్‌ఎల్ మొండి బకాయిలు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. సివిల్ కేసులు రాజీ చేసుకుంటే అప్పటికే కట్టిన కోర్టు ఫీజు వెనక్కి వస్తుందన్నారు. కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తమ విలువైన సమయాన్నిౕత ధనాన్ని ఆదా చేసుకోవచ్చునన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ జడ్జి ఖ్వాజా రెహ్మాన్

రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి వేములూరు విద్యార్థినులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని పొందారని వేములూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వి.అప్పారావు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో 9వ తరగతి విద్యార్థినులు మడిచర్ల వల్లి సాయిశ్రీ, లంక ప్రసన్నలక్ష్మి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అమరావతిలో జరగనున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు.

లంక ప్రసన్నలక్ష్మి

మడిచర్ల వల్లి సాయిశ్రీ

కబడ్డీ పోటీలకు దేవేంద్ర ఎంపిక..

చాగల్లు: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చిక్కాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇల్లా దేవేంద్ర ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయుడు టి.గంగాధరరావు తెలిపారు. ఇటీవల గోపన్నపాలెంలో నిర్వహించిన అండర్-14 బాలుర విభాగం కబడ్డీ పోటీల్లో దేవేంద్ర ఉత్తమ ప్రతిభ కనబరిచాడన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు దేవేంద్రను అభినందించారు.

దేవేంద్రతో ఉపాధ్యాయులు

పంచాయతీ ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ

న్యూస్‌టుడే బృందం: పంచాయతీలు సొంతంగా ఆదాయ వనరులు సృష్టించుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. నల్లజర్ల, గోపాలపురం, ఉండ్రాజవరం, పెరవలి మండల పరిషత్తు కార్యాలయాల్లో మగళవారం సర్పంచులు, కార్యదర్శులకు పంచయతీ ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ కార్యక్రమం జరిగింది. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టిసారిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆర్థిక సంఘం, ఇంటి పన్నుల రూపంలో వచ్చే సాధారణ నిధుల కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదని వక్తలు వివరించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పంచాయతీలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. పంచాయతీలు ఆదాయ మార్గాలు పెంచుకుంటే అభివృద్ధి ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పర్యాటకరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పర్యాటక రంగ అభివృద్ధి, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హోమ్‌స్టే విధానాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విధానం ద్వారా పర్యాటకులకు తక్కువ ఖర్చుతో మంచి వసతి లభించడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందుతాయన్నారు. స్వదేశ దర్శన్ (గిరిజన పర్యాటక) పథకం కింద కొత్త హోమ్‌స్టే యాజమానులకు రూ.5 లక్షల ప్రోత్సాహకం, పాత హోమ్‌స్టే పునరుద్ధరణకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు.

కూరగాయాలు

ఏ రకమైనా కిలో రూ. 50 పైనే

న్యూస్‌టుడే, తాళ్లపూడి, నిడదవోలు

అసలే కార్తిక మాసం.. అపై మొంథా తుపాను ప్రభావంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. తాళ్లపూడి, కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, గోపాలపురం, నల్లజర్ల ప్రాంతాల్లో సుమారు 10 వేల హెక్టార్లల్లో కూరగాయల సాగు చేస్తున్నారు. వంగ, బెండ, బీర, ఆనబ, పచ్చిమిర్చి, టమోటా, మునగ, దోస, కాలీఫ్లవర్ పండిస్తుంటారు. క్యాబేజీ, క్యారెట్, బీట్‌రూట్, అల్లం, బంగాళాదుంపలు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటారు. తుపాను ప్రభావంతో కూరగాయల దిగుబడి తగ్గిపోయింది. ఒక్క తాళ్లపూడి మండలంలోనే గతంలో సుమారు 10 టన్నుల కూరగాయలు పండేవి. ప్రస్తుతం సుమారు రెండు మూడు టన్నులకు తగ్గిపోయింది. గాలుల తీవ్రతకు పూత, పిందే రాలిపోవడమే ఇందుకు కారణం. మళ్లీ సాగు చేపట్టేందుకు నేల అదునుకు రాలేదు. నారుమడులు కట్టేందుకు ఆలస్యమవుతోంది. ఎలా చూసినా పంట వేసిన మూడు నెలల వరకు కాపునకు వచ్చే అవకాశం లేదు. ఈ ప్రభావం ధరలపై ప్రతిబింబిస్తోంది. కొవ్వూరు, తాళ్లపూడి మండలాలు కాలీఫ్లవర్, కంద సాగుకు పెట్టింది పేరు. ఇక్కడ ఉత్పత్తి బాగున్న సమయంలో కాలీఫ్లవర్ ఒక్కోటి రూ.10 నుంచి రూ.15 ఉండేది. ప్రస్తుతం రూ.30 పలుకుతోంది. రెండు నెలల కిందట కిలో రూ. 30 పలికిన కంద ప్రస్తుతం రూ.70కి చేరింది. కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో వంగసాగు కూడా అధికమే. అక్కడే కిలో రూ 120 ఉంది. నల్లజర్ల మండలంలో చిక్కుడును సాగు చేస్తారు. ఎర్రచిక్కుడు కిలో రూ.220. సాధారణ చిక్కుడు రూ.120 పలుకుతోంది. ఏ రకం చూసినా కిలో రూ.50 పైనే ఉంది.

ధర పెరుగుదల ఇలా (కిలోల్లో)

కూరగాయలు	తుపానుకు ముందు	ప్రస్తుతం
ఎర్ర చిక్కుడు	100	220
సాధారణ చిక్కుడు	60	120
వంకాయలు (తెలుపు)	50	120
వంకాయలు (నలుపు)	40	100
దొండ	30	60
టమోటా	20	40
బీర	45	60
బీట్‌రూట్	50	60
క్యారెట్	40	60
పచ్చిమిర్చి	40	50

తాళ్లపూడి వారపుసంతకు తీసుకొచ్చిన కూరగాయలు

శ్రద్ధాంజలి

పెనుమంట్ర గ్రామానికి తనవంతు కృషి చేసిన మా పంచాయతీ కార్యదర్శి
శ్రీ మంచిరాజు నాగ సత్య సూర్య సీతారామారావు గారి మరణానికి చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
శ్రీ మంచిరాజు నాగ సత్య సూర్య సీతారామారావు గారు
గ్రేడ్ - I పంచాయతీ కార్యదర్శి, పెనుమంట్ర
గ్రామ పంచాయతీ - పెనుమంట్ర
భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు ఉపసర్పంచ్
తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్ సర్పంచ్
మరియు వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది

(c) eenadu

శ్రీమంజునాథం

కార్తిక శోభతో శివాలయాలు మెరిసిపోతున్నాయి. బెంగళూరు బ్యాంక్ కాలనీలోని శ్రీమంజునాథ ఆలయంలో మంగళవారం పవిత్ర ప్రమిదలు శివ భక్తికి అలంకారాలుగా విరాజిల్లాయి. ఆలయ విశాల ప్రాంగణంలో దివ్యకాంతులు కొత్త ఆధ్యాత్మిక అందాలను తెచ్చిపెట్టాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ దీప ప్రజ్వలనలో పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు సాంస్కృతికం)

మాలూరు లెక్కింపు పూర్తి

● కోర్టుకు నివేదిక సమర్పణ

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు శాసనసభ నియోజకవర్గానికి రెండున్నరేళ్ల కిందట నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపును అధికారులు మంగళవారం మరోసారి చేపట్టారు. ఫలితాన్ని సీల్డ్ కవర్‌లో ఉన్నత న్యాయస్థానానికి పంపించారు. దేశంలో ఈవీఎంలలో పడిన ఓట్లను రీకౌంటింగ్ చేయడం ఇదే మొదటిసారి. కాంగ్రెస్ అభ్యర్థి కేవై నంజేగౌడ గత ఎన్నికల్లో గెలిచారు. ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ భాజపా అభ్యర్థి కేఎస్ మంజునాథ్ గౌడ ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. రీకౌంటింగ్‌కు న్యాయస్థానం ఆదేశించగా, దాన్ని ప్రశ్నిస్తూ నంజేగౌడ సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లారు. దిగువ న్యాయస్థానం ఆదేశాలను అనుసరించాలని సూచించి ఆయన అర్జీని తిప్పిపంపడంతో రీకౌంటింగ్ పూర్తి చేశారు.

వైమానిక ప్రగతి ఆకాశమంత!

● ఐదు జిల్లాల్లో ఏరోస్పేస్ పార్కులు
● కాలిన్స్ ఏరోస్పేస్‌తో ఊతం: సిద్ధు

కోలిన్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి వేదికపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్, మునియప్ప, జార్జ్, ఎంబీ పాటిల్, ప్రియాంక్ తదితరులు

ఈనాడు, బెంగళూరు : వైమానిక, అంతరిక్ష, రక్షణ రంగంలో రాష్ట్రం మరో కీలక అడుగు వేసినట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. దేవనహళ్లిలో కాలిన్స్ ఇండియా ఆపరేషన్ సెంటర్‌ను ఆయన మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై మాట్లాడుతూ కాలిన్స్ ఏరోస్పేస్ రాష్ట్రంలో 25 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు వేదిక కల్పించిందన్నారు. భారత్‌తో 25 ఏళ్ల వాణిజ్య భాగస్వామ్యానికి గుర్తుగా బెంగళూరులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం రాష్ట్రానికి గర్వకారణమని ప్రకటించారు.



వేదికపై ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

● రాష్ట్ర వైమానిక రంగ విధానం 2022-27లో భాగంగా రానున్న రోజుల్లో ఐదు జిల్లాల్లో ఏరోస్పేస్ పార్కులు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. బెంగళూరు, బెళగావి, మైసూరు, తుమకూరు, చామరాజనగరలో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే దేశ వైమానిక, రక్షణ ఎగుమతుల్లో 65 శాతం, విమానాలు, అంతరిక్ష ఉత్పత్తుల్లో 25 శాతం, రక్షణ, హెలికాప్టర్ల ఉత్పత్తుల తయారీలో 67 శాతం వాటా కలిగిన రాష్ట్రం ఈ రంగంలో రెండు వేల చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో మహేంద్ర ఏరోస్పేస్, ఎయిర్ బస్‌లతో హెచ్.125 హెలికాప్టర్ల యూనిట్, రంగ్‌సన్స్, బోయింగ్ కంపెనీలు కలిసి రూ. 2,915 కోట్ల విలువైన పెట్టుబడులు బెంగళూరులో పెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం కేవలం వాణిజ్య, పారిశ్రామిక వ్యూహాల్లో భాగంగానే ఈ పెట్టుబడులు సాధించినట్లు ప్రకటించారు. వచ్చే రెండేళ్లలో మొత్తం రూ. 45 వేల కోట్ల పెట్టుబడులు, 60 వేల మందికి ఉపాధి కల్పించటం వైమానిక విధానం లక్ష్యమని ముఖ్యమంత్రి మరోసారి ప్రకటించారు. మొత్తం 26 ఎకరాల స్థలంలో ఏర్పాటయ్యే కాలిన్స్ ఆపరేషన్ సెంటర్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి, ఆధునిక ఉత్పత్తుల తయారీ, వైమానిక నవ్యాలోచనలకు వేదిక కల్పించనున్నట్లు చెప్పారు.

సులభతర వాణిజ్యం

కర్ణాటక ఉత్పాదన ఆధారిత ప్రోత్సాహకాలు, సులభతర వాణిజ్య విధానంతో కాలిన్స్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టగలిగినట్లు భారీ పరిశ్రమల మంత్రి ఎం.బి. పాటిల్ తెలిపారు. కేఐఏడీబీ, కర్ణాటక ఉద్యోగమిత్ర ద్వారా పెట్టుబడులకు, ప్రోత్సాహకాలకు వేగంగా అనుమతి ఇవ్వటం సాధ్యమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు కేజే జార్జి, ప్రియాంక్ ఖర్గే, మునియప్ప, పరిశ్రమలు, వాణిజ్యశాఖ ప్రధాన కార్యదర్శి సెల్వకుమార్, కాలిన్స్ ఇండియా పదాధికారులు పాల్గొన్నారు.

కంటికి రెప్పలా.. కాపలా

● 'హస్తిన పేలుడు'తో మరింత అప్రమత్తం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : దిల్లీ పేలుడు ఘటనను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రజారవాణా వ్యవస్థల్లో భాగమైన.. రైళ్లు, మెట్రోలు, బస్సుల్లోనూ శ్వానదళం, బాంబు నిష్క్రియా దళ సిబ్బందితో సోదాలు చేపట్టారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్లు, కూడళ్ల వద్ద తనిఖీలను కొనసాగించామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం రాత్రి నుంచే అధికారులు, సిబ్బంది జాగ్రత్తతో పాటు, సోదాలు చేస్తూ వస్తున్నారని చెప్పారు. దిల్లీ పేలుళ్లతో ఇక్కడి నిందితులకు ఏమైనా సంబంధం ఉందా లేదా అనే విషయాన్ని అక్కడి పోలీసు విచారణ అనంతరం తెలుస్తుందని చెప్పారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి వస్తున్న వారిపై చెక్‌పోస్టుల వద్ద నిఘా ఉంచామని పోలీసు డైరెక్టర్ జనరల్ ఎంఏ సలీం వివరించారు. థియేటర్లు, మాల్స్, కల్యాణ మండపాలు, ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు ఎవరికి వారు సోదాలు చేసుకోవాలని, మెటల్ డిటెక్టర్లను వినియోగించాలని ఆయన సూచించారు.

విధానసౌధ రక్షణకు ప్రత్యేక సాయుధుల నియామకం

మైసూరు రైల్వేస్టేషన్ ముంగిట సోదాలు

కెంపేగౌడ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల సామగ్రి తనిఖీ

అంతా కలసికట్టుగా..

బెంగళూరు (మహాలక్ష్మీలే అవుట్): దిల్లీ ఎర్రకోట వద్ద సంభవించిన పేలుడు ఘటన దురదృష్టకరమని మాజీ ప్రధానమంత్రి హెచ్‌డీ దేవేగౌడ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భంలో దేశ ప్రజలు అందరూ ఒక్కతాటిపై ఉండాలని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన మృతులకు సంతాపాన్ని ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తన ఎక్స్ కార్పొలో ట్వీట్ చేశారు. మృతులకు కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మరో ట్వీట్‌లో సంతాపాన్ని ప్రకటించారు.

శిరోళ కాలువలో ముగ్గురి గల్లంతు

విజయపుర: ముద్దేబిహాళ తాలూకా శిరోళ గ్రామంలో కేబీజేఎన్ఎల్ ఎడమ కాలువలో పడి మంగళవారం ముగ్గురు గల్లంతయ్యారు. ఆశ్రయ కాలనీ సుడుగాడు సిద్ధసముదాయానికి చెందిన బసమ్మ కొణ్ణూరు (21), సంతోశ (16), రవి కొణ్ణూరు (15) అనే వారు నీటిలో కొట్టుకుపోయినట్లు గుర్తించారు. సంతోశ, రవి కాలువ వద్ద ఆడుకుంటూ కొట్టుకుపోతుండడంతో వారిని రక్షించేందుకు ప్రయత్నించిన బసమ్మ కూడా నీట మునిగి పోయింది. మృతదేహాల కోసం అగ్నిమాపకదళ సిబ్బంది గాలింపు తీవ్రం చేశారు. ముద్దేబిహాళ గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

కలబురగి, న్యూస్‌టుడే : ఫరతాబాద్ వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో భాగణ్ణ ఆడిన (31), శరణబసప్ప పూజారి (32) అనే వ్యక్తులు మరణించారు. వీరు వరుసగా జీవర్గి తాలూకా కల్లూరు, కొళకూరు గ్రామానికి చెందిన వారు. జీవర్గి నుంచి కలబురగికి బైకుపై వస్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పరు మంగళవారం ఉదయం ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. కలబురగి ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆరుగురికి జీవిత ఖైదు

కలబురగి, న్యూస్‌టుడే : పాత కక్షలకు దయానంద లాడంతి (26) అనే యువకుడ్ని 2022 జూన్ 24న హత్య చేసిన ఆరుగురికి జీవిత ఖైదు, తలా రూ. 10 వేల జరిమానా విధిస్తూ కలబురగి రెండో అదనపు జిల్లా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని సంబంధిత అధికారులు మంగళవారం వెల్లడించారు. సురేశ్, నీలకంఠ, కృష్ణ, సునీల, అంబిక, సంతోశ్ అనే వ్యక్తులను ముద్దాయిలుగా గుర్తించారు. కలబురగి శివార్లలో వాజ్‌పేయీ లేఅవుట్ వద్ద కాపుకాసి హత్య చేశారు. కలబురగి విశ్వవిద్యాలయం పోలీసు ఠాణాలో కేసు నమోదైంది. నేరం రుజువు కావడంతో శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

బుల్లెట్ కనిపిస్తే మాయం!

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : ఖరీదైన బుల్లెట్ బైకులనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న కుప్పుస్వామి (38) అనే నిందితుడ్ని అరెస్టు చేశామని ఆడుగోడి ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు. రూ. 1.07 కోట్ల విలువైన 42 రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలను జప్తు చేసుకున్నారు. తమిళనాడులోని తిరువణ్ణామలై జిల్లాకు చెందిన నిందితుడు బైకుల్ని దొంగిలించేందుకే బెంగళూరుకు వచ్చేవాడని నగర పోలీసుల కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ వెల్లడించారు. నగరం నుంచి తమిళనాడుకు వాటిని తీసుకువెళ్లి స్నేహితులు, బంధువులకు తక్కువ ధరకు విక్రయించేవాడు. ఆడుగోడి, హలసూరు గేట్, బ్యాటరాయనపుర, సిద్ధాపుర, బైయప్పనహళ్లి, బండేపాళ్య, కొడిగేహళ్లి, మైకోలేఅవుట్, కేజీహళ్లి, మడివాళ తదితర ఠాణాల పరిధిలో ఈ బైకులను నిందితుడు దొంగిలించాడని ప్రాథమిక విచారణలో గుర్తించామని ఆగ్నేయ విభాగం డీసీపీ సారా ఫాతిమా తెలిపారు.

నిందితుడు కుప్పుస్వామి

కారడవిలో కార్మికుడిని కడతేర్చిన ఏనుగు

మడికేరి, న్యూస్‌టుడే : విరాజపేట తాలూకా పాలిబెట్ట సమీపాన ఎమ్మెగుండి తోటలో పని చేస్తున్న హనుమంత (57) అనే కార్మికునిపై ఒక ఏనుగు సోమవారం సాయంత్రం దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యంలో కన్నుమూశాడు. హాసన సమీపంలోని రంగనాథపురకు చెందిన బాధితుడు గత మూడు దశాబ్దాలుగా స్థానిక కాఫీ తోటలో పని చేస్తూ అక్కడి లైన్ హౌస్‌లో ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం చిక్కమగళూరు జిల్లా కెరెకట్టె గ్రామంలో ఏనుగుదాడిలో ఇద్దరు మరణించారు. ఆ ఘటన మరచిపోకనే.. హనుమంత కన్నుమూశాడు. మైసూరు ప్రాంతంలో చిరుతలు, పులులు వెంటాడుతుంటే.. కొడగు, హాసన, చిక్కమగళూరు జిల్లాల్లో ఏనుగుల భయం ఎక్కువగా ఉంటోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సామాన్యుడి ఆశ.. నేరగాళ్లకదే శ్వాస

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : సుదర్శన్‌కు షేరు మార్కెట్‌లో మదుపు చేయడమంటే ఆసక్తి. ప్రతిసారీ చిన్న మొత్తాన్ని మదుపు చేసి, రోజులో రూ. 250 లాభం వస్తే ఆ షేర్లను విక్రయించేవాడు. ఇటీవల అతని సామాజిక మాధ్యమాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి, పలు బిజినెస్ ఛానెళ్లలో ఆర్థిక వేత్తల వీడియోలు కనిపిస్తున్నాయి.

'మీరు రూ. 22 వేలు చెల్లించి పేరు నమోదు చేసుకుంటే.. ప్రతి వారం కనీసం రూ. 56 వేలు సంపాదించవచ్చు. నెలకు రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు గడించవచ్చు. మీరు చెల్లించే రూ. 22 వేల ఫీజు కాదు.. పెట్టుబడి' అని వీడియోల్లో వారు చెబుతూ ఉండడంతో ఆసక్తి కొద్దీ రూ. 22 వేలు చెల్లించాడు. కృత్రిమ మేధస్సు తన పెట్టుబడిని వేర్వేరు షేర్లపై పెట్టుబడి పెడుతుందని సుదర్శన్ నమ్మి మోసపోయాడు.

✤ రోజుకో కొత్త రూపంలో, వేషంలో వచ్చి వంచించేవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. జనజాగృతి పెరుగుతున్న కొద్దీ వంచకులు అనుసరించే మార్గాలు కొత్తరూపంలోకి పరివర్తనం చెందుతున్నాయి. మనిషిలో ఉండే ఆశ, స్వార్థమే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడేందుకు కారణం అవుతోంది. ఈ రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల సైబర్ నేరాలకు సంబంధించిన కేసులు నమోదు కాగా.. భారతదేశపు సిలికాన్ వ్యాలీగా వ్యవహరించే బెంగళూరులోనే 7293 కేసులు (74.4 శాతం) నమోదయ్యాయి. కేసులు తక్కువ అవుతున్నాయని చెబుతున్నప్పటికీ.. గణాంకాలు పరిశీలిస్తే భయం పుడుతుంది. బెంగళూరు, మంగళూరు, హుబ్బళ్లి, మైసూరు నగరాల్లో ఈ తరహా కేసులు ఎక్కువ. ఇతర నగరాలు, పట్టణాల్లో ఓటీపీ, లింకులు తెలుసుకుని వంచకుల బారిన పడుతున్న వారు దండిగానే ఉన్నారు. హనీ ట్రాప్‌లో చిక్కుకున్న వారు మాత్రమే ఫిర్యాదు చేసేందుకు జంకుతూ వెనకడుగు వేస్తున్నారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారి సంఖ్య కొండ వీటి చాంతాడంత ఉంటోంది. ఓటీపీ, క్యూఆర్ కోడ్, లింకులు పంపి వంచించే కాలాన్ని నేరగాళ్లు అధిగమించారు. కొత్త రకాలుగా వంచన విధానాలను అనుసరిస్తున్నారని సైబర్ ఠాణాకు చెందిన సీనియరు అధికారి ఒకరు చెప్పారు. వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచడం, ఫోన్, మెయిలుకు వచ్చే సందేశాలు, సమాచారానికి తక్షణమే స్పందించకపోవడమే నేరాల వలలో పడకుండా తప్పించుకునే మార్గమని ఆయన పేర్కొన్నారు.

✤ సైబర్ నేరగాళ్ల ఆటకట్టించేందుకు ప్రత్యేకించిన సహాయవాణి సంఖ్య: 1930

నిండా ముంచిన యాప్

● రూ.1.29 కోట్లు మాయం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : 'క్వాక్ క్వాక్' అనే డేటింగ్ యాప్‌లో తాను మేఘనా రెడ్డిని అంటూ పరిచయమైన వ్యక్తి మాటల్ని నమ్మి సి. జగదీశ్ (42) అనే వ్యక్తి రూ. 1.29 కోట్లు పోగొట్టుకున్నాడు. షేరు మార్కెట్‌లో పెట్టుబడి పెడితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని చెప్పడంతో నవంబరు 5, 6వ తేదీల్లో ఆమె సూచించిన వేర్వేరు బ్యాంకు ఖాతాలకు రూ. 1,29,33,253ను పంపించారు. ఆ తర్వాత తన ఫోన్ కాల్స్‌కు మేఘనా రెడ్డి స్పందించకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

గోడకూలి కడతేరిన కార్మికుడు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : రాజకీయ నాయకుడు కేజీఎఫ్ బాబుకు చెందిన స్థలంలో ప్రహరీ నిర్మిస్తున్న సమయంలో గోడ కూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకుని విష్ణునాగ్ అనే కార్మికుడు మరణించాడు. హుసేన్ అనే కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. విష్ణునాగ్ ఒడిశాకు చెందిన కార్మికుడు. గోడ పక్కనే పెద్ద గుంత ఉండడం, శిథిలాలు, మట్టి మీద పడడంతో అతన్ని బయటకు తీసేలోగా మరణించాడు. హెబ్బగోడి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దళ్ నాయకునిపై దాడి

దావణగెరె, న్యూస్‌టుడే : టిప్పు జయంతిలో పాల్గొన్న జనతాదళ్ నాయకుడు, సామాజిక కార్యకర్త టి. అస్గర్‌పై కొందరు ఆగంతకులు దాడి చేసి పరారయ్యారు. బాషానగర ఐదో అడ్డరోడ్డు వద్ద వెళుతున్న సమయంలో ఒక్కసారిగా చుట్టుముట్టి మారణాయుధాలతో దాడి చేశారు. ఖాలిద్ పహిల్వాన్, ఆయన అనుచరులే తనపై దాడి చేశారని బాధితుడు ఆరోపించారు. స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన చికిత్స కోసం దావణగెరె జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు.

'అది.. మద్యం కాదు'

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహార కారాగారంలో మద్యం పార్టీ చేసుకున్నారని వచ్చిన వీడియోలో వాస్తవం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసుల్లో మాత్రం పోసి, దాన్నే మద్యంగా ప్రతిబింబించారని గుర్తించారు. దాన్ని వీడియో తీసేందుకు చరవాణులు ఎలా లోపలకు వెళ్లాయనే అంశంపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు.

ప్రమాదకరంగా.. సెల్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : వాహనం నడుపుతూ చరవాణి నడపడం నేరమని పదే పదే ప్రచారం చేస్తున్నా ఆటో, క్యాబ్ డ్రైవర్లు మాత్రం తీరు మార్చుకోవడం లేదు. గత పది నెలల్లో 38 వేల మంది వాహనదారులు చరవాణిలో మాట్లాడుతూ సీసీ కెమెరాలకు దొరికిపోయారు.

'హెచ్‌ఐవీ'పై ఐఐఎస్‌సీ కీలక అధ్యయనం

ప్రజలను భయపెడుతున్న హెచ్ఐవీ.. నివారణకు ఉపకరించే ఓ అధ్యయనమిదీ. దాని వేరియంట్ల గుర్తింపుతో చికిత్స సులువని నిపుణులు భావిస్తున్నారు.

ఈనాడు, బెంగళూరు : శరీరంలోని రోగ నిరోధక శక్తినే లక్ష్యంగా చేసుకుని దాడి చేసే హెచ్ఐవీ నియంత్రణకు వాటి ఉపరకాల వైవిధ్యత సవాలుగా మారుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ఖండాలు, ఆయా వ్యక్తుల జన్యు నిర్మాణాలకు అనుగుణంగా వైరస్ ఉపరకాలుగా విస్తరిస్తుంది. ఈ వైవిధ్యతను గుర్తించటంలో ఎదురయ్యే సంక్లిష్టత.. టీకాలు, ఔషధాల తయారీలోనూ సవాళ్లు విసురుతుంటుంది. ఇందుకు పరిష్కారంగా బెంగళూరులోని భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్‌సీ) కంప్యూటేషన్ బయో కెమిస్ట్రీ శాస్త్రవేత్తలు కీలక అధ్యయనాన్ని చేపట్టారు. హెచ్ఐవీ వైరస్‌పై కప్పి ఉంచే దట్టమైన గ్లైకాన్ (చక్కెర అణువులు) పొర రోగ నిరోధక శక్తికి కేంద్రమైన సీడీ4, టీ కణాల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా ఉండే ఈ వైరస్ గ్లైకాన్ రక్షణ వ్యవస్థను ఛేదించేందుకు యాంటీబాడీస్ (బీఎన్ఏబీఎస్) థెరపీ, టీకాలు తయారు చేసినా వైవిధ్యత కారణంగా అన్ని వైరస్‌లను నియంత్రించలేకపోతున్నారు. ఐఐఎస్‌సీ బృందం విజువల్ మాలిక్యులర్ డైనమిక్స్ సిమ్యులేషన్ ద్వారా అత్యంత ప్రమాదకారిగా పరిగణించే ఆరు రకాల హెచ్ఐవీ వైరస్ రకాలు, వాటి ప్రవర్తనను మోడలింగ్ చేశారు. ఈ రకాలను వివిధ రంగుల్లో గుర్తించిన ఐఐఎస్‌సీ బృందం అందుకు తగిన యాంటీబాడీలు, టీకాలు, థెరపీలను తయారు చేసే అవకాశాన్ని విస్తృతం చేసింది. మృణాల్ అరంధర, యోగేంద్ర కుమార్, నరేంద్ర దీక్షిత్, ప్రబల్ మైటీ తదితర శాస్త్రవేత్తలతో కూడిన ఈ బృందం తాము చేపట్టిన అధ్యయనం హెచ్ఐవీ నియంత్రణలో కీలక మలుపుగా నిపుణులు ప్రకటించారు.



వివిధ శరీరాల్లో కొత్త సాంకేతికతతో గుర్తించిన వైరస్ పొరల రూపాల్లో కొన్ని ఇవీ..

యువతకే ఈసారి విస్తరి

● రాహుల్‌తో చర్చించాకే నిర్ణయం: సిద్ధు

మైసూరు, న్యూస్‌టుడే : బిహారు ఎన్నికలు పూర్తయ్యాక కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ సమయం ఇస్తే.. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు సంబంధించి ఆయనతో చర్చిస్తానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయిన నేపథ్యంలో కొందరు పాతవారి స్థానంలో యువ నాయకులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మైసూరులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. ఒక వేళ సమయం ఇవ్వకపోతే, మంత్రివర్గ విస్తరణ ఉండదని స్పష్టం చేశారు. ఈ నెల 15న మరో నేత కపిల్ సిబల్‌తో వేర్వేరు అంశాలపై చర్చించేందుకు దిల్లీకి వెళుతున్నానని, అదే రోజు రాత్రికి బెంగళూరుకు తిరిగి వస్తానన్నారు. తాలూకా స్థాయిలో పని చేస్తున్న అధికారులు తమకు కేటాయించిన చోటే ఉండాలని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మైసూరును తీర్చిదిద్దాలని అధికారులకు సూచించానని చెప్పారు. ఎన్నికల సమయంలో దిల్లీలో బాంబు పేలుడు ఘటనకు కేంద్రం బాధ్యత వహించాలని సూచించారు. నిఘా వర్గాల నిర్లక్ష్యమే ఇటువంటి ఘటనలకు కారణమవుతుందని చెప్పారు. పలు నేరాలు పోలీసులకు తెలియకుండా జరగవన్నారు. మత ఘర్షణలను ఆదిలోనే తుంచివేయాలని అధికారులను ఆదేశించానని చెప్పారు.

మంత్రులు, నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

లోకాయుక్త విస్తృత దాడులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికారలో టీవీసీసీ కార్యాలయంపై లోకాయుక్త అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. రాజరాజేశ్వరినగర నియోజకవర్గం పరిధిలో పనులే చేయకుండా, కొన్ని చోట్ల నాసిరకంగా ముగించి 126 దస్త్రాలను దాఖలు చేసి, బిల్లులు మంజూరు చేయించుకున్నట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా దాడులు నిర్వహించారు. లోకాయుక్త ఇన్‌స్పెక్టర్ గోవిందరాజు నేతృత్వంలోని ఐదుగురు అధికారులు దాడుల్లో పాల్గొని, కొన్ని దస్త్రాలను జప్తు చేసుకున్నారు. లోకాయుక్త అధికారులు కోరిన సమాచారాన్ని తమ సిబ్బంది ఇస్తున్నారని జీబీఏ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు.

సిద్ధు వ్యాఖ్యలపై అశోక్ రుసరుస



మైసూరు, న్యూస్‌టుడే : భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే భారతదేశం ఎప్పటికీ హిందూదేశం కాబోదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. పలు భాషలు, కళలు, సంస్కృతి, ధర్మాలు, కులాలు ఉన్న ఈ దేశం ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిందన్నారు. మైసూరులో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అఖండ భారత్, హిందూ దేశం పేరిట సంఘ పరివార్ పలు సంవత్సరాలుగా ప్రతిపాదిస్తూ వస్తున్నట్లు చెప్పారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలను విపక్ష నేత ఆర్ అశోక్ తప్పుపట్టారు. హిందూ అనేది ఒక ధర్మం కాదని, ఒక జీవన విధానమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు నిరాశావాదులని, అయోధ్యలో రామమందిరం నిర్మించడం సాధ్యం కాదని, జమ్ము కశ్మీరులో 370 అధికరణ రద్దు సాధ్యం కాదన్న విషయాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.

మరుగుదొడ్లో పేలుడు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బన్నేరుఘట్ట సమీపంలోని బీఎస్ బంగీపుర పాఠశాల మరుగుదొడ్లో మంగళవారం ఉదయం పేలుడు సంభవించింది. బాంబు పేలిందని విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కొంత సమయం అనంతరం అక్కడికి వెళ్లి చూడగా, ఆకతాయిలు, బాణసంచా అక్కడ ఉంచి పేల్చి పరారయ్యారని గుర్తించారు. బన్నేరుఘట్ట ఠాణా పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను జప్తు చేసుకుని నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

అగ్నివీర్ సేన ర్యాలీలో లోటుపాట్లు రానీయొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న డీసీ నాగేంద్రప్రసాద్, చిత్రంలో జిల్లా స్థాయి అధికారులు, ఆర్మీ అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: అగ్నివీర్ సేన నియామక ర్యాలీని విజయవంతం చేయడానికి వివిధశాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ సూచించారు. నూతన జిల్లా పాలనాధికారి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అగ్నివీర్ సేన ర్యాలీ నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ మన దేశసైన్యంలో చేరాలనుకునే యువత ఎంపిక ప్రక్రియ మన జిల్లాలో జరుగుతోంది. ఇది జిల్లాకు గర్వకారణమన్నారు. అధికారులు ఆసక్తితో పనిచేయాలన్నారు. వివిధ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి నవంబరు 13 నుంచి 18 వరకు కొనసాగే ర్యాలీలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు. క్రీడామైదానానికి చేరుకునేలా రైల్వేస్టేషన్, బస్సు ప్రాంగణం నుంచి బస్సు సర్వీసులు ఉండేలా చూడాలన్నారు. వేర్వేరు ప్రాంతాల నుంచి అభ్యర్థులు వస్తున్న నేపథ్యంలో నగరంలోని వాల్మీకి భవనం, డా.బాబు జగ్జీవన్‌రామ్ భవనం, జిల్లా క్రీడామైదానం, ప్రభుత్వ అతిథి గృహం, నగర పాలికె వ్యాప్తిలో విశ్రాంత భవనాలు సమకూర్చాలన్నారు. ఆహార ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా క్రీడామైదానంలో జరిగే ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు అక్కడే

13 నుంచి 18 వరకు ఎంపికలు

అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని డీసీ సూచించారు.

ర్యాలీకి చురుగ్గా ఏర్పాట్లు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా క్రీడామైదానంలో ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే అగ్నివీర్ సేన ర్యాలీ ఏర్పాట్లను జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, ఎస్పీ డా.శోభారాణి, ఏడీసీ మహమ్మద్ ఝుబేర, కమిషనర్ మంజునాథ్, డీహెచ్‌వో డాక్టర్ యల్లా రమేష్‌బాబు, ఆర్మీ అధికారులు, క్రీడాశాఖాధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి అగ్నివీర్ సేన ర్యాలీలో ఎక్కువ మంది అభ్యర్థులు పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వివిధశాఖాధికారులకు సూచించారు. తాగునీటి వ్యవస్థ, భోజనం, అల్పాహారం తదితర వాటిని సమకూర్చాలని ఆదేశించారు. నిత్యం 800మందికిపైగా అభ్యర్థులు పాల్గొనే అవకాశాలు ఉండగా క్రీడామైదానంలోని అభ్యర్థులు విశ్రాంత తీసుకోవడానికి ఉన్న వసతి గృహాలను పరిశీలించారు. మరుగుదొడ్లు, స్నానపు గదులను శుభ్రంగా ఉంచాలన్నారు.

ప్రణాళికాబద్ధంగా..

నియామక ర్యాలీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి జిల్లా క్రీడామైదానం, వసతి గృహాలు, చుట్టుపక్కల ప్రదేశాల్లో సీసీ కెమేరాలు ఉండేలా చూడాలని డీసీ ఆదేశించారు. మైదానం చుట్టూ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలి. ర్యాలీ జరిగే రోజుల్లో స్టేడియం, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి. బి.ఎస్.ఎన్.ఎల్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ పాటు వైఫై, లాన్ కనెక్షన్ ఉండే ఉండాలి. సాంకేతిక నిపుణులు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎస్పీ డా.శోభారాణి, ఏడీసీ మహమ్మద్ ఝుబేర, కమిషనర్ మంజునాథ, డీఎంఎఫ్ అధికారి లోకేష్, డా.యల్లా రమేష్‌బాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న డీసీ నాగేంద్రప్రసాద్, ఎస్పీ డా.శోభారాణి, ఏడీసీ మహమ్మద్ ఝుభేర, కమిషనర్ మంజునాథ్, డీహెచ్‌వో డాక్టర్ యల్లా రమేష్‌బాబు, ఆర్మీ అధికారులు

అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా సింథటిక్ ట్రాక్‌కు ఇరువైపులా బారికేడ్ల ఏర్పాటు

'విశ్వ' కబడ్డీ జట్టులో ధనలక్ష్మి

ధనలక్ష్మి పూజారి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 15న ప్రారంభం కానున్న కబడ్డీ మహిళల విభాగం ప్రపంచకప్ పోటీల్లో తలపడే భారత జట్టు సభ్యురాలిగా దక్షిణ కన్నడ జిల్లా సూరత్కల్‌కు చెందిన క్రీడాకారిణి ధనలక్ష్మి పూజారి ఎంపికైంది. దక్షిణ భారతం నుంచి జాతీయ జట్టులో చోటుదక్కించుకున్న ఏకైక క్రీడాకారిణి ఆమె ఒక్కరే కావడం ప్రస్తావనార్హం. ఆళ్వాస్ స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన ఆమె ఆల్‌రౌండర్‌గా రాణిస్తోందని ఆళ్వాస్ శిక్షణ ప్రతిష్ఠాన అధ్యక్షుడు డాక్టర్ ఎం.మోహన్‌ఆళ్వా వెల్లడించారు. ఆళ్వాస్ క్రీడా దత్తత పథకంలో ఉచితంగా డిగ్రీ, స్నాతకోత్తర విద్య ఆమె పూర్తి చేసినట్లు వివరించారు. జాతీయ జూనియర్, సీనియర్ నేషనల్స్, ఫెడరేషన్ కప్ పోటీల్లో 12 సార్లు కర్ణాటక తరఫున ఆమె చక్కగా రాణించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం గుజరాత్‌లోని గాంధీనగరలో క్రీడా ప్రాధికార కేంద్రంలో తుది శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. కర్ణాటక అమెచ్యూర్ కబడ్డీ సంఘం, దక్షిణ కన్నడ జిల్లా కబడ్డీ సంఘాలు ధనలక్ష్మికి పూర్తి సహకారం అందించిన విషయాన్ని ప్రస్తావించారు.

ఇద్దరు వంచకుల ఆటకట్టు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : తాము పని చేస్తున్న నగల దుకాణాల యజమానుల విశ్వాసాన్ని పొంది, ఆభరణాలను విక్రయించుకుని వస్తామని వంచనలకు పాల్పడుతున్న తౌఫిక్ పాషా (25), షేక్ గౌస్ బాషా (23) అనే యువకులను అరెస్టు చేసినట్లు హలసూరు గేట్ ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు. నిందితుల నుంచి 1.300 కిలోల బరువున్న బంగారు బిస్కెట్లు, ముద్దలను జప్తు చేసుకున్నారు. వీటి విలువ రూ.1.60 కోట్లుగా అంచనా వేశారు. తౌఫిక్ వృత్తిరీత్యా బైకు మెకానిక్. అతనిపై నాలుగు వేర్వేరు కేసులు ఉన్నాయి.

కేసీసీఐ జిల్లా సమన్వయ సమితి చైర్మన్‌గా యశవంత్‌రాజ్ నాగిరెడ్డి

యశవంతరాజ్ నాగిరెడ్డి

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక వాణిజ్యోద్యమ సంస్థ జిల్లా సమన్వయ సమితి (కె.సి.సి.ఐ) చైర్మన్‌గా బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమ మండలి మాజీ అధ్యక్షుడు యశవంతరాజ్ నాగిరెడ్డిని ఎంపిక చేసినట్లు సమితి గౌరవ కార్యదర్శి ఉదయ రేవణకర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను బీడీసీసీఐ అధ్యక్షుడు అవ్వారు మంజునాథ, కార్యదర్శి కె.సి.సురేష్‌బాబు తదితర సభ్యులు అభినందించారు.

బాలల సంరక్షణకు ఆసరె

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే: చట్టపరంగా చిన్నారులను దత్తత ఇచ్చేందుకు, బాలల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు జిల్లా బాలల సంరక్షణ విభాగం 'ఆసరె' కార్యక్రమాన్ని బెంగళూరులో ప్రారంభించింది. దత్తతకు సంబంధించి నెల పాటు వివిధ రకాలుగా జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కేఆర్‌పురంలోని డీసీపీయూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆసరె గోడ పత్రికను ప్రాజెక్ట్ డైరెక్టర్ హలీమా, తహసీల్దార్ బీసీ రాజీవ్, వైట్‌ఫీల్డ్ విభాగం ఏసీపీ రీనా సువర్ణ, ట్రాఫిక్ డివిజన్ అధికారి వీవీఎల్ రమేశ్ తదితరులు సంయుక్తంగా ప్రారంభించారు. ఇల్లు విడిచి వచ్చిన బాలలు, అక్రమ రవాణాకు పాల్పడిన వారి చెర నుంచి విడిపించిన బాలలను తాము వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనాథ బాలల సంరక్షణను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో చేపడుతున్న తాము బిడ్డలను చట్టబద్ధతతో దత్తత ఇచ్చేందుకు ఆసరెను ఏర్పాటు చేశామని హలీమా తెలిపారు. సంస్థ చేపట్టే కార్యక్రమాలను స్థానికంగా తెలియజేందుకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. మానవ అక్రమ రవాణా, చట్టబద్ధత లేకుండా బిడ్డలను దత్తత తీసుకోవడం తదితరాలు నేరమని ఆమె వివరించారు..

గోడపత్రికను ప్రదర్శిస్తున్న అధికారులు

రెండో పంటకు నీరివ్వాలని నిరసన

బళ్లారి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి వివిధ కాలువలకు రెండో పంటకు సాగునీటిని విడుదల చేయాలని అఖిల భారత రైతు కృషి కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డీసీ కార్యాలయంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ బళ్లారి, విజయనగర, రాయచూరు, కొప్పళ జిల్లాల రైతులు రెండో పంటపై ఆధారపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రెండో పంటకు నీటిని విడుదల చేయడంలేదని ఆరోపించారు. నీటిపారుదల సలహా సమితి సమావేశంలో వర్గించిన రెండో పంటకు నీటిని విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు గోవింద్, జిల్లా కార్యదర్శి గుర్లి రాజ, సభ్యులు హొన్నూరప్ప, మారెప్ప, బసవరాజ్, రుద్రప్ప పాల్గొన్నారు.

డీసీ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న సంఘటన అధ్యక్షుడు సభ్యులు

ఆటో ఆసామి

ఉచిత సేవల స్ఫూర్తి ప్రదాత

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: ఆపదలో ఆదుకున్న వారిని దేవుడంటాం. అవసరార్థులకు ఈ ఆటోవాలా అచ్చంగా అలాగే కనిపిస్తున్నారు. వివిధ వర్గాల ఆటో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన బెంగళూరు వాసి మణివేల్ తనవంతు సేవలందిస్తున్నారు. తన ఆటోలో ప్రయాణించే విద్యార్థినులు, ఉద్యోగినులు నెలసరి వేళ ఇబ్బందిపడకుండా ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్స్ అందుబాటులో ఉంచారు. ఆటోలో ప్రయాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ట్రాఫిక్‌లో ఇరుక్కుంటే గమ్యస్థానం చేరుకొనే లోపు పనిచేసుకోవడానికి ఉచితంగా వైఫై సదుపాయం కల్పించారు. తాగునీరు, దారి మధ్యన బోరు కొడితే చదువుకోవడానికి వివిధ భాషల పుస్తకాలూ ఆటోలో అందుబాటులో ఉంటాయి. వివిధ భాషల ప్రయాణికుల కోసం కన్నడ, ఆంగ్ల, హిందీ, తెలుగు, తమిళం, మలయాలం పుస్తకాలు ఏర్పాటు చేయడం విశేషం. గర్భిణులు, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న డయాలసిస్ రోగులకు 10 కిలోమీటర్ల లోపు దూరంలోని ఆసుపత్రులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఆయన ఆటోలో అన్ని కీలక భాషల పుస్తకాలను అందుబాటులో ఉంచారు.

- తమిళనాడు కల్లకురిచికి చెందిన మణివేల్ తన నాల్గో ఏటనే తల్లిదండ్రులను పోగొట్టుకొని అనాథగా పెరిగారు.
- ఉపాధి కోసం బెంగళూరుకు వచ్చిన ఆయన 2019లో సొంత ఆటోను కొనుగోలు చేశారు. తన ఆటో ప్రయాణికులు గమ్యం చేరాక సంతోషంగా దిగివెళ్లడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. తన సేవలతో మణివేలు ఇతర ఆటో చోదకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

తనకు ఆధారమైన ఆటోతో మణివేల్

డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం వద్ద ప్రాధేయపడి మస్కి నియోజకవర్గం తుర్విహాళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయించా..దీనిని క్షేత్రం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మస్కి శాసనసభ్యుడు ఆర్.బసనగౌడ ప్రజలకు విన్నవించారు. ఆయన మంగళవారం తుర్విహాళలోని పీహెచ్‌సీ, అందులోని డయాలసిస్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడున్న వైద్యులు జీవనజ్యోతి, దీపిక, విరుపాక్షప్ప, అంబిక ఎమ్మెల్యేకు ఆసుపత్రి పనితీరును వివరించారు. మస్కి నియోజకవర్గంలోని 36 గ్రామాలు 14 హట్టి గ్రామాల ప్రజల్లో మూత్రపిండాల సమస్యను ఎదుర్కొనే రోగులు తుర్విహాళలోనే వైద్య సదుపాయం పొందుతారన్నారు. తాలూకా వైద్యాధికారి అయ్యనగౌడ, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు బాపూగౌడ దేవరమని తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఎమ్మెల్సీ సి.టి.రవిపై ఫిర్యాదు

బళ్లారి, న్యూస్‌టుడే: సవితా సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి.టి. రవిపై బళ్లారి గ్రామాంతర జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు మల్లికార్జున నేతృత్వంలో మంగళవారం కురుగోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సి.టి.రవి ఉన్నత పదవిలో ఉంటూ...ఓ ప్రైవేటు కార్యక్రమంలో సవితా సముదాయం ప్రజలు నిషేధించిన పదాన్ని ఉపయోగించి అవమాన పరిచారని తెలిపారు. తమ సముదాయానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరినా చెప్పకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నాయకులు గణేష్‌కుమార్, పడపద మంజునాథ, గొల్లర వెంకటేశ్, వీరేశ్, గంగాధర, నాగరాజ పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న బళ్లారి గ్రామాంతర జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు మల్లికార్జున తదితరులు

తండ్రిని హతమార్చిన తనయుడు

హొసపేటె, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో తనయుడు తండ్రిని హత్య చేసిన ఘటన హగరిబొమ్మనహళ్లి తాలూకా మాల్వీలో జరిగింది. విజయనగర ఎస్పీ జాహ్నవి మంగళవారం తెలిపిన ఘటనా వివరాలు ఇలా.. రైతు శివలింగప్ప(65)కి ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడైన శంక్రప్పతో ఉంటున్నాడు. కుటుంబ నిర్వహణకు చేసిన అప్పు తీర్చే విషయమై ఇటీవల తండ్రి కొడుకుల నడుమ పలుసార్లు వాగ్వాదాలు జరిగాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రికూడా ఇద్దరి నడుమ వాగ్వాదం జరిగి శివలింగప్పను కొడుకు శంక్రప్ప బలంగా గెంటేయగా, అదుపుతప్పి పక్కనే ఉన్న విసరరాయిపై పడ్డాడు. అదే కోపంతో విసరరాయిని ఎత్తి తండ్రి తలపై బాదడంతో శివలింగప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

మల్లేశ్వర ఆలయంలో దీపోత్సవం

మల్లేశ్వర స్వామికి విశేష అలంకరణ

దర్శనమిస్తున్న పార్వతిదేవి

దీపాలను వెలిగిస్తున్న భక్తులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే కోటె మల్లేశ్వర దేవస్థానంలో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవం నిర్వహించారు. కార్తికమాసం సందర్భంగా కోటె మల్లేశ్వర స్వామికి, పార్వతి దేవికి విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తరలివచ్చిన భక్తులు మట్టి ప్రమిదల్లో 1001, 516, 301 ఒత్తులతో కొబ్బరి నూనె, ఆవు నెయ్యితో దీపాలను వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు. భజన మండలి ఆధ్వర్యంలో భజన నిర్వహించారు.

మహిళల కార్తిక వన భోజనాలు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి కాకతీయ నగర్‌లోని గౌసంద్ర మారెమ్మ ఆలయం వద్ద మంగళవారం మహిళల కార్తిక వన భోజనాలు జరిగాయి. ఉదయం తులసీ పూజ అనంతరం మారెమ్మ దేవికి అభిషేకం నిర్వహించి అలంకరించారు. మధ్యాహ్నం వన భోజనాలు జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గౌసంద్ర మారెమ్మ

శిష్యవేతనం విడుదలకు డిమాండ్



డీసీ కార్యాలయం ఆవరణలో నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు, గిరిజన సముదాయ సంఘం సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులకు 2022-23, 2023-24, 2024-25 ఏడాదుల్లో ప్రోత్సాహధనం, శిష్యవేతనం విడుదల చేయాలని కోరుతూ అఖండ కర్ణాటక వాల్మీకి నాయక ఒక్కూట, జిల్లా వాల్మీకి నాయక విద్యాభివృద్ధి సంఘం, విద్యార్థుల సంఘం నేతృత్వంలో మంగళవారం డీసీ కార్యాలయంలో నిరసనకు దిగారు. అనంతరం డీసీ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఆర్థిక, సామాజికంగా వెనుకబడ్డారు. వారి విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రోత్సాహధనం, శిష్యవేతనం విడుదల చేస్తోంది. మూడేళ్లుగా సాయం విడుదల చేయకపోవడంతో పలువురు విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఎస్టీ సముదాయం సభ్యులు జయరాం, ముదిమల్లయ్య, జనార్దన్ నాయక్ పాల్గొన్నారు.

EENADU Classifieds
JOBS
Experienced South Indian Cook is Required for a Hotel/Restaurant in Raipur, Chhattisgarh to make tiffins, Coffee, tea etc. Good salary. Free accommodation, food and free educations for their children will be provided. Con: 9425296305, 9329027580.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

16న కమ్మసంఘం కార్తిక వనభోజనం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తిక వనభోజన వేడుక నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కమ్మ సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష, ఇతర పాలక మండలి సభ్యులు మంగళవారం వెల్లడించారు. సంప్రదాయం ప్రకారం కార్తిక మాసంలో వనభోజన వేడుకలు ఆచరిస్తూనే సింధనూరులో ఏటా ఈ వేడుకలో ఇతర కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అధ్యక్షుడు శ్రీహర్ష చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 'ధర్మ రక్షక, సాధక రత్న, సేవారత్న-2025 అనే మూడు పురస్కారాలు సమాజంలో ఉన్నత వ్యక్తులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కమ్మసమాజానికి, తెలుగుదనానికి వన్నె తెచ్చే ప్రముఖ వ్యక్తులకు వేదికపై ఈ పురస్కారాలు అందించనున్నట్లు వివరించారు. 16న ఈజే.హొసళ్లిక్యాంపులోని శ్రీయలమంచలి వాసుదేవరావు కమ్మవారి కల్యాణ మండపం వేదికగా ఈ వనభోజన వేడుక ఉదయం శ్రీరమాసత్యనారాయణస్వామి వ్రతకల్పంతో కార్యక్రమాలు ఆరంభమవుతాయని, అనంతరం వివిధ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సభా కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సంఘం పాలకమండలి సభ్యులు ఉత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు.

వనభోజన వేడుకల ఆహ్వాన పత్రికలు విడుదల చేస్తున్న సింధనూరు కమ్మవారి సంఘం పాలకమండలి

పేదలకు ఉచిత న్యాయ సహాయం

చట్టాలపై అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.విజయ్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: జిల్లా ఉచిత న్యాయ సలహా ప్రాధికార సంస్థ ద్వారా పేదలు, శోషిత వర్గాల ప్రజలకు ఉచితన్యాయ సలహా, సహాయం అందిస్తామని ప్రాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.విజయ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టులో నిర్వహించిన వివిధ చట్టాలపై అవగాహన సదస్సును ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో పోక్సో, బాల్య వివాహాలు, బాల గర్భిణులు, ఇతర సామాజిక సమస్యలపై 300కుపైగా జనజాగృతి కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రోణ్ వాసుదేవ్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలోనూ న్యాయమూర్తులు తమ తీర్పులను కన్నడ భాషలో ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు. సరళమైన అమ్మభాషను ఉపయోగించి తీర్పులను ప్రకటిస్తే సామాన్యులూ వాటిని అర్థం చేసుకోవచ్చన్నారు. న్యాయమూర్తులు వీరణ్ణ, గంగాధర్, మమత, చైత్ర, ఉజ్వల, రశ్మి, పూజా, నిఖిత, సహనా జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మహేశ్వరప్ప, ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ, ప్రధాన కార్యదర్శి జగదీశ్ పాల్గొన్నారు.

హాజరైన జూనియర్ న్యాయవాదులు, న్యాయ విద్య విద్యార్థులు

పోటాపోటీగా తాలూకా స్థాయి అథ్లెటిక్స్

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి క్రీడలపై ఆసక్తి పెంచుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని జిల్లా విద్యాశాఖ వ్యాయామ విభాగం అధికారి కోట్రేష్ సూచించారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, విద్యాశాఖ సంయుక్తంగా మంగళవారం స్థానిక జిల్లా క్రీడామైదానంలో జిల్లా స్థాయి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థుల గౌరవవందనం స్వీకరించి, ధ్వజారోహణ, పావురాలను ఎగురవేసి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడామనోభావంతో పాల్గొనాలన్నారు. అనంతరం 100, 600 మీటర్ల పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. జిల్లా, తాలూకా స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లాంగ్‌జంప్‌లో పోటీ పడుతున్న బాలురు

షాట్‌పుట్‌లో బాలిక

100 మీటర్ల పరుగులో బాలికలు

చెయ్యి విరిగినా..లాంగ్ జంప్‌తో ప్రథమ స్థానంలో నిలిచిన రాము

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

నగరి విజయనగరలో అప్రమత్తం

హరపనహళ్లి పట్టణంలోని ఓ లాడ్జిలో బసచేసిన వారి వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై మీనాక్షి

హొసపేటె, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో సోమవారం జరిగిన భారీ పేలుడు ఘటన నేపథ్యంలో విజయనగర జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. తుంగభద్ర జలాశయం, హంపీ పర్యాటక ప్రాంతాలకు అదనపు భద్రత పెంచారు. పోలీస్ గస్తీ వాహనాలు ఆ ప్రాంతాలపై నిఘా పెట్టాయి. బస్టాండు, రైల్వేస్టేషన్‌లలో ముమ్మరంగా తనిఖీలు, శోధనలు జరుగుతున్నాయి. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు మోహరించి వచ్చి, వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అన్ని తాలూకా కేంద్రాల్లో ఉన్న లాడ్జిలు, రిసార్టుల్లో బసచేసినవారి వివరాలను తెలుసుకుంటున్నారు.

రూ.49.96 లక్షలతో పశువుల ఆసుపత్రి నిర్మాణం

పశువుల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న శాసనసభ్యుడు బి.ఎం.నాగరాజు

సిరుగుప్ప: పట్టణంలోని పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో రూ.49.96 లక్షలతో చేపట్టిన ఆసుపత్రి భవన నిర్మాణానికి మంగళవారం శాసనసభ్యుడు బి.ఎం.నాగరాజు భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వ యంత్రాంగం, పశు పరిపాలన, పశు వైద్యసేవా శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో ఆర్.ఐ.డి.ఎఫ్. నిధులతో భవనాన్ని నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణంలో నాణ్యతను పాటించాలని గుత్తేదారుకు సూచించారు. సంబంధిత శాఖ ఇంజినీర్లు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పశు పాలన జిల్లా నిర్దేశకుడు డా.సదాశివ ఉప్పార, పశు వైద్యాధికారి గంగాధర, ఇతర పశు వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఇస్తారా.. నీళ్లొదిలేస్తారా..!

● రెండో పంటపై..రెట్టించిన ఆశలు ● 14న నీటిపారుదల సమావేశం

వ్యవసాయ శాఖ జేడీ కార్యాలయం

బళ్లారి, న్యూస్‌టుడే: తుంగభద్ర ఆయకట్టుకు రెండో పంట రబీకి నీటి విడుదల చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచుతున్నారు. మరోవైపు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కరూరు గ్రామం నుంచి తుంగభద్ర జలాశయానికి రైతులు పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ నెల 14న తుంగభద్ర జలాశయం నీటి పారుదల సలహా సమావేశం నిర్వహిస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో తుంగభద్ర జలాశయంలో రెండో పంట రబీకి అనుకున్న స్థాయిలో నీటి నిల్వ లేదు. ఉన్న నీటిని విడుదల చేయడానికి అధికారులు సిద్ధమైతే ఏ పంటలను సాగు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందనేది రైతులు నిర్ణయించుకుంటారు. చిరుధాన్యాలు, జొన్న, సెనగ, వేరుసెనగ తదితర పంటలు సాగు చేస్తే ఎలా ఉంటుందనే విషయంపై వారు చర్చించుకుంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రెండో పంటకు ఎంత నీరు అవసరం. తాగునీటికి ఎంత నీటిని జలాశయంలో నిల్వ చేసుకోవాలనే వివరాలను అధికారుల నుంచి సేకరించారు. రైతులు ఒత్తిడి చేస్తే జలాశయంలో ఎంత నీరు ఉంటే అంతా విడుదల చేసి చేతులు దులుపుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నీరు తక్కువ వస్తే రైతులే నష్టపోతారు. చిరుధాన్యాలు, జొన్న, పప్పుసెనగ, వేరుసెనగ పంటలు సాగు చేస్తే పంట మార్పిడి చేసినట్లు అవుతుంది. తక్కువ నీరు, స్వల్ప ఖర్చుతో అధిక దిగుబడి సాధించడానికి అనుకూలంగా ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల వారీగా అవగాహన కల్పిస్తున్నారు. నీటి పారుదల సలహా సమితి నీటి సరఫరా కష్టమని, ఉన్న నీటికి ఏ పంటలు పండించాలో రైతులపైనే వదిలేసే అవకాశం ఉంది. మిరప, వరి వంటి పంటలు కాకుండా సెమీ ఇరిగేటెడ్ పంటలు, తృణధాన్యాలు వంటివి సాగు చేసుకుంటే అనుకూలంగా ఉంటుందని అధికారులు తెలియజేస్తున్నారు.

అందరితో చర్చించాక తుది నిర్ణయం

ఈ నెల 14న తుంగభద్ర జలాశయం నీటిపారుదల సలహా సమితి సమావేశం నిర్వహించనున్నారు. నీటిని విడుదల చేయడం ప్రయోజనకరం, నీటిని వదలకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో రైతులు తగిన నిర్ణయాలు తీసుకొని అనుగుణంగా పంటలు వేసుకోవాలి. తృణధాన్యాలు పండించుకోవడం మరింత మంచిది.

-సోమసుందర్, జాయింట్ డైరెక్టర్, వ్యవసాశాఖాధికారి, బళ్లారి

ఆరుతడి పంటల సాగుకు అనుకూలం

తుంగభద్ర జలాశయంలో పుష్కలంగా వరదనీరు ఉంటే రెండో పంట వరి, మిరప సాగు చేస్తారు. ఇలా చేయడం వల్ల రసాయనాలు, కలుపు నివారణ మందులను ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. ఇతర పంటలు సాగు చేసినట్లు అయితే పంట మార్పిడి చేయవచ్చంటున్నారు. తక్కువ పెట్టుబడి, తక్కువ నీటి ఉపయోగంతో ఆరోగ్యకరమైన పంటలు సాగు చేయవచ్చని వ్యవసాయశాఖాధికారులు తెలియజేస్తున్నారు. చిరుధాన్యాలతో పాటు జొన్న, పప్పు సెనగ, వేరుసెనగ వంటి పంటలు సాగు చేస్తే నీరు ఆదా అయ్యి, నేలసారం పెరుగుతుంది. పంటలకు వ్యాపించే తెగులు నియంత్రణలోకి వస్తాయని చెబుతున్నారు. అందుబాటులో ఉన్న నీటిని ఉపయోగించి వరిని పండించాలనే స్థితికి రైతులు వస్తే అధికారులు తమ వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలని సలహా ఇచ్చారు. తుంగభద్ర జలాశయంలో ఉన్న నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవడానికి ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో విడుదల చేసినా.. రెండు తడులు పెట్టుకుని సాగు చేసినా దిగుబడి వస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.

బకాయిలు విడుదల చేయాలని వినతి

మాన్వి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న నౌకర్లు, సిబ్బంది వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కర్ణాటక రాష్ట్ర గ్రామ పంచాయతీ నౌకర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విధులు నిర్వహిస్తున్న నౌకర్లకు అనేక నెలలుగా జీతాలు విడుదల చేయలేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాలూకా పంచాయతీ కార్యనిర్వాహణాధికారి ఖాలిద్ అహ్మద్‌కు అందించారు. సమితి గౌరవాధ్యక్షుడు హెచ్.షర్ఫుద్దీన్, అధ్యక్షుడు అంబణ్ణ నాయక్, కార్యాధ్యక్షుడు మహ్మద్ నీర్మాన్, ప్రధాన కార్యదర్శి సుభాన్, కోశాధికారి చంద్రశేఖర్ కపగల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

చెరసాలలో ఖైదీలకు రాచమర్యాదలా?

అదనపు ఎస్పీకి వినతిపత్రం సమర్పిస్తున్న భాజపా నాయకులు

హొసపేటె, న్యూస్‌టుడే: చెరసాలలో ఉన్న ఖైదీలకు రాచమర్యాదలతో పోషిస్తోందని భాజపా యువమోర్చా జిల్లాధ్యక్షుడు కిడిది కొట్రేశ్ దయ్యులు ఆక్షేపించారు. బెంగళూరు పరప్పన అగ్రహార జైల్లో ఖైదీలు టీవీ, నాణ్యం వరవాలను వాడిన ఘటనలు జరిగాయని మంగళవారం భాజపా నాయకులు పట్టణంలో నిరసన కార్యక్రమంలో చేపట్టి అదనపు ఎస్పీ మంజునాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆందోళనకు నేతృత్వం వహించిన కిడిది కొట్రేశ్ మాట్లాడుతూ నేరం చేసిన వారిలో మార్పు తీసుకురావాలని జైలు శిక్ష విధించి, బయట ప్రపంచం నుంచి దూరంగా పెడతారు. జైల్లో ఖైదీలకు అన్ని సౌకర్యాలు దక్కుతుంటే వారిలో మార్పెలా వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన ఎంత దిగజారిందో ఈ ఘటన ఓ నిదర్శనమని ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యతవహిస్తూ హోంమంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖులు సంజయ్, సచిన్‌కుమార్, బంగారు సూరి, గౌళి రుద్రప్ప, ఉమాదేవి పాల్గొన్నారు.

పట్టుదలతోనే లక్ష్యసాధన సాధ్యం

పరశురాంపురం వసతి గృహంలో విద్యార్థులతోపాటు భోజనం చేస్తున్న జడ్పీ సీఈవో డాక్టర్ ఆకాశ్

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకొని పట్టుదలతో చదివినప్పుడే వాటిని సాధించుకోవచ్చని జడ్పీ సీఈవో డాక్టర్ ఆకాశ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తాలూకాలోని పరశురాంపురంలో విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల పరిసరాలు, గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని, ఉత్తమ వసతులను కల్పించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను వాకబు చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

అబుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

కంప్లి: జయంతిలో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి కొత్త బస్టాండు ఎదురుగా ఉన్న అబుల్ కలాం కూడలిలో మంగళవారం డాక్టర్ అబుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఆయన నామఫలకానికి పూజలు జరిపారు. అబుల్ కలాం ముస్లిం అభివృద్ధి సమితి అధ్యక్షుడు హొన్నూర్ సాబ్ మాట్లాడుతూ కూడలిలో ఆజాద్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. నాయకులు రాబా బక్షి, యూనుస్, కడప మస్తాన్ వలీ, రాజా సాబ్, అక్కి జిలాన్, బడిగేర జిలాన్ సాబ్ పాల్గొన్నారు.

శిక్షణ రంగ పితామహుడు అజాద్

మాన్వి: శిక్షణ రంగంలో విశేషంగా శ్రమించి విద్యారంగ పితామహుడిగా అబుల్ కలాం అజాద్ నిలిచిపోయారని ఉపన్యాసకుడు బసవరాజ్ ఎల్. చిగరి పేర్కొన్నారు. ప్రభుత్వ బాషుమియా ఫస్ట్‌గ్రేడ్ పదవీ కళాశాల, అజాద్ అకాడమీ మాన్వి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవంలో మాట్లాడారు. భారత శిక్షణ రంగంలో యూజీసీ, ఎం.హెచ్.ఆర్.డీ, ఐఐటీ, స్వాతంత్ర్య సమరంలో అజాద్ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.ఎల్.ఈరణ్ణ మాట్లాడారు. మౌలానా అబుల్ కలాం జీవితచరిత్ర, శిక్షణ క్రాంతి అంశంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 5వేలు, ద్వితీయ 3వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి వెయ్యి, 4 నుంచి 10 స్థానాల్లో నిలిచిన ప్రతి విద్యార్థికి చెరో రూ.500చొప్పున అజాద్ అకాడమీ వారు నగదు బహుమతులను అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రాధ్యాపకుడు సయ్యద్ ఉల్ హసన్, సైయద్ ముజీబ్, చన్నబసవ, శశికుమార్, అజాద్ అకాడమీ నిర్వాహకులు మహిబూబ్ మద్లాపూర్, మిర్జామహ్మద్ బేగ్, ఎం.డి.సమీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాన్వి: ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థులు

సమస్యల సాధనకు సంఘటిత పోరు

సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు ఉచ్చీరప్ప

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు సంఘటితంగా ముందుకు సాగితే సౌకర్యాలు పొందేందుకు దోహదపడుతుందని తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టి.హుచ్చీరప్ప పేర్కొన్నారు. ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం సర్వ సభ్యులు వార్షిక మహాసభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న ఉద్యోగులు విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల దృష్టికి తీసుకెళ్లవచ్చన్నారు. 2023-24, జమా ఖర్చులు, 2024-25 తాత్కాలిక జమా ఖర్చులపై చర్చించి సభ్యుల ఆమోదం పొందారు. ప్రధాన కార్యదర్శి డా.చంద్రకాంత్, జంటి కార్యదర్శి అల్లాభక్షి, కోశాధికారి దురగప్ప, రాష్ట్ర పరిషత్ సభ్యుడు హనుమంతప్ప, గౌరవ అధ్యక్షుడు వెకంటేశ్, కార్యాధ్యక్షుడు యేసణ్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువు, సంస్కారం నేర్పాలి

పూజలో పాల్గొన్న పురసభ అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు

దేవి క్యాంపు (కారటగి), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలని కారటగి పురసభ అధ్యక్షురాలు ఎ.రేఖ సూచించారు. దేవీక్యాంపు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం, తదితర పనులకు మంగళవారం ఆమె భూమి పూజ చేసి మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. పురసభ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఉపాధ్యక్షురాలు దేవమ్మ, స్థాయి సమితి అధ్యక్షుడు ఈశప్ప ఇట్టంగి, సభ్యులు జి.అరుణ దేవి, సుజాత, వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు బెనకట్టి ద్యామప్ప, మంగళ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

భక్తిభావంతో సాంస్కృతిక సౌరభం

భరతనాట్య ప్రదర్శనలో కళాకారుల వినూత్న విన్యాసం

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె తాలూకా కడ్డిరాంపురలో మరిస్వామితాత వారి జాతర మహోత్సవం సందర్భంగా మరిదేవ సంగీత, సాంస్కృతిక కళా బృందం, కన్నడ, సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన భక్తి భావన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. హంపీ గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు రజనిగౌడ ప్రారంభించారు. ప్రధానాచార్య డాక్టర్ టి.హెచ్.బసవరాజ్ ప్రత్యేక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన భరతనాట్య, దుర్గాదేవీ నృత్యరూపకం, భక్తీగేయాలాపన కార్యక్రమాలు రంజింపచేశాయి. సంగీత కళాకారుడు మల్లికార్జున తురువనూరు, బృందం అధ్యక్షుడు అంగడి వామదేవ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవీ రూపక నృత్యం

ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్య ప్రదర్శన

అనుభవ మంటపానికి రూ.2 లక్షల విరాళం

మహిళా మండలి ప్రతినిధులకు రూ.2 లక్షల డీడీ అందిస్తున్న ధర్మస్థల యోజన జిల్లా నిర్దేశకుడు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లిలో అక్క మహాదేవి అనుభవ మంటపం కోసం ఆ మహిళా మండలి ప్రతినిధులకు శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభి వృద్ధి యోజన జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష మంగళవారం రూ.2 లక్షల డీడీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఆలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన తన వంతు సహకారం అందిస్తుంది. ఇందులో భాగంగానే కంప్లి తాలూకాలో 25 నుంచి 30 ఆలయాల అభివృద్ధికి సాయం అందించామన్నారు. తాలూకా యోజనాధికారి రాఘవేంద్ర, డాక్టర్ జగన్నాథ, కృషి అధికారి సంజు కుమార్, మంజణ్ణ, సేవా ప్రతినిధులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మధ్యారాధన

నారాయణతీర్థుల విగ్రహానికి విశేష పుష్పాలంకరణ

మాన్వి, న్యూస్‌టుడే: నారాయణ తీర్థుల 52వ ఆరాధనను పురస్కరించుకుని స్థానిక ఆశ్రమంలో మంగళవారం మధ్యారాధనను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ పూజ, భజన కార్యక్రమాలు భక్తితో జరిపారు. హరకథామృతసార గ్రంథ పారాయణం, అష్టోత్తర పారాయణం, పండిత్ నారాయణదాసులు భాగవత ప్రవచనాలు చెప్పారు. సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించారు. సురేంద్రాచార్ సారథ్యంలో ఆరాధన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ కృష్ణమూర్తి, విజయరావు కుపనేశి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముద్దురంగరావు ముతాలిక్, భీమసేనరావు, వెంకోబరావు, శ్రీధర్‌మాస్టార్, నరసింహాచార్, స్థానిక బ్రాహ్మణ, ఆర్యవైశ్యా సముదాయం ప్రముఖులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం		
పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు		
11-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.20	1631.78
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,758	6,806
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,449	10,064
నీటి నిల్వ (టి.ఎం.సి)	77.144	100.914
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

అనుసరణీయం..ఒణికే ఓబవ్వ మార్గం

ఒణికే ఓబవ్వ చిత్రపటానికి పూలమాల వేస్తున్న చిదానందప్ప, నాగరాజు, చోరనూరు కొట్రప్ప తదితరులు

హొసపేటె: ఒణికే ఓబవ్వ జయంత్యుత్సవాన్ని ప్రారంభిస్తున్న అదనపు డీసీ బాలకృష్ణప్ప

కంప్లి: జయంతిలో పాల్గొన్న తహసీల్దార్, నాయకులు, అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: పరాక్రమవంతురాలైన ఒనకే ఓబవ్వ ధైర్యం, సాహసం దేశ మహిళలకు ఆదర్శమని జిల్లా హామీ పథకం అమలు అథారిటీ ఛైర్మన్ కె.ఇ.చిదానందప్ప పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతికశాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా మంగళవారం డా.రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. హైదరాలి సైనికులు చిత్రదుర్గం కోటను ముట్టడించినప్పుడు ఆమె తన ఇంట్లో ఉన్న ఆయుధంతో వందలాది మంది శత్రు సైనికులను చంపి కోటను కాపాడిందన్నారు. ఆ తర్వాత ఆమెకు ఒణికే ఓబవ్వ అనే బిరుదు వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆమె సాహసాన్ని తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ప్రత్యేక ఉపన్యాసకురాలు ఎన్.డి.వెంకమ్మ మాట్లాడారు. ప్రముఖ సంగీత కళాకారిణి లక్ష్మీపవన్‌కుమార్‌తో సంగీత కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖులు శివకుమార్, చోరునూరు కొట్రప్ప, కమలరత్న, సోమనాథ్, శంకర్, మంజునాథ్, నాగరాజ్ పాల్గొన్నారు.

హొసపేటె: చిత్రదుర్గ కోటను శత్రువులబారి నుంచి కాపాడిన వీర వనిత ఓబవ్వ ధైర్య, సాహసాలకు మారుపేరని విజయనగర అదనపు డీసీ బాలకృష్ణప్ప కితాబిచ్చారు. జిల్లా యంత్రాంగం, కన్నడ, సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన ఒణికే ఓబవ్వ జయంత్యుత్సవంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి కఠిన సందర్భాల్లోనైనా మహిళలు వెనకంజ వేయకూడదని ఓబవ్వ నిరూపించారని వివరించారు. వర్సిటీ ఆచార్య డాక్టర్ చిన్నస్వామి సొసలె ప్రసంగించారు. అదనపు ఎస్పీ మంజునాథ్, నగరసభ అధ్యక్షుడు రూపేశ్‌కుమార్, సంఘ సేవకురాలు రశ్మీహిట్నాళ, కమిషనర్ ఎరగుడి శివకుమార్ పాల్గొన్నారు.

కంప్లి: కంప్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఒణికే ఓబవ్వ జయంతి జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. తహసీల్దార్ మంజు నాయక్, ఛలవాది మహాసభ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.హనుమంత ఓబవ్వ జీవితం గురించి మాట్లాడారు. నాయకులు సి.ఎ.చెన్నప్ప, ఎం.సి.మాయప్ప, కె.లక్ష్మణ, దేవేంద్ర, చెన్న బసవ, విరుపాక్షి పాల్గొన్నారు.

మాన్వి: వీరవనిత ఒణికే ఓబవ్వ జయంత్యుత్సవాన్ని తాలూకా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిరాడంబరంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ సభాంగణంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఓబవ్వ చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించడం ద్వారా జయంతిని ఆచరించారు. ఉప తహసీల్దార్ దేశాయి ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిరుగుప్ప: ధైర్య సాహసాలకు మారు పేరు ఒణికే ఓబవ్వ అని శాసనసభ్యుడు బి.ఎం.నాగరాజు పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, సంఘ, సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని నేతాజీ వ్యాయామశాల ఆవరణలో వీర వనిత ఒణికే ఓబవ్వ జయంతిని ఆమె చిత్రపటానికి పూలు జల్లి ప్రారంభించారు. కంప్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు సిద్ధణ్ణ పరమేశ్వర్ పలు విషయాలను వివరించారు.

సిరుగుప్ప: కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రతినిధులు, అధికారులు

బసవరాజ మహాస్వామి సాన్నిధ్యం వహించగా, ఉప తహసీల్దార్ సిద్ధార్థ కారంజి, సాంఘిక సంక్షేమ శాఖ తాలూకా అధికారులు రాఘవేంద్ర వర్మ, సిద్ధయ్య పాల్గొన్నారు.

ఓబవ్వ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు

కురుగోడు తాలూకా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం తాలూకా కార్యాలయంలో ఒణికే ఓబవ్వ జయంతిని నిర్వహించారు. తహసీల్దార్ నరసప్ప, ఉప తహసీల్దార్ మల్లేశప్ప, స్వాతి, శ్వేత, మల్లమ్మ, చంద్రమ్మ తదితరులు ఓబవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించి మాట్లాడారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY

E.A No. 87 OF 2025 IN E.P No. 532 OF 2022

Between:
M/s. The Irrigation Employees Co-Operative Housing Society Ltd. ...Petitioner/DHR
AND
K. Krishna Kumar & Another ...Respondent/JDR's

To
K. Krishna Kumar, S/o Surya Rao, H.No. 6-1-441/9A, Sindhanur (PO), Raichur (DIST), Karnataka - 584128 ...Respondent/JDR No. 1

The DHR has filed the above Executive Petition for recovery of arrears pending in the Petition Schedule Property which is against you and the said matter is posted to **19.11.2025** for your appearance in **E.A.No: 87 OF 2025.** You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/- **S. NAGESH REDDY,** ADVOCATE
Somajiguda, Hyderabad – 82.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY

E.A No. 92 OF 2025 IN E.P No. 535 OF 2022

Between:
M/s. The Irrigation Employees Co-Operative Housing Society Ltd. ...Petitioner/DHR
AND
K. Satyanarayana & Another ...Respondent/JDR's

To
K. Satyanarayana, S/o Radrabushanam, H.No. 1-441/9A, Sindhanur (P.O), Raichur (Dist), Karnataka - 584128. ...Respondent/JDR No. 1

The DHR has filed the above Executive Petition for recovery of arrears pending in the Petition Schedule Property which is against you and the said matter is posted to **19.11.2025** for your appearance in **E.A.No: 92 OF 2025.** You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/- **S. NAGESH REDDY,** ADVOCATE
Somajiguda, Hyderabad – 82.

(c) eenadu

రెక్కలు తొడిగిన కళా లోకం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటక పారంపరిక హస్తకళలు, భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్) ఉన్న ప్రత్యేక ఉత్పత్తులను దేశ, విదేశాలకు చెందిన ప్రయాణికులకు అందించేందుకు బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఆవరణలో పరిశ్రమల శాఖ 'కళా లోకం' పేరిట ప్రత్యేక షోరూమ్‌ను మంగళవారం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ సంయుక్తంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. సీఎం, డీసీఎం ఇద్దరూ కాన్వాసుపై రంగులు వేసి, గంటను మోగించి దీన్ని ప్రారంభించారు. కర్ణాటక పరిశ్రమల శాఖ చరిత్రలో ఇదొక సంతోషకరమైన సందర్భమని చెప్పారు. ప్రయాణికుల రద్దీలో కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలో మూడో స్థానంలో ఉందన్నారు. ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు గంధపు చెక్కలతో చేసిన బొమ్మలు, మైసూరు శ్యాండల్‌సబ్బు, చందన తైలం, మైసూరు పట్టు చీరలు, ఇళకల్ చీరలు, లంబాడీల దుస్తులు, బిదరి కళాకృతులు, కాఫీ, చేనేతలు, పానీయాలు తదితర 45 జీఐ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శన, విక్రయాలు చేపడుతున్నామని తెలిపారు. రెండో టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన ఈ విక్రయశాల ద్వారా కర్ణాటక హస్తకళలు, సంస్కృతి, ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు అవకాశం కలుగుతుందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. అధికారులు సెల్వకుమార్, గుంజన్ కృష్ణ, సీఎస్ నాడగౌడ, జ్యోతి, బెంగళూరు గ్రామీణ జిల్లాధికారి ఏపీ బసవరాజు తదితరులు షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఒక స్టాల్ వద్ద ముత్యాలహారాన్ని పరిశీలిస్తున్న సిద్ధరామయ్య, మరో ఉత్పత్తిని పరిశీలించే పనిలో శివకుమార్

ముఖ్యమంత్రికి స్మరణిక అందిస్తున్న మంత్రి ఎంబీ పాటిల్

అపూర్వ కళాదృష్టి.. రాచనగరికి ప్రతిసృష్టి

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరి.. ఈ పేరు వింటూనే మైసూరు నగరంలోని అంబావిలాస్ ప్యాలెస్, మైసూరు తలపాగా, విశ్వ విఖ్యాత మైసూరు దసరా ఉత్సవాలు, దార్శనికుడు నాల్వడి కృష్ణరాజ ఒడెయరు.. ఇవన్నీ కళ్లముందు కదలాడుతాయి. వాటన్నింటి ప్రతిరూపాలనూ తయారు చేసి ప్రదర్శిస్తున్నాడు.. ఓ కళాకారుడు! మైసూరు తలపాగాలు తయారు చేసే నందన్ సింగ్ అనే కళాకారుడు తన ఇంటి పైఅంతస్తులో కలపతో అంబా విలాస్ ప్యాలెస్ నమూనా తయారు చేశారు. ఏడో దశకం వరకు మైసూరు మహారాజే బంగారు అంబారీలో కూర్చుని ప్యాలెస్ నుంచి బన్ని మండపం వరకు ప్రయాణించే వారు. ఆ నమూనా, అశ్విక, గజ దళంతో పాటు సైనికుల బొమ్మలు, నాల్వడి కృష్ణరాజ ఒడెయరు బొమ్మలను కూడా ఆయన కలపతో చేసి, ప్యాలెస్ ముందు ఉంచారు. సంగీతానికి అనుగుణంగా రంగులు వెలిగేలా దీపాలను అమర్చారు. తాను చిన్నతనంలో ప్యాలెస్‌లోని స్తంభాలకు తొమ్మిది రంగులు ఉండేవని, క్రమేణా వాటికి ఆర్టిస్టిక్ పెయింట్ వేస్తూ వస్తున్నారని సింగ్ చెప్పారు. చిన్నతనంలో చూసిన ప్యాలెస్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ నమూనా నిర్మించానని వివరించారు. పాత ప్యాలెస్ కాలిపోయిన అనంతరం నిర్మాణ రంగ నిపుణుడు హెన్రీ ఇర్విన్‌ను పిలిపించి అంబావిలాస్ ప్యాలెస్‌ను నిర్మించారు. నాల్వడి కృష్ణరాజ ఒడెయరు, కంఠీరవ రాజ ఒడెయరు, జయచామరాజ ఒడెయరు తమ పాలన అవధిలో బంగారు అంబారీలో ఊరేగేవారు. వాటి చిత్రాలు ప్యాలెస్‌లో ఇప్పటికీ ఉన్నాయి. వాటి ఆధారంగా తాను ప్యాలెస్ నమూనాను రూపొందించుకున్నానని వివరించారు. అంబారీ, రాచ ఏనుగు, గుర్రం, ఒంటె, పల్లకీలను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు.

● ఇక్కడి చిత్రాలు చూస్తే.. నిజంగానే దసరా సంబరాల నాటి ఘట్టాలు కళ్లముందు కదలాడుతాయి కదూ! నిజమే.. ఆ ఘట్టాన్ని గుర్తుకు చేసే బొమ్మలివీ. ఓ కళాకారుడి అద్భుత సృష్టికి ప్రతిరూపాలుగా రాచనగరిలో విరాజిల్లుతున్నాయి.

అంబావిలాస్ ప్యాలెస్ నమూనా ముందు అశ్విక, గజ దళాల బొమ్మలు


నాల్వడి కృష్ణరాజ ఒడెయరు

ఒకప్పటి అంబారీలో మైసూరు మహారాజు

ఆటో ఆసామి

ఉచిత సేవల స్ఫూర్తి ప్రదాత

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: ఆపదలో ఆదుకున్న వారిని దేవుడంటాం. అవసరార్థులకు ఈ ఆటోవాలా అచ్చంగా అలాగే కనిపిస్తున్నారు. వివిధ వర్గాల ఆటో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన బెంగళూరు వాసి మణివేల్ తన వంతు సేవలందిస్తున్నారు. తన ఆటోలో ప్రయాణించే విద్యార్థినులు, ఉద్యోగినులు నెలసరి వేళ ఇబ్బందిపడకుండా ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్లు అందుబాటులో ఉంచారు. ఆటోలో ప్రయాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ట్రాఫిక్‌లో ఇరుక్కుంటే గమ్యస్థానం చేరుకునే లోపు పనిచేసుకోవడానికి ఉచితంగా వైఫై సదుపాయం కల్పించారు. తాగునీరు, దారి మధ్యన బోరు కొడితే చదువుకోవడానికి వివిధ భాషల పుస్తకాలూ ఆటోలో అందుబాటులో ఉంటాయి. వివిధ భాషల ప్రయాణికుల కోసం కన్నడ, ఆంగ్ల, హిందీ, తెలుగు, తమిళం, మలయాలం పుస్తకాలు ఏర్పాటు చేయడం విశేషం. గర్భిణులు, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న డయాలసిస్ రోగులకు 10 కిలోమీటర్ల లోపు దూరంలోని ఆసుపత్రులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఆయన ఆటోలో అన్ని కీలక భాషల పుస్తకాలు అందుబాటులో ఉంచారు.

● తమిళనాడు కల్లకురిచికి చెందిన మణివేల్ తన నాల్గో ఏటనే తల్లిదండ్రులను పోగొట్టుకొని అనాథగా పెరిగారు.

● ఉపాధి కోసం బెంగళూరుకు వచ్చిన ఆయన 2019లో సొంత ఆటోను కొనుగోలు చేశారు. తన ఆటో ప్రయాణికులు గమ్యం చేరాక సంతోషంగా దిగివెళ్లడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. తన సేవలతో మణివేలు ఇతర ఆటో చోదకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

తనకు ఆధారమైన ఆటోతో మణివేల్

భారీగా మాదక ద్రవ్యాల జప్తు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : యువత, ఉద్యోగులకు మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న లైబీరియా జాతీయుడు కొడేశ్ ప్రిన్స్ (30) అనే వ్యక్తిని ఆవలహళ్లి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.1,07,400 విలువైన ఎండీఎంఏ గుళికలను జప్తు చేసుకున్నారు. బిదరహళ్లి కమ్మసంద్ర కూడలి వద్ద బాడుగ ఇంట్లో ఉంటున్న నిందితుడు కంప్యూటర్ ఇంజినీరింగ్ పట్టభద్రుడు. పాస్‌పోర్టు జప్తు చేసుకుని, వీసా కాలపరిమితిని పరిశీలిస్తున్నామని అధికారులు చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు మాదక ద్రవ్యాలు తెప్పించి నగరంలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడని గుర్తించామన్నారు. వైట్‌ఫీల్డ్ డీసీపీ కె.పరశురామ్, ఏసీపీ రీనా సువర్ణ మార్గదర్శకత్వంలో ఆవలహళ్లి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి నేతృత్వంలోని సిబ్బంది నిందితుడ్ని అరెస్టు చేశారని కొత్వాలు తెలిపారు.

మాదక ద్రవ్యాల పొట్లాలపై ఉన్న వివరాలు పరిశీలిస్తున్న సీమంత్‌కుమార్ సింగ్

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	100
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
కాకర కాయలు-	50
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	25
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	185
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	170

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

అగ్నివీర్ సేన ర్యాలీలో లోటుపాట్లు రానీయొద్దు

13 నుంచి 18 వరకు ఎంపికలు

సమావేశంలో మాట్లాడుతున్న డీసీ నాగేంద్రప్రసాద్, చిత్రంలో జిల్లా స్థాయి అధికారులు, ఆర్మీ అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: అగ్నివీర్ సేన నియామక ర్యాలీని విజయవంతం చేయడానికి వివిధశాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్ సూచించారు. నూతన జిల్లా పాలనాధికారి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అగ్నివీర్ సేన ర్యాలీ నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ మన దేశసైన్యంలో చేరాలనుకునే యువత ఎంపిక ప్రక్రియ మన జిల్లాలో జరుగుతోంది. ఇది జిల్లాకు గర్వకారణమన్నారు. అధికారులు ఆసక్తితో పనిచేయాలన్నారు. వివిధ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి నవంబరు 13 నుంచి 18వ జరిగే ర్యాలీలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు. క్రీడామైదానానికి చేరుకునేలా రైల్వేస్టేషన్, బస్సు ప్రాంగణం నుంచి బస్సు సర్వీసులు ఉండేలా చూడాలన్నారు. వేర్వేరు ప్రాంతాల నుంచి అభ్యర్థులు వస్తున్న నేపథ్యంలో నగరంలోని వాల్మీకి భవనం, డా.బాబు జగ్జీవన్‌రామ్ భవనం, జిల్లా క్రీడామైదానం, ప్రభుత్వ అతిథి గృహం, నగర పాలికె వ్యాప్తిలో విశ్రాంత భవనాలు సమకూర్చాలన్నారు. ఆహార ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా క్రీడామైదానంలో జరిగే ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు అక్కడే అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని డీసీ సూచించారు.

ప్రణాళికాబద్ధంగా..

నియామక ర్యాలీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి జిల్లా క్రీడామైదానం, వసతి గృహాలు, చుట్టుపక్కల ప్రదేశాల్లో సీసీ కెమేరాలు ఉండేలా చూడాలన్నారు. మైదానం చుట్టూ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలి. ర్యాలీ జరిగే రోజుల్లో స్టేడియం, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి. బి.ఎస్.ఎన్.ఎల్ బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ పాటు వైఫై, లాన్ కనెక్షన్ ఉండాలి. సాంకేతిక నిపుణులు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎస్పీ డా.శోభారాణి, ఏడీసీ మహమ్మద్ ఝుబేర, కమిషనర్ మంజునాథ, డీఎంఎఫ్ అధికారి లోకేష్, డా.యల్లా రమేష్‌బాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు వంచకుల ఆటకట్టు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : తాము పని చేస్తున్న నగల దుకాణాల యజమానుల విశ్వాసాన్ని పొంది, ఆభరణాలను విక్రయించుకుని వస్తామని వంచనలకు పాల్పడుతున్న తౌఫిక్ పాషా (25), షేక్ గౌస్ బాషా (23) అనే యువకులను అరెస్టు చేసినట్లు హలసూరు గేట్ ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు. నిందితుల నుంచి 1.300 కిలోల బరువున్న బంగారు బిస్కెట్లు, ముద్దలను జప్తు చేసుకున్నారు. వీటి విలువ రూ.1.60 కోట్లుగా అంచనా వేశారు. తౌఫిక్ వృత్తి రీత్యా బైకు మెకానిక్. అతనిపై నాలుగు వేర్వేరు కేసులు ఉన్నాయి. గౌస్ బాషాతో కలిసి కొందరు ఆభరణాల తయారీదారులు, నగల వర్తకులతో పరిచయాలు పెట్టుకున్నాడు. ఆ ఇద్దరూ మొదట బయానా ఇచ్చి చిన్న ఆభరణాలు తీసుకువెళ్లి విక్రయించి వస్తూ దుకాణదారుల విశ్వాసాన్ని పొందారు. అనంతరం పెద్ద మొత్తంలో నగలు తీసుకుని మళ్లీ వెనక్కు తిరిగి రాలేదు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో హలసూరు గేట్ ఠాణా పోలీసులు గాలింపు చేపట్టి నిందితులను అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ తెలిపారు.


పోలీసులు జప్తు చేసుకున్న ఆభరణాలివీ

'విశ్వ' కబడ్డీ జట్టులో ధనలక్ష్మి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 15న ప్రారంభంకానున్న కబడ్డీ మహిళల విభాగం ప్రపంచకప్ పోటీల్లో తలపడే భారత జట్టు సభ్యురాలిగా దక్షిణ కన్నడ జిల్లా సూరత్కల్‌కు చెందిన క్రీడాకారిణి ధనలక్ష్మి పూజారి ఎంపికైంది. దక్షిణ భారతం నుంచి జాతీయ జట్టులో చోటు దక్కించుకున్న ఏకైక క్రీడాకారిణి ఆమె ఒక్కరే కావడం ప్రస్తావనార్హం. ఆళ్వాస్ స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన ఆమె ఆల్‌రౌండర్‌గా రాణిస్తోందని ఆళ్వాస్ శిక్షణ ప్రతిష్ఠాన అధ్యక్షుడు డాక్టర్ ఎం.మోహన్‌ఆళ్వా వెల్లడించారు. ఆళ్వాస్ క్రీడా దత్తత పథకంలో ఉచితంగా డిగ్రీ, స్నాతకోత్తర విద్య ఆమె పూర్తి చేసినట్లు వివరించారు. జాతీయ జూనియర్, సీనియర్ నేషనల్స్, ఫెడరేషన్ కప్ పోటీల్లో 12 సార్లు కర్ణాటక తరపున ఆమె చక్కగా రాణించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం గుజరాత్‌లోని గాంధీనగరలో క్రీడా ప్రాధికార కేంద్రంలో తుది శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. కర్ణాటక అమెచ్యూర్ కబడ్డీ సంఘం, దక్షిణ కన్నడ జిల్లా కబడ్డీ సంఘాలు ధనలక్ష్మికి పూర్తి సహకారం అందించిన విషయాన్ని ప్రస్తావించారు.

ధనలక్ష్మి పూజారి

మెజిస్టిక్‌పై డేగకన్ను

ఢిల్లీ ఎర్రకోట ముంగిట పేలుడు అనంతరం.. బెంగళూరు పోలీసులు ప్రజల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బెంగళూరు నగరంలో నిత్యం లక్షలాది మందితో కిటకిటలాడే మెజిస్టిక్ (కెంపేగౌడ) ప్రయాణ ప్రాంగణాన్ని జల్లెడపట్టి.. అనుమానాస్పద వస్తువుల ఏరివేతకు కంకణం కట్టుకున్నారు. నిపుణులైన సాయుధులు ఈ ప్రాంగణంలోని అన్ని విభాగాలనూ చుట్టేసి తనిఖీ చేయడానికి మంగళవారమంతా కేటాయించారు. రాత్రికీ ఈ తనిఖీలు కొనసాగిస్తామని నగర పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ వెల్లడించారు. బస్సులు, రైళ్లు, మెట్రో రైళ్లు ఈ మెజిస్టిక్ నుంచే ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న క్రమంలో భద్రతకు పెద్దపీట వేస్తున్నారు.

-న్యూస్‌టుడే, బెంగళూరు

మెజిస్టిక్ ప్రయాణ ప్రాంగణంలో క్షుణ్నంగా తనిఖీలు

బస్సుల లగేజీ విభాగంలో ఏమైనా ఉన్నాయా?

ప్రయాణికుల లగేజీ భద్రపరిచిన విభాగంలో పరిశీలన

కిటకిటలాడిన 'మెట్రో'

ఎస్కలేటర్‌పై రద్దీ

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ఢిల్లీలో పేలుళ్ల అనంతరం స్టేషన్లలో తనిఖీలను తీవ్రం చేసినప్పటికీ ప్రయాణికులు మెట్రో రైళ్లలో ప్రయాణించేందుకే ఎక్కువ ఆసక్తి చూపించారు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు అన్ని స్టేషన్లలో రద్దీ కనిపించింది. మెట్రో స్టేషన్లతో పోల్చితే బస్టాండ్ ఆవరణలో సోదాలు తక్కువగా ఉండడంతో అక్కడ రద్దీ ఎక్కువగా కనిపించింది. భద్రతను కోరుకునే ప్రయాణికులు, ఉద్యోగులు ఎక్కువ మంది మెట్రోలో ప్రయాణించేందుకు ప్రాధాన్యమిచ్చారు. ఈ వారాంతం వరకు రద్దీ ఇలాగే కొనసాగే అవకాశం ఉంటుందని నమ్మ మెట్రో అధికారులు అంచనా వేసి, అవసరమైన భద్రత చర్యలు కట్టుదిట్టం చేశారు.

EENADU eClassifieds

JOBS

Experienced South Indian Cook is Required for a Hotel/Restaurant in Raipur, Chhattisgarh to make tiffins, Coffee, tea etc. Good salary. Free accommodation, food and free educations for their children will be provided. Con: 9425296305, 9329027580.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ధర్మజ్యోతి దేదీప్యమానం!

లక్ష దీపోత్సవాలకు సన్నద్ధం

ధర్మస్థల మంజునాథ ఆలయ మహా ప్రాంగణానికి దీపాలంకరణ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చారిత్రక ధర్మస్థల పుణ్యక్షేత్రంలో ఈ నెల 15 నుంచి 19 వరకు లక్ష దీపోత్సవ సంబరాలు కొనసాగిస్తారు. ప్రతి సంవత్సరం శ్రీక్షేత్రంలో కార్తిక చివరి వారంలో లక్షదీపోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా సర్వధర్మ సమ్మేళనం, సాహిత్య వేదికలు ఏర్పాటు చేస్తారు. 18న నిర్వహించే 93వ సర్వధర్మ సమ్మేళనాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి బి.ఎం.పాటిల్ ప్రారంభించి పాల్గొంటారు. ఆధ్యాత్మికవేత్త స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ పాత్రికేయులు ఎ.సూర్యప్రకాశ్ పండిత్, తన్వీర్ అహమ్మద్ ప్రసంగిస్తారు. కొనసాగింపుగా.. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 19న సాహిత్య సమ్మేళనాలను సీనియర్ సాహితీవేత్త ఆచార్య ప్రేమశేఖర్ ప్రారంభిస్తారు. విశ్వవాణి పత్రిక ప్రధాన సంపాదకుడు విశ్వేశ్వరభట్ అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ రచయిత్రి శాంతా నాగమంగళ, వివేకహాసం పత్రిక సంపాదకుడు డాక్టర్ వి.రఘు, సాహితీవేత్త బి.ఎ.శరభేంద్ర స్వామి పాల్గొంటారు. సంగీత, నృత్య, యక్షగాన సాంస్కృతిక కార్యక్రమాలకూ ఇదే సందర్భంగా అవకాశం కల్పిస్తారు. వేడుకల్లో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది.

బాలల సంరక్షణకు ఆసరె

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చట్టపరంగా చిన్నారులను దత్తత ఇచ్చేందుకు, బాలల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు జిల్లా బాలల సంరక్షణ విభాగం 'ఆసరె' కేంద్రాన్ని బెంగళూరులో ప్రారంభించింది. దత్తతకు సంబంధించి నెల పాటు వివిధ రకాలుగా జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కేఆర్‌పురంలోని డీసీపీయూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆసరె గోడ పత్రికలను ప్రాజెక్ట్ డైరెక్టర్ హలీమా, తహసీల్దారు బీఎస్ రాజీవ్, వైట్‌ఫీల్డ్ విభాగం ఏసీపీ రీనా సువర్ణ, ట్రాఫిక్ డివిజన్ అధికారి వీఎల్ రమేశ్ తదితరులు సంయుక్తంగా ప్రారంభించారు. ఇల్లు విడిచి వచ్చిన బాలలు, అక్రమ రవాణాకు పాల్పడిన వారి చెర నుంచి విడిపించిన బాలలను తాము వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనాథ బాలల సంరక్షణను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో చేపడుతున్న తాము బిడ్డలను చట్టబద్ధతతో దత్తత ఇచ్చేందుకు ఆసరెను ఏర్పాటు చేశామని హలీమా తెలిపారు. సంస్థ చేపట్టే కార్యక్రమాలను స్థానికంగా తెలియజేందుకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. మానవ అక్రమ రవాణా, చట్టబద్ధత లేకుండా బిడ్డలను దత్తత తీసుకోవడం తదితరాలు నేరమని ఆమె వివరించారు..

గోడపత్రికను ప్రదర్శిస్తున్న అధికారులు

తండ్రిని హతమార్చిన తనయుడు

హొసపేటె, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో తనయుడు తండ్రిని హత్యచేసిన ఘటన హగరిబొమ్మనహళ్లి తాలూకా మాల్విలో జరిగింది. విజయనగర ఎస్పీ జాహ్నవి మంగళవారం తెలిపిన ఘటనా వివరాలు ఇలా.. రైతు శివలింగప్ప(65)కి ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడైన శంక్రప్పతో ఉంటున్నాడు. కుటుంబ నిర్వహణకు చేసిన అప్పు తీర్చే విషయమై ఇటీవల తండ్రి కొడుకుల నడుమ పలుసార్లు వాగ్వాదాలు జరిగాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రికూడా ఇద్దరి నడుమ వాగ్వాదం జరిగి శివలింగప్పను కొడుకు శంక్రప్ప బలంగా గెంటేయగా, అదుపుతప్పి పక్కనే ఉన్న విసరరాయిపై పడ్డాడు. అదే కోపంతో విసరరాయిని ఎత్తి తండ్రి తలపై బాదడంతో శివలింగప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హగిరబొమ్మనహళ్లి ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహానగరిలో గ్రామసింహం!

నీదేంటిరా కుక్క బతుకని పనీపాటా లేనివారిని పెద్దలు ఈసడించే రోజులు పోయాయి. మారిన కాలమహిమతో పేరుకు శునకాలేగానీ.. వాటి రాజసానికి కొదవేమీ లేదు. వీధికుక్కలైనా.. పెంపుడు కుక్కలైనా రాజ్యమేలుతున్నాయచి. మొన్నటికి మొన్న బెంగళూరు మహానగర పాలికె వారు రూ.కోట్లు వెచ్చించి వీధి శునకాలకు చికెన్ బిర్యానీ వండివార్చాలని మంచి తీర్మానమే చేశారు. అంతలోనే ఆనోళ్లు.. ఈనోళ్లు కొరకొరలాడటంతో వెనక్కితగ్గారు. అలాంటి విందు భోజనానికి పెంపుడు శునకాలకు కొదవలేదు. బెంగళూరు నగరంలో పెంపుడు జంతువులను పెంచుకునే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జాతి జాగిలాలతో పాటు, పిల్లులనూ దత్తత ఇస్తున్న సంస్థలు క్రమం తప్పకుండా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లకు వెళ్లాలంటే జాగిలాన్ని ఇంట్లో విడిచి వెళ్లవలసి వచ్చేది. అటువంటి వారి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఉద్యాననగరిలోని ఐదు కెఫేలు, రెస్టారెంట్లు తమ వినియోగదారులతో పాటు.. పెంపుడు జంతువులను అనుమతిస్తున్నాయి. వసంతనగరలోని ఓ కెఫే వారు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10.30 నుంచి రాత్రి 11 వరకు వారాంతంలో ఉదయం 9 నుంచి రాత్రి 11 వరకు పెంపుడు జంతువులను అనుమతిస్తున్నారు. కోరమంగల, క్రెసెంట్ రోడ్డు, ఇందిరానగర, సర్జాపురలోనూ ఇలాంటి వెసులుబాట్లనే పలు హోటళ్లు కల్పించాయి. గ్రామసింహాలను.. కాదండోయ్ నగర సింహాలను వెంటబెట్టుకుని వినియోగదార్లు దర్జాగా ఆ విలాసవంత హోటళ్లలో ప్రవేశించి.. 'స్నూపీ.. నువ్వూ తినమ్మా' అంటూ నాలుగు ముక్కలు పడేసి.. వారూ నాలుగు మెతుకులు మెక్కేసి ఎంచక్కా ఇంటిబాట పడుతున్నారు. మనుషులకే కాదు.. శునకాలకు కావాల్సిన ఆహారాన్నీ ఆ కెఫేలలో వండివార్చుతూ.. కొత్త ఘుమఘుమలు ఆస్వాదించేలా చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, రాజాజీనగర

కోరమంగలలోని ఒక రెస్టారెంటులో తన యజమానురాలితో ఓ జాగిలం

తన ఆహారం కోసం వేచి చూస్తున్న మరో జాగిలం

(c) eenadu

బెంగళూరు

ఆడిటోరియంను ప్రారంభించిన ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మునిరాజు

బెంగళూరు(పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే: విశ్వేశ్వరయ్య బడవాణి నివాసితుల ఐక్యమత్యాన్ని దాసరహళ్లి నియోజకవర్గ శాసనసభ్యుడు ఎస్. మునిరాజు కొనియాడారు. సమష్టిగా ఓపెన్ ఆడిటోరియంను నిర్మించుకోవడాన్ని అభినందించారు. నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రథమంగా బడవాణిలోనే ఎల్ఈడీ వీధి దీపాలను వేయించామని చెప్పారు.

రాజకీయ వ్యవహారాల సమితి అధ్యక్షుడిగా కుమార

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: జనతాదళ్ రాజకీయ వ్యవహారాల సమితికి అధ్యక్షునిగా కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవేగౌడ ఈ నియామకాన్ని ప్రకటించారు. సమితికి సంచాలకుగా శారదా పూర్యా నాయక, సభ్యులు మాజీ మంత్రులు బండెప్ప కాశెంపుర, సా.రా.మహేశ్, వెంకటరావు నాడగౌడ, పార్టీ నాయకులు సీబీ సురేశ్ బాబు, ఎంటీ కృష్ణప్ప, ఎచ్ఎల్ భోజేగౌడ, కేహెచ్ తిప్పే స్వామి, నిఖిల్ కుమారస్వామిని నియమించారు. ఉన్నత స్థాయి రాజకీయ వ్యవహారాల సమితి ప్రచార సమితికి వైఎస్‌వీ దత్త నాయకునిగా కొనసాగనున్నారు. గ్రేటర్ బెంగళూరు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దళపతి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

హో సూ రు క బు ర్లు

హోసూరులో అప్రమత్తం

హోసూరు, న్యూస్‌టుడే: దిల్లీలో సోమవారం చోటుచేసుకొన్న భారీ పేలుడు నేపథ్యంలో హోసూరులో హైఅలర్ట్ నెలకొంది. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన మేరకు హోసూరు-బెంగళూరు జాతీయ రహదారిలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని అత్తిపల్లిలో తమిళనాడు పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. బెంగళూరు నుంచి తమిళనాడులోకి ప్రవేశిస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా సోదా చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు. ఈ కార్యాచరణను హోసూరు ఏఎస్పీ అక్షయ్ అనిల్ వాగరే పర్యవేక్షిస్తున్నారు.

జనసంద్రంగా మారిన కృష్ణగిరి

హోసూరు,న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన కృష్ణగిరి జనసంద్రమైంది. కొత్త బస్టాండు సమీపంలోని అణ్ణాదురై విగ్రహం దగ్గర డి.ఎం.కె.మిత్ర పక్షాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లాలోని హోసూరు, తళి, వేపనహళ్లి, బర్గూరు, కృష్ణగిరి, ఊత్తంగరై తదితర ఆరు అసెంబ్లీ స్థానాల నుంచి వేల సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. ఓటరు జాబితాను పరిశీలించడానికి ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్. విభాగాన్ని వెనక్కు తీసుకోవాలని నాయకులు డిమాండు చేశారు. ఎస్.ఐ.ఆర్ అమలు ఫలితంగా సామాన్య పౌరాన్ని పూర్తి చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషను వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆందోళనకు డి.ఎం.కె. జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్, మదియళగన్ నేతృత్వం వహించారు. కార్యక్రమానికి డి.ఎం.కె.ప్రముఖులు, సి.పి.ఎం., సి.పి.ఐ., ఎం.డి.ఎం.కె., ద్రావిడ కళగం, విడుదలై చిరుత్తైగళ్ తదితర పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు, జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు కె.గోపినాథ్, నేతలు సాదిక్, నీలకంఠన్, మైజా అక్బరు, అగా కృష్ణమూర్తి, సి.పి.ఐ తరఫున తళి ఎమ్మెల్యే టి.రామచంద్రన్ తదితర ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. ఈ నిరసన ప్రదర్శన నేపథ్యంలో వాహనాల రాకపోకలు గంటల కొద్దీ స్తంభించాయి.

డీఎంకే మిత్రపక్షాల ప్రదర్శనకు హాజరైన జనం

న్యాయం చేయాలని ధర్నా

డెంకణికోట న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులు తమ న్యాయమైన కోరికలు తీర్చాలని కోరుతూ మంగళవారం డెంకణికోటలో ఆందోళన చేశారు. పాత పింఛను అమలు చేయాలని, 70 ఏళ్లు దాటిన విశ్రాంత ఉద్యోగులకు 10 శాతం పింఛను పెంచాలి, డైలీ కూలీలు, అంగన్‌వాడి కార్మికులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, గార్డులు, గ్రామ సహాయకులకు పింఛనుగా రూ.7850 నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో మునిరాజులు నేతృత్వంలో నాయకులు నాగరాజన్, దురై తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

అటవీ అధికారుల్ని బెదిరించిన వ్యక్తికి జైలు

డెంకణీకోట: అటవీ అధికారులను బెదిరించిన కేసులో ఓ వ్యక్తి ఊచలు లెక్కపెడుతున్నాడు. శివారులోని అయ్యూరు బీటు నొగనూరు అటవీ ప్రాంతంలో గార్డుగా పనిచేస్తున్న సురేశ్, సహ ఉద్యోగి మారిముత్తు గస్తీ విధుల్లో ఉండగా ములువనపల్లి వాసి జానకిరామన్ ట్రాక్టరులో వస్తూ ఎదురుపడ్డంతో నిలిపి విచారించారు. అధికారులతో అతను దురుసుగా మాట్లాడ్డమే కాక చంపేస్తానంటూ బెదిరించాడు. గార్డు సురేశ్ డెంకణికోట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి జానకిరామన్‌ను అరెస్టు చేశారు.

ద్విచక్రవాహన చోరులకు బేడీలు

ముళబాగిలు, న్యూస్‌టుడే: కేజీఎఫ్ తాలూకా బెతమంగళ పోలీసుస్టేషన్ పరిధిలో పలు వాహన చోరీ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరికి పోలీసులు బేడీలు వేశారు. అంతర్రాష్ట్ర నిందితులైన తమిళనాడులోని వెల్లూరుకు చెందిన కె.కుమార్(24) గుభైంద్రన్(20) లను అరెస్టు చేసి వారి నుంచి దాదాపు రూ.2.70 లక్షల విలువైన ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 5న హుల్కూరుకు చెందిన హరీష్.. హుల్కూరు గ్రామ గేటు దగ్గర పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరీ అయిందని బెతమంగళ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల ఆటకట్టించారు.

చికిత్స పొందుతూ ప్రధానోపాధ్యాయుడి మృతి

ముళబాగిలు, న్యూస్‌టుడే: మాలూరు తాలూకాలోని తలేకుంట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్(వాసు) ప్రమాదంలో గాయపడి గత ఆరు నెలలుగా చికిత్స పొందుతున్నారు. చికిత్స ఫలించక సోమవారం సాయంత్రం మరణించారు. లక్కూరు హోబళి జయమంగళ గ్రామానికి చెందిన ఆయన 18 ఏళ్లుగా తలేకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో పరిక్రమ జట్టుకు విజయం

బెంగళూరు (క్రీడలు) : స్థానిక బీఎఫ్‌సీ మైదానంలో మంగళవారం జరిగిన సూపర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీల్లో పరిక్రమ ఫుట్‌బాల్ జట్టు 3-2 గోల్స్ తేడాతో ఎంఎఫ్ఏఆర్ స్టూడెంట్స్ యూనియన్ ఫుట్‌బాల్ జట్టుపై విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా జరిగిన ఈ పోటీలో విజేతజట్టుకు తంగజ లెన్‌హాకీప్ వరుసగా మూడు గోల్స్ సాధించి హ్యాట్రిక్ వీరుడిగా ప్రేక్షకుల ప్రశంసలందుకున్నాడు. మరొక పోటీలో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ జట్టు ప్రత్యర్థి మద్రాస్ ఇంజినీరింగ్ సెంటర్‌పై 2-2 గోల్స్‌తో పోటీను డ్రా చేసింది.

అమిత్‌షాపై నిప్పులు చెరిగిన ప్రియాంక్

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: దిల్లీ ఎర్రకోట వద్ద సంభవించిన పేలుడు ఘటన దురదృష్టకరమని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పేర్కొన్నారు. గత పదేళ్లుగా హోం శాఖకు నేతృత్వం వహిస్తున్న అమిత్‌షా అత్యంత అసమర్థుడైన మంత్రి అని విమర్శించారు. దిల్లీ, పుల్వామా, మణిపుర్లలో జరుగుతున్న ఘటనలకు బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ నుంచి దేశంలోకి చొరబాటుదారులను అడ్డుకోవడంలోనూ కేంద్ర హోంశాఖ పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. నిఘా వర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న ఘటనను దృష్టిలో ఉంచుకుని అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ రాజధానికి కేంద్ర బిందువుగా ఉన్న ఎర్రకోట వద్దే భద్రత లేదంటే, ఇతర ప్రాంతాల పరిస్థితి అర్థం చేసుకోవచ్చన్నారు. పహల్‌గావ్ ఘటన అనంతరం జాగ్రత్తలు తీసుకోవడం, నిఘాను కట్టుదిట్టం చేసుకోవడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని నిప్పులు చెరిగారు.

ప్రియాంక్ ఖర్గే

రాజకీయాలు మాట్లాడం

మైసూరు, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో దేశంలో పాతిక చోట్ల బాంబు పేలుళ్లు జరిగాయని, ప్రతిసారీ తాము కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చామని కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్ గుర్తు చేశారు. భాజపా నాయకులు అభివృద్ధి పనుల విషయాన్ని ఎప్పుడూ మాట్లాడరని, మత ఘర్షణలు, ఆవు పేడ, గోమూత్రం అంటూ రాజకీయాలు చేస్తుంటారని దుయ్యబట్టారు. ఇక్కడ వచ్చిన స్నేహితులకు కాఫీ, టీ బదులుగా గో మూత్రమే తాగించండని ఎద్దేవా చేశారు. తాలిబాన్ మంత్రి భారత్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన సమయంలో మహిళా జర్నలిస్టులు పాల్గొనకూడదని తాలిబాన్లు జారీ చేస్తే కేంద్రంలో ఒక్క నాయకుడూ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్, ఆడపిల్లలను గౌరవిస్తాం అని చెబుతూ వచ్చిన వారంతా అప్పుడు ఎక్కడ దాక్కున్నారని ఎద్దేవా చేశారు.

జాతీయ దర్యాప్తు దళానికి అప్పగించాలి

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: ఎర్రకోట వద్ద సంభవించిన పేలుడుకు, పరప్పన అగ్రహార కారాగారంలో చరవాణి వినియోగించిన ఉగ్రవాదికి సంబంధం ఉన్నట్లు ఉందని విపక్ష నేత ఆర్ అశోక్ అనుమానం వ్యక్తం చేశారు. పేలుడు సంభవించిన చోట హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే పరిశీలించి, పరిస్థితులను సమీక్షించారని చెప్పారు. మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, దాడి వెనుక పాకిస్థాన్ హస్తం కూడా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. జాతీయ దర్యాప్తు దళానికి తక్షణమే బాధ్యతలు అప్పగిస్తే, ఉగ్రవాదులు ఎవరో తేటతెల్లమవుతుందన్నారు. పరప్పన అగ్రహార కారాగారంలో చరవాణిని యోగిస్తున్నారన్న సమాచారం ఉన్నప్పటికీ పోలీసులు, కారాగార అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి, సిద్ధరామయ్య, పరమేశ్వర్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈవీలపై కేసులు

బెంగళూరు (జీవీనగర), న్యూస్‌టుడే: బీఎంటీసీ బెంగళూరులో నడుపుతున్న విద్యుత్తు బస్సుల (ఈవీ)పై గత రెండున్నరేళ్లలో 627 కేసులు నమోదయ్యాయి. ఇందులో మద్యం తాగి బస్సు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం తదితరాలు కూడా ఉన్నాయి. కేసులు ఎక్కువ కావడంతో డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్‌తో పరీక్ష చేసిన అనంతరమే విధులకు అనుమతిస్తున్నామని రవాణాశాఖ అధికారులు తెలిపారు.

సిట్‌కు లేఖ రాసిన అధ్యక్షురాలు

బీదర్, న్యూస్‌టుడే: ధర్మస్థలలో అనుమానాస్పదంగా మరణించిన, కనిపించకుండా పోయిన యువతుల కేసుల దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు దళాన్ని ఏర్పాటు చేయాలని మహిళా కమిషన్ అధ్యక్షురాలు ప్రభుత్వాన్ని కోరారు. తాను వందలాది మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించుకున్న చిన్నయ్య కేసు దర్యాప్తుకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. గత రెండు దశాబ్దాలలో తమ వారు కనిపించడం లేదంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులకు అనుగుణంగా సిట్‌తో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి లేఖ రాశానని బీదర్‌లో తనను కలుసుకున్న విలేకరులకు అధ్యక్షురాలు తెలిపారు.

నెలాఖరు వరకు గడువు విస్తరణ

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: సామాజిక, ఆర్థిక, విద్యా సమీక్ష (కులగణన)లో పాల్గొనేందుకు సాధ్యం కాని వారికి ఆన్‌లైన్‌లో వివరాలు అందించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీని కోసం ఇచ్చిన గడువు సోమవారం (నవంబరు 10)తో ముగిసింది. ఇప్పటికీ ఆ సదుపాయాన్ని వినియోగించుకోని ప్రజల కోసం గడువును ఈ నెలాఖరు వరకు విస్తరించామని కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన వర్గాల కమిషన్ ప్రకటించింది. మరింత సమాచారం కోసం సహాయవాణి 80507 70004కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.

దావణగెరెకు ఫ్లైబస్ ప్రారంభం

దావణగెరె, న్యూస్‌టుడే: కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దావణగెరెకు నేటి (బుధ) నుంచి ఫ్లైబస్ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. దావణగెరె నుంచి విమానాశ్రయానికి వచ్చి వెళ్లేవారు బెంగళూరుకు వరకు వచ్చి, మరో బస్సు కోసం వేచి చూడకుండా ఉండేలా ఈ బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని కెఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇకపై అన్ని ఫ్లైబస్సుల్లో ప్రయాణించే వారికి నందిని ఉత్పత్తుల లఘు ఉపహారాన్ని ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి తెలిపారు.

ఓబవ్వ ధైర్యం..స్ఫూర్తిమంతం

విగ్రహానికి నివాళులు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే బసవరాజన్ తదితరులు

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: హైదరాలి సైనికులను రోకలి సహాయంతో హతమార్చిన ఒనకే ఓబవ్వ ధైర్యం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని అదనపు జిల్లాపాలనాధికారి కుమారస్వామి పేర్కొన్నారు. ఆమె సామాన్య కాపలాదారుని భార్య అయినా సమయస్ఫూర్తిని ప్రదర్శించి చిత్రదుర్గం కోటపై దాడిని తిప్పికొట్టిందన్నారు. మంగళవారం ఓబవ్వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటం ఊరేగింపును ప్రారంభించి ఆయన మాట్లాడారు. యువత దేశ భక్తిని చాటుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సహాయక కమిషనర్ మహబూబ్ జిలాని ఖురేశి, కన్నడ సంస్కృతి శాఖ సహాయక డైరక్టర్ డాక్టర్ గుర్నాథ్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌కె బసవరాజన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ జానపద కళాకారుల బృందాలు ఊరేగింపులో సందడి చేశాయి.

విద్యార్థులకు మానవీయ విలువలు ఉండాలి

పార్వతిదేవి సమక్షంలో మాట్లాడుతున్న నవీన్‌జోసెఫ్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు మానవీయ విలువలు, సామాజిక బాధ్యతలపైన దృష్టి పెట్టాలని విద్యావేత్త డా.బి.పార్వతిదేవి సూచించారు. మంగళవారం బెంగళూరు నగర విశ్వవిద్యాలయం నూతన శిక్షణ విభాగంలో భారత తొలి శిక్షణ మంత్రి డా.మౌలానా అబుల్‌కలాం అజాద్ జయంతి సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వ్యక్తిత్వ వికాసం గురించి శిక్షణ సంస్థల్లో మరింత ప్రాధాన్యమివ్వాలని కోరారు. సమాజంలో అశక్తులకు సహాయం చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎ.నవీన్‌జోసెఫ్ మాట్లాడుతూ విమర్శనాత్మక మనోభావం, సమానతల గురించి వివరించారు. కార్యక్రమంలో ఇతిహాస విభాగానికి చెందిన డా.ఎం.మాలినీ, ఎన్ఎస్ఎస్ సంచాలకుడు డా.గోవిందేగౌడ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ పత్రాలతో యోగసంస్థాన్ సొమ్ముకు ఎసరు!

ఈనాడు, హైదరాబాద్: ఎంతో నమ్మకంతో యోగ కేంద్ర బాధ్యతలు అప్పగిస్తే నకిలీపత్రాలు, ఫోర్జరీ సంతకాలతో భారీ మోసానికి పాల్పడ్డారంటూ బాధితుడిచ్చిన ఫిర్యాదుతో ఇద్దరు నిందితులపై నగర సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు అర్బన్ జిల్లా హోబ్లిలో వివేకానంద యోగ అనుసంధాన సంస్థాన్ (వివైఏఎస్ఏ) ప్రశాంత్ కుటీర్ ఉంది. తమిళనాడులో ఛారిటబుల్ సొసైటీగా రిజిస్టర్ అయిన ఈ సంస్థ బెంగళూరులోని కెంపెగౌడనగర్‌లోని ప్రధాన కార్యాలయం నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తుంది. మేనేజింగ్ కమిటీ తీర్మానంతో 2009లో కాచిగూడ లింగంపల్లి ప్రాంతంలో హైదరాబాద్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. దానికి సెక్రటరీగా మదన్ మోహన్ పాండే, జనరల్ సెక్రటరీగా విజయలక్ష్మిని నియమించారు. వీరిద్దరికి అక్కడ కార్యకలాపాల పర్యవేక్షణ, నిర్ణయాల బాధ్యతలు అప్పగించారు. యోగసంస్థాన్ పేరిట న్యూనల్లకుంటలోని బ్యాంకులో ఖాతా ప్రారంభించారు. దాతల విరాళాలు, ఖర్చులు తదితర నగదు లావాదేవీలకు ఆ బ్యాంకు ఖాతానే ఉపయోగించాలని నిర్వాహకులు వారికి నిబంధన విధించారు. దీనికి విరుద్ధంగా వీరిద్దరు నకిలీ పత్రాలు సృష్టించి మరో బ్యాంకు ఖాతా ప్రారంభించారు. విరాళాలిచ్చిన దాతలకు చేతిరాతతో రాసిన రశీదులు ఇచ్చారు. అధికారికంగా ఎలక్ట్రానిక్ రశీదులు ఇవ్వాలని కోరిన దాతలకు సాకులు చెబుతూ తప్పించుకున్నారు. బెంగళూరులోని సంస్థ జాయింట్ సెక్రటరీకి విషయం తెలియడంతో 2016లో హైదరాబాద్ బ్రాంచి కార్యకలాపాలకు అంతర్గత ఆడిటింగ్ నిర్వహించారు. ఆడిట్ నివేదికలో రూ.20కోట్లు నగదు లావాదేవీల్లో తేడాలున్నట్టు గుర్తించారు. దీనిపై అదే ఏడాది బెంగళూరు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాజాగా ఈ కేసును హైదరాబాద్‌కు బదిలీ చేయటంతో మదన్‌మోహన్ పాండే, కె.విజయలక్ష్మిపై నగర సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దొంగలు బాబోయ్ దొంగలు

పావగడ,న్యూస్‌టుడే: పట్టణంలో చోరీలు షరా మామూలుగా మారాయి. విశ్రాంత ఉపాధ్యాయుడిపై దాడి చేసి ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, నగదును దోచికెళ్లిన ఘటన మరువక ముందే మరో చోరీ జరిగింది. ఈ ఘటన సోమవారం రాత్రి పట్టణంలోని కాళిదాసనగర్‌లోని ఓబలమ్మ ఇంట్లో చోటుచేసుకుంది. కూరగాయలు వ్యాపారం చేసుకొంటూ జీవనం సాగిస్తున్న ఓబలమ్మ కింద ఉన్న ఇంటికి, గేటుకు తాళం వేసి పైనున్న గదిలో నిద్రిస్తుండేది. విషయం పసిగట్టిన దుండగులు కింద ఇంటి తాళాలను పగులగొట్టి ఇంట్లో చొరబడ్డారు. మనుమరాలి వేడుకకని బీరువాలో దాచిన రూ.2 లక్షల నగదు, ఆభరణాలను దోచుకెళ్లినట్లు ఓబులమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. నిరంతరం కష్టపడి దాచుకొన్న నగదు, ఆభరణాలను ఎత్తుకెళ్లారని.. ఇప్పుడు ఏమి చేయాలంటూ ఆమె విలపించింది. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బీరువాలో చిందరవందరగా పారేసిన దుస్తులు

బాధితురాలు ఓబులమ్మ

ఆధునిక చికిత్సలతో లోపాల సవరణ

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: మారతహళ్లిలో 14 ఏళ్ల క్రితం నెలకొల్పిన తమ ఆసుపత్రిలో ఫ్యాకోఎమల్సిఫికేషన్, ఫెమ్టో లేజర్ సాంకేతికతలతో చికిత్సలు అందిస్తున్నామని వాసన్ ఐ కేర్ వైద్యులు తెలిపారు. దృష్టి లోప సమస్యలు ఎదుర్కొంటున్న వారిలో ఎక్కువ మంది లాసిక్, రిఫ్రాక్టివ్ కరెక్షన్లు చేయించుకుంటున్నారని ప్రకటించారు. ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆసుపత్రి వైద్యులు కనిష్క్ ఖారె, జి భవ్య, కె గౌరి, ఎం సౌమ్య, జ్యోత్స్న రాజగోపాల్ విలేకరులతో మాట్లాడారు. మారతహళ్లి, బెళ్లందూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఉచిత నేత్ర పరీక్షలు, నేత్ర దానం చేయాలని జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.

సమావేశంలో పాల్గొన్న వైద్యులు

లంచావతారులకు లోకాయుక్త సంకెళ్లు

తుమకూరు, న్యూస్‌టుడే: లంచం తీసుకుంటూ ముగ్గురు ప్రభుత్వోద్యోగులు లోకాయుక్త పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటన మంగళవారం వెలుగుచూసింది. జిల్లాలోని తిపటూరు సబ్‌డివిజనల్ విభాగంలోని పాఠశాలల మరమ్మతులకు సంబంధించిన అభివృద్ధి పనుల బిల్లు మంజూరుకు రూ.47,500 లంచం స్వీకరిస్తూ వీరు దొరికిపోయారు. జిల్లా పంచాయతీ ఇంజినీరింగ్ శాఖకు చెందిన ఈ ముగ్గురిని అరెస్ట్ చేశారు. శివమొగ్గ జిల్లా హొసనగర ప్రాంతానికి చెందిన ఎస్.సునీల్ కంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన గాంధీనగరలోని ఉర్దూ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, కన్నడ ప్రాథమికోన్నత పాఠశాల భవనాల మరమ్మతు, అభివృద్ధి పనులు చేశారు. వాటికి సంబంధించిన బిల్లులు రూ.3,41,000 మంజూరు కావాల్సి ఉంది. కన్నడ పాఠశాల మరమ్మతు పనులకు సంబంధించి రూ3,09,046 లక్షల చెల్లింపు విషయమై తిపటూరు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయంలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సి.స్వామి, సహాయక ఇంజినీర్ సుహాస్, కంప్యూటర్ ఆపరేటర్ హరీష్ ముగ్గురూ.. సునీల్‌ను లంచం డిమాండు చేశారు. ఆయన ఈ విషయాన్ని తుమకూరు లోకాయుక్త పోలీస్ కార్యాలయానికి వెళ్లి పిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన కె.సురేష్ ఆధ్వర్యంలోని లోకాయుక్త బృందం ఈ లంచావతారుల ఆటకట్టించారు. అసిస్టెంట్ ఇంజినీర్ సుహాస్, కంప్యూటర్ ఆపరేటర్ హరీష్.. ఇద్దరూ గూగుల్‌పే చేయించుకోగా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సి.స్వామి ప్రభుత్వ అతిథి గృహంలో రూ.34,500 లంచం స్వీకరిస్తూ లోకాయుక్త పోలీసు బృందానికి ప్రత్యక్షంగా దొరికిపోయారు.

అసిస్టెంట్ ఈఈ స్వామి

అసిస్టెంట్ ఇంజనీర్ సుహాస్

కంప్యూటర్ ఆపరేటర్ హరీష్

విద్యార్థులు ఆహ్లాదంగా గడపాలి

పావగడ,న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్య ఒక్కటే పరమావధిగా కాకుండా ఆరోగ్యకరమైన మంచి వాతావరణంలో ఆహ్లాదంగా గడపాలని తుముల్ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ సూచించారు. ఆయన పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థుల కోసం కర్ణాటక అరణ్య శాఖ వారు ఏర్పాటు చేసిన 2025-26 సంవత్సరపు చిన్నర వన దర్శన అనే రెండు రోజుల విహార యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు తుమకూరులోని మల్లసంద్ర తుముల్ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ప్రాంతీయ అటవీశాఖకు చేరుకోగానే ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ విచ్చేసిన వారిని ఆహ్వానించారు. యాత్రను ప్రారంభించి అటవీశాఖ వారు సరఫరా చేసిన పాఠశాల బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుముల్ డైరెక్టర్లు నంజేగౌడ, బి.నాగేశ్‌బాబు, చంద్రశేఖరరెడ్డి,ఎం.ప్రకాష్, మధుగిరి డివిజన్ అటవీశాఖాధికారి మల్లికార్జున్, తాలూకా జోనల్ ఫారెస్ట్ అధికారులు రాకేష్, బసవరాజు, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

విహార యాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్ తదితరులు

అలరించిన నాట్య ప్రదర్శన

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: వర్ధమాన కళాకారిణి ఆరతి నాయర్ కూచిపూడి నాట్యప్రదర్శన ప్రేక్షకుల్ని విశేషంగా అలరించింది. నాట్య లలితం పేరిట ఈ ప్రదర్శనను సంజయ్‌నగర్ రమణమహర్షి హెరిటేజ్ ఆడిటోరియంలో నిర్వహించారు. శారదా స్తుతి, జతిస్వరం, భామాకలాపం, తరంగం, మరకత మణిమయ చేలా..నారాయణీయం, తదితర నృత్య ప్రక్రియలను ప్రదర్శించి అబ్బురపరిచారు. ప్రముఖ కూచిపూడి నాట్య విదుషి దీపానారాయణన్ శిక్షణలో ఆరతి నృత్యంలో ప్రావీణ్యం సాధించారు. కార్యక్రమానికి ఇస్రో సంస్థ మాజీ అధ్యక్షుడు డా.రాధాకృష్ణన్, డా.ఉషా ఆర్.కె. ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమెను అభినందించారు. కార్యక్రమానికి అసంఖ్యాకంగా అభిమానులు హాజరయ్యారు.

కళాకారిణి ఆరతి నాయర్ నాట్య విన్యాసం

వైభవంగా దీపోత్సవం

యళచేపల్లి(బేరికె), న్యూస్‌టుడే: శూలగిరి యూనియన్ యళచేపల్లిలోని పార్వతీ పుట్టలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త సాధుమాత వెంకటమ్మ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కార్తిక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. రాత్రంతా దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. స్వామి వారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణలు, అర్చనలు, వివిధ పూజలతోపాటు మహామంగళ హారతి, భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాధుమాత వెంకటమ్మ దీపాన్ని తలపై మోసుకొని దేవాలయం చుట్టూ ప్రదర్శనగా వచ్చి ధ్వజస్తంభంపై దీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యనిర్వాహకులు నారాయణస్వామి, లగుమప్పస్వాములు మంజమ్మ, లగుమప్పగౌడు, అశ్వథప్ప, రామలింగేశ్, స్థానికులు, సమీప గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తలపై దీపం మోసుకొస్తున్న సాధుమాత వెంకటమ్మ

సత్తా చాటిన నగర బాక్సర్లు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: మినీ కర్ణాటక గేమ్స్-2025 క్రీడోత్సవాల్లో బెంగళూరు అర్బన్ బాక్సర్లు తమ సత్తాను నిరూపించుకున్నారు. కంఠీరవ క్రీడాంగణంలో జరిగిన బాక్సింగ్ పోటీలో కె.రచిత్‌తరుణ్, పరిణిత పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. కర్ణాటక ఒలింపిక్ సంఘం, రాష్ట్ర యువజన సేవా క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఇక్కడి కంఠీరవ క్రీడాంగణంలో జరిగిన పోటీల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ కర్ణాటక-శాక్‌తో అనుబంధం ఉన్న రచిత్‌తరుణ్ అండర్ 58-60 కిలోల విభాగంలో మూడు మ్యాచ్‌ల్లోను తన ఆధిపత్యాన్ని కొనసాగించి పసిడి పతకాన్ని దక్కించుకున్నాడు. కర్ణాటక ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు డా.కె.గోవిందరాజు, కేఏబీఏ అధ్యక్షుడు డా.మంజేగౌడ, సాయిసతీష్, బీఎఫ్ఐ జనరల్ సెక్రటరీ హెచ్.కెప్టెన్ బి.ధనసంజయన్ సమక్షంలో బంగారు పతకాన్ని, ప్రశస్తి పత్రాన్ని అందుకున్నాడు.

● బాలికల విభాగం బాక్సింగ్ పోటీల్లో ఎం.పరిణిత బంగారు పతకాన్ని సాధించింది. 50-55 కిలోల విభాగంలో పాల్గొన్న పరిణిత తన ప్రతిభను కనబరిచింది. అధ్యక్షుడు గోవిందరాజు చేతుల మీదుగా స్వర్ణపతకాన్ని, ప్రశస్తి పత్రాన్ని అందుకొంది.

బంగారుపతకాలు అందుకుంటున్న రచిత్‌తరుణ్, పరిణిత

(c) eenadu

బళ్లారి

● బళ్లారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో మధ్వారాధన

మాన్వి: నారాయణతీర్థుల 52వ ఆరాధనను పురస్కరించుకుని స్థానిక ఆశ్రమంలో మంగళవారం మధ్వారాధనను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ పూజ, భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. హరికథామృతసార గ్రంథ పారాయణం, అష్టోత్తర పారాయణం, పండిత్ నారాయణదాసులు భాగవత ప్రవచనాలు చెప్పారు. సాయంత్రం పల్లకి సేవ నిర్వహించారు. సురేంద్రాచార్ సారథ్యంలో ఆరాధన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ కృష్ణమూర్తి, విజయరావు కుపనేళి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముద్దురంగారావు ముతాలిక్, భీమసేనరావు, వెంకోబరావు, శ్రీరామస్వామి, నరసింహాచార్, స్థానిక బ్రాహ్మణ, ఆర్యవైశ్య సముదాయం ప్రముఖులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలని వినతి

మాన్వి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న నౌకర్లు, సిబ్బంది వర్గం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కర్ణాటక రాష్ట్ర గ్రామ పంచాయతీ నౌకర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విధులు నిర్వహిస్తున్న నౌకర్లకు అనేక నెలలుగా జీతాలు విడుదల చేయలేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాలూకా పంచాయతీ కార్య నిర్వాహణాధికారి ఖాలిద్ అహ్మద్‌కు అందించారు. సమితి గౌరవాధ్యక్షుడు హెచ్.షర్ఫుద్దీన్, అధ్యక్షుడు అంబణ్ణ నాయక్, కార్యాధ్యక్షుడు మహ్మద్ నీర్‌మాన్వి, ప్రధాన కార్యదర్శి సుభాన్, కోశాధికారి చంద్రశేఖర్ కపగల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పత్తి సేకరణ కేంద్రం తెరవరూ!

రాయచూరు: దేవదుర్గ తాలూకా గబ్బూరు ఫిర్కా పరిధిలోని గూగల్ గ్రామంలో సీసీఐ పత్తి సేకరణ కేంద్రాన్ని తెరవాలని రాజ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ పాటిల్ జిల్లా పాలనాధికారి నితీష్‌కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా కేంద్రాలను ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని అయితే దేవదుర్గ తాలూకాలో ఒకే ఒక కేంద్రాన్ని పెట్టడం శోచనీయమని పేర్కొన్నారు. గూగల్ చుట్టుపక్కల 50 గ్రామాల్లో పత్తి పంట వేశారని.. అందువల్ల ఇక్కడ కేంద్రాన్ని స్థాపించాల్సిన అవసరముందని వివరించారు. ప్రస్తుతం సుదూరంలోని దేవదుర్గకు తీసుకెళ్లడంతో సమయం వృథా అవుతోందని, రవాణా ఖర్చులు భారమవుతున్నాయన్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

రాయచూరు: రాయచూరు నుంచి మంత్రాలయానికి వెళుతున్న ఈశాన్య కర్ణాటక రవాణా బస్సు మంగళవారం సాయంత్రం మలియాబాద్ క్రాస్ దగ్గర అదుపు తప్పి పక్కకు దూసుకొని పోయింది. బండరాళ్ల ఆసరాగా నిలవడంతో ముందుకు వెళ్లలేక నిలబడిపోయింది. మొత్తం 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపడం వల్లే అదుపు తప్పిందని అనుమానిస్తున్నారు. యరగేరా పోలీస్ ఠాణా పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది.

ఉభయతారకం.. ప్రభుత్వ ఉపాయం

◆ సంక్రాంతి తర్వాత ఆహార కిట్ ◆ కంది రైతులకు ఆపన్న హస్తం..ప్రజలకు పోషకాహారం

రాయచూరు ఏపీఎంసీలో రహదారి మీద కంది రాసులు (గత సీజన్‌లో)

రాయచూరు, న్యూస్‌టుడే: అన్నభాగ్య పథకంలో ఐదు కిలోల బియ్యానికి బదులుగా ఇందిరా కిట్ పంపిణీ కార్యక్రమం ఈ ఏడాది ప్రారంభం కావడం సందేహమే. ఈ నెల రేషన్ కోటాలో కిట్ సరఫరా ప్రస్తావన లేదు. వచ్చే నెల అమలు అనుమానమే. బహుశా సంక్రాంతి తర్వాత మొదలయ్యే అవకాశం కన్పిస్తోంది. రెండు కిలోల కంది పప్పు, కిలో నూనె, కిలో జొన్న లేక రాగులు, కిలో ఉప్పును చౌక ధాన్యపు డిపోల ద్వారా అందజేయాలని అక్టోబరు 9న జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానించారు. నవంబరు నుంచి ఇవ్వాలని అనుకున్నారు. కొనుగోళ్ల బాధ్యతను ఆహార పౌర సరఫరా నిగమకు అప్పగించారు. తొలి విడత రూ.6119 కోట్ల టెండర్లు పిలవటానికి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలి. అధికారులు ఇంకా తేల్చలేదు. ఆర్థికశాఖ పచ్చ జెండా ఊపాకే గుత్తేదార్లు ఈ-పరిపాలన పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత వేలం పాటలో పాల్గొనాలి. ఇందుకు కనీసం నెల రోజులు అవసరం. టెండర్ దక్కించుకున్న గుత్తేదారు ఆహార ధాన్యాలను సేకరించుకునేందుకు 60 రోజుల గడువు ఇవ్వాలి. అన్ని అనుకున్నట్లు జరిగితే వినియోగదారుడికి చేరటానికి మూడు మాసాల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

22 వేల టన్నులు అవసరం

కర్ణాటకలో కోటికి పైగా అంత్యోదయ, బీపీఎల్ కార్డులు ఉన్నాయి. ఒక్కో కార్డుకు రెండు కిలోలు ఇవ్వడం వల్ల సుమారు 2 కోట్ల కిలోలు(22046.226 టన్నులు) డిపోలకు సరఫరా చేయాలి. కంది రైతుకు శాశ్వతంగా చేయూత ఇవ్వాలన్న సదుద్దేశంతో, పేదలకు పోషకాహారాన్ని అందించేందుకు సర్కారు మెరుగైన నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ ధర కంటే తక్కువకే బేడలను డిపోల ద్వారా విక్రయిస్తున్నారు. రాష్ట్రం ఇచ్చే ఉచిత బియ్యం స్థానంలో కిట్ ఇస్తారు. కేంద్రం గరీబ్ కల్యాణ పథకంలో కార్డులోని ఒక్కో సభ్యుడికి 5 కిలోల బియ్యం ఇవ్వడం కొనసాగనుంది.

సేకరణ సులభమేనా?

కందిని ఎక్కువగా పండించే కల్యాణ కర్ణాటక ప్రాంత జిల్లాలోని కలబురగి, యాదగిరి, రాయచూరు, బీదర్‌లో అతి వృష్టి, తుపాను కారణంగా దిగుబడులు పతనమయ్యాయి. పొరుగున మహారాష్ట్రలో పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో అవసరమైనంత ధాన్యం సేకరణ సాధ్యమవుతుందా? అన్న ప్రశ్న తలెత్తింది. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. టెండర్‌లో పాల్గొనేందుకు ఎంత మంది ఆసక్తి చూపుతారో చూడాల్సింది.

ఘనంగా దీపోత్సవం

రాయచూరు, న్యూస్‌టుడే: నగరంలోని శైవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. కార్తిక మాసం మూడో సోమవారం ఆలయాల్లో దీపోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు భక్తుల తాకిడి కనిపించింది. శివయ్య నామస్మరణతో ఆలయాలు హోరెత్తాయి. మహిళలు సామూహికంగా దీపాలు వెలిగించారు. జ్యోతులతో ఆలయం దేదీప్యమానంగా శోభిల్లింది. కృష్ణదేవరాయ కాలనీ మధురానగర్ బిల్వ మందిరం వద్ద మహా శివుడికి, దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దీపోత్సవాన్ని నిర్వహించారు. ఇస్కాన్ ఆలయం ఆధ్వర్యంలో శ్రీమద్భాగవత సత్సంగ కార్యక్రమం నిర్వహించారు. భక్తి కీర్తనలు, గీతాలు ఆలపించారు. చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఆశీర్వాదాద, సుచిత్ర, నిసర్గ, బృందావన, న్యూ ఎన్‌జీవో కాలనీల, జయ, వాసవి, జవహర్‌నగర్లకు చెందిన భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షించారు.

దీపాలు వెలిగిస్తున్న మహిళలు

భారీగా మాదక ద్రవ్యాల జప్తు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : యువత, ఉద్యోగులకు మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న లైబీరియా జాతీయుడు కౌదేశ్ ప్రిన్స్ (30) అనే వ్యక్తిని ఆవలహళ్లి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.1,07,400 విలువైన ఎండీఎంఏ గుళికలను జప్తు చేసుకున్నారు. బిదరహళ్లి కమ్మసంద్ర కూడలి వద్ద బాడుగ ఇంట్లో ఉంటున్న నిందితుడు కంప్యూటర్ ఇంజినీరింగ్ పట్టభద్రుడు. పాస్‌పోర్టు జప్తు చేసుకుని, వీసా కాలపరిమితిని పరిశీలిస్తున్నామని అధికారులు చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు మాదక ద్రవ్యాలు తెప్పించి నగరంలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడని గుర్తించామన్నారు. వైట్‌ఫీల్డ్ డీసీపీ కె.పరశురామ్, ఏసీపీ రీనా సువర్ణ మార్గదర్శకత్వంలో ఆవలహళ్లి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి నేతృత్వంలోని సిబ్బంది నిందితుడ్ని అరెస్టు చేశారని కొత్వాలు తెలిపారు.

మెజిస్టిక్‌పై డేగకన్ను

ఢిల్లీ ఎర్రకోట ముంగిట పేలుడు అనంతరం.. బెంగళూరు పోలీసులు ప్రజల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బెంగళూరు నగరంలో నిత్యం లక్షలాది మందితో కిటకిటలాడే మెజిస్టిక్ (కెంపేగౌడ) ప్రయాణ ప్రాంగణాన్ని జల్లెడపట్టి.. అనుమానాస్పద వస్తువుల ఏరివేతకు కంకణం కట్టుకున్నారు. నిపుణులైన సాయుధులు ఈ ప్రాంగణంలోని అన్ని విభాగాలనూ చుట్టేసి తనిఖీ చేయడానికి మంగళవారమంతా కేటాయించారు. రాత్రికీ ఈ తనిఖీలు కొనసాగిస్తామని నగర పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ వెల్లడించారు. బస్సులు, రైళ్లు, మెట్రో రైళ్లు ఈ మెజిస్టిక్ నుంచే ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న క్రమంలో భద్రతకు పెద్దపీట వేస్తున్నారు.

-న్యూస్‌టుడే, బెంగళూరు

ప్రయాణ ప్రాంగణంలో క్షుణ్నంగా తనిఖీలు

లగేజీ భద్రపరిచిన విభాగంలో పరిశీలన

ఆటో ఆసామి

ఉచిత సేవల స్ఫూర్తి ప్రదాత

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: ఆపదలో ఆదుకున్న వారిని దేవుడంటాం. అవసరార్థులకు ఈ ఆటోవాలా అచ్చంగా అలాగే కనిపిస్తున్నారు. వివిధ వర్గాల ఆటో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన బెంగళూరు వాసి మణివేల్ తనవంతు సేవలందిస్తున్నారు. తన ఆటోలో ప్రయాణించే విద్యార్థినులు, ఉద్యోగినులు నెలసరి వేళ ఇబ్బందిపడకుండా ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్స్ అందుబాటులో ఉంచారు. ఆటోలో ప్రయాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ట్రాఫిక్‌లో ఇరుక్కుంటే గమ్యస్థానం చేరుకొనే లోపు పనిచేసుకోవడానికి ఉచితంగా వైఫై సదుపాయం కల్పించారు. తాగునీరు, దారి మధ్యన బోరు కొడితే చదువుకోవడానికి వివిధ భాషల పుస్తకాలూ ఆటోలో అందుబాటులో ఉంటాయి. వివిధ భాషల ప్రయాణికుల కోసం కన్నడ, ఆంగ్ల, హిందీ, తెలుగు, తమిళం, మలయాళం పుస్తకాలు ఏర్పాటు చేయడం విశేషం. గర్భిణులు, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న డయాలసిస్ రోగులకు 10 కిలోమీటర్ల లోపు దూరంలోని ఆసుపత్రులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఆయన ఆటోలో అన్ని కీలక భాషల పుస్తకాలను అందుబాటులో ఉంచారు.

● తమిళనాడు కల్లకురిచికి చెందిన మణివేల్ తన నాల్గో ఏటనే తల్లిదండ్రులను పోగొట్టుకొని అనాథగా పెరిగారు.

● ఉపాధి కోసం బెంగళూరుకు వచ్చిన ఆయన 2019లో సొంత ఆటోను కొనుగోలు చేశారు. తన ఆటో ప్రయాణికులు గమ్యం చేరాక సంతోషంగా దిగివెళ్లడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. తన సేవలతో మణివేలు ఇతర ఆటో చోదకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

తనకు ఆధారమైన ఆటోతో మణివేల్

విశ్వ కబడ్డీ జట్టులో ధనలక్ష్మి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 15న ప్రారంభంకానున్న కబడ్డీ మహిళల విభాగం ప్రపంచకప్ పోటీల్లో తలపడే భారత జట్టు సభ్యురాలిగా దక్షిణ కన్నడ జిల్లా సూరత్కల్‌కు చెందిన క్రీడాకారిణి ధనలక్ష్మి పూజారి ఎంపికైంది. దక్షిణ భారతం నుంచి జాతీయ జట్టులో చోటుదక్కించుకున్న ఏకైక క్రీడాకారిణి ఆమె ఒక్కరే కావడం ప్రస్తావనార్హం. ఆళ్వాస్ స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన ఆమె ఆల్‌రౌండర్‌గా రాణిస్తోందని ఆళ్వాస్ శిక్షణ ప్రతిష్ఠాన అధ్యక్షుడు డాక్టర్ ఎం.మోహన్‌ఆళ్వా వెల్లడించారు. ఆళ్వాస్ క్రీడా దత్తత పథకంలో ఉచితంగా డిగ్రీ, స్నాతకోత్తర విద్య ఆమె పూర్తి చేసినట్లు వివరించారు. జాతీయ జూనియర్, సీనియర్ నేషనల్స్, ఫెడరేషన్ కప్ పోటీల్లో 12 సార్లు కర్ణాటక తరఫున ఆమె చక్కగా రాణించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం గుజరాత్‌లోని గాంధీనగరలో క్రీడా ప్రాధికార కేంద్రంలో తుది శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. కర్ణాటక అమెచ్యూర్ కబడ్డీ సంఘం, దక్షిణ కన్నడ జిల్లా కబడ్డీ సంఘాలు ధనలక్ష్మికి పూర్తి సహకారం అందించిన విషయాన్ని ప్రస్తావించారు.

ధనలక్ష్మి పూజారి

16న కమ్మసంఘం కార్తిక వనభోజనం

సింధనూరు, న్యూస్‌టుడే: ఏటా సింధనూరు కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తిక వనభోజన వేడుక నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కమ్మ సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష, ఇతర పాలక మండలి సభ్యులు మంగళవారం వెల్లడించారు. సంప్రదాయం ప్రకారం కార్తిక మాసంలో వనభోజన వేడుకలు ఆచరిస్తూనే సింధనూరులో ఏటా ఈ వేడుకలో ఇతర కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు జరపడం ఆనవాయితీగా వస్తోందని అధ్యక్షుడు శ్రీహర్ష చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 'ధర్మ రక్షక, సాధక రత్న, సేవారత్న-2025 అనే మూడు పురస్కారాలు సమాజంలో ఉన్నత వ్యక్తులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కమ్మసమాజానికి, తెలుగుదనానికి వన్నె తెచ్చే ప్రముఖ వ్యక్తులకు వేదికపై ఈ పురస్కారాలు అందించనున్నట్లు వివరించారు. 16న ఈజే.హొసళ్లిక్యాంపులోని శ్రీయలమంచలి వాసుదేవరావు కమ్మవారి కల్యాణ మండపం వేదికగా ఈ వనభోజన వేడుక ఉదయం శ్రీరమాసత్యనారాయణస్వామి వ్రతకల్పంతో కార్యక్రమాలు ఆరంభమవుతాయని, అనంతరం వివిధ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సభా కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సంఘం పాలకమండలి సభ్యులు ఉత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు.

వనభోజన వేడుక ఆహ్వాన పత్రికలు విడుదల

డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం వద్ద ప్రాధేయపడి మస్కి నియోజకవర్గం తుర్విహాళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయించా.. దీనిని క్షేత్రం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మస్కి శాసనసభ్యుడు ఆర్.బసనగౌడ ప్రజలకు విన్నవించారు. ఆయన మంగళవారం తుర్విహాళలోని పీహెచ్‌సీ, అందులోని డయాలసిస్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడున్న వైద్యులు జీవనజ్యోతి, దీపిక, విరుపాక్షప్ప, అంబిక ఎమ్మెల్యేకు ఆసుపత్రి పనితీరును వివరించారు. నాలుగు పడకలు గల ఈ డయాలసిస్ కేంద్రం క్షేత్రం ప్రజలకు ఎంతో అనుకూలం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఇంతకాలం ఇక్కడి రోగులు సింధనూరు ఆసుపత్రికి వెళ్తుండే వారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదన్నారు. మస్కి నియోజకవర్గంలోని 36 గ్రామాలు 14 హట్టి గ్రామాల ప్రజల్లో మూత్రపిండాల సమస్యను ఎదుర్కొనే రోగులు తుర్విహాళలోనే వైద్య సదుపాయం పొందుతారన్నారు. తాలూకా వైద్యాధికారి అయ్యనగౌడ, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు బాపూగౌడ దేవరమని తదితరులు ఆయన వెంట ఉన్నారు.

తుర్విహాళ ఆసుపత్రిలో రోగిని పలకరిస్తున్న మస్కి ఎమ్మెల్యే ఆర్.బసనగౌడ

ఓబవ్వ ధైర్యం.. మహిళలకు ఆదర్శం

ప్రసంగిస్తున్న జిల్లా పాలనాధికారి నీతీష్

మాన్వి: ఓబవ్వ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ అధికారులు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యాన మంగళవారం రంగమందిరంలో వీర వనిత ఒనకె ఓబవ్వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి జిల్లా పాలనాధికారి నీతీష్ పూలమాల వేసి, ప్రముఖులతో కలసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఓబవ్వ సమయ ప్రజ్ఞ, ధైర్య, సాహసాలు మహిళలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శత్రు సైన్యం కోటను ముట్టడించినప్పుడు ఆమె బెదరక రోకలి(ఒనకె)ను ఆయుధంగా మార్చుకుని సైనికుల తలలు పగులకొట్టి రాజ్యాన్ని రక్షించుకున్న వీర నారిగా అభివర్ణించారు. ఏఎస్పీ కుమారస్వామి ప్రసంగిస్తూ మహిళల్లో తెగువను నింపేందుకు జయంతిని ఆచరిస్తున్నారని తెలిపారు. కీలకోపన్యాసం చేసిన శిల్పకళ మాట్లాడుతూ చిత్రదుర్గం కోటను కాపాడుకునేందుకు ఆమె పోరాట పటిమ ప్రత్యర్థులకు చెమటలు పట్టించాయన్నారు. పురుషుడి విజయం వెనుక స్త్రీ శక్తి ఉంటుందన్న దానికి ఓబవ్వ నిదర్శమని తెలిపారు. రాయచూరు తహసీల్దార్ సురేష్ వర్మ, డీహెచ్ఓ డాక్టర్ సురేంద్రబాబు, తాలూకా గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు పవన్ పాటిల్, వాల్మీకి విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడు చెన్నబసవ తదితరులు వేదికను అలంకరించారు.

మాన్వి: వీరవనిత ఒనకె ఓబవ్వ జయంత్యుత్సవాన్ని తాలూకా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిరాడంబరంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ సభాంగణంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఓబవ్వ చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించడం ద్వారా జయంతిని ఆచరించారు. ఉప తహసీల్దార్ దేశాయి ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెక్కలు తొడిగిన కళా లోకం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటక పారంపరిక హస్తకళలు, భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్) ఉన్న ప్రత్యేక ఉత్పత్తులను దేశ, విదేశాలకు చెందిన ప్రయాణికులకు అందించేందుకు బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఆవరణలో పరిశ్రమల శాఖ 'కళా లోకం' పేరిట ప్రత్యేక షోరూమ్‌ను మంగళవారం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ సంయుక్తంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. సీఎం, డీసీఎం ఇద్దరూ కాన్వాసుపై రంగులు వేసి, గంటను మోగించి దీన్ని ప్రారంభించారు. కర్ణాటక పరిశ్రమల శాఖ చరిత్రలో ఇదొక సంతోషకరమైన సందర్భమని చెప్పారు. ప్రయాణికుల రద్దీలో కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలో మూడో స్థానంలో ఉందన్నారు. ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు గంధపు చెక్కలతో చేసిన బొమ్మలు, మైసూరు శ్యాండల్‌సబ్బు, చందన తైలం, మైసూరు పట్టు చీరలు, ఇళకల్ చీరలు, లంబాడీల దుస్తులు, బిదరి కళాకృతులు, కాఫీ, చేనేతలు, పానీయాలు తదితర 45 జీఐ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శన, విక్రయాలు చేపడుతున్నామని తెలిపారు. రెండో టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన ఈ విక్రయశాల ద్వారా కర్ణాటక హస్తకళలు, సంస్కృతి, ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు అవకాశం కలుగుతుందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. అధికారులు సెల్వకుమార్, గుంజన్ కృష్ణ, సీఎస్ నాడగౌడ, జ్యోతి, బెంగళూరు గ్రామీణ జిల్లాధికారి ఏపీ బసవరాజు తదితరులు షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి స్మరణిక అందిస్తున్న మంత్రి ఎంబీ పాటిల్

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY

E.A No. 87 OF 2025
IN
E.P No. 532 OF 2022

Between:
M/s. The Irrigation Employees Co-Operative Housing Society Ltd. ...Petitioner/DHR
AND
K. Krishna Kumar & Another ...Respondent/JDR's

To
K. Krishna Kumar, S/o Surya Rao,
H.No. 6-1-441/9A, Sindhanur (PO),
Raichur (DIST), Karnataka - 584128
...Respondent/JDR No. 1

The DHR has filed the above Executive Petition for recovery of arrears pending in the Petition Schedule Property which is against you and the said matter is posted to **19.11.2025** for your appearance in **E.A.No: 87 OF 2025.** You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- **S. NAGESH REDDY,** ADVOCATE
Somajiguda, Hyderabad – 82.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY

E.A No. 92 OF 2025
IN
E.P No. 535 OF 2022

Between:
M/s. The Irrigation Employees Co-Operative Housing Society Ltd. ...Petitioner/DHR
AND
K. Satyanarayana & Another
...Respondent/JDR's

To
K. Satyanarayana, S/o Radrabushanam, H.No. 1-441/9A, Sindhanur (P.O), Raichur (Dist), Karnataka - 584128. ...Respondent/JDR No. 1

The DHR has filed the above Executive Petition for recovery of arrears pending in the Petition Schedule Property which is against you and the said matter is posted to **19.11.2025** for your appearance in **E.A.No: 92 OF 2025.** You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- **S. NAGESH REDDY,** ADVOCATE
Somajiguda, Hyderabad – 82.

ఇద్దరు వంచకుల ఆటకట్టు

బెంగళూరు (హలసూరు): తాము పని చేస్తున్న నగల దుకాణాల యజమానుల విశ్వాసాన్ని పొంది, ఆభరణాలను విక్రయించుకుని వస్తామని వంచనలకు పాల్పడుతున్న తౌఫిక్ పాషా (25), షేక్ గౌస్ బాషా (23) అనే యువకులను అరెస్టు చేసినట్లు హలసూరు గేట్ ఠాణా పోలీసులు మంగళవారం వెల్లడించారు. నిందితుల నుంచి 1.300 కిలోల బరువున్న బంగారు బిస్కెట్లు, ముద్దలను జప్తు చేసుకున్నారు. వీటి విలువ రూ.1.60 కోట్లుగా అంచనా వేశారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

11-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.20	1631.78
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,758	6,806
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,449	10,064
నీటి నిల్వ (టి.ఎం.సి)	77.144	100.914

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

శిక్షణ రంగ పితామహుడు అజాద్

జాతాలో నడుస్తున్న అధికారులు

రాయచూరు, న్యూస్‌టుడే: తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ దేశానికి, విద్యారంగానికి, చిరస్మరణీయమైన సేవలందించారని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ కొనియాడారు. నగర పరిధి చంద్రబండ రహదారికి దగ్గర్లోని మైనారిటీ మొరార్జీ దేశాయి వసతి పాఠశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం నగరంలో విద్యా సప్తాహ జాతా చేపట్టారు. అరకేరా తహసీల్దార్ అమరేశ్ బిరాదార్, యువజన, క్రీడా శాఖ అధికారి వీరేశ్ నాయక్, మైనారిటీ శాఖ తాలూకా విస్తరణాధికారి మహబూబ్ సాబ్, ప్రిన్సిపాల్లు చేతన్, లక్ష్మీకాంత్ హాజరయ్యారు.

రాయచూరు: తాలూకాలోని మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం సభా భవనంలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని, వీర రాణి ఓబవ్వ జయంతిని ఆచరించారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్, ఓబవ్వ చిత్రపటాలకు ఉపకులపతి పూలమాల వేశారు. అధికారులతో కలసి నివాళులు అర్పించారు. ఉపకులపతి మాట్లాడుతూ అజాద్ స్వాతంత్ర్యానికి ముందు తర్వాత దేశానికి అమోఘమైన సేవలందించారని శ్లాఘించారు.

మాన్వి: శిక్షణ రంగంలో విశేషంగా శ్రమించి విద్యారంగ పితామహుడిగా అబుల్ కలాం అజాద్ నిలిచిపోయారని ఉపన్యాసకుడు బసవరాజ్ ఎల్.చిగరి పేర్కొన్నారు. ప్రభుత్వ బాషుమియా ఫస్ట్‌గ్రేడ్ పదవీ కళాశాల, అజాద్ అకాడమీ మాన్వి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ శిక్షణ దినోత్సవంలో మాట్లాడారు. భారత శిక్షణ రంగంలో యూజీసీ, ఎం.హెచ్.ఆర్.డీ, ఐఐటీ, స్వాతంత్ర్య సమరంలో అజాద్ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.ఎల్.ఈరణ్ణ మాట్లాడారు. మౌలానా అబుల్ కలాం జీవితచరిత్ర, శిక్షణ క్రాంతి అంశంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 5వేలు, ద్వితీయ 3వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి వెయ్యి, 4 నుంచి 10 స్థానాల్లో నిలిచిన ప్రతి విద్యార్థికి చెరో రూ.500చొప్పున అజాద్ అకాడమీ సంస్థ వారు నగదు బహుమతులను అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రాధ్యాపకుడు సైయద్ ఉల్ హసన్, సయ్యద్ ముజీబ్, చన్నబసవ, శశికుమార్, అజాద్ అకాడెమి నిర్వాహకులు మహిబూబ్ మద్లాపూర్, మిర్జామహ్మద్ బేగ్, ఎం.డి.సమీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాన్వి: ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థులు

ప్రసంగిస్తున్న ఉప కులపతి శివానంద

(c) eenadu

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో మంగళవారం భారీగా పోలింగ్ నమోదైంది. 358 కేంద్రాల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ హక్కు వినియోగించుకున్నారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల బరిలో ఉన్న 14 మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. నువాపడలో ప్రధాన పోటీ భాజపా అభ్యర్థి జయడోల్కియా, బిజద తరఫున బరిలో ఉన్న స్నేహాంగిని చురియా, కాంగ్రెస్ అభ్యర్థి ఘసిరామ్ మాఝి మధ్యే ఉన్న సంగతి తెలిసిందే.

ఓటేసి సిరా గుర్తు చూపుతున్న జయడోల్కియా

నువాపడ ప్రాథమిక విద్యాలయం కేంద్రంలో ఓటేసిన ఘసిరామ్

సినాపల్లి హైస్కూలు పోలింగ్ బూత్ వద్ద బారులుదీరిన ఓటర్లు

నువాపడలో భారీగా పోలింగ్

★ ప్రశాంతంగా ఉప ఎన్నిక ప్రక్రియ
★ 14 మంది రాజకీయ భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తం

ఉదయం నుంచే ఓటర్ల వరుసలు

ఉదయం 5.30 గంటలకు పోలింగ్ కేంద్రాలు తెరిచారు. గంటన్నరపాటు ఆయాచోట్ల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరిగింది. తర్వాత 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా, అప్పటికే కేంద్రాల వద్ద బారులుదీరిన ఓటర్లు ఉత్సాహంగా ఓట్లేశారు.

సునాబెడలో కీలకం

నువాపడ నియోజకవర్గంలోని సునాబెడ అభయారణ్య ప్రాంతం కీలకమైనది. మావోయిస్టుల కదలికలున్న ఈ ప్రాంతంలో 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కాగా ఉదయం 7 నుంచి 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. 4 తర్వాత ఈవీఎంలను సీల్ చేసిన ఎన్నికల సిబ్బందిని వాయుసేనకు చెందిన రెండు హెలికాప్టర్లలో గొటమ ఎయిర్‌స్ట్రిప్‌కు తరలించారు.

ఇదీ ఓటింగ్ సరళి... (శాతంలో)

ఉదయం 9 గంటలకు:	14.99
ఉదయం 11:	32.51
మధ్యాహ్నం ఒంటిగంటకు:	51.42
మధ్యాహ్నం 3:	65.56
సాయంత్రం 5:	75.37

పోలింగ్ కేంద్రాల్లో 5 గంటల తర్వాత కూడా ఓటర్లు బారులు తీరి ఉన్నందున పోలింగ్ శాతం ఇంకా పెరగనుంది. పోలింగ్ తుది వివరాలు బుధవారం అధికారికంగా తెలియజేస్తారు.

అంతటా ప్రశాంతం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.ఎస్. గోపాలన్ విలేకర్లతో మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పారు. భువనేశ్వర్‌లోని కంట్రోల్‌రూం నుంచి ప్రత్యక్షంగా అంతా పరిశీలించామన్నారు. ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు, సహకరించిన సిబ్బంది, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

నువాపడ హైస్కూలు కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

అభివృద్ధి ఆశించి ఓట్లేశాం

నువాపడలో విద్యావంతుల సంఖ్య స్వల్పం. పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య అధికం. ఆదివాసీ ఓటర్లూ పెద్దసంఖ్యలో ఉన్నారు. వీరంతా తమ హక్కు వినియోగించుకున్నారు. తమ ప్రాంతాభివృద్ధి ఆశించి, సమర్థులకే ఓట్లేశామని పాత్రికేయులకు చెప్పారు. ఎక్కడా ఎలాంటి ఉద్రిక్తత, అల్లర్లు జరగకపోవడం విశేషం. ఓటర్లు కేంద్రాల వద్దకొచ్చి తమ హక్కు వినియోగించుకున్నారు. పోటీలో ఉన్న జయడోల్కియా, ఘసిరామ్ మాఝి నువాపడలో తమ హక్కు వినియోగించుకున్నారు. స్నేహాంగిని చురియా స్థానికేతరురాలు (బరగఢ్ జిల్లా అతాబిరా వాసి) కావడంతో ఇక్కడ ఓటేయలేదు.

సినాపల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఓట్లేసి సిరా గుర్తు చూపుతున్న దంపతులు

పోలీసు యంత్రాంగం అప్రమత్తం

దిల్లీ పేలుళ్ల నేపథ్యంలో చర్యలు

భువనేశ్వర్, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి మంగళవారం డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియాతో ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం సాయంత్రం దిల్లీలోని ఎర్రకోట మెట్రోస్టేషన్ వద్ద పేలుడు ఘటన అనంతరం తీసుకున్న భద్రతా చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

గట్టి బందోబస్తు

న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ మంగళవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ దిల్లీ ఘటన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రముఖ క్షేత్రాలు, అసెంబ్లీ, లోక్‌సేవాభవన్, రైల్వేస్టేషన్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీసుల తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. భద్రతాపరంగా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు.

పర్యాటకుల వివరాలు నమోదు చేయండి

మరోవైపు రాష్ట్ర హోటల్ సంఘం అధ్యక్షుడు జె.ఎన్. మహంతి మంగళవారం ప్రముఖ పర్యాటక కేంద్రాల్లోని హోటళ్ల యజమానులను అప్రమత్తం చేశారు. హోటళ్లకు వస్తున్న పర్యాటకుల పూర్తి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి పోలీసులకు వెంటనే తెలియపరచాలని సూచించారు.

రాజధాని నగరంలో ఏటీఎస్ సిబ్బంది

కంట్రోల్ రూంకు సమాచారమివ్వండి

జంట నగరాల్లో (భువనేశ్వర్, కటక్) టెర్రరిస్ట్ నిరోధక స్క్వాడ్‌ను(ఏటీఎస్) మోహరింపజేశారు. డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా స్పందిస్తూ రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉందన్నారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు తలెత్తినా ప్రజలు వెంటనే పోలీసు కంట్రోల్‌రూమ్‌కు తెలియజేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. అనుమానిత కార్యకలాపాలపై పూర్తి నిఘా ఉంచాలని సూచించామన్నారు. భువనేశ్వర్ డీసీపీ జగ్మోహన్ మీనా ఈ విషయమై మాట్లాడుతూ పలు కీలక ప్రాంతాల్లో భద్రతను పటిష్ఠం చేశామన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: దిల్లీలో సోమవారం సాయంత్రం బాంబు పేలుళ్ల నేపథ్యంలో గంజాం పోలీసు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. గంజాం పోలీసు జిల్లా పరిధిలోని వివిధ ఠాణాల పరిధుల్లో జాతీయ, రాష్ట్ర రహదారులు, ఇతర ప్రాంతాల్లో పోలీసులు రాత్రి ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయా ఠాణాల పరిధుల్లోని అతిథి గృహాలు, హోటళ్లలో రిజిస్టర్లు పరిశీలించి, బస చేసినవారి వివరాలు సేకరించామని గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు తెలిపారు.

కారును తనిఖీ చేస్తున్న గంజాం పోలీసులు

ఒంటి కాలితో ముక్కంటి చెంతకు..

కొండనెక్కి స్వామిని దర్శించుకున్న దివ్యాంగుడు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి పట్టణంలో ఓ వృద్ధుడు ఒక్క కాలుతో కొండ ఎక్కి మల్లికేశ్వర కొండపై ఉన్న శివలింగాన్ని దర్శించుకున్నారు. మంగళవారం అనుగుల్ జిల్లా కొంపాపాల్ గ్రామానికి చెందిన మదన్‌మోహన్ ప్రధాన్ మాట్లాడుతూ 1989లో ఓ చెట్టు మీద నుంచి పడిపోవడంతో ఓ కాలు తీసేశారు. అప్పటి నుంచి ఆయన ఒక కాలుతోనే జీవిస్తున్నానని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒడిశాలోని అన్ని తీర్థాలకు ఒక్క కాలుతోనే తిరుగుతున్నానని, దైవ దర్శనంతో సంతోషం కలుగుతుందని చెప్పారు. మంగళవారం 200 మెట్లు ఎక్కి మల్లికేశ్వర్ కొండపై ఉన్న శివాలయానికి వెళ్లారు.

కొండ ఎక్కుతున్న మదన్‌మోహన్

ఓట్లు లెక్కించండి: కౌన్సిలర్లు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ పురపాలక సంస్థ ఉపాధ్యక్షురాలు శుభ్రపండాపై నిర్వహించిన అవిశ్వాస తీర్మానం ఓట్లు లెక్కించాలని కౌన్సిలర్లు కోరారు. ఈమేరకు పలువురు కౌన్సిలర్లు మంగళవారం కలెక్టర్ అశుతోష్ కులకర్ణిని కలిసి హైకోర్టు తీర్పు కాపీని అందజేశారు. ఇటీవల శుభ్రపండాపై అవిశ్వాస తీర్మానానికి ఎన్నిక జరగ్గా హైకోర్టు స్టే ఆర్డరు కారణంగా ఓట్ల లెక్కింపు వాయిదా పడిన విషయం తెలిసిందే. దీంతో బ్యాలెట్ బాక్సును జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరిచారు. దీనికి సంబంధించి ఓట్ల లెక్కింపు చేయాలని హైకోర్టు సోమవారం తుది తీర్పు వెల్లడించిన నేపథ్యంలో కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిశారు. ప్రస్తుతానికి ఉప ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఓట్ల లెక్కింపునకు తేదీ ఖరారు చేసి ప్రక్రియ మొదలుపెడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కలెక్టర్ అశుతోష్‌కు హైకోర్టు తీర్పు కాపీ అందజేస్తున్న కౌన్సిలర్లు

పర్యాటకానికి మరింత ఊతం

సుందర్‌గఢ్‌లో 33 ప్రదేశాల అభివృద్ధికి సర్కారు సుముఖత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్ జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం దక్కనుంది. 33 ప్రదేశాల అభివృద్ధికి సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఉప సభాపతి, పాలసరా ఎమ్మెల్యే భవానీశంకర్ భోయి, రవుర్కెలా ఎమ్మెల్యే శారదా ప్రసాద్ నాయక్ ప్రతిపాదనలకు స్పందిస్తూ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పర్యాటకశాఖ అదనపు కార్యదర్శి సరోజ్‌కుమార్ స్వయి ఈ విషయమై సుందర్‌గఢ్ కలెక్టర్ శుభాంకర్ మహాపాత్రకు లేఖ రాస్తూ ఆయా పర్యాటక ప్రదేశాలపై సమగ్ర నివేదిక కోరారు. ప్రతిపాదనలు సరైనవని తేలితే ఆయా ప్రదేశాల అభివృద్ధికి ప్రాజెక్టుల రూపకల్పన చేయనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక చిత్రపటంలో సుందర్‌గఢ్ నుంచి 13 పర్యాటక ప్రదేశాలకు చోటు దక్కగా, వీటిలో వేదవ్యాస్, ఖాండాధార్, పితామహల్ డ్యాం మాత్రమే అభివృద్ధి చేశారు. తాజా ప్రతిపాదనల్లో ఉషాకోఠి శివ మందిరం, బాదల్‌గిరి జలపాతం, సుఖ్ మహాదేవ్ మందిరం, రుకుడా డ్యాం తదితర వాటికి చోటు కల్పించారు.

రవుర్కెలాలోని బాదల్‌గిరి జలపాతం

బాలికల క్రికెట్ విజేత సెయింట్ జేవియర్స్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: లీప్స్ స్పోర్టింగ్ క్లబ్ సహకారంతో స్థానిక సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు అంతర పాఠశాలల అండర్-16 బాలబాలికల శ్రీ కౌశిక్ క్రికెట్ ట్రోఫీ టోర్నీ జరుగుతున్న సంగతి తెలిసిందే. స్థానిక మహాత్మాగాంధీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో మంగళవారం జరిగిన బాలికల విభాగం ఫైనల్ మ్యాచ్‌లో మీనాక్షినగర్ సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాల జట్టు క్రీడాకారిణులు అలవోకగా సెయింట్ జేవియర్స్ పాఠశాల జట్టుపై గెలుపొందారు. మ్యాచ్ అనంతరం మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బీఈఎంసీ ఉపకమిషనర్ కల్యాణి సంఘమిత్ర విన్నర్, రన్నర్ జట్ల బాలికలకు ట్రోఫీలు అందించారు. పాఠశాల ప్రిన్సిపల్ కన్నురాజ్ పండా, లీప్స్ క్లబ్ కార్యదర్శి మనోజ్ పండా, రష్మిత కుమారి దొళాయి తదితరులు పాల్గొన్నారు. టోర్నీలో ప్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ఉత్తమ బౌలర్‌గా రింకి బొడొముండి, ఉత్తమ బ్యాటింగ్ క్రీడాకారిణిగా ప్రియదర్శిని బిశోయి ప్రత్యేక బహుమతులందుకున్నారు. బుధవారం జరగనున్న బాలుర ఫైనల్ మ్యాచులో డీపీఎస్ పబ్లిక్ స్కూల్, మీనాక్షినగర్ సెయింట్ జేవియర్స్ పాఠశాల జట్టు తలపడనున్నాయి.

విన్నర్ ట్రోఫీతో సెయింట్ జేవియర్స్ పాఠశాల బాలికలు. చిత్రంలో ఉపకమిషనర్ కల్యాణి సంఘమిత్ర తదితరులు

పులి సంచరిస్తోందంటూ ఆందోళన

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా సునాబెడ, సిమిలిగుడ ప్రాంతాల్లో పులి సంచరిస్తోందన్న చర్చ పెద్ద దుమారం రేపుతోంది. స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. పాత సునాబెడ ప్రాంతంలో పులి సంచారం అంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఒక చిన్న వీడియో స్థానికంగా ఆందోళనకు గురి అవుతోంది. తాజాగా సోమవారం రాత్రి కూడా పులి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో జిల్లా అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో టార్చ్ లైట్లు వేసుకుని వెతికారు. కెమెరాలు కూడా అమర్చారు.

పులిజాడ కోసం వెతుకుతున్న సిబ్బంది

బ్రహ్మపుర సర్కిల్ ఆర్‌సీసీఎఫ్‌కి అవార్డు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ (జల వనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవనం విభాగం) ప్రతిష్ఠాత్మక 'జాతీయ వాటర్ అవార్డ్స్-2024' విజేతల జాబితాను మంగళవారం ప్రకటించింది. ఉత్తమ సంస్థ అదర్ దెన్ స్కూల్, కాలేజ్ కేటగిరీలో హరియాణాలోని చౌదరి చరణ్ సింగ్ హరియాణా అగ్రికల్చరల్ యూనివర్సిటీ (హిసార్), ఒడిశాలోని రీజనల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఆర్‌సీసీఎఫ్), బ్రహ్మపుర సర్కిల్‌లు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచాయి. వచ్చే 18న కొత్త దిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగే వేడుకల్లో విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని ఆ శాఖ పేర్కొంది. ఇది ఆనందకర అంశమని ఆర్‌సీసీఎఫ్ బ్రహ్మపుర సర్కిల్ ఆర్‌సీసీఎఫ్ వి.నీలాన్నావర్ పేర్కొన్నారు. గంజాం, బౌద్ధ్ జిల్లాల్లో విస్తృతంగా 'సోయిల్ మాయిశ్చర్ కన్జర్వేషన్' (నేలలో తేమను సంరక్షించడం) స్ట్రక్చర్స్ నిర్మాణం చేసినట్లు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. గత ఏడాది సర్కిల్ పరిధిలో 40 లక్షల మొక్కలు నాటామని, 65 లక్షల మొక్కలు పంపిణీ చేశామని ఆర్‌సీసీఎఫ్ పేర్కొన్నారు.

ఉపాధి వెతుకుతూ కానరాని లోకాలకు...

బహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కష్టపడి పని చేయాలి.. కుటుంబానికి ఏ కష్టం రాకుండా చూసుకోవాలనే ఆశయంతో తన మనుషులను, గ్రామాన్ని వదిలి వెళ్లిన ఆయన తిరిగి రాని లోకాలకు చేరిపోయాడు. వెళ్లొస్తానని భార్య, పిల్లలకు చెప్పి బయలుదేరిన ఆయన ఇలా నిర్జీవంగా వస్తాడని ఊహించని వారంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గంజాం జిల్లా దిగపొహండి సమితిలోని కొయిరొఖండి గ్రామంలో సోమవారం రాత్రి ఈ హృదయ విదారక దృశ్యాలు గ్రామస్థుల్ని కంట తడిపెట్టించాయి. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన చెరు బెహర ఏకైక కుమారుడు రాజేంద్ర బెహర (37)కు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. కుటుంబాన్ని పోషించేందుకు ఆయన గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులతో కలిసి ముంబయిలోని సాంబాజి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. అక్కడ తోటి కార్మికులు రైలు దిగిన అనంతరం సంచులతో కిందకు దిగుతున్న రాజేంద్ర ప్రమాదవశాత్తు పట్టాలపై పడిపోయాడు. అదే సమయంలో రైలు ముందుకు కదలడంతో దాని కింద చిక్కుకుని మృతిచెందాడు. అక్కడి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో వారు కొయిరొఖండి సర్పంచి మనోరంజన్ గౌడకు విషయం తెలియజేశారు. రాజేంద్రను కడసారి చూసేందుకు మృతదేహాన్ని సొంతూరు తీసుకురావాలని విన్నవించారు. సర్పంచి ద్వారా విషయం తెలుసుకున్న దిగపొహండి ఎమ్మెల్యే సిద్ధాంత్ మహాపాత్ర ముంబయి రైల్వే పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడారు. దీంతో అక్కడి పోలీసులు రాజేంద్ర బెహర మృతదేహాన్ని అంబులెన్స్‌లో సొంతూరుకు పంపారు. సోమవారం రాత్రి పార్థివదేహం కొయిరొఖండి చేరుకుంది. శోకతప్త హృదయాలతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆయన మృతదేహానికి గ్రామంలోని శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. గంజాం పాలనాధికారి ఆదేశం మేరకు దిగపొహండి తహసీల్దారు సంతోష్ కుమార్ సాహు గ్రామానికి చేరుకుని బాధితుని కుటుంబానికి రెడ్‌క్రాస్ నిధి నుంచి రూ.30 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సర్పంచి సహాయ నిధి నుంచి మరో రూ.26 వేలు, హరిశ్చంద్ర పథకం కింద రూ.3 వేలు అందజేశారు.

రాజేంద్ర ఇంటి వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆటో బోల్తా: 13 మందికి గాయాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం-గజపతి జిల్లాల సరిహద్దుల్లోని ఝుగడాపల్లి సమీపాన ఘాటీలో మంగళవారం మధ్యాహ్నం ఓ ప్రయాణికుల ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 13 మంది గాయపడగా, వారిని చికిత్సకు ఖరియాగుడలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వీరిలో తీవ్ర గాయాలైన నలుగుర్ని స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. పాత్రపురం సమితిలో తురుబుడి పంచాయతీలోని కుంభిఖాళొ గ్రామంలో ఓ విందు భోజనాలకు వస్తున్న ఆటో ఘాటీ రోడ్డులో అదుపుతప్పి బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగింది.

కార్తిక దామోదర అవతారంలో రేవణ సిద్ధేశ్వరుడు

బ్రహ్మపుర మార్తాపేటలోని శతాబ్దాల పురాతనమైన రేవణ సిద్ధేశ్వరస్వామి మందిరంలో కార్తిక సోమవారం సందర్భంగా రాత్రి శివయ్యను కార్తిక దామోదర అవతారంతో అలంకరించారు. ప్రత్యేక అర్చనలు నిర్వహించి హారతులిచ్చారు.
-న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

రూ.12 కోట్లు మట్టి పాలు..

రాయగడ జిల్లా గుణుపురం పట్టణ పరిధిలో బలరాంనగర్ నుంచి విక్రమపురం వరకు ఉన్న బైపాస్ రహదారిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గత బిజద ప్రభుత్వం రూ.12 కోట్లు విడుదల చేసింది. గుత్తేదారు 2023లో పనులు ప్రారంభించినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు. రహదారి ఒక పక్క తవ్వి వదిలేయగా, మరోపక్క గుంతలమయంగా మారడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ వద్ద ప్రస్తావించగా కలెక్టర్ అశుతోష్ కులకర్ణి గుత్తేదారుతో చర్చించారని, మూడు నెలల్లో పనులు పూర్తిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు.
– న్యూస్‌టుడే, రాయగడ-గుణుపురం

అడుగడుగునా గుంతలు

తవ్వి వదిలేసిన రహదారి

సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఉత్తర్వులు

ఎస్సై రాత పరీక్షల్లో చూచిరాతకు యత్నంపై చర్యలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఎస్సై రాత పరీక్షల్లో చూచిరాతకు కుట్ర చేశారన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేయనుంది. దీనికి సంబంధించి మంగళవారం రాత్రి కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అక్రమంపై నిగ్గుదేల్చడానికి సీబీఐతో దర్యాప్తు చేయించాలని రాష్ట్రం కోరడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు ఈ కేసు క్రైంబ్రాంచ్ దర్యాప్తు చేసిన సంగతి తెలిసిందే. ఎస్సై రాత పరీక్షల అవినీతి వ్యవహారంలో ఇతర రాష్ట్రాల ప్రమేయం ఉండొచ్చని, ప్రాథమికంగా తెలిసిన నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది.

సభ 29 రోజులు కొలువుదీరేనా?

ఈ నెల 27 నుంచి అసెంబ్లీ సమావేశాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభ శీతాకాల సమావేశాలకు తెరలేస్తోంది. ఈ నెల 27 నుంచి కొలువుదీరనున్న అసెంబ్లీ డిసెంబరు 31 వరకు కొనసాగుతుంది. 29 రోజులు సమావేశాలు జరుగుతాయని శాసనసభ అధికార వర్గాలు సోమవారం రాత్రి అధికారికంగా ప్రకటించాయి. నవంబరు 28న 2025-26 సంవత్సరానికి సంబంధించి ఆర్థికశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అదనపు బడ్జెట్ పద్దులు సభలో ప్రవేశపెడతారు. డిసెంబరు 8న వ్యయం మంజూరీ బిల్లులు ఆమోదం పొందుతాయి.


శాసనసభా భవనం

60 రోజులు సమావేశమవ్వాలి

నిబంధనల ప్రకారం ఏడాదిలో 60 రోజులు అసెంబ్లీ కొలువుదీరాలి. ఇది అమలవుతున్న దాఖలాలు లేవు. నవీన్ పట్నాయక్ హయాం నుంచే ఈ విషయంలో అలక్ష్యంతో వ్యవహరించారు. గతేడాది (2024-25)లో అసెంబ్లీ సమావేశాలు 48 రోజులకు పరిమితమయ్యాయి. కొనసాగినన్ని రోజులూ ఆందోళనలతో వాయిదాలు, వాకౌట్లతో కొనసాగాయి.

లక్ష్యం నెరవేరేనా?

2025-26 సంవత్సరానికి సంబంధించి ఇంతవరకు 31 రోజులు అసెంబ్లీ కొలువుదీరింది. 60 రోజుల కొలువులో భాగంగా మిగతా 29 రోజులు శీతాకాల సమావేశాల్లో పూర్తిచేయాలని మోహన్ సర్కారు నిర్ణయించింది. వ్యయ మంజూరీ బిల్లులు ఆమోదం పొందిన తర్వాత చర్చకొచ్చే అంశాలు లేవని నిరవధిక వాయిదా వేయడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో డిసెంబరు ప్రథమార్ధంలో వ్యయ మంజూరీ బిల్లులు ఆమోదం పొందనుండగా, సభా కార్యక్రమాలు సజావుగా కొనసాగుతాయా? అన్న అనుమానాలు పరిశీలకుల్లో ఉన్నాయి.

రాష్ట్రపతి వస్తారని

రాష్ట్రపతి ద్రౌపదీముర్ము నవంబరు 28న సాయంత్రం 4.30 గంటలకు శాసనసభకు వచ్చి సభ్యులనుద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది. దీనికి సంబంధించి రాష్ట్రపతిభవన్ అధికారవర్గాలు ప్రకటించాల్సి ఉంది. ఇదివరకు మంత్రిగా ఉన్న సమయంలో ఆమెకు కేటాయించిన గదికి ముస్తాబు చేస్తున్నారు. సభలో ప్రసంగించిన తర్వాత ద్రౌపది కొద్దిసేపు ఈ గదిలో విశ్రాంతి తీసుకుంటారని తెలిసింది.

(c) eenadu

గంజాం జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక శిబిరం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్టుడే: గంజాం జిల్లా క్రికెట్ సంఘం (జీసీఏ) ఆధ్వర్యంలో గంజాం జిల్లా పాఠశాలల అండర్-16 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక శిబిరం మంగళవారం ప్రారంభమైంది. మహాత్మాగాంధీ క్రీడామైదానంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇందులో బ్రహ్మపుర, ఆస్కా, ఛత్రపురం, కవిసూర్యనగర్, సురడ, జగన్నాథ ప్రసాద్, భంజనగర్, దిగపొహండి తదితర ప్రాంతాల పాఠశాలలకు చెందిన వందమంది బాలురు పాల్గొని తమ ప్రతిభ చాటుతున్నారు. ఒడిశా క్రికెట్ సంఘం (ఓసీఏ) సెలెక్టర్, కోచ్‌లు అభిలాష్ హరిచందన్, సుబేందు సామల్ క్రీడాకారులను ఎంపిక చేస్తున్నారు. జీసీఏ ప్రతినిధులు తరిణీచరణ్ సామంత్రాయ్, దుర్గా పట్నాయక్, రాజురెడ్డి, సిద్ధాంత్ గంగదేవ్, నవీన్ కుమార్ తదితరులు శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇందులో ఎంపికైన జిల్లా జట్టు కటక్‌లో జరగనున్న అంతర జిల్లా అండర్-16 టోర్నీలో తలపడనుందని కోచ్ సామల్ తెలిపారు.

శిబిరంలో పాల్గొన్న వివిధ పాఠశాలల బాలురు. సూచనలు చేస్తున్న కోచ్ సామల్

జానపద కళల్ని బతికించుకుందాం

● ముగిసిన 'ఉపాకోశ' వేడుకలు

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: జానపద కళలకు గంజాం జిల్లా నిలయమని, విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన జానపద కళల్ని బతికించుకునేందుకు అంతా సహకరించాలని బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) వార్డు కార్పొరేటర్ చిత్రసేన మహాపాత్ర్ అన్నారు. స్థానిక పాత బ్రహ్మపురలో లక్ష్మీ నృసింహ మందిరం కూడలిలోని పైనా బజారులో నెల రోజులుగా జరుగుతున్న మా మంగళా పూజలు, 'కౌశళ' (ఉపాకోశ) జానపద కళారూప ముగింపు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న మహాపాత్ర్ మాట్లాడుతూ 1962 నుంచి పేటా ఈ కూడలిలో ఉపాకోశ వేడుకలు జరుగుతున్నాయని, నేటికీ ఈ కళారూపానికి ఆదరణ తగ్గలేదని, దీన్ని తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకులే ఇందుకు నిదర్శనమన్నారు. మాజీ కార్పొరేటర్ డొంబపాణి నాయక్ మరో అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాకోశ కళారూప గురువుల్ని అతిథులు సత్కరించారు. గంజాం జిల్లా నలుమూలల నుంచి గురువులు, ప్రముఖ కళాకారులు ఉపేంద్ర రౌత్, సిమాంచల నాహక్, సారథి పండా, భవానీ సాహుక్, సునామ్ చంద్ర చౌదరి, కామరాజు పాత్ర్, ప్రకాష్ బెహర, చందన నాయక్ తదితరులు హాజరయ్యారు. వివరిణి తెలుగు అవధానం ప్రక్రియ తరహాలో జరిగే సాంస్కృతిక ప్రదర్శనల్లో కళాకారులు మా మంగళా అర్చనలు, అష్టాదశ పురాణాల్లోని అంశాల్ని ప్రదర్శించి, వాటిపై ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు.

కళాకారు ప్రముఖుల్ని సత్కరిస్తున్న కార్పొరేటర్ మహాపాత్ర్, ఇతరులు

ఆకట్టుకున్న నృత్యం

భువనేశ్వర్, న్యూస్టుడే: కటక్ బలిజాత్రలో సోమవారం రాత్రి సాంస్కృతిక వేదికపై అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కటక్ 'నృత్యశాల' ఒడిస్సీ కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను సమ్మోహితులను చేశాయి. నృత్య గురువు ఆచార్య చిత్తరంజన్ సహానీ పర్యవేక్షణలో మోనాలి మనిషా సాహు, అంజలీ దేవీప్రియ సామల్, శ్రేయశ్రీ ప్రధాన్, యశస్విని స్వయిన్, రోజా లీన్ పాత్ర్, దివ్యా పట్నాయక్, శ్రీయమిత్ర, కార్తికా మహంతి, అద్యశా జనంతరాయ్ ప్రదర్శించిన జగన్నాథ మంగళాష్టకం నృత్యరూపకం, దుర్గేయమూర్తి నాట్యం, దశావతార నృత్యాలు సందర్శకుల మన్ననలందుకున్నాయి. ఈ సందర్భంగా నృత్య గురువు చిత్తరంజన్‌ను వేదికపై నిర్వాహకులు సత్కరించారు.

జగన్నాథాష్టకం నృత్యరూపకం

22 మంది కేంఝర్ యువతులకు కొలువులు

రాయగడ పట్టణం, న్యూస్టుడే: కేంఝర్ జిల్లాకు చెందిన 22 మంది యువతులకు హైదరాబాద్, తిరుమారపల్లిలో కొలువులు దక్కాయి. దీనికి సంబంధించి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతులకు అధికారులు నియామక పత్రాలు అందజేశారు. ఉపాధి సంబంధిత శిక్షణ ప్రోగ్రాం (డీడీయూజీకేవై) కింద వీరికి ఈ అవకాశాలు దక్కినట్లు అధికారులు తెలియజేశారు. దల్మియా భారత్ ఫౌండేషన్ అమలు చేసిన ప్రోగ్రాం ద్వారా కేంఝర్‌లోని డెవలప్‌మెంట్ అండ్ ఎక్స్‌టెన్షన్ సెంటర్‌లో వీరంతా నైపుణ్యాభివృద్ధి శిక్షణ తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీరికి హైదరాబాద్‌లోని నర్సింగ్ అసిస్టెంట్ విత్ లా మెకానిక్ లిమిటెడ్, ఎపజీ హాస్పిటల్, తిరుమారపల్లిలోని శ్రీ శరవణ మిల్స్ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎంఎల్ సీఈఓ రీనా ప్రధాన్, జిల్లా పరిషత్ ఈవో కుమార్ నాగభూషణ్ తదితరులు వీరిని అభినందించారు.

యువతికి నియామక పత్రాన్ని అందజేస్తున్న అధికారులు

వెయ్యి మందికి పెరటితోట విత్తనాల పంపిణీ

రాయగడ పట్టణం, న్యూస్టుడే: దూర్పుగుడ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన వెయ్యిమంది మహిళలకు వేదాంత పరిశ్రమ పెరటితోట విత్తనాలను పంపిణీ చేసింది. సేంద్రియ పద్ధతిలో సాగుచేసే పల రకాల కూరగాయలకు చెందిన విత్తనాలను పరిశ్రమ ప్రతినిధులు మహిళలకు అందజేశారు. ఇందులో భాగంగా మొత్తం 10 వేలకు పైగా వివిధ రకాల విత్తనాలను పొట్లకాయ, బొంబర, కుడమిలా, పిప్పింగ్ తదితర గ్రామాల్లో పంపిణీ చేశారు. సంస్థ ప్రాజెక్టు ద్వారా వీటిని ఆయా గ్రామాల మహిళలకు పంపిణీ చేసినట్లు వేదాంత సీఈఓ రాజీవ్‌కుమార్ తెలిపారు.

ఓ గ్రామంలో చేపట్టిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో మహిళలతో వేదాంత ప్రతినిధులు

ఆంధ్రా ట్రాలర్లకు అధికారుల హెచ్చరిక

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: విదేశీ అతిథులు ఆలివ్ రిడ్లీ పునరుత్పత్తి ప్రక్రియ నేపథ్యంలో గంజాం జిల్లాలోని తీరం నుంచి 20 కి.మీ. లోపల ఎవరూ సాగర జలాల్లో ట్రాలర్లు, నిషేధిత వలలతో వేటాడకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. సోమవారం ఆంధ్రాలోని కాకినాడ, విశాఖపట్నంలకు చెందిన రెండు ట్రాలర్లతో ఛత్రపురం సమితిలోని ఆర్యపల్లి వద్ద నిషేధిత సముద్ర జలాల్లో చేపల వేట చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో అక్కడికి చేరుకుని రెండు ట్రాలర్లను జప్తు చేశారు. రిడ్లీ పునరుత్పత్తి ప్రక్రియ నేపథ్యంలో మే 31వ తేదీ వరకు నో ఫిషింగ్ జోన్‌లో ట్రాలర్లు, నిషేధిత వలలతో చేపలను వేటాడకూడదని హెచ్చరించి విడిచిపెట్టారు. మరోసారి ఇటువంటి పొరపాటు జరిగితే ట్రాలర్లను స్వాధీనం చేసుకుంటామన్నారు.

కలెక్టర్‌ను కలిసేందుకు కాలినడకన విద్యార్థులు

జయపురం, కొరాపుట్, న్యూస్టుడే: చర్చిగుడ(పొట్టంగి) ఉపాధ్యాయురాలి బోధనా తీరులో అర్హత లేదని పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, పాఠశాల కమిటీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కొరాపుట్ జిల్లా లండిగుడ ప్రధానమంత్రి జవహర్ నవోదయ విద్యార్థులు మంగళవారం జాతీయ రహదారి-26పైన నడుచుకుంటూ ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలనాధికారి కార్యాలయానికి చేరుకున్నారు. తమ సమస్యను అదనపు పాలనాధికారి భక్తబంధు జనార్దన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే దర్యాప్తు చేసి ఉపాధ్యాయురాలిని బదిలీ చేస్తామని, నూతన ఉపాధ్యాయుడిని నియమించేంత వరకు పాఠశాలకు ప్రతిరోజు సబ్ కలెక్టర్ ప్రేమలాల్ హియాల్‌తో పాటు డిప్యూటీ కలెక్టర్ వస్తారని, పాఠశాలలో విద్యాబోధన పరిశీలిస్తారని హామీ ఇచ్చారు.

రహదారిపై నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులు

మౌలిక సదుపాయాలు సమకూర్చాలంటూ వినతి

పర్లాఖెముండి, న్యూస్టుడే: గజపతి జిల్లా ఆర్.ఉదయగిరి సమితి చెలిగడ ప్రాజెక్టు నిర్వాసిత సంఘం అధ్యక్షుడు చైతన్య సాహు ఆధ్వర్యంలో నిర్వాసిత గ్రామాలైన కాకిలి, బిరిగి, విద్యాధరపూర్, వాడియాపోదర్, సుగుడా గ్రామాల ప్రజలు మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. అనంతరం కలెక్టర్‌తో రెండు గంటలపాటు సమస్యలపై విన్నవించారు. మౌలిక సదుపాయాలు సమకూర్చాలని వినతిపత్రాన్ని కలెక్టర్ మధుమితకు అందజేశారు. అనంతరం సంఘం అధ్యక్షుడు సాహూ మాట్లాడుతూ నిర్వాసితులకు వేరే ప్రాంతంలో వ్యవసాయ భూమి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ వారికి సమకూర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సర్పంచ్ సంతోష్ పాయిక్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రంతో చెలిగడ ప్రాజెక్టు నిర్వాసితులు

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌లో మెరిసిన చక్రవర్తి

రాయగడ పట్టణం, న్యూస్టుడే: రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో తెలుగు కుర్రోడు పంతల చక్రవర్తి మరోసారి ప్రతిభ చాటారు. ఇంతకు ముందు అండర్-19 కేటగిరిలో సెమీఫైనల్‌కు చేరిన చక్రవర్తి భువనేశ్వర్‌లో జరిగిన అండర్-17 డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్నారు. బాలుర కేటగిరిలో ఖుర్దాకు చెందిన దుర్గాప్రసాద్ సెఠి, మిక్స్‌డ్ డబుల్స్‌లో గంజాంకు చెందిన ఎ.సాయిలక్ష్మీరూపతో కలిసి ఈ ఘనత సాధించారు. రాయగడ జిల్లా బ్యాడ్మింటన్ సంఘం సభ్యులు, క్రీడాభిమానులు చక్రవర్తిని అభినందించారు.

చెక్కు, ప్రశంసాపత్రాలతో చక్రవర్తి, దుర్గాప్రసాద్

హైకోర్టుకు హాజరైన బ్రహ్మపుర ఎస్పీ

భువనేశ్వర్, న్యూస్టుడే: బ్రహ్మపుర ఎస్పీ డాక్టర్ శ్రవణ వివేక్.ఎం మంగళవారం కటక్‌లోని హైకోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరయ్యారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు తెలిపారు. ఆయన వ్యక్తిగతంగా హాజరవడంతో న్యాయస్థానం కోర్టు ధిక్కరణగా పరిగణించలేదు. విచారణలో ఉన్న కేసులకు సంబంధించి అధికారులు ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని స్పష్టం చేసింది. బ్రహ్మపురకు చెందిన న్యాయవాది, భాజపా నేత పితబాస పండా హత్య కేసులో మీడియా ముందు ఇటీవల వివరాలు వెల్లడించిన ఎస్పీ హైకోర్టు పరిశీలనలో ఉన్న బ్రహ్మపుర అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల కేసుపై మాట్లాడారు. న్యాయస్థానం దీన్ని సీరియస్‌గా పరిగణించింది. తర్వాత ఈ నెల 7న ఎస్పీ లిఖిత వివరణ ఇచ్చినా సంతృప్తి చెందని హైకోర్టు వ్యక్తిగతంగా హాజరవ్వాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

ఉత్సాహంగా నృత్య పోటీలు

జయపురం, న్యూస్టుడే: జయపురం తరుణ్ ప్రజ్ఞాభారతి సంస్థ తరఫున స్థానిక ప్రాథమిక విద్యాలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు నృత్య ప్రదర్శనలు చేశారు. సంస్థ ఉపాధ్యక్షుడు రామ్‌శంకర్ షడంగి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఫాలింగ్ వాల్స్ సమ్మిట్‌లో సుమన్

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: జర్మనీలో జరిగే గ్లోబల్ సైన్స్ రీడర్ షిప్ ఫోరంలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఫాలింగ్ వాల్స్ సమ్మిట్-2025లో ఖరగ్‌పూర్ ఐఐటీ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి పాల్గొని ప్రసంగిస్తారు. భారతదేశం తరపున ఈ వేదికపై ప్రసంగించే అవకాశం లభించడం ఆనందంగా ఉందని ఆచార్య సుమన్ చక్రవర్తి పేర్కొన్నారు.

సుమన్ చక్రవర్తి, ఇతరులు

అంకితభావంతో విద్యాబుద్ధులు అందించాలి

రాయగడ, గుణుపురం, న్యూస్టుడే: దేవాలయం లాంటి విద్యా సంస్థల్లో విద్యార్థులకు గురు బ్రహ్మలు అంకితభావంతో విద్యాబుద్ధులు నేర్పాలని గుణుపురం పురాధ్యక్షురాలు మమత గౌడ్ అన్నారు. సోమవారం గుణుపురం సరస్వతి శిశు విద్యా మందిర్‌లో జరిగిన ప్రాంతీయ సదస్సుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కలహండి జిల్లా ఇన్‌స్పెక్టర్ బిపిన్ బిహారి మిశ్ర, కొరాపుట్ జిల్లా ఇన్‌స్పెక్టర్ విష్ణుచరణ్‌దాస్, రాయగడ హెడ్ నరేంద్ర నాయక్, జిల్లా హెడ్ కృష్ణప్రసాద్ పాణిగ్రహి తదితరులు హాజరయ్యారు.

వేదికపై అతిథులు

జైలు పరిసరాల్లో అవగాహన కేంద్రం

మల్కాన్‌గిరి, న్యూస్టుడే: జిల్లా జైలు పరిసరాల్లో సామాజిక అవగాహన కేంద్రం ప్రారంభమైంది. మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పాలనాధికారి సోమేశ్ కుమార్ ఉపాధ్యాయ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా విద్యాధికారి చిత్తరంజన్ పాణిగ్రహి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్కాన్‌గిరి ఎస్పీ వినోద్‌పాటిల్. హెచ్, అదనపు జిల్లా విద్యాధికారి మంజులతా భోయి, జైలు సూపరింటెండెంట్ భగీరథి బెహర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖైదీలకు పుస్తకాలు అందజేశారు.

అవగాహన కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు

చలనచిత్రోత్సవంలో మాలిపుట్ మెలోడీస్

జయపురం, న్యూస్టుడే: జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోవాలో జరగనున్న 56 అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో కొరాపుట్ మాలిపుట్ మెలోడీస్ ఎంపికైంది. ఇండియా పనోమా ఫీచర్ ఫిల్మ్-25లో ఎంపికైన ఈ చలనచిత్రం ఈనెల 22న గోవాలో ప్రదర్శించనున్నారు. కళాకారులకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని ప్రొడ్యూసర్ కౌస్తుబ్‌దాస్ అన్నారు.

మాలిపుట్ పోస్టర్

అభివృద్ధి పనులు వేగవంతం

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లో గల తమ్లూక్ రైల్వేస్టేషన్ అమృత్ భారత్ రైల్వేస్టేషన్ కింద అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నారని రైల్వేశాఖ ప్రకటించింది. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా స్టేషన్ భవనం పునర్నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ● తమ్లూక్, పంచుకురా రైల్వేస్టేషన్‌లలో ప్రయాణికులు పోగొట్టుకున్న రెండు చరవాణులు షాలిమార్ రైల్వేస్టేషన్‌లో ఒక ప్రయాణికుడు పోగొట్టుకున్న బ్యాగును రైల్వే పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

తమ్లూక్ రైల్వేస్టేషన్ ప్రధాన మార్గం

అందరూ పొదుపు చేయాలి

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: ప్రతి ఒక్కరూ తమ వేతనం, ఇతర ఆదాయంలో తొలుత కొంత పొదుపు చేయాలని, ఆ తర్వాతే ఖర్చు పెట్టాలని గంజాం పాలనాధికారి వి. కీర్తివాసన్ అన్నారు. ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పొదుపు, ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఛత్రపురంలో పాలనాధికారి కార్యాలయం ఆవరణలోని సద్భావనా సమావేశ మందిరంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కీర్తివాసన్ మాట్లాడుతూ స్వల్ప పొదుపు అవసరాలకు ఆదుకుంటుందని చెప్పారు. ఇంకా ఇందులో అదనపు జిల్లా పాలనాధికారులు దేబదత్త పండా, సునీల్ కుమార్ కెరకెటా, ఇతర అధికారులు అతిథులుగా పాల్గొన్నారు

మాట్లాడుతున్న పాలనాధికారి కీర్తివాసన్. చిత్రంలో ఇతర అధికారులు

'యాదవులంతా ఐక్యంగా ఉండాలి'

పర్లాఖెముండి, న్యూస్టుడే: యాదవులందరూ ఐక్యంగా ఉండాలని శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు అంకబోయిన కులవర్ధన్ అన్నారు. మంగళవారం కాశీనగర్ సమితి కొరటం గ్రామంలోని శివాలయంలో యాదవులతో సమావేశం నిర్వహించారు. కులవర్ధన్ మాట్లాడుతూ యాదవుల పిల్లలు నిరక్షరాస్యులుగా ఉన్నారని, పిల్లలు చదివి ఉన్నత శిఖరాలను చేరిన రోజే యాదవుల కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, ఎం బాబురావు, ఎం.వాసు, బి.సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన యాదవ సంఘం సభ్యులు

అబ్దుర్ బెయిల్ వ్యాజ్యం తిరస్కరణ

భువనేశ్వర్, న్యూస్టుడే: అల్‌ఖైదా తీవ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో 2015లో అరెస్టయిన అబ్దుర్ రెహమాన్ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు తిరస్కరించింది. 2015 డిసెంబరు 16న దిల్లీ పోలీసులు అబ్దుర్‌ను అరెస్టు చేశారు. ఆయన కటక్ జిల్లా టాంగీ వాసి. పాకిస్థాన్‌కు వెళ్లి వచ్చిన దాఖలాలున్నాయి.

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: దిల్లీలో సోమవారం సాయంత్రం భారీ పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖరగ్‌పూర్ డివిజన్ పరిధిలో గల ప్రధాన రైల్వే స్టేషన్లలో రైల్వే భద్రతాదళాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉన్న వాహనాలను, ప్లాట్‌ఫాంలపై లగేజీ, ఇతర సామగ్రిని మెటల్ డిటెక్టర్లు, జాగిలాలతో తనిఖీ చేశారు.

14న వార్షిక సంగీతోత్సవాలు ప్రారంభం

బ్రహ్మపుర నగరం: సంగీత సంస్థ 'శ్రీ త్యాగరాజ భక్త సమితి' ఆధ్వర్యంలో రెండు రోజుల 'వార్షిక సంగీత్సోవాలు' ఈ నెల 14న స్థానిక గిరిమార్కెట్‌లోని ఏర్పాటవుతున్నాయి. శుక్రవారం పూజ, రాత్రి 7 గంటలకు 'గాత్ర కచేరీ' జరుగుతుంది. శనివారం రాత్రి 'వీణా వాద్య కచేరీ' జరుగుతుందని భక్త సమితి అధ్యక్షుడు జయంతిరావు తెలిపారు.

ప్రయాణికులపైకి దూసుకెళ్లిన వ్యాన్

● ఒకరి మృతి, ముగ్గురికి గాయలు

రాయగడ గ్రామీణం, న్యూస్టుడే: రాయగడ కెరడ ఆంధ్రావైపు వెళ్లే ప్రధాన రహదారి జగన్నాథపూర్ గ్రామ కూడలిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, ముగ్గురు గాయపడ్డారు. ఐఐసీ మునిఆచారి తెలిపిన వివరాల ప్రకారం.. జగన్నాథపూర్ నుంచి ఇసుక లోడు తీసుకు వస్తున్న ట్రాక్టర్‌ను ఎదురుగా వస్తున్న పశువుల వ్యాన్ ఢీకొని అదుపు తప్పి రోడ్డుపై ఉన్న ప్రయాణికులపైకి దూసుకెళ్లి అక్కడ ఉన్న దుకాణంతో పాటు ద్విచక్రవాహనాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మోహన ఉలక(48) ఘటనా స్థలంలోనే మృతి చెందగా కుముదిని కొండగొరి, సంతోష్ సేనాపతి, కుముదున హిమిరికకి గాయాలయ్యాయి. వారిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వ్యాన్ చోదకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో బోల్తా పడిన వ్యాన్

అన్నను హతమార్చిన వ్యక్తి

పర్లాఖెముండి, న్యూస్టుడే: అన్నయ్యను తమ్ముడు చాకుతో పొడిచి హతమార్చిన ఘటన గజపతి జిల్లా ఆర్. ఉదయగిరి ఠాణా పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ హేమ్రమ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఠాణా పరిధిలోని రేబిడి గ్రామానికి చెందిన అజ్యం దొలబెహరాను తమ్ముడు సుదీప్ హత్యచేసి పరారయ్యాడని, అజ్యం స్నానం చేస్తున్న సమయంలో హత్య చేసి పారిపోయినట్లు తెలుస్తోందని వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

జయపురం, నవరంగపూర్, న్యూస్టుడే: పొలం పనులు చేస్తుండగా తేనెటీగలు దాడి చేయడంతో 11 మంది గాయపడిన ఘటన జయపురం సమితి పడేయికెరా గ్రామంలో జరిగింది. గాయపడిన వారు నీలపొర్జా, బృందపొర్జా, అసమతి పూజారి, బృంద పొర్జా, తారా పొర్జా, లక్ష్మీ పొర్జా, కుని పొర్జా, సబితా పొర్జా, బతి పొర్జా, గురుబారి పొర్జా, దల్మతి బొత్రగా గుర్తించారు. వారందరూ మంగళవారం పొలంలో పనులు చేస్తుండగా తేనెటీగలు దాడి చేశాయి. వెంటనే వారిని జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. ● పొలం పనులు చేస్తుండగా మహిళా కార్మికులపై తేనెటీగలు దాడి చేసిన ఘటన నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి ఘాట్‌గూడ పంచాయతీ కంగమారిగుడ గ్రామంలో జరిగింది. 10 మంది మహిళలు గాయపడగా, నలుగురి పరిస్థితి విషమించటంతో వారిని మెరుగైన చికిత్స కోసం జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు.

గంజాయి రవాణాలో నిందితుల అరెస్టు

పర్లాఖెముండి, న్యూస్టుడే: గజపతి జిల్లా మోహన ఠాణా పరిధిలో సోమవారం ఎస్సై బి.నీలామాధవ్ రెడ్డి రైజింగ్ గ్రామ మలుపు వద్ద తనిఖీలు చేపట్టి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంజాయితో బస్సు కోసం వేచి ఉన్న సమయంలో వారిని పట్టుకున్నట్లు తెలిపారు. సుమారు 15.700 కిలోలు ఉన్నట్లు చెప్పారు. నిందితులు కేరళకు చెందిన ఎన్. సుదీర్ (22), బి.శ్రీరామ్(19), ఎం.విష్ణు(23)లుగా గుర్తించి, కేసు నమోదు చేసినట్లు ఠాణా అధికారి బసంత్ శెఠి పేర్కొన్నారు.

గంజాయితో పాటు నిందితులు

రూ.60 వేలు మోసం చేసిన మరొకరు...

మల్కాన్‌గిరి, న్యూస్టుడే: మల్కాన్‌గిరి జిల్లా బలిమెల పోలీసులు రూ.60 వేలు మోసం చేసిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 01న బలిమెల గ్రామానికి చెందిన కృష్ణమోహన్ మల్లిక్‌కు ఓ గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి తర్లకోట గ్రామంలో ఉన్న ఓ సైట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నానని, అతని దగ్గర 2,500 లీటర్ల పెట్రోల్ ఉందని, లీటర్ రూ.60 ఇస్తానని చెప్పారు. తరువాత క్యూఆర్ కోడ్ పంపించి అందులో రూ.60 వేలు పంపమని చెప్పారు. కృష్ణమోహన్ అతని మాటలను నమ్మి రూ.60 వేలు పంపించిన తరువాత అక్కడికి వెళ్లి అడగ్గా కృష్ణమోహన్ మోసపోయానని తెలుసుకొని బలిమెల ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. నిందితుడు భద్రక్ జిల్లా ధామరా ఠాణా పాయిక్ వీధి ధామరా గ్రామానికి చెందిన చందన్ దాస్‌గా గుర్తించారు.

పోలీసుల అదుపులో నిందితుడు

గ్యారేజ్‌లో చెలరేగిన మంటలు

నవరంగపూర్, న్యూస్టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి కొండగావ్ ప్రాంతంలో ఉన్న గ్యారేజ్‌లో సోమవారం రాత్రి మంటలు చెలరేగాయి. గ్యారేజ్‌లో విద్యుత్ సరఫరా లేదని, ఎవరో కావాలని తగలబెట్టారని గ్యారేజ్ యజమాని మను ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపు చేశారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అక్రమ దుకాణాల తొలగింపు

పర్లాఖెముండి: పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతున్న నేపథ్యంలో పురపాలకశాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ ప్రాంతం నుంచి మహారాజ బాలుర పాఠశాల కూడలి వరకు ఇరువైపులా ఉన్న అక్రమ దుకాణాలను మంగళవారం తొలగించారు. పురపాలక కార్య నిర్వహణ అధికారి లక్ష్మణ్ ముర్ము, తహసీల్దారు నారాయణ బెహరా, పోలీసులు పాల్గొన్నారు.

EENADU Classifieds

JOBS

హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డ్స్, సె. సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ & హెల్పర్స్ కావలెను రూం ఫ్రీ. మెట్రో మేనేజ్‌మెంట్. సంప్ర: 9885657755, 9963077722.

ప్రకటన చిన్నదైనా
స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

సంపూర్ణ భగవద్గీత పారాయణంలో ఖరగ్‌పూర్ బృందం

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: మైసూరు దత్తపీఠాధిపతి గణపతి సచ్చితానంద స్వామి నేతృత్వంలో సంపూర్ణ భగవద్గీత పారాయణ మహాయజ్ఞం కార్యక్రమం విశాఖపట్నంలోని పోర్ట్‌స్టేడియంలో 9వ తేదీన జరిగింది. సుమారు 10వేల మంది భక్తులు పాల్గొని 700 శ్లోకాలు ముక్తకంఠంతో పఠించారు. ఖరగ్‌పూర్ నుంచి 160 మంది మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖరగ్‌పూర్ నుంచి వెళ్లిన మహిళా భక్తబృందం

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మెకానికల్, ఆపరేషన్ జట్లతో నిర్వాహకులు

జయపురం, న్యూస్టుడే: కొరాపుట్ జిల్లా దమన్‌జోడి నాల్కో మైనింగ్ అండ్ రిఫైనింగ్ ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది. ప్రారంభ మ్యాచ్‌లో మెకానికల్, ఆపరేషన్ జట్లు పోటీపడగా 7 పరుగులు తేడాతో మెకానికల్ జట్టు గెలిచింది. నాల్కో చీఫ్ జనరల్ మేనేజర్ సంజయ్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు.

పరబ్ ఉత్సవంపై సమీక్ష

జయపురం, న్యూస్టుడే: జయపురం సమితి సమావేశంలో మంగళవారం పరబ్ ఉత్సవంపై సమీక్షా సమావేశం జరిగింది. బీడీఓ శక్తిమహాపాత్ర్ అధ్యక్షతన సమావేశం జరగ్గా, లక్ష్మీపూర్ సమితి కుటునిపొద్రలో ప్రారంభం కానున్నట్లు నిర్ణయించారు. సమావేశంలో సమితి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దసరా పొడియా మైదానంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, అంబాగూడ మైదానంలో వివిధ క్రీడా పోటీలు జరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

సైబర్ నేరాలపై వాక్‌థాన్

పర్లాఖెముండి, న్యూస్టుడే: సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విద్యార్థులు, మహిళలు, వయోవృద్ధులు వాక్‌థాన్ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. పర్లాఖెముండి పట్టణ ఆదర్శ ఠాణా ఆధ్వర్యంలో పట్టణంలోని రాజుగారి కోట ప్రాంగణం నుంచి ఠాణా ప్రాంతం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఠాణా ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ నేరాలపై పలురకాల సూచనలను చేశారు. అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి, జిల్లా అటవీశాఖ అధికారి కె.నాగరాజు, పురపాలక అధ్యక్షురాలు నిర్మల శెఠి, ఎస్పీ జెకె పండా పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు, అధికారులు

(c) eenadu

విద్యార్థులెలా మరణించారు.. మీరేం చేశారు?

నివేదికలు కోరిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ

విచారణ కమిటీ సభ్యులతో గిరిజన జేఏసీ నేతలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: కురుపాం గురుకుల పాఠశాలలో చదువుతూ.. సెప్టెంబరు 25, అక్టోబరు ఒకటిన మృతిచెందిన అంజలి, కల్పన మరణ కారణాలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలు, వాస్తవ పరిస్థితులపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇందులో భాగంగా ఆ సంఘం నియమించిన యతి ప్రకాశ్ శర్మ, సంజయ్ కుమార్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విద్య, వైద్యం, సంక్షేమ, వనరుల కల్పన బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయా శాఖల అధికారులతో సమావేశమయ్యారు. విద్యార్థుల మరణాలకు ముందు, తర్వాత చేపట్టిన చర్యలపై వాకబు చేశారు. కేవలం యంత్రాంగాన్ని తప్ప ఇతరులను లోపలికి అనుమతించలేదు. వాస్తవ పరిస్థితులు తెలుసుకుని నివేదించడానికి మాత్రమే వచ్చామని, వినతులు స్వీకరించడం, వివరాలు వెల్లడించడం చేయలేమని వారిని కలిసిన గిరిజన జేఏసీ ప్రతినిధులకు తెలిపారు. ఏదైనా సమాచారం ఇవ్వాల్సిన ఉంటే ఎన్‌హెచ్‌ఆర్‌సీకి నేరుగా 'మెయిల్' చేయాలని సూచించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు విచారణ బృందం ఈ కింది విషయాలను ప్రస్తావించినట్లు తెలిసింది.

శాఖల వారీగా..

విచారణ బృందం సభ్యులు కురుపాం గురుకుల ప్రిన్సిపల్‌తో విచారణను ప్రారంభించినట్లు సమాచారం. విద్యార్థులకు పచ్చకామెర్లు ఎప్పుడు వచ్చాయి?, ఏం చేశారని ప్రశ్నించగా.. దసరా సెలవులకు ముందురోజు అక్టోబరు 21న పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ★ గురుకులంలో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు నీటిపరీక్షలు నిర్వహణకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజినీరును ఆదేశించారు. ★ సెప్టెంబరు 19న ఆర్వో ప్లాంటు పాడైనట్లు సమాచారం ఇచ్చామని వివరించినట్లు సమాచారం. ★ పాఠశాలను సందర్శించినట్లు ఎంఈవో తెలియజేయగా, ఆయా నివేదికలు సమర్పించాలని ఆదేశించినట్లు తెలిసింది. ★ పచ్చకామెర్లు అని నిర్ధారణ కాగానే పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను అమలుపర్చినట్లు అప్పట్లో గిరిజన సంక్షేమశాఖ డీడీగా వ్యవహరించిన కృష్ణవేణి తెలిపారు. ★ కోరిన నివేదికలన్నింటినీ మంగళవారం సాయంత్రానికే సమర్పించాలని సూచించారు. బుధవారం నుంచి రెండు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.

ఆరోగ్యం-స్వచ్ఛతపై దృష్టి

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

సీతానగరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణుల ఆరోగ్యంతోపాటు పరిసరాల పరిశుభ్రతపై సిబ్బంది దృష్టి సారించాలని కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి కోరారు. సీతానగరం పీహెచ్‌సీని మంగళవారం సందర్శించి, పాత, కొత్త భవనాలను పరిశీలించి మాట్లాడారు. హాజరు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రం పరిధిలో నూరు శాతం సుఖ ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించే సమయంలో పరిసరాలు అధ్వానంగా ఉంటే ఫొటో తీసి ఎంపీడీవోకు పంపించాలని సూచించారు. భవనాల చుట్టూ తుప్పలు తొలగించి కూరగాయలు పండించాలని సూచించారు.

రైతుల అభిప్రాయమే ప్రామాణికం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో ప్రతి రైతు అభిప్రాయాన్ని సేకరించే వ్యవస్థను ప్రభుత్వం రూపొందించిందని, దీన్ని ప్రామాణికంగా తీసుకుని ముందుకెళ్లాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో మిల్లు యజమానులతో మాట్లాడారు. రైతుల క్షేమం కోరి ధర్మబద్ధంగా అందరూ వ్యవహరించాలని, తేమశాతాల్లో తేడాలు రాకుండా చర్యలు చేపడతామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది రైతుల వద్దకు వెళ్లి లోపలి ధాన్యం తేమను పరిశీలించాలని ఆదేశిస్తామన్నారు.

అయ్యో పాపం అన్నోళ్లే.. అభినందించేలా..!

కూచిపూడిలో ప్రతిభ చూపుతున్న శ్రేయ మిశ్రో

– న్యూస్‌టుడే, పాతపట్నం

ఆ అమ్మాయికి బుద్ధి మాంద్యం అని తెలియగానే అంతా అయ్యో పాపం అన్నారు. ఎంత కష్టమొచ్చిందని చూసి జాలి పడ్డారు. అలాంటి సమయంలో ఆమె తల్లిదండ్రులు కుంగిపోకుండా.. బిడ్డకు అండగా నిలిచారు. అంతులేని ప్రోత్సాహాన్ని అందించి.. అద్వితీయ ప్రతిభ చాటేలా చేశారు. ఆ చిన్నారే కూచిపూడి నృత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రేయ మిశ్రా.

పాతపట్నం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన శివప్రసాద్ మిశ్రో, పద్మావతి కుమార్తె శ్రేయ. చిన్నతనంలోనే తమ బిడ్డకు బుద్ధి మాంద్యం ఉందని తల్లిదండ్రులు గుర్తించారు. వైద్యుల్ని సంప్రదిస్తే ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలని చెప్పారు. దీంతో నాలుగేళ్ల వయసులో కూచిపూడి నృత్య శిక్షణ ప్రారంభించారు. పర్లాఖెముండి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోని శిక్షకుల వద్ద మెలకువలు నేర్పించారు. ప్రస్తుతం డిగ్రీతో పాటు సంగీత కళాశాలలో సర్టిఫికెట్ కోర్సు చేస్తోంది.

శ్రేయ ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో సుమారు 95 నృత్య ప్రదర్శనలిచ్చి బహుమతులు, సత్కారాలు పొందింది.

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై, కేరళ గవర్నర్ విశ్వనాథ్ రాజేంద్ర, కేరళ సీఎం పినరయి విజయన్ తదితరుల ప్రశంసలు పొందింది.

★ 2022లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా శ్రేష్ఠ దివ్యాంగజన్ బాలిక అవార్డు అందుకుంది.

★ విభిన్న సంస్థలు ఈమె ప్రతిభను మెచ్చి శివనంది, నర్తనబాల, నాట్య కళానంది, నాట్య పరిమళ, నాట్య సిరి, కళాశ్రీ జ్యోతి బిరుదులు ప్రదానం చేశాయి.

14న ఓట్ల లెక్కింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడలో ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. అభ్యర్థుల రాజకీయ భవితవ్యం మంగళవారం ఓటర్లు తేల్చేశారు. 14న (శుక్రవారం) ఓట్ల లెక్కింపు జరగనుంది. అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు. శాసనసభలో ఎవరు బెర్తు ఖరారు చేసుకుంటారన్నది స్పష్టమవుతుంది.

అండగా మిర్చి పంట..!

రైతేరాజు

పద్మాపురం పొలంలో పెరిగి మిరప

–న్యూస్‌టుడే, జలుమూరు, సారవకోట: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మిర్చి సాగు చేస్తూ.. సారవకోట మండలం, పద్మాపురం గ్రామానికి చెందిన రైతు రావాడ అప్పలనాయుడు ఆదర్శంగా నిలుస్తున్నారు. తక్కువ నీటి తడులతో పంట చేతికి అందుతోందన్నారు. నారు పోసిన 20 రోజులకు మొక్కలు నాటాలి. నాటిన 30 రోజుల నుంచి పంట చేతికి అందుతుంది. పంట ప్రారంభం నుంచి 2 నెలలపాటు పంట వస్తుందన్న అప్పలనాయుడు 40 సెంట్ల మెట్ట పొలంలో సాగు చేస్తున్నట్లు వెల్లడించారు. విత్తనాలు, కలుపు నివారణ, పంట తీసి విక్రయించే వరకు సుమారుగా రూ. 7 వేలు వరకు పెట్టుబడి అవుతుందని, వాతావరణం అనుకూలిస్తే 650 కిలోల దిగుబడి వస్తుందన్నారు. పంట రూ. 42,250 వస్తే.. పెట్టుబడి మినహా రూ. 35,250 వరకు ఆదాయం వస్తుందన్నారు.

ప్రకృతి వ్యవసాయం విధానంలోనే...

పదేళ్లుగా ప్రకృతి వ్యవసాయ విధానంలో పచ్చిమిర్చి, ఆనప, బీర, బెండ, దొండ, ఆకు కూరలు వివిధ రకాల కూరగాయల పంటలు పండిస్తాను. నరసన్నపేట, సారవకోట, అలుదు, తదితర ప్రాంతాల్లో విక్రయిస్తుంటాను. కుటుంబ సభ్యులమంతా కష్టపడి పండిస్తుంటాం. ఏడాది పొడవునా ఆదాయం వస్తుంది. – రావాడ అప్పలనాయుడు, రైతు సారవకోట మండలం

సస్యరక్షణ చర్యలు ఇలా...

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పంటలను ఆశించే పురుగు, తెగుళ్ల నివారణకు ఎలాంటి యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలు పాటిస్తే లాభాలు సాధించ వచ్చో ఆమదాలవలస కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. అనూష తెలిపారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

కత్తెర పురుగు తినేస్తోందా.. ఇలా చేయండి..!

ప్రశ్న: మొక్కజొన్నలో కత్తెర పురుగు రాకుండా ఏ విధంగా విత్తన శుద్ధి చేయాలో తెలపండి. –కె.బాలు, ఎచ్చెర్ల.

సమాధానం: క్లోరాంత్రనిలిప్రోల్ + థయోమెథోక్సామ్ సంయుక్తంగా ఉండే మందును కిలో విత్తనానికి ఆరు మిల్లీ లీటర్ల చొప్పున కలిపి విత్తన శుద్ధి చేస్తే మొదటి 15 నుంచి 20 రోజుల వరకు కత్తెర పురుగు రాకుండా కాపాడుకోవచ్చు.

ప్రశ్న: రబీలో పల్లాకు తెగులు తట్టుకునే మినుముల రకాలను తెలపండి. – కేశి పద్మ, కొబ్బరిపుట్ట

సమాధానం: ఎల్‌బీజీ 787, 904, 884, జీబీజీ-1 అనేవి పల్లాకు తెగులును తట్టుకునే రకాలు.

ప్రశ్న: వేరుశనగ మొలకెత్తే ముందు తెగులు ఆశించి నష్టపోతున్నాం. నివారణ చర్యలు తెలపండి. – వెంకట్రావు, టెక్కలి

సమాధానం: భూమిలో ఉండే శిలీంధ్రం ద్వారా వేరుకుళ్లు తెగులు వస్తుంది. ఆఖరి దుక్కిలో 98 కిలోల పశువుల గెత్తానికి 2 కిలోల ట్రైకోడెర్మా విరిడే కలిపి వేసుకోవాలి. విత్తనానికి పెన్ఫ్లూఫెన్ +ట్రైఫ్లోక్సీస్ట్రాబిన్ సంయుక్తంగా దొరికే మందు 8 మి.లీను కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసి నాటుకోవాలి.

నాణ్యమైన విత్తనాలు ఎంచుకుని.. వేరు కుళ్లు తెగులు రాకుండా ఒక కిలో విత్తనాలకు ట్రైకోడెర్మావిరిడి, ఇమిడాక్లోప్రిడ్ ఎనిమిది గ్రాములు మందు ఒక లీటరు నీటిలో కలిపి నానబెట్టాలి. 15 నిమిషాలు తరువాత విత్తనం వేయాలి. కినోశెరా, విల్ట్ తెగులు, తామరపురుగు, ముడత వంటి తెగుళ్లు వస్తాయి. నివారణకు పిప్రోనిల్ 2 మి.లీ ద్రావణం ఒక లీటరు నీరు చొప్పున, శాఫ్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి దిగుబడులు సాధించొచ్చని ఉద్యాన శాఖ అధికారిణి కత్తిరి సునీత తెలిపారు.

నీలి నాలుకతో జాగ్రత్త

సారవకోట, న్యూస్‌టుడే: గొర్రెలు పెంపకంలో జాగ్రత్తలు పాటించకపోతే వ్యాధులు సంక్రమించి మృతి చెందే అవకాశాలు ఉన్నాయి. గొర్రెలకు సోకే వ్యాధుల్లో నీలినాలుక(బ్లూ టంగ్) ఒకటని పశుసంవర్ధకశాఖ ఏడీ లోకనాథం తెలిపారు.

లక్షణాలు: జ్వరం 104-106 డిగ్రీలు ఉంటుంది. నాలుక వాచిపోయి నీలిరంగులోకి మారుతుంది. శ్వాస తీసుకోవడం, నడవడం కష్టంగా ఉంటుంది. ముక్కు నుంచి జిగురులాంటి ద్రవ పదార్థం కారుతుంది. కాళ్లగిట్టల దగ్గర ఎర్రగా వాచి ఉండటం వల్ల కుంటుతూ నడుస్తాయి. ఆకలి మందగిస్తుంది. నోటిలో పుండ్లు ఏర్పడటంతో తినలేవు. తగినంత విశ్రాంతి, ఆహారంతోపాటు విటమిన్స్, మినరల్స్ యాంటీ బయాటిక్ ఇంజక్షన్లు ఇవ్వాలి.

చికిత్స: సులభంగా జీర్ణమయ్యే రాగిజావ, గంజిలాంటి ద్రవ పదార్థాలు కొద్దిగా ఉప్పునీరు పట్టించాలి. ఓఆర్ఎస్ వంటి ద్రావణాలను కలిపి వ్యాధి తగ్గేవరకు ఇస్తే ఫలితం ఉంటుంది. వ్యాధి సంక్రమించే వాటిని మంద నుంచి వేరు చేయాలి. గొర్రెల పాకలోకి దోమలు రాకుండా దోమతెరలు కట్టాలి. పాకలో ఉండే దోమలు బయటకు వెళ్లే విధంగా సాయంత్ర సమయాల్లో పొగపెట్టాలి. పశువైద్యాధికారులు, సహాయకులను సంప్రదించి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించాలి.

ఖర్చులేకుండా జిల్లేడు ద్రావణం

ద్రావణం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మాస్టర్ శిక్షకుడు రమణ

సారవకోట, న్యూస్‌టుడే: జిల్లేడు ద్రావణాన్ని పైసా ఖర్చులేకుండా తయారు చేయొచ్చని ప్రకృతి వ్యవసాయ నరసన్నపేట నియోజకవర్గ మాస్టర్ శిక్షకుడు టి.రమణ పేర్కొన్నారు. ఒక డ్రమ్ములో 100లీటర్ల నీరు పోసి, 10 కిలోల ఆవుమూత్రం వేసి, అందులో దంచిన 10 కిలోల జిల్లేడు ఆకులు వేయాలి. 5, 6రోజుల పాటు అలాగే ఉంచితే జిల్లేడు ద్రావణం తయారవుతుంది. ద్రావణాన్ని కర్రతో కలిపి వడగట్టాలి. 15 లీటర్ల నీటిలో లీటరు ద్రావణం చొప్పున కలిపి ఎకరాకు 150 లీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేయాలి. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు చేయాలి. 10 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. రసం పీల్చే పురుగులు తెగుళ్లు దరిచేరవు. మొక్కలు ఏపుగా పెరిగి నాణ్యమైన దిగుబడి వస్తుంది. అన్ని పంటలకు ఉపయోగించ వచ్చని రమణ తెలిపారు.

చీకటి రాజ్యమేలుతోంది...!

బూడిదలో పోసిన పన్నీరులా రూ.లక్షల నిధులు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట

పల్లెల్లో చీకట్లు తొలగించి విద్యుత్తు వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఏటా రూ.లక్షల్లో ఖర్చు చేస్తోంది. గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ పాలకుల నిర్లక్ష్యంతో మండల కేంద్రాలు, గ్రామాల్లో రాత్రి పూట అంధకారం రాజ్యమేలుతోంది. వాన పడితే అవస్థలు మరింత పెరుగుతున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	సచివాలయాలు	పంచాయతీలు	గ్రామాలు
నరసన్నపేట	24	34	82
పోలాకి	23	31	133
జలుమూరు	24	40	102
సారవకోట	20	35	107

ఇదీ పరిస్థితి..

● నరసన్నపేట మండలానికి సంబంధించి ఏడాదికి రూ.8 నుంచి 10 లక్షల వరకు వీధి దీపాల నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు కుమ్మరిపేట, చోడవరం గ్రామాల్లో బల్బులు మరమ్మతులకు గురయ్యాయి. మరి కొన్ని చోట్ల నిరంతరం వెలుగుతున్నాయి. ఉర్లాంలో రాత్రి సమయంలో చీకట్లతో కుక్కలు దాడి చేస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

● పోలాకి మండల కేంద్రంతో పాటు ప్రియాగ్రహారం, పిరువాడ, జడూరు, రెహమాన్‌పురం, బార్జిపాడులో వీధి దీపాలు పాడైనప్పటికీ కొత్తవి అమర్చలేదు.


ఉర్లాంలో వీధి దీపాలు పాడవటంతో అంధకారం

● జలుమూరు మండలానికి సంబంధించి సంవత్సరానికి సుమారుగా రూ.10 లక్షల వరకు వీధి దీపాల నిర్వహణకు ఖర్చు చేస్తుండగా మండల కేంద్రంతో పాటు అల్లాడ, గొటివాడ గ్రామాల్లో వీధి దీపాలు మరమ్మతులు గురయ్యాయి.

● సారవకోట మండలంలో నిర్వహణకు ఏడాదికి సుమారుగా రూ.15 లక్షలు వ్యయం చేస్తున్నా.. మండల కేంద్రంతో పాటు గొర్రిబంద, తొగిరి, కిన్నెరవాడ, అవలంగి, బుడితి, చీడిపూడి, లక్ష్మీపురం గ్రామాల్లో రాత్రి సమయంలో చీకట్లతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. విష పురుగులు, పాముల భయంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం

పలు గ్రామాల్లోని వీధి దీపాల సమస్య మా దృష్టికి వచ్చింది. సాయంత్రం ఆరు గంటలకు వేసి, తిరిగి ఉదయం ఆరు గంటలకు దీపాలు ఆర్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. నిధుల లభ్యత బట్టి అవసరమైన చోట్ల కొత్త బల్బులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – భారతీ సౌజన్య, జిల్లా పంచాయతీ అధికారి

రూ.లక్షలు వ్యయం.. కానరాని పరిష్కారం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సిందూర జల సిరి పేరిట ఇంటింటికీ కుళాయి నీరు సరఫరా చేయడానికి 20 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన ప్రధాన పైపులైన్‌కు అనుసంధానం చేస్తూ పనులు చేపట్టారు. కాశీబుగ్గలో ఎంపీడీవో కార్యాలయం నుంచి శ్రీనివాసనగర్ కూడలి వరకు 150 మీటర్ల పొడవునా రూ.5 లక్షల వ్యయంతో పలుచోట్ల పైపులైన్ వేశారు. పథకం ప్రారంభించిన 5 నెలల్లో దెబ్బతింది. ప్రస్తుతం మూడు చోట్ల మరమ్మతులు చేస్తుండటంతో ప్రధాన ట్యాంకుల్లో నీటి నిల్వకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై పురపాలక డీఈ కనకరాజును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్యపై నివేదిక రూపొందిస్తున్నామని తెలిపారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

ఆదమరిస్తే ఆసుపత్రికే..

వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి రహదారి కూడలి నుంచి గల్లీ మధ్య ఉన్న గెడ్డ వంతెన రహదారి ప్రమాదకరంగా మారింది. వంతెన నుంచి సుమారు 50 మీటర్ల వరకు ఒకవైపు రక్షణ గోడ లేకపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రేడియం స్టిక్కర్లతో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

మురుగు పారక..బయటకు రాలేక

ఇచ్ఛాపురం పురపాలక సంఘ పరిధి మూడో వార్డు కాలనీలో కచ్చా కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై, ఇళ్ల ముందు నిలిచిపోతోంది. వర్షం పడితే ఇళ్లలోకి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసన వ్యాపిస్తుండటంతో బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఈ విషయమై పుర కమిషనర్ నల్లి రమేష్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రహరీ లేదు..మొక్కలు ఉండవు

కంచిలి మండలం బాసుబంజీరి ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేదు. ఆవరణలో చిన్న మొక్కల పెంపకానికి అవకాశం లేకపోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. పశువులు నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో-2 చిట్టిబాబును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ప్రయాణం.. అవస్థలమయం

వజ్రపుకొత్తూరు మండలంలో ఎన్‌పీ రోడ్డు నుంచి పాతటెక్కలి మీదుగా ఉద్దానం రామకృష్ణాపురం మధ్య, ఎన్‌పీ రోడ్డు నుంచి మడేవానిపేట మీదుగా అమలపాడు వరకు, ఎన్‌పీ రోడ్డు-యూకేపురం మీదుగా కొల్లిపాడు మధ్య రోడ్లు వాహనదారులను పరీక్షిస్తున్నాయి. ప్రయాణం కష్టంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పీఆర్ జేఈ నాగభూషణ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ఆటల్లో అదుర్స్..!

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

చదువుతో పాటు ఆటల్లోనూ మేం తీసిపోమంటూ దూసుకెళ్లారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఇటీవల వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించింది. 572 మందిలో ప్రత్యేకత చాటుతూ విశేష ప్రతిభతో వ్యాయామోపాధ్యాయుల ప్రశంసలందుకున్నారు. విజేతల్లో కొందర్ని 'న్యూస్‌టుడే' పలకరించగా వారి లక్ష్యాలను పంచుకున్నారు.

ప్రతిభ కనబరుస్తా..

నందిగాం మండలం కవిటి అగ్రహారానికి చెందిన **రొంగల పవిత్ర** స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకుంది. ఆమె తల్లిదండ్రులు మీనా, సింహాచలం వ్యవసాయ కూలీలు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతానని తెలిపింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహం..

విశాఖపట్నానికి చెందిన **ఇషాణా** బొమ్మారెడ్డి హర్డిల్స్, హైజంప్‌లో బంగారు పతాకం సాధించింది. ఆమె క్రీడా స్ఫూర్తిని గుర్తించిన తల్లిదండ్రులు సందీప్, సుతి రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకొచ్చారు. కోచ్ వైకుంఠరావు, శ్రీనివాస్‌సింగ్ ప్రోత్సాహంతో వ్యక్తిగత విభాగంలో ఛాంపియన్‌షిప్‌గా నిలిచింది. 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇండోర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యమని చెప్పింది.

ఆనందంగా ఉంది..

పాతపట్నానికి చెందిన **కె.కార్తిక్** షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం దక్కించుకున్నాడు. తల్లిదండ్రులు బాలరాజు, లక్ష్మి వ్యవసాయ కూలీలు. జిల్లా స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించానని తెలిపాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం ఆనందంగా ఉందని చెప్పాడు. జాతీయ స్థాయిలో రాణిస్తానని స్పష్టం చేశాడు. అతని ప్రతిభను పలువురు ప్రశంసించారు.

అమ్మలా.. ఆకలి తీరుస్తున్నారు..!

ఆదర్శంగా అభయం ఫుడ్ బ్యాంక్ సేవలు

అనాథల పాలిట అక్షయపాత్రగా సేవలందిస్తోంది టెక్కలి పట్టణంలోని అభయం ఫుడ్ బ్యాంక్. ఆకలితో అలమటించే ఎంతో మంది నిరుపేదల కడుపు నింపుతోంది. అభయం యువజన సేవాసంఘం సభ్యులు 2022 ఆగస్టు 15న స్థానిక అంబేడ్కర్ కూడలిలోని మైత్రి పోలీసు స్టేషన్ వద్ద దీన్ని ప్రారంభించారు. రోజూ మధ్యాహ్నం 50 నుంచి 60 మందికి ఆహార పొట్లాలు అందజేస్తున్నారు. నెలకు రూ.60 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర పర్వదినాల్లో అనవసర ఖర్చులను మానుకుని పేదల ఆకలి తీర్చాలంటూ సంఘ ప్రతినిధులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. 30 మందితో ఏర్పాటైన ఈ సంఘం ప్రస్తుతం 340 మంది సభ్యులతో దిగ్విజయంగా సాగుతోంది. 'ఇప్పటి వరకు రూ.24 లక్షలు ఖర్చు పెట్టాం, భవిష్యత్తులో నడవలేని స్థితిలో ఉన్నవారికి ఇంటి వద్దకే భోజనం అందించాలనే ఆలోచనతో ఉన్నాం' అని సంఘ అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జీఎస్‌టి 5% అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

హాకీ ప్రపంచకప్ నిర్వహణకు అందరూ సహకరించాలి: ఉదయనిధి స్టాలిన్

కాంగేయన్ మస్కట్ పరిచయం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి

సైదాపేట, న్యూస్‌టుడే: పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని తరఫులవారు సహకారం అందించాలని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కోరారు. తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్, హాకీ ఇండియా సంయుక్తంగా నిర్వహించే 14వ పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్ పోటీలు ఈ నెల 28న చెన్నైలో ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 10వ తేదీ వరకు జరుగుతాయి. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి ట్రోఫీ టూర్‌ను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. టూర్‌కు సంబంధించిన మస్కట్‌ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కాంగేయన్ మస్కట్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హాకీ అభిమానులకు చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి శేఖర్‌బాబు, చెన్నై మేయర్ ప్రియ, ఎంపీ దయానిధి మారన్, ఎమ్మెల్యే పరందామన్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నటుడు అజిత్ ఇంటికి బాంబు బెదిరింపులు

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ ఇల్లు, సత్యమూర్తి భవన్ మొదలైన ప్రాంతాలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. చెన్నైలోని పలు ప్రధాన ప్రాంతాలకు గత కొన్ని రోజులుగా బాంబు బెదిరింపులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నైలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సత్యమూర్తి భవన్, ఈసీఆర్‌లో ఉన్న నటుడు అజిత్‌కుమార్ ఇల్లు, ఈవీపీ ఫిల్మ్ సిటీ తదితర ప్రాంతాల్లో బాంబులు ఉన్నట్లు మంగళవారం డీజీపీ కార్యాలయానికి ఈ-మెయిల్ వచ్చింది. దీంతో బాంబు స్క్వాడ్ ఆయా ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టింది. ఎలాంటి పేలుడు వస్తువులు లభించలేదు. అలాగే నటుడు ఎస్వీ శేఖర్, నటి రమ్యకృష్ణ ఇళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. సోమవారం నటి త్రిష ఇల్లు, నుంగంబాక్కంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం, ఎయిర్ ఏసియా, ఇండిగో విమానాలు మొదలైన వాటికి బెదిరింపులు రావడం గమనార్హం. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిట్టి హెలికాప్టర్.. చేతలు సూపర్!

■ సరకు రవాణా కోసం రూపకల్పన ■ ఆవిష్కరించిన తిరువళ్లూరుకు చెందిన స్టార్టప్ ■ 2, 3 గంటల్లో ఇతర నగరాలకు చేరవేసేలా డిజైన్

ఇప్పుడున్న డ్రోన్లు బ్యాటరీతో నడిచేవే. అవి 20-30నిమిషాలకు మించి గాల్లో ఎగరలేవు. సరకు రవాణా కోసం తిరువళ్లూరుకు చెందిన ఓ అంకుర సంస్థ రూపొందించిన మానవరహిత హెలికాప్టర్ మాత్రం ఏకంగా 2 నుంచి 6గంటల పాటు గాల్లో ప్రయాణించగలదు. అనుకున్నచోటికి సరకులను చేరవేయగలదు. ఆటోమేటిగ్గా పనిచేసే దీన్ని తిరువళ్లూరులోని ఎన్‌లైట్ హెలికాప్టర్స్ స్టార్టప్ రూపొందించింది.
- ఈనాడు-చెన్నై

హెలికాప్టర్ నమూనా

ఎన్‌లైట్ హెలికాప్టర్స్ అంకుర సంస్థ(స్టార్టప్) కార్యకలాపాలు 2020 నుంచి మొదలయ్యాయి. వీరి లక్ష్యం వారు రూపొందించిన మానవరహిత హెలికాప్టర్‌లో అనుకున్నచోటికి సరకులు చేరవేయడం. దీనికి తగ్గట్టు పరిశోధనలు పూర్తిచేసి తాజాగా దీన్ని ఆవిష్కరించారు. ప్రస్తుతం ప్రొటోటైప్ హెలికాప్టర్ పూర్తయ్యిందని, తుది పరీక్షల దశలో ఉందని ఆ స్టార్టప్ సభ్యులు పేర్కొంటున్నారు. ఇది వినియోగంలోకి వస్తే దేశానికి కీలక అడుగు పడినట్లవుతుంది.

గంటకు 200 కి.మీ వేగం

కార్గోల్ని రోడ్డుమార్గం ద్వారా తరలించేందుకు 24 గంటల నుంచి 72 గంటల సమయం తీసుకుంటున్నారు. ఈ హెలికాప్టర్ 3-6గంటల్లోపే చేరవేసేలా డిజైన్ చేసినట్టు స్టార్టప్‌ మెంటార్‌గా పనిచేసిన సుబ్రమణియన్ వివరిస్తున్నారు. చెన్నై నుంచి బెంగళూరుకు రెండే గంటల్లో వెళ్లేలా దీన్ని తెస్తున్నారు. ఇదే కాదు, 500కి.మీ దూరంలోని ఏ నగరానికైనా గంటకు 200కి.మీ వేగంతో వెళ్లేంత సామర్థ్యం ఉందంటున్నారు. 70కిలోల వరకు బరువును తీసుకెళ్తుంది.

ఒకే రోటర్‌తో విధులు

తాము రూపొందించిన హెలికాప్టర్‌ను డ్రోన్ రెగ్యులేషన్-2021 చట్టానికి లోబడి అనుమతులు తెచ్చుకున్నట్లు స్టార్టప్ నిర్వాహకులు చెబుతున్నారు. ఇది 4.5మీ పొడవు, 6 అడుగుల ఎత్తు, 200కిలోల బరువుంటుంది. సహజంగా డ్రోన్లలో నాలుగేసి రోటర్లుంటాయని, అవి గాల్లోకి తీసుకెళ్లడం, కిందికి తీసుకురావడం చేస్తాయని తెలిపారు. ఈ హెలికాప్టర్‌కు ఒకే రోటర్‌ను ఉంచామన్నారు. దీన్ని 3.4మీ మేర తయారుచేశామని పేర్కొన్నారు.

హై ఆక్టేన్ ఇంధనం

ఈ రోజుల్లో వస్తున్న డ్రోన్లు బ్యాటరీతో నడిచేవే. 20-30నిమిషాలకు మించి గాల్లో ఉండలేవు. అంతకుమించి ప్రయాణించాలంటే బ్యాటరీ సామర్థ్యం బాగా పెరగాలి. వీరు రూపొందించిన హెలికాప్టర్ 'హై ఆక్టేన్' ఇంధనంతో నడుస్తుంది. ఇది వేగంగా, ఎక్కువ దూరం ప్రయాణించేందుకు వీలు కల్పిస్తోంది. ఈ వాహనానికి ఇంధనం నింపేందుకు కేవలం 10నిమిషాల సమయం సరిపోతుందని స్టార్టప్ సభ్యులు చెబుతున్నారు.

స్వదేశీ పరిజ్ఞానం

హెలికాప్టర్ తయారీలో వాడిన పదార్థాలు 70శాతం స్వదేశంలో తయారైనవేనని స్టార్టప్ తెలిపింది. రానున్నరోజుల్లో మరింత ప్రభావవంతంగా దీన్ని తీసుకొస్తామని వెల్లడిస్తోంది. జీపీఎస్ సహకారంతో పనిచేసే తమ హెలికాప్టర్, ఎక్కడికి వెళ్లాలో వివరాలు పొందుపరిస్తే అక్కడికి సరకుల్ని చేరవేస్తుందని అంటోంది. ఆటోమేటిగ్గా ప్రయాణం సాగిస్తుందని వివరించింది. తమ తదుపరి పరిశోధనలు ప్రజల ప్రయాణాల కోసం, రక్షణదళాలకు సహాయకరంగా ఉండేలా హెలికాప్టర్లను రూపొందించాలనే ఆలోచనతో ఉన్నట్లు పేర్కొంటోంది.

భీకర గాలులను తట్టుకునేలా..

మారుమూల ప్రాంతాలకు సైతం సరకుల్ని చేరవేసే సామర్థ్యం ఈ హెలికాప్టర్‌కుంది. రేషన్, మందులు సైతం తీసుకెళ్తుంది. వాతావరణ పరిస్థితుల్ని సైతం ఇది తట్టుకుంటుంది. గంటకు 70కి.మీ వేగంతో వీచే గాలులను సైతం తట్టుకుని ఉంటుంది.
- ఎం.మోహన్‌కణ్ణన్, సీఈవో

వాహనాల సేవలను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి

పింక్ గస్తీ వాహనాల సేవలు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: మహిళల భద్రతను నిర్ధారించేందుకు నగరాల్లో ఉపయోగానికి 80 పింక్ గస్తీ వాహనాలను పోలీసుశాఖకు అందించనున్నట్లు 2025-26 పోలీసుశాఖ పద్దుల్లో ప్రకటించారు. ఆ మేరకు రూ.12 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 80 వాహనాల సేవలను సచివాలయం నుంచి మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. వీటిని తాంబరం, ఆవడి, సేలం, కోయంబత్తూర్, తిరుప్పూర్, తిరుచ్చిరాపల్లి, తిరునెల్వేలి, మదురై నగరాల ప్రాంతాల్లో గస్తీ విధులకు ఉపయోగించనున్నారు.

కళాకారులకు ఆర్థికసాయం

చెన్నై: పర్యాటక, సాంస్కృతికశాఖ కింద కొనసాగే తమిళనాడు మ్యూజిక్ అండ్ డ్రామా కౌన్సిల్ తరఫున 525 మంది కళాకారులకు రూ.85లక్షల విలువైన ఆర్థిక సాయాన్ని సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం అందజేశారు. ఇందులో కలైమామణి పురస్కారం పొంది పేదరికంలో ఉన్న 10 మంది, సంగీత వాయిద్యాలు, దుస్తులు, ఆభరణాలు కొనుగోలుకు చేయడానికి స్థోమత లేని 500 మంది జానపద కళాకారులు ఉన్నారు.

ఎన్నికల చిహ్నం కోసం టీవీకే వినతి

చెన్నై, న్యూస్‌టుడే: ఎన్నికల్లో చిహ్నం కోసం ఎన్నికల కమిషన్‌కు టీవీకే తరఫున వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు చిహ్నం కోసం మంగళవారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చంటూ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఆ మేరకు చిహ్నం కోసం దిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయంలో టీవీకే తరఫున వినతి అందించారు. పది చిహ్నాలు ఉన్న జాబితాను అందించి వాటిలో ఒకదానిని కేటాయించాలని కోరుతూ పార్టీ సంయుక్త ప్రధానకార్యదర్శి సీటీఆర్ నిర్మల్‌కుమార్‌తో కూడిన బృందం వినతి సమర్పించింది.

డీఎంకే అసమర్థ పాలనను ప్రజలు ప్రశ్నించాలి

◗ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

కార్యక్రమంలో నిర్మలా సీతారామన్, నయినార్ నాగేంద్రన్, వానతీ శ్రీనివాసన్ తదితరులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే అసమర్థ పాలనను ప్రజలు ప్రశ్నించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కోయంబత్తూరు అవినాశి రోడ్డులోని ముదలిపాళ్యంలో ఉన్న ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో భాజపా రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఇందులో రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... డీఎంకే రాష్ట్రాన్ని ద్వేషంతో పరిపాలిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహించారు. డీఎంకే పాలనను ప్రశ్నించే సామర్థ్యాన్ని ప్రజలు పెంపొందించుకోవాలని సూచించారు. 2000 సంవత్సరానికి ముందు పదిసార్లు, ఆ తర్వాత మూడు సార్లు 'ఎస్ఐఆర్' జరిగిందన్నారు. అయితే ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఇందుకు వ్యతిరేకంగా నిరసనలు జరగడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. 'సర్' కేసులను త్వరగా విచారణకు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టును కోరిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసే రాహుల్‌గాంధీ ఓట్ల చోరీ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం

దిల్లీ బాంబు పేలుడు నేపథ్యంలో తీవ్ర తనిఖీలు

ప్యారిస్, న్యూస్‌టుడే: దిల్లీలో కారు బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు, ప్రార్థనా మందిరాలు మొదలైన జనరద్దీ ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు. చెన్నైలో ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాలైన సెంట్రల్, ఎగ్మూర్, తాంబరం రైల్వేస్టేషన్‌లలో పోలీసులు, ఆర్పీఎఫ్ తీవ్రంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల వస్తువులను క్షుణ్ణంగా సోదా చేశారు. చెన్నై విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికుల వస్తువులు, వాహనాలను తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు. అదేవిధంగా తూత్తుకుడి జిల్లా తిరుచ్చెందూర్‌లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద డీఎస్పీ మహేశ్‌కుమార్ నేతృత్వంలో బాంబు స్క్వాడ్ నిపుణులు తనిఖీలు చేపట్టారు. భక్తుల వస్తువులను తనిఖీ చేసిన తర్వాతనే స్వామివారి దర్శనానికి అనుమతిచ్చారు. అదనంగా 100 మంది పోలీసులు భద్రతా విధులు చేపట్టారు. కులసై ముత్తారమ్మన్ ఆలయం, ఉడన్‌కుడి విద్యుత్తు కేంద్రం మొదలైన చోట్ల నిఘా పెట్టారు. సముద్రతీర జిల్లాల్లో నిఘా తీవ్రతరం చేశారు.

సెంట్రల్ స్టేషనులో ప్రయాణికుల లగేజీ తనిఖీ చేస్తున్న ఆర్పీఎఫ్

దుర్ఘటనపై స్టాలిన్ దిగ్భ్రాంతి

చెన్నై, న్యూస్‌టుడే: దిల్లీలోని ఎర్రకోట సమీపాన జరిగిన భారీ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... పలువురు అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ ఘటన దిగ్భ్రాంతిని, అమిత వేదనను కలిగిస్తోందన్నారు. ఘటనా స్థలి దృశ్యాలను చూసి గుండె పగిలిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వెల్లడించారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

టీవీకే అధ్యక్షుడు విజయ్

చెన్నై: టీవీకే అధ్యక్షుడు విజయ్ తన 'ఎక్స్' పేజీలో... దిల్లీలోని కారు పేలుడు వార్త దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించిందన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

14 వేల ఎకరాల్లో దెబ్బతిన్న కురువై పంటలు

■ నిర్ధారించిన వ్యవసాయశాఖ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని డెల్టా జిల్లాల్లో కోతకు సిద్ధంగా ఉన్న 14 వేల ఎకరాల విస్తీర్ణంలోని కురువై పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ నిర్ధారించింది. తంజావూర్, తిరువారూర్, నాగపట్టిణం తదితర డెల్టా జిల్లాలలో ఈ ఏడాది 6.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో కురువై సీజన్ వరి సాగు చేశారు. మంచి దిగుబడి వచ్చింది. ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఆహారశాఖ జాప్యం చేయడంతో ప్రత్యక్ష వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం బస్తాలు పేరుకుపోయాయి. ఈశాన్య రుతుపవనాల ప్రారంభంతో కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తాయి. ఆలస్యంగా సాగు చేసిన కురువై పంటలు కోతకు సిద్ధమైన సమయంలో నీటమునిగి నాశనమయ్యాయి. వ్యవసాయశాఖ అధికారులు డెల్టా జిల్లాలలో కురువై, సంబా పంటలకు జరిగిన నష్టంపై సర్వే చేశారు. ఆ నివేదిక మేరకు డెల్టా జిల్లాల్లో కోతకు సిద్ధంగా ఉన్న 14వేల ఎకరాల్లో వరి పంటలు నీటమునిగి దెబ్బతిన్నట్లు నిర్ధారించారు.

కూటమిలో అదనంగా సీట్లు కోరుతాం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

విలేకరులతో మాట్లాడుతున్న వీరపాండియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమిలో అదనంగా సీట్లు కోరుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ తెలిపారు. 'సర్'కు వ్యతిరేకంగా మంగళవారం తంజావూర్‌లోని తపాలా కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనలో ఆయన పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్వహిస్తున్న 'సర్'ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి అన్నట్లుగానే ప్రారంభంలోనే ఈ ప్రక్రియ విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తే శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని వారు గౌరవించాలన్నారు. ఇలాంటి విషయాల్లో కోర్టు మార్గదర్శకాలను అంగీకరించలేమన్నారు. ఎడప్పాడి పళనిసామి గొంతు ఆర్ఎస్ఎస్‌కు మద్దతుగా మారిపోవడం దిగ్భ్రాంతికరమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుచోట్ల పోటీ చేశామని, వచ్చే ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి తగ్గట్లుగా సీట్లు అదనంగా కావాలని కోరుతామన్నారు.

మింట్‌లో జరిగిన ఆందోళనలో పాల్గొన్న వైగో, తిరుమావళవన్, మేయర్ ప్రియ తదితరులు

శివానంద రోడ్డులో ప్రసంగిస్తున్న ముత్తరసన్

సైదాపేటలో సెల్వ పెరుంతగై, తమిళచ్చి తంగపాండియన్, ముమహ్మద్ అబుబకర్ తదితరులు

సర్‌ను అడ్డుకోవడమే మన గురుతర బాధ్యత: ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: 'సర్'ను అడ్డుకోవడమే ప్రస్తుతం మన గురుతర బాధ్యత అని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఓటర్ల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్.ఐ.ఆర్)కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో డీఎంకే కూటమి పార్టీల తరఫున మంగళవారం భారీ ఆందోళనలు జరిగాయి. చెన్నై చేపాక్కంలోని శివానంద రోడ్డులో డీఎంకే కోశాధికారి టీఆర్ బాలు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముత్తరసన్ తదితరులు పాల్గొన్నారు. మింట్‌లో జరిగిన ఆందోళనలో ఎండీఎంకే ప్రధానకార్యదర్శి వైగో, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం, వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్, ఎంపీ కళానిధి వీరాసామి, జీసీసీ మేయర్ ప్రియ, సైదాపేటలోని పనగల్ బిల్డింగ్ వద్ద టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై అధ్యక్షతన జరిగిన ఆందోళనలో ద్రావిడర్ కళగం అధ్యక్షుడు పూంగుండ్రన్, డీఎంకే ఎంపీ తమిళచ్చి తంగపాండియన్, ఐయూఎంఎల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముహమ్మద్ అబుబకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'సర్' వ్యవహారంలో ఎన్నికల కమిషన్ వైఖరిని ఖండిస్తూ, కేంద్రంలోని భాజపా ప్రభుత్వాన్ని నిరసిస్తూ ఆందోళనలు చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన 'ఎక్స్' పేజీలో.. ఓవైపు ప్రజాస్వామ్య ఆధారిత ఓటు హక్కును హరించే 'సర్' ముప్పునకు వ్యతిరేకంగా చట్టపోరాటం, క్షేత్రస్థాయి పోరాటం జరుగుతోందన్నారు. మరోవైపు ప్రారంభమైన 'ఎస్.ఐ.ఆర్' పనుల్లో గందరగోళాన్ని అడ్డుకునేందుకు వార్‌రూమ్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి పోరాటంలో నేటి రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో ప్లకార్డులు పట్టుకుని, నిరసన నినాదాలు లేవనెత్తి 'ఎస్.ఐ.ఆర్'కు వ్యతిరేకంగా లౌకికవాద ప్రగతిశీల కూటమి సభ్యులు ఏకమయ్యారని పేర్కొన్నారు. మన ప్రజల ఓటు హక్కును కాపాడదామంటూ పిలుపునిచ్చారు.

పాల్గొన్న కార్యకర్తలు

చెన్నై తాగునీటి కష్టాలు తీర్చేలా..

■ కోవలం సమీపంలో జలాశయం నిర్మాణం
■ రూ.471 కోట్ల వ్యయంతో ప్రణాళిక

కోవలం తీరం

- న్యూస్‌టుడే, మహాబలిపురం

చెంగల్పట్టు జిల్లా కోవలం వద్ద రూ.471 కోట్ల వ్యయంతో చెన్నై నగరానికి తాగునీరు అందించడానికి 6వ జలాశయ నిర్మించడానికి జలవనరుల శాఖ టెండర్లను ఆహ్వానించింది. చెన్నై శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. మహానగర కార్పొరేషన్ పరిధి విస్తరిస్తుండటంతో పాటు జనాభా కూడా రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో వేసవిలో తాగునీటి సమస్య వేధిస్తోంది. అంతేకాకుండా కొన్ని గణాంకాల ప్రకారం చెన్నై కార్పొరేషన్‌లో భూగర్భ జలాల మట్టం కూడా తగ్గుతుండటంతో తాగునీటి అవసరాలకు చెన్నై నగర శివారు ప్రాంతాల్లోని జలవనరులపై ఆధారపడాల్సి వస్తోంది.

2035 నాటికి పెరగనున్న డిమాండ్

శ్రీపెరుంబుదూర్ సమీప చెంబరంబాక్కం చెరువు, చోళవరం(రెడ్‌హిల్స్), పూండి, కన్నన్‌కోట, పుళల్ జలాశయాలు చెన్నై తాగునీటి వనరులుగా ఉన్నాయి. ఇవేకాకుండా సముద్రపు నీటిని నిర్లవణీకరణ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి నగర తాగునీటి అవసరాలను తీరుస్తున్నారు. ఇదిలా ఉండగా చెన్నై శివారు ప్రాంతాల్లో వరదల నివారణకు, తాగునీటి అవసరాలను తీర్చడానికి కొత్తగా జలాశయాలను నిర్మించాలని చాలాకాలంగా డిమాండ్ ఉంది. 2035 నాటికి చెన్నై తాగునీరు, పారిశ్రామిక నీటి డిమాండ్ 34 టీఎంసీలకు పెరుగుతుందని అంచనా. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే నీటి నిల్వలను సృష్టించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

1.6 టీఎంసీల సామర్థ్యం

భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జలాశయాన్ని నిర్మించాలని నిర్ణయించింది. చెన్నై నగరంలో పెరుగుతున్న జనాభా, వాతావరణ మార్పులకు తగ్గట్టు కోవలం సమీపంలో తిరుపోరూర్ వద్ద 1.6 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనుంది. ఈ జలాశయంలో వర్షపునీరు, వరదనీటిని నిల్వ చేయనున్నారు. జలవనరుల శాఖ ఈ నిర్మాణంలో పాలుపంచుకోనుంది. కోవలం ప్రాంతంలో ప్రభుత్వానికి సొంతమైన 4,375 ఎకరాల భూమిలో జలాశయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. టెండర్ల ప్రక్రియ ముగియగానే పనులు వేగంగా జరిగి మూడేళ్లలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళికలు వేస్తున్నారు.

చెన్నైలో 16.35లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు అందజేత

పట్టాళంలో ఫారం అందిస్తున్న బీఎల్‌వో

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణకు సంబంధించి చెన్నై జిల్లాలో ఇప్పటివరకు 16.35లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు అందించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో 4వ తేదీ నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇందుకోసం చెన్నై మహానగర పాలకసంస్థ పరిధిలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లో 3,718 మంది బూత్‌స్థాయి అధికారుల ద్వారా ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తున్నారు. ఆ మేరకు సోమవారం వరకు 16,35,596 ఫారాలను అందించారు. ఈ ఫారాలకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నా, అదనపు సమాచారం అవసరమైనా 1950 అనే టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని జీసీసీ వెల్లడించింది. ఎస్ఐఆర్ గురించి నగరంలోని పలు ప్రాంతాల్లో రంగవల్లుల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు.

రిప్పన్ భవనం ప్రాంగణంలో రంగవల్లి తీర్చిదిద్దుతున్న దృశ్యం

విద్యుత్తు అధికారుల వద్ద సీబీఐ దర్యాప్తు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ దుర్ఘటన వ్యవహారంలో ముగ్గురు విద్యుత్తు అధికారులను సీబీఐ అధికారులు సోమవారం దర్యాప్తు చేశారు. ముందుగానే ఈ ముగ్గురికి సమన్లు పంపిన నేపథ్యంలో సోమవారం ఉదయం 10.15 గంటలకు 'పవర్ గ్రిడ్'కి చెందిన చెన్నై అధికారులు దర్యాప్తునకు హాజరయ్యారు. వీరిని సుమారు 2 గంటలపాటు సీబీఐ అధికారులు దర్యాప్తు చేశారు. మధ్యాహ్నం 12.15 గంటలకు దర్యాప్తు పూర్తవగా బయటికి వచ్చారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ముగ్గురు విద్యుత్తు అధికారులు దస్త్రాలతో కూడిన సంచితో సీబీఐ అధికారులు బస చేస్తున్న ప్రాంతానికి వెళ్లారు. కొంతసేపటికి ఇద్దరు అధికారులు కారులో వెళ్లిపోగా ఒకరిని మాత్రం సాయంత్రం 4.30 గంటల వరకు దర్యాప్తు చేశారు. తొక్కిసలాట జరిగినప్పుడు విద్యుత్తు సరఫరా ఎందుకు నిలిపేశారు? ఘటన జరిగిన రోజు ఎంతమంది అధికారులు, సిబ్బంది విధుల్లో ఉన్నారని ప్రశ్నించినట్లు సమాచారం.

(c) eenadu

వల్లకోట మురుగన్ ఆలయ హుండీల లెక్కింపు

కానుకలు లెక్కిస్తున్న మహిళా వాలంటీర్లు

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా ఒరగడం సమీపం వల్లకోటలోని మురుగన్ ఆలయంలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను 5 నెలలకోసారి లెక్కిస్తారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, ఆలయ ఈవో సెంథిల్ కుమార్ పర్యవేక్షణలో మహిళా వాలంటీర్లు కానుకలను లెక్కించారు. రూ.47,87,231 నగదు, 41 గ్రాముల బంగారం, 285 గ్రాముల వెండి ఆదాయంగా లభించినట్లు అధికారులు తెలిపారు.

రానున్న ఎన్నికల్లో అధికార మార్పు తథ్యం

వేలూరు, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికార మార్పు ఖాయమని న్యూ జస్టిస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసీ షణ్ముగం తెలిపారు. వేలూరు జిల్లా కాట్పాడి సమీపంలోని కాంగేయనల్లూరు తిరుమురుగ కృపానంద వారియార్ ఆలయంలో గురుపూజ మహోత్సవం 12వ తేదీ జరుగనున్న సందర్భంగా సోమవారం రాత్రి ఏజీ షణ్ముగం ఆలయానికి విచ్చేశారు. కృపానంద వారియార్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తాము ఎన్డీయేలో ఉన్నామన్నారు. వేలూరు నియోజకవర్గంలో న్యూ జస్టిస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను పోటీ చేయనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. 'సర్'పై అన్ని పార్టీలు గగ్గోలు పెడుతున్నాయన్నారు. నకిలీ ఓట్లను కనిపెట్టడానికే ఎన్నికల కమిషన్ ఈ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

తమిళ పండితుల వివరాలతో క్యూఆర్ కోడ్స్

క్యూఆర్ కోడ్లు ఆవిష్కరిస్తున్న మంత్రి సామినాథన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నైలోని రాష్ట్ర ప్రభుత్వ సంగీత-కవిన్ ఆర్ట్ విశ్వవిద్యాలయంలో తమిళాభివృద్ధి శాఖ తరపున తమిళ పండితుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సందర్శకులు పండితుల వివరాలు తెలుసుకునేలా క్యూఆర్ కోడ్ల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. తమిళాభివృద్ధి, పౌర సంబంధాల శాఖ మంత్రి సామినాథన్ పాల్గొని వాటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి (బాధ్యతలు) అముదవల్లి, ప్రపంచ తమిళ పరిశోధన సంస్థ చైర్మన్ బాలకృష్ణన్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కళాశాలల అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ

✦ విశ్లేషణాత్మక ప్రశ్నలు రూపొందించేలా తరగతులు ✦ 'ఐఐటీఎం'తో చేతులు కలిపిన ఉన్నత విద్యా మండలి

- న్యూస్‌టుడే, వడపళని

తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి(టీఎన్ఎస్‌సీహెచ్ఈ), ఐఐటీ మద్రాస్‌తో కలిసి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలు, ఇంజినీరింగు కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 15వేల మంది అధ్యాపకులకు పరీక్షలలో విశ్లేషణాత్మక ప్రశ్నలను రూపొందించడంలో శిక్షణ ఇవ్వనుంది. విద్యార్థులు జవాబులను బట్టీపట్ట కుండా చేయడమే శిక్షణ లక్ష్యంగా ఉన్నత విద్యా మండలి పేర్కొంది. విద్యార్థులకు సమస్యల పరిష్కార నైపుణ్యాలు, విశ్లేషణాత్మక సామర్థ్యం అంతగా లేవని, కావున వారిలో విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు, పరీక్షల సమయంలో వారిని పరీక్షించడం ప్రారంభించాలని మండలి వైస్ ఛైర్మన్ ఎంపీ విజయకుమార్ పేర్కొన్నారు.

నమూనా ప్రశ్నలతో సూచనలు

శిక్షణ సమయంలో అధ్యాపకులకు నిపుణులు భావనాత్మక స్పష్టతను పరీక్షించే నమూనా ప్రశ్నలను అందజేస్తారు. అధ్యాపకులు తమ సబ్జెక్టులలో అలాంటి ప్రశ్నలను రూపొందించమని ప్రోత్సహిస్తారు. ప్రశ్నలలో కేస్ స్టడీస్, పరిశ్రమల సమస్యలు, ఇంజినీరింగ్ విద్యార్థులకు గణాంక ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నలను అర్థం చేసుకోవడానికి, వర్తింప చేయడానికి, విశ్లేషించడానికి వారిని ప్రోత్సహిస్తారు. అలాంటి ప్రశ్నలు సిద్ధం చేయడానికి ఉపాధ్యాయులకు మరింత జ్ఞానం అవసరమని నాగర్‌కోయిల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్.. మెకానికల్ విభాగ సహాయ ఆచార్యులు ఎంఎస్ స్టార్విన్ పేర్కొన్నారు. ఇంటీరియల్ శిక్షణకు హాజరైన యతిరాజ్ మహిళా కళాశాల ప్లాంట్ బయోలజీ, ప్లాంట్ బయోటెక్నాలజీ విభాగ అధ్యాపకురాలు ఎ.విద్యాలక్ష్మి దీనిపై మాట్లాడుతూ.. నిపుణులు ప్రస్తుత ప్రశ్నపత్రాలతో ఉన్న సమస్యలను విశ్లేషించి బాగా హైలెట్ చేశారన్నారు. సంబంధిత సబ్జెక్టులలో చిన్న ప్రశ్నలు ఇచ్చి, ప్రత్యక్ష శిక్షణ సమయంలో కొన్ని విశ్లేషణాత్మక ప్రశ్నలను రూపొందించమని తమను అడిగారని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా ఈ ప్రశ్నలను విశ్లేషించినట్టు ఆమె చెప్పారు.

వివిధ స్థాయిల్లో..

జాతీయ స్థాయి నిపుణులతో రాష్ట్ర స్థాయి బోధకులు శిక్షణ అందుకున్నారని, తదుపరి దశలో అధ్యాపకులకు ఏప్రిల్‌కు ముందు విశ్వవిద్యాలయ స్థాయి, కళాశాల స్థాయిలో శిక్షణ ఇస్తామని విజయకుమార్ చెప్పారు. ప్రశ్నపత్రాల అధ్యయనంలో సెమిస్టర్ పరీక్ష ప్రశ్నపత్రాల్లో ఎక్కువగా జ్ఞాపకశక్తి ఆధారిత ప్రశ్నలుంటాయని, విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకునే భావనలను వర్తింపచేయడానికి బదులుగా సమాధానాలను గుర్తుంచుకోవడంపై దృష్టి పెడతారని తెలిపారు.

'భాజపా ప్రయత్నాలకు ఈపీఎస్ మద్దతు'

వేలూరు, న్యూస్‌టుడే: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం చేస్తున్న అన్ని ప్రయత్నాలకు ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామి మద్దతిస్తున్నారని సీపీఐ సీనియర్ నేత బాలకృష్ణన్ ఆరోపించారు. వేలూరు జిల్లా వేలూరు పట్టణంలోని అన్నాకళై అరంగం వద్ద 'సర్'కు వ్యతిరేకంగా మంగళవారం జరిగింది. డీఎంకే ఎంపీ కదిర్ ఆనంద్ నేతృత్వంలో జరిగిన ఆందోళనలో డీఎంకే కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.బాలకృష్ణన్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటు హక్కును హరించడానికి చేపట్టిన కార్యక్రమమని ఆరోపించారు. దానిపై నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసినా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భాజపా చేస్తున్న ప్రయత్నాలన్నింటికీ పళనిసామి మద్దతుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

మతిస్థిమితం లేని యువకుడిని ఆదుకున్న కలెక్టర్

బిహార్ యువకుడికి పండ్లు అందిస్తున్న కలెక్టర్ సుకుమార్, అప్పావు తదితరులు

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి మతిస్థిమితం లేకుండా తిరునెల్వేలి నగర వీధుల్లో సంచరిస్తుండగా జిల్లా కలెక్టర్ సుకుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సిబ్బంది అతనిని ఓ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స అనంతరం కోలుకున్న అతను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా అతను, అతని కుటుంబ సభ్యులు బిహార్ వెళ్లేందుకు కలెక్టర్ ప్రయాణ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ అప్పావు తదితరులు ఉన్నారు.

మెట్రో భూగర్భ పనులకు తొలగిన అడ్డంకులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ నాలుగో మార్గం పూనమల్లి నుంచి లైట్‌హౌస్ వరకున్న మార్గంలో పనగల్ పార్కు నుంచి బోట్ క్లబ్ వరకు, ఇప్పటికే మొదటి దశలోని భూగర్భంలో ఉన్న నందనం స్టేషను కింద నుంచి మార్గానికి పనులు జరగాల్సి ఉంది. 1.9 కిలోమీటర్ల వరకున్న దూరానికి రెండు వేర్వేరు మార్గాలో రెండు స్టేషను ఉంటాయి. ఈ మార్గంలో తిరుగుతున్న మెట్రో సర్వీసులకు ఎలాంటి అంతరాయం లేకుండా పనులు జరగనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. భూగర్భంలో పనుల కోసం రైల్వే భద్రతా కమిషనర్ నుంచి అనుమతి కూడా లభించిందని వచ్చే నెల నుంచి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కొత్తగా రానున్న సొరంగ మార్గం 29.8 మీటర్ల లోతులో ఉండనుంది, డిసెంబరులో పనులు ప్రారంభించేందుకు కావలసిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) పనగల్ పార్కు వద్ద సిద్ధంగా ఉందని తెలిపారు.

పింఛనుదారులకు లైఫ్ సర్టిఫికెట్ల పంపిణీ

లబ్ధిదారులకు నమూనా చెక్కులు అందజేస్తున్న దృశ్యం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా తాంబరం వైమానిక దళ కేంద్రంలో మంగళవారం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 800 మంది పింఛనుదారులు పాల్గొన్నారు. వారికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర పింఛనుదారుల సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఐదుగురికి రూ.30 లక్షల విలువైన చెక్కులను ఉన్నతాధికారులు పంపిణీ చేశారు. దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన ఐదుగురు వీర జవాన్ల కుటుంబాలను గౌరవించారు.

'సర్'కు మద్దతిస్తున్న ఏకైక పార్టీ అన్నాడీఎంకే

మంత్రి టీఆర్బీ రాజా

సైదాపేట, న్యూస్‌టుడే: దేశంలోనే 'సర్'కు మద్దతుగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఏకైక పార్టీ అన్నాడీఎంకే అని పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్బీ రాజా ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... దేశ ప్రజల విలువైన ఓటు హక్కును కాపాడాలనుకునే అన్ని పార్టీలు ఎన్నికల కమిషన్ చర్యలను వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. అయితే మద్దతుగా అన్నాడీఎంకే మాత్రమే సుప్రీంకోర్టుకు వెళ్లిందని పేర్కొన్నారు. చివరకు ఎన్డీయేలోని పార్టీలు సైతం మద్దతు తెలిపిన పక్షంలో భాజపా చెప్పు చేతల్లో ఉన్న అన్నాడీఎంకే మాత్రమే 'సర్'కు బహిరంగంగా మద్దతు తెలిపిందని మండిపడ్డారు. అన్నాడీఎంకే తమిళనాడు ప్రజలకు చేసిన ద్రోహాల జాబితాలో ఇది మొదటి మూడు స్థానాల్లో ఉంటుందని చెప్పారు. కేంద్ర భాజపా ప్రభుత్వ కుట్రలను ముఖ్యమంత్రి స్టాలిన్ తప్పకుండా తిప్పి కొడతారని తెలిపారు.

ఆలయ సిబ్బందికి ఇళ్ల కేటాయింపు ఉత్తర్వులు

ఉత్తర్వులు అందుకున్నవారితో స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: హిందూ దేవాదాయశాఖ తరపున చెన్నై, చెంగల్పట్టు, కన్యాకుమారి, ధర్మపురి జిల్లాల్లోని 6 ఆలయాల్లో పూజారులు, సిబ్బందికి నివాసాలను నిర్మించారు. వాటిలో 16 మంది అర్చకులు, 31 మంది సిబ్బందికి ఇళ్లను కేటాయిస్తూ సంబంధిత ఉత్తర్వులు అందజేసే కార్యక్రమం సచివాలయంలో జరిగింది. సూచనప్రాయంగా పది మందికి ఉత్తర్వులను ముఖ్యమంత్రి స్టాలిన్ అందించారు.

రైల్వే పైవంతెన ప్రారంభం

చెన్నై: విరుదునగర్ జిల్లాలో శ్రీవిల్లిపుత్తూర్, శివకాశి రైల్వేస్టేషన్లకు మధ్య సాచ్చియాపురంలో లెవల్ క్రాసింగ్ గేటు నంబరు 427కు బదులు రూ.61.74 కోట్ల వ్యయంతో పైవంతెనను రహదారుల శాఖ నిర్మించింది. దానిని సచివాలయం నుంచి ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మద్రాసుగా పిలిచిన రాష్ట్రానికి తమిళనాడు అనే పేరు పెట్టాలంటూ తన ఇంటి ఎదుట 76 రోజులు నిరాహారదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన విరుదునగర్ జిల్లాకు చెందిన త్యాగి శంకరలింగనార్ పేరును ఈ వంతెనకు ముఖ్యమంత్రి పెట్టారు. టీఎన్‌పీఎస్‌సీ ద్వారా రహదారుల శాఖలో ఉద్యోగ ఖాళీలకు ఎంపిక చేసిన 120 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు.

ముల్లై పెరియార్ ఆనకట్ట బలంగా ఉంది

మంత్రి దురై మురుగన్

వేలూరు, న్యూస్‌టుడే: ముల్లై పెరియార్ ఆనకట్ట నిపుణుల అంచనా ప్రకారం బలంగా ఉందని జలవనరులశాఖ మంత్రి దురైమురుగన్ తెలిపారు. వేలూరు జిల్లాలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ఆనకట్ట పరిస్థితిని అనేక మంది నిపుణులు అంచనా వేసి బలంగానే ఉందని నిర్ధారించిన తర్వాతనే తాను చెబుతున్నట్టు తెలిపారు. అనేక చోట్ల చెత్తను నదిలో పడేస్తున్నారని, దీని నివారణ కఠినమైన చట్టలను ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. 'ఎస్ఐఆర్‌ని చూసి డీఎంకే భయంతో వణికిపోతుందని ప్రతిపక్ష నేత పళనిసామి ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై స్పందిస్తూ.. భాజపా తరపున ఈపీఎస్ వాదనలు చేస్తున్నారని, ఇది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. అదే విధంగా వేలూరులోని గురు మహాల్లో మంగళవారం జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న దురైమురుగన్ మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ కొళత్తూరు నియోజకవర్గంలో 9వేల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని, వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని, దీంతో డీఎంకేవారు భయపడుతున్నారని ఆరోపించడం సబబు కాదన్నారు. నకిలీ ఓటర్ల సంఖ్యను నాగేంద్రన్ ఏమైనా లెక్కించారా? అని ప్రశ్నించారు. డీఎంకేపై బురదజల్లే వ్యాఖ్యలను భాజపా చేస్తోందని ఎద్దేవా చేశారు.

పాండిచ్చేరి వర్సిటీలో ప్రత్యేక కార్యశాల

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్, ఇండియన్ అసోసియేషన్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ సంయుక్తంగా 'లెర్నింగ్ హిస్టరీ, రైటింగ్ ఫ్యూచర్స్: ఎ వర్క్‌షాప్ ఫర్ రిఫ్లెక్షన్ అండ్ రైటింగ్' పేరిట రెండురోజుల కార్యశాల మంగళవారం ప్రారంభమైంది. దీనిని వర్సిటీ ఉపకులపతి ప్రకాశ్‌బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో మహిళా విద్య ఓ సామాజిక మార్పు ఉద్యమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసు నిందితులకు బెయిల్

ప్యారిస్, న్యూస్‌టుడే: బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసులో 12మంది నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ చెన్నై ప్రిన్సిపల్ సెషన్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఆర్మ్‌స్ట్రాంగ్ గతేడాది హత్యకు గురయ్యారు. ఈ కేసులో జీవితఖైదు శిక్ష అనుభవిస్తున్న రౌడీ షీటర్ నాగేంద్రన్, అతని కుమారుడు న్యాయవాది అయిన అశ్వత్థామన్ మొదలైన 27 మంది అరెస్టయ్యారు. ఈ క్రమంలో అనారోగ్యంతో ప్రధాన నిందితుడు నాగేంద్రన్ మృతిచెందాడు. ఈ నేపథ్యంలో అశ్వత్థామన్ మొదలైన 14 మంది బెయిల్ కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ సమయంలో ఆర్మ్‌స్ట్రాంగ్ సోదరుడి తరపున.. ఈ కేసు సీబీఐకి బదిలీ అయిందని, నిందితులకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కావున బెయిల్ ఇవ్వకూడదని వాదించారు. అన్ని తరపు వాదనలు విన్న న్యాయమూర్తి కార్తికేయన్.. తీర్పుని వాయిదా వేసిన నేపథ్యంలో మంగళవారం విచారణకు వచ్చింది. అప్పుడు హరిహరన్, గోకుల్ బెయిల్ పిటిషన్లు కొట్టేసిన న్యాయమూర్తి.. అశ్వత్థామన్, మలర్‌కొడి, ప్రదీప్ మొదలైన 12 మందికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఘనంగా విష్వక్సేన ఇష్టి

పూజలు నిర్వహిస్తున్న చినజీయర్ స్వామి

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై పెరంబూరు ఎస్‌పీఆర్ సిటీలో జరుగుతున్న సాప్తాహ్నిక పంచ కుండాత్మక సమతా ఇష్టి మహాయాగంలో భాగంగా మంగళవారం శ్రీ విష్వక్సేన ఇష్టి ఘనంగా నిర్వహించారు. సమత్వం, శాంతి, సౌఖ్యాభివృద్ధి కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈ మహాయాగం జరుగుతోంది. మంగళవారం ఉదయం సర్వత్రా విజయ ప్రాప్తి కాంక్షిస్తూ నిర్వహించిన శ్రీ విష్వక్సేన ఇష్టిలో పాల్గొనేందుకు భక్తులు తెల్లవారుజామునే తరలివచ్చారు. ఉదయం 8 గంటల నుంచి తీర్థగోష్ఠి, పూర్ణాహుతి, గోప, భగవద్రామానుజులు, పెరుమాళ్, తాయారు అర్చా మూర్తులకు తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి భక్తులకు ప్రసాదాలు పంచారు. సాయంత్రం జరిగిన డా.అర్చన నృత్య ప్రదర్శన అలరించింది.

అరుణాచలేశ్వరాలయ మహా దీపోత్సవాలకు ఏర్పాట్లు

గోపురాలను నీటితో శుభ్రం చేసే పనులను పరిశీలిస్తున్న కలెక్టరు తర్పగరాజ్

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మహాదీపోత్సవాలు ఈ నెల 21వ తేదీ ప్రారంభమై డిసెంబరు ఏడో తేదీ వరకు జరుగనున్నాయి. ఇందుకోసం ఆలయంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికి భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయం తరపున పలు వసతులు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయ గోపురాలను నీటితో శుభ్రం చేసే పనులు జరిగాయి. పనులను జిల్లా కలెక్టరు తర్పగరాజ్, ఆలయ సంయుక్త కమిషనర్ భరణీధరన్ తదితరులు పర్యవేక్షించారు.

దిల్లీలో పేలుడు ఘటనకు ఆ ముగ్గురు బాధ్యత వహించాలి

తిరుమావళవన్

సైదాపేట, న్యూస్‌టుడే: దిల్లీలో కారు బాంబు పేలుడుకు ప్రధాని మోదీ, అమిత్ షా, అంబానీ బాధ్యత వహించాలని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ తెలిపారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... దిల్లీ ఎర్రకోట దగ్గర జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు. దేశ రాజధానిలో అత్యంత భద్రత ఉండే ప్రాంతంలో పేలుడు పదార్థాలతో ఉన్న కారు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. హోంశాఖ, ఇంటెలిజెన్స్‌ను తమ గుప్పిట్లో పెట్టుకున్న మోదీ, అమిత్‌షా, అంబానీ దీనికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌కు ముందు రోజు ఈ ఘటన జరగటంతో ఆ ఎన్నికలతో దీనిని సరిపోల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో కూడా ఎన్నికల సమయంలో ఇలాంటి ఉగ్రవాద చర్యలు జరిగాయని చెప్పారు

ఆధ్యాత్మిక సమైక్యతను చాటుతున్న కాశీ తమిళ్ సంగమం

గవర్నర్

ప్రసంగిస్తున్న గవర్నర్ ఆర్ఎన్ రవి

చెన్నై, న్యూస్‌టుడే: 'కాశీ తమిళ్ సంగమం' వేడుకను సమైక్యతతో నిర్వహించడం ద్వారా జాతీయ అవగాహనకు పునరుత్తేజితం కలిగిస్తోందని గవర్నర్ ఆర్.ఎన్.రవి తెలిపారు. ఐఐటీ మద్రాస్‌లో జరిగిన 'కాశీ తమిళ్ సంగమం' నాలుగో ఎడిషన్ కర్టన్ రైజర్ వేడుకలో గవర్నర్ ఆర్.ఎన్.రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... ఈ వేడుక తమిళనాడుకు, కాశీకి మధ్య వేలాది సంవత్సరాల పురాతన ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుబంధం పునర్జీవం పొందేలా చేసిందన్నారు. ఈ వేడుక ద్వారా వసుధైక కుటుంబాన్ని సుస్థిరం చేసిన సంస్కృతి ఔన్నత్యాన్ని, ఆధ్యాత్మిక సమైక్యతను ఐక్యమత్యంతో నిర్వహించడం ద్వారా జాతీయ అవగాహనకు పునరుత్తేజితం అందిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న తమిళేతర యువత తమిళాన్ని నేర్చుకుని దాని లోతైన సాహిత్యం, సంస్కృతి వారసత్వాన్ని అధ్యయనం చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ సంచాలకులు ప్రొఫెసర్ వి.కామకోటి, వ్యాపారవేత్త పద్మశ్రీ నల్లి కుప్పుస్వామి చెట్టి, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సుధ శేషయ్యన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.చంద్రశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

ఈడీ దర్యాప్తునకు హాజరైన నటుడు శ్రీకాంత్

ప్యారిస్, న్యూస్‌టుడే: డ్రగ్స్ కేసులో సినీనటుడు శ్రీకాంత్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తునకు హాజరయ్యారు. మత్తుపదార్థాలను ఉపయోగించిన కేసులో సినీనటులు శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శ్రీకాంత్ తరచూ ఘనా దేశానికి చెందిన జాన్ అనే వ్యక్తికి పెద్ద మొత్తంలో నగదు ఇచ్చి మత్తు పదార్థాలను కొనుగోలు చేసేవాడని తెలిసింది. దీంతో అక్రమంగా పెద్ద మొత్తంలో నగదు బదిలీ అయినట్లు తెలుస్తోంది. అనంతరం మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ ప్రత్యేకంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. మొదటి విడతగా గత నెల 28వ తేదీ నటుడు శ్రీకాంత్, 29న నటుడు కృష్ణ దర్యాప్తునకు హాజరవ్వాలని ఈడీ సమన్లు జారీచేసింది. నటుడు కృష్ణ దర్యాప్తునకు హాజరైన నేపథ్యంలో శ్రీకాంత్ హాజరుకాలేదు. దీంతో శ్రీకాంత్‌కు రెండోసారిగా సమన్లు జారీ చేయడంతో మంగళవారం ఈడీ దర్యాప్తునకు హాజరయ్యారు. ఆయన వద్ద ఏయే నటులకు మత్తుపదార్థాలు విక్రయించారు? దాని ద్వారా పొందిన నగదు ఎంత? అనే విషయమై ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

గృహ నిర్మాణ పనులపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న ఉదయనిధి స్టాలిన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై సచివాలయంలో సోమవారం రాత్రి తమిళనాడు రీహాబిటాట్ కార్పొరేషన్ పనితీరు, గృహాల నిర్మాణం గురించి సమీక్ష సమావేశం ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మంత్రులు టీఎం అన్బరసన్, శేఖర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం, తమిళనాడు విద్యుత్తు బోర్డు ఛైర్మన్ డాక్టర్ జె.రాధాకృష్ణన్, ప్రత్యేక పథకాల అమలు శాఖ అదనపు ప్రభుత్వ కార్యదర్శి ప్రదీప్ యాదవ్, గృహవసతి, పట్టణాభివృద్ధి శాఖల అదనపు ప్రధాన కార్యదర్శి కాకర్ల ఉష, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టాస్మాక్‌లో సీసాకు రూ.10 అదనంగా వసూలు

వినియోగదారుడికి పరిహారం చెల్లించాలని ఉత్తర్వులు

ప్యారిస్, న్యూస్‌టుడే: టాస్మాక్ మద్యం దుకాణంలో సీసాకు రూ.10 అదనంగా వసూలు చేసిన వ్యవహారమై పరిహారం చెల్లించాలని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నై సెంబియంకి చెందిన దేవరాజన్ టాస్మాక్ మద్యం దుకాణంలో రూ.240 విలువైన మద్యం సీసాను గత మార్చిలో కొనుగోలు చేశారు. విక్రయదారుడు సీసాకు రూ.250 వసూలు చేశాడు. బాటిల్‌పై రూ.240 ఉందని అడిగినా జవాబు ఇవ్వకపోవడంతో తన వద్ద వసూలు చేసిన రూ.10 తిరిగి ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని, తనకు ఏర్పడిన మానసిక వేదనకు పరిహారంగా టాస్మాక్ రూ.లక్ష చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ దేవరాజన్ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించారు. విచారణ జరిపిన కమిషన్.. విక్రయదారుడు రెండు నెలల్లో దేవరాజ్‌కు రూ.5 వేలు చెల్లించాలని, అలా చెల్లించకపోతే ఏడాదికి 9శాతం వడ్డీతో చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చింది.

చెన్నై సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఫ్లెక్స్‌ట్రానిక్స్ టెక్నాలజీస్ సీఈవో రేవతి అద్వైతి కలిసి మాట్లాడారు. వెంట ఆ సంస్థ ఎండీ సుబుక్ దాస్ చౌదరి, వైస్ ఛైర్మన్లు నిఖిల్ రావు, జోషువా ఫిట్జుహ్, ఇండియా జేప ఛైర్మన్ ఉజ్వల జెర్మియా, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం తదితరులు ఉన్నారు. – న్యూస్‌టుడే, చెన్నై

42 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

ఓ యువకుడికి నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ఉదయనిధి స్టాలిన్

సైదాపేట, న్యూస్‌టుడే: గత నాలుగున్నరేళ్ల డీఎంకే పాలనలో 42 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించినట్లు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. 'వెట్రి నిచ్చయం' (విజయం తథ్యం) పథకంలో భాగంగా నైపుణ్య శిక్షణ పొందిన 170 మందికి నియామక ఉత్తర్వులను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మంగళవారం అందజేశారు. చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ సమావేశ హాలులో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఉదయనిధి స్టాలిన్ సమక్షంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ, పలు సంస్థల మధ్య నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా ఉదయనిధి మాట్లాడుతూ... యువకులకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా నాన్ ముదల్వన్ పథకం ద్వారా 42 లక్షల మంది యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా 3.30లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. 'వెట్రి నిచ్చయం' పథకం ద్వారా ప్రస్తుతం 60వేల మంది యువకులు శిక్షణ పొందుతున్నారని చెప్పారు.

తమిళనాడులో ఎస్ఐఆర్ పనులు కొనసాగించవచ్చు

సుప్రీంకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళనాడులో ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) పనులు కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ మొదలైన 12 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడులో వర్షాకాలం, పంటల కోత సమయం మొదలైన వాటిని పేర్కొంటూ డీఎంకే మొదలైన పలు పార్టీల తరపున ఎస్ఐఆర్ పనులపై నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు మంగళవారం విచారణకు వచ్చాయి. అప్పుడు డీఎంకే తరపున.. ఎస్ఐఆర్ నిర్వహించే కాలం వర్షాకాలమని, అత్యధిక వర్షపాతం నమోదవుతుందని, ఆ సమయంలో ఎస్ఐఆర్ పనులు చేపట్టడం కుదరదని తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు వరదలకు సంబంధించిన పనులు చేపడతారన్నారు. ఆ తర్వాత జనవరిలో పొంగల్ పండుగను జరుపుకుంటారని, ఆ సమయంలోనూ పనులు చేపట్టడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. అందుకు సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఇందుకు సంబంధించి అన్ని వివరణలు ఇస్తుందని తెలిపింది. అనంతరం కొండ గ్రామాలు మొదలైన ప్రాంతాల్లో విద్యుత్తు సౌకర్యం ఉండదని, తర్వాత ఓటర్లకు తగిన గడువు ఉండదని డీఎంకే తరపున తెలిపారు. అయినప్పటికీ సుప్రీంకోర్టు.. ఈ విషయమై అన్ని పిటిషన్ల నకళ్లను ఎన్నికల సంఘానికి పంపాలని, రెండు వారాల్లోగా ఎన్నికల సంఘం అందుకు సంబంధించిన పూర్తి వివరణ ఇవ్వాలని తెలిపింది. అదేవిధంగా ఎస్ఐఆర్ పనులు కొనసాగించవచ్చని ఉత్తర్వులు ఇచ్చింది.

అన్నాడీఎంకే పిటిషన్‌పై అభ్యంతరం

ఎస్ఐఆర్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణ జరుగుతుండగా అన్నాడీఎంకే తరపున.. ఎస్ఐఆర్‌కు మద్దతుగా మధ్యంతర పిటిషన్ దాఖలు చేశామని, కావున వాదనలు వినిపించేందుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. అందుకు సుప్రీంకోర్టు.. ఎందుకు దాఖలు చేశారని, ఇది కొట్టేయాల్సిన పిటిషన్ అని పేర్కొంది. అనంతరం అన్నాడీఎంకే తరపున.. అధికార పార్టీనే ఎస్ఐఆర్ సాధ్యం కాదని చెప్పడం ఆమోదయోగ్యం కాదని, కావున పిటిషన్‌ను ఆమోదించాలని కోరారు. అందుకు న్యాయస్థానం.. దాఖలైన పిటిషన్ల అభ్యర్థన వేరు, మీ అభ్యర్థన వేరు అని, రెండు కలిపి విచారిస్తే గందరగోళం అవుతుందని తెలిపింది. మీ పిటిషన్ విచారించాలంటే రిట్ పిటిషన్ దాఖలు చేయాలని, మీరు ఇష్టపడే మోడల్‌లో ఎస్ఐఆర్ జరగాలని భావిస్తున్నారా? అని ప్రశ్నించింది.

(c) eenadu

ట్రిప్లికేన్: కోయంబత్తూరులో మాట్లాడుతున్న సెందిల్‌బాలాజీ

'ఎస్‌ఐఆర్'కు వ్యతిరేకంగా ఆందోళనలు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ (ఎస్‌ఐఆర్)కు వ్యతిరేకంగా తిరువణ్ణామలైలోని అన్నాదురై విగ్రహం వద్ద డీఎంకే కూటమి పార్టీలు మంగళవారం ఆందోళన చేపట్టాయి. ఇందులో ఎంపీలు అన్నాదురై, ధరణివేందన్, డీఎంకే ప్రముఖులు శ్రీధరన్ తదితరులు పాల్గొన్నారు. ● **అరక్కోణం:** రాణిపేట జిల్లా రాణిపేట బస్టాండులోని మైదానంలో బస్టాండ్ వద్ద మంగళవారం డీఎంకే కూటమి పార్టీల తరఫున ఆందోళన జరిగింది. అరక్కోణం ఎంపీ జగత్రక్షకన్ అధ్యక్షత వహించారు. కూటమి పార్టీల కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని 'ఎస్‌ఐఆర్'కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ● **ట్రిప్లికేన్:** చెన్నై పాత బస్టాండు వద్ద డీఎంకే కూటమి పార్టీలు నిరసన చేపట్టాయి. నిర్వాహకులు, కార్యకర్తలు 'సర్'కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ● **ట్రిప్లికేన్:** కోయంబత్తూరులో మాజీ మంత్రి సెందిల్‌బాలాజీ నేతృత్వంలో జరిగిన ఆందోళనలో ఇండియా కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెందిల్‌బాలాజీ మాట్లాడుతూ... ఎస్‌ఐఆర్ మొదటి వ్యతిరేకత తెలిపింది మన రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలినే అన్నారు. దర్యాప్తు సంస్థల దాడులు విజయవంతం కాకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం 'సర్'ను ప్రయోగించడానికి ఆలోచించారు. ఎడప్పాడి పళనిసామి కళ్ల మూసుకుని సరికి మద్దతిస్తున్నారని తెలిపారు. అన్నాడీఎంకేకు ఇవే చివరి ఎన్నికలు అని ప్రజలు నిరూపించాలని పేర్కొన్నారు. ● **కాంచీపురం:** కాంచీపురం నగరంలోని కామరాజర్ వీధిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తమిళగ వాళ్వురిమై కట్చి అధ్యక్షుడు వేల్‌మురుగన్ మాట్లాడుతూ.. మైనారిటీల ఓట్లు లభించవనే ఉద్దేశంతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఎన్నికల సంఘంతో కలిసి 'ఎస్‌ఐఆర్' ద్వారా మైనారిటీల ఓట్లను తొలగించడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.

అభిషన్ జీవింత్ చిత్రానికి

డబ్బింగ్ పనులు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: 'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు అభిషన్ జీవింత్ కథానాయకుడిగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. 'లవర్', 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన మదన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనస్వర రాజన్ నాయిక. బసిలియాన్ నజరేత్, మహేశ్ రాజ్ బసిలియాన్ సంయుక్త నిర్మాణంలోని ఈ చిత్రాన్ని జియాన్ ఫిలిమ్స్ పతాకంపై సౌందర్య రజినీకాంత్, ఎంఆర్‌పీ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రం ఆధునిక కాలంలోని యువతను ఆకట్టుకునే అద్భుతమైన ప్రేమ కథతో రూపొందుతోంది. ఈ నేపథ్యంలో చిత్రీకరణ పనులు ముగిసి డబ్బింగ్ పనులు ప్రారంభమయ్యాయి.

డబ్బింగ్ చెబుతున్న అభిషన్ జీవింత్

'పరాశక్తి' సినిమాకు...

చెన్నై: సుధ కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'పరాశక్తి'. ఇందులో అథర్వ, రవి మోహన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించారు. చిత్రీకరణ పనులు ముగిసి నిర్మాణానంతర పనులు జరుగుతున్న నేపథ్యంలో డబ్బింగ్ పనులు చేపట్టినట్లు చిత్రబృందం ఓ వీడియోను విడుదల చేసి ప్రకటించింది. తొలివిడతగా రవి మోహన్ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్నారు. వచ్చే ఏడాది జనవరి 14న చిత్రం విడుదల కానుంది.

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

తీయవర్ కులై నడుంగకు యు/ఏ ధ్రువపత్రం

చెన్నై: వర్ధమాన దర్శకుడు దినేశ్ లక్ష్మణన్ దర్శకత్వంలో యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్యా రాజేశ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని జి.ఎస్.ఆర్ట్స్ పతాకంపై జి.అరుళ్‌కుమార్ నిర్మించారు. ఈ నెల 21న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్రానికి సెన్సార్ బోర్డు యు/ఏ ధ్రువపత్రం అందించినట్లు చిత్రబృందం పోస్టర్ ద్వారా వెల్లడించింది.

మై డియర్ సిస్టర్ ప్రోమో విడుదల

చెన్నై: ప్యాషన్ స్టూడియోస్, గోల్డ్‌మైన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మై డియర్ సిస్టర్'. ఇందులో అరుళ్‌నిధి కథానాయకుడిగా నటించగా ఆయన చెల్లెలి కథాపాత్రలో మమతా మోహన్ నటిస్తున్నారు. ప్రభు జయరామ్ దర్శకత్వంలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, ఎమోషన్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. చిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందించారు. ఈ చిత్రం ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న అనుబంధాన్ని వెల్లడించే సన్నివేశాలు చోటుచేసుకున్నాయి.

ముంబయి వెళ్లిన ధనుష్

చెన్నై: విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో ధనుష్, మమితా బైజు జంటగా నటిస్తున్న సినిమా చిత్రీకరణ పనులు పూర్తయ్యాయి. హిందీలో ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ధనుష్ కథానాయకుడిగా నటించిన 'తేరే ఇష్క్ మే' ఈ నెల 28న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో చిత్రం ప్రమోషన్ కోసం ధనుష్ ముంబయికి బయలుదేరి వెళ్లారు.

విమానాశ్రయంలో ధనుష్

ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసిన

డీఎంకే ఐటీ వింగ్ ఎగ్జిక్యూటివ్

● భాజపా ఫిర్యాదుతో కలెక్టరు చర్యలు

ఫారాలు పంపిణీ చేస్తున్న డీఎంకే ఐటీ వింగ్ ఎగ్జిక్యూటివ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ పనులు తిరుచ్చి జిల్లా శ్రీరంగం నియోజకవర్గంలోని ముడికండం ప్రాంతంలో జరుగుతున్నాయి. బీఎల్‌వోగా అదే ప్రాంతానికి చెందిన వీఏవో ముత్తుశెల్వినిని నియమించారు. ఆమె ఐటీ వింగ్ ఎగ్జిక్యూటివ్‌ ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయాల్సి ఉండగా ప్రజలను ఒకచోటికి రప్పించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సోమవారం ఆమెతో పాటు డీఎంకే ఐటీ వింగ్ ఎగ్జిక్యూటివ్, బూత్ ఏజెంట్‌గా ఉన్న మహిళ ఫారాలను అందజేశారు. అది చూసిన భాజపా నిర్వాహకులు కొందరు డీఎంకే నిర్వాహకులు ఎలా ఫారాలను పంపిణీ చేస్తారని వాగ్వాదానికి దిగారు. వారి ఫిర్యాదు నిమిత్తం ముత్తుశెల్వినిని బీఎల్‌వో నుంచి తొలగించి గ్రామ పరిపాలనా అధికారి సహాయకుడు విమ్మేష్‌కు ఆమె విధులు అప్పగిస్తూ కలెక్టర్ శరవణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

నీలగిరి జిల్లాలో 700 మెగావాట్ల విద్యుదుత్పత్తి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు 13 జలాశయాలలో నీటిమట్టం పెరిగింది. దీంతో కొన్ని జలాశయాల వద్ద ఉన్న విద్యుదుత్పత్తి ప్లాంట్ల నుంచి 700 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నట్టు సదరు కేంద్రాల అధికారులు తెలిపారు. 13 డ్యామ్‌లలో సరాసరి 90శాతం నీరు నిల్వ ఉందని, విద్యుత్తు ఉత్పత్తి చేసినా తాగునీటి ఎద్దడి నెలకొనే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

మహాబలిపురం: అణు విద్యుత్తు కేంద్రం వద్ద వాహనాల్లో తనిఖీ చేస్తున్న సీఐఎస్ఎఫ్ జవాన్లు

విమానాశ్రయాల్లో ఐదంచెల భద్రత

వడపళని, న్యూస్‌టుడే: దిల్లీలో సోమవారం జరిగిన కారు బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాల్లో ఐదంచెల భద్రత ఏర్పాటు చేశారు. విదేశాలకు వెళ్లే ప్రయాణికులు మూడున్నర గంటలకు ముందుగా, దేశీయ ప్రయాణికులు గంటన్నర ముందుగా విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. విమానాలు బయలుదేరే ప్రాంతానికి, వచ్చి చేరుకునే ప్రాంతానికి వచ్చే కార్లను సీఐఎస్ఎఫ్ జవాన్లు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కార్గో టెర్మినల్‌లో కూడా భద్రత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

కల్పాక్కం అణు విద్యుత్తు కేంద్రానికి...

మహాబలిపురం: చెంగల్పట్టు జిల్లా కల్పాక్కంలోని ఇందిరా గాంధీ అణు విద్యుత్తు కేంద్రంలోని నాలుగు ఉత్పత్తి ప్లాంట్లను కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం వారి భద్రతా వలయంలోకి తీసుకొచ్చి నాలుగంచెల భద్రత కల్పించింది. మంగళవారం ఉదయం నుంచి కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల వాహనాలను తనిఖీ చేసిన తరువాతే లోనికి అనుమతిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర పోలీసులు కూడా అణు విద్యుత్తు కేంద్రం ప్రవేశ మార్గంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ❖ **తిరుత్తణి:** తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపంలోని తమిళనాడు-ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలను తీవ్రతరం చేశారు. పొన్‌పాడి చెక్‌పోస్టు వద్ద వాహనాల సోదాలు చేపట్టారు.

● మద్రాసు హైకోర్టు

రాజకీయ పార్టీల సమావేశాలకు 20వ తేదీలోగా మార్గదర్శకాలు రూపొందించాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: రాజకీయ పార్టీల సమావేశాలకు మార్గదర్శకాలను నవంబరు 20వ తేదీలోగా రూపొందించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. కరూర్‌లో విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందిన నేపథ్యంలో రాజకీయ పార్టీల సమావేశాలు, ర్యాలీలకు మార్గదర్శకాలను రూపొందించాలని కోరుతూ మద్రాసు హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇవి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో మంగళవారం విచారణకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున.. అక్టోబరు 25వ తేదీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సమావేశం జరిగిందని, అనంతరం నవంబరు 6న మార్గదర్శకాలను రూపొందించే విషయమై అన్ని పార్టీల అభిప్రాయ సేకరణ సమావేశం జరిగిందన్నారు. అందులో నిబంధనలు ఉల్లంఘించే పార్టీలకు జరిమానా విధించడం, సమావేశానికి ఎప్పుడు వినతి ఇవ్వాలి, సమావేశం సమయంలో నిబంధనలు ఉల్లంఘించే పార్టీ గుర్తింపు రద్దు చేయడం మొదలైన వాటి గురించి తెలిపినట్లు చెప్పారు. కొత్త మార్గదర్శకాలపై రాజకీయ పార్టీల నేతలు తమ అభిప్రాయాలను తెలిపేందుకు గడువు ఇచ్చామని, అందులో కొన్ని పార్టీలే అభిప్రాయాలు వెల్లడించాయని పేర్కొన్నారు. అదే విధంగా మార్గదర్శకాలను రూపొందించేందుకు 30 రోజులు గడువు కావాలని కోరారు. అనంతరం న్యాయమూర్తులు.. రాజకీయ పార్టీల సమావేశాలకు కనీసం ఐదు రోజుల ముందు అనుమతి ఇవ్వాలని, అనుమతి ఇవ్వడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే సమావేశాలకు అనుమతి ఇచ్చే విషయమై న్యాయస్థానం ఉత్తర్వులు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. అభిప్రాయ సేకరణ సమావేశంలో పాల్గొనని టీవీకే మొదలైన పార్టీలు తమ అభిప్రాయాలను వెంటనే ప్రభుత్వానికి తెలియజేయాలని, మార్గదర్శకాలను తీసుకొచ్చేందుకు 30 రోజులు గడువు ఇవ్వడం కుదరదని తెలిపారు. కావున నవంబరు 20వ తేదీలోపు మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో 12వేల వైద్యుల పోస్టులు ఖాళీ

తమిళనాడు ప్రభుత్వ వైద్యుల సంఘం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యుల సంఖ్యను తగ్గించే ప్రక్రియను వెంటనే నిలిపేయాలని తమిళనాడు ప్రభుత్వ వైద్యుల సంఘం తమిళనాడు ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. దీని గురించి సంఘం చెన్నై జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖరన్ విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలోని ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 11 కొత్తవి, నాలుగు పాతవి ఉన్నాయని, ఈ కళాశాలల నుంచి జూనియర్ రెసిడెంట్ వైద్యులను కొత్తగా ప్రారంభించిన ఆస్పత్రులకు తిరిగి నియమించాలని ప్రభుత్వం ఇటీవల ఓ ఉత్తర్వు జారీ చేసిందన్నారు. చాలా చోట్ల కొత్తగా ప్రారంభించిన ఆస్పత్రులలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది పోస్టులు సృష్టించలేదన్నారు. జైకా ప్రాజెక్ట్ కింద చెన్నై, కోయంబత్తూర్, సేలం, తిరునెల్వేలి, మదురైలలోని వైద్య కళాశాలల్లో భవనాలు నిర్మించారని తెలిపారు. అయితే ఈ భవనాల్లో విభాగాలను ప్రారంభించడానికి ఇంకా ఏ ఒక్క పోస్టు సృష్టించలేదని పేర్కొన్నారు. వేలూర్, తూత్తుకుడి లాంటి చోట్లలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రారంభించారన్నారు. అక్కడా వైద్యులు, నర్సుల పోస్టులను ఇప్పటివరకు సృష్టించలేదన్నారు. పాత ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది ఇక్కడ పని చేయాల్సి వస్తోందన్నారు. కొత్త పోస్టులను సృష్టించకుండా కొత్త ఆస్పత్రులను నిరంతరం ప్రారంభించడాన్ని తమిళనాడు ప్రభుత్వ వైద్య సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులలో వైద్యులు తక్కువగా ఉన్నారని, సరాసరిగా 24వేల మంది ఉండాల్సిన స్థానంలో సుమారు 12వేల మంది మాత్రమే పనిచేస్తున్నారని చెప్పారు. కావున వైద్య కళాశాలల్లో వైద్యుల సంఖ్యను తగ్గించే ప్రక్రియను వెంటనే నిలిపేయాలన్నారు. ఈ డిమాండ్లను నెరవేర్చకుంటే వైద్యుల సంఘం చివరి దశ పోరాటం చేసేందుకు సిద్ధమవుతుందని పేర్కొన్నారు.

'సర్' పనుల పర్యవేక్షణ

ఓటర్లకు ఫారాలు అందజేసే పనులను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారిణి చంద్రకళ

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా ఎన్నికల అధికారిణి జిల్లా కలెక్టరు అయిన చంద్రకళ మంగళవారం అరక్కోణం అసెంబ్లీ నియోజకవర్గం పరిధి అరక్కోణం మున్సిపాలిటీలోని నేతాజీ నగర్ ప్రాంతంలో జరుగుతున్న 'ఎస్‌ఐఆర్' పనులను పర్యవేక్షించారు. ఓటరు ఫారాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడాన్ని పరిశీలించారు. వెంట తహసీల్దార్ వెంకటేశన్, మున్సిపల్ కమిషనర్ ఆనందన్ ఉన్నారు.

ఊటీలో తయారవుతున్న భారీ క్రిస్మస్ కేక్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నీలగిరి జిల్లా ఊటీలోని ఓ స్టార్ హోటల్‌లో భారీ కేక్ తయారీ పనులు చేపట్టారు. చలి కాలాన్ని ఆహ్వానించే విధంగా 17వ శతాబ్దంలో ఐరోపాలో క్రిస్మస్ కేకు తయారీ పనులు ఒకట్రెండు నెలల ముందుగానే ప్రారంభిస్తారు. అలాంటి సాంప్రదాయాన్ని ఈ కాలానికి తెలియజేయడానికి ఊటీలోని ఓ ప్రైవేట్ స్టార్ హోటల్‌లో క్రిస్మస్ కేక్ మిశ్రమ తయారీ పనులు సోమవారం చేపట్టారు. ఈ మిశ్రమంలో ఎండు ఫలాలు, మద్యంతో పాటు పలు వస్తువులను చేర్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీభవ్య, జిల్లా ఎస్పీ ఎన్ఎస్ నిషా, ప్రధాన షెఫ్ సురేందర్, ప్రదీప్, విదేశీ పర్యాటకులు పాల్గొన్నారు.

మిశ్రమాన్ని తయారు చేస్తున్న దృశ్యం

ఆలయ కాపలాదారులు ఇద్దరి హత్య

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆలయ కాపలాదారులు ఇద్దరు హత్యకు గురైన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల మేరకు... విరుదునగర్ జిల్లా రాజపాళెయం సమీపం దేవదానం గ్రామంలో దేవాదాయశాఖ పరిరక్షణలో ఉన్న శివాలయం ఉంది. ఇక్కడ స్థానికంగా ఉంటున్న పేచ్చిముత్తు (60), శంకర పాండియన్(50), మాడసామి కాపలాదారులుగా పనిచేస్తున్నారు. మాడసామి సోమవారం ఉదయం విధులు నిర్వహించగా మిగిలిన ఇద్దరూ రాత్రిపూట విధుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం మాడసామి ఆలయానికి వచ్చి చూడగా పేచ్చిముత్తు, శంకరపాండియన్ హత్యకు గురై కనిపించారు. ఆలయ అధికారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో.. కొందరు దుండగులు ఆలయంలో ఉన్న హుండీని పగులగొట్టేందుకు ప్రయత్నించగా అడ్డుకోవడంతో కాపలాదారులను హత్య చేసినట్లు తేలింది. దర్యాప్తు కొనసాగుతోంది.

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

ప్రదీప్ (పాతచిత్రం)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లా మళైవంతాళంగళ్ గ్రామానికి చెందిన ధైవశిఖామణి కుమారుడు ప్రదీప్(12) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం దగ్గరలోని చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లాడు. అక్కడ తక్కువ ఎత్తులో వేలాడుతున్న హై ఓల్టేజీ విద్యుత్తు తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కండాచ్చిపురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.

నదిలో మునిగి పాఠశాల విద్యార్థి...

సునీల్‌రాజ్ (పాతచిత్రం)

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా ఆరణి పట్టణంలోని కోట ఉత్తర వీధికి చెందిన రవి, చిత్ర దంపతుల చిన్న కుమారుడు సునీల్‌రాజ్(11) స్థానిక ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం పాఠశాల వదిలిన తర్వాత స్నేహితులతో కలిసి నాగానదికి స్నానానికి వెళ్లాడు. స్నేహితులతో కలిసి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని గాలించినా ఆచూకీ తెలియలేదు. మంగళవారం ఉదయం బాలుడి మృతదేహం పైకితేలడంతో పోలీసులు పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి కూలీ...

వేలూరు: వేలూరు జిల్లా గుడియాత్తం సమీపం తట్టప్పారై ప్రాంతానికి చెందిన శంకర్(35) కూలీ. ఈయన దగ్గరలో ఉన్న చెరువులో చేపల వేటకు సోమవారం సాయంత్రం వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పలు చోట్ల గాలించి ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం చెరువులో మృతదేహం తేలుతుండటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి...

కోయంబత్తూరు: కోయంబత్తూరుకు చెందిన సూర్యనారాయణన్, ఆయన కుమారుడు ఆకాశ్ సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై పుట్టువిక్కి రోడ్డులో ఇంటికి బయల్దేరారు. అప్పుడు వెనుక నుంచి వచ్చిన ఓ ప్రైవేటు ట్యాక్సీ వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో సూర్యనారాయణన్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆకాశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం గురించి తెలుసుకున్న మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి వెంటనే అక్కడకు చేరుకుని ఆకాశ్‌ను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

భర్త, కుమార్తె మరణాలను జీర్ణించుకోలేక

మహిళ ఆత్మాహుతి

క్రైం కార్నర్

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా విక్రమసింగపురం సమీపం శివతిపురానికి చెందిన అముదవల్లి(55)కి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్త సుడలైముత్తు కొన్ని నెలల ముందు మరణించారు. ఈ క్రమంలో అనారోగ్యం పాలైన కుమార్తె కూడా మరణించింది. భర్త, కుమార్తె మరణాలను జీర్ణించుకోలేని అముదవల్లి సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కుమారుడిని హత్య చేసిన తల్లిదండ్రుల అరెస్టు

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై అంబత్తూరు సమీపం కల్యాణపురం ప్రాంతానికి చెందిన సోము(31) ఆటోడ్రైవరు. ఇతనికి భార్య భువనేశ్వరి, తల్లిదండ్రులు మన్మథన్, కల్యాణి ఉన్నారు. సోము చెడు వ్యసనాలకు బానిసవడంతో భార్య అతనితో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో సోము ప్రతిరోజు మద్యం తాగివచ్చి తల్లిదండ్రులపై దాడి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఇంట్లో సోము గొంతుకోసిన స్థితిలో పడి ఉండటాన్ని ఇరుగుపొరుగువారు చూశారు. సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. తల్లిదండ్రులను విచారించగా.. కుమారుడి వేధింపులు భరించలేక హత్య చేసినట్లు అంగీకరించారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

పోలీసుల అదుపులో కల్యాణి, మన్మథన్

హత్య కేసులో మహిళ...

ఆర్కేనగర్: తిరుప్పూర్ జిల్లా అవినాశికి చెందిన చిన్నప్పరాజ్ (65) అదే ప్రాంతంలో కలప దుకాణం నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య ఆంథోనియమ్మాల్, ఇద్దరు పిల్లలున్నారు. వీరికి వివాహాలై వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా సినేరిపాళ్యంకు చెందిన కనకరాజ్ భార్య పూమణి (48) భర్త మరణించడంతో ఒంటరిగా జీవిస్తోంది. ఈ క్రమంలో ఈమెకు కొన్నిరోజుల క్రితం చిన్నప్పరాజ్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. రోజులానే సోమవారం రాత్రి మద్యం తాగి పూమణి ఇంటికి చిన్నప్పరాజ్ వచ్చాడు. అప్పుడు ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆవేశానికి గురైన పూమణి దాడి చేయడంతో చిన్నప్పరాజ్ కిందపడిపోయాడు. అనంతరం అతనిపై పెట్రోల్ పోసి నిప్పంటించి చంపింది. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శుభ్రతా కార్మికురాలితో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడు...

బజ్జు సాయితేజ

ప్యారిస్: చెన్నై మహానగర పాలక సంస్థలో 50ఏళ్ల మహిళ ఒప్పంద శుభ్రతా కార్మికురాలిగా పనిచేస్తోంది. సోమవారం తెల్లవారుజామున అడయారులో విధుల్లో ఉండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ యువకుడు ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకి గురిచేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అడయారు ఆల్ ఉమెన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బజ్జు సాయితేజ(25)గా గుర్తించి అరెస్టు చేశారు. అతను పెరుంగుడిలోని ఓ ఐటీ కంపెనీలో పని చేస్తున్నట్లు తెలిసింది. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు...

టీనగర్: సేలం జిల్లా కన్నాంగురిచ్చి సమీపం కొంబైకాడు ప్రాంతంలోని ఓ స్వెట్టర్ల తయారీ కర్మాగారంలో బంగ్లాదేశీయులు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బంగ్లాదేశ్‌కు చెందిన 12 మంది అక్రమంగా నివాసం ఉంటూ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఓ మహిళ సహా 12 మందిని అరెస్టు చేసి ఆత్తూర్ వద్ద ఉన్న శరణార్థుల శిబిరానికి తరలించారు.

భర్తను చంపడానికి యత్నించిన భార్య, ఆమె ప్రియుడికి జీవిత ఖైదు

శశికళ, జానకిరామన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లా సెంజి సమీపం జంబోది గ్రామానికి చెందిన సత్యరాజ్ చెన్నైలోని ఓ హోటల్‌లో పనిచేశాడు. ఇతనికి శశికళ అనే యువతితో 2022లో వివాహం జరిగింది. సత్యరాజ్ భార్యను ఆమె పుట్టింట్లో వదిలేసి చెన్నైలో హోటల్ పనికి వెళ్లేవాడు. రెండు వారాలకోసారి ఇంటికి వచ్చేవాడు. ఇదిలా ఉండగా శశికళకు ఇంటి ఎదురుగా ఉన్న జానకిరామన్ అనే యువకుడితో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలిసిన సత్యరాజ్ భార్యను మందలించాడు. శశికళ, జానకి రామన్ కలిసి 2023 మార్చి 22వ తేదీ సత్యరాజ్‌ను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి గొంతు కోశారు. చనిపోయాడని భావించి వెళ్లిపోయారు. మరుసటి రోజు తెల్లవారు జామున ఆ ప్రాంతానికి బహిర్భూమికి వెళ్లిన కొంతమంది సత్యరాజ్‌ను గమనించి సెంజి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం పుదుచ్చేరి జిప్మర్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందిన తరువాత ఇంటికి వచ్చిన సత్యరాజ్ ఘటనపై సెంజి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేసి శశికళ, ఆమె ప్రియుడు జానకి రామన్‌ను అరెస్టు చేసి దిండివనం కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సోమవారం ముగిసింది. నేరం రుజువు కావడంతో ఇద్దరికి జీవిత కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

హత్యాయత్నం కేసులో కార్మికుడికి 10 ఏళ్లు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా అందియూర్ సమీపం కోవిలూర్‌కు చెందిన మురుగన్(48), అదే ప్రాంతానికి చెందిన తంగరాసు(34) మధ్య మద్యం కొనుగోలు చేసే విషయంలో గొడవ జరిగింది. ఇదిలా ఉండగా 2020 ఆగస్టు 3వ తేదీ బంధువు ఇంట్లో నిద్రిస్తున్న తంగరాసుపై మురుగన్ కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన తంగరాసు ఫిర్యాదు మేరకు వెళ్లిత్తిరుప్పూర్ పోలీసులు మురుగన్‌ని అరెస్ట్ చేశారు. ఈ కేసు సోమవారం భవాని సబ్ కోర్టులో విచారణకు వచ్చింది. నేరం రుజువు కావడంతో మురుగన్‌కి 10 ఏళ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ప్రమాదానికి గురైన గ్యాస్ సిలిండర్ల లారీ

● భారీ ఎత్తున పేలుడు

పూర్తిగా దగ్ధమైన లారీ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తిరుచ్చి జిల్లా ఇనాంకుళత్తూరుకి చెందిన కనకరాజ్ మంగళవారం ఉదయం లారీలో వంట తిరుచ్చిలోని ఓ గోదాము నుంచి గ్యాస్ సిలిండర్లను ఎక్కించుకుని అరియలూరుకు బయలుదేరాడు. అరియలూరు జిల్లా వారణాసి వద్ద లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న పల్లంలో బోల్తాపడింది. డ్రైవర్ కనకరాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని అరియలూరు ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. ఇంతలో లారీలో ఉన్న సిలిండర్లు మొత్తం భారీ శబ్దంతో పేలిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఆ ప్రాంతమంతా పొగ కమ్ముకుంది. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపుచేశారు. ప్రమాదంతో తంజావూరు, తిరుచ్చి నుంచి అరియలూరుకు వచ్చే వాహనాలను వేరే మార్గానికి మళ్లించారు. ఘటనా స్థలిని జిల్లా ఎస్పీ విశ్వేష్ బాలసుబ్రమణ్యం శాస్త్రి, జిల్లా కలెక్టర్ రత్నసామి పరిశీలించారు.

డేటింగ్ యాప్ ద్వారా యువతితో పరిచయం

● నగలు, నగదు దోచుకున్న డీఎస్పీ కుమారుడి అరెస్టు

తరుణ్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా పొల్లాచ్చి ప్రాంతానికి చెందిన 25ఏళ్ల యువతి ఆరు నెలలుగా పాపనాయకన్‌పాళ్యంలోని హాస్టల్‌లో ఉంటూ ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తోంది. ఈమెకు కొన్ని రోజుల క్రితం డేటింగ్ యాప్ ద్వారా కోయంబత్తూరు నగరంలోని రామనాథపురానికి చెందిన డీఎస్పీ కుమారుడు 28ఏళ్ల తరుణ్ పరిచయం అయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీ సాయంత్రం ఇద్దరూ క.క. చావడి వద్ద కారులో మాట్లాడుకుంటున్నారు. కాసేపటికి కారులో మరో వ్యక్తి ఎక్కాడు. తరుణ్, అతను కలిసి యువతిని బెదిరించి ఆమె ధరించిన మూడు సవర్ల బంగారు గొలుసు దోచుకున్నారు. ఆమె బ్యాంకు ఖాతాలోని రూ.90వేలను వారి ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు కోయంబత్తూరు పందయసాలై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి తరుణ్‌ను సోమవారం అరెస్టు చేశారు. తర్వాత కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించగా బెయిల్‌పై బయటికొచ్చాడు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో తణుకు పట్టణంలోని నూలి గ్రౌండ్స్, జ్యూయల్ హోమ్స్ పక్కన, ఎస్ఎన్‌వీటీ జూనియర్ కాలేజ్ వద్ద పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చొగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

–ఈనాడు, తణుకు

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం: ఈ నెల 13న (గురువారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: నూలి గ్రౌండ్స్, జ్యూయల్ హోమ్స్ పక్కన, ఎస్ఎన్‌వీటీ జూనియర్ కాలేజ్ వద్ద, తణుకు

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 13న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | Life

గమనిక: ఈ నెల 4న జరగాల్సిన కార్తిక దీపోత్సవం వర్షం కారణంగా వాయిదా పడినందున ఆ కార్యక్రమం నిమిత్తం పంపిణీ చేసిన ఎంట్రీ పాసులు 13వ తేదీ నిర్వహించే కార్తిక దీపోత్సవం కార్యక్రమానికి చెల్లవు. కొత్త పాసులు తీసుకోవాలి.

శ్రీఆంజనేయం.. భజే వాయుపుత్రం!

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక మంగళవారం కావడంతో గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయం కిటకిటలాడింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 35 వేల మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ముఖమండపం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఒత్తిడిని ఓడిస్తాం.. రోజంతా ఆడేస్తాం!

అలంత దూరానా విసిరేస్తాం..

డిస్క్‌త్రో ఎంపికల్లో ఉత్సాహంగా



చేపలా.. ఈదేస్తా..

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వారంతా ఉన్నత ఉద్యోగులు.. నిరంతరం ఒత్తిడి, బాధ్యతలతో.. తీరిక లేకుండా విధి నిర్వహణలోనే సమయం గడిచిపోతుంది. వీరందరికీ కాస్త ఉపశమనం కలిగేలా.. అఖిల భారత సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలు కొనసాగాయి. ఏలూరు అల్లూరి సీతారామ రాజు స్టేడియంలో మంగళవారం శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14 క్రీడా అంశాల్లో పోటీ పడ్డారు. 150 మంది సివిల్ సర్వీస్ ఉద్యోగులు ఎంపిక పోటీల్లో పాల్గొనగా.. 91 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీఎస్‌డీవో ఎస్.ఎ.అజీజ్ తెలిపారు. బుధవారం కూడా క్రికెట్, యోగా తదితర విభాగాల్లో ఎంపికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

చదరంగంలో ఎత్తుకు.. పైఎత్తు..

నేడు వైభవంగా గృహప్రవేశాలు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రస్తుత ప్రభుత్వం నిర్మించిన గృహాలకు ఈ నెల 12న అత్యంత వైభవంగా గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు.

పాడి పంటలతో సిరులు 6లో
రైతేరాజు

డబ్బులిస్తే మీకే ముందు!

- ప్రైవేటు ఆస్పత్రుల రోగులకు వెంటనే నివేదికలు
- జీజీహెచ్‌లో ఎమ్మారై.. సీటీస్కాన్ పరీక్షల్లో మతలబు

● ఏలూరుకు చెందిన ఓ యువతి బైకుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలవగా జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. కాలి బొటనవేలు తెగిపోయింది. తలకు గాయమై నెత్తురోడుతోంది. పరిశీలించిన వైద్యులు మెదడుకు సీటీ స్కాన్ చేయించుకుని రావాలని సూచించటంతో చాలాసేపు క్యాజువాల్టీలోనే ఉండిపోయింది. తీరా ఆ యువతికి సీటీ స్కాన్ వద్దకు తీసుకెళ్లి పరీక్ష చేయించటానికి సిబ్బంది లేక సకాలంలో వైద్యసేవలకు నోచుకోలేదు.

● శ్రీరాంనగర్‌కు చెందిన లక్ష్మికి తల తిరుగుతోందని చెబితే జీజీహెచ్ వైద్యులు ఎమ్మారై చేయించుకోవాలన్నారు. అక్కడకు వెళితే 3 రోజుల తర్వాత రావాలని చెప్పారు.

● ఏలూరు వంగాయగూడేనికి చెందిన రమాదేవి వెన్నుముక సమస్యతో బాధపడుతూ ఆర్ఆర్‌పేటలోని ఓ ఆసుపత్రికి వెళ్లగా ఎమ్మారై రాశారు. జీజీహెచ్‌కు రాగా రూ.5 వేలు తీసుకుని పరీక్ష చేసి మధ్యాహ్నానికే రిపోర్టు, ఫిల్మ్‌లు ఇచ్చారని చెప్పారామె.

ఈనాడు-ఏలూరు

ప్రైవేటు ఆస్పత్రుల నుంచి వచ్చినా డబ్బులిస్తే ఏలూరు జీజీహెచ్‌లో.. వెను వెంటనే వైద్య పరీక్షల సేవలు అందుతాయనడానికి నిదర్శనాలు ఇవి. మరో పక్క పరీక్షల నుంచి ఫిల్మ్‌లు, రిపోర్టుల వరకు రోజుల తరబడి జీజీహెచ్ రోగులకు జాప్యం జరుగుతున్నా ఆసుపత్రి అధికారులు పట్టించుకోవడం లేదు.

పీపీపీ విధానంలో సేవలు

ఏలూరు జీజీహెచ్‌లో 2018 నుంచి ఎమ్మారై, సీటీస్కాన్ పరీక్షలు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య(పీపీపీ) విధానంలో కొనసాగుతున్నాయి. జీజీహెచ్ రోగులకు ఇవి ఉచితమే.

ఎమ్మారై పరీక్షలు చేయించుకుంటున్న రోగి

పరీక్షల నిర్వహణలో వీరికే తొలి ప్రాధాన్యమివ్వాలి. ఆ తర్వాతే ప్రైవేటు రోగులకు చేయాలి. ఎంత ఛార్జి వసూలు చేయాలో ఒప్పందంలో ఉంది.

2-3 రోజులకు పైగా ..

సగటున రోజుకు 20-30 ఎమ్మారై, సీటీ స్కాన్లు 50-60 దాకా జీజీహెచ్ వైద్యులు రాస్తారు. వీటికి 2-3 రోజులు ఆగి రావాలని సూచిస్తున్నారు. బాగా అత్యవసరమైతేనే వెంటనే చేస్తున్నారు. డబ్బులిచ్చి చేయించుకునే ప్రైవేటు ఆసుపత్రుల రోగులకు ఒక రోజులోనే పరీక్షలు చేసి రిపోర్టులు, ఫిల్మ్‌లు చేతికిస్తున్నారు. గుంటూరు జీజీహెచ్‌లో ఒక్కో ఫిల్మ్‌కు రూ.300 తీసుకుని రోగికి ఇస్తారు. అది చూసి వైద్యులు సేవలు అందిస్తారు. ఏలూరులో రోగి ఫోన్‌లో వీడియో షేర్‌చేస్తున్నారు. అది చూసి వైద్యం అందించటం కష్టమవుతోందని వైద్యులు అంటున్నారు. ఫిల్మ్‌లు ఇచ్చే ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

పరీక్షల కోసం వేచి చూస్తున్న రోగులు

చర్యలకు సిఫార్సు చేస్తాం

'జీజీహెచ్ రోగులకు ఎమ్మారై, సీటీ ఏదైనా ఉచితంగానే చేయాలి. ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి వచ్చే రోగులకు ఎంత ఛార్జి చేయాలో ఒప్పందంలో ఉంది. ఫీజులు తెలిసేలా బోర్డులు పెట్టాలని చెప్పాం. అమలు చేయటం లేదు. దీనిపై రోగుల నుంచి ఫిర్యాదులు ఉన్నాయి. జీజీహెచ్ రోగులకు పరీక్షలు ఆలస్యంగా చేస్తే సహించేది లేదు. రోగులు, వైద్యుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసినట్లు తేలితే చర్యలకు సిఫార్సు చేస్తా' అని జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజు తెలిపారు.

యువోహం.. సందోహం

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే యువతకు కాస్త ఆటవిడుపు లభించింది. అంతే తమ కళానైపుణ్యాలను ప్రదర్శించారు. ఆటపాటలతో అలరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచారు. జిల్లా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఏలూరులో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో యువత సందడి ఇది. -న్యూస్‌టుడే, ఏలూరు అర్బన్

పొరపాట్లు రానీయం..పాట్లు పడనీయం : మంత్రి

వరి రకాన్ని పరిశీలిస్తున్న మనోహర్, ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే : రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణకు అన్ని చర్యలు తీసుకున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. చింతలపూడి మార్కెట్ యార్డు గోదాములో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తేమ శాతం, గోనె సంచులు, తరుగు, రైతులకు చెల్లింపుల విషయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రణాళికతో ఈ ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు ముందుకు వచ్చామన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. ధాన్యం రవాణాకు సంబంధించి జిల్లాకు రూ.2.80 కోట్లు చెల్లించాల్సి ఉందని, వచ్చే డిసెంబర్ కల్లా ఆ సొమ్ము జమ చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 వేల మంది సిబ్బంది ఆర్ఎస్‌కేలు, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 28 వేల వాహనాలను రవాణాకు సిద్ధంగా ఉంచామన్నారు. మిల్లర్లు తేమ శాతం పేరుతో రైతుల వద్ద నుంచి అదనపు ధాన్యం వసూలు చేస్తే క్రిమినల్ కేసులు పెడతామన్నారు. అనంతరం గోనె సంచులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, జేసీ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ బి.వినూత్న, పౌరసరఫరాలశాఖ డీఎం శివ రామమూర్తి, డీఎస్‌వో విలియమ్స్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తాటి..కొండను దాటి



సాధారణంగా తాటి చెట్టు 15 నుంచి 30 మీటర్ల ఎత్తు ఎదుగుతుంది. కానీ వేలేరుపాడు మండలం చంటివారిగూడెంలో సుమారు 50 మీటర్ల ఎత్తు పెరిగింది. దూరం నుంచి చూస్తే.. వెనుకున్న కొండ కన్న ఎత్తుగా ఉన్నట్లు కనిపిస్తూ.. చూపరులను ఆకర్షిస్తోంది.

- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ

పరిశ్రమిద్దాం.. ప్రగతి సాధిద్దాం

- జిల్లాలో ఒకే రోజు మూడు ప్రాజెక్టులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపనలు

ఈనాడు-ఏలూరు: జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చేయటానికి కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మంగళవారం ఒక్కరోజే వర్చువల్‌గా మూడు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపనలు చేశారు. వీటితో జిల్లాలోని వందలాది మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆయా ప్రాజెక్టులతో పన్నులు తదితరాల రూపేణా ఆదాయం సమకూరి జిల్లా వృద్ధి రేటు మెరుగవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో రూ.208 కోట్లతో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ పనులకు శంకు స్థాపనచేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. యువతకు 300 మందికి పైగా ఉద్యోగాలు లభిస్తాయని, ఈ ప్రాజెక్టుతో కొన్ని వ్యవసాయోత్పత్తులకు మేలు జరుగుతుందని చెప్పారు. నూజివీడు మండలం మొర్సపూడిలో రూ.102 కోట్లతో రమణసింగ్ గ్లోబల్ ఫుడ్‌పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ రెండు ఎంఎస్ఎంఈలతో పాటు ఏలూరు పరిసరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిర్మాణాలకు అనువైన భూములను గుర్తించి వాటిని అభివృద్ధి చేసి పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి వాటిని కేటాయించేలా దీనికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

సీహెచ్‌పోతేపల్లిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్, చిత్రంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బొలిశెట్టి, పత్సమట్ల తదితరులు

మొర్సపూడిలో శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి పార్థసారథి, సబ్‌కలెక్టరు వినూత్న తదితరులు

ఇంటి వద్దే పని.. ఆసక్తి ఉంటే రమ్మని..

యువతకు చక్కటి వేదిక కౌశలం

పథకం: కౌశలం

ఉద్దేశం: యువతకు విద్యార్హత ఆధారంగా ఇంటి వద్దే ఉపాధి కల్పిస్తారు. ఇందుకు చేపట్టిన కౌశలం సర్వేలో ఉమ్మడి జిల్లాలో 2,03,329 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,49,029 మంది వివరాలను పరిశీలించారు. వీరిలో ఆసక్తి చూపిన వారు విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలనకు ముందుకొచ్చారు.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే

నైపుణ్య శిక్షణ: 18 ఏళ్లు పైబడి, పదో తరగతి, ఆపై విద్యార్హతలున్న వారు సర్వేలో తమ వివరాలు అందజేశారు. వీరిలో ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్, పీజీ డిప్లొమా, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారు ఉన్నారు. వీరి విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలను పరీక్ష ద్వారా తెలుసుకుని అవసరమైన వారికి నైపుణ్య శిక్షణ ఇస్తారు. తర్వాత ఇంటి నుంచే ఆదాయం పొందేలా ఉపాధి కల్పిస్తారు.

జిల్లా	గుర్తింపు	నమోదు
పశ్చిమగోదావరి	1,09,347	83,524
ఏలూరు	93,982	65,800

విద్యార్హతల ఆధారంగా నమోదు చేసిన వారి వివరాలు

ఐటీఐ 510	డిప్లొమా 601	గ్రాడ్యుయేషన్ 8,214
పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1786	పీజీ డిప్లొమా 11	పీహెచ్‌డీ 5

నమూనా పరీక్ష

ఈ నెల 10, 11 తేదీల్లో సచివాలయాల్లో కౌశలం మాక్ టెస్ట్ పెట్టినట్లు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఇంకా ఉంటే నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూపకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న నరసాపూర్ - సికింద్రాబాద్ (07455) రైలును, 15వ తేదీన అనకాపల్లి - సికింద్రాబాద్ (07179) రైలును నడపనున్నట్లు చెప్పారు. లైన్ల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 20న కాకినాడ పోర్టు - విశాఖపట్నం (17267), విశాఖపట్నం - కాకినాడ పోర్టు (17268), రాజమహేంద్రవరం - విశాఖపట్నం (67285), విశాఖపట్నం - రాజమహేంద్రవరం (67286) రైళ్లను రద్దు చేసినట్లు తెలియజేశారు.

శివ.. శివా!

కార్తికమాసంలో కృష్ణ కాలువ చెంత పుణ్యస్నానాలు ఆచరించి, దీపారాధన చేసేందుకు అనుకూలంగా స్నానఘట్టాలు లేవు. వ్యర్థాలు, మురుగు పేరుకుపోవడంతో భక్తులు ఇటువైపు రావడం లేదు. దుస్తులు మార్చే తడికెలను మాత్రమే ఏర్పాటు చేశారు. మూడు సోమవారాలు పూర్తయినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. వీవీనగర్‌లోని గంటా పైడమ్మ స్నానఘట్టంలో తూడు పేరుకుపోయింది.

–ఈనాడు, ఏలూరు

ఏలూరు వీవీనగర్‌లోని గంటా పైడమ్మ స్నానఘట్టంలో పేరుకుపోయిన తూడు

బావిశెట్టివారిపేటలోని కృష్ణాకాలువలో మురుగు..చెంతనే ఏర్పాటు చేసిన దుస్తులు మార్చుకునే తడిక

స్మార్ట్‌గా వల... బాధితులు విలవిల

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అతనో క్రికెట్ ప్లేయర్. ఆడుదాం ఆంధ్రా టీమ్‌లో కూడా ఉండి ప్రశంసలు పొందాడు. ఏలూరు గ్జేవియర్‌నగర్‌కు చెందిన స్మార్ట్‌గా ఉండే ఈ కుర్రాడు అంతే స్మార్ట్‌గా సోషల్ మీడియాలో పలువురు యువతులకు వల విసురుతూ ఉంటాడు. అతని మాయ మాటలు నమ్మి మోసపోతుంటారు.. చివరకు వారిని బెదిరించి ఈ యువకుడు సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తుంటాడు.. ఇతనిపై ఏలూరు మహిళా పోలీసుస్టేషన్‌లో కొందరు యువతులు ఫిర్యాదు చేయటంతో సైబర్ క్రైం కేసు నమోదు చేసిన మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణ్ కుమార్ కేసు వివరాలు వెల్లడించారు.

అరెస్టు చూపుతున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

ప్రేమిస్తున్నానంటూ వేధిస్తూ.. గ్జేవియర్‌నగర్ ప్రాంతానికి చెందిన వెంపాటి జస్విన్ క్రికెట్ క్రీడాకారుడు. సోషల్ మీడియా వేదికగా చేసుకుని పలువురు అమ్మాయిలను పరిచయం చేసుకుంటూ ప్రేమిస్తున్నానంటూ నమ్మిస్తుంటాడు. వారితో అశ్లీల వీడియో కాల్స్ చేయించుకుంటూ వాటిని స్క్రీన్ రికార్డింగ్ చేస్తుంటాడు. ఆ తర్వాత వాళ్లను బెదిరిస్తుంటాడు. ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానని మీ తల్లిదండ్రులకు పెడతానని పరువు బజారుకు ఈడుస్తానని బ్లాక్‌మెయిల్ చేస్తుంటాడు. అలా చేయకుండా ఉండాలంటే డబ్బు ఇవ్వాలని లేదంటే బంగారమైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తాడు. ఇలా కొంతమంది యువతులు బంగారం, డబ్బు ఇచ్చి మోసపోయారు. ఇతనిపై ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి, నిందితుడైన జస్విన్‌ను అరెస్టు చేశామన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో హద్దులు మీరొద్దని సూచించారు.

జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు : ఎస్పీ

ఏలూరు నేరవార్తలు న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా వ్యాప్తంగా 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో బహిరంగ సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించాలంటే ముందుగా పోలీసు అనుమతి తప్పనిసరి అన్నారు. ఏదైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని తెలిస్తే సంబంధిత పోలీసు అధికారి ఆ సమావేశాన్ని రద్దు చేయవచ్చని చెప్పారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

జీఎస్‌టీ 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

మెరుగైన సేవ.. అభివృద్ధి తోవ!

ఏలూరు వన్‌టౌన్, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత మెరుగైన సేవ లందించడం.. గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. ఇందుకు డివిజనల్ అభివృద్ధి అధికారుల(డీడీవో) వ్యవస్థను రూపొందించింది. ప్రతి డివిజన్‌లో రూ.30 లక్షలతో భవనాలు ఆధునికీకరించి. . ప్రతి కార్యాలయంలో 15 మంది అధికారుల నియామకానికి అనుమతులిచ్చింది. ఈ వ్యవస్థను ఇప్పటికే ప్రారంభించాల్సి ఉండగా.. మొంథా తుపాను కారణంగా వాయిదా పడింది.

మూడు డివిజన్లలో..

జిల్లాలో 27 మండలాలు, 547 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు క్షేత్రస్థాయిలో చిట్టచివరి లబ్ధిదారుకూ అందాలంటే.. ఆ స్థాయిలోనే పర్యవేక్షణ ఉండాలి. తదనుగుణంగా రెవెన్యూ డివిజనల్ స్థాయితో సమానంగా డివిజనల్ అభివృద్ధి అధికారుల వ్యవస్థను సర్కారు తీసుకొచ్చింది. ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డివిజన్లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి అధికారులను నియమించారు. కలెక్టర్ పర్యవేక్షణలో పథకాల అమలుతో పాటు వివిధ శాఖలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తారు.

త్వరలో డీడీవో వ్యవస్థ ప్రారంభం

నెలలో 20 రోజులు.. డీడీవోలు నెలలో ఇరవై రోజుల పాటు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి కలెక్టర్‌కు నిర్దేశిత అంశాలపై వివరాలు అందజేస్తారు. గ్రామ పంచాయతీ, సచివాలయం, మండల పరిషత్తు కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తారు. ఆయా శాఖల్లోని పథకాల అమలును పరిశీలించి, అక్రమాలుంటే చర్యలు తీసుకుంటారు.

● జిల్లా స్థాయిలో ఉప ఎన్నికల అధికారిగానూ విధులు నిర్వహిస్తారు. నెలలో కనీసం మూడు పంచాయతీలు తనిఖీ చేస్తారు. 'డీడీవో వ్యవస్థ ప్రారంభమైతే పథకాల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. ఇప్పటికే ఈ వ్యవస్థ మొదలు కావాల్సి ఉంది. తుపాను కారణంగా వాయిదా పడింది. త్వరలోనే ప్రారంభిస్తాం' అని డీపీవో అనురాధ తెలిపారు.

రాయండి లేఖ.. అందుకోండి బహుమతి | 6లో | హత్య కేసులో నిందితుడి అరెస్టు

(c) eenadu

రాయండి లేఖ.. అందుకోండి బహుమతి

తపాలా శాఖ ఆధ్వర్యంలో పోటీలు

నూజివీడు, న్యూస్‌టుడే: ఉత్తరం కనుమరుగవుతున్న నేపథ్యంలో 'ఢాయి అఖర్' పేరిట నాలుగేళ్లుగా తపాలా శాఖ జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తోంది. ప్రథమ రూ.50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ స్థానంలో నిలిచినవారికి రూ.10 వేలు అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో వరుసగా రూ.25 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తారు. ఈ ఏడాది 'నీ రోల్ మోడల్‌కు ఉత్తరం రాస్తే' (లెటర్ టు మై రోల్ మోడల్) అనే థీమ్ ప్రకటించింది.

DHAI AKHAR National Level Letter Writing Competition

పోటీల లోగో

రెండు విభాగాలుగా..

✦ రోల్ మోడల్ అనుకుంటున్న వ్యక్తులకు హిందీ, ఆంగ్లం, తెలుగులో ఉత్తరం రాయొచ్చు. ✦ ఎన్వలప్ విభాగంలో ఎ4 పేపరుపై వెయ్యి పదాలు, ఇన్‌ల్యాండ్ లెటర్ విభాగంలో 500 పదాలు మించకుండా రాయాలి ✦ ఏ వయసు వారైనా పోటీలో పాల్గొనవచ్చు. స్వదస్తూరీతో సొంతంగా రాయాలి. ✦ తపాలా శాఖ 18 ఏళ్ల లోపు, ఆపై విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తుంది. ✦ ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి. ✦ ఉత్తరాలను సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, ఏలూరు చిరునామాకు పంపాలి.✦ పంపడానికి ఆఖరు తేదీ డిసెంబర్ 8.

విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

ఉత్తరం బాగా రాస్తే నగదు బహుమతి సొంతం చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలి. ఉత్తరాలు రాసే అలవాటును ముందుకు తీసుకెళ్లడం అందరి బాధ్యత. **-ఎస్.శ్రీకర్ బాబు, సూపరింటెండెంట్, తపాలా శాఖ, ఏలూరు**

భళా.. బయ్యనగూడెం బాలలూ!

రాష్ట్రస్థాయి పోటీలకు 21 మంది ఎంపిక

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని పాఠశాలల్లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో బయ్యనగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల బాలబాలికలు 23 మంది వివిధ అంశాల్లో ప్రతిభ చాటారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో బాలికలు 10 మంది, బాలురు 11 మంది ఉన్నారు. వీరంతా రానున్న రోజుల్లో ఆయా తేదీల్లో జరిగే పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ఆడనున్నారని ప్రధానోపాధ్యాయుడు కె.రవికుమార్ మంగళవారం తెలిపారు. పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పీడీ దాసరి రవికుమార్‌ను పలువురు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో.. ఫుట్‌బాల్ అండర్-19 బాలికల విభాగంలో గుర్రం వెంకటలక్ష్మి, బాలుర విభాగంలో మనోజ్‌కుమార్, ఆర్.బాలాజీ, అండర్-17 బాలికలు డి.రమ్య, ఎస్.లక్ష్మీదుర్గ, అండర్-14 బాలురు జి.లోకేశ్, కె.ప్రవీణ్, వర్ష(బాలికలు), హాకీ అండర్-17 బాలికలు కె.మధులత, జి.గీత, డి.లావణ్య అండర్-19 బాలురు జి.సుశాంత్, ఎం.సూర్య, హ్యాండ్‌బాల్ అండర్-14 బాలికలు ఎస్.వరలక్ష్మి, బాలురు టి.శివ, జి.లోకేశ్, రగ్బీ అండర్-14 బాలికలు ఎ.భార్గవి, బాలురు జి.లోకేశ్, అండర్-17 టి.ఐశ్వర్య, కబడ్డీ అండర్-19 బాలురు కె.చరణ్, కె.మనోజ్ ఉన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపిక

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సూర్య పాఠశాల విద్యార్థి బి.స్వామినాయుడు జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యాడని ఆ పాఠశాల సంచాలకుడు చంద్రశేఖరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఈత పోటీల్లో స్వామినాయుడు 2 బంగారు పతకాలను, ఒక వెండి పతకాన్ని సాధించడం ద్వారా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత పొందాడని చెప్పారు.

స్వామినాయుడు

ఆటలతో మానసిక ఉల్లాసం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక దృఢత్వం తోపాటు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడాలని సూచించారు. శాయ్ ఉప సంచాలకుడు గుర్నామ్‌సింగ్, బడేటి వెంకట్రామయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడేటి

చిరుధాన్యాల ఉప ఉత్పత్తుల తయారీ పరిశీలన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని చిరుధాన్యాల ఉప ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి మంగళవారం పరిశీలించారు. ఇక్కడ తయారవుతున్న ఇడ్లీ, ఉప్మా రవ్వ వంటి వాటిని ఆయన పరిశీలించారు. యూనిట్ యజమాని విజయ్‌కుమార్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చక్రదేవరపల్లిలోని కోకో తోటలను సందర్శించారు. ఉద్యాన శాఖ డీడీ షాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ పీడీ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రవ్వను పరిశీలిస్తున్న చిరంజీవి చౌదరి తదితరులు

పాడి పంటలతో సిరులు

సాగులో సాంకేతికతతో సత్ఫలితాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయంలో నూతన ఒరవడి ఆయన. ఆరు పదుల వయసు లోనూ సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామానికి చెందిన దల్లి చంద్రశేఖర్‌రెడ్డి. సుదీర్ఘ వ్యవసాయ కుటుంబం కావడంతో సుమారు 40 ఏళ్ల కిందట పొలం బాట పట్టారు. తనకున్న 20 ఎకరాల్లో వాణిజ్య పంటలైన కోకో, ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. ఆది నుంచి మిశ్రమ వ్యవసాయం చేయడం చంద్రశేఖర్‌రెడ్డికి అలవాటు. సాగుతోపాటు పాడి పశువులు, నాటు కోళ్ల పెంపకంపై దృష్టి సారించారు. తన వ్యవసాయ క్షేత్రంలో నాటు కోళ్లను పెంచేందుకు చిన్నపాటి షెడ్లను వేసి పదుల సంఖ్యలో వాటిని పోషణ ప్రారంభించారు. అయితే వ్యవసాయానికి కోళ్ల పెంపకం సైతం తోడ్పాటు అందిస్తుందని గుర్తించిన ఆయన వాటి సంఖ్యను మరింత పెంచాలని అనుకున్నాడు. జాతి కోడి గుడ్లను పొదిగించడమే అసలు సమస్యగా మారింది. గుడ్లు పొదిగే యంత్రాలు (ఇంక్యుబేటర్) అందుబాటులో సరిగా లేకపోవడం, ఒకవేళ ఉన్నా ఖర్చు ఎక్కువ కావడంతో ప్రత్యామ్నాయంగా సొంతంగా ఇంక్యుబేటర్లు తయారు చేసుకున్నారు.

చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి ఆవరణలో సొంతంగా తయారు చేసుకున్న ఇంక్యుబేటర్లు ★ గుడ్డు పొదిగిన అనంతరం బయటకు వచ్చిన కోడిపిల్లలు

రెండు వేలతో ఇంక్యుబేటర్

రైతు చంద్రశేఖర్‌రెడ్డి సుమారు రూ.6 వేలతో 3 ఇంక్యుబేటర్లను అయిదేళ్ల కిందట సొంతంగా తయారు చేసుకున్నారు. థర్మోకోల్ బాక్సును సేకరించిన ఆయన అందులో గుడ్లు పెట్టేందుకు ట్రేలను అమర్చారు. ట్రే అటూ ఇటూ తిరిగే విధంగా రొటేషన్ మీటర్‌తోపాటు గుడ్లకు వేడి వచ్చేలా 60 క్యాండిల్ బల్బును పెట్టారు. పెట్టె లోపల గుడ్డుకు 37.5 సెంటీగ్రేడ్ వేడి ఉండేలా టెంపరేచర్ మీటర్, కూలింగ్ ప్యానల్, టైమర్‌లను ఏర్పాటు చేశారు. దీంతో పెట్టెలో ఉష్ణోగ్రత పెరిగితే లోపల అమర్చిన బల్బు ఆటోమేటిక్‌గా ఆగిపోవడం.. ఉష్ణోగ్రత తగ్గితే వెలగడం జరుగుతుంది. దీనివల్ల గుడ్డుకు సరైన ఉష్ణోగ్రత అందుతుంది. ఒక్కో బాక్సులో 154 గుడ్లు పట్టే విధంగా రైతు తయారు చేశారు. సుమారు 21 రోజుల్లో కోడిపిల్లలు బయటకు వస్తాయి.

రైతేరాజు

మరింత ఆదాయం..

'వ్యవసాయానికి సాంకేతిక జోడిస్తే మంచి ఫలితాలు వస్తాయి. రైతులు పంటల సాగుతోపాటు కోళ్లు, పశువులను పెంచుకుంటే మరింత ఆదాయం వస్తుంది. కోళ్ల పెంపకంతో ఏడాదికి రూ.2 లక్షల అదనపు ఆదాయాన్ని పొందుతున్నా..' అని రైతు చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.

బంతి సాగులో.. సస్యరక్షణ చర్యలు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బంతిసాగు రైతులకు సిరులు కురిపిస్తోంది. ఈ సాగులో సస్యరక్షణ చర్యలు సక్రమంగా పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని ఏలూరు ఉద్యానశాఖాధికారి కె.సంతోష్ తెలిపారు. సాగు ప్రారంభించే రైతు దుక్కిలో ఎకరాకు 100 కిలోల సూపర్‌ఫాస్ఫేట్, 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ వేసి కలియదున్నాలి. బంతి మొక్కలు 30/60 సెం.మీ., పొడవు వెడల్పుతో నాటుకోవాలి. నాటిన మూడు రోజుల్లోపు నేలపై లాసో కలుపు మందు పిచికారీ చేయడం ద్వారా నెల రోజుల వరకు కలుపు బెడద ఉండదు. మొక్కనాటిన 15 రోజులకు బోరాన్ ఎకరాకు 4 కిలోలు పిచికారీ చేస్తే పూత బాగా వస్తుంది. 30 రోజుల తర్వాత కొమ్మ కత్తిరింపులు చేయడం వల్ల కొమ్మలు ఎక్కువగా వచ్చి పూలు అధికంగా పూస్తాయి. ఆ సమయంలో అమ్మోనియా, పొటాష్ ఎరువులను ఎకరాకు అరకట్ట చొప్పున వేయాలి. ఈ పంటకు ముఖ్యంగా లద్దెపురుగు, పచ్చపురుగు బెడద ఉంటుంది. ఇవి ఆకులు, మొగ్గలను తినడం ద్వారా దిగుబడి తగ్గుతుంది. వీటి నివారణకు ప్రొక్లెమ్ 100 గ్రాములు లేదా కొరాజిన్ 60ఎంఎల్ లేదా డిలిగేటు 250ఎంఎల్ మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తెగుళ్లలో ముఖ్యంగా పాముపొడ తెగులు దీనివల్ల ఆకులపై పొక్కులు ఏర్పడి ఎండిపోతాయి. నివారణకు అబాసిన్ 100ఎంఎల్ లేదా ట్రైజోఫాస్ 400ఎంఎల్ మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆకుమచ్చ, తుప్పు తెగులు వల్ల ఆకులపై ఎరుపు, పసుపు మచ్చలు ఏర్పడి నెమ్మదిగా ఎండిపోతాయి. నివారణకు బావిస్టిన్ 200గ్రాములు లేదా సాఫ్ 300 గ్రాములు లేదా కస్టోడియా 250ఎంఎల్ మందు 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు ఇది వర్షాలకు, శీతాకాలంలో మంచు వల్ల వస్తుంది. దీనివల్ల పూలు మాడిపోతాయి. నివారణకు అమిస్టాప్ 200ఎంఎల్ లేదా కస్టోడియా 250ఎంఎల్ మందు 200లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయి.

పుట్రేపులో తోట

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

ప్రశ్న: అధిక వర్షాల తర్వాత కూరగాయల పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు తెలపండి ?
- గన్నమని సతీశ్, తాడేపల్లిగూడెం

సమాధానం: వర్షాలు ఆగిన వెంటనే 19-19-19 లేదా 13-0-45 లేదా యూరియా 10 గ్రా. లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలి. నేల ఆరిన తర్వాత సిఫారసు చేసిన ఎరువుల మోతాదు అందించాలి. మొక్కలకు ఊతం ఇవ్వాలి. పూత, పిందె రాలకుండా ప్లానోఫిక్స్ 4.5 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. నారు కుళ్లు, ఎండు తెగులు, మచ్చలు, కాయకుళ్లు రాకుండా బ్లైటాక్స్ 3 గ్రా. లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్లలో పోయాలి. రసం పీల్చు పురుగుల నివారణకు వేపనూనె 5 మి.లీ.+ ఎసిటామిప్రిడ్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 3 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

పసుపు వర్ణంలో ఉంటే కోతకొచ్చినట్టే

మార్టేరు, న్యూస్‌టుడే: 80 నుంచి 90 శాతం వెన్నులు పసుపు రంగులోకి మారుతున్నపుడు మాత్రమే వరి పంట కోత కోయాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ రైతులకు సూచించారు. వరి పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. గింజలో తేమ శాతం తగ్గించడానికి పనలను రెండు నుంచి మూడు రోజులు చేనుపైనే ఎండనివ్వాలి. ఎక్కువగా ఎండితే మిల్లింగులో నూక శాతం పెరుగుతుంది. నూర్చేటప్పుడు గింజలలో 12 నుంచి 13 శాతం తేమ ఉండేలా చూసుకోవాలి. తూర్పారబెట్టడం ద్వారా నూర్చిన వరి నుంచి మట్టి, ఇతర వ్యర్థాలను వేరు చేయాలి. తూర్పారబట్టిన వరిలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని 12-13 శాతం తగ్గించడానికి బాగా ఆరనివ్వాలి.

పోలవరం గేట్ల నిర్మాణంపై ఆరా

పోలవరం, న్యూస్‌టుడే: మహారాష్ట్ర జలవనరుల శాఖకు చెందిన పలువురు అధికారులు మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి కీలక నిర్మాణ ప్రాంతాలను పరిశీలించారు. తొలుత ప్రాజెక్టు క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ ఈఈ కె.బాలకృష్ణ, నిర్మాణ సంస్థ జీఎం ఏ.గంగాధర్, డీఎం పి.మురళితో మహారాష్ట్ర నుంచి వచ్చిన ఎస్ఈలు శ్రీరామ్ హజార్, రవీంద్రవాన్ ఖడే, ఈఈలు పరంజిత్ సింగ్ జునేజా, తుషార్ మెట్కార్, గణేష్ భగత్ సమావేశమయ్యారు. వారికి ప్రాజెక్టు నిర్మాణం తీరుతో పాటు కీలక అంశాలను వివరించారు. ప్రాజెక్టు నమూనాను వీడియో, ఫొటోలు తీసుకున్నారు. ప్రధానంగా ఎక్కువ వరద నీటిని పోలవరం స్పిల్‌వే నుంచి వదిలే గేట్లు, వాటి పనితీరు, నిర్వహణకు ఏర్పాటు చేసిన సిలిండర్లను పరిశీలించారు. గేట్ల నిర్మాణంలో ఎంత మంది కార్మికులు పనిచేశారు.. ఎన్ని రోజులు పట్టింది అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. జల విద్యుత్తు కేంద్రంతో పాటు ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు, డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించారు. మహారాష్ట్రలో ఓ చిన్న ప్రాజెక్ట్ నిర్మించనున్నారు. దానికి ఏర్పాటు చేసే గేట్లు సుమారు పోలవరం ప్రాజెక్ట్ గేట్లతో సమానంగా ఉంటాయి. అయితే ఇక్కడ ఎలా వాటిని ఏర్పాటు చేశారు.. వాటి పనితీరును పరిశీలించేందుకు ఆ రాష్ట్ర అధికారులు ఇక్కడకు వచ్చినట్లు పోలవరం ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

ప్రాజెక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడుతున్న మహారాష్ట్ర జలవనరుల శాఖాధికారులు

బహిరంగ వేలం

తేది: 13-11-2025 (గురువారం)

Veh. No.	Vehicle Description	Year
AP39SV2161	BOLERONEON10BS6DIESEL7SEATER	2023
AP37TK1928	TATAACEMEGAXL	2018
AP07TC3788	ALDOSTFBT-T	2015
AP16DQ1229	TOYOTAETIOSVDDIESEL	2016
AP16BZ3598	JCB3DX	2011
AP07TF4666	TATALPK2518FBT	2015
AP39US9699	TATAWINGERACBS6-P	2023
AP39X4395	MAHINDRABOLEROPICKUP1.5T	2019
AP39VA4348	ALBADADOSTI4BS6	2023
AP40AY8465	TAFE 241	2023
AP39UX1512	TATA LPT 1212 BS6 FBT	2024
AP39LG9729	DZIRE TOUR DIESEL 5 SEATER	2012

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., Mustabada Road, Kesarapalli(v), Gannavaram(m), Krishna Dist-521102
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,
D.No. 22C-7-2, పాతబస్టాండ్ దగ్గర, ఆర్ఆర్‌పేట, ఏలూరు - 534002
08812-223388, 98499 81384

ప్రత్యేక అవసరాల పిల్లలపై శ్రద్ధ వహించాలి : డీఈవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల బాలలపై తగిన శ్రద్ధ వహించాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ అన్నారు. జిల్లాలోని ఎంఈవోలు, భవిత కేంద్రాల ప్రధానోపాధ్యాయులకు స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలకోన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాలలను సాధారణ స్థితికి తేవడం కోసం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశస్త్ యాప్ ద్వారా ప్రత్యేక అవసరాల బాలలకు ఏ విధంగా స్క్రీనింగ్ చేయాలో రాష్ట్ర ఐఈ సమన్వయకర్త వనజ వివరించారు. ఏలూరు డీవైఈవో రవీంద్రభారతి, జిల్లా సమన్వయకర్త భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటలక్ష్మమ్మ

నైబర్‌హుడ్ వర్క్ స్పేస్ సెంటర్ల ఏర్పాటుకు కృషి : మంత్రి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా నైబర్ హుడ్ వర్క్ స్పేస్ సెంటర్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం నూజివీడు మండలం మొర్సపూడిలో రూ.102 కోట్లతో రమణ్‌సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్కు నిర్మాణానికి సంస్థ ప్రతినిధులు గోగినేని వెంకటరామకృష్ణ ప్రసాద్, పద్మావతి, విజయ బాలాజీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, సబ్‌కలెక్టరు వినూత్న, ఎంపీపీ ఎ.శిరీష తదితరులతో కలిసి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలుసు మాట్లాడుతూ ప్రతి మండలంలో ఏర్పాటుచేసే నైబర్ హుడ్ వర్క్ స్పేస్ సెంటర్‌లో కంప్యూటర్లు, నెట్ తదితరాలను సమకూర్చి యువత వినియోగించుకునేలా తీర్చిదిద్దుతామన్నారు. కేంద్రం ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే రూ.20 లక్షల వరకు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ✪ ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త అంటే నైపుణ్యాలకు ఆర్థిక తోడ్పాటు అందించడమే ప్రభుత్వ ఆలోచన అన్నారు. పంట పొలాల్లో సౌరఫలకాల ఏర్పాటుతో ఆదాయం బాగా వస్తుందన్నారు. సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో సిస్టమ్‌లో అనుమతులు లభిస్తాయన్నారు. ఫుడ్‌పార్క్ యాజమాన్య ప్రతినిధి గోగినేని పద్మావతి సంస్థ లక్ష్యాలను వివరించారు. సీఈవో శ్రీహరి, ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్, తహసీల్దారు బద్రు, ఏడీఈ దుర్గారావు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ట్రిపుల్ ఐటీ, ఐటీఐ, పలు కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి : మంత్రి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆదాయాన్ని పెంచుకోవాలని, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త రావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో రూ.208 కోట్లతో గోద్రెజ్ అగ్రోవెట్ పరిశ్రమ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి హాజరై శిలాఫలకాన్ని ప్రారంభించారు. ముందుగా ఆయన ఆయిల్ ఫ్యాక్టరీలో పలు విభాగాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతుల్లో చైతన్యం తీసుకురావడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తునందుకు గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీని అందరూ అభినందించాలన్నారు. జిల్లాలో వృద్ధి రేటు 15 శాతం సాధనలో ఉద్యాన పంటలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. 47 హెక్టార్లలో ఆయిల్‌పామ్ పంట సాగవుతుందని, 60 వేల హెక్టార్లకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా యువజనోత్సవాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపట్టే యువతకు కాస్త ఆటవిడుపు లభించింది. యువతలో దాగున్న ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ హాజరై మాట్లాడారు. అనంతరం వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి యువత ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను కనబరిచారు. ఆద్యంతం పోటీలు ఎంతో హృద్యంగా సాగాయి. సాంస్కృతిక పోటీలను తిలకించిన యువతీ యువకులు సందడి చేశారు. తమ చరవాణుల్లో వాటిని చిత్రీకరించారు. కరతాళధ్వనులు, కేరింతలతో ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది. జిల్లా యువజన సేవల శాఖ సీఈవో ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో జిల్లా బీసీ సంక్షేమాధికారిణి నాగరాణి, ఎల్‌డీఎం నీలాద్రి, డీఆర్డీఏ పీడీ విజయరాజు, జిల్లా పర్యాటక శాఖ మేనేజరు పట్టాభిరామన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న పద్మశ్రీ

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

ప్రముఖ సోలార్ కంపెనీలో Openings కలవు. ఎకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ (BVM), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (BVM, TPG, ELR). ✆ 90634 95764.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16- 18K ✆ 9705297788, 9515108830.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

TO LET

భీమవరం ఆదివారం బజారు G.V.R. కాంప్లెక్స్‌లో 2BHK ఫ్లాట్స్ (రెసిడెన్సియల్/ కమర్షియల్) అద్దెకి ఇవ్వబడును. Cont: 98491 33995.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Rapaka Suneetha W/o Rapaka Ravi Kumar Dr No. 3-19-9/a, Bhopal nagar, TPGudem, W.G Dt, A.P. I have changed my name from Rapaka Suneetha (Old Name) to Rachapolu Suneetha (New Name). Therefore, I am being referred as Rachapolu Suneetha for all purposes.

JOBS

Wanted Collection Field Executives for Bank. Experience and Freshers can WhatsApp your details 7207502157.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోలు బంకులో పార్టటైమ్ మార్నింగ్/ నైట్‌షిఫ్ట్ వర్క్‌చేయుటకు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 93921 80560

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల్లద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 246 చికెన్ స్కిన్‌లెస్ - 256.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ. 6.00 పైౖ
తణుకు ఆఫీసు: 08819-224254

హత్య కేసులో నిందితుడు అరెస్టు

డబ్బు కోసం వేధించటంతోనే హత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటీవల ఏలూరు రూరల్ పరిధిలో హత్యకు గురైన నమ్మి హరికృష్ణ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మద్యానికి డబ్బులు ఇవ్వాలని హతుడు తన స్నేహితుడితో కలిసి వేధించటంతోనే కక్షగట్టిన నిందితుడు ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణ్ కుమార్ నిందితుడి అరెస్టు చూపి కేసు వివరాలను వెల్లడించారు. ✦ హరికృష్ణ, అదే ప్రాంతానికి చెందిన టీ మాస్టర్ నాయక్ దీపక్, ఓ హత్య కేసులో నిందితుడైన మామిడి నాని ముగ్గురూ స్నేహితులే. . కలిసి మద్యం తాగుతుంటారు .. ఈ క్రమంలోనే నాని, హరికృష్ణ కలిసి దీపక్‌ను మద్యం తాగటానికి డబ్బులు ఇవ్వాలని వేధిస్తుండేవారు .. ఈ విషయంలోనే ఇటీవల గొడవపడ్డారు. దీన్ని మనసులో పెట్టుకుని హరికృష్ణపై దీపక్ కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 7 సాయంత్రం నాయక్ దీపక్ హరికృష్ణ ఇంటికి వెళ్లి గొడవపడ్డాడు. తనతో తెచ్చుకున్న చాకుతో హరికృష్ణను పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశాల మేరకు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మంగళవారం పెదపాడు రోడ్డులోని పెట్రోలు బంక్ వద్ద తచ్చాడుతున్న నిందితుడు నాయక్ దీపక్‌ను సీఐ సత్యనారాయణ, రూరల్ ఎస్సై నాగబాబు తమ సిబ్బందితో వెళ్లి అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడి వద్ద ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

'పది' పరీక్షల రుసుము చెల్లింపునకు గడువు 26

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు రుసుము చెల్లించేందుకు ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు గడువు విధించారని డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత రూ.200 అపరాధ రుసుములో పరీక్షల రుసుమును డిసెంబరు 4 నుంచి 10వ తేదీ వరకు చెల్లించవచ్చని అన్నారు. అనంతరం రూ.500 అపరాధ రుసుముతో పరీక్షల రుసుమును డిసెంబరు 15వ తేదీలోగా చెల్లించవచ్చని తెలియజేశారు.

పీసా కమిటీ సమావేశాల్లో ఆమోదం తప్పనిసరి : కలెక్టర్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, కాలనీల నిర్మాణం, జాతీయ రహదారులకు భూసేకరణను సంబంధిత గ్రామాల్లో పీసా కమిటీ సమావేశాలు నిర్వహించి ఆమోదం పొందాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి, సెల్ ఫోన్ నెట్‌వర్క్ టవర్ల ఏర్పాటు నిమిత్తం భూ సేకరణపై అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గ్రామసభల్లో 1859.74 ఎకరాలకు గాను 1734.63 ఎకరాలు ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన 125.11 ఎకరాలకు ఆమోదం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇంకా భూసేకరణ చేయాల్సిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు చేయాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, పోలవరం అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవోలు అచ్యుత అంబరీష్, రమణ, ప్రత్యేక కలెక్టర్ సరళ వందనం తదితరులు పాల్గొన్నారు.

92.7FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

వాసనొస్తే ఆగినట్లే!

మద్యం తాగి వాహనాలు నడపడంతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వీటిని నియంత్రించేందుకు ఆటోమేటిక్ ఇంజిన్ ఆఫ్ సిస్టమ్ విత్ ఆల్కహాల్ డిటెక్షన్‌ను సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థి జె.రాహూల్ రూపొందించారు. ఇందులో ఆల్కహాల్ సెన్సార్‌ను అమర్చారు. చోదకుని నుంచి మద్యం వాసన రాగానే ఇంజిన్‌ను ఆపేస్తుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) ఆధారంగా దీనిని రూపకల్పన చేయడం వలన మొబైల్ ద్వారా మానిటరింగ్ చేసుకొని చోదకుని స్థితిని వాహన యజమాని రిమోట్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.

అందరూ మెచ్చేలా.. ఔరా అనిపించేలా..

ఏలూరులోని సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు తమ రూపకల్పనలతో అందరి మన్నన పొందుతున్నారు. అందరికీ ఉపయుక్తంగా ఉండే ప్రాజెక్టులను రూపొందిస్తూ.. ఔరా అనిపిస్తున్నారు.

నమూనాలు రూపొందిస్తున్న విద్యార్థులు

సులభంగా.. వేగంగా..

సమాచారాన్ని సులభంగా, వేగంగా ప్రజలకు అందించేందుకు వైర్‌లెస్ మూవింగ్ మెసేజ్ డిస్‌ప్లే సిస్టమ్‌ను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పి.అమర్, ఎం.రవివర్మ రూపొందించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) సాంకేతికను ఉపయోగించి సందేశాలను రిమోట్‌కు పంపడం, ప్రదర్శించడం సాధ్యమవుతుంది. ఇందులో పీ10 ఎల్ఈడీ మాడ్యూల్‌ను ఉపయోగించి స్క్రోలింగ్ టెస్టు, డిస్‌ప్లే తయారు చేశారు. వినియోగదారు మొబైల్‌ఫోన్ ద్వారా సందేశం పంపితే ఆ సమాచారం తక్షణమే కనిపిస్తుంది. ఈ సాంకేతికతను కళాశాలలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమల్లో సమాచార ప్రదర్శన కోసం వినియోగించొచ్చు **- ఈనాడు, ఏలూరు**

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

సమర్థంగా సేవలందించండి: ఏఎస్పీ

మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రజలకు సమర్థంగా సేవలందించాలని అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో అదనపు ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతను పర్యవేక్షించాలన్నారు. మహిళా చట్టాలు, పోక్సో, సైబర్ నేరాల గూర్చి అవగాహన కల్పించాలన్నారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాల సమాచారం తెలిస్తే 112కు తెలియజేయాలని చెప్పారు.

దోషులకు శిక్ష తప్పదు : ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దిల్లీ పేలుళ్ల ఘటనలో దోషులకు శిక్ష తప్పదని ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దిల్లీ పేలుళ్ల ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఉచిత వైద్య శిబిరం

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉంగుటూరు మండల శాఖ ఆధ్వర్యంలో కైకరంలో మంగళవారం ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. నిడదవోలులోని రాజేశ్వరి రామకృష్ణన్ నేత్ర వైద్యశాల, భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల వైద్యులు, సిబ్బంది సేవలు అందించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి : ఎమ్మెల్యే

జెండా ఊపి లారీని మిల్లుకు పంపుతున్న ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. ఉంగుటూరు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ● ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించి గోడ పత్రికను విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

అమ్మకు అండగా.. బిడ్డకు తోడుగా..!

ఐసీడీఎస్‌కు మాతృ వందన యోజన బాధ్యత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పేద గర్భిణులందరికీ ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) లబ్ధి చేకూరేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో అర్హులను వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని ఏఎన్‌ఎంలు గుర్తించేవారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఈ క్రమంలో కొందరు పథకానికి దూరమవుతున్నారు. గర్భిణుల వివరాలు అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద ఉంటున్న నేపథ్యంలో ఈ పథకం పర్యవేక్షణ బాధ్యతలను జులై నుంచి మహిళా, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్)కు బదలాయించారు.

రెండు విడతల్లో సాయం

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న కుటుంబాల్లో ప్రసవం తర్వాత బిడ్డలకు సరైన పోషకాహారం అందించే లక్ష్యంతో 2017లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. గత వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చింది. కూటమి ప్రభుత్వం దీనిని పటిష్ఠంగా అమలు చేయాలని నిర్ణయించింది. పథకం కింద అర్హులైన వారికి రెండు విడతల్లో రూ.11 వేలు అందిస్తారు. మొదటి కాన్పు అయితే రూ.5 వేలు, రెండో కాన్పులో ఆడ పిల్ల పుడితే రూ.6 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సంప్రదిస్తే వివరాలు నమోదు చేస్తారు. ఇందు కోసం ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు ప్రత్యేక లాగిన్ ఇచ్చారు.

పోషకాహారం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

ప్రాజెక్టు	కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు	రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు
భీమడోలు	196	740	767	227
ఏలూరు	205	1,026	1,001	353
పెదపాడు	241	837	885	343

జమ అవుతున్న నగదు

భీమడోలు, ఏలూరు, పెదపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 642 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2,603 మంది గర్భిణులు, 2,653 మంది బాలింతలు ఉన్నారు. ఇప్పటి వరకు 923 మంది పీఎంఎంవీవై పథకంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇప్పటికే నగదు జమ కావడం ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన, బ్యాంకు ఖాతాలు లేకపోవడం, కొందరి ఖాతాలకు ఎన్‌పీసీఐ అనుసంధానం చేసుకోకపోవడంతో క్షేత్రస్థాయిలో ప్రతిబంధకంగా మారాయి. 'భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 81 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమైంది. అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో ఎంఎస్ రాజశేఖర్ తెలిపారు.

నిర్లక్ష్యం వల్లే జాతీయ రహదారిపై ప్రమాదాలు

చింతమనేని ప్రభాకర్

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే: గత పాలకుల నిర్లక్ష్యం, అప్పటి అధికారుల అలసత్వం వల్లే రహదారి ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆరోపించారు. పెదవేగి మండలం దుగ్గిరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు హైవే అథారిటీ అధికారులు మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. గుండుగొలను గరుడా కూడలి వద్ద నిర్మించే ఫుట్ ఓవర్‌బ్రిడ్జి కేవలం పాదచారులకు మాత్రమే కాకుండా చిన్నతరహా మోటారు వాహనాలు ప్రయాణించేలా నిర్మాణం చేయాలని సూచించారు. గతంలో జరిగిన నిర్మాణ లోపాలు.. అప్రోచ్ రోడ్లు, సర్వీస్ రోడ్లు, ఎఫ్‌వోబీలు వంటివి లేకపోవడం వల్ల ఎంతో మంది మృత్యువాత పడి వారి కుటుంబాలు ఇబ్బందులు పడ్డారని వివరించారు. సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ పీడీ విద్యాసాగర్, రెసిడెన్షియల్ ఇంజినీర్ నాగేశ్వరరావు, మేనేజర్ మహేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనరుల సద్వినియోగంతో ఆదాయం

పెదపాడు, పెదవేగి, గణపవరం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని పెదవేగి ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. 'సొంత వనరుల ఆదాయం' అనే అంశంపై పెదవేగి మండల పరిషత్తు కార్యాలయంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెదపాడు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో ఇందిరా గాంధీ, గణపవరంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో బేబి శ్రీలక్ష్మి వనరుల అభివృద్ధిపై మాట్లాడారు.

రక్తదానం ఆవశ్యకత గుర్తించాలి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సీఆర్ఆర్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సీఆర్ఆర్ పీజీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడారు. 26 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వైద్యుడు వీవీఎన్ శాస్త్రి, కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సమగ్ర చట్టం అవసరం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : కౌలు రైతులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య కోరారు. మంగళవారం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక స్ఫూర్తి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు గన్ను వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

బీమా నమోదు తప్పనిసరి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అసంఘటిత రంగంలోని కార్మికులందరూ కేంద్ర ప్రభుత్వం కల్పించే ప్రమాద బీమా పథకంలో నమోదు చేయించుకోవాలని ఉప కార్మిక కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారపుపేటలోని నాయీ బ్రాహ్మణ సంఘంలోని కార్మికులను ఈ - శ్రమ పోర్టల్‌లో నమోదు చేయించి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చారు. కార్మికశాఖ ఒకటి, రెండో సర్కిల్ సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనే ప్రభుత్వ ధ్యేయం

కార్యక్రమంలో చంటి తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక ఏఎస్ఆర్ మైదానం సమీపంలో ఎంఎస్ఎంఈ, ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీలో భాగంగా 2.2 ఎకరాల్లో రూ.14 కోట్లతో ఏర్పాటు చేయనున్న పారిశ్రామికవాడ పనుల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ పి.సాల్మన్‌రాజు, ఏలూరు నగరపాలక కమిషనరు భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సిద్ధం కావాలి

భీమడోలు ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న భారతి

భీమడోలు, న్యూస్‌టుడే: నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంతో పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి భారతి అన్నారు. భీమడోలు లోని జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఆర్.ఆశ మంగళవారం సందర్శించారు. పాఠశాలలో వివిధ అంశాలపై సమీక్షించారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ఏలూరు అర్బన్, టూటౌన్, న్యూస్‌టుడే: అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ అన్నారు. జిల్లా మైనార్టీల ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఆయన జయంతిని మంగళవారం స్థానిక సెయింట్ థెరిసా కళాశాలలో నిర్వహించారు. ముందుగా ఆజాద్ చిత్రపటానికి పద్మశ్రీ పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా మైనార్టీల ఆర్థిక సంస్థ ఇన్‌ఛార్జి ఈడీ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. డీఎస్పీ ప్రసాద్, సీఐ హబీబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఏలూరు టూటౌన్, నిడమర్రు (గ్రామీణం, న్యూస్‌టుడే: గుడివాకలంక సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ కొత్త విద్యుత్తు లైనులు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ ఈఈ అంబేడ్కర్ తెలిపారు. ప్రత్తికోళ్లలంక, పెదయాగనమిల్లి, కొమటిలంక ప్రాంతాల్లో సరఫరా ఉండదని వెల్లడించారు. నిడమర్రు మండలంలోని నిడమర్రు కాలనీ, గుణపర్రు గ్రామాలకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

కో ఆపరేటివ్ సర్వీసెస్ నూతన కార్యవర్గం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ కో ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి డి.రాజారత్నం తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎర్రా ఏసు, సహ అధ్యక్షునిగా కె.నరసింహమూర్తి, ఉపాధ్యక్షునిగా ఆర్.కిరణ్‌కుమార్, కార్యదర్శిగా షేక్ నజీర్, సంయుక్త కార్యదర్శిగా టి.వీరయ్యకుమార్, సంయుక్త కార్యదర్శిగా జి.శాంతకుమారి, కోశాధికారిగా ప్రభాకరరావు, పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శుభ్రతతో వ్యాధులు దూరం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చునని అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు అన్నారు. మల్కాపురంలో సీజనల్ వ్యాధులపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

CHANGE OF NAME

I, **KETHEPALLI SAI LAXMI SREELEKHA** ,D/o. Pavan Kumar Kethepalli , R/o. H.No.14-13-28, Agraharam, Manepalli vari Sathram Veedhi, **Eluru**, Eluru District, Andhra Pradesh - 534001 Both The Names **KETHEPALLI SAI LAXMI SREELEKHA & KETHEPALLI SAI LAKSHMI SREELEKHA** are one and the same that belongs to same person for all purposes.

దేవదాయ ధర్మదాయ శాఖ, షాపులు లైసెన్సు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు నగరం, పవర్‌పేట శ్రీ దుంపగడప వారి సత్రం యొక్క ఈ క్రింది తెలిపిన షాపులలో వ్యాపారము చేసుకొనుటకు నెలవారీ లైసెన్సు ఫీజు (అద్దె) చెల్లించు పద్ధతిన ది. 25-11-2025 ఉదయం 11.30 నుండి అప్పగించిన తేది నుండి 3 సంవత్సరములు కాలపరిమితికి బహిరంగ వేలం నిర్వహించబడును.

క్ర. సం.	షాపుల సంఖ్య	డోర్ నెం. వైశాల్యం	ధరావతు సొమ్ము	లైసెన్సు కాలపరిమితి	బహిరంగ వేలం తేది సమయం, ప్రదేశం
1	షాపు నెం.2	22C-11-32 (72x40) చ.అ.	15,000/-	అప్పగించిన తేది నుండి 3 సం.లు	తేది: 25-11-2025 (మంగళవారం) ఉదయం 11.30 గం. నుండి దుంపగడప వారి సత్రం పవర్‌పేట, ఏలూరు వద్ద
2	షాపు నెం.6	22C-11-32 (10x25) చ.అ.	10,000/-		
3	షాపు నెం.7	22C-11-32 (10x25) చ.అ.	10,000/-		
4	షాపు నెం.8	22C-11-32 (10x25) చ.అ.	10,000/-		

గమనిక: మిగతా పూర్తి వివరములు కార్యాలయం నందు తెలుసుకొనవలెను.

ఏలూరు, ది. 12-11-2025 ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సం/- కార్యనిర్వహణాధికారి

ఏటీఎం.. ఎప్పుడైనా మూతే..!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఖాతాదారులకు అందుబాటులోనే సేవలని.. సేవల్లో అందరికంటే ముందుంటామనే ప్రచారంతో తపాలాశాఖ ఊదరగొడుతోంది. ఏటీఎం సేవల్లో గత కొన్ని రోజులుగా మూతబడిన నిరుపయోగంగా మారిన కేంద్రంతో దర్శనమిస్తోంది. వెనుకంజ పోతుంది. ఏలూరు ఒకటో పట్టణంలోని ప్రధాన తపాలా కేంద్రంలోని.. ఏటీఎం ఎనీటైమ్ మనీ అని బోర్డు మాత్రమే ఉంది. సేవలందించాల్సిన కేంద్రం నిత్యం మూతబడే ఉంటుంది. దీన్ని బాగుచేసి పెద్ద ఉపయోగాలని ప్రజలు తపాలా ఖాతాను ప్రారంభించారు. కానీ వారికందాల్సిన సేవలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి.

అధికారుల పనితీరుపై ఎంపీపీ ఆగ్రహం

సమస్యల ప్రస్తావన లేకుండా సాగిన సమావేశం

మాట్లాడుతున్న రాము

గణపవరం, న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పనిచేయకుంటే అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీపీ అర్ధవరం రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో బేబి శ్రీలక్ష్మి అధ్యక్షతన గణపవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, విద్యా, పశుసంవర్ధక, డ్వామా, ఆరోగ్య, రవాణా, వ్యవసాయ శాఖ అధికారుల గైర్హాజరుపై ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. నీటిపారుదల, ఆర్.డబ్ల్యూ.ఎస్., పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ, విద్యుత్తు శాఖల ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు చదివి వినిపించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇష్టానుసారంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్పీటీసీ సభ్యులు దేవారపు సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయం వద్ద రద్దీ

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: పెదపాడు మండలం అప్పనవీడులో అభయాంజనేయస్వామి ఆలయం వద్ద వివిధ ప్రాంతాల నుంచి దర్శనానికి భక్తులు బారులు తీరారు. స్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సత్రం వద్ద విజయవాడకు చెందిన పట్నాల ప్రసన్నకుమార్, నీలిమ దంపతుల సహాయంతో భక్తులకు అన్నదానం చేశారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

ఎల్‌వోసీ అందజేస్తున్న దాతలు

అప్పనవీడులోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అన్నదానం కోసం నూజివీడుకు చెందిన పీవీఎన్ఎస్ రాంప్రసాద్, తేజశ్రీ దంపతులు రూ. 3.50 లక్షల విరాళాన్ని మంగళవారం అందజేశారని ఆలయ పాలకమండలి ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు తెలిపారు.

ఆయిల్ ట్యాంకర్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం

అంబరుపేట వద్ద బోల్తా పడిన ట్యాంకర్

భీమడోలు, న్యూస్‌టుడే: 16వ నంబర్ జాతీయ రహదారిపై భీమడోలు మండలం పరిధిలో సోమవారం అర్ధరాత్రి పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కథనం ప్రకారం.. కాకినాడ నుంచి ప్రకాశం జిల్లా వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ అంబరుపేట శివారులో మరో వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్యాంకరు డ్రైవర్, క్లీనరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదానికి గురైన ట్యాంకరు నుంచి ఆయిల్ లీకవుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏలూరు డీఎస్పీ శ్రావన్‌కుమార్, సీఐ విల్సన్, ఎస్సై మదీనాబాషా తమ సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. భీమడోలు అగ్నిమాపక కేంద్రం అధికారి రవికుమార్, ఆయన సిబ్బంది దాదాపు మూడు గంటలు శ్రమించి ట్యాంకరు లీకేజీని అరికట్టి దాన్ని పూర్వ స్థితికి తీసుకొచ్చారు. దీంతో పెనుప్రమాదం తప్పడంతో స్థానికులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

అధికారుల బృందం పరిశీలన

సూచనలు ఇస్తున్న ఎస్సై శివాజీ

దెందులూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు కను సిఫార్సు చేయడం జరిగిందని దెందులూరు ఎస్సై రాజమల్లు శివాజీ అన్నారు. జాతీయ రహదారి, ఆర్‌అండ్‌బీ అధికారులు, డీటీఆర్‌బీ ప్రతినిధులతో కలిసి ఆశ్రం సమీపం నుంచి గుండుగొలను వంతెన వరకు మంగళవారం రహదారి తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు, లైట్లు, డివైడర్ల మధ్యలో మొక్కలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని బృందం నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని ఎస్సై శివాజీ తెలిపారు.

శ్రద్ధాంజలి

వాసాంసి జీర్ణాని యథా విహాయ.. నవాని గృహ్ణాతి నరో పరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా.. న్యన్యాని సంయాతి నవాని దేహీ

గౌరవనీయులు
కీ.శే. యడ్లపల్లి అమ్మాజీ (కాసులమ్మ)గారి
పవిత్ర ఆత్మకు నివాళులు అర్పిస్తూ...

AN ISO 9001:2015 CERTIFIED
BHAVISHYA HOMES

పరిపాలన అధికారులుగా ఉద్యోగోన్నతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఎగువశ్రేణి సహాయకులుగా సేవలందిస్తున్న ఆరుగురికి పరిపాలన అధికారులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరికి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, సీఈవో ఎం.శ్రీహరి పదోన్నతి ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడారు. హెచ్ విభాగం పరిపాలన అధికారి రాఘవులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే మెరుగైన ఫలితాలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సన్నద్ధం అయ్యేందుకు పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రత్యేక పుస్తకాలను రూపొందించారు. వీటిని నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు తోట పోతురాజు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికతో చదివితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు.

ఫొటోగ్రాఫర్ల కార్యవర్గం ప్రమాణస్వీకారం

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు సర్కిల్ ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేసింది. భీమడోలులోని గ్రామ దేవతల ఆలయాల వద్ద జరిగిన సమావేశంలో సంఘ నాయకుల ఆధ్వర్యంలో భీమడోలు సర్కిల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

యువకుడి ఆత్మహత్య

అల్వాల్, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఉరేసుకొని మృతి చెందిన సంఘటన అల్వాల్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. ఏలూరుకు చెందిన సుధీర్(28), ఒడిశా రాష్ట్రానికి చెందిన స్వప్న నాలుగున్నర ఏళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. యాప్రాల్‌లో ఉంటున్నారు. సుధీర్ తాపీమేస్త్రీగా .. స్వప్న ఇళ్లలో పనిచేస్తోంది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం సుధీర్ భార్యను లోతుకుంటలో పనిచేసే ఇంటి వద్ద దింపి.. అల్వాల్‌లోని వీబీఆర్ కాలనీ సమీపంలో నివసించే చెల్లెలు నివాసానికి వచ్చాడు. 11 గంటల సమయంలో ఉరేసుకున్నాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మృతి...

భీమడోలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భీమడోలుకు చెందిన యువకుడు మంగళవారం చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. భీమడోలు శివారు సూర్యారావుపేటకు చెందిన షేక్ సయ్యద్‌బాజీ(25) నవంబర్ 4న మోటారు సైకిల్‌పై వెళ్తూ 16వ నంబరు జాతీయ రహదారి సూరప్పగూడెం వద్ద ఉన్న సర్వీసు రోడ్డులో రైతులు పోసిన ధాన్యం రాశిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలైన సయ్యద్‌బాజీని ఆశ్రం వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించటంతో చనిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ ..

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. ఏలూరు మండలం బూరాయిగూడానికి చెందిన కర్రా ఫ్రాన్సిస్ (57)కు భార్య, పిల్లలున్నారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 6న ఫ్రాన్సిస్ ఆటో నడుపుతూ ఏలూరు నుంచి చింతలపూడి వెళ్తుండగా నగర శివారు ఒంగూరు బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న మరో ఆటో ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన ఫ్రాన్సిస్‌ను స్థానికులు సర్వజన ఆసుపత్రిలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఫ్రాన్సిస్ మంగళవారం మృతి చెందాడని త్రీటౌన్ పోలీసులు వెల్లడించారు.

ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

భీమడోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఉంగుటూరు నియోజకవర్గ వైకాపా బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు మండలం ఆగడాలలంక గ్రామంలో వైకాపా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడారు.

యూనియన్ బ్యాంకు వార్షికోత్సవం

భీమడోలు, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వార్షికోత్సవాన్ని భీమడోలు మండలం పోలసానిపల్లి శాఖలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్యాంకు అధికారులు ఖాతాదారుల సమక్షంలో కేక్ కోసి వేడుకలు చేశారు.

మహిళను ఢీకొన్న బస్సు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ కళాశాల బస్సు మహిళను ఢీకొంది. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . స్థానిక ఎంఆర్‌సీ కాలనీకి చెందిన మరియమ్మ తోపుడుబండి పై ముగ్గు అమ్ముతూ జీవిస్తుంది. ఈ నెల 10న ఆమె తోపుడు బండితో వెళ్తుండగా తంగెళ్లమూడి బ్రిడ్జి వద్ద నగర శివారు ఓ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సు ఢీకొంది. దీంతో తీవ్రగాయాలపాలైన మరియమ్మను స్థానికులు సర్వజన ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతుంది. ఆమె ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై టూటౌన్ పోలీసులు మంగళవారం రాత్రి కేసు నమోదు చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:28-11-2025న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 28-11-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహా ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: **శ్రీమతి కనకదండి నాగమణి,** కేరాఫ్ : పుచ్చా నరసింహ మూర్తి, డి.నెం. 41-2/4-8, కృష్ణవేణి అపార్ట్‌మెంట్స్, సీతా బసవయ్య వీధి, మెట్ల బజారు, కృష్ణలంక, విజయవాడ - 520012. **మరణించిన శ్రీ కనకదండి పవన్ కుమార్,** తండ్రి : గోపాలకృష్ణ మూర్తి, ప్రాతినిధ్యం వహిస్తున్నది శ్రీమతి కనకదండి నాగమణి & ఇతరులు, డి.నెం. 1-4/2/-7, కామకోటి నగర్, హేమాద్రి వారి వీధి, విజయవాడ - 520012, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి కనకదండి నాగమణి,** భర్త : కె. పవన్ కుమార్, డి.నెం. 1-3/24-7బి, జవహర్ వీధి, విద్యాధరపురం, విజయవాడ - 520012. **మరణించిన శ్రీ కనకదండి పవన్ కుమార్,** తండ్రి : గోపాలకృష్ణ మూర్తి, ప్రాతినిధ్యం వహిస్తున్నది శ్రీమతి కనకదండి నాగమణి & ఇతరులు, కేరాఫ్ : కె. బాల మాధవ శర్మ, డి.నెం.1-4/8-22/5, బాల మాధవ శర్మ వీధి, ఆర్‌కె పబ్లిక్ స్కూల్ దగ్గర, కామకోటి నగర్, విజయవాడ - 520012, ఆంధ్రప్రదేశ్. **మరణించిన శ్రీ కనకదండి పవన్ కుమార్,** తండ్రి : గోపాలకృష్ణ మూర్తి, ప్రాతినిధ్యం వహిస్తున్నది శ్రీమతి కనకదండి నాగమణి & ఇతరులు, డి.నెం. 41-2/4-8, కృష్ణవేణి అపార్ట్‌మెంట్స్ దగ్గర, సీతా బసవయ్య వీధి, మెట్ల బజారు, కృష్ణలంక, విజయవాడ - 520012. **శ్రీ తూటుపల్లి శ్రీమన్నారాయణ మూర్తి,** తండ్రి : సాంబశివరావు, కేరాఫ్ : శనేశ్వర గుడి, పుష్కర్ ఘాట్ నెం.1, సీతమ్మ పాదాలు ఎదురుగా, విజయవాడ - 520001, ఆంధ్రప్రదేశ్. **శ్రీ తూటుపల్లి శ్రీమన్నారాయణ మూర్తి,** తండ్రి : సాంబశివరావు, డి.నెం.10-378, శర్మ ధాబా ప్రక్కన, స్పెన్సర్స్ సెంటర్, యర్రబాలెం, మంగళగిరి - 522503, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

బకాయి మొత్తం: **తేది.31-10-2025** నాటికి **రూ.40,25,474.87 పై** + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా, ముదినేపల్లి గ్రామం మరియు పంచాయితీ - 521325, పెద రామాలయం దగ్గర, అసెస్మెంట్ నెం.176, ఆర్.ఎస్.నెం.172/1, డి.నెం.2-17/1-1 వద్ద 200 చ॥గ॥ల నివాస స్థల విస్తీర్ణంలో గల నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** గూడవల్లి కోటేశ్వరరావు గారి సోదరుల ఆస్తి, **దక్షిణం :** గూడవల్లి కోటేశ్వరరావు గారి సోదరుల ఆస్తి కొంతమేర మరియు కూటుపల్లి భాగ్యలక్ష్మి శేషు కుమారి గారి ఆస్తి కొంతమేర, **ఉత్తరం :** బొల్లా మసేను రావు గారి ఆస్తి కొంతమేర మరియు మెయిన్ రోడ్డుకు పోవు 6 అ॥ల వెడల్పు దారి, **పడమర :** చింతపల్లి వెంకట పూర్ణ కుటుంబరావు గారి ఆస్తి.

రిజర్వు ధర: రూ.12,65,000/-, ధరావత్తు: రూ.1,26,500/-, బిడ్ పెంపుదల : రూ.12,650/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID : arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం
ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 11.11.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

ఆర్థిక ఇబ్బందుల్లోనూ సంక్షేమ పాలన: మంత్రి

సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్, చిత్రంలో ఎమ్మెల్యేలు రోషన్‌కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, చిర్రి బాలరాజు తదితరులు

చింతలపూడి, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందుల్లోనూ సంక్షేమ పాలన అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గాపార్వతి, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో జరిగిన అరాచకాలను మరిచిపోయేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులను ఆదుకునేందుకు జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని చింతలపూడిలోనే ప్రారంభించారన్నారు. నియోజకవర్గంలో ఉపాధి హామీ నిధులు రూ.30 కోట్లతో సీసీ రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్రం రూ.11 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా.. సంక్షేమంలో వెనుకడుగు వేయడం లేదన్నారు. వైకాపా హయాంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే దళారులు, మిల్లర్ల మధ్య నలిగిపోయేవారన్నారు. ఈ సందర్భంగా మంత్రిని భారీ గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, వడ్డీ కార్పొరేషన్ ఛైర్మన్ ఘంటశాల వెంకటలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకా ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవాన్ని స్థానిక కొవ్వూరు రోడ్డులోని బ్రాంచ్‌లో మంగళవారం నిర్వహించారు. ఖాతాదారుల సమక్షంలో మేనేజర్ రజనీకాంత్‌ప్రీతమ్ కేక్ కోసి పంచారు. బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత వెంకాయమ్మకు పత్రాన్ని అందజేస్తున్న సూపరింటెండెంట్ కిశోర్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.2.11 లక్షల విరాళం సమకూరింది. హైదరాబాద్ బేగంపేటకు చెందిన జి.ఎం.పి. రామారావు రూ.లక్ష, తాడేపల్లిగూడేనికి చెందిన వెంకాయమ్మ రూ.1.11 లక్షల విరాళాన్ని అన్నదానం విభాగ కార్యాలయంలో మంగళవారం జమ చేశారు.

మారని తరగతి

వంట షెడ్డులో చదువులు

మన్యంలో ఇదీ పరిస్థితి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని పలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలల భవనాలు శిథిలస్థితికి చేరడంతో వంట షెడ్లు, అందుబాటులో ఉన్న తాత్కాలిక వసతుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో అవస్థల నడుమ విద్యార్థుల చదువులు సాగిస్తున్నారు.

గోగుమిల్లిలో చిన్నారులు చదివేది ఇందులోనే..

శిథిలస్థితికి చేరడంతో.. బుట్టాయగూడెం మండలం మారుమూల గోగుమిల్లి పాఠశాల భవనం శిథిలస్థితికి చేరి నిరుపయోగంగా ఉంది. శ్లాబ్ దెబ్బతిని పెచ్చులూడి పడుతుంది. దీంతో ఆవరణలోని వంట షెడ్డులో తరగతులను నిర్వహిస్తున్నారు. దెబ్బతిన్న భవనానికి కనీసం మరమ్మతులు చేసేందుకు కూడా ఐటీడీఏ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కొత్త భవనాన్ని మంజూరు చేయాలని కోరుతున్నారు. లక్ష్మడుగూడెం పాఠశాలను తాటాకుపాకలో నిర్వహించేవారు. వర్షానికి అదీ దెబ్బతినడంతో ఇక్కడ కూడా తరగతులను వంట షెడ్డులోనే నిర్వహిస్తున్నారు.

సామాజిక భవనమే శరణ్యం.. రెడ్డిగూడెం పాఠశాల భవనం శిథిలస్థితికి చేరి శ్లాబ్, గోడలు, గచ్చు దెబ్బతిన్నాయి. దీంతో గ్రామంలోని సామాజిక భవనంలో తరగతులను తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. పాఠశాలకు భవనాన్ని మంజూరు చేయాలని ఎంతమంది అధికారులకు మొరపెట్టుకున్నా.. ఫలితం ఉండటం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'ఈ పాఠశాలల భవనాల దుస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొత్త భవనాల మంజూరుకు ప్రయత్నిస్తున్నాం.' అని ఎంఈవో తెల్లం బాబూరావు తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా.. జంగారెడ్డిగూడెం: 80085 74478 కొయ్యలగూడెం: 80085 74947 చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం పాత చింతలపూడి నుంచి రాఘవాపురం వరకు విద్యుత్తు లైన్ల వెంబడి చెట్ల పాదులు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. - కిశోర్‌కుమార్, పోతునూరు

✔ సమస్య పరిష్కరిస్తాం. - రాంబాబు నాయక్, ఏడీఈ

పోలవరం, న్యూస్‌టుడే: ? గోదావరి తగ్గడంతో పట్టిసీమ రేవులో స్నానాలు చేసిన మహిళలు దుస్తులు మార్చుకునేందుకు పంచాయతీ వారు కట్టించిన గదులు దూరం కావడంతో ఇబ్బంది పడుతున్నారు. స్నానాలు చేసే చోటకు మార్చాలి. - ఎస్.మల్లికార్జునరావు

✔ వెంటనే గదులు మహిళలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయిస్తాం. - రాజారావు, కార్యదర్శి

టి.నరసాపురం, న్యూస్‌టుడే:? బొర్రంపాలెంలోని పేదల కాలనీలో బోరు వేసి, పైపులైను ఏర్పాటు చేయకపోవడంతో రెండేళ్లుగా తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. - వెంకట్రావు, స్థానికుడు

✔ టెండర్లు పూర్తయ్యాయి. పది రోజుల్లో కాలనీకి పైపులైను ఏర్పాటు చేయిస్తాం. - జగదీశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

సమర్థంగా సేవలందించండి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రజలకు సమర్థంగా సేవలందించాలని అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో అదనపు ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతను పర్యవేక్షించాలన్నారు. మహిళా చట్టాలు, పోక్సో, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు.

పట్టిసీమ ఆలయాన్ని సందర్శించిన స్వామీజీలు

వాసవీ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

పోలవరం, న్యూస్‌టుడే: గ్రామ వికాస్, హరిహర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టిసీమ ఆలయం వద్ద నిర్వహించిన కార్తిక వన విహార కార్యక్రమంలో వాసవీ పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి, దక్షిణామ్నాయ శృంగవృక్షం పీఠాధిపతి సాయిదత్త నాగానందసరస్వతి వేర్వేరుగా పాల్గొన్నారు. మంగళవారం ఉదయం పోలవరం నుంచి బయలుదేరిన ప్రజ్ఞానందసరస్వతి గ్రామంలోని వాసవీ మాతా ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అక్కడి నుంచి పట్టిసీమ చేరుకున్న స్వామీజీకి ఆలయ అర్చకులు, దేవాలయ ఉద్యోగులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతరాలయంలో వీరేశ్వరస్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి ప్రవచనం ఇచ్చారు. మధ్యాహ్నం గ్రామం నుంచి వచ్చిన శృంగవృక్షం పీఠాధిపతికి అర్చకులు స్వాగతం పలికారు. ఆయన స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

పనులు.. అపాయింట్‌మెంట్లు వైకాపా వాళ్లకే: కరాటం

చింతలపూడి, న్యూస్‌టుడే: కూటమి కార్యకర్తలు, నాయకులు ఓట్లు వేసి ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. పనులు మాత్రం వైకాపా వాళ్లకి జరుగుతున్నాయని సీనియర్ నేత, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. ఎమ్మెల్యేల అపాయింట్‌మెంట్లు వైకాపా వాళ్లకే దక్కుతున్నాయన్నారు. ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థ తీరుతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫోన్లు ఎత్తకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యేలను ఉద్దేశించి కరాటం వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత సినిమా సెట్టింగులను తలపించేలా ఇళ్లు నిర్మించుకుంటున్నారని అన్నారు. మంగళవారం నిర్వహించిన చింతలపూడి ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గాపార్వతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కరాటం మాట్లాడారు.

వైభవంగా శోభాయాత్ర

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జీలుగుమిల్లి అభయాంజనేయస్వామి ఆలయం ఆధ్వర్యంలో కార్తిక మాసోత్సవాల్లో భాగంగా 108 కలశాలతో భక్తులు మంగళవారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామి మాలధారులు, అధిక సంఖ్యలో భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

తారాదేవికి పూజలు.. **కామవరపుకోట, న్యూస్‌టుడే:** పాతూరులోని వాలిసుగ్రీవుల గుట్టపై ఉన్న తారాదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కొండ దిగువన ఉన్న వాలి, సుగ్రీవుల భారీ విగ్రహాలు, గరుత్మంతుడు, కొండ గుహలో ఉన్న శ్రీమన్నారాయణుని విగ్రహానికి అర్చకుడు ఆచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

భోగలింగేశ్వరుడికి తమలపాకుల అలంకరణ.. **కొయ్యలగూడెం, న్యూస్‌టుడే:** కొయ్యలగూడెం శివాలయంలో అంకాలగూడెం శివాలయంలో ఉమామహేశ భోగలింగేశ్వరుడికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామిని తమలపాకులతో అలంకరించారు.

రుద్రంకోట.. స్వచ్ఛ బాట..!

సేంద్రియ ఎరువు తయారీలో ముందంజ

సంపద కేంద్రంలో తయారైన ఎరువు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామమైన రుద్రంకోట స్వచ్ఛ బాటలో ముందడుగు వేస్తోంది. మండలంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడి వారంతా తమ ఇళ్లలోని వ్యర్థాలను చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలించి సేంద్రియ ఎరువును తయారు చేయించేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. ఎరువు విక్రయంతో వచ్చిన ఆదాయాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నారు. తద్వారా పలు పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

గ్రామస్థుల సహకారంతో.. 'స్థానిక సర్పంచి ఎస్.సర్వలత, గ్రామస్థుల సహకారంతో గత కొన్ని నెలలుగా స్వచ్ఛతపై ఆదర్శంగా నిలుస్తున్నాం. తద్వారా వచ్చిన ఆదాయంతో వీధి దీపాలు, శుద్ధి జల కేంద్రం నిర్వహణ, మురుగు కాలువల పారిశుద్ధ్యం మెరుగుదలకు వినియోగిస్తున్నాం.' అని పంచాయతీ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు తెలిపారు.

గ్రామంలో చెత్త వేయొద్దని తీర్మానం..

గోదావరి పరీవాహకంలోని రుద్రంకోట స్వచ్ఛ గ్రామంగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి స్థానిక అధికారులు చేసిన కృషికి స్థానికులు తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని అవగాహన కల్పించారు. దీంతో గ్రామంలో ఎక్కడా చెత్త పడేయొద్దని తీర్మానించారు. తమవంతు బాధ్యతగా ప్రతినిత్యం తడి, పొడి చెత్తతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఇళ్లలో వేర్వేరుగా డబ్బాల్లో నిల్వ చేస్తున్నారు. అంతేకాక ఎవరికి వారు రహదారులపై పడేసిన వ్యర్థాలను పలు కూడళ్లలో ఉంచిన డబ్బాల్లో వేస్తున్నారు. అనంతరం పంచాయతీ సిబ్బంది వాహనాలతో గ్రామంలో సేకరించిన వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేసి రైతులకు విక్రయిస్తున్నారు.

సొంత ఆదాయ వనరులపై దృష్టి సారించండి

టి.నరసాపురం: మాట్లాడుతున్న మణికుమారి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు.. ఆదాయం పెంపు మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ అన్నారు. కొయ్యలగూడెం మండల పరిషత్తు కార్యాలయం వద్ద సర్పంచులు, కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించారు. పంచాయతీల్లో ఆదాయం పెంపుపై శిక్షణలో వివరించనున్నట్లు చెప్పారు. ఉప ఎంపీడీవో జి.సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: పంచాయతీ అభివృద్ధికి స్థానికంగా లభించే వనరులతో ఆదాయం సమకూర్చుకోవాలని ఎంపీడీవో జి.మణికుమారి అన్నారు. పంచాయతీలో ఆదాయ వనరుల పెంపుదలపై సర్పంచులు, కార్యదర్శులకు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని టి.నరసాపురంలో మంగళవారం ప్రారంభించారు. శిక్షకులు బి.శైలజ, ఎల్.నాగలక్ష్మి పాల్గొన్నారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పంచాయతీల స్వీయ ఆదాయ వనరులపై బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద సర్పంచులు, కార్యదర్శులకు మంగళవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో జ్యోతి, ఉప ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్ని విధాలా తోడ్పాటు: ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో 36 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కృషి చేస్తున్నామన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ సరిపల్లి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

రక్తదానం ఆవశ్యకతను గుర్తించాలి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సీఆర్‌ఆర్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సీఆర్‌ఆర్ పీజీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

అప్పుడు.. ఇప్పుడు అక్కడే!

వెలుగు మహిళల సమావేశాల కోసమని చేపట్టిన సమాఖ్య భవనాల నిర్మాణాన్ని గత వైకాపా ప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా వదిలేశారు. ఒక్కో నిర్మాణానికి మొత్తం రూ.13 లక్షలు మంజూరు చేశారు. అప్పట్లో మండలంలో 16 చోట్ల నిర్మాణాలు చేపట్టారు. యర్రంపేట, బయ్యనగూడెం గ్రామాల్లో మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల శ్లాబ్, ప్లాస్టింగ్, పునాది దశల్లో ఆగిపోయాయి. వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ సురేశ్ మాట్లాడుతూ.. సమాఖ్య భవన నిర్మాణాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశామన్నారు. - న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ

ఇక్కడో తొట్టె ఉండాలే..?

పరింపూడి బీసీ బాలుర వసతిగృహం సమీపంలో పశువుల కోసం కట్టిన తాగునీటి తొట్టె ఇది. ఏది ఎక్కడా కనిపించడం లేదని చూస్తున్నారా..? నిర్వహణ లేక, ఆలనాపాలన పట్టించుకున్న నాథుడు లేక ఇలా తుప్పల్లో చిక్కుకుంది. పశువుల దాహార్తిని తీర్చడం కోసం గత వేసవిలో కొయ్యలగూడెం మండలంలో ఒక్కో నిర్మాణానికి రూ.23 వేల చొప్పున నిధులు వెచ్చించి 33 చోట్ల తొట్టెలు కట్టారు. వీటికి పంచాయతీల నుంచి తాగునీటి కుళాయిల కనెక్షన్లను అమర్చాల్సి ఉన్నప్పటికీ చాలా చోట్ల జరగలేదు. ఇంతలో వర్షాకాలం రావడంతో ఆ పనులన్నీ ఆపేశారు. ఈ విషయమై కొయ్యలగూడెం పశు వైద్యాధికారి శ్రీనివాసన్ మాట్లాడుతూ.. తొట్టెల నిర్వహణపై పంచాయతీ అధికారులకు సూచిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ

■ దోషులకు శిక్ష తప్పదు : ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దిల్లీ పేలుళ్ల ఘటనలో దోషులకు శిక్ష తప్పదని ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దిల్లీ పేలుళ్ల ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

విద్యా సంస్కరణలకు ఆద్యుడు ఆజాద్

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా విధానంలో పలు సంస్కరణలు తీసుకొచ్చిన అబుల్ కలాం ఆజాద్ సేవలు ఎనలేనివని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.విజయబాబు అన్నారు. మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలాం సేవలను పలువురు కొనియాడారు. అధ్యాపకులు ఉషారాణి శ్రీనివాసరావు, మల్లేశ్, విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ విద్యుత్తు హెచ్చు తగ్గులు

కాలిపోయిన ఉపకరణాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని చింతలబజారు ప్రాంతంలో మంగళవారం రాత్రి విద్యుత్తు హెచ్చు తగ్గుల కారణంగా పలు దుకాణాల్లో పరికరాలు కాలిపోయాయి. ఇన్వర్టర్లు, స్విచ్ బోర్డులు, ట్యూబ్ లైట్లు, ఇతర సామగ్రి ధ్వంసమయ్యాయి. న్యూట్రల్ వైర్ తెగిపడటంతో సమస్య తలెత్తింది. వెంటనే సమస్య పరిష్కరించామని ఏడీఈ సుబ్బారావు తెలిపారు.

■ వివాహితను మోసం చేసిన వ్యక్తి అరెస్టు

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రగడపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత ఇటీవల ఇచ్చిన ఫిర్యాదుపై ఆమెను మోసం చేసిన అదే గ్రామానికి చెందిన బడేటి శ్రీనివాసరావును మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. జంగారెడ్డిగూడెం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట నిందితుడ్ని హాజరు పరచగా.. 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన వివరించారు.

■ ఇద్దరిపై కేసు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలోని నెహ్రూ బొమ్మ కూడలి వద్ద మంగళవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్లను అతివేగంగా నడుపుతూ చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగిస్తున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ఎస్సై దుర్గామహేశ్వరరావు తెలిపారు

బాలలు.. బడిలోనే భవిష్యత్తుకు బాటలు

వృత్తి విద్యలో రాణిస్తూ.. రాష్ట్ర స్థాయికి ఎంపిక

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బడి స్థాయిలోనే విద్యార్థులు వివిధ రంగాల్లో నైపుణ్యాలు సాధిస్తున్నారు. చదువుతో పాటు.. వృత్తి విద్యలోనూ రాణిస్తూ.. పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పలు రంగాల్లో ఇష్టంతో శిక్షణ పొందుతూ.. ప్రతిభ చాటి.. అందరి ప్రశంసలు పొందుతున్నారు. బొర్రంపాలెం పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి.. రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

పాఠశాలలో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న విద్యార్థులు

అవే మంచి పేరు తెచ్చాయి.. బలమైన ఆహార పదార్థాల్లో డ్రై ఫ్రూట్ మంచిదని గుర్తించా. వాటిని రుచికరంగా తయారు చేయడమే కాకుండా.. పలువురికి నేర్పిస్తున్నా. లడ్డూతో పాటు టమాటా జామ్ కూడా రుచికరంగా చేస్తా. పోటీల్లో అవే నాకు మంచి పేరు తెచ్చాయి. - పల్లంటి రమ్యశ్రీ

రుచికరంగా చేసి.. నాకు ఇంటి వద్ద వంట చేయడం అంటే ఇష్టం. అమ్మానాన్న ప్రోత్సాహంతో ఫుడ్ ప్రోసెసింగ్ విభాగంలో రొట్టె, కేక్ వంటి ఆహార పదార్థాలు తయారు చేయడం నేర్చుకున్నా. వాటిని రుచికరంగా చేసి.. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటా. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నా ధ్యేయం. - ఆకివీటి హేమశ్రీ

రెండేళ్లుగా శిక్షణ.. మా పాఠశాలలో రెండేళ్లుగా ఫుడ్ ప్రోసెసింగ్‌లో సహచర విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే శిక్షణ పొందా. ప్రస్తుతం కేక్, జామ్‌లు ఇతర ఆహార పదార్థాలు తయారు చేస్తున్నా. ఇటీవల రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా. అక్కడా విజయం సాధిస్తాననే నమ్మకం ఉంది. హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసి.. మంచి కొలువు సంపాదిస్తా. - గంగేటి నాగస్వామి

రోజూ క్రమం తప్పకుండా.. కేక్‌లంటే నాకు చాలా ఇష్టం. పాఠశాలలో వృత్తి విద్య శిక్షణ ఇస్తున్నారని తెలిసి.. రోజూ క్రమం తప్పకుండా నేర్చుకునేందుకు వెళ్లా. పలు రకాల కేక్‌లు తయారు చేయడం నేర్చుకున్నా. ఇటీవల జిల్లా స్థాయి పోటీల్లో వాటిని రుచికరంగా తయారు చేసి.. రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా. చదువు పూర్తి చేసి ఇంజినీర్ కావాలని ఉంది. - నర్సింగి శ్రీహర్షిత

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తగదు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం బస్టాండ్ ప్రాంగణంలో పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తగదని జడ్పీ మాజీ అధ్యక్షురాలు ఇమ్మణ్ణి రాజేశ్వరి అన్నారు. బస్టాండ్‌ను ఆమె మంగళవారం సందర్శించి అక్కడ నెలకొన్న అపరిశుభ్రతపై డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గతంలో ప్రాంగణంలోని సెప్టిక్ ట్యాంకు నుంచి వ్యర్థాలు బయటకు వస్తున్నాయని ఫిర్యాదు చేయగా.. నేటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఆర్టీసీ కంట్రోలర్‌తో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే సమస్యలను ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా: 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది&సమయం: 28-11-2025, ఉ. 12.00 గంటల నుండి సా. 05.00 గంటల వరకు

[illegible]

బకాయి మొత్తం: తేది.30-06-2025 నాటికి రూ.35,45,898.08 పై [illegible]

[illegible] Google Co ordinates :17.185081,81.415780.

రిజర్వు ధర: రూ.20,43,000/-, ధరావత్తు: రూ.2,04,300/-, బిడ్ పెంపుదల: రూ.20,430/-

[illegible] https://baanknet.com [illegible] www.unionbankofindia.co.in [illegible] ID : arb.vijayawada@unionbankofindia.bank [illegible]

[illegible]

తేదీ : 11.11.2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ

ఇదేం దుస్థితని.. రోడ్డే ఏడ్చేలా..

అధ్వానంగా జంగారెడ్డిగూడెం-ఏలూరు మార్గం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో అధ్వానంగా తయారైన ఏలూరు రోడ్డు అభివృద్ధి అగమ్యగోచరంగా ఉంది. స్థానిక బోసు బొమ్మ కూడలి నుంచి ఆర్‌సీఎం చర్చి వరకు సుమారు కిలోమీటరు రోడ్డు బాగా పాడైంది. విభాజకానికి ఇరువైపులా ఇదే పరిస్థితి. పెద్ద పెద్ద గుంతలు పడటంతో పురపాలక సంఘం ఇటీవల కొన్ని గుంతలు పూడ్చించింది. కొద్ది రోజులకు మళ్లీ సమస్య మొదటికొచ్చింది. గుంతలతో పాటు దుమ్ముతో వాహనదారులు నిత్యం ఈ రోడ్డులో నరకం చూస్తున్నారు.

తేల్చుకోలేక.. ఈ రోడ్డు విషయంలో మరమ్మతులతో సరిపెట్టాలా, కొత్త రోడ్డు వేయాలా అన్నది ఆర్‌అండ్‌బీ అధికారులు తేల్చుకోలేకపోతున్నారు. తొలుత ఈ రోడ్డుకు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఇవి ఇంకా మంజూరు కాలేదు. ప్యాచ్ వర్క్ కోసం ప్రతిపాదిస్తే సుమారు రూ.60 లక్షలు అవసరం. ప్యాచ్ వర్క్ పనులు చేస్తే రోడ్డు రెన్యువల్‌కు నిధులు మళ్లీ మంజూరవ్వాలంటే చాలా ఏళ్లు పడుతుందంటున్నారు. ఈ కారణంగానే ఆర్‌అండ్‌బీ అధికారులు నిస్తేజంలో ఉన్నారు. దీంతో కొత్త రోడ్డు లేదు. అలాగని ప్యాచ్ వర్క్ కావడం లేదు. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొత్త రోడ్డు వేయడానికి యత్నిస్తున్నామని ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ పేర్కొన్నారు.

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రతిరోజు ఫిజియోథెరపీ, వ్యాయామం చేస్తే దివ్యాంగ చిన్నారుల్లో సత్ఫలితాలు వస్తాయని ఫిజియోథెరపిస్టు ప్రశాంతి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం రమణక్కపేట ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రంలో ఐఈఆర్పీలు డీఎంపీవీ నారాయణరావు, నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స చేశారు. ఇంటి వద్ద చేయించే వ్యాయామ పద్ధతులను తల్లిదండ్రులకు చేసి చూపించారు.

చికిత్స చేస్తున్న ప్రశాంతి

అభయాంజనేయ స్వామికి విరాళం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్ జంక్షన్ శ్రీఅభయాంజనేయ స్వామికి నూజివీడుకు చెందిన పీవీఎస్ రాంప్రసాద్, తేజశ్రీ దంపతులు, కుమార్తె నిఖిర అదోక్షజ రూ.3.50 లక్షల విరాళం అందించారు. ప్రతి మంగళవారం ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్నదాన ట్రస్టుకు ఈ మొత్తాన్ని అందజేయాల్సిందిగా దాతలు కోరారు. మంగళవారం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ మొత్తాన్ని ఈవో తారకేశ్వరరావు, ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావుకు అందజేశారు. దాతలకు ఛైర్మన్ శేషవస్త్రం కప్పి ప్రసాదాలు అందజేశారు.

ఛైర్మన్ శ్రీనివాసరావుకు నగదు అందజేస్తున్న దాతలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు :93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	ముదినేపల్లి: 8106099008
కలిదిండి :90594 84862	మండవల్లి: 8008574693

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గంలో పంచాయతీ విద్యుత్తు స్తంభాలు వెలగడం లేదని గ్రామస్థుడు భాస్కరరావు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ ఈవో రాంబాబు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె కొత్తవి ఏర్పాటు చేయించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వదర్లపాడు పాత రామాలయం వీధి సీసీ రోడ్డుపై కొన్ని రోజులుగా మురుగునీరు నిల్వ ఉండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారని గ్రామస్థుడు కిశోర్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి జీవన్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించి మురుగు నీరును తరలించి సమస్యను పరిష్కరించారు.

బాలికలు..క్రీడల్లో మెరికలు

ముసునూరు, న్యూస్‌టుడే: బాలికలు చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు వారికి కబడ్డీ, యోగా, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీల్లో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా ప్రోత్సహిస్తున్నారు. ముసునూరు బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నారు.

పట్టుదలతో విజయాలు

పదో తరగతి చదువుతున్నా. మా పాఠశాల ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు జి.నాగమల్లేశ్వరి ప్రోత్సాహంతో పట్టుదలతో ఆడి విజయాలు సాధిస్తున్నాం. ఇటీవల గన్నవరంలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం. -ఎల్.అను

జాతీయ స్థాయిలో రాణించాలని..

యోగాలో ప్రాణాయామం, ధ్యానం, ఏకపాద స్కంధాసనపై శిక్షణ పొందుతున్నా. వీటి ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతోంది. ఒత్తిడి దూరం అవుతోంది. శశాంక భుజంగ, ధనురాసనాలు, సూర్యనమస్కారాలు సాధన చేస్తున్నాం. జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాను. జాతీయస్థాయిలో రాణించాలన్నదే నా లక్ష్యం. -కె.తాప్సి

పోలీసు అధికారినవుతా..

పదో తరగతి చదువుతున్నా. మాది వ్యవసాయ కుటుంబం. కబడ్డీ అంటే చిన్నపటి నుంచి ఇష్టం. నరసాపురంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్లకు ఎంపియ్యా. భవిష్యత్తులో పోలీసు అధికారి అవుతా. -ఎస్.స్నేహలత

క్రీడాకోటాలో ఉద్యోగం సాధించాలని..

పదో తరగతి చదువుతున్నా. నేను ఎనిమిదో తరగతి నుంచే ఆటపై పట్టు సాధించా. జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు కసరత్తు చేస్తున్నా. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలన్నది లక్ష్యం. -కె.మౌనిక

మెరుగైన సేవలందించేందుకు కృషి

ఈనాడు ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ పీరయ్య తెలిపారు. పట్టణంలోని నాలుగో వార్డులో 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండపం పాతిక ఇరువైపులా మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండటాన్ని గమనించారు. సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. మురుగు నీరు ఎగువ నుంచి దిగువకు వెళ్లకుండా పలు చోట్ల ఆక్రమణలు ఉన్నాయని సిబ్బంది తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పని చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. పలు ప్రాంతాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం భరించలేకపోతున్నామని స్థానికులు వాపోయారు. పురపాలక్ ద్వారా ఫిర్యాదులు చేసినా పని పూర్తయినట్లు చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు.

డ్రెయినేజీని పరిశీలిస్తున్న పీరయ్య

పాతపేట మసీదు ప్రాంతం నుంచి వచ్చే డ్రెయిన్లను రెండు మూడు నెలలకు ఒకసారి మాత్రమే శుభ్రం చేస్తున్నారు. పురపాలక సిబ్బందికి సమస్యను తెలిపితే సామాన్యంగా కాలువల్లో వ్యర్థాలు తీసి శుభ్రం చేశామని చెబుతున్నారు. నెలల తరబడి నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. - సింహాద్రి శ్రీహరి, నూజివీడు

మురుగు కాలువ ప్రక్షాళనకు తక్షణమే చర్యలు చేపడతాం. డ్రెయిన్‌పై అవసరమైతే సిమెంటు దిమ్మలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలు తొలగిస్తాం. అప్పటికప్పుడే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి శుభ్రం చేయించారు.

కాలువల ఆక్రమణల కారణంగా దిగువకు నీరు పారడం లేదు. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. - కుమార్, నాలుగో వార్డు

ఇంజినీరింగ్ అధికారులను పంపించి తక్షణమే అవసరమైన అంచనాలు రూపొందించమని చరవాణిలో ఆదేశించారు. ఆక్రమణల తొలగింపుపై దృష్టి పెట్టి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

114 మందికి ఉద్యోగాలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు, ఎంపీడీవో బి.భార్గవి, తహసీల్దారు పీవీస్వీ ప్రసాద్ తెలిపారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో ఉద్యోగ మేళా నిర్వహించారు. 19 కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 248 మంది అభ్యర్థులు హాజరుకాగా 114 మందికి ఉద్యోగాలు లభించాయి. మరో 48 మంది రెండో రౌండ్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు.

అభ్యర్థికి నియామక పత్రం అందజేస్తున్న జితేంద్రబాబు

ఆపన్నులకు అండగా కూటమి ప్రభుత్వం: మంత్రి

ఆగిరిపల్లి, నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్నవారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. పీ4లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగిరిపల్లి వచ్చినప్పుడు బత్తుల జగన్నాథం దుకాణానికి వెళ్లి మాట్లాడారు. ఆయన కుటుంబ పరిస్థితులను ఆరా తీశారు. భార్య విజయలక్ష్మి అనారోగ్యంతో ఉన్నారని తెలపడంతో సీఎం రూ.2 లక్షల సాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు రూ.లక్ష అందించారు. తాజాగా మంగళవారం మరో రూ.లక్ష చెక్కును బత్తుల జగన్నాథంకు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ బి.వినూత్న పాల్గొన్నారు. ● నూజివీడు మండలం దిగవల్లికి చెందిన వణకూరు తన్వీష్‌కు కిడ్నీలు దెబ్బతినడంతో నాయకుల ద్వారా మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వెంటనే రూ.4 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌వోసీని గ్రామ పార్టీ అధ్యక్షుడు వేమూరి సత్యం, ఎస్సీ సెల్ నాయకుడు చందమాల సుందరరావులకు అందించి బాధిత కుటుంబానికి అందించాలని ఆదేశించారు.

జగన్నాథంకు చెక్కును అందజేస్తున్న పార్థసారథి, పక్కన సబ్‌కలెక్టర్ వినూత్న

నేడు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిన సందర్భంగా సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. మంగళవారం మోర్సపూడిలో గృహ నిర్మాణ సంస్థ అధికారులతో ఆయన మాట్లాడారు. నూజివీడు నియోజకవర్గంలో నిర్వహించే కార్యక్రమంలో తెదేపా గ్రామ నాయకులను భాగస్వాములు చేయాలని సూచించారు. గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు శాలువాలు కప్పి, పండ్లు అందించి తాళాలు అందజేయాలన్నారు. ఆయా ఫొటోలను, వీడియోలను నూజివీడు తెదేపా కార్యాలయానికి పంపాలన్నారు. అంతకుముందు భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలు అజరామరం అని కొనియాడారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకుడు షేక్ మహమ్మద్ అన్సారీ తెలిపారు. ఆగిరిపల్లి మండలం కృష్ణవరంలో జరుగుతున్న రీసర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు. రైతులను కలిసి రీసర్వే విధి విధానాలు, జరుగుతున్న తీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు అడిగిన సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రామకృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న మహమ్మద్ అన్సారీ

కైకలూరు, న్యూస్‌టుడే: రీసర్వేలో తలెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తహసీల్దార్ ఆర్.రామకృష్ణారావు అన్నారు. మండలంలోని రాచపట్నం, సీతనపల్లి, దొడ్డిపట్ల, రామవరం గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఎల్పీ నంబర్ల సమస్యతో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఈ సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిపై గ్రామ రెవెన్యూ యంత్రాంగం రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

మూసుకుపోతున్న రహదారి

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామవరం నుంచి ఉప్పుటేరు వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా కిక్కిసగడ్డి, ముళ్ల చెట్లు ఏపుగా పెరుగుతూ వాటి కొమ్మలు బయటకు వాలుతున్నాయి. రోడ్డు మలుపులు ఉన్న చోట ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక రాత్రి సమయంలో వాహనదారులు ఇటుగా ప్రయాణమంటేనే హడలి పోతున్నారు. ఏమాత్రం ఆజాగ్రత్తగా రోడ్డు అంచుకు వెళితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. సుమారు 2 కి.మీ. మేర ఇదే పరిస్థితి నెలకొనడంతో 5 గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. భారీ వాహనాలు వెళ్లేంత వరకు ద్విచక్ర వాహనాలు, ఆటోలు కూతవేటు దూరంలోనే నిలుపుదల చేయాల్సిన దుస్థితి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

మొదలైన వరి కోతలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండలంలో వరికోతలు మొదలయ్యాయి. మొంథా తుపానుతో పలుచోట్ల వరిపంట దెబ్బతిన్న విషయం విదితమే. ప్రస్తుతం వాతావరణం నిలకడగా ఉండటంతో రైతులు కోతలు ప్రారంభించారు. మళ్లీ తుపాను వస్తుందనే ప్రచారంతో రైతులు యంత్రాలతో కోతలు కోయిస్తున్నారు. మండలంలో 14,500 ఎకరాల్లో వరి సాగవ్వగా, సుమారు 40 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు అంచనా వేస్తున్నారు. వడాలి, పెదకామనపూడి, వాడవల్లి, అల్లూరు, కొర్రగుంటపాలెం గ్రామాల్లో కోతలు సాగుతున్నాయి. ప్రస్తుతం వడాలిలో మాత్రమే కొనుగోలు కేంద్రం ప్రారంభించగా.. మిగిలిన గ్రామాల్లోనూ ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

చెత్త తీసేదెప్పుడు?

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు-గన్నవరం ప్రధాన మార్గంలో ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దాదాపు వారం రోజుల నుంచి వ్యర్థాలను తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని ఆవేదన చేస్తున్నారు. సమీపంలో నివాసం ఉండే ప్రజలు రోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రధాన రహదారిలోని వ్యర్థాలను తక్షణమే తొలగించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

పోలవరంలో ధాన్యం కాటాను తనిఖీ చేస్తున్న రవికుమార్

కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే రైతులకు నష్టం

చాట్రాయి, ముదినేపల్లి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు సమయాల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే రైతులు నష్టపోతారని డీఎల్‌సీవో రవికుమార్ తెలిపారు. పోలవరం సంఘం పరిధిలో చింతలపూడి రోడ్డులో నిర్వహిస్తున్న కొనుగోళ్లను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. * కోటపాడు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తెదేపా నాయకులు పామర్తి రాజేష్, రమేష్, నరసింహారావు, సోమేశ్వర రావు, బసవయ్య పాల్గొన్నారు. చీపురుగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని త్రిసభ్య కమిటీ ఛైర్మన్ గుంట్రు కుటుంబరావు ప్రారంభించారు జిల్లా మిల్క్ యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు మాట్లాడారు. ● ముదినేపల్లి మండలం వడాలి సచివాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఏవో వేణుమాధవ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు

సరిహద్దు విషయమై దాడి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సరిహద్దు తగాదా నేపథ్యంలో ఒకరిని గాయపరిచిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు. ఆయన కథనం మేరకు..వడాలిలోని వి.వసంతకుమార్‌కు బొల్లా సత్యనారాయణ, ఫణీంద్రలకు సరిహద్దు విషయమై గతంలో గొడవ జరిగింది. దీనిపై పెద్దలను ఆశ్రయించగా సరిహద్దు సర్వే చేయించుకుని రాళ్లు పాతుకోవాలని సూచించారు. ఈనెల 7న వసంతకుమార్ ఇంటికి వచ్చేటప్పటికి సత్యనారాయణ, ఫణీంద్ర సరిహద్దులో కాంక్రీటు పిల్లర్ నిర్మిస్తున్నారు. దీనిపై ప్రశ్నించడంతో వసంతకుమార్‌ను బూతులు తిట్టి, కర్రతో దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రుడిని 108 వాహనంలో గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జూద శిబిరంపై దాడి

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం బలివే గ్రామంలో మంగళవారం జూద శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి రూ.13,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అన్నవరం జగనన్న కాలనీలో మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్న జూదశిబిరంపై దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై వీరభద్రరావు తెలిపారు. వారి నుంచి రూ.2800 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

పెరటి తోట.. ఆరోగ్య బాట

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంత మహిళలు సనాతన పద్ధతులకు జీవం పోస్తున్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యరక్షణకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు మక్కువ చూపుతున్నారు. ఇందుకోసం ఇంటి ఆవరణలోని ఖాళీ స్థలాలు, మిద్దెలను వనరులుగా సమకూర్చుకుంటూ కూరగాయలను పండిస్తున్నారు. ఇంటి అవసరాలకు వినియోగించుకోగా.. మిగిలినవాటిని విక్రయిస్తూ ఆదాయ వనరులుగా మలచుకుంటున్నారు. వంగ, బెండ, టమాట, మిర్చి, చిక్కుడు, బీర, కాకర, ఆనప, పొట్లకాయ వంటి కాయగూరలతో పాటు తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలను పండిస్తున్నారు. సేంద్రియ విధానంలోనే పండించడంతో ఆరోగ్యంతో పాటు ఆర్థిక అవసరాలను తీరుస్తున్నాయి అంటున్నారు పలువురు గృహిణులు.

ఇంటికి అలంకారంగా..

మాది మండవల్లి. ఇంటి, మిద్దె ఆవరణలో మొక్కలు పెంచితే ఆహ్లాద వాతావరణం ఉంటుంది. నాలుగేళ్ల నుంచి మిద్దె తోటలను పెంచుతున్నా. తోటకూర, మెంతికూర వంటి అనేక రకాల ఆకు కూరలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. వంటింటి వ్యర్థాలను మొక్కల వద్ద వేయడంతో ప్రకృతి సిద్ధంగా పెరిగి పోషక విలువలు సంవృద్ధిగా లభిస్తాయి. తోట పనితో శరీరానికి చక్కటి వ్యాయామం లభిస్తుంది.

మిగతావి బంధువులకు

మాది సీతనపల్లి. మార్కెట్లలో లభిస్తున్న కూరగాయల్లో క్రిమిసంహారక మందుల వినియోగం బాగా పెరగడంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. పూర్వీకులు చెప్పిన విధంగా పెరటిలోనే ఆవు పేడ, వర్మీకంపోస్టు వంటివి వేసి ఇంటి ప్రాంగణంలోనే కూరగాయలను పండించుకుంటున్నాం. వంగ, బెండ, టమాటా మొక్కలను ఎక్కువగా పెంచుతున్నాం. ఈ తరహాలో పెంచిన కూరగాయలతో కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి మేలు చేకూరుతుంది. మాకు సరిపడా కూరగాయలు తీసుకుని మిగతావి బంధువులు, ఇరుగు పొరుగు వారికి విక్రయిస్తున్నాం.

ఐక్యతా ప్రదర్శనలో పాల్గొన్న సత్యనారాయణ, భాజపా శ్రేణులు

దేశ సమైక్యత కోసం కృషి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దేశ సమైక్యత సమగ్రతల కోసం కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ అన్నారు. భాజపా ఆధ్వర్యంలో మంగళవారం నూజివీడు చిన్న గాంధీ బొమ్మ సెంటరు నుంచి సబ్‌కలెక్టరు కార్యాలయం వరకు ఐక్యతా ప్రదర్శన నిర్వహించారు. చౌటపల్లి విక్రమ్ కిశోర్, శివరామకృష్ణప్రసాద్, జీఆర్కే రంగారావు, ఎం.రాజశేఖర్, బి.అప్పారావు, ఎస్.వసుందరదేవి, ఎం.రవికాంత్, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో ఉన్నత స్థాయికి

కలిదిండి, ముదినేపల్లి, న్యూస్‌టుడే : చదువుతో పాటు మంచి ప్రవర్తనతో మెలిగితే సమాజంలో ఉన్నతంగా జీవించవచ్చని హెచ్‌ఎం దామోదరరావు చిన్నారులకు సూచించారు. చిన తాడినాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా శాఖకు అందించిన సేవలపై వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. ● ముదినేపల్లి మండలం పెయ్యేరు పాఠశాలలో హెచ్‌ఎం బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి, సంస్కరణలు అభినందనీయమన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆదినారాయణ

దివిసీమ అభివృద్ధికి విశేష కృషి

కైకలూరు, న్యూస్‌టుడే: దివిసీమను ప్రగతిబాట పట్టించిన మాజీ మంత్రి దివంగత మండలి వెంకట కృష్ణారావు సేవలు అజరామరమని కృష్ణాజిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ అన్నారు. కృష్ణారావు శత జయంతి వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పల్లెవాడలోని ఆయన విగ్రహానికి గ్రామస్థులతో కలిసి మంగళవారం పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కృష్ణారావు మంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా దివిసీమ అభివృద్ధికి నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. పలువురు గ్రామస్థులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వెంకట్రావుకు నివాళి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పాలడుగు వెంకట్రావు అని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరిమి సాగర్‌కుమార్ తెలిపారు. మంగళవారం పాలడుగు 85వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.కృష్ణ, టౌన్ అధ్యక్షులు వై.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బీడీ.రవికుమార్, పాలడుగు నాగభరత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ సేవలు మరువలేనివి

కైకలూరు, న్యూస్‌టుడే: దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు అజరామరమని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. చరిత్రశాఖ విభాగాధిపతి ఎం.హరిప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో కలిసి ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్స్ అడపా కేదారి, అధ్యాపకులు ఆర్.జలబాబు, రవికుమార్, జ్ఞానప్రసూనాంబ, కుముదా, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకితభావంతో విద్యనభ్యసించాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యను అందించాలని ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ బీవీ రామకృష్ణ సూచించారు. మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ కొలువులు సాధించినవారికి రాష్ట్ర వ్యాప్త శిక్షణ కార్యక్రమం ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పాఠశాలలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని, కృత్యాధార బోధనతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు రంగయ్య రూపవత్, కె.ఆనంద్ కుమార్, బీవీఎస్ సుబ్బారావు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వండి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బస్టాండుల్లో, రద్దీ ప్రదేశాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తుంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాని ఎస్సై వీరభద్రరావు సూచించారు. దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన భారీ పేలుళ్ల నేపథ్యంలో మండలంలో మంగళవారం విస్తృత తనిఖీలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎస్సై ఆకుల శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లి బస్టాండులో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో బాలికలకు నిర్వహించిన బ్యూటీ అండ్ వెల్‌నెస్, ఐటీ ఒకేషనల్ కోర్సులపై ఏలూరులో సోమవారం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో నూజివీడు బాలికోన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదివే నవ్య, కీర్తన, అలేఖ్య, అర్చన, లాస్య, ఫర్జానా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని అనూరాధ మంగళవారం విలేకర్లకు తెలిపారు. వీరంతా ఈ నెల 14న అమరావతిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలను ఉపాధ్యాయులు అభినందించారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు

13, 14, 15 తేదీల్లో ఆరాధనోత్సవాలు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: హరికథా గాన కళాత్రిమూర్తుల ఆరాధనోత్సవాలను 13, 14, 15 తేదీల్లో నూజివీడులో బ్యాంకు స్ట్రీట్‌లో ఉన్న టీఎన్ఆర్ నరసింహమూర్తి ఆధ్యాత్మిక వేదికపై నిర్వహిస్తున్నట్లు కోట వెంకట శివశాస్త్రి ఇందుమతి దంపతులు తెలిపారు.

పేద మహిళ అంత్యక్రియలకు సాయం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: వడాలి కాలనీకి చెందిన నిరుపేద మహిళ పి.లక్ష్మి (50) అంత్యక్రియలకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మి మృతిచెందారు. వైష్ణవి నగదును తన తండ్రి మనోజ్ చేతులమీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.

వనసమారాధన.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక రామా రైసుమిల్లులో భక్తాంజనేయస్వామి నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా నందిఅవార్డు గ్రహీత ఇ.ఈశ్వరయ్య చేసిన క్లారినెట్, తితిదే ఆస్థాన డోలు విద్వాంసులు అన్నవరపు అంకరాజులు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పలువురు కళాకారులను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

అవి ఇవి అన్నీ

వైకాపా కోటి సంతకాల సేకరణ.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురజలో వైకాపా ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

సాంకేతికతతో నేరాల కట్టడి.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సాంకేతికతతో నేరాల కట్టడికి చర్యలు చేపట్టామని, మండల పరిధిలో జూదాలపై ఉక్కుపాదం మోపినట్లు ఎస్సై కె.శుభశేఖర్ స్పష్టం చేశారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు సమీపంలోని మ్యాంగో బే రిక్రియేషన్ క్లబ్‌లో జూదాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో డ్రోన్‌తో అక్కడ వాస్తవ పరిస్థితులపై నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై మంగళవారం తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాస్టర్ల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లిలో మండల పాస్టర్ల ఐక్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ముదినేపల్లి మండల పాస్టర్లు, ఇవాంజలిస్ట్ ఐక్య అసోసియేషన్ పేరుతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా ఉచ్చుల స్పర్జన్‌రాజు, ఉపాధ్యక్షులుగా జె.సుధాకర్, బండి ప్రేమ్‌కుమార్, కార్యదర్శులుగా పి.రాజేంద్రప్రసాద్, గొల్ల యోహాను, కోశాధికారులుగా డి.ప్రసన్నరాజు, రాజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

సమస్యలపై దృష్టి సారించండి

కైకలూరు, న్యూస్‌టుడే: గ్రామంలో సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో ఆర్.రాజబాబు సూచించారు. మండలంలోని శృంగవరప్పాడు గ్రామ సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది ప్రభుత్వానికి, ప్రజలకు వారధుల్లా పనిచేయాలన్నారు. నిరంతరం గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న నూతన సిమెంటు రోడ్డు పనులను పరిశీలించారు. మండల పరిషత్తు కార్యాలయ ఏవో బాల శంకరరావు, డిప్యూటీ ఎంపీడీవో అప్పారావు, పంచాయతీ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఫిర్యాదులు అందితే చర్యలు

ముసునూరు, న్యూస్‌టుడే: అర్హులకు పథకాలు అందించడంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించినా, సమయపాలన పాటించకపోయినా చర్యలు తప్పవని ఎంపీడీవో ఏసుబాబు హెచ్చరించారు. మంగళవారం ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ ఉన్నారు.

తీర్థకావిడి.. భక్తజన సందడి

ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

శంఖవరం, న్యూస్‌టుడే: శంఖవరం మండలం కత్తిపూడిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తీర్థ కావడి ఉత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ ఆవరణ నుంచి తీర్థకావడులతో కుమారస్వాములు, కలశాలతో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయం ఆవరణ నుంచి బస్టాండు జంక్షన్, నంది సెంటర్, శంఖవరం జంక్షన్ మీదుగా తిరిగి ఆలయం వరకు సాగింది. అనంతరం సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు జరిపారు. కోలాటం, నృత్యాలు చేస్తూ మేళతాళాల మధ్య ఉత్సవం జరిగింది. కమిటీ సభ్యులు, మాలధారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లు

విజయవాడ, సాంబమూర్తినగర్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ● అనకాపల్లి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు (07179): 15 సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది. ● విజయవాడ డివిజన్ పరిధిలోని తుని, హంసవరం, అన్నవరం, రావికమతం స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఈ నెల 20న రైలు నంబరు 17267/17268 కాకినాడపోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గృహ ప్రవేశాలకు వేళాయె..
నేడు జిల్లాలో పలుచోట్ల ప్రారంభోత్సవాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలు, పట్టణాల్లో పీఎంఏవై-1 (అర్బన్, అర్బన్, గ్రామీణ) పథకాల కింద పూర్తి చేసిన గృహ నిర్మాణాలను బుధవారం ప్రారంభించనున్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల ఇళ్లను వర్చువల్‌గా ప్రారంభించనుండగా, జిల్లాలో ప్రజాప్రతినిధులతో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాకినాడ నగర నియోజకవర్గంలో 12వ డివిజన్‌లో 74, కాకినాడ గ్రామీణ నియోజకవర్గం లోని స్వామినగర్‌లో 17, పిఠాపురం నియోజకవర్గం, దుర్గాడలో 42, పెద్దాపురం నియోజకవర్గం, సిరివాడలో 2, జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లిలో 34, ప్రత్తిపాడు నియోజనకవర్గం ప్రత్తిపాడులో 4, తుని నియోజకవర్గం, ఏ.కొత్తపల్లిలో 43 చొప్పున గృహాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు జిల్లా గృహ నిర్మాణ అధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు.

ప్రత్తిపాడు నియోజకవర్గంలో సిద్ధమైన ఇల్లు

లేఔట్లలో కాకుండా సొంత స్థలాల్లో నిర్మించిన గృహాలనే ప్రారంభించనున్నట్లు చెప్పారు.

2024 జూన్ నుంచి ఇప్పటివరకు ప్రగతి..

నియోజకవర్గం	మంజూరైన ఇళ్లు	పూర్తి చేసినవి
కాకినాడ నగరం	13,278	1,759
కాకినాడ గ్రామీణం	7,087	1,047
పిఠాపురం	7,876	1,072
పెద్దాపురం	7,738	1,310
జగ్గంపేట	4,901	1,006
ప్రత్తిపాడు	6,671	1,406
తుని	8,067	1,239

భక్తి కొండంత.. భద్రత గోరంత..
అన్నవరంలో తిరుమల తరహా ఏర్పాట్లు ఏనాటికో..!

అన్నవరం, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్నవరం దేవస్థానం ఎంతో ప్రత్యేకం. ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకునేందుకు, దర్శనానికి రోజూ వేలమంది భక్తులు వస్తుంటారు. పర్వదినాల్లో అయితే లక్షలాది మంది తరలివస్తారు. అలాంటి దేవస్థానంలో భద్రత మాత్రం అంతంతమాత్రమే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఇక్కడ భద్రతపై అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇవీ ప్రధాన సమస్యలు..
- పక్కాగా తనిఖీలు జరగట్లేదు.
- కొంతమంది భక్తులు బ్యాగులతోనే నేరుగా ఆలయంలోకి వచ్చేస్తున్నారు.
- టోల్‌గేటు వద్ద వాహనాలను తనిఖీ చేసి కొండపైకి అనుమతించాల్సి ఉండగా తూతూ మంత్రంగానే జరుగుతున్నాయి.
- కొన్ని సందర్భాల్లో అవేమీ లేకుండానే కొండపైకి వాహనాలను అనుమతిస్తున్నారు.
- ఇక మెట్లమార్గంలో ఎలాంటి నిఘా లేదు.
- ఆలయంలో ఎక్కడా మెటల్, హ్యాండ్ డిటెక్టర్లు లేవు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ఉండట్లేదు.

ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు లేకుండా వెళ్తున్న వాహనాలు

అక్కడ అలా.. ఇక్కడ ఇలా..

తిరుమల వెళ్లే భక్తుల వాహనాలను అలిపిరి వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. లగేజీ స్కాన్ చేస్తారు. భక్తులను వాహనం దింపి మెటల్ డిటెక్టర్, హ్యాండ్ డిటెక్టర్లతో తనిఖీ చేస్తారు. వాహన తనిఖీ తర్వాత లగేజీతో సహా భక్తులు వాహనాలు ఎక్కుతారు. ఈ తరహాలో అన్నవరంలో కూడా ప్రణాళిక చేయాలని కొన్నేళ్ల కిందట అప్పటి ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. నిషేధిత వస్తువులు కొండపైకి వెళ్లకుండా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి అనుగుణంగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా కళాశాల మైదానం నుంచి ఘాట్‌రోడ్డు వరకు మరో మార్గాన్ని నిర్మించారు. అయితే స్కానర్ల కొనుగోలుపై మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నారు.

పరిశీలన

నివేదికలో చెప్పినా..

దేవస్థానం భద్రతపై (2012, 2020లో ఇంటెలిజెన్స్ విభాగ అధికారులు తనిఖీలు చేశారు. పలు సూచనలతో నివేదికను అందజేశారు. అంతవరకు బాగానే ఉన్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కొండపైకి వెళ్లే టోల్‌గేటు, మెట్లమార్గం వద్ద స్కానర్లతో లగేజీని పరిశీలించాలి. ఆ తర్వాతే వాహనాలను కొండపైకి అనుమతించాలి. తూర్పు, పశ్చిమ రాజగోపురాలు, క్యూలైన్లలో మెటల్, హ్యాండ్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలి. దీనికి ప్రత్యేక భద్రతా సిబ్బందిని నియమించాలి. ఆలయంలో లోపలికి వచ్చే, బయటకు వెళ్లే మార్గాలు రెండే ఉండాలి. సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉండాలి. వాటిని స్థానిక పోలీసులు కూడా పరిశీలించాలి. ఏళ్లు గడచినా ఇవేమీ అమలు కాకపోవడం గమనార్హం.

జిల్లాలో సెక్షన్ 30 అమలు

మసీదు సెంటర్ (కాకినాడ): జిల్లాలో పోలీసు యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉందని ఎస్పీ బిందుమాధవ్ మంగళవారం తెలిపారు. బహిరంగ సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని భావిస్తే ఆ సమావేశాన్ని నిషేధించవచ్చని లేదా ఆంక్షలు విధించవచ్చన్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

'పది' పరీక్ష రుసుముకు గడువు పెంపు

కాకినాడ నగరం: పదో తరగతి పరీక్షా రుసుముల (ఫీజు) చెల్లింపునకు ప్రభుత్వం గడువు పెంచిందని డీఈవో రమేష్ తెలిపారు. ఆలస్య రుసుము లేకుండా ప్రధానోపాధ్యాయులు పరీక్ష రుసుమును ప్రభుత్వ ఖాతాకు ఈనెల 13 నుంచి 25లోగా చెల్లించాలన్నారు. రూ.50 ఆలస్య రుసుముతో ఈనెల 26 నుంచి డిసెంబర్ 3లోగా, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 4 నుంచి 12లోగా, రూ.500తో డిసెంబర్ 11 నుంచి 15లోగా ప్రధానోపాధ్యాయులు చెల్లించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులున్నవారు రూ.125, మూడు కంటే తక్కువ సబ్జెక్టులున్న వారు రూ.110 చొప్పున ఫీజును చెల్లించాలన్నారు.

WANTED
ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ నందు పెద్దాపురం బ్రాంచిలో బిజినెస్ చేయుటకు
బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్
విష్ణుసాయి ఫైనాన్స్ కార్పొరేషన్
Honda Showroom దగ్గర, పెద్దాపురం రోడ్డు
88863 33600, 85006 44978

వైకాపా వేధించింది.. మేం ప్రోత్సహిస్తున్నాం
పరిశ్రమలు, ఉపాధి కల్పన కార్యక్రమంలో మంత్రి నారాయణ

ఈనాడు, కాకినాడ: గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధించడంతో కొత్తవి రాకపోగా ఉన్నవి ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగూరు నారాయణ ఆరోపించారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో మంగళవారం నిర్వహించిన పరిశ్రమలు, ఉపాధి కల్పన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులంతా విదేశాలకు వెళ్లాం. ఈనెలలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకుంటాం. 7.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి' అని మంత్రి పేర్కొన్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పోర్టు, సెజ్‌ను అనుసంధానించే రైలు, రోడ్డు మార్గాల అభివృద్ధిపై దృష్టిసారించాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ గత ప్రభుత్వం అర కిలోమీటరు రోడ్డు కూడా వేయలేకపోయిందన్నారు.

ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కొండబాబు, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్సీలు రాజశేఖరం, పద్మశ్రీ, జిల్లా తెదేపా అధ్యక్షుడు నవీన్

కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

సీఎం చంద్రబాబు కనిగిరి నుంచి వర్చువల్‌గా కాకినాడ జిల్లాలో రూ.176 కోట్ల విలువైన మూడు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. మంత్రి, ఎంపీతో పాటు ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యే కొండబాబు, కలెక్టర్ షాన్‌మోహన్ శిలాఫలకాలను ఆవిష్కరించారు. తెదేపా జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, పోర్టు అధికారి దర్మశాస్త్ర, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణపతి పాల్గొన్నారు.

ఏయే కంపెనీలు, యూనిట్లంటే
- కంపెనీ: మేట్ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
- ▼ తయారీ: సముద్రయానంలో ఉపయోగించే టగ్ వెసెల్స్, బార్జీల నిర్మాణం
- ■ పెట్టుబడి: రూ.100 కోట్లు
- ❖ ఉపాధి: 300 మంది.

- సంతోషిమాత ప్రైవేట్ లిమిటెడ్, పెద్దాపురం
- ▼ ప్యాకింగ్‌లో ఉపయోగించే అట్టపెట్టెలు
- ■ రూ.51 కోట్లు
- ❖ 110 మంది

ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్: తుని మండలం హంసవరం
ప్రాజెక్టు విలువ: రూ.15 కోట్లు

గెలవాలంటే కష్టమే!



మలికిపురం, న్యూస్‌టుడే: మలికిపురం మండలంలోని దిండి సర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు ఇంటి ఆవరణలో పొడవాటి అరటి గెల అబ్బురపరుస్తోంది. ఆరు అడుగుల పైబడి ఎత్తుతో సుమారు 200 వరకు అత్తాలు, 2 వేల కాయలతో ఉంది. మాల్దీవులు నుంచి హైదరాబాద్‌లోని బంధువులు తీసుకువచ్చిన అరటి పిలకలను నాటినట్లు చెప్పారు. దీన్ని 'థౌజండ్ ఫింగర్స్ బనానా' అని పిలుస్తారన్నారు. అరటిలో 'పిసాంగ్ సెరిబు శిశిర్' రకమని కొవ్వూరు అరటి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త కె.రవీంద్ర తెలిపారు.

ఇల్లు.. చూడాలంటే చాలవు కళ్లు

పి.గన్నవరం మండలం ముంగండలో మంత్రవాది సుబ్బారాయుడు నిర్మించిన గృహం రాజప్రాసాదాన్ని తలపిస్తోంది. 1938లో నిర్మించిన ఈ ఇల్లు నేటికీ చెక్కు చెదరలేదు. సుమారు 30 గదులు, 50 వరకు కిటికీలు ఉన్నాయి. సుమారు 300 అడుగుల ప్రాకారంతో సినిమా సెట్టింగ్‌ను తలపిస్తుంది. ఒకేసారి 200 మంది నివాసం ఉండొచ్చు. ప్రస్తుతం రెండు కుటుంబాలు ఉంటున్నాయి. -న్యూస్‌టుడే, పి.గన్నవరం

అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

మింగేసిన మృత్యువు
కారు ప్రమాద ఘటనలో అయిదుకు చేరిన మృతుల సంఖ్య

మసీదు సెంటర్ (కాకినాడ), కిర్లంపూడి: ఆ కుటుంబానికి అతనే ఆధారం. రోజూ తాపీ పనికి వెళ్తే తప్ప బతుకుబండి నడవదు. ఎప్పటిలానే పని నిమిత్తం వచ్చిన ఆయనను రాకాసిలా దూసుకు వచ్చిన కారు ఢీకొంది. నాలుగు రోజులపాటు మృత్యువుతో పోరాడి చివరకు ఓడిపోయారు. కిర్లంపూడి మండలం సోమవరం కూడలిలో ఈనెల 8న పెళ్లి కారు ఢీకొన్న ఘటనలో మృతుల సంఖ్య అయిదుకు చేరింది. ఘటన రోజే ముగ్గురు చనిపోగా సోమవారం ఇర్రిపాకకు చెందిన నర్సింగ్ విద్యార్థిని దుర్గాచైతన్య మృతిచెందింది. ప్రమాదం జరిగిన నాటి నుంచి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న సోమవరానికి చెందిన బత్తిన భద్రం (43) మంగళవారం మృతిచెందారు.. భద్రం తాపీ మేస్త్రీగా పనిచేస్తుంటారు. భార్య సత్యవేణి గృహిణి కాగా కుమారుడు వీరబాబు ఇంటర్ చదువుతున్నాడు. పెద్దదిక్కును కోల్పోవడంతో వీరి రోదనలు మిన్నంటాయి. తమకు ఆధారమెవరంటూ విలవిల్లాడుతున్నారు.

బత్తిన భద్రం (పాత చిత్రం)

14 నుంచి బురద తొలగింపు

ఆత్రేయపురం: రబీకి సాగునీరు సక్రమంగా అందించాలన్న ఉద్దేశంతో 14 నుంచి 16 వరకు పూర్వ గోదావరి జిల్లాల డెల్టా ప్రధాన కాలువల చెంతన ఉన్న స్కవర్ స్లూయిస్ వద్ద ఫ్లషింగ్ ఆపరేషన్ (బురద తొలగింపు) నిర్వహించనున్నట్లు ఏఈ డి.రాధాకృష్ణ మంగళవారం వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీ ఎగువన, పరిసరాల్లో నిలిచిన బురదను అధిక వేగంతో దిగువకు పంపేందుకు నిర్వహిస్తున్నామన్నారు.

రహదారి కాదు.. నరకమార్గం
జె.అన్నవరం-రమణయ్యపేట రోడ్డు దుస్థితి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: కాకినాడ, అల్లూరి సీతారామ రాజు జిల్లాలను కలిపే రమణయ్యపేట- జె.అన్నవరం ర.భ.శాఖ రహదారి అత్యంత దుర్భరంగా మారింది. గతంలో రహదారిపై ఉన్న పెద్ద గుంతలను పూడ్చేందుకు క్వారీ బూడిద వేశారు. మెటల్ కాకుండా, కేవలం బూడిద మాత్రమే వేయడంతో సమస్య జటిలమైంది. వాహనాలు రాకపోకలు సాగించే సమయాల్లో దుమ్ము ఎగసిపడుతోంది. ముందు వాహనం కనిపించని పరిస్థితి. బస్సులు, టిప్పర్లు తదితర వాహనాలు వెళ్లే వేళ ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి అవస్థలు వర్ణనాతీతం. ఎండ కాసే సందర్భాల్లో వచ్చే ధూళితో తాము ఆసుపత్రి బాట పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వర్షం పడితే ఇక అంతే సంగతులు. ఈ సమస్యపై జిల్లా డీడీఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడారు. రహదారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ర.భ.శాఖ ఏఈ సాయి కృష్ణ వెల్లడించారు.

ప్రభావం: రెండు జిల్లాల్లోని ఆరు గ్రామాలు

పొడవు: 13 కిలోమీటర్లు

రాకపోకలు: రోజుకు 700 నుంచి 800 వాహనాలు

నిధులు: ఎన్‌డీబీ నుంచి రూ.12 కోట్లు

సమస్య: గతంలో జరిగిన పనులకు గుత్తేదారుకు బిల్లులు మంజూరు కాలేదు. దీంతో పనులు జరగట్లేదు

రమణయ్యపేట రోడ్డుపై దుమ్ములో వెళ్లాల్సిందే..

చకచకా చెప్పు.. ల్యాప్‌టాప్ పట్టు..

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రిలయన్స్ సంస్థ ధీరూభాయ్ అంబానీ పేరుతో ఏటా క్విజ్ పోటీలు నిర్వహిస్తోంది. ఈ ఏడాదికి షెడ్యూల్ విడుదల చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. బహుమతుల్లో రెండు విభాగాల విద్యార్థులకు సమ ప్రాధాన్యం ఇస్తారు. పోటీలకు దూర ప్రాంతాల నుంచి హాజరయ్యే ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు రవాణా ఖర్చులు సైతం అందజేస్తారు.

అర్హత.. ఎంపిక: 8-10 తరగతులు చదివే వారు అర్హులు. ప్రతి పాఠశాల నుంచి రెండు బృందాలను పోటీలకు అనుమతిస్తారు. ఒక్కో బృందంలో ఇద్దరు విద్యార్థులు ఉంటారు. విజేతలకు ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు, ఇతర ఆకర్షణీయమైన బహుమతులను ఇస్తారు.

నమోదు.. నవంబరు 30లోగా పిల్లలు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఆసక్తి ఉన్న వారు కార్యాలయ పనివేళల్లో (ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు) 0884-357 7222, 63022 23156కు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు.

ఈ అంశాలపై.. సాధారణ అంశాల్లో పరిజ్ఞానం, ప్రపంచ, దేశ చరిత్ర, వర్తమానాంశాలు (జనరల్ నాలెడ్జ్, వరల్డ్ అండ్ ఇండియన్ హిస్టరీ, కరెంట్ అఫైర్స్).

ఏరోజు: డిసెంబర్ 4న కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అవుతుంది.

సద్వినియోగం చేసుకోవాలి..

విద్యార్థుల్లోని తెలివితేటల్ని వెలికితీసేందుకు ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నాం. మెదడుకు పదును పెట్టేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి, పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు వీటిని నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలి.
- పి.సుబ్రహ్మణ్యం, క్విజ్ పోటీల సమన్వయకర్త, కాకినాడ

(c) eenadu

ఆకర్షణీయంలో.. ఆవేదనేలనో!

కాకినాడ అర్బన్ రెండో డివిజన్‌లోని బొందగుంట వీఎస్ లక్ష్మి కళాశాల ప్రాంతంలో రెండు రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది. నగరపాలక తాగునీటి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి సమస్య నెలకొంది. చేసేదిలేక ప్రైవేటుగా నీరు కొనుక్కుని తాగుతున్నారు. స్థానిక జనసేన నాయకులు ఎమ్మెల్యే నానాజీకి తెలుపగా ఆయన నగరపాలిక ద్వారా ట్యాంకర్లతో నీరు పంపుతున్నారు. పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టించారు. ఆకర్షణీయ నగరిలో తాగునీటి తిప్పలేంటని జనం నొచ్చుకుంటున్నారు. ట్యాంకరు నీటికి ఎగబడాల్సివస్తోందని వాపోతున్నారు. - న్యూస్‌టుడే, రమణయ్యపేట

జిల్లాల దారి.. జటిలంగా మారి..

కాకినాడ జిల్లా తుని నుంచి అనకాపల్లి జిల్లా నర్సీపట్నం వెళ్లే దారిపై మండలంలోని డి.పోలవరం శివారులో భారీ గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు పడుతూలేస్తూ ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు కనీస మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ఎంత ధాన్యమైనా కొంటాం

సూచనలిస్తున్న మంత్రి నారాయణ, చిత్రంలో కలెక్టర్ షాన్‌మోహన్, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

కాకినాడ కలెక్టరేట్: ఎంత ధాన్యమైనా కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డీడీఆర్సీ సమావేశంలో నిర్ణయించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వివేకానంద మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఖరీఫ్‌లో 5లక్షలకు పైగా ధాన్యం ఉత్పత్తి లక్ష్యం కాగా, రైతు వినియోగం పోగా మార్కెట్ వచ్చే ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు సేకరించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. 20 మండలాల్లో 269 కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, కలెక్టర్ షాన్ మోహన్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరపుల సత్యప్రభ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొన్నారు.

హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు

కొన్ని ముఖ్యాంశాలు..

పుణ్యక్షేత్రాల్లో భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. ● జల్‌జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తిచేయాలి. ● కాకినాడ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ కింద చేపట్టిన పనుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నవాటిని పూర్తి చేయాలన్నారు. ● కాకినాడ నగరపాలక సంస్థలో ఆరు గ్రామాల విలీన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ● ఏలేశ్వరం-జడ్డంగి అన్నవరం, రాజుపాలెం-రామవరం రహదారులకు అత్యవసరంగా మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ● అప్పుల భారంతో ఉన్న డీసీసీబీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు షేర్ క్యాపిటల్ సహకారం అందించాలని కోరారు. ● నగరాలు, పట్టణాల్లో చెత్త తొలగింపుపై మంత్రి సమీక్షించారు. ● పీఎం సూర్యఘర్ అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినందుకు మంత్రి ప్రశంసించారు. ● ఇరిగేషన్ పనులకు రూ.18 కోట్లు, గోదావరి కాలువలపై 11 స్నానఘట్టాలకు రూ.55లక్షలు, ఉప్పాడ-కోనపాపపేట వద్ద సముద్ర తీర కోత నివారణకు రూ.16కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ తెలిపారు.

వంతెన నిర్మాణానికి సాయం

సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా రూ.7 లక్షల వితరణ

కోటనందూరు, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కోటనందూరు మండలం బొద్దవరం గ్రామ పరిధిలోని వంతెన నిర్మాణానికి రైతులకు సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా రూ.ఏడు లక్షల చెక్కును ఫౌండేషన్ ఛైర్మన్ టి.హరీష్ మంగళవారం అందజేశారు. తాండవ నదిపై స్థానిక రైతులు చేపట్టిన వంతెన నిర్మాణ పనులు నిధుల కొరతతో నిలిచిపోవడంతో మాజీ మంత్రి యనమల సూచన మేరకు ఎంపీ సానా సతీష్ తన ఫౌండేషన్ ద్వారా నిధులను సమకూర్చారు. దీంతో తమ ఉత్పత్తులను ఏ ఇబ్బంది లేకుండా తెచ్చుకునే అవకాశం కలిగిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తోట నవీన్, అరిగేల శ్రీనివాస్, చింతపూడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

బొద్దవరం రైతులకు చెక్కు అందిస్తున్న సానా సతీష్ ఫౌండేషన్ ఛైర్మన్ హరీష్, తెదేపా నాయకులు

ఐక్యతతో పనిచేసి పార్టీకి మంచిపేరు తేవాలి

మంత్రి నారాయణ

కాకినాడ నగరం: ఐక్యతతో పనిచేసి తెదేపాకు మంచి పేరు తేవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఆయన కాకినాడలోని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ నివాసానికి వెళ్లారు. ఆయనకు వర్మతో పాటు జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ వారితో పార్టీ పరమైన అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, సంస్థల గురించి ప్రజలకు వివరించాలన్నారు. వైకాపా సాగిస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణను వర్మ సత్కరించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాజాసూరిబాబురాజు పాల్గొన్నారు.

మంత్రి నారాయణను సత్కరిస్తున్న వర్మ, చిత్రంలో జిల్లా ఎమ్మెల్యేలు నెహ్రూ, కొండబాబు, తదితరులు

రైతేరాజు

వరి కోతలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కొత్తపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవీ రామారావు వివరించారు. గాలులకు పడిపోకుండా ఉన్న చేలో కంకి పూర్తిగా ఎండే వరకు పొలానికి నీరు పెట్టకూడదు. 80 శాతం గింజలు గోధుమ రంగులోకి మారుతుంటే నీరు పారించడం ఆపేయాలి. పూర్తిగా ఎండిపోయిన తర్వాత కోస్తే గింజ పొలంలోనే రాలిపోయే అవకాశం ఉంటుంది. మరో పది రోజుల్లో కోతకు వస్తుందనుకుంటే ముందు నుంచే పొలాన్ని ఆరనివ్వాలి. దీంతో గింజ గట్టిపడి కోత సమయంలో రాలకుండా ఉంటుంది. మరీ పచ్చిగింజను కోస్తే నూక ఎక్కువవుతుంది. ఫలితంగా నాణ్యత తగ్గుతుంది. నూర్పిడి చేసిన తర్వాత ఐదారు రోజుల పాటు ఎండలో ఆరబోయాలి. రెండు, మూడు సార్లు తిరగబోసి ఆరబెడుతుండాలి. దీంతో ధాన్యం ఆరిపోయి తేమ తగ్గుతుంది. మట్టిపెళ్లలు ఉన్నా తొలగించే వీలుంటుంది. కోత మిషన్‌తో కోసినప్పటికీ తాలు, మట్టిపెళ్లలు లేకుండా చర్యలు తీసుకోవాలి. ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి. ఒక్కసారిగా వర్షం కురిసినా ధాన్యం తడవకుండా కాపాడుకోవచ్చు.

ఆత్రేయపురంలో కోతకు వచ్చిన చేను

తెలుసుకుందాం..

నిమ్మలో ఆకుముడత, వేరుకుళ్లు నివారణ ఇలా..

మీ కోసం

నల్లజర్ల, న్యూస్‌టుడే: నిమ్మలో ఆకుముడత, వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాల సీనియర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. ఆకుముడత పురుగు లేత ఆకులను ఎక్కువగాను, ముదురు ఆకులను అరుదుగాను ఆశిస్తుంది. అజాడిరక్టిన్(వేపనూనె) 10 వేల పీపీఎం లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఉద్ధృతి తీవ్రంగా ఉంటే లీటరు నీటిలో ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ కలిపి చల్లుకోవాలి. వేరుకుళ్లు తెగులు ఆశిస్తే పోషకాలు, నీరు సక్రమంగా అందక చెట్టు ఎండిపోతుంది. నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా కార్బండిజమ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి చెట్టంతా తడిచేలా వేయాలి.

రుచిలో చేదు.. లాభాల్లో తీపి

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మలికిపురం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలంలోని కేశనపల్లి తీర గ్రామంలో ఇసుక నేలల్లో కాకర పంట సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు రైతు దొమ్మేటి శ్రీనివాస్. గ్రామంలో అరెకరా పొలాన్ని కౌలుకు తీసుకుని అందులో సాగు ప్రారంభించారు. బీర, వంగ, బెండ తదితరాలతో పాటు అంతర పంటగా కాకర వేశారు.

కేశనపల్లిలో కాకర పాదులు

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

విజయనగరం నుంచి ఈస్ట్‌వెస్ట్ రకానికి చెందిన విత్తనాలు(పొట్టి రకం) తెప్పించి నాటారు. ట్రైకోడెర్మాతో శుద్ధి చేసిన విత్తనాలను నాటడానికి ముందు పశువుల పెంట, బలవర్ధక ఎరువును వాడారు. బిందు సేద్యం విధానంలో పాదులకు నీరందిస్తున్నారు. విత్తనాలు నాటిన తర్వాత 50 రోజులకు కాయలు కోతకొచ్చాయి. అరెకరా పాదుల నుంచి కోత కోసిన ప్రతిసారి 60 నుంచి 70 కేజీల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 20 కోతలు తెగాయని, మరో పది కోతల వరకు కాయలు కోసే అవకాశం ఉన్నట్లు రైతు చెబుతున్నారు.

దొమ్మేటి శ్రీనివాస్, రైతు

మంచి ఆదాయం

అరెకరాలో కాకర సాగుకు అన్నీ కలిపి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు శ్రీనివాస్ చెప్పారు. ఇక్కడ పండిన కాయలకు రాజోలు, మలికిపురం తదితర కూరగాయల మార్కెట్లలో కిలో రూ.30-35 వరకు గిట్టుబాటు వస్తుండగా తోట దగ్గరికి వచ్చిన వినియోగదారులకు రూ.40 వరకు విక్రయిస్తున్నానన్నారు. రెండు నెలల్లో ఖర్చులన్నీ పోను రూ.50 వేల నుంచి రూ.60 వేల ఆదాయం లభిస్తోందని చెబుతున్నారు. కాకర సాగు చేయడానికి అన్ని కాలాలూ అనుకూలమే అన్నారు.

ఉద్యాన పంటలను కాపాడుకుందాం

ప్రశ్న సమాధానం

అంబాజీపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వీచిన బలమైన గాలులు, వర్షానికి దెబ్బతిన్న ఉద్యాన పంటలను కాపాడుకోవడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎ.కిరీటి సూచించారు. కొబ్బరి, అరటి, పోక, కోకో, కంద, చామ, పసుపుతో పాటు కూరగాయల పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

ఎ.కిరీటి

? కొబ్బరి తోటలో అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలు తెలపండి. - డి.అశోక్‌కుమార్, అంబాజీపేట

✔ ముందుగా నిల్వనీరు బయటకు పంపాలి. మొవ్వుకుళ్లు సోకిన చెట్టు మొవ్వు, దానిపక్కన కుళ్లిన భాగం తీసేసి నిప్పుపెట్టాలి. గిడసబారిన చెట్ల మొవ్వులోని పీచు కోసేసి ఆకులు సులభంగా బయటకు వచ్చేలా వదులు చేయాలి. కాయకుళ్లు సోకిన గెలలను తొలగించి ఇతర గెలలు, మొవ్వు భాగం తడిచేలా కాపర్‌ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. తెగులు సోకిన చెట్లు తీసేసి కాల్చివేయాలి.

? కూరగాయల పంటల్లో ఏం చర్యలు తీసుకోవాలి. - పి.సత్యనారాయణ, వాకలగరువు

✔ వర్షాలు తగ్గిన తరువాత నేల ఆరేలా చూసి 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి సూక్ష్మపోషకాలను కూడా పిచికారీ చేసుకోవాలి. ఆకులను తినే పొగాకు లద్దెపురుగు నివారణకు విషపు ఎరలను ఉపయోగించాలి. మిరప, టమాటా, చిక్కుడు, ఆకుకూరల్లో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బండిజం ఒక గ్రాము లీటరు నీటికి లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ ఛైర్మన్‌గా నియామకం

ప్రత్తిపాడు: ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు (ఏపీకేవీఐబీ) వైస్ ఛైర్మన్‌గా ప్రత్తిపాడుకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు **కొమ్ముల తిరుపతికుమార్** నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఆర్పీ సిసోడియా నుంచి ఉత్తర్వులొచ్చాయి. కన్నబాబు 1994లో తెదేపాలో చేరారు. గతంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఏఎంసీ ఛైర్మన్‌గా పనిచేశారు.

ఏపీసీఎస్ఏ జిల్లా అధ్యక్షుడిగా దుర్గాప్రసాద్

నూతన కార్యవర్గ ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్(ఏపీసీఎస్ఏ) కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా ఎన్వీఎస్ఎస్ఆర్కే దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. మంగళవారం కాకినాడలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీసీఎస్ఏ జిల్లా అధ్యక్షుడిగా దుర్గాప్రసాద్, కార్యదర్శిగా కె.ప్రతాప్‌కుమార్, కోశాధికారిగా ఎస్.రవికుమార్, సహ అధ్యక్షుడిగా డి.బాపిరాజు, ఉపాధ్యక్షుడిగా జీఎన్వీ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా పి.ఉమాశంకర్, సీహెచ్.స్వరూపరాణి, క్యాడర్ కార్యదర్శులుగా ఎస్కే అన్సర్‌వల్లీ, ఎం.సుధీర్‌కుమార్ ఎన్నికయ్యారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

గాంధీనగర్, కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి ఆర్‌సీహెచ్ వెంకటరావు మంగళవారం తెలిపారు. వారోత్సవాలను కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభలు నిర్వహిస్తారన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక బృందం

ఏలూరు రేంజి ఐజీ అశోక్‌కుమార్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి సబ్ డివిజన్ పరిధిలోనూ ఎస్సై నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఎస్పీలకు సూచించినట్లు ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని హైవేపై భద్రతపై ఎస్పీలు దృష్టిసారించాలని సూచించినట్లు ఐజీ తెలిపారు. సబ్ డివిజన్‌కు ఒక ఎస్సైతో కూడిన బృందం రాత్రివేళల్లో హైవేపై ముఖ్యమైన ప్రదేశాల్లో తనిఖీలు చేస్తారన్నారు. కార్లు, బస్సుల్లో అత్యవసర ద్వారాలు పనిచేస్తున్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తారన్నారు. ఇటీవల ఎస్పీ బిందుమాధవ్ నేతృత్వంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు తరలించే 300 కిలోల గంజాయిని పట్టుకున్నారన్నారు.

ప్రత్తిపాడు స్టేషన్ మాట్లాడుతున్న ఐజీ, ఎస్పీ

పాఠశాలలో ఒకరికి భద్రతపై శిక్షణ

మహిళాభద్రతకు శక్తి బృందాలు పనిచేస్తున్నా బడిలో ఒక ఉపాధ్యాయురాలికి బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలపై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు దిశానిర్దేశం చేయాలని ఎస్పీకి సూచించారు. డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐ సూర్యఅప్పారావు, ఎస్సైలు ఐజీకి స్వాగతం పలికారు. సిబ్బంది గౌరవవందనం చేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్‌క్యాష్ ✆9493338823

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

కాట్రావులపల్లి—తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం—జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, దేవాలయం వీధిలో అమృతా జ్యూయలరీ పక్కన, CMR జ్యూయలరీ మాల్ ఎదురుగా 330 చ॥గ॥ల ప్లాట్ 6 అడుగుల దారితో అమ్మకమునకు కలదు. సంప్ర: 99495 07969.

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD road; Contact: 9391711101

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి — తుమ్మలవ, జయరాం థియేటర్ పక్కన ఖాళీ స్థలం అమ్మకానికి. ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి ఫోన్: 9848419062.

TO LET

COMMERCIAL

హాస్పిటల్/ కమర్షియల్‌కు Rjy, దానవాయిపేట, మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లా ప్రక్కన, వకుళ చిల్డ్రన్స్ హాస్పిటల్ క్యాంపస్, II ఫ్లోర్, 3500 sft, BED Liftతో అద్దెకు కలదు. సెల్: 98481 83919.

JOBS

Wanted Collection Field Executives for Bank. Experience and Freshers can WhatsApp your details 7207502157.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో + వ + జీతం: 16- 18K ✆ 97052 97788, 9515108830.

శాఖాహార(వెజిటేరియన్) వంటలు చేయుటకు కాకినాడలో ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం॥ల లోపు స్త్రీ కావలెను. Contact Cell: 99853 57819.

MARKETING/ SALES

ప్రముఖ MNC లో మేనేజర్‌గా పనిచేయుటకు డిగ్రీ బైక్ కలిగిన వారు సంప్రదించండి. +9191218 56488 రాజమండ్రి.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నేడు పురపాలిక ఛైర్‌పర్సన్‌పై 'అవిశ్వాస' ఓటింగ్

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పురపాలిక ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణపై అవిశ్వాస తీర్మాన సమావేశం బుధవారం నిర్వహిస్తున్నామని కమిషనర్ శ్రీవిద్య మంగళవారం విలేకరులకు వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ అక్టోబరు 13న సామర్లకోట పురపాలిక కౌన్సిలర్లు 23 మంది ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారన్నారు. దాంతో ఈ నెల 12న పురపాలిక కార్యాలయంలో కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ప్రత్యేకాధికారిగా అవిశ్వాస తీర్మానంపై సభ్యుల ఓటింగ్ నిర్వహిస్తామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	109-00
రిటైల్ లైవ్	134-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

మద్యం మత్తులో కత్తులతో హల్‌చల్

సాంబమూర్తినగర(కాకినాడ), మసీదుసెంటర్: కాకినాడ డెయిరీఫారం కూడలి సమీపంలో మంగళవారం రాత్రి ఇద్దరు యువకులు మద్యం మత్తులో కత్తులతో హల్‌చల్ చేశారు. అక్కడున్న దుకాణ యజమానులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. డెయిరీఫారం కూడలి సమీపంలోని ఓ దుకాణం వద్ద మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు అక్కడే ఉన్న మరొక యువకుడిపై కత్తితో దాడి చేశాడు. 'మా వాడినే చంపేస్తావా.. నిన్నే చంపేస్తాను' అంటూ కత్తితో తొడ భాగాన రెండుసార్లు దాడి చేయడంతో ఆ యువకుడు కిందకు పడిపోయాడు. అంతలో మరొకరు వచ్చి కిందపడిన వ్యక్తిపై దాడి చేయడానికి ప్రయత్నించాడు. ఆ తర్వాత ఎవరికి వారు వెళ్లిపోయారు. బాధిత వ్యక్తికి తొడ భాగంలో గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు ముందు మద్యం మత్తులో నలుగురు యువకులు గొడవ పడినట్లు సమాచారం. దీనిపై పోర్టు పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. దాడి వీడియో తమ దృష్టికి వచ్చిందని, మూడో పట్టణ పోలీసులకు, జీజీహెచ్ పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు.

న్యాయం చేయాలని ఆందోళన

సాంబమూర్తినగర్(కాకినాడ): సాంబమూర్తినగర్‌లో ఓ కళాశాల బస్సును తప్పించబోయి, దాని కిందపడి అదే కళాశాలలో చదువుతున్న కంబాల యువన్(17) మృతిచెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మృతుడి బంధువులు మంగళవారం ఉదయం కళాశాల వద్ద ఆందోళనకు దిగారు. ప్రధాన రహదారిలో మూడు గంటలకు పైగా బైఠాయించి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. యువకులు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రజా సంఘాల నాయకులు, స్థానిక పెద్దలు, రెండో పట్టణ సీఐ తదితరులు యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఎట్టకేలకు బీమాతో పాటు రూ.13 లక్షల పరిహారం ఇచ్చేందుకు కళాశాల యాజమాన్యం అంగీకరించడంతో ఆందోళన విరమించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గంగా సూరిబాబు, పి.సత్యం మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల బస్సులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కళాశాలలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య వాగ్వాదం

పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట

చర్చలు జరుగుతున్న సమయంలో ఆందోళనకారులు, కొంతమంది యువకులు లోపలకు వచ్చేందుకు ప్రయత్నించారు. పోలీసులు, ఆందోళన కారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అరుపులు, కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. స్థానిక నాయకులు నచ్చజెప్పడంతో యువకులు వెనక్కి తగ్గారు.

తాళ్లూరు మఠంలో 'జజర' చిత్రీకరణ

గండేపల్లి: తాళ్లూరు మఠంలో మంగళవారం జజర సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ.. కన్నడ హీరో చందు, హీరోయిన్ సునీతలతో డైరెక్టర్ ప్రభు సినిమా తీస్తున్నారన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 40 రోజుల పాటు షూటింగ్ ఉంటుందన్నారు. చిత్రంలో వరదరాజు, బాహుబలి ప్రభాకర్, నాగమహేష్, జెమిని సురేష్, జబర్దస్త్ అప్పారావు నవీన్, అశోక్, సత్తిబాబు పాల్గొంటున్నారు.

అనుమతి లేకుండా బయటకు వెళ్లొద్దని ఉత్తర్వులు

కాకినాడ కలెక్టరేట్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కాకినాడ జిల్లా రిజిస్ట్రారుగా పనిచేస్తున్న కె.ఆనందరావును అవినీతి నిరోధకశాఖ అధికారులు ఈ ఏడాది మార్చి 28న అరెస్టు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆయన బయటకు వెళ్లొద్దని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ శాఖ కాకినాడ ప్రధాన కార్యాలయం అనుమతి లేకుండా ఆయన బయటకు వెళ్లవద్దని మరోసారి మే 14న ఆదేశాలు జారీచేశారు. అప్పటి నుంచి ఆయనపై సస్పెన్షన్ కొనసాగుతుందన్నారు. కేసు పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందన్నారు. ఈ సమయంలో కాకినాడ దాటి వెళ్లకూడదని ఆదేశించారు.

రైల్వేస్టేషన్‌లో తనిఖీ.. గంజాయి స్వాధీనం

సామర్లకోట: సామర్లకోట రైల్వేస్టేషన్‌లో మంగళవారం తనిఖీల్లో 5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఆర్పీఎఫ్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రెండో నంబరు ప్లాట్‌ఫాంపై అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని బ్యాగును పరిశీలించగా రూ.25 వేల విలువచేసే 5 కేజీల గంజాయి దొరికిందన్నారు. అతను ఝార్ఖండ్‌కు చెందిన బిబ్లుకుమార్ యాదవ్(26)గా తేలిందన్నారు. జీఆర్పీ ఎస్సై వాసు కేసు నమోదు చేసి, అతన్ని బుధవారం కోర్టులో హాజరుపరుస్తారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కాకినాడ

13న పేపర్‌మిల్లులో ఎంపికలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఏపీ పేపర్‌మిల్‌లో అప్రెంటీస్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎంవీజీ.వర్మ తెలిపారు. ఫిట్టర్, డ్రాఫ్ట్‌మన్ సివిల్, వెల్డర్, టర్నర్ ట్రేడుల్లో ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈనెల 13న బొమ్మూరు ప్రభుత్వ ఐటీఐలో రాత పరీక్ష, ముఖాముఖి జరుగుతాయన్నారు. ఐటీఐ ఉత్తీర్ణులై, రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు, జెరాక్స్ కాపీలతో బొమ్మూరులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు హాజరు కావాలన్నారు.

జీతాలు పెంచాలని ధర్నా

మసీదు సెంటర్ (కాకినాడ): జీజీహెచ్‌లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో జీజీహెచ్ వద్ద రెండోరోజు ధర్నా చేశారు. యూనియన్ అధ్యక్షుడు కేవీ రామయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా తోకల ప్రసాద్ హాజరై మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, రాజేంద్రరావు, నాయుడు అప్పారావు, డేగల మధు, దుర్గామణి, అప్పన్న, శ్రీనివాస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ షాన్‌మోహన్, తదితరులు

సాంబమూర్తినగర్, కాకినాడ కలెక్టరేట్: భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని ప్రజాప్రతినిధులు, అధికారులు కొనియాడారు. స్థానిక యాంకరేజ్ పోర్టు వద్ద ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ, కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఆజాద్ జయంతిని నిర్వహించారు. జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఎం.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

కాబోయే అమ్మకు.. ఆర్థిక భరోసా

పీఎంఎంవీవై పథకం కింద రూ.1.53 కోట్ల లబ్ధి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: గర్భిణుల పురిటి ఖర్చులు, పోషణకు ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన(పీఎంఎంవీవై) పథకం అండగా నిలుస్తోంది. అర్హులైన లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేసుకుంటే వీరికి ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. మొదటి కాన్పులో రూ.5 వేలు, రెండు కాన్పులో ఆడబిడ్డ అయితే రూ.6 వేలు అందిస్తారు. ఆర్థిక చేయూతతోపాటు వీరికి పోషకాహారం, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధి అందనున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాలకు బదలాయింపు..

గతంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలయ్యేది. ఇటీవల ఈ బాధ్యతలను అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించారు. ప్రతి కేంద్రంలో గర్భిణుల పేర్లు నమోదు చేస్తారు. కార్యకర్త లాగిన్ నుంచి పర్యవేక్షకురాలికి పంపిస్తారు. అక్కడ అవసరమైన మార్పులు చేసి ప్రాజెక్టు అధికారిణికి చేరవేస్తారు. గర్భిణులు, బాలింతలకు పీఎంఎంవీవై వర్తిస్తుంది. గతంలో రూ.5 వేల ఆర్థిక సాయాన్ని మూడు విడతలుగా పంపిణీ చేసేవారు.

గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేస్తున్న సిబ్బంది

ఇకపై రెండు విడతలుగా ఇస్తారు. గర్భం దాల్చిన వెంటనే పేరు నమోదు చేసుకుంటే రూ.3 వేలు, ప్రసవం అనంతరం మూడు టీకాలు వేసుకున్న తర్వాత మిగతా రూ.2 వేలు ఇస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే మూడు టీకాలు వేసుకున్న అనంతరం ఒకేసారి రూ.6 వేలను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఇంతవరకు ఈ పథకం కాకినాడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో 1.53 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు అర్బన్ సీడీపీవో జ్యోతి తెలిపారు.

అర్బన్ పరిధిలో వివరాలు ఇలా..

ప్రాజెక్టులో సెక్టార్లు	09
కేంద్రాలు	253
గర్భిణులు	10,916
బాలింతలు	10,085
నమోదైనవారు	4,304
పీఎంఎంవీవై కింద లబ్ధి పొందిన వారి సంఖ్య	3769
రూ.3వేలు చొప్పున మొదటి సహాయం పొందిన వారు	2772
చేకూరిన లబ్ధి	రూ.83.16 లక్షలు
మొదటి బిడ్డకు రెండో విడత రూ.2 వేలు చొప్పున సాయం పొందిన వారు	726
చేకూరిన లబ్ధి	14.52 లక్షలు
రెండో బిడ్డకు రూ.6 వేలు చొప్పున సాయం పొందిన వారు	927
చేకూరిన లబ్ధి	రూ.55.62 లక్షలు

దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం

కాకినాడ నగరం: దివ్యాంగ పిల్లల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు (ఆర్జేడీ) జి.నాగమణి అన్నారు. పగోడ నగరపాలక సంస్థ పాఠశాలలో మంగళవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేకవసరాలు గల పిల్లలకు వైకల్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని సమగ్ర శిక్ష ఏపీసీ పి.వేణుగోపాలరావుతో కలిసి నాగమణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక వైకల్యం గల పిల్లలను సాధారణ స్థితికి తెచ్చేందుకు భవిత కేంద్రాల్లో ఫిజియో, స్పీచ్ థెరపీల ద్వారా శిక్షణ ఇస్తున్నారన్నారు. పిల్లలకు, వారితో వచ్చే వారికి రవాణా ఛార్జీలు ఇస్తున్నామన్నారు. ఏపీసీ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఏటా పరీక్షలు నిర్వహించి, ఉచితంగా ఉపకరణాలు అందజేస్తున్నామన్నారు. సహిత విద్య సమన్వయకర్త పి.గిరిప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ అర్బన్, గ్రామీణం, కరప, కాజులూరు, పెదపూడి, తాళ్లరేవు మండలాల నుంచి 400 మంది పిల్లలను పరీక్షలకు తీసుకొచ్చారన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పాల్గొన్నారు.

సామాజిక సేవ అందరి బాధ్యత

శేఖర్‌కు అభినందనలు తెలుపుతున్న సభ్యులు, నాయకులు

కాకినాడ నగరం: గత మూడేళ్లుగా నారా లోకేశ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎంపీని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు మర్యాదపూర్వకంగా కలిశారు. ఫౌండేషన్ ద్వారా 1,253 రోజులుగా పేదలకు ఉచిత అన్నదానం చేస్తున్నట్లు ఎంపీకి వివరించారు. పేద మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు వంటి సేవలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రశంసించారు. సంస్థ సభ్యులు కాకాడ వెంకటేష్, ఆటో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ల ఆధునికీకరణకు కృషి

గాంధీనగర్: కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని రైతుబజార్లను ఆధునికీకరించడంతో పాటు కొత్తవి ఏర్పాటుకు కృషి చేస్తానని కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బచ్చు శేఖర్ పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ కాలనీలోని కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బచ్చు శేఖర్ ఛైర్మన్, కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. బచ్చు శేఖర్ మాట్లాడుతూ తన ఎంపికకు కృషి చేసిన ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను ఎమ్మెల్యే వనమాడి అభినందించారు.

కూటమి పాలనలో తగిన ప్రాధాన్యం

సాయిబాబును సత్కరిస్తున్న ఎమ్మెల్యే, యాదవ నాయకులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో యాదవులకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాష్ట్ర లేబర్ బోర్డు డైరెక్టరుగా యాదవ సామాజిక వర్గానికి చెందిన గదుల సాయిబాబాకు అవకాశం కల్పించడంపై జాతీయ యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మన్నె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేను కలిశారు. ఆయన సాయిబాబాను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా, నగరానికి చెందిన యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

లారీ దగ్ధం

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఓ లారీలో మంటలు చెలరేగిన ఘటన మంగళవారం రాత్రి కాకినాడ ప్రతాప్‌నగర్ ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. ప్రకటనల హోర్డింగ్‌లకు సంబంధించిన హైడ్రాలిక్ పరికరాలు, ఇనుప సామగ్రితో వస్తున్న లారీని పక్కన పార్క్ చేసి డ్రైవర్, క్లీనర్ కిందకు దిగారు. ఆ సమయంలో షార్ట్‌సర్క్యూట్ అయ్యి లారీలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సాలిపేట అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కష్టపడే ఉద్యోగులకు తగిన గుర్తింపు

అవార్డులు అందుకున్న సిబ్బందితో ఏపీ మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కష్టపడే ఉద్యోగులకు సంస్థలో తగిన గుర్తింపు లభిస్తుందని కాకినాడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంఏవీ మనోహర్ అన్నారు. ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ మంగళవారం డిపో గ్యారేజీలో ఏపీ మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఉత్తమ ఆక్యుపెన్సీ రేషియో ద్వారా అధిక ఆదాయం సాధించిన కండక్టర్లు, అత్యధిక కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లకు, ఉత్తమ పనితీరు ప్రదర్శించిన మెకానిక్‌లు మొత్తం 10 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలు, నగదు అవార్డులను అందజేశారు. ఈ సభలో అసిస్టెంట్ మేనేజర్ టి.బాలకృష్ణ, గ్యారేజ్ ఇన్‌ఛార్జి ఎంవీ రమణ, సీఐటీయూ సీహెచ్.వెంకటరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే నెలలో టిడ్కో గృహాల అప్పగింత

కాకినాడ కలెక్టరేట్: నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలను పూర్తి చేసి, వచ్చేనెల్లో అందజేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక మంత్రి పి.నారాయణ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డీడీఆర్‌సీ సమావేశంలో అధికారులతో ఆయన టిడ్కో గృహాలపై సమీక్షించారు. నిర్మాణం దాదాపు పూర్తి కావస్తుండగా, మిగతా పనులు త్వరగా ముగించి, లబ్ధిదారులకు అందజేయాలన్నారు. జిల్లాలో ఇళ్ల స్థలాలు పొందిన వారు ఇళ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. స్థలాల సేకరణకు కసరత్తు మొదలుపెట్టాలని తెలిపారు.

ఉర్దూ ఉపాధ్యాయులకు అవార్డులు

కాకినాడ నగరం: మైనారిటీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరానికి చెందిన ఇద్దరు ఉర్దూ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసింది. సాంబమూర్తినగర్ ఉర్దూ పాఠశాలకు చెందిన సయ్యద్, రామకృష్ణారావుపేట నగరపాలక సంస్థ ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు చెందిన సయ్యద్ నుదుర్ అలీఖాన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరికి రూ.10వేలు నగదు ప్రోత్సాహకంతోపాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు.

బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్: బ్రాహ్మణ సేవా సంఘం కాకినాడ నూతన కార్యవర్గాన్ని మంగళవారం అశోక్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడు చింతలపూడి చిట్టి సత్తిరాజు ఆధ్వర్యంలో సంఘాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా అజ్జరపు సత్యనారాయణమూర్తి, అధ్యక్షుడిగా సీసీఎస్.రాజు, ఉపాధ్యక్షుడిగా రాయవరపు ప్రభాకరరావు, భమిడి శివమూర్తి, కార్యదర్శిగా చావలి వెంకట రామనాథం, కోశాధికారిగా బాలాంత్రపు రామకృష్ణ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయత్రీ వాణి మాస పత్రిక పునఃముద్రణ, వేదస్వస్తి, బ్రాహ్మణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. దంటు భాస్కర్, శ్రీరామ్ భగవతి, జీవీ.కృష్ణప్రకాష్, అయ్యగారి వెంకటేష్ తదితరులు పర్యవేక్షించారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలకు పూర్తి సహకారం: ఎంపీ

మసీదుసెంటర్: నగరంలో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఎంపీని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి(అడ్మిన్) పి.సుధారాణి, కాకినాడ డివిజన్ ఎస్‌జీఎఫ్ కోఆర్డినేటర్ లంకా జార్జి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. వారు మాట్లాడుతూ కాకినాడలో స్క్వాష్, జూడో, అండర్-17 బాలురు ఖోఖో, అండర్-14, 17, 19 బాలబాలికలకు జిమ్నాస్టిక్స్, అండర్-11, 14, 17, 19 బాలబాలికలకు స్కేటింగ్, అండర్-19 బాలబాలికలకు హాకీ తదితర 6 రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే స్క్వాష్, జూడో పోటీలు పూర్తయ్యాయని, మిగిలిన నాలుగు వచ్చేనెల 10 లోగా పూర్తిచేస్తామన్నారు.

హాయిగా ఆడుకోవచ్చు..

ఈనాడు కథనానికి స్పందన

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: శాంతినగర్ సంజీవరావునగర్ ఉన్న మూడు చిన్నపాటి నగరపాలక ఉద్యానాలు అధ్వానస్థితిలో దర్శనమిస్తున్నాయి. ఇటీవల ఉద్యానంలో ఉన్న పెద్ద చెట్లు నేలకొరగడంతో కొమ్మలు నరికి అలాగే వదిలేశారు. ఇంతవరకు వాటిని తొలగించలేదు. దాంతో సందర్శకులు రావడం మానేశారు. దీనిపై ఈనెల 11వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి నగరపాలక అధికారులు స్పందించారు. ఉద్యానంలో చెట్ల కొమ్మలను తొలగింపజేసి శుభ్రం చేయించారు. ఆటలకు అనువుగా తీర్చిదిద్దారు.

ప్రమాదకరంగా నడకదారి..

నగరంలోని పలు ప్రధాన రహదారుల పక్కన ఉన్న నడకదారులు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. శాంతినగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న కాలిబాట ప్రమాదకరంగా ఉంది. కాలువలపై స్లాబురాయి లేక నడిచేందుకు వీలు లేకుండా ఉంది. కొంత కాలంగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

రోడ్డుపై వ్యర్థాలు..

శాంతినగర్ ప్రధాన రహదారి పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా ఉంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. వాహనదారుల కళ్లలో దుమ్ముధూళి పడుతోందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

పూడిక తొలగింపు

స్పందనకు వందనం

సురేష్‌నగర్‌లోని ఓవీధిలో రహదారి పక్కన ప్రధాన కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువ అధ్వానంగా మారింది. మురుగు పారే వీలులేకుండా ఉందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై 'ఈనాడు'లో 'పూడిక ఇలా.. మురుగు కదిలేదెలా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

కుక్కల బెడద నివారణకు చర్యలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. మంగళవారం ఎన్టీఆర్ నగర్ సమీపంలోని కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ (ఏబీసీ) కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి పరిస్థితులపై వాకబు చేశారు.

అమ్మాయి మాట్లాడట్లేదని యువకుడి ఆత్మహత్య

మసీదుసెంటర్: ప్రేమికురాలు మాట్లాడట్లేదని మనస్తాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడలోని నరసింహారోడ్డు, తారకరామనగర్‌కు చెందిన దండుప్రోలు రాజు(21) ఓ ఆహార సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవడంతో నానమ్మ దగ్గరే ఉంటున్నారు. కొంతకాలంగా రాజమహేంద్రవరానికి చెందిన ఓ యువతిని ప్రేమించారు. ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో 15 రోజులుగా మాట్లాడుకోవట్లేదు. జీవితంపై విరక్తి చెందిన రాజు గతనెల 26న ఎలుకలమందు తాగడంతో జీజీహెచ్‌కు తరలించారు. ఆరోగ్యం బాగైన తర్వాత పనులకు వెళ్లేవాడు. ఈనెల 10న ఇంట్లో అందరూ గుడికి వెళ్లగా ఎవరూ లేని సమయంలో ఇంటి దూలానికి చీరతో ఉరేసుకున్నారు. మృతుడి బంధువు స్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

మదర్సాలో ముగ్గురు బాలికలు అదృశ్యం

పెడన: కృష్ణాజిల్లా పెడనలోని మదర్సాలో ముగ్గురు బాలికలు అదృశ్యమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచి బాలికలు కనిపించడం లేదని ప్రిన్సిపల్ అహ్మద్ షబీర్ మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ విచారణ చేపట్టారు. బంటుమిల్లి, విజయవాడ, కాకినాడల నుంచి ముగ్గురు బాలికలు జూన్‌లో మదర్సాకు వృత్తి విద్యాకోర్సులు నేర్చుకునేందుకు వచ్చారు. ఇక్కడ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు స్కూలు విడిచే సమయంలో డేస్కాలర్లతో బయటకు వెళ్లి, తిరిగి రాలేదు. మంగళవారానికి కూడా ఇళ్లకు వెళ్లకపోవడంతో పోలీసులకు ప్రిన్సిపల్ ఫిర్యాదు చేశారు. కాకినాడకు చెందిన బాలిక వద్ద చరవాణి ఉన్నట్లు గుర్తించి, ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా యానాం మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని కాకినాడ మూడో పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సాంబమూర్తినగర్‌కు చెందిన సీహెచ్.డి.ప్రసాద్ అనే వ్యక్తి స్థానిక కల్పనా వంతెన కింద రైల్వే ట్రాక్ వద్ద మద్యాన్ని విక్రయిస్తున్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద రూ.6,300 విలువైన 750 ఎంఎల్ సీసాలు 14 స్వాధీనం చేసుకున్నారు.

కార్యక్రమం ప్రారంభిస్తున్న అతిథులు, బ్యాంకు అధికారులు

యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

గాంధీనగర్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను మంగళవారం రాత్రి నాగమల్లితోట జంక్షన్ వద్ద గల ద్వారంపూడి భాస్కరరెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూకే వీసీ సీఎస్‌ఆర్‌కే.ప్రసాద్, ఇతర ప్రముఖులు, బ్యాంకు అధికారులు కార్యక్రమం ప్రారంభించారు. బ్యాంకు ప్రాంతీయ హెడ్ బీజీఆర్ నాయుడు మాట్లాడుతూ యూబీఐ ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా పథకాలు, ప్రయోజనాలు అందిస్తోందన్నారు. నూతనంగా పథకాల గురించి తెలియజేశారు. వీసీ ప్రసాద్ బ్యాంకు సేవలను కొనియాడారు. డిప్యూటీ రీజనల్ హెడ్‌లు వి.కృష్ణమాచారి, సునీత మాట్లాడుతూ బ్యాంకు మరింత అభివృద్ధి చెందాలన్నారు. జేఎన్‌వి.శ్రీనివాసు, ఆకుల సాంబశివరావు, పి.చంద్రశేఖర్, ఏ.శ్రీనివాసు, దుర్గాప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

'వందేమాతరం' దేశభక్తికి చిహ్నం

గాంధీనగర్, న్యూస్‌టుడే: వందేమాతరం భారతీయ దేశభక్తికి శాశ్వత చిహ్నామని సామాజికవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కృష్ణగోపాల్ లునానీ పేర్కొన్నారు. మంగళవారం గాంధీనగర్ పార్కులో గాంధీ పార్క్ ఫిట్‌నెస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసు అధ్యక్షతన వందేమాతరం 150 సంవత్సరాల సంబరాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట తెదేపా పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు చేతులమీదుగా సభ్యులు కృష్ణగోపాల్ లునానీని సత్కరించారు. చప్పిడి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామన్నారు. ఆ కాలంలో రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన లునానీని సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పిల్లి శ్రీనివాసు, పి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసు, దొరబాబు, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాంబు పేలుడు దిగ్భ్రాంతికరం

గాంధీనగర్: దిల్లీలోని బాంబు పేలుడు ఘటనపై భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. శాంతికి విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సివిల్ జడ్జి వారి కోర్టు (సీనియర్ డివిజన్)

IP 31/2025

మధ్య

కోరాటి కిరణ్‌కుమార్ ... పిటీషనర్

మరియు

ఊట వెంకటేశ్వరరావు మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

కోర్టు నోటీసు

పై పిటీషనర్ IP 31/2025 నెంబరున కోర్టులో తనను ఇన్‌సాల్వెంటుగా ప్రకటించమని డెటార్ పిటీషన్ దాఖలు చేసినారు. ఎవరికైనా అభ్యంతరములున్న ది. 12-12-2025 సం॥ తేదీ ఉదయం 10.30 ని॥లకు కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఆక్షేపణలు ఉన్నా తెలియజేయగలరు.

జి.ఎస్. ప్రభాకరరావు

కాకినాడ, బి.కన్నయ్య, న్యాయవాదులు

తేదీ: 11-11-2025 కాకినాడ, సెల్: 94417 12729

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థినిని అభినందిస్తున్న ఏజీఎం రాఘవేంద్రరావు తదితరులు

గాంధీనగర్, సాంబమూర్తినగర్: ప్రభుత్వ రంగ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ పవర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నేషనల్ పెయింటింగ్ కాంపిటీషన్ ఆన్ జవాబు పవర్ కన్జర్వేషన్ 2025 పోటీల్లో కాకినాడ నారాయణ ఈ-టెక్నో, ఒలింపియాడ్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని వి.గగన రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రవికిషోర్ తెలిపారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి, ఆర్‌అండ్‌డీ హెడ్ రవికుమార్, ఏజీఎం రాఘవేంద్రరావు, కోఆర్డినేటర్ సుంకర మూర్తి, అకడమిక్ డీన్ సునీల్, నిస్సి, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

ఏపీ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్‌లో 12 పతకాలు

విజేతలకు అభినందనలు తెలుపుతున్న అధికారులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 9న జరిగిన 6వ ఏపీ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో కాకినాడకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. సూరవరపు రామ్మోహన్‌రావు రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో 4 పతకాలు, రాధాకృష్ణ 3 పతకాలు, శ్రీనివాసరావు కాంస్యం, అశోక్‌కుమార్ రెండు రజత పతకాలు, వీవరమహేష్ రెండు కాంస్య పతకాలు సాధించారు. మంగళవారం డీఎస్ఏలో వీరికి అభినందన సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా డీఎస్ఏ డీఎస్‌డీవో సతీష్‌కుమార్, స్విమ్మింగ్ కోచ్ అప్పలనాయుడు హాజరై క్రీడాకారులను అభినందించారు.

హోరాహోరీగా వాలీబాల్ ఫైనల్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: 67వ వార్షిక క్రీడా దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో హౌస్ సర్జన్లు, ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థుల మధ్య వాలీబాల్ ఫైనల్ పోటీలు మంగళవారం రాత్రి జరిగాయి. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. పీడీ లక్ష్మణరావు, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ముఖర్జీ, స్పోర్ట్స్ సెక్రటరీ రవి పాల్గొన్నారు.



(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

లక్ష బిల్వార్చన పూజ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: దుర్గాడ శివాలయంలో స్వామి అయ్యప్ప లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను ప్రదీప్‌శర్మ నిర్వహించారు. అరటిడొప్పలతో, వివిధ పుష్పాలతో మందిరాన్ని అలంకరించారు.

శిరస్త్రాణం ధరించకుంటే చర్యలు

తాళ్లరేవు: ద్విచక్రవాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని, లేకపోతే చర్యలు తప్పవని కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ అన్నారు. పి.మల్లవరం చెక్ పోస్టు వద్ద కాకినాడ, యానాం వైపు ప్రయాణించే ద్విచక్రవాహనదారులను మంగళవారం తనిఖీ చేశారు. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి అవగాహన కల్పించారు.

వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

జాతీయ విద్యా దినోత్సవం

సామర్లకోట: సామర్లకోట పీఎంశ్రీ బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యాదినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యాదినోత్సవంలో ఆయనకు నివాళి అర్పించారు. విద్యార్థులకు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఉపాధ్యాయులు భవానీ, శివకుమార్, హరినాథ్, నిర్మల, పద్మావతి, సైదున్నీసాబేగం, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం రమణయ్యపేటలో మంగళవారం లయన్స్‌క్లబ్ కాకినాడ విజన్ శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరకులు అందించారు. ప్రతినిధులు శ్రీవాణి, మాజీ సర్పంచి రత్నప్రసాద్ సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆటో అన్నా.. భద్రంగా తీసుకెళ్లు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి తరలించాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం పిఠాపురం ఉప్పాడ బస్టాండు, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యూనిఫాం ధరించాలన్నారు. రోడ్డు భద్రత చర్యలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్సు, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ పత్రాలు ఉంచుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. ఎస్సై మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుక్క కాట్లు.. ప్రజల పాట్లు

రోజూ అధికసంఖ్యలో చికిత్స కోసం ఆసుపత్రులకు..

–న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా వీధులు, ప్రధాన రహదారులపై గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తూ.. దాడి చేసి స్థానికులను గాయపరుస్తున్నాయి. కుక్క కాటుకు గురైన వారు రేబిస్ బారిన పడి మృత్యువాత పడుతున్నారు. గొల్లప్రోలు మండలం కొడవలిలో మూడేళ్ల బాలుడు గత నెలలో పిచ్చికుక్క దాడికి గురై సోమవారం మృత్యువాత పడ్డాడు. ఏడాది క్రితం గొల్లప్రోలు ఈబీసీకాలనీకి చెందిన 16 ఏళ్ల బాలుడు రేబిస్ సోకి మృతిచెందాడు. రోజూ వీటి బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రులకు అధిక సంఖ్యలో చికిత్స కోసం వస్తున్నారు. ఆసుపత్రులకు కేటాయించే బడ్జెట్‌లో అధిక నిధులు కుక్క కాటు వ్యాక్సీన్‌కే వెచ్చిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు.

ప్రమాదాలకు గురవుతున్నారు

పట్టణాల్లో కుక్కల నియంత్రణకు శస్త్రచికిత్సలు చేసే కార్యక్రమాన్ని చేపట్టినా.. వీటి సంఖ్య తగ్గడం లేదు. వీధి కుక్కలకు రేబిస్ టీకాలు వేయిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా వాస్తవ రూపంలో కనిపించడంలేదు. గ్రామాల్లో వందల సంఖ్యలో, పట్టణాల్లో వేలల్లో శునకాలు స్వైర్య విహారం చేస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా శునకాలు వెంట పడుతుండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

గొల్లప్రోలు ప్రధాన రహదారిపై గుంపులుగా శునకాలు ఇలా..

జనవరి నుంచి అక్టోబరు వరకు కేసుల వివరాలు

ఆసుపత్రి	బాధితులు
పెద్దాపురం(సీహెచ్‌సీ)	1970
సామర్లకోట(సీహెచ్‌సీ)	633
కొత్తపల్లి(పీహెచ్‌సీ)	1056
పండూరు	685
గొల్లప్రోలు	668
కరప	620
చేబ్రోలు	380
వేళంగి	248
తూరంగి	126

ప్రత్యేక వైద్యం అవసరం

కుక్క కాటుకు గురైన వారు వెంటనే వైద్యం పొందాలి. లేకుంటే రేబిస్ సోకి మృత్యువాత పడే ప్రమాదముంది. పిచ్చి కుక్క దాడిచేస్తే ప్రత్యేక వైద్యం పొందాలి. పీహెచ్‌సీల్లో వ్యాక్సిన్లు సిద్ధంగా ఉన్నాయి. ఇళ్లల్లో పెంచే వాటికే కాకుండా వీధుల్లో తిరిగే కుక్కలకూ రేబీస్ టీకాలు వేయించాలి.

- డాక్టర్ సునీతమెర్సీ, వైద్యాధికారిణి, గొల్లప్రోలు పీహెచ్‌సీ

యువతకు ఉపాధి కల్పన

పెద్దాపురం: పెట్టుబడులతో ముందుకొచ్చి యువతకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే చినరాజప్ప పారిశ్రామికవేత్తలను కోరారు. పెద్దాపురం-రాజమహేంద్రవరం రోడ్డులోని ఎంఎస్ఎంఈ పార్కులో మంగళవారం యువత, పెట్టుబడిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి ప్రసంగించారు. నాయకులు రాజాసూరిబాబురాజు, శ్రీను, సత్యనారాయణ, రంగనాగ్, వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.32 కోట్లతో ప్రాకార మండపం

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని సీతారామస్వామివారి దేవాలయం (విష్ణాలయం)లో రూ.1.32 కోట్లతో ప్రాకార మండప నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రూ.44 లక్షలు భక్తుల విరాళంగా ఇవ్వగా.. రూ.88 లక్షలు దేవాదాయశాఖ మంజూరుచేసింది. ఆలయం చుట్టూ ప్రాకార మండపం నిర్మాణ పనులు వేగవంతం చేశారు. రెండు నెలల్లో పనులు పూర్తిచేసేలా దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

కేసుల రాజీకి కృషి

పిఠాపురం, న్యూస్‌టుడే: కోర్టుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న కేసులు రాజీ కుదిర్చేందుకు న్యాయవాదులు కృషి చేయాలని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీహరి తెలిపారు. మంగళవారం పిఠాపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు కేసులకు సంబంధించి ఇన్సూరెన్సు కంపెనీల అడ్వకేట్లతో చర్చించారు. డిసెంబరు 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉందని, రాజీ మార్గంలో కేసులు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి విజయరామ్మోహన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట అప్పర్ణ, జిల్లా కోర్టు ఏపీపీ బత్తిన లక్ష్మణ దొర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించండి

పెదపూడి: గ్రామాల్లో సమస్యలను అధికారులు, నాయకులు సమన్వయంతో పరిష్కరించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన పాల్గొన్నారు. పలువురు నాయకులు తమ గ్రామాల్లో సమస్యలను ప్రస్తావించగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని దశల వారీగా పరిష్కరించాలని సూచించారు. సమావేశానికి ఎంఈవో 2 సీవీవీ సత్యనారాయణ ఆలస్యంగా రావడంతో ఆయనపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, తహసీల్దారు సీతాపతిరావు, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్, ఏఎంసీ ఛైర్మన్ జుట్టుక సూర్యకుమారి, నాయకులు పాల్గొన్నారు.

ఎంఈవో2 సత్యనారాయణను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

తెదేపా కమిటీల ప్రమాణస్వీకారం

సామర్లకోట: సామర్లకోట పట్టణ, మండల తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. మంగళవారం బాస్కర్‌కాలనీలోని సూర్య ఫంక్షన్ హాలులో తెదేపా నాయకుడు పాలకుర్తి శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప, నియోజకవర్గ తెదేపా ఎన్నికల పరిశీలకుడు బోళ్ల వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మణికుమారి, నాయకులు రంగనాగ్ హాజరయ్యారు. తెదేపా పట్టణ అధ్యక్షుడిగా శ్రీకాంత్, [illegible] ప్రధాన కార్యదర్శిగా హరిబాబు, కోశాధికారిగా బ్రహ్మాజీ, మండల అధ్యక్షుడిగా బి.శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా సూరిబాబు, కార్యదర్శిగా శివరామకృష్ణ, కోశాధికారిగా వీరబాబు, గ్రామ, వార్డు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నాయకులతో ఎమ్మెల్యే చినరాజప్ప

'పది' పరీక్షలకు ఏర్పాట్లు

పిఠాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై దృష్టి సారించామని కాకినాడ డీవైఈవో సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పిఠాపురం మండలం మల్లాం జిల్లా పరిషత్ పాఠశాలలను ఆయన సందర్శించారు. పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులకు సంబంధించి బల్లలు, మంచినీరు, విద్యుత్తు ఇతర అంశాలపై చర్చించారు. సాయంత్రం వేళలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. [illegible] కార్యదర్శి వెంకట్రావు, హెచ్‌ఎం గాజుల మురళీ భాస్కర్, హిందీ ఉపాధ్యాయుడు వి.వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా మీరు చేసిన అభివృద్ధి ఏమిటి?

పిఠాపురం, న్యూస్‌టుడే: వైకాపా ఇన్‌ఛార్జి వంగా గీత గత ప్రభుత్వంలో ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమిటని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రశ్నించారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో వర్మ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో అమావాస్య, పౌర్ణమికి మాత్రమే ప్రజలకు ఆమె కనిపిస్తుంటారని ఎద్దేవా చేశారు. తెదేపా హయాంలో చంద్రబాబు ఏలేరు ఆధునికీకరణకు శంకుస్థాపన చేశారా లేదా? పనులు మొదలయ్యాయా లేదా? గొల్లప్రోలు, రమణక్కపేటలో శంకుస్థాపన రాళ్లు పగులగొట్టింది మీరా కాదా.. అని ప్రశ్నించారు. మొదలైన ప్రాజెక్టును ఎందుకు ఆగిపోయిందో సమాధానం చెప్పాలన్నారు. వీటిపై చర్చించేందుకు పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లో మేము సిద్ధమని, ప్రజల మధ్యలో చర్చించుకోవడానికి వస్తారని సవాలు విసిరారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

బాలల దత్తతపై అవగాహన

సర్పవరం, న్యూస్‌టుడే: చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత తీసుకునేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల సంరక్షణాధికారి జె.విజయ తెలిపారు. తమ్మవరంలో పోలవరం అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్థులకు దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నవంబరు నెలలో పల్లల దత్తత మహోత్సవాలు నిర్వహిస్తామన్నారు. పిల్లలను పోషించే స్థోమత లేనివారు, అనాథలు, వీధి బాలలను, కాకినాడ శిశుగృహంలో చేర్చుకుని జిల్లా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంరక్షణ బాధ్యతలు తీసుకుంటామని తెలిపారు. పిల్లలు లేని తల్లిదండ్రులు దత్తత తీసుకోవాలంటే కాకినాడ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న జిల్లా బాలల సంరక్షణాధికారి జె.విజయ

50 మందికి దంత పరీక్షలు

పెదపూడి, న్యూస్‌టుడే: కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం కరకుదురులో ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యుడు అడ్డాల సత్యనారాయణ శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు చేశారు. పంచాయతీ కార్యదర్శి కేవీఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రోప్ బ్రిడ్జికి మరమ్మతులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పాతకోరంగి రోప్ వేబ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతుల పనులను నిర్వహించారు. పనులు జరిగే సమయంలో బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపేందుకు ఇరు వైపుల గేట్లును ఏర్పాటు చేశారు. పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాసరావు పర్యవేక్షణలో బ్రిడ్జికి పంచాయతీ నిధులు రూ.3 లక్షలతో ఈ మరమ్మతులను చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి రమణ తెలిపారు.

మడ, తీరప్రాంత భూముల పరిశీలన

సర్పవరం: తూరంగి గ్రామపంచాయతీ పరిధిలోని మడ, తీరప్రాంత భూములను సీపీఎం బృందం మంగళవారం పరిశీలించింది. సీపీఎం నాయకుడు మాట్లాడుతూ.. ' సర్వే నెంబర్ 218 పరిధిలో అనుమతులు లేకుండా కొందరు రియల్టర్లు అక్రమంగా రహదారులు, నిర్మాణాలు చేపడుతున్నారు. వెనుక ఉన్న 14 ఎకరాల్లో మడ అడవులు, ప్రభుత్వ భూములు ఉన్నాయి. వాటికి దారి లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. ఫిర్యాదు చేసినా రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి' అని అన్నారు. సీహెచ్ అజయ్‌కుమార్, పి.రామకృష్ణ, ఎ.సుబ్రహ్మణ్యం, అప్పారావు, పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణ పనుల అడ్డగింత

తాళ్లరేవు: మండలంలోని కోరింగ పంచాయతీ దిండి గ్రామంలో పంచాయతీకి చెందిన 63 సెంట్లలో ఉన్న చెరువును ఆక్రమించుకుని పూడ్చుతున్న పనులను పంచాయతీ కార్యదర్శి రమణ మంగళవారం మధ్యాహ్నం అడ్డుకున్నారు. గట్లను తవ్విన మట్టితో చెరువును పొక్లెయిన్ సాయంతో పూడ్చుతుండడంపై కోరింగ పోలీసు స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. పూడ్చుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించాలని, పంచాయతీ చెరువుకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో కోరారు.

చేబ్రోలులో ఘర్షణపై ఏఎస్పీ విచారణ

గొల్లప్రోలు: చేబ్రోలు శివారు జాతీయ రహదారి పక్కన స్థల వివాదంతో రెండు వర్గాల మధ్య సోమవారం జరిగిన ఘర్షణ పై ఏఎస్పీ మనీష్ దేవరాజ్‌పాటిల్ మంగళవారం విచారణ జరిపారు. సంబంధిత భూమిని పరిశీలించి రెవెన్యూ సిబ్బందితో మాట్లాడారు. మహిళలపై దాడిచేసి కులం పేరుతో దూషించినట్లు నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును విచారించారు. పిఠాపురం సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ పరిధి వాలు తిమ్మాపురం రహదారిలోని టిడ్కోకాలనీలో సోమవారం అర్ధరాత్రి పాముకాటుకు గురై నల్ల బోతుల కృపమ్మ(25) కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందింది. పెద్దాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టిడ్కోకాలనీ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో గుడారాలు ఏర్పాటు చేసుకుని ఎలుకలు పడుతూ ఈమె కుటుంబం జీవనం సాగిస్తోంది. కేసు నమోదు చేశామని ఎస్సై మౌనిక తెలిపారు.

మరొకరికి అస్వస్థత..

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం దుర్గాడలోని పంట పొలంలో పనిచేస్తున్న రౌతులపూడి మండలం ఉప్పంపాలెం గ్రామానికి చెందిన ఎస్.మణిని మంగళవారం విషసర్పం కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యింది. వెంటనే ఆమెను పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. ఈమేరకు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

చెత్తకుప్పలు.. ప్రజలకు తిప్పలు

గొల్లప్రోలు శివారు శివాలయకాలనీ ఎదురుగా రోడ్డుపై చెత్త పేరుకుపోయి డంపింగ్‌యార్డ్‌లా మారింది. ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను ఇక్కడ వేస్తుండడంతో కుప్పలుగా దర్శనమిస్తుంది. దుర్వాసన, దోమల ఉద్ధృతితో సమీప ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను తొలగించేందుకు చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పగలే.. వెలుగులు

కొత్తపల్లి పంచాయతీ శివారు రవీంద్రపురంలో విద్యుత్తు స్తంభాలకు దీపాలు నిరంతరం వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. నాలుగోవీధిలో 18 స్తంభాలకు ఉన్న దీపాలు పగలు వెలగడం వల్ల మరమ్మతులకు గురవుతున్నాయని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు ఆదా చేయడంలో అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

దృష్టి తప్పితే.. ప్రమాదమే..

పిఠాపురంలోని ప్రభుత్వాసుపత్రి నుంచి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. రెండు నెలల క్రితం వేసిన స్లాబ్‌రాళ్లు శిథిలమయ్యాయి. వేగంగా వచ్చే వాహనాలు గోతిలో పడి అదుపుతప్పుతున్నాయి. నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. సమస్యను ఏఈ అభిలాష్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

ఆగని వృథా.. తప్పని వ్యధ

పెనుగుదురులోని బోర్ నుంచి కరపకు తాగునీరు సరఫరా అయ్యే పైపులైనుకు లీకేజీ ఏర్పడింది. దీంతో పక్కన ఉన్న మురుగుకాలువలో నీరు వృథాగా ప్రవహిస్తోంది. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో ఎస్వీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

మొంథాని తట్టుకున్నా.. నష్టం తప్పలేదు..

కాజులూరు, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించిన రైతులకు అష్టకష్టాలు తప్పడం లేదు. అక్టోబర్‌లో మొంథా తుపానుతో చాలావరకు స్వర్ణ రకం వరి నేలవాలినా 1318 రకం పంట తట్టుకుని నిలబడింది. ఆ సమయంలో ఈనిక దశలో పంట ఉండటంతో వరి కంకుల్లోకి నీరు చేరి గట్టిపడకుండా పొల్లులా తయారయింది. వరి దుబ్బులను దూరం నుంచి చూస్తే ఆకర్షణీయంగా ఉన్నా దగ్గరకి వెళ్లి పరిశీలిస్తే ధాన్యం గింజలు నల్లగా కనిపిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలను తట్టుకుని నిలిచిన పంటను చూసి ఏమీ కాలేదని ఊపిరి పీల్చుకున్న రైతులు ప్రస్తుతం దాదాపు 60 శాతం వరకు నష్టపోయినట్లు గుర్తించారు.

కోలంకలో పొల్లుపోయిన వరి పంట

ఎకరాకు రూ.35 వేల వరకు..

వరిపంటే జీవనాధారం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పెట్టుబడి పెట్టి ఎరువులు, పురుగు మందులు, కూలీల వ్యయాలకు భారీగా అప్పులు తెస్తే ప్రస్తుతం ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.35 వేల వరకు పంటనష్టం ఎదురైందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మరోసారి పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని గుర్తించి రైతులకు తగిన పరిహారం అందించాలని వరి రైతులు కోరుతున్నారు. దీనిపై వ్యవసాయాధికారి వి.అశోక్‌ను వివరణ కోరగా పూర్తిస్థాయిలో పంటనష్టాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వివరించారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రచారం

సర్పవరం: రమణయ్యపేట ఏపీఎస్పీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్లస్ బాలికల కళాశాలలో చేరాలని ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ సత్యవోలు శ్రీనివాస్, కళాశాల ఇన్‌ఛార్జి కందుకూరి పాల్‌రాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత విద్యతో పాటు దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో ఏకరూప దుస్తులు, ఇతర మౌలిక సదుపాయలు కల్పించి కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కాకినాడ గ్రామీణ మండలంలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కాంపెయిన్ నిర్వహించి చేరికలకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అధ్యాపకులు కృష్ణవేణి, విజయలక్ష్మి, శంకరప్రసాద్, శ్రీఅన్నపూర్ణ, తదితరులు వీరి వెంట ఉన్నారు.

పెళ్లింట.. రూ.5 లక్షల చోరీ

పెద్దాపురం: పెద్దాపురం మండలంలోని ఆర్బీపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పట్టణానికి చెందిన పెంకే సింహాచలం ఇంట్లో సోమవారం అర్ధరాత్రి నగదు, ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. సింహాచలం తన కుమార్తె వివాహానికి కావాల్సిన సామగ్రి కొనేందుకు భార్య సూర్యలక్ష్మితో కలిసి సోమవారం కాకినాడ వెళ్లారు. అర్ధరాత్రి ఇంటికొచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలోని రూ.5 లక్షల నగదు, అరకాసు బంగారు ఆభరణం కనిపించలేదు. మంగళవారం ఆయన ఇచ్చిన ఫిర్యాదుతో కాకినాడ నేర విభాగం ఎస్సై అంకబాబు, స్థానిక ఎస్సై మౌనిక వచ్చి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: చేబ్రోలు శివారు ఈబీసీ కాలనీలో వ్యర్థాలతో నిండింది. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రాజు సిబ్బందితో కాలువలో వ్యర్థాలను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: స్థానిక రాజుగారివీధిలో చెత్తకుప్పలున్నాయి. వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలి. - నారాయణరావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా సిబ్బందితో చెత్త తొలగించారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: వాకలపూడి సంతోష్ నగర్‌లో మురుగుకాలువలో పూడిక తీయడం లేదు. - రాజేశ్వరి

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు దృష్టికి తీసుకువెళ్లగా శుభ్రం చేశారు.

– న్యూస్‌టుడే, రమణయ్యపేట

జాతీయస్థాయి పోటీలకు భోగాపురం విద్యార్థినులు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం మండలం భోగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం సత్తిబాబు తెలిపారు. మంగళవారం సుతి కీర్తన, ఆర్.వేణులను పాఠశాలలో అభినందించారు. వ్యాయామోపాధ్యాయులు సాయిజ్యోతి మాట్లాడారు. ఈ నెల 7,8 తేదీల్లో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో జరిగిన స్క్వాష్ పోటీల్లో అండర్ 14, 17 విభాగాల్లో వీరిద్దరు ప్రతిభ కనబరిచారన్నారు. దీంతో జనవరిలో 9 నుంచి 15 వరకు జరిగే జాతీయస్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. సర్పంచి నేపాల వరలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు వెన్నపు నీలవేణి, పాఠశాల కమిటీ ఛైర్మన్ తోట ఆనంద ప్రసాద్ విద్యార్థులకు అభినందించారు.

విజేతలతో హెచ్‌ఎం సత్తిబాబు, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులతో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ

పెద్దాపురం: ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో కట్టమూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయురాలు మీనామాధురి తెలిపారు. 15 మంది డివిజన్ స్థాయికి, 10 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వారిని మంగళవారం పాఠశాలలో అభినందించారు.

కార్టూన్ పోటీల్లో పాల్గొనండి

పెద్దాపురం: పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం, సామర్లకోట పట్టణ, మండలాలకు చెందిన విద్యార్థులకు ఈ నెల 12న కార్టూన్(చిత్రలేఖన) పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ గౌరవాధ్యక్షుడు, అధ్యక్షురాలు బుద్ధా శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ తెలిపారు. పాఠశాల స్థాయిలో 3 నుంచి 7వ తరగతి వరకు జూనియర్స్, 8 నుంచి ఆపై తరగతుల సీనియర్స్ విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు 14న వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు స్మారక భవనంలో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీస్ నెం.01/2025 తేది: 11-11-2025

ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ (MGNREGS) కార్యక్రమము క్రింద తాళ్ళరేవు మండలములోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనుల కొరకు పదార్థాలు/నైపుణ్యం కలిగిన మరియు అర్థ నైపుణ్యం కలిగిన కార్మికులు/యంత్రాలు సరఫరా చేయుటకు మూసివేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. సదరు పైన తెల్పిన సరఫరా చేయుటకు రేట్ల నిర్ధారణ కొరకు మాత్రమే ఆసక్తి కలిగిన వారిని మాత్రమే ఆహ్వానించడమైనది.

టెండర్ షెడ్యూల్ జారీ తేదీలు: 14-11-2025 నుండి 20-11-2025 వరకు సాయంత్రం 05.00 గంటల వరకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము, తాళ్ళరేవు మండలం.

బిడ్ సమర్పణకు చివరి తేది : 21-11-2025 మధ్యాహ్నం 03.00 గంటలకు

టెండర్లు తెరవడం : 21-11-2025 సాయంత్రం 04.00 గంటలకు

టెండర్ షెడ్యూల్ ధర : రూ.2,000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. ఒడంబడిక ఇవ్వకముందే ఎప్పుడైనా టెండర్ ప్రక్రియను రద్దుచేసే అధికారం ఆయనకు ఉంది. ఈ చర్య వల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్‌లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి ఆ నిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు. సదరు నిర్ధారించిన రేట్లకు భవిష్యత్తులో టెండరు నందు పాల్గొనని వారు ఎవరైనా పదార్థాలు / నైపుణ్యం కలిగిన మరియు అర్థ నైపుణ్యం కలిగిన కార్మికులు / యంత్రాలు సరఫరా చేస్తాము అని అంగీకరించినట్లయితే వారిని కూడా సరఫరా చేయుటకు పరిగణించబడే అధికారం టెండరు ఆమోదించే అధికారి అంగీకరించే హక్కును కలిగియుంటారు.

స్థలం : తాళ్ళరేవు, సం/- బి.లక్ష్మణరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి

తేది: 11-11-2025. మండల ప్రజాపరిషత్, తాళ్ళరేవు

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

కృష్ణవరంలో కోటిబిల్వార్చనలో మాలధారులు

భక్తిశ్రద్ధలతో మహారుద్రాభిషేకం

కిర్లంపూడి: కృష్ణవరంలో విజయేశ్వరి సమేత విశ్వనాథేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మహారుద్రాభిషేకం, కోటి బిల్వార్చనను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప, శివమాలలు ధరించిన భక్తులు పాల్గొన్నారు. మట్టితో తయారుచేసిన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నాయకులు బొదిరెడ్ల సుబ్బారావు, జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమ భవనం ప్రారంభం

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: సర్కిల్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన పోలీసు సంక్షేమ భవనాన్ని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ప్రారంభించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జగ్గంపేట విచ్చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. గతేడాదితో పోల్చితే రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించామన్నారు. డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, ఎస్సైలు రఘునాథరావు, సతీష్, శివనాగబాబు, ట్రైనీ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ

వైభవంగా చీటికమ్మ జాతర

తుని గ్రామీణం: కేవో మల్లవరం గ్రామ దేవతగా విరాజిల్లుతున్న చీటికమ్మ జాతర మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. కమిటీ నిర్వాహకులు గ్రామ వీధులను భారీ విద్యుత్తు సెట్టింగులతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రూరల్ ఎస్సై రామకృష్ణ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

గండేపల్లి: జడ్.రాగంపేట శివాలయంలో మంగళవారం లక్షపత్రిపూజలు, వేదమంత్రోచ్చరణల మధ్య హోమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

జగ్గంపేట గ్రామీణం: రామవరంలో శ్రీరాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి లక్ష బిల్వార్చన, శాంతి కల్యాణం నిర్వహించారు. స్వామికి బిల్వార్చన చేసి అమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు కల్యాణం జరిపించారు.

హాజరైన బ్రహ్మకుమారీలు, ప్రజలు, గీతా సారాంశం వివరిస్తున్న శ్రీనాథ్

భగవద్గీతలో అద్భుత విషయాలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం తుని శాఖ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం భగవద్గీత ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. పట్టణంలోని బెల్లపువీధిలో ఉన్న ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో గీతాతత్త్వ జ్ఞాన నిపుణుడు రాజయోగి బ్రహ్మకుమార్ శ్రీనాథ్ భగవద్గీతలోని వివిధ అంశాలను వివరించారు. నిజజీవితంలో ఆచరించే అనేక అద్భుత విషయాలు గీతలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులు సాయంత్రం 6 గంటల నుంచి జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, కుక్క బాలాజీ, బాబుల్రీ, శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలు బేఖాతరు..!

తుని పట్టణంలో కుక్కల స్వైరవిహారం

న్యూస్‌టుడే – తుని

తుని పట్టణంలోని అన్ని వీధుల్లోను కుక్కలు స్వైరవిహారం ఆగడం లేదు. రేయింబవళ్లు చిన్నాపెద్దా అనే తేడా లేకుండా పిక్కలు పట్టి హడలెత్తిస్తున్నాయి. దీంతో ఇళ్లనుంచి బయటకు రావాలంటేనే పట్టణవాసులు భయపడుతున్నారు. కొండవారిపేట, సీతారాంపురం, అమ్మాజీపేట, కొత్తపేట, వీరవరపుపేట, గవరపేట ఇలా పలు ప్రాంతాల్లో రోజూ అనేక మంది కుక్కకాటుకు గురవుతున్నారు. 30 వార్డుల్లో 2,500 పైగా కుక్కలు ఉంటాయని అంచనా వేశారు. వీటిలో సుమారు 1,125 కుక్కలకు కు.ని. శస్త్రచికిత్స చేయాలని ప్రతిపాదించారు. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు పరిగణనలోకి తీసుకుని వీధి కుక్కలను నియంత్రించే చర్యలు వేగవంతం చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

తుని పశువుల ఆసుపత్రిలో కుక్కలను ఉంచేందుకు నిర్మించిన గది

ప్రతిపాదనలు, ఒప్పందాలతో సరి...

దశాబ్దకాలంగా కుక్కలకు కు.ని. శస్త్రచికిత్స చేసేందుకు, వ్యాక్సిన్ వేయించేందుకు అనేక ప్రతిపాదనలు చేశారు. ఈ క్రమంలో రాజమహేంద్రవరం, హరియాణాకు చెందిన పలు సంస్థలతో ఒప్పందాలూ కుదిరాయి. అయితే వారు కాలయాపన చేయడంతో వాటి అనుమతులు రద్దుచేసి, కాకినాడకు చెందిన మరో సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒక్కో శునకానికి కు.ని. చేయడానికి ఆ సంస్థకు రూ.1,500 చెల్లించేలా ప్రతిపాదించి కౌన్సిల్ ఆమోదం పొందారు. వారు సూచించిన విధంగా పట్టణంలోని వీరవరపుపేటలో ఉన్న పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు రూ.20 లక్షలు ఖర్చుచేసి షెడ్లు, ఆపరేషన్ థియేటర్, సామగ్రి సిద్ధం చేశారు. అయితే ఏడాది కావస్తున్నా నేటికి ఆ ప్రక్రియ ప్రారంభం కాకపోవడం గమనార్హం.

త్వరలో ప్రారంభించేలా చర్యలు

వీధి కుక్కలకు వాక్సినేషన్, కు.ని ఆపరేషన్ల కోసం ప్రక్రియ త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఆ సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించాం. వివిధ కారణాలతో వారు ఇంకా పనులు చేపట్టలేదు. త్వరలోనే చర్యలు చేపడతాం.

– ఎ.వెంకట్రావు, పురపాలక కమిషనర్, తుని

పీఎంశ్రీ పాఠశాల పరిశీలన

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం సమగ్ర శిక్షా రాష్ట్ర ఏపీసీ పీడీ రవీంద్రనాథ్‌రెడ్డి ఏపీవో జగన్మోహన్‌తో కలిసి పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి ఉండడం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏళ్లు గడుస్తున్నా నాడు-నేడు ద్వారా చేపట్టిన ఆదనపు తరగతి గదులు అందుబాటులోకి రాకపోవడంపై ఎంఈవో 2 సుబ్బిరెడ్డి, హెచ్‌ఎం సత్యనారాయణలను ఆరా తీశారు. దీంతోపాటు ఆవరణలో ఉన్న క్రీడా కోర్టులు సరిగా లేవని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి చట్నీ పలుచగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో త్వరలో ఏర్పాటు చేయబోయే ల్యాబ్ గదిని పరిశీలించారు. కిచెన్ షెడ్ లేకపోవడమేమిటని ప్రధానోపాధ్యాయుడ్ని ప్రశ్నించారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న సమగ్ర శిక్షా రాష్ట్ర ఏపీసీ పీడీ రవీంద్రనాథ్‌రెడ్డి

'మా మంచి మాస్టారు..'

తుని పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్లుగా నిర్విరామంగా కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడ్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. తుని పట్టణంలోని సీతారాంపురం పురపాలక ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నందిక సురేష్‌కుమార్ 2000లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. ఇప్పటివరకు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న పాఠశాలల్లో పనిచేశారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా, పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి కృషిచేశారు. తన వంతుగా కొండవారిపేట పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వేదిక నిర్మించారు. శ్రమజీవులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోవడంతో, వారి పిల్లల చదువులకు ఆటంకం రాకుండా ఉప్పరిగూడెం పాఠశాలలో సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయించారు. తరచూ తన వేతనం నుంచి పేదలకు సహాయం అందించారు. ఆయన పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ ఏటా పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది.

విద్యార్థులతో హెచ్‌ఎం సురేష్ కుమార్

ఆగండి..ముఖం కడుక్కుని భద్రంగా వెళ్లండి

కోటనందూరు, తుని గ్రామీణం : నిద్రమత్తుతో రెప్పపాటు కాలంలో జరిగే ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. దీంట్లో భాగంగా తుని-నర్సీపట్నం రహదారిపై కోటనందూరు ఎస్సై రామకృష్ణ తుని గ్రామీణ పోలీసులు మంగళవారం వేకువ జామున భారీ వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను నిలిపి వారి చేత ముఖం కడిగించి వాహనాలు నడిపేవిధంగా చర్యలు చేపట్టారు.

కౌశల్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

తొండంగి, న్యూస్‌టుడే: కౌశల్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కౌశల్ సైన్స్ క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ విభాగాల్లో ఆన్‌లైన్ పరీక్ష ఈనెల 5 న జరిగింది. కేపీపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మైలపల్లి అంజి, మారేటి శ్రీలత, నాగబోయిన సూర్యతేజలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం సత్యన్నారాయణ తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయులు పాఠశాలలో అభినందించారు. వీరు ఈ నెల 27 న కాకినాడలో జరుగు ఆన్‌లైన్ పరీక్షకు హాజరవుతారన్నారు. అనంతరం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శ్రమదానం.. అప్పనపాలెం వంతెనపై మార్గం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం - అప్పనపాలెం వంతెనపై నడిచి వెళ్లే అవకాశం కల్పించేందుకు మాజీ కౌన్సిలర్ సుంకర నాగమణి భర్త సుబ్బారావు ఏర్పాట్లు చేశారు. వంతెనకు తాత్కాలిక మరమ్మతులను ఆయన నిర్వహించారు. నాలుగేళ్ల నుంచి వంతెన ప్రమాదభరితంగా మారిన విషయం విదితమే. ఈ క్రమంలో సుంకర సుబ్బారావు ముందుకు వచ్చి శ్రమదానం చేశారు. మట్టిని సమకూర్చి దెబ్బతిన్న నడక మార్గంలో వేయించి చదును చేశారు. కేవలం పాదచారులు రాకపోకలు సాగించేందుకు పనులు చేపట్టారు. గతంలోనూ ఇదే తరహాలో సుబ్బారావు సొంత ఖర్చులతో పట్టణంలోని 7, 8 వార్డుల ప్రజల సమస్యలు తాత్కాలికంగా పరిష్కరించారు. ప్రభుత్వం స్పందించి వంతెన పునఃనిర్మాణానికి కృషి చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పనులను కౌన్సిలర్ అలమండ చలమయ్య పరిశీలించారు. ప్రజలు, కౌన్సిలర్ తదితరులు సుబ్బారావుని అభినందించారు.

శ్రమదానం చేస్తున్న సుబ్బారావు.. వంతెనపై ఏర్పడిన నడక మార్గం

జాతీయ స్థాయికి ఇద్దరు ఖోఖో క్రీడాకారులు

తుని, న్యూస్‌టుడే: తమ విద్యార్థులు ఇద్దరు జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఈనెల 8-10 తేదీల్లో ఎస్‌జీఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 పోటీల్లో ఎస్. శశికిరణ్, కె.కార్తికేయ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. అదేవిధంగా ఏపీ స్కేటింగ్ అసోసియేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో టి.కళానిధి 500 మీటర్ల మిక్సిడ్ రిలే పోటీల్లో సత్తాచాటి రెండు రజత పతకాలు కైవసంచేసుకున్నాడన్నారు. ప్రతిభచూపిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత నరసింహారావు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు..

ప్రతిభచూపిన విద్యార్థులు

పేదల ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ ఆదర్శం

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: ఆకలి అన్న వారికి అన్నంపెట్టిన డొక్కా సీతమ్మ అందరికీ ఆదర్శమని భూపతి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేట పాతపోలీసు స్టేషన్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హంసవరంలో పారిశ్రామికవాడ ప్రారంభం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, యువతకు ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించిందని పార్టీ శ్రేణులు తెలిపాయి. ఇందులో భాగంగా తునిమండల పరిధిలోని హంసవరం సమీపంలో సుమారు ఏడు ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామికవాడను సీఎం చంద్రబాబు కనిగిరి నుంచి వర్చువల్‌గా మంగళవారం ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా తెర ఏర్పాటు చేసి సీఎం ప్రసంగం వీక్షించారు. ఈ పారిశ్రామిక వాడలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు భూమిని కేటాయిస్తామని ఔత్సాహిక వ్యాపారవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, తమరాన రామకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీధర్, ఎంపీడీవో సాయినవీన్, తహసీల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అధికారులు., వర్చువల్‌గా మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

ఏవీనగరం పీహెచ్‌సీకి జిల్లాలో ద్వితీయ బహుమతి

తొండంగి: కాయకల్ప కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నాణ్యత ప్రమాణ విభాగంలో ఏవీనగరం పీహెచ్‌సీకి ద్వితీయ బహుమతి ప్రకటించినట్లు వైద్యులు పి.రవికుమార్, భారతి తెలిపారు. ఉత్తమ నాణ్యత ప్రమాణాల సూచికల ప్రకారం జిల్లాలో ద్వితీయ బహుమతి దక్కిందన్నారు. రూ. 50వేల నగదు బహుమతిని ప్రభుత్వం అందించనుంది.

28న ఏపీఎన్‌జీజీవో సంఘ ఎన్నికలు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు పూర్వపు తాలూకా ఏపీఎన్‌జీజీవో సంఘ ఎన్నికలు ఈ నెల 28న జరుగుతాయని సంఘ జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహనరావు ప్రకటించారు. ప్రత్తిపాడులో 15న నామినేషన్ల స్వీకరణ, 28 ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల అధికారిగా తుని యూనిట్ అధ్యక్షుడు టీవీవీ సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారిగా క్రాంతికుమార్ నియమితులయ్యారని ప్రత్తిపాడు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి రాంబాబు, ఎం.సత్యనారాయణలు తెలిపారు

ముద్రగడను పరామర్శించిన మాజీ ఎంపీ

కిర్లంపూడి: ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డిని ఆయన నివాసంలో మాజీ ఎంపీ వంగా గీత మంగళవారం పరామర్శించారు. ఆరోగ్యసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాడదాం

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతు విధానాలకు వ్యతిరేకంగా అమరుల స్ఫూర్తితో పోరాడదామని రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక ర.భ.అతిథి గృహం ఆవరణలో పీడీఎస్‌యూ(వి) రాష్ట్రకార్యదర్శి కడితి సతీష్ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ మంగళవారం నిర్వహించారు. ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కర్నాకుల మాట్లాడుతూ.. మల్లిసాలలో భూమిని పేదలకు పంచాలని పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వల్లూరి రాజబాబు, కుంచె అంజిబాబు, మడికి సత్యం, సత్తిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ర్యాలీలో రైతుకూలీ సంఘం నాయకులు, సభ్యులు

ప్లాస్టిక్ వ్యర్థాలు రైతుల అవస్థలు

జగ్గంపేట గ్రామీణ మండలంలోని రామవరం లారీ ఓనర్స్ అసోసియేషన్ సమీపంలో ఉన్న పరిశ్రమకు సంబంధించిన ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువగట్టుపై వేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుష్కర కాలువ గట్టుపై బస్తాల్లో ప్లాస్టిక్‌ను గుట్టలు గుట్టలుగా వేయడంతో అటువైపు వెళ్లే రైతులు అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి బస్తాల్లో నిల్వ చేయడంతో రోడ్డుపైకి చేరుతున్నాయి. కాలువగట్టును ఆక్రమించి ప్లాస్టిక్‌ను వేస్తున్న సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుని తక్షణం తొలగించాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

మూడు నెలలుగా గ్రంథాలయానికి తాళం

తొండంగి ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న గ్రంథాలయం మూడు నెలలుగా తెరచుకోలేదు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతీ, యువకులకు ఇబ్బందిగా ఉంది. గ్రంథాలయం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడివిని తలపిస్తుంది. అధికారులు స్పందించి గ్రంథాలయం చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేయించి, గ్రంథాలయం రోజూ పనిచేసేలా చూడాలని నిరుద్యోగ యువకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తొండంగి

కాలువ కాదు.. వీధి రోడ్డే

గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. అధికారులు కార్యాలయాలు వదిలి పర్యవేక్షణకు రావడం లేదు. దీంతో అపరిశుభ్ర వాతావరణంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వీధి రోడ్లే మురుగు కాలువలుగా ఉన్నాయి. రెండేళ్లుగా అధికారులకు విన్నవించినా పట్టించుకోవట్లేదు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితి మెరుగుపరచాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

అన్నవరంలో అప్రమత్తం

అన్నవరం, న్యూస్‌టుడే : దేశ రాజధానిలో ఓ కారులో భారీ పేలుడు సంభవించిన నేపథ్యంలో అన్నవరంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎస్సై శ్రీహరిబాబు, సిబ్బంది ఆర్టీసీ బస్టాండ్, ప్రాంగణంలోని పార్శిల్స్ విభాగంలో లగేజీలు, బస్సుల్లో తనిఖీలు చేశారు. లాడ్జీలను పరిశీలించారు. అనుమానితులు ఉన్నా, రద్దీ ప్రదేశాల్లో బ్యాగులు, వాహనాలు వదిలిపెట్టి వెళ్లినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు.

అన్నవరం బస్టాండ్‌లో పార్సిళ్లు పరిశీలిస్తున్న ఎస్సై

చోరీకి గురైన ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ద్విచక్రవాహనాలు చోరీ చేస్తున్న ముగ్గురు బాలలను (జువైనల్స్) అదుపులోకి తీసుకున్నట్లు అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. వీరినుంచి రూ.5 లక్షలు విలువ చేసే 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. హైవేపై మండపం కూడలి వద్ద మంగళవారం చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను జువైనల్స్ ప్రోబేషనరీ అధికారి ముందు హాజరుపరుస్తామన్నారు.

'పవర్‌గ్రిడ్'లో ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

గండేపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు షాక్‌కు గురై ఇద్దరు వ్యక్తులు గాయపడ్డ ఘటన గండేపల్లి మండలం సూరంపాలెం పంచాయతీ, రామేశ్వరంపేటలోని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో సంభవించింది. వివరాలివీ.. పవర్‌గ్రిడ్‌లో విద్యుత్తు పనులు చేస్తున్న ఒడిశాకు చెందిన మానస్ పాండా(23), సూరంపాలెం గ్రామానికి చెందిన నాగేంద్ర(25)లు విద్యుత్తు షాక్‌కు గురయ్యారు. వీరిని హుటాహుటిన పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. దీనిపై ఎస్సై, పవర్‌గ్రిడ్ అధికారులను సంప్రదించగా చిన్న చిన్న ప్రమాదాలేనని, ఎటువంటి ప్రాణాపాయం లేదని పేర్కొన్నారు.

క్రీడల్లో రాణించిన రెవెన్యూ సిబ్బందికి సత్కారం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: అనంతపురంలో జరిగిన రాష్ట్ర రెవెన్యూ క్రీడల్లో రాణించిన ప్రత్తిపాడు సిబ్బందిని తహసీల్దార్ ఎం.సూర్యప్రభ మంగళవారం సత్కరించారు. కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్టులో పెద్దిపాలెం వీఆర్వో సత్తిబాబు, గజ్జనపూడి వీఆర్ఏ అనిల్ ఉన్నారు. వీరితో పాటు పెద్దాపురం డివిజన్ సర్వేయర్ల సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్కే బషీర్‌ను సహచరులతో కలిసి తహసీల్దార్ సత్కరించారు.

సిబ్బందితో తహసీల్దార్ సూర్యప్రభ

సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎస్ఈ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: జిల్లాలో సాగునీటి వ్యవస్థకు గోదావరి, ఏలేరు వరదలతో గట్లు కొట్టుకుపోవడం, గండ్లు పడ్డాయి. అయినప్పటికీ ప్రస్తుత ఖరీఫ్, రానున్న రబీ పంటకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని జలవనరులశాఖ ఎస్ఈ గోపీనాథ్ తెలిపారు. కాకినాడలో మంగళవారం జరిగిన డీడీఆర్‌సీ సమావేశంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎస్ఈని ఏలేరుపై ప్రధాన సాగునీటి నిర్మాణాల వద్ద అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను పరిశీలించాలని సూచించారు. దీనిపై ఎస్ఈ కిర్లంపూడి మండలం ముక్కొల్లు రెగ్యులేటరు ఏలేరు వరదలకు దెబ్బతిన్న ప్రధాన సాగునీటి నిర్మాణాలను ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మను బస్వా వీరబాబుతో కలిసి రెగ్యులేటరు కుడికాలువ హెడ్‌స్లూయిస్, దెబ్బతిన్న వాలుకాలువను పరిశీలించారు. ఆ ప్రదేశంలో చేపట్టాల్సిన పనులను డీఈఈ రవికుమార్, ఏఈఈ శ్రీనివాసరావుకు సూచించారు. ఎస్ఈ మాట్లాడుతూ.. ఏలేరు వరదలు వల్ల కాలువ గట్లకు 44చోట్ల గండ్లు పడ్డాయని తెలిపారు. వీటిలో తాత్కాలిక పద్ధతిపై అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు, శాశ్వతంగా చేపట్టాల్సిన పనులకు అంచనాలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఏలేరు ప్రాజెక్టులో ప్రస్తుతం 22 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని దీనివల్ల ఆయకట్టుకు, ఇతర అవసరాలకు ఇబ్బందులు ఉండవన్నారు.

జగనన్న కాలనీలు.. కానరాని వసతులు

లబ్ధిదారుల అవస్థలు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ఇళ్లు కాదు.. ఏకంగా ఊళ్లనే నిర్మిస్తున్నామంటూ గత పాలకుల గొప్పలు నీటి మూటలుగా మారాయి. ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నా నివాసయోగ్యంగా లేకపోవడంతో రోజూ అవస్థలు పడుతున్నారు. సుమారు మూడేళ్లు గడుస్తున్నా నేటికి కాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు సమకూరలేదు. ఇక వానొస్తే రాకపోకలు ప్రయాసే. కూటమి నాయకులు కాలనీలోని మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రాజుపేట కాలనీలో వాన నీటితో మట్టిరోడ్డు

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

తుని మండల పరిధిలోని పట్టణ ప్రాంతానికి చెందిన నాలుగు వేల మంది లబ్ధిదారులకు రాజుపేట గ్రామ పరిధిలో సుమారు 100 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. ఈ లేఅవుట్‌లో సుమారు 1300కు పైగా ఇళ్ల నిర్మాణపనులు పూర్తిచేయగా మరికొన్ని నిర్మాణదశలోనే నిలిపివేశారు. ఈ కాలనీలో రహదారులు, కాలువలు ఏర్పాటు చేయకపోవడం, పంపిణీ చేసిన స్థలాలు పొలాలు కావడంతో వానొస్తే అడుగువేయలేని పరిస్థితి. అదేవిధంగా ఎస్.అన్నవరం, హెచ్.కొత్తూరు, వి.కొత్తూరు, లోవకొత్తూరు, ఎన్.సూరవరం తదితర గ్రామాల పరిధిలోని జగనన్న కాలనీల్లో కనీసం వంద నుంచి నాలుగు వందల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా దాంట్లో 60 శాతం మంది ఇళ్లనిర్మాణం చేపట్టారు. నివాసం ఉంటున్న కాలనీలోనూ ఇదే పరిస్థితి. పూర్తిస్థాయిలో విద్యుత్తు, తాగునీరు సైతం లేకపోవడంతో రోజూ ఇబ్బంది పడుతున్నారు. కూటమి నాయకులు తమ సమస్యను పరిష్కరించడంపై దృష్టిసారించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలేశ్వరం శాఖ వార్షికోత్సవం మంగళవారం జరిగింది. శాఖాధికారి శివ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ ప్రముఖులు పాల్గొని బ్యాంకు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఉమ్మిడి వెంకట్రావు, డా.గోపు శ్రీనివాస్, ఊర కృష్ణమూర్తి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

విద్యావంతులకు పట్టాభిషేకం

☛ నేడు ఆర్‌యూ నాలుగో స్నాతకోత్సవం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 12వ తేదీన జరిగే వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు వీసీ వెంకటబసవ రావు తెలిపారు. 2017 నుంచి ఇప్పటి వరకు డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారు. గవర్నర్ అబ్దుల్‌నజీర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ప్రధాన వక్తగా ఏఎం గ్రీన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రామకుమార్ రానున్నారు. ఆర్‌యూ క్యాంపస్‌లోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో 2 వేల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. స్నాతకోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యతను 11 బృందాలకు అప్పగించారు. వేదికపై గవర్నర్‌తో పాటు ప్రోఛైర్మన్, వైస్ ఛైర్మన్, వర్సిటీ రెక్టార్, రిజిస్ట్రార్, ఈసీ సభ్యులు ఉంటారు.

75 మందికి బంగారు పతకాలు

ఇంజినీరింగ్‌లో 15, పీజీలో 60 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు. పీహెచ్‌డీలో 283, పీజీలో 889, డిగ్రీలో 17,224 మంది పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. స్నాతకోత్సవంలో భాగంగా 394 మందికి పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఇన్ అడ్వాన్స్‌డ్ కింద 3,389 మంది అభ్యర్థులు పట్టాలు పొందారు. 14,613 మందికి సమాచారం చేరవేశారు. పట్టాలు అందుకున్న అభ్యర్థుల కోసం ప్రత్యేక ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేశారు.


విద్యుత్తు వెలుగుల్లో పరిపాలన భవనం

మొదటిసారి గవర్నర్ రాక

రాయలసీమ విశ్వవిద్యాలయం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు స్నాతకోత్సవాలు జరిగాయి. వీటిని అప్పటి వీసీలే నిర్వహించారు. 4వ స్నాతకోత్సవానికి మాత్రం గవర్నర్ హాజరు కానున్నారు. దీంతో క్యాంపస్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిఘా పెట్టాలి.. ముష్కరుల పని పట్టాలి

- రైల్వేస్టేషన్లలో అధునాతన తనిఖీ వ్యవస్థ అవసరం

ఆదోని రైల్వేస్టేషన్

ఆదోని: నిత్యం ప్రయాణికుల సంఖ్య : 6000; రైళ్ల రాకపోకలు (వారాంతం కలిపి) : 27; ప్లాట్‌ఫామ్‌లు : 4

కర్నూలు: 30,000 / 64 / 3

డోన్: 2,500 / 45 / 5

నంద్యాల: 5,000 / 24 / 2

గుంతకల్లు

గుత్తి

కదలికలు గుర్తించాలి

వాణిజ్య పరంగా రెండో ముంబయిగా పేరుగాంచిన ఆదోని రైల్వేస్టేషన్ నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రయాణికులతో పాటు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అన్ని ప్లాట్‌ఫామ్‌లపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ మరిన్ని అవసరముంది. ఈ స్టేషన్ నుంచి దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, సికింద్రాబాద్, కన్యాకుమారి, దిల్లీ తదితర ప్రాంతాలకు రైళ్లు నడుస్తుంటాయి. స్టేషన్ ముఖద్వారంలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ల అవసరం ఉంది. రైల్వేస్టేషన్ బయటి ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే జనం కదలికలను గుర్తించి అనుమానాస్పద వ్యక్తులపై చర్యలు తీసుకోవచ్చు. ప్రయాణికులకు అవసరమైన భద్రత కల్పించొచ్చు. – న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, ఆదోని, నంద్యాల ప్రధాన రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్ వరకు వివిధ రైళ్లు నడుస్తున్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు వస్తుంటారు. దిల్లీలో పేలుడు ఘటన జరిగిన నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో నిఘా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉంది.

పాత ప్రధాన మార్గంలో ఉన్న డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్

గస్తీ పెంచాలి

కర్నూలు రైల్వేస్టేషన్ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కన్యాకుమారి తదితర ప్రాంతాలకు జనం రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ నేపథ్యంలో ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు.. ఏవైనా ఘటనలు జరిగితే గుర్తించేందుకు వీలుగా 34 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఉన్నప్పటికీ ప్రయాణికులు వీటి మీదుగా వెళ్లడం లేదు. కర్నూలు రైల్వేస్టేషన్‌లో అమృత్ నిధులతో వివిధ పనులు చేపట్టారు. ఇవి ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి. పనులు జరుగుతున్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు సైతం స్టేషన్‌లో నిత్యం తిరుగుతుంటారు. వీరిపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ముఖ్యం

డోన్ రైల్వే జంక్షన్ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ ప్లాట్‌ఫామ్‌లపై మరిన్ని అధునాతన సీసీ కెమెరాలు బిగించడం ద్వారా అందరి కదలికలను గుర్తించొచ్చు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద కానరాని డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్

బ్యాగ్ స్కానర్లతో భద్రత

నంద్యాల రైల్వేస్టేషన్‌లో అమృత్ నిధులతో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పార్కింగ్ ఏర్పాటు, ప్లాట్‌ఫామ్‌లను విస్తరించడంతో పాటు లిఫ్ట్ పనులు చేపడుతున్నారు. జిల్లా కేంద్రం కావడంతో స్టేషన్‌లో రద్దీ పెరిగింది. ప్రస్తుతం మరో 40 సీసీ కెమెరాల ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. అవసరమైన ప్రాంతాల్లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, బ్యాగ్ స్కానర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. – న్యూస్‌టుడే, నంద్యాల నేరవిభాగం

శ్వేత.. పరుగు విజేత

ఆదోని పట్టణానికి చెందిన ఎస్.శ్వేతారెడ్డి ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ప్రతిభ చాటారు. వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు అందుకున్నారు. ఈనెల 8వ తేదీన తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన పోటీల్లో భాగంగా ఎస్.శ్వేతారెడ్డి 2 వేల మీటర్ల పరుగు పందెం స్టెపల్ చేస్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రిలిమ్స్, క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్స్‌లో ప్రతిభ చూపి ఫైనల్స్ పోటీకి అర్హత సాధించారు. ఫైనల్స్‌లో ఐదో స్థానంలో నిలిచారు. 39 ఏళ్ల వయస్సు ఉన్న ఆమె గృహిణిగా ఉంటూనే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని భావించారు.

- రెండేళ్లుగా 1,500 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెంలో శిక్షణ తీసుకుంటున్నారు. నిత్యం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఉదయం పూట సాధన చేస్తున్నారు. గతేడాది కోల్‌కతాలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో 800 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ చాటారు. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

అబలకు అండ

- ఆపద సమయంలో ఫోన్ చేస్తే సాయం

మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. 24 గంటలూ ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటాయి. గృహహింసకు గురైనా, దాడులు జరిగిన సమయంలో బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వారికి వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకొని బాధితులకు చేయూతనిస్తారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పోలీసు హెల్ప్‌లైన్ : 100
మహిళలు, విద్యార్థినులను ఎవరైనా వేధించినా 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

సైబర్ నేరాలు : 1930
కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకొంటారు. ఈ క్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరును ఆశ్రయించొచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపైనా ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలను నిలిపేస్తారు.

జాతీయ న్యాయ సాయ కేంద్రం : 15100
న్యాయస్థానాల్లో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

మహిళా సహాయ కేంద్రం 181
మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకొని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు.

సహకరిస్తే.. ఉపాధి సాకారం

☛ 2017లో జైన్ ఇరిగేషన్ సంస్థతో ఒప్పందం

☛ గత ప్రభుత్వ హయాంలో చేయూత కరవు

తంగడంచలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థకు కేటాయించిన స్థలం

ఈనాడు, కర్నూలు : నంద్యాల జిల్లా నందికొట్కూరు సమీపంలోని తంగడంచలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ అడుగులు ముందుకు పడటం లేదు. పీవీసీ, హెచ్‌డీపీఈ పైపులు, వ్యవసాయ ఉత్పత్తులు, స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలతో పాటు పలురకాల పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని 2017లో ఈ సంస్థ ప్రతిపాదించింది. పది వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ప్రకటించింది. ఈ సంస్థకు అప్పట్లో తెదేపా ప్రభుత్వం అనుమతులిచ్చి భూమి సైతం కేటాయించింది. ఒప్పందం ప్రకారం ఆ సంస్థ నిర్వహణకు అవసరమైన నీరు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలి.

ప్రాజెక్టు పేరు: జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్
కేటాయించిన భూమి: 623.40 ఎకరాలు
ఎంత పెట్టుబడి: రూ.335 కోట్లు

వైకాపా అధికారంలోకి రావడంతో..

2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీనిని డోన్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయాలని నాటి మంత్రి బుగ్గన సూచించారు. అప్పటికే భూ కేటాయింపులు జరగడం.. వసతులు సమకూర్చుకోవడంతో ప్రతిపాదనకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో సంస్థ సమీపం నుంచి వేయాల్సిన ముచ్చుమర్రి-ఓర్వకల్లు పైపులైను పనులను మార్చేశారు. గత ఒప్పందం ప్రకారం.. నీటి సౌకర్యం కల్పిస్తే తొమ్మిది నెలల్లో పరిశ్రమ నిర్మాణాన్ని పూర్తిచేసి ఉత్పత్తి మొదలుపెట్టేందుకు జైన్ ఇరిగేషన్ సంస్థ సుముఖంగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

పది వేల మందికి ఉపాధి

సంస్థకు అవసరమైన నీరు, విద్యుత్తు అందించేలా రెండు నిర్ణయాలు తీసుకుంటే పది వేల మందికి ఉపాధి లభిస్తుంది. ముచ్చుమర్రి-ఓర్వకల్లు పైపులైను నిర్మాణ మార్గం మారిన నేపథ్యంలో నందికొట్కూరు నుంచి జైన్ ఇరిగేషన్ సంస్థ వరకు పైపులైను వేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం జైన్ ఇరిగేషన్ సంస్థ పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమతోపాటు అదనంగా ఉల్లిపొడి తయారీ కూడా చేపట్టాలని నిర్ణయించింది. ఇవి సాకారమైతే ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఉల్లి, టమాటా రైతులకు సైతం మేలు చేకూరుతుంది.

పరిశ్రమలతో భారీగా ఉపాధి అవకాశాలు

■ రాష్ట్ర మంత్రి టీజీ భరత్

ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, ఓర్వకలు : కర్నూలులో రిలయన్స్ సంస్థ చరిత్ర సృష్టించనుందని.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బేవరేజెస్ కర్మాగారాన్ని బ్రాహ్మణపల్లిలో ఏర్పాటుచేస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లిలో ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేసే కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రూ.2,308 కోట్లతో ఏర్పాటుచేసే ఈ సంస్థ కారణంగా పెద్దఎత్తున ఉపాధి లభిస్తుందన్నారు.

గుట్టపాడులో సిగాచి ఫార్మా కంపెనీ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి భరత్, చిత్రంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ డా.సిరి తదితరులు

- వర్చువల్ శంకుస్థాపనలో భాగంగా కర్నూలులోని రిలయన్స్ కన్జ్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సంస్థ ఉపాధ్యక్షుడు అర్పన్‌బసుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. బసు ప్రసంగిస్తూ ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని.. ఫిబ్రవరి నెలాఖరుకు మిగిలిన పనులు పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

- కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం మురువాణిలో 30.68 ఎకరాల్లో, దేవనకొండ మండలం కప్పట్రాళ్లలో 10 ఎకరాలు, బ్రాహ్మణపల్లిలో 35.56 ఎకరాలు, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం ఆర్.కృష్ణాపురంలో 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.

- గుట్టపాడులో రూ.280 కోట్లతో ఏర్పాటుచేయనున్న సిగాచి ఇండస్ట్రీస్‌కు, రూ.90 కోట్లతో ఏర్పాటుచేయనున్న ఆర్.పి.ఎస్. ఇండస్ట్రీస్‌కు సంబంధించి మంత్రి టి.జి.భరత్ శిలాఫలకం ఆవిష్కరించారు. సిగాచి సంస్థ మరో రూ.1,000 కోట్ల పెట్టుబడి ఓర్వకల్లులో పెట్టేందుకు ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రైళ్లలో రవాణాకు వీలుగా గుట్టపాడులో రైల్వే సైడింగ్ సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. ఓర్వకల్లులో రూ.23 వేల కోట్ల పెట్టుబడితో మరో సెమీకండక్టర్ పరిశ్రమ రానుందన్నారు. సిగాచి, ఆర్పీఎస్ పరిశ్రమలకు సీఎం తొలుత వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ముఖ్యమంత్రి చేయూత

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మెల్‌స్టార్ ఏవియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ఏర్పాటు చేయనున్న పైలెట్ శిక్షణ కేంద్రానికి ముఖ్యమంత్రి మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రితో పాటు ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ మొదటి దశలో రెండెకరాల్లో రూ.100 కోట్లతో ఈ కేంద్రం ఏర్పాటు కానుందన్నారు. ఆ సంస్థ డైరెక్టర్ కశ్యప్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, పక్కన ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు

చెదిరిన వంతెన.. పల్లెలకు చింతేనా

వర్షాలకు వంతెన చెదరడంతో పల్లెలకు కష్టాలు తప్పడం లేదు. కృష్ణగిరి మండలం ఆలంకొండ, కటారుకొండ గ్రామాల మధ్య ఉన్న వంతెనపై సిమెంటు మార్గం చెదిరిపోయింది. ఇదే దారి మీదుగా డోన్ నుంచి కోడుమూరుకు జనం వెళ్తుంటారు. దారంతా గోతుల మయంగా మారింది. ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి వంతెన నిర్మించి సమస్య లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. – న్యూస్‌టుడే, ఆలంకొండ(కృష్ణగిరి)

మొక్కజొన్న రైతులను ఆదుకోండి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. ఆమె మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. నృసింహ స్వామి ప్రతిమను ముఖ్యమంత్రికి బహూకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శిల్పుల ప్రతిభను సీఎం ప్రశంసించారన్నారు. అహోబిల దేవస్థానానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా తాను ప్రారంభించిన చర్యలను సీఎంకు వివరించినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

నీరుంది.. నిర్వహణే లేకుంది

☛ అధ్వానంగా పంట కాల్వలు

ఈ చిత్రంలో కనిపిస్తున్నది.. ఎడమ పంట కాల్వ. దీని కింద సుమారు 3,752 ఎకరాల ఆయకట్టు ఉంది. రబీ సీజన్‌లో పంట కాల్వలకు నీటిని విడుదల చేస్తుంటారు. 0 కి.మీ నుంచి 2 కి.మీ. వరకు కాల్వలో గడ్డి, జమ్ము విపరీతంగా పెరిగిపోయింది. ఫలితంగా నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

జలాశయం వివరాలు ఇలా..
- ప్రాజెక్టు పేరు: సంజీవయ్యసాగర్
- ఆధారపడిన మండలాలు: గోనెగండ్ల, కోడుమూరు, కృష్ణగిరి, దేవనకొండ
- నీటి నిల్వ సామర్థ్యం: 5.25 టీఎంసీలు
- ప్రస్తుత నీటి నిల్వ: 4.0 టీఎంసీలు
- కుడి కాల్వ పొడవు: 36 కి.మీ.లు
- ఎడమ కాల్వ పొడవు: 25 కి.మీ.లు
- వీటి పరిధిలోని తూములు: 49
- ఆధారపడిన నీటి పథకాలు: డోన్, కృష్ణగిరి, పత్తికొండ, కర్నూలు

గోనెగండ్ల, న్యూస్‌టుడే : ఈ ఏడాది ఎగువ ప్రాంతాల్లో వర్షాలు సమృద్ధిగా పడటంతో గాజులదిన్నె ప్రాజెక్టు నీటితో కళకళలాడుతోంది. దీని కింద సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పంటలకు సాగునీరు అందించే డిస్ట్రిబ్యూటరీ కాల్వల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఫలితంగా పొలాలకు నీరందడం గగనంగా మారింది.

అన్నదాతలపైనే భారం

గాజులదిన్నె జలాశయం పరిధిలో 11 సాగునీటి సంఘాలున్నాయి. వీటి పరిధిలో పిల్ల కాల్వలున్నాయి. నిర్వహణ కరవవడంతో రైతులపై భారం పడుతోంది. వారే స్వయంగా తలా ఓ చేయి వేసుకొని పిల్ల కాల్వల్లో ముళ్ల పొదలు, పూడికతీత పనులు చేపడుతున్నారు. కాల్వల అభివృద్ధికి నిధులు సమకూరడం లేదని సాగునీటి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

■ ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి కారణంగా చాలామంది రైతులు నష్టపోయారు. ఖరీఫ్‌లో చాలావరకు పంటలు చేతికిరాలేదు. ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం పూర్తిస్థాయికి చేరడంతో కర్షకులు రబీ సాగుపై ఆశలు పెంచుకున్నారు.

■ ప్రాజెక్టు ఏఈ చిన్నఅలీ మాట్లాడుతూ నీటి విడుదలపై త్వరలో ప్రకటన రానుందన్నారు. కాల్వల మరమ్మతులకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, కృష్ణగిరి మండలంలోని పంట కాల్వకు రూ.2 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు.

14 నుంచి ఎమ్మెస్సీ సైకాలజీ ప్రాక్టికల్స్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకి సంబంధించి రెండో ఏడాది ఎమ్మెస్సీ సైకాలజీ పబ్లిక్ ప్రాక్టికల్స్ ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ ఓబులేసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 30 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

గెలుపు యోగం
బాలికా విద్యాలయాలు.. సమస్యల లోగిళ్లు
6లో

WANTED IIT FACULTY
Required well experienced Teacher to teach 6th to 8th Class IIT MATHEMATICS. Salary commensurate with experience . Demo on 14-11-2025.
NIVEDITHA HIGH SCHOOL
KOTHAKOTA (M), Wanaparthy Dist. Telangana State. PH: 9182776731, 9985868758, 9912435154



ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

వైభవంగా కల్యాణోత్సవం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో చేపట్టిన విశ్వశాంతి మహాయాగం దిగ్విజయంగా కొనసాగుతోంది. కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం హోమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు.

(c) eenadu

కలుషిత జలం రోగాలతో జనం

మండల పరిధిలోని పుట్టపాశం గ్రామ బీసీ కాలనీ ప్రజలకు తాగు నీరు అందించేందుకుగాను మూడు చోట్ల నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణను పంచాయతీ అధికారులు గాలికొదిలేశారు. ఫలితంగా అవి అధ్వానంగా మారాయి. శుభ్రం చేయకపోవడంతో పాచి పట్టి భరింపరాని దుర్గంధం వస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు కలుషితమవుతున్నా అధికారులు దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

వైద్య విద్యార్థుల చెంత.. మురుగు చింత

కర్నూలు వైద్య కళాశాల ఆవరణలో ఉన్న విద్యార్థుల వసతిగృహాల చుట్టూ మురుగు పేరుకుపోయి అధ్వానంగా మారింది. ఎటు చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. విద్యార్థులు దుర్వాసన, దోమలతో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. రాత్రి విధులు ముగించుకొని వస్తుంటే విషపురుగులు సంచరిస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉండలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - ఈనాడు, కర్నూలు

నిర్మాణం పూర్తయినా.. దాహార్తి తీరదు

మద్దికెరలోని మద్దమ్మ కుంట వద్ద రూ.50 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు పూర్తయి ఏడాది గడిచింది. గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం రూ.2.20 కోట్లతో నాలుగు ట్యాంకులు నిర్మించారు. ఇప్పటి వరకు ఒక్క ట్యాంకును మాత్రమే ప్రారంభించారు. మిగతా మూడు ప్రారంభానికి నోచుకోలేదు. అధికారుల ఒత్తిడితో పనులు పూర్తిచేశారు. కానీ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్యాంకులను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

షైనింగ్ స్టార్స్‌ను తయారు చేయండి

ఎస్‌వోలతో సమీక్షిస్తున్న డైరెక్టర్ దేవానందరెడ్డి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కస్తూర్బా పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు నాణ్యమైన బోధన అందించి షైనింగ్ స్టార్స్‌గా తీర్చిదిద్దాలని కేజీబీవీల రాష్ట్ర డైరెక్టర్ దేవానందరెడ్డి ఎస్‌వోలకు పిలుపునిచ్చారు. నగరంలోని వీలెర్నింగ్ కార్యాలయంలో డీఈవో శామ్యూల్‌పాల్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల ఎస్‌వోలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు పాఠ్యాంశాలపై పట్టు సాధించే విధంగా చూడాల్సిన బాధ్యత ఎస్‌వోలపై ఉందన్నారు. బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జీసీడీవో స్నేహలత, ఎస్‌వోలు పాల్గొన్నారు.

గెలుపు యోగం

★ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడమే కాదు.. విజయాలనూ సాధించవచ్చని పలువురు విద్యార్థులు నిరూపిస్తున్నారు. ప్రభుత్వం యోగాకు క్రీడా కోటా వర్తింపజేయడంతో.. దీన్ని నేర్చుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు. గత రెండేళ్లుగా ఎస్జీఎఫ్‌లో యోగా పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను పంపుతున్నారు. కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో పలు పాఠశాలల విద్యార్థులకు ఇటీవల పలు విభాగాల్లో యోగాసనాల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేశారు.

రిథమిక్ విభాగంలో రాణి

ఆస్పరి మండలం పుప్పాలదొడ్డి గ్రామానికి చెందిన సుంకులమ్మ, రమేశ్ దంపతుల కుమార్తె ఉషారాణి స్థానిక కస్తూర్బా విద్యాలయంలో పదో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి పాఠశాలలో యోగా సాధన ప్రారంభించింది. ● 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● 2024 సెప్టెంబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన పోటీల్లో అండర్-14 రిథమిక్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ● 2024 ఆగస్టులో గుంటూరులో, అక్టోబరులో వైజాగ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్రస్థాయిలో పతకం సాధించడమే లక్ష్యమని ఉషారాణి చెబుతోంది.

ఆహా అనిపిస్తున్న అతిహా

కర్నూలు మండలం లక్ష్మీపురానికి చెందిన బీబీ, షేక్షావలి దంపతుల కుమార్తె అతిహా స్థానిక కేజీబీవీలో పదో తరగతి చదువుతోంది. మూడేళ్ల నుంచి యోగా సాధన చేస్తోంది. ఆర్టిస్టిక్ సోలో యోగాలో నైపుణ్యం సాధించింది. ● 2024 సెప్టెంబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన యోగాసన పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. ● 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● 2024 ఆగస్టులో గుంటూరులో, అక్టోబరులో వైజాగ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించడమే తన లక్ష్యమంటోంది అతిహా.

లావణ్య ప్రావీణ్యం

ఆళ్లగడ్డకు చెందిన యశోద, నరసింహ దంపతుల కుమార్తె లావణ్య పేరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి పాఠశాలలో యోగా నేర్చుకుంటోంది. ట్రెడిషనల్ యోగాలో ప్రావీణ్యం సాధించింది. ● 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం అందుకుంది. ● 2024 సెప్టెంబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన పోటీల్లో అండర్-17 ట్రెడిషనల్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ● 2024 ఆగస్టులో గుంటూరు, అక్టోబరులో వైజాగ్‌లో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది.

మైనారిటీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి, మైనారిటీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జిల్లాలోని ప్రతి మైనారిటీకి అందేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఇమామ్‌లు, మౌజన్ల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. మైనారిటీ విద్యార్థుల కోసం వసతిగృహాలు ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ మైనారిటీ వర్గాల సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేసీ నూరుల్ ఖమర్, డీఎస్‌డబ్ల్యూవో సమీనా పర్వీన్, డీఎస్పీ మహబూబ్‌బాషా, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కర్నూలులో గవర్నర్ పర్యటన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ బుధవారం కర్నూలులో పర్యటించనున్నారు. ఉదయం 10.35 గంటలకు ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు చేరుకుంటారు. రోడ్డు మార్గంలో 10.50కు రాయలసీమ విశ్వవిద్యాలయానికి చేరుకుంటారు. 12.15 గంటల వరకు రాయలసీమ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న 4వ కాన్వకేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.35 నుంచి 2.20 గంటల వరకు భోజన విరామం ఉంటుంది. 2.30నుంచి 3.30 గంటల వరకు ఎ.క్యాంపులో ఉన్న మాంటిస్సోరి స్కూల్లో విద్యాసంస్థల స్వర్ణోత్సవాల్లో గవర్నర్ పాల్గొననున్నారు.

మాంటిస్సోరి స్వర్ణోత్సవాలు..

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : మాంటిస్సోరి పాఠశాలల స్వర్ణోత్సవాలను ఈనెల 12వ తేదీ నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ రాజశేఖర్ మంగళవారం తెలిపారు. తమ విద్యాసంస్థ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేడుకలకు గవర్నర్ అబ్దుల్‌నజీర్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఆయనతోపాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య, వినూత్న బోధన పద్ధతులతోనే మంచి ఫలితాలు సాధ్యమైనట్లు చెప్పారు.

కుప్పకూలిన అన్నదాత

రవికుమార్ (పాత చిత్రం)

కోతిరాళ్ల(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పొలం నుంచి పత్తి దిగుబడులు ఇంటికి తరలించి, బస్తాలు కిందికి దించుతున్న ఓ రైతు అకస్మాత్తుగా కుప్పకూలి ప్రాణాలు వదిలిన ఘటన మంగళవారం కోతిరాళ్ల గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు రవికుమార్(40) తనకున్న కొద్దిపాటి పొలంతో పాటు మరికొంత కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేశారు. పంట కోత చేపట్టి, దిగుబడులను ఇంటికి చేర్చే క్రమంలో చాతిలో నొప్పి ఉందని ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన ఇరుగుపొరుగువారు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య రామాంజనమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.11,501

కర్నూలు మార్కెట్: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.11,501 పలికింది. వేరుసెనగకాయలు రూ.7,099, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.2,800, ఆముదాలు రూ.5,879, వాము రూ.8,069, మొక్కజొన్న రూ.1,787, కందులు రూ.6,660, కందుల వడకలు రూ.2,202, శనగలు రూ.5,681, ఉల్లి రూ.1,179, కొర్రలు రూ.2,119, మినుములు రూ.2,160, సజ్జలను రూ.2,301తో వ్యాపారులు ఈ-నామ్ పద్ధతిలో కొనుగోలు చేశారు.

తగ్గిన పత్తి ధరలు.. అన్నదాతల ఆందోళన

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పత్తి ధరలు మరింత తగ్గాయి. 9,029 క్వింటాళ్ల పత్తి అమ్మకానికి వచ్చింది. క్వింటాలు కనిష్ఠంగా రూ.3,961, గరిష్ఠంగా రూ.7,322, మధ్య ధర రూ.7,011 పలికాయి. పత్తి గింజల ధర తగ్గడంతోపాటు తేమ శాతం కారణంగా ధరలు పతనమయ్యాయని మార్కెట్‌వర్గాలు తెలిపాయి. తుపాన్ల కారణంగా, దిగుబడి రూపంలో నష్టపోయిన రైతులను ధరలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.

అనిశా వలలో డోన్ డిప్యూటీ తహసీల్దారు

పట్టుబడిన డిప్యూటీ తహసీల్దారు సునీల్‌రాజు

డోన్, న్యూస్‌టుడే: డోన్ తహసీల్దారు కార్యాలయంలో ఓ రెవెన్యూ అధికారి లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కాడు. చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చేందుకు లంచం తీసుకుంటుండగా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. తహసీల్దారు కార్యాలయంలో అనిశా డీఎస్పీ సోమన్న వివరాలు వెల్లడించారు. వెల్దుర్తి మండలం గుంటుపల్లెకు చెందిన రైతు దామ వేణుగోపాల్ కుటుంబానికి సంబంధించి డోన్ మండలం జగదుర్తి రెవెన్యూ పరిధిలోకి వచ్చే 20-1, 20-బీ2, 27-బీ2 సర్వే నంబర్లలో 10 ఎకరాల భూమి ఉంది. అది చుక్కల భూమిగా చూపిస్తుండటంతో పట్టా భూమిగా మార్చేందుకు డిప్యూటీ తహసీల్దారు సునీల్‌రాజు రూ.60 వేలు డిమాండ్ చేశారు. రూ.35వేలు ఇచ్చేందుకు రైతు వేణుగోపాల్‌ను ఒప్పించారు. లంచం ఇచ్చేందుకు ఇష్టపడని బాధితరైతు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో రైతు నుంచి డీటీ సునీల్ రాజు రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఇందులో ఇంకా ఎవరి పాత్ర ఉందనేది విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారించి బుధవారం అరెస్టు చూపుతామన్నారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు కృష్ణయ్య, శ్రీనివాసులు, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ చట్టం తీసుకురావాలి

న్యాయవాదులు కృష్ణప్రసాద్, ఈశ్వరయ్యకు స్వాగతం పలుకుతున్న బీబీఏ సభ్యులు

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ డోన్ బార్ అసోసియేషన్ సభ్యులు ఎల్.కృష్ణప్రసాద్, కె.ఈశ్వరయ్య చేపట్టిన పాదయాత్ర మంగళవారం మధ్యాహ్నం విజయవాడకు చేరుకుంది. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా ఇతర న్యాయవాదులు సాదర స్వాగతం పలికారు. బాషా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ చట్టం అమలయ్యే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. డోన్ సభ్యుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ చట్టం తప్పనిసరి, అని దీని అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యాచరణ కమిటీ ఏర్పాటు

బెజవాడ బార్ అసోసియేషన్ నుంచి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కార్యాచరణ కమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్, సభ్యులుగా బత్తుల సాయి, భైపూడి నాగేశ్వరరావు, పి.జయలక్ష్మిలను నియమించారు. ఈ కార్యక్రమంలో జి.వరాహలక్ష్మి, ఎ.రాజా, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అందరూ సేవాభావంతో పనిచేయాలి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: తెదేపాపై విశ్వాసం, సేవల్లో నిబద్ధత, సేవాభావం కలిగి ఉండి నిజమైన కార్యకర్తలుగా మెలగాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కేసీ హరిలు పిలుపునిచ్చారు. స్థానిక తెదేపా కార్యాలయం వద్ద మంగళవారం తెదేపా జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. న్యూ దిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లలో మృతి చెందిన వారికి నివాళి అర్పించారు. అనంతరం డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపాకు విలువలే బలమని, ప్రతి బూత్ స్థాయిలో పసుపు జెండా ఎగురవేయడం మన కర్తవ్యమన్నారు. ప్రజల మధ్య ఉండి.. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయిలో క్రమపద్ధతిగా పని చేస్తే పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శులు ఫణిరాజ్, రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హరికిషన్, సీనియర్ నాయకుడు లక్ష్మీరెడ్డి, పార్టీ మండలాల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కేసీ హరి, ఎమ్మెల్యే కోట్ల

బాలికా విద్యాలయాలు.. సమస్యల లోగిళ్లు

వసతుల కొరతతో అవస్థలు

అధ్వానంగా పంచలింగాల కేజీబీవీ భవనం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యా బోధన.. ఫలితాల సాధనలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ముందుంటున్నాయి. దీంతో వీటిలో తమ కుమార్తెలను చేర్పించేందుకు చాలామంది తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. పోటీ పెరగడంతో వీటిలో సీటు కోసం సర్పంచి నుంచి ఎమ్మెల్యే, మంత్రుల వరకు సిఫార్సు చేయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంత ప్రాధాన్యమున్న కేజీబీవీల్లో సమస్యలు తిష్టవేశాయి. విద్యార్థినులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో పాటు సిబ్బంది మధ్య సఖ్యత లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికితోడు వసతుల కొరత వేధిస్తోంది. జిల్లా పర్యటనకు వచ్చిన కేజీబీవీ రాష్ట్ర డైరెక్టర్ దేవానందరెడ్డి 26 కేజీబీవీల ఎస్‌వోలతో మంగళవారం సమావేశమయ్యారు. కేజీబీవీల్లో నెలకొన్న సమస్యలను వారు ఆయన ఎదుట ఏకరువుపెట్టారు. కేజీబీవీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన డీఈవో శామ్యూల్‌పాల్, జీసీడీవోను ఆదేశించారు.

ఎస్‌వోలు ఏం చెప్పారంటే..

❖ చాలా మండలాల్లోని కేజీబీవీలకు ప్రహరీలు లేవు. మురుగునీరు బయటికి వెళ్లే మార్గం లేదు. దీంతో విద్యాలయాల ఆవరణలోనే మురుగు నిలిచి దుర్వాసన వస్తోందని ఎస్‌వోలు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

❖ పంచలింగాల, కోసిగి, కౌతాళం, మద్దికెర, నందవరం, మంత్రాలయం కేజీబీవీల్లో బోరు ఉన్నప్పటికీ సరిపడ నీళ్లు అందడం లేదు.

❖ పంచలింగాల కేజీబీవీకి చెందిన విద్యుత్తు నియంత్రిక నుంచి బయటి వ్యక్తులు కనెక్షన్ తీసుకున్నారు. దీంతో బడిలో ఉన్న ఫ్యాన్లు, బల్బులు తరచూ పాడవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్ సమస్యలు తలెత్తుతున్నాయి. కోసిగి కేజీబీవీలోనూ విద్యుత్తు సమస్య నెలకొంది.

❖ కోడుమూరు, కృష్ణగిరి కేజీబీవీలకు ఏఎన్ఎం లేక బయట ఉన్న వైద్యులను సంప్రదించాల్సి వస్తోంది.

❖ జిల్లాలోని 26 కేజీబీవీల్లో బోధనేతర సిబ్బంది పూర్తిస్థాయిలో లేరు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్‌వోలు వివరించారు.

ఆటలకు చోటేదీ..?

విద్యార్థినులను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం చెబుతోంది. కస్తూర్బా విద్యాలయాలకు క్రీడా మైదానాలు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. కేజీబీవీలో ఉన్న హాల్‌లోనే క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్నారు. అరకొర వసతుల మధ్య తీసుకున్న శిక్షణతోనే రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. వీరికి క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి తేవడంతో పాటు అవసరమైన ఆట పరికరాలు సమకూర్చాల్సిన అవసరం ఉంది.

ఉపాధి శిక్షణ.. భవితకు నిచ్చెన

★ ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు

క్షేత్రపర్యటనలో విద్యార్థులతో ప్రిన్సిపల్ సుంకన్న

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కాలంతోపాటు చదువు మారుతోంది. వృత్తి విద్య ద్వారా విద్యార్థులకు ఉపాధిపై మొదటి నుంచే అవగాహన కలుగుతోంది. ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా కళాశాలల్లో చదువుకుంటున్నప్పుడు భవితకు భరోసా కల్పించేలా వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు రకాల కోర్సుల్లో విద్యార్థులు ఓజేటీ(ఆన్ జాబ్ ట్రైనింగ్) శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో థియరీతో పాటు క్షేత్రస్థాయిలో నైపుణ్యాలు పెంచేందుకు రెండు నెలలు క్షేత్ర పర్యటన నిర్వహిస్తున్నారు.

ఆరు కోర్సులు

సెరికల్చర్, ఎంఅండ్ఏటీ(మెకానికల్ అండ్ ఆటో మొబైల్ టెక్నిక్), సీపీఅండ్ఎమ్(క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్), ఎంపీహెచ్‌డబ్ల్యూ(మల్టీపర్పస్ హెల్త్ వర్కర్), బీఅండ్ఆర్ఎమ్(బ్యాంకింగ్ అండ్ రిటైల్), సీఎస్ఈ(కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్)

రెండు నెలల క్షేత్ర పర్యటన

విద్యార్థులకు థియరీ చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలు పెంచేందుకు నవంబర్, డిసెంబర్ నెలల్లో విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విద్యార్థులు ఆత్మకూరు సీహెచ్‌సీలో రోగులకు సేవలందిస్తూ అవగాహన పెంచుకుంటున్నారు.

వృత్తి నైపుణ్యాల పెంపునకు దోహదం - సుంకన్న, ప్రిన్సిపల్

క్షేత్ర పర్యటనలు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తాయి. వృత్తి విద్య ద్వారా నైపుణ్యాలు, వృత్తిపరమైన ప్రవర్తనలో మొదటి నుంచే అవగాహన కలుగుతుంది. చూడటం ద్వారా అభ్యసనలో అనుభవం, నైపుణ్యాలు మెరుగవుతాయి.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

వెంకటరెడ్డి (పాత చిత్రం)

కోసిగి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ యువకుడు దుర్మరణం పాలైన ఘటన తిరుపతిలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. కోసిగి మండలం మూగలదొడ్డి గ్రామానికి చెందిన తలారి అంజినయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు వెంకటరెడ్డి(25) తాపి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం తన భార్య పిల్లలతో కోసం తిరుపతికి వలస వెళ్లారు. పని కోసం రోజులాగానే తన చిన్నాన్న కుమారుడు మహేశ్ తీసుకుని ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. అలా వెళుతుండగా మార్గమధ్యలోనే ఆర్టీసీ బస్సు ఆ ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. వెంకటరెడ్డికి తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మహేష్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. కుమారుడి మృతి తట్టుకోలేక తల్లిదండ్రులు, అతడి భార్య మహేశమ్మ గుండెలవిసేలా రోదించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు తిరుపతి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

రెప్పపాటులో అంతులేని శోకం

★ ప్రమాదంలో తల్లీకుమారుడి దుర్మరణం

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని చిదిమేసింది. మృత్యురూపంలో దూసుకొచ్చిన ఓ లారీ అంతులేని శోకం మిగిల్చింది. ఘటనలో తల్లీకుమారుడు మృతిచెందడం.. భార్య, కుమార్తె ఆసుపత్రి పాలుకావడం క్షణాల్లో జరిగిపోయాయి. రేణిగుంట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం అందరినీ కలిచివేసింది... పట్టణ పోలీసుల కథనం మేరకు... కర్నూలు నగరానికి చెందిన కె.ఎన్.చంద్రభానుసింగ్ (37) చెన్నైలోని సిప్లా మెడికల్ పరిశ్రమలో, శ్రీదివ్య బ్యాంకులో పనిచేస్తున్నారు. వీరికి త్రీక్షణసింగ్ అనే కుమార్తె ఉంది. ఈ ముగ్గురితోపాటు చంద్రభానుసింగ్ తల్లి సరస్వతీబాయి(63) సోమవారం రాత్రి కారులో చెన్నైకి బయలుదేరారు. సరిగ్గా మండలంలోని శ్రీనివాసపురం చెక్‌పోస్టు దాటాక అర కిలోమీటరు దూరంలో వీరి కారును రేణిగుంట నుంచి కడప వైపు వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా చంద్రభానుసింగ్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన సరస్వతిబాయితోపాటు స్వల్పగాయాల పాలైన శ్రీదివ్యను, చిన్నారి త్రీక్షణసింగ్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తరలించగా మధ్యలో సరస్వతిబాయి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీదివ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా త్రీక్షణసింగ్ క్షేమంగా బయటపడినట్లు వారు వెల్లడించారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు. సీఐ జయచంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం ఉల్చాలకు చెందిన రఘువరన్ (23) ఆత్మహత్య చేసుకున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. రఘువరన్ కర్నూలులోని ఐటీసీ సంస్థలో కలెక్షన్ బాయ్‌గా పనిచేసేవారు. సంస్థకు సంబంధించిన డబ్బులు వాడుకోవడంతో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఒత్తిడికి గురైన యువకుడు సోమవారం క్రిమిసంహారక మందు తాగాడు. స్థానికులు గుర్తించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని బలవన్మరణం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన యువకుడు కార్తీక్ కుమార్(23) ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు సీఐ రమేష్‌బాబు మంగళవారం చెప్పారు. గతంలో తన తల్లి చనిపోవటంతో మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెందాడన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పు దంతెకు ఉన్న కొక్కేనికి మంచం నవారుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు సీఐ చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

హంద్రీలో గుర్తు తెలియని మృతదేహం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగర పరిధిలోని జొహరాపురం వద్ద హంద్రీనదిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. గుర్తించిన స్థానికులు ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకుతీయించి పరిశీలించారు. మృతుడి వయసు 45 ఏళ్లు ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వివరాలేవీ లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION

ల్యాండ్ సర్వేయర్ శిక్షణ ఇవ్వబడును. నో ఏజ్ లిమిట్. అర్హత 10వ తరగతి ఆసక్తి గలవారు సంప్ర: RS రోడ్, కర్నూలు. ✆ 99511 32612.

JOBS

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో పర్కి చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 10 to 15K +ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 6305597809.

కోయిలకుంట్లలో ఆర్వీ రెసిడెన్సీ ఎ/సి లాడ్జి నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి. ✆ 99899 07171.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని
● ఆదోని ● ఆలూరు ● పత్తికొండ

పల్లెల్లో సమస్యలు పరిష్కరించాలి

హోసూరు (పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడచినా పత్తికొండ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోలేదని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. పత్తికొండ ఈశ్వరరెడ్డి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సీపీఎం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.

షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రైతులు సీసీఐ కేంద్రానికి తీసుకొచ్చే పత్తి దిగుబడులను షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రయ్య డిమాండు చేశారు. ఆదోని మార్కెట్ యార్డులో సంఘం నాయకులు మంగళవారం పర్యటించి రైతులతో మాట్లాడారు. పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18, 19వ తేదీల్లో చేపట్టనున్న రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళనం జయప్రదం చేయాలన్నారు.

పాఠశాల స్థలం రక్షించండి

చెర్లకొత్తూరు(వెల్దుర్తి), న్యూస్‌టుడే: చెర్లకొత్తూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల స్థలం ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దారులకు ఫిర్యాదు చేశారు. పాఠశాల ప్రహరీ పక్కన ఉన్న పాఠశాల స్థలం ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. పాఠశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని వారు అధికారులను కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

హొళగుంద, న్యూస్‌టుడే: ?: నెరణికి గ్రామంలో ప్రధాన రహదారిపై చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. - మల్లయ్య, నెరణికి

✔: పారిశుద్ధ్య సిబ్బందికి సూచించి శుభ్రం చేయిస్తాం. - ఫణి, పంచాయతీ కార్యదర్శి నెరణికి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని వీరవెంకటేశ్వర కాలనీలో విద్యుత్తు స్తంభాల సంఖ్య 25-286, 27-286 వీధి దీపాలు వెలగడం లేదు. - వెంకటేశులు, ఉపాధ్యాయుడు

✔: వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. - జనార్దన్, ఎంపీడీవో, ఆదోని

హాలహర్వి, న్యూస్‌టుడే: ?: హాలహర్వి నుంచి నిట్రవట్టి గ్రామానికి వెళ్లే రహదారిలో అక్కడక్కడ గుంతలు పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - నాగరాజు, హాలహర్వి

✔: రహదారి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. - సోమప్ప, పీఆర్ఏఈ

మద్దికెర, న్యూస్‌టుడే: ?: బురుజుల బస్టాండు వద్ద ఉన్న మినీ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. - ఈశ్వరయ్య, బురుజుల

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - మయాంక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మద్దికెర

పల్లె కబుర్లు

కప్పట్రాళ్ల (దేవనకొండ) న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ అన్నారు. మంగళవారం కప్పట్రాళ్ల లోని ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుని ప్రశాంతితో మాట్లాడారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండ పంచాయతీ ఆవరణలో ఈ నెల 13న కూరగాయల మార్కెట్ వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రఫీక్ తెలిపారు. ఆసక్తిగల వారు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో పోషకాలు ఉండేలా చూడాలని ఎంఈవోలు రంగస్వామి, మోహన్ సూచించారు. మద్దికెరలోని బాలికల ఉన్నత పాఠశాలలో వారు మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మోనూ తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు

★ పుర పాఠశాలల్లో పీఈటీల పోస్టులు ఖాళీ
★ క్రీడల సాధన అంతంతమాత్రమే

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: విద్యార్థులు పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉండాలంటే పాఠశాలలో చదువుతో పాటు ఆటలు అవసరం. ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏదైనా క్రీడలో రాణించేలా వ్యాయామ ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలి. చదువుతో పాటు ఆటల్లో రాణిస్తే.. ఉన్నత చదువులు.. ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. కానీ ఈ దిశగా ప్రభుత్వం దృష్టిసారించ [illegible] ఆదోని పట్టణంలోని ఐదు పురపాలక ఉన్నత పాఠశాలల్లో ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు కూడా లేరంటే సమస్య ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పుర పాలక ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనం.

ఆదోని మున్సిపల్ మైదానం

ఇదీ పరిస్థితి

ఆదోని డివిజన్ పరిధిలోని మంత్రాలయం మండలం విద్యానగర్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఆదోని డివిజన్ పరిధిలోని పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. ఆదోని పట్టణంలోని పలు పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు మాత్రం ఈ పోటీలకు హాజరుకాలేకపోయారు. ఇందుకు ప్రధాన కారణం విద్యార్థుల్లో ప్రతిభ లేకకాదు.. కేవలం కొన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక చాలా మంది పోటీల్లో పాల్గొనలేకపోయారు.

భర్తీ కాని పోస్టులు

ఆదోని పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాలల్లో చాలా వరకు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. గత నెల డీఎస్సీ-2025 ద్వారా కేవలం ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మాత్రమే ఒక వ్యాయామ ఉపాధ్యాయ పోస్టు భర్తీ అయింది. ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో సుమారు 1700 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలలో గత ఏడాది ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లడంతో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా మారింది. ఈ డీఎస్సీలోనూ వ్యాయామ ఉపాధ్యాయుడు పోస్టు భర్తీ కాకపోవడంతో విద్యార్థులు క్రీడలు ఎవరు ఆడించాలో అర్థం కాని పరిస్థితి.

పాఠశాల	విద్యార్థులు
ఎన్ఎంహెచ్ఎస్	1700
ఆర్ఆర్ లేబర్ కాలనీ	750
కల్లుబావి మున్సిపల్	550
అందరిపేట బాలికల	350
కిలచినపేట పురపాలక	500

ఉన్నతీకరించినా..

ఆదోని పట్టణంలో ఈ ఏడాది నుంచి కల్లుబావి పురపాలక ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్ పురపాలక ఉన్నత పాఠశాలలను ఉన్నతీకరించినా.. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాలేదు. ఈ రెండు పాఠశాలల్లో సుమారు 850 మంది చదువుతున్నారు. క్రీడా మైదానం సైతం లేదు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఉంటే కనీసం ఇండోర్ గేమ్స్ ఆడించేవారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఈ పాఠశాలతో పాటు ఆర్ఆర్ లేబర్ కాలనీ పుర పాలక ఉన్నత పాఠశాల, అందరిపేట బాలికల పురపాలక ఉన్నత పాఠశాలల్లోనూ సైతం వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి, విద్యార్థుల క్రీడా రంగంలో రాణించేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న తెదేపా ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, అధికారులు

బొప్పాయి.. నష్టాలు తప్పాయి

బొప్పాయి కాయలు నాణ్యతగా, పెద్ద పరిమాణంలో ఉన్న వాటిని వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. రైతు నిరుత్సాహ పడక ఉపాయంతో నష్టాలు తప్పించుకునేందుకు పెండేకల్లు రైతు భాస్కర్ రెండు ఎకరాల్లో బొప్పాయి సాగు చేశారు. పంట చేతికొచ్చింది టన్ను బొప్పాయి రూ.10 వేల చొప్పున విక్రయించారు. వ్యాపారి నాణ్యమైనవి కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని పొలం గట్లపై వదిలేశారు. రైతు పొలం సమీపంలో రోడ్డు పక్కనే విక్రయించడం ప్రారంభించారు. బొప్పాయి పరిమాణం బట్టి ఒకటి రూ.10 నుంచి రూ.20 వరకు విక్రయించి నష్టాల నుంచి బయటపడుతున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, పెండేకల్లు(తుగ్గలి)

హమ్మయ్యా.. దారి వేశారు

కూటమి ప్రభుత్వం వెల్దుర్తి నుంచి తొగర్చేడుకు రూ.1.20కోట్లతో 3కి.మీ. మేర బీటీ రహదారి పనులు పూర్తిచేసింది. గత ప్రభుత్వంలో ఈ రహదారి కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు నిత్యం ఇబ్బందులు పడేవారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు తొగర్చేడు, గోకులపాడు రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారు. దీంతో ఎంతో అధ్వానంగా ఉన్న ఈ గ్రామాల రహదారులు కొంతమేర వెడల్పు చేపట్టి కొత్త రహదారి వేయడంతో ప్రజలు రాకపోకలకు సుగమం అయింది. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

లింగపల్లికి ఊరువాకిలి

చాలా గ్రామాల్లో నేటికీ ఊరువాకిలికి ప్రాధాన్యం ఇస్తున్నారు గ్రామస్థులు. గ్రామచావిడిలో కూర్చునేందుకు ఇరువైపులా అరుగులు ఉండేవి. కాలం గడిచేకొద్దీ గ్రామ చావిడి నిర్మాణాలు శిథిలమయ్యాయి. హొళగుంద మండలం లింగపల్లి గ్రామంలో చావిడి శిథిలం కావడంతో గ్రామానికి చెందిన ఎన్.సీతారామిరెడ్డి తనయుడు ఎన్.తిరుమలరెడ్డి తన సొంత నిధులు సుమారు రూ.3 లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టారు.
– న్యూస్‌టుడే, హొళగుంద

బంగారమ్మవ్వ ఆలయం ప్రారంభం

గణేకల్లు (ఆదోని సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో వెలసిన శ్రీబంగారమ్మవ్వ నూతన ఆలయాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి గ్రామస్థుల ఐక్యతను అభినందిస్తూ.. ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం అందజేశారు. తెదేపా నాయకులు భూపాల్‌చౌదరి, మారుతినాయుడు, సిద్ధార్థనాయుడు, వెంకటేశుచౌదరి, గుడిసె కృష్ణమ్మ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు

కప్పట్రాళ్ల (దేవనకొండ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చూస్తున్నామని, మరిన్ని పరిశ్రమలు వస్తాయని తెదేపా ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. కప్పట్రాళ్ల పంచాయతీ పరిధిలోని ఈదులదేవరబండ సమీపంలో ఎంఎస్ఎంఈ పార్కు -ఉపాధి కల్పన కేంద్రం నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ పార్కు మొత్తం పది ఎకరాల్లో రూ.17 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మూడు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయక్, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయ్, తహసీల్దారు సుదర్శనం, ఎంపీడీవో జ్యోతి, వైస్ ఛైర్మన్ రంగడు, మండల నాయకులు ఉచ్చీరప్ప, సుభాన్, మల్లయ్య, మలకన్న, రంగన్న, రామారావు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండల కేంద్రంలో షేక్షావలి ప్రమాదంలో మృతిచెందారు. తెదేపా నాయకుడు వైకుంఠం దినేష్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. హాలహర్వి సర్పంచి రూ.5వేలు అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: అమృతాపురం గ్రామంలో వెలసిన టోపి మారెమ్మవ్వ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్తిక మాసం సందర్భంగా అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు తరలివచ్చారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండలోని వ్యవసాయ కార్యాలయ ఆవరణలో వాతావరణ మార్పులు- వ్యవసాయంపై ప్రభావం అనే అంశంపై ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవోలు ఉషారాణి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూరు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో పని చేసే స్కావెంజర్లపై రాజకీయ వేధింపులు తగవని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణస్వామి, షాకీర్ అన్నారు. పెద్దహోతూరు, కరడిగుడ్డం గ్రామాల్లో తొలగించిన పారిశుద్ధ్య కార్మికుల (స్కావెంజర్లు)ను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఆలూరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించడాన్ని నిరసిస్తూ.. ఆదోని పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట వైకాపా నాయకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఫయాజ్‌అహ్మద్ నాయకులు ఉల్లిద్ర ఏసేబు, నాగప్ప, గంగాధర్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం

☛ ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన సదస్సు

సదస్సుకు హాజరైన వాహన చోదకులు

సదస్సులో మాట్లాడుతున్న ఎంవీఐ శిశిర దీప్తి, పక్కన సహాయ అధికారి ఆవేజ్‌ఖాన్

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రతి వాహన చోదకుడు రహదారి నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని ఆదోని మోటర్ వెహికల్ అధికారిణి శిశిర దీప్తి అన్నారు. ఆదోని ఆర్టీవో కార్యాలయంలో మంగళవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రహదారి ప్రమాదంలో ఎవరైనా మృతి చెందితే.. ఆ కుటుంబం రోడ్డున పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వాహనం నడపాలన్నారు. ఆటో చోదకులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారని.. ఇది సరికాదన్నారు. కారులో సీటు బెల్ట్, ద్విచక్రవాహన చోదకులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలన్నారు. పాఠశాల బస్సులు, ప్రైవేటు వాహనాలు కండిషన్‌లో ఉన్నాయా? లేదా? అనే విషయం ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని.. పట్టుబడితే రూ.10వేలు జరిమానాతో పాటు జైలుశిక్ష పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మోటర్ వెహికల్ సహాయ అధికారి ఆవేజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో కోలుకుంటున్న చిన్నారులు

నాగలాపురం (ఆదోని నేరవార్తలు), న్యూస్‌టుడే: ఆదోని మండలం నాగలాపురం గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రానికి చెందిన 11 మంది చిన్నారులు ఈ నెల 10న తీవ్ర అస్వస్థతకు గురైన చిన్నారులు కోలుకుంటున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు జిల్లా పీడీ విజయ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సత్యవతి, పెద్దతుంబళం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టరు మానస, ఆదోని సీడీపీవో దిల్లీశ్వరి గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. గ్రామంలో, అంగన్‌వాడీ కేంద్రంలో శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

గ్రామంలో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా అధికారులు

చిన్నారుల ఆరోగ్యంపై ఎమ్మెల్యే ఆరా

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే పార్థసారథి మంగళవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్యం, చికిత్సలపై ఆరా తీశారు. చిన్నారులు తీసుకున్న ఆహార శాంపిల్స్ సేకరించి, పరీక్షలకు పంపారన్నారు. ఆయన వెంట గ్రామీణ సీడీపీవో డిల్లీశ్వరి, ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ నాగరాజు, సహ పర్యవేక్షకులు డాక్టర్ పద్మకుమార్, భాజపా నాయకులు పాల్గొన్నారు.

● చికిత్స పొందుతున్న చిన్నారులను బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు పరామర్శించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయుకలు గోపాల్, తిప్పన్న, వీరారెడ్డి, వీరేశ్, వెంకటేశు, కృష్ణమూర్తి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

పెద్దహరివాణం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

ఆదోని భాష్యం-2 పాఠశాల క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: పెద్దహరివాణం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అథ్లెటిక్స్, కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రరెడ్డి, పీడీ రామన్న తెలిపారు. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బారిక మల్లికార్జున శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 అథ్లెటిక్స్ 4100 రిలే పరుగు పందెం పోటీలో రజతం సాధించాడన్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్-17 కబడ్డీ పోటీలకు బి.పి.రాజశేఖర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 22న కర్నూలు సమీపంలోని జొహరాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ జాలువాడి రమేశ్, ఉపాధ్యాయులు రవీంద్ర, శ్రీధర్, చిరంజీవి, నాగేంద్రుడు, శివరాజ్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

● ఆదోని పట్టణంలోని భాష్యం-2 ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జెడ్ఈవో మాచాని కవిత, ప్రిన్సిపల్ రవిప్రకాశ్ తెలిపారు. ఇటీవల నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు నిజాముద్దీన్, నిస్సి అండర్-14 బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంజి, హెచ్‌ఎం మహేశ్వరి, పీఈటీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

ఆదోనిలో తనిఖీలు చేస్తున్న డాగ్‌స్క్వాడ్ బృందం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: దిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో మంగళవారం ఆదోని రైల్వే స్టేషన్‌లో మంగళవారం ఉదయం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి, రైల్వే ఎస్సై గోపాల్ ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్, బాంబు స్క్వాడ్ సిబ్బంది రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం ప్రాంతాల్లో తిరుగుతూ ప్రయాణికుల బ్యాగులు, అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా తనిఖీ చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



నిర్వహణకు తాళం.. భవనాలు శిథిలం

❑ నిరుపయోగంగా ప్రభుత్వ కార్యాలయాలు

ప్రభుత్వ భవనాలు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం పలు భవనాలు చిన్నపాటి మరమ్మతులతో వినియోగంలోకి తెచ్చి, ఇతర కార్యాలయాలకు వినియోగించొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. తలుపులకు తాళాలు వేసి, అలాగే వదిలేస్తుండటంతో రూ.లక్షల ప్రజాధనం వృథాగా మారుతోంది. అధికారులు, పాలకులు వీటిపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

నిర్మించారు.. వదిలేశారు

కైరుప్పల(ఆస్పరి), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో రూ.లక్షలు పోసి నిర్మించిన పాల వెల్లువ కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాల నిర్మాణం చేపట్టారు. గ్రామంలోని సచివాలయం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, పాల కేంద్రాలను నిర్మాణం పూర్తిచేశారు. గ్రామ సచివాయ భవనం మినహా మిగిలిన విలేజ్ హెల్త్ క్లినిక్, పాల వెల్లువ కేంద్రాల భవనలు నిరుపయోగంగా మారాయి. కొండ సమీపంలో ఉండటంతో అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మారాయి. విలేజ్ హెల్త్ క్లినిక్‌కు రూ.20లక్షలు, పాలకేంద్రానికి రూ.16.75లక్షలు ఖర్చు చేశారు. ప్రస్తుతం ఆ భవనాలు వృథాగా ఉన్నాయి. ప్రజాధనం వృథా కాకుండా వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కైరుప్పలలో విలేజ్ హెల్త్ క్లినిక్

పాల వెల్లువ కేంద్రం

వినియోగిస్తే.. ప్రయోజనం

మద్దికెర మండలం బసినేపల్లిలో పంచాయతీ కార్యాలయ భవనం నిరుపయోగంగా మారింది. నిర్వహణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరుతోంది. ప్రభుత్వ పాఠశాల భవనానిదీ ఇదే పరిస్థితి. కొంత కాలం ఇందులో రైతు భరోసా కేంద్రం నిర్వహించినా.. కొత్త భవనం నిర్మించడంతో అందులోకి మార్చారు. అప్పటి నుంచి ఈ రెండు భవనాలు వృథాగా మారాయి. ఇప్పటికైనా వీటిని మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు తిమ్మప్ప, హరినాథ్‌గౌడ్, తదితరులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బసినేపల్లి (మద్దికెర)

(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

యాంత్రీకరణ పథకంతో రైతులకు ప్రయోజనం

గూడూరు, న్యూస్‌టుడే: యాంత్రీకరణ పథకంతో రైతులు ప్రయోజనం పొందుతున్నారని కోడుమూరు నియోజకవర్గానికి అధిక బడ్జెట్ కేటాయించాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడును కోరారు. జిల్లాకు వచ్చిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఓర్వకల్లు సమీపంలోని ఎయిర్‌పోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రితో కలిసి పాల్గొన్నారు.

మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికి కృషి

గూడూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎంపీఈవోల సంఘం నాయకులు సుమతి, వెంకటేశ్‌లు కోరారు. కర్నూలు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడిని కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. పదేళ్లుగా ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యులర్ చేసి పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు సుజాత, రంగన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.6,507

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ. 6,507 మధ్యస్థ ధర రూ. 6,009 కనిష్ఠ ధర రూ. 3,280లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ. 5,850 మధ్యస్థ ధర రూ. 5,656 కనిష్ఠ ధర రూ. 4,030 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794
కోసిగి 9550434095

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని సింగనగేరి కాలనీలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. – మల్లి, స్థానికుడు

?: పట్టణంలోని గొల్లవీధిలోని బీరప్ప స్వామి ఆలయం వెనుక రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. – స్థానికుడు, రమేష్

✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. – రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: ఎస్‌ఎంటీ కాలనీలో వీధి దీపాలు లేక రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. – నరసింహులు, కాలనీవాసి

?: నాగప్పల కట్ట ఐదో లైన్‌లో తాగునీరు సరఫరా కావడం లేదు. – లక్ష్మన్న, కాలనీవాసి

✔: వీధి దీపాల ఏర్పాటు, తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తాం. – గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

?: లక్ష్మీపేట ఐదో లైన్‌లో మురుగు కుంటలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది.–సోమేశ్, లక్ష్మీపేట

✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. – శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఎమ్మిగనూరు వెళ్లే ప్రధాన రహదారిలో దుకాణ సముదాయాల పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. – వెంకటేష్, స్థానికుడు

?: పట్టణంలోని రాజవీధిలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. – వీరేష్, స్థానికుడు

✔: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. – రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్

చివరి ఆయకట్టు.. కర్షకులకు కన్నీరు

● మొక్కలు పెరిగి.. నీరు ముందుకు సాగక ఇక్కట్లు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాల్వ కోడుమూరు ఉపవిభాగం పరిధిలోని కేసీ కాల్వ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. పలు చోట్ల విపరీతంగా పెరిగి కాల్వ ఆనవాలు కనిపించటం లేదు. దాదాపు 250 క్యూసెక్కుల నీరు ప్రవహించే సామర్థ్యం ఉంది. మొక్కలు పెరిగి 90 క్యూసెక్కులకే పరిమితమైంది. చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. గత ప్రభుత్వం కాల్వల నిర్వహణ గాలికి వదిలేసింది. నీటి తీరువా చెల్లించే ఆయకట్టు రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆనవాళ్లు కోల్పోయిన ప్రధాన కాల్వ

కొద్దిపాటి నీటికే నిండిపోయి..

టీబీపీ ఎల్లెల్సీ కోడుమూరు సబ్ డివిజన్ పరిధిలోని కర్నూలు బ్రాంచ్ కాలువ 4బై7 నుంచి మొదలవుతుంది. గోనేగండ్ల మండలం పుట్టపాశం వంతెన సమీపం 1 ఎల్ నుంచి కర్నూలు చివరి వరకు దాదాపు 54వేల ఎకరాలు ఆయకట్టు ఉంది. కాల్వ ముందే మొక్కలు పెరిగి కొద్ది నీటికే నిండిపోయి.. ముందుకు సాగడం లేదు. కోడుమూరు, గూడూరు, కర్నూలు పరిధిలోని ఆయకట్టు రైతులకు నీరు అందడం లేదు.

కళ్ల ముందు కనిపిస్తున్న పట్టించుకోరు

కాల్వలో విపరీతంగా జలచౌర్యం జరుగుతుంది. 1ఎల్ నుంచి 5ఆర్ వరకు దాదాపు 4కిలో మీటర్లు 20కిపైగా మోటర్లు వేశారు. అక్రమంగా నీటిని తరలిస్తున్నారు. మొక్కలు పెరగటం వారికి వరంగా మారింది. దాంతో నానా ఆయకట్టు పెరిగిపోయింది. గోనేగండ్ల మండలానికి చెందిన వైకాపా నాయకుడు గతంలో పొలంలో ఎర్రమట్టిని తరలించగా.. గుంత ఏర్పడింది. ఎల్లెల్సీ కాల్వలో మోటర్లు వేసి గుంతకు నీరు వదిలారు. దాదాపు 60 ఎకరాలకుపైగా వర్షాధార పొలాన్ని సాగు చేస్తున్నారు. సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తుండటంతో నానా ఆయకట్టుకు అడ్డు చెప్పటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలి –విజయభాస్కరరెడ్డి, కోడుమూరు



కాలువ కింద 20 ఎకరాలు ఉంది. పై ప్రాంతంలో నానాఆయకట్టు పెరగడంతో బోర్లు వేసుకుని సాగు చేస్తున్నాం. వర్షాధారంగా పండించే రైతులు కాల్వలో మోటర్లు వేశారు. దాంతో గత 25ఏళ్లుగా పొలానికి నీరు అందడం లేదు.

చెట్లు తొలగించాలి – నాగేశ్వరరెడ్డి, గూడూరు



టీబీపీ ఎల్లెల్సీ 11ఎల్ కింద 15 ఎకరాలు పొలం ఉంది. కాల్వలో పిచ్చిమొక్కలు పెరగడంతో గత 25ఏళ్లుగా నీరు అందడం లేదు. మొక్కలు తొలగించాలి. లేదంటే రికార్డుల్లో ఆయకట్టు నుంచి మా పొలాన్ని తొలగించాలి.

విద్యార్థినులు పోటీతత్వం అలవర్చుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పద్మావతి సూచించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పు అంశంపై మంగళవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పద్మావతి మాట్లాడుతూ.. బాలికల భవిష్యత్తుకు పోటీ పరీక్షలు కీలకమన్నారు. పోటీల్లో షెనాజా, లలిత, సమీరా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి అధ్యాపకులు బహుమతులు అందించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అధ్యాపక బృందం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

సమయపాలన పాటించాలి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చనుగొండ్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి-1 నాగరాజు మంగళవారం తనిఖీ చేశారు. మెను ప్రకారమే విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉషాకిరణ్, ఉపాధ్యాయులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు

మండలంలోని మునుగాల గ్రామం ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం ట్యాంకు ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం ట్యాంకులో నీరు లేక ఖాళీగా ఉంది. ఫలితంగా ప్రజలు నిత్యం తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. సమస్య నెలకొని నెలలు గడుస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. నీటి కోసం ఇతర కాలనీలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

శుద్ధజలం.. పరిసరాలు అపరిశుభ్రం

నందవరం మండలంలోని ప్రాథమిక సహకార సొసైటీ సమీపంలో శుద్ధజలం కేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడి పరిసరాలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. దాని నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఆ ప్రదేశంలో చెత్తాచెదారం, పశువుల దిబ్బలు ఉన్నాయి. దాంతో దుర్వాసన వస్తోంది. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. నీటి కోసం వెళ్తే ముక్కు ముసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు దాని చుట్టూ పరిశుభ్రత పనులు చేపట్టాల్సి ఉంది. – న్యూస్‌టుడే, నందవరం

భవనం.. ప్రారంభం కాకముందే ధ్వంసం

కోసిగి మండలంలో భుగేని చెరువు సమీపంలో దాదాపు రూ. 48 లక్షలతో సచివాలయం నిర్మించారు. నిర్వాహణ సరిగా లేక నిరుపయోగంగా మారింది. భవనానికి రంగులు వేయలేదు. అక్కడ కొందరు ఆకతాయిలు మద్యం తాగి కిటికీలను ధ్వంసం చేశారు. భవనం ఊరికి దూరంగా ఉండడంతో సిబ్బంది అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. అధికారులు భవనం పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాల్సి ఉంది. – న్యూస్‌టుడే, కోసిగి

రోడ్డు తవ్వారు... రక్షణ మరిచారు

పురపాలక సంఘంలోని శివ సర్కిల్‌లో రూ. 31లక్షలతో పచ్చదనం, రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. ఆదోని-కర్నూలు రహదారికి చివర రోడ్డుకు ఇరువైపుల తవ్వారు. కానీ రక్షణగా ఎలాంటి భద్రత చర్యలు చేపట్టలేదు. రోడ్డుకు ఆనుకొని గుంత తవ్వడంతో వాహనదారులకు ప్రమాదరకంగా మారింది. నిత్యం కూడలిలో ఎమ్మిగనూరు నుంచి ఆదోని, కర్నూలు, పత్తికొండ, హైదరాబాదు, బళ్లారి, మంత్రాలయానికి వేల వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ధర పతనం.. ఉల్లి రైతులకు కష్టం

గతేడాదిలో మాదిరిగానే ఈ ఏడాది ఉల్లి సాగు దిగుబడి వస్తోందని పశ్చిమ ప్రాంతంలో అధికంగా రైతులు ఉల్లి పంట వేశారు. ధర పతనం అయినప్పటికీ ఖరీఫ్ చివరి వరకు రైతులు ఆశతో ఎదురు చూశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో మండలంలోని నెరుడుప్పల గ్రామంలో ఆరు ఎకరాల్లో సాగు చేసిన ఉల్లిని దున్నేశారు. ఎకరానికి రూ. లక్ష పెట్టుబడి పెట్టినా.. కూలీల ఖర్చులు లేవని చేతికొచ్చిన ఉల్లి పైర్లను దున్నేసినట్లు ఉస్సేన్, హరిశ్చంద్రారెడ్డి తెలిపారు. –న్యూస్‌టుడే, గోనెగండ్ల

రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు మంత్రాలయంలో మంగళవారం బాంబు నిర్వీర్య బృందం, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో స్థానిక పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు తనిఖీ చేశారు.

తనిఖీలు చేస్తున్న భద్రతా సిబ్బంది

17న కుష్ఠు వ్యాధిపై సర్వే

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే కుష్ఠు వ్యాధి సర్వేకు గ్రామీణం, పట్టణంలోని ప్రజలు పూర్తి సహకారాన్ని అందించాలని వైద్యాధికారులు షఫీయా, ప్రత్యూష పేర్కొన్నారు. కుష్ఠువ్యాధి అనేది అంటువ్యాధి ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. కావున వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఆశా కార్యకర్తలకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శాంతకుమారి, హెచ్‌ఈవో కృష్ణారెడ్డి, ఎంపీహెచ్‌ఎస్ రాఘవయ్య ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతులను త్వరగా పరిష్కరించాలి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను సత్వరమే పరిష్కరించాలని ఆదోని సబ్‌కలెక్టరు అజయ్ కుమార్ ఆదేశించారు. పెద్దకడబూరు తహసీల్దారు కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు దస్త్రాలు పరిశీలించారు. తహసీల్దారు గీతాప్రియదర్శినికి సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి.. అధ్వానంగా మారి

మండలంలోని కృష్ణదొడ్డి గ్రామంలో పొలాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఆ దారిలో రైతులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొండపైన వెలసిన కోన వేంకటేశ్వరస్వామి ఆలయానికి అదే దారిలో వెళ్లాల్సి ఉంది. ప్రతి శనివారం పలు గ్రామాల భక్తులు ఆలయానికి వెళ్తుంటారు. అధికారులు రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కృష్ణదొడ్డి (సి.బెళగల్)

మంత్రాలయం అభివృద్ధికి సహకరించండి

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకరించాలి కానీ అడ్డుపడటం మంచిది కాదని మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయంలో రూ. 92 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించనున్న ఓ ప్రైవేటు పర్యాటక వసతిగృహ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేశారు. స్థానిక అబోడే హోటల్ పక్కన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు, ఆదోని ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, పార్థసారథి, మంత్రాలయం తెదేపా, జనసేన ఇన్‌ఛార్జిలు రాఘవేంద్రరెడ్డి, లక్ష్మన్న హాజరయ్యారు. రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ.. బాలనాగిరెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచినా మంత్రాలయంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, పార్థసారథి అన్నారు. కార్యక్రమంలో అబోడే హోటల్ మేనేజర్ రజనీకాంత్, ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవో రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ నమూనాను విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు, మంత్రాలయం తెదేపా, జనసేన ఇన్‌ఛార్జులు, భవన యజమానులు

ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామం వద్ద 31.59 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పెద్దకడబూరు తహసీల్దార్ గీతాప్రియదర్శిని, తెదేపా నాయకులు రమాకాంత్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, మాజీ ఎంపీపీ నరవశశిరేఖ, సింగిల్ విండో ఛైర్మన్ ఆంజనేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దిగువకు నీరు విడుదల

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గాజులదిన్నె జలాశయం నుంచి దిగువకు వరద నీరు విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఏఈ చిన్న అలీ మంగళవారం తెలిపారు. జలాశయం నీటిమట్టం 377 మీటర్ల చేరడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దిగువకు 4వ క్రస్టుగేటు ఎత్తి 350 వేల క్యూసెక్కుల నీరు దిగువకు నీటి విడుదల చేసిటనట్లు చెప్పారు. డ్యాం నీటిమట్టం 376.90 మీ ఉందన్నారు. తుపాన్ ప్రభావ హెచ్చరికలను దృష్టితో ఉంచుకొని ఉన్నతాధికారుల సూచనల మేరకు నీటి మట్టం కొంత తగ్గించినట్లు వెల్లడించారు.

కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తూ కరోనా సమయంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తిమ్మగురుడు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ కోరారు. ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి కమిషనర్ గంగిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. తిమ్మగురుడు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కోరారు.

వినతి పత్రాన్ని అందజేసిన కార్మిక సంఘాలు

బియ్యం పంపిణీపై ఆరా

సి.బెళగల్, న్యూస్‌టుడే: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం తహసీల్దారు వెంకటలక్ష్మీ సి.బెళగల్‌లో 5, 4, 7 చౌకదుకాణాలను తనిఖీ చేశారు. బియ్యం పంపిణీపై ఆరా తీశారు. డీలర్లు ప్రస్తుత బియ్యం నిల్వలపై అంతర్జాలంలో వివరాలు అందజేయాలన్నారు. ఆమె వెంట ఆర్ఐ తరుణ్‌కుమార్ వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

మారందొడ్డి, ఈర్లదిన్నె (సి.బెళగల్), న్యూసుటుడే: మండలంలోని మారందొడ్డి, ఈర్లదిన్నె గ్రామాల్లో వెలసిన ఎల్లమ్మ ఆలయాల్లో మంగళవారం ఆయా పురోహితుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈర్లదిన్నె ఆలయంలో మహిళా భక్తులు కుంకుమార్చన, పుష్పార్చన పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

రాయితీపై పప్పుశనగ విత్తనాలు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: రాయితీపై పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిణి సుచరిత తెలిపారు. రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. మార్కెట్ ధర క్వింటా రూ. 7800 ఉండగా 25 శాతం రాయితీ పోనూ రూ. 5850 చెల్లించి తీసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంట సాగులో జాగ్రత్తలు అవసరం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శనగ పంటకు ఆశించే తెగులు, తీసుకోవలసిన సస్యరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి దస్తగిరి తెలిపారు. మండలంలోని మునుగాల, మల్లాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని ఏవో మాట్లాడారు. పత్తి రైతులు సీఎం, కసాన్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ సోమన్న, ఎంపీఈవో త్రివేణి పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడి గర్హనీయం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: తిరుపతిలో న్యాయవాదిపై దాడి గర్హనీయమని ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రషీదుల్లా అన్నారు. పట్టణంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో న్యాయవాదుల నిరసన

అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ

కౌతాళం, న్యూస్‌టుడే: భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని కౌతాళం సీఐ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. కౌతాళంలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. స్థానిక ప్రతిభ ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశంలోని గొప్ప సంఘ సంస్కర్తలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో జాతీయ విద్యాదినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో వసంత లక్ష్మీ, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు ఇంతియాజ్ బాషా తదితరులు హాజరయ్యారు.

కోడుమూరు, న్యూస్‌టుడే: పట్టణం స్థానిక సంత బజారులోని ఉర్దూ పాఠశాలలో ఎంఈవో లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో వీవర్స్‌కాలనీ మైదానంలో నిర్వహిస్తున్న 87వ విశ్వశాంతి మహాయోగ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుబ్రహ్మణ్య సహిత సంతాన గోపాల హోమాలు జరిగాయి. హోమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి, శ్రీశైలం ట్రస్టు కమిటీ సభ్యురాలు రేఖాగౌడ్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం కృష్ణ జ్యోతి స్వరూపనందస్వామితో సమావేశమయ్యారు.

పోలకల్ (సి.బెళగల్) న్యూస్‌టుడే: పోలకల్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతికి తహసీల్దార్ వెంకటలక్ష్మీ స్పందించి మంగళవారం గ్రామంలో పర్యటించి నాగేశ్వరరెడ్డి భూ రీసర్వే పొలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: రసాయనాల వినియోగం తగ్గించాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ సూచించారు. మండలం కోల్మాన్‌పేట గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. మిరప, వేరుసెనగ పంటలను పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ.. మిరపలో తెగుళ్లు, పురుగులను నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మధు, హనుమంతు, ఆంజనేయులు పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని ఏవో మల్లేశుకుమార్ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో మంగళవారం రైతు సేవాకేంద్రంలో ఏఈవో హిమబిందు అధ్యక్షతన నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతులకు భూసార పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్ఏ అంజలి, ఎంపీడీవో సునంద, రైతులు పాల్గొన్నారు.

గురుకుల బాలికలు.. ఆటల్లో మెరికలు

■ చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వారిదీ గ్రామీణ జీవనమే.. తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ.. పిల్లలను చదివిస్తున్నారు. వారి ఆశలకనుగుణంగానే చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తూ.. ఆణిముత్యాలుగా నిలుస్తున్నారు. చిన్నప్పటి నుంచి సాధన చేస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. పతకాలు సాధించి ప్రతిభ చూపుతున్నారు. వారే బనవాసి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు.

■ కూత పెడితే పాయింటే – నిహారిక

చిన్నప్పటి నుంచి నిహారికకు కబడ్డీ ఆట అంటే ఇష్టం. తల్లిదండ్రులు చింతలయ్య, లక్ష్మీదేవి పేయింటింగ్ పనులు చేస్తారు. నాన్నే కుమార్తెకు రోజూ కబడ్డీ ఆటపై శిక్షణ ఇస్తారు. కబడ్డీ పోటీలు ఎక్కడ జరిగిన.. వెళ్లి పోటీల్లో పాల్గొనేది. గుత్తిలో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించగా.. రెండు సార్లు పోటీల్లో తలబడింది. ఉత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. కళాశాలలో చదువుతూ.. రెండేళ్లగా సాధన చేస్తుంది. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలు సమీపంలో చిన్నటేకూరులో జరిగిన పోటీల్లో ఉత్తమ క్రీడాకారిణిగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యింది. ఈ నెల 13వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు నిత్యం మూడు గంటలు సాధన చేస్తుంది. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో పతకం సాధించడమే లక్ష్యమట.

■ పట్టుపడితే ఉడుము పట్టే – భవ్య

భవ్య అనంతపురం జిల్లా వేపుచర్ల గ్రామం. అమ్మనాన్నలు రమణనాయక్, శాంతమ్మ కూలీ పనులు చేస్తారు. వారే తనను ఆటల వైపు ప్రోత్సహించారు. పాఠశాలలో చదివే రోజుల్లోనే జిల్లా స్థాయి పోటీల్లో రాణించింది. రెండు సార్లు డివిజన్ స్థాయిలో తలబడింది. కానీ అనుకున్న లక్ష్యం సాధించలేకపోయింది. దాంతో నిరుత్సాహం చెందలేదు. నిత్యం రెండు గంటలు సాధన చేస్తుంది. ఈ ఏడాది జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. దాంతో రెట్టింపు ఉత్సాహంతో ఆటలో కొత్త రకంగా ప్రదర్శనలు చేసింది. రైడర్‌ను అవుట్ చేయడమే తను ఎంచుకున్న మార్గం. దాంతో అండర్-19 విభాగంలో కర్నూలులో జరిగిన పోటీల్లో సత్తా చాటింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆశయం పెట్టుకుంది.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. సుజాత పేర్కొన్నారు. మండలంలో తిప్పనూరు, పుట్టపాశం గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారిణి హేమలత పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, ఏడీఏ మహ్మద్‌ఖాద్రి హాజరయ్యారు. మొక్కజొన్న, కందిలో పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. శాస్త్రవేత్త సతీష్, వ్యవసాయ శాఖ సిబ్బంది పులిరాజు, అరుణ, తస్లీమ్, రఘు, రైతులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణంలోని నాలుగు సీసీఐ కొనుగోలు కేంద్రాలను గుంటూరు సీసీఐ అసిస్టెంట్ మేనేజరు సంజయ్ ద్వివేది మంగళవారం తనిఖీ చేశారు. ఇప్పటి వరకు చేసిన కొనుగోలు ఎన్ని క్వింటాళ్లు తదితర అంశాల దస్త్రాలను పరిశీలించారు. సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వెంట సీసీఐ ప్రతినిధులు శివరామ్, మంగేష్ ఉన్నారు.

గ్యాస్ లీకై వ్యక్తికి గాయాలు

వగరూరు (మంత్రాలయం), న్యూస్‌టుడే: వంట చేస్తుండగా గ్యాస్‌లీకై మంటలు చెలరేగి వ్యక్తి స్వల్పంగా గాయపడిన ఘటన వగరూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ మహదేవ ఇంట్లో ఆయన కూతురు వంట చేస్తున్న గ్యాస్‌లీకైంది. దీంతో ఒక్కసారిగి మంటలు చెలరేగాయి. గమనించిన ఆమె తండ్రి గ్యాస్ సిలిండర్‌ను, పొయ్యిని బయటకు తెచ్చి పడేశాడు. కాలనీవాసులు మంటలను ఆర్పారు. నిత్యవసర సరకులు కాలి బూడిదయ్యాయి. ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

కలెక్టర్, జేసీలకు స్పోర్ట్స్ కిట్ల అందజేత

కలెక్టర్ డా.సిరికి స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు-2025కు సంబంధించిన స్పోర్ట్స్ కిట్‌ను ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.నాగరాజు, లక్ష్మీరాజు కలెక్టర్ డా.ఎ.సిరికి అందజేశారు. సంఘం కలెక్టరేట్ యూనిట్ నాయకులతో పాటు మంగళవారం వారు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌ను కలిసి స్పోర్ట్స్ కిట్ అందజేశారు.

పనులు వేగవంతం చేయండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జర్వజన ఆసుపత్రిలో చేపట్టిన క్రిటికల్ కేర్ యూనిట్ పనులను జీజీహెచ్ పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేసి క్రిటికల్ కేర్ యూనిట్‌ను త్వరగా అందుబాటులోకి తేవాలని ఏపీఎంఎస్ఐడీసీ అధికానులను కోరారు. ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ శివబాల పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : ?: బిర్లాగడ్డ రైల్వే వంతెన కింద రహదారిలో మురుగునీరు నిలిచింది. రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. – సుధీర్

?: ముజఫర్‌నగర్‌లో దోమల బెడద అధికంగా ఉంది. ఫాగింగ్ చేయించాలి. – సుధాకర్, స్థానికుడు

✔: వంతెన దారిపైకి మురుగు రాకుండా చూస్తాం. ఫాగింగ్ చేయిస్తాం. – నగరపాలక అధికారులు

మౌలానా అబుల్‌కలాం సేవలు చిరస్మరణీయం

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : దేశంలో విద్యారంగం అభివృద్ధి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. నగరంలోని 14వ వార్డు బుధవారపేటలోని చెట్టుకింద బడిలో మంగళవారం భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను మాట్లాడాలని సూచించారు. ఓ విద్యార్థిని మౌలానా అబుల్‌కలాం ఆజాద్ గురించి మాట్లాడారు. ఆ విద్యార్థినిని మంత్రి అభినందించి నగదు బహుమతి అందజేశారు. అనంతరం మంత్రి భరత్ మాట్లాడుతూ.. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు అబుల్‌కలాం ఆజాద్ అని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జకియా అక్సారి, విజయకుమారి, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, తెదేపా నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నాయకులు ఎస్.అబ్బాస్, రామాంజనేయులు, పోతురాజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ కొనియాడారు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కమిషనర్ విశ్వనాథ్, ఉద్యోగులు

పైపులకు చిల్లులు.. ప్రజలకు చిక్కులు

▸▸ నగరంలో పలుచోట్ల తాగునీటి లీకేజీలు ▸▸ మరమ్మతులపై దృష్టిపెట్టని అధికారులు

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో పలుచోట్ల తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడ్డాయి. నిత్యం రహదారులపై నీరు ప్రవహిస్తోంది. లీకేజీల వల్ల పెద్దఎత్తున నీళ్లు వృథా అవుతున్నాయి. మరోవైపు తాగునీరు కలుషితం అవుతోంది. పైపులైన్ల మరమ్మతులు, నిర్వహణ పేరుతో ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం శూన్యం. మరమ్మతులు చేసిన చోటే పదేపదే లీకేజీలు ఏర్పడుతున్నాయి. అధికారులు శాశ్వత పరిష్కారంపై దృష్టిపెట్టకుండా.. తాత్కాలిక పనులతో సరిపెడుతున్నారని.. దీనివల్లే సమస్య వేధిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీల కారణంగా రహదారులు, పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని చెబుతున్నారు. మరమ్మతులు పకడ్బందీగా చేపట్టి నీటి వృథాను అరికట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

పరిశీలన

కల్లూరు అర్బన్ పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీ నుంచి ఎన్టీఆర్ నగర్‌కు వెళ్లే దారిలో రెండు నీళ్ల ట్యాంకుల సమీపంలో మలుపు వద్ద కొంతకాలం నుంచి పైపులైన్ లీకవుతోంది. సమీపంలోని రెండు ట్యాంకుల వద్ద నగరపాలక వాటర్ వర్క్స్ ఉంటున్నా లీకేజీని పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతంలో రెండు రోజులకోసారి అరకొరగా నీరు సరఫరా చేస్తున్నారు. వృథాను అరికట్టి సక్రమంగా సరఫరా చేయాలని స్థానికుడు రాముడు కోరారు.

■ వీకర్ సెక్షన్ కాలనీలో చౌరస్తాకు ఇరువైపులా నిత్యం తాగునీటి పైపులైన్లు లీకవుతున్నాయి. మరమ్మతులు చేయించినా.. వారమైనా తిరగకముందే మళ్లీ సమస్య మొదటికొస్తోంది.

■ స్థానిక ఎల్కూర్ బంగ్లా, శిల్పా నందనవనం కాలనీలకు వెళ్లే దారిలో పైపులైను దెబ్బతింది. పెద్దఎత్తున నీరు నేలపాలవుతోంది. పైపులైను వాల్వుల దగ్గర కూడా లీకేజీ సమస్య ఉంది.

ఎన్టీఆర్ కూడలి నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో గాంధీ విగ్రహం సమీపంలో ఆరు నెలలుగా నుంచి పైపులైను లీకవుతోంది. నిత్యం నీరు వృథాగా పోతోంది. తాత్కాలిక మరమ్మతులు చేసినా ఫలితంగా లేకుండాపోయింది.

■ స్థానిక బళ్లారి చౌరస్తా నుంచి కొత్తబస్టాండుకు వెళ్లే మార్గంలో చల్లావారివీధి దగ్గర నడిరోడ్డుపై పైపులైన్ లీకేజీతో నీరు నిలుస్తోంది. ఈ ప్రాంతంలో రాత్రివేళ నీరు సరఫరా చేస్తున్నారు. ఆ సమయంలో పెద్దఎత్తున నీరు నేలపాలవుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు.

■ రాజ్‌విహార్ కూడలి సమీపంలో ఆటోలు నిలిపే ప్రాంతంలో పైపులైనుకు రంధ్రాలు ఏర్పడి నడిరోడ్డుపై నీరు లీకవుతోంది. ఐదారు రోజులుగా ఇక్కడ సమస్య ఉంది.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క తెలిపారు. నగరంలోని జిల్లా గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 14న తేదీన జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. 15న పుస్తకాల, పురాతన నాణేల ప్రదర్శన, వ్యాసరచన పోటీలు, 16న గ్రంథాలయ ఉద్యమ నాయకుల సంస్మరణ సభ, నృత్య ప్రదర్శన, 17న చిత్రలేఖన పోటీలు, కవి సమ్మేళనం, 18న వక్తృత్వ పోటీలు, 19న క్విజ్ పోటీలు, మహిళా దినోత్సవం, 20న ఉత్సవాల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. నగర పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నిమోనియాను సకాలంలో గుర్తించాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : నిమోనియా వ్యాధిని సకాలంలో గుర్తించకపోతే ప్రమాదమని మెడికల్ పీడియాట్రిక్ వైద్యురాలు సింధూరరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ నిమోనియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె మాట్లాడారు. చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని, వారికి వ్యాక్సిన్ వేయించడంతో పాటు పోషకాహారం ఇవ్వడం ద్వారా దీని బారినపడకుండా చూసుకోవచ్చని వివరించారు.

ఖాతాదారుల మన్ననలు పొందాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా వారి మన్ననలు పొందేందుకు కృషి చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో ఆశిష్‌పాండే సిబ్బందికి పిలుపునిచ్చారు. బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం స్థానిక మౌర్యాఇన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రీజనల్ హెడ్ నరసింహారావు ప్రారంభించారు. ఆయన సిబ్బందిని అభినందించారు.. సంస్థకు వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ముంబయిలోని బ్యాంకు కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకల ప్రత్యక్ష ప్రసారాన్ని సిబ్బంది వీక్షించారు. ఈ సందర్భంగా ఆశిష్‌పాండే మాట్లాడుతూ.. సంస్థ సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. కర్నూలు రీజియన్ పరిధిలోని బ్యాంకు శాఖల సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.

మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో ఆశిష్‌పాండే

న్యాయవాదుల విధుల బహిష్కరణ నేడు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యుడు రాజశేఖర్‌పై దాడికి నిరసనగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరిస్తున్నట్లు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సమాచారం ఇచ్చారు.

రచయితల కృషి అభినందనీయం

డా.హరికిషన్‌ను సత్కరిస్తున్న కవులు, రచయితలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కథా రచయిత డా.హరికిషన్, కవి వెంకటకృష్ణ తమ రచనలతో తెలుగు సాహిత్య వికాసానికి కృషి చేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. డా.హరికిషన్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పురస్కారం అందుకున్న సందర్భంగా నగరంలోని ముద్దిక కళ స్రవంతి కార్యాలయంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నగరానికి చెందిన పలువురు కవులు, రచయితలు వారిని సత్కరించారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి అధ్యక్షుడు కెంగార మోహన్, తెలుగు వెంకటేష్, మారుతి పౌరోహితం, ముద్దిక కళా స్రవంతి ప్రతినిధి బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖ డీడీగా నియామకం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : బేతంచెర్ల ప్రాంతీయ పశువైద్యశాల ఏడీగా పనిచేస్తున్న డా.పి.వసంతలక్ష్మికి ఉప సంచాలకులుగా పదోన్నతి కల్పించారు. పదోన్నతిపై ఆమె కర్నూలులోని పశు సంవర్ధకశాఖ డీడీగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మంగళవారం జీవో జారీ చేశారు.

పార్టీని బలోపేతం చేయండి

కర్నూలు సచివాలయం : తెదేపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు సూచించారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రిని నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో మంగళవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, బాలాజీనగర్ 40వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి కరువు చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

మంత్రి అచ్చెన్నాయుడితో ఎంపీ బస్తిపాటి నాగరాజు, చంద్రశేఖర్

పతకాలతో తిరిగిరావాలి

క్రీడ దుస్తుల పంపిణీలో సంఘం నాయకులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విజయనగరంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటి పతకాలతో తిరిగిరావాలని బాలాజీ ఆప్టికల్స్ అధినేత ఆంజనేయులు గౌడ్ ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు స్థానిక డీఎస్ఏ స్టేడియంలో మంగళవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెయిట్‌లిఫ్టింగ్ కార్యదర్శి పాషా, డీఎస్ఏ వెయిట్‌లిఫ్టింగ్ శిక్షకుడు యూసుఫ్‌బాషా పాల్గొన్నారు.

పాతబస్తీ.. రాకపోకలకు కుస్తీ

■ ఇరుకు దారుల్లో భారీ వాహనాల ప్రవేశంతో ఇబ్బందులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని పాతబస్తీలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఇరుకు రోడ్లపైకి భారీ వాహనాలు యథేచ్ఛగా ప్రవేశిస్తున్నాయి. వాటిని కట్టడి చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు. దీంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి.

పెద్దగేరిలో మంగళవారం రాత్రి ఇరుక్కుపోయిన లారీ

● వ్యాపార అవసరాల నిమిత్తం నిత్యం వేలాదిమంది ప్రజలు పాతబస్తీకి వస్తుంటారు. ఇక్కడి ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండటం సమస్యకు కారణమవుతోంది. సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య ట్రాఫిక్ స్తంభించిపోతోంది. పాతబస్తీలోకి భారీ వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

● పెద్దగేరివీధి, ఉస్మానియా కళాశాల రోడ్డు, పూల బజార్, చిన్న మార్కెట్, ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఏరియా, చౌక్ బజార్, నెహ్రూరోడ్డు, కింగ్ మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ మార్గాల్లో చిన్నపాటి వాహనం ఆగిపోయినా మిగతా వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సి వస్తోంది.

ఎన్జీవో సంఘం సభ్యత్వ నమోదు

అధికారులు, సిబ్బందికి సభ్యత్వ పత్రాలు అందజేస్తున్న ఎన్జీవో సంఘం నేతలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జవహర్‌లాల్ అధ్యక్షతన మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కర్నూలు కలెక్టరేట్ సముదాయంలో ఉన్న పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో ఇన్‌ఛార్జి జేడీ డా.హేమంత్‌కుమార్‌కు సభ్యత్వం అందజేశారు. అనంతరం ఉప సంచాలకుల కార్యాలయం సిబ్బందితో వారు సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.సాంబశివారెడ్డి, ఆర్.వి.రమణ, జిల్లా కోశాధికారి ఎం.భాస్కర్‌నాయుడు, పశు సంవర్ధకశాఖ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 13న తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : డిసెంబరు 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు సుధాకరప్ప పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఈనెల 14న విజయవాడలో బాలల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు వాసి సయ్యద్ లాల్ మహమ్మద్ ఇంద్రజాలకుడిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని రాష్ట్ర ఇంద్రజాలికుల సంఘం నాయకులు జీవీఆర్, ఆర్కేప్రసాద్, బోసు పేర్కొన్నారు. మాయాలోకం స్పెషల్ కార్యక్రమంలో మహమ్మద్‌ను సత్కరించినట్లు సీపీఎం మాజీ కౌన్సిలర్, నగర కార్యదర్శి రాముడు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు, రాముడు పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : మైనారిటీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆవాజ్ కమిటీ కార్యాలయంలో మంగళవారం మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్రాంత అధ్యాపకులు మన్సూర్ రెహమాన్, ఆవాజ్ కమిటీ నగర అధ్యక్షుడు ఇక్బాల్‌హుస్సేన్, షరీఫ్ తెలిపారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : బళ్లారిచౌరస్తాలోని వీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో ఆంజనేయ, అయ్యప్ప, శివదీక్ష మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీధర్ తెలిపారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : దూపాడు సమీపంలోని అశోక మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం స్టార్టప్ ఫెస్ట్ డెక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.నవీన్ మాట్లాడుతూ విద్యార్థినుల్లో సృజనాత్మకత, వ్యాపార దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు.

చిన్నటేకూరు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : చిన్నటేకూరు గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని ఎంపీడీవో జీఎన్ఎస్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ మెరుగ్గా ఉండాలని అధికారులకు సూచించారు.

క్రీడల్లో దూకుడు.. విజయాలే తోడు

☛ ఫుట్‌బాల్, వాలీబాల్‌లో రాణిస్తున్న విద్యార్థులు

క్రీడలు.. ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని గుర్తించిన విద్యార్థులు తమకు ఇష్టమైన ఆటలు నేర్చుకుంటున్నారు. ప్రత్యేకంగా శిక్షణ పొందుతూ పట్టుదలతో సాధన చేస్తూ.. విజయ పథంలో దూసుకెళుతున్నారు. పోటీల్లో రాణిస్తూ పతకాలు అందుకుంటున్నారు. కర్నూలుకు చెందిన శ్రీహిత ఫుట్‌బాల్, జగన్ వాలీబాల్ క్రీడల్లో సత్తా చాటుతూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తూ.. రాష్ట్రస్థాయిలో పతకాలు, ప్రశంసలు అందుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు.

శ్రీహిత.. గెలుపు గోల్

నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన సరస్వతి, శ్రీధర్ మూర్తి దంపతుల కుమార్తె శ్రీహిత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్‌విజయ్‌కుమార్ సూచనల మేరకు ఫుట్‌బాల్ ఆట నేర్చుకుని పోటీల్లో రాణిస్తోంది. ● 2022 వైజాగ్‌లో జరిగిన అంతర్ జిల్లాల జూనియర్ పోటీల్లో పలు గోల్స్ చేసి జిల్లాను మూడో స్థానంలో నిలిపింది. ● 2023 జనవరిలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జిల్లా జట్టు మూడోస్థానంలో నిలవడంలో కీలకపాత్ర పోషించింది. ● 2024 అక్టోబరులో పల్నాడులో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ● 2024 డిసెంబరులో జమ్మూలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ● 2025 అక్టోబరులో ఎమ్మిగనూరులో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ఆడింది. ● ఈనెల 28 నుంచి డిసెంబరు 6వ తేదీ వరకు మణిపుర్‌లో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆ పోటీల్లో రాణించి రాష్ట్ర జట్టును విజేతగా నిలపాలన్న లక్ష్యంతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శిక్షకుడు బ్రహ్మకుమార్ పర్యవేక్షణలో నిత్యం మెలకువలు నేర్చుకుంటోంది శ్రీహిత.

జగన్.. ధనాధన్

ఈ.తాండ్రపాడులోని కల్లిగేరికి చెందిన రుక్మిణి, సతీష్ దంపతుల కుమారుడు జగన్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వాలీబాల్ క్రీడపై మక్కువతో నేర్చుకున్నాడు. ● 2024 జులైలో కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచాడు. అదే ఏడాది ఆగస్టులో కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపిక పోటీల్లో సత్తా చాటాడు. ● 2024 అక్టోబరులో అనంతపురం జిల్లా హిందూపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. ● 2024 సెప్టెంబరులో కర్నూలు నగరంలోని సంకల్‌బాగ్‌లో జరిగిన జిల్లాస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపాడు. ● 2024 డిసెంబరులో బాపట్లలోని సూర్యలంక బీచ్‌లో జరిగిన అండర్-17 బీచ్ వాలీబాల్ పోటీల్లో రాణించి ప్రశంసలు అందుకున్నాడు. ● ఈ ఏడాది జరుగనున్న ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో జిల్లాను గెలిపించి ట్రోఫీ సాధించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ జట్టులో స్థానం సాధించాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నట్లు చెబుతున్నాడు జగన్.

ప్రొటోకాల్ పాటించలేదని మంత్రికి ఫిర్యాదు

ఈనాడు, కర్నూలు, ఓర్వకల్లు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణపల్లి, గుట్టపాడు వద్ద వివిధ పరిశ్రమల ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించింది. ఈసందర్భంగా అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని గుట్టపాడు సర్పంచి ఎన్.మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రెండు కార్యక్రమాలకు హాజరైన మంత్రి టి.జి.భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత, కలెక్టర్ ఎ.సిరి తదితరులు ఆయా పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. వాటిపై గ్రామ సర్పంచి అయిన తన పేరు రాయించకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. దీనిపై మంత్రి టి.జి.భరత్‌కు ఫిర్యాదు చేశారు. శంకుస్థాపన సందర్భంగా గుట్టపాడులో ఏర్పాటు చేసిన వేదికపైకి కూడా సర్పంచిని పిలవలేదు. ఇది గమనించిన మంత్రి భరత్ మైక్ తీసుకుని వేదికపైకి రావాలని సర్పంచిని కోరారు. దీంతో ఆయన వేదికపైకి వెళ్లారు. అక్కడ కుర్చీ లేకపోవడంతో కలెక్టర్ సిరి సిబ్బందిని పిలిచి కుర్చీలు ఏర్పాటు చేయించాల్సి వచ్చింది.

విద్యుత్తు సరఫరాలో అంతరాయాల్లేకుండా చర్యలు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ కర్నూలు పర్యటన సందర్భంగా విద్యుత్తు సరఫరా, ఇతర పనుల పర్యవేక్షణ నిమిత్తం 42 మంది అధికారులు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాయలసీమ విశ్వవిద్యాలయం, ఎ.క్యాంపులోని మాంటిస్సోరి పాఠశాల ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నగర సుందరీకరణకు కృషి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బంగారుపేట సమీపంలోని బసవేశ్వర కూడలిని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం దేవనగర్‌లో పర్యటించి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) కల్లూరు బ్రాంచి (22141) మెయిన్ రోడ్డు, కల్లూరు గ్రామము, కర్నూలు-518003. email: ubin0822141@unionbankofindia.bank.in

సెక్షన్ 13(2) క్రింద డ్రాఫ్ట్ డిమాండ్ నోటీసు

Ref: 78620/CRLD/SARFAESI/62530/2025-26/1101

దిగువవారికి:

ఋణగ్రహీతలు: 1-(ఎ): శ్రీమతి సిపాయి సోమేశ్వరి (ఋణగ్రహీత), భర్త: సిపాయి గంగాధర గౌడ్, డి.నెం.6-7, గూలపేట వీధి, ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర, కర్నూలు-518401. **1-(బి): శ్రీ సిపాయి గంగాధర గౌడ్, (సహ-ఋణగ్రహీత), తండ్రి: యస్.సాయిబాబ గౌడ్,** హెచ్.నెం. 86/362-5, కిసాన్ నగర్, డాక్టర్స్ కాలనీ, బీ క్యాంప్, కర్నూలు-518402.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మా **కల్లూరు శాఖ** నుండి దిగువ రుణసదుపాయాలను ఇందులో చిరునామాదారు నెం.1 అయిన మీరు వినియోగించుకున్నారు మరియు బకాయి / వాయిదా / వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున / సదరు ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ షరతుల ప్రకారం RBI మార్గదర్శకాలననుసరించి మీ ఖాతా/లు **02-11-2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి. **02-11-2025** తేదీనాటికి మొత్తం **రూ.19,80,684.61 (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు మాత్రమే)** మీ ఖాతా/లలో బకాయిగా ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతాలకు సంబంధించి నెం.1 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

సదుపాయం రకం	NPA తేదీ అనగా 02-11-2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	అపరాధ వడ్డీ	బ్యాంక్ యొక్క వ్యయం / ఛార్జీలు	మొత్తం బకాయి
221416650000001 PMAY HOME LOAN	రూ. 19,40,434.61	రూ. 40,250.00	లేదు	లేదు	రూ. 19,80,684.61

బకాయి మొత్తం: రూ.19,80,684.61/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు మాత్రమే)

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బులు లేదా చెల్లించాల్సిన డబ్బులను తిరిగి చెల్లించడానికి, **శ్రీమతి సిపాయి సోమేశ్వరి, భర్త: సిపాయి గంగాధర గౌడ్ (ఋణగ్రహీత),** 05-02-2021న Jt. SRO కల్లూర్‌లో రిజిస్టర్ చేయబడిన డాక్యుమెంట్ నెం.1774/2021 ద్వారా పత్రాలను అమలు చేసి, క్రింద వివరించిన స్థిరాస్తిని తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ని సృష్టించారు:

తనఖాపుంచిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి

కల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్, కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, కల్లూరు, డాక్టర్స్ కాలనీ, 86వ వార్డు, సర్వే నెం.620/B నందు 272 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 31 స్థలము మరియు అందులో 1487.8125 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని నిర్మించిన డి.నెం. 86/362-5 కలిగిన రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** కె.ప్రదీప్ రెడ్డి ప్లాట్; **పడమర:** వలిశెక్క అపర్ణ, పెనుమాడ శ్రీనాథ్ రెడ్డి సేమ్ ప్లాట్; **ఉత్తరం:** Exe.కె. ప్రదీప్ రెడ్డి, వలిశెక్క అపర్ణ, పెనుమాడ శ్రీనాథ్ రెడ్డి యొక్క రస్తా స్థలము; **దక్షిణం:** వై.భాస్కర రెడ్డి ప్లాట్ నెం.32.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) ననుసరించి ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీచే అమలు చేయబడిన లోన్ డాక్యుమెంట్లలో నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్యువల్ రేటుపంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి **రూ.19,80,684.61 (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు మాత్రమే)** మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మరియు మీ బకాయిలను పూర్తిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొని పై సదరు సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత మీరు బ్యాంకు అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను అమ్మకుండా లేదా వాటితో వ్యవహరించకుండా నిరోధించబడ్డారు / నియంత్రించబడ్డారు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను మీరు గమనించాలని కోరడమైనది.

తేది: 03-11-2025
ప్రదేశము: కర్నూలు

సం/-అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

చెమ్మగించేను

● శనగ విత్తుకు తప్పని అవస్థలు

రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులైనా శనగ సాగు అంతంతమాత్రంగానే ఉంది. భారీ వర్షాలు కురవడం.. భూమిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో విత్తు వేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈనెల 15వ తేదీతో గడువు ముగియనుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో రబీ సీజన్‌లో రైతులు శనగ ఎక్కువగా సాగు చేస్తుంటారు. సాధారణ విస్తీర్ణం 1.55 లక్షల ఎకరాలు కాగా.. గతేడాది 1,28,137 ఎకరాల్లో వేశారు. ఈ ఏడాది 1,43,247 ఎకరాలు సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా రాయితీపై 12 వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. ఒక్క కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో లక్ష ఎకరాల్లో శనగ సాగవుతుందని అంచనా వేశారు. ఇందులో భాగంగా 7,900 క్వింటాళ్ల విత్తనం అందించారు.

– న్యూస్‌టుడే, కోవెలకుంట్ల


వర్షాలతో మొలక దశలోనే దెబ్బతిన్న శనగ పంట

సీజన్ ప్రారంభం నుంచి..

- ఈ ఏడాది రబీ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో కొన్నిచోట్ల విత్తనాలు కొట్టుకుపోగా.. మరి కొన్ని ప్రాంతాల్లో అరకొరగా మొలకలు వచ్చాయి. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు.
- తుపాను ప్రభావంతో జిల్లాలో 20 వేల ఎకరాల్లో మొలక దశలో ఉన్న శనగ దెబ్బతిందని అధికారుల ప్రాథమిక అంచనా.
- 'ఈ ఏడు రబీ ప్రారంభమైనప్పటి నుంచి వర్షాలు కురుస్తూనే ఉండటంతో శనగ సాగుకు ఇబ్బందిగా మారింది. ప్రత్యామ్నాయంగా తక్కువ కాలపరిమితి ఉన్న మినుము, కొర్ర, పెసర, కుసుమ, ఆవాలు, పొద్దుతిరుగుడు వంటి పంటలు సాగు చేయొచ్చు' అని కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్ చెప్పారు.

నిఘా పెట్టాలి.. ముష్కరుల పని పట్టాలి

● రైల్వేస్టేషన్లలో అధునాతన తనిఖీ వ్యవస్థ అవసరం

ఆదోని రైల్వేస్టేషన్

ఆదోని
నిత్యం ప్రయాణికుల సంఖ్య : 6000
రైళ్ల రాకపోకలు (ప్రాంతం కలిపి) : 27
ప్లాట్‌ఫామ్‌లు : 4

కర్నూలు: 30,000 / 64 / 3
డోన్: 2,500 / 45 / 5
నంద్యాల: 5,000 / 24 / 2

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, ఆదోని, నంద్యాల ప్రధాన రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్ వరకు వివిధ రైళ్లు నడుస్తున్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు వస్తుంటారు. దిల్లీలో పేలుడు ఘటన జరిగిన నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో నిఘా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉంది.

కదలికలు గుర్తించాలి

వాణిజ్య పరంగా రెండో ముంబయిగా పేరు గాంచిన ఆదోని రైల్వేస్టేషన్ నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రయాణికులతో పాటు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అన్ని ప్లాట్‌ఫామ్‌లపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ మరిన్ని అవసరముంది. ఈ స్టేషన్ నుంచి దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, సికింద్రాబాద్, కన్యాకుమారి, దిల్లీ తదితర ప్రాంతాలకు రైళ్లు నడుస్తుంటాయి. స్టేషన్ ముఖద్వారంలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ల అవసరం ఉంది. రైల్వేస్టేషన్ బయటి ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే జనం కదలికలను గుర్తించి అనుమానాస్పద వ్యక్తులపై చర్యలు తీసుకోవచ్చు. ప్రయాణికులకు అవసరమైన భద్రత కల్పించొచ్చు.

– న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

గుంతకల్లు గుత్తి

పాత ప్రధాన మార్గంలో ఉన్న డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్

డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ముఖ్యం

డోన్ రైల్వే జంక్షన్ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ ప్లాట్‌ఫామ్‌లపై మరిన్ని అధునాతన సీసీ కెమెరాలు బిగించడం ద్వారా అందరి కదలికలను గుర్తించొచ్చు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద కానరాని డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్

గస్తీ పెంచాలి

కర్నూలు రైల్వేస్టేషన్ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కన్యాకుమారి తదితర ప్రాంతాలకు జనం రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల భద్రత కల్పించేందుకు.. ఏవైనా ఘటనలు జరిగితే గుర్తించేందుకు వీలుగా 34 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఉన్నప్పటికీ ప్రయాణికులు వీటి మీదుగా వెళ్లడం లేదు. కర్నూలు రైల్వేస్టేషన్‌లో అమృత్ నిధులతో వివిధ పనులు చేపట్టారు. ఇవి ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి. పనులు జరుగుతున్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు సైతం స్టేషన్‌లో నిత్యం తిరుగుతుంటారు. వీరిపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

బ్యాగ్ స్కానర్లతో భద్రత

నంద్యాల రైల్వేస్టేషన్‌లో అమృత్ నిధులతో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పార్కింగ్ ఏర్పాటు, ప్లాట్‌ఫామ్‌లను విస్తరించడంతో పాటు లిఫ్ట్ పనులు చేపడుతున్నారు. జిల్లా కేంద్రం కావడంతో స్టేషన్‌లో రద్దీ పెరిగింది. ప్రస్తుతం మరో 40 సీసీ కెమెరాల ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. అవసరమైన ప్రాంతాల్లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, బ్యాగ్ స్కానర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

– న్యూస్‌టుడే, నంద్యాల నేరవిభాగం

శ్వేత.. పరుగు విజేత

ఆదోని పట్టణానికి చెందిన ఎస్.శ్వేతారెడ్డి ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ప్రతిభ చాటారు. వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు అందుకున్నారు. ఈనెల 8వ తేదీన తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన పోటీల్లో భాగంగా ఎస్.శ్వేతారెడ్డి 2 వేల మీటర్ల పరుగు పందెం స్టిపుల్ చేస్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రిలిమ్స్, క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్స్‌లో ప్రతిభ చూపి ఫైనల్స్ పోటీకి అర్హత సాధించారు. ఫైనల్స్‌లో ఐదో స్థానంలో నిలిచారు. 39 ఏళ్ల వయస్సు ఉన్న ఆమె గృహిణిగా ఉంటూనే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని భావించారు.

● రెండేళ్లుగా 1,500 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెంలో శిక్షణ తీసుకుంటున్నారు. నిత్యం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఉదయం పూట సాధన చేస్తున్నారు. గతేడాది కోల్‌కతాలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో 800 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ చాటారు.

– న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

అబలకు అండ

● ఆపద సమయంలో ఫోన్ చేస్తే సాయం

మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. 24 గంటలూ ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటాయి. గృహహింసకు గురైనా, దాడులు జరిగిన సమయంలో బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వారికి వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకొని బాధితులకు చేయూతనిస్తారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పోలీసు హెల్ప్‌లైన్ : 100
మహిళలు, విద్యార్థినులను ఎవరైనా వేధించినా 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

సైబర్ నేరాలు : 1930
కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకొంటారు. ఈ క్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరును ఆశ్రయించొచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపైనా ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలను నిలిపేస్తారు.

జాతీయ న్యాయ సాయ కేంద్రం : 15100
న్యాయస్థానాల్లో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

మహిళా సహాయ కేంద్రం 181
మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకొని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు.

సహకరిస్తే.. ఉపాధి సాకారం

☛ 2017లో జైన్ ఇరిగేషన్ సంస్థతో ఒప్పందం
☛ గత ప్రభుత్వ హయాంలో చేయూత కరవు

ఈనాడు, కర్నూలు : నంద్యాల జిల్లా నందికొట్కూరు సమీపంలోని తంగడంచలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ అడుగులు ముందుకు పడటం లేదు. పీవీసీ, హెచ్‌డీపీఈ పైపులు, వ్యవసాయ ఉత్పత్తులు, స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలతో పాటు పలురకాల పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని 2017లో ఈ సంస్థ ప్రతిపాదించింది. పది వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ప్రకటించింది. ఈ సంస్థకు అప్పట్లో తెదేపా ప్రభుత్వం అనుమతులిచ్చి భూమి సైతం కేటాయించింది. ఒప్పందం ప్రకారం ఆ సంస్థ నిర్వహణకు అవసరమైన నీరు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలి.

తంగడంచలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థకు కేటాయించిన స్థలం

ప్రాజెక్టు పేరు: జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్
కేటాయించిన భూమి: 623.40 ఎకరాలు
ఎంత పెట్టుబడి: రూ.335 కోట్లు

వైకాపా అధికారంలోకి రావడంతో..

2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీనిని డోన్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయాలని నాటి మంత్రి బుగ్గన సూచించారు. అప్పటికే భూ కేటాయింపులు జరగడం.. వసతులు సమకూర్చుకోవడంతో ప్రతిపాదనకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో సంస్థ సమీపం నుంచి వేయాల్సిన ముచ్చుమర్రి-ఓర్వకల్లు పైపులైను పనులను మార్చేశారు. గత ఒప్పందం ప్రకారం.. నీటి సౌకర్యం కల్పిస్తే తొమ్మిది నెలల్లో పరిశ్రమ నిర్మాణాన్ని పూర్తిచేసి ఉత్పత్తి మొదలుపెట్టేందుకు జైన్ ఇరిగేషన్ సంస్థ సుముఖంగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

పది వేల మందికి ఉపాధి

సంస్థకు అవసరమైన నీరు, విద్యుత్తు అందించేలా రెండు నిర్ణయాలు తీసుకుంటే పది వేల మందికి ఉపాధి లభిస్తుంది. ముచ్చుమర్రి-ఓర్వకల్లు పైపులైను నిర్మాణ మార్గం మారిన నేపథ్యంలో నందికొట్కూరు నుంచి జైన్ ఇరిగేషన్ సంస్థ వరకు పైపులైను వేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం జైన్ ఇరిగేషన్ సంస్థ పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమతోపాటు అదనంగా ఉల్లిపొడి తయారీ కూడా చేపట్టాలని నిర్ణయించింది. ఇవి సాకారమైతే ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఉల్లి, టమాటా రైతులకు సైతం మేలు చేకూరుతుంది.

భక్తులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శ్రీశైల మహాక్షేత్రంలో 4 స్టార్ హోటల్ నిర్మాణానికి సంబంధించి మంగళవారం భూమి పూజ చేశారు. ముందుగా ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెద ఈర్లపాడు గ్రామం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. మంత్రి, ఎమ్మెల్యేతోపాటు ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, కలెక్టర్ రాజకుమారి, దేవస్థానం ఛైర్మన్ పి.రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు, వెంకటేశ్వర (గ్రూప్స్) రామస్వామి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ 126 వసతి గదులను రూ.83 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ధర్మకర్త గంగమ్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, యుగంధర్‌రెడ్డి, రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి

యువతకు ఉపాధి చూపేందుకు సీఎం కృషి

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, పక్కన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మెల్‌స్టార్ ఏవియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ఏర్పాటు చేయనున్న పైలెట్ శిక్షణ కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రితో పాటు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కర్నూలు విమానాశ్రయంలో మెల్‌స్టార్ ఏవియేషన్స్ సంస్థ ఏపీఏడీసీఎల్ సహకారంతో పైలెట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తోందన్నారు. మొదటి దశలో రెండెకరాల్లో రూ.100 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటు కానుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, విమానాశ్రయం డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లాలు ముద్దై.. రహదారి దిక్కై

ఇటీవల కురిసిన వర్షాలకు కల్లాలు తెమ్మగా ఉండటంతో రైతులు రహదారులపైనే దిగుబడులను ఆరబెట్టుకుంటున్నారు. చాగలమర్రి పట్టణం మొదలుకుని చక్రవర్తులపల్లె వరకు రోడ్డుపై పలువురు రైతులు ధాన్యం ఆరబెట్టుకుంటున్నారు. రాత్రివేళల్లో ఎలాంటి సూచికలు లేకపోవడంతో వాహనదారులు గమనించక అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ నేపథ్యంలో తగిన భద్రత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, శెట్టివీడు(చాగలమర్రి)

జలాశయం నీటిమట్టం 883.40 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం నీటిమట్టం మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి 883.40 అడుగులు, నీటినిల్వ 206.5365 టీఎంసీలుగా నమోదైంది. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 17,014 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 14,813 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

మొక్కజొన్న రైతులను ఆదుకోండి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. ఆమె మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. నృసింహ స్వామి ప్రతిమను ముఖ్యమంత్రికి బహూకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శిల్పుల ప్రతిభను సీఎం ప్రశంసించారన్నారు. అహోబిల దేవస్థానానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా తాను ప్రారంభించిన చర్యలను సీఎంకు వివరించినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

నిబంధనలు బట్టీంచుకోరు

● అనుమతులు లేకుండానే నిర్వహణ

నంద్యాల జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇటుకల బట్టీలను యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నిర్వాహకులు పలువురికి ముడుపులు అందిస్తూ తమ వ్యాపారానికి ఇబ్బందులు లేకుండా చేసుకొంటున్నారు. నంద్యాల పట్టణ పరిధిలోని పొన్నాపురం, అయ్యలూరు మెట్ట, అయ్యలూరు, మహానంది వెళ్లే మార్గంలో అబండతండా వరకు 100కు పైగా ఇటుకల బట్టీలు ఉన్నాయి. వీటిల్లో చాలావాటికి సరైన అనుమతులు లేవు. నంద్యాలతోపాటు వివిధ మండలాల పరిధిలోని పలు గ్రామాల నుంచి మట్టిని అక్రమంగా బట్టీలకు తరలిస్తున్నారు. భూ యజమానుల నుంచి కొంతమేర అనుమతులు తీసుకుని పదింతల మట్టిని తవ్వేస్తున్నారు. కుందూ నది ఒడ్డు, చెరువులు, వంకల నుంచి తవ్వి బట్టీలకు సరఫరా చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలు సమృద్ధిగా ఉండటంతో అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం, పట్టణం

అధికారులు దృష్టి సారించక..

- నిబంధనల ప్రకారం ముందుగా భూమిని వ్యవసాయం నుంచి వాణిజ్య అవసరాలకు మార్చుకోవాలి. సంబంధిత గ్రామ పంచాయతీకి దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలి. కాలుష్య నియంత్రణ మండలి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకోవాల్సి ఉంటుంది. వాణిజ్య విభాగం కింద విద్యుత్తు కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలి. జల వనరుల శాఖకు దరఖాస్తు చేసుకుని వారి అనుమతి తీసుకోవాలి. రకరకాల నిబంధనలు ఉండటంతో నిర్వాహకులు వీటన్నింటికి తిలోదకాలిచ్చారు. అధికారులు సైతం పట్టించుకోవడం లేదు.

పొన్నాపురంలో రహదారి పక్కనే ఇటుక బట్టీలు

- వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్తునే బట్టీలకు వినియోగిస్తున్నారు. మట్టిని తవ్వేందుకు సంబంధిత శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదు.
- నంద్యాల సమీపంలోని పెద్దకొట్టాల, అయ్యలూరు, సీతారామాపురం తదితర ప్రాంతాల్లో బట్టీల వద్ద పెద్దఎత్తున మట్టి నిల్వ చేసుకుంటున్నారు. టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో టిప్పరులో 13 క్యూబిక్ మీటర్ల ఎర్రమట్టి పడుతుంది. ఈ నేపథ్యంలో పలు చెరువులు, వివిధ ప్రాంతాల నుంచి తవ్వి తరలిస్తున్నారు.

జిల్లాలో విస్తృత తనిఖీలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: దిల్లీలో భారీ పేలుడు నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని ఎస్పీ సునీల్ షొరాణ్ అప్రమత్తం చేశారు. ముఖ్యమైన కూడళ్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో సోమవారం అర్ధరాత్రి నుంచి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జిల్లావ్యాప్తంగా పోలీసు బృందాలతో వాహనాలు తనిఖీలు ముమ్మరం చేసి అనుమానాస్పద లగేజీలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

● నంద్యాల రైల్వేస్టేషన్‌తోపాటు డోన్, పాణ్యం, బేతంచెర్ల ప్రాంతాలను పోలీసులు జల్లెడ పట్టారు. బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు జరిపారు. శ్రీశైలం, యాగంటి, ఓంకారం, మహానంది తదితర క్షేత్రాల్లో పూర్తిస్థాయిలో నిఘా పెంచారు.

WANTED IIT FACULTY
Required well experienced Teacher to teach 6th to 8th Class IIT MATHEMATICS. Salary commensurate with experience . Demo on 14-11-2025.
NIVEDITHA HIGH SCHOOL
KOTHAKOTA (M), Wanaparthy Dist. Telangana State. PH: 9182776731, 9985868758, 9912435154

MONTESSORI
GOLDEN JUBILEE INAUGURAL CEREMONY
50 YEARS OF ACADEMIC EXCELLENCE
WELCOME

Chief Guest
His Excellency
Sri S Abdul Nazeer garu
Hon'ble Governor of Andhra Pradesh
Special Guests of Honour
Sri T G Bharath garu
Sri B Nagaraju garu
Dr. B. Shabari garu
Smt Gowru Charitha Reddy garu
Dr P V Parthasarathi garu
Sri B. Dastagiri garu
Sri Githa Jayasurya garu
Sri B Jaya Nageswara Reddy garu
Sri S ABDUL NAZEER garu
Hon'ble Governor of Andhra Pradesh
12TH NOVEMBER 2025 | AT 02:30 PM
A-CAMP, KURNOOL
MONTESSORI E.M. HIGH SCHOOL
MONTESSORI RESIDENTIAL SCHOOL
MONTESSORI SENIOR SECONDARY SCHOOL
MONTESSORI INDUS RESIDENTIAL SCHOOL
SPROUTZ SCHOOL
MONTESSORI INVICTUS SCHOOL
MINDS INFINITE
MONTÉ SCHOOL
MONTESSORI ELITE SCHOOL
MONTESSORI OLYMPUS SCHOOL
Be in the premises before 01:30PM with ENTRY PASS

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ యుగంధర్‌బాబు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

(c) eenadu

కలుషిత జలం రోగాలతో జనం

మండల పరిధిలోని పుట్టపాశం గ్రామ బీసీ కాలనీ ప్రజలకు తాగు నీరు అందించేందుకుగాను మూడు చోట్ల నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణను పంచాయతీ అధికారులు గాలికొదిలేశారు. ఫలితంగా అవి అధ్వానంగా మారాయి. శుభ్రం చేయకపోవడంతో పాచి పట్టి భరింపరాని దుర్గంధం వస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. తాగు నీరు కలుషితమవుతున్నా అధికారులు దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, గోనెగండ్ల

వైద్య విద్యార్థుల చెంత.. ముురుగు చింత

కర్నూలు వైద్య కళాశాల ఆవరణలో ఉన్న విద్యార్థుల వసతిగృహాల చుట్టూ మురుగు పేరుకుపోయి అధ్వానంగా మారింది. ఎటుచూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. విద్యార్థులు దుర్వాసన, దోమలతో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. రాత్రి విధులు ముగించుకొని వస్తుంటే విషపురుగులు సంచరిస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉండలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – ఈనాడు, కర్నూలు

నిర్మాణం పూర్తయినా.. దాహార్తి తీరదు

మద్దికెరలోని మద్దమ్మ కుంట వద్ద రూ.50 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు పూర్తయి ఏడాది గడిచింది. గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం రూ.2.20 కోట్లతో నాలుగు ట్యాంకులు నిర్మించారు. ఇప్పటి వరకు ఒక్క ట్యాంకును మాత్రమే ప్రారంభించారు. మిగతా మూడు ప్రారంభానికి నోచుకోలేదు. అధికారుల ఒత్తిడితో పనులు పూర్తిచేశారు. కానీ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్యాంకులను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

షైనింగ్ స్టార్స్‌ను తయారు చేయండి

ఎస్‌వోలతో సమీక్షిస్తున్న డైరెక్టర్ దేవానందరెడ్డి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కస్తూర్బా పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు నాణ్యమైన బోధన అందించి షైనింగ్ స్టార్స్‌గా తీర్చిదిద్దాలని కేజీబీవీల రాష్ట్ర డైరెక్టర్ దేవానందరెడ్డి ఎస్‌వోలకు పిలుపునిచ్చారు. నగరంలోని వీలెర్నింగ్ కార్యాలయంలో డీఈవో శామ్యూల్‌పాల్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల ఎస్‌వోలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు పాఠ్యాంశాలపై పట్టు సాధించే విధంగా చూడాల్సిన బాధ్యత ఎస్‌వోలపై ఉందన్నారు. బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జీసీడీవో స్నేతలత, ఎస్‌వోలు పాల్గొన్నారు.

గెలుపు యోగం

★ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడమే కాదు.. విజయాలనూ సాధించవచ్చని పలువురు విద్యార్థులు నిరూపిస్తున్నారు. ప్రభుత్వం యోగాకు క్రీడా కోటా వర్తింపజేయడంతో.. దీన్ని నేర్చుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు. గత రెండేళ్లుగా ఎస్జీఎఫ్‌ఐలో యోగా పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను పంపుతున్నారు. కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో పలు పాఠశాలల విద్యార్థులకు ఇటీవల పలు విభాగాల్లో యోగాసనాల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేశారు.

రిథమిక్ విభాగంలో రాణి

ఆస్పరి మండలం పుష్పాలదొడ్డి గ్రామానికి చెందిన సుంకులమ్మ, రమణయ్య దంపతుల కుమార్తె ఉషారాణి స్థానిక ప్రభుత్వ విద్యాలయంలో పదో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి పాఠశాలలో యోగా సాధన ప్రారంభించింది. ● 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● 2024 సెప్టెంబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన పోటీల్లో అండర్-14 రిథమిక్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ● 2024 ఆగస్టులో గుంటూరులో, అక్టోబరులో వైజాగ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్రస్థాయిలో పతకం సాధించడమే లక్ష్యమని ఉషారాణి చెబుతోంది.

ఆహా అనిపిస్తున్న అతిహ

కర్నూలు మండలం లక్ష్మీపురానికి చెందిన బీబీ, షేక్షావలి దంపతుల కుమార్తె అతిహ స్థానిక కేజీబీవీలో పదో తరగతి చదువుతోంది. మూడేళ్ల నుంచి యోగా సాధన చేస్తోంది. ఆర్టిస్టిక్ సోలో యోగాలో నైపుణ్యం సాధించింది. ● 2024 సెప్టెంబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన యోగాసన పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● 2024 ఆగస్టులో గుంటూరులో, అక్టోబరులో వైజాగ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించడమే తన లక్ష్యమంటోంది అతిహ.

లావణ్య ప్రావీణ్యం

ఆళ్లగడ్డకు చెందిన యశోద, నరసింహ దంపతుల కుమార్తె లావణ్య. పేరాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి పాఠశాలలో యోగా నేర్చుకుంటోంది. ట్రెడిషనల్ యోగాలో ప్రావీణ్యం సాధించింది. ● 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం అందుకుంది. ● 2024 సెప్టెంబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన పోటీల్లో అండర్-17 ట్రెడిషనల్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ● 2024 ఆగస్టులో గుంటూరు, అక్టోబరులో వైజాగ్‌లో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

దస్త్రాలను తనిఖీ చేస్తున్న ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్ సూచించారు. పాణ్యం సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సందర్శించి దస్త్రాలు, కేసుల వివరాలను పరిశీలించారు. సీజ్ చేసిన వస్తువులు, పోలీసు క్వార్టర్స్ పరిసరాలను చూశారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్‌స్పాట్ల వివరాలు తెలుసుకున్నారు. సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థాన సిబ్బంది నివాస గృహాల పరిశీలన

ప్లాన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

శ్రీశైలం ఆలయం, సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలో దేవస్థానం ఉద్యోగుల కోసం నిర్మించిన నూతన నివాస గృహ సముదాయాన్ని మంగళవారం కలెక్టర్ జి.రాజకుమారి పరిశీలించారు. ఆమె భవన నిర్మాణ నాణ్యత, సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుద్ధ్య సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో నాగజ్యోతి, తహసీల్దార్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అనిశా వలలో డోన్ డిప్యూటీ తహసీల్దారు

డోన్, న్యూస్‌టుడే: డోన్ తహసీల్దారు కార్యాలయంలో ఓ రెవెన్యూ అధికారి లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు. చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చేందుకు లంచం తీసుకుంటుండగా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. తహసీల్దారు కార్యాలయంలో అనిశా డీఎస్పీ సోమన్న వివరాలు వెల్లడించారు. వెల్దుర్తి మండలం గుంటుపల్లెకు చెందిన రైతు దామ వేణుగోపాల్ కుటుంబానికి సంబంధించి డోన్ మండలం జగదుర్తి రెవెన్యూ పరిధిలోకి వచ్చే 20-1, 20-బీ2, 27-బీ2 సర్వే నంబర్లలో 10 ఎకరాల భూమి ఉంది. అది చుక్కల భూమిగా చూపిస్తుండటంతో పట్టా భూమిగా మార్చేందుకు డిప్యూటీ తహసీల్దారు సునీల్‌రాజు రూ.60 వేలు డిమాండ్ చేశారు. రూ.35వేలు ఇచ్చేందుకు రైతు వేణుగోపాల్‌ను ఒప్పించారు. లంచం ఇవ్వడం ఇష్టంలేని బాధిత రైతు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో రైతు నుంచి డీటీ సునీల్ రాజు రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఇందులో ఇంకా ఎవరి పాత్ర ఉందనేది విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారించి బుధవారం అరెస్టు చూపుతామన్నారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు కృష్ణయ్య, శ్రీనివాసులు, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అనిశా దాడుల్లో పట్టుబడిన డిప్యూటీ తహసీల్దారు సునీల్‌రాజు

అందరూ సేవాభావంతో పనిచేయాలి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: తెదేపాపై విశ్వాసం, సేవల్లో నిబద్ధత, సేవాభావం కలిగి ఉండి నిజమైన కార్యకర్తలుగా మెలగాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కేసీ హరిలు పిలుపునిచ్చారు. స్థానిక తెదేపా కార్యాలయం వద్ద మంగళవారం తెదేపా జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. న్యూ దిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లలో మృతిచెందిన వారికి నివాళి అర్పించారు. అనంతరం డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపాకు విలువలే బలమని, ప్రతి బూత్ స్థాయిలో పసుపు జెండా ఎగురవేయడం మన కర్తవ్యమన్నారు. ప్రజల మధ్య ఉండి.. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయిలో క్రమపద్ధతిగా పని చేస్తే పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శులు ఫణిరాజ్, రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హరికిషన్, సీనియర్ నాయకుడు లక్ష్మీరెడ్డి, పార్టీ మండలాల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కేసీ హరి, ఎమ్మెల్యే కోట్ల

భూమి ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

గాజులపల్లెలో రైతులకు మందులు అందిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

గాజులపల్లె (మహానంది), న్యూస్‌టుడే: రైతులు భూమి ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయంలో మంగళవారం మండల వ్యవసాయాధికారి బీ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాలపై రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వేసే పంటల్లో సూక్ష్మ పోషకాల లోపం రాకుండా చూసుకోవాలన్నారు. మానవాళి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వరి పంటలో ఎకరాకు 20 కిలోల ముడి జింకు వాడాలని, జింకును భాస్వరం ఎరువులతో కలిసి వాడరాదని తెలియజేశారు. రైతులకు ఫాస్పరస్ సాలిబిలైజింగ్ బ్యాక్టీరియా, పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా అనే ద్రవరూపంలో ఉన్న జీవన ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు. సమావేశంలో శ్రీశైలం మాజీ ధర్మకర్త కలర్స్ రవినాథరావు, గోపవరం సింగిల్ విండో ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వరరెడ్డి, పశువైద్యులు డాక్టర్ శివానంద్, వ్యవసాయ విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, గ్రామ ఉద్యాన అధికారిణి విశ్వద, రైతులు పాల్గొన్నారు.

రక్షణ చట్టం తీసుకురావాలి

న్యాయవాదులు కృష్ణప్రసాద్, ఈశ్వరయ్యకు స్వాగతం పలుకుతున్న బీబీఏ సభ్యులు

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ డోన్ బార్ అసోసియేషన్ సభ్యులు ఎల్.కృష్ణప్రసాద్, కె.ఈశ్వరయ్య చేపట్టిన పాదయాత్ర మంగళవారం మధ్యాహ్నం విజయవాడకు చేరుకుంది. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా ఇతర న్యాయవాదులు సాదర స్వాగతం పలికారు. బాషా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ చట్టం అమలయ్యే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. డోన్ సభ్యుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ చట్టం తప్పనిసరి, అని దీని అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యాచరణ కమిటీ ఏర్పాటు

బెజవాడ బార్ అసోసియేషన్ నుంచి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కార్యాచరణ కమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్, సభ్యులుగా బత్తుల సాయి, బైపూడి నాగేశ్వరరావు, పి.జయలక్ష్మిలను నియమించారు. ఈ కార్యక్రమంలో జి.వరాహ లక్ష్మి, ఎ.రాజా, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందుతో రైతుకు నష్టం

కొలుములపేట(చాగలమర్రి), న్యూస్‌టుడే: నకిలీ పురుగు మందు కారణంగా తాను తీవ్రంగా నష్టపోయానని మండలంలోని కొలుములపేటకు చెందిన రైతు శివారెడ్డి వాపోయారు. తనకున్న రెండెకరాలకు తోడు మరో 2.5 ఎకరాలు కౌలుకు తీసుకుని మినుము పంటను సాగు చేశానని తెలిపారు. ఇటీవల పంటకు తెగుళ్లు సోకడంతో చాగలమర్రి పట్టణంలోని ఓ దుకాణంలో మందులను కొనుగోలు చేసి పిచికారీ చేశానన్నారు. చల్లిన వారం రోజులకు పంటంతా ఎండుముఖం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు ఇచ్చిన దుకాణానికి వెళ్లి అడిగితే.. మందు డబ్బాలను తీసుకుని కంపెనీ నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారన్నారు. ఇప్పుడు అడుగుతుంటే ముఖం చాటేస్తున్నాడని రైతు వాపోయాడు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని రైతు శివారెడ్డి కోరుతున్నారు.

దెబ్బతిన్న పంటను చూపుతున్న రైతు శివారెడ్డి

మల్లన్న సేవలో ప్రముఖులు

మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి దంపతులకు స్వామివార్ల జ్ఞాపిక బహూకరిస్తున్న ఈవో, ఛైర్మన్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను మంగళవారం రాష్ట్ర పెట్టుబడులు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి దంపతులు, ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు దంపతులు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఛైర్మన్ పి.రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీమల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం చేసుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేదాశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనం తర్వాత ప్రముఖులు ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపారాధనలు నిర్వహించుకున్నారు.

మైనారిటీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి, మైనారిటీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు జిల్లాలోని ప్రతి మైనారిటీకి అందేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఇమామ్‌లు, మౌజన్ల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. మైనారిటీ విద్యార్థుల కోసం వసతిగృహాలను బలోపేతం చేస్తామన్నారు. కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ మైనారిటీ వర్గానికి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేసీ నూరుల్ ఖమర్, డీఎండబ్ల్యూవో సబీహా పర్వీన్, డీఎస్పీ మహబూబ్‌బాషా, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.11,501

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.11,501 పలికింది. వేరుసెనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.7,099, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.2,800, ఆముదాలు రూ.5,879, వాము రూ.8,069కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

ఉపాధి శిక్షణ.. భవితకు నిచ్చెన

★ ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు

క్షేత్రపర్యటనలో విద్యార్థులతో ప్రిన్సిపల్ సుంకన్న

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కాలంతోపాటు చదువు మారుతోంది. వృత్తి విద్య ద్వారా విద్యార్థులకు ఉపాధిపై మొదటి నుంచే అవగాహన కలుగుతోంది. ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా కళాశాలల్లో చదువుకుంటున్నప్పుడు భవితకు భరోసా కల్పించేలా వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు రకాల కోర్సుల్లో విద్యార్థులు ఓజేటీ(ఆన్‌జాబ్‌ట్రైనింగ్) శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో థియరీతోపాటు క్షేత్రస్థాయిలో నైపుణ్యాలు పెంచేందుకు రెండు నెలలు క్షేత్ర పర్యటన నిర్వహిస్తున్నారు.

ఆరు కోర్సులు

సెరికల్చర్, ఎంఅండ్‌ఏటీ(మెకానికల్ అండ్ ఆటో మొబైల్ టెక్నిక్), సీపీఅండ్ఎమ్(క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్), ఎంపీహెచ్‌డబ్ల్యూ(మల్టీపర్పస్ హెల్త్ వర్కర్), బీఅండ్ఆర్ఎమ్(బ్యాంకింగ్ అండ్ రిటైల్), సీఎస్ఈ(కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్)

రెండు నెలల క్షేత్ర పర్యటన

విద్యార్థులకు థియరీ చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలు పెంచేందుకు నవంబర్, డిసెంబర్ నెలల్లో విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విద్యార్థులు ఆత్మకూరు సీహెచ్‌సీలో రోగులకు సేవలందిస్తూ అవగాహన పెంచుకుంటున్నారు.

వృత్తి నైపుణ్యాల పెంపునకు దోహదం - సుంకన్న, ప్రిన్సిపల్

క్షేత్ర పర్యటనలు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తాయి. వృత్తి విద్య ద్వారా నైపుణ్యాలు, వృత్తిపరమైన ప్రవర్తనలో మొదటి నుంచే అవగాహన కలుగుతుంది. చూడటం ద్వారా అభ్యసనలో అనుభవం, నైపుణ్యాలు మెరుగవుతాయి.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మహిళపై దాడి ఘటనకు సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు మంగళవారం చెప్పారు. గ్రామానికి చెందిన జి.ఎల్లమ్మకు చెందిన పొలాన్ని ఆమె కూతుర్లు నాగలక్ష్మి, కళావతి కలిసి ఆమెకు తెలియకుండా ఇదే గ్రామానికి చెందిన గొల్ల బాలయ్యకు కౌలుకు ఇచ్చారన్నారు. బాలయ్య ఆ పొలంలో ట్రాక్టరుతో సేద్యం చేస్తుండగా ఎల్లమ్మ అడ్డు చెప్పబోయారు. ఇదే సమయంలో అక్కడే ఉన్న ఆమె కూతుళ్లు ఆమెపై దాడి చేశారన్నారు. ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వస్తుండగా గొల్ల బాలయ్య అడ్డగించి దాడి చేశారన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

రెప్పపాటులో అంతులేని శోకం

★ ప్రమాదంలో తల్లీకుమారుడి దుర్మరణం

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని చిదిమేసింది. మృత్యురూపంలో దూసుకొచ్చిన ఓ లారీ అంతులేని శోకం మిగిల్చింది. ఘటనలో తల్లీకుమారుడు మృతిచెందడం.. భార్య, కుమార్తె ఆసుపత్రి పాలుకావడం క్షణాల్లో జరిగిపోయాయి. రేణిగుంట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం అందరినీ కలిచివేసింది... పట్టణ పోలీసుల కథనం మేరకు... కర్నూలు నగరానికి చెందిన కె.ఎన్.చంద్రభానుసింగ్ (37) చెన్నైలోని సిప్లా మెడికల్ పరిశ్రమలో, శ్రీదివ్య బ్యాంకులో పనిచేస్తున్నారు. వీరికి త్రీక్షణసింగ్ అనే కుమార్తె ఉంది. ఈ ముగ్గురితోపాటు చంద్రభానుసింగ్ తల్లి సరస్వతీబాయి(63) సోమవారం రాత్రి కారులో చెన్నైకి బయలుదేరారు. సరిగ్గా మండలంలోని శ్రీనివాసపురం చెక్‌పోస్టు దాటాక అర కిలోమీటరు దూరంలో వీరి కారును రేణిగుంట నుంచి కడప వైపు వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా చంద్రభానుసింగ్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన సరస్వతిబాయితోపాటు స్వల్పగాయాల పాలైన శ్రీదివ్యను, చిన్నారి త్రీక్షణసింగ్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తరలించగా మధ్యలో సరస్వతిబాయి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీదివ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా త్రీక్షణసింగ్ క్షేమంగా బయటపడినట్లు వారు వెల్లడించారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు. సీఐ జయచంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణంపై స్పందించలేదని ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతున్న శ్రీనివాసులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక కార్యాలయ ఆవరణలో విశ్రాంత జవాన్ శ్రీనివాసులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి కథనం ప్రకారం.. స్థానిక జగజ్జననీనగర్‌లో తన ఇంటి ముందు అక్రమంగా ఓ ఇంటిని నిర్మిస్తున్నారని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. కానీ, పురపాలక టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో మనస్తాపం చెందిన ఆయన మంగళవారం పురపాలక కార్యాలయం ఆవరణ వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. స్థానికులు వెంటనే చికిత్స కోసం జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

కుందూ నదిలో దూకి వృద్ధురాలి..

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే వృద్ధురాలు బండిఆత్మకూరులోని కుందూనదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, వెంటనే స్పందించిన ఎస్సై జగన్‌మోహన్ సంఘటనా స్థలంలో ఉన్న వారిని అప్రమత్తం చేశారు. దీంతో స్థానికంగా ఉన్న ఫిదా, సూరజ్, శ్రీను, అఫ్రోజ్‌లు కుందూ నదిలో దూకి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న వృద్ధురాలిని బయటికి తీసుకువచ్చారు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతోనే ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని వృద్ధురాలు చెప్పారు. వృద్ధురాలికి మనోధైర్యం కల్పించి కుటుంబసభ్యులకు అప్పగించి జాగ్రత్తగా చూసుకోవాలని ఎస్సై సూచించారు.

ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన యువకుడు కార్తీక్ కుమార్(23) ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు సీఐ రమేష్‌బాబు మంగళవారం చెప్పారు. గతంలో తన తల్లి చనిపోవటంతో మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెందాడన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పు దంతెకు ఉన్న కొక్కేనికి మంచం నవారుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు సీఐ చెప్పారు. మృతుని తండ్రి శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తాడిపత్రి వైద్యశాలకు తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

కోయిలకుంట్లలో ఆర్వీ రెసిడెన్సీ ఎ/సి లాడ్జి నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి. ✆ 99899 07171.

EDUCATION

ల్యాండ్ సర్వేయర్ శిక్షణ ఇవ్వబడును. నో ఏజ్ లిమిట్. అర్హత 10వ తరగతి ఆసక్తి గలవారు సంప్ర: RS రోడ్, కర్నూలు. ✆ 99511 32612.

JOBS

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 10 to 15K +ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 6305597809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలున్నాయా?

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారా.. ఇంటింటికి చెత్త సేకరణ సరిగ్గా జరగడం లేదా.. పారిశుద్ధ్య సమస్యలపై సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదా.. వీధి కుక్కలతో కాలు బయట పెట్టాలంటే భయపడుతున్నారా.. ఇటువంటి సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో నంద్యాల పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ శర్మతో బుధవారం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజలు ఫోన్ చేసి సమస్యలు చెప్తే.. అధికారి స్వయంగా మీతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు.

తేది: 12.11.2025
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబరు: 98499 07458

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

గోడపత్రాల ఆవిష్కరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ శేషన్న ఆవిష్కరించారు. గ్రంథాలయ సిబ్బంది శ్రీధర్, మధు మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన బాలల దినోత్సవం నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు: 94403 61729
ఆత్మకూరు: 90149 09024
నంద్యాల: 98853 28820

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఇస్లాంపేటలో కాల్వలను శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికమైంది. - గౌస్‌బైగ్, స్థానికుడు.

?: పాండురంగనగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. ఇబ్బందిగా ఉంది. - రెడ్డి, స్థానికుడు.

?: ఎస్ఆర్ నగర్‌లో కోతుల బెడద అధికంగా ఉంది. - శ్రీలక్ష్మి, స్థానికురాలు

✔: సిబ్బందిని పంపించి కాల్వలు శుభ్రం చేయించి మురుగు నిల్వ ఉండకుండా చర్యలు చేపడతాం. త్వరలో కోతులను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కొత్తపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. జన సంచారం మధ్యలో గుంపులుగా సంచరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. - షబ్బీర్, స్థానికుడు.

✔: వీధి కుక్కలను పట్టుకుని శస్త్రచికిత్సలు నిర్వహిస్తాం. - రమేష్‌బాబు, కమిషనరు.

?: రహమత్ కేంద్రం నుంచి సంతమార్కెట్‌కు వెళ్లే మార్గంలో విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతున్నాయి. చిన్న వాహనాలపై భాగాలకు తగులుతున్నాయి. - రవి, స్థానికుడు.

✔: విద్యుత్తు తీగలను వెంటనే పైకిలాగుతాం. - జయశంకర్, ట్రాన్స్‌కో ఈఈ.

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నందికొట్కూరు మండలంలోని కొణిదేల గ్రామంలో ట్యాంకు వాల్వు వద్ద నీరు వృథా అవుతోంది. - రాము, స్థానికుడు

✔: సమస్యను పరిశీలించి, నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. - నవీన్, గ్రామ సర్పంచి

?: వడ్డెమాను గ్రామంలో చిన్నపాటి వర్షానికే బీసీ కాలనీలో నీరు నిలుస్తోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - మధు కుమార్

✔: నీరు నిల్వకుండా చర్యలు చేపడతాం. -రామచంద్రుడు, సర్పంచి

విద్యార్థులు పోటీతత్వంతో ఎదగాలి

పోటీలో పాల్గొన్న బాల అకాడమీ విద్యార్థిని

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వంతో ఎదగాలని కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత పేర్కొన్నారు. పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అక్రమ్, చరిత, ముస్కాన్‌లకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

చిత్రలేఖనం పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ సుమిత్ర

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: బొమ్మలు గీయడంతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత పెంపొందుతుందని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సుమిత్ర పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాలలో చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు గోకుల్, భవిష్య, హర్షితకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

పచ్చదనం.. మాటలకే పరిమితం

◆ నంద్యాల పట్టణంలో మొక్కుబడిగా సుందరీకరణ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక పచ్చదనం కనుమరుగైంది. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందిస్తాం.. నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతాం.. అని చెబుతున్న పాలకులు, అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. పురపాలక స్థలాల్లో అధిక సాంద్రతతో, విభాగిని మధ్యలో మొక్కలు నాటి ప్రజలకు పచ్చదనం పంచుతామని చెబుతున్నా.. అవి మొక్కుబడిగా సాగుతున్నాయి. సుందరీకరణ పేరుతో రూ.లక్షల ఖర్చు చేశారు. రెండేళ్లుగా పట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టలేదు. దీంతో రహదారుల్లో ఖాళీ పూల కుండీలే మిగిలాయి. పలు సమావేశాల్లో తీర్మానాలు చేసినా ఒక్కటీ అమలుకు నోచుకోలేదు. దీంతో పట్టణ రహదారులు, విభాగినులు వెలవెలబోతున్నాయి. పచ్చదనం పెంపునకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆయా ప్రాంతాల్లో పరిస్థితి ఇలా..

★ నంద్యాల పట్టణంలో బొమ్మలసత్రం వంతెన, శ్రీనివాస సెంటర్ నుంచి సాయిబాబానగర్ వరకు కాలిబాటలపై గతంలో కుండీలు ఏర్పాటు చేసి పూలమొక్కలు నాటించారు. కొంతకాలానికి అవి ఎండిపోయాయి. ప్రస్తుతం కుండీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

★ 2023లో ఎస్సార్బీసీ కాలనీలో టిడ్కో గృహాల ప్రారంభం సందర్భంగా రహదారి వెంట మొక్కలు నాటించారు. ప్రస్తుతం వాటిలో చాలావరకు కనిపించడం లేదు.

ఎన్జీవోస్ కాలనీలో ఏర్పాటు చేసిన కుండీలో చెత్తాచెదారం

★సుందరీకరణలో భాగంగా 24వేల మొక్కలు నాటాలని నిర్ణయించారు. పది వేల మొక్కలు నాటినట్లు అధికారులు చెబుతున్నారు. మొక్కల సంరక్షణపై దృష్టి పెట్టకపోవడంతో చాలావరకు కనుమరుగయ్యాయి. కూడళ్లు, విభాగినుల మధ్యలో నాటినవిఎండిపోయాయి.

★ చామకాల్వ నుంచి రైల్వే స్టేషన్‌కు, రైల్వేస్టేషన్ నుంచి సాయిబాబానగర్ వెళ్లే దారిలో, పద్మావతినగర్ డివైడర్ల మధ్యలో కోనోకార్పస్ మొక్కలు నాటించారు. పర్యావరణ సమస్యలు తలెత్తుతాయని కొట్టేయించారు.

రైల్వే స్టేషన్ నుంచి సాయిబాబానగర్‌కు వెళ్లే దారిలో విభాగినుల మధ్యలో పెరిగిన పిచ్చి మొక్కలు

★ ఎన్జీవోస్ కాలనీ డివైడర్లపై కుండీలు ఏర్పాటు చేసి పూల మొక్కలు నాటించారు. చాలావరకు ఎండిపోయాయి. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఖాళీ కుండీల్లో, విభాగినుల మధ్య మొక్కలు నాటి సంరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలో మొక్కలు నాటిస్తాం : శేషన్న, పురపాలక కమిషనర్,

ఏటా బడ్జెట్‌లో సుందరీకరణకు నిధులు కేటాయిస్తున్నాం. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విభాగినుల మధ్యలో ఉన్న కోనోకార్పస్ చెట్లను కొట్టివేయించాం. వాటి స్థానంలో కొత్తవి నాటించాం. త్వరలోనే ఖాళీగా ఉన్న పూల కుండీలు, విభాగినుల మధ్యలో మొక్కలను నాటించి సుందరీకరిస్తాం.

నంద్యాల పాతపట్టణం: గుంటూరులోని నంబూరులో వీవీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి బాలోత్సవం పోటీల్లో పట్టణంలోని గురురాజ పాఠశాల విద్యార్థులు 47 బహుమతులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. పాఠశాలలో విద్యార్థులను ఆయన అభినందించారు.

నంద్యాల రైతునగరం: రాజమహేంద్రవరంలో ఈనెల 28, 29వ తేదీల్లో జరుగుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు షాహిద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం పీడీఎస్‌యూ నాయకులు మహా సభలకు సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు.

పాణ్యం గ్రామీణం: మండలంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి బుక్కా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వెండి తొడుగుని వితరణ చేసినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు. మిడుతూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వెంకట లక్ష్మయ్య 350 గ్రాముల వెండి తొడుగును మంగళవారం ఆలయ సిబ్బందికి అందజేశారు.

నంద్యాల రైతునగరం: కల్తీ ఆహార పదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హోటళ్ల యజమానులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండు చేశారు. సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏఐవైఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: నేడు కలెక్టర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొట్టాల చెరువులో రీసర్వే గ్రామ సభను నిర్వహించనున్నారు. ఆర్డీవో ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కలెక్టర్ ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారు.

సంక్షిప్త సమాచారం

నందికొట్కూరు గ్రామీణం: నందికొట్కూరులో బుధవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు నందికొట్కూరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరభయ్యా మంగళవారం తెలిపారు. నందికొట్కూరు కోర్టు ఆవరణలో మంగళవారం న్యాయవాదులు సమావేశం ఏర్పాటు చేశారు.

నందికొట్కూరు గ్రామీణం: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రుద్రవరం గ్రామ సమీపంలో ఆరబెట్టి తూకం వేస్తున్న మొక్కజొన్నలను సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకుల బృందం మంగళవారం పరిశీలించింది. సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని డిమాండు చేస్తూ సీపీఎం మండల కన్వీనర్ పక్కీర్ సాహెబ్ ఆధ్వర్యంలో రైతులు ప్రాతకోట గ్రామంలో ధర్నా నిర్వహించారు. బాషా, దివాన్ బాషా, ఖాజాహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

సున్నిపెంట సర్కిల్: అంబేడ్కర్ సర్కిల్ నుంచి బస్టాండు వరకు, బస్టాండు సర్కిల్ నుంచి ఆశ్రమం వరకు రహదారి నిర్మించేందుకు అధికారులు మార్కింగ్‌ను చేపట్టారు.

వెలుగోడు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని మండల ప్రత్యేకాధికారి హీరా నాయక్, తహసీల్దారు శ్రీనివాస గౌడ్, ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి అన్నారు. వెలుగోడులోని ఆదర్శ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, వేల్పనూరు గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లు పరిశీలించారు. కస్తురిబా గాంధీ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

సున్నిపెంట సర్కిల్: శ్రీకుమారస్వామి దేవాలయంలో కుమారస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ పూజారి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

సున్నిపెంట సర్కిల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా.పి.హుసేన్‌బాషా అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగినట్లు పేర్కొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు ఆదర్శనీయం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు ఆదర్శనీయమని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. పట్టణంలోని పద్మావతినగర్ ఇండోర్ స్టేడియంలో మంగళవారం మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..అబుల్ కలాం యువతలో పోరాట స్ఫూర్తిని పెంపొందించి, దేశభక్తి భావనను రగిలించారని పేర్కొన్నారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి, కమిషనర్ శేషన్న, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల రైతునగరం: ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జేసీ కొల్లాబత్తుల కార్తీక్, అధికారులు

నంద్యాల పట్టణం: ఆజాద్ స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఫిరోజ్

నంద్యాల పట్టణం: ఆజాద్ సేవలు చిరస్మరణీయమని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న స్తూపం వద్ద ఆయన నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ సభ్యులు మనియార్ ఖలీల్ అహ్మద్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ పాల్గొన్నారు.

ఒరిగిన ఇనుప స్తంభం

ఎస్పీజీపాలెంలో పాఠశాలకు వెళ్లే మార్గంలో ఉన్న ఇనుప స్తంభం ప్రమాదకరంగా మారింది. చాలా ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభం కావటంతో ఒకవైపునకు ఒరిగిపోయింది. ఈ స్తంభం పక్కగా సిమెంటు స్తంభం ఉన్నప్పటికీ విద్యుత్ తీగల కనెక్షన్లు ఇనుప స్తంభానికే కొనసాగిస్తున్నారు. ఈ మార్గంలో పాఠశాల విద్యార్థులు, కాలనీవాసులు, పంట పొలాలకు వెళ్లే రైతులు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. ఇనుప స్తంభం కూలితే ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.
–న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

పట్టాలు దాటడం.. ప్రమాదకరం

నంద్యాల నూనెపల్లె వంతెన కింద ప్రజలు ప్రమాదకరంగా రైలు పట్టాలు దాటుతున్నారు. గతంలో పట్టాలు దాటకుండా రైల్వే అధికారులు దారిని మూసివేశారు. కానీ, రోడ్డుకు అటువైపు వెళ్లాలంటే వంతెనపై చుట్టూ తిరిగి వెళ్తే దూరమవుతుందని ప్రజలు రోజూ రైల్వే పట్టాలు దాటి ఇటువైపు వెళ్తున్నారు. పట్టాలు దాటే సమయంలో రైలు లేదా గూడ్సు వస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. త్వరగా ఇక్కడ అండర్ పాస్ వంతెన నిర్మించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే: నంద్యాల రైతునగరం

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మంత్రి అచ్చెన్నాయుడికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కోరారు. కర్నూలుకు మంగళవారం విచ్చేసిన మంత్రి అచ్చెన్నాయుడిని నంద్యాల పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు పరిహారం, మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.

నందికొట్కూరు గ్రామీణం: అల్లూరు గ్రామంలో కొణేటమ్మపల్లి గ్రామానికి చెందిన శ్రీనాథ్‌రెడ్డికి రూ.32 వేల సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి అందజేశారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపు జెండా ఎగరవేద్దాం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికల్లో గెలుపు జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందారెడ్డి అన్నారు. నందికొట్కూరు మార్కెట్ యార్డులో వారిద్దరి సమక్షంలో మంగళవారం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారం నిర్వహించారు.

మద్రాసు కాల్వను పరిశీలించిన అధికారులు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: తెలుగుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి, ఈఈ శివ శంకర్‌రెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ శివనాయక్‌లు మద్రాసు కాల్వ నుంచి వస్తున్న నీటిని మంగళవారం పరిశీలించారు. మద్రాసు కాల్వలో డ్రాప్ వాల్ నిర్మించడంతో నీరు అధికంగా ప్రవహించే సమయంలో చిట్టెల వంక వాగుకు పోటెత్తి నీరంతా పంటపొలాలను ముంచెత్తుతోందని, ఏటా ఖరీఫ్‌లో నష్టపోతున్నామని రైతులు వివరించారు. దీంతో చిట్టెలవంకలో నీటి ప్రవాహం రాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని అధికారులు తెలిపారు. నారాయణాపురం గ్రామంలో హిందూ శ్మశాన వాటికకు వెళ్లే దారిలో ఉన్న ప్రధాన కాల్వపై వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరడంతో రోడ్డు, వంతెన నిర్మాణం చేపతామని వివరించారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన సేవలు అందించాలి

ఎక్స్‌రే యంత్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. పాణ్యం ప్రభుత్వ వైద్యశాలలో రూ.7 లక్షలతో ఏర్పాటు చేసిన ఎక్స్‌రే యంత్రాన్ని మంగళవారం ప్రారంభించారు. వైద్యశాలలో వసతులు, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. డీసీహెచ్ఎస్ లలిత, వైద్యశాల సూపరింటెండెంట్ వేణుగోపాల్, తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మండల కన్వీనర్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులతో అధిక దిగుబడులు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: జొన్నపంటలో సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మిడుతూరు మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్ జొన్న రైతులకు సూచించారు. జలకనూరు గ్రామంలో మంగళవారం జొన్న పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పుసులూరు, బ్రాహ్మణపల్లె(నంద్యాల గ్రామీణం): పుసులూరు, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు.

మహానందిలో ప్రముఖుల పూజలు

మహానంది: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందికి ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ మధుమూర్తి కుటుంబ సభ్యులతోపాటు మరికొందరు ప్రముఖులు వచ్చారు. వారు మంగళవారం ఆలయానికి చేరుకొని గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు అభిషేకాలు, కుంకుమార్చనలు, గోపూజలు నిర్వహించారు.

ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం

గడివేముల, న్యూస్‌టుడే: ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం అన్నారు. గడివేములలో మంగళవారం నిర్వహించిన సీఐటీయూ మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన అతిపెద్ద కార్మిక సంఘం సీఐటీయూనే అని తెలిపారు. అనంతరం సీఐటీయూ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఎల్లసుబ్బయ్య, అధ్యక్షుడిగా బాలు, ఉపాధ్యక్షులుగా రామమద్దిలేటితోపాటు చెన్నమ్మ, వసంతమ్మ తదితరులు 13 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పురపాలక కార్మికుల సమస్యలు ఈ నెల 24లోపు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా మాజీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మురళీధర్ స్పష్టం చేశారు. నంద్యాల పురపాలక కమిషనర్ శేషన్నకు ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ..కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు.

కమిషనర్ శేషన్నకు నోటీసు అందజేస్తున్న నాయకులు

సంస్కరణ సభను జయప్రదం చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 19న నిర్వహించే విప్లవ ఉద్యమనేత చంద్రపుల్లారెడ్డి సంస్కరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు తెలిపారు. పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సంస్కరణ సభకు సబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. శంకర్, చౌడప్ప, రాంబాబు, రఫీ, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు కర్నూలు

G.O.P.No- 54/2025

బి.సుబ్బరాయుడు @ బోయ చిన్న సుబ్బరాయుడు -అర్జీదారు

-Vs-

లేరు -రెస్పాండెంటు

జనరల్ నోటీసు

నంద్యాల జిల్లా, మిడుతూరు(మం), దేవనూరు గ్రామ ప్రజలకు తెలియజేయడము ఏమనగా పైనెంబర్ G.O.P.లో జి.సుస్మిత మైనర్‌గా ఉన్నదని మైనర్ గార్డియన్‌గా అయిన బి.సుబ్బరాయుడు @ బోయ చిన్న సుబ్బరాయుడు S/o నాగన్న, H.No: 1-45, దేవనూరు గ్రామము, మిడుతూరు(మం), నంద్యాల(జిల్లా), అనునతడు తనను గార్డియన్‌గా మరియు గార్డియన్ పేర ఉన్న షెడ్యూలు ఆస్తిని గార్డియన్ సంరక్షణ కొరకు విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని కోరుతు అర్జీదాఖలు చేసినాడు. ఇందుపైన ఎవరికైన ఆక్షేపణ ఉన్న 24.11.2025 తేదిన పగలు 10.30 గం॥కు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు- నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్ రిజిస్ట్రార్ జిల్లా, మిడుతూరు(మం), దేవనూరు గ్రామములోని ఆస్తి వివరములు. **Sy.No- 523/2,** పైకె AC-1.00 దూడి రాముని చేను. **తూర్పు-** బి.లక్ష్మమ్మ తాలూకు మిగిలిన భూమి, **పడమర-** శీరన్న మరియు గోకారి భూమి, **ఉత్తరం-** గోవింద రెడ్డి భూమి, **దక్షిణం-** లక్ష్మన్న మరియు ఎల్లప్ప భూమి ఈలోనైన 1 ఎకరం భూమి మాత్రమే.

కోర్టువారి ఉత్తర్వు మేరకు
వాడాల శరభయ్య, అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు. Cell: 94416 12848

అంతర్గత రహదారులు అధ్వానం

■ రాకపోకలు కొనసాగించేందుకు ప్రజల ఇబ్బందులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలోని వార్డులు, కాలనీల్లోని కొన్ని అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. పురపాలక సంఘంగా మారి 15 ఏళ్లయినా పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణం జరగడం లేదు. దీంతో ప్రజలు గుంతలు, రాళ్లు, మట్టి రోడ్డుపైనే రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలంలో రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తరచూ కిందపడుతూ గాయాల పాలవుతున్నారు. శివారు కాలనీల్లో సిమెంటు రహదారుల లేమి అధికంగా ఉంది.

పట్టించుకోని అధికారులు

★ పాత బస్టాండు, దుద్యాల రస్తా నుంచి అర్బన్‌కాలనీ, వెంగళరెడ్డినగర్, అప్పలరావు వీధికి వెళ్లే మట్టి రోడ్డు ఇబ్బందికరంగా మారింది. ప్రధాన రహదారి కావటంతో రోజూ వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు తిరుగుతున్నాయి. సగం వరకు సిమెంటు రహదారి నిర్మించి మధ్యలోనే వదిలేశారు. ప్రస్తుతం రహదారి గుంతలమయమై, రాళ్లు తేలి ప్రమాదకరంగా ఉంది. వర్షపు నీటితోపాటు ఇళ్లల్లోంచి వెలువడే వ్యర్థపు నీళ్లన్నీ రహదారిపై నిల్వ ఉండి రహదారి బురదమయమవుతోంది. సిమెంటు రహదారి నిర్మించాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

స్వరాజ్‌నగర్‌లో బిలుకు రోడ్డు

★ ఆత్మకూరు పురపాలక సంఘం నుంచి చెక్‌పోస్టు మీదుగా చరకాకాలనీకి వెళ్లే రహదారి గుంతలమయంగా ఉంది. ఈ మార్గం చరకాకాలనీతోపాటు జాతీయ రహదారికి అనుసంధానంగా ఉండటంతో రోజూ వందల మంది రాకపోకలు సాగిస్తున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా భారీ వాహనాలు తిరగడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షపు నీరు నిల్వ ఉండటంతో గుంతలు కనిపించకుండా చాలామంది కిందపడుతూ గాయాల పాలవుతున్నారు. అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

★ పట్టణ శివారులోని స్వరాజ్‌నగర్, ద్వారకాసాయినగర్ కాలనీలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి. కానీ, ఈ రెండు కాలనీల్లో ఒక్క సిమెంటు రహదారి కూడా లేదు. కోర్టు రస్తా నుంచి స్వరాజ్‌నగర్‌కు సిమెంటు రహదారి సగం మధ్య వరకే నిర్మించారు. ఈ రెండు కాలనీలకు వెళ్లడానికి ఉన్న రహదారులపై అక్కడక్కడ బిలుకు తరలించగా.. మిగిలిన రహదారులు మట్టి రోడ్లే. వర్షం కురిస్తే రహదారులపైనే నీళ్లు నిలుస్తున్నాయి. రూ.వేలు పన్నులు చెల్లిస్తున్నా.. తమ కాలనీల వైపు అధికారులు చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పురపాలక సంఘం: ఆత్మకూరు
వార్డులు: 28 | ఇళ్లు : 11,485
జనాభా : 54,716,
రహదారులు : 46.8 కి.మీ.
కచ్చా రహదారులు: 12.4 కి.మీ

అందెశ్రీ మరణం తీరని లోటు

అందె శ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రజా కవి, వాగ్గేయకారుడు డాక్టర్ అందెశ్రీ అకాల మరణం సాహితీ లోకానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం సీపీఐ నాయకులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సాహిత్యం ఎప్పటికీ అమరం లాంటిదని, ఆయన గళం పోరాటాల్లో మోగుతునే ఉంటుందన్నారు. బాబాఫక్రుద్దీన్, సుంకయ్య, రాధాకృష్ణ, సోమన్న, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం: భగత్‌సింగ్ గ్రంథాలయంలో సర్దార్ హస్మి జన చైతన్య కళా వేదిక అధ్యక్షుడు చిన్న బాలహుసేని అధ్యక్షతన అందెశ్రీ సంతాపసభ నిర్వహించారు. చిత్రపటానికి కొరియోగ్రాఫర్ కోటేంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయవాది శంకరయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జేవీవీ జిల్లా కార్యదర్శి గోపాల్, రామరాజు, మాదాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్థిరాస్తి వ్యాపారి అరెస్టు.. రిమాండ్‌కు నిరాకరణ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: తనను రూ.వందల కోట్ల మోసం చేశాడని బెంగళూరుకు చెందిన మను ఫిర్యాదు చేయడంతో నంద్యాల స్థిరాస్తి వ్యాపారి బొగ్గరపు నాగరాజును పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. మూడో పట్టణ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తనను అక్రమంగా అరెస్టు చేసినట్లు నాగరాజు తెలిపారు. ఈ విషయాన్ని న్యాయమూర్తి ఎదుట ఆయన తరపున న్యాయవాది వాదించగా, పోలీసులు సరైన కారణాలు చూపకపోవడంతో రిమాండుకు నిరాకరించినట్లు చెప్పారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

అక్షరాస్యతతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న వయోజన విద్య నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వయోజన విద్య నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఉల్లాస్- అక్షర ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, పొదుపు మహిళలకు ఏపీఎం విజయరాణి, ఏపీఎం మధు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సాంకేతిక, ఆర్థిక, అక్షరాస్యత గురించి వివరించారు. తడి, పొడి చెత్తల నుంచి ఎరువు తయారీ గురించి అవగాహన కల్పించారు.

రహదారుల సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలి

రహదారి ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

డోన్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా డోన్ పట్టణంలో పాటు, బేతంచెర్ల సర్కిల్, దొరపల్లె వంతెన, పాతపేట ప్రాంతాల్లో రహదారుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బేతంచెర్ల సర్కిల్, దొరపల్లెవంతెన, మాలిక్‌బాబాగుడి ప్రాంతాల్లో మంగళవారం రహదారుల ఏర్పాటుకు సంబంధించి వసతులను ఆయన పరిశీలించారు. పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాతపేట గుండా రహదారి విస్తరణకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ఇంతియాజ్‌బాషా, మున్సిపల్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

శుద్ధనీటితో ఆరోగ్యం మెరుగు

ప్యాపిలి: ప్రజారోగ్యం మెరుగుపడేందుకు శుద్ధజలం ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బూరుగుల గ్రామంలో జేఎస్‌డబ్ల్యూ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్ర ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల సౌకర్యార్థం జేఎస్‌డబ్ల్యూ కంపెనీ కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, సీనియర్ నాయకుడు ఎల్.లక్ష్మీరెడ్డి, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, జేఎస్‌డబ్ల్యూ సైట్ ఇన్‌ఛార్జి మల్లికార్జున, పీఎస్‌ఆర్ సంతోష్, తెదేపా నాయకులు పురుషోత్తం రెడ్డి, చిన్న కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

17వ తేదీ వరకు రైల్వే గేటు మూసివేత

డోన్‌పట్టణం: పట్టణంలో 166 ఎల్‌సీ నంబరు కర్నూలు రైల్వే గేటును బుధవారం రాత్రి 9 గంటల నుంచి ఈ నెల 17వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మూసివేస్తున్నట్లు రైల్వే స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. మరమ్మతు పనుల దృష్ట్యా వాహనదారులు ఉపరితల వంతెనపై రాకపోకలు సాగించి సహకరించాలని కోరారు.

రైతు కంట ఆగని కన్నీరు

◆ వేరుసెనగ పంటకు తీవ్ర నష్టం

ఆర్.కృష్ణాపురం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అన్నదాతలకు అకాల వర్షాలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మొంథా తుపాను దెబ్బకు రైతన్నల పరిస్థితి దయనీయంగా మారింది. ఆళ్లగడ్డ మండలంలో వేరుసెనగ సాగు చేసిన రైతులకు తుపాను ప్రభావం వెంటాడుతూనే ఉంది. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలతో భూగర్భజలాలు పెరిగాయి. బోరు బావులతో పాటు భూమిలోంచి నీరు ఉబికి రావడంతో పంటలు జలమయమయ్యాయి. వానలు తగ్గితే పరిస్థితి చక్కబడుతుందని తలచిన రైతులకు నిరాశే మిగిలింది. భూమి లోపలి నుంచి నీరు బయటకు వస్తూనే ఉండటంతో పంటల్లో తడి ఆరలేదు. ఫలితంగా ఎదుగుదల లేక తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఆరుగాలం శ్రమ కళ్ల ముందే నాశనం అవుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్.కృష్ణాపురంలో ప్రధానంగా వేరుశనగ సాగు చేస్తుంటారు. సుమారు 100 ఎకరాల్లో పంట దెబ్బతిందని రైతులు వాపోతున్నారు.

వేరుశనగ పంటలో నిలిచి ఉన్న నీరు

ప్రభుత్వం ఆదుకోవాలి – మల్లయ్య, ఆర్.కృష్ణాపురం

నేను, మా అన్న కలిసి 10 ఎకరాల్లో వేరుసెనగ సాగు చేశాం. ఎకరా సాగుకు విత్తనాలు, మందులు, ఎరువులు కలిపి రూ.40 వేల చొప్పున ఖర్చు చేశాం. పంట వేసి రెండు నెలలు పూర్తైంది. మరో నెలకు దిగుబడి చేతికి వచ్చేది. అధిక వర్షాలతో బోరు బావి నుంచి నీరు ఉబికి వచ్చి పంట దెబ్బతింది. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి.

పెట్టుబడంతా గంగపాలైంది – నరసింహ, రైతు

నా సొంత పొలం 5 ఎకరాలతో పాటు, ఎకరా రూ.18 వేలు చొప్పున 3 ఎకరాలు కౌలుకు తీసుకుని వేరుసెనగ వేశాను. ఎకరా సాగుకు రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టాను. వానలు తగ్గినా పంటలో తడి ఆరలేదు. 20 రోజుల నుంచి భూమి లోపల నుంచి నీరు ఊరుతూనే ఉంది. మరో నెలలో పంట చేతికి వస్తుందనుకుంటే పంట ఎదుగుదల లేక నాశనమైంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916, డోన్ పట్టణం: 94408 57790, బనగానపల్లి: 80085 73763

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో పాత తెదేపా కార్యాలయం వద్ద ఉన్న స్తంభానికి వీధి దీపాలు వెలగడం లేదు. - శ్రీనివాసులు, బేతంచెర్ల

✔: విద్యుత్ లైన్‌మెన్‌కు సూచించి మరమ్మతులు చేయించేలా చూస్తాం. - మధుతేజారెడ్డి, మున్సిపల్ ఏఈ

?: పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎదుట ప్రధాన రహదారి పక్కన నీటి పైపు పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. - వెంకటేశ్వర్లు, బేతంచెర్ల

✔: తాగునీటి సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - హరిప్రసాద్, కమిషనర్

కోవెలకుంట్ల (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: బిజనవేముల నుంచి కొప్పెర్ల దారిలో ఇరువైపులా ముళ్లపొదలు విస్తరించడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

✔: పరిశీలించి ముళ్లపొదల తొలగింపునకు చర్యలు చేపడతాం. - సలీంబాషా, పంచాయతీ కార్యదర్శి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గోవిందపల్లె నూతన బీసీ కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలి. - శివయ్య

✔: కాలనీలో వీధిదీపాలు అమర్చుతాం. - శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులోని మండపం వీధి, అంబేడ్కర్, ఎస్సీ కాలనీల్లో తగినంత నీరు సరఫరా చేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - రామయ్య, అవుకు

✔: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, అవుకు

సంజామల, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని ప్రధాన రహదారిలో నిత్యం మురుగునీరు నిల్వ ఉండటంతో పాదచారులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - అలి, ముదిగేడు

✔: ప్రధాన రహదారిలో కాల్వలు తవ్వేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. అనుమతులు రాగానే కాలువలు నిర్మిస్తాం. - సాల్మన్, ఎంపీడీవో

ప్చ్.. బురదలో దారి వెతుక్కోవాలి

మండలంలోని గొర్లగుట్ట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం పక్కన ఉన్న వీధి బురదమయంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా చిత్తడిగా మారి చిన్నారులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు. కొన్నేళ్లుగా ఈ సమస్య వేధిస్తున్నా.. పట్టించుకునేవారే కరవయ్యారని కాలనీవాసులు వాపోతున్నారు. మండల, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కనీసం మట్టి తోలించైనా సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గొర్లగుట్ట(బేతంచెర్ల)

ఇలా ఉంటే ప్రమాదాలకు తావిచ్చినట్లే

రైతులు రహదారులపై మొక్కజొన్న దిగుబడులు ఆరబోయడమే గాక ఏకంగా యంత్రంతో కంకులను ఆడిస్తున్నారు. ఆళ్లగడ్డ, అహోబిలం రహదారిపై కోత యంత్రాలతో కంకుల నుంచి గింజలు వేరు చేస్తున్నారు. ఈ క్రమంలో యంత్రం నుంచి దుమ్ము, ధూళి రేణువులు వ్యాపిస్తున్నాయి. రోడ్డుపై రాకపోకల సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యంత్రాలను పొలాల్లో ఏర్పాటు చేసుకొని కోత పనులు చేసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఆదమరిస్తే నడ్డి విరిగినట్లే!

బనగానపల్లి మండలం టంగుటూరు గ్రామ సమీపంలో నందవరం-టంగుటూరు రహదారిలో ఓ కల్వర్టు వద్ద భారీ రంధ్రం పడి ప్రమాదకరంగా మారింది. నెలల తరబడి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దారిలోనే నందవరం చౌడేశ్వరిదేవి ఆలయానికి భక్తులు వస్తుంటారు. – న్యూస్‌టుడే, టంగుటూరు(బనగానపల్లి గ్రామీణం)

కాల్వలు వేసి.. రోడ్డు మరిచి

యు.కొత్తపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రహదారి వేయకుండానే మురుగు కాల్వలు నిర్మించారు. రహదారి కంటే కాల్వలు ఎత్తుగా ఉండటంతో చిన్నపాటి వర్షం వచ్చినా నీరంతా దారిలోనే నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వనీటి కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయని వాపోతున్నారు. ఇటీవల కాలనీలోని ఇద్దరు చిన్నారులు విష జ్వరాల బారిన పడ్డారని వాపోతున్నారు. అధికారులు సత్వరం రహదారి నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, యు.కొత్తపల్లె(డోన్)

తెదేపా అభ్యున్నతికి కృషి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా డోన్ పట్టణ కోశాధికారిగా ఓం ప్రకాష్ నియమితులవడం హర్షణీయమని కోట్ల అభిమానులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయం వద్ద ఓం ప్రకాష్‌తో వారు కేకు కోయించి అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలకు ఓంప్రకాష్ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి, బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ఓంప్రకాష్‌ను సన్మానిస్తున్న కోట్ల అభిమానులు

ఒత్తిడిని అధిగమిస్తే విజయాలు

మాట్లాడుతున్న పట్నం రాజేశ్వరి

బేతంచెర్ల: విద్యార్థులు తమ బాల్యాన్ని స్వేచ్ఛగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర మహిళ ఐక్యవేదిక అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని గొరుమానుకొండ ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఒత్తిడిని అధిగమించాలని విద్యార్థులకు సూచించారు.

తపాలా శాఖను ప్రజలకు చేరువ చేయాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజలకు ఉత్తమ సేవలు అందించే తపాలా శాఖకు మరింత పేరు వచ్చేలా సిబ్బంది కృషి చేయాలని నంద్యాల పోస్టల్ సూపరింటెండెంట్ అప్పల స్వామి అన్నారు. ఆళ్లగడ్డ ప్రధాన తపాలా కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు.

దేశ విద్యారంగాన్ని తీర్చిదిద్దిన మహనీయుడు ఆజాద్

మాయలూరు ఉన్నత పాఠశాలలో..

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: దేశ విద్యారంగాన్ని తీర్చిదిద్దడంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారని ప్రిన్సిపల్ డా.ఎం.భారతి పేర్కొన్నారు. జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు.

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డలో మంగళవారం అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు. మానవతా సేవా సంస్థ కార్యదర్శి అమీర్ బాషా ఆధ్వర్యంలో కేవీ సుబ్బారెడ్డి పాఠశాలలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

మాయలూరు(ఉయ్యాలవాడ): మౌలానా అబ్దుల్ కలాం అజాద్ బహుబాషా కోవిదుడని మాయలూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎం షరీఫ్ కొనియాడారు. పాఠశాలలో మంగళవారం అజాద్ జయంతిని నిర్వహించారు.

ప్యాపిలి: జాయతీ సేవా పథకం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆజాద్ జయంతిని నిర్వహించారు. విద్యారంగానికి కలాం చేసిన సేవలను కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం కొనియాడారు.

బనగానపల్లి: బనగానపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ లలిత ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పించారు. విద్యా ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు ఆజాద్ అని కొనియాడారు.

బనగానపల్లి: ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ లలిత

సంక్షిప్త సమాచారం

బేతంచెర్ల: భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలోని పూదోట ఆశ్రమంలో పూజలు నిర్వహించారు. బాబా చిత్రపటానికి నిర్వాహకులు గుండా గోపాల్, సాయి ప్రసాద్ పూలమాల వేశారు. లలితా సహస్రనామ పారాయణ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

శిరివెళ్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు ముకేష్ కుమార్, ఆంజనేయులు నాయక్ ఆశా కార్యకర్తలకు కుష్ఠుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని రామలింగేశ్వరాలయంలో మంగళవారం భక్తులు అరటిపండ్లతో స్వామి వారిని అలంకరించారు. ఆలయ అధ్యక్షుడు వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం): లెప్రసీ సర్వేలో కొత్త కేసులు గుర్తించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్వాతి స్పష్టం చేశారు. అహోబిలం ఆసుపత్రిలో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించి గోడ పత్రాలను ఆవిష్కరించారు.

పెద్దబోధనం(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దబోధనం సచివాలయాన్ని ఎంపీడీవో తాహీర్‌హుసేన్ తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు దస్త్రాలు పరిశీలించారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్తీక వన సమారాధన ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఇందులో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, వన భోజన కార్యక్రమాలు నిర్వహించారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల): వైకాపా హయాంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభిస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రవేటీకరణ చేయాలని చూడడం దారుణమని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. యర్రగుంట్లలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

పేలుళ్ల ఘటన బాధాకరం

పేలుళ్ల ఘటన మృతులకు నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: న్యూ దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్ల ఘటన బాధాకరమని భాజపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒ.కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక భాజపా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బద్రి సుధాకర్ అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. పేలుళ్ల ఘటనలో మృతి చెందిన వారి వారి ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. వారు మాట్లాడుతూ.. ఈ ఘటన మోదీ సమర్థ పాలనను అస్థిరపరచాలనే కుట్రలో భాగమేనన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్, నాయకులు విజయ్‌భాస్కర్, వెంకటరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కొలిమిగుండ్ల: ముఖ్యమంత్రి సహాయనిధి కింద స్థానికంగా ఉన్న మద్దూరు ఓబులేసు అనే వ్యక్తికి వచ్చిన చెక్కును తెదేపా నాయకులు శివరామిరెడ్డి, చిన్నపురెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేక చొరవతీసుకొని నిధులు వచ్చేలా చర్యలు తీసుకొన్నట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1.84 లక్షలు చెక్కు విడుదలైందన్నారు.

ఆర్.కృష్ణాపురంలో ఇండస్ట్రియల్ పార్కు

ఆర్.కృష్ణాపురం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఆర్.కృష్ణాపురంలో బుధవారం ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించగా.. ఆళ్లగడ్డ మండల ప్రత్యేక అధికారి శ్రీహరిగోపాల్, తహసీల్దారు జ్యోతిరత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, ఏపీఐఐసీ డైరెక్టర్ స్రవంతి, జీఎండీఐసీ ఎస్ఎం బాషా, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి చంద్రశేఖర్ పూజలు నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ హరినాథ్‌రెడ్డి, రఘురాంరెడ్డి, మర్రిపల్లె పాపిరెడ్డి పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో అధికారులు

యాగంటిలో వేలంపాటలు పూర్తి

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తలనీలాలు పోగు చేసుకునే హక్కుకు సంబంధించి వేలంపాట నిర్వహించారు. చాగలమర్రికి చెందిన పాటదారు రూ.2,45,000కు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి బ్రహ్మానందరెడ్డి, యాగంటిపల్లి మౌళీశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆలయంలో కార్తికమాసం సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీ లెక్కింపు ఆలయాధికారి ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.93,201 ఆదాయం లభించింది.

మండల సర్వసభ్య సమావేశం రేపటికి వాయిదా

డోన్, న్యూస్‌టుడే: డోన్ మండల సర్వసభ్య సమావేశాన్ని 13వ తేదీకి వాయిదా వేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం సమావేశం నిర్వహించాల్సి ఉండగా, కొన్ని కారణాలతో గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరుకావాలన్నారు.

ఉద్యానవనంగా తీర్చిదిద్దేందుకు కృషి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో అమృత్‌భారత్ కింద పలు రకాల అభివృద్ధి నిర్మాణాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రైల్వేస్టేషన్ రోడ్డులో పురపాలక కార్యాలయం సమీపంలో ఆర్బీ నుంచి కొంత దూరం వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఆ రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఉద్యానవనంగా తీర్చిదిద్దేందుకు రైల్వే అధికారులు కృషి చేస్తున్నారు. ఇందుకు రాజమండ్రి నుంచి పలు రకాల మొక్కలను తెప్పించారు. వీటిని ఆ ఖాళీ స్థలంలో నాటేందుకు చర్యలు తీసుకోనున్నారు.

రైల్వే స్టేషన్ ఆవరణలో నాటేందుకు తెప్పించిన మొక్కలు

లక్ష్యం నీరుగారి

■ పాఠశాలల్లో నిరుపయోగంగా నీటిశుద్ధి యంత్రాలు

బనగానపల్లి గ్రామీణం, కోవెలకుంట్ల పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు పదేపదే చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి ఉండటం లేదు. చాలా వరకు బడుల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం 'నాడు- నేడు' కింద పాఠశాలలకు నిధులు కేటాయించింది. అందులో భాగంగా శుద్ధజల యంత్రాలు అందించింది. అయితే చాలా వరకు అవి పనిచేయక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులకు శుద్ధజలం అందని పరిస్థితి నెలకొంటోంది.

బనగానపల్లి ఉన్నత పాఠశాలలో మూలకు చేరిన యంత్రం

◆ బనగానపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుద్ధజల యంత్రం నిరుపయోగంగా ఉంది. దీంతో విద్యార్థులకు నీటికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ దాదాపు 500 మందికి పైగా విద్యనభ్యసిస్తున్నారు.

ఇళ్ల నుంచి తెచ్చుకోవాల్సిందే..

◆ ఇల్లూరుకొత్తపేటలోని ఉన్నత పాఠశాలలోనూ ఇదే పరిస్థితి. విద్యార్థులు ఇంటి నుంచే సీసాలతో నీటిని తెచ్చుకుంటున్నారు.

◆ పట్టణంలోని కస్తూర్బా ప్రాథమిక పాఠశాలలో దాదాపుగా 150 మందికి పైగా విద్యనభ్యసిస్తున్నారు. ఇక్కడా శుద్ధజల యంత్రం పని చేయడం లేదు.

◆ కొలిమిగుండ్ల మండలంలోని కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల, బెలుం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు శుద్ధజలం లేక ఇక్కట్లు పడుతున్నారు. కొలిమిగుండ్ల ఆదర్శ పాఠశాలలోనూ శుద్ధజల యంత్రం పనిచేయడం లేదు.

◆ సంజామలలోని ఉన్నత పాఠశాలలో శుద్ధజల యంత్రం నిరుపయోగంగా ఉంది. ఇక్కడ 300 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు.

◆ బేతంచెర్ల మండలంలోని రెహమానుపురంలో దాదాపుగా 30 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జులై నుంచి శుద్ధజల యంత్రం పాడైపోయి ఉండటంతో వారికి కుళాయి నీరే దిక్కవుతోంది.

◆ గూటుపల్లి ప్రాథమిక పాఠశాల, బేతంచెర్ల జడ్పీ పాఠశాల, కొలుములపల్లి, గురుమానుకొండ, గొర్లగుట్ట పాఠశాలల్లో విద్యార్థులు ఇళ్ల నుంచి నీళ్ల సీసాలు తెచ్చుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం సమస్యపై దృష్టి సారించి యంత్రాలను మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వసతి గృహం తనిఖీ

ఆళ్లగడ్డ బీసీ బాలుర వసతి గృహంలో ప్రత్యేక అధికారి హరిగోపాల్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ బీసీ వసతి గృహాన్ని ప్రత్యేక అధికారి హరిగోపాల్ మంగళవారం తనిఖీ చేశారు. వసతి గృహంలో పలు అసౌకర్యాలు ఉన్నట్లు ఆయన గుర్తించారు. పాఠశాల జరుగుతున్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులు వసతిగృహంలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ వార్డెన్ లేకపోవడం, ఫోన్ చేసినా అందుబాటులోకి రాకపోవడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దారు జ్యోతి రత్నకుమారి ఉన్నారు.

హుండీ ఆదాయం రూ.69.80 లక్షలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం ఆలయానికి హుండీ ద్వారా రూ.69.80 లక్షలు ఆదాయం వచ్చింది. ఆలయ నిర్వాహకులు మంగళవారం హుండీ సొమ్మును లెక్కించారు. నాలుగు నెలల పాటు భక్తులు కానుకల రూపంలో హుండీలో నగదు సమర్పించగా ఈ ఆదాయం సమకూరినట్లు మఠం సీవోవో సుందరరాజన్ తెలిపారు. బుధవారం దిగువ అహోబిలంలో హుండీ నగదు లెక్కిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, అర్చకుడు కల్యాణరంగన్ పాల్గొన్నారు.

ఏడీ డా.వసంతలక్ష్మికి డీడీగా పదోన్నతి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : బేతంచెర్ల ప్రాంతీయ పశువైద్యశాల ఏడీగా పనిచేస్తున్న డా.పి.వసంతలక్ష్మికి ఉప సంచాలకులుగా పదోన్నతి కల్పించారు. పదోన్నతిపై ఆమె కర్నూలులోని పశు సంవర్ధకశాఖ డీడీగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మంగళవారం జీవో జారీ చేశారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన డోన్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

S.OP.2/2025

షేక్ మరియమ్ బీ, వయస్సు 65 సం॥, తండ్రి late షేక్ హిమామ్ బాష, భర్త late షేక్ బషు, ముస్లిం, ఇంటి నెం.1-41-1, త్రివేమ్మ కాలనీ, డోన్ పట్టణం, నంద్యాల జిల్లా. ...అర్జీదారురాలు

V/s

DIVISIONAL PERSONAL OFFICER PERSONAL BRANCH, S.C.R., GUNTAKAL. ...రెస్పాండెంట్

ప్రకటన

పై నెంబరు అర్జీలో అర్జీదారురాలు తన చెల్లెలు చనిపోయినందున ఆమెకు వచ్చు PENSION మరియు NPS మొత్తము రాబట్టుకొనుటకై వారసత్వ అర్జీని పై కోర్టులో దాఖలు చేసివున్నది. షేక్ మరియమ్ బీ సక్సెషన్ సర్టిఫికేటును కోర్టు వారు ఇప్పటకు గాను అర్జీదాఖలు చేసివున్నది. కావున అందరికీ తెలియజేయడం ఏమనగా సదరు విషయంలో ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో 01.12.2025వ తేదీన ఉదయం 10.30 గం॥ మీరుగాని మీ తరపున వకీలు గారు గాని హాజరై ఆక్షేపణలు తెలియపరచవలెను. అట్లు లేనియెడల కేసును మీ పరోక్షంగా తీర్మానించబడును. అని ఖండితంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు (వాయిదా 01-12-2025)
వి.రామలింగయ్య
అర్జీదారుపరం న్యాయవాది
డోన్. సెల్: 93464 38116.

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.No: 53/2021 In O.P.No:638/2002

పి.తిరుపతయ్య, వయస్సు 40 సం॥, తండ్రి నాగయ్య, ఆల్వకొండ గ్రామము, సంజామల (మం), నంద్యాల (జిల్లా). -డిక్రీహోల్డరు

-Vs-

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (L.A.) S.R.B.C., బనగానపల్లె, ప్రస్తుతం నంద్యాల. - తీర్పురుణగ్రస్థుడు

వేలం ప్రకటన

పై నంబరు దావాలో డిక్రీహోల్డరు, తీర్పు రుణగ్రస్థుడి నుండి డిక్రీ ప్రకారము తనకు రావలసిన భూమి నష్టపరిహారపు మొత్తంను రాబట్టుకొనుటకు పైకోర్టులో షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలంనకు తెచ్చియున్నారు. పైకోర్టువారి ఎదుట 01-12-2025వ తేదిన ఉదయం 10-30 గంటల నుండి పబ్లిక్ వేలం జరుపబడును. పైవేలంలో పాల్గొనుటకు ఇష్టమున్నవారు సదరు వేలములో పాల్గొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి వేలం వేయబడును.

షెడ్యూలు : గతంలో కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలం, ఆళ్ళగడ్డ సబ్ రిజిస్ట్రారు పరిధిలోని ఆళ్ళగడ్డ గ్రామంలో గల గవర్నమెంటు వారి బయలు స్థలమునకు

చెక్కుబంది : సర్వే నెంబరు 208/2

కొలతలు: తూర్పు- పడమర: 30 అడుగులు, ఉత్తరం- దక్షిణము: 60 అడుగులు (1800 చ॥అ॥), తూర్పు: గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు, పడమర: ఇదే సర్వే నెంబర్లో మిగిలివున్న తహసీల్దారు ఆఫీసుకు తూర్పు-ఉత్తర దిశలలోనున్న గవర్నమెంటు వారి బయలు స్థలము, ఉత్తరం: గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు నుండి బొరుగుల బట్టీలకు పోవు సిమెంటు రోడ్డు, దక్షిణం: ఇదే సర్వే నెంబర్లో మిగిలివున్న తహశీల్దారు ఆఫీసుకు ఎదురుగా ఉన్న గవర్నమెంటు వారి బయలు స్థలము.

D.Hr మదింపు విలువ: రూ. 3,00,000/-
అమీనా & సబ్ రిజిస్ట్రారు విలువ: రూ. 16,00,000/-
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది: 01-12-2025
సం/- కె.బాలవెంకటరెడ్డి
డిక్రీహోల్డరు పరం న్యాయవాది,
నంద్యాల-518501. Cell: 94412 92939

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.No: 55/2021 In O.P.No:654/2002

యం.కిరణ్ బాష, వయస్సు 54 సం॥, తండ్రి మొహమ్మద్, ఆల్వకొండ గ్రామము, సంజామల (మం), నంద్యాల (జిల్లా). -డిక్రీహోల్డరు

-Vs-

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (L.A.) S.R.B.C., బనగానపల్లె, ప్రస్తుతం నంద్యాల. - తీర్పురుణగ్రస్థుడు

వేలం ప్రకటన

పై నంబరు దావాలో డిక్రీహోల్డరు, తీర్పు రుణగ్రస్థుడి నుండి డిక్రీ ప్రకారము తనకు రావలసిన భూమి నష్టపరిహారపు మొత్తంను రాబట్టుకొనుటకు పైకోర్టులో షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలంనకు తెచ్చియున్నారు. పైకోర్టువారి ఎదుట 01-12-2025వ తేదిన ఉదయం 10-30 గంటల నుండి పబ్లిక్ వేలం జరుపబడును. పైవేలంలో పాల్గొనుటకు ఇష్టమున్నవారు సదరు వేలములో పాల్గొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి వేలం వేయబడును.

షెడ్యూలు : గతంలో కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలం, ఆళ్ళగడ్డ సబ్ రిజిస్ట్రారు పరిధిలోని ఆళ్ళగడ్డ గ్రామంలో గల గవర్నమెంటు వారి బయలు స్థలమునకు

చెక్కుబంది : సర్వే నెంబరు 208/2

కొలతలు: తూర్పు- పడమర: 30 అడుగులు, ఉత్తరం- దక్షిణము: 60 అడుగులు (1800 చ॥అ॥), తూర్పు: గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు, పడమర: ఇదే సర్వే నెంబర్లో మిగిలివున్న తహసీల్దారు ఆఫీసుకు తూర్పు-ఉత్తర దిశలలోనున్న గవర్నమెంటు వారి బయలు స్థలము, ఉత్తరం: గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు నుండి బొరుగుల బట్టీలకు పోవు సిమెంటు రోడ్డు, దక్షిణం: ఇదే సర్వే నెంబర్లో మిగిలివున్న తహశీల్దారు ఆఫీసుకు ఎదురుగా ఉన్న గవర్నమెంటు వారి బయలు స్థలము.

D.Hr మదింపు విలువ: రూ. 3,00,000/-
అమీనా & సబ్ రిజిస్ట్రారు విలువ: రూ. 16,00,000/-
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది: 01-12-2025
సం/- కె.బాలవెంకటరెడ్డి
డిక్రీహోల్డరు పరం న్యాయవాది,
నంద్యాల-518501. Cell: 94412 92939

(c) eenadu

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

- సొంతింటి కల సాకారమయ్యే తరుణం
- నేడు జిల్లావ్యాప్తంగా గృహ ప్రవేశాలు

సత్తెనపల్లిలో పక్కాగృహాన్ని పరిశీలిస్తున్న గృహనిర్మాణ సంస్థ అధికారులు

నరసరావుపేట, న్యూస్‌టుడే

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమయ్యే తరుణం ఆసన్నమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తి చేసిన పక్కాగృహాల ప్రవేశాలు బుధవారం జిల్లావ్యాప్తంగా జరగనున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో వేసిన లేఔట్లలో కాకుండా సొంత స్థలాల్లో పేద కుటుంబాలు కూటమి ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్మించుకున్న పక్కా ఇళ్లను ప్రజాప్రతినిధులు ప్రారంభించనున్నారు.

- చిలకలూరిపేట పట్టణంలోని 21వ వార్డులో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గృహ నిర్మాణ సంస్థ జిల్లా బాధ్యుడు శివలింగం తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొంటారన్నారు. నరసరావుపేట, పెదకూరపాడు మినహా మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో పక్కా గృహాల ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
- సత్తెనపల్లి 31వ వార్డు అంబేడ్కర్‌నగర్‌లో రెండు, వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల మండలం గురప్పనాయుడుపాలెంలో నాలుగు ఇళ్లను ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు.
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కింద చిలకలూరిపేటలో తొమ్మిది, గురజాలలో 89, దాచేపల్లిలో 112, పిడుగురాళ్లలో 290, మాచర్లలో 175, వినుకొండలో రెండు కుటుంబాలకు పక్కా ఇళ్ల మంజూరు ధ్రువపత్రాలను ఎమ్మెల్యేలు పంపిణీ చేయనున్నారు.

గుండ్లకమ్మలో శివలింగం, నందీశ్వరుడు

శివలింగం, నందీశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు

నూజండ్ల, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ నదిలో శివలింగం, నందీశ్వర విగ్రహాలు బయటపడ్డాయి. మండలంలోని తంగిరాల గ్రామ సరిహద్దుగా ప్రవహిస్తున్న నదిలో విగ్రహాలు బయటపడటాన్ని గ్రామస్థులు గుర్తించారు. ఇక్కడ నది రెండు పాయలుగా చీలి ప్రవహిస్తుంది. వరదల సమయంలో మట్టి మేట వేయడంతో ఏళ్ల తరబడి ఇక్కడ పెద్ద గుట్టలా తయారైంది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నదికి పోటెత్తిన వరదకు మట్టి గుట్ట మొత్తం కొట్టుకుపోయింది. ప్రస్తుతం ఇక్కడ నీటి ప్రవాహం తగ్గడంతో పురాతన శివలింగం, నందీశ్వరుని విగ్రహాలు బయటపడ్డాయి. కార్తిక మాసంలో శివలింగం బయటపడటంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. గతంలో ఇక్కడో శివాలయం ఉండి ఉంటుందని.. కాలక్రమంలో నది ప్రవాహంలో కలిసిపోయి ఉండొచ్చని భావిస్తున్నారు.

అడిగింది ఇచ్చుకో.. మత్తు మందు పుచ్చుకో!

పల్నాడు నుంచి తెలంగాణకు సరఫరా

- కారంపూడిలోని వీరభద్ర ఔషధ దుకాణంలో మత్తు మాత్రలను తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులు కొనుగోలు చేసి పోలీసులకు పట్టుబడ్డారు. వారితోపాటు మాత్రలు అమ్మిన దుకాణ నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేశారు. మత్తుకు అలవాటు పడిన వ్యక్తులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు.
- ఏడాది కిందట మరో ఔషధ దుకాణ నిర్వాహకుడు పెదకూరపాడుగుండ్లకు చెందిన ఆదినారాయణ పెద్దమొత్తంలో నిద్ర మాత్రలు విక్రయించారు. అతను తెలంగాణకు చెందిన వ్యక్తులకు వాటిని అమ్మగా పోలీసులు పట్టుకున్నారు. నిర్వాహకుడిని ఆరెస్టు చేశారు.
- నాలుగు నెలల కిందట తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాలో మత్తు మందులు విక్రయిస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారిని విచారించగా పిడుగురాళ్లలోని ఓ మందుల దుకాణంలో కొనుగోలు చేసినట్టు చెప్పారు.

మాచర్ల (కారంపూడి), పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

మత్తు కలిగించే మాత్రలు, సిరప్‌లను వైద్యుల పర్యవేక్షణలోనే విక్రయించాలని, బయట దుకాణాల్లో అమ్మవద్దని నిబంధనలు ఉన్నా.. కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మాచర్ల, దాచేపల్లి, కారంపూడి, పిడుగురాళ్లలోని పలు దుకాణాల్లో కొందరు మత్తు మాత్రలు కొనుగోలు చేసి, తెలంగాణ రాష్ట్రానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మత్తు మందులను ఎక్కువగా నల్గొండ, మిర్యాలగూడ ప్రాంత వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. వైద్యుల చీటీ ఉంటేనే నిద్ర మాత్రలు విక్రయించాల్సి ఉంది. దానికి విరుద్ధంగా దుకాణదారులు వ్యవహరిస్తున్నారు.

తెలంగాణ పోలీసులకు పట్టుబడ్డ మందులు

మొక్కుబడి తనిఖీలు

డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఏడాదికోమారు దుకాణాలకు వచ్చి లైసెన్సులు మాత్రమే పరిశీలిస్తున్నారు. డిఫార్మసీ చేసిన వారి నుంచి లైసెన్సులు అద్దెకు తెచ్చుకుని ఎక్కువ మంది దుకాణాలు నిర్వహిస్తున్నారు.

నిషేధం ఉన్నా..

మత్తు మాత్రలు, దగ్గు మందులు మెడికల్ షాపుల్లో విక్రయించకూడదన్న నిబంధన ఉంది. లాభార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు వాటిని యథేచ్ఛగా అమ్ముతున్నారు. అందులోనూ పరిమితి లేదు. సొమ్ము ఇస్తే.. ఎన్ని మాత్రలు కావాలన్నా ఇచ్చేస్తున్నారు. తెలంగాణలో పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ నిందితుల వద్ద 10 బాక్సుల వరకు మాత్రలు దొరికాయంటే విక్రయం, వినియోగం ఏ తీరున జరుగుతుందో అర్థమవుతుంది.

ఆ దుకాణంలోనే ఎక్కువ అమ్మకాలు

కారంపూడిలోని వీరభద్ర మెడికల్స్‌లోనే ఎక్కువగా మత్తు మాత్రల అమ్మకాలు జరిగినట్లు గుర్తించాం. మిగిలిన దుకాణాల్లో అమ్మకాలు జరగడం లేదు. ప్రస్తుతం ఆ దుకాణాన్ని మూసివేశారు. దాని యజమానిని పోలీసులు అరెస్టు చేయడంతో పూర్తి వివరాలు అందుబాటులో లేవు. అన్ని దుకాణాల్లో తనిఖీలు చేపట్టాం. **- మంగమ్మ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, పిడుగురాళ్ల**

ఎనిమాకు రూ.100.. కుట్టుకు రూ.1000

మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరు

వైద్య సేవలు పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారిని సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నా వైద్యాధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. తాజాగా ఈ నెల 8న మాచర్లలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం.

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

మాచర్ల పట్టణానికి చెందిన నీలిమ గర్భిణి. కాన్పు నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరారు. శస్త్ర చికిత్స చేసి శిశువును బయటకు తీయాల్సి ఉంటుందని వైద్యులు చెప్పారు. ఎనిమాకు అవసరమైన మందులు బయట తెచ్చుకోవాలని రాసిచ్చారు. మందులు తెచ్చాక ఇంజెక్షన్ ఇచ్చేందుకు అక్కడి ఆయాలు నలుగురు ఒకరికి వంద చొప్పున నాలుగొందలు ఇవ్వాలని పట్టుపట్టారు. అంత ఇచ్చుకోలేమని గర్భిణి బంధువులు రూ.300 ఇచ్చారు. ఇక శస్త్ర చికిత్స గదిలో కుట్లు వేశామని చెప్పిన అయిదుగురు నర్సులు అంతా కలిసి రూ.5000 డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేమని చివరకు రూ.4500 ఇచ్చారు. తర్వాత ఆపరేషన్ గది నుంచి వార్డుకు తరలించడానికి రూ.500 ఇస్తుంటే.. కాదు రూ.700 డిమాండ్ చేశారు. తప్పేది లేక ఇచ్చారు. వార్డు శుభ్రపరుస్తున్నందుకు రూ.100 ఇవ్వాలన్నారు. శిశువును, బాలింతను ఎలా చూసుకుంటారో? అన్న భయంతో ఎదురు చెప్పలేక చేతిలో డబ్బులు లేకపోయినా అప్పుచేసి తీసుకొచ్చి ఒక్కొక్కరికి ఇచ్చుకున్నామని [illegible] అయ్యారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదల నుంచి కొందరు సిబ్బంది జలగల్లా పీడించుకుతింటున్నారు. ఎదురు తిరిగినా? బయటకు చెప్పినా? అడిగినంత ఇవ్వకపోతే పసిబిడ్డల్ని ఎలా చూసుకుంటారోనని.. వైద్య సేవలు సరిగా అందిస్తారో లేదో? అని తల్లులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఒక్క మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితే కాదు. నరసరావుపేట ప్రసూతి వైద్యశాల, విజయపురి సౌత్ సీహెచ్‌సీల్లోనూ ఇలానే జరుగుతోంది.

సిబ్బంది డబ్బుల డిమాండ్‌పై వైద్యాధికారి కేపీ చారిని వివరణ కోరగా.. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని బదులిచ్చారు.

ఉలితో మలిచి.. రథంగా నిలిపి..

రథం తయారీ సామగ్రి రూపకల్పనలో దంపతులు

అద్దంకి, న్యూస్‌టుడే: వంశపారంపర్యంగా చేపట్టిన కులవృత్తిని నమ్ముకున్న దంపతుల రథాలు తయారు చేయడంలో ప్రత్యేకత కనబరుస్తున్నారు. సాధారణ కూలీ డబ్బులు మాత్రమే తీసుకుంటూ ఇప్పటి వరకు 12 రథాలు తయారు చేశారు. మార్టూరు మండలం వలపర్లకు చెందిన మధుసూదనరావు, అరుణ దంపతులు మూడు దశాబ్దాలుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు. దేవతామూర్తులకు సంబంధించిన రథం తయారీ వేళ నియమనిష్టలతో ఉంటున్నారు. మాంసాహారానికి దూరంతోపాటు చన్నీటి స్నానాలు ఆచరిస్తున్నారు. ఒక్కో రథం తయారీకి రెండేళ్లు పడుతోంది. భర్త మధుసూదనరావుకు తోడుగా భార్య అరుణ కూడా ఉలి, బాడిశె వంటి పరికరాలతో పనిచేస్తూ చేదోడుగా నిలుస్తున్నారు. చెక్కలపై బొమ్మలు గీయాలనుకున్నపుడు మాత్రం మరో వ్యక్తి సహాయం తీసుకుంటున్నారు. అద్దంకిలోని గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి 45 అడుగుల రథాన్ని మహాశివరాత్రి నాటికి సిద్ధం చేసే పనిలో ముందుకు సాగుతున్నారు.

గట్టు తప్పితే గండమే!

యడ్లపాడు, న్యూస్‌టుడే: గణపవరం - లింగంగుంట్ల మార్గంలో బీటీ రోడ్డు కోతకు గురైంది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వరద నీరు మార్గం మీదుగా ఉద్ధృతంగా ప్రవహించింది. రహదారి నాలుగు అడుగుల లోతున కొట్టుకుపోయి గొయ్యి పడింది. 16వ నంబరు జాతీయ, చీరాల-ఓడరేవు రహదారుల్ని అనుసంధానించే ఈ మార్గం వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యమున్న దారి ధ్వంసమై రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టలేదు. వాహన చోదకులు భయంభయంగా ప్రయాణం సాగిస్తున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ డీఈ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ అక్కడ కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

15 నుంచి అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

వినుకొండ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఏపీ ఆధ్వర్యంలో అండర్-19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు ఈ నెల 15, 16, 17 తేదీల్లో వినుకొండలో నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారు. ప్రతిభ చాటిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు. ఇందుకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పత్తి పూర్ణచంద్రరావు యంత్రాలను రప్పించి నేలను చదును చేయిస్తున్నారు. పోటీల పర్యవేక్షణకు 24 మంది వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శులు నాగభైరవ సురేష్‌కుమార్, ఉన్నం పద్మావతి తెలిపారు. క్రీడామైదానాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు చిరంజీవి, రాధాకృష్ణ, రాజేష్, వీరాంజి, చినరామయ్య మంగళవారం పరిశీలించారు.

పారిశ్రామిక పార్కులు.. ప్రగతికి నిచ్చెనలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

స్థానిక యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) పార్కు ఏర్పాటుకు అడుగు పడుతోంది. ఇప్పటికే మాచర్ల మండలం రాయవరం, వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లిలో పనులు జరుగుతుండగా.. ప్రస్తుతం నకరికల్లు మండలం గుండ్లపల్లి, దాచేపల్లి మండలం నడికుడిలో పారిశ్రామికవాడలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. త్వరలో నరసరావుపేట మండలం కేసానుపల్లి, చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు, పెదకూరపాడు నియోజకవర్గం గారపాడులో శంకుస్థాపనలు చేయనున్నారు. మరోవైపు పార్కుల్లో మౌలికవసతుల కల్పనపై ఏపీఐఐసీ దృష్టి సారించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా జిల్లాకు పలు పరిశ్రమలు రానున్నాయి. వెనుకబడిన మాచర్ల, బొల్లాపల్లి మండలాల వారికి పారిశ్రామిక పార్కులతో చాలా వరకు మేలు జరగనుంది. యువత వలసలకు అడ్డుకట్ట పడనుంది.

ఇప్పటికే రెండు.. తాజాగా మరో రెండు

పనుల్లో ప్రగతి.. బొల్లాపల్లి, రాయవరం ప్రాంతాల్లో ఇప్పటికే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. రహదారులు, మురుగు కాలువలు నిర్మిస్తున్నారు. విద్యుత్తు దీపాల కోసం స్తంభాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాన రహదారి నుంచి రవాణా సౌకర్యం ఉండేలా దారిని బాగు చేస్తున్నారు. ప్లాట్లుగా అభివృద్ధి చేసి ఔత్సాహికులకు అందజేయనున్నారు.

పారిశ్రామికవాడ	విస్తీర్ణం (ఎకరాల్లో)	కంపెనీలు
గుండ్లపల్లి	27	ఫుడ్ ప్రాసెసింగ్
నడికుడి	2.91	ఫ్యాక్టరీలు, గోదాములు
బొల్లాపల్లి	20	ఇంజినీరింగ్, ప్లాస్టిక్స్
రాయవరం	20	బూట్లు, హెల్మెట్ల తయారీ

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా, కలెక్టర్ కృతికా శుక్లా

ఏయే పరిశ్రమలు రానున్నాయంటే.. ప్లాస్టిక్ బాటిళ్లు, జంక్షన్ బాక్సులు, హెల్మెట్లు, స్టీల్ వస్తువుల తయారీ, కారం పొడి, ఆహార సంబంధ, వ్యవసాయ ఆధారిత, పీవీసీ పైపుల ఉత్పత్తి, బూట్లు, రబ్బర్, ఇంజినీరింగ్ యూనిట్లు.

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

నకరికల్లు, న్యూస్‌టుడే: గుండ్లపల్లి సమీపంలోని బాలాజీనగర్ తండాలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, కలెక్టర్ కృతికా శుక్లా హాజరయ్యారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం, స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ఈ పార్కు ఉద్దేశమని వారు తెలిపారు. 27 ఎకరాల్లో రూ.9 కోట్లతో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, తహసీల్దార్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి, న్యూస్‌టుడే: నడికుడిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నిర్మాణానికి సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆర్డీవో మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నో తెలుసుకున్నాం.. ఎంతో నేర్చుకున్నాం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

గైడ్‌తో నాగార్జున, కార్తిక్

సైన్స్ ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు దిల్లీకి వెళ్లిన తాము ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు జిల్లా విద్యార్థులు పిల్లుట్ల వెంకట నాగార్జున, కారసాల కార్తిక్ తెలిపారు. పర్యటన విజ్ఞానదాయకంగా సాగిందని, గొప్ప అనుభవాల్ని మిగిల్చిందన్నారు. 25 జిల్లాలకు చెందిన విద్యార్థుల విభిన్న ఆలోచనలు, అనుభవాలు తెలుసుకోవడం ద్వారా సైన్స్‌పై మరింత ఆసక్తి పెరిగిందన్నారు. మూడ్రోజుల పర్యటన విశేషాలు వారి మాటల్లోనే..

- మొదటి రోజు 6వ తేదీ ఉదయం కైట్ యూనివర్సిటీ ఘజియాబాద్‌లో రాకెట్ సైన్స్ గురించి తెలుసుకున్నాం. మధ్యాహ్నం సెషన్‌లో రాకెట్ తయారీలో మెలకువలు తెలుసుకుని స్వయంగా లాంచ్ చేశాం. సాయంత్రం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన నాయుడిని కలిశాం. విద్యార్థులందరితో ఆయన ముఖాముఖి మాట్లాడారు. మా అనుభవాలు తెలుసుకున్నారు. విమానయాన శాఖలో ఉద్యోగ అవకాశాల పరిస్థితిని వివరించారు.
- రెండోరోజు ఇండో-రష్యన్ సైన్సు సెంటర్‌కు వెళ్లి మన దేశానికి రష్యాకు మధ్య ఉన్న స్పేస్ సైన్స్ సంబంధాల్ని ఆ రంగంలో ఎంతో అనుభవమున్న ఓల్గా ద్వారా తెలుసుకున్నాం. అక్కడే నిర్వహించిన చిత్రలేఖనం, వక్తృత్వం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాం. సాయంత్రం ఇండియా గేట్‌ను చూసి ఎంతో సంబరపడ్డాం.
- చివరి రోజు (8వ తేదీ) నెహ్రూ ప్లానిటోరియాన్ని సందర్శించాం. అక్కడ నాసా సైంటిస్టు గ్యాబే గాబ్రియేలు స్పేస్ సైన్స్ గురించి ఆసక్తికర విషయాల్ని తెలియజేశారు. అక్కడ ఏర్పాటు చేసిన అంతరిక్ష ప్రదర్శన అద్భుతంగా ఉంది.

రెండు ముందుకు.. ఒకటి వెనక్కి

పురపాలక ప్రజారోగ్య శాఖలో టెండర్ల తీరిది

ఈనాడు – అమరావతి

పురపాలక ప్రజారోగ్యశాఖలో టెండర్ల వ్యవహారం రెండడుగులు ముందుకు.. ఒకడుగు వెనక్కి అన్న చందంగా ఉంది. అమృత్ 2.0 పథకంలో కదలిక లేకపోగా.. యూఐడీఎఫ్, ఏఐఐబీకి సంబంధించి కాస్త పురోగతి కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పుర, నగరపాలక సంస్థల్లో తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు నడుం బిగించింది. ఏళ్ల తరబడి ఎటూ తేలకుండా ఉన్న పనులను తిరిగి పట్టాలెక్కించేందుకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలోనే అమృత్ 2.0 కింద ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో నాలుగు నెలల క్రితం రూ.1096 కోట్ల విలువైన 86 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. గుత్తేదారుల నుంచి స్పందన రాలేదు. కారణం.. 2024-25 పాత ఎస్ఓఆర్ ప్రకారం పిలవడమే. 2025-26 కొత్త ధరల ప్రకారం టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వానికి నివేదించగా.. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ పనులు పట్టాలెక్కితే అనేక పుర, నగరపాలక సంస్థల్లో నీటి కష్టాలు తీరతాయి.

ఈ రెండింట్లో స్పందన

- ఏఐఐబీ నిధులతో కృష్ణా జిల్లాలోని పెడన, తిరువూరు, ఉయ్యూరు, నందిగామ, బాపట్ల జిల్లాలోని అద్దంకిలో టెండర్ల ప్రక్రియ పూర్తికాగా.. దాఖలైన వాటిని ఎవాల్యుయేషన్ చేసి ఉన్నతాధికారులకు పంపించారు.
- అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్)తో జగ్గయ్యపేట, గుంటూరు, మాచర్ల, పిడుగురాళ్లలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టెండర్లు పిలవగా.. ఈ నెల 17 వరకు గడువు ఉంది. గుత్తేదార్లు ఆన్‌లైన్‌లో దాఖలు చేస్తున్నారు. ఇక్కడ ఆపరేషన్స్, మెయింటెనెన్స్ ఏడేళ్లు చూసేలా నిబంధనలు రూపొందించారు.

ఇదీ లెక్క

యూఐడీఎఫ్ కింద 15 పనులకుగాను రూ.573.10 కోట్ల విలువతో టెండర్లు పిలిచారు. మంజూరైన రుణం రూ.405.17 కోట్లు. ఏపీ ప్రభుత్వ వాటా రూ.97.55 కోట్లు, ఆపరేషన్స్, మెయింటెనెన్స్ కింద పుర, నగరపాలికల వాటా రూ.70.38 కోట్లుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ 15 పనుల్లో జగ్గయ్యపేటలో 2, గుంటూరు కార్పొరేషన్‌లో 5, మాచర్లలో 3, పిడుగురాళ్లలో 5 ఉన్నాయి.

డొంక దారిపైనా కన్నేశారు!

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

జెండా చెట్టు వద్ద తవ్వడంతో ఏర్పడిన గొయ్యి

యడ్లపాడు, న్యూస్‌టుడే: అక్రమార్కులు సహజ వనరులను దోచేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో గ్రావెల్, మట్టికి మంచి డిమాండ్ ఉండటంతో యడ్లపాడు ఎర్రకొండ పోరంబోకు భూముల్లోని నాణ్యమైన ఎర్రమట్టిపై వారి కన్నుపడింది. కొండ పైభాగంతో పాటు చుట్టుపక్కల జేసీబీలతో తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి ఒక్కో టిప్పర్ రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు అమ్ముకుంటున్నారు. స్థానిక విశ్వనాథుని కండ్రిక కొండ, ఎర్రకొండ మీదుగా జాతీయ రహదారి వరకు కొండ పోరంబోకులోని డొంక దారిలోనూ జెండాచెట్టు వద్ద కొంత దూరం యంత్రాలతో తవ్వేశారు. ఈ కారణంగా వాహనచోదకులు భయం గుప్పిట రాకపోకలు సాగిస్తున్నారు. ఈ విషయమై మైనింగ్ ఏడీ నాగినిని వివరణ కోరగా.. ఎర్రకొండలో అక్రమ తవ్వకాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- 07115/07116 చర్లపల్లి - కొట్టాయం ప్రత్యేక రైలు.. ఈ నెల 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలుదేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.
- 07455 నర్సాపూర్-సికింద్రాబాద్ రైలు.. 12వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి 13వ తేదీ ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- 07179 అనకాపల్లి-సికింద్రాబాద్ రైలు.. 15వ తేదీ సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 తేదీ ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

సాగర్ ఇన్‌ఫ్లో 34,104 క్యూసెక్కులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం సాయంత్రం 7 గంటలకు 588.40 అడుగులకు చేరింది. ఇది 307.2834 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్‌కు 34,104 క్యూసెక్కులు వస్తోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 34,104, కుడి కాలువకు 10,000, ఎడమ కాలువకు 5654, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.

ఆస్తులపై హక్కు.. అందరికీ దక్కు!

స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభలు

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

గ్రామ కంఠాల్లో ఇళ్లు, స్థలాలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే ముందు ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణకు జిల్లాలో మంగళవారం ప్రత్యేక గ్రామసభలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 22వ తేదీలోపు పూర్తి చేయనున్నారు. స్వామిత్వ మొదటి విడత సర్వేను వైకాపా ప్రభుత్వ హయాంలో తప్పులతడకగా చేశారు. ప్రాపర్టీ కార్డులపై జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మ ముద్రించడంతో వాటిని ప్రజలకు పంపిణీ చేయకుండా పక్కన పడేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండోవిడత సర్వే చేపట్టారు. క్షేత్రస్థాయిలో సర్వేపై కొన్ని సందేహాలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రజలకు ప్రాపర్టీ కార్డులందించే ముందు గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

సర్వేలో భాగంగా ఇంటి కొలతలు తీసుకుంటున్న ఉద్యోగులు

జిల్లాలోని 50 గ్రామాల్లో స్వామిత్వ ప్రత్యేక గ్రామసభలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్ తెలిపారు. ప్రజలు గ్రామ సభలకు హాజరై స్వామిత్వ సర్వేపై అభ్యంతరాలేమైనా ఉంటే తెలియజేయవచ్చన్నారు.

- జిల్లాలో మొదటి విడతలో 31 గ్రామాల్లో స్వామిత్వ సర్వే పూర్తయ్యింది. మూడు గ్రామాల్లో ప్రాపర్టీ కార్డులు పంపిణీ చేశారు. మిగిలిన గ్రామాల్లో పంపిణీ చేయాల్సి ఉంది.
- రెండో విడతలో 50 గ్రామాల్లో స్వామిత్వ సర్వే చేశారు. డ్రోన్ సర్వే తర్వాత గ్రామ కంఠాల్లో ఆస్తులకు సంబంధించి కొలతలు నిర్ధారించుకునేందుకు సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సిద్ధం చేశారు. వీటిపై అభ్యంతరాలు స్వీకరించాకే ప్రాపర్టీ కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు.
- రెండో విడత సర్వే చేసిన 50 గ్రామాల్లో 31,629 ఇళ్లు, స్థలాలకు సంబంధించి కార్డులు పంపిణీ చేస్తారు.

(c) eenadu

పర్యాటకాభివృద్ధికి మార్గమేదీ?

గురజాల, న్యూస్‌టుడే

నాగార్జునసాగర్‌తోపాటు పరిసరాల్లో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రాంతం అటు తెలంగాణ, ఇటు ఆంధ్రకు సరిహద్దున ఉంది. నిత్యం సందర్శకులు వస్తున్నారు. సెలవులు, పండగల రోజుల్లో పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. ఇంతటి కీలకమైన పర్యాటక ప్రాంతంపై నిర్లక్ష్యం నెలకొంది. అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా సరైన రవాణా సదుపాయం లేదు. ఆంధ్ర వైపు నాగార్జునసాగర్ జలాశయం, అనుపు, ఎత్తిపోత జలపాతం, మేరిమాత ఆలయం వద్దకు చేరుకోవాలంటే బస్సు సౌకర్యం లేదు. రైలు మార్గం లేదు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మాచర్ల నుంచి సిమెంట్, ఇతర పరికరాలు తరలించేందుకు రైలు మార్గం ఉండేది. నిర్మాణం పూర్తైన తర్వాత ఆ మార్గం నిరుపయోగంగా మారడంతో పట్టాలు చోరీకి గురయ్యాయి. స్థలం ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం గుంటూరు నుంచి మాచర్ల వరకే ప్యాసింజర్ రైలు నడుస్తోంది.

సాగర్‌కు రవాణా సదుపాయం అంతంతే..

22 కి.మీ. రైలు మార్గం నిర్మిస్తే..

మాచర్ల నుంచి నాగార్జునసాగర్‌కు 22 కిలోమీటర్ల మేర రైలు మార్గం నిర్మిస్తే పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భూసేకరణ గతంలోనే చేశారు. మాచర్ల నుంచి రైలు మార్గాన్ని పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మాచర్ల నుంచి నల్గొండ వరకు రైలు మార్గం ప్రతిపాదన దశల్లో ఉంది. సాగర్ వద్ద సరైన వసతులు లేవు. హోటల్స్, గెస్ట్‌హౌస్‌లు లేకపోవడంతో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు.

అనుపు ప్రాంతంలో బౌద్ధుల నాటి కట్టడాలు

సొంత వాహనం ఉంటేనే..

మాచర్ల నుంచి కొత్తపల్లి మీదుగా, కుడికాలువ గట్టుపై నుంచి, సాగర్ వద్ద కొత్త వంతెన నుంచి విజయపురిసౌత్‌కు చేరుకోవాలి. ఆయా మార్గాల్లో కేవలం కొత్తపల్లి మీదుగా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆర్టీసీ బస్సు నడుస్తోంది. మిగతా దారుల్లో వెళ్లాలంటే సొంత వాహనం లేదా ప్రైవేటు వాహనం, ఆటోలే ఆధారం. అనుపు, ఎత్తిపోతల జలపాతం వద్దకు బస్సు సౌకర్యం లేదు.

ఆసక్తిగా ఎడ్ల పోటీలు

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరంలో నిర్వహించిన ఆరు పళ్ల విభాగం ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఆసక్తిగా సాగాయి. కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన శంశాంక్‌శ్రేయ ఎడ్లజత నిర్ణీత సమయానికి 5130.2 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా కొల్లిపర గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డికి చెందిన ఎడ్ల జత 4658.9 అడుగులతో రెండో స్థానం, కృష్ణా జిల్లా యనమలకుదురుకు చెందిన అనంతనేని కావ్య, మధు ఎడ్లజత 4608.6 అడుగులు లాగి మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. ఈ పోటీలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై మాట్లాడారు. అంతకుముందు ఆయన బాలనాగేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వ్యాఖ్యాతలుగా శ్రీను, సుబ్బారెడ్డి వ్యవహరించారు. నాయకులు జానకి రమణ, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చగడ్డి పెంచుతారా.. పైసలిస్తాం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమే కీలకం. పాడి పశువుల పెంపకానికి ప్రభుత్వం చేయూతనిస్తోంది. పశువులకు అవసరమైన గ్రాసం పెంచేందుకు రైతులకు రాయితీలు అందిస్తూ పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తోంది. ఉపాధి హామీ పథకం కింద పశు గ్రాసం పెంచే రైతులకు వంద శాతం రాయితీ లభిస్తోంది. భూమి దున్నడం, గ్రాసం విత్తనాలు, ఎరువులకు అవసరమైన నిధులు ఇవ్వడంతో జిల్లాలో పశుసంవర్ధక శాఖ రైతులకు అవగాహన కల్పిస్తూ గడ్డి సాగు వైపు దృష్టి సారించేలా చర్యలు చేపట్టింది.

పశుగ్రాసం పెంపకం.. లభించే రాయితీలు

విస్తీర్ణం (సెంట్లలో)	కూలీల వేతనం	సామగ్రి ధర	ప్రభుత్వ ఆర్థిక సాయం
50	రూ.15వేలు	రూ.17,992	రూ.32,992
40	రూ.12వేలు	రూ.14,394	రూ.26,394
30	రూ.9వేలు	రూ. 10,795	రూ.19,795
20	రూ.6వేలు	రూ.7,197	రూ.13,195
10	రూ.3వేలు	రూ.3,559	రూ.6,559

రాయితీ ఇలా..

ఒక్కో రైతుకు గరిష్ఠంగా 50 సెంట్ల వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంటుంది. జాబ్‌కార్డు కలిగిన రైతులకు మాత్రమే రాయితీ వర్తిస్తుంది. అయిదెకరాల్లోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు అర్హులు. రైతు సేవా కేంద్రం, మండలంలోని పశు వైద్య అధికారిని సంప్రదించి దరఖాస్తు చేయాలి. అధికారులు పరిశీలించి నీటి వసతి కలిగిన రైతులను ఎంపిక చేస్తారు. అనుమతి లభించిన రైతులు అధికారుల పర్యవేక్షణలో పశు గ్రాసం పెంపకం చేపట్టాల్సి ఉంటుంది.

'ఉపాధి' కింద వంద శాతం రాయితీ

పాడి రైతులకు ఉపయుక్తం

పాడి పశువులకు తగిన పౌష్టికాహారం సులభంగా లభిస్తుంది. పాల ఉత్పత్తి పెరిగి రైతుల ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తుంది. సాగు చేసిన రైతులకు వ్యవసాయ, విత్తన, ఎరువుల ఖర్చులకు ప్రభుత్వం పూర్తి రాయితీ ఇస్తోంది. పాడి పోషకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ రామారావు కోరారు.

యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. నరసరావుపేట పరిసర ప్రాంతాలకు చెందిన 1456 మంది యువతీ యువకులు హాజరయ్యారు. వారికి 40 సంస్థల ప్రతినిధులు మౌఖిక పరీక్షలు నిర్వహించి 372 మందిని ఎంపిక చేశారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే వారికి నియామకపత్రాలు అందించి అభినందించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, కళాశాల ఛైర్మన్ మీరావలి, కార్యదర్శి కరిముల్లా, హిద్దిన్, డైరెక్టర్ మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు, గోనుగుంట్ల

పోక్సో కేసు నిందితుడికి జైలుశిక్ష

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై అనిల్‌కుమార్ చెప్పారు. ముప్పాళ్ల గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు షేక్ నజీర్ వేధించడంతో 2021 జనవరి 21న అతడిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. ఎస్సైలు నజీర్ బేగ్, పట్టాభిరామయ్య, సోమేశ్వరరావు కేసు విచారించి కోర్టుకు ఆధారాలు సమర్పించారు. నిందితుడు నజీర్‌పై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో అతడికి ఏడాది జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం గుంటూరు పోక్సో కోర్టు జడ్జి షమ్మి పర్విన్ సుల్తానా తీర్పు ఇచ్చారు.

ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాలను సాధించాలి

నరసరావుపేట అర్బన్: జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు ప్రజల్లో అవగాహన, బాధితులకు పరీక్షలు, చికిత్స అందించాలని జిల్లా అధికారిణి మాధవీలత అన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ వ్యాధి నియంత్రణకు ఎన్జీవోల సహకారం తీసుకుని బాధితులను గుర్తించాలన్నారు. వారికి చికిత్స అందించేందుకు, అనుమానితులకు పరీక్షలు చేయించాలని సూచించారు. బాధితుల వివరాలను ఏఆర్‌టీ కేంద్రాల్లో నమోదు చేయాలని చెప్పారు. బాధితులకే కాక గర్భిణులకు కూడా వైరల్ లోడ్ పరీక్షలు చేయాలన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

కలెక్టరేట్‌లో నివాళులు అర్పిస్తున్న జేసీ గనోరే తదితరులు

నరసరావుపేట అర్బన్, మల్లమ్మ సెంటర్, న్యూస్‌టుడే: భారత విద్యా వ్యవస్థకు పునాది వేయడంలో ముఖ్య పాత్ర పోషించిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఎస్పీ కృష్ణారావు, పలువురు వక్తలు ఉన్నారు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆజాద్ చిత్రపటానికి జేసీ సూరజ్, డీఆర్వో మురళి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసుల కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి ఎస్పీ నివాళి అర్పించారు. అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, వెల్ఫేర్ ఆర్ఐ గోపినాథ్ పాల్గొన్నారు.

అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎస్పీ కృష్ణారావు

ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా బోధన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పదోతరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా బోధన చేయాలని డీఈవో చంద్రకళ అన్నారు. విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ వినియోగించి బోధించే అంశంపై వారం పాటు ఉపాధ్యాయులకు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఎంఏఎం విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను డీఈవో మంగళవారం పరిశీలించారు. రిసోర్స్ పర్సన్లు తెలిపిన విషయాలపై అవగాహన పెంచుకుని వాటిని అమలు చేయాలని సూచించారు. డీవైఈవో సుభాని, ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ

అంతర్రాష్ట్ర సరిహద్దులో హైఅలర్ట్

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: దిల్లీలో బాంబు పేలుడు నేపథ్యంలో నాగార్జునసాగర్ అంతర రాష్ట్ర సరిహద్దులో మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీజ్ బాషా, విజయపురిసౌత్ ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం నిఘా పెట్టారు. వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టు పరిధిలో డ్రోన్ కెమెరాతో పరిశీలన జరిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే తమకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు .. వినుకొండ రూరల్: ప్రజల భద్రత దృష్ట్యా అనుమానాస్పద ప్రాంతాలు, ప్రధాన రోడ్లపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ ప్రభాకర్ తెలిపారు. పట్టణంతో పాటు వినుకొండ మండలంలోని రోడ్లలో తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. పత్రాలు సరిగా లేకుండా తిరిగే వాహనాలకు అపరాధ రుసుం విధిస్తున్నామని, అనుమతులు లేని వాటిని స్టేషన్‌కు తరలిస్తున్నట్లు వివరించారు.

విద్యుత్తు పునరుద్ధరణ పనుల పరిశీలన

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఈఈ రాంభొట్లు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులు, భారీ వర్షాలకు విద్యుత్తు సరఫరాలో తలెత్తిన సమస్యలను వేగంగా పూర్తి చేయాలని ఈఈ రాంభొట్లు సూచించారు. వినుకొండ గ్రామీణ, నూజండ్ల మండలాల్లో విద్యుత్తు పునరుద్ధరణ పనులను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. మరమ్మతులు చేసి త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటికే ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్తు సరఫరా ఇస్తున్నామన్నారు. వినుకొండలోని విద్యుత్తు సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసరావు, రూరల్ ఏఈ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెట్లూరివారిపాలెం సచివాలయం తనిఖీ

ఈనాడు కథనానికి స్పందన

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలోని అర్వపల్లి గ్రామ ప్రజలు తమకు అవసరమైన ధ్రువపత్రాల కోసం పెట్లూరివారి పాలెంలోని సచివాలయంలో దరఖాస్తు చేశామని, అయినా ఫలితం లేదని, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై 'సచివాలయానికి తాళాలు వేయండి' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 11న వార్త ప్రచురితం కావడంతో ఎంపీడీవో టి.వి.కృష్ణకుమారి గ్రామానికి వెళ్లి విచారించారు. సచివాలయానికి సిబ్బంది ఎందుకు రావటం లేదు?, ప్రజల సమస్యలు ఏమిటి?, ఎన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి? అని విచారించారు. ప్రజల సమస్యలు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. సచివాలయంలో కొంత మంది సిబ్బంది డిప్యుటేషన్‌పై వేరే ప్రాంతానికి వెళ్లారని, కొందరు సెలవులో ఉన్నారని, ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

సచివాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న ఎంపీడీవో కృష్ణకుమారి

ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణానికి మేలు

మాట్లాడుతున్న డీఏవో జగ్గారావు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రజలు, భూమి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి విధానాల్లో పంటలను సాగు చేయడం తప్పనిసరి అని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు అన్నారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కింద పిడుగురాళ్ల, మాచర్ల, వినుకొండ, డివిజన్ల పరిధిలో ఎంపికైన గ్రామాల్లోని పీఏసీ ఆర్పీలకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన శిక్షణ కార్యక్రమానికి డీఏవో, ఎస్ఆర్పీ రామచంద్రం ముఖ్య అతిథులుగా మంగళవారం హాజరయ్యారు. డీఏవో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన పంటలతో చక్కని ఆరోగ్యం, పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ఎస్ఆర్పీ రామచంద్రం మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ భూముల్లో కార్బన్ శాతం 0.2 నుంచి 0.5 మాత్రమే ఉందని, ఈ పరిస్థితుల్లో పంటలు చీడపీడలను తట్టుకోలేవన్నారు. ప్రకృతి పద్ధతులు పాటిస్తే ఉత్పాదకత పెరుగుతుందని, భూమి జీవం తిరిగి వస్తుందన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు నవధాన్య విత్తనాలు స్వయంగా తయారు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు డీపీఎం ప్రేమ్‌రాజు, రాష్ట్ర ఎన్ఎఫ్ఏ మల్లేశ్వరి, జిల్లా ఎన్ఎఫ్ఏలు సైదయ్య, సౌజన్య, నందకుమార్, మేరీ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలింపు.. ఐదుగురి అరెస్టు

చీడికాడ, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి పల్నాడు జిల్లాకు గంజాయి తరలిస్తున్న ఐదుగుర్ని అనకాపల్లి జిల్లా చీడికాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారంతో మంచాల గదబూరు వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. నాలుగు బైక్‌లపై 18 కేజీల గంజాయితో వస్తున్న ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అల్లూరి జిల్లా పెదబయలు మండలానికి చెందిన ముగ్గురు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ఉన్నట్లు గుర్తించామని ఎస్సై పేర్కొన్నారు.

కాలువలో పుణ్య స్నానానికి వెళ్లి మహిళ మృతి

గంటావారిపాలెం(శావల్యాపురం), న్యూస్‌టుడే : తన భర్త అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని గంటావారిపాలెం అద్దంకి బ్రాంచి కాలువలో పుణ్య స్నానం ఆచరించేందుకు వచ్చిన మహిళ మృతి చెందడం స్థానికంగా విషాదం నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ పట్టణంలో గుంటి ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో నివసిస్తున్న పఠాన్‌సుభాని కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నాడు. బ్రాంచి కెనాల్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీతిరుపతమ్మ దేవాలయంలో పూజలు చేస్తే ఆరోగ్యం కుదుట పడుతుందనే తల్లి జాన్‌బీ, భార్య గౌసియాతో కలిసి మంగళవారం వచ్చారు. కాలువలో స్నానం చేస్తుండగా ప్రవాహానికి జాన్‌బీ, గౌసియా (34) గల్లంతయ్యారు. సమీపంలో ఉన్న స్థానికులు జాన్‌బీని తాడు సహాయంతో ఒడ్డుకు చేర్చారు. గౌసియాను ఒడ్డుకు చేర్చేలోపే ఆమె మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే ఎస్సై లేళ్ల లోకేశ్వరరావు, రైటర్ సలీమ్ బాషా ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందచేశారు. మృతురాలి అత్త జాన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

అత్తను కాపాడిన స్థానికులు

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన మంగళవారం జూలకల్లు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణంలోని సూర్యాసెమ్ సమీపంలో సేవానాయక్(42) హోటల్ నిర్వహిస్తున్నాడు. అక్కడే కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. అతడి స్వగ్రామం బొల్లాపల్లి మండలం మేకలదిన్నె. మంగళవారం సాయంత్రం మేకలదిన్నెకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. జూలకల్లు- కారంపూడి మధ్య ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం బస్సు ముందుభాగంలో ఇరుక్కుపోగా.. అతడు కిందపడి మృతి చెందాడు. ఘటనా స్థలానికి ఎస్సై మోహన్ వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఆయన భార్య రమణ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

న్యాయం చేయాలని బంధువుల ధర్నా

సేవానాయక్ కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు మంగళవారం రాత్రి నరసరావుపేట-మాచర్ల మార్గంలోని ప్రధానరోడ్డుపై ధర్నా నిర్వహించారు. బంధువులు వచ్చే వరకు మృతదేహాన్ని ఘటనాస్థలంలో ఉంచకుండా తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సుమారు ముప్పావు గంట రోడ్డుపై ధర్నా చేయడంతో రాకపోకలు ఆగాయి. పట్టణ సీఐ వెంకట్రావు అక్కడికి చేరుకుని బంధువులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13ఎ/3, గొడవర్తి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in

ఇ - వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

[illegible]

బ్యాంకు మొత్తం: తేది.11.10.2025 నాటికి రూ.5,17,487.68/-, NPA తేది : 10-03-2024, డిమాండ్ నోటీసు తేది : 12-03-2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.11.03.2024 నాటికి రూ.3,79,886/-

స్వాధీన నోటీసు తేది: 20-07-2024.

స్వాధీన నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.11.07.2024 నాటికి రూ.4,02,046.20/-

ఆస్తి వివరణము: [illegible]

రిజర్వు ధర : రూ.4,22,000/-, ధరావత్తు ధర : రూ.42,200/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేది మరియు సమయం: తేది.28-11-2025, ఉ. 10.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు మరియు https://baanknet.com [illegible]

[illegible]

ఆస్తుల తనిఖీ తేదీ & సమయం: తేది.12-11-2025 నుండి ముందుగా బ్యాంకు వారి అనుమతితో

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది: 12-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుటకు చివరి తేది: తేది.27-11-2025, సా. 4.00 గం.ల వరకు

[illegible]

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in, మరిన్ని వివరముల కొరకు : ది బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13ఎ/3, గొడవర్తి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in బ్యాంకు పనిచేయు సమయములలో సంప్రదించగలరు. సర్వీస్ ప్రొవైడర్ :M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com వారిని సంప్రదించగలరు.

తేది : 05-11-2025, ప్రదేశం : నరసరావుపేట — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుట లేదు

ఎర్రిబోయిన నాగేశ్వరరావు
మక్కెనవారిపాలెం గ్రామం
సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా.
వయస్సు: 60 సంవత్సరాలు
పై ఫోటోలోని వ్యక్తి ది: 04-09-2025 నుంచి కనబడుటలేదు వీరి భార్య ఆరోగ్య పరిస్థితి విషమముగా వుంది. వీరి యొక్క ఆచూకి తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.
సం॥ 9959184248, 9346486248, 8897190197, 9966901792

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 97040 21122, 96038 42233.

REAL ESTATE

FLAT FOR SALE

BRUNDAVAN GARDENS

2 BHK for Sale near NTR stadium, Main Road. 820 Sft, UDS 39 Sq.Yds, 1 Car parking. Call owner at: 8499012140.

JOBS

WANTED- Restaurant Staff (For a reputed restaurant- Immediate Hiring) 1) CASHIER Must have computer knowledge Minimum 2 years of experience. 2) SERVICE BOYS/ GIRLS Minimum 2 years of restaurant service experience. 3) SECURITY GUARD Ex-service personnel preferred. (Contact Time: 11 am to 9 pm) 83338 97607, 78933 34892.

Wanted Accountant with min 5 years exp and Good Knowledge in Tally Prime and Inventory, MS Office needed. 77998 11160.

Wanted Sales Officer for Oxyrich PDW Bottles Guntur, Tenali, 2-5 yrs of Beverage/FMCG. ✆ : 99632 44411.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్ : 94907 06437.

DSA ఏజెన్సీ గుంటూరు నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99489 35789, 80081 00872.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌చార్జ్‌స్, హాస్టల్ ఇన్‌చార్జ్‌స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర: ఫోన్ నెంబర్: 89784 80429.

WANTED
CRDA & RERA అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మటానికి అనుభవం కలిగిన మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. బెస్ట్ కమీషన్ + స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు.
CALIBER INFRA, GUNTUR ✆ 7799751199

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 111, రిటైల్ ధర - 138, చికెన్ విత్‌స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 132, 142 చికెన్ విత్ స్కిన్ - 230 చికెన్ స్కిన్‌లెస్ - 240.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

విశాఖ సదస్సుతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విశాఖలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుతో రాష్ట్రం ప్రగతిపథంలో దూసుకెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడుల రాక, 410 ఒప్పందాల కార్యరూపం రాష్ట్ర పారిశ్రామిక విప్లవంలో నూతన అధ్యాయమని చెప్పొచ్చన్నారు. మంత్రి లోకేశ్ సమర్థత, పట్టుదల, కృషితో పెట్టుబడుల ఆకర్షణలో స్వల్పకాలంలోనే అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీలో తమ పాత్ర లేనప్పుడు వైకాపా నేతలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. పదేపదే తిరిగి, ప్రభుత్వంపై మిథ్యారోపణలు మానుకోవాలని హితవు పలికారు.

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

అనధికార నిర్మాణాలపై చర్యలు

నరసరావుపేట సెంట్రల్: అనధికార నిర్మాణాలు, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించే భవనాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 31లోపు ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలు, బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్‌లో తప్పక క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ఈ ఏడాది ఆగస్టు 31 తర్వాత ప్లాన్‌కు విరుద్ధంగా గానీ, ప్లాన్ లేకుండా నిర్మిస్తే అలాంటి వాటిని వెంటనే కూల్చివేయాలని ఆదేశాలిచ్చారన్నారు. పట్టణంలోని భవన నిర్మాణదారులు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ముందస్తు అనుమతి పొంది, ప్లాన్ ప్రకారం మాత్రమే భవన నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో ఇస్లాంపేటలోని 2వ లైనులో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఆ ప్రాంతం అంతా దుర్వాసన వెదజల్లి ఐదుగురుపొరుగు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- రాజు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి మురుగు తొలగించి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. **- రమాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, - న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

? పట్టణంలో ప్రకాష్‌నగర్‌లోని పాతిమా కాన్వెంట్ పాఠశాల ఎదుట డ్రైనేజీలో నెలల తరబడి పూడిక తీయడం లేదు. దుర్వాసన వస్తోంది. **- ఎస్తేరు, స్థానికురాలు** ✔ సిబ్బందిని పంపి డ్రైనేజీలో పూడిక తీయిస్తాం. **- రమాదేవి, పారిశుద్ధ్య అధికారిణి - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**

? పట్టణంలోని వీరాల రోడ్డులో పెట్రోల్ బంక్ సమీపంలో రహదారి పక్కన విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. **- భాను** ✔ పరిశీలించి స్తంభానికి మరమ్మతులు చేయించి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకుంటాం. **- కరుణాకర్, ఏఈ, విద్యుత్తు శాఖ**

? పట్టణంలోని బీఆర్‌జీ పాఠశాల సమీపంలో సాంబశివనగర్‌కు వెళ్లే సీసీ రోడ్డు మధ్యలో పైప్ లీకై రహదారి కుంగింది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- రామారావు** ✔ పరిశీలించి పైప్‌లైన్ లీకులు సరిచేయించి, రహదారికి మరమ్మతులు చేయిస్తాం. **- అల్తాఫ్, పురపాలక సంఘ ఏఈ - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? ఏనుగుపాలెం ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేక నీరంతా రోడ్డు మీద పారుతోంది. నడిచేందుకూ ఇబ్బందిగా ఉంది. **- చంద్రయ్య, ఏనుగుపాలెం** ✔ వెంటనే పరిశీలించి అవసరమైన పనులు చేపట్టి మురుగు రోడ్డుపైకి రాకుండా చూస్తాం. **- శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, ఏనుగుపాలెం**

– న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

★ నరసరావుపేటలోని ఓ పెట్రోల్ బంకులో హరి అనే వ్యక్తి రూ.100 చెల్లించి తన వాహనంలో ఇంధనం పోయించుకున్నారు. కొంతదూరం వెళ్లేసరికే ఇంధనం అయిపోయింది. ఈ విషయమై రెండోరోజు బంక్ సిబ్బందిని ప్రశ్నిస్తే, నీ వాహనంలో సమస్య ఉందేమో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో చేసేదిలేక మిన్నకుండిపోయారు.

★ మండలంలో పెట్లూరివారిపాలెంకు చెందిన శ్రీనివాసరావు పట్టణంలో ఓ పెట్రోల్ బంకులో వాహనం టైర్లలో గాలి నింపాలని అడగ్గా యంత్రం పనిచేయటం లేదని సిబ్బంది సమాధానం చెప్పారు.

ఇంధనం సరే... సదుపాయాలెక్కడ?

అధికారుల తనిఖీ కొరవడిందంటున్న వినియోగదారులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని పెట్రోల్ బంకుల్లో రోజుకు లక్ష లీటర్లపైనే ఇంధన విక్రయాలు జరుగుతున్నాయి. వాహనదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆయా బంకుల నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో చాలా వాటిల్లో కనీస సదుపాయాలు లేవు. అనేక చోట్ల గాలి యంత్రాలు మూలనపడ్డాయి. యంత్రాలు ఉన్నచోట కూడా గాలి నింపేందుకు సిబ్బంది ఉండటం లేదు. కొన్ని బంకుల వద్ద ప్రైవేటు యంత్రాలు పెట్టి సొమ్ము వసూలు చేస్తున్నారు. తాగునీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్లకు తాళాలు కనిపిస్తున్నాయి. పెట్రోలు బంకుల నిర్వహణపై రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా అలాంటివేవీ జరగడం లేదు. ఆయా కంపెనీల ప్రతినిధులు మూడు నెలలకోసారి బంకులను తనిఖీ చేయాలనే నిబంధన కూడా ఎక్కడా అమలు కావడం లేదని, అందుకే నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఓ పెట్రోలు బంకులో పనిచేయని గాలిమిషన్

బంకుల్లో ఏమేం ఉండాలి.. ప్రతి పెట్రోల్ బంకులో వాహనాలకు గాలి పెట్టే సౌకర్యం, తాగునీరు, మరుగుదొడ్ల వంటి ఉచిత సేవలు అందాలి. ఇంధన నాణ్యత, పరిమాణం కొలిచే అవకాశం, ప్రథమ చికిత్స కిట్లు, ధరల పట్టిక ఏర్పాటు చేయాలి. అగ్ని మాపక పరికరాలు ఉండాలి. అధికారులు తనిఖీలు చేయకపోవడంతో బంకుల యజమానులు సదుపాయాలపై దృష్టి పెట్టడంలేదు. ఆయా కంపెనీల అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. నరసరావుపేట పట్టణం, శివారు ప్రాంతాల్లోని బంకుల్లో ఒక్కదానిలో కూడా అధికారుల నంబర్లు అందుబాటులో లేవు. తమ ఇబ్బందులపై ఎవరికి చెప్పుకోవాలో తెలియక వాహనచోదకులు అయోమయానికి గురవుతున్నారు. పట్టణంలోని రెండు, మూడు బంకుల్లో కల్తీ పెట్రోలు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తాం.. పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయం లేవు. గాలి పంపులున్నా పనిచేయడం లేదనే సమాధానం ఇస్తున్నారనే విషయాన్ని డీఎస్‌ఓ ఎ.వి.ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా గతంలో వినుకొండ, నరసరావుపేటల్లో తనిఖీలు చేసి రెండు కేసులు నమోదు చేశాం. నాణ్యత విషయంలో మరోసారి తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. వినియోగదారులు పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారన్న ప్రశ్నకు అలాంటి బంకుల్లో సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సబ్ జైలు తనిఖీ

తనిఖీ చేస్తున్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జియావుద్దీన్

వినుకొండ, న్యూస్‌టుడే: స్థానిక సబ్ జైలును గుంటూరు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ మంగళవారం తనిఖీ చేశారు. అన్ని విభాగాలను పరిశీలించి ఖైదీల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వైద్యం, భోజన వసతులపై ఆరా తీశారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు న్యాయం సహాయం అందించేందుకు న్యాయవాదిని ఉచితంగా నియమిస్తామని తెలిపారు. ఈసందర్భంగా జైలు అధికారికి ఆయన పలు సూచనలు చేసినట్లు ప్యానల్ న్యాయవాది గౌస్ మొహిద్దీన్‌ఖాన్ తెలిపారు.

లోక కల్యాణానికి హరినామ సంకీర్తన

విశేష అలంకరణలో ఆంజనేయస్వామి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలో కొత్తపల్లి డొంక వద్ద గల శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హరే కృష్ణ హరేరామ హరే హరే సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు నారాయణం రామకృష్ణాచార్యులు తెలిపారు. లోక కల్యాణం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా స్వామికి అభిషేకాలు, ఆకు పూజ, హనుమాన్ చాలీసా నిర్వహించారు.

జాతీయ ఖోఖో పోటీలకు ఎంపిక

శ్రీనివాసరావు

ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలుర జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన కాసా శ్రీనివాసరావు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. వచ్చే నెలలో ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర తరపున ఇతను ఆడనున్నాడు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, పీడీ ఆంజనేయులు క్రీడాకారుడిని అభినందించారు.
- న్యూస్‌టుడే, నరసరావుపేట క్రీడలు

విద్యా వ్యవస్థకు పునాది ఆజాద్

నరసరావుపేట: ఆజాద్ చిత్రపటం వద్ద మైనారిటీ నేతలు

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట పట్టణం, నరసరావుపేట వ్యవసాయం, యడ్లపాడు, నూజండ్ల, న్యూస్‌టుడే: విద్యా వేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, స్వతంత్ర భారతావని తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా ఆచరిస్తున్నట్లు పలువురు వక్తలు వివరించారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని మండలాల్లో పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, పలు పార్టీల కార్యాలయాల్లో ఆజాద్ జయంతిని మంగళవారం నిర్వహించారు. దేశంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ఆయన బలమైన పునాదులు వేశారని గుర్తుచేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా తెదేపా కార్యాలయంలో మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఆజాద్‌కు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ, మైనారిటీ నేతలు ఉన్నారు.

శాంతియుతంగా ఉరుసు నిర్వహించాలి

పోతవరం (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని పోతవరంలో ఈనెల 13న మౌలానా మౌల్వీ మహ్మద్ అబ్దుల్లా బాషాబాబా 74వ ఉరుసు మహోత్సవం సందర్భంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు ఎస్సై అనిల్‌కుమార్ సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా కార్యక్రమాన్ని జరుపుకోవాలన్నారు.

విద్యుత్తు నియంత్రికల ఏర్పాటు

స్పందనకు వందనం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నరగాయపాలెం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామం మొత్తానికి ఒకటే విద్యుత్తు నియంత్రిక ఉంది. దీనిపై లోడు ఎక్కువై లోవోల్టేజీతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అక్టోబరు 19న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించగా విద్యుత్తు శాఖాధికారులు స్పందించారు. నియంత్రికను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు.

'ఈనాడు' చొరవతో.. మండలంలో దొండపాడులోని ఓ ప్రాంతంలో 10 రోజులుగా విద్యుత్తు సరఫరా లేక అల్లాడుతున్నామని గ్రామస్థులు 'ఈనాడు'కు సమాచారం ఇచ్చారు. ఈ సమస్యను విద్యుత్తు అధికారుల దృష్టికి తేగా వినుకొండ రూరల్ ఏఈ శ్రీనివాసరావు తక్షణమే స్పందించారు. వెంటనే నియంత్రిక ఏర్పాటు చేసి సరఫరా పునరుద్ధరించారు. దీనిపై గ్రామస్థులు ఆనందం వెలిబుచ్చారు. ★ బ్రాహ్మణపల్లిలోని వీధుల్లో విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో కిందకు వేలాడుతున్నాయి. చెట్ల మధ్యలో నుంచి లైన్లు ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. సమస్యపై 'ఈనాడు'లో కథనం రాగా వినుకొండ రూరల్ విద్యుత్తు ఏఈ శ్రీనివాసరావు స్పందించారు. చెట్ల కొమ్మలు తొలగించి, విద్యుత్తు లైన్లు ఎత్తు పెంచి సరిచేశారు.

బాలిక కుటుంబానికి పరామర్శ

ఈపూరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు సాగర్ కాల్వలో పడి మృతి చెందిన విద్యార్థిని లక్ష్మీనరసమ్మ కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం పరామర్శించారు. మండలంలోని భద్రుపాలెంలో బాలిక ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. నిబంధనల మేరకు ప్రభుత్వ సాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట తెదేపా నాయకులు ఉన్నారు.

అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : పేద, మధ్యతరగతి వర్గాల సొంతింటి కలను నిజం చేయాలన్న దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక తెదేపా క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బారు నిర్వహించారు. దీనిలో భాగంగా తమకు ఇళ్ల స్థలాలు కావాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ కుటుంబీకులకు వైద్య సేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ సాయం అందించాలని కోరుతూ పలువురు అర్జీలు అందజేశారు. వారి విజ్ఞప్తులు పరిశీలించిన ఎమ్మెల్యే, తప్పక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ గృహాలు లేని 199 పేద కుటుంబాలకు బుధవారం ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఇళ్లు పొంది వాటిని సద్వినియోగం చేసుకోని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, నాయకులు సమద్‌ఖాన్, జవ్వాజి మదన్, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, పిల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అర్జీలు అందిస్తున్న స్థానికులు

కాలువలున్నా.. రోడ్డుపైనే నీరంతా..

పట్టణంలోని 25వ వార్డులో ప్రధాన రహదారి మురుగు నీటితో నిండి అపరిశుభ్రంగా మారింది. వెల్లటూరు రోడ్డు నుంచి డబ్బా స్తంభం మీదుగా పెద్ద మసీదు వెనుక వరకు ఇరువైపులా కాలువలు ఉన్నా వాటిపై ఆక్రమణలతో నీరు రోడ్డెక్కుతోంది. కాలువలో పూడిక తీసే అవకాశం కూడా లేదు. దీంతో దోమలు ప్రబలి జ్వరాలు ఇతరత్రా కీటక జనిత వ్యాధులు ఈ ప్రాంతంలో ఎక్కువగా ప్రబలుతున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు. ఈ విషయమై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్‌ను సంప్రదించగా మురుగు రోడ్డుపైకి రాకుండా చూస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వినుకొండ**

ఖాళీ బొండాలు.. దోమలకు నిలయాలు

చిలకలూరిపేట పట్టణంలో పలువురు వ్యాపారులు ఖాళీ కొబ్బరి బొండాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది వాటిని రోజుల తరబడి తొలగించకుండా వదిలేస్తున్నారు. దీంతో అవి వర్షాలకు తడిసి ఖాళీ బొండాల్లో నీరు చేరి ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోంది. దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. ఇలా అయితే రోగాలు తథ్యమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పారిశుద్ధ్య అధికారి రమణారావు దృష్టికి తీసుకెళ్లగా ఖాళీ కొబ్బరి బొండాలను నిల్వ ఉంచే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, పండరీపురం (చిలకలూరిపేట పట్టణం)**

మురుగుకు దారేది?

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలకు రెండు వైపులా మురుగు కాల్వలు కంప చెట్లు, చెత్తతో నిండిపోయాయి. వర్షం పడితే నీరు రహదారులను ముంచెత్తుతోంది. కాలువలో చెత్తను తొలగించి శుభ్రం చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని గ్రామస్థ విజ్ఞప్తి చేస్తున్నారు. దీనికి సంబంధించి గ్రామ ఈవో మారుతీబాబును సంప్రదించగా సిబ్బందిన పంపి అన్ని మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు.
- న్యూస్‌టుడే, గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ)

పడుతున్నా... పట్టదా!

పట్టణంలో ప్రకాష్‌నగర్‌లోని కోసూరు కిడ్నీ కేర్ ఆసుపత్రి పక్కన మలుపు వద్ద చప్టాపై ఇనుప మూత చుట్టూ సిమెంట్ పెచ్చులుగా లేచిపోయింది. దీంతో మూత అంచులు పాదచారులు, వాహనాలకు తగులుతూ ప్రమాదకరంగా మారింది. ఈ మూత మలుపులో ఉండటంతో తరచూ ద్విచక్రవాహన చోదకులు దానికి తగిలి కింద పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు చొరవ చూపి మూతను సరిచేయించి ప్రమాదాలు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ జ్యోతిని వివరణ అడగ్గా చప్టాపై మూత సరిచేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ప్రకాష్‌నగర్ (నరసరావుపేట)**

క్వారీలో డంపర్ ఢీకొని మేట్ మృతి

చీమకుర్తి:, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం ఆర్‌ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని ఏపీ మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో డంపర్ ఢీకొని మేట్‌గా పనిచేస్తున్న ఏరువ సాంబిరెడ్డి(50) మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన ఇతను 25 సంవత్సరాలుగా చీమకుర్తి రామ్‌నగర్‌లో నివసిస్తున్నాడు. ఏపీ మిడ్‌వెస్ట్ క్వారీలో మేట్‌గా పనిచేసేవాడు. మంగళవారం ఉదయం అతను ర్యాంప్‌పై నిలిచి ఉన్న సమయంలో క్వారీలోకి దిగుతున్న డంపర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాంబిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : రహదారి ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నాదెండ్ల ఎస్సై పుల్లారావు మంగళవారం తెలిపారు. గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీలో ఉంటున్న ఎం.ఏసుదాసు (64) స్పిన్నింగ్ మిల్లులో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించేవాడు. అక్టోబరు 20న సాయంత్రం 6గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తూ జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ఏసుదాసును గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

గొలుసు చోరీ చేసి.. ద్విచక్రవాహనం వదిలి పరారీ

సాతులూరు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం సాతులూరులో బి.ధనలక్ష్మి అనే మహిళ గేదెలు మేపేందుకు వెళ్లింది. గుర్తుతెలియని వ్యక్తి దిచక్రవాహనంపై వచ్చి బలవంతంగా ఆమె మెడలో బంగారు గొలుసు, చెవి కమ్మలు లాగాడు. ఆ సమయంలో ఆమె కేకలు వేయడంతో దొంగ ద్విచక్రవాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై పుల్లారావు ఘటనా స్థలానికి చేరుకొని ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

అయిదు క్వింటాళ్ల ఇనుము అపహరణ

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : గణపవరం జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ పైపుల కంపెనీలో చోరీ జరిగింది. కంపెనీ నిర్వాహకుడు పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో కంపెనీ మూసి ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం కంపెనీ వద్దకు వచ్చి చూడగా గది షట్టర్ పగలగొట్టి ఉంది. 5 క్వింటాళ్ల ఇనుము మాయమైంది. చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

25 శాతం రాయితీపై శనగ విత్తనాలు

యడ్లపాడు, నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: రైతులకు 25 శాతం రాయితీపై శనగ విత్తనాల పంపిణీ ప్రారంభమైంది. యడ్లపాడు రైతు సేవా కేంద్రంలో ఏవో హరిప్రసాద్ మంగళవారం పంపిణీ ప్రారంభించి మాట్లాడారు. జేజీ 11 రకం విత్తనం రాయితీ పోను కిలో రూ.58.50కి ఇస్తున్నట్లు చెప్పారు. యడ్లపాడు, జాలాది, తుర్లపాడు, సొలస, లింగారావుపాలెం గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో 95 క్వింటాళ్ల విత్తన నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో శనగ విత్తనాల పంపిణీ ప్రారంభించామని సొసైటీ అధ్యక్షుడు హరిబాబు తెలిపారు. ప్రస్తుతం 150 క్వింటాళ్ల విత్తనాలు నాదెండ్ల, సాతులూరు, చందవరం, చిరుమామిళ్ల, ఇర్లపాడు, సంక్రాంతిపాడు, గొరిజవోలు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

డిపో మేనేజర్ తీరుకు నిరసన

వినుకొండ: ఆర్టీసీ ఈయూ సంఘ సభ్యులు డిపోలో మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. డిపో మేనేజర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగుల సమస్యలను పెడచెవిన పెడుతున్నారని ఆరోపించారు. బస్సులు మార్గమధ్యలో ఆగిపోతే మెకానిక్‌లను బాధ్యులను చేయడం, గత సంవత్సరం టిమ్ దెబ్బతింటే ఇప్పుడు డ్రైవర్లు, కండక్టర్ల నుంచి సొమ్ము రికవరీ చేయడం, కొంత మంది గ్యారేజీ సిబ్బందిని కావాలని విధులకు దూరంగా ఉంచడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. డిపో అధ్యక్షుడు విన్సెంట్, కార్యదర్శి సాంబశివరావు, గ్యారేజీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు అన్నారు. మున్సిపల్ బంగ్లాలో మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో వార్డు పర్యావరణ కార్యదర్శులు, ఎమినిటి కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో భూమి, నీరు, గాలి కలుషితమై మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించి పర్యావరణహితమైన వస్తువులను వినియోగించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పట్టణంలోని వర్తక, వాణిజ్య, వ్యాపార, వినియోగదారులు, పరిసర ప్రాంత ప్రజలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈ రవికుమార్, ఏఈ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామకోటయ్య, శివన్నారాయణ, శివపార్వతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

జరుగుల కుటుంబానికి ఎంపీ లావు పరామర్శ

కనపర్రు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం కనపర్రులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెదేపా నాయకుడు జరుగుల ఆంజనేయులు కుటుంబాన్ని ఎంపీ లావు కృష్ణదేవరాయులు మంగళవారం పరామర్శించారు. ఆంజనేయులు సతీమణి ప్రకాశమ్మ, కుమారుడు జరుగుల శ్రీనివాసరావుతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారితో పాటు గణపవరం మాజీ సర్పంచి వలేటి హిమవంతరావు, తెదేపా నాయకులు వజ్జా సింగయ్య, మల్లవరపు జయప్రసాద్, పూదోట కిషోర్, నాతాని రాఘవయ్య తదితరులున్నారు.

బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

నరసరావుపేట సెంట్రల్: బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డాక్టర్ అనూష అన్నారు. మండలంలోని కోటప్పకొండలోని కాకతీయ విద్యాట్రస్టులోని బాలికలకు నెల్లూరి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. బాలికలు ఇప్పటి నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ చూపి వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

ఆపదలో సాయం.. అసహాయులకు వరం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఊహించని ఆపద వచ్చి ఆసుపత్రి పాలైతే.. చేతిలో చిల్లి గవ్వ లేకపోతే పేదలు పడే బాధ వర్ణనాతీతం. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తమ కుటుంబ సభ్యులను కాపాడుకోవాలనే తపనతో ఎన్నో ఇబ్బందులు పడుతారు. కొందరైతే అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తుంటారు. ఆత్రాత్వ అధిక వడ్డీలు చెల్లించలేక ఉన్న కాడికి అస్తులు అమ్ముకుని అప్పులు పాలైన వారు ఎందరో ఉన్నారు. అలాంటి అసహాయులకు కూటమి ప్రభుత్వం గతంలో లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికంగా అండగా నిలుస్తోంది. నరసరావుపేట, రొంపిచర్ల మండలాలతోపాటు నరసరావుపేట పట్టణంలో ఇప్పటి వరకు 607 మందికి రూ.6,03,96,258 విలువైన చెక్కులు అందించారు. 198 మందికి రూ.1.70 కోట్లకు ఎల్‌వోసీ పత్రాలు మంజూరు చేయించారు.

దరఖాస్తు ఇలా.. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం బాధితుడి ఆధార్, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, దరఖాస్తు ఫారం, రేషన్‌కార్డు, ఆసుపత్రి బిల్లులు, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రం, ఫైనల్ బిల్లు, డిశ్చార్జి సమ్మరీ, బ్యాంకు పాసుపుస్తకం నకలు జత చేయాలి. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లేదా మంత్రుల కార్యాలయాల్లో అందజేయాలి. వారి ద్వారా దరఖాస్తులను పరిశీలించి నెల రోజుల వ్యవధిలోనే చెక్కులు పంపిస్తున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అర్హులందరికీ సీఎం సాయం అందేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో లేని విధంగా అధిక సంఖ్యలో సాయం అందిస్తూ బాధితులకు అండగా నిలిచామన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే అరవిందబాబు

నియోజక వర్గంలో 607 మందికి రూ.6.03 కోట్ల అందజేత

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

గణపవరం (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం గణపవరం వెంకటకృష్ణ జిన్నింగ్ మిల్లులో బుధవారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు చిలకలూరిపేట మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా మంగళవారం తెలిపారు. కేంద్రాన్ని ఉదయం 10.30 గంటలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతికా శుక్లా ప్రారంభిస్తారన్నారు. ఎనిమిది నుంచి 12 లోపు తేమ శాతం ఉన్న పత్తిని మాత్రమే రైతులు తీసుకురావాలన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించాలనుకున్న రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలు అందించి కాపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్‌బుక్ చేసుకోవాలని సూచించారు.

అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

నూజండ్ల: అంకితభావంతో పనిచేసినప్పుడు ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. కొత్త జడ్డావారిపాలెం కాంప్లెక్స్ పరిధిలో పనిచేసి బదిలీపై వెళ్లిన, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు, సీఆర్పీలకు ఆహ్వానం, వీడ్కోలు కార్యక్రమం ఐనవోలులో మంగళవారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కాంప్లెక్స్ ఛైర్మన్ జానకి పాల్గొన్నారు.



సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

కన్నెగండ్లలో ప్రదర్శన

మత్తు పదార్థాలతో ముప్పు

లగడపాడు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కాకతీయ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మంగళవారం కన్నెగండ్ల, లగడపాడు గ్రామాల్లో అవగాహన ప్రదర్శన నిర్వహించింది. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రోగ్రాం షేక్ కరీం యువతకు వివరించారు. నూరేళ్ల జీవితాన్ని మత్తులో ముంచి కుటుంబాన్ని రోడ్డున పడేయవద్దన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అశోక్ పాల్గొన్నారు.

పిరమిడ్ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: పిరమిడ్ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పత్రీజీ పిరమిడ్ జగత్ ట్రస్టు ఛైర్మన్ శోభారాణి అన్నారు. మంగళవారం మాస్టర్ సతీష్ ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో పిరమిడ్ ధ్యాన ఆశ్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక ప్రశాంతత కోసం పిరమిడ్ ధ్యానం చేయాలని సూచించారు. శాకాహారంతో ఆరోగ్యం, ఆనందం కలుగుతుందన్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో శాకాహార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చిరంజీవిరెడ్డి, వెంకటేశ్వర్లు చౌదరి, శ్రీను, రంగనాయకులు, ఉషా, జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

పిరమిడ్ నిర్వాహకులతో శోభారాణి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని రఘురామ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియాలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా రోడ్లపై చేరుతోంది. - **స్థానికులు**

✔ మురుగు కాలువల శుభ్రతకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం.

? వెంగళరెడ్డినగర్‌లో జనావాసాల మధ్య పిచ్చిచెట్లు, ముళ్ల కంపలతో విషసర్పాల భయం ఉంది. పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. ఖాళీ స్థలాలను శుభ్రం చేయాలి. - **స్థానికులు** ✔ ఖాళీ స్థలాల్ని శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చేస్తాం. స్థలాల యజమానులు బాధ్యతగా శుభ్రం చేయాలని, నోటీసులు ఇస్తున్నాం. - **విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్** –న్యూస్‌టుడే, సత్తెనపల్లి

విధేయతకు పట్టం

కేకు కోసి హర్షం వ్యక్తం చేస్తున్న మండల తెదేపా నాయకులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: తెదేపాకు విశేష సేవలందిస్తున్న వైద్యుడు గుడిపూడి చినరాజుకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం దక్కడం అభినందనీయమని పార్టీ జిల్లా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన వైద్యుడు చినరాజుకు అభినందన కార్యక్రమం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సర్పంచి గుడిపూడి రాజు తదితరులు కేకు కోసి పంచిపెట్టారు. నాయకులు గోపాలరావు, అప్పారావు, అంజనేయులు, గల్లా బాబు, ప్రసాద్, ఆజమల్లి, సుధాకర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

భళా బాలిక

అథ్లెటిక్స్‌లో సత్తా

పిడుగురాళ్ల (కుమ్మరిపాలెం), న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతానికి చెందిన బాలికలు అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతున్నారు. ఓ వైపు చదువులో ప్రతిభ కనబరుస్తూ, మరోవైపు ఆటల పోటీల్లోనూ రాణిస్తున్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.ధనిత, ఎం.అఖిలప్రియ, సయ్యద్ సుహానా డిస్కస్ త్రో, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ: ఎస్.ధనిత

మా ఊరు కరాలపాడు. పట్టణంలోని వసతి గృహంలో ఉంటూ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. వ్యాయామ ఉపాధ్యాయుడు డానియేల్ ప్రోత్సాహంతో రెండేళ్ల నుంచి డిస్కస్‌త్రో సాధన చేస్తున్నా. ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకుని, రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాను. ఈ నెల 8,9,10 తేదీల్లో శ్రీకాకుళంలో రాష్ట్రస్థాయి పోటీలు జరగ్గా ఐదో స్థానంలో నిలిచా. చదువులోనూ రాణిస్తున్నా.

జాతీయ పోటీలే లక్ష్యం: ఎం.అఖిలప్రియ

మా ఊరు పాతగణేశునిపాడు. ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. చిన్నప్పటి నుంచి ఆటలు అంటే ఇష్టం. లాంగ్ జంప్‌లో రెండేళ్లుగా సాధన చేస్తున్నా. జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయస్థానం దక్కింది. రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాను. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. కొద్ది తేడా పతకం కోల్పోయా. జాతీయ స్థాయిలో ఆడాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా.

మూడేళ్లుగా సాధన: ఎస్.సుహాన

మాది పిడుగురాళ్ల. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. మూడేళ్ల నుంచి ట్రిపుల్ జంప్ సాధన చేస్తున్నా. గతేడాది జిల్లాస్థాయి పోటీల్లో ట్రిపుల్ జంప్‌లో ప్రథమస్థానం వచ్చింది. ఈ ఏడాది కూడా జిల్లా స్థాయి పోటీల్లో లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం సాధించా. అండర్-17 విభాగంలో రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాను. ఈనెల 22, 23వ తేదీల్లో వినుకొండలో పోటీలు జరగనున్నాయి.

సమన్వయంతో పనిచేయండి

కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తెదేపా కమిటీల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. మంగళవారం పట్టణంలోని నందమూరి బసవ తారక రామారావు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో గురజాల నియోజకవర్గానికి చెందిన తెదేపా వివిధ కమిటీల సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ దేశంలో చాలా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని, తెదేపాకు మాత్రమే బలమైన క్యాడర్ ఉందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజున కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని సభ్యులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు ఇస్తామన్నారు. ఎన్నికలకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే యరపతినేని కుడిభుజం అన్నారు. నియోజకవర్గం నంబర్‌వన్ స్థానంలో ఉండాలంటే అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరయోధుడిగా.. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆజాద్ జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాలూకా సెంటర్‌లోని కోర్టుల వద్ద వైకాపా ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

తెదేపా కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

గురజాల గ్రామీణ: మాడుగుల అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు.

మాచర్ల (కారంపూడి): మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మాచర్ల మున్సిపల్ సిబ్బంది నిర్వహించారు. కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ వేణుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుండెపోటు బాధితురాలికి అత్యవసర వైద్యం

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి సామాజిక ఆసుపత్రికి గుండెపోటుతో వచ్చిన మహిళకు వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చి ప్రాణాపాయం తప్పించారు. అమరావతికి చెందిన టి అంకమ్మ మంగళవారం ఉదయం గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆమెను సీహెచ్‌సీకి తీసుకురాగా.. వైద్యులు పరీక్షించి ఈసీజీ తీయించారు. గుండెపోటుగా నిర్ధారించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ ఇవ్వడంతో ఆమెకు ప్రాణాపాయం తప్పింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తరలించారు. సూది మందు విలువ రూ.30 వేలు ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు.

అంకమ్మతో వైద్యులు

108 వాహనంలో గర్భిణి ప్రసవం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలం బయ్యవరానికి చెందిన సంగీత అనే గర్భిణి 108 వాహనంలో బిడ్డకు మంగళవారం జన్మనిచ్చింది. ఉదయం పురిటి నొప్పులు రావడంతో భర్త ప్రసాద్ 108 సిబ్బందికి సమాచారమిచ్చారు. సత్తెనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఆమెను వాహనంలో తరలిస్తుండగా హస్సేన్‌నగర్ సమీపంలో వాహనంలోనే ఆమె ప్రసవించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని, వారిని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పినట్లు ఈఎంటీ శరత్‌కుమార్ తెలిపారు.

ప్రతిభావంతులకు విద్యా సామగ్రి అందజేత

సత్తెనపల్లి: ఎమ్మెక్యూర్ ది సొసైటీ సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. యానాది కాలనీలో 121 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. సేవాసంస్థ బాధ్యుడు అన్సారి, న్యాయవాది శ్రీనివాసరావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఎస్సై సంధ్యారాణి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. పరిచయస్తులే కాకుండా అపరిచిత వ్యక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉంది. వారి ప్రవర్తనలో ఏ మాత్రం తేడా ఉన్నా, వేధింపులకు గురిచేస్తున్నా వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని మాచర్ల (గ్రామీణ ఎస్సై సంధ్యారాణి తెలిపారు. మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శిరిగిరిపాడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థినులు కొత్తవారితో స్నేహం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. త్వరగా ఎవర్నీ నమ్మి దూర ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బాలికలు ఆత్మరక్షణపై తర్ఫీదు పొందాలన్నారు. అందరూ చదువుపై శ్రద్ధ చూపి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ, వార్డెన్ బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త విషయాలు తెలుసుకున్నాం

ఇల్లు, పాఠశాల, ఇతర ప్రాంతాల్లో బాలికలు ఎదుర్కొనే సమస్యలపై ఎలా స్పందించాలో ఎస్సై చక్కగా వివరించారు. కొత్తవారితో స్నేహం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తాం. అవగాహన సదస్సుతో కొత్త విషయాలు తెలుసుకున్నాం. - **త్రిష, 9వ తరగతి**

మరింత జాగ్రత్తగా ఉంటాం

తెలిసిన వాళ్లు, తెలియని వాళ్లతోనూ జాగ్రత్తగా ఉంటాం. అవగాహన కార్యక్రమంతో ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. వాటిని పాటించి, చక్కగా చదువుకుంటాం. - **వెంకట రాజ్యలక్ష్మి, 10వ తరగతి**

బంతి.. నిలువునా ఎండి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: తుపాను ముందు కళకళలాడిన బంతి చేను.. నేడు వెలవెలబోయింది. మండలంలోని ఉప్పలపాడు వద్ద జాతీయ రహదారి పక్కన రైతు చిన్న ఈదయ్య ఎకరం పొలంలో బంతి, చేమంతి పూల సాగు చేశారు. ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. మొంథా తుపానుకు ముందు పూల తోట కళకళలాడింది. అనంతరం భారీ వర్షం, తెగుళ్ల బెడదతో తోట పూర్తిగా ఎండిపోయింది. దిగుబడి చేతికి వచ్చే సమయంలో తుపాను దెబ్బ తీసిందని, పెట్టుబడి కూడా రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

కాలనీకి వెళ్లేదెలాగో చెప్పండి

అధికారుల అస్తవ్యస్త పనులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమరావతిలోని పట్నమాలపల్లెలో మురుగు కాలువ నిర్మించారు. సత్తెనపల్లి రోడ్డు నుంచి కాలనీలోకి వచ్చే దారిలో కాలువపై స్లాబ్ వేశారు. ఆ స్లాబ్ రోడ్డుకు నాలుగు అడుగుల ఎత్తులో నిర్మించడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. రాళ్లు అడ్డుపెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. వాహనాలు వెళ్లేందుకు వీలు లేదు. అధికారులు స్పందించి ఇబ్బందుల్లేకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, అమరావతి**

మత్తులో వీధినపడి కొట్టుకున్నారు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో వీధినపడి యువకులు కొట్టుకున్న ఘటన పట్టణంలోని లక్కరాజుగార్లపాడు బస్టాండు కూడలిలో మంగళవారం చోటుచేసుకుంది. రద్దీగా ఉండే ప్రాంతంలో జరిగిన గొడవతో స్థానికులు ఆందోళన చెంది పోలీసులకు సమాచారం అందించారు. యువకుల్ని వారించేందుకు వచ్చిన పోలీసులతోనూ వాగ్వాదానికి దిగారు. పోలీసుల వివరాల మేరకు.. పట్టణంలోని జీవన్, అచ్యుత్, పేతురు అన్నదమ్ములు. డానియేలు, సామియేలు సోదరులు. వీరంతా మున్సిపాల్టీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్నారు. వారి మధ్య పాత గొడవలు ఉన్నాయి. అయిదుగురు కూరగాయల మార్కెట్ వద్ద దుకాణంలో మద్యం తాగుతూ గొడవపడ్డారు. అక్కడి నుంచి వెళ్లిన కాసేపటికి గార్లపాడు బస్టాండు కూడలి వద్దకు వచ్చి మరోసారి ఘర్షణ పడ్డారు. రోడ్డుపై అందరూ చూస్తుండగానే కేకలు వేస్తూ కొట్టుకున్నారు. ప్లాస్టిక్ పైపుతో డానియేలుపై అచ్యుత్ దాడి చేయడంతో అతడికి గాయమైంది. ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వారిని స్టేషన్‌కు తరలించారు.

గార్లపాడు సెంటర్‌లో యువకుల గొడవ

యూరియా కొరత లేకుండా చర్యలు

అమరావతి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఏడీఏ మస్తానమ్మ తెలిపారు. ధరణికోట రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాతలకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం పొలంబడిలో భాగంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ పంటలో వివరాలు నమోదు చేసిన రైతులు పత్తి విక్రయాలకు నమోదు చేసుకోవాలన్నారు. పత్తిలో తేమ 8 నుంచి 12 శాతానికి మించకుండా చూసుకోవాలన్నారు. ఏవో అహ్మద్ పాల్గొన్నారు.

తెదేపా నాయకుడికి బెదిరింపులు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పణిదం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు, మాజీ సర్పంచి వెంకటేశ్వర్లును వైకాపాకు చెందిన ఇద్దరు కార్యకర్తలు బెదిరిస్తున్నారు. రెండ్రోజులుగా తరచూ ఫోన్ చేస్తూ వేధిస్తున్నారు. వారి దూషణలు భరించలేక తెదేపా శ్రేణులతో కలిసి గ్రామీణ పోలీసులకు మాజీ సర్పంచి ఫిర్యాదు చేశారు. కార్యకర్తల్లో ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

అవీ ఇవీ

దాచేపల్లి విద్యార్థుల ప్రతిభ

దాచేపల్లి, న్యూస్‌టుడే: గుంటూరులో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో నడికుడి దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మెరిశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిస్కస్‌త్రోలో సాఫియా ప్రథమ, యశస్విని ద్వితీయ, వెంకట శివసాయి తృతీయ, 400 మీటర్ల పరుగులో వీరమస్తాన్ ద్వితీయ స్థానం సాధించారు. వారిని ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునశాస్త్రి అభినందించారు.

సంతకాల సేకరణ

గురజాల: వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్మించాలని కోరుతూ వైకాపా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మంగళవారం గురజాలలో నిర్వహించారు. వైకాపా లీగల్ సెల్ అధ్యక్షుడు చల్లా రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.

వరికి ఎండాకు తెగులు

రాజుపాలెం: ప్రస్తుతం వరిలో ఎండాకు తెగులు సోకిందని, నత్రజనిత ఎరువులు, యూరియా వినియోగించవద్దని ఏవో వెంకటనర్సయ్య సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడులో మంగళవారం వరి పైరును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడిగా దాసు

దుర్గి: ఏపీ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన దాసు నియమితులయ్యారు. దీంతో ఆయన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్తు అంతరాయం

రెంటచింతల: స్థానిక విద్యుత్తు ఉపకేంద్రంలో ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదన్నారు.

పంచారామాలకు ఆర్టీసీ బస్సు

మాచర్ల (కారంపూడి): కార్తిక మాసాన్ని పురస్కరించుకుని మాచర్ల డిపో నుంచి పంచారామాలకు ఆర్టీసీ బస్సును మంగళవారం ప్రారంభించారు. డిపో మేనేజర్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆర్థిక చేయూత

మాచర్ల (కారంపూడి): జనసేన కార్యకర్త రమణయ్యకు ఆ పార్టీ నాయకులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన భార్య ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది. వైద్య ఖర్చుల నిమిత్తం నగదు అందించారు.

14న ఏపీ ఎన్జీవో ఎన్నిక

క్రోసూరు (అచ్చంపేట): ఈ నెల 14న క్రోసూరు యూనిట్ పరిధిలోని ఏపీ ఎన్జీవో సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్నిక జరుగుతుందన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గి శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారి వేణుగోపి తెలిపారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు.

ఉగ్రమూకలను తరిమికొడతాం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఉగ్రవాదానికి పాల్పడుతున్న ప్రతి ఒక్కరినీ దేశం నుంచి తరిమికొట్టాలని, ఇందుకు యావత్ దేశం ప్రధాని వెంట ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. దిల్లీలో బాంబు దాడి నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ దేశంలో అశాంతిని రేపాలని పాకిస్థాన్ ప్రయత్నిస్తోందన్నారు.

నేడు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

తెదేపా కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మానుకొండ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల, గ్రామ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

దస్తావేజులు పోయినది

పల్నాడు జిల్లా, అమరావతి మండలం, లింగాపురం గ్రామం డోరు నెం.120/1 నివాసి గోవిందు రామలక్ష్మమ్మ, భర్త: సీతారామయ్య (సెల్:9542397506) అను నేను నా పేరిటగల 50 సెంట్ల పొలంకు విక్రయ దస్తావేజు నెం. 1192/2007, 03/11/2025న అమరావతిలో జిరాక్స్ సెంటర్‌నందు జిరాక్స్ తీయించుకొని మా గృహముకు వెళ్ళుచుండగా ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

చింతాబత్తిన శ్యామల, భర్త: నాగభూషణం (లేటు) పెదకూరపాడు గ్రామం మరియు (మం) పల్నాడు జిల్లా. నా యొక్క 3వ కుమారుడైన చింతాబత్తిన సూర్యకిరణ్ ది:29-5-2025 నూక సుధీర్‌రెడ్డి గారు సేల్‌డీడ్ దస్తావేజు నెం.6488/2025 ద్వారా రావలకోల్, మేడ్చల్(మం) మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రము సర్వేనెం. 901, ప్లాటు నెం.44 చుగ॥ 216 స్థలము కొనుగోలు చేసియున్నారు. అతను ఐర్లాండ్ దేశంలో ఉంటున్నారు. సదరు డాక్యుమెంట్ తీసుకొని నేను 7-11-2025వ తేది ఇంటి నుండి పెదకూరపాడు యూనియన్ బ్యాంకుకి వెళుతుండగా దారిలో పోయినది. దొరికిన వారు పై అడ్రసులో లేదా పెదకూరపాడు పోలీస్ స్టేషన్‌లో అందజేయగలరు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: దీక్ష తీసుకున్న 300 మంది అయ్యప్ప భక్తులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం దొడ్లేరులో చద్ది కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్రాంచి మేనేజర్ శంకరనాయక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెదేపా నేత మొఘల్ జాను, బ్యాంకు సిబ్బంది కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో ..

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సబ్ జైలు సూపరింటెండెంట్ రామారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మణిదీప్ సహకారం అందించినట్లు ఫౌండేషన్ సభ్యుడు కాశీవిశ్వనాథం తెలిపారు.

ప్లాస్టిక్ ముప్పు.. ఎన్నటికి కనువిప్పు?

దాచేపల్లి, న్యూస్‌టుడే

దాచేపల్లి పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి అడ్డుకట్ట పడటం లేదు. టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. సంచులు, కప్పులు, ప్లేట్లు, వాటర్ బాటిళ్లు గుట్టలుగా పడుతున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది వీటిని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నా, అక్కడ వేరు చేయడం కష్టంగా మారింది. ఇది పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాచేపల్లిలో 20 వార్డులు, సుమారు 42 వేల జనాభా ఉంది. పట్టణం నుంచి రోజూ 15 నుంచి 20 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నారు. అందులో 12 మెట్రిక్ టన్నులు పొడి చెత్త కాగా, ప్లాస్టిక్ వ్యర్థాలు సుమారు 2 నుంచి 3 టన్నుల వరకు ఉంటున్నాయి. హోటళ్లు, బేకరీలు, పూల దుకాణాలు, తోపుడు బండ్ల ద్వారానే ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

నాగులేరు వాగులో వ్యర్థాలు

వాగు, కాలువల నిండా వ్యర్థాలే: పట్టణంలోని నాగులేరు వాగు, రోడ్ల పక్కన, ప్రభుత్వ వైద్యశాల వద్ద చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారు. అవి మురుగు కాలువలోకి చేరి ముప్పుగా మారాయి. వర్షాలు వచ్చినప్పుడు కాలువలు పొంగి మురుగు రోడ్లపైకి, సమీప పొలాల్లోకి చేరుతోంది.

అవగాహన కల్పిస్తున్నా..

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జీవోను 2013లో జారీ చేసింది. అధికారులు దాడులు నిర్వహించి, అవగాహన కల్పిస్తున్నా ఫలితాలు తక్కువగానే ఉన్నాయి. గత అక్టోబరు 2 నుంచి నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆదేశాలు జారీ చేసినా అమలు కావడం లేదు. యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి.

దాడులు నిర్వహిస్తున్నాం

ప్లాస్టిక్ వినియోగంపై నగర పంచాయతీ వాసులకు అవగాహన కల్పిస్తున్నాం. దుకాణాల్లో అమ్మకాల కట్టడికి చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నాం ఎవరైనా నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తే అనుమతులు రద్దు చేస్తాం. - **వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ కమిషనర్, దాచేపల్లి**

గృహ నిర్మాణ పత్రాల పంపిణీకి ఏర్పాట్లు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 పథకం ద్వారా 160 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని కమిషనర్ వేణుబాబు తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి బుధవారం అనుమతి పత్రాలు మున్సిపల్ కార్యాలయంలో అందిస్తారన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: సత్తెనపల్లిలో కేటాయించిన మిల్లు ద్వారా సీసీఐ ఆధ్వర్యంలో బుధవారం నుంచి పత్తి కొనుగోళ్లు జరుగుతాయని యార్డు ఛైర్‌పర్సన్ కోమటినేని శోభారాణి తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభిస్తారన్నారు. రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం నకళ్లను వెంట తీసుకురావాలని సూచించారు. 8-12 శాతం మాత్రమే తేమ ఉన్న పత్తిని మిల్లుకు తీసుకురావాలని కోరారు.

దుర్గి: అడిగొప్పలలోని శ్రీలక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్లులో బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభిస్తున్నట్లు యార్డు ఛైర్మన్ మధు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.8,110గా నిర్ణయించారన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గురజాల బ్రాంచ్, గురజాల, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522415

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యథాతథ స్థితి" లో వాహనము లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు & ఖాతా నెం.	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
శ్రీ పర్వతయ్య ఉన్నం అకౌంట్ నెం. 43681463533	NISSAN MAGNITE TEKNA EZ-SHIFT	AP40EZ 9070 Model 2024	రూ. 7,00,000/- రూ. 70,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 28.11.2025
సమయం ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ గం.04.00 వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 28.11.2025, సా॥ 04.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 10,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు: (1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర రెండు రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) తేది 12.11.2025 నుండి 27.11.2025 వరకు ఉ॥ 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు వాహనము తనిఖీ చేసుకోగలరు. కారు తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. చీఫ్ మేనేజర్ : 95735 97395 & రికవరీ ఏజెంట్ : 99663 93649. (5) ఇతర వివరములకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గురజాల బ్రాంచ్, గురజాల, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522415 నందు మరియు ఇ-వేలం కొరకు M/s PSB Alliance, https://www.baanknet.com. హెల్ప్‌లైన్ నెం.8291220220 నందు సంప్రదించవచ్చును.

తేది : 11.11.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : గురజాల SBI, గురజాల బ్రాంచ్

(c) eenadu

ఎంపీల్లా ప్రశ్నించారు.. స్పీకర్‌లా స్పందించారు

● ఆకట్టుకున్న మాక్ పార్లమెంటు

స్పీకరుగా విద్యార్థిని

సభ్యులు, మంత్రుల స్థానంలో బాలబాలికలు

ఉగ్రవాదం విషయంలో అధికార ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని ఓ ఎంపీ ప్రశ్నించగా.. త్రివిధ దళాలతో వారి చర్యలను తిప్పికొడుతున్నట్లు ప్రధాని బదులిచ్చారు.. గ్రామీణాభివృద్ధికి ఏం చేస్తున్నారని మరో సభ్యుడు నిలదీయగా.. ఇదిగో ఇన్ని చేశాం అంటూ సంబంధిత శాఖామాత్యుడు బోలెడు పత్రాలు చూపించారు.. విద్య, వైద్యం, రైల్వే, స్త్రీ, శిశు సంక్షేమం.. తదితర అంశాలపై అధికార, ప్రతిపక్ష ఎంపీల మధ్య చర్చలు సాగాయి. ఇదంతా దేశ రాజధాని దిల్లీలో కాదండోయ్.. సీతంపేటలోని ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం జరిగిన మాక్ పార్లమెంటు దృశ్యాలివి. ఆశ్రమ, గురుకుల విద్యాలయాల విద్యార్థులు ఎంపీలుగా వ్యవహరిస్తూ అలరించారు. ఎమ్మెల్యే జయకృష్ణ, పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీడీ అన్నాదొర, డీడీఈవో రామ్మోహనరావు తదితరులు వీక్షించారు.

– న్యూస్‌టుడే, సీతంపేట

శంబర సంబరం

● జనవరి 27న పోలమాంబ జాతర

ఉత్సవ తేదీలను ప్రకటిస్తున్న గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, చిత్రంలో అమ్మవారు

శంబర(మక్కువ), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ జాతర తేదీలను మంగళవారం ఖరారు చేశారు. చదురు గుడి ఆలయ ఆవరణలో ఈవో బి.శ్రీనివాస్, పెద్దల సమక్షంలో తేదీలను నిర్ణయించారు. జనవరి 26న తొలేళ్లు, 27న సిరిమానోత్సవం, 28న అంపకోత్సవం నిర్వహించనున్నారు. అంతకుముందు పోలమాంబ మేనత్త అయిన పెద పోలమాంబను డిసెంబరు 29న గ్రామానికి తీసుకువచ్చి వారంపాటు పూజలు చేస్తారు. జనవరి 5న పెద్దమ్మవారి తొలేళ్లు, 6న ప్రధాన ఉత్సవం, 7న అంపకోత్సవం చేపడతారు. అదే రోజు చిన్నమ్మవారిని(పోలమాంబ) గ్రామానికి తీసుకొచ్చేందుకు చాటింపు వేస్తారు. జనవరి 12 నుంచి రెండు వారాల పాటు పూజలు సాగనున్నాయి. అదే నెల 26, 27, 28న జాతర జరుగుతుంది. సర్పంచి వి.సింహాచలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పోలినాయుడు, ఉప సర్పంచి అల్లు వెంకటరమణ, ధర్మకర్త నైదాన తిరుపతి రావు, మాజీ ఛైర్మన్లు పూడి దాలినాయుడు, గెంజి కాశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహ ప్రవేశాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరైన ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన చోట బుధవారం గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు గృహనిర్మాణసంస్థ అధికారులు నాలుగు నియోజకవర్గాల్లోని నాలుగు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ పట్టణాలు, కురుపాం నియోజకవర్గానికి సంబంధించి గుమ్మలక్ష్మీపురంలో పలువురు లబ్ధిదారులు పాల్గొననున్నారు. మూడు పట్టణాల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం కింద 750 ఇళ్లు మంజూరయ్యాయి. వారికి పత్రాలను అందజేస్తారు.

ఇటుక కరిగిపోతోంది.. నాణ్యత తేలిపోతోంది!!

● నాడు- నేడు నిర్మాణాల దుస్థితిది

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఊడిపోయిన సిమెంటు

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నాడు- నేడు పనుల్లో నాణ్యత తేలిపోతోంది. ఇష్టారీతిన పనులు చేపట్టడం, నిధులు, సామగ్రి లేక నెలల తరబడి వదిలేయడంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయి. రెండో విడత పనులు 2023 జూన్ నాటికే పూర్తి కావాల్సి ఉన్నా.. నేటికీ కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థులు పాత బడుల్లోనే బిక్కుబిక్కుమంటున్నారు.

ఈ చిత్రాలు చూశారా.. ఇదెక్కడో గ్రామీణ ప్రాంతం కాదు.. జిల్లా కేంద్రం పార్వతీపురంలోని ఓ పాఠశాల భవనం దుస్థితి ఇది. నాడు- నేడు రెండో విడత కింద డీవీఎంఎం పాఠశాల ఆవరణలో అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక సకాలంలో రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. వర్షాలకు ఇలా రూపు కోల్పోయింది. ఇటుకలు కరిగిపోతున్నాయి. ప్రస్తుతం ఈ విద్యాలయంలో 300 మంది వరకు విద్యార్థులున్నారు. గదులు చాలక ఇబ్బంది పడుతున్నారు.

డీవీఎంఎం పాఠశాలలో నాచుపట్టిన గోడ

నిర్వహణ లేకే..

★ అప్పట్లో సకాలంలో నిధులు రాకపోవడంతో చాలా పనులు మధ్యలో ఆగిపోయాయి ★ చేసిన ప్రాంతాల్లో సిమెంటు నిర్మాణాలకు వాటరింగ్ అవసరం. ఎక్కడా కానరావడం లేదు ★ గోడలకు ప్లాస్టింగులు లేకపోవడంతో వర్షాలకు ఇటుకలన్నీ కరిగిపోతున్నాయి ★ పునాదుల లోతు తక్కువ కావడంతో కొన్ని ప్రాంతాల్లో ఒరిగిపోయాయి ★ అత్యవసరంగా కొన్ని అదనపు గదులు నిర్మించాల్సి ఉన్నా దృష్టిసారించడం లేదు.

ప్రాధాన్య క్రమంలో చేపడతాం..: నాడు- నేడు పనుల పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రాధాన్య క్రమంలో చేపట్టాలని భావిస్తున్నాం. ఈమేరకు ప్రతిపాదించాం. అనుమతులు వస్తే ముందుకెళతాం. మధ్యలో ఆగిపోయిన నిర్మాణాలపై దృష్టిసారిస్తాం. – తేజేశ్వరరావు, సమగ్ర శిక్షా ఏపీసీ

జిల్లాలో ఇలా.. పాఠశాలలు: 1503 రెండో విడతలో ఎంపిక: 521 మంజూరైన పనులు: 2,915 అదనపు తరగతి గదులు: 179 అంచనా విలువ: రూ.144.51 కోట్లు ఖర్చు చేసింది: రూ.55.45 కోట్లు

చిన్నారి.. ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి

● వేధిస్తున్న శ్వాస సంబంధిత రుగ్మతలు

★ గుమ్మలక్ష్మీపురానికి చెందిన నాలుగు నెలల చిన్నారి జలుబు, దగ్గుతో మూడు రోజులుగా శ్వాస తీసుకునేందుకు అవస్థ పడుతోంది. జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా.. వైరల్ ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించిన వైద్యులు అత్యవసర సేవల విభాగంలో ఉంచి చికిత్స అందించారు.

★ వీరఘట్టం మండలం కెల్ల గ్రామానికి చెందిన అయిదు నెలల బాబుకు జ్వరం, దగ్గు, జలుబు రావడంతో ఇంటి వద్ద మందులు వాడారు. తగ్గకపోవడంతో పార్వతీపురం ఆసుపత్రికి తీసుకురాగా.. బ్రోన్కియోలిటిస్‌గా గుర్తించారు.

ప్రత్యేక విభాగంలో చిన్నారులకు చికిత్స

వాతావరణంలో మార్పులు, మంచు, చలి ప్రభావంతో చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లా ఆసుపత్రిలోని చిన్న పిల్లల విభాగంలో అయిదు రోజుల్లో 281 మంది చేరారు. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలతో పాటు 170 మందికిపైగా శ్వాస సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. వీరిలో చాలా మందిని ఆసుపత్రిలోనే ఉంచి.. వైద్యం అందిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జిల్లాలో 37 పీహెచ్‌సీలు, మూడు ప్రాంతీయ, మూడు సీహెచ్‌సీలు, ఒక జిల్లా ఆసుపత్రితో పాటు 30 వరకు ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులకు రోజూ 580 నుంచి 600 మంది వరకు వస్తున్నారు. ప్రైవేటు వైద్యాలయాల్లో 300 మందికిపైగా వివిధ రుగ్మతలతో చేరుతున్నారు. ఇందులో ఆయాసం, దగ్గు, జలుబు, జ్వర పీడితులే 450-500 వరకు ఉంటున్నారు. మూడు నెలల నుంచి రెండేళ్లలోపు చిన్నారులు వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు గురవుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

వాతావరణంలో మార్పు, వైరస్ వ్యాప్తి వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. జలుబు, దగ్గు ఉన్న వారి దగ్గరకు పిల్లలను తీసుకెళ్లకూడదు. చల్లని ద్రావణాలు ఇవ్వకూడదు. తల్లి పాలు ఎక్కువగా పట్టాలి. రాత్రి, ఉదయం చల్లగాలిలో తిప్పకూడదు. వెచ్చని వాతావరణంలో ఉంచేందుకు ప్రయత్నించాలి.

– గణేష్ చైతన్య, చిన్నపిల్లల వైద్య నిపుణుడు

మన్యంలో పర్యాటకాభివృద్ధికి పెద్దపీట

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంలోని జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. సాలూరు మండలం దళాయివలస సమీపంలోని అడపరాయి జలపాతం వద్ద వెదురు నిర్మాణాలను మంగళవారం ఆమె ప్రారంభించారు. అభివృద్ధితో స్థానిక గిరిజనానికి ఉపాధి లభిస్తోందన్నారు. వసతి సౌకర్యాలతో పాటు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జలపాతం వద్ద ఆర్చీని ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

వెబ్‌సైట్ ప్రారంభిస్తాం..

కలెక్టర్ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాల్లో సౌకర్యాల వివరాలతో వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తామన్నారు. అంతకుముందు దళాయివలస గ్రామంలో బైక్‌రైడింగ్‌ను ప్రారంభించారు. డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యం- స్వచ్ఛతపై దృష్టి

సీతానగరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణుల ఆరోగ్యంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై సిబ్బంది దృష్టి సారించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి కోరారు. సీతానగరంలోని పీహెచ్‌సీని మంగళవారం సందర్శించి, పాత, కొత్త భవనాలను పరిశీలించారు. ఆన్‌లైన్‌లో హాజరు నమోదు తప్పనిసరి అని, ఆరోగ్య కేంద్రం పరిధిలో శతశాతం సుఖ ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించే సమయంలో పరిసరాలు అధ్వానంగా ఉంటే ఫొటో తీసి ఎంపీడీవోకు పంపించాలని సూచించారు. భవనాల చుట్టూ తుప్పలు తొలగించి కూరగాయలు పండించాలన్నారు. వైద్యాధికారిణి ఉషారాణి, ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దారు ప్రసన్నకుమార్, ఎంఈవో సూరిదేముడు, విద్యుత్తు శాఖ ఏఈ శశిభూషణ్‌రావు ఉన్నారు.

యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి: సీఎం

● అరసాడలో బయోగ్యాస్ ప్లాంటుకు శంకుస్థాపన

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, ఉపాధి కల్పించే స్థాయికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వంగర మండలం అరసాడలో రూ.102 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంట్‌కు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. పేదరికంలో పుట్టి, కష్టపడి ఉన్నత చదువులు చదివానని, చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఈ స్థాయికి వచ్చానని యువ పారిశ్రామికవేత్త, పీవీఎస్ గ్రూప్ ఎండీ పేడాడ రామ్మోహనరావు పేర్కొన్నారు. ఆయనను సీఎం అభినందించారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ 13.8 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంటుతో ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 5 వేల మంది రైతులకు ఉపాధి కలుగుతుందన్నారు. తొమ్మిది నెలల్లో పూర్తిచేసి వచ్చే దసరాకు ప్రారంభిస్తామన్నారు. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోండ్రు మురళీమోహన్, అదితి గజపతిరాజు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు. వీరంతా రాజాం తహసీల్దారు కార్యాలయం నుంచి వీక్షించారు.

విద్యార్థులెలా మరణించారు.. మీరేం చేశారు!

● నివేదికలు కోరిన మానవ హక్కుల సంఘం

పార్వతీపురం, న్యూస్‌టుడే: కురుపాంలోని గురుకుల పాఠశాలలో చదువుతూ.. ఈ ఏడాది సెప్టెంబరు 25, అక్టోబరు 1న అంజలి, కల్పన మృతిచెందడంపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇందులో భాగంగా ఆ సంఘం నియమించిన యతి ప్రకాశ్ శర్మ, సంజయ్‌కుమార్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విద్య, వైద్యం, సంక్షేమ, వనరుల విభాగం అధికారులతో సమావేశమయ్యారు. మరణాలకు ముందు, తర్వాత చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. కేవలం యంత్రాంగాన్ని తప్ప ఇతరులను లోపలకు అనుమతించలేదు. వాస్తవ పరిస్థితులు తెలుసుకుని నివేదించడానికి మాత్రమే వచ్చామని గిరిజన జేఏసీ ప్రతినిధులకు తెలిపారు. సమాచారం కావాలనుకుంటే ఎన్‌హెచ్‌ఆర్‌సీకి నేరుగా 'మెయిల్' చేయాలన్నారు. 'న్యూస్‌టుడే'కు అందిన సమాచారం మేరకు బృందం పలు విషయాలను ప్రస్తావించినట్లు తెలిసింది.

విచారణ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న గిరిజన జేఏసీ నేతలు

శాఖల వారీగా..

తొలుత బృందం సభ్యులు కురుపాం గురుకుల ప్రిన్సిపల్‌తో మాట్లాడినట్లు సమాచారం. విద్యార్థులకు పచ్చకామెర్లు ఎప్పుడు వచ్చాయి? ఏం చేశారని ప్రశ్నించగా.. అక్టోబరు 21న వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ★ గురుకులంలో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు నీటిపరీక్షల నిర్వహణకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజినీరును ఆదేశించారు. ★ సెప్టెంబరు 19న ఆర్వో ప్లాంటు పాడైనట్లు సమాచారం ఇచ్చామని వివరించారు. ★ పాఠశాలను సందర్శించినట్లు ఎంఈవో తెలియజేయగా, ఆయా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ★ జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు. ★ మరో రెండురోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధిత కుటుంబీకులతో మాట్లాడే అవకాశముంది.

★ అనారోగ్యం పాలైన విద్యార్థులకు అందించిన వైద్య సేవలపై డీఎంహెచ్‌వో భాస్కరరావు నుంచి వివరాలు సేకరించారు. బృందం నిర్వహించిన సమావేశంలో పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి నాగశివజ్యోతి, గిరిజన సంక్షేమ డీడీ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు

రైల్వే స్టేషన్‌లో డాగ్‌స్క్వాడ్ బృందం

దిల్లీలో భారీ పేలుడు సంభవించిన నేపథ్యంలో జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, బెలగాం సమీపంలోని రైల్వే స్టేషన్ పరిధిలో సీఐ మురళీధర్ ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహించారు. టిక్కెట్ల విక్రయ కేంద్రంతో పాటు విశ్రాంత గదుల్లో ఉన్న ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు. జీఆర్పీ హెచ్‌సీ రత్నకుమార్, ఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం



రైతుల అభిప్రాయమే ప్రామాణికం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో ప్రతి రైతు అభిప్రాయాన్ని సేకరించే వ్యవస్థను ప్రభుత్వం రూపొందించిందని, దీన్ని ప్రామాణికంగా తీసుకుని ముందుకెళ్లాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మిల్లు యజమానులతో మాట్లాడారు. రైతుల క్షేమం కోరి ధర్మబద్ధంగా అందరూ వ్యవహరించాలని, తేమ శాతాల్లో తేడాలు రాకుండా చర్యలు చేపడతామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది అన్నదాతల వద్దకు వెళ్లి తేమను పరిశీలించాలని ఆదేశిస్తామన్నారు. ట్రక్‌షీటు రాసిన తర్వాత పంటను మిల్లులకు తరలిస్తున్నామని చెప్పారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత హమాలీలు అందుబాటులో ఉండడం లేదనే కారణంగా.. ఆలోపే వాహనాలను పంపించే ఏర్పాటు చేస్తామన్నారు. బ్యాంకు గ్యారెంటీల చెల్లింపునకు, మిల్లర్లకు రావాల్సిన బకాయిలకు లింకు పెట్టొద్దని, ఎప్పటి పని అప్పుడు చేయకుంటే రైతులు ఇబ్బందిపడతారని జేసీ అన్నారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా ప్రబంధకుడు శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి బాలసరస్వతి, మిల్లర్లు పాల్గొన్నారు.

మిల్లర్లతో మాట్లాడుతున్న జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

(c) eenadu

గంటలో ఎకరం చేను కోసేస్తా..

కోత యంత్రం వినియోగంలో సమయం, కూలీల ఖర్చు ఆదా అవుతోందని రైతులు తెలిపారు. మండలంలో కర్రివలస, అమ్మవలస గ్రామాలకు చెందిన నలుగురు రైతులకు ప్రభుత్వం రాయితీపై వరి కోత యంత్రాలను అందించింది. సాధారణంగా ఎకరా వరికోతకు పదిమంది కూలీలు అవసరమని రూ.300 చొప్పున రూ.3 వేలు ఖర్చు అవుతోందని తెలిపారు. కోత యంత్రంతో ఎకరాకు లీటర్నర పెట్రోలు, యంత్రానికి అద్దె, కోతకు వచ్చిన డ్రైవర్‌కు బేటా మొత్తం రూ.1,100 నుంచి 1,200 వరకు అవుతోందని రైతులు తెలిపారు. కూలీలు రోజుకు ఎకరాకు మించి కోయలేరని, యంత్రం వినియోగంతో ఎకరా వరిచేను కోతకు గంట సమయం సరిపోతుందని రైతులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

కొత్త భవనం ఉన్నా ఎన్నాళ్లీ అవస్థ!

ఇరుకు గదిలో సమావేశం ఇలా..

పాలకొండలోని 35 వేల మందికి వైద్యసేవలు అందించే పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని వసతి సమస్య వేధిస్తోంది. ప్రస్తుతం మురళీమోహన్ నగర్‌లో అద్దె భవనంలో ఈ కేంద్రం కొనసాగుతోంది. గదులు ఇరుకుగా ఉండడంతో వరండాలోనే వైద్యసేవలు అందిస్తున్నారు. సిబ్బంది సమావేశాలు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పరికరాలు వినియోగించేందుకు వీలు కాని పరిస్థితి. ఈ కేంద్రం కోసం రూ.80 లక్షలతో నూతన భవనం సమీపంలోనే నిర్మించినా ప్రారంభం మాత్రం కాలేదు. నిర్మాణం పూర్తయ్యిందని, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు మళ్లించి, భవనం అప్పగిస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

కళ్లముందు కూలుతోంది.. కంటిపై కునుకులేకుంది!

జిల్లా కేంద్రం బెలగాం ఎస్ఎన్‌పీ కాలనీలోని భవనంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల(బీసీ) వసతిగృహంలోని 32 మంది విద్యార్థులు బిక్కు.. బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. పదేళ్లుగా అద్దె భవనంలో దీన్ని నిర్వహిస్తున్నారు. పైకప్పు పెచ్చులూడి, గోడలు బలహీనంగా మారి ప్రమాదకరంగా ఉన్నాయి. సోమవారం రాత్రి భవనం ముందు భాగంలోని స్లేడు పెద్ద శబ్దంతో కూలింది. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందోనని ఆందోళనతో గడుపుతున్నారు. వేరేచోటుకు విద్యార్థులను తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అప్పన్న చెప్పారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

పెచ్చులూడుతున్నఅద్దె భవనం

కూలిన బీసీ బాలికల వసతి గృహం ముందు భాగం

14న వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను మండలంలోని కొండవెలగాడలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెదేపా విశాఖ ఉత్తర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, మండలాధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతర జిల్లాలకు చెందిన మహిళలు, పురుషులు జూనియర్, సీనియర్ విభాగాల్లో పాల్గొనవచ్చన్నారు. జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు కొనసాగుతాయని వివరించారు. పట్టణ అధ్యక్షుడు అప్పలనాయుడు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ.లక్ష్మునాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శి రాము పాల్గొన్నారు.

సీటీయూలో తరంగ్

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న విద్యార్థి ప్రతినిధులు

విజయనగరం విద్యావిభాగం: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో ఈ నెల 14న తరంగ్ 2025(ఫెస్ట్) నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం విద్యాలయంలో విద్యార్థి ప్రతినిధులు గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

బ్యాంకుల్లో ఖాళీలు భర్తీచేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రైవేటు బ్యాంకులు తమ ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ మంగళవారం ఫెడరల్ బ్యాంకు బ్రాంచి వద్ద ఏఐబీఈఏ(ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్) సమస్యల కమిటీ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకు శాఖల ఉద్యోగులు ధర్నా చేశారు. సిబ్బందిపై వేధింపులు ఆపాలని, ప్రైవేటు బ్యాంకులను జాతీయికరణ చేయాలని, వాటిలో ఉద్యోగుల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కమిటీ అధ్యక్షుడు బి.వి.ప్రసాద్, కార్యదర్శి మురళీ శ్రీనివాస్, వివిధ ప్రైవేటు బ్యాంకుల నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే బహుజనుల సంక్షేమం

బీసీవై వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

ఐక్యత చాటుతున్న రామచంద్రయాదవ్, వెంగళరావుయాదవ్, ఇతర నాయకులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: బహుజనుల రాజ్యాధికారం దిశగా భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) ధర్మ పోరాటం చేస్తుందని వ్యవస్థాపకుడు బోడె రామచంద్రయాదవ్ చెప్పారు. విజయనగరం కొండకరకం సమీపంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్తిక వనభోజన మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 85 శాతం ఉన్న బహుజన ప్రజలు రాజ్యాధికారం లేకపోవడంతో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారమే ముఖ్యమన్నారు. ప్రజాధనం దుర్వినియోగమైనా, సహజ వనరులు దోపిడీ చేసినా ప్రశ్నిస్తానని.. అణగారిన ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావుయాదవ్, జిల్లా అధ్యక్షుడు మన్యాల కృష్ణయాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇసరపు శేఖర్‌యాదవ్, ముచ్చురామలింగస్వామి తదితరులు పాల్గొని సంఘ ఐక్యతపై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు మన్యాల కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వనమహోత్సవంలో శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించారు. ఇసరపు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బోడె రామచంద్రయాదవ్‌కు మద్దతుగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, గజమాలతో సత్కరించారు.

అమ్మకు అండగా..!

గర్భిణులకు ప్రభుత్వ ప్రోత్సాహకం

న్యూస్‌టుడే, కొమరాడ, భామిని

గర్భిణులకు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన(పీఎంఎంవీవై) అమలు చేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడం, మరణాల సంఖ్య తగ్గించడం, పేద మహిళలకు కాన్పు సమయంలో ఖర్చులకు సాయం చేయడమే ఈ పథకం లక్ష్యం. అర్హత కలిగిన మహిళలు వారి పేర్లను నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. గతంలో వైద్యాఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి దీన్ని తీసుకొచ్చారు

తొలిసారి గర్భం దాల్చిన మహిళలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలి. మొదటి కాన్పులో మొత్తం రూ.5 వేలు నేరుగా మహిళ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. గర్భధారణ జరిగి నమోదైతే రూ.వెయ్యి, అక్కడి ఆరునెలలకు పరీక్షలు చేసుకున్నప్పుడు రూ.2 వేలు, బిడ్డ పుట్టాక రూ.2 వేలు చెల్లిస్తారు. రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే రూ.6 వేలు పొందే అవకాశముంది. దీంతోపాటు పోషకాహారం కూడా అందిస్తారు.

గర్భిణుల వివరాలు తెలుసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్త

వీరు అర్హులు?.. గర్భిణులు 18 ఏళ్లు నిండినవారై ఉండాలి. గర్భం దాల్చిన మూడు నెలల్లోపు పేర్లను సమీప అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి. తెల్ల రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్సు కాపీలు తప్పనిసరిగా ఉండాలి. తిరస్కరణకు గురైతే అంగన్‌వాడీని సంప్రదించాలి.

1,500 మంది నమోదు..

జిల్లావ్యాప్తంగా 4,600 మంది గర్భిణులుంటే ఈ నెల ఒకటి నాటికి 1,500 మంది వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తిచేశారు. ఇంకా కొంతమంది చేసుకోవల్సి ఉంది. ఆధార్ ఈకేవైసీ కాకపోవడంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తున్నాయి. ఆరు నెలల వరకు దరఖాస్తు చేసుకోవడానికి వీలు కలుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగినులకు ఈ పథకం వర్తించదు.

నమోదు ప్రక్రియ వేగవంతం

జిల్లాలో 2,076 అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ నమోదు జరుగుతోంది. సాంకేతిక సమస్యలుంటే వెంటనే వాటికి అనుసంధానంగా ప్రసవాలను జతచేసి అర్హత ప్రకటించడానికి అవకాశం ఉంది. పెండింగ్‌లో ఉన్నవారు కేంద్రాలకు వెళ్లి సంప్రదించాలి. కొత్త వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటాం. తొలి కాన్పులో ఏ బిడ్డ అయినా సాయం అందిస్తాం. రెండో ప్రసవంలో ఆడపిల్ల జన్మిస్తేనే పథకానికి అర్హులు.
– కనకదుర్గ, ఐసీడీఎస్ పీడీ, మన్యం జిల్లా

సాంకేతికతతోనే సుస్థిర అభివృద్ధి

ప్రసంగిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుబ్బారావు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధిలో ఎంఎస్‌ఎంఈ రంగం కీలకపాత్ర పోషిస్తుందని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఉపకులపతి వి.వి.సుబ్బారావు అన్నారు. 'సాంకేతిక ఆవిష్కరణల ద్వారా ఎంఎస్‌ఎంఈల బలోపేతం-మేధోసంపత్తి హక్కులు, సాంకేతిక బదిలీ-వాణిజ్యీకరణ' అంశంపై విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యశాలలో ప్రధాన అతిథిగా ప్రసంగించారు. విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు సృజనాత్మకతను పెంపొందించుకుని, కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ జి.జయసుమ మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈ, స్టార్టప్‌లకు సాంకేతిక సహకారం అందించడంతో జాతీయ సంస్థ ఎన్‌ఆర్‌డీసీ తోడ్పాటు, విశ్వవిద్యాలయం సంస్థతో కొనసాగిస్తున్న భాగస్వామ్యాన్ని వివరించారు. జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ, ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జేఎన్‌టీయూ జీవీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌ఆర్‌డీసీ విభాగాధిపతి బి.కె.సాహు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కపగంటి శ్రీనివాస్, ఎంఎస్‌ఎంఈ ప్రతినిధులు, వ్యాపార వేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీ వారీగా రైతుల కోసం ప్రణాళిక

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సొసైటీల ద్వారా రైతులకు లబ్ధిచేకూరేలా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) ఛైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. జిల్లాలో నూతనంగా నియమితులైన 46 పీఏసీఎస్ అధ్యక్షులకు మంగళవారం ఓ ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయాలన్నారు. రాబోయే కాలంలో వ్యవస్థ బలోపేతానికి పాలక వర్గాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిపాజిట్లపై అధిక వడ్డీ విషయమై గ్రామస్థాయి నుంచి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్, డీసీసీబీ సీఈవో సి.హెచ్. ఉమామహేశ్వరరావు, జీఎం బీఎస్ఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ ఈశ్వరరావు, ఆప్కాబ్ సీటీటీ డైరెక్టర్ జి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర దక్కేలా.. రైతు కష్టాలు తీరేలా

రాజాంలో నేడు పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజాం, న్యూస్‌టుడే: పత్తి రైతులు దళారుల వద్ద మోసపోకూడదని, మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా జిల్లాలో రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీలో భారత పత్తి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారు. రాజాం, బాడంగి, భోగాపురం, బొబ్బిలి, బొండపల్లి, చీపురుపల్లి, దత్తిరాజేరు, గజపతినగరం, మెంటాడ, మెరకముడిదాం, నెల్లిమర్ల, రామభద్రపురం, రేగిడి, సంతకవిటి, తెర్లాం మండలాల్లో 6,234 ఎకరాల్లో పత్తి సాగవగా.. 5,298.70 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు.

క్వింటా రూ.8,110.. పొడుగు పింజ రకం పత్తి మద్దతు ధర క్వింటాకు రూ.8,110.. పొట్టి పింజ రకం క్వింటా రూ.7,710గా ప్రకటించారు. తేమ 12 శాతంలోపు ఉండేలా చూసుకోవాలి. కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకుని, స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. సూచించిన సమయానికి తీసుకెళ్లి విక్రయించాలి. గుడ్డిపత్తి కాయలు, రంగుమారిన, పురుగుపట్టిన, ముడుచుకుపోయిన కాయలను వేరుచేసి శుభ్రం చేసుకోవాలి. పంట విక్రయించాక రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారు. మార్కెట్లో పత్తి రేటు మద్దతు ధర కంటే తక్కువ ఉన్నంత కాలం సీసీఐ కొనుగోలు చేస్తుంది. రాజాంలో అధికారికంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటును ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ప్రారంభించనున్నారు. దీనికి అనుబంధంగా రామభద్రపురంలోని జిన్నింగ్ మిల్లులోనూ కొనుగోలు చేస్తారు. రైతులకు రవాణా భారం తగ్గించేందుకు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి రవికిరణ్ తెలిపారు.

దీక్షా వస్త్రాలతో వెళితే అడ్డుకున్నారు..

పాఠశాల వద్ద విద్యార్థికి చేదు అనుభవం

విద్యార్థిని బయట అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు

గరివిడి, న్యూస్‌టుడే: మాల ధరించి పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని గేటు బయటే సెక్యూరిటీ గార్డు అడ్డుకుని లోపలకు పంపని ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వీడియో వైరల్ కావడంతో దీనిపై వివాదం తలెత్తింది. గరివిడి మండల కేంద్రంలోని గోదావరి దేవి సరాఫ్ సీనియర్ సెకండరీ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న కె.డిల్లీశ్వరరావు మాలధారణతో మంగళవారం పాఠశాలకు వెళ్లగా సెక్యూరిటీ గార్డు గేటు బయటే నిలిపివేశారు. స్థానికులు ప్రశ్నించగా.. మాలధారణతో వస్తే పంపించవద్దని ప్రిన్సిపల్ చెప్పారని తెలిపారు. సమాచారం అందుకున్న విశ్వ హిందూ పరిషత్తు సభ్యులు పాఠశాల వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యం అనుమతించడంతో వివాదం సద్దుమణిగింది. సెక్యూరిటీ గార్డులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, అలా ఎందుకు చెప్పారో తెలీదని ప్రిన్సిపల్ బి.రవి అన్నారు. విద్యార్థులు మాల ధరించి వస్తే అనుమతించాలనే ఉత్తర్వులున్నాయని, అనుమతించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని గరివిడి ఎంఈవో పి.రామారావు హెచ్చరించారు.

ఉద్యోగినిని వేధిస్తున్న ఒకరి అరెస్టు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగిని వేధిస్తున్న వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కొట్టాం పీహెచ్‌సీ పరిధిలో ఓ మహిళా ఉద్యోగిని ఎల్.కోట మండలం ఖాసాపేట గ్రామానికి చెందిన కొటాన ఎర్నాయుడు కొద్ది రోజులుగా వేధిస్తున్నాడు. ఉద్యోగం పోయేలా చేస్తానని బెదిరించాడు. దీంతో గత నెల 26న ఎస్.కోట పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

ఏమార్చి.. ఏటీఎం కార్డు మార్చేసి!

కొత్తవలస, న్యూస్‌టుడే: బ్యాంకు ఏటీఎం కార్డు మార్చేసి రూ.47 వేలు కాజేసిన ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడి వివరాల మేరకు.. కొత్తవలసకు చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఈ నెల 3న నగదు తీసేందుకు ఏటీఎం వద్దకు వెళ్లారు. పక్కనే ఉన్న వ్యక్తికి కార్డు ఇచ్చి రూ.వెయ్యి డ్రా చేశారు. తర్వాత ఆగంతకుడు వేరే కార్డు ఇచ్చి వెళ్లిపోయాడు. విశ్రాంత ఉపాధ్యాయుడు 7న నగదు తీసేందుకు ప్రయత్నించగా రూ.163.31 మాత్రమే ఉన్నట్లు తెలిసి ఆశ్చర్యపోయారు. దుండగుడు విశాఖలో నగదు ఉపసంహరించినట్లు గుర్తించారు. దీనిపై పోలీసులను అడగ్గా ఫిర్యాదు అందలేదన్నారు.

ఎమ్మార్సీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాలలోని ఓ గదిలో నిర్వహిస్తున్న కార్యాలయం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండల విద్యా వనరుల కేంద్రం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని విద్యాశాఖాధికారులు చాలా కాలంగా కోరుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఎమ్మార్సీ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.53 లక్షలు మంజూరు చేసినా స్థలం లేని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ, ఐటీడీఏ కార్యాలయాల చుట్టూ విద్యాశాఖాధికారులు తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. జిల్లాలో 13 ఎమ్మార్సీ పునర్నిర్మాణ పనులకు సమగ్ర శిక్షా నుంచి రూ.6.89 కోట్లు మంజూరయ్యాయి. చాలాచోట్ల పనులు ప్రారంభించారు. ప్రస్తుతం సీతంపేట మండల విద్యా వనరుల కేంద్రం స్థానిక బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని ఓ గదిలో అవస్థలు పడుతూ నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం ఐటీడీఏలో ఎంఈవోలు, ఉపాధ్యాయులు వెళ్లి స్థలం కేటాయించాలని కోరారు. మంగళవారం సైతం ఐటీడీఏకు వెళ్లారు. దీనిపై స్థానిక ఎంఈవో ఎం.ఆనందరావు వద్ద ప్రస్తావించగా అధికారులకు పలుమార్లు స్థలం కేటాయించాలని కోరినా ఫలితం లేదన్నారు.

చెత్త వేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ మండల కేంద్రంలోని దుకాణాల వద్ద చెత్తను చూసి కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తను సంబంధిత యజమానులతో ఎత్తించారు. అవసరమైతే దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. దుగ్గేరు రోడ్డు నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు నడుచుకుంటూ వెళ్లారు. చాలా ప్రాంతాల్లో చెత్తను చూసి పంచాయతీ ఈవో బి.శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

క్రికెట్ విజేత విజయనగరం

115 పరుగులు చేసిన విఘ్నేష్

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ఆధ్వర్యంలో రెండు రోజులుగా విజ్జీ మైదానంలో జరుగుతున్న అండర్-14 క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఇందులో శ్రీకాకుళం జట్టుపై విజయనగరం జట్టు విజయం సాధించింది. విజయనగరం జట్టు బ్యాట్స్‌మెన్ పి.విఘ్నేష్ 115 పరుగులతో నాటౌటుగా నిలిచాడు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

HOUSE FOR SALE

విజయనగరం-ప్రియనగర్ కాలనీ D-మార్ట్ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. సం|| 9441749727.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

ప్రేమపాశం పంచారు.. ప్రాణాలకు ఊపిరిపోశారు..

అభిషేక్ (పాతచిత్రం)

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: అందివచ్చిన కుమారుడు అండగా నిలుస్తాడని ఆ తల్లిదండ్రులు ఎన్నో కలలు కన్నారు. కొడుకు ఎదుగుదల చూసి ఎంతో సంబర పడ్డారు. ఆశలన్నీ రోడ్డు ప్రమాదం రూపంలో ఆవిరయ్యాయి. గాయపడిన తమ కుమారుడు బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడని వైద్యులు వెల్లడించడంతో శోకసంద్రంలో మునిగిపోయారు. వైద్యులు తమ కుమారుని అవయవాలు దానం చేయాలని సూచించగా దుఃఖం దిగమింగి అతి కష్టం మీద అంగీకరించారు. వివరాల్లోకి వెళితే..

మండలంలోని పెదమానాపురం గ్రామానికి చెందిన గొటివాడ అభిషేక్(18), చింతాడ సుశాంత్(15) అనే ఇద్దరు యువకులు మరడాం గ్రామ సమీపంలో లారీ, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అభిషేక్ బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో అక్కడి వైద్యుల సూచన మేరకు శ్రీకాకుళం జిల్లా రాజోలులోని జెమ్స్ ఆసుపత్రిలో అవయవదానం చేయడానికి కుమారుడి భౌతికాయాన్ని తరలించారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మంగళవారం రాత్రికి అవయవాలను వైద్యులు తీయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అభిషేక్ తండ్రి సురేష్ తాపీ పని చేస్తుంటారు. తల్లి విజయ గృహిణి. అభిషేక్ ఇంటర్ పూర్తి చేసి ఐటీఐలో చేరాడు. దీనిపై ఎస్.బూర్జవలస ఎస్సై రాజేష్ వద్ద ప్రస్తావించగా అవయవదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాన్‌ను ఢీకొన్న లారీ

15 మందికి గాయాలు



డివైడర్ పైకి దూసుకెళ్లిన వాహనం

నరసన్నపేట, పోలాకి, న్యూస్‌టుడే: నరసన్నపేట సమీపంలో జాతీయ రహదారిపై జడూరు కూడలి వద్ద మంగళవారం సాయంత్రం ఓ లారీ వ్యాన్‌ను ఢీకొనడంతో 15 మందికి గాయాలయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సిరిపురం గ్రామానికి చెందిన 17 మంది వ్యాన్‌లో రావివలస, కోటబొమ్మాళి ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించేందుకు బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో జడూరు కూడలి వద్దకు చేరుకునే సరికి.. వెనక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో వ్యాన్ అదుపు తప్పి అవతలి రోడ్డులో డివైడర్ పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. వ్యాన్‌లో ఉన్న సూరిబాబు, విజయ, అప్పారావు, ఈశ్వరరావు, సాయి, శ్యామలరావు, లక్ష్మీకాంతం, లక్ష్మీతులసి తదితరులు గాయపడ్డారు. క్షతగాత్రులను శ్రీకాకుళం, నరసన్నపేట ఆసుపత్రులకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ చెప్పారు.

ఆసుపత్రి నిర్మాణం.. ఆగుతూ.. సాగుతూ..!

న్యూస్‌టుడే, సాలూరు

రెండు సార్లు శంకుస్థాపన చేశారు.. ఆరేళ్లు అవుతోంది.. అయినా వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి రాని పరిస్థితి. చేసిన పనులకు సకాలంలో బిల్లులు ఇవ్వక ఆగుతూ.. సా..గుతున్నాయి.

సాలూరు నియోజకవర్గ కేంద్రంలో సామాజిక ఆసుపత్రికి ప్రతిరోజూ 300 వరకు ఓపీ ఉంటుంది. పట్టణంతో పాటు పాచిపెంట, మక్కువ, రామభద్రపురం, ఒడిశా సరిహద్దు గ్రామాల నుంచి వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. దీంతో 30 పడకల నుంచి వంద పడకలకు అప్‌గ్రేడ్ చేశారు.

పూర్తికాని వంద పడకల ఆసుపత్రి భవనం

ప్రభుత్వాలు మారినా..

భవన నిర్మాణానికి రూ.17 కోట్లు 2019లో మంజూరయ్యాయి. 2019లో ఓసారి, 2020లో మరోసారి శంకుస్థాపన చేశారు. రెండు ప్రభుత్వాలు మారాయి. పనులు అలాగే ఉన్నాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో 56 మంచాలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ ఒక్కో రోజు 500 పైబడి వస్తోంది. ఆసుపత్రిలో చేరిన రోగుల సంఖ్య కూడా 100 నుంచి 150కి చేరుతోంది. తప్పనిసరి పరిస్థితిలో ఒకే బెడ్‌పై ఇద్దరు ముగ్గురు రోగులను ఉంచి వైద్యం అందిస్తున్నారు. వసతి సమస్యతో రోగులతోపాటు వైద్యులు, సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు.

- తుపాను సమయంలో పాత భవనాలు కారిపోయి, పైకప్పు పడిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భవనం ప్రారంభంపై ఏడాదిగా నేడు రేపు అంటూ ప్రకటనలే తప్ప పనులు జరగడం లేదు.
- నూతన భవనంలో విద్యుత్తు, తాగునీరు, ఆక్సిజన్ పైప్‌లైన్, అగ్నిప్రమాద నివారణ సామగ్రి, అంబులెన్స్ వచ్చేందుకు అంతర రోడ్డు, మంచాలు, శస్త్రచికిత్సల గది లైట్లు, సామగ్రి వంటివి ఏర్పాటు చేయలేదని ప్రభుత్వాసుపత్రుల జిల్లా పర్యవేక్షకులు నాగభూషణరావు కూడా గుర్తించారు. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

బిల్లులు రాలేదు..

చేసిన పనులకు బిల్లులు మంజూరు కాలేదు. మరో రూ.2.50 కోట్ల అదనపు నిధులు మంజూరు చేయాలని కోరాం. వచ్చినవెంటనే పనులు పూర్తిచేసి ప్రారంభిస్తాం.
– నరేంద్రనాథ్ రెడ్డి, డీఈ

షెల్టర్ ఉంది.. సౌకర్యాలే కరవు

రాయిగుడ్డివలస గ్రామ సమీప కూడలిలో నిర్మించిన విశ్రాంతి భవనం పూర్తిగా పాడైంది. కొద్దిపాటి మరమ్మతులకు గురైన భవనాన్ని అధికారులు పట్టించుకోలేదు. ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన బాటసారులు, ప్రయాణికులు సేద తీరేందుకు కూడలిలో ఈ భవనం నిర్మించారు. లోపల సిమెంటు బెంచీలను గుర్తుతెలియని వ్యక్తులు పట్టుకుపోయారు. మరమ్మతులు చేపట్టాలని రాయిగుడ్డివలస, భీమందొరవలస, నీలంవలస, అడారివలస తదితర గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

ట్యాంకులు పాడై ఇబ్బందులు

బందలుప్పి గ్రామంలో 30 ఏళ్ల క్రితం నాటి రక్షిత ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి. అడుగు భాగంలో సిమెంటు గోడలు బీటలు వారాయి. దీంతో తాగునీరు లీకై, కలుషితం అవుతోందని మందిరం వీధి, గొల్లవీధి వాసులు వాపోతున్నారు. ట్యాంకులు శుభ్రం చేసిన దాఖలాలు లేవని అంటున్నారు. పాడైపోవడంతో శుభ్రం చేసేందుకు వీలుగా లేవని, అనుమతిస్తే కొత్తవి కడతామని సర్పంచి ప్రమీల అన్నారు. చర్యలు తీసుకుంటామని ఏఈ బసవరాజు చెప్పారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

తవ్వి.. వదిలేస్తే ఎలా?

తుమరాడలో ఇంటింటి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు నాలుగు నెలల కిందట గ్రామమంతా రోడ్డుకి ఇరువైపులా గోతులు తవ్వారు. ఆపై పైపులు ఏర్పాటు చేసిన అధికారులు నేటికీ తాగునీటి సరఫరా చేయలేదు. దీనికితోడు తవ్విన గోతులు అలాగే వదిలేశారు. గ్రామానికి జలజీవన్ మిషన్ నిధులు రూ.66 లక్షలు మంజూరు చేశారు. గుత్తేదారుడు 700 గృహాలకు పైపులు వేసి, కనెక్షను ఇవ్వకుండా వదిలేశారు. పనులు పూర్తి చేయించి తాగునీరందిస్తామని నీటి సరఫరా విభాగం జేఈ పవన్‌కుమార్ అన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

కంచే గేటు!

కొత్తవలస పంచాయతీ గదబకరకవలస ప్రాథమిక పాఠశాలకు నాలుగు నెలల కిందట ప్రహరీ నిర్మించినా.. ఇప్పటివరకు గేటు పెట్టలేదు. దీంతో పాఠశాలలోకి ఎవరూ వెళ్లకుండా ఉపాధ్యాయులు తాత్కాలికంగా ఇలా ఓ కంచెను ఏర్పాటు చేశారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ వరలక్ష్మి మాట్లాడుతూ.. బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల పనులు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే గేటు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

అభివృద్ధి పనులు వేగవంతం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌ను పాలకొండ, పాతపట్నం ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, మామిడి గోవిందరావు ప్రత్యేకంగా కలిశారు. పీవో ఛాంబర్‌లో సమావేశమై పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మెరుగైన విద్య, ఆరోగ్యం, రక్షిత తాగునీరు వంటి మౌలిక సదుపాయాల విస్తరణపై చర్చించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, కూటమి నాయకుడు ఐ.పవన్ తదితరులు పాల్గొన్నారు.

పీవోతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: పాలకొండలో పలుచోట్ల విద్యుత్తు స్తంభాలపై లతలు ఉన్నాయి. - **రమేష్, పాలకొండ**
❖ పూర్తిస్థాయిలో తొలగిస్తాం. **-దేవీ వరప్రసాద్, నగర పంచాయతీ ఏఈ** – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: అడారు పంచాయతీ జిల్లేడువలసలో కాలువలు పూడికతో నిండాయి. వాడుక నీరు రోడ్డుపైకి వస్తోంది. **- అప్పన్న, జిల్లేడువలస** ❖ పరిశీలించి, కార్యదర్శిని అప్రమత్తం చేస్తాను. **- పాపారావు, ఉప ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

?: పాలకొండ గారమ్మ కాలనీ చర్చి వీధిలో విద్యుత్తు దీపాలు వెలగడంలేదు. **-రాజు, పాలకొండ** ❖ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తాం. **-దేవీవరప్రసాద్, ఏఈ** -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: ఉదయపురం నుంచి కాకితాడ గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారింది. **- రాఘవేంద్ర, స్థానికుడు** ❖ ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేస్తాం. **- ఎస్.అప్పారావు, జేఈ ఐటీడీఏ** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

పట్టణానికి అమృత ధారలెప్పుడో..?

ట్యాంకర్ల వద్ద పట్టణ వాసుల కష్టాలు

ఏడేళ్లవుతున్నా పూర్తికాని స్థల సేకరణ

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: గత తెదేపా ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం నాన్ అమృత్‌లో భాగంగా పాలకొండ నగర పంచాయతీలో పథకాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. దీంతో దాహం తీరనుందని పట్టణవాసులు భావించారు. కానీ 2018లో టెండర్లు పూర్తయినా.. నేటికీ స్థల సేకరణ జరగక ఇబ్బందులు తప్పడం లేదు. ఆపై వచ్చిన వైకాపా విస్మరించడంతో అక్కడితో ఆగిపోయాయి. దీంతో ట్యాంకర్ల నీరే దిక్కవుతోంది.

నాలుగు మంజూరైనా..

నాన్ అమృత్‌లో భాగంగా పాలకొండ పట్టణంలో నాలుగు రక్షిత పథకాల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించారు. జగన్నాథస్వామి ఆలయం వద్ద, నగర పంచాయతీ కార్యాలయం వద్ద, సీతంపేట రహదారిలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో, ఆర్టీసీ డిపో వెనుక వైపు స్థలాలు గుర్తించారు. వీటిలో ఆర్అండ్‌బీ, డిపో వెనుక స్థలాలు నేటికీ స్వాధీనం చేసుకోలేదు. 57 కి.మీ మేర విస్తరణ పైపులైన్లు, 4 కి.మీ మేర ప్రధాన పైపులు వేసేందుకు నిర్ణయించారు. ఇప్పటివరకు 5.6 కి.మీ. మేర మాత్రమే విస్తరణ పైపులు వేశారు. మిగతా పనుల ఊసే లేదు.

అంచనాలు పెరిగిపోయాయి

గతంలో ఈ నాలుగు పథకాలకు రూ.57 కోట్లు విడుదల చేశారు. సకాలంలో పనులు పూర్తికాకపోవడంతో అంచనాలు పెరిగాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మరోమారు అంచనాలు పెంచి టెండర్లు పిలిచారు. ఇటీవల మళ్లీ రూ.70 కోట్లతో టెండర్లు పిలిచారు. త్వరలో ఖరారు చేసి పనులు ప్రారంభించనున్నారు.

కలెక్టర్‌కు నివేదిస్తాం

పాలకొండ నగర పంచాయతీ పరిధిలో నాన్‌అమృత్ పథకంలో భాగంగా రక్షిత పథకాలకు సంబంధించి స్థలాలు సేకరిస్తాం. రెండు చోట్ల ఇతర శాఖలకు చెందిన స్థలాలు ఉన్నాయి. సంబంధిత అధికారులకు, కలెక్టర్‌కు నివేదిస్తాం. – రత్నరాజ్, కమిషనర్, నగర పంచాయతీ

125 మెట్రిక్ టన్నుల దాణా సిద్ధం

మహిళా రైతులకు దాణా అందిస్తున్న మన్మథరావు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పాడి పశువులకు ప్రొటీన్ దాణా అందిస్తే అధిక పాల ఉత్పత్తి సాధించొచ్చని డీఏహెచ్‌వో ఎస్.మన్మథరావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'మన్యం జిల్లాలో వ్యవసాయం తరువాత రైతులు పశుపోషణపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు బాసటగా నిలుస్తూ.. 50 శాతం రాయితీపై పశుదాణా అందించేలా చర్యలు చేపట్టింది. ఖరీఫ్ సీజన్‌లో రాయితీతో 250 మెట్రిక్ టన్నుల దాణా అందించాం. రబీ సమయంలో ఇబ్బందులు లేకుండా 125 మెట్రిక్ టన్నులు సిద్ధం చేశాం. 50 కిలోల బస్తా ధర రూ.1,110 కాగా.. రాయితీపోనూ రైతు రూ.555 కడితే చాలు. ఆన్‌లైన్‌లో మొత్తం చెల్లించి, రసీదు చూపితే జిల్లాలోని అన్ని పశువైద్య కేంద్రాలు, ఆసుపత్రుల వద్ద దాణా లభిస్తుంది' అని చెప్పారు.

వ్యాధుల గుర్తింపులో ఆశాలే కీలకం

సూచనలిస్తున్న జిల్లా వైద్యాధికారి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల గుర్తింపులో స్థానిక ఆశా కార్యకర్తలే కీలకమని జిల్లా ఎన్సీడీ పీవో టి.జగన్మోహన్ అన్నారు. మంగళవారం పెదబొండపల్లి పీహెచ్‌సీ పరిధిలో సిబ్బందితో సమావేశమై, మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లినప్పుడు రోగి పరిస్థితి గుర్తించి, వైద్యాధికారికి వెంటనే తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల పనితీరును పరిశీలించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తరలించండి

రైతులతో మాట్లాడుతున్న జేసీ

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తరలించి.. మద్దతు ధర పొందాలని జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి రైతులను కోరారు. ఈ-పంట నమోదు సూపర్ చెక్‌లో భాగంగా కాశాపేటలో క్షేత్రస్థాయిలో ప్రక్రియను పరిశీలించారు. వరి కోత, నూర్పిడి, ధాన్యం తరలింపుపై అన్నదాతలతో చర్చించారు. తహసీల్దారు ప్రసన్నకుమార్, ఏవో అవినాష్ ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం

మక్కువ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయానికి రైతులు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. వెంకట భైరిపురంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులతో మాట్లాడారు. జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు కె.రాబర్ట్ పాల్, కె.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం తనిఖీ

బలిజిపేట: 104 వాహన సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మేనేజరు ఎస్.కృష్ణ కోరారు. నారాయణపురంలో 104 వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు.

102 మందికి నేత్ర పరీక్షలు

పాలకొండ గ్రామీణం: పాలకొండ సత్యసాయి మందిరం ఆవరణలో నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరంలో 102 మంది సేవలు పొందారు. విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణులు పరీక్షించి 42 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఆర్.కిశోర్, సుధాకర్ పర్యవేక్షించారు.

గిరిజన సంత ప్రారంభం

సాలూరు గ్రామీణం: నేరేళ్లవలస సంతలో జీసీసీ ఆధ్వర్యంలో గిరిజన సంత విక్రయాలను ప్రారంభించారు. జీసీసీ ప్రబంధకుడు సి.హెచ్.రాములు మాట్లాడుతూ.. మన్యం ఉత్పత్తులు గిరిజనులకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

వీధి దీపాల సమస్య రానీయొద్దు

సాలూరు: పట్టణంలో వీధి దీపాల సమస్య రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు పుర కమిషనర్ టి.వి.రత్నకుమార్ సూచించారు. వీధి దీపాల సమస్య పరిష్కరించేందుకు రూ.1.40 లక్షలతో కొనుగోలు చేసిన సామగ్రి మంగళవారం వచ్చింది. వాటి నాణ్యతను ఆయన, డీఈ ప్రసాద్ పరిశీలించారు.

తప్పుల్లేని జాబితా సిద్ధం చేయండి

పాచిపెంట: తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దారు రవి బీఎల్‌వోలతో అన్నారు. ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి పక్కాగా మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు, చిరునామాలో మార్పులు చేయాలన్నారు.

ఆరోపణలపై విచారణ

కొమరాడ: గుమడ పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఎంపీడీవో రమేష్ విచారణ చేపట్టారు. ఇంటి పన్నులు చెల్లించినా.. చెల్లించలేదని చరవాణికి సంక్షిప్త సమాచారం వచ్చిందని కొంతమంది ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో జాబితాను పరిశీలించారు.

విద్యార్థినులు జాగ్రత్తలు పాటించాలి

పార్వతీపురం గ్రామీణం: పాఠశాల స్థాయి నుంచి విద్యార్థినులు జాగ్రత్తలు పాటించాలని శక్తి సెల్ ఏఎస్ఐ ఎల్.శ్రీనివాసరావు కోరారు. కవిటిభద్ర కళాశాల, ఎమ్మార్ నగరం పాఠశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ❖ **వీరఘట్టం:** వీరఘట్టం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై ఎస్సై కళాధర్ అవగాహన కల్పించారు.

జలజీవన్ పనుల పరిశీలన

అంగన్‌వాడీ కంటైనర్‌ను పరిశీలిస్తున్న లోకేశ్

భామిని, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన రూ.62 కోట్ల జల్‌జీవన్ మిషన్ పనులను నీతిఆయోగ్ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ అల్లాడ లోకేశ్ మంగళవారం పరిశీలించారు. ఆపై ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటికే భామిని మండలం నీతి ఆయోగ్‌లో ఉందని, మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషి చేయాలని సూచించారు. భామిని పీహెచ్‌సీ, బొడ్డగూడ అంగన్‌వాడీ కంటైనర్‌ను పరిశీలించారు. ఎంపీడీవో వసంతకుమారి, అధికారులు ఉన్నారు.

మునక్కాయవలసలో బాలికకు మలేరియా

శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌డీవో రమేష్‌రామన్

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మలేరియా నివారణకు ప్రజలు సహకరించాలని ప్రాంతీయ అభివృద్ధి అధికారి రమేశ్‌రామన్ కోరారు. మంగళవారం జోకిల పంచాయతీ మునక్కాయవలసలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, మాట్లాడారు. గ్రామానికి చెందిన దివ్య అనే బాలికకు మలేరియా ఉందని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఐశ్వర్య ఆయనకు తెలిపారు. మలేరియా నివారణలో భాగంగా దోమల మందు పిచికారీ, దోమతెరల వినియోగంలో గృహస్థులు సహకారం అందించాలని ఆయన అన్నారు. ఎంపీడీవో సత్యం, ఉప ఎంపీడీవో పాపారావు పాల్గొన్నారు.

నిషేధం.. కార్యాలయం నుంచే అమలు

ఉచితంగా అందించిన నీటి సీసాలతో కమిషనర్, శిక్షకులు, సిబ్బంది

పాలకొండ నగర పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధాన్ని.. కార్యాలయం నుంచే అమలు చేద్దామని స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ ఆంధ్ర శిక్షకుడు డా.ఎల్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పాలకొండ, రాజాం నగరపంచాయతీ పరిధిలోని సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. పలు అంశాలపై శిక్షణ సాగింది. కార్యాలయంలో సిబ్బందికి ఉచితంగా తాగునీటి సీసాలు అందించారు. పట్టణంలో ప్లాస్టిక్‌ను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ రత్నరాజ్ హెచ్చరించారు. శిక్షకులు సుధీర్‌బాబు, గుణవతమ్మ తదితరులు ఉన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ

ఆజాద్ ఆశయ సాధనకు కృషి

చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా కలెక్టరు కార్యాలయ పీజీఆర్ఎస్ భవనంలో మైనారిటీ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆజాద్ చిత్రపటానికి జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మైనారిటీ సంక్షేమాధికారి షరీఫ్, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహిం, ఉపాధ్యక్షుడు షరీఫ్ రజాక్, సాలూరు జామియా మసీదు అధ్యక్షుడు షేక్, మసీదుల ఇమామ్‌లు పాల్గొన్నారు. ❖ జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆజాద్ చిత్రపటానికి ఎస్పీ మాధవరెడ్డి, సిబ్బంది నివాళులర్పించారు. ❖ **బలిజిపేట, గ్రామీణం:** బలిజిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఎస్.సింహాచలం, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ విద్యార్థులకు ఆజాద్ సేవలను వివరించారు.

ప్రైవేటీకరణ సరికాదు

పాలకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే యోచన విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రమణారావు అన్నారు. విద్యావనరుల కేంద్రం వద్ద ఏజెన్సీ మహిళలు నిరసన తెలిపారు. అనంతరం ఎంఈవో-2 సోం బాబుకు వినతిపత్రం అందించారు. ఎన్.హిమప్రభ, రాము, పద్మవతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా..

సీతంపేట: ప్రభుత్వ ఉద్యోగులకు తమ సంఘం అండగా ఉంటుందని ఏపీఎన్‌జీజీవో డివిజన్ గౌరవాధ్యక్షుడు లిల్లీ పుష్పనాథం అన్నారు. మంగళవారం ప్రాంతీయాసుపత్రి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు, ఇతరులతో సభ్యత్వాలు కట్టించారు. ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి ప్రశాంత్ ఉన్నారు.

వ్యాపారం మీది... సహకారం మాది

వీధుల్లో తోపుడుబళ్లపై అమ్మకాలు చేపడుతూ.. జీవనం సాగించే చిరు వ్యాపారులకు రోజువారీగా వచ్చే ఆదాయమే ఆధారం. పిల్లల చదువులు, అదనంగా కుటుంబ అవసరాలు అంటే కష్టమవుతోంది. గతంలో తెదేపా ప్రభుత్వం వీధి, చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం కల్పించింది. తరువాత వచ్చిన వైకాపా పథకాన్ని ముందుకు తీసుకెళ్లలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందుకు జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో ఎంత మంది చిరు వ్యాపారులు ఉన్నదీ మెప్మా సర్వే చేసి నివేదికలు సిద్ధం చేసింది.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

పార్వతీపురం పట్టణంలో తోపుడుబళ్లపై జీవనం సాగిస్తున్న వ్యాపారులు

తక్కువ వడ్డీకే రుణం

అవగాహన కల్పిస్తున్నాం

వీధి వ్యాపారులకు తక్కువ వడ్డీకే రుణాల మంజూరుపై అవగాహన కల్పిస్తున్నాం. ఇంకా ఎవరైనా ఉంటే కార్యాలయానికి రావాలి. పేర్లు నమోదు చేస్తాం. – డి.కృష్ణారావు, మెప్మా జిల్లా ఇన్‌ఛార్జి ప్రబంధకుడు

త్వరలో గుర్తింపు కార్డులు

కూరగాయలు, ఉల్లి, బంగాళా దుంపలు, పండ్లు, చిరు తినుబండారాలు, కొబ్బరి బొండాలు, దుస్తులు, ఫ్యాన్సీ సామగ్రి వీధుల్లో తోపుడు బళ్లపై విక్రయిస్తున్న వారికి గతంలో తెదేపా ప్రభుత్వం మూడు విడతల్లో రూ.10, 20, 50 వేలు బ్యాంకుల నుంచి అతి తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించింది. పెరుగుతున్న ఖర్చులను పరిగణలోకి తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి పీఎం స్వానిధి పథకంలో రుణ సౌకర్యం కల్పించేవారు. 2025-2026లో చిరు వ్యాపారులకు మూడు విడతల్లో తక్కువ వడ్డీకి రూ.15, 25, 50 వేల రుణ సౌకర్యం కల్పిస్తున్నారు.

తోపుడు బళ్ల వ్యాపారులకు ప్రభుత్వం త్వరలో గుర్తింపు కార్డులు జారీ చేయనుంది. వీరి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోంది. అలాగే డిజిటల్ పేమెంట్లకు యూపీఐ కార్డులు అందజేస్తుంది. నాణ్యత, పరిశుభ్రత పాటించే విధంగా మెప్మా సిబ్బంది అవగాహన కల్పిస్తారు.

జిల్లాలో ఇలా..

పురపాలక సంఘం	పార్వతీపురం	సాలూరు	పాలకొండ
వీధి వ్యాపారుల సంఖ్య	1,848	1,800	955

కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పాటు

శివకుమార్‌ను అభినందిస్తున్న జగదీశ్వరి, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన వి.శివకుమార్ గుమ్మలక్ష్మీపురంలో మంగళవారం ఆమెను మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె అభినందనలు తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లేశ్వరరావు, కూటమి నాయకులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి గిరిజన బాలబాలికల క్రీడా పోటీలు విశాఖలో జరుగుతున్నాయి. పార్వతీపురం ఐటీడీఏ బాలుర జట్టు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించినట్లు స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ వాసుదేవరావు తెలిపారు.

ట్రైకార్ నిధులు మంజూరు చేయండి

భార్గవితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పార్వతీపురం గ్రామీణం, బెలగాం, న్యూస్‌టుడే: ట్రైకార్ నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజయచంద్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ సదా భార్గవిని కోరారు. అమరావతిలో ఆమెను కలిసి మాట్లాడారు. వ్యవసాయ పనిముట్లకు అవసరమైన వనరులు సమకూర్చాలని, గిరిజన రైతులకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ❖ పార్వతీపురంలో చెత్త నిర్వహణ యూనిట్ ఏర్పాటు చేయాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

'టీ.. బిస్కెట్లకేనా సమావేశం.. గ్రామాల్లో సమస్యలపై చర్చించరా?'

మక్కువ, న్యూస్‌టుడే: సర్వసభ్య సమావేశం అంటే టీ, బిస్కెట్లకేనా అని శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు అన్నారు. మంగళవారం మక్కువ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్రి పారమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత పలు శాఖల అధికారులు మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలపై వివరించారు. గ్రామాల్లో తాగునీటికి ప్రజలు, సాగునీటికి రైతులు ఇబ్బందులు పడున్నారని చెప్పారు. పల్లెల్లో సమస్యలకు పరిష్కారం చూపడంలేదని కాశీపట్నం ఎంపీటీసీతోపాటు పలువురు ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్, ఎంపీడవో ఎన్.అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మనవడి మృతదేహం వద్ద విలపిస్తున్న అమ్మమ్మ

నదిలో పడి యువకుడి మృతి

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కొంకి వీధికి చెందిన యువకుడు జంపా దినేష్(16) కాలకృత్యాలు తీర్చుకునేందుకు మంగళవారం గాంధీనగర్ సమీపంలో వేగావతి నదికి వెళ్లాడు. ఫిట్స్ రావడంతో నదిలో పడి మృతిచెందాడు. అమ్మమ్మ బూర్జమ్మ ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ అనిల్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఆశా కార్యకర్తల నిరసన

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఆశా, కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు సన్యాసిరావు డిమాండు చేశారు. తాడికొండ పీహెచ్‌సీ ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. జీతాలు పెంచాలని, సీహెచ్‌డబ్ల్యూలను ఆశాలుగా గుర్తించాలని పేర్కొన్నారు. దమయంతి తదితరులు ఉన్నారు. ❖ **పాచిపెంట:** ఆశా, కమ్యూనిటీ హెల్త్ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా నేత గంటా జ్యోతి డిమాండ్ చేశారు. పాచిపెంట పీహెచ్‌సీ ఆవరణలో ఆమె మాట్లాడుతూ.. కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. నాయకులు నిర్మల, నాగవేణి, మంజుల, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల్ని మోసం చేస్తే కఠిన చర్యలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: వారపు సంతలకు వచ్చే గిరిజన ప్రాంతాల ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీసీసీ డీఎం జె.రామారావు అన్నారు. మంగళవారం మొండెంఖల్లు సంతలో దుకాణాలను పరిశీలించి, వస్తువుల నాణ్యత, ధరలను తనిఖీ చేశారు. అటవీ ఉత్పత్తుల సేకరణ, జీసీసీ కొనుగోలు ధరలు వివరించారు. గుమ్మలక్ష్మీపురం బ్రాంచి మేనేజర్ ఎస్.రాము, గోదాము ఇన్‌ఛార్జులు తమ్మయ్య, సంగంనాయుడు, భాస్కరరావు పాల్గొన్నారు.

సంతలో వస్తువులు పరిశీలిస్తున్న జీసీసీ అధికారులు

గురుకుల విద్యార్థుల ప్రతిభ

బాలుడిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పి.ఎన్.బొడ్డవలసలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి పి.జనార్దన సాయి సాఫ్ట్‌బాల్‌లో సత్తా చాటుతున్నాడు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన క్రీడల్లో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. 6న గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయిలో రన్నరప్‌గా నిలిచి వెండి పతకం సాధించాడు. ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ స్థాయిలో సత్తా..: భామిని: భామిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కేవటి రంజిత్ ఇటీవల శ్రీకాకుళంలో రాష్ట్రస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు తెలిపారు.

ఆర్వో ప్లాంట్ వితరణ

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నాగూరు జడ్పీ పాఠశాలకు ఏటూరుకు చెందిన దాత పి.మోహన సుధీర్ రూ.లక్ష విలువైన ఆర్వో ప్లాంటు వితరణగా అందించినట్లు హెచ్ఎం వి.వసంతకుమారి మంగళవారం తెలిపారు. అడ్డాపుశీలకు చెందిన అక్కేన సుందరనాయుడు సహకారంతో ఆయన స్నేహితుడు వితరణ చేశారన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

కలెక్టరేట్ ప్రాంగణం: గత నెలలో ఆర్టీసీ బస్టాండు వద్ద జరిగిన బాణసంచా పేలుడులో తీవ్రంగా గాయపడ్డ కళాసీ రెడ్డి రమేష్‌ను ఆర్టీసీ కళాసీ పోర్టర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.రాంబాబు పరామర్శించారు. బాధిత కుటుంబానికి సంఘం తరపున రూ.50 వేలు నగదు అందజేశారు. జి.శ్రీనివాస్, కె.ఆనంద్, బి.శ్రీనివాసరావు, అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

సదుపాయాలు కల్పించాలని డిమాండు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: నూతన విద్యా విధానంతో విద్యా రంగంలో గందరగోళాన్ని సృష్టించారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.అఖిల్ అన్నారు. మంగళవారం పార్వతీపురంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో మాట్లాడారు. వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించాలని డిమాండు చేశారు. అనంతరం నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. పార్వతీపురం పట్టణ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కె.రాజేష్, కార్యదర్శిగా ఎం.సంజీవ్‌తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

సదస్సు జయప్రదానికి పిలుపు

కలెక్టరేట్ ప్రాంగణం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికుల హక్కులు హరించుకుపోతున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. వివిధ సమస్యలపై ఈనెల 22న నిర్వహిస్తున్న ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎం.శ్రీనివాసరావు, ఈవీ నాయుడు, మన్మథరావు ఉన్నారు.

(c) eenadu

ఈనాడు ప్రకాశం
బుధవారం 12 నవంబరు 2025 5

వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేస్తామన్న సీఎం ప్రకటనతో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ప్రజలు

అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

కార్యక్రమానికి హాజరైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు

కనిగిరిని కనకపట్నం చేస్తా!

- వచ్చే ఏడాది వెలిగొండ జలాశయం నుంచి నీళ్లు పారిస్తాం
- ఎంఎస్‌ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

సభకు హాజరైనవారికి భోజన ఏర్పాట్లు

జిల్లాలో వెనుకబడిన కనిగిరి ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో కనిగిరి కనక పట్నంగా మారుతుందని, వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పినట్లుగా ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తానని ప్రకటించారు. పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం పరిధిలో ఎంఎస్‌ఎంఈ పార్కు పైలాన్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కనిగిరి ప్రాంతం వలసలకు మారుపేరని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇక్కడ పార్కు కార్యకలాపాలు మొదలైతే ఉత్పత్తులను రామాయపట్నం పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేయవచ్చునన్నారు. హైదరాబాద్, ముంబయి ప్రాంతాలకు వలస వెళ్లినవారు తిరిగి ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు కోరారు. వెలిగొండ జలాశయం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, హామీ మేరకు వచ్చే ఏడాది నీళ్లు అందిస్తామన్నారు.

–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, పీసీపల్లి, పామూరు, కనిగిరి

మెగా పార్కుగా చేస్తాం

హెలీకాప్టర్‌లో చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. తొలుత పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం పారిశ్రామిక కార్యకలాపాలపై ఆరా తీశారు. ప్రస్తుతమున్న 2,600 ఎకరాల్లో ఉన్న నిష్జ స్థలంతోపాటు మరో 2,500 ఎకరాలు సేకరించేందుకు దృష్టిసారించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి సూచించారు. మెగా పార్కు ఏర్పాటుతో ఎన్నో ప్రయోజనాలుంటాయన్నారు. తిరుగు ప్రయాణంలో బస్సులో వెళ్తూ జిల్లాలో పారిశ్రామిక ప్రగతిపై అధికారులతో మాట్లాడారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు. జేసీ గోపాలకృష్ణ భూసేకరణ పూర్తయ్యేవిధంగా చూశారని, దీంతో పాటు బీకేవీ ఎక్స్‌ప్రెస్ కూడా త్వరితగతిన పనులు జరుగుతున్నాయని కలెక్టర్ రాజా బాబు సీఎంకు వివరించారు. జిల్లాలో వరద నష్టంపై సీఎంకు వివరించారు.

ఊపిరి పీల్చుకున్న అధికారులు

రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని అనుకోగా, మూడు రోజులు సమయం ఉండడంతో ఏర్పాట్లకు సమయం చాలదని చాలాచోట్ల నుంచి స్పందన రాలేదు. స్థానిక ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరికి అవకాశం కల్పించాలని కోరడంతో సీఎం ఇక్కడకు వచ్చేందుకు సుముఖత చూపారు. జిల్లా అధికారులు పగలు, రాత్రి ఇక్కడే మకాం వేసి పర్యవేక్షించారు. జిల్లాకు మారుమూలగా ఉన్న ఈ ప్రాంతంలో సీఎం పర్యటన సజావుగా సాగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుమల అశోక్‌రెడ్డి, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఇరవై సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ఎంఎస్‌ఎంఈ పార్కు మ్యాపును చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, దామచర్ల జనార్దన్, నారాయణరెడ్డి, తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, నూకసాని బాలాజీ తదితరులు

వాగులు.. వంకలు మాయం!

- కనిగిరిలో ఎక్కడికక్కడే ఆక్రమణలు
- పది రోజులైనా కదలని వర్షపు నీరు

కనిగిరి ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కాజేసిన ఆక్రమార్కులు.. ఎన్నో ఏళ్ల నాటి చెరువులు, వాగులు, వంకలను సైతం పూడ్చేసి మాయం చేస్తున్నారు. ఫలితంగా వర్షం కురిస్తే నీరు సాఫీగా వెళ్లే మార్గం లేక గృహాలు, ఖాళీ స్థలాల మధ్య వర్షపునీరు నిలిచిపోతోంది. పలితంగా ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. –న్యూస్‌టుడే, కనిగిరి

కనిగిరిలోని పెద్దచెరువు అలుగు ఆక్రమణలతో వారం రోజులుగా పామూరు రోడ్డులో ఇళ్ల మధ్య వర్షపునీటి నిల్వలు

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో కనిగిరి చుట్టుపక్కల చెరువులు, వాగులు, వంకలు పూర్తిగా నిండిపోయి అలుగు పారుతున్నాయి. వీటి ద్వారా వర్షపునీరు సాఫీగా పారే అవకాశం లేకపోవడంతో వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. గత వైకాపా ప్రభుత్వంలో పట్టణ పరిధిలోని పెద్ద చెరువు అలుగు వాగును మొత్తం పూడ్చేసి ఆక్రమించేశారు. కొండ వాగు గతంలో 150 అడుగులు ఉండగా, ప్రస్తుతం కొన్నిచోట్ల పూడ్చేశారు. శంకవరం తదితర ప్రాంతాల్లోని చెక్‌డ్యాంలు పూర్తిగా పూడ్చేసి ప్లాట్లు వేసి విక్రయించారు. తుమ్మలగుంట నుంచి అర్బన్ కాలనీకి వచ్చే వాగును కొందరు నాయకులు పూర్తిగా పూడ్చేశారు. క్వారీ నిర్వాహకులు ఆనపగొంది వాగు నుంచి నాగుల చెరువుకు వచ్చే వాగును పూడ్చేసి తమ క్వారీలో కలిపేసుకున్నారు. ఫలితంగా భారీ వర్షాలతో చెరువులు, వాగులు, వంకలు, కుంటలు, చెక్ డ్యాంలు నిండిపోయి అలుగు పారితే సాఫీగా పోయే మార్గం లేక గృహాల్లోకి చొరబడుతున్నాయి. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి వర్షపు నీరు సాఫీగా పోయేవిధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ డీఈఈ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువులు, వాగులు, వంకల ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించామని తెలిపారు.

కొత్తూరు వద్ద పూడ్చేసిన వాగు

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.351

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో మంగళవారం 1,695 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 6,022 బేళ్లు రాగా 1,068, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 3,396 బేళ్లు రాగా 627 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. టంగుటూరు వేలం కేంద్రంలో పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.351 చొప్పున పలికింది.

ఒంగోలు.. ట్రాఫిక్‌తో బెంబేలు


పేర్నమిట్ట వైపు వాహనాలు నిలిచిపోవడంతో ఇలా...


ఒంగోలు-కర్నూలు రహదారిలో బారులు తీరిన వాహనాలు

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో సాయంత్ర వేళల్లో ఒంగోలు-కర్నూలు రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత బైపాస్ పైవంతెన కింద కూడలిలో వాహనాలు అన్ని వైపుల నుంచి రావడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. తాజాగా మంగళవారం సాయంత్రం 6.40 గంటల నుంచి 7.20 గంటల వరకు పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో వాహనచోదకులు, పాదచారులు, నగరప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు ట్రాఫిక్ నిలిచిపోకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. –ఈనాడు, ఒంగోలు

రేపు జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఈ నెల 13న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ మేరకు జడ్పీ సీఈవో చిరంజీవి ఆయా కమిటీ సభ్యులుతోపాటు జిల్లా అధికారులకు సమాచారం అందించారు.

ఏర్పాట్లలో వైఫల్యంపై తాఖీదులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీసీపల్లి మండలం పెద్దఇర్లపాడు పంచాయతీ లింగన్నపాలెంలో పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రహదారులు, భవనాలశాఖ అధికారులకు ఉన్నతాధికారులు తాఖీదులు జారీ చేశారు. ఈ నెల 11వ తేదీన సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించే స్పెషల్ సెక్యూరిటీ (ఎస్ఎస్‌జీ), ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) ఆధ్వర్యంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ నెల 9న మధ్యాహ్నం 2 గంటలకు ఒకసారి, 2.05 గంటలకు మరోసారి హెలికాప్టర్ ల్యాండింగ్‌కు యత్నించారు. ఆ సమయంలో పెద్దఎత్తున దుమ్ము లేవడంతో పైలట్లకు కింద ఏమున్నదీ కనిపించలేదు. రెండు సార్లు ప్రయత్నించినా అదే పరిస్థితి ఎదురు కావడంతో ట్రయల్‌రన్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ చేయకుండానే వెనక్కు వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఎస్ఎస్‌జీ, ఐఎస్‌డబ్ల్యూ అధికారులు తీవ్రంగా పరిగణించి విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించారు. అక్కడి నుంచి అందిన ఆదేశాల మేరకు నిర్లక్ష్యంపై మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆర్అండ్‌బీ ఎస్ఈ రవినాయక్, కనిగిరి ఈఈ సమర్పణరావులకు ఆ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వి.రామచంద్ర తాఖీదులు జారీ చేశారు. సీఎం స్థాయి వీవీఐపీల పర్యటనల సమయంలో హెలిప్యాడ్ వద్ద డబుల్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలి. జంతువులు హెలిప్యాడ్‌లోకి ప్రవేశించకుండా ఇనుప కంచె నిర్మించాలి. ఈ విషయాన్ని ఆర్అండ్‌బీ అధికారులు విస్మరించారు. సోమవారం సాయంత్రం ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఈ విషయాన్ని గుర్తించి కలెక్టర్ రాజాబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో అధికారులు మంగళవారం ఉదయం 5గంటలకు హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు.

ఈ నెల 10న నిర్వహించిన ట్రయల్‌రన్‌లో భారీగా దుమ్ము లేవడంతో వెనుదిరుగుతున్న హెలికాప్టర్

యూరాలజీ విభాగానికి ఆధునిక పరికరాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ, శస్త్రచికిత్సకు అవసరమైన అధునాతన పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా యూరాలజీ విభాగానికి రూ.2 కోట్ల విలువైన మూడు ముఖ్యమైన పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్యసేవలందించడానికి అవకాశం కలుగుతుంది. యూరో డైనమిక్ సిస్టం, డస్ట్ లేజర్ పరికరం, క్వాంటాలితో పరికరాలను మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో వినికిడి లోపం ఉన్నవారికోసం అధునాతన యంత్రం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇప్పుడు రోగులకు ఎంతగానో ఉపయోగపడే పరికరాలు కేటాయించారన్నారు. వీటి ద్వారా నొప్పి, అధిక రక్తస్రావం లేకుండా మూత్రాశయ పనితీరు పరీక్ష, లేజర్ సాయంతో కిడ్నీలో రాళ్ల తొలగింపు, లేదా చిన్నవిగా చేయడం లాంటి ప్రయోజనాలుంటాయన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో రెండు బోధనాసుపత్రులకు మాత్రమే వీటిని కేటాయించగా, అందులో ఒంగోలు ఒకటని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్‌కుమార్, యూరాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.కిరణ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, ఓబీజీ హెచ్‌వోడీ డాక్టర్ సంధ్యారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాలకొండారెడ్డి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

యూరాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన వ్యాధి నిర్ధారణ పరీక్ష పరికరాలను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ మాణిక్యరావు

మొంథా గాయాలకేదీ చికిత్స?

- రహదారుల ఛిద్రంతో వాహనచోదకులకు అవస్థలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని రహదారులు ఛిద్రమయ్యాయి. గోతులమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. త్రోవగుంట మార్గంలో వంతెనకు దక్షిణం వైపు ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్కన గల రహదారిలో పెద్ద పెద్ద గోతులతో ప్రమాదకరంగా తయారైంది. ఈ రహదారిపై రాకపోకలు సాగించే వాహనచోదకులు ప్రమాదాల బారిన పడి గాయాలపాలవుతున్నారు. ఒంగోలు-కర్నూలు రహదారిలోని వంతెనకిరువైపులా సర్వీసు రోడ్లు, కొప్పోలు వంతెన సమీపంలో, నెల్లూరు మార్గంలోని వంతెన వద్ద, నగరంలో పలుచోట్ల రహదారులు దెబ్బతినడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంబేడ్కర్ భవన్ రోడ్డులోని వేగనిరోధకాలు దెబ్బతినడంతో రాకపోకలు సమయంలో వాహనాలు దెబ్బతింటున్నాయి.

త్రోవగుంట మార్గంలో గోతులమయంగా మారిన ఒంగోలు ఏఎంసీ పక్కనున్న రహదారి

పట్టించుకోని ఎన్‌హెచ్ఏఐ

నగరంలోని బైపాస్ రోడ్డుకిరువైపులా సర్వీసు రోడ్ల నిర్వహణ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చేపట్టాలి. ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. నగర పరిధితో కలిసిపోయిన గ్రామీణ రహదారులు ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. తుపాను పునర్నిర్మాణ నిధులు వచ్చేలోపు అత్యవసరమైన ప్రాంతాల్లో పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

రూ.50 లక్షలతో టెండర్లు పిలిచాం

నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన రహదారుల మరమ్మతులు, బీటీ, సీసీ ప్యాచ్ వర్క్‌లకు రూ.50 లక్షలతో టెండర్లు పిలిచామని, నాలుగు రోజుల్లో పనులు మొదలు పెడతామని ఇంజినీర్ ఐసయ్య తెలిపారు. మొత్తం 222 ప్యాచ్‌వర్క్‌లు చేయాల్సిన అవసరం ఉందని, ఆ మేరకు అంచనాలు వేసినట్లు తెలిపారు.

రెండు వాటర్‌షెడ్లకు ఉత్తమ పురస్కారాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డ్వామా పర్యవేక్షణలో జరుగుతున్న వాటర్‌షెడ్ పనుల ప్రగతికి సంబంధించి ఉత్తమ ఫలితాలు సాధించిన మారెళ్ల (పీసీపల్లి), తువ్వపాడు (కొనకనమిట్ల) వాటర్‌షెడ్లకు పురస్కారాలు దక్కాయి. గుంటూరులో మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతులమీదుగా ఏపీడీ హనుమంతరావు, పీవోలు నజీర్, సుధాకర్ పురస్కారాలు అందుకున్నారు. ఒక్కో ప్రాజెక్టుకు ప్రోత్సాహక బహుమతి కింద రూ.20 లక్షల చొప్పున చెక్కులు అందజేశారు.

మంత్రుల చేతులమీదుగా పురస్కారాలు అందుకుంటున్న ఏపీడీ హనుమంతరావు, పీవోలు నజీర్, సుధాకర్

ఆస్ట్రేలియా పర్యటనకు జేసీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ డిసెంబరు 22వ తేదీ నుంచి 13 రోజులపాటు వ్యక్తిగత పనుల నిమిత్తం ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. తిరిగి జనవరి 4న జేసీగా విధుల్లో చేరనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన నిమిత్తం సెలవులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు జిల్లావ్యాప్తంగా గృహ ప్రవేశాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా బుధవారం గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో గృహ ప్రవేశాలు నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 7,372 పక్కాగృహాలు నిర్మాణం చేపట్టగా, లబ్ధిదారులకు సుమారు రూ.17.80 కోట్లు చెల్లించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గంటలకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ గృహప్రవేశాలు జరగనున్నాయి. ఒంగోలు నగరంలోని కేశవరాజుకుంటలో నిర్వహించనున్న కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబుతోపాటు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొనున్నారు. మిగతా నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

గ్యాస్ సిలిండర్లపై అదనపు బాదుడు

- జిల్లా వ్యాప్తంగా డెలివరీ బాయ్‌ల అక్రమ వసూళ్లు
- పట్టించుకోని పౌరసరఫరాలశాఖ అధికారులు

ఒంగోలు నగరంలోని కాలనీలన్నీ గ్యాస్ ఏజెన్సీ ప్రాంతాల నుంచి 5 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయి. డెలివరీ బాయ్స్ పక్క కాలనీలకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినా ఒక్కో దానిపై రూ.40 నుంచి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అధిక ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. –న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో డెలివరీ బాయ్స్ అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారు. గ్యాస్ కంపెనీలు నిర్ణయించిన ధరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఒక్కో గ్యాస్ సిలిండరుపై సరాసరి దూరం బట్టి రూ.40 నుంచి రూ.50 వరకు వినియోగదారులపై భారం మోపుతున్నారు. పల్లెలైతే మరో రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండరుపై సరాసరి రూ.40 లెక్కించినా రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతోంది.

5 కిలోమీటర్లు దాటితేనే..

జిల్లాలో మొత్తం 47 గ్యాస్ ఏజెన్సీలుండగా, వీటిలో ఐవోసీ 24, హెచ్‌పీ 10, బీపీసీ 13 ఏజెన్సీలున్నాయి. వీటి పరిధిలో సుమారు 8 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, సరాసరిన నెలకు ఒక్కో సిలిండరు వినియోగిస్తున్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండరు ధర రూ.898 ఉండగా, జిల్లా కేంద్రం ఒంగోలు నగరంతోపాటు జిల్లా వ్యాప్తంగా రూ.950 వసూలు చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీకి 5 కిలోమీటర్ల పరిధిలోని కనెక్షన్లకు రవాణా ఛార్జీలు వసూలు చేయకూడదు. 15 కిలోమీటర్ల వరకు రూ.20, ఆపైన దూరం ఉంటే రూ.30 రవాణా ఛార్జీలుగా నిర్ణయించారు. ఒక్కో బాయ్ సరాసరిన రోజుకు 100 గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. ఒక్కో దానిపై రూ.40 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. దీనిలో డెలివరీ బాయ్ సగం నగదును ఏజెన్సీకు ఇవ్వాల్సి ఉంటుంది. ఎక్కువ ప్రాంతాల్లో ముందస్తు ఒప్పందం చేసుకుని రవాణాదారులు ఆటోలు పెట్టుకుంటున్నారు. జిల్లాలోని 8 లక్షల కుటుంబాలు నెలకు ఒక్కో గ్యాస్ సిలిండరు చొప్పున వినియోగిస్తే అదనంగా వసూలు చేసే రూ.40 ద్వారా మొత్తం రూ.3.20 కోట్ల మేర దోపిడీ జరుగుతోంది.

అశ్రుతాంజలి

సేవా తత్పరతకు చిరునామాగా ఐదు దశాబ్దాలుగా వైద్యసేవ సామాజిక సేవతో మానవత్వానికి మారుపేరుగా నిలిచిన పూజ్యులు, దైవ సమానులైన మా చిన్నాన్న కీ॥శే॥ డా॥ పులిపాటి కోటేశ్వర రావు గారి మరణం మా అందరికి ఎంతో తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం.

జననం: 01-07-1952
మరణం: 01-11-2025

కీ॥శే॥ డా॥ పులిపాటి కోటేశ్వర రావు గారు
MBBS

భార్య: డా॥ జానకీ దేవి
మరియు కుమార్తెలు: దీప్తి, కీర్తి
అన్న కుమారుడు: Prof. డా॥ పులిపాటి అనిల్ కుమార్ M.D., PH : 9440644248

పెద్దకర్మ: ది.13-11-2025 గురువారం ఉ॥గం॥11.30 ని॥లకు గుంటూరు, డొంక రోడ్, వల్లూరి వారితోట 9వ లైను లోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపర్చటమైనది.

KALYAN ADS

(c) eenadu

చిత్తశుద్ధి లేక.. శుద్ధ జలం అందక

బేస్తవారపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా మారిన ఆర్వో ప్లాంట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు అలంకారప్రాయం

జిల్లా వ్యాప్తంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు అలంకారప్రాయంగా మారాయి. విద్యార్థులకు శుద్ధజలాన్ని అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం 2021-22లో రూ.కోట్లు వెచ్చించి పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చర్యలు చేపట్టింది. నాసిరకం వస్తువులు సరఫరా చేయడంతో అవి మూణ్నాళ్లకే మూలకు చేరాయి. - న్యూస్‌టుడే, బేస్తవారపేట

జిల్లాలో ఇదీ పరిస్థితి..

- నాడు-నేడు తొలివిడత కింద జిల్లాలో 800 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసింది.
- రెండో విడతలో 15 కళాశాలల్లో ఏర్పాటు చేశారు.
- ఒక్కో ప్లాంటు వాటి సామర్థ్యాన్ని బట్టి రూ.50 వేల నుంచి రూ.2.50 లక్షల వరకు ఉన్నాయి.
- మొత్తంగా రూ.10 కోట్లు వెచ్చించింది.

ఫ్లోరైడ్ సమస్య ఉందని భావిస్తే..

ఆర్వో ప్లాంట్ల ద్వారా ఫ్లోరైడ్ సమస్య లేకుండా చూడవచ్చని గత ప్రభుత్వం భావించింది. కానీ కొన్ని చోట్ల యంత్రాలను బిగించకుండానే వదిలేయగా.. మరికొన్ని చోట్ల వీటిని ఏర్పాటు చేసినా కొద్ది నెలలకే పలు సాంకేతిక సమస్యలతో మరమ్మతులకు గురికావడంతో మూలకు చేరాయి.

● **తాగునీటి కోసం తప్పని పాట్లు..:** బేస్తవారపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలోని 569 మంది విద్యార్థుల కోసం ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన కొద్ది నెలలకే మరమ్మతులకు లోనైంది. సుమారు 7 సార్లు మరమ్మతులు చేయించినా ఫలితం లేకుండా పోయింది. ● కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 450 మంది విద్యార్థుల కోసం ఆర్వో ప్లాంటు మోటార్ పాడైపోయి మరమ్మతులకు గురైంది. ఏళ్ల గడుస్తున్నా పట్టించుకున్న వారు లేరు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులకు గురైన ఆర్వో ప్లాంట్ల వివరాలను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వాటి మరమ్మతుల కోసం ఏజెన్సీ కంపెనీ వారికి పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ వారి నుంచి స్పందన కరవైంది.
- ఎన్.మధుసూదనరెడ్డి, ఎంఈవో-1, బేస్తవారపేట

తుపాను బాధితులకు పీడీసీసీబీ ఉద్యోగుల ఒకరోజు వేతనం

సీఎంకు చెక్కు అందజేస్తున్న డా. సీతారామయ్య, పక్కన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (పీడీసీసీబీ) ఉద్యోగులు మొంథా తుపాను సాయంగా ఒకరోజు వేతనం అందజేశారు. మొత్తం రూ.5.30 లక్షల చెక్కును బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య సోమవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచిల్లో పనిచేసే 200 మంది ఉద్యోగులు సాయం అందించేందుకు ముందుకొచ్చారన్నారు.

సొరంగాల్లోని నీటిని తోడేశారా?

● అధికారులను ప్రశ్నించిన మంత్రి నిమ్మల

మంత్రి రామానాయుడికి పూలకుండీని ఇస్తున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, వెలిగొండ ఎస్ఈ అబూతాలిబ్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: వెలిగొండ సొరంగాల్లోని వరద నీటిని ఎంత తోడేశారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్ఈ అబూతాలిబ్, ఈఈ కృష్ణారెడ్డిలను ప్రశ్నించారు. ఆయన మంగళవారం రాత్రి పెద్దదోర్నాల వెలిగొండ అతిథి గృహానికి చేరుకున్నారు. ఆయనకు మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఎస్ఈ అబూతాలిబ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన సొరంగాల్లోని ఎంత నీటిని బయటకు పంపారని అడిగారు. ఇప్పటి వరకు 7.5 మీటర్ల నీటిని బయటకు పంపామని, ఇంకా 4 మీటర్ల నీరు ఉందన్నారు. రెండు రోజుల్లో నిరంతరం బయటకు పంపించి సొరంగంలోకి వెళ్లి లైనింగ్ పనులు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. ఆయన బుధవారం ఉదయం 9 గంటలకు వెలిగొండ సొరంగాల ప్రాంతానికి వెళ్లి ఫీడర్ కెనాల్ పరిశీలిస్తారు. అనంతరం గుత్తేదారులు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

త్రికోటేశ్వర ఆలయ పరిశీలన

శివాలయం వద్ద తితిదే అధికారులు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మేడపి శివాలయాన్ని త్రికోటేశ్వర స్వామి ఆలయాన్ని తితిదే ఇంజినీరింగ్ శాఖ ఏఈఈ రవికుమార్, సహాయ స్థపతి రవికాంత్ మంగళవారం పరిశీలించారు. నిధుల లేమి సమస్య తలెత్తడంతో ఆలయ కమిటీ అధ్యక్షులు సుబ్బారావు విశ్వనాథం, సభ్యుల ఆధ్వర్యంలో నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందిగా కోరుతూ తితిదే అధికారులను కోరారు. ఆయన స్పందించిన తితిదే ఇంజినీరింగ్ శాఖ సిబ్బందిని పంపించారు.

నృత్య పోటీల్లో సీఎస్‌పురం ఉపాధ్యాయిని రాణింపు

నిర్వాహకుల నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకుంటున్న ఉపాధ్యాయిని అనిత

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: నరసరావుపేట ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాలలో ఈ నెల 9వ తేదీన జరిగిన ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల్లో సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హిందీ ఉపాధ్యాయిని టి.అనిత ప్రతిభ చాటారు. పల్నాడు అబాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వ్యక్తిగత సోలో ఫోక్ నృత్యం విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమె 55 ఏళ్ల వయసులోనూ నృత్యంలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించడంతో పాటు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని నృత్య పోటీలకు తీసుకెళ్లి వారికి బహుమతులు వచ్చేలా కృషిచేస్తున్నారు. ఉపాధ్యాయిని అనితను ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, రాజాలు కొండారెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ షేక్ రేష్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

గట్కాలో జిల్లా క్రీడాకారిణుల ప్రతిభ

అక్కా చెల్లెళ్లు సుఫ్రత్, ఫాతిమా

ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి గట్కా (సిక్కుల యుద్ధ విద్య)లో ఒంగోలుకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. బెంగళూరులో ఈ నెల 6 తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు జరిగిన జాతీయ గట్కా ఛాంపియన్‌షిప్‌లో ఒంగోలు పీవీఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు షేక్ సుఫ్రత్, షేక్ ఫాతిమా, సి.హెచ్.బాలచందన ప్రతిభ చాటారు. రామ్‌నగర్ మున్సిపల్ పాఠశాలకు చెందిన సాయితేజ ఉత్తమ ప్రతిభతో సత్తా చాటి కాంస్య పతకాలు సాధించారు. సుఫ్రత్, ఫాతిమా స్వర్ణం అక్కాచెల్లెళ్లు కావటం గమనార్హం. ఉత్తమ ప్రతిభతో జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు, వారిని తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయులను పలువురు అభినందించారు.

జల సంరక్షణకు జాతీయ పురస్కారం

దర్శి, న్యూస్‌టుడే: భూగర్భ జల వనరుల పరిరక్షణకు కృషి చేసిన పొదిలి రాజశేఖర రాజుకు కేంద్ర ప్రభుత్వం 'వాటర్ హీరో' అవార్డు ప్రకటించింది. 2024 సంవత్సరంలో నీటి సంరక్షణకు చేసిన కృషికి దర్శికి చెందిన రాజుకు పురస్కారం దక్కింది. ఈ నెల 18వ తేదీన న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతులమీదుగా రాజు ఈ అవార్డు అందుకోనున్నారు. నీటి సంరక్షణకు కందకాలు, చెక్ డ్యాముల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించటంతో పాటు చైతన్యం తీసుకురావటానికి విశేషంగా కృషి చేశారు.

ఇద్దరు ఏడీలకు డీడీగా ఉద్యోగోన్నతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పశు సంవర్ధక శాఖకు చెందిన ఇద్దరు ఏడీలకు డీడీలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగోన్నతిపై కురిచేడు ఏడీ సయ్యద్ రసూల్ సాహెబ్‌ను మదనపల్లికి; నాగులుప్పలపాడు ఏడీ ఎస్.నాగభూషణరావు కృష్ణా జిల్లా గన్నవరం డీఎల్‌డీఏ ఈవోగా నియమితులయ్యారు. ఇతర జిల్లాల నుంచి ఒంగోలు డీడీగా ఎస్.జయచంద్ర; డీఎల్‌డీఏ ఈవోగా బి.మురళీకృష్ణను నియమించారు.

బాలికతో వ్యక్తి అసభ్యకర ప్రవర్తన

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామంలో బాలిక పట్ల 50 సంవత్సరాల వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 5 తేదీన పొలం పనులు చేసి ఇంటికి వస్తున్న బాలికను సిహెచ్.రామారావు చేయి పట్టుకొని అసభ్యకరంగా ప్రవర్తించాడని బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ముండ్లమూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

రామతీర్థం.. సాగర్ జలాల పునరాగమనం

చీమకుర్తి, న్యూస్‌టుడే: సాగర్ ఒంగోలు బ్రాంచి కాలువ ద్వారా రామతీర్థం జలాశయంలోకి నీటి ప్రవాహం మళ్లీ మొదలైంది. కొద్ది రోజులుగా జలాశయంలోకి నీటి ప్రవాహం నిలిచిపోయింది. అదే సందర్భంలో దిగువకు నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తుండటంతో రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుతూ వస్తోంది. పూర్తిస్థాయి నీటి మట్టం 85.34 మీటర్లు కాగా మంగళవారం సాయంత్రానికి 83.950 మీటర్లుగా ఉంది. ఓబీసీ ద్వారా సుమారుగా 200 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దిగువకు 290 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువ ప్రాంతంలోని పలు మేజర్ కాలువలకు ఈనీటిని ఇస్తున్నారు.

గంజాయి తరలింపు.. ఐదుగురి అరెస్టు

చీడికాడ, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి పల్నాడు జిల్లాకు గంజాయి తరలిస్తున్న ఐదుగురిని అనకాపల్లి జిల్లా చీడికాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారంతో మంచాల గదబూరు వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. నాలుగు బైక్‌లపై 18 కేజీల గంజాయితో వస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అల్లూరి జిల్లా పెదబయలు మండలానికి చెందిన ముగ్గురు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ఉన్నట్లు గుర్తించామని ఎస్సై పేర్కొన్నారు.

కారుతో యువకుల వీరంగం

● ఒకరికి గాయాలు.. పెంపుడు కుక్క మృతి

ట్రాక్టర్‌ను ఢీ కొట్టి నిలిచిపోయిన కారు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు హౌసింగ్ బోర్డులో థార్‌కారుతో నలుగురు యువకులు హల్‌చల్ చేశారు. డ్రైవింగ్‌పై నియంత్రణ కోల్పోయి స్థానికులను హడలెత్తించారు. స్థానికులు తెలిపిన ప్రకారం..18, 19 ఏళ్ల వయసున్న నలుగురు యువకులు మంగళవారం సాయంత్రం సమయంలో థార్‌కారుతో రోడెక్కారు. వేగంగా ప్రయాణిస్తూ వర్మ క్యాంటీన్ వద్ద ఒక యువకుడిని ఢీ కొట్టగా అతను స్వల్పగాయాలతో బయటపడ్డాడు. అదే వేగంతో ప్రయాణిస్తూ ఒక పెంపుడు కుక్కపైకి నడపటంతో అది మృతిచెందింది. అక్కడితో ఆగకుండా గోడను ఢీ కొట్టినా కారుమాత్రం నియంత్రణలోకి రాలేదు. అదేమార్గంలో ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన తర్వాత నిలిచిపోయింది. కారుదిగి పారిపోయేందుకు ప్రయత్నించిన యువకులను స్థానికులు అడ్డుకున్నారు. చైల్డ్‌లైన్ ప్రతినిధి బి.వి.సాగర్ ఇచ్చిన ఫిర్యాదుతో తాలూకా సీఐ టి.విజయ్‌కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. అడ్డదిడ్డంగా కారునడిపి ప్రమాదానికి కారకులైన యువకులను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

కృష్ణా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం గుర్తింపు

తుళ్లూరు : గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం రాయపూడి వద్ద ఈ నెల 9వ తేదీన కృష్ణానది స్నానానికి దిగి గల్లంతైన ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన దినేష్ (23) మృతదేహాన్ని మంగళవారం ఉదయం పోలీసులు గుర్తించారు. స్థానిక గజఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి ఘటనా స్థలికి సుమారు 1.5 కి.మీ దూరంలో లింగాయపాలెం వద్ద మృతదేహం కనిపించింది. దినేష్ ఎన్‌సీసీ సంస్థ నిర్మిస్తున్న 'హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్'లో ఉద్యోగి ఉన్నాడు. మృతదేహాన్ని ఆ కంపెనీ ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో పల్నాడు జిల్లా అమరావతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎత్తిపోతల పథకం బావిలో పడి కూలీ మృతి

సారంగాపూర్, న్యూస్‌టుడే: తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో గోదావరి ఒడ్డున ఎత్తిపోతల పథకం బావిలో ప్రమాదవశాత్తు పడి కూలీ మృతి చెందడం విషాదం నింపింది. ఎస్సై రాజు కథనం ప్రకారం ఇటీవలి వర్షాలకు బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయి వద్ద గోదావరికి వచ్చిన వరదతో ఎత్తిపోతల పథకం బావిలో ఇసుక మేట వేసింది. దాన్ని తొలగించేందుకు ఎస్‌కే పాషా అనే గుత్తేదారు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన ఆరుగురు కూలీలు వచ్చారు. వరద ప్రవాహం పెరగడంతో నలుగురు కూలీలు సొంత రాష్ట్రానికి వెళ్లిపోగా ఇద్దరు ఇక్కడే ఉండిపోయారు. ఇందులో జరుగుమల్లి మండలం కలికవాయి బిట్రగుంట గ్రామానికి చెందిన మానికల రామకృష్ణ(52), కొమరగిరి రామారావు పథకం బావి వద్దే ఉంటున్నారు. సోమవారం రాత్రి భోజనం చేసి అక్కడే నిద్రించారు. మంగళవారం ఉదయం రామారావు లేచి చూసేసరికి రామకృష్ణ కనపడక పోవడంతో ఎత్తిపోతల పథకం సంఘం అధ్యక్షుడు రంగు లక్ష్మణ్, డీఈఈ చక్రునాయక్, ఏఈ అనిల్‌లకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు వచ్చి వెతికారు. ఎత్తిపోతల పథకం బావిలో రామకృష్ణ మృతదేహాన్ని గుర్తించారు. బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెంది ఉంటాడని ఏఈ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 111, రిటైల్ లైవ్ - 138, చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్- 228

చరవాణి టవర్ పనుల అడ్డగింత

రాస్తారోకో చేస్తున్న స్థానికులు

పొదిలి చిన్నబస్టాండ్‌లోని గునుపూడి చెంచయ్య వీధిలో చరవాణి టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. ఓ ప్రైవేటు ఏజెన్సీ నిర్వాహకులు మంగళవారం నిర్మాణ పనులు ప్రారంభించగా, రేడియేషన్‌కు గురవుతామంటూ స్థానికులు ఒంగోలు - కర్నూలు రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం పనులు నిలిపివేశారు.
– పొదిలి, న్యూస్‌టుడే:

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

న్యూస్‌టుడే, చీమకుర్తి: జిల్లాలో మంగళవారం వేర్వేరే రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. వివరాలిలా..

క్వారీలో డంపర్ ఢీకొని మేట్.. : చీమకుర్తి మండలం ఆర్ ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని ఏపీ మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో మంగళవారం డంపర్ ఢీకొన్న ప్రమాదంలో మేట్‌గా పనిచేస్తున్న ఏరువ సాంబిరెడ్డి(50) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..పల్నాడు జిల్లా నర్సరావుపేటకి చెందిన సాంబిరెడ్డి 25 సంవత్సరాలుగా చీమకుర్తి రామ్‌నగర్‌లో నివసిస్తున్నాడు. ఏపీ మిడ్‌వెస్ట్ క్వారీలో మేట్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం అతను ర్యాంప్‌పై నిలిచి ఉన్న సమయంలో క్వారీలోకి దిగుతున్న డంపర్ ఢీకొంది. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాంబిరెడ్డి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి. ప్రసాద్ తెలిపారు.

ట్రాలీ వాహనం ఢీకొని.. : త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ట్రాలీ వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన త్రిపురాంతకం మండలంలోని కేశినేనిపల్లి జంక్షన్ వద్ద అనంతపురం, అమరావతి జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దారవీడు మండలంలోని గొబ్బూరుకు చెందిన **మాకం శామ్యూల్** (42) గొల్లపల్లిలోని చెల్లెలి ఇంటికి శుభకార్యానికి వచ్చాడు. తిరిగి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కేశినేనిపల్లి జంక్షన్ సమీపంలోని శీతల గోదాం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రాలీ వాహనం ఢీకొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శివ బసవరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీపీఎం సభ్యురాలు రోడ్డు దాటుతుండగా.. : కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో సీపీఎం సీనియర్ సభ్యురాలు అంగలకుర్తి ఆదాము (64) మృతి పట్ల మంగళవారం సీపీఎం నాయకులు ఆమె భౌతిక దేహానికి జెండా కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సీపీఎం సభ్యురాలుగా ఎన్నో పోరాటాలలో ఆమె పాల్గొన్నారన్నారు. సోమవారం సాయంత్రం ముక్తి నూతలపాడు వెళ్లేందుకు త్రోవగుంట సమీపంలో రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొందన్నారు. వెంటనే పక్కనే ఉన్న కిమ్స్‌కు తరలించంగా చికిత్స పొందుతూ మరణించారన్నారు. మంగళవారం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి ఆమె మృతదేహాన్ని స్వగ్రామమైన మండలంలోని పెరిదేపి గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ మస్తాన్, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, అంగలకుర్తి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగలకుర్తి ఆదాము భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రూ.2 కోట్ల చిట్టీ నగదుతో మహిళ పరారీ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: చిట్టీల వ్యాపారం చేస్తున్న ఓ మహిళ సుమారు రూ.2 కోట్ల నగదుతో పరారైంది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటన సింగరాయకొండ గ్రామం హనుమాన్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. కడప జిల్లా మైదుకూరుకు చెందిన భూమిరెడ్డి వెంకటలక్ష్మి 15 ఏళ్లుగా స్థానిక సాయిబాబా గుడిలో పాద సేవకురాలిగా పనిచేస్తూ మహిళలతో పరిచయాలు పెంచుకుని 50 మందితో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తోంది.

రెండేళ్లుగా డబ్బులివ్వకుండా.. : రెండేళ్లుగా వారికి చిట్టీల డబ్బులు (రూ.2 కోట్లు) ఇవ్వడం లేదు. దీంతో రెండు నెలల క్రితం కొందరు గట్టిగా నిలదీయడంతో అర్ధరాత్రి సమయంలో కుటుంబ సభ్యులతో పరారైనట్లు బాధితులు వాపోయారు. ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన 20 మంది బాధితులు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. తన నివాస భవనాన్ని ఇరువురు వ్యక్తులకు ఒకరికి తెలియకుండా మరొకరికి స్వాధీన పత్రాలతో తాకట్టు పెట్టి మరో రూ.80 లక్షలు నగదు తీసుకుని మోసగించినట్లు సమాచారం. అంతేకాకుండా డ్వాక్రా సంఘంలో లీడరుగా ఉంటూ నెలసరి వాయిదాలు సుమారు రూ.2 లక్షలు బ్యాంకుకు చెల్లించకుండా సభ్యులను మోసగించినట్లు కొందరు ఆరోపిస్తున్నారు. బాధితులంతా తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను కోరుతున్నారు. దీనిపై ఎస్సై మహేంద్రను వివరణ కోరగా వెంకటలక్ష్మి చిట్టీల నగదు, నివాస భవనాన్ని ఇద్దరు వ్యక్తులకు తాకట్టు పెట్టి మోసగించి ఉడాయించినట్లు తమకు ఫిర్యాదు అందిందన్నారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఇంకొల్లు బ్రాంచ్, పర్చూర్ రోడ్డు, వార్డ్ నెం. 8,
ఇంకొల్లు, బాపట్ల జిల్లా,-523167, ఫోన్: 95500 40563, ఈ-మెయిల్: ubin0802328@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది. 28.11.2025న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువన తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ వెన్ను శ్రీను (ఋణగ్రహీత), తండ్రి : రామయ్య, డి నెం.4-80/1, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీ గొల్లపూడి శ్రీనివాసరావు (హామీదారు), తండ్రి : హరిబాబు, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 02.02.2019, స్వాధీనత నోటీసు తేది: 24.04.2019
బకాయి మొత్తం: రూ. 14,56,781 (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, భీమవరం గ్రామం వద్ద గల సర్వే నెం.147 లోని విస్తీర్ణం 78 చగలులోని నిర్మించబడిన భవనం డి.నెం.4-80/1తో కలదు, హద్దులు : తూర్పు : తోట సాంబయ్య గారికి చెందిన ఆర్‌సిసి భవనం, దక్షిణం : తెలగంశెట్టి సీతామహాలక్ష్మి మరియు ఇతరులకు చెందిన ఆర్‌సిసి భవనం & స్థలం, పడమర : వెన్ను రామయ్య గారి స్థలం, ఉత్తరం : వెన్ను శ్రీను గారి స్థలం. ఐటమ్-2: ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, భీమవరం గ్రామం వద్ద గల సర్వే నెం. 147 లోని విస్తీర్ణం 270 చగలులోని నిర్మించబడిన భవనం డి.నెం.4-80/1 తో కలదు, హద్దులు : తూర్పు : పంచాయితీ బజార్ కొరకు కొనుగోలుదారులు వదిలిన 6 గజాల స్థలం, దక్షిణం : వెన్ను శ్రీను గారి స్థలం, పడమర : కొనుగోలుదారులుచే వదిలిన 6 గజాల గల్లీ బజార్, ఉత్తరం : వెన్ను వెంకటేశ్వర్లు గారి స్థలం.
రిజర్వు ధర: రూ. 9,98,000/- ధరావత్తు: రూ. 99,800/- బిడ్ పెంపుదల: రూ. 9,980/-

2 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీ యాదవల్లి మోహన్ రావు, తండ్రి. ఆది శేషు, ఇంటి నెం.1-55, ఈదుమూడి పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523187. 2) శ్రీమతి యాదవల్లి సుజాత, భర్త. మోహన్ రావు, ఇంటి నెం.1-55, ఈదుమూడి పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523187. 3) శ్రీ అనంతు నరసింహా స్వామి, తండ్రి. రామ బ్రహ్మాచారి, 2-26, కొనికి, ప్రకాశం జిల్లా-523167.
డిమాండ్ నోటీసు తేది : 04.11.2023, స్వాధీనత నోటీసు తేది: 02.02.2024
బకాయి మొత్తం: రూ. 16,03,928 (అక్షరాల పదహారు లక్షల మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ఈదుమూడి పంచాయితీ, డోర్ నెం.1-555 దగ్గర, సర్వే నెం.187/2 వద్ద గల విస్తీర్ణం 118.00 చ॥గ॥లలోని భూమి & నివాసయోగ్యమైన భవనం శ్రీ యాదవల్లి మోహన్ రావు, తండ్రి. ఆది శేషు గారికి చెందినది. హద్దులు : తూర్పు : సర్కార్ రోడ్డు, దక్షిణం : యాదవల్లి పెద్దన్న గారి ఇల్లు, పడమర : యాదవల్లి నాగయ్య గారి ఇల్లు, ఉత్తరం : సర్కార్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 11,48,000/- ధరావత్తు: రూ. 1,14,800/- బిడ్ పెంపుదల: రూ. 11,480/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 10.11.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలం: ఇంకొల్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

B.Pharmacy, Bachelor of Physiotherapy (BPT), B.Sc, Nursing, GNM Nursing మేనేజ్‌మెంట్ సీట్ల కొరకు సంప్ర: 98669 39320, 70134 48102.

JOBS

HDFC లైఫ్ ఇన్స్యూరెన్సు ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్, జీతం. ప్రతినెల ఫారిన్ టూర్ లేదా క్యాష్ బహుమతులు పొందండి వివరములకు. ✆ 93813 41066.

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్‌పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

DSA ఏజెన్సీ గుంటూరు నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99489 35789, 80081 00872.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎంఎస్‌ఎంఈ పార్కును ప్రారంభించేందుకు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలోని పెద్దఇర్లపాడుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సీఎంకు పుష్పం అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

18న ఉద్యోగ మేళా

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఎస్‌డీసీ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 18న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ ఎస్‌కే.ఫిరోజ్‌బాషా తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 7013950097 నెంబరును సంప్రదించాలన్నారు.

సర్వసభ్య సమావేశం రద్దు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: ఎంపీపీ గురువయ్య అధ్యక్షతన మంగళవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం రద్దు అయినట్లు ఎంపీడీవో జాన్ సుందరం తెలిపారు. కోరం లేకపోవడంతో సమావేశం నిర్వహించలేదని, మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీలు ఉండగా, ముగ్గురు మాత్రమే హాజరు కావడంతో రద్దు చేసినట్లు వివరించారు.

ముప్పు పొంచి ఉన్నా పట్టదా



గిద్దలూరు - పోరుమామిళ్ల రహదారిలోని ముండ్లపాడు సమీపంలోని పెట్రోలు బంకు సమీపంలో ముప్పు పొంచి ఉంది. అక్కడ రహదారి కుంగిపోయి రంధ్రం పడటంతో స్థానికులు సిమెంటు బస్తాలు ఏర్పాటు చేశారు. అక్కడ ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్న వాహనాలు అదుపుతప్పి పడిపోయే ప్రమాదముంది. ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ తీసుకొని తాత్కాలిక మరమ్మతులు చేపట్టి గుంతను పూడ్చాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

అధ్వానం... ఆసుపత్రి ఆవరణం

పెదారికట్ల పశువుల ఆసుపత్రి ఆవరణంతా అధ్వానంగా మారింది. గడ్డి, పేడ, ఇతర వ్యర్థాలతో దుర్గంధం వ్యాపిస్తోంది. స్థానికులంతా చెత్తాచెదారం తీసుకొచ్చి అక్కడ పడేస్తున్నారని సిబ్బంది చెబుతున్నారు. దీంతో మూగజీవాలను తీసుకొచ్చే రైతన్నలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అక్కడ మురుగు నీరు మడుగులా పేరుకుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే,కొనకనమిట్ల

ఆరు నెలలుగా కలుషిత నీరే

యర్రబాలెంలోని కుళాయిల నుంచి కలుషిత నీరు వస్తుండటంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైపు లైన్లకు రంధ్రాలు పడటంతో మురుగు నీరు మంచి నీటిలో కలుస్తోంది. గత ఆరు నెలలుగా ఇదే దుస్థితి నెలకొని ఉన్నా, నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. గ్రామంలో రెండు వేల మంది ఉంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి మురుగు నీటి సమస్య పరిష్కరిస్తానని డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.

- న్యూస్‌టుడే, కంభం

కోమటికుంటకు గండి కొట్టేసి...

గండి కొట్టి ఇలా పూడ్చేసి

ఇటీవల వర్షాలకు కోమటికుంట నిండు కుండలా మారింది. అయితే గట్టు మీద నిర్మాణాలు చేసుకునే వారికి ఇది ఇబ్బందిగా మారింది. దీంతో సోమవారం రాత్రి జేసీబీతో కోలభీమునిపాడు రోడ్డుకు భారీ గండి కొట్టారు. నీరు భారీగా వెళ్లిపోవడంతో మంగళవారం ఉదయం మట్టితో పూడ్చేశారు. విషయం తెలిసి రైతులు అక్కడికి చేరి వారితో వాగ్వాదానికి దిగారు. దీనిపై ఇన్‌ఛార్జి ఏఈ షబ్బీర్‌ను వివరణ కోరగా.. సిబ్బందిని పంపి పరిశీలిస్తామన్నారు . - న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్‌బాబు, నాయకులు

ఎంఎస్‌ఎంఈ పార్కులు యువతకు వరం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ఎంఎస్‌ఎంఈ పార్కులు యువతకు వరమని నియోజకవర్గ తెదేపా బాధ్యులు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. గంగపాలెంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక పార్కును మంగళవారం సి.ఎస్.పురం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. దీని శిలాఫలకాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎరిక్షన్‌బాబు ఆవిష్కరించారు. 40ఎకరాల భూమిలో రూ.8కోట్ల వ్యయంతో ఈ పార్కులకు వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. మార్కాపురం సబ్‌-కలెక్టర్ శివరామిరెడ్డి, తహసీల్దార్ మంజూనాథరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బయ్య పాల్గొన్నారు.

వసతిగృహ నిర్మాణ పనులు ప్రారంభం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ఎస్సీ బాలికల విద్యకోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా వై.పాలెంలో వారి వసతిగృహ నిర్మాణానికి రూ.6కోట్ల నిధులు కేటాయించింది. దీనికి స్థల వివాదం రావడంతో ఆరు నెలలుగా పనులు ముందుకు సాగలేదు. ఇటీవల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని 91సెంట్ల స్థలాన్ని కేటాయించటంతో సాంఘిక సంక్షేమశాఖ అధికారులు వసతిగృహ నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న వసతిగృహం సామర్థ్యానికి మించి పిల్లలతో నడుస్తోంది. కొత్త భవనం పూర్తయితే నూతన విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.

పొదిలి..పొగిలి పొగిలి !

న్యూస్‌టుడే, పొదిలి :

జిల్లాకు నడిబొడ్డున ఉన్న పొదిలి పట్టణంలో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. నగర పంచాయతీగా రూపు మారినా.. అవస్థలు తీరలేదని స్థానికులు పెదవి విరుస్తున్నారు. పట్టణంతో పాటు శివారు కాలనీల్లోనూ ప్రగతి ఛాయలు కన్పించకపోవడం వేదనకు గురిచేస్తోంది.

❖ స్థాయి పెరిగి..అవస్థలు మిగిలి..

పొదిలి పట్టణంలోని 20 వార్డుల్లో 34 వేల జనాభా ఉంది. తాగునీరు, అంతర్గత రహదారులు, మురుగు నీటి కాలువలు, సులభ్ కాంప్లెక్స్, అగ్నిమాపక కేంద్రం, రైతు బజార్ తదితర సదుపాయాలు కరవయ్యాయి. వైకాపా పాలనలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టకపోవడం పెద్ద వెలితిగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

రహదారిపై వాన నీటిలో చోదకుల అవస్థలు

తాగునీరు.. నాలుగు రోజులకు ఒకసారే

పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ నాలుగైదు రోజులకోసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతోంది. ఏ రోజు ఏ వార్డుకి నీరు వస్తుందో స్పష్టంగా చెప్పలేని స్థితి. దీంతో ఎక్కువ మంది ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో ఎన్‌ఏపీ సంపు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఈ కష్టాలు ఏడాదంతా తప్పడం లేదు. ఇక వేసవిలో అయితే వారి పరిస్థితి వర్ణనాతీతం.

కొత్తూరు నుంచి రిక్షాలో నీటిని తీసుకెళుతున్న స్థానికులు

విభాగిని, కాలువలు లేక..

పట్టణంలోని ఒంగోలు-కర్నూలు ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువలు లేకపోవడంతో చిన్నపాటి వర్షం పడితే రహదారులపై పెద్దఎత్తున నీరు నిలుస్తోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో తారురోడ్డు దెబ్బతిని గుంతలు పడుతున్నాయి. తాత్కాలిక మరమ్మతులు చేయించినా ఉపయోగం ఉండటం లేదు. అంతర్గత రహదారుల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలు లేవు. పట్టణంలో వాహనాల రద్దీ పెరుగుతున్నా రహదారి విస్తరణ, విభాగిని, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ అన్నది కలగానే మిగిలింది. ఇక పొదిలి పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్, విశ్వనాథపురం కూడళ్లలో సులభ్ కాంప్లెక్స్‌లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో గ్రామీణప్రాంతాల నుంచి వివిధ పనులపై పట్టణానికి వచ్చిన వారు ఆర్టీసీ బస్టాండ్‌కు పరుగులు తీస్తున్నారు. పెద్దబస్టాండ్‌లో ఉన్న సులభ్ కాంప్లెక్స్‌ను వైకాపా పాలనలో నేలమట్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నగర పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజరు లక్ష్మిరెడ్డి

ప్రణాళికతోనే అభివృద్ధి సాధ్యం

పొదిలి, న్యూస్‌టుడే: వ్యాపారాభివృద్ధికి ప్రణాళిక అవసరమని జిల్లా ప్రాజెక్టు మేనేజరు లక్ష్మిరెడ్డి చెప్పారు. మంగళవారం పొదిలి వెలుగు కార్యాలయంలో 11 మండలాల సమాఖ్య ఈసీ సభ్యులకు మూడురోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వార్షిక ప్రణాళిక, వ్యాపార అభివృద్ధి ప్రణాళికలు సమర్థంగా తయారు చేసుకున్నప్పుడే ఆయా రంగాల్లో ముందుకెళ్లగలరన్నారు. గ్రూపు సభ్యురాల అవసరాలు ఎలా ఉంటాయి, నిర్మాణం తదితర విషయాలను చార్టుల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఐబీ యాంకర్ పర్సన్ ఆదిశేషయ్య, శిక్షకులు నరేంద్ర, పొదిలి ఏపీఎం గోపాలకృష్ణ, సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

అనుమతించిన మేరకే పొగాకు పంట

పొదిలి, న్యూస్‌టుడే: పొగాకు రైతులు బోర్డు నిర్దేశించిన మేరకే పంట పండించాలని పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్ చెప్పారు. మంగళవారం వేలం కేంద్రం ఆవరణలో పొగాకు పంట నియంత్రణ ఆవశ్యకతపై రైతులకు జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. మూడేళ్ల మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని అధిక విస్తీర్ణంలో పంటను సాగు చేయవద్దని సూచించారు. నాణ్యమైన దిగుబడిపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ సదస్సులో ఐటీసీ, జీపీఐ మేనేజర్లు జి.వెంకట్రావు, గోపిరెడ్డి, సిబ్బంది బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్

పీఎం యశస్వికి దరఖాస్తులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం డివిజన్ పరిధిలో 9వ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు యశస్వి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సహాయ అధికారి ఎస్‌కె.కాశిం తెలిపారు. వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉండాలన్నారు.

రైతులు కంపెనీతో ఒప్పందం చేసుకోవాలి

గిద్దలూరు పట్టణం: తెల్లబర్లీ పొగాకు పంట సాగుచేసే రైతులు తప్పనిసరిగా కంపెనీతో ఒప్పందం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి యేరువ విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. ఆయన మంగళవారం గిద్దలూరు మండలం కొత్తకోట, కొమ్మునూరు గ్రామాల్లో పర్యటించారు. శనగ, కంది పంటలో తెగుళ్ల నివారణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్, గోవింద్, బాషా, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యకు పరిష్కారం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పంచాయతీ కార్యాలయం వెనకాల ఎస్టీ కాలనీకి వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభం తీగలు పెద్ద చెట్టు కొమ్మల గుబురులోకి వెళ్లి ప్రమాదకరంగా మారాయి. దీంతో గాలి వీస్తే నిప్పు రవ్వలు రోడ్డు పై పడుతున్నాయి. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో 'గాలి వీస్తే సరఫరా బంద్' అనే వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన విద్యుత్తు ఏఈ కిశోర్ తన సిబ్బందితో ప్రమాదం లేకుండా చెట్టుకొమ్మలు తొలగించి స్తంభం, దాని తీగలు బయటికు కనిపించే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో ఆ రహదారి నుంచి వెళ్లే జనం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దళారులతో తీవ్రంగా నష్టపోతున్నాం

పొదిలిలో వేలం నిర్వహణలో పాల్గొన్న రైతులు అధికారులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి వేలం కేంద్రంలో అధికారులు ఇష్టానుసారం వ్యవహరించడం వల్ల తాము నష్టపోతున్నామని అర్ధవీడు మండలం నాగులవరం గ్రామానికి చెందిన రైతు కె.నాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పొగాకు వేలం కేంద్రానికి వచ్చిన ఆయన వేలం కేంద్రం అధికారి, సిబ్బంది తీరును తప్పుబట్టారు. ఆయన మాట్లాడుతూ వేలంలో కొనుగోలుచేయని బేళ్లను రైతులు ఇళ్లకు తీసుకెళ్లలేక క్వింటా రూ.వెయ్యికి అమ్ముకుంటున్నారన్నారు. అయితే అవే బేళ్లు వేలంలో క్వింటా రూ.అయిదు వేలకు ఎలా కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిలదీసిన రైతులపై అధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత ట్రిప్పులో 30 బేళ్లు పెడితే మూడు కొన్నారని, మంగళవారం 13 బేళ్లు తెస్తే రెండు మాత్రమే కొనుగోలు చేశారని వాపోయారు. ఈ విషయమై వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్‌ను ప్రశ్నించగా, ఆ రైతు తెచ్చిన బేళ్లలో నాణ్యత లేవన్నారు. మిక్స్‌డ్ పొగాకు కావడం వల్ల వ్యాపారులు కొనుగోలు చేయలేదని చెప్పారు.

కాలం చెల్లిన మాత్రల పంపిణీ

రోగులకు అందజేసిన మాత్రల షీటు

కొమరోలు గ్రామీణం: కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాలం చెల్లిన మాత్రలను పంపిణీ చేశారని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. కొమరోలుకు చెందిన కొందరు గర్భిణులు సోమవారం వైద్య పరీక్షల కోసం వచ్చారు. తమకు వైద్యుల సలహా మేరకు విటమిన్ మాత్రలను అందించారని, అయితే వాటికి గత సెప్టెంబర్‌లోనే కాలం చెల్లిందన్నారు. అయితే దీన్ని గమనించని గర్భిణులు ఇళ్లకు తీసుకెళ్లారు. కుటుంబ సభ్యులు గమనించి అప్రమత్తం చేయడంతో ఆ మాత్రలు వినియోగించలేదు. వైద్యారోగ్య సిబ్బంది పనితీరు సరిగా లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై డాక్టర్ చంద్రశేఖర్ వివరణ కోరగా, పని ఒత్తిడిలో సిబ్బంది గమనించలేదని, వేరే బాక్సులో ఉండాల్సిన మందులు పొరపాటున మారాయన్నారు. అయితే ఆ మందులను తర్వాత రికవరీ చేశామని చెప్పారు.

అన్ని రంగాల్లో అతివల ముందడుగు

బహుమతి ప్రదానోత్సవంలో సీడీపీవో పద్మావతి, ఉపాధ్యాయులు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి సమాజంలో బాలికలు చైతన్యవంతంగా ఉండాలని సీడీపీవో పద్మావతి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గజ్జలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు తెలుసుకొని ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో అతివలు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్యామ్ శుభాకర్, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలోఫర్, సచివాలయ మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన యువతకు శిక్షణ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో రవి చెంచు గిరిజనులను కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఆర్ హెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో చెంచు గిరిజన యువకులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వినియోగించుకోవాలన్నారు. పాడ్యమి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపుల్లో నూతన ఆధార్ కార్డులు, చరవాణి లింకు, బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఏఈ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు ఉపాధ్యాయుల కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, తదితరులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో నూతన ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ కీలకమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వారికి సరైన మార్గం చూపేది ఉపాధ్యాయులు మాత్రమేనని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, **Markapur** Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.

One **Venna Maheswari, W/o Venna Subba Reddy** of Idupuru - Village and Post, Markapur Mandal, Prakasam District **intends to** create Equitable Mortgage over the following schedule property of **her.** As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District, Ongole Registration District, Markapur Sub-District, Markapur Municipal Limits, In Markapur Town, near Door No.8-150, Extension Area near Chaitanya Techno School Locality, Vacant site on Southern side of Plot No.56 measuring East to West : 55 feet, North to South : 30 feet, to the extent of 183.33 Sq.Yrds out of 220 Sq.Yrds out of 564.97 Sq.Yrds in Sy.No.977/4 to the extent of Ac.0-49 cents, Bounded by **East :** Vacant site bearing Plot No.59, **West :** 30 feet width road, **North :** Remaining Vacant site to the extent of 36.67 Sq.Yrds of Plot No.56, **South :** Vacant site bearing Plot No.55

Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B.,
Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533316,
Markapur **Prakasam District**
Date:11-11-2025 **(Cell No. 9440565787)**

మంత్రి రామానాయుడికి సమస్యలు విన్నవిస్తున్న తెదేపా నాయకులు

మంత్రి నిమ్మలకు కూటమి నాయకుల వినతి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుకు తెదేపా, భాజపా నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. పెద్దదోర్నాలలో ఆయనను మండల తెదేపా అధ్యక్షుడు షేక్ మాబుతో పాటు ఆ పార్టీ నాయకులు ఆహ్వానం పలికారు. పెద్దబొమ్మలాపురంలో వెన్నా పాపిరెడ్డి చెరువును మరమ్మతులు చేయాలని కోరారు. కాశయ్య, మల్లికార్జునరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో సంఘం ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి తాలూకా ఎన్జీవో యూనిట్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎన్నికల అధికారి రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 21న నామినేషన్, 28న ఎన్జీవో కార్యాలయంలో ఎన్నికలు నిర్వహిస్తామని పొదిలి తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శ్రీనివాసులరెడ్డి, సంధానీబాషా తెలిపారు.

తారు పోయి..గుంతలు మిగిలి..

గుంతలతో అధ్వానంగా మారిన రహదారి

కంభం, పెద్దదోర్నాల: ఇటీవలి వర్షాలకు రోడ్ల నాణ్యత బయటకు తేలింది. ఎక్కడికక్కడే గుంతలు పడటంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. దేవనగరం - గోవిందాపురం రహదారి పూర్తిగా శిథిలమైంది. సుమారు మూడు కిలోమీటర్లకు పైగా ఉండే ఈ రోడ్డుపై మీటరుకు ఓ గుంత చొప్పున పడింది. ఈ దారిలో నిత్యం కంభం నుంచి జేబీకే పురం, సోమిదేవుపల్లి, రామాపురం మీదుగా గిద్దలూరుకు బస్సు తిరుగుతోంది. గోవిందాపురం, జేబీకే పురం తదితర గ్రామాల వారు కంభానికి రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపిస్తామని పంచాయతీ రాజ్ జేఈ సుబ్బారావు తెలిపారు.

నిత్యం అవస్థలు..

మోట్ల మల్లికార్జునపురం నుంచి ఎగువ చెర్లోపల్లె వెళ్లే రహదారి గతుకులమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రహదారిలో ఏపీ మోడల్ పాఠశాలకు విద్యార్థులతో పాటు ఎగువ చెర్లోపల్లె, చిలకచెర్ల, నందిగూడెం, చెరువుగూడెంవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల రహదారితో చోదకులు వాహనాలు నడిపేందుకు నానా యాతన పడుతున్నారు. దీంతో ప్రయాణం కష్టంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని వారు కోరుతున్నారు.

దెబ్బతిన్న ఎగువ చెర్లోపల్లె రహదారి

అబుల్ కలాం సేవలు ఆదర్శనీయం

పొదిలి, న్యూస్‌టుడే: దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు ఆదర్శనీయమని పింఛనర్ల సంఘం నాయకులు హుస్సేన్‌పాచ్చా అన్నారు. మంగళవారం ఆజాద్ జయంతి సందర్భంగా పొదిలి శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయన జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథపాలకుడు శ్యాంసన్, వై.నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జయంతి వేడుకలు

మార్కాపురం పట్టణం: భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సమితి అధ్యక్షులు ఎం.జాబీర్ హుస్సేన్‌బేగ్, గౌరవాధ్యక్షులు ఎస్‌కె.తాజ్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాల, ఏ1గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ వేడుకలను నిర్వహించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, **Markapur** Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.

One **Maramreddy Balachandra Reddy,** S/o Maramreddy Chenna Reddy of Door No.8/101, MARKAPUR - Town, Post and Mandal, Prakasam District **intends to** create Equitable Mortgage over the following schedule property of **him.** As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE

Item No.1 : Prakasam District, Markapur Registration District, Markapur Sub-District, Peddaraveedu Mandal, Thokapalli Grama Panchayaty Limits, In Thokapalli Village Ilakha, Vacant site to the extent of 242 Sq.Yrds or 203.28 Sq.Mts out of Ac.0-09 cents in Sy.No.26, Bounded by **East :** Executant (Duggempudi Malla Reddy, S/0 Venkata Narayana Reddy) Site , **South :** Site of Chityala Chinna Pitchi Reddy, **West :** Site of Dogiparthy Chandrasekhara Rao, **North :** Rastha.

Item No.2 : Prakasam District, Markapur Registration District and Sub-District, Markapur Municipal Limits, In Markapur Town, away from Door No.7-3, Vacant site to the extent of 75 Sq.Yrds or 63.00 Sq.Mtrs out of 150 Sq.Yrds bearing part of the Plot No.41 measuring East to West : 54 feet or 16.20 Meters, North to South : 12 1/2 feet or 3.75 Meters in Plots formed in Sy.No.391/3 to the extent of Ac.1-29 cents, Bounded by **East :** Vacant site bearing Plot No.30, **South :** Vacant site bearing Plot No.42, **West :** 18 feet width rastha, **North :** Remaining site of Plot bearing No.41 registered to Maramreddy Ravanamma today (07-03-2020)

Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B.,
Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533316,
Markapur **Prakasam District**
Date: 11-11-2025 **(Cell No. 9440565787)**

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

43 ఎకరాలు.. రూ.7 కోట్లు

• నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన

పారిశ్రామిక పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో లక్ష్మీప్రసన్న, స్థానిక నాయకులు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెన్నూరుపాడులో 43 ఎకరాల్లో రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కును నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం మంగళవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ప్రారంభోత్సవాన్ని పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు ఎల్ఈడీ తెర ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా.. స్థానిక ప్రజలు, నాయకులు హాజరై వీక్షించారు. ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రామాంజనేయులు, తెదేపా మండల అధ్యక్షుడు వసంతరాయుడు, నాయకులు రామయ్య చౌదరి, క్రిష్టారెడ్డి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

456 పొగాకు బేళ్ల తిరస్కరణ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం 1,047 బేళ్లను కొనుగోలు చేసినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని జగ్గరాజుపాలెం, ఎన్ఎన్ కండ్రిక, వర్ధినేనివారిపాలెం, పెట్లూరు గ్రామాలకు చెందిన రైతులు 1,239 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 192 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.350, కనిష్ఠ ధర రూ.59 పలికిందన్నారు. ◗ **టంగుటూరు:** టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం కిలో గరిష్ఠ ధర రూ.351 పలికింది. ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1,034 బేళ్లను తీసుకురాగా..770 బేళ్లను కొనుగోలు చేశారు. 264 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.60, సరాసరి ధర రూ.255 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

తెదేపాలో చేరిన కనిగిరి ఎంపీపీ

ఎంపీపీ ప్రకాశంను తెదేపాలోకి ఆహ్వానిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంతో వైకాపాకు చెందిన కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం తెదేపాలో చేశారు. మంగళవారం పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లిన ఆయనకు కండువా కప్పి ముఖ్యమంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేనున్నానని.. భవితకు ఢోకా లేదని!

☛ కరవు సీమపై ముఖ్యమంత్రి చంద్రబాబు వరాల జల్లు
☛ పారిశ్రామిక లోగిలిగా పీసీపల్లి మండలం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కరవు ప్రాంతంపై కనికరం చూపారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించారు. కూటమి ప్రభుత్వ చొరవతో ఇప్పటికే నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు నియోజకవర్గ పరిధిలో శరవేగంగా జరుగుతున్నాయి. మరికొద్ది రోజుల్లోనే ఇక్కడ రైలు కూత వినిపించనుంది. పీసీపల్లి మండలంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంటుకు ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ హాజరై శంకుస్థాపన చేశారు. తాజాగా మంగళవారం సీఎం చంద్రబాబు పీసీపల్లి మండలం పెదఇర్లపాడు పంచాయతీ జి.లింగన్న పాలెం వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించారు. సాగునీరు లేక పంటలు సరిగా పండక, ఫ్లోరైడ్ నీరు తాగి అనారోగ్యం పాలవుతున్న ఈ ప్రాంత ప్రజలు పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతుంటారు. ఇలాంటి చోట యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని పీసీపల్లి ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సంకల్పించారు. లింగన్నపాలెంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై ముఖ్యమంత్రి వీటిపై మాట్లాడుతుండగా స్థానిక యువత, ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం పర్యటన ఆద్యంతం ఇక్కడి కూటమి శ్రేణుల్లోనూ, ప్రజల్లోనూ కొత్త ఉత్సాహం, భవిష్యత్తుపై ఆశలను రేకెత్తించింది.

ఘన స్వాగతం పలికిన నేతలు..

ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనస్వాగతం పలికారు. తొలి దశలో ఇక్కడ 20 ఎకరాల్లో రూ.7 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు సదుపాయం వంటి మౌలిక వసతులను కల్పించారు. ఈ సందర్భంగా పార్కులో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వారితో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభావేదిక నుంచే రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా పారిశ్రామిక పార్కులను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తరలి వచ్చిన తెదేపా శ్రేణులు..

లింగన్నపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తెదేపా శ్రేణులు తరలివెళ్లారు. సీఎస్ పురం మండల తెదేపా అధ్యక్షుడు బి.రమేష్, రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యుడు బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. హనుమంతునిపాడు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కేవీఎస్ సభ్యులు, మహిళలు భారీగా తరలివెళ్లారు. మండల తెదేపా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో 23 పంచాయతీల నుంచి స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని లింగన్నపాలెం తరలివెళ్లారు. నాయకులు మురహరి నరసయ్య, కాశిరెడ్డి, నారాయణరెడ్డి, కోటయ్య, రామిరెడ్డి, వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, పీసీపల్లి, కనిగిరి, పామూరు, సీఎస్‌పురం, హెచ్ఎంపాడు**

సీఎం మాట్లాడుతుండగా ఆనందం వ్యక్తం చేస్తున్న యువత తదితరులు

హెచ్ఎంపాడు మండలం నుంచి లింగన్నపాలెం బయలుదేరిన తెదేపా నాయకులు, కార్యకర్తలు

దేశ భవిష్యత్తుకు బలమైన పునాది విద్య

టంగుటూరు గ్రంథాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైద్యుడు షరీఫ్, పాల్గొన్న విద్యార్థులు

టంగుటూరు, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తుకు బలమైన పునాది విద్య అని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యుడు షరీఫ్ తెలిపారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా టంగుటూరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి పౌరుడికి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రాథమిక విద్య కోసం అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారని వివరించారు. గ్రంథపాలకుడు వర్ధనరాజు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ◗ **పామూరు:** మండలంలోని వీరభద్రాపురం జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ◗ **ముండ్లమూరు:** ముండ్లమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు బాచిన శివధర్‌పూర్ణచంద్రరావు, ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత అబుల్ కలాం ఆజాద్ సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామకోటేశ్వరరావు, హరిప్రసాద్, అంజాద్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగన్నపాలెంలో భద్రత కట్టుదిట్టం

బందోబస్తు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

పీసీపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని జి.లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్కును ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన సభావేదికలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం విజయవంతంగా పర్యటన ముగించుకుని వెళ్లిపోయారు. పర్యటనకు ముందు హెలిప్యాడ్, వీఐపీ రూట్, సభావేదిక, పార్కింగ్ ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ప్రధాన మార్గాల్లో సీసీటీవీ, డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు.

చంద్రన్నా.. సమస్యలు పరిష్కరించన్నా..!

• ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీకోసంలో 74 అర్జీలు

ఎంఎస్ఎంఈ పార్కు వద్ద ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న ప్రజలు

పీసీపల్లి: చంద్రన్నా.. మా సమస్యలు నీవైనా పరిష్కరించన్నా అంటూ వేడుకున్నారు పీసీపల్లి మండల ప్రజలు. మంగళవారం లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చిన సందర్భంగా అక్కడే జిల్లా స్థాయి అధికారులను నియమించి పీజీఆర్ఎస్(మీకోసం) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎప్పటి నుంచో పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 44 వినతులు ఇచ్చారు. వీటిలో పనులు చేయకుండా విసిగిస్తున్నారని, అలాంటి వీఆర్వోలను సస్పెండ్ చేయాలని కోరుతూ కూడా అర్జీలు ఇచ్చారు. ఇంటి పట్టాలు ఇవ్వాలని, గతంలో నిర్మించుకున్న గృహాలకు బిల్లుల చెల్లింపులు, నూతన పింఛన్ల మంజూరు, సీఎంఆర్ఎఫ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని, విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని, పల్లెలకు రహదారులు నిర్మించాలని వంటి సమస్యలపై మొత్తం 74 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

వల్లూరమ్మ ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుల నియామకం

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని వల్లూరమ్మ ఆలయ ట్రస్టు బోర్డు నూతన కమిటీ నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. ఈ మేరకు 11 మంది పేర్లతో కూడిన జీవో విడుదల చేసింది. బొజ్జా శ్రీనివాసులు, తుళ్లూరి వెంకట శేషమ్మ, వల్లూరి జ్యోతి, మొలకపల్లి లక్ష్మీనారాయణ, వరికూటి సుమన్, అంబూరి అనురాధ, తక్కెళ్లపాటి వెంకయ్య, సనగర రాజేష్, వారణాసి రామమూర్తి, బల్లిపల్లి మౌనిక, మొలకలపల్లి గీతాలక్ష్మి తదితరులను సభ్యులుగా పేర్కొన్నారు. ఛైర్మన్ నియామకానికి సంబంధించి దేవాదాయ శాఖ కమిషనర్ త్వరలో చర్యలు తీసుకోనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: జరుగుమల్లి మండలం చింతలపాలెంలో కొంతకాలంగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీరు కదలని పరిస్థితి నెలకొంది. దీంతో దోమలు వ్యాపిస్తున్నాయి.
-రామయ్య, స్థానికుడు
✓: సర్పంచితో చర్చించి త్వరలోనే కాలువల్లో పూడిక తీయిస్తాం. **-మౌనిక, పంచాయతీ కార్యదర్శి**

?: మద్దిపూడి మండలంలోని వేమవరం ప్రధాన రహదారిలో కాలువ సరిగా లేక మురుగునీరు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారింది. **-బాలకోటయ్య, స్థానికుడు**
✓: పారిశుద్ధ్య పనులు చేయించి, బ్లీచింగ్ చల్లిస్తాం.
-నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి

?: శివరాంపురం ఎస్సీ కాలనీ సమీపాన విద్యుత్తు దీపం వెలగడం లేదు. దీంతో రాత్రివేళ అటువైపుగా రాకపోకలు సాగిస్తున్న ప్రజలు చీకటిలో ఇబ్బందులకు గురవుతున్నారు.
-కోటేష్, స్థానికుడు
✓: రెండ్రోజుల్లో కొత్త దీపం వేయించి సమస్యను పరిష్కరిస్తాం. **-షహనాజ్‌బేగం, పంచాయతీ కార్యదర్శి**

?: కురిచేడు మండలం బోధనంపాడులో ఆంజనేయ స్వామి ఆలయం నుంచి గ్రామంలోకి వెళ్లే వీధిలో రహదారికి ఇరువైపులా పక్కా కాలువలు లేకపోవడంతో నివాసాల్లో నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు పక్కన చేరుతుంది. **- నగేష్, స్థానికుడు**
✓: పక్కా కాలువలు నిర్మించాలని ప్రతిపాదనలు చేశాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం.
- వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, జరుగుమల్లి, మద్దిపూడి, తాళ్లూరు, కురిచేడు

వీధి దీపాల ఏర్పాటు

స్పందనకు సంస్పందన

టంగుటూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాలలేమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి ఇబ్బందులపై 'ఈనాడు'లో సోమవారం 'చెత్త తొలగదు.. వీధి దీపం వెలగదు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై టంగుటూరు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరావు, జమ్ములపాలెం పంచాయతీ కార్యదర్శి వెంకట్రావులు స్పందించారు. గ్రామంలో పాత దీపాల స్థానంలో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. మరమ్మతులకు గురైన బోరును తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చారు.

బొద్దికూరపాడులో అంధకారం

తాళ్లూరు మండలం బొద్దికూరపాడులో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళ చీకట్లు అలముకుంటున్నాయి. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో చాలా వరకు వీధి దీపాలు పాడైపోయాయి. దీంతో రాత్రి వేళ రాకపోకలు సాగిస్తున్న ప్రజలు చీకటిలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ చిత్రం స్థానిక మసీదు వీధిలోనిది. ఈ విషయమై ఎంపీడీవో పి.అజితను సంప్రదించగా త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, తాళ్లూరు**

'మురుగమ్మి'కి జాతీయ పురస్కారం

కొండ ప్రాంతంలో వాన నీటిని నిల్వ చేసేలా ఏర్పాటు చేసిన కుంట

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ, జలవనరుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ రెండో ఉత్తమ నీటి పురస్కారానికి పీసీపల్లి మండలం మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వాటర్‌షెడ్ నిధులతోపాటు, ఇతర శాఖల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. అందులో భాగంగా వర్షపునీటిని ఒడిసి పట్టడం, భూగర్భ జల మట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులు పాటించారు. ఈ క్రమంలో కందకాలతోపాటు, చిన్న, పెద్ద ఊట కుంటలు, అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేట్టారు. 51 పనులకు రూ.97 లక్షల మేర నిధులు ఖర్చు చేశారు. ఆ గ్రామంలో చేపట్టిన సదరు పనులను కేంద్ర బృందం ఇటీవల సమగ్రంగా పరిశీలించింది. క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ఈ నెల 18న దిల్లీలో జరగనున్న కార్యక్రమంలో పురస్కారంతోపాటు, ప్రశంసాపత్రం, రూ.1.50 లక్షల నగదు బహుమతి అందజేయనున్నారు. ఆ రోజున కలెక్టర్ పి.రాజాబాబు, డ్వామా పీడీ జోషఫ్‌కుమార్‌తోపాటు, పంచాయతీ సర్పంచి దిల్లీ వెళ్లనున్నారు.

అధికంగా రసాయన ఎరువులు వాడొద్దు

తానంచింతలలో కంది పంటను పరిశీలించి రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ బాలాజీనాయక్, ఏవో రాధ

దర్శి, న్యూస్‌టుడే: పంటల సస్యరక్షణ చర్యల్లో భాగంగా పరిమితికి మించి రసాయన మందులు వాడొద్దని ఏడీఏ బాలాజీనాయక్ రైతులకు హితబోధ చేశారు. మండలంలోని తానంచింతల గ్రామంలో మంగళవారం రైతులు సాగుచేస్తున్న కంది పంటను ఏవో రాధతో కలిసి ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, పురుగు మందులు వాడటం ద్వారా మందుల అవశేషాలు లేని పంట ఉత్పత్తులు పొందవచ్చని వివరించారు. తద్వారా ఖర్చులు తగ్గించుకుని, దిగుబడులు పెంచుకుని లాభాలు సాధించవచ్చన్నారు.

గుర్తింపు సంఖ్య తప్పనిసరి..

◗ **ముండ్లమూరు:** కేంద్రం ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ పథకం కోసం రైతులు తప్పని సరిగా గుర్తింపు సంఖ్య పొందాలని ఏవో తిరుమలరావు తెలిపారు. మండలంలోని వేముల, వేములబండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతులు పొలానికి ఆధార్ నంబరు లింక్ చేయించుకోవాలని చెప్పారు.

నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం..

◗ **తాళ్లూరు:** నల్లబర్లీ పొగాకు సాగును ప్రభుత్వం అధికారికంగా నిషేధించిందని, ఆ పంట సాగుకు రైతులు దూరంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు సూచించారు. నిబంధనలు ధిక్కరించి ఎవరైనా సాగు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్కవరం, దోసకాయలపాడుల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల తుపాను ప్రభావం కారణంగా దెబ్బతిన్న పంటల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

వెర్రి తెగులు నివారణకు సూచనలు..

◗ **దొనకొండ:** మండలంలోని గంగదేవిపల్లి, పెద్దన్నపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంది పంటను ఏవో బాలకృష్ణ నాయక్ పరిశీలించారు. ప్రస్తుతం కందిలో వెర్రితెగులు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఈ తెగులు ఉన్న పంటకు ఒమైట్ అనే మందును 2 మి.లీ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్తే ఆ పురుగు మృతిచెంది పంట దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు.

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

కుండీల్లో తీసుకొచ్చిన మొక్కల వద్ద ఉపాధ్యాయులు

పామూరు, న్యూస్‌టుడే: పామూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించారు. ఫలసాయం ఇచ్చే మొక్కలతోపాటు కుండీల్లో అలంకరణ, పూల మొక్కలు నాటారు. పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కోటిరెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ఉత్తమ ప్రతిభకు అభినందనలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరులోని సరస్వతి ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థినులు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన ఒంగోలులోని డీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చారు. అండర్-17 విభాగంలో కబడ్డీలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎం.వసంతప్రియ, ఖో-ఖోలో తొమ్మిదో తరగతి విద్యార్థిని జస్వంతిలు సత్తా చాటారు. దీంతో పాఠశాల ఆవరణలో మంగళవారం సాయంత్రం ఇద్దరినీ సరస్వతీ విద్యాసంస్థల అధినేత ఏవీ.రమణారెడ్డి, హెచ్ఎం వి.శ్రీరామమూర్తి, పీఈటీ బి.వికాస్, తదితర సిబ్బంది వారిని అభినందించారు.

పాతది తొలగించరు.. కొత్తది పూర్తిచేయరు

• శిథిల భవనంలోనే పశువుల ఆసుపత్రి

శిథిలావస్థకు చేరిన ఆలకూరపాడు పశువుల ఆసుపత్రి

పాడిపరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేసిన పశువైద్యశాల కాలం తీరి కూలేందుకు సిద్ధంగా ఉంది. భవనం పగుళ్లిచ్చి, రేకులు ధ్వంసమై విధులకు ఆటంకం ఏర్పడుతుంది. తద్వారా మూగజీవాలకు అందించే సేవల్లో అంతరాయం ఏర్పడుతోంది. టంగుటూరు మండలం ఆలకూరపాడులో 1959లో రేకులతో దీనిని ఏర్పాటు చేశారు. నాటి నుంచి 7 గ్రామాలకు సేవలు అందిస్తోంది. ప్రస్తుతం రేకులు ధ్వంసమై, గోడలు పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరింది. వైద్యులు కూర్చునేందుకు వీలు లేదు. ప్రభుత్వం అందించిన ఔషధాలు దాచేందుకు స్థలం లేక సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి పరిధిలో 600 పశువులు, 2 వేల గొర్రెలకు వైద్యులు సేవలందిస్తున్నారు. **- న్యూస్‌టుడే, టంగుటూరు**

అక్కరకు రాని భవనం..

అసంపూర్తిగా పనులు నిలిచిపోయిన నూతన భవనం

2018లో ఈ ఆసుపత్రి సమీపంలో నాబార్డు నిధులు రూ.27.5 లక్షలతో అప్పటి ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నాటి అధికారులు వ్యవసాయ మార్కెట్ యార్డు ఇంజినీరింగ్ విభాగం ద్వారా ఈ భవనాన్ని స్లాబు వరకు పూర్తి చేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం రావడంతో వాటిని పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. ప్రస్తుతం పాత భవనంలో ఉండలేక, కొత్త భవనంలోకి చేరలేక వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మార్కెట్‌యార్డు ఇంజినీరింగ్ విభాగం అధికారులను వివరణ కోరగా.. నూతన భవనం ప్రస్తుత పరిస్థితిపై ఉన్నతాధికారుల దృష్టికి మరోసారి తీసుకెళ్తామని తెలిపారు.

108 వాహనంలో ప్రసవం

చీమకుర్తి, న్యూస్‌టుడే: 108 వాహనంలో ఓ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తాళ్లూరు మండలం వెలుగువారిపాలేనికి చెందిన కె.రమణమ్మకు మంగళవారం పురిటినొప్పులు రావడంతో 108 వాహనంలో చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి రిమ్స్‌కు తరలించే క్రమంలో ఒంగోలు శివారులో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో వాహనాన్ని రహదారి పక్కన నిలిపి ఈఎంటీ అరుణ్, పైలెట్ సుభానీలు ప్రసవం చేయించారు. అనంతరం రిమ్స్‌కు తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు.

పాసులు ఇలా.. భద్రత ఎలా?

పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో సభావేదిక, హెలిప్యాడ్, వీఐపీ రూట్, వైద్య శిబిరం తదితర ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అధికారులకు ఇవ్వాల్సిన పాసులు దుర్వినియోగమయ్యాయి. వీటిని అధికారులకు ఇచ్చే క్రమంలో రిజిస్టర్‌లో నమోదు చేసి ఇవ్వాలి. ఎవరికి ఇస్తున్నామో వారి పేర్లు కూడా నమోదు చేయాలి. అయితే కొంతమంది పేర్లు నమోదు చేయకుండానే ఇచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సంబంధిత అధికారులపై ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అనధికారికంగా వ్యక్తులకు అనుమతి పాస్‌లు ఇస్తే అపరిచిత వ్యక్తుల ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. **-న్యూస్‌టుడే, పీసీపల్లి**

విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలు

యువకుడికి చికిత్స అందిస్తున్న వైద్యులు

పీసీపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని లింగన్నపాలెం ఎంఎస్ఎంఈ పార్కు వేదిక సమీపంలో ఏర్పాటు చేస్తున్న స్క్రీన్ల వద్ద మంగళవారం విద్యుదాఘాతం జరిగి ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వేదిక, విద్యుత్తు అమర్చేందుకు ఒడిశాకు చెందిన యువకుల బృందం రెండు రోజులుగా వచ్చి ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రాకముందే సభకు సంబంధించిన తెరలను వేదికకు కొద్ది దూరంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు అక్కడ పనిచేస్తున్న పింటు అనే యువకుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే అక్కడున్న పోలీసులు, ఇతర సిబ్బంది వైద్య శిబిరానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం పామూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో సృజన తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి..

హనుమంతునిపాడు: మండలంలోని హాజీపురం పంచాయతీ కొత్తూరుకు చెందిన ఎస్.బాదుల్లా కామేపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మంగళవారం సాయంత్రం కనిగిరి - కంభం రహదారిలో అతడి ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. దీంతో కింద పడి పోయిన అతడు తీవ్రంగా గాయపడ్డాడు. కనిగిరిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

(c) eenadu

ఒంగోలు
•ఒంగోలు • సంతనూతలపాడు

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలేనికి మంగళవారం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

సంతనూతలపాడు: పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు పేర్కొన్నారు. ఎనికపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఏ-1 పరీక్షలను మంగళవారం పరిశీలించారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ నెలాఖరుకు సిలబస్ పూర్తిచేసి రివిజన్ ప్రారంభించాలని తెలిపారు. ఎంఈవో వెంకారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బి.పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మణిపాల్ క్లినిక్
ఇప్పుడు మన ఒంగోలులో
మణిపాల్ హాస్పిటల్ విజయవాడ నుండి
కాలేయ & జీర్ణకోశ వ్యాధుల ప్రముఖ వైద్య నిపుణులు
డా॥ బత్తిని రాజేష్
Consultant - Medical Gastroenterologist
ప్రతి నెల 2వ & 4వ శుక్రవారం మ॥ 2.00గం॥ల - సా॥ 4.00గం॥ వరకు అందుబాటులో ఉంటారు.
శాంతి నర్సింగ్ హోమ్
సుందరయ్యభవన్ రోడ్, ఒంగోలు. ✆ 70933 52666
మణిపాల్ హాస్పిటల్ విజయవాడ
వారధి దగ్గర, తాడేపల్లి - 522 501
ఫోన్: 08645 669966
https://www.manipalhospitals.com/vijayawada/
manipalhospitals LIFE'S ON

గ్రానైట్ పరిశ్రమలో పరిశీలన

మద్దిపాడు, న్యూస్‌టుడే: గ్రానైట్ పరిశ్రమలో సమస్యలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు... గుండ్లాపల్లి పారిశ్రామికవాడలోని కర్మాగారాలను మంగళవారం పరిశీలించారు. లక్ష్మీకృష్ణ స్టోన్ ప్యారడైజ్ పరిశ్రమలో రాళ్లు, యంత్రాలను పరిశీలించారు. పలు వివరాలు సేకరించారు. మైనింగ్ ఏఈ రవివర్మ, టీపీ రాజి నాయుడు, జిల్లా గ్రానైట్ సంఘం అధ్యక్షుడు ఆళ్ల రవి, పరిశ్రమ యజమాని శ్రీకృష్ణ, మండవ రత్నాకర్ పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

చీమకుర్తి, న్యూస్‌టుడే: 108 వాహనంలో ఓ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తాళ్లూరు మండలం వెలుగువారిపాలేనికి చెందిన కె.రమణమ్మకు మంగళవారం పురిటినొప్పులు రావడంతో 108 వాహనంలో చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి రిమ్స్‌కు తరలించే క్రమంలో ఒంగోలు శివారులో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో వాహనాన్ని రహదారి పక్కన నిలిపి ఈఎంటీ అరుణ్, పైలెట్ సుభానీలు ప్రసవం చేయించారు. అనంతరం రిమ్స్‌కు తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు.

ఘడియపూడి పునరావస కాలనీలో వెలగని వీధి దీపాలు

• పల్లెల్లో కొరవడిన వీధి దీపాల నిర్వహణ

రూ.లక్షల ఖర్చు... వెలుగులు తుస్సు!

పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ సరిగా లేక పలు గ్రామాల్లో అంధకారం నెలకొంటోంది. ఏటా కొత్తవి వేస్తున్నట్లు, పాత వాటికి మరమ్మతులు చేస్తున్నట్లు రూ.లక్షల్లో ఖర్చు చూపుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. పాలకవర్గాలతో పాటు, కార్యదర్శుల పర్యవేక్షణ కొరవడినందునే సమస్య నెలకొందన్న విమర్శలున్నాయి.

\- న్యూస్‌టుడే - ఒంగోలు గ్రామీణం

గ్రామాల్లో పరిస్థితి ఇది

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పంచాయతీ సాధారణ నిధుల్లో 15 శాతం దీపాల నిర్వహణకు ఖర్చు చేయవచ్చు. కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధుల్లోనూ 15 శాతం సీసీ ఛార్జీలు లేదా వీధి బల్బులకు వినియోగించవచ్చు. మద్దిపాడు మండలంలో 22 పంచాయతీలు ఉండగా... వీటి పరిధిలో 3,810 వీధి దీపాలున్నాయి. సాధారణ, ఆర్థిక సంఘం నిధులు కలిపి ఏటా రూ.3 కోట్ల మేర సమకూరుతుండగా... ఇందులో రూ.45 లక్షల వరకు దీపాల నిర్వహణ ఖర్చు చూపుతున్నారు. అయినప్పటికీ మండల కేంద్రం మద్దిపాడుతో పాటు ఘడియపూడి, వెల్లంపల్లి, కొలచనకోట, గుండకమ్మ జలాశయం పరిసరాల్లో ఎప్పుడూ అంధకారమే నెలకొంటోంది. నాగులుప్పలపాడు మండలంలోని కనపర్తి, చీర్వానుప్పలపాడు, చదలవాడ; కొత్తపట్నం మండలంలో పిన్నింటివారిపాలెం, ఆలూరు, సంకువానిగుంట; నియోజకవర్గ కేంద్రం సంతనూతలపాడు, మంగమూరు, కామేపల్లివారిపాలెం లోని కొన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

మండలం	ఉన్న దీపాలు
ఒంగోలు	741
కొత్తపట్నం	5,140
చీమకుర్తి	5,061
మద్దిపాడు	3,810
నాగులప్పలపాడు	2,226
సంతనూతలపాడు	5,258

వరదతో పెరిగిన పాముల ముప్పు

తుపాను కారణంగా కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లాయి. గుండ్లకమ్మ జలాశయం నుంచి దిగువకు భారీగా జలాలు విడుదల చేశారు. వరదకు పాములు, విష కీటకాలు కొట్టుకురావడంతో పల్లెల్లో వీటి సంచారం పెరిగింది. మరోవైపు దీపాలు వెలగక అంధకారం నెలకొనడంతో రాత్రివేళ బయటకు రావాలంటేనే స్థానికులు భయపడుతున్నారు. ఫిర్యాదు చేసినా నెలల తరబడి పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

సంపద సృష్టితోనే ప్రగతి

గుండ్లాపల్లి పారిశ్రామికవాడలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

మద్దిపాడు, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుతోనే సంపద సృష్టి జరిగి రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని... ఆ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. గుండ్లాపల్లి పారిశ్రామికవాడలో ఎంఎస్ఎంఈ పార్కు పనులను మంగళవారం ప్రారంభించారు. రూ.15 కోట్లతో నిర్మించనున్న వాణిజ్య భవన సముదాయం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరపై వీక్షించారు. ఏపీఐఐసీ కమిషనర్ సత్యనారాయణ, గ్రానైట్ పరిశ్రమల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆళ్ల రవి, పారిశ్రామికవాడ గ్రానైట్ సంఘం అధ్యక్షుడు మండవ రత్నాకర్, పారిశ్రామికవేత్తలు చింతల వెంకటేశ్వర్లు, లింగా రామకృష్ణారెడ్డి, ఏపీ పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య ఛైర్మన్ జయంతిబాబు, తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

చిత్రాల్లో ఒదిగిన ప్రకృతి రమణీయత

విజేతలతో కళాశాల ప్రతినిధులు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా ఒంగోలులోని ఉమా మహేశ్వర జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలు ఉత్సాహంగా సాగాయి. 'నదులు, పక్షులు, ప్రకృతి అందాలు' అన్న అంశంపై.. తమ సృజనకు పదును పెడుతూ జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఆకట్టుకునే బొమ్మలు గీశారు. ఎస్.జ్యోత్స్న, డి.విష్ణుప్రియ, ఎస్.భవ్యసాయి... ప్రతిభ చాటి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. అధ్యాపకుల చేతులమీదుగా వీరికి బహుమతులు అందజేశారు. విజేతలను డైరెక్టర్ సి.మల్లేశ్వరరావు అభినందించారు.

'పత్రాలు లేనందునే ఆన్‌లైన్ చేయలేదు'

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సరైన పత్రాలు చూపనందునే పి.గుడిపాడుకు చెందిన కుంచాల మూర్తికి ఆన్‌లైన్ నమోదు చేయలేదని తహసీల్దార్ నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సర్వే నంబర్ 72లో వారికి 84 సెంట్లు మాత్రమే ఉందని... ఆ మేరకు ఆన్‌లైన్ చేశామని చెప్పారు. కానీ... తమకు 1.60 ఎకరాలు ఉందని ఆయన చెబుతున్నారని... మిగిలిన 76 సెంట్ల స్థలానికి సంబంధించి ఎటువంటి పత్రాలు చూపలేదని వివరించారు. ఆయన ఇచ్చిన అర్జీల మేరకు చర్యలు తీసుకున్నామని... ఏమైనా ఉంటే ఆర్‌వోఆర్ చట్టం మేరకు అప్పీలు చేసుకోవచ్చని సూచించామని వెల్లడించారు.

వసతిగృహంలో శుద్ధజల యంత్రం ఏర్పాటు

చీమకుర్తి, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీమకుర్తిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన శుద్ధజల యంత్రాన్ని మంగళవారం ప్రారంభించారు. గోలి రామలింగశర్మ జ్ఞాపకార్థం రూ.50 వేలు వెచ్చించి దీనిని ఏర్పాటు చేశారు. క్లబ్ ప్రతినిధులు డాక్టర్ బి.జవహర్, ఎస్.అంజిరెడ్డి, కె.వడ్డికాసులు, గెలాక్సీ క్లబ్ ప్రతినిధులు కె.ఏడుకొండలు, బి.ఆంజనేయులు, బి.శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, ఎం.రాజా, ఎం.శ్రీహరి పాల్గొన్నారు.

సెపక్‌తక్రా పోటీల్లో ప్రతిభ

సత్తా చాటిన విద్యార్థినులు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17 సెపక్‌తక్రా పోటీల్లో ఆలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు హెచ్.జాహ్నవి, కె.శ్రీనందిని, ఎం.హిమశ్రీ... ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయిని కోటమ్మ, పీడీ వీరనారాయణమ్మ, ఉపాధ్యాయులు.. మంగళవారం అభినందించారు.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే' "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:28-11-2025న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 28-11-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత కో-అప్లికెంట్ మరియు హామీదారు: ఋణగ్రహీత: మెస్సర్స్ పద్మావతి స్టీల్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : వెలనాటి హరిబాబు, డి.నెం. 35-1-6, డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఎదురుగా, గద్దలగుంట, ఒంగోలు - 523001. శ్రీ వెలనాటి హరిబాబు, తండ్రి : జయరామ్, ఇ.నెం.31-1-10(24), డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఎదురుగా, గద్దలగుంట, ఒంగోలు - 523001.హామీదారు: శ్రీ గాదిరెడ్డి కిషోర్ బాబు, తండ్రి : ప్రభాకర్, ఇ.నెం.10-1-30, బాలాజీరావుపేట, ఒంగోలు.

బకాయి మొత్తం: తేది.30-09-2025 నాటికి రూ.90,72,223.25 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: ఒంగోలు, ఒంగోలు మున్సిపాలిటీ, అసెస్మెంట్ నెం.1035031895, 20వ బ్లాక్, 1వ వార్డు, ఎస్‌సి నెం.1910, డి.నెం.35-1-6, టి.ఎస్.నెం.1015/2 వద్ద 120.33 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు అందు గల టైల్డ్ ఇల్లు యావత్తు ఆస్తి శ్రీ వెలనాటి హరిబాబు, తండ్రి: జయరామ్ గారికి చెందినది.హద్దులు: ఉత్తరం : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, తూర్పు : వెలనాటి మాధవరావు గారి ఆస్తి, పడమర : వెలనాటి వాణి & బొడ్డపాటి సుబ్బారావు గార్ల ఆస్తి.
పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.6629/2015, తేది.05.08.2015, ఒంగోలు ఎస్ఆర్ఓ ప్రకారం. Google Coordinates 15.502417,80.037806

రిజర్వు ధర: రూ.32,21,000/-, ధరావత్తు: రూ.3,22,100/-, బిడ్ పెంపుదల : రూ.32,210/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం
ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 11.11.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

విద్యుత్తు విజిలెన్స్ బృందాల తనిఖీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: మర్రిచెట్లపాలెం సెక్షన్ పరిధిలో విద్యుత్తు విజిలెన్స్ బృందాలు మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయి. అధికారులు, సిబ్బంది 45 బృందాలుగా వీడి... విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు డీఏఈ మోహన్‌రావు తెలిపారు. మొత్తంగా రూ.3.50 లక్షల అపరాధ రుసుము విధించినట్లు పేర్కొన్నారు. ఈఈ మాకినేని హరిబాబు, డీఈలు టి.హైమావతి, జి.పాండురంగారావు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, కోటయ్య, కోటేశ్వరరావు, ఏఈ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న వీసీ ఆచార్య డీవీఆర్ మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు

బస్టాండులో స్వచ్ఛత పనులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఏకేయూ ఉప కులపతి ఆచార్య డీవీఆర్ మూర్తి కోరారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో శుభ్రత పనులు చేపట్టారు. ఆర్టీసీ ఆవరణ, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. వ్యర్థాలు తొలగించారు. రిజిస్ట్రార్ హరిబాబు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎం.హర్షప్రీతమ్‌దేవ్, ఆర్టీసీ డిపో మేనేజర్ జి.శ్రీనివాస్, పర్యవేక్షకులు సంజయ్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అలీబాబా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఒంగోలు నగరం: మంగమూరు రోడ్డు ఖద్దర్ ఆఫీసు వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది.- **స్థానికులు**

✓: రెండు మూడు రోజుల్లో వాటిని పట్టించి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్ చేపడతాం.
- పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: ఒంగోలు నగరం: భాగ్యనగర్ మొదటి లైన్‌లో రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, ఖాళీ బీరు సీసాలు పడేస్తున్నారు. **- స్థానికులు**

✓: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించి.. ఆ ప్రాంతంలో చెత్త వేస్తున్న వారికి హెచ్చరికలు చేస్తాం.
- పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: కొత్తపట్నం: ఆలూరు గ్రామ ప్రారంభంలో ప్రధాన రోడ్డుపైనే మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నారు. మందుబాబుల ఆగడాలతో అటుగా వెళ్లేందుకు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.- **సుబ్బారావు**

✓: పరిశీలించి... అమ్మకాలు సాగిస్తున్నవారిపై చర్యలు తీసుకుంటాం.
- అశోక్‌కుమార్, ఎక్సైజ్ ఎస్సై

పైపులైను పనులు ప్రారంభం

స్పందనకు వందనం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: వర్షం పడిన ప్రతిసారీ కొత్తపట్నంలోని శ్రీ రాజగోపాలస్వామి వారి ఆలయం ఎదుట రహదారిపై నీరు నిలిచిపోతోంది. సమస్య పరిష్కారం దిశగా పైపుల ఏర్పాటుకుని నిర్ణయించి.. . మూడు వారాల క్రితం రోడ్డు పక్కగా కాలువలా తవ్వి వదిలేశారు. దీంతో అటుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయమై 'తవ్వారు.. పనులు మరిచారు' శీర్షికన ఈ నెల 8న 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. పైపులైను పనులను మంగళవారం పునరుద్ధరించారు.

ఆహ్వానపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు, నరసం ప్రతినిధులు

16న పుస్తకావిష్కరణ సభ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రముఖ కవి అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మక్షయము, కలి ధర్మమయము పుస్తకాల ఆవిష్కరణ సభ ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు నరసం రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ తెలిపారు. సంబంధిత ఆహ్వాన పత్రాలను నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయంలో ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే వేడుకలో సాహితీరంగంలో కృషి చేసిన పలువురికి ఆత్మీయ పురస్కారాలు అందజేయనున్నట్లు చెప్పారు. నరసం ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, జిల్లా కోశాధికారి బీరం అరుణ, కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య పాల్గొన్నారు.



(c) eenadu

తుపాను కారణంగా దెబ్బతిన్న రోడ్డు

మొంథా గాయం... పది రోజుల్లో మాయం!

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మాచవరం - మద్దులూరు రోడ్డు చాలావరకు కొట్టుకుపోయి... కొండపి మండలం నుంచి సంతనూతలపాడు, ఒంగోలుకు ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి... పది రోజుల్లోనే రహదారిని బాగు చేశారు. మట్టి, పెద్ద కంకర పోసి వారం రోజుల్లోనే వాహనాల రాకపోకలకు వీలుగా సిద్ధం చేశారు. తరువాత చిప్స్ పోసి గట్టి చేశారు. త్వరలోనే తారు వేయనున్నట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, సంతనూతలపాడు

బాగు చేశాక ఇలా...

తుపాను బాధితులకు పీడీసీసీబీ ఉద్యోగుల ఒకరోజు వేతనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (పీడీసీసీబీ) ఉద్యోగులు మొంథా తుపాను సాయంగా ఒకరోజు వేతనం అందజేశారు. మొత్తం రూ.5.30 లక్షలు చెక్కును బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య సోమవారం కనిగిరి వచ్చిన ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచిల్లో పనిచేసే 200 మంది ఉద్యోగులు సాయం అందించడానికి ముందుకొచ్చారన్నారు.

సీఎంకు చెక్కు అందజేస్తున్న డా. సీతారామయ్య, పక్కన ఎమ్మెల్యే దామచర్ల



జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభిస్తున్న అతిథులు, అధికారులు

ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నగరంలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు సేవలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. పొదిలి, చిలకపాడులో శాఖలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఉప ప్రాంతీయ అధికారులు రామలింగేశ్వరప్ప, శ్రీనివాసరావు, ఏపీ యూనియన్ జనరల్ సెక్రెటరీ రాజేష్ ఖన్నా, అరుణ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా ఖాతాదారులతో జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

'మురుగమ్మి'కి జాతీయ ఉత్తమ నీటి పురస్కారం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రెండో ఉత్తమ నీటి పురస్కారానికి పీసీపల్లి మండలం మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వాటర్‌షెడ్ నిధులతో పాటు, ఇతర శాఖల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. కందకాలు, చిన్న, పెద్ద ఊటకుంటల తవ్వకం; అమృత్ సరోవరు, పూడికతీత పనులు చేపట్టడం ద్వారా సుమారు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేశారు. దీనిని కేంద్ర బృందం పరిశీలించి పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ నెల 18న దిల్లీలో జరగనున్న వేడుకలో ప్రశంసాపత్రం, రూ.1.50 లక్షల నగదు బహుమతిని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అందజేయనున్నారు. కలెక్టర్ పి.రాజాబాబు, డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్‌తో గ్రామ సర్పంచి దిల్లీ వెళ్లనున్నారు.

మంత్రి రామానాయుడికి పూలకుండీని ఇస్తున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, వెలిగొండ ఎస్‌ఈ అబూతాలీం

సొరంగాల్లోని నీటిని తోడేశారా?

● అధికారులను ప్రశ్నించిన మంత్రి నిమ్మల

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: వెలిగొండ సొరంగాల్లోని వరద నీటిని ఎంత తోడేశారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్‌ఈ అబూతాలీం, ఈఈ కృష్ణారెడ్డిలను ప్రశ్నించారు. ఆయన మంగళవారం రాత్రి పెద్దదోర్నాల వెలిగొండ అతిథి గృహానికి చేరుకున్నారు. ఆయనకు మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఎస్‌ఈ అబూతాలీంలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన సొరంగాల్లోని ఎంత నీటిని బయటకు పంపారని అడిగారు. ఇప్పటి వరకు 7.5 మీటర్ల నీటిని బయటకు పంపామని, ఇంకా 4 మీటర్ల నీరు ఉందన్నారు. రెండు రోజుల్లోపు నీరంతా బయటకు పంపించి సొరంగంలోకి వెళ్లి లైనింగ్ పనులు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. ఆయన బుధవారం ఉదయం 9 గంటలకు వెలిగొండ సొరంగాల ప్రాంతానికి వెళ్లి ఫీడర్ కెనాల్ పరిశీలిస్తారు. అనంతరం గుత్తేదారులు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డిపాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం సేవలు ఎనలేనివి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా జ్ఞానాన్ని పంచుతున్న జాతీయ విద్యాసంస్థల ఏర్పాటుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దూరదృష్టే కారణమని డీఆర్వో ఓబులేసు కొనియాడారు. జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆయన జయంతి వేడుకలో మాట్లాడారు. పాత మార్కెట్ కూడలిలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తొలి విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలందించారని కీర్తించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ కరీముల్లా, తెదేపా జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ రసూల్, డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా, సంఘం నాయకులు పాల్గొన్నారు. ● విద్యారంగంలో పలు సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలీఫాతుల్లా బాషా పేర్కొన్నారు. పాత మార్కెట్ కూడలి లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు షేక్ సిద్ధాంతి, పఠాన్ సాజిద్ ఖాన్, యు.వెంకటేశ్వరరావు, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. ● ఒంగోలు నగరం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి షేక్ సైదా, నియోజకవర్గాల బాధ్యులు విజేష్‌రాజ్, సుధీర్‌రెడ్డి, షేక్ రఫూఫ్, యలమంద తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఆర్వో ఓబులేసు

గట్కాలో జిల్లా క్రీడాకారిణుల ప్రతిభ

ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి గట్కా (సిక్కుల యుద్ధ విద్య)లో ఒంగోలుకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. బెంగళూరులో ఈ నెల ఆరో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు జరిగిన జాతీయ గట్కా ఛాంపియన్‌షిప్‌లో ఒంగోలు పీవీఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు షేక్ నుస్రత్, షేక్ ఫాతిమా, సి.హెచ్.బాలచందన ప్రియతో పాటు రామ్‌నగర్ మున్సిపల్ పాఠశాలకు చెందిన సాయితేజ అత్యుత్తమ ప్రతిభతో సత్తా చాటి కాంస్య పతకాలు సాధించారు. నుస్రత్, ఫాతిమా స్వయానా అక్కాచెల్లెళ్లు కావటం గమనార్హం. అద్భుత ప్రతిభతో జాతీయస్థాయి టోర్నీలో సత్తాచాటిన విద్యార్థులు, వారిని తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయులను పలువురు అభినందించారు.

అక్కా చెల్లెళ్లు నుస్రత్, ఫాతిమా

ఇద్దరు ఏడీలకు డీడీగా ఉద్యోగోన్నతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పశు సంవర్ధక శాఖకు చెందిన ఇద్దరు ఏడీలకు డీడీలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగోన్నతిపై కురిచేడు ఏడీ సయ్యద్ రసూల్ సాహెబ్‌ను మదనపల్లికి; నాగులుప్పలపాడు ఏడీ ఎస్.నాగభూషణరావు కృష్ణా జిల్లా గన్నవరం డీఎల్‌డీఏ ఈవోగా నియమితులయ్యారు. ఇతర జిల్లాల నుంచి ఒంగోలు డీడీగా ఎస్.జయచంద్ర; డీఎల్‌డీఏ ఈవోగా బి.మురళీకృష్ణను నియమించారు.

జల సంరక్షణకు జాతీయ పురస్కారం

దర్శి, న్యూస్‌టుడే: భూగర్భ జల వనరుల పరిరక్షణకు కృషి చేసిన పొదిలి రాజశేఖర రాజుకు కేంద్ర ప్రభుత్వం 'వాటర్ హీరో' అవార్డు ప్రకటించింది. 2024 సంవత్సరంలో నీటి సంరక్షణకు చేసిన కృషికి దర్శికి చెందిన రాజుకు పురస్కారం దక్కింది. ఈ నెల 18వ తేదీన న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతులమీదుగా రాజు ఈ అవార్డు అందుకోనున్నారు. నీటి సంరక్షణకు కందకాలు, చెక్ డ్యాముల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించటంతో పాటు చైతన్యం తీసుకురావటానికి విశేషంగా కృషి చేశారు.

నగరంలో 'మున్సిపల్ వర్కర్ల' మహాసభలు

ఒంగోలు గ్రామీణం: ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర 15వ మహాసభలు ఈ నెల 15, 16 తేదీల్లో ఒంగోలులో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు తెలిపారు. సంబంధిత లోగోను మంగళవారం ఆవిష్కరించారు. ఉద్యోగ, కార్మికుల సమస్యలు... భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామన్నారు. నగర కన్వీనర్ మహేష్, జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, జి.నరసింహం, టి.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు



రామతీర్థం.. సాగర్ జలాల పునరాగమనం

చీమకుర్తి, న్యూస్‌టుడే: సాగరు ఒంగోలు బ్రాంచి కాలువ ద్వారా రామతీర్థం జలాశయంలోకి నీటి ప్రవాహం మళ్లీ మొదలైంది. కొద్ది రోజులుగా జలాశయంలోకి నీటి ప్రవాహం నిలిచిపోయింది. అదే సందర్భంలో దిగువకు నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తుండటంతో రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుతూ వస్తోంది. పూర్తిస్థాయి నీటి మట్టం 85.34 మీటర్లు కాగా మంగళవారం సాయంత్రానికి 83.950 మీటర్లుగా ఉంది. ఓబీసీ ద్వారా సుమారుగా 200 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దిగువకు 290 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువ ప్రాంతంలోని పలు మేజర్ కాలువలకు ఈనీటిని ఇస్తున్నారు.

కాట్రగడ్డ గృహ నిర్బంధం

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్యను పోలీసులు మంగళవారం గృహ నిర్బంధం చేశారు. గ్రానైట్ పరిశ్రమను కాపాడాలని సోమవారం ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయించారు. కనిగిరిలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున ర్యాలీని ఉపసంహరించుకోవాలని పోలీసులు సూచించడంతో వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయనను ఇంట్లోనే ఉంచి... ఇద్దరు సిబ్బందిని కాపలాగా పెట్టారు.

క్రీడా దుస్తులు అందజేత

చీమకుర్తి, న్యూస్‌టుడే: జిల్లా డాడ్జ్ బాల్ జట్టుకు ఎంపికైన 20 మంది బాలబాలికలకు మంగళవారం క్రీడాదుస్తులు అందజేశారు. చీమకుర్తి రోటరీక్లబ్ ద్వారా అధ్యక్షుడు తొగటి శ్రీనివాసరావు వీటిని పంపిణీ చేశారు. చెరుకూరి వెంకటేశ్వర్లు ఇండోర్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో గొల్లపూడి చౌదరి, శ్రీనివాసమూర్తి, వీరారెడ్డి, సుధాకర్, సత్యం, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ వై.జయకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

కారుతో యువకుల వీరంగం

● ఒకరికి గాయాలు.. పెంపుడు కుక్క మృతి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు హౌసింగ్ బోర్డులో థార్‌కారుతో నలుగురు యువకులు హల్‌చల్ చేశారు. డ్రైవింగ్‌పై నియంత్రణ కోల్పోయి స్థానికులను హడలెత్తించారు. స్థానికులు తెలిపిన ప్రకారం..18, 19 ఏళ్ల వయసున్న నలుగురు యువకులు మంగళవారం సాయంత్రం సమయంలో థార్‌కారుతో రోడెక్కారు. వేగంగా ప్రయాణిస్తూ వర్మ క్యాంటీన్ వద్ద ఒక యువకుడిని ఢీ కొట్టగా అతను స్వల్పగాయాలతో బయటపడ్డాడు. అదే వేగంతో ప్రయాణిస్తూ ఒక పెంపుడు కుక్కపైకి నడపటంతో అది మృతిచెందింది. అక్కడితో ఆగకుండా గోడను ఢీ కొట్టినా కారుమాత్రం నియంత్రణలోకి రాలేదు. అదేమార్గంలో ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన తర్వాత నిలిచిపోయింది. కారుదిగి పారిపోయేందుకు ప్రయత్నించిన యువకులను స్థానికులు అడ్డుకున్నారు. ఛైల్డ్‌లైన్ ప్రతినిధి బి.వి.సాగర్ ఇచ్చిన ఫిర్యాదుతో తాలూకా సీఐ టి.విజయ్‌కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. అడ్డదిడ్డంగా కారునడిపి ప్రమాదానికి కారకులైన యువకులను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

ట్రాక్టర్‌ను ఢీ కొట్టి నిలిచిపోయిన కారు

వైట్‌బర్లీ సాగుకు ఎంవోయూ తప్పనిసరి

మద్దిపాడు, న్యూస్‌టుడే: వైట్‌బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుంచి ఎంవోయూ పత్రం పొందాలని ఏవో స్వర్ణలత తెలిపారు. కొలచనకోట, మల్లవరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు. ఎంవోయూతో ఈ-క్రాప్ నమోదు, పంట ఉత్పత్తి అమ్మకానికి అవకాశం కలుగుతుందన్నారు. జిల్లా వనరుల విభాగం వ్యవసాయాధికారి శైలజారాణి... వరి పంటను పరిశీలించి దోమ ఉద్ధృతి నివారణకు చర్యలు సూచించారు. ఏఈవో శేషయ్య, మల్లవరం వీఏఏ స్పందన, రైతులు పాల్గొన్నారు.

భాజపా మహిళా నేతలకు సన్మానం

ఒంగోలు: భాజపా రాష్ట్ర మహిళా నేతలను పార్టీ సీనియర్ నాయకుడు రావులపల్లి నాగేంద్రయాదవ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగర్లమూడి గాయత్రి, కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, మహిళా మోర్చా నాయకురాలు మాధవి... ఒంగోలు వచ్చారు. వీరిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తీగల సత్యవతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: నిర్వహణ పనుల కారణంగా ఒంగోలు నగర పరిధిలోని చంద్రయ్య నగర్, సరస్వతి శిశుమందిర్, నెహ్రూనగర్ ఎక్స్‌టెన్షన్ తదితర ప్రాంతాలకు బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 111, రిటైల్ లైవ్ - 138, చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్- 228

తెదేపా కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: తెదేపా మండలాధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ కమిటీల సభ్యులు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాధ్యక్షులుగా గొట్టిపాటి రాఘవరావు, ముప్పూరి చలమయ్య, మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తెల్ల మనోజ్‌కుమార్‌తో పాటు ప్రధాన కార్యదర్శులు బాధ్యతలు తీసుకున్నారు. వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా శిద్దా సుధాకర్ ప్రమాణం చేశారు. మహిళా, మైనార్టీ విభాగాలు, అనుబంధ కమిటీల నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండవ జయంత్‌బాబు పాల్గొన్నారు.

వాణిజ్యవిభాగం అధ్యక్షుడు శిద్దా సుధాకర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

న్యూస్‌టుడే, చీమకుర్తి: జిల్లాలో మంగళవారం వేర్వేరే రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. వివరాలిలా..

క్వారీలో డంపర్ ఢీకొని మేట్.. : చీమకుర్తి మండలం ఆర్ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని ఏపీ మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో మంగళవారం డంపర్ ఢీకొన్న ప్రమాదంలో మేట్‌గా పనిచేస్తున్న ఏరువ సాంబిరెడ్డి(50) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..పల్నాడు జిల్లా నర్సరావుపేటకి చెందిన సాంబిరెడ్డి 25 సంవత్సరాలుగా చీమకుర్తి రామ్‌నగర్‌లో నివసిస్తున్నాడు. ఏపీ మిడ్‌వెస్ట్ క్వారీలో మేట్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం అతను ర్యాంప్‌పై నిలిచి ఉన్న సమయంలో క్వారీలోకి దిగుతున్న డంపర్ ఢీకొంది. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాంబిరెడ్డి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

ట్రాలీ వాహనం ఢీకొని.. : త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ట్రాలీ వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన త్రిపురాంతకం మండలంలోని కేశినేనిపల్లి జంక్షన్ వద్ద అనంతపురం, అమరావతి జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దారవీడు మండలంలోని గొబ్బూరుకు చెందిన **మాకం శామ్యూల్** (42) గొల్లపల్లిలోని చెల్లెలి ఇంటికి శుభకార్యానికి వచ్చాడు. తిరిగి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కేశినేనిపల్లి జంక్షన్ సమీపంలోని శీతల గోదాం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రాలీ వాహనం ఢీకొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శివ బసవరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీపీఎం సభ్యురాలు రోడ్డు దాటుతుండగా.. : కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో సీపీఎం సీనియర్ సభ్యురాలు అంగలకుర్తి ఆదాము (64) మృతి పట్ల మంగళవారం సీపీఎం నాయకులు ఆమె భౌతిక దేహానికి జెండా కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సీపీఎం సభ్యురాలుగా ఎన్నో పోరాటాలలో ఆమె పాల్గొన్నారన్నారు. సోమవారం సాయంత్రం ముక్తి నూతలపాడు వెళ్లేందుకు త్రోవగుంట సమీపంలో రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొందన్నారు. వెంటనే పక్కనే ఉన్న కిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించారన్నారు. మంగళవారం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి ఆమె మృతదేహాన్ని స్వగ్రామమైన మండలంలోని పెరిదేపి గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ మస్తాన్, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, అంగలకుర్తి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగలకుర్తి ఆదాము భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రూ.2 కోట్ల చిట్టీ నగదుతో మహిళ పరారీ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: చిట్టీల వ్యాపారం చేస్తున్న ఓ మహిళ సుమారు రూ.2 కోట్ల నగదుతో పరారైంది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటన సింగరాయకొండ గ్రామం హనుమాన్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. కడప జిల్లా మైదుకూరుకు చెందిన భూమిరెడ్డి వెంకటలక్ష్మి 15 ఏళ్లుగా స్థానిక సాయిబాబా గుడిలో పాద సేవకురాలిగా పనిచేస్తూ మహిళలతో పరిచయాలు పెంచుకుని 50 మందితో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తోంది.

రెండేళ్లుగా డబ్బులివ్వకుండా.. : రెండేళ్లుగా వారికి చిట్టీల డబ్బులు (రూ.2 కోట్లు) ఇవ్వడం లేదు. దీంతో రెండు నెలల క్రితం కొందరు గట్టిగా నిలదీయడంతో అర్ధరాత్రి సమయంలో కుటుంబ సభ్యులతో పరారైనట్లు బాధితులు వాపోయారు. ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన 20 మంది బాధితులు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. తన నివాస భవనాన్ని ఇరువురు వ్యక్తులకు ఒకరికి తెలియకుండా మరొకరికి స్వాధీన పత్రాలతో తాకట్టు పెట్టి మరో రూ.80 లక్షలు నగదు తీసుకుని మోసగించినట్లు సమాచారం. అంతేకాకుండా డ్వాక్రా సంఘంలో లీడరుగా ఉంటూ నెలసరి వాయిదాలు సుమారు రూ.2 లక్షలు బ్యాంకుకు చెల్లించకుండా సభ్యులను మోసగించినట్లు కొందరు ఆరోపిస్తున్నారు. బాధితులంతా తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను కోరుతున్నారు. దీనిపై ఎస్సై మహేంద్రను వివరణ కోరగా వెంకటలక్ష్మి చిట్టీల నగదు, నివాస భవనాన్ని ఇద్దరు వ్యక్తులకు తాకట్టు పెట్టి మోసగించి ఉడాయించినట్లు తమకు ఫిర్యాదు అందిందన్నారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇంకొల్లు బ్రాంచ్, పర్చూర్ రోడ్డు, వార్డ్ నెం. 8,
ఇంకొల్లు, బాపట్ల జిల్లా,-523167, ఫోన్: 95500 40563, ఈ-మెయిల్: ubin0802328@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావలసిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది. 28.11.2025న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువన తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, ఉ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ వెన్ను శ్రీను (ఋణగ్రహీత), తండ్రి : రామయ్య, డి నెం.4-80/1, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీ గొల్లపూడి శ్రీనివాసరావు (హామీదారు), తండ్రి : హరిబాబు, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 02.02.2019, స్వాధీనత నోటీసు తేది: 24.04.2019
బకాయి మొత్తం: రూ. 14,56,781 (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, భీమవరం గ్రామం వద్ద గల సర్వే నెం.147 లోని విస్తీర్ణం 78 చగజులలోని నిర్మించబడిన భవనం డి.నెం.4-80/1తో కలదు, హద్దులు : తూర్పు : తోట సాంబయ్య గారికి చెందిన ఆర్‌సిసి భవనం, దక్షిణం : తెలగంశెట్టి సీతామహాలక్ష్మి మరియు ఇతరులకు చెందిన ఆర్‌సిసి భవనం & స్థలం, పడమర : వెన్ను రామయ్య గారి స్థలం, ఉత్తరం : వెన్ను శ్రీను గారి స్థలం.
ఐటమ్-2: ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, భీమవరం గ్రామం వద్ద గల సర్వే నెం. 147 లోని విస్తీర్ణం 270 చగజులలోని నిర్మించబడిన భవనం డి.నెం.4-80/1 తో కలదు, హద్దులు : తూర్పు : పంచాయితీ బజార్ కొరకు కొనుగోలుదారులు వదిలిన 6 గజాల స్థలం, దక్షిణం : వెన్ను శ్రీను గారి స్థలం, పడమర : కొనుగోలుదారులుచే వదిలిన 6 గజాల గల్లీ బజార్, ఉత్తరం : వెన్ను వెంకటేశ్వర్లు గారి స్థలం.
రిజర్వు ధర: రూ. 9,98,000/- ధరావత్తు: రూ. 99,800/- బిడ్ పెంపుదల: రూ. 9,980/-

2 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీ యాదవల్లి మోహన్ రావు, తండ్రి. ఆది శేషు, ఇంటి నెం.1-55, ఈదుముడి పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523187. 2) శ్రీమతి యాదవల్లి సుజాత, భర్త. మోహన్ రావు, ఇంటి నెం.1-55, ఈదుముడి పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523187. 3) శ్రీ అనంతు నరసింహా స్వామి, తండ్రి. రామ బ్రహ్మాచారి, 2-26, కొనికి, ప్రకాశం జిల్లా-523167.
డిమాండ్ నోటీసు తేది : 04.11.2023, స్వాధీనత నోటీసు తేది: 02.02.2024
బకాయి మొత్తం: రూ. 16,03,928 (అక్షరాల పదహారు లక్షల మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ఈదుముడి పంచాయితీ, డోర్ నెం.1-555 దగ్గర, సర్వే నెం.187/2 పద్ద గల విస్తీర్ణం 118.00 చ||గ||ములోని భూమి & నివాసయోగ్యమైన భవనం శ్రీ యాదవల్లి మోహన్ రావు, తండ్రి. ఆది శేషు గారికి చెందినది. హద్దులు : తూర్పు : సర్కార్ రోడ్డు, దక్షిణం : యాదవల్లి పెద్దన్న గారి ఇల్లు, పడమర : యాదవల్లి నాగయ్య గారి ఇల్లు, ఉత్తరం : సర్కార్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 11,48,000/- ధరావత్తు: రూ. 1,14,800/- బిడ్ పెంపుదల: రూ. 11,480/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 10.11.2025
స్థలం: ఇంకొల్లు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

B.Pharmacy, Bachelor of Physiotherapy (BPT), B.Sc, Nursing, GNM Nursing మేనేజ్‌మెంట్ సీట్ల కొరకు సంప్ర: 98669 39320, 70134 48102.

JOBS

HDFC లైఫ్ ఇన్స్యూరెన్సు ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్, జీతం. ప్రతినెల ఫారిన్ టూర్ లేదా క్యాష్ బహుమతులు పొందండి వివరములకు. ✆ 93813 41066.

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

DSA ఏజెన్సీ గుంటూరు నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99489 35789, 80081 00872.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు.. B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

విరామం కాదు.. సమరమే..



ఎప్పుడూ విధుల్లో తలమునకలై ఉండే సివిల్ సర్వీసు ఉద్యోగులు.. మంగళవారం ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో వివిధ క్రీడల్లో హోరాహోరీగా తలపడ్డారు. ఇక్కడ జరిగిన ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు విజయవాడ, గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసు ఉద్యోగుల క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. తొలిరోజు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, లాన్‌టెన్నిస్ పోటీలు జరిగాయి. బుధవారం కూడా ఇవి కొనసాగుతాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పాండురంగారావు తెలిపారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం)

దూసుకొచ్చిన మృత్యువు

ప్రమాద స్థలంలో గుమికూడిన ప్రజలు

ఒకరిని తప్పించబోయి.. ముగ్గురిని బలిగొన్న కంటైనర్

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

ఆనందంగా సాగిపోతున్న ఆ కుటుంబాలపై మృత్యువు కన్నుకుట్టింది. అతి వేగం రూపంలో వచ్చి ముగ్గురిని బలి తీసుకుంది. ఒకరిని తప్పించబోయిన కంటైనర్ డ్రైవరు బీభత్సం సృష్టించగా.. నెల్లూరు నగరంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో తండ్రీ కుమారుడు, మరో కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయింది.

కోటి వల్లే ప్రమాదం

తిరుపతి జిల్లా కోట మండలానికి చెందిన కోటి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా- వేగంగా వచ్చిన కంటైనర్ అతడిని తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి ప్రమాదానికి కారణమైందని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదంలో కోటికి కూడా గాయాలయ్యాయి. అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం రావడం.. బ్రేక్‌కు బదులుగా ఎక్స్‌లేటర్ నొక్కడంతో కంటైనర్ వేగం అధికమైందని పోలీసుల మరో వాదన. కంటైనర్ డ్రైవర్‌ను బిహార్‌కు చెందిన శ్రావణ్‌కుమార్ యాదవ్‌గా గుర్తించారు. క్షతగాత్రులతో పాటు అతడినీ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పరారయ్యాడు.

భార్య ఎనిమిది నెలల గర్భిణి...

సిరిగార్డెన్స్‌కే చెందిన సురేష్(36) స్థిరాస్తి వ్యాపారం చేస్తుంటారు. దంపతులు అన్యోన్యంగా ఉంటారు. వీరికి ఒక కుమార్తె కాగా.. ప్రస్తుతం భార్య ఎనిమిది నెలల గర్భిణి. సురేష్ జాతీయ రహదారి పక్కనే నిల్చొని ఉండగా.. మితిమీరిన వేగంతో వచ్చిన కంటైనర్ ఢీకొంది. దాంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎనిమిది నెలల గర్భిణి కావడంతో కుటుంబ సభ్యులు తొలుత భర్త మృతి చెందిన విషయం భార్యకు చెప్పలేదు. గోప్యంగా ఉంచారు. ఎట్టకేలకు విషయం తెలిసి.. శోకసంద్రంలో మునిగారు. ఆమెను ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు.

ఆసుపత్రి నుంచి ఇంటికి వెళుతూ..

నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురం సిరిగార్డెన్స్‌కు చెందిన షేక్ ఖాజా నజీమ్ మొహిద్దీన్(67) విశ్రాంత పీఈటీ. ఈయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు తౌహిద్, కుమార్తె సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తుండగా.. చిన్నకుమారుడు షేక్ ముజాహిద్ అలీ(36) నారాయణరెడ్డిపేటలోని సచివాలయంలో హెల్త్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఈయనకు వివాహ సంబంధాలు చూస్తున్నారు. తండ్రికి వైద్య సేవల నిమిత్తం ఇద్దరూ నారాయణ ఆసుపత్రికి వెళ్లారు. తిరిగి ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పెద్ద కుమారుడు, కుమార్తె సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు.

తండ్రి, తమ్ముడి మృతితో కన్నీరు మున్నీరవుతున్న అన్నాచెల్లెళ్లు

రెక్కాడితేగానీ.. డొక్కాడని జీవితాలు

రోడ్డు ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మల్లిక, రవిచంద్రలు దంపతులు. మల్లిక జాతీయ రహదారి వెంబడి తోపుడు బండిపై కంకులు విక్రయిస్తుంటారు. ప్రమాదంలో ఈమె గాయపడ్డారు. స్థానికంగానే ఉండే మాలకొండయ్య, పద్మ దంపతులు. మాలకొండయ్య ఆటోలో టెంకాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈయనకూ తీవ్రగాయాలయ్యాయి. నగరంలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఇందుకూరుపేట కొత్తూరుకు చెందిన ఇ.అనిల్‌కు సైతం గాయాలయ్యాయి.

365 ఆలయాలు.. ముంగిట కోనేరులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: రాజులు, నవాబుల పాలనలో ఉదయగిరి దేదీప్యమానంగా విరాజిల్లింది- నాటి పాలన, వైభవాల గుర్తులతో చరిత్ర పుటల్లో చిరస్థాయిగా పేరు లిఖించుకుంది. ఇక్కడ విజయనగర రాజుల కాలం నాటి విశేషాలు ఎన్నో ఉన్నట్లు పెద్దలు కథలుగా చెప్పుకొంటారు. అందుకే శ్రీకృష్ణదేవరాయలు విష్ణుభక్త పరాయణుడు. దాంతో ఆయన ఉదయగిరిలో 365 ఆలయాలు, వాటి ముంగిట కోనేరులు నిర్మించినట్లు పెద్దలు, చరిత్రకారులు చెబుతారు. ఎన్నో ఆలయాలు, కోనేరులు శిథిలమై కాలగర్భంలో కలిసిపోగా.. ప్రస్తుతం రెండు కోనేరులు మాత్రమే సాక్షిభూతంగా ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. అవి స్థానిక కృష్ణమందిరం వద్ద, చింతల్ వద్ద ఉండేవి. ఇవి రెండూ ఇటీవల కురిసిన వర్షాలతో జలకళను సంతరించుకున్నాయి. కోనేరుల నిర్మాణ శైలి సైతం చూపరులను అబ్బురపరుస్తుంది మరి.

కష్టాల మడుగు.. కదలని అడుగు

మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాళెంలోని ఓ ప్రాంతం ఇలా తయారైంది. ఇళ్ల మధ్య నిలిచిన నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేక చెరువును తలపిస్తోంది. నీళ్లు నిలువక ముందు స్థానిక యువకులు ఈ ఖాళీ ప్రాంతాన్ని క్రీడా మైదానంగా వినియోగించుకుని వాలీబాల్ ఆడేవారు. నీరు నిలిచి దోమల ఉద్ధృతికి తోడు.. విష పురుగులతో అల్లాడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, నెల్లూరు

సొరంగ మార్గం.. సింహపురి మణిహారం

సీతారామపురం, న్యూస్‌టుడే

హలో.. రాష్ట్రంలోనే పొడవైన సొరంగ మార్గం జిల్లాలో ఉందని మీకు తెలుసా? ఎక్కడుందా అనుకుంటున్నారా! ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారామపురానికి వెళ్లాల్సిందే.. ఇక్కడి నుంచి కడప జిల్లాలోకి అతి పొడవైన సొరంగ మార్గాన్ని కొండల్లో నుంచి వేస్తున్నారు. ఎంత దూరమో అనుకుంటున్నారా! దాదాపు 4 కి.మీ.. త్వరలోనే వీటిలో నుంచి వెళ్లొచ్చు. ఈ మార్గంలో ప్రయాణం కొత్త అనుభూతిని ఇస్తుంది మరి.

సీతారామపురం సమీపంలో తవ్వుతున్న సొరంగ మార్గం

ఆలోచన భారతమాల పరియోజన రెండో దశలో భాగంగా విజయవాడ- బెంగళూరు నగరాల మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇది సీతారామపురం మండలం మీదుగా వెళుతుండగా.. కడప జిల్లాలోకి ప్రవేశించాలంటే మధ్యలో కొండలు అడ్డొచ్చాయి. చుట్టూ వేస్తే దూరం పెరుగుతుంది. దాంతో కొండలను తొలిచి సొరంగ మార్గం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అడుగులు వాహనాల రాకపోకలకు వేర్వేరుగా సొరంగ మార్గాలను నిర్మిస్తున్నారు. ఒక్కొక్కటి 16.7 మీటర్ల వెడల్పు, 9.8 మీటర్ల ఎత్తు, 3.68 కి.మీ. పొడవు. ఇందుకు రూ. 857.75 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు.

అనుసంధానం సొరంగ మార్గం వినియోగంలోకి వస్తే.. విజయవాడ- బెంగళూరు మధ్య దూరం గణనీయంగా తగ్గుతుంది. ప్రయాణ సమయం కలిసొస్తుంది. దీన్ని సీతారామపురం మీదుగా వెళ్లే 167జీబీ, 167బీ జాతీయ రహదారులకు అనుసంధానించనున్నారు. 3.68 కి.మీ. పొడవున నిర్మితమయ్యే సొరంగంతో జిల్లా పేరు చరిత్రలో నిలిచిపోనుంది. సింహపురి మణిహారంగా కీర్తి గడించనుంది.

ఆచరణ మ్యాక్స్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ పనులు చేస్తోంది. ఒక్కో సొరంగ మార్గంలో రోజుకు 5 కి.మీ. మేర యంత్రాలతో తొలుస్తున్నారు. ఎడమవైపు 235 మీటర్లు, కుడివైపు 315 మీటర్ల మేర పూర్తయ్యాయి. ఈ పనులు ఫిబ్రవరిలో ప్రారంభం కాగా.. 2027 ఫిబ్రవరి ఆరో తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంది.

రూపాయి మిద్దె.. కథేంటో తెలుసా?

రూపాయి మిద్దె.. ఇదేమిటీ రూపాయికి మిద్దేమిటి అనుకుంటున్నారా.. దీని వెనుక కథ కూడా ఆసక్తికరమే. కావలి పట్టణానికి చెందిన చిట్టూరి సుబ్బయ్యశెట్టి వస్త్రవ్యాపారి. స్థానిక కచ్చేరిమిట్ట ప్రాంతంలో ఉంటూ.. పెండెం కూడలి సమీపంలో పాండురంగ వస్త్రాలయం దుకాణం నిర్వహిస్తుండేవారు. ఆ రోజుల్లో కిరాయి ఎద్దుల బండిపై వచ్చిపోతుండేవారు. 1968లో ఓ రోజు వ్యాపారం ముగించి ఇంటికి వెళుతుండగా.. ఓ బాలుడు లాటరీ టిక్కెట్ల అట్టతో ఎద్దుల బండికి అడ్డంగా నిల్చున్నాడు. లాటరీ టిక్కెట్లు, రేపే లక్కీ డ్రా ఒక్కటి కొనండయ్యా అని బతిమాలాడు. దాంతో సుబ్బయ్యశెట్టి రూపాయి ఇచ్చి టిక్కెట్ కొనుగోలు చేశారు. మరుసటి రోజు ఉదయం ఆ టిక్కెట్ నంబరుకు రూ.లక్ష తగిలింది. అలా వచ్చిన సొమ్ముతో ట్రంకురోడ్డులో భవనం నిర్మించారు. నాటి నుంచి ఈ భవనాన్ని రూపాయి మిద్దెగా పిలవడం ప్రారంభించారు. అదేపేరు స్థిరపడిపోయింది. - కావలి, న్యూస్‌టుడే

రండి.. డబ్బు తీసుకోండి!

జిల్లాలో పదేళ్లుగా క్లెయిమ్ చేయని మొత్తం రూ.125 కోట్లు

ఈనాడు, నెల్లూరు: పద్మావతి సెంటర్, న్యూస్‌టుడే: పదేళ్లు.. అంతకు మించి లావాదేవీలు జరగని ఖాతాల్లోని సొమ్మును తిరిగి ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లాలోని 35 బ్యాంకులు ఆయా వివరాల లెక్క తీశాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రక్రియను పూర్తి చేయనున్నాయి.

6.12 లక్షల ఖాతాలు.. రూ. 125 కోట్లు

ఏళ్లుగా నిర్వహించని వాటిని డీఈఏఎఫ్(డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎవేర్‌నెస్ ఫండ్) ఖాతాలు అంటారు. ఇలాంటివి జిల్లాలో 6.12 లక్షలు ఉండగా- వీటిలో రూ. 125 కోట్లు ఉంది. అత్యధికంగా స్టేట్‌బ్యాంకు.. తర్వాత యూనియన్ బ్యాంకు పరిధిలో ఈ తరహా ఖాతాలు ఉండగా- ఫిక్స్‌డ్ డిపాజిట్, సేవింగ్స్, కరెంట్ ఖాతాలకు ప్రస్తుత నిర్ణయం వర్తిస్తుంది. ఖాతాదారుడు బ్యాంకుకు వెళ్లి.. క్లయిమ్ ఫారం నింపి.. కేవైసీకి సంబంధించిన పత్రాలు అందిస్తే సొమ్ము తిరిగి ఇచ్చేస్తారు. మృతులు ఉంటే.. కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది.

● దీనిపై జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ఎస్.మణిశేఖర్ మాట్లాడుతూ.. ఖాతాదారులు సొమ్ము పొందేందుకు ఇదే మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నగదు వివరాలు

కేటగిరి	వ్యక్తిగత	సంస్థలు, పరిశ్రమలు	ప్రభుత్వ
ఖాతాలు	5.85 లక్షలు	21,903	4,500
నగదు (రూ. కోట్లు)	99	17	9

ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా సమాచారం..

నగదు తీసుకునేందుకు రావాలని ఫోన్, మెసేజ్, రిజిస్టర్ పోస్టు ద్వారా బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఖాతాదారులకు సమాచారం ఇస్తున్నారు. వారి నుంచి స్పందన లేకపోతే.. ఆ వివరాలను సచివాలయ సిబ్బందికి ఇస్తారు. వారు స్వయంగా ఖాతాదారుడిని కలిసి విషయం చెప్పే ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబరు నెలాఖరుకు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

బోగోలు మన లిటిల్ ఇంగ్లాండ్

జిల్లాలో లిటిల్ ఇంగ్లాండ్ ఉంది తెలుసా! ఎక్కడో ఖండాల అవతల ఉన్న ఆ ప్రాంతం ఇక్కడెలా ఉందనుకుంటున్నారా! బోగోలు వెళ్లాల్సిందే.. స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్లేయులు బోగోలు మండలంలోని బిట్రగుంట కేంద్రంగా రైల్వే కార్యకలాపాలు సాగించేవారు. 1885లో బిట్రగుంట స్టీమ్ లోకోమోటివ్ షెడ్ ఉండేది. దీంతో ఉద్యోగాల పేరిట వచ్చిన ఆంగ్లో ఇండియన్లు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వెయ్యి మందికి పైగా ఉద్యోగులు ఉండేవారు. క్రిస్మస్, జనవరి ఒకటో తేదీల్లో సంబరాలు చేసుకునేవారు. చర్చి, స్కూల్, రైల్వే ఇన్‌స్టిట్యూట్, ఫుట్‌బాల్ కోర్టు, బిలియర్డ్స్ టేబుల్ వంటివి ఏర్పాటు చేశారు. నాడు ఈ ప్రాంతమంతా ఆంగ్లేయులే కనిపించేవారు. సాయంత్రమైతే గిటార్లు చేతబట్టి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపేవారు. దీంతో నాడు లిటిల్ ఇంగ్లాండ్ అని పిలిచేవారు. నాటి చిహ్నాలు ఇక్కడ నేటికీ ఉన్నాయి. - బిట్రగుంట, న్యూస్‌టుడే

వేగూరు వంటకంబు.. ఓహోహో భలే పసందు

వంటల తయారీలో గ్రామస్థులు

న్యూస్‌టుడే, కోవూరు: ఒక్క అడుగు ఎందరికో దారి చూపింది. ఒక్క ఆసక్తి మరెందరో ఉపాధికి బాటలు వేసింది. వంటల తయారీలో చేయి తిరిగిన నైపుణ్యం సొంతమైంది. అటు పేరుకు పేరు.. ఇటు ఆర్థిక తోడ్పాటు.. అంతేకాదండోయ్! జిల్లాలో తొలి క్యాటరింగ్ ఏర్పాటుకూ బీజం వేసింది. ఇంటికో నలభీముడు తయారవగా- రుచికరమైన వంటలంటే వేగూరు.. అక్కడి వంటగాళ్లకు తిరుగులేదనే పేరును తీసుకొచ్చింది. విదేశాలకూ ఆ కీర్తి పాకింది. మీరూ చదవండి ఆ విశేషాలు.

అలా మొదలైంది...

గ్రామానికి చెందిన వంటల సుబ్బయ్య తన చిన్నతనంలో దేవళ్ల సుబ్బరామిరెడ్డి అనే భూస్వామి వద్ద పశువుల కాపరిగా చేరారు. ఆ రోజుల్లో ఆయన ఇంట్లో కుటుంబ సభ్యులు, పనివాళ్లతో కలిపి సుమారు 60 నుంచి 70 మంది ఉండేవారు. వారందరికీ వంట చేయడం ఆ ఇంటి ఇల్లాలు తులశమ్మకు కష్టమయ్యేది. దాంతో వంట పనుల్లో సుబ్బయ్యను సహాయకారిగా నియమించుకోగా.. ఆయన వంట చేయడంలో మెలకువలు నేర్చుకున్నారు. ఆయన చేసిన వంటల రుచులు నచ్చడం.. ఆ మేరకు పేరు రావడంతో.. ఎంతో మంది పేరున్న వాళ్ల శుభకార్యాలకు వంట చేసేందుకు తీసుకువెళ్లేవారు. షావుకారు కుటుంబాలు క్రమంగా నగరాలకు వెళ్లిపోగా.. సుబ్బయ్య మాత్రం స్వగ్రామం వేగూరులోనే ఉండిపోయారు. అయినప్పటికీ ఈయనతో వంటలు చేయించుకుని.. అప్పట్లోనే అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర దేశాల్లో ఉన్న తమ వారి కోసం చాలా మంది తీసుకువెళ్లేవారని గ్రామస్థులు చెబుతూ ఉంటారు. ఇప్పటికీ వేగూరులో.. తమ స్వగృహాల సముదాయాల్లోనే వంటలు చేసి.. జిల్లా నలుమూలలకు వాహనాల్లో పంపడం ఇక్కడి వారి ప్రత్యేకత. సుమారు 30 రకాలు చేయడంలో సిద్ధహస్తులు.

50 క్యాటరింగ్ కేంద్రాలు ఇక్కడే...

ఇప్పటికీ గ్రామంలో సుమారు 120 క్యాటరింగ్ కేంద్రాలు నిర్వహిస్తుండగా- ఒక్కో దానిలో పది నుంచి 30 మంది వరకు ఉపాధి దొరుకుతోంది. కొందరు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, దిల్లీ తదితర ప్రాంతాల్లో క్యాటరింగ్ కేంద్రాలు, హోటళ్లు నడుపుతూ రాణిస్తుండటం విశేషం.

కుటుంబాలు: 1759 | జనాభా: 6,100 | క్యాటరింగ్ కేంద్రాలు: 58 | నెల్లూరుకు దూరం: 12 కి.మీ.

పేరుకే మార్పు.. ఆచరణలో ఏదీ నేర్పు?

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్): గత వైకాపా ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పెనుమార్పులు తీసుకొచ్చింది. స్మార్ట్ కార్డులతో పాటు రేషన్ దుకాణాల వద్ద పలు సౌకర్యాలు కల్పించింది. ఏ సరకు తీసుకున్నారు? దాని పరిమాణం ఎంత అనే వివరాలు కార్డుదారులకు తెలిసేలా అధునాతన పరికరాలు సమకూర్చింది. రూ. 3,02,60,000 వెచ్చించి 1513 అధునాతన ఈ-పోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలు పంపిణీ చేసింది. ఇంతా చేసిన ప్రభుత్వం.. స్మార్ట్‌కార్డులకు సంబంధించిన వివరాలను సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం చేసి యంత్రాలను అప్‌లోడ్ చేయలేదు. దాంతో డీలర్లు పాత విధానంలోనే కార్డు నంబర్లు నమోదు చేసి సరకులు అందిస్తున్నారు.

రసీదులు ఇవ్వరు.. పేపర్ రోల్స్ సక్రమంగా ఇవ్వకపోవడంతో లబ్ధిదారులకు రసీదులు ఇవ్వలేకపోతున్నామని డీలర్లు చెబుతున్నారు. గతంలో ఈ-పోస్ యంత్రాలతో పాటు ఐరిస్ కిట్లు అందించగా.. 80 శాతం పౌరసరఫరాలశాఖ అధికారుల కార్యాలయాల్లోనే మూలనపడ్డాయి.

నిరుపయోగంగా కెమెరాలు.. జిల్లాలో 40వేల మందికిపైగా కార్డుదారుల వేలిముద్రలు పడటం లేదు. పలువురు తమ పిల్లల వేలిముద్రలు వేయించి సరకులు తీసుకుంటున్నారు. ఇలాంటి వారికి ఈ-పోస్ యంత్రంలోని కెమెరా ద్వారా కార్డుదారుల కనుపాప ఆధారంగా రేషన్ పంపిణీకి అవకాశం కల్పించినా.. ఐరిస్ కిట్‌కు అనుసంధానం చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

ఒక్కో పరికరం రూ. 20వేలు.. విజన్‌టెక్ 2.0 కొత్త వర్షన్ ఈ-పోస్ యంత్రం ఖరీదు ఒక్కొక్కటి రూ.20వేలకుపైనే. స్మార్ట్ కార్డులను ఇందులో స్వైప్ చేస్తే కార్డుదారుడి వివరాలు వస్తాయి. వేలిముద్రలు పడకున్నా.. యంత్రంలోని కెమెరా ద్వారా ఐరిస్ స్కాన్ చేయవచ్చు. కానీ, వినియోగించక నిరుపయోగంగా ఉన్నాయి.

ఇదీ సంగతి

చౌకదుకాణాలు: 1513

కార్డులు: 7,21,524

స్మార్ట్‌కార్డులు: 7,10,990

లబ్ధిదారులు: 20,04,581

జలం.. సంరక్షణలో మనం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ, కలెక్టరేట్)

జిల్లాకు జల సంచయ.. జన భాగిదారి అవార్డు

కలువాయి మండలంలో పంట కుంటను తనిఖీ చేస్తున్న అధికారులు

నీటి సంరక్షణ.. భూగర్భ జలాల పెంపునకు చేసిన కృషికి జిల్లాకు 'జల సంచయ.. జన భాగిదారి' అవార్డు దక్కింది. తద్వారా 'సదరన్ జోన్- కేటగిరీ 3 విభాగంలో జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ నెల 28న దిల్లీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షుశుక్లా, డ్వామా పీడీ గంగాభవాని ఈ వార్డును అందుకోనున్నారు.

5,502 పనులు పూర్తి చేసి..

డ్వామా.. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు 5,502 నీటి నిల్వ, రీఛార్జి నిర్మాణాలు చేపట్టారు. కేంద్ర బృందం 51 పనులను ఎంపిక చేసి.. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. 'జల్‌శక్తి అభియాన్.. క్యాచ్ ది రైన్' కింద అవార్డుకు ఎంపిక చేయడంతోపాటు రూ. 25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. జిల్లాలో పది వేల భూగర్భ జలాల రీఛార్జి పనులు లక్ష్యం కాగా- 5,502 పూర్తి చేశారు. అవార్డు రావడంపై కలెక్టర్ హిమాన్షుశుక్లా, డ్వామా పీడీ గంగాభవాని హర్షం వ్యక్తం చేశారు.

చేపట్టిన పనులు

పని	సంఖ్య
పంట కుంటలు	856
ఇంకుడు గుంతలు	3,495
ఊట చెరువులు	112
చెక్‌డ్యామ్‌లు	166
నీటి సేకరణ గుంతలు	512
రూఫ్ టాప్ నీటి సేకరణ వ్యవస్థ	54
రింగ్ ట్రెంచ్‌లు	12
సరిహద్దు కందకాలు	34
నీటి నిల్వ కందకాలు	14
చెరువుల్లో పూడికతీత	247

(c) eenadu

13 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ నెల 13 నుంచి ఫీజు చెల్లించాలని డీఈవో ఆర్.బాలాజీరావు ప్రకటనలో పేర్కొన్నారు. రూ.50 అపరాధ రుసుంతో 26 నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు, రూ.200తో డిసెంబర్ 4 నుంచి 10 వరకు, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ... తేది.10-11-2025 నాటికి రూ.30,61,44,901/- ... తేది.11.11.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు ... "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.10-12-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత/హామీదారు: 1) మెస్సర్స్ శ్రీ ప్రసన్న అంజనేయ రా & బాయిల్డ్ రైస్ మిల్ ... 2) కొంకెటి హనుమంత్ రావు ... 3) కొంకెటి హేమమాలిని ... 4-2-301, వార్డు నెం.4, మహాలక్ష్మి గుడి దగ్గర, ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు-524002

స్థిరాస్తుల వివరములు

రిజర్వు ధర: రూ.45,00,000/- ధరావతు: రూ.4,50,000/-
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- ఆస్తి ఐడి నెం.: IDIB872059790A

రిజర్వు ధర: రూ.55,00,000/- ధరావతు: రూ.5,50,000/-
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- ఆస్తి ఐడి నెం.: IDIB872059790C

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం: 10-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://baanknet.comను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID: support.baanknet@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.baanknet@psballiance.comను సంప్రదించండి. ... https://baanknet.com ... 8291220220 ... 99591 33534.

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

... ఇ-వేలం ద్వారా తేది.24-12-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ జోషికా పివిసి పైప్స్ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీమతి మల్లి రజని
సర్వే నెం.206/3, పోతిరెడ్డిపాలెం(గ్రా), కోవూరు (మండలం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524137.
2) శ్రీమతి మల్లి రజని (ప్రొప్రయిటర్), భర్త: మల్లి ప్రసన్నకుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జి నగర్, నెల్లూరు-524002,
హామీదారు: 1) శ్రీ మల్లి ప్రసన్న కుమార్, తండ్రి: శ్రీ మల్లి శంకరరావు, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జి నగర్, నెల్లూరు-524 002,
2) శ్రీ మల్లి శంకరరావు, తండ్రి: లేటు శ్రీ దశరయ్య, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జి నగర్, నెల్లూరు-524002.

యంత్రముల వివరములు (చరాస్తి)

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Fully Automatic Micro Processor Extrusion Machine (Uts - 450 Kg/Hr With Equipment)	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
2	Machine - Cutter Alfa Level Uts - 450 & Others	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
3	Die Head P-250 With 110 Mm Die Ring , Mandrel, Sizer And	Unique Machinery, Ahmedabad	Na	2018	P 250 With 110 Mm Die Ring	1	Set
4	Main Panel With Capacitor Panel Of 100 Kvar	Pavani Switch Gears	Na	2018	100 Kvar	1	Set
5	High Speed Heater Cooler Mixer Dhm 250 R- Dcm 600	Digicon Machinery	Na	2018	Dhm 250 R - Dcm 600	1	No
6	Screw Barrel Set Kts 250 & 350	Tirupati Industries	Na	2018	Its 250 & 350	1	Set
7	Plastic Testing Equipment	Kaiser Technic	Na	2018		1	Set
8	Thermoforming Socketing Machinery And Other Parts	Master Preci Tools	Na	2018		1	Set
9	Frp Bottle Type Colling Tower 80 Tr	Chill Equipment	Na		80 Tr	1	Set
10	12 Tr Water Chiller And 30 Tr Cap Plate Heat Exchanger	Vanguard Cool Tech Engineers	Na	2018	12 Tr	1	Set
11	Ups Online	Riello Power India Pvt Ltd	Na	2018	160 Kva	1	Set
12	Printing Equipments With Accessories Etc	Control Print	Na	2018		2	Set
13	High Speed Heater Cooler Mixer With Hopper Loader	Digicon Machinery	Na	2018		1	Set
14	Automatic Servo Control Voltage Stabilizer Model 200 Kva	Consul Neowatt	Na	2018	200 Kva	1	No
15	Ups Online 80 Kva	Consul Neowatt	Na	2018	80 Kva	1	Set
16	Dg Set 250 Kva	Ashok Leyland / Durga Generators	Na	2018	250 Kva	1	Set
17	Thermoforming Socketing Machinery And Other Parts	Maters Prec Tools	Na	2018		1	Set
18	Screw And Barrel Set & Tank Kts 650 & Utr 450	Indo Tech Plastics	Na	2018	Kts 650 & Utr 450	1	Set
19	Extruder Kts 650 Down Stream Line	Windsor Machines Limited	Na	2018	Kts 650	1	Set
20	Extruder Kts 650 Assembly - 28 L/D	Windsor Machines Limited	Na	2018	Kts 650 Assembly - 28 L/D	1	Set
21	Transformer 315 Kva With Out Oltc		Na	2018	315 Kva	1	No
22	Lt Cables	Various Make	Na	2018	Various Rating And Size	1	Lot
23	Lab Equipment	Various Make	Na	2018	Various Rating And Size	1	Set
24	Air Compressor	Ingersollrand	2475d	2018	7.5 Hp	1	Set
25	Air Compressor	Ingersollrand	Na	2018	Na	1	Set
26	Pvc Water Tank	Na	Na	2018	1000L	1	No

రిజర్వు ధర : రూ.76,80,000/- ధరావతు : రూ.7,68,000/-
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- ఆస్తి ఐడి నెం. : IDIB6594678214

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం: 24-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://baanknet.comను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID: support.baanknet@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.baanknet@psballiance.comను సంప్రదించండి. ... https://baanknet.com ... 8291220220 ... 99591 33534.

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై చంద్రమౌళి

తగునా ఇలా.. మీ కోసమే కదా!

నెల్లూరు (నేరవిభాగం), న్యూస్‌టుడే: సాధారణంగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వెళుతుంటారు. ఇక్కడ చూడండి ఏకంగా అయిదుగురు ప్రయాణిస్తున్నారు. వీరు నగరంలోని వేదాయపాళెంలో నల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి విగ్రహం వద్ద నుంచి అయ్యప్పస్వామి గుడి సెంటర్‌కు వెళుతుండగా- ట్రాఫిక్ ఎస్సై చంద్రమౌళి గుర్తించి అడ్డుకున్నారు. ఒక్క వాహనంపై అయిదుగురిని ఎక్కించుకుని వెళ్లడం ఏమిటంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి.. మరోసారి ఈ తీరుగా వెళ్లవద్దని సూచించారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

... తేది.10-11-2025 నాటికి రూ.6,63,30,798/- ... తేది.11.11.2025 నుండి తదుపరి వడ్డీ ... "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.24-12-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీతలు: 1) శ్రీ విష్ణు మారుతి సిమెంట్ పైపులు (ఋణగ్రహీత) ... సర్వే నెం.91/డి3, రీ-సర్వే నెం.206/3, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524137. 2) శ్రీమతి మల్లి రజని (ప్రొప్రయిటర్) ... డి.నెం.24-2-1846, 8వ వీధి, రాంజీ నగర్, నెల్లూరు-524 002.

స్థిరాస్తుల వివరములు

రిజర్వు ధర: రూ.1,83,10,000/- ధరావతు: రూ.18,31,000/-
బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్తి ఐడి నెం.: IDIB326337327ABC

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం: 24-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://baanknet.comను సందర్శించాలని సూచించడమైనది. ... 8291220220, ఇమెయిల్ ID: support.baanknet@psballiance.com ... support.baanknet@psballiance.com ... https://baanknet.com ... 99591 33534.

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

... "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.24-12-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ శ్రీ విష్ణు పివిసి పైప్స్ ఫ్యాక్టరీ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీ మల్లి ప్రసన్న కుమార్
సర్వే నెం.207, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524137
2) శ్రీ మల్లి ప్రసన్న కుమార్ (ప్రొప్రయిటర్), తండ్రి: శ్రీ మల్లి శంకరరావు,
డి.నెం.24-2-1846, 8వ వీధి రాంజీ నగర్, నెల్లూరు-524002
హామీదారు: 1) శ్రీమతి మల్లి రజని, తండ్రి: మల్లి ప్రసన్న కుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రాంజీ నగర్, నెల్లూరు-524002

యంత్రముల వివరములు (చరాస్తి)

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Twin Screw Extruder Model KTS 450 with all standard features like degassing system with vacuum pump/two filters, additional throat pieces, gearbox (European make gear box) safety features, front barrel with HSS sleeve etc, AC drives and B&R touch screen PLC Control	Windsor Machines Limited	NA	2015 assumed and before	TWIN SCREW KTS 450	1	Set
2	Spring Hopper Loader with Vibrating Shieve	NA	NA	2015 assumed and before	NA	1	Set
3	Die Head Model P - 315 Suitable for pipe sizes 110 -315 mm	NA	NA	2015 assumed and before	110-315 MM	1	Set
4	Inserts of 110, 125, 140, 160, 80, 200, 225, 250, 315 mm size on P 315 Die Body (each insert includes one die ring-two mandrels + one pressure callibrator) for 4 kgf & 6 kgf pressure rating - it is having 9 sets	NA	NA	2015 assumed and before	P 315	1	Set
5	Tube Cooling Tank TCT 315/6	NA	NA	2015 assumed and before	NA	2	Set
6	Tube Traction Unit Model TTU-315/4 SERVO	NA	NA	2015 assumed and before	NA	1	Set
7	Tube Cutting Unit TUC 315 with thick thin Device	NA	NA	2015 assumed and before	NA	1	Set
8	Pipe receiving station PRS 400	NA	NA	2015 assumed and before	NA	2	Set
9	High Speed Heater and Cooler Mixer Model HSM 200 R CM 400	Neoplast Engineering Pvt LTd	NA	2015 assumed and before	NA	1	Set
10	125 KVA DG SET	Powerica CUMMINS	CP 125D5P	2015 assumed and before	125KVA	1	No
11	Electrical Panels	NA	NA	2015 assumed and before	VARIOUS RATING AND SIZES	1	Set
12	Air Compressor	Ingersoll Rand	NA	2015 assumed and before	NOT AVAILABLE	2	No

రిజర్వు ధర : రూ.17,41,000/- ధరావతు : రూ.1,74,100/-
బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/- ఆస్తి ఐడి నెం. : IDIB6656703877

ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 24-12-2025, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://baanknet.comను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID: support.baanknet@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.baanknet@psballiance.comను సంప్రదించండి. ... https://baanknet.com ... 8291220220 ... 99591 33534.

తేది: 10.11.2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

గ్రావెల్ దందా.. చూసీచూడకుండా

కావలి మండలం రుద్రకోట సమీపంలోని తిప్పను కొందరు రెండు భారీ యంత్రాలతో గుల్లచేసి.. గ్రావెల్‌ను కావలికి తరలిస్తున్నారు. ప్రశ్నిస్తే.. ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్పి బెదిరింపులకు దిగుతున్నారని.. కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే..అక్రమంగా ప్రకృతి సంపదను దోచుకుంటూ.. దాన్ని ప్రశ్నించిన వారిపై పోలీసులతో ప్రతాపం చూపుతున్నారు. దీనిపై జిల్లా మైనింగ్‌శాఖ అధికారి శ్రీనివాసరావును వివరణ కోరగా.. గ్రావెల్ తవ్వకాలకు అనుమతి లేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - ఈనాడు, నెల్లూరు

బాలికపై లైంగిక దాడి కేసులో జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్): బాలిక(7)పై లైంగిక దాడికి పాల్పడినట్లు నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు మహమ్మద్ నాసిర్ హుస్సేన్‌కు జీవితఖైదుతో పాటు వివిధ సెక్షన్ల కింద రూ.40వేల జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. నెల్లూరు జాకీర్‌హుస్సేన్ నగర్‌కు చెందిన నిందితుడు మహమ్మద్ నాసిర్ హుస్సేన్ పాత ఇళ్లను కొని మరమ్మతులు చేయిస్తుంటాడు. అదే ప్రాంతంలో బాధిత బాలిక ఉండేది. పాప తల్లి ప్రతిరోజూ కూలీ పనులకు వెళ్లేది. బాలికపై కన్నేసిన నిందితుడు 2020 డిసెంబర్ 8న మధ్యాహ్నం బెదిరించి బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించాడు. అయినా బాలిక విషయం తల్లికి చెప్పింది. ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయగా.. కేసు నమోదుచేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. విచారణ అనంతరం న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.

మట్టి పెళ్లలు చూపుతున్న గోపాల్‌రెడ్డి

శనగ విత్తనాలా.. వ్యర్థాలా!

వింజమూరు, న్యూస్‌టుడే : సాగు చేద్దామని రైతులు వ్యవసాయ శాఖ ఇచ్చిన సెనగ విత్తనాలు తీసుకుంటే వాటిలో మట్టి పెళ్లలు, వ్యర్థాలు ఉండడంతో కంగుతిన్నారు. పుచ్చులు, సచ్చులు ఉన్నాయి. దీంతో విత్తనాలు మొలకెత్తవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలు ఇవ్వాల్సి ఉండగా ఇలా ఇచ్చారని వింజమూరుకు చెందిన రైతు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై వింజమూరు ఏడీఏ శేషగిరి మాట్లాడుతూ సబ్‌డివిజన్ పరిధిలో జేజీ-11 విత్తనాలు 350 క్వింటాళ్లు సుమారు 200 మంది రైతులకు ఇచ్చామన్నారు. వ్యర్థాలు ఉంటే మా దృష్టికి తెస్తే వాటిని మార్చి వేరే విత్తనం ఇస్తామని వివరించారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న వీపీఆర్ ప్రతినిధులు

బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి వీపీఆర్ రూ.5 లక్షల సాయం

వింజమూరు, న్యూస్‌టుడే : మండలంలోని గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రూ. 5 లక్షల చెక్కు అందజేశారు. కర్నూలు వద్ద బస్సు ప్రమాదం జరగ్గా వీరు ప్రాణాలు కోల్పోయారు. నాడు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు చెక్కును సిబ్బంది ద్వారా మృతుడి తల్లిదండ్రులు మాలకొండయ్య, సుశీలకు మంగళవారం అందజేయించారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సాపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- 07115/07116 చర్లపల్లి-కొట్టాయం ప్రత్యేక రైలు ఈ నెల 24న చర్లపల్లి, తిరుగు ప్రయాణంలో 25న కొట్టాయంలో బయలు దేరుతుంది. జనగాం, ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, త్రిసూర్, ఎర్నాకులం స్టేషన్లలో ఆగుతుంది.

అరుణ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే : ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడిని రూ.24.5 లక్షల మేర మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. గత నెల 13న విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం ఆమెను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సూర్యారావుపేట పోలీసులు ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది మంగళవారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. అనంతరం కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు న్యాయమూర్తి బుధవారానికి (నేటికి) వాయిదా వేశారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.11,884
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.95,072
వెండి గ్రాము :	రూ.164.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	130
లేయర్	120
బ్రాయిలర్స్	234
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	258
లేయర్ మాంసం	204

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

కాకుపల్లిలో హైవేకి ఆనుకొని 35 అంకణముల స్థలము, ఇల్లు అమ్మకమునకు కలదు. Contact ✆ 94901 25320

JOBS

Wanted Teachers to Teach 1to7th Hindi, English, Science, English Fluency is must. NGO Colony, B.V.Nagar, Nellore.Contact ✆8074451164

ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు కం. ఆపరేటర్లు, అటెండర్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీతం.16,500/-. Contact ✆ 98487 71117.

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్టుమెంట్‌లకు 40 సం||లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. Contact 8555993478

4 సంవత్సరాల బాబును చూసుకోవడానికి, ఇంట్లో కొన్నిచిన్న పనులు చేయడానికి కేర్‌టేకర్ కావాలి. ఆహారం, వసతి ఉచితం. జీతం Rs.12,000/-. సంప్రదించండి: 9483722248

ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కావలెను. అమృత మోటార్స్, బుజబుజ నెల్లూరు. Contact ✆ 95812 99916, 94929 34103

MARKETING/ SALES

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావాలి స్కూల్ డిజిటల్ క్యాంపస్ సాఫ్ట్‌వేర్ సేల్స్ కోసం. జీతం Rs.15-Rs.25k + ఇన్సెంటివ్స్. సంప్రదించండి: Contact +91 90631 77811

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. Contact Number 93550 21516, www.tourtimes.in

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

జాయింట్ ఎల్పీఎమ్‌లను సరిచేసుకోవాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో జరిగిన జాయింట్ ఎల్పీఎమ్‌ల నమోదులో సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ల్యాండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ వై.నాగశేఖర్ సూచించారు. మంగళవారం పలుకూరులో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో రూ.550 చెల్లించాల్సి వచ్చేదని ప్రస్తుతం 30వ తేదీ వరకు రూ.50లతో దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. మండలంలో 720 వరకు జాయింట్ ఎల్పీఎమ్‌లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆయనతోపాటు డివిజన్ సర్వేయర్ ప్రభాకర్, మండల సర్వేయర్ శ్రీనివాసులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పామాయిల్ సాగుకు ప్రభుత్వం చేయూత

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పామాయిల్ సాగుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని ఉద్యాన శాఖాధికారి ఏడీ అనురాధ సూచించారు. పలుకూరు, మహదేవపురం రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు పంటలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జామాయిల్, సరుగుడు తోటలకు బదులు వీటిని వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారి జ్యోతి, ఏవో అబ్దుల్‌రహీం తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మాగ్రామంలోని ఎన్టీఆర్ కాలనీ రోడ్డుపై వంతెన లేక ఇబ్బందులు పడుతున్నాం. – మణి, కొండాపురం
సమాధానం: సమస్య పరిష్కరిస్తాం. – సల్మాన్, ఏఈ, పీఆర్ – న్యూస్‌టుడే, కొండాపురం

? మాగ్రామానికి రెండురోజులుగా తాగునీరు రావడం లేదు. –వెంకటేశ్వర్లు, బడేవారిపాలెం
✓ పైపులైను లీకు కారణంగా సరఫరా నిలిపేశాం. మరమ్మతులు చేసి పునరుద్ధరించాం. న్యూస్‌టుడే, – రాజశేఖర్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్ – వలేటివారిపాలెం,

? చెరువు కట్టపై కంప చెట్లు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం.–బాబు, అల్లూరు
✓ త్వరలో చెట్ల తొలగించి సమస్య పరిష్కరిస్తాం. –సుధీర్, ఏఈ, జలవనరుల శాఖ –న్యూస్‌టుడే, అల్లూరు

? రేషన్ కార్డుల్లో కుటుంబసభ్యుల విభజన ప్రక్రియ సజావుగా జరగడం లేదు. – జ్యోతి బాబూరావు, కావలి
✓ మా పరిధి మేరకు పూర్తి చేశాం. – శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ –కావలి, న్యూస్‌టుడే

చరిత్రలో జరగని రీతిలో అభివృద్ధి: ఇంటూరి

అధ్యక్షులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ చరిత్రలో జరగని రీతిలో అభివృద్ధి ప్రస్తుతం జరుగుతోందని, దీంతో 2029లో తిరిగి తెదేపాకు ప్రజలు పట్టం కడతారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల, క్లస్టర్, యూనిట్, బీఎల్ఏల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాలకొండ సమీపంలో అతి త్వరలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కాబోతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, లక్ష్మీనరసింహం, గురునాథం, నాగరాజు, సుబ్బారావు, రోశయ్య, చదలవాడ కొండయ్య, పోకూరి రాంబాబు, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

తెదేపాకు కార్యకర్తలే బలం: కాకర్ల

వింజమూరు, న్యూస్‌టుడే: కార్యకర్తలే తెదేపాకు బలమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గ్రామంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన కన్వీనర్లతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

బియ్యం.. తినేస్తున్నారు!

చోద్యం చూస్తున్న అధికారులు

మొత్తం రేషన్ కార్డులు	7.2 లక్షలు
చౌక ధర దుకాణదారులు	1513 మంది
నెలవారీ పంపిణీ చేస్తున్న బియ్యం	10 వేల టన్నులు
పక్కదారి పడుతున్న బియ్యం	6.5 వేల టన్నులు

న్యూస్‌టుడే, కావలి

అక్రమార్కులు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. నాయకుల అండదండలతో రాచమార్గంలోనే తరలిస్తున్నారు. డీలర్ల దగ్గరే దారి మళ్లింపు వ్యవహారం జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనమే ఇటీవల కావలి పరిధిలోని మద్దూరుపాడు, అడవిరాజుపాలెం రేషన్ దుకాణాల వద్ద జరిగిన వివాదాలు. బియ్యం ఇవ్వలేమని, నగదు ఇస్తామని డీలర్లు స్పష్టం చేయడంతో వాదనలు చోటుచేసుకున్నాయి. దీనిపై సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవోకి వినతిపత్రాలు అందజేశారు. గతంలో పాతూరులో బియ్యం ఇవ్వకుండా నగదు ఇస్తామని డీలరు చెప్పడంతో లబ్ధిదారులు ఆందోళన చేశారు. పురపాలక సంఘంలోని పాతూరు, మద్దూరుపాడుతోపాటు కావలి మండలంలోని వివిధ గ్రామాల్లో రైస్‌మిల్లులకు నిత్యం అర్ధరాత్రి అక్రమ రేషన్ బియ్యం వాహనాలు చేరుతున్నాయి. కావలి, కందుకూరు నియోజకవర్గాలతోపాటు పొరుగున ప్రకాశం జిల్లాలోని కొండపి, పొన్నలూరు ప్రాంతాల నుంచి కూడా సేకరిస్తున్నారు. కొన్నాళ్ల క్రితం పొన్నలూరు మండలం కె.అగ్రహారం చౌకధర దుకాణం నుంచి 53 బస్తాల బియ్యం సేకరించి కావలి తీసుకొస్తుండగా అక్కడి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.

పట్టణంలో రేషన్ దుకాణం నుంచి తరలిస్తున్న బియ్యం (పాతచిత్రం)

రేషన్ షాపుల్లోనే..

రేషన్ షాపుల్లో కిలో రూ.10 నుంచి రూ.15 వంతున కార్డుదారులకు నగదు ఇచ్చి బియ్యం సేకరిస్తున్నారు. ఇలా తీసుకున్న బియ్యం రూ.23 వంతున స్మగ్లింగ్ ముఠాకి విక్రయిస్తున్నారు. ఈ దందా అడ్డుకోవాల్సిన పౌరసరఫరాల అధికారులకు నెలకు రూ.1300 వంతున ఒక్కో డీలర్ నుంచి మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కఠినంగా వ్యవహరిస్తాం : ఎం.సన్నీవంశీకృష్ణ, ఆర్డీవో, కావలి

ఇప్పటికే ఈ విషయమై ఫిర్యాదులు అందుతున్నాయి. రేషన్ అక్రమాలపై కఠినంగా స్పందిస్తాం. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు బియ్యం మాత్రమే ఇవ్వాలి. నగదు ఇవ్వడం తగదు. వీటిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

'మత్స్యకారులను మోసగించొద్దు'

కావలి: మత్స్యకార కుటుంబాలను మోసగించడం తగదని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి ద్వంద్వ వైఖరి విడనాడాలన్నారు. మంగళవారం వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గతంలో చేసిన వ్యాఖ్యల వీడియో చూపించారు.

ఉన్నా.. నిరుపయోగమే!

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు రక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఇచ్చిన నీటిశుద్ధి పరికరాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మండలంలోని బ్రహ్మేశ్వరం కేంద్రానికి గతంలో ఈ పరికరాన్ని అందించారు. విద్యుత్తు సౌకర్యం కల్పించకపోవడంతో అలంకారప్రాయంగా మారింది. దీనిపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌ను వివరణ కోరగా వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, దుత్తలూరు

కల్వర్టు లేక.. నడక సాగక

గ్రామంలోని రజక కాలనీలో ఒక వీధికి మరో వీధికి అనుసంధానంగా ఉన్న మార్గంలోని కాలువపై కల్వర్టు లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు. – న్యూస్‌టుడే, అల్లూరు

లాకు శిథిలం.. రైతన్న కలవరం

ఇది కావలి మండలంలోని చలంచర్ల చెరువు లాకు. శిథిలమై భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. బాగు కోసం రైతులు కోరుతున్నా నిధుల మంజూరు ఊసే లేదు. చెరువు కింద 250 ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ జంపాని కిరణ్ స్పందిస్తూ నివేదికలు ఉన్నతాధికారులకు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, కావలి

రహదారే మా అడ్డా!

పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఆవుల సంచారంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పెద్ద బజారు, పొట్టిశ్రీరాములు విగ్రహం కూడలి, వెంకటనారాయణ బజారు, ఆర్టీసీ డిపో, కనిగిరి, కోవూరు, పామూరు రహదారుల్లో వీటి సంచారం అధికంగా ఉంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

సంపద కేంద్రం.. నిరుపయోగం

గ్రామంలో చెత్తతో సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా మారింది. పంచాయతీ నిధులతో దీని చుట్టూ రక్షణ వలయం ఏర్పరచి, గేటుకు తాళాలు వేశారు. ఇంత ఖర్చు చేసినా ఇందులో సంపద సృష్టించడం లేదు. చెత్త తీసుకొచ్చి ఇక్కడ కాల్చివేస్తున్నారు. దీంతో అలంకారప్రాయంగా మారింది. కావలి డీఎల్‌పీవో వెంకటరమణ మాట్లాడుతూ సంపద తయారు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, జలదంకి

పబ్బులేటిపల్లిలో అగ్నిప్రమాదం

సీతారామపురం, న్యూస్‌టుడే : మండలంలోని పబ్బులేటిపల్లి కూడలిలో రెండు దుకాణాలు అగ్నికి ఆహుతైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. 167బి జాతీయరహదారి పక్కనే పబ్బులేటిపల్లికి వెళ్లే మార్గంలో కడుగు లక్ష్మయ్య చిల్లర అంగడితోపాటు పెట్రోల్, డీజిల్ విక్రయిస్తుంటారు. పక్కనే భూతపాటి వెంకటమ్మ టైలరింగ్ చేస్తూ.. దుస్తులను విక్రయిస్తున్నారు. ఈక్రమంలో లక్ష్మయ్యకు చెందిన చిల్లర దుకాణంలో మంటలు చెలరేగాయి. పక్కనున్న టైలరింగ్ దుకాణానికి వ్యాపించాయి. దీంతో వీటిలోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఉదయగిరి అగ్నిమాపక శాఖ సిబ్బంది వాహనంతో వచ్చి మంటలను అదుపుచేశారు. రూ.5 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు దుకాణదారులు తెలిపారు.

గృహ హింస కేసు నమోదు

కావలి, న్యూస్‌టుడే: అత్తింటి వేధింపులపై బాధితురాలు కావలి ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించారు. ఎస్సై మహ్మద్ ఖాసిం కథనం ప్రకారం.. పట్టణంలోని రామ్మూర్తిపేటకు చెందిన వెంకట సాయిమేఘనకు రావులకొల్లువారి వీధిలో నివసించే విన్నకోట వినయకుమార్‌కు గతంలో వివాహమైంది. పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నంతోపాటు అదనంగా కావాలని ఆమెను మానసికంగా, శారీరకంగా భర్త వేధిస్తున్నాడు. భరించలేక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు భర్త, అత్త రేవతి, మామ మారుతీకుమార్‌పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్క దాడి... ఆరుగురికి గాయాలు

దుత్తలూరు, న్యూస్‌టుడే : మండలంలోని నర్రవాడ, తెడ్డుపాడు గ్రామాల్లో వీధి కుక్క స్వైర విహారం చేయడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం జరిగింది. ప్రజలు రహదారిపై నడిచి వెళుతుండగా ఒక్కసారిగా వారిపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. క్షతగాత్రులు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

విత్తనశుద్ధి తప్పనిసరి

రైతులకు విత్తనశుద్ధిని వివరిస్తున్న శాస్త్రవేత్తలు

దుత్తలూరు, న్యూస్‌టుడే : రైతులు పంటలు సాగు చేసే సమయంలో విత్తనశుద్ధి పాటిస్తే నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను నియంత్రించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ లలితా శివజ్యోతి, కిరణ్ కుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్‌నాయక్ సూచించారు. దుత్తలూరులో మంగళవారం ప్రదర్శనా క్షేత్రం కార్యక్రమంలో భాగంగా శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మావిరిడి పొడి, మూడు గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ లేదా 2.5 గ్రాముల కార్బండిజమ్‌తో శుద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి మదన్‌మోహన్, సిబ్బంది దినేష్, రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు. **ఉదయగిరి :** రైతులు విత్తన శుద్ధి తప్పనిసరిగా పాటించాలని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ సూచించారు. మండలంలోని అప్పసముద్రం, గుడినరవ రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి సాగులో మెలకువలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ వద్దు

కావలి, న్యూస్‌టుడే: బలవంతంగా భూములు సేకరించడం తగదని సీపీఎం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, మంగళ పుల్లయ్య, రెహనాబేగం, మారుపూడి రాధాకృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై రుద్రకోటతోపాటు ఆ పంచాయతీ మజరా గ్రామమైన గుమ్మడిబొందలలో పర్యటించారు.

యూరియాపై సమీక్ష

అల్లూరు, న్యూస్‌టుడే : అల్లూరు డెల్టాలో యూరియా సరఫరాపై జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి మంగళవారం గ్రామంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు కార్డుల పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి రైతులకు సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారి పవన్‌కుమార్, ఏడీఏ నర్సోజి, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని బోగోలు మండల వ్యవసాయశాఖాధికారిణి శైలజ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని జక్కేపల్లిగూడూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏఈవో పౌలు, వీపీఏ శ్రీవాణి, నాగులవరం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రీ సర్వే తప్పిదాలపై ఆర్డీవోకి ఫిర్యాదు

ఉదయగిరి, న్యూస్‌టుడే : రీ సర్వేలో చోటుచేసుకున్న తప్పిదాలతో ఇబ్బందులు పడుతున్నామని బండగానిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆత్మకూరు ఆర్డీవో పావనికి వినతిపత్రాలు అందజేసి సమస్య వివరించారు. క్వార్ట్జ్ ప్రజాభిప్రాయ సేకరణకు మంగళవారం గ్రామానికి వచ్చిన ఆమెకు రైతులు తమ సమస్యలను వివరించారు. రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలతో బ్యాంకుల్లో రుణాలను రెన్యువల్ చేసుకొనే పరిస్థితి లేక, ప్రభుత్వ పథకాలు అందక నష్టపోవాల్సి వస్తుందన్నారు. స్పందించిన ఆమె తిరిగి సర్వే చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

రమణయ్యనాయుడుకు ఘన నివాళి

దగదర్తి, న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టరు దివంగత తాళ్లూరి రమణయ్యనాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమం స్వగ్రామమైన దగదర్తిలో మంగళవారం జరిగింది. ఆయన చిత్రపటానికి ఎంపీపీ ప్రసాద్‌నాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు స్వరూపారాణి, పారిశ్రామికవేత్త రవిప్రసాద్‌నాయుడు నివాళులర్పించారు. పలువురు నాయకులు హాజరయారు. కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం జరిగింది.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాతా

ఉలవపాడు, న్యూస్‌టుడే: గ్రామంలోని బస్టాండు కూడలిలో మంగళవారం సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్ష్యరాస్యతపై కళాజాతా ఏర్పాటుచేశారు. బ్యాంకులో రుణాలు తీసుకోవడం, చెల్లించడం, బంగారు రుణాలపై వడ్డీలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు పర్యవేక్షకులు తిరుమల, రైతులు పాల్గొన్నారు.

ఆలోచన సరే.. ఆచరణేదీ?

న్యూస్‌టుడే, దుత్తలూరు

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సక్షం అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చిన టీవీలు, రక్షిత నీటి పరికరాలు అలంకారప్రాయంగా మారాయి. ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు అయిదు నెలల కిందట వీటిని అందజేశారు. చిన్నారులకు సురక్షిత నీటిని అందివ్వడంతోపాటు టీవీలో వీడియో పాఠాలు బోధించడానికి ఇచ్చినా ఇవి చాలా కేంద్రాల్లో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అంతర్జాల సౌకర్యం లేకపోవడంతోపాటు తాగునీటి ట్యాంకులు నిర్మించనందున వినియోగానికి వీలు కావడం లేదు.

ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరు ప్రాజెక్టు పరిధిలో 254 , ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలో 208 చొప్పున అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులు 5,189 మంది ఉన్నారు. 462 కేంద్రాల్లో 49 కేంద్రాలను సక్షం పథకంలో ఎంపిక చేశారు. వీటికి టీవీలు, నీటిశుద్ధి పరికరాలు అందజేశారు.

రెడ్లదిన్నె అంగన్‌వాడీ కేంద్రంలో అలంకారప్రాయంగా టీవీ

టీవీల్లో చిన్నారులకు నిత్యం వీడియో పాఠాలు చూపించాల్సి ఉంది. అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు ఇచ్చిన చరవాణులకు నెలకు 2 జీబీ డేటా మాత్రమే ఇచ్చారు. ఇది ఇతర పనులకే సరిపోవడం లేదని చెబుతున్నారు. ఈనేపథ్యంలో టీవీని అనుసంధానించి వీడియో పాఠాలు బోధించడానికి వీలు కావడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు. ఈ కేంద్రాలకు ఫైబర్‌నెట్ ద్వారా అంతర్జాల సౌకర్యం కల్పిస్తే టీవీల ద్వారా దృశ్య, శ్రవణ విధానంలో బోధనకు వీలుపడుతుందని పేర్కొంటున్నారు. నీటిశుద్ధి పరికరాలకు తాగునీరు వచ్చేలా ట్యాంకుల నిర్మించడానికి ఒక్కో కేంద్రానికి రూ. 16 వేల వంతున మంజూరు చేశారు. ఈ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించారు. ఇప్పటివరకు వీటి నిర్మాణం గురించి పట్టించుకున్న దాఖలాల్లేవు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు నీటి సీసాలను తీసుకొచ్చి పిల్లల దాహార్తి తీరుస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

వినియోగించేలా చర్యలు

హేనాసుజన్, పీడీ, ఐసీడీఎస్

సక్షం అంగన్‌వాడీ కేంద్రాలకు టీవీలు, నీటిశుద్ధి పరికరాలు అందించాం. కార్యకర్తల చరవాణుల డేటాను టీవీలకు అనుసంధానించి వీడియోల ద్వారా చిన్నారులకు పాఠాలు బోధించాలి. అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటి ట్యాంకులు నిర్మించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు పనులు అప్పగించారు. వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

చిరుధాన్యాల సాగుతో లాభాలు

వింజమూరు, న్యూస్‌టుడే : వరికి బదులు చిరుధాన్యాలు సాగు చేస్తే లాభాలు వస్తాయని జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి సూచించారు. గ్రామంలోని గోనుగుంట రామయ్య కల్యాణమండపంలో మంగళవారం చిరుధాన్యాల మేళా జరిగింది. ఇందులో ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు సాగుతో లాభాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ వీటి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. నెల్లూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఒ.వెంకటేశ్వర్లు చిరుధాన్యాల సాగులో మెలకువలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ పీడీ మురళి, ఐటీడీఏ పీఓ నీరజ, నెల్లూరు ఏడీఏ నర్సోజీరావు, వింజమూరు ఏడీఏ శేషగిరి, సింగిల్ విండో అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, వింజమూరు సబ్‌డివిజన్ పరిధిలోని వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు. దీనికి 200 మంది రైతులు హాజరవుతారని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. కనీసం మండలానికి 10 మంది కూడా రాలేదు.

బోడబండ సప్లయ్ ఛానల్ పరిశీలన

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణ సమీపంలోని పెద్ద, చిన్న చెరువులకు వర్షపు నీటిని సరఫరా చేసే బోడబండ సప్లయ్ ఛానల్‌ను జలవనరుల శాఖ డీఈఈ చంద్రమౌళి ఏఈలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సప్లయ్ ఛానల్ సమీపంలో లేఅవుట్లు ఉండడంతో ఆ ప్రాంతాన్ని కొందరు యంత్రాలతో చదును చేసి ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. చదును చేసిన వారిపై రెవెన్యూ అధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. చెరువులను సర్వే చేయించి హద్దు రాళ్లు నాటుతామన్నారు. ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈలు వేణు, సురేష్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇంకొల్లు బ్రాంచ్, పర్చూర్ రోడ్డు, వార్డ్ నెం. 8, ఇంకొల్లు, బాపట్ల జిల్లా,-523167, ఫోన్: 95500 40563, ఈ-మెయిల్: ubin0802328@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది. 28.11.2025న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువన తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ వెన్ను శ్రీను (ఋణగ్రహీత), తండ్రి : రామయ్య, డి నెం.4-80/1, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీ గొల్లపూడి శ్రీనివాసరావు (హామీదారు), తండ్రి : హరిబాబు, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 02.02.2019, స్వాధీనత నోటీసు తేది: 24.04.2019
బకాయి మొత్తం: రూ. 14,56,781 (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, భీమవరం గ్రామం వద్ద గల సర్వే నెం.147 లోని విస్తీర్ణం 78 చగలులోని నిర్మించబడిన భవనం డి.నెం.4-80/1తో కలదు, హద్దులు : తూర్పు : తోట సాంబయ్య గారికి చెందిన ఆర్‌సిసి భవనం, దక్షిణం : తెలగంశెట్టి సీతామహాలక్ష్మి మరియు ఇతరులకు చెందిన ఆర్‌సిసి భవనం & స్థలం, పడమర : వెన్ను రామయ్య గారి స్థలం, ఉత్తరం : వెన్ను శ్రీను గారి స్థలం.
ఐటమ్-2: ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, భీమవరం గ్రామం వద్ద గల సర్వే నెం. 147 లోని విస్తీర్ణం 270 చగలులోని నిర్మించబడిన భవనం డి.నెం.4-80/1 తో కలదు, హద్దులు : తూర్పు : పంచాయితీ బజార్ కొరకు కొనుగోలుదారులు వదిలిన 6 గజాల స్థలం, దక్షిణం : వెన్ను శ్రీను గారి స్థలం, పడమర : కొనుగోలుదారులుచే వదిలిన 6 గజాల గల్లీ బజార్, ఉత్తరం : వెన్ను వెంకటేశ్వర్లు గారి స్థలం.
రిజర్వు ధర: రూ. 9,98,000/- ధరావత్తు: రూ. 99,800/- బిడ్ పెంపుదల: రూ. 9,980/-

2 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీ యాదవల్లి మోహన్ రావు, తండ్రి. ఆది శేషు, ఇంటి నెం.1-55, ఈదుమూడి పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523187. 2) శ్రీమతి యాదవల్లి సుజాత, భర్త. మోహన్ రావు, ఇంటి నెం.1-55, ఈదుమూడి పోస్ట్, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523187. 3) శ్రీ అనంతు నరసింహా స్వామి, తండ్రి. రామ బ్రహ్మాచారి, 2-26, కొనికి, ప్రకాశం జిల్లా-523167.
డిమాండ్ నోటీసు తేది : 04.11.2023, స్వాధీనత నోటీసు తేది: 02.02.2024
బకాయి మొత్తం: రూ. 16,03,928 (అక్షరాల పదహారు లక్షల మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ఈదుమూడి పంచాయితీ, డోర్ నెం.1-555 దగ్గర, సర్వే నెం.187/2 వద్ద గల విస్తీర్ణం 118.00 చ॥గ॥లులోని భూమి & నివాసయోగ్యమైన భవనం శ్రీ యాదవల్లి మోహన్ రావు, తండ్రి. ఆది శేషు గారికి చెందినది. హద్దులు : తూర్పు : సర్కార్ రోడ్డు, దక్షిణం : యాదవల్లి పెద్దన్న గారి ఇల్లు, పడమర : యాదవల్లి నాగయ్య గారి ఇల్లు, ఉత్తరం : సర్కార్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 11,48,000/- ధరావత్తు: రూ. 1,14,800/- బిడ్ పెంపుదల: రూ. 11,480/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 10.11.2025
స్థలం: ఇంకొల్లు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంకొల్లు బ్రాంచ్

(c) eenadu

‘మొంథా’ తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. ‘తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించేలా చూడాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి’ అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తామన్నారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలను సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారని.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్ యూనిట్
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

ఈనాడు, ఒంగోలు: “కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్ యూనిట్ రిలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నాం. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’కు ఇదొక ఉదాహరణ” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లోని పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో చురుగ్గా చేస్తున్నామని రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు అర్జున్ బసు ముఖ్యమంత్రికి చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి కూడా పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు: చిత్తూరు జిల్లాలో వాడిన ఆయిల్ రీసైక్లింగ్ చేసే యూనిట్ ప్రారంభించా. ‘వన్ ఫ్యామిలీ- వన్ ఆంత్రప్రెన్యూర్’ కింద దరఖాస్తు చేస్తే ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపింది: టి.అనుదీప్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త: బీటెక్ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి. అప్పుడే ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్ బాటిల్ తయారీ యూనిట్ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్ అండ్ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

‘భాగస్వామ్య’ పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై లోగో

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ‘భాగస్వామ్య సదస్సు’ పండుగకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదో పార్టనర్‌షిప్ సమిట్‌కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్) నినాదంతో నిర్వహించే సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్ హ్యాంగర్లతో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లను, బీచ్ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతోపాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళతం, స్థిరత్వం, నమ్మకం అనే ఇతివృత్తాల్ని సూచిస్తోంది. భాగస్వామ్యాలు వ్యూహాత్మకంగా ఎలా నడిపిస్తాయి? ఆర్థికాభివృద్ధిని ఎలా పెంపొందిస్తాయో? భారతదేశానికి సంపన్న భవిష్యత్‌ను ఎలా నిర్మిస్తుందో అర్థమయ్యేలా లోగోకు రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ అవకాశాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆకర్షణీయ పెట్టుబడి అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఏడు చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించే రంగులున్నాయి. మధ్యలో తిరుగుతున్న గ్లోబ్ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవోటెల్ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. అదేరోజు ఉదయం గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు సెషన్లలో కీలక ఉపన్యాసాలిచ్చేందుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరంతా 13కల్లా విశాఖ చేరుకుంటారు. మరో 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులొస్తున్నారు. తూర్పు, ఈశాన్య ఆసియాతో పాటు అరబ్ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ.9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీల విభాగంలో తొలి 2 స్థానాలనూ సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణకు అద్భుతంగా పనిచేసిన వ్యక్తులకు కేటాయించిన అవార్డుకు రాష్ట్రానికి చెందిన పొదిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగంలో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్ సంజయ్ జన్ భాగీదారి కార్యక్రమం అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబర్ 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్ షీట్లు, బార్‌కోడ్లు, కంట్రోల్ బండిల్స్ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణపత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకనైనా పారదర్శకంగా వ్యవహరించాలని.. ఏదైనా తప్పు జరిగితే సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపుర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపుర్, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్‌ఫోర్స్) బృందాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు, ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో దాక్కున్న, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఉగ్రదాడిపై కొవ్వొత్తులతో నిరసన

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. నగరంలోని గాంధీ బొమ్మ వద్ద జరిగిన కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, శ్రీరామ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీపతి రాము, సుధా మాధవ్, మార్కెట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రి ఘటనపై కలెక్టర్ విచారణ

నెల్లూరు(కలెక్టరేట్): నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కోసం వెళితే తమ తల్లిని నేలపై ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బెడ్‌పై పడేశారని స్టోన్‌హౌస్‌పేటకు చెందిన మేడా రోజా చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ హిమాన్షు శుక్లా విచారణ చేపట్టారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి, అధికారులను వివరణ కోరారు. సూపరింటెండెంట్ వివరణ ఇస్తూ ఈ వీడియో ఉన్నది ఆసుపత్రిలో జరిగిన సంఘటన కాదని, యూనిఫాం కూడా సిబ్బందికి ఎవరికీ లేదన్నారు. వీడియోలో ఉన్న భవనం, కిటికీలు ఇక్కడివి కాదని, విచారణ జరిపించి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఘటనకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను తనకు అందించాలని కలెక్టర్ సూచించారు.

వీడియోలో ఉన్నది మా అమ్మ.. విచారణకు వచ్చిన మేడా రోజా మాట్లాడుతూ వీడియోలో ఉన్నది మా తల్లి అని చెప్పారు. తల్లి గురించి తనకు తెలియదా అని ప్రశ్నించారు. చీర, దుప్పటిని తాను గుర్తు పట్టలేనా అంటూ నిలదీశారు. ఈ విషయమై తాను ఎంత దూరమైనా వెళతానని స్పష్టం చేశారు.

వీఆర్ఎంసీ హైస్కూల్‌కు బస్సుల బహూకరణ

నెల్లూరు(టౌన్): నగరంలో పేద విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీతో విద్యను అందిస్తున్న వీఆర్ఎంసీ హైస్కూల్‌కు యూనియన్ బ్యాంకు బస్సులను అందించడం అభినందనీయమని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. మంగళవారం స్కూలుకు బ్యాంకు అందించిన రూ.1.20 కోట్ల విలువైన నాలుగు బస్సులను జెండాఊపి కమిషనర్ ప్రారంభించారు. బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం దూరం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అందరూ విద్యావంతులైతేనే.. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని విశ్వసించిన వ్యక్తి ఆజాద్ అన్నారు. తొలుత అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మహమ్మద్ అయూబ్, బీసీ సంక్షేమశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య

● **నెల్లూరు(విద్య):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని విద్యాశాఖలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య, ఏఎంవో సుధీర్‌బాబు, సీఎంవో రమణయ్య పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు అపార అవకాశాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలోని సర్వేపల్లి బిట్-2 రామదాసుకండ్రిగ వద్ద ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కు, మర్రిపాడు మండలం పొంగూరు వద్ద ఏర్పాటు చేయనున్న స్నేహ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు భూమి పూజ శిలాఫలకాలను వర్చువల్‌గా ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హిమాన్షు శుక్లా, పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రామదాసుకండ్రిగలో 57.50 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొదటి విడత 20 ఎకరాల్లో రూ.5.50 కోట్లతో పార్కులో రోడ్లు, విద్యుత్తు, నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కృష్ణపట్నం పోర్టుకు సమీపంలో గతంలో సేకరించిన 2600 ఎకరాల భూమి ఖాళీగా ఉందని, సీఎం దృష్టికి తీసుకెళ్లి ఈ భూములను కూడా పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వం లక్ష్యంగా కాగా.. జిల్లాలో ఇప్పటికే నాలుగు ప్రారంభమయ్యాయన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో త్వరలో అతి పెద్ద పరిశ్రమ బీపీసీఎల్ పెట్రోలియం రిఫైనరీ ఏర్పాటుకు భూమి పూజ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శివకుమార్, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు

పాలకులకు పట్టక.. పొగబెట్టక..

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ), దుత్తలూరు

● కోవూరు పంచాయతీలో ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురికావడంతో ఉపయోగించడం లేదు. ● విడవలూరు, పార్లపల్లె పంచాయతీల్లో నేటికి యంత్రాలు వినియోగించలేదు. ● దుత్తలూరు మండలంలో 17 పంచాయతీలుండగా 11కి గతంలో ఫాగింగ్ యంత్రాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇప్పటివరకు వాటిని వినియోగించక అట్టపెట్టెల్లోనే భద్రంగా ఉంచారు. ఒక్కోదానికి రూ.50 వేల వరకు వెచ్చించి కొనుగోలు చేశారు.

పల్లెల్లో దోమలతో వ్యాధులు

వినియోగంలో లేని ఫాగింగ్ యంత్రాలు

జిల్లాలో పంచాయతీలు	722
ఉన్న ఫాగింగ్ యంత్రాలు	600
మరమ్మతులకు గురైనవి	200

జిల్లాలో పారిశుద్ధ్యం లోపించి దోమల విజృంభిస్తున్నాయి. వీటి నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల కలెక్టర్ నుంచి డీపీవో వరకు స్పందించి ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, ఫాగింగ్ మిషన్లు వినియోగం పెంచాలని కోరారు. దాదాపు 60 శాతం పంచాయతీల్లో ఎక్కడా వినియోగంలోకి తీసుకురావడం లేదు. ఆత్మకూరు, ఉదయగిరి, ఎస్ఆర్‌పురం, కొండాపురం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు గ్రామీణ తదితర మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో తాత్కాలిక చర్యలతో చేతులు దులుపుకొన్నారు.

నెల్లూరుగ్రామీణ పరిధిలో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా నీటి గుంత

జాడ ఎక్కడ.. జిల్లావ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 90 శాతం పంచాయతీలలో ఫాగింగ్ మిషన్లు ఉన్నాయి. ఇళ్ల మధ్య, మురికి కాలువలు ఉన్నచోట సందుల్లో మిషన్‌ల ద్వారా పొగ పెడితే దోమల బారి నుంచి ప్రజలను కాపాడొచ్చు. పలు పంచాయతీల్లో మరమ్మతులకు గురైన వాటిని కూడా రిపేరు చేయించలేకున్నారు. ఒక యంత్రం మూడు గంటలపాటు పనిచేయాలంటే దాదాపు రూ.800 నుంచి రూ.1500 వరకు ఖర్చవుతుందని చెబుతున్నారు. ఖర్చుతో కూడుకున్న పని కావడంతో ఎవరూ వినియోగించడం లేదు. పారిశుద్ధ్యం లోపించినపుడు తూతూమంత్రంగా బ్లీచింగ్ చల్లి మిన్నకుండిపోతున్నారు.

దుత్తలూరు: బోడవారిపల్లి పంచాయతీలో అట్టపెట్టెలోనే ఉన్న ఫాగింగ్ యంత్రం

ప్రత్యేక డ్రైవ్ ప్రారంభిస్తున్నాం

శ్రీధర్‌రెడ్డి, డీపీవో.. ఫాగింగ్ యంత్రాలన్నీ వినియోగంలోకి తీసుకురమ్మని ప్రతి పంచాయతీని కోరాం. స్పందించని వారికి నోటీసులిచ్చేందుకు వెనుకాడం. వీటికోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభిస్తున్నాం. దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాం. స్థానికులు సమస్యలను మా దృష్టికి తీసుకురండి.

సైన్స్‌పై మక్కువతో రాణింపు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన నేషనల్ సైన్స్ డ్రామా పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన వరిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటారని.. సైన్స్‌పై మక్కువతో రాణించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శివారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సురేంద్రబాబు, సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో బాలాజీరావు

19,678 గృహ ప్రవేశాలు నేడు

● నియోజకవర్గం	● పూర్తయిన ఇళ్లు
ఆత్మకూరు	1490
కందుకూరు	1059
కావలి	4756
కోవూరు	2015
నెల్లూరునగరం	2963
నెల్లూరురూరల్	2602
సర్వేపల్లి	2357
ఉదయగిరి	1645
వెంకటగిరి	791

నెల్లూరు(కలెక్టరేట్) : సొంతింటి కలను నిజం చేసుకునేందుకు నిరుపేదలు అష్టకష్టాలు పడ్డారు. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పేదల కలను నెరవేర్చేందుకు అడుగులు వేసింది. జిల్లాలో 19,678 ఇళ్లు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలో గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాకు పీఎంఏవై పథకం ద్వారా 97,445 గృహాలు మంజూరయ్యాయి. వీటిలో 68,326 ఇళ్లు మొదలుపెట్టి రూ.887 కోట్లు ఖర్చు చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గొలగమూడి విద్యార్థినుల ఎంపిక

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలం గొలగమూడిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో 20 నుంచి జరగనున్న అండర్-17 రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థినులు దీక్ష, అశ్రిత వైష్ణవి, గీతా మాధురి, తేజస్వినిలు ఆడనున్నారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కామేశ్వరి, పీడీ షబిక తదితరులు అభినందించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ పార్శిల్ కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మంగళవారం మృతి చెందారు. మృతుడు సుమారు 40 నుంచి 45 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి పింక్ రంగు ఫుల్ హ్యాండ్స్ చొక్కా, సిమెంటు రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుని మొహం నల్లగా మారి ఉంది. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించి రైల్వే ఎస్సై హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండే ఆధారం.. తవ్వకాలకు ఒప్పుకోం

ఉదయగిరి, న్యూస్‌టుడే : కొండే మాకు జీవనాధారం... గతంలో అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకొనేందుకు ప్రయత్నిస్తే మా పూర్వీకులు ప్రాణాలను అడ్డుగా పెట్టి కాపాడారు.. అలాంటి దాంట్లో క్వార్ట్జ్(తెల్లరాయి) తవ్వకాలకు ఎలా ఒప్పుకుంటామని మండలంలోని బండగానిపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాల ప్రజలు స్పష్టం చేశారు. బండగానిపల్లి రెవెన్యూ పరిధిలోని లింగాలదొనకు వెళ్లే మార్గంలో సర్వే నంబరు 616/పి, 624/పిలోని 32.777 హెక్టార్ల ప్రభుత్వ భూమిలో ఇండోసోల్ సోలార్ కంపెనీకి క్వార్ట్జ్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈమేరకు మంగవారం ఆత్మకూరు ఆర్డీవో పావని, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్‌కుమార్ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈసందర్భంగా ప్రజలు మూకుమ్మడిగా దీన్ని వ్యతిరేకించారు. క్వార్ట్జ్ తవ్వకాలకు నిర్దేశించిన కొండకు పక్కనే ఉండే లింగాల చెరువుకు వర్షాల సమయంలో పుష్కలంగా నీరు చేరుతుందన్నారు. ఆ నీటితో పంటలు సాగు చేసి జీవనం సాగిస్తున్నామన్నారు. తవ్వకాలు చేస్తే వెలువడే డస్ట్‌తో పంటలు దెబ్బతిని నష్టపోతామన్నారు. పక్కనే అటవీ ప్రాంతంలోని వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. మైనింగ్ వద్దు.. కొండే ముద్దు అని నినాదాలు చేశారు. కాదని అనుమతిస్తే అడ్డుకుంటామన్నారు. ఉదయగిరి సీఐ వెంకట్రావు సర్కిల్ పరిధిలోని పోలీసుల సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు షాజియా, సర్పంచి లక్కు రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కాకు విజయమ్మ, రైతు సంఘం నాయకుడు వెంకటయ్య, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సభలో అభిప్రాయాలు తెలుపుతున్న రైతులు

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

సోమశిలకు 9,848 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో మంగళవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 9,848 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కు 71.990 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 327.205 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు పెన్నాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 560, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 282 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

సుస్థిరాభివృద్ధే లక్ష్యం

ఇనమడుగులో పరిశీలిస్తున్న డీఎల్‌పీవో పుట్టా రామయ్య

కోవూరు, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా ఇనమడుగులోని చెత్తసంపద కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్‌పై పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. గూడూరు డీఎల్‌డీవో వాణి, నెల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి పుట్టా రామయ్య చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలి, ఎరువుల తయారీ వివిధ అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఒక్కో మండలం నుంచి ఒక పంచాయతీ కార్యదర్శి, కోవూరు ఎంపీడీవో శ్రీహరి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, శిక్షణ మేనేజర్ శివకుమార్, సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి

అమ్మవారిపాలెంలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంగం, పొదలకూరు, న్యూస్‌టుడే: తరుణవాయిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిది, తొమ్మిది, పదోతరగతికి చెందిన విద్యార్థులు అయిదుగురు జిల్లా స్థాయి కౌశల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న పోటీల్లో ప్రవీణ్, గిరీష్, లాస్య, పల్లవి, సమీర ఎంపికవడంపై వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ● కౌశల్ జిల్లా స్థాయి ప్రతిభా అన్వేషణ పోటీలకు పొదలకూరు మండలం అమ్మవారిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉత్తమ ప్రతిభ చూపిన అనూష, వెంకట నందిని, వెంకట చరిత్, జి.నవదీప్‌లను ఉపాధ్యాయులు అభినందించారు.

ఏడాదిలో ముగ్గురు కార్యదర్శులపై వేటు..!

పొదలకూరు మేజరు పంచాయతీ పరిధిలో తరచూ వివాదాలు

న్యూస్‌టుడే, పొదలకూరు

విధుల్లో అలసత్వం.. నిబంధనలు పాటించకపోవడం.. రాజకీయ ఆధిపత్యం..! ఇలా మేజర్ పంచాయతీ పరిధిలో తరచూ అధికారులు ఏదో ఒక వివాదంలో చిక్కుకొని సస్పెన్షన్‌కు గురవుతున్నారు. ఏడాది వ్యవధిలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శుల పనితీరు సరిగా లేక ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. యాభై వేలకు పైగా జనాభా ఉన్న పొదలకూరు మేజరు పంచాయతీలో లింగంపల్లి, చిట్టేపల్లి మజరా గ్రామాలు అంతర్భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం రూ.కోటికి పైగా ఆదాయం సమకూరుతోంది.

భూముల వ్యవహారంలో..

అనధికార లేఅవుట్లలో ఇష్టానుసారంగా గృహాలు నిర్మించుకునేందుకు అనుమతులిచ్చి ఒకరు. భూమి వ్యవహారం న్యాయస్థాన పరిధిలో ఉండగా సకాలంలో కోర్టుకు పత్రాలు అందించక కలెక్టర్ ఆగ్రహానికి గురై మరొకరిపై చర్యలు తీసుకున్నారు. తాజాగా అసెస్‌మెంట్ నంబర్లకు ఫోన్ నంబర్లు సరిగా అనుసంధానం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన యశ్వంత్ సింగ్‌పై పంచాయతీరాజ్ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో సస్పెన్షన్‌కు గురయ్యారు.

ఆదాయానికి గండి..

పొదలకూరు పరిధిలో సుమారు 317 ఎకరాల్లో 65 లేఅవుట్లు వేశారు. పది లోపు మాత్రమే అనుమతులున్నాయి. గత వైకాపా పాలనలో నిబంధనలు బేఖాతరు చేస్తూ స్థిరాస్తి వెంచర్లు వేసి పంచాయతీకి అప్పగించాల్సిన పది శాతం స్థలాలను కూడా విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారించి పంచాయతీ పాలకవర్గంతో పాటు కార్యదర్శుల ప్రమేయం ఉందని తేలడంతో పలువురికి తాఖీదులిచ్చారు. విజిలెన్సు అధికారులు తనిఖీలు చేసి రూ.7 కోట్ల వరకు పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి పడిందని ఆరేళ్ల క్రితమే నివేదిక ఇచ్చారు. ఇప్పటి వరకు అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు.

● గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పట్టణం నలువైపులా విస్తరిస్తోంది. భవన నిర్మాణాలకు అనుమతి లేకుండా అంతస్తులు నిర్మిస్తున్నారు. వివిధ రూపాల్లో పంచాయతీకి రావాల్సిన వాటిపై దృష్టికి రెట్టింపు ఆదాయం వచ్చే అవకాశమున్నా అధికారులు దృష్టి సారించడం లేదు.

● వంద కోట్ల రూపాయల విలువైన పంచాయతీ బస్టాండు ఆక్రమణలకు గురైంది. మూడెకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రాంగణమంతా ఆక్రమించడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. రెండు బస్సులు వెళ్లాలంటే ట్రాఫిక్ స్తంభిస్తోంది. అధికారులు స్వాధీనం చేసుకొని దుకాణాలు నిర్మించి అద్దెకిస్తే నెలకు రూ.10 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశమున్నా పట్టించుకోవడం లేదు. నామ మాత్రంగా ఫిజు రూపంలో అద్దెవసూలు చేసి మమ అనిపిస్తున్నారు.

● ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ. . ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే కార్యదర్శిని నియమిస్తామన్నారు.

వసతిగృహంలో మెనూ పరిశీలన

చేజర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులంతా రాత్రి సమయాల్లో వసతి గృహాల్లోనే ఉండాలని సహాయ సంక్షేమాధికారిణి సుధారాణి అన్నారు. చేజర్ల ఎస్సీ వసతి గృహంలో మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మెనూ సౌకర్యాలను పరిశీలించారు. ట్యూటర్ల ఏర్పాటు, వసతిగృహంలో సంరక్షణ అంశాలపై వార్డెన్ సుధాకరయ్యతో చర్చించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : మర్రిపాడులో పారిశుద్ధ్య చర్యలు చేపట్టక పోవడంతో రోడ్డుపై వ్యర్థాలు పేరుకుని దుర్గంధం వెదజల్లుతున్నాయి.– **ఖాదర్,**
సమాధానం: పనులు చేయించేలా పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తాం.– **నాగేశ్వరప్రసాద్, ఎంపీడీవో**

? సంగం - కలిగిరి రహదారి నుంచి తలుపూరుపాడుకి వెళ్లే రోడ్డు ముళ్లచెట్లతో రాకపోకలకు ప్రమాదకరంగా ఉంది. – **శ్రీనివాసులు**
✓ వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – **మల్లికార్జున, పంచాయతీరాజ్ ఏఈ**

? అనంతసాగరం మండలం కమ్మవారిపల్లి ప్రధాన రహదారిపై పేడ దిబ్బలు నిల్వ ఉండటంతో వర్షాల సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – **వెంకటేశ్వర్లు**
✓ దిబ్బలను దూర ప్రాంతాలకు తరలిస్తాం. – **పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి**

? సైదాపురం మర్లపూడి ఎన్టీఆర్ కాలనీలో తాగునీటి పథకం శుభ్రం చేయాలి. – **స్థానికులు**
✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో, సైదాపురం**

? విడవలూరు కామాక్షినగర్, ఇందిరమ్మ కాలనీల్లో దోమల బెడద అధికంగా ఉంది.– **స్థానికులు**
✓ ఫాగింగ్ చేయిస్తాం.– **జగదీశ్, పంచాయతీ కార్యదర్శి**

? మనుబోలులో వీధికుక్కలు వాహనదారులను వెంబడించడంతో భయాందోళనకు గురవుతున్నారు. – **హరికృష్ణ, స్థానికుడు**
✓ కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం. – **గరుడయ్య, పంచాయతీ కార్యదర్శి**

? బుచ్చిలోని 19వ వార్డు రెండో వీధిలో వీధి దీపం వెలగడం లేదు. – **రామచంద్ర**
✓ సమస్య పరిశీలించి వీధి దీపం వేయిస్తాం. – **బాలకృష్ణ, పురపాలక కమిషనర్**

? కొడవలూరు మండలం నాయుడుపాళెంలో దోమలు ఎక్కువగా ఉన్నాయి. – **శీనయ్య**
✓ దోమల నివారణ చర్యలు చేపడతాం. – **వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో**

? మనుబోలు మండలంలోని వెంకన్నపాలెం వద్ద ర.భ రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. – **శ్రీనివాసులు**
✓ పరిశీలించి మరమ్మతుల చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. – **మనోహర్‌వర్మ, ర.భ ఏఈ**

? మర్రిపాడు మండలం తిక్కవరంలో కొన్ని రోజులుగా ఓవర్‌హెడ్ ట్యాంకును శుభ్రం చేయడం లేదు. – **వెంకటేష్, స్థానికుడు**
✓ శుభ్రం చేసేలా పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తాం. – **కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ**

? పొదలకూరు పట్టణ పరిధిలోని కాకాణి నగర్‌లోని కొన్ని వీధుల్లో దీపాలు వెలగక అంధకారం నెలకొంది.– **రత్నయ్య, స్థానికుడు**
✓ అన్ని చోట్ల వీధిదీపాలు వెలిగిస్తాం. – **నరసింహారావు, ఎంపీడీవో**

? కోవూరులోని శీలంశెట్టి వారి వీధిలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది – **స్థానికులు**
✓ శుభ్రం చేయిస్తాం. –**శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ**

? విడవలూరులోని మసీదు కూడలిలో చెత్త పేరుకుపోతోంది – **స్థానికులు**
✓ పరిశీలించి చెత్తతొలగించి, బ్లీచింగ్ చల్లిస్తాం. – **జగదీశ్, పంచాయతీ కార్యదర్శి**

విద్యా వ్యవస్థకు మౌలానా సేవలు చిరస్మరణీయం

వీఎస్‌యూలో నివాళులర్పిస్తున్న ఆచార్యులు

సంగం, వెంకటాచలం, మనుబోలు, ముత్తుకూరు, విడవలూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధులు, విద్యావేత్త, దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని రిజిస్ట్రార్ సునీత కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా మంగళవారం వీఎస్‌యూలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో విద్యావ్యవస్థకు ఆయన బలమైన పునాదులు వేశారని కొనియాడారు. సంగం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్ ఆధ్వర్యంలో, మనుబోలు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో జలజాక్షి పూలమాల వేసి నివాళులర్పించారు. విడవలూరు మండలం వావిళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చెంచురామయ్య ఆధ్వర్యంలో ముత్తుకూరులో అధికారులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవల గురించి వివరించారు.

వావిళ్ల జడ్పీ హైస్కూల్‌లో

కొనసాగుతున్న విచారణ

సైదాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రామసాగరంలో 2016-17లో మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవినీతి జరిగిందనే ఫిర్యాదు మేరకు అధికారుల బృందం మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టారు. అప్పట్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టకుండానే నిధులు పక్కదారి పడ్డాయనే ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను విచారిస్తున్నట్లు విచారణాధికారి రామకృష్ణ తెలిపారు.

మినీ గోకులం.. బిల్లులకు ఎంతకాలం..?

న్యూస్‌టుడే, మర్రిపాడు

ప్రభుత్వ హామీతో రూ.లక్షలు ఖర్చు చేసి మినీ గోకులాలు నిర్మించుకున్న పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. 90 శాతం రాయితీ వస్తుందనే నమ్మకంతో పాడి రైతులు పెద్దఎత్తున ముందుకొచ్చారు. వడ్డీకి అప్పులు తెచ్చి నిర్మించారు. రెండు పశువుల యూనిట్ విలువ రూ.1.15 లక్షలు, నాలుగైతే రూ.1.80, ఆరైతే రూ.2.30 లక్షలు మంజూరు చేయగా. . ఇందులో పది శాతం మొత్తాన్ని రైతులు వెచ్చించాల్సి ఉంది. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. గతేడాది డిసెంబరు వరకు బిల్లులు చెల్లించగా, అనంతరం పూర్తిగా ఆగిపోయాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 330 మినీ గోకులాలు మంజూరు కాగా 310 వరకు పూర్తయ్యాయి. మిగిలిన 20 వివిధ దశల్లో ఉన్నాయి. రూ.1.20 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉంది. ఇంకుడు గుంతలు, నీటి తొట్టెలు, సీసీ రోడ్లు వంటి ఇతర పనులకు రూ.5 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది.

పాడి రైతుల నివేదన..

పశుపోషకులు షెడ్లను నిర్మించుకున్నా బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. తొలి విడతలో కొంత మంది ఖాతాల్లో నిధులు వారం వారం జమచేశారు. ఇటీవల కొంత మొత్తం విడుదల చేశారు. మిగిలినవి ఆగిపోయాయి. లబ్ధిదారులంతా పేదలే కావడంతో వారి పాలిట శాపంగా మారింది. ప్రభుత్వం తమకు అప్పగించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ఉపాధిహామీ, పశుసంవర్ధక శాఖ అధికారులు నిర్మాణాలు పూర్తి చేయించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను ప్రభుత్వానికి నివేదించాలని పాడి రైతులు కోరుతున్నారు.

● మర్రిపాడు ఏపీవో వెంకటనారాయణ మాట్లాడుతూ.. గోకులం షెడ్ల నిర్మాణాల బిల్లులు మంజూరుకావాల్సి ఉందన్నారు. వివరాలన్నీ అప్‌లోడ్ చేశామని, త్వరలోనే నగదు జమవుతాయని, రైతులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

విష పురుగులతో భయాందోళన

మర్రిపాడు మండలంలోని కదిరినేనిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. అక్కడే అంగన్‌వాడీ కేంద్రం ఉంది. విషపురుగుల సంచారంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. చిన్నారులు, విద్యార్థులు బయట ఆడుకునే సమయంలో ఏదైనా ప్రమాదం జరగొచ్చని, అధికారులు స్పందించి ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు

తరలిస్తున్నా.. పట్టించుకోరా..!

కోవూరు చేపల మార్కెట్ సమీపంలో పీటర్ కాలువ వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. తవ్విన మట్టిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పట్టణ పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పచ్చిపాల రామనాథమ్మ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వర్షం పడితే ప్రాంగణాల్లో వర్షమొస్తే చెరువులను తలపిస్తున్నాయి. అక్కడ మట్టి వేసి చదును చేస్తే బాగుంటుందని. . అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

మూడేళ్లుగా పునాదుల్లోనే

పొదలకూరు పట్టణ పరిధిలో గత వైకాపా పాలనలో హడావుడిగా రైతు సేవా కేంద్రం పనులు ప్రారంభించి వదిలేశారు. పునాదుల దశ దాటలేదు. ఒకటో సచివాలయ సమీపంలో నిర్మించే ఈ కేంద్రం వద్ద కమ్ములు తుప్పుపట్టి ముళ్లచెట్లు పెరిగి విషపురుగులు సంచరిస్తున్నాయని రాత్రివేళల్లో తిరగాలంటే భయాందోళనకు గురవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. వెంటనే భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే. పొదలకూరు

వ్యాధులకు నిలయం

పట్టణంలోని వీధుల్లో సేకరించిన చెత్తను పొదలకూరు- మనుబోలు మార్గంలోని పొట్టేళ్ల వాగు వెంట రోడ్డుపై వేయడంతో అవి గుట్టలుగా పేరుకుపోయాయి. పశువులు, పందులు సంచరిస్తూ వాహనదారులకు అడ్డు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి నిల్వ ఉన్న వ్యర్థాలను అక్కడి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కనిపించక.. గుర్తించక..!

పొదలకూరు మండల పరిధిలోని పార్లపల్లి ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వేగ నిరోధకం కనిపించడం లేదు. వాహనదారులు దగ్గరకు వచ్చాక బ్రేకు వేయడంతో అదుపుతప్పి పడిపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పోలీసులు స్పందించి వద్ద తెల్ల గీతలు వేసి దూరం నుంచి కనిపించేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ముంబయి రోడ్డుపై బుచ్చి మండలం నాగమాంబాపురం క్రాస్‌రోడ్డు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో ద్విచక్ర వాహనంలోని రేబాలకు చెందిన యువకుడికి కాలు విరగ్గా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మరో ద్విచక్రవాహనంలోని ఇద్దరికి గాయాలవడంతో పోలీసులు కేసు నమోదు చేసి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో లైన్‌మెన్‌కు..

ఆత్మకూరు, న్యూస్‌టుడే: అనంతసాగరం మండలం సంజీవనగరానికి చెందిన లైన్‌మెన్ విజయ్ విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరుపాళెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదం సంభవించింది. ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తీసుకెళ్లగా.. పరిస్థితి విషమంగా ఉండటంతో నెల్లూరుకు తరలించారు.

ప్రమాదంలో వృద్ధురాలికి..

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండలం కనుపూరుపల్లిలో వాహనం తగిలి లక్ష్మమ్మ అనే వృద్ధురాలికి కాలువిరిగి తీవ్రగాయాలయ్యాయి. ఇల్లు శుభ్రం చేసి చెత్తను తీసుకొని వెళుతుండగా ట్యాంకు వెనక్కు వెళుతూ ఆమెను తగిలింది. బాధితురాలిని వైద్యశాలకు తరలించారు. కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ జిలాని తెలిపారు.

చిట్టడివిలో నివాసమెలా..

న్యూస్‌టుడే, విడవలూరు

చెర్లోపాలెంలో లేఅవుట్ దుస్థితి

కోవూరు నియోజకవర్గంలో గత వైకాపా పాలనలో వేసిన లేఅవుట్లు శివారు ప్రాంతాల్లో వేశారు.. లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించకపోవడంతో నిర్మాణాలకు ముందుకు రాలేదు.. బుచ్చి, కొడవలూరు, ఇందుకూరుపేట, విడవలూరు మండలాల పరిధిలోని కాలనీలు చిట్టడివిని తలపిస్తున్నాయి.

● గత ప్రభుత్వంలో కోవూరు మండలంలో 20 లేఅవుట్లు వేశారు. చెర్లోపాలెం పంచాయతీలో ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసి గృహాలు లేని 22 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి సెంటు భూమి మంజూరు చేశారు. ఒకరు మాత్రమే ఇల్లు నిర్మించుకున్నారు. మరో లబ్ధిదారుడు పునాది వరకు నిర్మించి మిగిలిన పని చేయలేక వదిలేశారు. మిగిలిన వారు కట్టుకునే స్థోమత లేక మిన్నకుండిపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు పోయే వసతి లేక మురికి వాడలను తలపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. లేఅవుట్‌లో గడ్డి, పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. అధికారులు స్పందించి లేఅవుట్‌లో మురుగు కాలువలు నిర్మించి, గ్రావెల్‌తో చదును చేసి బాగు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

● విడవలూరు మండలంలో 11 లేఅవుట్లు వేశారు. ఎన్నికలకు ముందు హడావుడిగా కొన్నిచోట్ల బేస్ మట్టాలు వేసి, ఒక్క ఇల్లు నిర్మించకుండా వదిలేశారు. ముళ్ల చెట్లు పెరిగి అధ్వానంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం ఇల్లు కట్టుకోని లబ్ధిదారులను గుర్తించి, నిర్మించుకునేలా మరో అవకాశం కల్పించింది.

దెబ్బతిన్న అరటి తోట పరిశీలన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక పరిధిలోని వెంకట్రావుపల్లి అన్నదాతలు సాగుచేసిన అరటితోట ఉద్యాన అధికారి షాహిల్ పరిశీలించారు. మొంథా తుపాను వర్షాలకు తోట దెబ్బతింది. నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని రైతు సంఘం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడంతో వింజమూరు ఉద్యానాధికారి పరిశీలనకు వచ్చారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నారు.

పశుసంవర్ధక శాఖ ఏడీ బదిలీ

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట ఏడీగా పనిచేస్తున్న మురళీ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఇతడిని ఒంగోలు పశుగ్రామీణాభివృద్ధి సంస్థ డీడీగా నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిబ్బంది, పలువురు రైతులు అభినందనలు తెలియజేశారు.

నారు తయారీపై అవగాహన

సైదాపురం, న్యూస్‌టుడే: ప్రస్తుత సీజన్‌లో నారు సిద్ధం చేసుకునే రైతులు విత్తనాల ఎంపికతోపాటు విత్తనశుద్ధి చేసి నారుమళ్లను తయారు చేసుకోవాలని ఏవో హైమావతి సూచించారు. మండలంలోని తురిమెర్ల, దేవరవేమూరు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు.

వాహనాలు, అద్దె గదుల్లో ముమ్మర తనిఖీ

తనిఖీ చేస్తున్న సీఐ వేమారెడ్డి

ఆత్మకూరు, ఏఎస్‌పేట, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక పరిధిలోని ముంబయి రహదారిపై వాహనాలను ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో ఆత్మకూరులోని లాడ్జీలను తనిఖీ చేశారు. ఏఎస్‌పేటలోని అద్దె గదులు, లాడ్జీలను సంగం సీఐ వేమారెడ్డి, పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పలువురి ఆధార్ కార్డులు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే సమాచారమివ్వాలని పేర్కొన్నారు. నిర్వాహకులు నిఘానేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

పాసుపుస్తకాలు పంపిణీ చేసేదెన్నడో..?

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, కోవూరు

రెవెన్యూ దస్త్రాల్లో నమోదైన పంట భూముల వివరాలతో రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాలు ఎప్పుడిస్తారో తెలియక అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు.. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో నూతన పాసుపుస్తకాలు వచ్చి నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ పంపిణీకి నోచుకోలేదు.. పంట, బంగారు వస్తువులపై రుణాలు పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రీసర్వేలో అభ్యంతరాలు...

గత వైకాపా ప్రభుత్వం భూసమస్యలు పరిష్కరిస్తామని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రావని రీసర్వే ప్రారంభించింది. రైతులకు అందించే పాసుపుస్తకాలపై రాజముద్రకు బదులు అప్పటి సీఎం జగన్ చిత్రం ముద్రించారు. దీనిపై రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇదిలా ఉంటే పలు చోట్ల ఒకరి పొలం మరొకరి పేరుతో అడంగల్‌లో



నమోదు కావడం, భూముల కొలతల్లో భారీగా తేడాలు రావడంతో రైతులు తమకు జరిగిన అన్యాయంపై ఎవరికి విన్నవించుకోవాలో తెలియక కార్యాలయాల చుట్టూ తిరిగారు. 2024 ఎన్నికల సందర్భంగా రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీఇచ్చింది. అనంతరం అధికారం చేపట్టిన తరువాత గ్రామాల్లోని వెబ్ ల్యాండ్ ఆధారంగా కొత్త పాసుపుస్తకాలు అందజేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ● కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, మనుబోలు, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, పొదలకూరు మండలాలకు సంబంధించిన 70 వేలకు పైగా పాసుపుస్తకాలు రెవెన్యూ కార్యాలయాలకు వచ్చాయి. పొదలకూరు మండల పరిధిలో 14 వేలకుపైగా ఇప్పటి వరకు పంపిణీ చేయకపోడంతో రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు.

● డీటీ సురేఖ మాట్లాడుతూ... ప్రస్తుతం పలు గ్రామాల్లో రీసర్వే జరుగుతున్న కారణంగా పంపిణీ ఆలస్యమైందని త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు.

చిన్నారుల పోషకాహారంపై దృష్టిపెట్టండి

తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, న్యూస్‌టుడే: చిన్నారులకు పోషకాహారం పంపిణీపై జాగ్రత్తగా వ్యవహరించాలని సీడీపీవో లక్ష్మీదేవి సూచించారు. మండలంలోని పేడూరు సెక్టార్ నరుకూరులో మూడు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. పిల్లల హాజరు, పౌష్టికాహారం పంపిణీ వివరాలపై ఆరా తీశారు. ముత్తుకూరులో స్థానిక అధికారులు పిల్లల బరువులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులతో మాట్లాడి దస్త్రాలను తనిఖీ చేశారు.

పెరటి తోట.. ఆరోగ్య బాట

న్యూస్‌టుడే, మనుబోలు

రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలతో రోజు వారి పనులు చేసుకొని జీవించే వారికి భారంగా మారింది... కొందరు వనితలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఇంటి అవసరాలకు కూరగాయలు సాగు చేస్తూ.. ఆదాయాన్ని ఆర్జిస్తూ ఆర్థికంగా వెసులుబాటు సాధిస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

కూరగాయలు సాగు చేస్తున్న ఎస్తేరమ్మ

● మనుబోలు మండలం మడమనూరు పంచాయతీ పరిధిలోని పర్లపాడులో ప్రజలంతా వ్యవసాయాధారంగానే జీవనం సాగిస్తున్నారు. వెలుగు ఆధ్వర్యంలో ఇళ్ల వద్ద పెరటి తోటల పెంపకంపై ఆసక్తి చూపగా.. వారికి గుర్తింపు తెస్తోంది. గ్రామైక్య సంఘాల పరిధిలో ఉన్న పలు కుటుంబాలు బెండ, వంకాయ సాగు చేపట్టారు. కొన్ని నెలల క్రితం రాయితీపై విత్తన ప్యాకెట్లను అందించారు. ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యురాలిగా ఉన్న ఎస్తేరమ్మ తన ఇంటి వద్ద ఖాళీ స్థలంలో ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా కూరగాయలు సాగు చేస్తున్నారు. దిగుబడులు బాగుండడంతో ఇంటి అవసరాలు పోను మిగిలింది విక్రయించి ఆదాయ మార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల కలెక్టరు అవార్డు ప్రకటించడంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

● ఏపీఎం వనజాక్షి మాట్లాడుతూ.. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేస్తున్నామని, స్వచ్ఛ గ్రామంలో భాగంగా కిచెన్ గార్డెన్ విభాగంలోనూ అవార్డు ఇస్తారని తెలిసి జిల్లా అధికారుల ప్రతిపాదనతో రాష్ట్ర బృందం పర్లపాడును పరిశీలించి ఎంపిక చేశారన్నారు. మిగతా వారు గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన **కొల్లపాటి శ్రీనివాసులు,** తండ్రి **గోవిందు, డోరు.నెం.1/304,** ఎలైట్ స్కూల్ దగ్గర, క్లబ్ రోడ్డు, చిన్నపడుగుపాడు, కోవూరు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనువారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ పడుగుపాడు గ్రామంలోని సర్వే నెం. 3/5రులోని అనగా 1వ వార్డు రైల్వే ఫీడర్సు రోడ్డు (రెసిడెన్షియల్ ఏరియా)లో **డోరు.నెం.1/263రు** సమీపమున ఖాళీస్థలము విస్తీర్ణం **24 1/2** అంకణములు లేక **196** చ.గ.స్థలమును **వేగూరు రాజేంద్రరెడ్డి** తండ్రి **జానకీరామిరెడ్డి** అనువారు వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం **తేదీ: 24-09-2012 డాక్యుమెంటు నెం. 1681/2012** మరియు దీనికి సరియగు రిజిష్టర్డు సవరణ పత్రం **తేదీ: 11-02-2013 డాక్యుమెంటు నెం. 213/2013** ద్వారా కొనుగోలు చేసినారు. సదరు డాక్యుమెంట్స్‌కి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు అనగా రిజిష్టర్డు విక్రయపత్రమునకు ఒప్పుదల పత్రం **తేది 16-06-2007 డాక్యుమెంటు నెం.1521/2007** (SRO, Kovur) ను జెరాక్స్ తీసుకొను నిమిత్తం నా క్లయింట్ **తే 02-11-2025**దిన తన నివాసం నుండి కోవూరు కోర్టు సెంటర్‌లో ఉన్న జెరాక్స్ షాపునకు పోవుచుండగా మార్గమధ్యములో పోయినది. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ **నెం. 1521/2007** ఎవ్వరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్‌ను ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. అవి నా క్లయింట్‌ను బద్ధగించవు.

టి.శ్రీనివాసరావు, B.Com., B.L., అడ్వకేట్, డో.నెం.23/1039, మిద్దెపైన, అరవిందనగర్, నెల్లూరు-3, Cell:90004 51253

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

ఆలయంలో ప్రాకారోత్సవం

మూలస్థానేశ్వరుడికి ప్రాకారోత్సవం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని నెల్లూరు మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రాకారోత్సవం వేడుకగా జరిగింది. ముందుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం ఆకాశదీపం వెలిగించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఊరేగించారు. భక్తులు మూలస్థానేశ్వరుని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి, గిరిష్‌రెడ్డి పాల్గొన్నారు.

వేడుకగా కాత్యాయని వ్రతం

నెల్లూరు(జడ్పీ): నెల్లూరులోని దర్గామిట్ట రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం కాత్యాయని వ్రతాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక సామూహిక పూజలు చేపట్టారు. వ్రత నిర్వహణతో మహిళలు సౌభాగ్యం, ఆరోగ్యంగా ఉంటారని అర్చకులు వివరించారు. కార్యక్రమానికి ఆలయ ఈవో కోవూరు జనార్దనరెడ్డి ఏర్పాట్లు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని ఏకే నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నిప్పో ఫీడర్‌లో చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు రిక్షా లేఅవుట్, కరెంటు ఆఫీసు సెంటర్, వేదాయపాళెం తదితర ప్రాంతాల్లో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

ఆర్థిక భరోసా.. కార్మికుల దిలాస

2750 మందికి ప్రయోజనం

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నగర, పురపాలకసంస్థల్లో పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ (ఆప్కాస్) పరిధిలో ఉన్న వారికి ప్రయోజనం చేకూర్చే కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న వారికి మరింత మేలు జరిగేలా యాక్సిస్ బ్యాంకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు పురపాలకశాఖ ఒప్పందం (ఎంఓయూ) చేసుకోవడంతో జీతభత్యాలు తీసుకునే విధానంలో వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాలను యాక్సిస్ బ్యాంకు పరిధిలోకి తీసుకొచ్చే ప్రణాళిక దాదాపు పూర్తి కావస్తోంది. ఈ నిర్ణయంతో జిల్లాలో 2750 మంది కార్మికులు బ్యాంకు పరిధిలోకి రానున్నారు. ఇప్పటికే 2,150 మంది ఖాతాలను యాక్సిస్ బ్యాంకులోకి మార్పు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. కొందరికి సాంకేతిక లోపాలు, వేలిముద్రలు సరి చూసే క్రమంలో ఈ ప్రక్రియ జాప్యమైంది.

పారిశుద్ధ్య పనుల్లో కార్మికులు

ఉద్యోగులకు సొంతంగా

పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులు సహజ మరణానికి గురైతే పురపాలక రూ.5 లక్షలు బీమా లభిస్తుంది. ఇప్పుడు మరో రూ.5 లక్షలు అందనుంది. ఉద్యోగులు చనిపోయినపుడు వారి సంతానం చదువుతుంటే ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున అందిస్తారు. ఇద్దరు ఉంటే రూ.8లక్షలు సమకూరుస్తారు. ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.20లక్షల పరిహారం అందనుంది. విమాన ప్రమాదంలో చనిపోతే రూ.కోటి ఇస్తారు. రూ.4లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం

కొత్త ఖాతాల ద్వారా చేకూరే లబ్ధి, ఇతర అంశాలపై కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నాం. జీతాలు యాక్సిస్ బ్యాంకు ద్వారా జమ కానున్నాయి. ప్రతి నెలా మూడో తేదీలోగా జీతాలు చెల్లిస్తున్నాం. చేసి, వారికి కలిగే ప్రయోజనాలను వర్తింపజేస్తాం.

– వైవో నందన్, కమిషనర్

పశువైద్యాధికారుల బదిలీ

ఈనాడు, నెల్లూరు: జిల్లాలో పలువురు పశు వైద్యాధికారులకు ఉద్యోగోన్నతులు కల్పించి ప్రభుత్వం బదిలీ చేసింది. దుత్తలూరులో ఉన్న డాక్టరు జి.ప్రసన్న అంజనేయరెడ్డిని చిత్తూరు, మర్రిపాడులో పనిచేస్తున్న డాక్టరు జయచంద్ర ఒంగోలు, రాపూరు డాక్టరు అనిల్‌కుమార్‌ను తిరుపతికి మార్చారు. వీరు ముగ్గురు డిప్యూటీ డైరెక్టర్ హోదాలో నియమితులయ్యారు. ఇందుకూరుపేట డాక్టరు బి.మురళీకృష్ణను ఒంగోలు డీఎల్‌డీవోగా బదిలీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: మూలాపేట రామయ్యబడి- బట్వాడిపాలెం మధ్య రోడ్డుపై కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా చేరి దాడులు చేస్తున్నాయి. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – సునీత

సమాధానం: కుక్కలను పట్టేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదనమోహన్, నగరపాలకసంస్థ, వెటర్నరీ అధికారి

? నెల్లూరులోని ఎన్టీఆర్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – అఖిల, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, నగరపాలకసంస్థ, ఆరోగ్యాధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

అండర్ బ్రిడ్జిల నిర్మాణంపై సమీక్ష

నెల్లూరు(టౌన్): కొండాయపాలెం, వేదాయపాలెం రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జిల నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో కమిషనర్ నందన్, ఆర్డీవో అనూషతో కలిసి మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్తు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

గాండ్ల, తెలికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: గాండ్ల, తెలికుల కులస్థులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గ్రోసు సుబ్బారావు కోరారు. 15 లక్షలకు పైబడి జనాభా ఉన్నారని తెలిపారు. యాంత్రీకరణ, వాణిజ్య విధానాల వల్ల కులవృత్తి దెబ్బతినడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని చెప్పారు. 2019లో ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ.. జడ్పీ సీఈవో, ఉద్యోగులు

ఆజాద్ సేవలు ఎనలేనివి: ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం జరిగింది. ఎస్పీ అజిత వేజెండ్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి మౌలానా చేసిన సేవలను కొనియాడారు.

● నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని జిల్లా తెదేపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెదేపా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్, ఖలీల్, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

● నెల్లూరు(జడ్పీ): జడ్పీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి సీఈవో శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి.

● నెల్లూరు (విద్య) : ఆవాజ్ సంఘ కార్యాలయంలో జయంతిని నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బీపీ నరసింహ, జిల్లా కార్యదర్శి వి.రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● నెల్లూరు (ఏసీనగర్): నగరంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యామల మధు, రైతుసంఘం జిల్లాఅధ్యక్షుడు షానవాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జియా, మౌలానా, అజీజ్, వెల్ఫేర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిలానీ పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించండి: కమిషనర్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, పరిష్కరించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. మంగళవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిపాలన కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలో రెవెన్యూ వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా నిర్మించిన ఆస్తులు, అదనపు అంతస్తులు, అపార్టుమెంట్లకు వెంటనే పన్నులు విధించాలని ఆదేశించారు. డిసెంబరు నెలలో జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో రూ.25వేలకు పైబడి బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

ఆర్‌అండ్‌బీ ఉద్యోగుల నిరసన

నెల్లూరు(జడ్పీ) : జిల్లా ర.భ.ఎస్‌ఈ కార్యాలయం వద్ద ఆ శాఖ ఉద్యోగులు మంగళవారం 9వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. భోజన విరామ సమయంలో తమ కోరికల సాధన కోసం కార్యక్రమాన్ని చేపట్టారు. జేఏసీ నాయకులు శరత్‌బాబు కార్యక్రమం ప్రారంభించగా, జిరిగేషన్ ఉద్యోగ సంఘాల నాయకులు పి.చిన్నయ్య, చాంద్ బాషా, ఎస్.కె.ఖాదర్ బాషా పాల్గొని మద్దతు ప్రకటించారు.

సీనియర్ న్యాయవాది మృతికి సంతాపం

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే : నెల్లూరు బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది పీఈ విజయం మంగళవారం మృతిచెందారు. నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అయ్యప్పరెడ్డి, ఎన్.నాగరాజు, బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు కుడుములు రవికుమార్, వెంకయ్య, రామకృష్ణప్రసాద్ పలువురు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లులర్పించారు.

దిల్లీ బాంబు పేలుళ్ల మృతులకు నివాళి

దిల్లీలో బాంబు పేలుళ్ల ఘటనలో మృతి చెందిన వారికి భాజపా ఆధ్వర్యంలో మంగళవారం మూలాపేట అలంకార్ కూడలిలో నివాళులు అర్పించారు. పాకిస్థాన్ ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మిడతల రమేష్, పార్టీ సీనియర్ నాయకురాలు రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(బృందావనం)

కాలువలు లేక కష్టాలు

నగరంలోని వైఎస్సార్‌నగర్ ఏర్పడి 20 ఏళ్లు పూర్తయినా ఇంకా అభివృద్ధికి నోచుకోలేదు. కాలువలు లేకపోవడంతో స్థానికులు మురుగునీటిని ఇళ్ల ముందు గుంతలు తవ్వి వదులుతున్నారు. వర్షపునీరు వెళ్లేందుకు అధికారులు పొక్లెయిన్‌లతో ఇళ్ల ముందు పెద్ద కాలువలు తీశారు. వాటిలో నీరు నిలిచి ప్రమాదకరంగా మారాయి. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

అక్రమ నిర్మాణాల తొలగింపు

నగరంలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఇరుగాళమ్మ దేవస్థానం సమీపంలో పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు అతిక్రమించి నిర్మిస్తున్న భవనంలోని రెండో అంతస్తును తొలగించారు. 45వ డివిజన్ నక్కలోళ్ల సెంటరులో అనుమతులు ఉల్లంఘించిన నిర్మిస్తున్న రెండో అంతస్తు సెంట్రింగ్‌ను, 31వ డివిజన్ ప్రాంతంలో రోడ్డు ఆక్రమణలను తొలగించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

కుంగిన రహదారితో అవస్థలు

నెల్లూరు నగరం నవాబుపేట రామచంద్రాపురం షాదీమంజిల్ వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. ప్రధాన రహదారి మలుపు వద్ద రోడ్డు కుంగి గుంతలుగా మారడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా రోడ్డు పరిస్థితి ఇలాగే ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నిర్వహణ లేక నిరుపయోగం

చింతారెడ్డిపాలెంలో రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పార్కు వృథాగా మారింది. గ్రామంలోని యువకులు, చిన్నారుల కోసం ఏర్పాటు చేయగా.. నిర్వహణ లేక క్రీడా పరికరాలు చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. బాస్కెట్ బాల్ కోర్టులో కంకర రాళ్లు పోశారు. ఆట పరికరాలు విరిగిపోయాయి. అధికారులు స్పందించి ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. –ఈనాడు, నెల్లూరు

కార్యకర్తలే అధినేతలు

ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా కష్టకాలంలో ఉన్నప్పుడు కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి 18వ డివిజన్ నుంచి 41వ డివిజన్ వరకు వివిధ స్థాయిల్లో పదవులు పొందిన నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం నగరంలోని మాగుంట లేఅవుట్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగింది. కార్యకర్తలే అధినేతలని, కార్యకర్త నుంచి ఎమ్మెల్యే దాకా ఒకే విధంగా గౌరవించడం తెదేపా గొప్పదనమన్నారు. నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు. ● నెల్లూరు(నవాబుపేట): స్వర్ణాంధ్ర 2047 నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. రైల్వేఫీడర్స్ రోడ్డు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఆర్డీవో అనూష తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు మంత్రి నారాయణ పరామర్శ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం మంత్రి నారాయణ పరామర్శించారు. ప్రమాదం విషయం తెలుసుకుని విజయవాడ నుంచి నెల్లూరుకు చేరుకున్న మంత్రి, కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి బాధితులను పరామర్శించి మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, కుటుంబాలకు భరోసాగా ఉంటామని చెప్పారు. ● రోడ్డు ప్రమాద మృతులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెదేపా నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నివాళులర్పించారు. ప్రమాదంలో ఒకే ప్రాంతానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వక్ఫ్‌బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులను నుడా ఛైర్మన్ పరామర్శించారు.

నీటి నాణ్యత తనిఖీ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కలుషిత నీరు సరఫరా అవుతుందన్న ఫిర్యాదుపై 53వ డివిజన్ గాంధీగిరిజన కాలనీలోని నివాసాల్లో నీటి నాణ్యతను, పోతిరెడ్డిపాడు ప్రాంతంలోని పంపుహౌస్‌ను తనిఖీ చేశారు. ఏసీనగర్‌లోని మల్లెల సంజీవయ్య మెమోరియల్ మున్సిపల్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, నాయకులు ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

In the Court of the IIIrd. Addl. Junior Civil Judge: Nellore
I.A. No. 618 / 2022
O.S. No. 906/ 2021
Piduri Upendra Kumar - Petitioner/ Plaintiff
Vs.
Kolamala Prasad - Respondent/ Defendant
2. Smt. Kolamala Indira
3. Kolamala Sudheer Prasad
4. Kolamala Kundana - Respondents/ Proposed Defendants
NOTICE
R3. Kolamala Sudheer Prasad, S/o. Late Kolamala Prasad
R4. Kolamala Kundana D/o. Kolamala Prasad
R3, R4 same address
Plot No. 810, 811, Maha lakshmi Nagar, Near Kanuparthipadu & Golagamudi Cross Road, Kanuparthipadu Post & Village, Nellore Rural Mandal, SPSR Nellore Dist.
పై నెంబరు కేసులో పిటిషనరు/ వాది పై వారి కోర్టులో మిమ్ములను 3 మరియు 4వ రెస్పాండెంట్స్‌గా ప్రపోజ్డ్ పార్టీగా ప్రతివాదులు చేర్చమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 10-12-2025న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.చౌదరి, B.Com., B.L., అడ్వకేట్, నెల్లూరు

In the Court of the Ist. Addl. Junior Civil Judge: Nellore
I.A. No. 339 / 2023
O.S. No. 905 / 2021
Yekkala Vijaya Lakshmi - Petitioner/ Plaintiff
Vs.
Kolamala Prasad - Respondent/ Defendant
2. Smt. Kolamala Indira
3. Kolamala Sudheer Prasad
4. Kolamala Kundana - Respondents/ Proposed Defendants
NOTICE
R3. Kolamala Sudheer Prasad, S/o. Late Kolamala Prasad
R4. Kolamala Kundana D/o. Kolamala Prasad
R3, R4 same address
Plot No. 810, 811, Maha lakshmi Nagar, Near Kanuparthipadu & Golagamudi Cross Road, Kanuparthipadu Post & Village, Nellore Rural Mandal, SPSR Nellore Dist.
పై నెంబరు కేసులో పిటిషనరు/ వాది పై వారి కోర్టులో మిమ్ములను 3 మరియు 4వ రెస్పాండెంట్స్‌గా ప్రపోజ్డ్ పార్టీగా ప్రతివాదులు చేర్చమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 18-11-2025న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.చౌదరి, B.Com., B.L., అడ్వకేట్, నెల్లూరు

విమానాశ్రయంలో రూ.3 కోట్ల విలువైన డ్రోన్స్, ఐఫోన్లు స్వాధీనం

శంషాబాద్, న్యూస్‌టుడే: అబుదాబీ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తీసుకొస్తున్న రూ.3 కోట్ల విలువైన డ్రోన్స్, ఐఫోన్స్ ఐవాచ్‌లు స్వాధీనం చేసుకున్న సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. హైఅలర్ట్ కొనసాగుతున్న తరుణంలో గల్ఫ్ నుంచి భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు రహస్యంగా తరలిస్తుండడంతో భద్రతాధికారులు ఉలిక్కిపడ్డారు. ఇద్దరు ప్రయాణికులను అరెస్టు చేశారు. ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపిన కథనం ప్రకారం.. చెన్నైకి చెందిన మహమ్మద్ జహంగీర్, నెల్లూరుకు చెందిన సి.జయరాం రాజు ఇద్దరు అబుదాబీకి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన 8 డ్రోన్లు, 65 ఐఫోన్లు, 50 ఐవాచ్‌లు, 4 వీడియో గేమ్స్ ఎలక్ట్రానిక్ పరికరాలను తమ సామగ్రిలో రహస్యంగా పెట్టుకొని ఇతియాద్ ఎయిర్‌లైన్స్ ఈవై-328 విమానంలో ఎక్కి శంషాబాద్‌లో దిగారు. ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ తనిఖీలను పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న క్రమంలో వారి ప్రవర్తనపై సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ టీమ్‌కు అనుమానం వచ్చింది. ఇద్దరిని అదుపులోకి తనిఖీలు చేయగా ఎలక్ట్రానిక్ పరికరాల అక్రమ రవాణా గుట్టురట్టయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

17 నుంచి లెప్రసీ అనుమానితుల గుర్తింపు

వైద్యాధికారులకు మెటీరియల్ అందజేస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లెప్రసీ అనుమానితులను గుర్తించాలని డీఎంహెచ్‌వో సుజాత తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం ఎల్‌సీడీసీపై వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, నోడల్ అధికారులు, డీపీఎంవోలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో కేసుల నిర్ధారణ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సిబ్బందికి కార్యక్రమానికి సంబంధించి మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అధికారి ఖాదరవల్లి, జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ సురేంద్రబాబు, డామేన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ అధికారి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా సేవల బలోపేతానికి చర్యలు

సిబ్బందికి డస్ట్‌బిన్‌లు అందిస్తున్న ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: జిల్లాలో ఆర్టీసీ ఆధ్వర్యంలో రవాణా సేవలు బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ఆత్మకూరు బస్టాండులో దాతల సాయంతో కొనుగోలు చేసిన డస్ట్‌బిన్‌లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బస్టాండు అభివృద్ధికి దాతల ద్వారా రూ.2లక్షలు సేకరించినట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఆర్.ఓ. ప్లాంట్ ప్రారంభిస్తున్నామని, ఇందుకోసం మెడికవర్ ఆసుపత్రి ద్వారా అనిల్ కృష్ణారెడ్డి సాయం అందించనున్నట్లు తెలిపారు. బస్టాండు కోసం మహావీర్ జైన్ మందిరం సుభాష్, లలితా జ్యువెలరీ సంస్థ, దొడ్ల డెయిరీ సంస్థలు అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి షేక్ షమీమ్, రెండో డిపో మేనేజర్ షేక్ కరిమున్నిసా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి రూ.2లక్షల విరాళం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యాలయానికి సుందరరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి కలికి రమాకాంతమ్మ, కుమారుడు రమేష్‌కుమార్ రూ.2లక్షలను విరాళంగా ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఇస్కా భక్తవత్సల రెడ్డి, చింతలపల్లి కిషన్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED

APTRANSCO

వేలం ప్రకటన

132/33KV రాజేంద్రనగర్ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణమునకు అడ్డుగా ఉన్న 68 వివిధ రకములైన వృక్షములను వేలము పాట ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలము పాట జరుగు ప్రదేశము DM & HO Office నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెనుక భాగమున కల ప్రతిపాదిత 132/33KV రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్ స్థలము నందు.

వేలము నిర్వహించు తేది: 18-11-2025 ఉదయం 11 గంటల నుండి 13.00 గంటల మధ్యలో (అటవీశాఖ మరియు AP TRANSCO అధికారుల సమక్షములో)

కనీస అంచనా విలువ (Upset Price) : రూ. 72,864/-

వేలము నందు పాల్గొనుటకు కట్టవలసిన ధరావతు విలువ (Bid Security) : రూ. 3,643-00

ధరావతు విలువ SUPERINTENDING ENGINEER / O & M / APTRANSCO / Nellore వారి పేరు మీద Bank Demand Draft సమర్పించవలెను.

Note : వేలం పాటలో నెగ్గిన వ్యక్తి / సంస్థ తేది: 23-11-2025 లోపల అటవీశాఖ అనుమతితో వృక్షములను తొలగించి రవాణా చేసుకొనవలెను.

ఇట్లు : **Executive Engineer, Construction Division, APTRANSCO., Nellore. Ph: 94408 10915**

తెరపై ఈనాడు

ఎం.ఐ సినిమాస్.: స్క్రీన్. 1 జటాధర (తెలుగు), మాస్ జాతర (తెలుగు), స్క్రీన్ .2.ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), స్క్రీన్..3. ప్రెడేటర్ 3డి (తెలుగు), మాస్ జాతర (తెలుగు), **స్పైస్. సినిమాస్:** స్క్రీన్ 1.. ఫీనిక్స్ (తెలుగు), జటాధర (తెలుగు), హఖ్ (హిందీ), స్క్రీన్ 2...ఆర్యన్ (తెలుగు), ప్రి వెడ్డింగ్ షో, (తెలుగు), హఖ్ (హిందీ), స్క్రీన్ 3..ప్రేమిస్తున్నా (తెలుగు), కృష్ణ లీల (తెలుగు), మాస్ జాతర (తెలుగు), స్క్రీన్.4..ప్రెడేటర్ 3డి (తెలుగు, ఇంగ్లిష్), స్క్రీన్.5 ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), మాస్ జాతర (తెలుగు), **రెయిన్ సినిమా :** స్క్రీన్..1. ప్రెడేటర్ 3డి (తెలుగు),మాస్ జాతర (తెలుగు), స్క్రీన్..2.. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు),,ఆర్యన్ (తెలుగు), స్క్రీన్..3.. జటాధర (తెలుగు), మాస్ జాతర (తెలుగు), స్క్రీన్..4..ప్రి వెడ్డింగ్ షో(తెలుగు),, కృష్ణ లీల (తెలుగు)

ఖాతాదారులకు విస్తృత సేవలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తోందని రీజనల్ హెడ్ బండారు శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం నెల్లూరులోని సీపీఆర్ కల్యాణ మండపంలో 107వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నెల్లూరు రీజియన్‌లోని 63 బ్రాంచ్‌లలో ఖాతాదారులకు విస్తృత సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఉపాధ్యక్షులు శివశంకర్, వేణుగోపాల్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రీజనల్ హెడ్ శ్యామ్‌ప్రసాద్

వెంకటేశ్వరపురంలో సమస్యల తిష్ఠ

ఈ చిత్రం వెంకటేశ్వరపురంలోని ఓ వీధిలోనిది. కాలువ పొంగి మురుగు నీరు రోడ్డుపైకి చేరి భరించలేని దుర్వాసన వస్తోంది. ఇటువైపు వచ్చిన వారు ముక్కుమూసుకుని వెళుతున్నారు.

న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

రంగు మారిన నీరు.. భరించలేని దుర్వాసన.. ఇదీ.. వెంకటేశ్వరపురంలోని ఇస్లాంపేట ప్రాంతంలో వస్తున్న నగరపాలక సంస్థ తాగునీటి పరిస్థితి. కొంత కాలం నుంచి ఈ నీరే స్థానిక ప్రజలకు దిక్కయింది. స్థానికులు ఎన్నో సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడు. చేసేదేది లేక డబ్బా నీళ్లపైనే ఆధారపడ్డారు. కనీసం, వాటర్ ట్యాంకరు అయినా ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానికులు అంటున్నారు.

రంగు మారిన నీరు

రంగు మారిన నీరుతోనే కాలం గడుపుతున్నారు. ఆ నీరు తాగేందుకు కాదు.. కనీసం వాడకగా ఉపయోగించేందుకు పనికి రాకుండా పోతోంది. కాలువల్లో తాగునీరు పైపులైన్లు లీకేజీలు కావడంతో కాలువ నీరంతా పైపుల్లోకి వస్తున్నాయి. అనుభవం కలిగిన ఫిట్టర్లు లేకపోవడం, ఏ పైపు లైను ఎక్కడి నుంచి వెళ్తుందో సరైన పరిజ్ఞానం ఉన్న సిబ్బంది లేకపోవడంతో స్థానికులకు సమస్య తప్పడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు అనగాని, ఆనం, పయ్యావుల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు

సత్యసాయి శత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిద్దాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: మానవాళిని సేవామార్గం వైపు నడిపించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలను వైభవంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఉత్సవాల కమిటీ సభ్యులైన మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు కృష్ణబాబు, అజయ్‌జైన్‌తోపాటు జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్‌తో భేటీ అయ్యారు. వేడుకల వేదిక హిల్‌వ్యూ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 13 నుంచి 23 వరకు జరిగే ఉత్సవాలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. పది రోజుల్లో పది లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జయంతి వేడుకలను కొంత మంది రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. మంత్రి పయ్యావుల మాట్లాడుతూ భక్తులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. మంత్రి సవిత మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికతో ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ సత్యసాయి మహాసమాధి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి రఘునాథరెడ్డి పలు సూచనలు చేశారు. ✦ వేడుకల కోసం చేపట్టిన పనులు, భద్రతా చర్యలపై కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ తెరపై వివరించారు.

ప్రధాని మోదీ, రాష్ట్రపతి రాక

ఈనెల 19న మహిళ దినోత్సవానికి ప్రధాని మోదీ ఉదయం 9 గంటలకు వచ్చి.. 11.15 గంటలకు వెళ్తారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 22న సత్యసాయి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, 23న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు వేడుకల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

నిర్మాణంలో ఉన్న పీహెచ్‌ఏ పరిశ్రమ

పరిశ్రమల చూపు.. పెనుకొండ వైపు

పెనుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్కటిగా కియా అనుబంధ పరిశ్రమలు తిరిగి పెనుకొండకు చేరుతున్నాయి. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క పరిశ్రమ ఈ ప్రాంతానికి రాకపోవడం విచారకరం. పెనుకొండ మండలంలోని అమ్మవారిపల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో కియాకు అనుబంధంగా పీహెచ్‌ఏ అనే కొరియన్ పరిశ్రమ 3 ఎకరాల్లో నిర్మాణంలో ఉంది. రూ.65కోట్ల పెట్టుబడితో ఈ పరిశ్రమ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. 2026 ఏప్రిల్ నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలన్న లక్ష్యంతో పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. పూర్తయితే పరిశ్రమలోనే 200మందికి ఉపాధి లభిస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

★ **లాక్‌సెట్ తయారీ:** పీహెచ్‌ఏ ఇండియా పరిశ్రమ మొదటిసారి భారతదేశంలోని చెన్నైలో 1997లో ఎండీ మన్‌సబ్‌కిమ్ ప్రారంభించారు. 2024లో పుణెలో, 2025లో ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పారు. ఈ పరిశ్రమలో తయారయ్యే కార్ల లాక్‌సెట్లు ప్రపంచవ్యాప్తంగా 23 దేశాల్లో ఫోర్డ్, రెనాల్ట్, నిస్సాన్, వోక్స్‌వ్యాగన్ కార్లకు అమర్చేవిధంగా ఎగుమతులు చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 57 కంపెనీలకు సంబంధించిన లాక్‌సెట్లు తయారు చేస్తారు.

నీరందేనా.. పండేనా!

పీఏబీఆర్ కుడికాలువ ప్రవహిస్తే వేలాది ఎకరాలకు ఊతం

తాడిమర్రి, ధర్మవరం పట్టణం, బత్తలపల్లి, న్యూస్‌టుడే: పీఏబీఆర్ కుడికాలువలో నీరు ప్రవహిస్తే వేలాది ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుంది. పీఏబీఆర్‌లో ప్రస్తుతం 5 టీఎంసీలకు పైగా జలాలు ఉన్నాయి. తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం మండలాల పరిధిలోని కుడికాలువకు ఈసారైనా నీరు అందుతాయా అనే ప్రశ్న రైతుల్లో తలెత్తుతోంది. విడుదల అయ్యాక ఎటువంటి ఆటంకాలు లేకుండా వస్తే వేలాది మంది రైతులకు ఏడాది పొడవున ఉద్యాన, స్వల్పకాలిక పంటలను సాగు చేసేందుకు అవకాశం ఉంది. కుడికాలువ ద్వారా నవంబరు, డిసెంబరు మాసాల్లో పలు చెరువులు, కుంటలకు నీటిని అందిస్తారు. మూడేళ్లుగా అరకొరగా విడుదల చేస్తుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈసారి నీరు ఆశాజనకంగా నిల్వ ఉండటంతో కాలువలోకి చేరితే.. భూగర్భజలాలు పెరిగి, బోర్లు రీఛార్జి అవుతాయి. దీంతో 20 వేల ఎకరాల్లోని పంటలకు నీరు అందుతుంది.

ఎన్నో ఆశలు

✦ నీరు వదిలితే ఉద్యాన పంటలే కాకుండా స్వల్పకాలిక పంటలను సాగు చేసే రైతులు అధికంగా ఉన్నారు. గతంలో టమాటా, మిర్చి, బెండ, ఆకుకూరలు, వంకాయ, వరి తదితర పంటలను వేసేవారు. సరైన సమయంలో కుడికాలువకు నీటిని విడుదల చేయకపోవడం, పూర్తిస్థాయిలో చెరువులను నింపకపోవడంతో పంటలను సాగు చేసేందుకు వెనుకడుగు వేశారు.

✦ దీనికి తోడు గత వైకాపా పాలనలో కుడికాలువ మరమ్మతులకు ఏమాత్రం నిధులను మంజూరు చేయలేదు. కాలువ అధ్వానంగా తయారై నీరంతా వృథాగా పక్కకు పోయి.. పొలాల్లోకి చేరి పంటలను ముంచేసింది.

✦ కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద కాలువల్లో కొన్నిచోట్ల పూడికలు తీయించి, శుభ్రం చేయించడంతో ప్రవాహంపై రైతుల్లో ఆశలు నెలకొన్నాయి.

మేడిమాకులపల్లి వద్ద పీఏబీఆర్ కుడికాలువ

42 చెరువులు, కుంటలకు నీరు

పీఏబీఆర్ కుడికాలువ ఉమ్మడి జిల్లాలో 112 కి.మీ మేర విస్తరించి ఉంటుంది. కాలువ ద్వారా 42 చెరువులు, కుంటలు నింపుతారు. తాడిమర్రి మండలంలోని అగ్రహారం చెరువుకు తొలుత నీటిని విడుదల చేస్తారు. 87 కి.మీ నుంచి ప్రారంభమై.. ప్రవాహం ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు చేరుతుంది.

సన్నాహాలు చేస్తున్నాం - సుధాకర్, ఎస్ఈ, హెచ్ఎల్‌సీ

ఈనెల 25న నీటి విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం. గేట్ల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వాటి పనులనూ త్వరగతిన పూర్తి చేస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

నేడు ఇంటి కల సాకారం

పుట్టపర్తి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 12న జిల్లాల్లో ఇల్లు పూర్తి చేసుకున్న 8086 మంది లబ్ధిదారుల గృహ ప్రవేశ మహోత్సవం కార్యక్రమం నిర్వహించి, ఇంటి తాళం అందజేస్తామని జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి వెంకటనారాయణ మంగళవారం తెలిపారు. అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. పుట్టపర్తి మండలం పెడపల్లి, మడకశిర పట్టణంలోని ప్రథమ వార్డు, పెనుకొండ మండలం వెంకటగారిపాళ్యం, కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల, ధర్మవరంలోని శారదానగర్, హిందూపురంలోని 35,36,37,38 వార్డుల్లో లబ్ధిదారులకు తాళాలు అందజేయనున్నారు.

15న రూ.92.5 కోట్ల పనులకు శంకుస్థాపన

హిందూపురం పట్టణం: పట్టణంలో రూ.92.5 కోట్లతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల పనులకు ఎమ్మెల్యే బాలకృష్ణ శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బాలకృష్ణ ఈ నెల 15, 16, 17 తేదీల్లో హిందూపురంలో పర్యటించనున్నారని పేర్కొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలతో జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూకు ప్రత్యేక గుర్తింపు సాధిద్దాం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: మెరుగైన బోధన, నాణ్యమైన పరిశోధనలతో జేఎన్‌టీయూ ఖ్యాతిని జాతీయస్థాయిలో నిలపాలని ఆ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో ఉత్తమ సేవలు అందించిన అధ్యాపకులు, ఆచార్యులకు వర్సిటీ తరపున పురస్కారాలు అందజేశారు. మంగళవారం వర్సిటీలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 30 ఏళ్లుగా బోధనలో సేవలు అందిస్తున్న 9 మంది ఆచార్యులు, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ఆరుగురికి, పేటెంట్లు సాధించిన 32 మంది, బోధన, పరిశోధన ప్రతులు ప్రచురించిన 12 మందికి పురస్కారాలు అందజేశారు.

క్రమబద్ధీకరణకు కాలయాపనే..!

ముందుకురాని రియల్టర్లు.. స్థలాల యజమానులు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాల్లో అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి, అందులోని స్థలాలను విక్రయించడం రియల్టర్లు ముందు నుంచి చేస్తున్న పనే. అనాధికార లేఅవుట్లలో స్థలాలు కొన్న వారు, భవన నిర్మాణాలను అనుమతులు రాక అనేక ఇబ్బందులు పడుతుంటారు. వీటిని గుర్తించి, ప్రభుత్వాలు లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)ను తీసుకొచ్చినా ఉపయోగించుకోవడం లేదు.

రాయితీలు ఇచ్చినా..

లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణకు కూటమి ప్రభుత్వం అనేక రాయితీలు కల్పించింది. మొత్తం ఫీజులో 10 శాతం రాయితీ ఇచ్చింది. బెటర్‌మెంట్ ఛార్జీని 14 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. స్థల యజమాని నిబంధనల ప్రకారం నిర్మాణం చుట్టూ సెట్‌బ్యాక్ పేరుతో ఖాళీగా ఉంచాల్సిన స్థలంలోనూ మినహాయింపు కల్పించింది. దీనికితోడు ఒక్కసారి క్రమబద్ధీకరించుకొంటే ఎప్పుడైనా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణాలకు తక్కువ రుసుముతో అనుమతులు వస్తాయి.

కనిపించని చర్యలు

★ అనుమతి తీసుకోకుండా లేఅవుట్లు వేసి, ప్లాట్లను విక్రయించినా, పురపాలక సంఘాలు వివిధ కారణాలతో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో క్రమబద్ధీకరణకు రియల్టర్లు మొగ్గు చూపడం లేదు. హిందూపురం పట్టణంలో అనుమతి లేని లేఅవుట్లు 108 ఉన్నట్లు అధికారికంగానే గుర్తించినా, ఒక్కరంటే ఒక్కరూ దరఖాస్తు చేయకపోవడం ఇందుకు నిదర్శనం.

పట్టణం	వ్యక్తిగత దరఖాస్తులు
ధర్మవరం	278
కదిరి	257
హిందూపురం	143
పుట్టపర్తి	41
మడకశిర	9
పెనుకొండ	7

★ అక్రమ లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన యజమానులకు అవగాహన లేక, సరైన పత్రాలు లేకపోవడం తదితర కారణాలతో ముందుకు రావడం లేదు. ఇలాంటి లేఅవుట్లలోని ప్లాట్ల క్రయవిక్రయాలపై నిషేధం లేకపోవడం మరో కారణం.

★ అనుమతి లేని లేఅవుట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పట్టించుకోవడం మరో కారణం. అక్రమ లేఅవుట్లు ఉంటే వాటి పేరుతో తాము భయపెట్టి వసూళ్లు చేసుకొనే దందా కొనసాగించవచ్చు. ప్రతి పట్టణంలోనూ అనుమతి లేని లేఅవుట్ల వివరాలు వారికి తెలిసినా, చర్యలు తీసుకొనే అధికారం ఉన్నా, దరఖాస్తులు రాలేదంటే వారి నిర్లక్ష్యం అర్థం చేసుకోవచ్చు. ప్రతి పట్టణంలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి అసిస్టెంటు సిటీ ప్లానర్, టీపీవోలు, టీపీఎస్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్రతి వార్డు ప్లానింగ్ కార్యదర్శి ఉన్నా ప్రయోజనం కనిపించడం లేదు.

నర్సులేరీ.. సేవలేవీ?

జిల్లా ఆసుపత్రిలో కొరత

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురంలో వైద్య విధాన పరిషత్ జిల్లా ఆసుపత్రి ఉంది. అందులో ఉన్న సిబ్బందిని చూస్తే ఇది ఆస్థాయి ఆసుపత్రేనా అన్న సందేహం కలుతుగుంది. గతంలో ఇక్కడ 48 మంది నర్సులు పని చేసేవారు. జగన్ ప్రభుత్వం వచ్చాక పాఠశాలల్లోనే కాదు. ఆసుపత్రుల్లోను క్రమబద్ధీకరణ పేరుతో వైద్యులు, సిబ్బంది సంఖ్యను తగ్గించింది. ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుల పోస్టులను 40కి కుదించింది. ఆ తరువాత బదిలీలు ఇతరత్రా కారణాలతో చాలా మంది ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం 27 మంది మాత్రమే పని చేస్తున్నారు. మరో 13 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సిబ్బందిని నియమించాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న స్టాఫ్ నర్సులు

సేవలు.. గొడవలు

★ ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో ఇటీవల కాలంలో ఆసుపత్రికి అనేక సదుపాయాలు సమకూరడంతో పాటు వైద్యులు వచ్చారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య గతంలో కన్నా భారీగా పెరిగింది. నర్సుల సంఖ్య మాత్రం పెరగలేదు. ఉన్న వారిపై పనిభారం పెరిగింది. సెలవులు లేకుండా పని చేయాల్సి వస్తోంది. ఉదయం పూట విధులకు వచ్చిన నర్సులు మళ్లీ రాత్రి డ్యూటీకి రావాల్సి వస్తోంది. విరామం లేకుండా పని చేయాల్సి రావడంతో వారు నాణ్యమైన సేవలు అందించలేకపోతున్నారు. వారిపై రోగులు మండిపడుతున్నారు. వైద్యం అందించినా నర్సులు పని చేయడం లేదంటూ తరచూ గొడవలకు దిగుతున్నారు. అత్యవసర వైద్యం కోసం వచ్చిన వారిని, ప్రమాదాల్లో గాయపడిన వారికి వైద్య సేవలు అందించలేక బెంగళూరు, అనంతపురం ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు.

జిల్లా ఆసుపత్రిలో విభాగం	చికిత్స (రోజుకు)	ఉండాల్సిన నర్సులు	ప్రస్తుతం ఉన్నవారు
చిన్న పిల్లల..	100 మందికి	8	4
ప్రసూతి..	40-50 మంది	8	4
క్యాజువాలిటీ	100కు పైగా	12	3

పశుసంవర్ధకశాఖలో నిధులు మేసేశారు!

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం): జిల్లా పశుసంవర్ధక శాఖలో భారీ అవినీతి వెలుగులోకి వచ్చింది. ఎవరు అడుగుతారులే అనే ధైర్యంతో రూ.కోట్లు పక్కదారి పట్టించారు. వివిధ పథకాలకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఖాతాల్లో ఉన్న సొమ్మును విభాగంలోని కొందరు అధికారులు పంచేసుకున్నారు. పలు దఫాలుగా నిధుల్ని నేరుగా కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి మళ్లించినట్లు తెలుస్తోంది. ఆడిట్ అధికారులను సైతం మచ్చిక చేసుకుని విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇటీవల డిపార్ట్‌మెంట్‌లో ఆడిట్ నిర్వహించారు. నిధుల వినియోగానికి సంబంధించిన రెండు పుస్తకాలను ఉద్దేశపూర్వకంగా దాచేసినట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల కిందట సదరు లెక్కలను పరిశీలించగా గోల్‌మాల్ జరిగినట్లు బయటకు వచ్చింది.

కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి..

జిల్లా పశుసంవర్ధక శాఖకు సంబంధించిన నిధులను పలు బ్యాంకుల్లో ఖాతాల్లో జమ చేస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చిన సొమ్ము ఖాతాలో మిగిలిపోయింది. ఈ సొమ్ముపై వచ్చే వడ్డీని అత్యవసరాలకు వాడుకునే వెసులుబాటు ఉంది. గతంలో జిల్లాలో పనిచేసిన ఓ జాయింట్ డైరెక్టర్ నిధులపై కన్నేశారు. కిందిస్థాయి సిబ్బంది సహకారంతో 4 నెలల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాల నుంచి రూ.2 కోట్ల వరకు కాజేసినట్లు సమాచారం. సొమ్మును ఎందుకు ఖర్చు చేస్తున్నారనే వివరాలు నమోదు చేయకుండానే భారీ మొత్తాన్ని తన కుటుంబ సభ్యుడి ఖాతాలోకి నేరుగా జమ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారమంతా ఈ ఏడాది జూన్ వరకు కొనసాగినట్లు తెలుస్తోంది.

రూ.2 కోట్లు పక్కదారి పట్టించిన వైనం

సీనియర్ అసిస్టెంట్ సహకారం

నిధుల మళ్లింపులో జేడీకి ఓ సీనియర్ అసిస్టెంట్ సహకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈయన ద్వారానే పలు దఫాలుగా నిధుల్ని ఇతర ఖాతాల్లోకి జమ చేశారు. సీనియర్ అసిస్టెంట్ సైతం తన కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి రూ.లక్షల్లో నిధుల్ని జమ చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అవినీతి బాగోతం బయటకు రావడంతో సదరు సీనియర్ అసిస్టెంట్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

విచారించి చర్యలు తీసుకుంటాం - ఆనంద్, కలెక్టర్, అనంతపురం

పశుసంవర్ధక శాఖలో నిధులు పక్కదారి పట్టించిన విషయం మా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో విచారిస్తాం. నిజమని తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటాం.

ఇనుప చువ్వలు తేలినా ఇసుమంతైనా పట్టదా?

ఇది రొద్దం మండలం పెద్దమంతూరు వద్ద పెనుకొండ - మడకశిరకు వెళ్లే ప్రధాన రహదారి.. పెన్నానదిపై నిర్మించిన వంతెనపై రోడ్డంతా గుంతలమయమై.. ఇనుప చువ్వలు తేలినా ఎవరికీ పట్టడం లేదు. రక్షణగా ఉన్న దిమ్మెలు సైతం లేకపోవడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. అధికారులు స్పందించి సత్వరమే మరమ్మతులు చేపట్టాలని చోదకులు కోరుతున్నారు. ఈ విషయంపై రహదారి, భవనాల శాఖ ఏఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా ప్రతిపాదనలు పంపించామన్నారు. **-న్యూస్‌టుడే, రొద్దం**

సంతకం చేయను.. తహసీల్దార్ వీడియో వైరల్

గాండ్లపెంట, న్యూస్‌టుడే : మండలంలోని మల్లమీదపల్లి పంచాయతీ కోటూరుకు చెందిన రామాంజనేయులు ఆధార్ నవీకరణకు సంతకం కోసం తహసీల్దార్ బాబురావును సంప్రదించారు. తహసీల్దార్ తనకు పని ఉందని వేరే వారి దగ్గర చేయించుకోవాలని సూచించారు. లబ్ధిదారుడు గతంలో దరఖాస్తు తిరస్కరణకు గురైందని సంతకం చేయాలని పట్టుబట్టాడు. దీంతో తహసీల్దార్ నేను సంతకం చేయననడంతో వాగ్వాదం జరిగింది. ఇదంతా బాధితుడు వీడియో తీశాడు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ రామాంజనేయులు కార్యాలయం పని వేళల్లో వీడియో తీయడం, అధికారులతో మాట్లాడిన తీరు, వీడియో సామాజిక మాధ్యమాల్లో పెట్టడంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీడియో చిత్రీకరించి విధులకు ఆటంకం కలిగించిన అతడిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మరమగ్గం సీజ్

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం మరమగ్గాలను తనిఖీ చేశారు. తిరుపతి రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ భీమయ్య, చెన్నై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీ మంజునాథ్, ఏడీ ఐజయ్య బృందం కేశవనగర్‌లో జయక్రిష్ణకు చెందిన మరమగ్గంపై పట్టు చీర నేస్తుండటాన్ని గుర్తించారు. దీంతో మరమగ్గాన్ని అధికారులు సీజ్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

విద్యార్థి.. అయోమయస్థితి

ఆత్మకూరు మండలంలోని వేపచెర్ల ప్రాథమిక పాఠశాలలో 5తరగతులకు 22 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి చదువులు చెప్పేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా 1, 2 తరగతులను ఒక గదిలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను మరో గదిలో ఉంచి పాఠాలు చెబుతున్నారు. ఆ గదిలో ఉపాధ్యాయుడు ఎవరికి పాఠం చెబుతున్నారో పిల్లలకు అర్థం కాని పరిస్థితి కొనసాగుతోంది. విద్యాశాఖాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు (బుధవారం) ఉదయం పది గంటలకు శ్రీవారికి అష్టోత్తర కల్యాణోత్సవం జరుగుతుంది. ఆరు గంటలకు తోమాల దర్శనం, ఏడుగంటల నుంచి తొమ్మిది గంటల మధ్య అభిషేకం, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కీర్తి

డి.హీరేహాళ్: అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 కబడ్డీ పోటీల్లో డి.హీరేహాళ్ మండలం పులకుర్తి పాఠశాల విద్యార్థిని కె. కీర్తి జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఈ విద్యార్థినిని అభినందించి జ్ఞాపికను అందజేశారు.

అంతరిక్ష విజ్ఞానం.. విద్యార్థులకు అవకాశం

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో...

గోరంట్ల, కొత్తచెరువు, లేపాక్షి, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన మూడురోజుల అంతరిక్ష విజ్ఞాన కేంద్రం సందర్శనలో పాల్గొనే అవకాశం శ్రీసత్యసాయి జిల్లాలోని సాధారణ కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు దక్కించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఇద్దరు చొప్పున మొత్తం 52 మందిని ఎంపికచేసి

విమానంలో మూడురోజుల దిల్లీ పర్యటన

విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో దిల్లీ తీసుకెళ్లే ఏర్పాట్లు చేసింది. ఆ పర్యటనకు గోరంట్ల మండలం కోరేవాండ్లపల్లి, లేపాక్షి మండలం శిరివరం ఉన్నత పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు వనజ, రూపిక ఎంపికై సదస్సులో పాల్గొని సోమవారం తిరిగొచ్చారు. వీరిద్దరూ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో ప్రతిభ చూపడంతో ఈ అవకాశం దక్కింది.

అతిసాధారణ కుటుంబానికి చెందిన తమకు అరుదైన అవకాశం లభించింది, ఎంతో ఉత్తేజం సంపాదించి, మంత్రులు లోకేశ్, రామ్మోహన్‌నాయుడుని కలవడం కొత్త అనుభూతి నింపిందంటున్నారు. ఈ సందర్భంగా రాకెట్ ఎలా తయారు చేస్తారు. అందులో ఏఏ పదార్థాలు వాడతారు, రాకెట్ ఎలా పంపాలి, ప్రయాణంలో ఏశక్తులు పనిచేస్తాయి, మొదట ఎక్కడ లాంచ్ అవుతుంది తదితర విషయాలను తెలుసుకున్నట్లు 'న్యూస్‌టుడే'కు వివరించారు.

విద్యార్థి:	వనజ (9వ తరగతి)	రూపిక (9వ తరగతి)
పాఠశాల:	జడ్పీహెచ్‌ఎస్, కోరేవాండ్లపల్లి, గోరంట్ల మండలం	జడ్పీహెచ్‌ఎస్, శిరివరం, లేపాక్షి మండలం
తల్లిదండ్రులు:	రత్నమ్మ, నాగేష్	భారతి, ఈశ్వరయ్య
వృత్తి:	రాళ్లుకొట్టే పని	వ్యవసాయం
లక్ష్యం:	సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేసి విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడం	మంచి శాస్త్రవేత్తగా దేశానికి సేవలందించడం

ఈ పర్యటనకు రాష్ట్రం నుంచి ఎంపికైన 52 మంది విద్యార్థులు వారివారి ప్రాంతాల నుంచి రైల్లో విజయవాడ చేరుకున్నారు. అక్కడ లోకేశ్ వారికి అభినందనలు తెలిపిన అనంతరం విమానంలో దిల్లీ బయలుదేరి వెళ్లారు. నవంబరు ఆరోతేదీ నుంచి తొమ్మిది వరకు పర్యటన సాగింది. మూడురోజుల పర్యటనలో అంతరిక్ష విద్యాలయం, నెహ్రూప్లానిటోరియం, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉన్న కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఒకరోజు రాత్రి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు విద్యార్థులకు ఆతిథ్యమిచ్చారు. దిల్లీలో రాష్ట్రపతి భవన్, ఇండియాగేట్, ప్రధానమంత్రి సంగ్రహాలయ్, జాతీయ సైన్స్ సెంటర్, రష్యన్ ఎంబసీ చూశారు.

వైభవంగా హొన్నూరుస్వామి సవారీ

హొన్నూరు స్వామి సవారీలో భక్తులు

దర్గాహొన్నూరు(బొమ్మనహాళ్), న్యూస్‌టుడే: దర్గాహొన్నూరు స్వామి దేవుడి సవారీ మంగళవారం తెల్లవారుజామున ఆర్భాటంగా జనవాహిని మధ్య అత్యంత వైభవంగా సాగింది. ప్రధాన వీధుల్లో గంధం సవారీ ఊరేగింపు ప్రారంభమైంది. అడుగడుగునా భక్తులు స్వామి వారికి చక్కెర చదివింపులతో మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి గుర్రానికి పొర్లు దండాలు పెట్టారు. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. హొన్నూరు స్వామిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రార్థనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామీణ సీఐ వెంకటరమణ, బొమ్మనహాళ్, కణేకల్లు, డి.హీరేహాళ్ ఎస్సైలు భద్రత చర్యలు చేపట్టారు.

25న కుడి కాలువకు నీరు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): ఈనెల 25వ తేదీన పీఏబీఆర్ కుడి కాలువకు నీరు విడుదల చేయనున్నారు. కాలువ గేట్ల మరమ్మతు, నీటి సామర్థ్యం. . వంటి అంశాలపై బుధవారం హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు అత్యవసర సమీక్ష జరిపారు. ఉప ఎస్ఈ పెంచలయ్య, డీసీ డివిజన్ ఈఈ వెంకటేశ్వర్లు, తదితర అధికారులతో సుదీర్ఘంగా మాట్లాడారు. డ్యాం వద్ద ఉన్న కుడి కాలువకు రెండు గేట్లు ఉన్నాయి. ఈ రెండింటికి మరమ్మతు చేయాల్సి ఉందన్నారు. మూడు రోజుల క్రితమే రూ.29లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఐఏబీ తీర్మానం ప్రకారం ఈనెల 15న కుడి కాలువకు నీరు విడుదల చేయాల్సి ఉందన్నారు. గేట్ల మరమ్మతు కారణంగా ఇదే నెల 25న విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ కాలువ కింద ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో 40 దాకా చెరువులు ఉన్నాయన్నారు.

వాణిజ్య పన్నుల శాఖలో పదోన్నతులు

అరవిందనగర్ (అనంతపురం): వాణిజ్య పన్నుల శాఖలో జీఎస్టీఓలకు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆశాఖ రాష్ట్ర కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో అనంతపురం డివిజన్‌లో జీఎస్టీఓలు నలుగురికి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు జిల్లా కార్యాలయానికి అందాయి. అనంతపురం డివిజన్‌లో జిలాన్‌బాషాను చిత్తూరు డివిజన్, పోతులయ్యను కడప డివిజన్, అనిల్ కుమార్‌ను అనంతపురం డివిజన్, విజయలక్ష్మిని చిత్తూరు డివిజన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

స్నేహపూరిత పోలీసింగ్‌తో సత్ఫలితాలు

ఎస్పీ జగదీశ్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అనంతపురం రూరల్ సీఐ శేఖర్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినపుడే పోలీసుల పట్ల సదాభిప్రాయం, విశ్వాసం ఏర్పడి ఫలితాలు రాబట్టవచ్చని ఎస్పీ జగదీశ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీసు కాన్ఫరెన్సు హాల్లో మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో అలసత్వం ప్రదర్శించకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాత్రివేళల్లో గస్తీ పెంచి దొంగతనాలు జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ , డీఎస్పీలు శ్రీనివాసరావు, రవిబాబు, శ్రీనివాస్, వెంకటేశులు, మహబూబ్‌బాషా, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

13న జిల్లాస్థాయి సీనియర్, జూనియర్ ఆర్చరీ ఎంపిక పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే : నూజివీడులో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్, జూనియర్ ఆర్చరీ పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్లను ఈ నెల 13న ఎంపిక చేయనున్నట్లు ఆర్చరీ సంఘం కార్యదర్శి ఎస్. శివకుమార్ తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆర్డీటీ స్టేడియంలో పోటీలు నిర్వహించి అందులో ప్రావీణ్యం చూపిన క్రీడాకారులను తుది జట్లకు ఎంపిక చేస్తామని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌తో హాజరు కావాలని ఆయన సూచించారు.

రైతుల అభిప్రాయం మేరకే భూములు సేకరించాలి

రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రతినిధులు

హిందూపురం, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుకు రైతుల అభిప్రాయం మేరకే వారి భూములు సేకరించాలని రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. మంగళవారం ఏఐకేకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ భూసేకరణపై రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 11 లక్షల ఎకరాల భూమిని వివిధ కారణాలతో కొనుగోలు చేస్తోందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఇప్పటికే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్నారు. చిలమత్తూరు, పరిగి మండలాల్లో వేలాది ఎకరాల భూములు రైతుల వద్ద నుంచి సేకరించి ఇప్పటివరకు ఆ భూముల్లో ఎలాంటి పరిశ్రమల్లో ఏర్పాటు చేయలేదన్నారు. సమావేశంలో రాష్ట్ర ఐక్య ఉద్యమాల వేదిక కన్వీనర్ మహదేవ్, ఏఐకేకేఎంఎస్ రాష్ట్ర నాయకులు గిరీశ్, చైతన్య స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గంగిరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, రంగనాయకులు, నరసింహప్ప, శ్రీనివాసరెడ్డి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బస్సు యాత్ర లో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న రూ.6,400 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు వేమయ్యయాదవ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు చేపట్టిన బస్సు యాత్ర బహిరంగ సభ స్థానిక చర్చి మైదానంలో మంగళవారం జరిగింది. ఇందులో పాల్గొన్న వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రభుత్వం గూగుల్ తీసుకొచ్చామని చెబుతున్నా పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలరాజు, నాసర్‌జీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, శేషంమహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్షాలో సెక్టోరియల్ అధికారుల నియామకం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా సమగ్రశిక్షాలో వివిధ విభాగాలకు సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు ఏపీసీ దేవరాజ్ తెలిపారు. రెండు నెలల క్రితం సెక్టోరియల్ అధికారులకు మౌఖిక పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో అర్హులైన జాబితాను రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. వారి ఆదేశాల మేరకు ఏడు విభాగాలకు చెందిన సెక్టోరియల్ అధికారులను ఎంపిక చేశారు. పుల్లన్న ఐఈ కోఆర్డినేటర్, హరిప్రసాద్ సీఎంఓ, ముజబుర్ రెహిమార్ అలెస్కో, చంద్రశేఖర్ అసిస్టెంట్ ఏఎంఓ, పణిరాజశర్మ ఏఎస్ఓ, మాధవరెడ్డి ఏపీఓ, అనిత ఏజీసీడీఓలకు నియామక ఉత్వర్వులు అందాయన్నారు. వీరు త్వరలోనే బాధ్యతలను చేపడతారని ఆయన తెలిపారు.

చోరుల అరెస్ట్.. ద్విచక్రవాహనాల స్వాధీనం

నిందితులను చూపుతున్న డీఎస్పీ, సీఐలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణ ఒకటో పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.15 లక్షలు విలువ చేసే 20 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని చోరులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ కేవీ మహేశ్ తెలిపారు. మంగళవారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐలు రాజగోపాలనాయుడు, కరీంతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. పట్టణంలో కొంతకాలం నుంచి టిప్పుఖాన్ వీధికి చెందిన మహమ్మద్‌గౌస్, వీవర్స్‌కాలనీ షేక్ ఇస్మాయిల్, రహమత్‌పూర్ షేక్ అజ్మతుల్లా, ఆటోనగర్ షేక్ అబ్దుల్లాలతోపాటు మరోనలుగురు మైనర్లు ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్నారన్నారు. వీరు మంగళవారం వేకువజామున పట్టణంలోని అండర్ బ్రిడ్జి వద్ద దొంగలించిన ద్విచక్రవాహనాలతో వస్తుండగా పోలీసులను చూసి వెనకకు వెళ్లేందుకు ప్రయత్నించే క్రమంలో పట్టుకొని విచారించగా చోరీ డొంక కదిలిందన్నారు. వారి వద్ద నుంచి దొంగలించిన 20 ద్విక్రవాహనాలు స్వాధీనం చేసుకొన్నామన్నారు. నలుగురిని స్థానిక కోర్టులో, మైనర్లను అనంతపురం జువెనైల్ న్యాయస్థానంలో హాజరు పరుస్తామన్నారు. ఇటీవల మైనర్లు చట్టవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఎస్పీ తల్లిదండ్రులకు సూచించారు. సమావేశంలో ఏఎస్ఐ మద్దిలేటి, పోలీసులు పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

తలుపుల, న్యూస్‌టుడే: గొల్లపల్లితండా పంచాయతీ ఏపుపల్లి సమీపంలోని నీటికుంటలో పడి ఒకరు మృతి చెందారు. ఎస్సై నరసింహుడు తెలిపిన వివరాల మేరకు.. కదిరి మండలం యర్రదొడ్డితండాకు చెందిన రామునాయక్ (52) కు ఏపులపల్లి సమీపంలోని సిక్స్‌వే పక్కన పొలం ఉంది. రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పెద్దఎత్తున నీరు చేరింది. పొలం పనుల అనంతరం దుస్తులు, చెప్పులు శుభ్రం చేసుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి గుంతలో జారిపడ్డారని ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

11 మండలాల్లో ఎనర్జీ టవర్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని జేసీ శివనారాయణ శర్మ తెలిపారు. టవర్ల నిర్మాణానికి తగిన భూమిని రైతుల నుంచి సేకరించాలని, వారికి తగిన పరిహారం సత్వరమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష జరిపారు. జిల్లాలో కణేకల్లు, బొమ్మనహాళ్, ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, బీకే సముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు, రాయదుర్గం, డి.హీరేహాళ్ మండలాల్లో ఎనర్జీ టవర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పునరుత్పాదక ఇంధన జోన్ నుంచి విద్యుత్తును తరలించేందుకు ఈ టవర్లు అవసరమన్నారు. అనంత నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం చేస్తారన్నారు. యల్లనూరు, పుట్లూరు, నార్పల, గార్లదిన్నె, బీకే సముద్రం వంటి ప్రాంతాల్లో పండ్లతోటలు ఎక్కువ ఉన్నాయి. రైతులు నష్టపోకుండా తగిన పరిహారం ఇచ్చేలా చూడాలన్నారు. ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్పీ శ్రీనివాస్, కలెక్టరేట్ తహసీల్దారు రియాజుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేశ్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

రైల్వే క్రీడా సంబరాలు ప్రారంభం

బుడగలు ఎగురవేసి క్రీడలను ప్రారంభిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ తదితరులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఆటలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్త, ఏడీఆర్ఎం సుధాకర్, గతిశక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజరు రామకృష్ణ అన్నారు. రైల్వే క్రీడా మైదానంలో అయిదు రోజుల పాటు జరిగే డివిజనల్ అంతర్ విభాగాల క్రీడా పోటీలు మంగళవారం కోలాహలంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైల్వే ఉద్యోగులైన క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. పోటీలతో వివిధ విభాగాల నడుమ స్నేహభావం ఏర్పడుతుందన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. పురుషులకు 13, మహిళలకు 11 రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డివిజన్ నుంచి 2వేలమందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. ఆటగాళ్లు మార్చ్‌ఫాస్ట్ చేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డీఆర్ఎం క్రీడా జ్యోతి వెలిగించారు. తొలిరోజు గుంతకల్లు ఇంజినీరింగ్, గుత్తి డీజిల్ షెడ్డు జట్ల మధ్య క్రికెట్ పోటీ మొదలైంది. కార్యక్రమంలో సీనియర్ డీఓఎం, డివిజన్ క్రీడాధికారి శ్రావణ్‌కుమార్, కో-ఆర్డినేషన్ శ్రీనివాస్, సీఎంఎస్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డీఎస్టీఈ చంద్రశేఖర్, గుంతకల్లు ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఆర్.ఎన్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోటీలకు హాజరైన క్రీడాకారులు

వైభవంగా నెట్టికంటి ప్రాకారోత్సవం

పల్లకీలో ఊరేగుతున్న ఆంజనేయస్వామి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురంలో మంగళవారం రాత్రి నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. వందల సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అర్ధ మండల దీక్షలు మొదలయ్యాయి. వేదపండితులు, అర్చకులు భక్తులకు మాలధారణ చేశారు. రాత్రి స్వామి ఉత్సవమూర్తిని పల్లకీలో ఉంచి ఆలయ ప్రాంగణంలో మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఊరేగించారు. కార్యక్రమాలను ఈఓ విజయరాజు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

కేజీబీవీలకు ప్రయోగ పరికరాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: కస్తూర్బా బాలికా విద్యాలయాలకు ప్రభుత్వం ప్రయోగ పరికరాలు సరఫరా చేసింది. కేజీబీవీల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోగాలకు ఉపయుక్తంగా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ పరికరాలు పంపిణీ చేశారని ఏపీసీ శైలజా తెలిపారు. బైపీసీ, ఎంపీసీ గ్రూపులకు సంబంధించి 74 రకాలు, జంతుశాస్త్రానికి సంబంధించిన 96, భౌతికశాస్త్రానికి విభాగానికి 67, రసాయనశాస్త్రానికి సంబంధించి 117 రకాల పరికరాలు సరఫరా చేశారు.

పప్పుసెనగలో పచ్చపురుగు

పుట్లూరు: పప్పుసెనగ, మొక్కజొన్న తదితర పంటల్లో పచ్చపురుగు కనిపిస్తోందని, దాని నివారణకు తగు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేశారు. తెగుళ్లతో జాగ్రత్తంగా ఉండాలన్నారు. పచ్చపురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి.లీ పిచికారీ చేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రేకులకుంట శాస్త్రవేత్తలు నరసింహులు, లక్ష్మణ్, జాహ్నవి, ఏడీఏ రవి, ఏఓ కాత్యాయని, ఏఈఓ చిన్న నాగిరెడ్డి, ఎంపీఈఓ నాగలింగేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖలో ఇద్దరు డీడీఏహెచ్‌ల నియామకం

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : రాష్ట్రంలో పశుసంవర్ధకశాఖలో సహాయ సంచాలకులకు, ఉప సంచాలకులుగా పదోన్నతులు కల్పించారు. వారిలో ఇద్దరు డీడీఏహెచ్‌లను ఉమ్మడి జిల్లాలోని ఖాళీగా ఉన్న రెండు స్థానాల్లో నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆశాఖ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో చిత్తూరు జిల్లాలోని వెటర్నరీ పాలక్లినిక్‌లో పనిచేస్తున్న డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిని హిందూపురం వెటర్నరీ పాలక్లినిక్‌కు, అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో పనిచేస్తున్న ఉమామహేశ్వరరెడ్డిని ఉరవకొండ డివిజన్ డీడీఏహెచ్‌గాను నియమించారు. తక్షణమే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తం : జేడీఏహెచ్

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయ ఆవరణలోని డివిజన్ కార్యాలయంలో ఏడీఏహెచ్‌లు, పశువైద్యులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమచంద్ ఉదయం 10.30 గంటలకు వచ్చారు. ఆ సమయానికి 10-12 మంది మాత్రమే వచ్చారు. మరికొంత మంది ఆలస్యంగా వచ్చారు. సమీక్షకు వచ్చిన జేడీఏహెచ్ ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఆలస్యంగా వచ్చిన పశువైద్యులపై జేడీఏహెచ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోతే ఎలా అని ప్రశ్నించారు. చలికాలం ప్రారంభమైంది. పశువులు, జీవాలకు అనేక వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. రైతులను, కాపర్లను ఆయా వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూడు నెలలు కాలం రైతులకు అందుబాటులో ఉండాలని పశువైద్యులకు సూచించారు.

హత్య కేసులో ఐదుగురి అరెస్ట్

నిందితుల అరెస్టు చూపుతున్న పట్టణ సీఐ రెడ్డప్ప

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్సార్ కాలనీలో ఈనెల 9న జరిగిన షేక్ మలాన్‌బాషా హత్య కేసులో ఐదుగురు నిందితులను మంగళవారం ధర్మవరం రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రెడ్డప్ప వివరాల మేరకు.. తన సోదరిని హింసిస్తున్నాడని నిందితుడు జనార్దన్ పథకం ప్రకారం.. తన స్నేహితులైన ఇందిరానగర్‌కు చెందిన మనోజ్‌కుమార్, లక్ష్మీచెన్న కేశవపురానికి చెందిన దాసరి ఆనంద్, ఇర్ఫాన్‌తో పాటు మరో మైనర్ బాలుడితో కలిసి మలాన్‌బాషాపై దాడి చేశారు. ఇంట్లో నుంచి మృతుడిని స్నేహితులు బయటకు లాక్కురాగా, బయట జనార్దన్ పూలకుండీతో తలపై కొట్టి హతమార్చాడు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన పూలకుండీని, వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. కోర్టులో హాజరుపరిచి, రిమాండుకు తరలించామన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసిన యువకుడు రామాంజనేయులుపై కదిరి గ్రామీణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు బాలికతో చనువుగా ఉంటూ అసభ్యకరంగా వేధించాడు. ఆమె నిరాకరించడంతో ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేశాడు. దీనిని గుర్తించిన బాధితురాలి తండ్రి పోలీసులను ఆశ్రయించారు. బాలిక తండ్రి ఫిర్యాదుతో నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అగ్నిమాపక యంత్ర సిలిండర్ పేలి ఒకరి దుర్మరణం

నిబంధనలకు విరుద్ధంగా నింపుతుండటంతో ఘటన

జిలాన్ బాషా

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా కేంద్రంలోని తపోవనంలో నివాసం ఉంటున్న జిలాన్ బాషా (32) మంగళవారం అనుమతుల్లేకుండా అగ్నిమాపక యంత్ర సిలిండర్లకు (ఎక్స్‌టింగ్విషర్) మోనో అమ్మోనియం పాస్పేట్‌ను నింపుతుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించి అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయా వివరాలను నాలుగో పట్టణ సీఐ జగదీశ్ వెల్లడించారు. తపోవనంలో శివాలయం వెనుక భాగంలో విశ్రాంత పోలీసు అధికారి ఇంటిని గుంతకల్లుకు చెందిన జిలాన్‌బాషా అద్దెకు తీసుకున్నాడు. ఎలాంటి అనుమతులు లేకుండా సిలిండర్లకు మోనో అమ్మోనియం పాస్పేట్‌ను రీఫిల్లింగ్ చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో పెద్ద సిలిండర్లలో ఉన్న మోనో అమ్మోనియం పాస్పేటును చిన్న సిలిండర్లలోకి నింపుతుండగా పేలుడు సంభవించింది. ఈఘటనలో జిలాన్ తల, ఛాతి భాగాలకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలో కుప్పకూలిపోయాడు. స్థానికులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలాడు. మృతుడి భార్య ఇటీవల పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని కుటుంసభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

దెబ్బతిన్న యంత్రం

సనప గ్రామంలో రెయిన్ గేజ్

రాలే చినుకులు.. నమోదు చిక్కులు!

ప్రభుత్వం నుంచి రైతులకు ఎలాంటి ఆర్థిక సాయం రావాలన్నా వర్షపాతం నమోదు ఆధారంగా చేసుకుంటారు. వర్షపాతాన్ని అధికారులు పలు ఉపకరణాలతో లెక్కించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అలా లెక్కించే వాటినే రెయిన్ గేజ్‌లు అంటారు. అయితే ఇవి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. అధికారులు ఎట్లా లెక్కిస్తారో అన్నది అర్థం కాని విషయం. ఆత్మకూరు మండలం తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయశాఖ కార్యాలయం, సనప గ్రామంలో రెయిన్ గేజ్‌లును ఏర్పాటు చేసినా ఇవి పని చేయడం లేదు. రెయిన్ గేజ్‌ల ప్రవేయం లేకుండా లెక్కించి నమోదు చేసే వివరాల్లో తేడా వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

Wanted Sales Executives - FMCG, Soap Factory (Seasons Soap). Anantapur. Contact: 8247025142.

జీ-డిజిటల్ షోరూం కదిరిలో పనిచేయుటకు షోరూం మేనేజర్ కావలెను. జీతం: 15,000 + ఇన్సెంటివ్స్. Age: 19-30 yrs. Qly. డిగ్రీ. కదిరి.ఫోన్:70193 33148.

ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు కం. ఆపరేటర్లు, ఆటెండర్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీతం. 16,500/-. ✆ 98487 71117.

Data Entry Operator (M/F) with Good knowledge in MS Excel. One year Experience. Location: Anantapur. Email: giri.fomra@gmail.com ✆ 93902 07565, 99482 05000.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

ఘనంగా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మడకశిర, న్యూస్‌టుడే : పట్టణంలోని పెనుకొండ రోడ్డు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం మొదటి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మాలింగప్ప, ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం

•హిందూపురం •పెనుకొండ •మడకశిర

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

పెనుకొండ, న్యూస్‌టుడే: ఇటీవల అనంతపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్(స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్) నిర్వహించిన అండర్-14జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనపర్చిన వెంకటగిరిపాళ్యం విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం జి.ప్రకాశ్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపికైన విద్యార్థులు ఎస్.మోహిత్‌నాయక్, ఎం.హేమలతను పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు ఎం.ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులను చూపుతున్న హెచ్‌ఎం తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పీఎస్‌పాళ్యం ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -శారదమ్మ
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. -సతీశ్‌బాబు, సర్పంచి, దేవరహట్టి

సమస్య: పూజారిపల్లి రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. -రంగనాథ్
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. -కవిత, సర్పంచి, కొంకల్లు

సమస్య: బయలాంజనేయ సర్కిల్ నుంచి దసలెళ్లే రోడ్డుపై గుంతలు పడ్డాయి. -అనిల్‌కుమార్
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -మల్లికార్జున, పుర కమిషనర్, హిందూపురం.

సమస్య: లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి కూరగాయల మార్కెట్ వరకు కాలువలు శుభ్రం చేయడం లేదు. -లక్ష్మీకుమార్
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. -శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.

సమస్య: పిల్లిగుండ్లులోని బండకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -శివప్ప
సమాధానం: వెంటనే కొత్తవాటిని వేయిస్తాం. -అనిత, సర్పంచి, దొడ్డేరి.

సమస్య: ఆర్.గొల్లహట్టిలోని తాగునీటి బోరు మరమ్మతుకు గురైంది. -దొడ్డన్న
సమాధానం: రెండు రోజుల్లో మరమ్మతు చేయిస్తాం. -చిన్నరంగప్ప, సర్పంచి, రత్నగిరి.

-న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం అర్బన్, రొళ్ల

గాయపడిన విద్యార్థి మృతి

గోరంట్ల : హిందూపురం రహదారిలో జగనన్నకాలనీ సమీపంలో మూడు రోజుల క్రితం నడుచుకుని వెళుతుండగా వెనుకనుంచి ద్విచక్రవాహనం ఢీ కొన్న ప్రమాదంలో గాయపడిన బూగానపల్లికి చెందిన రామచరణ్(18) పెనుకొండలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బిట్ కళాశాలలో డిప్లొమా చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

హుండీలో నగదు అపహరణ

లేపాక్షి : కొండూరు ఎస్సీ కాలనీలో వెలసిన గంగమ్మ ఆలయంలోని హుండీని సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని రూ.50వేల నగదును ఎత్తుకెళ్లారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పనికి వెళ్తేనే మస్టరు పడేది...!

పల్లెల్లో జోరుగా సాగుతున్న ఈ-కేవైసీ

లేపాక్షి మండలంలో ఈ-కేవైసీ నమోదు చేస్తున్న అధికారులు

లేపాక్షి, హిందూపురం, పరిగి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు అరికట్టడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మస్టర్లలో అవినీతి జరగడానికి ఆస్కారం లేకుండా కృషి చేస్తోంది. ఇంతవరకు ఉపాధి కూలీలు పనిలోకి రాకపోయినా క్షేత్ర సహాయకులు మస్టరు వేసే అవకాశం ఉండేది. తమకిష్టం లేని వారికి తొలగించే వీలుండేది. ఇకపై అలా జరగడానికి అవకాశం లేకుండా మార్పులు జరుగుతున్నాయి.



పక్కాగా వివరాల నమోదు..

ప్రస్తుతం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి కూలీల ఈ-కేవైసీ నమోదు చేస్తున్నారు. జాబ్‌కార్డుల వివరాలు సేకరిస్తున్నారు. దీంతో పనిలోకి వచ్చిన శ్రామికుడి ఫొటో తీసిన వెంటనే వారి పేరు, ఆధార్ కార్డు కనిపిస్తాయి. అనంతరం మస్టరు పడుతుంది. వారి స్థానంలో వేరే ఎవరైనా వచ్చి పని చేద్దామంటే కుదరదు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆధార్ అనుసంధానం పూర్తయింది. ఈ-కేవైసీ లింక్ చేసే పనులు గ్రామాల్లో క్షేత్ర సహాయకులు, ఉపాధి పథకం మేట్లు చేస్తున్నారు.

విధిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి

ఉపాధి హామీ పథకం పనులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ విధిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి. అలా చేయించుకోకుండా పనులకు వస్తే మస్టరు తీసుకోదు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న కూలీలతో ప్రస్తుతం ఈ ప్రక్రియ జరుగుతోంది. వలసలు వెళ్లి, అందుబాటులో లేని వారు గ్రామాలకు వచ్చి చేయించుకోవాలి.

-శివానందనాయక్, ఏపీడీ, హిందూపురం

ఉపాధ్యాయుడికి తాఖీదులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: తురకవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు అనారోగ్య సమస్యల కారణంగా విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, దీంతో విద్యార్థుల విద్యాభివృద్ధి కుంటుపడుతోందని తల్లిదండ్రులు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు ఫిర్యాదు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లడంతో విచారణకు ఆదేశించారు. ఎంఈఓ భాస్కర్ మంగళవారం పాఠశాలను తనిఖీ చేసి తల్లిదండ్రులతో విచారణ చేపట్టి ఉపాధ్యాయుడికి తాఖీదులు జారీ చేశారు. విచారణ నివేదికను డీఈఓకు పంపనున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులతో విచారణ చేపడుతున్న ఎంఈఓ భాస్కర్

చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడపాలి

పాఠశాల బస్సులు తనిఖీ చేసిన ఆర్టీవో అధికారులు

హిందూపురం, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులు నడిపే సమయంలో చోదకులు అప్రమత్తంగా ఉండాలని ఎంవీఐ వరప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో 95 పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. వీటిలో అత్యవసర ద్వారం, ఫైర్‌ఎస్టీమ్ పనిచేస్తుందా లేదా, బీమా, బస్సుకు సంబంధించిన దస్త్రాలు సక్రమంగా ఉన్నాయా, ఫిట్‌నెస్, చోదకుల లైసెన్స్ తదితర వాటిని పరిశీలించారు. బస్సు నడిపే సమయంలో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై చోదకులకు అవగాహన కల్పించారు. సహాయ ఎంవీఐ ఉదయ్‌కుమార్, రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల బస్సు చోదకులకు సూచనలు చేస్తున్న ఎంవీఐ వరప్రసాద్

బ్యాంకు ఉద్యోగుల నిరసన

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: 'పురం' బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బెంగళూరు రోడ్డులో ఉన్న కరూర్ వైశ్యాబ్యాంక్ వద్ద మంగళవారం బ్యాంకు ఉద్యోగులు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రైవేట్ బ్యాంకుల జాతీయీకరణ, క్లర్క్, సబ్ స్టాఫ్ ఉద్యోగుల శాశ్వత నియామకాలు ప్రధానమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రసన్నకుమార్, వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

డిమాండ్‌ల పత్రం చూపుతున్న బ్యాంకు ఉద్యోగులు

న్యాయస్థానాల సమస్యలు పరిష్కరించండి

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని వివిధ న్యాయస్థానాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావును స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నేరప్ప, న్యాయవాదులు ఇందాద్, శివశంకర్, కృష్ణమూర్తిలు మంగళవారం అమరావతిలో కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాదులు మాట్లాడుతూ గడిచిన మార్చి నుంచి జూనియర్ సివిల్ న్యాయమూర్తి లేక కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, ప్రత్యేక న్యాయస్థానాల భవనాలు కూల్చివేశారని, వీటిస్థానంలో కొత్తభవనాలు నిర్మించాలని, ప్రస్తుతం రెండు చోట్ల కోర్టులు కొనసాగుతున్నందున అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి స్పందించారని, కోర్టు సముదాయం నిర్మించాలంటే దాదాపు 10 ఎకరాల భూమి అవసరమని, స్థానిక శాసనసభ్యుడు బాలకృష్ణ ద్వారా ఆ భూమి కేటాయించేలా చూడాలని న్యాయమూర్తి సూచించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వివరించారు.

హైకోర్టు న్యాయమూర్తికి విన్నవిస్తున్న పురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాదులు

గొలుసు చోరీ నిందితుడి అరెస్టు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు శివారెడ్డి భార్య ప్రభావతికి చెందిన బంగారు గొలుసు చోరీ కేసులో నిందితుడు గోవర్ధన్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై రమేశ్ బాబు, ఏఎస్సై దేవానంద్ తెలిపారు. గుడిబండ మండలం కాటేపల్లికి చెందిన గోవర్ధన్ సోమవారం పట్టపగలే ఇంటివద్దకు వెళ్లి ప్రభావతి మెడలో ఉన్న రూ.6 లక్షల విలువ గల ఐదు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గాలింపు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం పెనుకొండ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఏఎస్సై వివరించారు.

బడికి నీటిశుద్ధి యంత్రం వితరణ

వానవోలు (గోరంట్ల), న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుద్ధజలం లేక చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పూర్వవిద్యార్థులు, గ్రామస్థులు కలిసి నీటిశుద్ధి యంత్రాన్ని వితరణ చేసినట్లు హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీంతో పాఠశాలలో మంచినీటి సమస్య తీరిందని, విద్యార్థులు తాగడానికి శుద్ధజలం అందుతోందని తెలిపారు. పాఠశాల ఛైర్మన్ రామాంజనేయులు, వైస్‌ఛైర్మన్ ఈశ్వరమ్మలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో ప్రారంభించిన నీటిశుద్ధి యంత్రం

రహదారిలో దుకాణాలను తొలగించండి

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి బస్టాండు నుంచి నంది విగ్రహం వరకు ప్రధాన రహదారికి ఆనుకునే చికెన్, కబాబ్ సెంటర్లు, ఇతర దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్రుద్దీన్‌ఖాన్, జబీవుల్లా, అల్లాబకాష్, తిప్పారెడ్డి, నాగేంద్ర తదితరులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజును కలిసి వాటిని తొలగించాలని వినతి పత్రం అందజేశారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

పరిగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కాలినడకన వెళుతున్నారని వారి కోసం రవాణా శాఖ అధికారులు ప్రత్యేకంగా బస్సులను నడిపేందుకు తగు చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు ఆర్టీసీ అధికారులను కోరారు. మంగళవారం పరిగిలో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సవిత అధ్యక్షతన, ఎంపీడీవో రెడ్డప్ప ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు.

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని ఎంపీడీవో రామారావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా గురుమూర్తి హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు.

పేదోడి సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

మడకశిర, న్యూస్‌టుడే : ప్రతి పేదవాడికి జీవితంలో ఏకైక కల సొంతిల్లు నిర్మించుకోవడమే అని, దాన్ని సాకారం చేసేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నగర పంచాయతీ పరిధిలోని పీఎంఏవై 2.0 కింద 70మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. బుధవారం మడకశిరలో ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలో ఇల్లు లేని ప్రతి పేదవాడిని గుర్తించి పార్టీలు, కుల, మతాలతో సంబంధం లేకుండా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు తేజ

గోరంట్ల, న్యూస్‌టుడే: కదిరి డిగ్రీ కళాశాలలో జరిగిన హ్యాండ్‌బాల్ జిల్లాస్థాయి పోటీల్లో గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి తేజ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఈశ్వరప్రసాద్ తెలిపారు. పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈవిద్యార్థి పాల్గొంటాడని పేర్కొన్నారు. పీడీ అజీంబాషా, ఉపాధ్యాయ బృందం మంగళవారం విద్యార్థిని అభినందించారు.

ఎంపికైన విద్యార్థితో ఉపాధ్యాయులు

జూడోలో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కాకినాడలో ఈనెల 7నుంచి 9వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో హిందూపురం కేజీబీవీ విద్యార్థిని డి.సానియా కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు మాధవి, పీఈటీ సావిత్రి, కోచ్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు

చౌడమ్మకు ఒడి బియ్యం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కొటిపి రోడ్డులో ఉన్న చౌడమ్మ ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకుని మంగళవారం అమ్మవారికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, పుష్పార్చన చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఒడి బియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

తమలపాకుల అలంకరణలో చౌడమ్మ అమ్మవారి

ట్యాంకు నిరుపయోగం

రామయ్యనహట్టి గ్రామంలో నీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. నీటి కోసం దూరం వెళ్లాల్సి వస్తోందని, ట్యాంకుకు నీరు నింపి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎస్ఆర్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సత్యప్రకాశ్ మాట్లాడుతూ నీరు నింపి సరఫరా చేస్తామన్నారు. -న్యూస్‌టుడే, గుడిబండ

బీటీ రోడ్డు నిర్మాణం ఎప్పుడో?

ఆర్.జీ.పల్లి ప్రధాన రహదారి నుంచి హనుమనపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. నాలుగు కి.మి. మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి గుంతలు ఏర్పడి వాహనాదారులు, విద్యార్థులు నరక యాతన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తారురోడ్డు వేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, అగళి

రహదారిపై చెత్త.. తొలగక చింత

కొడికొండ చెక్‌పోస్టు మొరంపల్లిక్రాస్ సమీపంలో రోడ్డుపై చెత్త, చెదారం, మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. మూడు నెలలైనా తొలగించక పోవడంతో దుర్వాసన వస్తోందని చోదకులు వాపోతున్నారు. ఈ విషయంపై సర్పంచి మురళీమోహన్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్మికులను పంపి శుభ్రం చేయిస్తామన్నారు. -న్యూస్‌టుడే, చిలమత్తూరు

దాహం తీర్చని నీటి తొట్టె

ముతుకూరులో కట్టిన పశువుల నీటి తొట్టె పిచ్చిమొక్కలు పెరిగి నిరుపయోగంగా మారింది. పశువుల దాహం తీర్చేందుకు నిర్మించినా లక్ష్యం నెరవేరలేదు. ఇప్పటికైనా తొట్టెలో ఉన్న మట్టి, పిచ్చి మొక్కలు తొలగించి నీరు నింపాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అమరీశ్ మాట్లాడుతూ తొట్టెలో నీరు నింపి పశువుల దాహం తీర్చుతామన్నారు. -న్యూస్‌టుడే, గుడిబండ

అంగన్‌వాడీ భవనం పూర్తయ్యేదెన్నడో?

ఆర్.వద్రహట్టిలో అంగన్‌వాడీ భవనం అర్ధాంతరంగా ఆగింది. ఎనిమిదేళ్ల క్రితం పనులు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారు. గుత్తేదారుకు బిల్లులు సరిపోవడం లేదని బండపరుపు, వాకిళ్లు, కిటికీల పనులు చేయలేదు. ఈ విషయంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతిని వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తయ్యేలా చూస్తామన్నారు. -న్యూస్‌టుడే, రొళ్ల

ఎండిన చెట్లు.. రాలుతున్న కొమ్మలు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా..?

ఉగ్రేపల్లి వద్ద ఎండిన చెట్టు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాన రహదారుల పక్కన పెద్దపెద్ద వృక్షాలు ఎండి కొమ్మలు విరిగిపడే స్థితిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం, మడకశిర మండలాల్లో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారుల పక్కన ఎండిన చెట్లు ఉండడంతో ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

- మడకశిర మండలం మెళవాయి నుంచి గుడిబండ మండలం భూతప్ప కనుమ వరకు ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా ఎండిన చెట్లు ఉన్నాయి. ఈ రహదారిలో గుడిబండ, అమరాపురం మండలాలకు నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. తడకలపల్లి వద్ద ఎల్లోటి క్రాసులో భారీ వృక్షం ఎండింది. తరచూ కొమ్మలు విరిగి పడుతున్నాయి.
- అమరాపురం మండలం నిద్రగట్ట రోడ్డు పక్కన చెరువు కట్టపై వేప చెట్టు ఎండిపోయింది. బసవనపల్లి, హనుమంతనపల్లి ప్రధాన రోడ్డుపక్కన రెండు చెట్లు ఎండి కొమ్మలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.
- గుడిబండ మండలం కేకేపాళ్యం, తిమ్మలాపురం, మోరుబాగల్, గుణేమోరుబాగల్, ఎస్.రాయాపురం, కేఎన్‌పల్లి తదితర గ్రామాల రహదారుల్లో చెట్లు ఎండి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి..
- కరికెర కేజీబీవీలో చదువుతున్న కుమార్తెను చూసేందుకు వెళ్లిన ఆ తల్లికి అదే ఆకరి చూపయ్యింది. మూడు నెలల క్రితం కె.నాగేపల్లి వద్ద చిగతుర్పి రోడ్డులో ద్విచక్రవాహనంలో వెళ్తున్న భార్యాభర్తలపై చెట్టు కొమ్మ విరిగి పడి భార్య మృతి చెందింది.

ఆర్‌అండ్‌బీ అధికారులు నివేదిక ఇవ్వాలి

రహదారుల్లో ఎండిన చెట్లకు సంబంధించి ఆర్‌అండ్‌బీ అధికారులు నివేదిక తయారుచేసి జిల్లా అటవీశాఖ అధికారులకు పంపాలి. అక్కడి నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎండిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపడతాం. -చాంప్లానాయక్, అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మడకశిర

కూటమి పాలనలోనే పరిశ్రమల రాక

పీహెచ్‌ఏ నిర్మాణానికి వర్చువల్ విధానంలో సీఎం పనుల ప్రారంభం

పెనుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు తరలిరావడం శుభపరిణామమని ఎంపీ బీకే పార్థసారథి అన్నారు. మంగళవారం పెనుకొండ మండలంలోని అమ్మవారిపల్లి ఇండస్ట్రియల్ పార్కులో కియా అనుబంధ పరిశ్రమ పీహెచ్‌ఏ నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి వర్చువల్ విధానంలో పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. 2014-19లో ఉమ్మడి జిల్లాలోని వెనుకబడిన ప్రాంతం పెనుకొండలో కియా పరిశ్రమను తెదేపా తీసుకొచ్చిందని గుర్తుచేశారు. కియా రాకతో ఈప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందింది. 2019-24లో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వచ్చిన పరిశ్రమలు తిరిగివెళ్లాయని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు చూస్తోందన్నారు. ఈనెల14, 15, 16తేదీల్లో విశాఖపట్నంలో పరిశ్రమలకు సంబంధించి సమ్మిట్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే రూ.లక్షలకోట్లు పెట్టుబడులతో అనేక పరిశ్రమలకు ఎంవోయూలు జరిగాయన్నారు. ఎన్నికల హామీ మేరకు 20లక్షల ఉద్యోగాలు కచ్చితంగా ఇస్తామన్నారు. పీహెచ్‌ఏ ఎండీ మన్‌సట్‌కిమ్, డైరెక్టర్ బ్యోంగ్‌సమ్‌కిమ్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, ఏపీఐఐసీ డీజడ్‌ఎం దేవకాంతమ్మ, నైపుణ్యాభివృద్ధిసంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, తహసీల్దార్ స్వాతి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ బీకే పార్థసారథి

పదోతరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

అగళి, న్యూస్‌టుడే: 2025-26 సంవత్సరంలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం విద్యాశాఖ సహాయ కమిషనర్ లాజర్, పెనుకొండ డీవైఈవో జాన్‌రెడ్డప్ప పరిశీలించారు. అగళిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించి కేంద్రంలోని వసతులు, గదులు, డెస్కులు, ఫ్యాన్లు, మంచి నీటి సౌకర్యంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆవాస్ యోజన సర్వే వేగవంతం

మడకశిర గ్రామీణం : ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరు చేసేందుకు అధికారులు సర్వే వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం జమ్మానుపల్లి గ్రామంలో గృహ నిర్మాణశాఖ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మనోజ్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గజేంద్ర, స్థానిక తెదేపా నాయకులు మొబైల్ యాప్‌లో అర్హులైన లబ్ధిదారుల వివరాల నమోదు కార్యక్రమం చేపట్టారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి సత్యకుమార్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ పంపిణీ చేశారు. 25 మందికి రూ.35 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ, గ్రామీణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర, నాయకులు వీరనారప్ప, రాజు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల నమోదు విషయంలో ఉద్యోగుల నిరసన

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంక్రిమెంట్లు, అరియర్స్, మెడికల్ బిల్లులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో పురపాలక శాఖాధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ వార్డు సచివాలయ ఉద్యోగులు నిరసన తెలిపారు. మంగళవారం సంబంధిత శాఖ కార్యాలయం వద్ద ఉద్యోగులు కింద కూర్చుని నిరసన తెలియజేశారు. ఐదు నెలలుగా ఇంక్రిమెంట్లు సక్రమంగా నమోదు చేయడం లేదని ఆరోపించారు. ఉద్యోగుల బిల్లులను ఆన్‌లైన్లో నమోదు చేయకపోవడంతో వేతనాలు సక్రమంగా అందడం లేదన్నారు. కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అనంతరం పురపాలక శాఖ అధికారులు జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మారిన విధానాలను అనుసరిద్దాం: ఎమ్మెల్యే

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట, నాయకులు

కదిరి, న్యూస్‌టుడే: తెదేపా అధిష్ఠానం విధానాల్లో తీసుకొచ్చిన మార్పులకు అనుగుణంగా శ్రేణులు నడుచుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. కదిరిలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నూతనంగా ఎన్నికైన క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జులకు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. కేకు కట్ చేసి శ్రేణులతో సంతోషం పంచుకున్నారు. బాధ్యతలు చేపట్టిన మున్సిపాలిటీ, మండలాలకు చెందిన వారందరినీ సత్కరించారు. క్షేత్ర స్థాయిలో నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ పటిష్ఠంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, వాహిద్, మనోహర్‌నాయుడు, కృష్ణమూర్తి, రాజశేఖచారి, మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లైన్‌మెన్ మృతదేహానికి నివాళి

కదిరి గ్రామీణం: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ పర్తిగడ్డ గ్రామానికి చెందిన లైన్‌మెన్ రమేష్ సోమవారం హిందూపురం పట్టణ సమీపంలో విధుల్లో ఉండగా ప్రమాదానికి గురై మరణించాడు. మంగళవారం మృతదేహాన్ని లైన్‌మెన్ స్వగ్రామానికి తీసుకురావడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మృతదేహానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

డ్రైనేజీ ఒకటి.. కాలువలు రెండు

అర్థం కాని నిర్మాణం అంటూ పలువురి అభిప్రాయం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: డ్రైనేజీ నిర్మాణం ఒకటే.. అందులో కాలువలు మాత్రం రెండున్నాయి. వెడల్పు ఒకవైపు పెరిగి, మరోవైపు తగ్గింది నిర్మించారు. రూ.23 కోట్లతో ముదిగుబ్బలోని ప్రధాన రహదారికిరువైపులా డ్రైనేజీ కాలువలు, నూతన రహదారి నిర్మించేందుకు జులైలో పనులు ప్రారంభించారు. నాయీబ్రాహ్మణ కాలనీ నుంచి బస్టాండ్ కూడలి వరకు కాలువ నిర్మాణాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం రైల్వేస్టేషన్ రోడ్డు నుంచి కదిరి రోడ్డులోని పెట్రోలు బంకు దాకా కాలువ పనులు కొనసాగుతున్నాయి. నిర్మాణంలో నాణ్యతలేదని పలుసార్లు సీపీఎం నాయకులు అధికారులకు వినతిపత్రాలు అందించారు. అయినా కాలువ నిర్మాణాల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాలువలో.. కాలువ నిర్మిస్తూ

కదిరి రోడ్డులో గతంలోనే ఎగువ ప్రాంతం నుంచి దిగువకు రోడ్డుకిరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించారు. పాత దాన్ని తొలగించకుండా దానికి సమాంతరంగానే తక్కువ వెడల్పుతో ప్రస్తుత నిర్మాణం చేపడుతున్నారు. 1.75 మీటర్ల డ్రైనేజీ వెడల్పు ఉండాల్సి ఉండగా పాత కాలువను అందులోకి వచ్చేలా నిర్మించడంతో వెడల్పు తగ్గి ఒక మీటరు మాత్రమే ఉంది. పైనుంచి చూస్తే వెడల్పుగా ఉన్నట్లు కనిపించినా పాత కాలువను కలిపి నిర్మించడంతో డ్రైనేజీ ఇరుకుగా మారింది. దీంతో పెద్ద ఎత్తున నీరు వచ్చినపుడు ప్రవాహానికి ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. వచ్చే వర్షాకాలంలో డ్రైనేజీలో నీరు మొత్తం ఎక్కడికక్కడ స్తంభించిపోయే ఆస్కారం ఉంది. కాలువ వెడల్పు చేస్తే భవిష్యత్తులో సమస్య ఉండదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పాత డ్రైనేజీ పక్కనే నూతనంగా నిర్మిస్తున్న కాలువ

బాగుందని తొలగించలేదు

- లక్ష్మీనరసయ్య, ఎన్‌హెచ్ ఏఈ

పాతకాలువ బాగుండటంతో దాన్ని తొలగించలేదు. అదే కాలువకు సమానంగా కొత్తది నిర్మిస్తున్నాం. రెండింటిని కలపడంతో నీటి ప్రవాహానికి ఎలాంటి సమస్య రాదు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : ఓడీసీ నుంచి ఆకుతోటపల్లికి వెళ్లే రహదారిలో రోడ్డుకిరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగాయి. మలుపులు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

- రామకృష్ణ, ఆకుతోటపల్లి

సమాధానం : సర్పంచితో మాట్లాడి ముళ్ల చెట్లు తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

సమస్య : ఓడీసీ బీసీ కాలనీలో పలుచోట్ల కొన్ని రోజులుగా వీధిదీపాలు వెలగడం లేదు.

- బాబాజాన్, స్థానికుడు, ఓబుళదేవరచెరువు.

సమాధానం : వీధిదీపాలు వెలిగేలా చూస్తాం.

(పైరెండు సమస్యలకు పంచాయతీ కార్యదర్శి శంకరప్ప సమాధానం ఇచ్చారు)

– న్యూస్‌టుడే, ఓబుళదేవరచెరువు

సమస్య : మండల పరిధిలోని సున్నపుగుట్ట తండా ప్రధాన రహదారిలో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో పట్టణానికి వెళ్లే ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. **- రవినాయక్, గ్రామస్థుడు**

సమస్య : మండల పరిధిలోని సున్నపుగుట్టతండాలో సీసీ రహదారులపైకి ఇళ్లలోని మురుగు పారబోస్తున్నారు. దీంతో రహదారి దెబ్బతిని, రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

- రామాంజులు, స్థానికుడు

సమాధానం: ప్రధాన రహదారిలో చెత్తను తొలగించడంతో పాటు, సీసీ రహదారులపై మురుగు పారేయకుండా గ్రామస్థులకు అవగాహన కల్పిస్తాం.

(పై ప్రశ్నలకు కుమ్మరవాండ్లపల్లి ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ సమాధానం ఇచ్చారు.)

పిచ్చిమొక్కల తొలగింపు

కదిరి గ్రామీణం, గాండ్లపెంట, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పోరెడ్డివారిపల్లి సమీపంలో నిర్మించిన నీటి తొట్టె చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను ఉపాధి అధికారులు తొలగింపజేశారు. ఈనాడులో సోమవారం ప్రచురించిన 'నిర్లక్ష్యంగా నీటి తొట్ల నిర్వహణ' అనే కథనానికి అధికారులు స్పందించారు. నీటి తొట్టె చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, అపరిశుభ్ర నీటిని తొలగించారు. కుళాయిలు ఏర్పాటు చేసి నీరు నింపారు.

పొలాలకు దారి పరిశీలన

గాండ్లపెంట, న్యూస్‌టుడే : మండల పరిధిలోని చామాచేనుబైలు గ్రామం పత్రావాండ్లపల్లి సమీపంలో ఉన్న గంగాద్రికి చెందిన పొలాలకు వెళ్లే దారిని మండల రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు పరిశీలించారు. గంగాద్రికి చెందిన పొలం సర్వేనంబర్ 28, 30 లలో వేరుసెనగ పంట సాగు చేశారు. పంట కోత కోశాక తీసుకెళ్లడానికి దారి లేకపోవడంతో రెవెన్యూ దారి చూపాలని అధికారులను కోరారు. స్పందించిన అధికారులు పరిశీలించి మిగతా రైతులతో మాట్లాడి దారి ఏర్పాటుకు చర్యలు చేపడతామని మండల సర్వేయర్ చందన, వీఆర్వోలు చంద్ర, రామమోహన్ తెలిపారు.

బోధనేతర పనుల ఒత్తిడి వద్దు : ఫ్యాప్టో

నంబులపూలకుంట, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులపై బోధనేతర పనులు చేయాలంటూ ఒత్తిడి చేయొద్దని ఫ్యాప్టో ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి గౌస్‌లాజమ్ అన్నారు. గత నెల 10న ఉన్నతాధికారులకు పిల్లల హాజరు, మధ్యాహ్న భోజనం, పరీక్షల నిర్వహణ తప్పా మిగతా బోధనేతర పనులను బహిష్కరిస్తున్నట్లు విన్నవించామన్నారు.

యథావిధిగా పట్టణానికి నీటి సరఫరా

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని తిక్కస్వామిగుడి వద్ద ఫిల్టరేషన్ పాయింట్లో మరమ్మతుల కారణంగా ఈ నెల 11, 12, 13వ తేదీల్లో పట్టణానికి నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని రెండు రోజుల క్రితం పురపాలక శాఖాధికారులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈ మరమ్మతుల పనులను కొద్ది రోజులపాటు వాయిదాను వేసుకున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ సాయికృష్ణ తెలిపారు.

డ్వాక్రాబజార్ గోడపత్రాల విడుదల

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత డ్వాక్రా బజార్ 2025 ప్రచార గోడ పత్రాలను మంత్రులు విడుదల చేశారు. మంగళవారం సాయిఆరామంలో మంత్రులు అనగాని సత్యకుమార్, పయ్యావుల కేశవ్, ఆనం రాంనారాయణరెడ్డి, సత్యకుమార్, సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 15 నుండి 25 వరకు స్వయం సహాయక సంఘాల, గ్రామీణ కళాకారులు తయారు చేసిన, చేనేత హస్త కళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు డ్వాక్రా బజార్లో అమ్మకాల నిమిత్తం స్టాళ్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంగీత నృత్య ప్రదర్శనలు శిల్పారామంలో ఉచితంగా నిర్వహించనున్నారు.

రాయితీతో ఉలవ విత్తనాలు

గాండ్లపెంట, న్యూస్‌టుడే : ప్రత్యామ్నాయ ఉలవ విత్తనాలు 80 శాతం రాయితీతో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఏఓ షాదాబ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మల్లమీదపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరిలో వచ్చే దోమపోటు తెగుళ్ల నివారణకు తీసుకోవాలసిన జాగ్రత్తలు తెలియజేశారు. 50 కిలోల జిప్సం రూ.195 అందుబాటులో ఉందని ఎకరాకు నాలుగు బస్తాలు రబీలో వేరుసెనగకు వాడుకోవాలని ఏడీఏ సనావుల్లా సూచించారు.

సోలార్ విద్యుత్తు సద్వినియోగం చేసుకోండి

కదిరి, న్యూస్‌టుడే: ప్రజలు సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కృష్ణదేవ్ తెలిపారు. కదిరి పట్టణంలో సాయినాథ్‌కు 2 కేడబ్ల్యూఎస్ పద్ధతి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సోలార్ తీసుకున్న లబ్ధిదారుకు బహుమతి, ఒప్పంద పత్రాన్ని అందజేశారు. సోలార్‌ను ఏర్పాటు చేసుకోవటంతో రూ.78వేల రాయితీ వస్తుందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్తును పొందేందుకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గ్రామస్థులకు చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న అధికారులు

చెత్తసేకరణ బుట్టల పంపిణీ

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కదిరి కుంట్లపల్లి గ్రామంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రూ. 50 వేలు విలువ చేసే చెత్త సేకరణ బుట్టలు గ్రామ సచివాలయం వద్ద గ్రామస్థులకు పంపిణీ చేశారు. చెత్తసేకరణ కోసం ఇంటి వద్దకు వచ్చే గ్రీన్ అంబాసిడర్‌కు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయడానికి సుమారు 700 బుట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచి రజనీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, మాజీ ఎంపీపీ చక్రవర్ధన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు గృహ నిర్మాణాలకు మంత్రి భూమిపూజ

ధర్మవరం: పట్టణంలోని చంద్రబాబునగర్‌లో నేడు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భూమి పూజ చేయనున్నారు. ఇదే ప్రాంతంలో నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలను మంత్రి ప్రారంభించనున్నారని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ తెలిపారు.

వీఆర్వోల మండల కమిటీ ఎంపిక

కనగానపల్లి: రెవెన్యూ శాఖలో వీఆర్వోల మండల కమిటీ సభ్యులను ఎంపిక చేసినట్లు తహసీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల కమిటీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడు చెన్నకేశవ, ఉపాధ్యక్షురాలు శ్వేత, కార్యదర్శులు చంద్ర, పెద్దన్న, మారుతీ ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు చెప్పారు.

మంత్రి పయ్యావులకు గురువు ఆశీర్వాదం



పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి విద్యా సంస్థల్లో విద్యాభ్యాసం చేయించిన గురువు గంగాధర్‌శాస్త్రిని మంత్రి పయ్యావుల కేశవ్ కలిసి, పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు. మంగళవారం సత్యసాయి శత జయంతి వేడుకల ఏర్పాట్లు పరిశీలించి, అధికారులతో సమీక్షించేందుకు మంత్రి పుట్టపర్తి విచ్చేశారు. శాంతిభవన్ అతిథి గృహంలో మంత్రిని గురువు వచ్చి కలిశారు. నా దగ్గర చదువుకున్న వ్యక్తి రాష్ట్ర ఆర్థిక మంత్రి కావడం ఎంతో సంతోషంగా ఉందని గురువు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి భావోద్వేగానికి గురయ్యారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌడప్ప

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి బార్ అసోసియేషన్ సభ్యులు రెండురోజుల పాటు విధులను బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చౌడప్ప తెలియజేశారు. మంగళవారం సమావేశమైన న్యాయవాదులు తిరుపతి న్యాయవాది రాజశేఖర్‌పై పుత్తూరు న్యాయస్థానం ఆవరణలో ఓ వ్యక్తి దాడిచేయడాన్ని ఖండించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదికి మద్దతుగా బుధవారం నుంచి రెండురోజుల పాటు విధులు బహిష్కరిస్తున్నట్లు తీర్మానించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కంకర దారిలో.. అవస్థల ప్రయాణం



ముదిగుబ్బ మండలంలోని మల్లేపల్లి, ఆకుతోటపల్లి గ్రామానికి వెళ్లే రహదారి కంకరతేలి అధ్వానంగా మారింది. పదేళ్ల క్రితం నిర్మించిన రోడ్డు కావడంతో పూర్తిగా రూపు కోల్పోయింది. ఆటోలు, ద్విచక్ర వాహన చోదకులు వెళ్లాలంటే నరక యాతన అనుభవిస్తున్నారు. వృద్ధులు, వికలాంగులు అయితే ఆటోల్లో వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డుబాగుచేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

మలుపులో.. మరమ్మతు మరిచారు

కదిరి పట్టణం అడపాలవీధిలో కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. అగ్నిమాపక కేంద్రం సమీపంలోని వీధిలోని మలుపులో కల్వర్టు పాడైంది. ప్రమాదాలు నివారించే క్రమంలో స్థానికులు కాలువపై బండను అమర్చారు. రద్దీసమయంలో ఆదమరిచిన వాహనచోదకులు ప్రమాదం బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సమస్యను మున్సిపల్ ఏఈ సందీప్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **– న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

లీకేజీతో విద్యార్థులకు ఇబ్బందులు

పులిగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీ గుండా వెళ్లిన పంచాయతీ పైపులైన్ లీక్ అవుతుండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పాఠశాల ముఖద్వారం మడుగును తలపిస్తోంది. విద్యార్థులు లోపలికి వెళ్లాలన్నా, బయటికి రావాలన్నా, అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి మానసను వివరణ కోరగా.. వెంటనే మరమ్మతులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, తలుపుల**

ఆలయ నిర్మాణానికి విరాళం

తాడిమర్రి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని భీమరాయుని పేట గ్రామంలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ, ధ్వజస్తంభ నిర్మాణం ఈ నెల 12, 13, 14వ తేదీల్లో చేపడుతున్నారు. ఆలయంలోని మూలవిరాట్టు విగ్రహాల ఏర్పాటుకు అయ్యే ఖర్చును పిన్నదరి గ్రామ మాజీ సర్పంచి, తెదేపా నాయకుడు బసినేని విశ్వనాథ్ భరించనున్నారు. మంగళవారం నగదును గ్రామపెద్దలకు ఆయన అందజేశారు.

పెయ్యదూడలతో మరింత అభివృద్ధి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: పెయ్యదూడలతో మరిన్ని పాడి ఆవులను అభివృద్ధి చేయవచ్చని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి వెంకటేసులు తెలిపారు. మంగళవారం ముదిగుబ్బలోని సానేవారిపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం నిర్వహించారు. ఉచితంగా రూ.20వేలు విలువచేసే మందులను రైతులకు అందించారు. కార్యక్రమంలో పశువైద్య సహాయ శస్త్రచికిత్స అధికారి శ్రీకాంత్, ముదిగుబ్బ పశువైద్యాధికారి రామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామ సమీపంలో మంగళవారం ఐదుగురు జూదరులను ధర్మవరం గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. గ్రామీణ ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది జూద స్థావరాలపై దాడులు చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి వారి నుంచి రూ.10,150 నగదు స్వాధీనం చేసుకున్నామని గ్రామీణ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

ఆజాద్ సేవలు చిరస్మరణీయం



మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: భారత తొలివిద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కదిరిలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షాన్‌వాజ్, పార్టీ నాయకులు అబుల్‌కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా అక్షరాస్యత పెంచేందుకు తీసుకొచ్చిన సంస్కరణలను వివరించారు.

బుక్కపట్నం: మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ మక్బూల్ హుసేన్ తెలిపారు. మంగళవారం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యాదినోత్సవాన్ని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఓబులేసు, శ్రీనివాసులు, రవికుమార్, రాజ్‌మహమ్మద్ పాల్గొన్నారు.

కదిరి: దేశంలోని విద్యారంగంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విప్లవాత్మక మార్పులు తెచ్చారని ప్రిన్సిపల్ స్మిత తెలిపారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం జాతీయ ఆజాద్ జయంతి నాడు జాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలను జరిపి, ప్రతిభావంతులకు బహుమతులను ప్రదానం చేశారు.

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : భారత విద్యారంగంలో నూతన ఆవిష్కరణలో ఆద్యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు కళాశాలల్లో మౌలానా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడపాలి

హిందూపురం, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులు నడిపే సమయంలో చోదకులు అప్రమత్తంగా ఉండాలని ఎంవీఐ వరప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో 95 పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. వీటిలో అత్యవసర ద్వారం, ఫైర్‌ఎస్టీమ్ పనిచేస్తుందా లేదా, బీమా, బస్సుకు సంబంధించిన దస్త్రాలు సక్రమంగా ఉన్నాయా, ఫిట్‌నెస్, చోదకుల లైసెన్స్ తదితర వాటిని పరిశీలించారు. బస్సు నడిపే సమయంలో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై చోదకులకు అవగాహన కల్పించారు. సహాయ ఎంవీఐ ఉదయ్ కుమార్, రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల బస్సు చోదకులకు సూచనలు చేస్తున్న ఎంవీఐ వరప్రసాద్

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థికి సత్కారం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే : 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో శిరిష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. తూర్పునడిమిపల్లి పాఠశాలలో విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాధవ ఆచారి, మహేశ్వరరెడ్డి, ఆనంద్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుహాసినిలు సత్కరించారు.

విద్యార్థినులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

నీరు పుష్కలంగా.. బోరుబావి నిరుపయోగంగా

మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో ఉన్న దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డుకు ఆనుకొని ఉన్న బోరుబావి, తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా ఉన్నాయి. తాగునీరు పుష్కలంగా ఉన్నప్పటికీ బావి వృథాగా మిగిలిపోయింది. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో పాటు గతంలో బస్టాండు సమీపంలో ఉన్న విజయలక్ష్మి, దాదాసాహెబ్ కాలనీలకు తాగునీటి ఎద్దడి సమస్య తీర్చేందుకు ఖర్చు చేసిన రూ.4 లక్షల పంచాయతీ నిధులు నిరుపయోగంగా మారాయి. దాదాపు మూడేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇలానే ఉంటే బోరుకు అమర్చిన మోటారు మరమ్మతుకు గురి అయ్యే అవకాశం ఉంది. బోరుబావిని వినియోగంలోకి తేవాలని మండలకేంద్ర ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి నరేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా తాగునీరు బోరుబావిని వినియోగంలోకి తీసుకోని వస్తాం. **- న్యూస్‌టుడే, నల్లచెరువు**

'ఆస్తి విషయంలో మోసం చేశారు'

తనకల్లు, న్యూస్‌టుడే: తమ తాత తమ్ముడు భూక్యా బీమ్లానాయక్‌కు సంతానం లేనందున తన తండ్రి భూక్యా శంకర్‌నాయక్‌కు 40 ఏళ్ల క్రితం దానంగా ఇచ్చిన ఆస్తిని ఆన్‌లైన్‌లో ఎక్కించుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నారని శంకర్‌నాయక్ కుమారుడు రమేష్ నాయక్ ఆరోపించారు. మంగళవారం తనకల్లులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంలోని రామ్లానాయక్‌తండాకు చెందిన తన తండ్రి శంకర్‌నాయక్‌కు సర్వేనంబరు 2025 -1లో 2.5 ఎకరాలు తాత ద్వారా ఆస్తి సంక్రమించిందన్నారు. 40 ఏళ్లకు పైగా అనుభవంలో ఉన్నామని తెలిపారు. మేనత్త కుమారుడు కొర్రా రమణనాయక్ తమకు తెలియకుండా ఆన్‌లైన్‌లోకి ఎక్కించుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.

లారీ బోల్తా.. వ్యక్తి మృతి

నల్లచెరువు, న్యూస్‌టుడే: లారీ అదుపుతప్పి బోల్తాపడిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కడప జిల్లా ప్రొద్దుటూరు దగ్గర సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తండ్రి సుబ్బరాయుడు(50), కుమారుడు సుబ్బరాయుడు కలిసి వరి ధాన్యం మూటలు లారీకి వేసుకొని, బంగారుపాళ్యంలో విక్రయించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా నల్లచెరువు మండలంలోని ఆదర్శపాఠశాల సమీపంలోని 42వ జాతీయ రహదారిపై లారీ అదుపుతప్పి డివైడరును ఢీకొని బోల్తాపడింది. వాహనం నడుపుతున్న తండ్రి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మారుతీ నగర్‌లోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన కర్ణాటక మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ జిల్లా అధికారులు తెలిపిన వివరాల మేరకు.. కదిరిలోని మద్యం దుకాణంలో భాగస్వామి అయిన జహా అనే వ్యక్తి వాటాను తోటి యజమానులు వెనక్కి ఇచ్చేశారు. మద్యం దుకాణ యజమానులపై కోపంతో జహా కర్ణాటక నుంచి టెట్రాపాకెట్లను అక్రమంగా తీసుకొచ్చి ఇంట్లో నిల్వ ఉంచి అధికధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు దాడిచేసి 35 కేసుల మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ జిల్లా అధికారి గోవిందునాయక్ తెలిపారు.

ADDING SURNAME TO EXISTING NAME

I, **ANJANEYULU** S/o Ramana, Residing at D.No. 1-541-1, Santhi Nagar, Dharmavaram (Mandal), Sri Sathyasai District, Andhra Pradesh - 515671. Do hereby Solemnly declare that I have Added the Surname **"VENGACHOTIL"** to my Existing Name **ANJANEYULU.** Henceforth, I Shall be Known and Addressed as **VENGACHOTIL ANJANEYULU** for All Official, Legal and Personal Purposes.

(c) eenadu

పండగొచ్చేసింది..!

సిక్కోలు పుస్తక మహోత్సవం ఆరంభం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

సిక్కోలు పుస్తక మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం సాహితీ ప్రియులతో సందడిగా మారింది. ఎమ్మెల్యే గొండు శంకర్ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పుస్తకాలు, ఇతర ప్రదర్శనలను తిలకించారు. ★ సిక్కోలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కణుగుల సుధీర్, మాజీ ఎంపీ డా.డీవీజీ శంకరరావు ప్రసంగిస్తూ నేటి తరం వికాసానికి ఇలాంటి పుస్తక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. రచయిత నల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగిన సభలో నిర్వాహకులు కేతవరపు శ్రీనివాస్, గొంటి గిరిధర్, కంచరాన భుజంగరావు, సుధాకరరావు, అతిథులు మానాపురం రాజ చంద్రశేఖర్, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, రచయిత సిరికి స్వామినాయుడు, పలువురు కవులు పాల్గొన్నారు.

★ తొలిరోజు కాళీపట్నం రామారావు సాహిత్య వేదికపై ప్రముఖ రచయిత గంటేడ గౌరునాయుడు రాసిన 'నదికీ ఓ భాష ఉంది', సిరికి స్వామినాయుడు రచించిన 'శతర' పుస్తకాలను ఆవిష్కరించారు.

ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్, మాజీ ఎంపీ శంకరరావు తదితరులు

పుస్తకాలను పరిశీలిస్తున్న యువత

★ **ఆకట్టుకున్న ప్రదర్శనలు..:** డా. టి. నీరజా సుబ్రహ్మణ్యం, సౌమ్య బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, పలాస పాలిన శంకర్ బృందం తప్పెటగుళ్ల ప్రదర్శన, కవులు, రచయితల కవితాగానం, కళాశాల విద్యార్థుల నృత్యాలు, కె.ఎల్.ఎన్. మ్యూజిక్ స్కూల్ పిల్లలు సినీ గీతాలాపనలు ఆకట్టుకున్నాయి.

తప్పెటగుళ్ల ప్రదర్శన

నేటి కార్యక్రమాలు..: బుధవారం సాయంత్రం 'ఆఖరిమెట్టు', 'కూన కథలు' పుస్తకావిష్కరణలు, జముకుల పాట, బీఆర్ఏయూ విద్యార్థుల పాశ్చాత్య, జానపద నృత్యాలు, అన్నమయ్య సంకీర్తనల గానం, శాస్త్రీయ నృత్యాలు.

డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్ పెండింగ్ కేసులు పరిష్కరించుకోవడానికి డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్ చక్కటి అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. న్యాయవాదుల సహకారంతో కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కోర్టు సమావేశ మందిరంలో మంగళవారం బీమా కంపెనీ ప్రతినిధులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. గత లోక్‌అదాలత్‌లో మంచి ఫలితాలు సాధించి ఎక్కువ కేసులను రాజీ చేయడం ఆనందంగా ఉందని.. ఈసారి మరిన్ని కేసుల రాజీకి ప్రయత్నించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, రెవెన్యూ, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఛత్రం.. భళారే విచిత్రం..!

సాధారణంగా మంచినీరు తాగేశాక ఆ సీసాలు ఎందుకూ పనికిరావని పారేస్తాం కదా.. శ్రీకాకుళం నగరపాలక సంస్థ సిబ్బంది మాత్రం అలా ఆలోచించలేదు. వాటితోనే ఆకర్షణీయమైన గొడుగులను తయారు చేసి.. నలుగురికీ నీడనిచ్చేలా ఇలా దామోదర సంజీవయ్య పార్కులో ఏర్పాటు చేశారు. వ్యర్థమనుకున్న వస్తువుకు జీవం పోసి పర్యావరణ పరిరక్షణలో భాగమయ్యారు.
– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

లక్ష్యం నూరుపోసేందుకు..!

10 విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళిక

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

పదో తరగతి పరీక్షల విధానంలో కూటమి ప్రభుత్వం కీలక మార్పులు తెచ్చింది. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళిక రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 30 నాటికి సిలబస్ పూర్తి చేసి.. డిసెంబరు 1 నుంచి 100 రోజుల ప్రణాళిక అమలు చేసేలా చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పది విద్యార్థులు

జిల్లాలో వివరాలిలా..
- ఉన్నత పాఠశాలలు: 450
- పది విద్యార్థులు: 21,377

ఏం చేస్తారంటే...

★ డిసెంబరు ఒకటో తేదీ నుంచి ఏ రోజు ఏ పాఠం బోధించాలనే దానిపై పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు తరగతులు నిర్వహిసారు. రోజువారీ, వారాంతపు పరీక్షలు పెడతారు.

★ విద్యార్థులకు వేకప్ కాల్స్ చేయడంతో పాటు వెనకబడినవారిని ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ప్రత్యేక శ్రద్ధ చూపుతారు.

★ ఎఫ్ఏ-1, 2 పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడులుగా విభజించాలి. సీ, డీ గ్రేడుల్లో ఉన్నవారు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం..

పదో తరగతి విద్యార్థులు తప్పనిసరిగా అపార్ వివరాలు నమోదు చేసుకోవాలి. త్వరలో వంద రోజుల ప్రణాళిక అమలు చేయనున్నాం. 100 రోజుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు చదివించి.. పరీక్షలు నిర్వహిస్తాం. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.
- రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం

చేతిలో పుస్తకం.. నెత్తిన ప్రమాదం..!

కోటబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని తరగతి గది దయనీయ స్థితికి అద్దం పడుతోందీ చిత్రం. ఇక్కడ మొత్తం 61 మంది విద్యార్థులున్నారు. నాలుగు తరగతి గదులుండగా.. మూడు చోట్ల పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. మంగళవారం కూడా బిక్కుబిక్కుమంటూనే విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వచ్చింది. ఎంఈవో గోవిందరావు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

హద్దులు చెరిపేశారు.. దందాకు దారిచ్చారు..!

ఉచిత ఇసుక ఒడిశాకు అక్రమ రవాణా

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లాలో ఉచిత ఇసుక మాటున అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ముఖ్యంగా సిక్కోలు సరిహద్దుల్లో కాసుల వర్షం కురిపిస్తోంది. వంశధార నదీతీర గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిన తవ్వకాలు చేపడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లకు ఎత్తి రాత్రీ పగలు తేడా లేకుండా రవాణా చేస్తున్నారు. రూ.లక్షల్లో ఆర్జిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తంతు స్థానిక అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఇక్కడి నుంచి యథేచ్ఛగా..

● **కొత్తూరు:** వంశధార నది నుంచి కడుము, పొన్నుటూరు, హంస, కుద్దిగాం, బంకి గ్రామాల నుంచి ట్రాక్టర్ల ద్వారా పర్లాఖెముండి, కాశీనగర్‌కు తరలిస్తున్నారు. ట్రాక్టరు రూ.3 వేలకు రవాణా చేస్తున్నారు. మాకవరం, కురిగాం, మాతల బలద, కడుము గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో పగలు సమయంలో నిల్వ చేస్తూ రాత్రి రవాణా చేస్తున్నారు.

● **హిరమండలం:** సుభలయ, భగీరథపురం, కొమనాపల్లి, రుగడ, గులుమూరు, కొండరాగోలు, పింద్రువాడ, రెల్లివలస గ్రామాల్లో నిత్యం ట్రాక్టర్ల జాతరతో నదుల్లో ఇసుక తవ్వకాలు చేసి ఒడిశాకు తరలిస్తున్నారు.

● **మెళియాపుట్టి** మండలం నుంచి ఒడిశాలోని బిన్నాల, బాగుసల, బడగాం, అగరగంటి, శారదాపురం, సర్దాపురం, జంగాలపాడు గ్రామాల మీదుగా దందా సాగుతోంది.

మెళియాపుట్టి కూడలి నుంచి ఒడిశా గ్రామాలకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక

కేసులు పెడతాం.. అనుమతి లేకుండా ఇసుక తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలించడం నేరం. వాటికి స్థానిక అధికారులదే బాధ్యత. తనిఖీలు చేపట్టి వాహనాలు సీజ్ చేస్తాం. శాఖాపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం. - ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జేసీ

చర్యలు తీసుకునేవారేరీ..?

పాతపట్నం నియోజకవర్గంలో ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుస్తూ అక్రమ దందా సాగిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకునే అధికారులే లేకపోయారు. నిత్యం వంద సంఖ్యలో ట్రాక్టర్లు జాతరలా నాలుగు మండలాల నుంచి రాష్ట్ర సరిహద్దు దాటుకొని వెళ్తున్నా రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. పాతపట్నం, మెళియాపుట్టి వద్ద ఉన్న వసుంధర తనిఖీ కేంద్రాల వద్ద కూడా పచ్చ జెండా ఊపేస్తున్నారు.

రేవులు మూతపడటంతో డిమాండ్..

ఒడిశాలోని కాశీనగర్ మండలం ఈదుడి, బూదర గ్రామాల్లోని ఇసుక రేవులు వరదల కారణంగా గత కొద్ది రోజులుగా నిలిచిపోయాయి. దీంతో అక్కడ ఇసుక కొరత ఏర్పడింది. ఇదే అదనుగా ఒడిశాలోని ఇసుక వ్యాపారులు, ట్రాక్టర్ యజమానులు, జిల్లాకు చెందిన కొందరు ఏకమయ్యారు. నదీతీర గ్రామాల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతూ.. అక్కడి రిజిస్ట్రేషన్‌తో ఉన్న వాహనాల్లోనే రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు.

మోసగించడమే వారి ఉద్యోగం..!

కొలువుల పేరుతో యువతకు టోకరా

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

☛ కొన్ని నెలల కిందట తెలంగాణ నుంచి ఓ వ్యక్తి శ్రీకాకుళం వచ్చారు. ఉద్యోగాలిప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి రూ.6 కోట్ల వరకు వసూలు చేసి ముఖం చాటేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఇటీవల నిందితుడిని అరెస్టు చేశారు.

☛ వైకాపా హయాంలో విశాఖ జిల్లా కేంద్రంగా ఓ ముఠా నిరుద్యోగుల నుంచి రూ.100 కోట్లు కొల్లగొట్టింది. బాధితుల్లో ఎక్కువ మంది జిల్లావాసులే. నిందితుల్లో ఒకరిద్దర్ని అరెస్టు చేసి ఊరుకోవడంతో బాధితులు న్యాయం చేయాలని ఇప్పటికీ ఆందోళన చేస్తూనే ఉన్నారు.

'ఫలానా అధికారి తెలుసు.. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తాను.. మీకెందుకు అంతా నేను చూసుకుంటాను..' అని మాయమాటలు చెప్పే కేటుగాళ్ల చేతిలో నిరుద్యోగులు మోసపోతున్నారు. జిల్లాలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన కొందరు అప్పులు చేసి మరీ సొమ్ము లిచ్చి నష్టపోతున్నారు. సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇచ్చి.. అవి అధికారిక నియామకాలే అని నమ్మించి దోచుకుంటున్నారు. చేతుల కాలాక ఆకులు పట్టుకున్నట్లు కొంత కాలం తర్వాత బాధితులు నిజం తెలుసుకుని లబోదిబోమంటున్నారు.

■ జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఇలాంటి మోసాలు వెలుగుచూస్తున్నాయి. నెలకు పదికి తక్కువ కాకుండా ఆర్థిక నేరాలు నమోదవుతున్నాయి.

■ ప్రతి వారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే ప్రజాఫిర్యాదుల పరిష్కారం వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చే ఫిర్యాదుల్లోనూ ఇలాంటివే ఎక్కువగా ఉంటున్నాయి.

■ జిల్లా వైద్యారోగ్యశాఖలోనూ గతంలో ఈ తరహా మోసాలు అనేకం వెలుగుచూశాయి.

■ చాలా ఘటనల్లో బాధితులు ఆవేశంగా ఫిర్యాదు చేస్తున్నారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి.. నిందితులను పట్టుకున్న తర్వాత డబ్బులు ఇప్పిస్తే చాలని, కేసు వద్దని ఒత్తిడి చేస్తున్నారు. ఫలితంగా క్షేత్ర స్థాయిలో కేసులు తక్కువగా నమోదవుతున్నాయి.

జిల్లాలో కొలువుల పేరిట మోసాలు ఇలా..



ఇచ్చే ముందు ఆలోచించండి..

ప్రభుత్వం ప్రకటన ఇస్తే నిబంధనలు, విద్యార్హత, ప్రతిభావంతుల ఎంపిక వంటివి జరిగిన తర్వాతే నియామకాలు జరుగుతుంటాయి. ఈ విషయాన్ని చాలా మంది కనీసం ఆలోచించకుండా మోసగాళ్ల ఉచ్చులో పడి డబ్బులిచ్చి మోసపోతున్నారు. మరికొందరు తేలికగా కొలువు సాధించవచ్చనే అత్యాశతో నష్టపోతున్నారు. అలాంటి వాటిని నమ్మొద్దని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచిస్తున్నారు.

బకాయిలపై దృష్టి సారించండి: కలెక్టర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు బిల్లుల బకాయిల చెల్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014-19 మధ్య ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంపై ఆరా తీశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కాలనీల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి వాహనాల నమోదు, రైతు సేవా కేంద్రాల్లో తనిఖీలపై సమీక్షించారు. వసతిగృహాల్లో నమోదవుతున్న జ్వరాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, డీఆర్వో లక్ష్మణమూర్తి, పలువురు అధికారులు పాల్గొన్నారు.



వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు అవసరం

సీఎంతో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో లిక్వినాక్స్ పరిశ్రమ యజమాని రాజేష్‌బాబు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు

రణస్థలం, న్యూస్‌టుడే: యువత వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పైడిభీమవరం పారిశ్రామికవాడలో 1.99 ఎకరాల్లో రూ.14.60 కోట్లతో నిర్మించిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ సముదాయ భవనాన్ని మంగళవారం వర్చువల్‌గా ఆయన ప్రారంభించారు. లిక్వినాక్స్ పరిశ్రమ యజమాని రాజేష్‌బాబు మాట్లాడుతూ.. తాము కరోనా కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఆక్సిజన్ సిలిండర్లు అందజేశామన్నారు. ప్రస్తుతం రూ.100 కోట్లతో పరిశ్రమ విస్తరించి 200 మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాశ్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

(c) eenadu

కళ్లు మూసుకున్నాం..కట్టుకోండి..!

గార మండలం లింగాలవలస వద్ద జగనన్న కాలనీలో రామచంద్రాపురం పంచాయతీకి చెందిన ఎనిమిది మందికి వైకాపా పాలనలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. వారంతా అనర్హులని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు. బినామీ పేర్లతో పట్టాలు పొందారని గుర్తించి జూన్ 4న ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. కొందరికి రాజకీయంగా పలుకుబడి ఉండటంతో ఇటీవల నిర్మాణాలు చేపట్టారు. సమీపంలోనే సచివాలయం ఉన్నప్పటికీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై అంపోలు-2 వీఆర్వో హర్షకిరణ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి పనులు నిలిపివేయిస్తామని స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, గార

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

జి.సిగడాం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని శ్రీకాకుళం ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జి.సిగడాం మండలం సంతవురిటి వద్ద ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్‌కు సంబంధించి వాండ్రంగి గ్రామంలో ఓ కల్యాణ మండపంలో శిలాఫలకాన్ని ప్రారంభించారు. యువతను పారిశ్రామికులుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వీవీఎస్ ఫౌండేషన్ అధినేత, యువత పారిశ్రామిక వేత్త పేడాడ రామ్మోహనరావు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎన్నో వనరులు ఉన్నాయని వీటిని వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి ఎదగొచ్చన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో ప్రత్యూష, సంతవురిటి సర్పంచి బూడారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచండి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీల్లో పాల్గొనడమంటే నృత్యం చేయడమే కాదని.. జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరచాలనే లక్ష్యం పెట్టుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం మునసబుపేట వద్ద గాయత్రి కళాశాలలో మంగళవారం జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో విజేతలకు ప్రధాని నరేంద్ర మోదీతో ముఖాముఖి ఉంటుందని తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ యువతలో ప్రతిభను వెలికి తీయడానికి యువజనోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. సెట్‌శ్రీ సీఈవో వీవీ అప్పలనాయుడు మాట్లాడుతూ జిల్లా నుంచి జాతీయ స్థాయి వరకు పోటీల్లో పాల్గొన్న వారికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. వయోజన విద్య ఉప సంచాలకుడు సోమేశ్వరరావు, పర్యాటక శాఖ అధికారి నారాయణరావు, మైభారత్ శాఖ డీడీ ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

కాశీబుగ్గ ఘటనపై సమగ్ర అధ్యయనం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొమ్మిది మంది మృతి చెందిన ఘటనపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేసిన తర్వాత భక్తుల ప్రవేశంపై చర్చించనున్నట్లు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి వెల్లడించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'కాశీబుగ్గలోని ఆలయ ఘటనపై పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం. ఆలయంలో నిత్య దీపారాధన, నైవేద్యం సమర్పించడానికి ఆంక్షలు లేవు. భక్తుల ప్రవేశానికి అనువైన పరిస్థితులు వచ్చిన తర్వాత ఉన్నత స్థాయిలో చర్చిస్తాం. మూడు శాఖల అధికారులు నివేదిక సమర్పించిన తర్వాత ఆలయ వ్యవస్థాపకుడితో మాట్లాడతాం. భక్తుల ప్రవేశానికి తగినట్లు మార్పులు సూచిస్తాం. పలాసలో జీడిపప్పు వ్యాపారి కిడ్నాప్ కేసుపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను త్వరలోనే పట్టుకుంటాం. నరసన్నపేటలో ఓ బాలికపై లైంగిక వేధింపుల ఘటనకు సంబంధించి విచారణ పూర్తయింది. నిందితుడిని అదుపులోకి తీసుకోవాల్సి ఉంది' అని వివరించారు.

క్రీడలతో మనో వికాసం

పాతపట్నం, న్యూస్‌టుడే: విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మనో వికాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. మంగళవారం పాతపట్నంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. 69వ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్‌లో భాగంగా వీటిని నిర్వహిస్తున్నారు. అండర్- 14, 17, 19 విభాగాల్లో బాలబాలికలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే క్రీడా జ్యోతి వెలిగించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, వ్యాయామోపాధ్యాయులు

విజేతలు వీరే..

అండర్- 19 బాలుర విభాగంలో మొదటి మూడు స్థానాల్లో గుంటూరు, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, బాలికల విభాగంలో కృష్ణా, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జట్లు నిలిచాయి. అండర్- 14 బాలికలకు సంబంధించి గుంటూరు, తూర్పు గోదావరి, చిత్తూరు జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నాయి. మిగిలిన పోటీలు బుధ, గురువారాల్లో నిర్వహించనున్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన ఇద్దరు బాలికలు అరుణాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. అండర్ 42 కిలోల విభాగంలో కె.తేజశ్విని, అండర్ 49 కిలోల విభాగంలో బి.వేదశ్రీ ఎంపికయ్యారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి పాఠశాల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారు. శిక్షకుడు తైక్వాండో లక్ష్మణ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బీవీ రమణ వారిని అభినందించారు.

కోచ్ లక్ష్మణ్‌తో బాలికలు

నిర్లక్ష్యపు చెదలు..!

మెళియాపుట్టి మండలం హీరాపురం గ్రామీణ వైద్యశాల దుస్థితి ఇది. తలుపులు, కిటికీలకు చెదలు పట్టి పాడవుతున్నా.. ఉన్నతాధికారులకు సమాచారమందించి, కనీసం మరమ్మతులు చేయించాలన్నా స్పృహ సిబ్బందికి లేకపోవడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. సమస్యను జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకుడు రాజగోపాలరావు దృష్టికి తీసుకెళ్లగా.. పరిశీలించి, బాగు చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

పుట్టుకతో దివ్యాంగురాలైనా.. పింఛనుకు దూరం

హిరమండలం, న్యూస్‌టుడే: భగీరథపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ హరిపురం ఆదిలక్ష్మి (32) పుట్టుకతో దివ్యాంగురాలు. ఈమెకు 20 ఏళ్ల కిందట సామాజిక భద్రత పింఛను మంజూరైంది. రెండు కాళ్లు పనిచేయక పోవడంతో కనీసం నడవలేని పరిస్థితి. బయోమెట్రిక్ నమోదు కాకపోవడంతో తండ్రి పోలయ్యను నామినీగా ఉంచారు. ఆయన బయోమెట్రిక్‌తో అధికారులు ఆదిలక్ష్మికి పింఛను సొమ్ము అందజేసేవారు. పోలయ్య అనారోగ్యంతో రెండేళ్ల కిందట మృతి చెందారు. దీంతో ఇబ్బంది ఎదురైంది. రెండేళ్లుగా పింఛను సొమ్ము అందడం లేదు. వృద్ధురాలైన ఆమె తల్లి పింఛను సొమ్ముపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అధికారులు స్పందించాలని బాధితురాలు కోరుతున్నారు. సదరం ధ్రువపత్రాన్ని సాంకేతిక కారణాలతో తొలగించారని, దీన్ని పునరుద్ధరించేందుకు పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకుంటున్నారని ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు తెలిపారు.

హరిపురం ఆదిలక్ష్మి

ఆక్రమణలు.. అవస్థలు!

ఇదీ పరిస్థితి

● వంశధార జలాలు అందుబాటులో లేకపోవడంతో పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో చిన్న నీటి వనరుల ఆధారంగానే వ్యవసాయం, తాగునీటి అవసరాలు తీరుతున్నాయి.

● రెండు నియోజకవర్గాల పరిధిలో సహజ సిద్ధంగా ఏర్పడిన సాగరాలు, రాజుల కాలంలో నిర్మించిన పెద్ద చెరువులు, నీటి వనరులు, సాధారణ చెరువులతో మంచి కాలువ వ్యవస్థ కలిగి ఉండటంతో భారీగా వరద నీరు చేరినా ముంపు ఇబ్బందులు ఏర్పడేవి కాదు.

● నీటి నిల్వకు అవకాశం ఉండటం..మిగులు నీరు బాహుదా, మహేంద్రతనయ, బీల, తంపరకు చేరేలా ఏర్పాటు చేసిన కాలువలు దెబ్బతినడంతో సమస్యలు తలెత్తుతున్నాయి.

న్యూస్‌టుడే, సోంపేట

రాజుల కాలంలో జిల్లాలో ఏర్పాటు చేసిన కాలువ వ్యవస్థ ధ్వంసం కావడంతో ఎగువ నుంచి వరదొస్తే పంట పొలాలు, రోడ్లు, కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. అడ్డగోలుగా స్థిరాస్తి వ్యాపారం, ఆక్రమణలు, అక్రమ కార్యకలాపాలతో నీటి వనరులు నిర్వహణ లేక రూపురేఖలు మారిపోయాయి. రెండు దశాబ్దాలుగా గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ దెబ్బతినడంతో సాగునీటి కొరత, ఇతర సమస్యలు అధికమవుతున్నాయి.



వరద నీరు వెళ్లడానికి కాలువలు సరిగా లేకపోవడంతో సోంపేట బీలలో ముంపునకు గురైన పంట పొలాలు

కాలువ వ్యవస్థ ధ్వంసంతో తప్పని ముంపు బెడద

● ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, మందస మండలాల పరిధిలో కాలువలు, గెడ్డలు దెబ్బతినడంతో పొలాలు, ప్రధాన రహదారులు, గ్రామాల్లోకి వరద నీరు చొచ్చుకొస్తోంది.

● సోంపేట పంచాయతీలో పలు చోట్ల కాలువ జాడ కనిపించడం లేదు. సోంపేట-కవిటి, కంచిలి-సోంపేట-బారువ రహదారుల మీదుగా వరద నీరు ప్రవహించే పరిస్థితి నెలకొంది.

పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యం

● పలాస, మందస మండలాల నుంచి వచ్చే వరద నీటితో పలు నీటివనరులు నిండిన తర్వాత సోంపేట మండలంలో తాళ్లభద్ర, మామిడిపల్లి గొలుసు చెరువులు నింపి టి.శాసనాం వద్ద మహేంద్రతనయ నదిలోకి చేరేలా సునాముది ఛానల్ వ్యవస్థను రాజుల కాలంలో ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి నేరుగా బారువ వద్ద సముద్రంలో కలిసేది.

● కొండలు, ఒడిశా నుంచి వచ్చే వరద నీరు కంచిలి మండలం సుంకిలిసాగరానికి చేరి అక్కడి నుంచి కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో 16 నీటి వనరులను నింపిన తర్వాత పద్మాపురంగెడ్డ ద్వారా బాహుదా నది నుంచి సముద్రంలో కలిసేలా సుంకిలి కాలువ వ్యవస్థ ఉండేది. దీన్ని పట్టించుకోకపోవడం.. ఆక్రమణలు చోటుచేసుకోవడంతో గ్రామాలు, పంట పొలాల్లోకి వరద నీరు చేరుతోంది.

● ప్రస్తుతం కాలువ ఆక్రమణలు, స్థిరాస్తి కార్యకలాపాలతో సునాముది ఛానల్ వ్యవస్థకు పలుచోట్ల ఆటంకాలు ఏర్పడటంతో దారి మళ్లి పొలాలు, గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి.

● కంచిలి మండలంలో తూర్పు కనుమల నుంచి వచ్చే వరదతో గంగా, నారాయణ, హనుమంతు, ముకుంద సాగరాలు నిండిన తర్వాత సోంపేట చెరువులకు నీరు చేరి అక్కడ నుంచి బీల ప్రాంతానికి వెళ్లేలా కాలువ వ్యవస్థ ఉండేది. జాతీయ రహదారి పరిధిలో ఏర్పాటైన లేఅవుట్లతో కాలువలు కుచించుకుపోయి సాగరాలు నిండకపోగా పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి.

సమస్యల పరిష్కారానికి చర్యలు

నీటి వనరులు మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో చర్యలు తీసుకుంటున్నాం. సుంకిలి వ్యవస్థ ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో బీల ప్రాంతం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమవుతోంది. సాగరాలు, ఇతర వనరులకు సంబంధించిన కాలువల వ్యవస్థ విషయమై అధికారులతో చర్చించి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షిస్తాం.– బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

ప్రసాదంలో లోపాలు సరిదిద్దాలి

స్పందనకు వందనం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానంలో ఆహార పదార్థాలు రుచిగా.. శుచిగా ఉండాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ స్పష్టం చేశారు. 'ఈనాడు'లో ఈ నెల 11న 'ఈ రోజు ప్రసాదం.. ఉడకని పప్పు' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. ఆలయం వద్ద మంగళవారం నిత్యాన్నదాన కేంద్రం క్యూలైన్లలో ఉన్న భక్తులతో ఆయన మాట్లాడారు. అన్న ప్రసాదాన్ని స్వీకరించి నాణ్యతను పరిశీలించారు. లోపాలు సరిదిద్దాలని ఈవో ప్రసాద్‌ను ఆదేశించారు.–న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

కూర్మాన అరుణకుమారి బొరవల్లి విజయభారతి తమ్మిరాజు నీరజ

సింగపూర్ పర్యటనకు ముగ్గురు ఉపాధ్యాయినులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర పురస్కారాలు అందుకున్న ముగ్గురు టీచరమ్మలు సింగపూర్ వెళ్లనున్నారు. జి.సిగడాం మండలం పున్నాం పంచాయతీ బూటుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కూర్మాన అరుణకుమారి, మెళియాపుట్టి మండలం నేలబొంతు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొరవల్లి విజయభారతి, శ్రీకాకుళం నగరం ఏపీఎస్ఎం పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు తిమ్మరాజు నీరజలకు అవకాశం దక్కింది. ఈ నెల 27నుంచి డిసెంబరు 2 వరకు పర్యటనలో ఉంటారు. విద్యా విధానాలపై అధ్యయనం బోధన, బోధనేతర పద్ధతులు, కరిక్యులం, తరగతి గదుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధం గురించి తెలుసుకుంటారు.

గొలుసుల దొంగ అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మహిళల మెడలో బంగారు గొలుసులు చోరీ చేసిన దొంగను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ మహేశ్వరరెడ్డి విలేకరులకు వెల్లడించారు. 'ఒడిశా రాష్ట్రం కేంద్రపడ జిల్లా తరస్‌కు చెందిన మహేశ్వరదొళై కాశీబుగ్గ, కవిటి, మందస, ఇచ్ఛాపురం గ్రామీణ పోలీసుస్టేషన్ల పరిధిలో 5 గొలుసు దొంగతనాల కేసుల్లో నిందితుడు. ఒడిశాలోనూ ఆటోలో నుంచి సంచి దొంగిలించినట్లు కేసు నమోదైంది. ఈ ఏడాది అక్టోబరు, నవంబరులో ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఐదు చోట్ల ఒంటరి మహిళల మెడలో నుంచి బంగారు నగలు కాజేసినట్లు కేసులు నమోదయ్యాయి. కాశీబుగ్గ సమీపంలోని కోసంగిపురం వద్ద సిబ్బంది అతన్ని అరెస్టు చేసి ద్విచక్ర వాహనం సహా నగలు స్వాధీనం చేసుకున్నారు' అని తెలిపారు. కేసును ఛేదించిన కాశీబుగ్గ పోలీసులను ఆయన అభినందించారు. అదనపు ఎస్పీలు కేవీ రమణ, పి.శ్రీనివాసరావు, కాశీబుగ్గ డీఎస్పీ లక్ష్మణరావు, సీఐ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి, చిత్రంలో పోలీసు అధికారులు

ఫార్మా ఉద్యోగి ఆత్మహత్య

తగరపువలస (విశాఖపట్నం), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. ఆమదాలవలస మండలం దూసి గ్రామానికి చెందిన చందక శ్రీనివాస్ (33)కు ఏడాది కిందట వివాహం జరిగింది. చిప్పాడ ప్రాంతంలోని ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ తగరపువలసలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా కొద్ది నెలల కిందట ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పట్నుంచి శ్రీనివాస్ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందాడు. ఈక్రమంలో చిట్టివలస రామాలయం మలుపు వద్ద సోమవారం రాత్రి పురుగు మందు తాగాడు. ఈ విషయం తన సమీప బంధువుకు ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబ సభ్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



శ్రీనివాస్ (పాతచిత్రం)

వృద్ధుడి బలవన్మరణం

బూర్జ, న్యూస్‌టుడే : గడ్డిమందు తాగిన వృద్ధుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన ఘటన బూర్జ మండలంలోని చీడి వలసలో జరిగింది. మజ్జి రామస్వామి(75) భార్య ఏడాది కిందట మృతి చెందడంతో అప్పటి నుంచి తాను బతకలేనంటూ వాపోతుండేవారు. కుమారుడు వెంకటరమణ, కోడలు హేమలత సోమవారం పొలం పనులకు వెళ్లాక గడ్డిమందు తాగారు. గ్రామస్థుల సమాచారంతో కుటుంబసభ్యులు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.ప్రవల్లిక తెలిపారు

ద్విచక్ర వాహనం ఢీకొని దుర్మరణం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం భైరి సింగుపురం కూడలి వద్ద మంగళవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. గార మండలం వమరవల్లి గ్రామానికి చెందిన చింతపాన ధనుంజయరెడ్డి, సింగుపురం నుంచి నరసన్నపేట వైపు వెళ్తున్న మట్టా వెంకటరావు (50) ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో శ్రీకాకుళం గ్రామీణ మండలం గూడెం గ్రామానికి చెందిన వెంకటరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన తాపీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి మహిళామండలి వీధికి చెందిన ఒమ్మి ఉదయ్‌కుమార్ (19) మృతదేహాన్ని మంగళవారం కలెక్టర్ బంగ్లా సమీపంలోని నాగావళి నదిలో గుర్తించారు. ఈ నెల 9న సాయంత్రం అతను స్నేహితులతో కలిసి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కొట్టుకుపోయాడు. ఈ విషయమై యువకుడి తండ్రి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో పట్టణ ఎస్సై లక్ష్మి కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి గాలిస్తుండగా నదిలో తేలుతూ మృతదేహం కనిపించడంతో రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. తండ్రి గుర్తించిన తర్వాత ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం సర్వజనాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యాన్‌ను ఢీకొన్న లారీ

15 మందికి గాయాలు

నరసన్నపేట, పోలాకి, న్యూస్‌టుడే: నరసన్నపేట సమీపంలో జాతీయ రహదారిపై జడూరు కూడలి వద్ద మంగళవారం సాయంత్రం ఓ లారీ వ్యాన్‌ను ఢీకొనడంతో 15 మందికి గాయాలయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సిరిపురం గ్రామానికి చెందిన 17 మంది వ్యాన్‌లో రావివలస, కోటబొమ్మాళి ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించేందుకు బయలుదేరారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో జడూరు కూడలి వద్దకు చేరుకునే సరికి.. వెనక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో వ్యాన్ అదుపు తప్పి అవతలి రోడ్డులోకి వెళ్లి, డివైడర్ పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఘటనలో వ్యాన్‌లో ఉన్న సూరిబాబు, విజయ, అప్పారావు, ఈశ్వరరావు, సాయి, శ్యామలరావు, లక్ష్మీకాంతం, లక్ష్మీతులసి తదితరులు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనాల్లో శ్రీకాకుళం, నరసన్నపేట ఆసుపత్రులకు తీసుకెళ్లారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ చెప్పారు.

ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు

డివైడర్ పైకి దూసుకెళ్లిన వాహనం

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

JOBS

Airtel కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను జీతం16-22వేలు, సంప్ర:Airtel ఆఫీస్, కృష్ణాపార్క్ దగ్గర, శ్రీకాకుళం ✆9676988856

FACULTY/ TEACHERS

ఎలక్ట్రికల్, డీజిల్ మెకానిక్, వెల్డర్, ఫిట్టర్ ట్రేడ్స్ బోధించుటకు టీచర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. శ్రీ కోటదుర్గ ITI, శ్రీకాకుళం ✆ 7337358699.

REAL ESTATE

PLOT FOR SALE

శ్రీకాకుళం, పాతబస్టాండ్ (రోడ్)లో కళింగ రోడ్, LBS కాలనీకి వెళ్లే రోడ్‌లో 2వ బిట్ 84x40 సైజ్ గల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 9959777355, 9959777359, 7330706580.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అసైన్డ్ చట్టాన్ని సవరించడం సరికాదు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పెత్తందార్లకు అనువుగా మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.సింహాచలం మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. దళితులు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములకు అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దొడ్డిదారిన 99 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికే సవరణ చేసిందని పేర్కొన్నారు.

ఆజాద్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. జాతీయ విద్య, మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. జామియా మసీదు అధ్యక్షుడిగా నియమితులైన నిజాముద్దీన్‌కు ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ నియామక పత్రాన్ని అందజేశారు. సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి మహమ్మద్ షరీఫ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

జీవాలకు మందులేవీ..?

అక్కరకు రాని రైతు సేవా కేంద్రాలు

న్యూస్‌టుడే, జి.సిగడాం

● జి.సిగడాం మండలం సీతంపేటకు చెందిన పాడి రైతు రామప్పుడు పోషిస్తున్న ఆవు కొన్ని రోజులుగా పాలు ఇవ్వడం లేదు. నీరసంగా ఉందని సమీపంలోని రైతు సేవా కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడి పశువైద్య సహాయకుడు చికిత్స చేసి పంపారు. మందులు బయట కొనుగోలు చేసుకోవాలని సూచించడంతో ఆయన రూ.800 ఖర్చు చేశారు.

జిల్లాలో పశువైద్యం గాలిలో దీపంలా మారింది. పాడి రైతులు, పశు పోషకులకు ఆదరవుగా నిలిచే జీవాలు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్నాయి. పోషకులు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. వైకాపా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినా మందుల సరఫరాలో నిర్లక్ష్యం చేయడంతో పాడి రైతులకు ఇబ్బందులు తప్పలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మందులు అందుబాటులోకి రాకపోవడంతో పాడి రైతులకు భారం తప్పడం లేదు.

ఆనందపురం రైతు సేవా కేంద్రంలో అరకొరగా మందులు

రెండేళ్లుగా సరఫరా బంద్

● గతంలో రైతు భరోసా కేంద్రాల పరిధిలో సుమారు రూ.30 వేల నుంచి రూ.40 వేల విలువైన పశువుల మందుల కోసం ఇండెంట్ పెట్టుకునేందుకు అవకాశం కల్పించారు.
● 2021, 2022లో అరకొరగా సరఫరా చేశారు. ● 2023 నుంచి ఇప్పటివరకు ఆ ఊసే లేదు.

ఇదీ పరిస్థితి

● రైతు సేవా కేంద్రాల్లో పశుసంవర్ధక శాఖ సహాయకుల వద్దకు పశువుల్ని తీసుకెళ్తున్న పోషకులను మందుల కోసం ప్రైవేటు దుకాణాలకు పంపుతున్నారు. ● ప్రధాన పశువైద్య కేంద్రాలకు వెళ్లాలంటే వ్యయ, ప్రయాసలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ప్రైవేటు వైద్యుల్ని, దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ● తరచూ పశువులకు జ్వరాలు, పారుడు, మేత మేయకపోవడం, నులిపురుగులు తదితర సమస్యలు వస్తున్నాయి. ● రైతు సేవా కేంద్రాల్లో జీవాలకు ప్రాథమిక చికిత్స చేయడానికి మందులు అందుబాటులో లేవు. సాధారణ, కృత్రిమ గర్భధారణ టీకాలు వేయడానికే పశుసంవర్ధక సహాయకులు పరిమితమవుతున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

రైతు సేవా కేంద్రాలకు అవసరమైన మందులు సమకూర్చాలని ప్రభుత్వానికి నివేదించాం. పాడి రైతులకు ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. – కె.రాజగోపాలరావు, జేడీ, పశుసంవర్ధక శాఖ, శ్రీకాకుళం

జిల్లాలో బహుళ పశువుల ఆసుపత్రి: 01 ● ప్రాంతీయ పశువైద్యశాలలు: 15
● పశువుల ఆసుపత్రులు: 77 ● గ్రామీణ పశువైద్యశాలలు: 61 ● రైతు సేవా కేంద్రాలు: 300

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

ఇదే చెత్త నుంచి సంపద

మందస మేజరు పంచాయతీలో రోజూ పారిశుధ్య కార్మికులు 14 వార్డుల నుంచి చెత్త సేకరించి ట్రాక్టరుపై తరలిస్తున్నారు. ఎంపీ రోడ్డుకు అవతల వైపు ఉండే సంపద కేంద్రం వద్ద కాకుండా, ఆ రహదారికి ముందు మరో రహదారి పక్కన వేస్తున్నారు. నిల్వ పెరిగినప్పుడు దహనం చేస్తున్నారు. కేంద్రం వద్ద వేయాలని కార్మికులకు చాలాసార్లు చెప్పానని, మరోసారి చెప్పానని, వినకపోతే చర్యలు తీసుకుంటామని సర్పంచి ఎల్లమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

రక్తదానంతో ప్రాణదానం

రక్తదానం ప్రాణదానంతో సమానమని సాయిశిరీష డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బి.చంద్రశేఖర్ అన్నారు. కళాశాల ఆవరణలో టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సౌజన్యంతో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 35 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. బ్లడ్‌బ్యాంక్ నోడల్ అధికారి డాక్టర్ సునీత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మేహరావు, వైస్ ప్రిన్సిపల్ సురేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరరావు, ఏవో శ్రీను పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. ది గ్రేట్ ఆంధ్ర రైడ్ పేరిట కుప్పం నుంచి ప్రారంభించిన రైడర్లు ఆర్.శివ, ఉపేంద్ర, లక్ష్మీపతి మంగళవారం కవిటి మండలం రామయ్యపుట్టుగ చేరుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు వారికి స్వాగతం పలికారు. ఈ మేరకు రైడర్లు మాట్లాడుతూ 'పొల్యూషన్ ఫ్రీ ప్రోగ్రెస్ అండ్ స్మైల్ ఆఫ్ ఆంధ్రా' అనే థీమ్‌తో ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలనే సందేశాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. రైడర్ల తిరుగు ప్రయాణానికి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు రమేష్, తెదేపా మండలాధ్యక్షుడు కృష్ణారావు, సహదేవ్ రెడ్డి, వెంకటరమణ, సురేష్ పాల్గొన్నారు.

రామయ్యపుట్టుగలో రైడర్ల తిరుగు ప్రయాణానికి జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్, నాయకులు

ఘనంగా జైభీమ్ యువజన సంఘ వార్షికోత్సవం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: బొడ్డపాడులోని జై భీమ్ యువజన సంఘం 31వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా పోతనపల్లి గణపతి, ఉపాధ్యక్షుడిగా కిల్లర ఢిల్లీరావు, ప్రధాన కార్యదర్శిగా పత్తిరి శాంతిప్రసాద్, కోశాధికారిగా పోతనపల్లి జగదీశ్వరరావు, ఇతర సభ్యులు ప్రమాణం చేశారు. జెమ్స్ ఆసుపత్రి వైద్య బృందం ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌తోపాటు మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. జిల్లాస్థాయి ఆహ్వానిత వాలీబాల్ పోటీలు నిర్వహించగా 12 జట్లు పాల్గొన్నాయి. విలేజ్ బొడ్డపాడు యువజన సంఘం అధ్యక్షుడు క్రాంతి పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష

గేట్లు పడితే.. పాట్లు మొదలైనట్లే

న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం/గ్రామీణం

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని రైలు నిలయాల సమీపంలో ఉండే రైల్వేగేట్లతో తిప్పలు తప్పడం లేదు. పూండి నుంచి పలాస మీదుగా ఇచ్ఛాపురం వరకు ఉండే రైల్వేగేట్లలో కాశీబుగ్గ, తాళభద్ర, బారువ, ఇచ్ఛాపురం ఎం.తోటూరు గేట్ల వద్ద అరగంటపైగా వాహనాలు నిలిచిపోతుండటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

అండర్ పాసేజ్, పై వంతెన లేక అవస్థలు

ఇచ్ఛాపురం ఎం.తోటూరు గేటు వద్ద నిరీక్షిస్తున్న వాహనదారులు

▶ ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో పలాస రైలు నిలయం సమీపంలో ఉండే కాశీబుగ్గ లెవల్ క్రాసింగ్ గేటు పడితే 10 నిమిషాల నుంచి అరగంటపాటు వాహనాలు బారులుదీరుతున్నాయి. ఇంటర్ లాకింగ్ వ్యవస్థతో రైల్వే గేట్లు పనిచేస్తుండటంతో రైలు గేటు దాటిన 5 నిమిషాల తర్వాత లాక్ తెరుచుకోవడంతో రద్దీ తప్పడం లేదు.

▶ ముందుగా ఒకవైపు వెళ్లే రైళ్లకు సిగ్నల్ ఇచ్చి గేటు మూసివేసే అదే సమయంలో రెండోవైపు నుంచి వచ్చే రైళ్ల కోసం గేటు తీయకపోవడంతో వాహనదారులు వేచి ఉండక తప్పడం లేదు.

▶ కాశీబుగ్గలో పైవంతెన పనులు పూర్తికాకపోవడంతో గేటు పడితే అవస్థలే ఎదురవుతున్నాయి. ఇరువైపులా ట్రాఫిక్ నియంత్రించే అధికారులు లేకపోవడంతో గేటు తీసే సమయంలో ఒకేసారి రెండువైపుల నుంచి వాహనాలు వచ్చేసి ట్రాఫిక్ జాం అవుతుంది. వాస్తవంగా ఒక రైలు వెళ్లిన వెంటనే గేటు ఎత్తి ట్రాఫిక్ క్లియర్ అయిన తర్వాత రెండో రైలుకు గేటు వేయాల్సి ఉన్నా గూడ్స్, ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెరగడంతో ఒకేసారి రెండు రైళ్ల వెళ్లేలా గేట్లు వేస్తున్నారు.

పరిష్కార మార్గాలు

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో పూండి రైలు నిలయం వద్ద వాహనాల రద్దీలో అండర్ పాసేజ్ రహదారి నిర్మాణం చేయగా, కాశీబుగ్గ వద్ద పై వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కంచిలి వద్ద పైవంతెన పూర్తికావడంతో రైల్వేగేటు ఎత్తివేశారు. ఇచ్ఛాపురం ఎం.తోటూరు వద్ద అండర్ పాసేజ్ నిర్మాణానికి చిన్నపాటి వర్షం పడితే వరదనీరు నిల్వతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

● ఇచ్ఛాపురం, జాడుపూడి, కంచిలి, బారువ, మందస, సుమ్మాదేవి, పలాస, రాజపురం వద్ద ప్రాంతాల్లో రైల్వేగేట్లు ఉన్నా ఇచ్ఛాపురం, తాళభద్ర, కాశీబుగ్గ రైల్వేగేట్ల వద్ద ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండటంతో త్వరితగతిన అండర్ పాసేజ్ లేదా పై వంతెనల నిర్మాణం చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పలాస : 80085 74279 ఇచ్ఛాపురం : 90631 44707

?: రత్తకన్న రోడ్డులో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ ఇబ్బంది పడుతున్నాం. – డి.పాపారావు, ఇచ్ఛాపురం ●: దీపాలు వెలగని స్తంభాలపై లైట్లను పరిశీలించి మరమ్మతులు చేపడతాం. - ఐ.కిషోర్, ఏఈ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: జగన్నాథపురంలో నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. - కేత్రవాడ, స్థానికులు ●: పరిశీలించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం. - గోవిందరావు, విద్యుత్తు శాఖ ఏఈ – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రమాదకర తీగల తొలగింపు

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం శివారు రైల్వే పట్టాలకు సమీపంలో విద్యుత్తు స్తంభానికి అల్లుకున్న తీగలను మొక్కలు తొలగించారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమవ్వగా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆక్రమణలు తొలగించాలి.. కవిటి గ్రామీణం: ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలు గుర్తించి సహించేది లేదని కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణ స్వామి, పక్కిక్ష ఆర్టీమ్మ పేర్కొన్నారు. గొర్లెపాడులో గ్రామస్థులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, ఆక్రమణ భూములపై సమగ్ర సర్వే చేయించి న్యాయం చేయాలని కోరారు.

అదిగదిగో బోరు.. నీళ్లందని తీరు..

ఇచ్ఛాపురం పుర పరిధి పురుషోత్తపురం బృందావనం కాలనీలో మంచినీటి బోరు ఇబ్బందికరంగా పరిణమించింది. కాలనీ వాసుల వాడకానికి, తాగునీటి కోసం బోర్లు, బావులపైనే ఆధారపడుతున్నారు. దీంతో పనికిరాని ముళ్ల మొక్కల్లో ఉన్న బోరు వద్దకు వెళ్లి నీరు సేకరించేందుకు మహిళలు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను కమిషనర్ నల్లి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా.. బోరు పరిసరాలు శుభ్రం చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

దారి.. కోతకు గురి

ఐతడపల్లి నుంచి రాంపురం వెళ్లే దారి ఇది. ఉపాధి పథకం నిధులతో పదేళ్ల కిందట మట్టిరోడ్డు నిర్మించారు. గత ప్రభుత్వంలో కనీస నిర్వహణ పనులు జరగక పొదలతో ఇరుకుగా మారింది. మొంథా తుపాను వరదలకు రోడ్డు మొత్తం కోతకు గురై గోతులు ఏర్పడి అసౌకర్యంగా మారింది. ఉపాధి నిధులతో కొత్త పనుల్లో మరమ్మతులు చేయిస్తామని మండల ఇంజినీరు యామిని తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

నిర్లక్ష్య తోరణం

మందస కంచుమయుకాలనీలో ఓ వీధి శివారులోది దృశ్యం. విద్యుత్తు స్తంభం, తీగలను లతలు చుట్టుకున్నాయి. సోంపేట, మెళియాపుట్టి రహదారి పక్కనే ఈ దుస్థితి నెలకొనగా.. విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి అల్లుకున్న లతలను తొలగిస్తామని విద్యుత్తు శాఖ ఏఈ జి.వి.రమణ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

పొంచి ఉన్న ప్రమాదం

వెనుగానిపేటలో ఉన్న బావి స్థానికుల నీటి అవసరాలు తీరుస్తుంది. ప్రస్తుతం బావి చుట్టూ నలువైపులా పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో మహిళలు బావి దగ్గరకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావుకు వివరణ కోరగా సర్పంచితో మాట్లాడి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

భవనం పూర్తయ్యేనా..?

కవిటి మండలం లండారిపుట్టుగలో గత వైకాపా ప్రభుత్వం నిర్మాణం తలపెట్టిన రైతు సేవా కేంద్రం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఆ కేంద్ర సిబ్బంది సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సిబ్బంది, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా భవనం పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ఏడీఏ భవానీ శంకర్‌ను వివరణ కోరగా నిధులు రాగానే భవన నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

చింతామణి అమ్మవారికి ప్రత్యేక పూజలు

అర్జునాపురంలో చింతామణి అమ్మవారి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. భజన సంకీర్తనలతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

పలాస, న్యూస్‌టుడే: పలాస పట్టణంలో గొడగలవీధిలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష, టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబురావు పూజలు చేశారు. రాత్రి మహిళలు కోలాటం ఆడుతూ సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. అనంతరం కల్యాణం జరిపించారు.

అటవీ సంరక్షణపై అవగాహన

అడవితోపాటు వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాశీబుగ్గ అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము అన్నారు. మంగళవారం మాలగోవిందపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.మార్కండేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవ వైవిధ్యం, పర్యావరణం రక్షణలో అడవి, వన్యప్రాణుల పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్తిక వన సమారాధన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీ సిబ్బందితో మొక్కలు నాటించి సంరక్షణ బాధ్యతలు విద్యార్థులకు అప్పగించారు. ట్రెక్కింగ్, ఇతర పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

క్రీడా మైదానం పరిశీలన

హరిపురం (మందస), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బాలబాలికల టెన్నికాయిట్ పోటీలు నిర్వహించడానికి మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని జిల్లా పీఈటీ సంఘం అధ్యక్షుడు పి.తవిటయ్య మంగళవారం పరిశీలించారు. ఆటలాడేందుకు మైదానం అనువుగా ఉందని, సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మైదాన పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు సోలోమన్ సుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భవితనిచ్చిన మౌలానా

అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగిస్తున్న జోహర్‌ఖాన్

ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా ఉత్తమ ఆశయాలతో.. భావిభారత పౌరులుగా ఎదిగే విద్యార్థుల కోసం చట్టాలను తెచ్చిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని విద్యావేత్తలు కొనియాడారు. మౌలానా జయంతిని పురస్కరించుకుని ఇచ్ఛాపురం శాంతినికేతన్, జ్ఞానభారతిల్లో ప్రత్యేక కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.కృష్ణమూర్తిరెడ్డి, జోహర్‌ఖాన్ ట్రస్టీ వి.రమణమూర్తి ప్రిన్సిపల్ ఐబీ పండా ఆయన చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ● కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆయనకు నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

ప్రతిభకు సత్కారం

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న ప్రధానోపాధ్యాయిని హేమ, సిబ్బంది

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల కడప జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ కబడ్డీ పోటీల్లో డొంకూరు విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని జి.హేమ తెలిపారు. డొంకూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జె.అను, ఎస్.హేమలత సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణం సాధించారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థినులకు సత్కరించారు. వ్యాయామోపాధ్యాయుడు వజీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొట్టి కిరణ్, తండ్రి నాగేశ్వరరావును సన్మానిస్తున్న గ్రామస్థులు

సోంపేట, న్యూస్‌టుడే: ఉపాధి రీత్యా అండమాన్ నికోబార్‌లో నివాసం ఉంటూ కరాటే పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన ఇసకలపాలెం గ్రామానికి చెందిన పొట్టి కిరణ్ తీర ప్రాంతానికి గర్వకారణమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఇసకలపాలెంలో కిరణ్ తోపాటు తండ్రి పొట్టి నాగేశ్వరరావులకు పౌరసన్మానం చేశారు. జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భైపల్లి ఈశ్వరరావు, మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధులు బి.బాబూరావు, వి.రామారావు, ఎస్.జీవన్‌రావు, బి.రాజారావు, బి.నరసయ్య, బి.రామారావు పాల్గొన్నారు. కిరణ్ కరాటేలో రాణిస్తూ ఇటీవల థాయ్‌లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో విజేతగా నిలిచారు.

బాధిత కుటుంబాలకు సాయం

మందసలో బృందావతి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కు అందజేస్తున్న వైకాపా జిల్లా నేతలు

మందస, సోంపేట, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 1న చోటుచేసుకున్న తొక్కిసలాటలో మందస మండలం మందస, బెల్లుపటియాకు చెందిన బోర బృందావతి, దువ్వు రాజేశ్వరి, సోంపేట మండలం బెంకిలికి చెందిన లొట్ల నిఖిల్, కాశీబుగ్గకు చెందిన డొక్కరి అమ్ముడమ్మ మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఆయా కుటుంబాలను మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు, మాజీ స్పీకరు తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి అప్పలరాజు, జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ మంగళవారం పరామర్శించారు. వైకాపా తరఫున రూ.2 లక్షల చొప్పున పరిహారం చెక్కులను ఆయా కుటుంబాల సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం పురాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఎంపీపీ ఎన్.దాసు, జడ్పీటీసీ సభ్యురాలు యశోద, పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అల్లూరి ఏకపాత్రాభినయం

భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారత విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని ప్రధానోపాధ్యాయులు పైడి గోపాలరావు అన్నారు. శాసనాం జడ్పీ ఉన్నత పాఠశాలలో వీరగాథ 5.0 కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని రాణి వేసిన అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

పేరుకే మేజరు.. సౌకర్యాల్లో మైనరు..

– న్యూస్‌టుడే, మందస

మండల కేంద్రం.. మేజరు పంచాయతీ మందసలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. వీధుల్లో కాలువ వ్యవస్థ సరిగా లేదు. దీంతో ఎక్కడి మురుగు అక్కడే నిల్వ ఉంటూ దుర్వాసన వెదజల్లుతోంది. కొన్ని వీధుల్లో దశాబ్దాల కిందట వేసిన సిమెంటు రోడ్లు పాడై మట్టి రోడ్లను తలపిస్తున్నాయి. చిన్న వర్షానికి బురదగా మారుతున్నాయి. ఆయా వీధుల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వీధుల్లోని ఖాళీ స్థలాల్లో చెత్త, పనికిరాని మొక్కలు ఉండటంతో దోమలకు నిలయాలుగా మారాయి. కొన్ని వీధుల్లో కాలువలున్నా.. వాటిపై సిమెంటు పలకలు వేయలేదు. ఇళ్ల ముందు దుర్గంధంతో నివాసితులు బాధపడుతున్నారు.

రోడ్డుపైనే అమ్మకాలు జరుపుతున్న చిరు వ్యాపారులు

బజారు.. బేజారు

బజారులో పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన దుకాణ సముదాయం ఇరుకుగా ఉంది. అక్కడ కొందరు మాత్రమే కూరగాయలు, చేపలు, మాంసం దుకాణాలు నడుపుతున్నారు. మరికొందరు వీధిలో రహదారికి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. వర్షం కురిస్తే వీరి కష్టాలు వర్ణనాతీతం.

● పంచాయతీ పరిధిలో రెండు వేలు కుటుంబాలు, 15 వేలు జనాభా ఉన్నారు. వారపు సంత సోమవారం రోజున ప్రధాన రహదారిపై అర కిలోమీటరు పొడవున ఇరువైపులా, విభాగినిపై దుకాణాలు నిర్వహిస్తారు. ఆ జనాలు, ఇరుకులోనే బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి.

● సంతకు ప్రత్యేకంగా ఎకరా స్థలం ఉండేది. వాసుదేవాలయానికి పక్కన ఉండటంతో ట్రస్టు అభ్యర్థన మేరకు గత పాలకులు ఆలయానికి అప్పగించారు. దీంతో రహదారులు, వీధుల్లోనూ దుకాణాలు వెలిసే పరిస్థితి నెలకొందని సర్పంచి చెరకుపల్లి ఎల్లమ్మ తెలిపారు.

బాలికల విద్యకు ప్రోత్సాహం

ఇచ్ఛాపురం: బాలికలు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదిగితే సమాజం వికసిస్తుందని విశ్రాంత సైనికాధికారి కెప్టెన్ దక్కత సుమన్ రెడ్డి అన్నారు. స్థానిక కేజీబీవీ బాలికలకు విద్యా ఉపయోగకర వస్తువులు మంగళవారం అందజేశారు. ప్రిన్సిపల్ శిరీష పాల్గొన్నారు.

ఆరోగ్యకర అలవాట్లతోనే అభ్యున్నతి

ఇచ్ఛాపురం: బాలికలు అన్నింటా అభ్యున్నతి సాధించాలంటే ఆరోగ్యకరమైన అలవాట్లు, క్రమశిక్షణ, సమాజంపై పరిశీలన ఉండాలని ఇచ్ఛాపురం ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి అన్నారు. యువసూర్య ఛారిటబుల్ ట్రస్ట్ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బాలికల అభ్యున్నతి, కిశోర బాలికలు పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు.

స్వామిత్వ....గ్రామసభ

పలాస గ్రామీణం: గ్రామ కంఠాల్లో ఇళ్లు, స్థలాలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తామని ఎంపీడీవో వసంతకుమార్ అన్నారు. రఘునాథపురంలో పలాస డివిజన్ డీడీవో శైలజతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు పాల్గొన్నారు.

కార్యవర్గ ఎన్నిక.. కవిటి గ్రామీణం: తెదేపా కవిటి మేజర్ పంచాయతీ అధ్యక్షుడిగా వజ్జ రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా శరగోపం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నెయ్యిల శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా లక్ష్మణ బెహరా, కోశాధికారిగా తామాడ రోజా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు ప్రభుత్వ విప్ అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గొలుసు దుకాణాలు తెరిస్తే కేసులు

వజ్రపుకొత్తూరు: మద్యం గొలుసు దుకాణాలు తెరిస్తే కేసులు తప్పవని తహసీల్దార్ సీతారామయ్య హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన 26 మందిని తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా.. వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఏడాదిపాటు అమల్లో ఉంటుందని, ఎవరైనా ఉల్లంఘిస్తే రూ.50 వేలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందన్నారు. లైసెన్సు దుకాణాల నుంచి గొలుసు దుకాణాలకు మద్యం సరఫరా చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అబ్కారీ శాఖ సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

చిరకాల సమస్యకు మోక్షం.. ఇచ్ఛాపురం: అభివృద్ధికి నోచుకోని గాదెవారి వీధిలో సీసీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.5 లక్షల పుర నిధులతో జరిగే పనులను పుర ఉపాధ్యక్షురాలు, ఏడో వార్డు కౌన్సిలర్ లాబాల స్వర్ణమణి మంగళవారం ప్రారంభించారు. ఏఈలు కిశోర్, పృథ్వీ పాల్గొన్నారు.

వివేకానంద స్మారక అవార్డుల విజేత గాయత్రి

సోంపేట, న్యూస్‌టుడే: రామకృష్ణ సేవాసమితి 'వివేకానందుని చికాగో ఉపన్యాసం- విద్యార్థులపై ప్రభావం' అంశంపై నిర్వహించిన వార్షిక వ్యాసరచన పోటీలో కొర్లాం బాలకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్.గాయత్రి విజేతగా నిలిచింది. ప్రోత్సాహక బహుమతులు అదే కళాశాల విద్యార్థులు మధుసూదన్ మహంతి, ఎన్.స్వప్న, బి.అనూష, బి.శ్రీకన్య, ఎం.కీర్తి, బి.రోజా, ఆర్ మౌనశ్రీ, టి.ధనలక్ష్మి, ఎస్.గీతిక, ఎం.సావిత్రి, పి.దివ్య, పి.వినయ సాధించారు. మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ డి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి శంకరరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

ఇచ్ఛాపురం గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అంబేడ్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ వనజ అన్నారు. తేలుకుంచిలో ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రత్యేక కార్యక్రమాలు మంగళవారం చేపట్టారు. ఈ మేరకు గ్రామంలో అక్షరాస్యత సర్వే నిర్వహించారు. కవిటి మండలం నెలవంక, దుర్గాంపుట్టుగ గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

పాదయాత్రికుడికి ఘన స్వాగతం

ఇచ్ఛాపురం: ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించి, సన్మార్గంలో నడిపేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేస్తున్న స్వామి రాఘవానంద మహారాజ్‌కు ఇచ్ఛాపురంలో ఘనస్వాగతం లభించింది. ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి నుంచి రామేశ్వరం సాగరసంగమం వరకు యాత్ర చేస్తున్న స్వామిజీ మంగళవారం ఒడిశా నుంచి ఇచ్ఛాపురం వద్ద ఆంధ్రాలోకి అడుగుపెట్టారు. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం పలికి, సన్మానించారు. ఈ ఏడాది జూన్‌లో యాత్ర ప్రారంభించానని పేర్కొన్నారు.

లక్ష్యంతో చదివి.. చక్కటి ఫలితాలు సాధించాలి

ఇచ్ఛాపురం: విద్యార్థులు చక్కటి ప్రణాళిక, లక్ష్యంతో చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలని ఇచ్ఛాపురం ఎంఈవో కె.అప్పారావు అన్నారు. బెల్లుపడలోని కేజీబీవీని మంగళవారం తనిఖీ చేశారు. విద్యాలయంలో జరుగుతున్న ఎస్ఏ 1 పరీక్షల తీరు, ప్రశ్నపత్రాలు పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ శిరీష పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సబ్ జూనియర్ విభాగంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కోటబొమ్మాళి ఉన్నత పాఠశాల బాలికలు ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయులు వాసుదేవరావు, గణేశ్ తెలిపారు. ఈనెల 26 నుంచి 30 వరకు హరియాణాలో జరగనున్న పోటీల్లో పదో తరగతికి చెందిన జీరు చంద్రలేఖ, పాత్రుని గీతిక పాల్గొంటారని చెప్పారు. వీరు కడప జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే గొండు శంకర్, ఎంఈవో గోవిందరావు, ఎస్ఎంసీ అధ్యక్షుడు బోయిన వెంకటరమణ అభినందించారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



పీవోతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు గోవిందరావు, జయకృష్ణ

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం, పాలకొండ నియోజకవర్గాల్లోని గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని సీతంపేట ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌ను ఎమ్మెల్యేలు మామిడి గోవిందరావు, నిమ్మక జయకృష్ణ కోరారు. మంగళవారం సీతంపేటలో పీవోను వారు మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గాల్లో రహదారులు, విద్య, ఆరోగ్యం, తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. దీనికి పీవో సానుకూలంగా స్పందించినట్లు ఇద్దరు ఎమ్మెల్యేలు చెప్పారు.

నిరుపేద విద్యార్థికి చేయూత

నగదు అందిస్తున్న స్పందన ఫౌండేషన్ సభ్యులు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్నపేటకు చెందిన స్పందన ఫౌండేషన్ సభ్యులు ఓ నిరుపేద విద్యార్థికి చేయూత అందించారు. టెక్కలికి చెందిన కొత్తపల్లి పవన్‌సాయి తేజ్ ఒంగోలులోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో కళాశాలకు రూ.52 వేలు ఫీజు చెల్లించలేక ధ్రువీకరణ పత్రాలు తీసుకోలేదు. రెండు సార్లు ఉద్యోగ సాధనకు ప్రయత్నం చేసిన విద్యార్హత పత్రాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న స్పందన ఫౌండేషన్ సభ్యులు బకాయి చెల్లించి ఆదుకున్నారు.

14 నుంచి గ్రామ సభలు

హిరమండలం, న్యూస్‌టుడే: మండలంలో ఏడు రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 14 నుంచి స్వామిత్వ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కాళీప్రసాదరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 14న అంబావల్లి, అక్కరాపల్లి, 15న లోకొండ, కొండరాగోలు, 18న అంతిలి, కొమనాపల్లి, 19న రుగడలో గ్రామ సభలు జరుగుతాయన్నారు. గ్రామ కంఠంలో ఉన్న ఇళ్లు, ఇతర ఆస్తుల వివరాలు సభలో ప్రకటిస్తామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

?: శ్రీముఖలింగంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. తరచూ ప్రజలు గాయపడుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సైతం భయపడుతున్నారు. **- రాజశేఖర్, స్థానికుడు**

★ పంచాయతీ కార్యదర్శి, పశు వైద్యాధికారులకు సమాచారం అందజేస్తాం. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **- ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డీ** – న్యూస్‌టుడే, జలుమూరు

?: పెద్దబాణాపురం ప్రాథమిక పాఠశాలలో 1982 నాటి భవనం శిథిలావస్థకు చేరడంతో కొత్తది నిర్మించారు. పాతది తొలగించకుండా వదిలేయడంతో ప్రమాదకరంగా ఉంది. విశ్రాంతి సమయాల్లో పిల్లల పక్కనే ఆడుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంగా ఉంది. **- విద్యార్థుల తల్లిదండ్రులు**

★ మండల ఇంజినీరింగ్ అధికారితో మాట్లాడి, శిథిల భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.- **జి.నరసింహులు, ఎంఈవో** – న్యూస్‌టుడే, నందిగాం

కలిసి పోతోంది.. కన్నీరు పెట్టిస్తోంది

వరి దిగుబడులను దెబ్బతీస్తున్న కలుపు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

బడ్డవానిపేట సమీపంలో చేనుతో పాటు ఏపుగా పెరిగిన కలుపు

వరి పంటను పోలి ఉండే కలుపు రైతులు వేసిన ఎరువులతో ఏపుగా పెరిగి దిగుబడులపై ప్రభావం చూపుతూ రైతులను కోలుకోలేని దెబ్బతీస్తోంది. పూతిక, బంట్లు తదితర కలుపు మొక్కలతో అన్నదాతలు కుదేలవుతున్నారు. నరసన్నపేట మండలం చెన్నాపురం, ఉర్లాం, నడగాం, చింతువానిపేట, బడ్డవానిపేట, బాలసీమ గ్రామాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంది.

అదనపు భారం

అచ్చం వరిలాగే ఉండటంతో పంట పొట్టదశకు వచ్చే వరకు గుర్తించలేక తీవ్రంగా నష్టపోతున్నారు. పొలంలో ఎక్కువ మొత్తంలో వ్యాపిస్తే చేతులెత్తేసి అలాగే వదిలేస్తున్నారు. తక్కువగా ఉన్నచోట కూలీలతో తీయించి రెక్కల కష్టాన్ని రక్షించుకుంటున్నారు. అదనపు భారంతో అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యాజమాన్య పద్ధతులతో నివారణ

ఈ కలుపు మొక్కలను వైల్డ్‌రైస్, ప్లాస్టిక్ వరి, కొండ వరి అని పిలుస్తారు. ఈ కలుపు మొక్కలు గాలి, నీరుతో పాటు గొర్రెలు, మేకల విసర్జితాల వల్ల వ్యాప్తి చెందుతాయి. వెద విధానం ద్వారా సాగు చేస్తుండటంతో సమస్య అధికమైంది. గతంలో వరి పొలాలను దమ్ము చేసి కొన్ని రోజులు మురగబెట్టి నాట్లు వేసే వారు. దీంతో కలుపు మొక్కల జాడ ఉండేది కాదు. యాజమాన్య పద్ధతులతో వీటిని పూర్తిగా నివారించేందుకు అవకాశం ఉంది. రైతులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలి. – పైడి సూర్యకుమారి, వ్యవసాయాధికారిణి

తీవ్రంగా నష్టపోయా..

ఈ సీజన్‌లో 15 ఎకరాల్లో వరిసాగు చేశాను. అందులో సుమారు 5 ఎకరాలు కలుపు ధాటికి నష్టపోయాను. పంట చేతికి వచ్చే సమయం వరకు తెలియలేదు. పైరు బాగుందని, మంచి దిగుబడులు వస్తాయని ఆశించాను. చివరికి నిరాశే మిగిలింది. – పండి కృష్ణారావు, రైతు, బడ్డవానిపేట

నరసన్నపేట నియోజకవర్గం వివరాలు

మండలం	నరసన్నపేట	పోలాకి	జలుమూరు	సారవకోట	మొత్తం
వరిసాగు (ఎకరాల్లో)	18,771	20,868	21,871	18,840	80,350

అవగాహనతో వ్యవహరించాలి

టెక్కలి, న్యూస్‌టుడే: ప్రతి అంశంపైన యువత అవగాహనతో వ్యవహరించాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన కార్తిక వనసమారాధన అవగాహన కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

దారి పొడవునా వేగ నియంత్రికలు

సారవకోట మండలంలో వరి చేను కోత, నూర్పిడి ప్రక్రియ ముమ్మరంగా జరుగుతోంది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పొలాలు బురదగా ఉన్నాయి. పొలాల్లో నూర్పిడి చేసిన ధాన్యాన్ని ట్రాక్టర్లతో తీసుకొస్తున్న సమయంలో ట్రైలర్‌లో ఉన్న మట్టి ముద్దలు రోడ్లపై పడుతుండటంతో అధ్వానంగా మారుతున్నాయి. సారవకోట సమీపంలో జాతీయ రహదారిపై పరిస్థితి చిత్రంలో చూడొచ్చు. రైతులకు అవగాహన కల్పిస్తామని ఎస్ఐ అనిల్‌కుమార్ చెప్పారు. – న్యూస్‌టుడే, సారవకోట

చెత్త కుప్పలు.. ముప్పుతిప్పలు

కొత్తూరు మండలం మెట్టూరు సమీపంలో ఏబీ రహదారి పక్కన వ్యర్థాలు వేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. చెత్తను కుక్కలు చిందరవందర చేస్తుండటంతో అసౌకర్యానికి గురవుతున్నారు. ముక్కు మూసుకుని రాకపోకలు చేయాల్సి వస్తుందని, సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై మండల పరిషత్తు పాలనాధికారి బి.రాంబాబు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

సచివాలయం.. అయోమయం

జలుమూరు మండలం నగిరికటకంలో సచివాలయ భవనం నిర్మాణం పునాదులు దాటలేదు. వైకాపా హయాంలో వీటి పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నప్పటికీ సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో పలుచోట్ల పిల్లర్ల దశలోనే దర్శనమిస్తున్నాయి. సిబ్బంది పాత పంచాయతీ భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. ఇరుకు గదితో ఇబ్బందులు పడుతున్నారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ శాఖ జేఈ కె. శ్రీధర్ అన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

మరమ్మతులు చేపడితే మేలు

కోటబొమ్మాళి సమితి, మండల పరిషత్తు హయాం నుంచి ఉన్న అధికారులు, సిబ్బంది నివాస గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పాములు, విష పురుగులకు నిలయంగా మారిన వీటికి మరమ్మతులు చేపట్టి, నివాసయోగ్యంగా మార్చితే మేలు జరుగుతుందని సర్వత్రా కోరుతున్నారు. నేల మట్టమైనా చేయాలని పేర్కొంటున్నారు. ఇటీవల టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి పరిశీలించారని.. దీనిపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారని ఎంపీడీవో ఫణీంద్రకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

నిర్వహణ లోపం.. బిల్లుల భారం

నందిగాం మండలం దేవళభద్ర గ్రామంలో సుమారు 26 వీధి దీపాలకు గానూ 15చోట్ల రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం వెలుగుతున్నాయి. దీంతో బల్బులు వేగంగా కాలిపోవడమే కాక, పంచాయతీకి అధిక బిల్లులు వచ్చే అవకాశముందని స్థానికులు వాపోతున్నారు. కొన్ని రోజులుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని చెబుతున్నారు. దీపాలు రాత్రి మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్తు సిబ్బందికి తెలియజేసి, చెప్పి మూడో వైరు ఏర్పాటు చేయిస్తామని పంచాయతీ కార్యదర్శి పావని పేర్కొన్నారు – న్యూస్‌టుడే, నందిగాం

ఇంటింటా సర్వే చేపట్టాలి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతీ పంచాయతీలో ఇంటింటా సర్వే నిర్వహించాలని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు సూచించారు. మండల పరిషత్తు భవనంలో మంగళవారం అన్ని పంచాయతీల బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వర్క్ ఫ్రం హోమ్, జీఎస్‌డబ్ల్యూ, హౌసింగ్ తదితర అంశాలపై వివరాలు సేకరించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజర్ పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోరారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో కార్యదర్శి రామచంద్రరావు ఆధ్వర్యంలో సర్పంచి సిర్ల వేణుకుమారి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ కాలువలు, రహదారులు, తాగునీటి వసతులు కల్పించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు ఎరకయ్య, రేణుక, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నివగాం విద్యార్థినికి అభినందన

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన నివగాం విద్యార్థిని కరీనా బేగం గతేడాది ఇంటర్ బైపీసీలో 937 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆజాద్ ట్రస్టు వారు మంగళవారం విద్యార్థిని విశాఖలో అభినందించారు. రూ.2 వేలు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని విశాఖ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఇతర ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా యువతి అందుకున్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వక్తలు పేర్కొన్నారు. ఎస్బీఐ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కళాజాత బృందంతో మంగళవారం కోటబొమ్మాళిలో ప్రదర్శనలు చేపట్టారు. డిజిటల్ అరెస్టులు, లాటరీలు బూటకమని ఎంతమాత్రం డబ్బులు చెల్లించొద్దని చీఫ్ మేనేజర్ ధర్మేంద్ర సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేయొద్దన్నారు. కార్యక్రమంలో న్యాయవాది వెలమల అప్పలనాయుడు ఉన్నారు.

రూ.10 వేలు వితరణ

పోలాకి, న్యూస్‌టుడే: అంపలాం జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్న మీనాకుమారి తల్లి రమణమ్మ జ్ఞాపకార్థం రూ. 10 వేలు అందజేశారు. హెచ్ఎం శ్రీనివాసరావుకు మంగళవారం నగదు ఇచ్చారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని పలు పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కోవిలాం ప్రాథమికోన్నత పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన జీవితాన్ని నేటి తరం యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరావు, వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం రసాభాస

సమావేశాన్ని బహిష్కరిస్తున్న ఎంపీపీ, ఇతర సభ్యులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో గందరగోళం నెలకొంది. మంగళవారం ఎంపీపీ ఆరంగి మురళీ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా సాగుతున్నాయని మురళీ అన్నారు. దీనిపై తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ.. వీటిని అడ్డుకుంటున్నామని తెలిపారు. నోటీసులు ఇవ్వడానికే పరిమితమవడం వల్ల ఉపయోగం లేదని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీటీ రామకృష్ణ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల జారీలో నరసన్నపేట మండలం ప్రథమ స్థానంలో ఉందన్నారు. దీనికి సభ్యులు స్పందిస్తూ.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఏకపక్షంగా సాగుతోందని దుయ్యబట్టారు. అనంతరం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సభ్యులంతా సమావేశాన్ని బహిష్కరించారు.

అంబేడ్కర్ చిరస్మరణీయుడు

అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రమణమూర్తి, దళిత సంఘ నాయకులు

జలుమూరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మాకివలస వద్ద ఆయన విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడని కొనియాడారు. సర్పంచి గొల్లంగి సుధ, తెదేపా మండలాధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు, చల్లవానిపేట, అల్లాడ పీఏసీఎస్ అధ్యక్షులు దుంగ స్వామిబాబు, వెలమల చంద్రభూషణరావు, జైభీమ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న పీఎంశ్రీ పాఠశాలల పరిశీలకుడు రమేష్

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పీఎంశ్రీ పాఠశాల)ను మంగళవారం రాష్ట్ర పీఎంశ్రీ పాఠశాలల పరిశీలకులు పి. రమేష్ పరిశీలించారు. పాఠశాలలో పీఎంశ్రీ నిధులతో చేపట్టిన పనులను చూశారు. సమగ్ర శిక్షా ఎంఐఎస్ కోఆర్డినేటర్ దివాకర్, ఎంఈవో దాలినాయుడు, ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరావు ఉన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రజలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి చిత్తశుద్ధి లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గాలికొదిలేశారని మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు మండలం అచ్యుతాపురంలో రచ్చబండ కార్యక్రమం మంగళవారం జరిగింది. వైకాపా ప్రభుత్వం ప్రజలకు గ్రామంలోనే సేవలందించేలా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిందని, దానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం పాలన జరుగుతోందని విమర్శించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు బగ్గు రామకృష్ణ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి శిక్షణ అవసరం

నరసన్నపేట: వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు క్షేత్రస్థాయి శిక్షణ అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.పవన్ అన్నారు. తరగతుల ద్వారా అభ్యసించిన విషయాలను క్షేత్రస్థాయి శిక్షణ ద్వారా ఎక్కువ కాలం గుర్తించుకుంటారని తెలిపారు. అధ్యాపకులు నిరంజన్, నాగకుమారి పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తా

పోలాకి: నరసన్నపేటకు చెందిన జామి వెంకటరావును ప్రభుత్వం రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. దీంతో ఆయన మంగళవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కలిసి సన్మానించారు. చిత్తశుద్ధితో పనిచేస్తానని ఈ సందర్భంగా వెంకటరావు అన్నారు.

రబీ సాగుకు సమాయత్తం కావాలి

పోలాకి: రైతులు రబీ పంటకు ఏ విత్తనాలు అవసరమో తెలపాలని మండల వ్యవసాయాధికారి పి.చిరంజీవి కోరారు. మంగళవారం గాతలవలస రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. ఏఈవో, వీఏఏలు పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు

సారవకోట, న్యూస్‌టుడే: విధులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తప్పవని సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి వంశీప్రియ హెచ్చరించారు. సారవకోట, జలుమూరు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల సహాయకులతో మంగళవారం స్థానిక మండల పరిషత్తు సమావేశ భవనంలో ఆమె సమావేశమయ్యారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులతో ఎలా ఉండాలో వివరించారు. సెక్టారు పర్యవేక్షకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకులకు సూచనలిస్తున్న పీవో వంశీప్రియ

ఆశకు పోయి మోసపోవద్దు

సారవకోట: చరవాణుల ద్వారా వచ్చే సందేశాలను నమ్మి, ఆశకు పోయి మోసపోవద్దని టెక్కలి యూనియన్ బ్యాంక్ కౌన్సిలర్ ఝాన్సీ సూచించారు. సారవకోటలోని రెల్లి వీధిలో మంగళవారం స్థానికులతో సమావేశమై ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంక్ కౌన్సిలర్లు కోమలరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బహిరంగ వేలం ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నరసన్నపేట వారి కోర్టులో
EP20/24 in OS 49/2022

Between:
మల్లా రవికుమార్ .... డిక్రీ హోల్డర్/వాది
And
బవిరి రమణమ్మ ...జడ్జిమెంట్ డెట్టార్ /ప్రతివాది

పై నెంబర్ అమలు పిటిషన్‌లో డిక్రీ హోల్డరుకు రావలసిన అమలు మొత్తం పైకం వగైరాలు రాబట్టుకునే నిమిత్తం ప్రతివాది జడ్జిమెంట్ డెట్టార్ తాలూకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి వేలం వేయటం మూలంగా రాబట్టమని కోరుచూ పై అమలు దాఖలు చేసి యున్నారు. సదరు అమలు పిటిషన్‌లో శ్రీ కోర్టువారు జడ్జిమెంట్ డెట్టార్ తాలూకా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తేది. 01-12-2025 పగలు ఉదయం గం.10.30 ని॥ నుండి సాయంత్రం గం.05.00 ని॥ వరకు పై కోర్టులో వేలం జరుపుటకు నిర్ణయించి ఉన్నారు. సదరు బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు పై కోర్టు వారి ఎదుట తేది.01-12-2025 గం॥ 10.30 ని॥ లకు హాజరై వేలం పాట పాడుకోవచ్చును. వేలం షరతులు గూర్చి డిక్రీ హోల్డర్ తరుపు న్యాయవాది వద్ద గాని లేదా పై కోర్టు సూపరింటెండెంట్ వారిని అడిగి తెలుసుకోవలయును.

వేలం వేయుటకు ఆస్తి షెడ్యూల్ వివరములు: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట సబ్ డివిజన్ మరియు సబ్ రిజిస్టర్ వారి యిలాకా మరియు నరసన్నపేట మండలం, నరసన్నపేట టౌను, పంచాయతీలో గల నాయుడు వీధి, బొడ్డవలస గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 215-6, డోర్ నెంబర్ 22-109, బ్లాక్ నెంబర్ 21, వార్డు నెంబర్ 14 గల ఖాళీ స్థలం తూర్పు పడమరలకు 15.25 అడుగులు లేక 4.65 మీటర్లు, ఉత్తర దక్షిణలకు 58 అడుగులు లేక 17.69 మీటర్లు సమమైన 98.27 చదరపు గజములు లేక 82.54 చదరపు మీటర్లకు హద్దులు:

East: Daba house with appurtenant site of Sunkara Srinu and P.Prabhavathi South: Daba house and appurtenant site of Garugu Koteswara Rao West: Property purchased by Bhaviri Bhanu to some extent and site of Tarra Bodenna and Daba house with appurtenant site of Nethinti Appalaswamy North: Road.

వారెంటు మొత్తం: 7,86,691/- డిక్రీ హోల్డర్ విలువ: 4,00,000/-
అమీను విలువ : 10,00,000/- జడ్జిమెంట్ డెట్టార్ విలువ: Nil

గమనిక: మహారాజశ్రీ సబ్ రిజిస్ట్రార్ వారు జారీ చేసిన E.C. ప్రకారము తేది. 01-01-1996 నుండి తేది.30-07-2025 వరకు ఎట్టి తనఖా వగైరాలు సదరు ఆస్తిపై లేవు.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

Jami Kameswararao, Advocate
Narasannapeta, Cell No. 99080 95788.

వ్యవసాయానికి పెద్దపీట

విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు, కూటమి నాయకులు

టెక్కలి, న్యూస్‌టుడే: ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో పెసర, మినుము, నువ్వులు, రాగులు, వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తోందని, రైతులు వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయశాఖ ఏడీ జగన్మోహనరావు, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, సుందరమ్మ, రాము, లవకుమార్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా తిరువీధి

కొత్తూరు, న్యూస్‌టుడే: మెట్టూరు గ్రామంలోని శ్రీసాంబసదాశివ ఆలయంలో మంగళవారం కార్తిక దీపోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఎస్.మణికంఠ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులతో ఊరేగింపు చేపట్టారు.

కోదడ్డపనసలో శబరిమల నమూనా

శరవేగంగా అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం

– న్యూస్‌టుడే, సారవకోట

పూజలందుకుంటున్న స్వామి వారు

పనులు పూర్తయిన గర్భాలయం

భక్తులు అందజేస్తున్న విరాళాలతో సారవకోట మండలంలోని కోదడ్డపనస కొండపై అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

★ ఈ కొండపై స్వామి వారి విగ్రహం 2020 ఆగస్టులో బయటపడిన విషయం తెలిసిందే. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు దర్శించుకుని ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించారు. విగ్రహం బయటపడిన ప్రదేశంలోనే గుడి నిర్మించాలని గ్రామస్థులు నిర్ణయించారు. రూ.కోట్ల ఖర్చుతో కొండపైన చదును చేసి ప్రధాన ఆలయం, వినాయక, సుబ్రహ్మణ్య, కాలభైరవ, కురుత్త, కడుప్పస్వాములతో పాటు మాలికాపుర మాత, కన్నెమూల మహాగణపతి గుడుల పనులు ప్రారంభించారు. అయిదేళ్లుగా జరుగుతున్నాయి.

నిత్య పూజలు

ఇక్కడి స్వామికి నిత్య పూజలు చేస్తున్నారు. ప్రత్యేక రోజుల్లో హోమాలు, అన్న సమారాధనలు జరుగుతున్నాయి. చాలా మంది భక్తులు మాలధారణ, దీక్ష విరమణ ఇక్కడే చేస్తున్నారు. 2026 ఫిబ్రవరి లోగా పనులు పూర్తి చేసి మార్చిలో ఆలయం ప్రారంభించాలని నిర్ణయించినట్లు అభివృద్ధి కమిటీ సభ్యుడు సింహాచలం తెలిపారు.

ఆహ్లాదకర వాతావరణం.. కొండకు ఒకవైపు వంశధార ఎడమ కాలువ ప్రవహిస్తుండగా మరో పక్క చెరువుంది. చుట్టూ పంట పొలాలు ఉండటంతో ఏడాది పొడవునా భక్తులను ఆకర్షించే విధంగా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. కురుత్త, కడుప్పస్వాములు, కన్నెమూల మహాగణపతి మండప పనులు జరగాల్సి ఉంది. శబరిమల ఆలయ నమూనాలో నిర్మాణం చేపడుతున్నారు. చెన్నై నుంచి రాతి పలకలు తెప్పించారు. ఆది, బుధ, శనివారాల్లో అధికంగా భక్తులు దర్శనానికి వస్తుండటంతో రద్దీ ఉంటోంది. కార్తిక మాసం ప్రారంభం నుంచి జనవరిలో జరిగే మకర జ్యోతి దర్శన కార్యక్రమం వరకు ఎక్కువగా వస్తుంటారు. ఆయా రోజుల్లో కొందరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసి ప్రసాదాలు, చిత్ర పటాలు విక్రయిస్తున్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

రైల్వేస్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు

ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం బాంబు పేలుళ్ల ఘటనతో నిఘావర్గాలు అప్రమత్తమయ్యాయి. ఇందులో భాగంగా శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్, పరిసర ప్రాంతాల్లో రైల్వే, జీఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా మంగళవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాంపై ఉన్న ప్రయాణికులు బ్యాగులు, రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న కార్లు, వాహనాలు, అపరిచిత వ్యక్తులను పరిశీలించారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

తెరపై ఈనాడు

మారుతి: ఆర్యన్ కిన్నెర: కె-ర్యాంప్ కీర్తన: ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో కీర్తిక: ఫోనిక్స్, ప్రేమిస్తున్నా.. ఎస్‌వీసీ(రామలక్ష్మణ): ది గర్ల్ ఫ్రెండ్ సూర్యమహల్: జటాధర సన్‌మ్యాక్స్: డైస్ ఇరాయ్ సరస్వతి: మాస్ జాతర

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: కోష్ట కూడలి వద్ద రహదారిపైనే వాహనాలు, వ్యాపార దుకాణాలు కారణంగా రాకపోకలు సమస్యగా ఉంది. **-అశోక్, కోటపాలెం** ●: దుకాణాలను తొలగించాలని జాతీయ రహదారి అధికారులకు చెప్పాం.- **చిరంజీవి, ఎస్సై, జేఆర్‌పురం** - న్యూస్‌టుడే, రణస్థలం ?: నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్తు సిబ్బంది కోష్ట రహదారికి ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలు కొట్టి అక్కడే వదిలేస్తున్నారు. ఇబ్బందిగా ఉంది. **– అశోక్, కోటపాలెం** ●: తొలగిస్తాం. **– తిరుపతిరావు, ఏఈ, రణస్థలం** ?: పాతర్లపల్లి గ్రామంలో రహదారిపైనే గృహనిర్మాణ సామగ్రి పడేస్తున్నారు. రాకపోకలకు సమస్యగా ఉంది. **– అశోక్, కోటపాలెం** ●: సమస్య పరిష్కరిస్తాం. **-శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం ?: పట్టణ ప్రధాన రహదారిపై తోపుడు బళ్లు పెట్టడంతో వాహనాలు నిలిపేందుకు ఇబ్బందులు పడుతున్నాం. **-గోవిందరావు, స్థానికుడు** ●: వాటిని తొలగిస్తాం. **- ఎస్.బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస** ?: కృష్ణాపురం శివారు వీధిలో తాగునీరు బోరు పనిచేయడం లేదు. ●: పరిశీలించి, మరమ్మతులు చేపడతాం. **- జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస**

ఉల్లాసంగా..ఉత్సాహంగా

శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు పోటీపోటీగా నృత్యాలు చేశారు. కొందరు ఉత్సాహంగా పాటలు పాడారు. ఆద్యంతం సందడిగా సాగింది.

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

విద్యార్థుల క్షేత్ర పర్యటన

వృత్తి విద్యా కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఆన్ ది జాబ్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఆర్.సురేష్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తివిద్యా కోర్సు చదువుతున్న విద్యార్థులు మంగళవారం శ్రీకాకుళం నగరంలోని మత్స్య శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. చేపల పెంపకం, చెరువుల నిర్వహణ, వివిధ విభాగాలకు సంబంధించిన అంశాలను ఆ శాఖ డీడీ సత్యనారాయణ వివరించారు. కమిటీ సభ్యులు బి.శ్యామసుందర్, డి.రాంప్రసాద్, అధ్యాపకులు ఎంవీ రమణమూర్తి, టి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.- న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

బాలబడి తోట.. పోషకాల కోట..!

సరుబుజ్జిలి, పొందూరు, ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. కేంద్రాల్లోనే సేంద్రియ పద్ధతిలో ఆకు కూరలు, కూరగాయలు పండించేందుకు పోషణ వాటికలు (కిచెన్ గార్డెన్లు) ఏర్పాటుకు గతేడాది చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.10 వేల చొప్పున మంజూరు చేశారు.

ఫలితాలనిస్తున్న అంగన్‌వాడీ కిచెన్ గార్డెన్లు

■ ఆమదాలవలస నియోజకవర్గంలో 348 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో సరుబుజ్జిలి మండలంలో పురుషోత్తపురం-2, 3, ఆమదాలవలస మండలంలో సంతకొత్తవలస, సీతారాంనగర్, ఎస్ఆర్‌సీపేట, నెల్లిపర్తి-1, 2, పొందూరు మండలంలో కనిమెట్ల-1, 2, వీఆర్‌గూడెం, బూర్జ మండలంలో గుత్తావల్లి, చీడివలస, కొల్లివలస కేంద్రాల్లో పోషణ వాటికలు నిర్వహిస్తున్నారు.

■ ఎంపిక చేసిన కేంద్రాల్లో అందుబాటులో ఉన్న స్థలంలో గోరుచిక్కుడు, పచ్చిమిరప, టమాటా, ఆనప, బెండ, బీర, తోటకూర, గోంగూర, పాలకూర, కొత్తిమీర, మెంతికూర వంటివి సేంద్రియ పద్ధతిలో పెంచుతున్నారు. దీనివల్ల పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్నారు.

■ ఆకు కూరలు, కూరగాయలు పండించి అందిస్తున్నారు. ఐసీడీఎస్, ఉపాధిహామీ పథకం, ఉద్యానశాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు.

■ ఎంపిక చేసిన కేంద్రాల్లోని పోషకవాటికలను సందర్శించి సిబ్బందికి సూచనలు ఇస్తున్నాం. వాటిని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్నామని నాలుగు మండలాల ఐసీడీఎస్ పీవోలు గీత, సత్యశ్రీ తెలిపారు.

ఆమదాలవలస మండలం ఎస్ఆర్‌సీపేట అంగన్‌వాడీ కేంద్రం వద్ద సాగు చేస్తున్న ఆకు కూరలు, కూరగాయలు

హమ్మయ్యా.. సమస్య తీరింది

స్పందనకు వందనం

గోపీనగరం(ఆమదాలవలస గ్రామీణం),న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం గోపీనగరం కొత్తరోడ్డు పెట్రోల్ బంకు వద్ద ఆమదాలవలస-శ్రీకాకుళం రహదారిలో పెద్ద గోతులు కావడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఈ నెల 5న ఆగండి...గొయ్యి ఉందండి శీర్షిక వార్త ప్రచురించడంతో అధికారులు స్పందించి గోతులు పూడ్చారు.

లారీలు ఢీ.. రణస్థలం: జేఆర్‌పురంలో జాతీయ రహదారిపై మధ్యాహ్నం 3 గంటల సమయంలో ముందు వెళ్తున్న లారీ బ్రేకు వేయడంతో వెనక వస్తున్న లారీ ఢీకొనడంతో వెనక లారీ ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాలేదు. వెంటనే లారీని అక్కడ నుంచి తొలగించారు.

వైద్య శిబిరానికి స్పందన.. పొందూరు గ్రామీణం: పొందూరు పట్టణం నాయుడువీధిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సాయి మెడికల్ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా మందులు అందజేసింది.

అవగాహన ఉంటే అధిక దిగుబడి సాధ్యమే

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు వేసిన పంటపల్లై అవగాహన ఉంటే అధిక దిగుబడులు సాధ్యమేనని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.చిట్టిబాబు అన్నారు. మంగళవారం ఆమదాలవలస మండలం బెలమాం గ్రామంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంటల్లో సంరక్షణ చర్యలు, పంటకోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రబీ కాలానికి అనుకూలమైన పెసర, మినుము పంటల గురించి వివరించారు.

స్వామిత్వ సర్వే వివరాలు వెల్లడి

మహిళకు మ్యాప్ అందిస్తున్న అధికారులు

లావేరు: లావేరు మండలం పెద్దకొత్తపల్లి పంచాయతీ విజయరామపురం మంగళవారం సర్పంచి ఆరెల్ల కృష్ణ ఆధ్వర్యంలో స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. సర్వే వివరాలను లబ్ధిదారులకు వివరించారు. ఇంటింటికి వెళ్లి సర్వే మ్యాపులను అందించారు. 20 ప్రభుత్వ, 130 ప్రైవేటు ఆస్తులు గ్రామంలో ఉన్నాయన్నారు.

శిథిలమైనా.. చూస్తుంటారా..!

సరుబుజ్జిలి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండేళ్ల కిందట నిర్మించిన మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరుకుంది. అప్పటి నుంచి ఈ గది వినియోగానికి దూరంగా ఉంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంఈవో డి.బాలరాజు వద్ద ప్రస్తావించగా పరిశీలించి మరమ్మతులు చేస్తామన్నారు.

–న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

మురుగు పోయే దారేది

పొందూరు మండలం లోలుగు పోస్టాఫీసు వీధిలో మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి కాలువల్లో మురుగు కదలకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు తెలిపారు. దోమల ఎక్కువయ్యాయని వాపోయారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు

శ్మశానం.. అధ్వానం

పొందూరు పట్టణంలోని శ్మశాన వాటిక అధ్వానంగా మారింది. పనికిరాని మొక్కలు నిండి పోవడంతో అంతిమ సంస్కారాలు జరిపేందుకు వీలుకాని పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి శుభ్రం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. -పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే

మొక్కలు తొలగించరూ

సరుబుజ్జిలి మండలంలోని సుబ్బపేట-పెద్దమాలపేట గ్రామల మధ్య రహదారిలో ఇరువైపులా పేరుకుపోయిన పనికిరాని మొక్కలు తొలగించాలని స్థానికులు కోరారు. విషసర్పాలు, అడవి పందులు భయం ఎక్కువగా ఉందని ఆందోళన చెందుతున్నారు. ఆర్అండ్‌బీ జేఈ ఆంజనేయ నాయక్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా జంగిల్ క్లియరెన్స్ చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

నడిచే దారి.. నచ్చినట్లు ఆక్రమణ

పొందూరు పట్టణంలోని మహారాజా మార్కెట్‌లో దుకాణదారులు మార్గాన్ని ఆక్రమించి వస్తువులు పెట్టడంతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వాహనదారులకూ అవస్థలు తప్పడం లేదు. ఈ విషయంపై పంచాయతీ ఈవో మోహనరావుతో ప్రస్తావించగా పరిశీలించి వాటిని తొలగించాలని హెచ్చరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు

పిచ్చుకగూళ్లు.. చూడముచ్చటైన ఇళ్లు

లావేరు మండలం రామునిపాలెం, గోవిందపురం వెళ్లే గ్రామాల రహదారికి ఆనుకుని ఉన్న నేలబావిలో 200 వరకు పిచ్చుక గుళ్లు రైతులను, రాకపోకలు చేస్తున్న వాహనదారులను ఆకట్టుకుంటున్నాయి. ఉదయం.. సాయంత్రం వాటి కిలకిలారావాలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఆహారం సేకరించి, బావిలో నీళ్లు తాగుతూ అందులో తలదాచుంటున్నాయని స్థానికులు తెలిపారు.

–న్యూస్‌టుడే, లావేరు

26 నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిరంలో సుమిత్ర కళాసమితి, ఆరామ ద్రావిడ సంఘం సంయుక్త నిర్వహణలో ఇప్పిలి జోగారావు 102వ జయంతి వేడుకలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కళాప్రదర్శనల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తన తండ్రి ఇప్పిలి జోగారావు జ్ఞాపకార్థం ఈ నెల 26 నుంచి నాలుగు రోజుల పాటు ప్రసిద్ధ సంగీత విద్వాంసుల ప్రదర్శనలు నిర్వహిస్తామని చెప్పారు. సుమిత్ర కళాసమితి, ఆరామ ద్రావిడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఇప్పిలి శంకరశర్మ తదితరులు

బాలలకు కవితల పోటీ

పోటీల్లో పాల్గొన్న పిల్లలతో అతిథులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం సందర్భంగా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం బాలలకు కవితల పోటీలు నిర్వహించారు. సెట్‌శ్రీ విశ్రాంత సీఈవో సురంగి మోహనరావు, కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి శంకరరావు పిల్లల్ని అభినందించారు. తెరవే కార్యదర్శి ఆర్‌వీ రమణమూర్తి, సభ్యుడు ఉమామహేశ్వరరావు, ఉపేంద్రశర్మ, ఐఎన్‌డీ ప్రసాద్, పాపయ్య, గోపి పాల్గొన్నారు. బాలల దినోత్సవం నాడు విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహక ప్రతినిధులు తెలిపారు.

ఆర్జీయూకేటీ సీఎస్ఈ విభాగాధిపతిగా దిలీప్ కుమార్: ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం క్యాంపస్ సీఎస్ఈ బ్రాంచ్ విభాగాధిపతిగా కోడా దిలీప్‌కుమార్ మంగళవారం నియమితులయ్యారు. బాధ్యతలను డైరెక్టర్ డా. కె.వి.జి.డి.బాలాజీ చేతుల మీదుగా స్వీకరించారు.

వృత్తి విద్య కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

పొందూరు విద్యుత్తు సబ్ స్టేషన్‌లో విద్యార్థులతో కళాశాల సిబ్బంది

పొందూరు, న్యూస్‌టుడే: వృత్తి విద్య కోర్సులతో విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని పొందూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.ఇందిరా అన్నారు. మంగళవారం ఆన్‌దిజాబ్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా ఏఅండ్‌టీ గ్రూప్ విద్యార్థులకు బ్యాంకుల్లో, ఈటీ విద్యార్థులకు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో, ఎంఎల్‌టీ, ఎంపీహెచ్ విద్యార్థులకు ఆసుపత్రుల్లో పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. నవంబరు 1 నుంచి డిసెంబరు 31 వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.మురళీ, కె.సరస్వతి, ఎ.శ్రీనివాసరావు, ఎన్.చినరాయుడు తదితరులు ఉన్నారు.

ఘనంగా యూబీఐ వ్యవస్థాపక దినోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది

పాతశ్రీకాకుళం: యూనియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం నగరం కళింగ రోడ్డులోని శాఖలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. బ్రాంచి మేనేజర్ ఎం.భాస్కరరావు కేకు కోసి సహ ఉద్యోగులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 107 వసంతాలుగా ఖాతాదారులు బ్యాంకుకు మద్దతుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే: పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించేలా విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని మండల విద్యాశాఖాధికారులు అరసాడ రవి, శ్రీనివాసరావు అన్నారు. జి.సిగడాం మండలం సంతవురిటి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల నిర్వహణను మంగళవారం పరిశీలించారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు వంద రోజులు ప్రణాళికలు పక్కాగా చేపట్టేవిధంగా చూడాలన్నారు.

పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న మండల విద్యాశాఖాధికారులు

చిన్నారుల హక్కులపై అవగాహన

బూర్జ, న్యూస్‌టుడే : బూర్జ మండలంలోని మండల మహిళా సమాఖ్య ఏపీఎం బాబూరావు ఆధ్వర్యంలో అధ్యక్షురాలు కడగల ఇందుమతి అధ్యక్షతన మంగళవారం దత్తత మాసోత్సవాలు, బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాల్గొన్న సంబంధిత అధికారులు బాలల హక్కులు, చట్టాలను వివరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఏఎన్ఎం, ఆశా, తదితర వైద్య సిబ్బందికి చట్టాలు, హక్కులపై వివరించారు.

పంచాయతీ నిధుల ఖర్చులపై విచారణ

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం పెంట పంచాయతీలో గతంలో చేపట్టిన పంచాయతీ నిధుల ఖర్చులపై విచారణ చేపట్టాలని గ్రామానికి చెందిన జి.శివప్రసాద్, డోల సంతోష్, మక్క రామగోవింద, వెంకటేష్‌లు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో మంగళవారం పెంట గ్రామ సచివాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి గోపీబాల విచారణ చేపట్టారు. పంచాయతీ రికార్డుల పరిశీలించారు. నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామని గోపీబాల వెల్లడించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

అంబేడ్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు విడుదల చేసున్న కులనిర్మూలన సమితి సభ్యులు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకుందామని కుల నిర్మూలన సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ అన్నారు. మంగళవారం ఆమదాలవలస మండలం మునగవలస గ్రామంలో దళిత సంఘ నాయకులు బొత్స వెంకటరమణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న శ్రీకాకుళం అంబేడ్కర్ విజ్ఞాన్ మందిరంలో నిర్వహిస్తున్న సదస్సుకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాజారావు, మాకయ్య, నూకరాజులతో పాటు దళితులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి –న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

జనం నిర్లక్ష్యం.. జలం కలుషితం..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఉన్న నాగావళి కలుషితమవుతోంది. నగరంలోని మురుగునీరు కాలువల నేరుగా కలవడం తోపాటు స్థానికులు, వ్యాపారులు, ఆసుపత్రులు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలు అందులోనే పారవేస్తుండటంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది.

ఏడురోడ్ల కూడలి వద్ద నదిలో ఉన్న వ్యర్థాలు

● శ్రీకాకుళం నగరంలో రోజు లక్షల లీటర్ల మురుగునీరు కాలువల ద్వారా నేరుగా నాగావళి నదిలో కలుస్తోంది. తద్వారా నదిలో ఉన్న శ్రీకాకుళం నగరానికి తాగునీరు అందించే రక్షిత మంచినీటి సరఫరా కేంద్రం ఊటబావులతోపాటు నది పరివాహక ప్రాంతమైన శ్రీకాకుళం గ్రామీణ, ఎచ్చెర్ల మండలాలకు చెందిన పలు గ్రామాలకు చెందిన రక్షిత మంచినీటి పథకాల్లో జలం మలినాలతో నిండి ఉంటోంది. ఇవన్నీ నది నుంచి సముద్రంలో కలుస్తుండటంతో సముద్ర జీవులకు ప్లాస్టిక్‌తో హాని కలుగుతుంది.

● నగరపాలకసంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును వివరణ కోరగా నదిలో వ్యర్థాలు కలవకుండా నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిలిచిపోయిన మురుగునీటి శుద్ధి కేంద్రం పనుల విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

● పదేళ్ల క్రితం శ్రీకాకుళం నగరంలోని మురుగునీరు శుద్ధి చేసి అనంతరం నదిలోకి విడిచిపెట్టాలని అధికారులు మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు పొన్నాడ వద్ద చేపట్టారు. ఇవి అసంపూర్తిగా నిలిచిపోయాయి. సరైన చర్యలు తీసుకోని పక్షంలో జలాలు కలుషితం కావడంతోపాటు సాగు భూములు పాడై, ప్రజలు అనారోగ్యబారిన పడే అవకాశాలు ఉన్నాయి.

కూటమితోనే చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధి

ఉప్పినివలసలో నిత్యావసర సరకులు అందిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమితోనే చేనేత కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి సాధ్యమని పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పినివలసలో మంగళవారం సర్పంచి ఎస్.రామాదేవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. మొంథా తుపాను కారణంగా 27 చేనేత బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆరు రకాల నిత్యావసర సరకులు అందించారు. మాజీ ఎమ్మెల్సీ విశ్వప్రసాదరావు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ పేడాడ రామ్మోహనరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టరు రామకృష్ణ పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలతో నల్లముట్టు పురుగు నివారణ

మాట్లాడుతున్న శాస్త్రవేత్త ముత్యాలనాయుడు

రణస్థలం, న్యూస్‌టుడే: కొబ్బరి తోటల్లో నల్లముట్టె పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఎంతో ప్రయోజనమని అఖిలభారత కొబ్బరి ప్రాజెక్టు ప్రధాన శాస్త్రవేత్త ఎం.ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం మెంటాడలో కొబ్బరిలో కొమ్ముపురుగు నియంత్రణకు పాటించే పద్ధతులు గురించి రైతులకు వివరించారు. ఐదారేళ్ల వయసు ఉన్న కొబ్బరి తోటల్లో నల్లముట్టు పురుగు అధికంగా ఉందని వీటి నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. తోటల్లో లీటరు నీటికి 10 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ మందు కలిపి పిచికారీ చేయడం ద్వారా పురుగు ఉద్ధృతి తగ్గుతుందన్నారు. ఉద్యానవన అధికారి అమరేశ్వరి, రైతులు పాల్గొన్నారు.





కార్తిక.. కాంతులు 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో చిత్తూరులోని పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో మంగళవారం రాత్రి కార్తిక దీపోత్సవం కనులపండువగా జరిగింది. ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 6లో

ఈనాడు
తిరుపతి

ఎంఎస్ఎంఈలకు అంకురార్పణ

పలార్లపల్లె : వర్చువల్‌గా మాట్లాడుతున్న చంద్రబాబు ● పెళ్లకూరు : ప్రారంభోత్సవ సభలో మంత్రి రామానాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే విజయశ్రీ తదితరులు

కుప్పం పట్టణం, న్యాయుడుపేట, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపనతో ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి అన్ని జిల్లాల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరులో ఏడు ఎంఎస్ఎంఈలు వాటిలో ఉన్నాయి. పెళ్లకూరు నుంచి మంత్రి రామానాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ట్రేస్.. ఫలిస్తోంది

● జిల్లాలో 85% మిస్సింగ్ కేసుల ఛేదన

● తిరుపతి కొర్లగుంటకు చెందిన బాలిక (12) తల్లిదండ్రులు కోప్పడటంతో ఆవేశంతో రైలెక్కింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సీసీ కెమెరాలు పరిశీలించి బాలిక ఎక్కిన రైలు, లొకేషన్ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: బాలికల అదృశ్యం కేసుల ఛేదనలో తిరుపతి జిల్లా ఉత్తమ ఫలితాలు సాధిస్తోంది. మానవ అక్రమ రవాణాపై గత ప్రభుత్వంలో లెక్కలు తేలక పెద్ద వివాదమే రేగింది. కూటమి ప్రభుత్వం 'ఆపరేషన్ ట్రేస్'ని ప్రవేశపెట్టి స్టేషన్ల వారీగా ఎప్పటికప్పుడు అదృశ్యం కేసులపై నిఘాపెట్టి పురోగతి సాధిస్తోంది. డీజీ కార్యాలయం నుంచి సమీక్షిస్తుండటంతో అదృశ్యమైన బాలికల ఆచూకీ కనిపెట్టి క్షేమంగా కుటుంబ సభ్యుల చెంతకు చేరుస్తున్నారు.



రోజుకు రెండు కేసులు

● జిల్లాలో రోజుకు సరాసరి రెండు అదృశ్యం కేసులు నమోదవుతున్నాయి. అందులో బాలికలు ఎక్కువగా ఉంటున్నారు.

పీఎంజేవై లింకుతో రైతుకు బురిడీ

రూ. 7.5 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పీఎంజేవై కిసాన్ యోజన పేరుతో ఓ లింకును పంపి రైతును సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం ఎగువరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు పదేళ్లుగా పిల్లల చదువుల నిమిత్తం తిరుపతి రూరల్ మండలం కోటేరు పంచాయతీ శ్రీవాణి నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇటీవల గుండె చికిత్స నిమిత్తం బంగారం తాకట్టుపెట్టి రూ.10.81 లక్షలు రుణం తీసుకున్నారు. రైతు చరవాణి వాట్సప్‌నకు లింకు పంపిన నేరగాళ్లు ఫోన్ హ్యాక్ చేసి ఖాతాలోని రూ.7.5 లక్షలు కాజేశారు. రైతు పోలీసులను ఆశ్రయించడంతో మిగిలిన రూ.3.9 లక్షలు ఫ్రీజ్ చేశారు.

తృతీయ ఆదరణ కూటము

నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరము
- సామెతలు 10:7

44 సంవత్సరాల సంసార జీవితంలో కష్టం, సుఖం, ఒడిదుడుకులు అన్నిట్లో తోడు నీడగా వుండి, రత్నాలు లాంటి బిడ్డలు, కోడళ్లు, మనవరాళ్లు, మనుమడు అందరినీ తోడు వుంచి ఆ దేవుని వద్ద సంతోషముగా స్తుతి ఆరాధనలు చేసుకోడానికి వెళ్ళి మూడు సంవత్సరములు అయిన సందర్భంగా మిమ్మల్ని తలుచుకుంటూ...

మీ భార్య: మల్చి చిరంజీవి విద్యావతి

కుమారులు:
డా॥ మల్చి శ్యామ్‌బాబు
MS., Ortho
MEDICAL SUPERINTENDENT,
ESI HOSPITAL, TIRUPATHI
SECRETARY IMA TIRUPATHI
డా॥ మల్చి సునీల్ కుమార్,
M.Tech., Ph.D., PDF (JAPAN)
CONTROLER OF EXAMINATIONS, MBU

కోడళ్లు:
డా॥ సి. సుషమ,
M.Tech., Ph.D.,
Associate Professor, MBU
డా॥ పి. నీలిమ, Ph.D.,
Assistant Professor,
SP Mahila University

మనుమరాండ్రు: మల్చి నేహల్‌శ్యామ్, మల్చి చార్వి శ్యామ్, మల్చి లీష సునిల్
మనుమడు: మల్చి పూర్వాన్ష్



కీ॥శే॥ మల్చి ఆదెయ్య
(దేవ ప్రసాద్) B.A., M.A., Political Science
రిటైర్డ్ డిప్యూటి మేనేజర్
యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, తిరుపతి

నీలమేఘూస్ హాస్పిటల్స్ కుటుంబ సభ్యులు

జననం 16-01-1953
మరణం 12-11-2022

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. సోమవారం శ్రీవారిని 76,096 మంది దర్శించుకున్నారు. రూ.4.01 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ.. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు మంగళవారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

21 కి.మీ.. తారుమారే

రేణిగుంట నుంచి మామండూరు వైపు వెళ్లే రహదారి దుస్థితి..

రేణిగుంట బైపాస్ కూడలి నుంచి మామండూరు వైపు కుక్కలదొడ్డి వరకు జాతీయ రహదారి గుంతలమయమై.. రాళ్లుతేలి అధ్వానంగా తయారైంది. కడప వైపు నుంచి వేగంగా వచ్చే భారీ వాహనాలు గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నాయి. 21 కి.మీ. పరిధిలో నిత్యం ఏదోఒకచోట ప్రమాదం జరుగుతోందని, ప్రాణ నష్టం జరిగితే తప్ప పట్టించుకోరా అంటూ ప్రయాణికులు, యాత్రికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారుల అధికారులు పర్యవేక్షించి వెంటనే తారుతో నూతన లేయర్ పనులు చేయించాల్సి ఉంది. - **ఈనాడు, తిరుపతి**

రోడ్డు మార్జిన్‌లో ..

మలుపుల్లో ఇలా..

MIOT HOSPITALS OUTREACH CLINIC TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి

ఆర్థోపెడిక్స్
మాక్లినిక్ దిగువ స్పెషాలిటీస్‌ని కవర్ చేస్తుంది:
• వంకర కాళ్లు సరి చేయడం (పీడియాట్రిక్ & యాక్సిడెంట్‌లు)
• జాయింట్ రీప్లేస్‌మెంట్ (భుజాలు, మోచేయి, తుంటి మరియు మోకాలు)
• వెన్ను మరియు స్పోర్ట్స్ మెడిసిన్

డాక్టర్ ఎస్ అఖిలేష్ MBBS, D.Ortho
ఆర్థోపెడిక్ నిపుణుడు

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

తేదీ మరియు సమయం: 15 నవంబర్ 2025 శనివారం (10am - 4pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333

*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

నైపుణ్యాలకు నెలవు..
పరిశోధనల కొలువు...

KL UNIVERSITY VIJAYAWADA | KLH UNIVERSITY HYDERABAD ● Azeez Nagar ● Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం
46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC
8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా
క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో ౨౮ పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు



మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆవిష్కరణ

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase November 14th to 18th
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ 5 - ఉ 7
ఈ-మార్నింగ్స్	ఉ 7 - ఉ 11
మ్యూజిక్	ఉ 11 - మ 2
సత్యభామ	మ 2 - సా 5
లైట్ తీస్కో	సా 5 - రా 9
సరదాగా కాసేపు	రా 9 - రా 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా 12 - ఉ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

కిట్టు ఉంటే ఒట్టు

- ప్రథమ చికిత్స పెట్టెలు పట్టించుకోని ఆర్టీసీ
- ఘాట్‌రోడ్డు సర్వీసుల్లోనూ అదే తీరు

రోడ్డు ప్రయాణంలో ఊహించని ప్రమాదం జరిగినప్పుడే వినియోగించే ప్రథమ చికిత్స సంబంధించిన పరికరాలు ప్రభుత్వ రవాణా శాఖ (ఆర్టీసీ)లో కనిపించడం లేదు. అధికారులు వాటి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.
- న్యూస్‌టుడే తిరుపతి (ఆర్టీసీ)

పుత్తూరు డిపోకు చెందిన సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లో ఖాళీగా డబ్బా

జిల్లాలో ఆర్టీసీ 11 డిపోల పరిధిలో సుమారు 855 బస్సులు ఉన్నాయి. రోజూ లక్ష నుంచి 1.20 లక్షల మంది ప్రయాణికులు వివిధ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ఆయా బస్సుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయాణికులకు సూచించే విధంగా బస్సుల్లో ప్రథమ చికిత్స పరికరాలు (ఫస్ట్ ఎయిడ్ కిట్) ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ జిల్లాలోని ఒక్క బస్సుల్లోనూ కనిపించడం లేదు. కొన్ని బస్సుల్లో పరికరాలను ఉంచే డబ్బాలు ఖాళీగా దర్శనమిస్తుండగా, మరి కొన్ని బస్సుల్లో కనీసం ఆ డబ్బాలు కూడా కనిపించకపోవడం విచారకరం. ప్రధానంగా భక్తుల రాకపోకలు సాగించే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో (తిరుమల ఘాట్ రోడ్డు), చెన్నై, బెంగళూరు వంటి అంతర్రాష్ట్ర సర్వీసులైన ఏసీ వోల్వో బస్సుల్లోనూ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

■ ప్రతి బస్సులోనూ ఫస్ట్ ఎయిడ్ కిట్ పెట్టెలు ఉంటాయి. అందులో కాటన్, బ్యాండేజీ, దూది, వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్, టించర్, యాంటీసెప్టిక్ క్రీం వంటివి ఉండాల్సి ఉంది. అయితే.. పల్లెవెలుగు మొదలు దూరప్రయాణం చేసే ఇంద్రా బస్సుల వరకు కిట్టు ఉండటం లేదు.

జిల్లాలోని బస్సుల వివరాలు..
ఏసీ/విద్యుత్తు - 120
సూపర్ లగ్జరీ - 43
ఎక్స్‌ప్రెస్ - 96, పల్లెవెలుగు - 278
సప్తగిరి ఎక్స్‌ప్రెస్ - 280
అల్ట్రా పల్లెవెలుగు, డీలక్స్ - 38

వారం రోజుల్లో ఏర్పాటు చేస్తాం
ప్రతిబస్సులో ప్రథమ చికిత్స పరికరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. వాటికి అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపడుతున్నాం. సంస్థ, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో వారం రోజుల్లో అన్ని బస్సుల్లో ఏర్పాటు చేస్తాం.
- జగదీష్, జిల్లా ప్రజారవాణాధికారి

బహిరంగ వేలం
వేలంపాట తేదీ: 12-11-2025, 19-11-2025 & 26-11-2025

Vehicle No.	Description	Year
KA51AF3901	TATA HEXA-P	2018
AP03TE7435	AL DOST	2017
AP39UD3374	EICHER 11.10 FBT	2012
KA07N7412	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TC7258	TATA ACE	2014
AP04TX6151	MAHINDRA BOLERO PICK UP	2017
KA07A5059	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2014
AP27UA1182	TATA ACE XL	2017
AP09CV4959	SWIFT DZIRE ZDI DIESEL 5 SEATER	2014
AP03TC2198	TATA LPT 909 FBT	2012
AP03TE8595	AL DOST	2017
AP03TE0068	TAFE 241	2015
AP03X9519	AL TUSKER SUPER 2214 FBT	2010
AP03CW5629	TAFE 241	2018
AP03TE9679	TATA LPT 3718 CUMMINS FBT	2017
AP03BK6549	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
AP03TE8153	TATA ACE	2017
AP07TC6273	TAFE 241	2016
AP26TT5610	TATA LPT 1109 FBT	2010
AP40CZ8373	SONALIKA DI 740	2024
AP31BS3359	INNOVA EURO 4 2.5 V DIESEL 8 SEATER	2011
AP39GY8126	TATA SUMO GOLD-P	2017
AP07CB3334	XUV 500 W8 FWD DIESEL 7 SEATER	2014
AP03BL3469	TAFE 1035 DI	2014
AP39TE7274	MAHINDRA BOLERO CITY PIK-UP	2019
AP04AC6789	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2010
AP39UX2408	TATA INTRA V70 BS6	2024
AP03BT6179	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2013
AP39UB5698	TATA INTRA V30 BS6	2021
AP16CC3238	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2011
AP40DK4325	ETIOS VX D DIESEL 5 SEATER	2011
AP16BR4569	INNOVA EURO 3 2.5 V DIESEL 8 SEATER	2010
AP27TX4729	EICHER PRO 1095 FBT	2015
AP39X7056	EICHER PRO 1110 FBT	2012
AP09CP8056	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2013
AP03TD6366	SWARAJ 744	2016
AP39UP3929	AL 3116 IL FBT	2014
AP27TT2579	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP03TH1673	MAHINDRA BOLERO PICK UP	2018
AP26TV2283	MARUTI DZIRE TOUR DIESEL-P	2014
AP39KA8385	SWARAJ 843 XM	2021
AP03BX1156	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP16TY7657	AL 3116 H FBT	2011
AP03TE7446	TAFE 241	2015
AP39VE7174	TATA SUMO GOLD-P	2015
AP39VB7828	TATA LPT 3118 CUMMINS FBT	2016
AP39UF2681	FORCE TEMPO TRAVELLER-P	2012
AP03TD7893	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2016
AP02AF8076	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2009
AP16TE2557	TATA LPT 3118 CUMMINS FBT	2015
AP16TE2164	AL DOST PLUS	2018
AP39TN3706	MAHINDRA 275 DI TU	2020
AP39JV6937	SWARAJ 735	2016
AP39UC9546	MAHINDRA 275 DI XP PLUS	2021
AP28DU0144	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2013
AP39T-3622	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2018

గమనిక : పైన తెలిపిన వాహనములు యథాస్థితి (ఉన్నదున్నట్లు) [illegible] షరతులు వర్తిస్థాయి.
వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517520
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

పది పరీక్షల ఫీజు గడువు 25

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు ఈనెల 25లోపు చెల్లించాలని డీఈవో వరలక్ష్మి మంగళవారం తెలిపారు. రూ.50 అపరాధ రుసుంతో డిసెంబరు 3వరకు, రూ.200తో డిసెంబరు 10, రూ.500తో డిసెంబరు 15లోపు చెల్లించే అవకాశం ఉందన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125, మూడు కంటే తక్కువ సబ్జెక్టులకు రూ.110, వృత్తి విద్య విద్యార్థులు రెగ్యులర్ ఫీజుతోపాటు అదనంగా రూ.60, వయస్సు తక్కువ ఉన్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు రూ.300 చొప్పున ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

తిరుపతి మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్లు

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం తిరుపతి మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ద.మ.రైల్వే తిరుపతి రైల్వేస్టేషన్ మేనేజర్ చిన్నపురెడ్డి తెలిపారు. ఈనెల 24న చర్లపల్లి-కొట్టాయం(07115), 25న కొట్టాయం-చర్లపల్లి(07116) రైళ్లను నడపనున్నట్లు వివరించారు. ఈ రైళ్లు చర్లపల్లి, ఖాజీపేట, వరంగల్, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, సేలం, ఈరోడ్, తిరుపూర్ మీదుగా కొట్టాయంకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు.

బాలల విజ్ఞాన ఉత్సవానికి ఆహ్వానం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో తిరుపతి బాలోత్సవం, సైన్స్‌సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే నాలుగో విడత బాలల విజ్ఞాన ఉత్సవానికి విద్యార్థులు హాజరవ్వాలని సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీనివాసనెహ్రూ తెలిపారు. మంగళవారం ఆహ్వాన గోడప్రతులను ఆవిష్కరించారు. డిసెంబరు 6, 7న నిర్వహించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైన్స్ ఫెయిర్, సైన్స్‌డ్రామా, ఐడియాథాన్ పోటీలు నిర్వహిస్తామని, ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులను ఈనెల 30వ తేదీ లోపు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 0877-86202, 79896 94681 నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
DISTRICT OFFICE::TIRUPATI DISTRICT
స్వల్పకాల టెండరు ప్రకటన
Lr.No.paddy/tarpaulins/2025-26 తేదీ:11.11.2025.
ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో గల రైతు సేవ కేంద్రముల ద్వారా రైతులకు పంపిణీ చేయుట కొరకు 700 టార్పలిన్‌లు కొనుగోలుకై www.neml.in website ద్వారా టెండర్లు కోరడమైనది. కొనుగోలు చేయబడిన టార్పలిన్‌లు తిరుపతి జిల్లాలో గల నిర్ణయించబడిన అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లకు సరఫరా చేయవలెను.
ఆసక్తి గల టెండర్లు www.neml.in వెబ్ సైట్ ను సందర్శించి టెండర్ పత్రాలను ఉచితంగా చూడవచ్చు మరియు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
టెండర్‌లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు కస్టమరు సర్వీస్ గ్రూపు ఫోన్ నెం.లు (+91-22) - 48810500 / 9962059599 / 9032429420 లేదా ఇమెయిల్: askus@neml.in ద్వారా సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ టెండర్‌లను సమర్పించడానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు ఫార్మాలిటిలను పూర్తి చేయడానికి చివరి తేది 17.11.2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది.
సం/- కలెక్టరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
టి.పి. ఏరియా శాఖ, ప్రతాప్ థియేటర్ ఎదురుగా, తిరుపతి-517501
స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన
అనుబంధం- IV-A [నిబంధన 6 (2) & 8 (6)కి చూడండి]
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద చర / స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చర / స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు స్థిరాస్తులను "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత/తనఖాదారు: 1.M/s SAMK Hospitality, ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వామ్యులు&హామీదారులు: 2. శ్రీ కళ్యాణదుర్గ్ మనోజ్ఞ సాయి, 3. శ్రీ కళ్యాణదుర్గ్ సాయిబాబా, 4. శ్రీమతి కళ్యాణదుర్గ్ అరుణ (తనఖాదారు) నలుగురి భాగస్వాముల నివాస చిరునామా: ఇంటినెం.: 22-8-152/1ఏ, (శ్రీ లక్ష్మీ వెంకట నిలయం), ఉపాధ్యాయ నగర్, 13వ క్రాస్ రోడ్డు, నార్త్ కరకంబాడి, మానస సరోవర్ ప్రీమియం హోటల్ దగ్గర, తిరుపతి. మరియు 5. శ్రీ మారిచెట్టి తులసీ కుమార్, చిరునామా: 18-1-80 6బి, భవానీ నగర్, తిరుపతి.

ఆస్తి వివరములు : తిరుపతి అర్బన్ మండలం, అక్కారంపల్లి గ్రామ ఖాతాలో, కరకంబాడి రోడ్డు, ఉపాధ్యాయనగర్ రెసిడెన్షియల్ ఏరియా, 8వ బ్లాకు ప్లాట్ నెం. 34 మరియు 35, సర్వే నెం. 11/2బి/2ఏ, విస్తీర్ణం 4674 చ॥అ॥లలోస్థలం నందు నిర్మించిన డోర్ నెం.22-8-152/1ఏ తో గల నివాస భూమి మరియు భవనము.(క్రింది అంతస్తు, మొదటి అంతస్తు మరియు పెంట్‌రూమ్ తో కలదు)
హద్దులు: తూర్పు: 30అడుగుల వెడల్పు గల రహదారి, పడమర: ఆడం గంగారెడ్డి విక్రయించిన భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.36, దక్షిణం: ప్లాట్ నెం.33.
కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు: 78 అ.లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపు: 77.8 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు: 60 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపు: 60 అ.లు
స్థలం మొత్తం విస్తీర్ణం : 4674 చదరపు అడుగులు
స్థిరాస్తి సెక్యూరిటీ శ్రీమతి కె. అరుణ, భర్త:సాయిబాబా గారి పేరున కలదు.

మొత్తం బకాయి, ఇతర ఛార్జీలు కలపకుండా: తేది.31-10-2025 నాటికి రూ.67,97,970.00 పై.
ఈ-వేలం తేది మరియు సమయం: 22-12-2025 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు
రిజర్వు ధర: రూ.3,50,10,000/- ధరావతు: రూ.35,01,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/-
స్వాధీనం యొక్క స్థితి: లాంఛనాత్మక స్వాధీనం
ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: ముందస్తు అనుమతితో 11-11-2025 నుండి 21-12-2025 వరకు, ఉ॥ గం.10-30 ల నుండి సా॥ గం.04-30 ల వరకు
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.bankofbaroda.in/e-auction & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com వెబ్‌సైట్ లింక్‌ని చూడండి/ సందర్శించండి. ఆసక్తి గల బిడ్డర్లు ఫోన్: 9441152177 నందు అధీకృత అధికారి వారిని సంప్రదించగలరు.
తేది: 10-11-2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

కార్తిక దీపం.. ఓంకార నాదం

వైభవంగా ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ కార్తిక దీపోత్సవం

వేము కళాశాల అధినేత చంద్రశేఖర్ నాయుడుకు జ్ఞాపిక ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే గురజాల, ఎంపీ దగ్గుమళ్ల

వినాయకుడి పూజా కార్యక్రమంలో మహిళలు

పరమ శివుని స్మరణలో..

ఉపదేశిస్తున్న పండితులు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: ఓంకార నాదాలు.. శివకేశవుల కీర్తనలు.. వేద మంత్రాలతో త్రిరాష్ట్ర సంగమమైన చిత్తూరు నగరంలో ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసింది. అష్టోత్తరాలతో భక్తుల హృదయాలు పరవశించగా, ప్రమిదల కాంతులతో కార్తిక శోభ ఇనుమడించింది. 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలోని పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో మంగళవారం రాత్రి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆతిథ్యంలో కార్తిక దీపోత్సవం కనుల పండువగా జరిగింది. మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చారు.

కాంతుల్లో లక్ష్మీపూజ.. తొలుత వెంకట రాకేశశర్మ, సుబ్బారావు బృందం వేదపఠనం గావించారు. వైదిక నిర్వహణకర్త బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్ శర్మ బృందం గణపతిపూజ, జ్యోతి ప్రకాశనం, లక్ష్మీపూజ, దీపలక్ష్మి పూజా సంకల్పం, వేదస్వస్తి కార్యక్రమాలు చేపట్టారు. శాస్త్రబద్ధంగా దీపారాధన చేయించి ఆ కాంతుల్లో లక్ష్మీపూజ చేశారు. మహిళలందరూ ఒకే సమయంలో దీపాలు వెలిగించడంతో దీపోత్సవం కోటి కాంతులతో కళకళలాడింది. వినాయక అష్టోత్తరంపై ఉప్పల దడియం భరత్‌శర్మ ప్రవచనాలు చేశారు. దైవారాధనకు ప్రత్యేకమైన కార్తిక మాసంలో చేసే పూజలతో ప్రశాంతత, ఆధ్యాత్మిక ఉద్దీపన దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.

దీపోత్సవంలో భాగంగా జ్యోతి వెలిగించే కార్యక్రమంలో గురజాల జగన్మోహన్ దంపతులు, కలెక్టర్ సుమిత్‌కుమార్, గురజాల చెన్నకేశవులునాయుడు దంపతులు, గురజాల జీవన్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. శంభో శంకర.. హరహర మహాదేవ.. అంటూ భక్తులు తన్మయం చెందారు. సుమారు రెండుగంటల క్రతువులో మహిళలు భక్తిప్రపత్తులతో దీపాలు వెలిగించి కైలాస నాథుడిని ప్రార్థించారు. సామూహికంగా మహిళలంతా కలిసి పూజలు చేశారు. మహాహారతితో దీపోత్సవం ముగిసింది.

జ్ఞాపికల ప్రదానం.. దీపోత్సవానికి ఆతిథ్యమిచ్చిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్ జ్ఞాపిక ప్రదానం చేశారు. కార్యక్రమానికి సహకరించిన వ్యాపార, వాణిజ్యసంస్థల ప్రతినిధులు వేము ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు, ఏఎస్ బ్రాండ్ పూజ నూనె డిస్ట్రిబ్యూటర్ కుమార్‌లు ఎమ్మెల్యే చేతులమీదుగా జ్ఞాపికలు అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, మేయర్ అముద, శాప్ ఛైర్మన్ రవినాయుడు, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, తెదేపా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా నాయకులు చంద్రప్రకాష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రొయ్యలకు బీమా.. రైతులకు ధీమా

కోట మండలంలో రొయ్యల సాగు

కోట, న్యూస్‌టుడే: అమెరికా సుంకాలతో ఆక్వా సాగు వ్యయం పెరిగింది. ప్రకృతి విపత్తులతో మరింత నష్టపోయారు. ఇక రొయ్యల్లో వచ్చే వ్యాధులు, వైరస్‌లతో పూర్తిగా నష్టాల ఊబిలో మునుగుతున్నారు. ఈక్రమంలో ప్రభుత్వం బీమాతో భరోసా కల్పిస్తోంది. వ్యవసాయ బీమా సంస్థ(ఏఐసీ) సహకారంతో చేపట్టే పథకంలో చేరితే వ్యాధులు, వైరస్‌ల నుంచి రక్షణ పొందొచ్చు.

జిల్లాలో సాగు: 3,822.96 హెక్టార్లలో
రైతులు: 2 వేల మంది
వర్తింపు: వనామీ, టైగర్, స్కాంపి, పీనస్, ఇండికస్

ఈ వివరాలు సరిచూసుకోండి
■ ఎకరాకు రూ.4 లక్షల వరకు ఖర్చు చేస్తున్న రైతులు బీమా కోసం రూ.8-12 వేలు వెచ్చిస్తే చాలు. ■ 15-130 రోజుల వరకు ఉన్న రొయ్యలకు బీమా వస్తుంది. ■ కోస్తా ఆక్వా కల్చర్ అథారిటీ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. ■ అన్ని అనుమతులుంటే జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ ద్వారా ప్రీమియంలో 40 శాతం రాయితీ ఇస్తారు. ■ అధికవేడితో చనిపోవడం, విష ప్రయోగాలు, పేలుళ్లు, వరదలు, తుపాన్లకు సాధారణ బీమా చేస్తారు.
■ వైరస్‌లు, తెగుళ్లు, వ్యాధులకు మరో బీమా చేస్తారు. రెండింటికీ కలిపి కూడా చేయవచ్చు.

సాగు కాలం, హెక్టారుకు బీమా మొత్తం

రోజులు	బీమా వర్తింపు (రూ.లలో)
0-15	3,85,000
16-30	5,20,000
31-45	7,25,000
46-60	9,10,000
61-80	11,50,000
81-100	15,00,000
100-130	18,00,000

రైతులు అనుమతులు పొందాలి
జిల్లాలో 2,250 హెక్టార్లలోని రైతులే ఆక్వా కల్చర్ అథారిటీ అనుమతులు పొందారు. మిగతా రైతులు కూడా పొంది ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలి. **రాజేష్, జిల్లా మత్స్యశాఖాధికారి**

కల్తీ నెయ్యి దోషులు తప్పించుకోలేరు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తితిదే లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో దోషులెవరూ తప్పించుకోలేరని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే జగన్మోహన్‌తో కలిసి మాట్లాడారు. బోలేబాబా ఏజెన్సీ ద్వారా కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, తితిదే మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప హైదరాబాద్‌లో బోలేబాబా సంస్థ డైరెక్టర్‌తో ఎందుకు రహస్యంగా సమావేశమయ్యారో చెప్పాలన్నారు. 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేశారని విమర్శించారు. పరకామణి వ్యవహారంలో భూమన కరుణాకర్‌రెడ్డి, కల్తీ నెయ్యి వ్యవహారంలో వై.వి.సుబ్బారెడ్డికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డికి, వైకాపా నాయకులెవరికీ వెంకటేశ్వర స్వామి అంటే భక్తి లేదని, వారందరూ జెరూసలెం భక్తులని ఎద్దేవా చేశారు. రూ.700 పలికే కిలో నెయ్యిని రూ.400కు సరఫరా చేస్తే ఎలా తీసుకున్నారని, అందులో జగన్మోహన్‌రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి కమీషన్లు పోనూ రూ.300 లేదా రూ.250కి మాత్రమే నెయ్యి సరఫరా చేశారని ఆరోపించారు. చుడా ఛైర్‌పర్సన్ హేమలత, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం ఏపీ సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్ర, తమిళ సినీ హీరో విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, భారత మాజీ క్రికెటర్ ఎంవీ నరసింహరావు దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

నడకదారిలో పనులు సాగదీత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ సాంకేతిక విభాగానికి పనులకు కొదవ ఉండదనేందుకు ఇదో చక్కటి నిదర్శనం. ఒకే పనిని కొనసాగించుకుంటూ దాదాపు రూ.అరకోటి వరకు వ్యయం చేశారంటే దాన్ని బట్టి ఎవరికైనా చటుక్కున అర్థమైపోతుంది. సన్నిధివీధి పొడవునా భక్తులు నడిచేందుకు వీలుగా నడక మార్గాన్ని ఏర్పాటు చేశారు. అయితే వేసవి కాలంలో కాళ్లు కాలుతున్నాయని ఎర్ర తివాచీ పరిచారు. మళ్లీ తెల్లటి రంగులు వేశారు. ఆనక చలువ పందిళ్లు వేశారు. అక్కడితో ఆగక శాశ్వతంగా ఉండాలని ఇనుప రేకులు అమర్చారు. దీంతో ఇది కాస్త వాహనాల పార్కింగ్ కేంద్రంగా మారిపోయింది. వాహనాలన్నీ నీడ పట్టున ఉండటం, భక్తులు ఎండలో, వర్షాలకు తడుస్తూ వెళ్లే పరిస్థితి ఏర్పడటంతో ఇక చివరకు నడక మార్గం వద్ద గట్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ పనులు ఇంతటితో ముగిసినట్లేనా.. మళ్లీ ఎవైనా ఉన్నాయన్నది సాంకేతిక విభాగానికే తెలియాలి మరి.

వాహనాలు పార్కింగ్ చేయకుండా గాడులు ఏర్పాటు చేస్తున్న కూలీలు

వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఉదయం ఆరు నుంచి 9 గంటల వరకు అమ్మవారి గర్భాలయం, ఆనందనిలయం, ధ్వజస్తంభం, అనుబంధ ఆలయాలను పరిమళ ద్రవ్యాలతో శుభ్రం చేశారు. తితిదే జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు. తిరుమంజనం పురస్కరించుకుని హైదరాబాదుకు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి ఏడు పరదాలు, తిరుపతికి చెందిన మణి మూడు పరదాలను అధికారులకు అందజేశారు.

ఆనంద నిలయాన్ని శుభ్రం చేస్తున్న అధికారులు

సమష్టిగా పని చేద్దాం.. అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలను అన్నిశాఖల అధికారులు సమష్టిగా పని చేసి విజయవంతం చేద్దామని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. మంగళవారం తిరుచానూరులో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈనెల 17 నుంచి ప్రారంభం బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 20న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అమ్మవారి దర్శనానికి వస్తున్నారని.. ఆమె పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ఈనెల 17న రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

'సమస్యలు పరిష్కరించకపోతే.. అక్రమాలు బహిర్గతం'

చిత్తూరు (జిల్లా పంచాయతీ): కింది స్థాయి ఉద్యోగులతో అనుచితంగా ప్రవర్తించిన వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఉద్యోగులు, వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం కట్టమంచిలోని ఆ శాఖ కార్యాలయంలో సిబ్బందితో కలిసి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. అటెండర్లను కులం పేరుతో దూషించడంతో పాటు, తిరుపతిలో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో విచారణ చేపడుతున్నట్లు ప్రకటించారని, కానీ విచారణకు ఎవరిని నియమించారో అధికారికంగా ప్రకటించలేదన్నారు. వెంటనే జేసీని సస్పెండ్ చేయాలన్నారు. ఈనెల 21లోపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే గత రెండున్నరేళ్లలో శాఖలో జరిగిన అక్రమాలను బహిర్గతం చేస్తామన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రమేష్‌కుమార్, రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు శివయ్య, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్యనారాయణ, రమేష్‌కుమార్

తూమాటి రచనలు నేటితరానికి ఆదర్శం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: సాహితీవేత్త ఆచార్య తూమాటి దొణప్ప రచనలు నేటి సాహితీ తరానికి ఆదర్శమని తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డాక్టర్ మేడసాని మోహన్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ, ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వర్సిటీలో 'ఆచార్య తూమాటి దొణప్ప రచనలు - అద్వితీయత' అంశంపై సదస్సు నిర్వహించారు. ఆచార్య దామోదరనాయుడు మాట్లాడుతూ విద్యాబోధనలో తూమాటి ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. అనంతరం తెలుగు శాఖాధిపతి కొలకలూరి మధుజ్యోతి, తూమాటి దొణప్ప కుమారులు తూమాటి సుధాకర్ ప్రసంగించారు.


ప్రసంగిస్తున్న తూమాటి సుధాకర్

EENADU Classifieds

JOBS

ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు కం. ఆపరేటర్లు, అటెండర్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీతం.16,500/-. ✆ 98487 71117.

శ్రీరామదూత కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ మరియు టెలికాలర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 93904 14081

శారీస్ & ఫ్యాబ్రిక్స్ షాపుకు అనుభవజ్ఞులైన ఇద్దరు Salesman కావలెను. జీతం 15,000 to 24,000/-. శ్రీ వెంకటరమణ కట్‌పీసెస్ 8-3287, కొత్తవీధి, తిరుపతి ✆ 9440397253

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

తిరుపతి APSRTC బస్టాండులోని పార్శిల్ కౌంటర్ నందు పనిచేయుటకు బాయ్/గర్ల్స్ కావలెను. సంప్ర: ✆ 86888 18881.

గ్యాస్ స్టౌవ్ మరియు చిమ్నీల షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్‌మెన్ లేడీ/జెంట్ కావలెను. అన్నమయ్య సర్కిల్, తిరుపతి. ✆ 99494 17341

శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ నెల్లూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ & టెలికాలర్స్ కావలెను. ✆ 9989866066, 7680886106

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25 న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు. 93550 21516, www.tourtimes.in

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపుపై హర్షం..
తిరుపతి(భవానీనగర్): తెదేపా పార్లమెంటరీ విభాగానికి సొంత స్థలం కేటాయించడం హర్షించదగ్గ విషయమని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే పులివర్తి నాని ధన్యవాదాలు తెలుపుకొంటున్నానని రాష్ట్ర యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. అవిలాల పంచాయతీ రెవెన్యూ పరిధిలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడం స్వాగతిస్తున్నామన్నారు.

ఐటీ అభివృద్ధికి చంద్రబాబు కృషి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ఐటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌లు తీవ్ర కృషి చేస్తున్నారని టెక్నాలజీ కంపెనీస్ ఆఫ్ ఏపీ అధ్యక్షుడు రాయల వంశీ కృష్ణ తెలిపారు. ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐటీ ప్రోత్సాహక బకాయిలను సీఎం రెండు రోజుల క్రితం విడుదల చేసినట్లు ఆయన చెప్పారు.

తితిదే ఉద్యోగుల ఉద్యోన్నతి కేసు 18కి వాయిదా

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో ఉద్యోగుల ఉద్యోన్నతికి అంశానికి సంబంధించి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో మంగళవారం వాదనలు జరిగాయి. కేసు ఈ నెల 18వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి: 80085 74561
పాకాల : 80085 74563

చంద్రగిరి, న్యూస్‌టుడే: **సమస్య:** కొత్తపేట-ద్వారకానగర్‌లో రోడ్డుపై ఇసుక మేటలు వేశారు. ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. -ఎ.చంద్రారెడ్డి, ద్వారకానగర్
సమాధానం: రెండు రోజుల్లో ఇసుక మేటలు తొలగిస్తాం. -చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ ఈవో

నీటి సరఫరా పునరుద్ధరణ

ఈనాడు స్పందన

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: చిగురువాడ గ్రామం ఎగువపల్లిలో బోరు మోటారును బోరు బావి నుంచి బయటికి తీసి మంగళవారం నీటి సరఫరాను పునరుద్ధరించారు. సమస్యపై ఈనాడులో మంగళవారం 'తాగునీటికి బోరుమంటున్నారు' శీర్షికన కథనం వెలువడింది. స్పందించిన పంచాయతీ సర్పంచి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మి బోరు మోటారును బయటికి తీయించి, మోటారు అమర్చి నీటి సరఫరా పునరుద్ధరించారు.

గంగమ్మ త్రిశూలం ఊరేగింపు

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలో నిర్వహించనున్న గంగమ్మ జాతర మహోత్సవం పురస్కరించుకుని తొలి మంగవారం పూజల్లో భాగంగా శ్రీమూలస్థానమ్మ దేవాలయం వద్ద అమ్మవారి త్రిశూలానికి విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆకుతోటవీధి, జమిందార్‌వీధి, దాసరవీధి ప్రాంతాల్లోని బలిపీఠాల వరకు అమ్మవారి త్రిశూలాన్ని గ్రామోత్సవంగా తీసుకెళ్లారు. అనంతరం దిగువరెడ్డివారిపల్లిలో ఊరేగించారు.

ఆలయాభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శ్రీతాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం అభివృద్ధి నిమిత్తం స్థానిక సంజయ్‌గాంధీ కాలనీకి చెందిన వ్యాపారవేత్త పోతిరెడ్డి వెంకటరెడ్డి, అంజనాదేవి దంపతులు మంగళవారం రూ.5 లక్షల చెక్కును విరాళంగా అందజేసినట్లు ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్ తెలిపారు.

చెక్కును ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్‌కు అందజేస్తున్న దాతలు

ధర్మారెడ్డి వద్దకు తిరుమల లడ్డూ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో భక్తులకు అందజేస్తున్న తిరుమల లడ్డూ ప్రసాదాలను తితిదే మాజీ ఈవో ధర్మారెడ్డికి రుచి చూపించేందుకు జనసేన నేత కిరణ్ రాయల్ ప్రయత్నించారు. కల్తీ నెయ్యి కేసు విచారణ నిమిత్తం సిట్ కార్యాలయానికి ధర్మారెడ్డి వచ్చారు. విచారణ అనంతరం బయటికి వచ్చి కారులో తిరుగు ప్రయాణం అవుతున్న ధర్మారెడ్డి వద్దకు లడ్డూలతో కిరణ్ రాయల్ వచ్చి ఇవ్వబోయారు. అప్పటికే మీడియా ముందుకు వచ్చిన ధర్మారెడ్డి.. కిరణ్ రాయల్ తీరుపై కారు ఎక్కి వెళ్లిపోయారు.

శ్రీవారి లడ్డూలతో సిట్ కార్యాలయానికి వచ్చిన కిరణ్ రాయల్

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: తిరుపతి, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని శ్రీవారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారి జగదీష్ పేర్కొన్నారు. ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మైకేల్ ఆధ్వర్యంలో తిరుపతి రీజనల్ నూతన కమిటీని డీపీటీవో కు పరిచయం చేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తితిదే శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు అనంతపురం జిల్లా కందుకూరులో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు నవీన్, మౌలాలి, ఫయాజ్, వివేకానంద, సోహెల్ బాషా, వసంత్ కుమార్, సుబ్రహ్మణ్యం, కె.సుబ్రహ్మణ్యంలను ప్రిన్సిపల్ ప్రకాష్‌బాబు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ప్రకాష్‌బాబు

మాస్టర్స్ ఈత పోటీలో సత్తా

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: మాస్టర్స్ అంతర్ జిల్లాల ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలో తిరుపతికి చెందిన మాస్టర్స్ క్రీడాకారులు సత్తాచాటారు. విజయవాడ గాంధీనగర్‌లోని నగరపాలక సంస్థ ఈతకొలను వేదికగా 9వ తేదీ జరిగిన పోటీలో జిల్లా తరపున మాస్టర్స్ క్రీడాకారులు వెంకటేష్, జయశంకర్ ప్రాతినిధ్యం వహించారు. వెంకటేష్ బ్రెస్ట్ స్ట్రోక్ 100, 50మీటర్లలో, బ్యాక్ స్ట్రోక్ 50మీ.లో, ఫ్రీ స్టైల్ 50మీ.లో స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. జయశంకర్ బ్రెస్ట్ స్ట్రోక్ 100, 50 మీటర్లలో కాంస్యం, ఫ్రీ స్టైల్ 400, 100 మీటర్లలో రజత పతకాలను కైవసం చేసుకున్నారు.

■ వెంకటేష్ ■ జయశంకర్

అందెశ్రీకి రచయితల నివాళి

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ప్రజాకవి, వాగ్గేయకారుడిగా ప్రసిద్ధికెక్కిన అందెశ్రీ మానవత్వానికి పట్టంకట్టిన మహామనిషి అని వక్తలు కొనియాడారు. స్థానిక వేమన విజ్ఞాన కేంద్రంలో అందెశ్రీ చిత్రపటానికి కవులు, రచయితలు, సాహితీవేత్తలు నివాళులర్పించారు. సాకం నాగరాజు, తోట వెంకటేశ్వర్లు, రాఘవశర్మ, నాగార్జున, గంగాధరప్రసాద్, వెంకటరమణ, చిన్నం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు

విద్యార్థులు ర్యాగింగ్ విడనాడాలి

ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు, వీసీ నరసింగరావు తదితరులు

తిరుపతి(ఎస్వీయూ): విద్యార్థులు ర్యాగింగ్ విడనాడి. . సోదర భావంతో మెలగాలని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. మంగళవారం ఎస్వీయూలో ర్యాగింగ్ నిరోధకంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీసీ నరసింగరావు మాట్లాడుతూ ఎవరైనా ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, డీఎస్పీ భక్తవత్సలం పాల్గొన్నారు.

స్వశక్తితో ముందుకు

చిరు వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు రుణాలు తీసుకుంటే వాటిని తిరిగి చెల్లించడానికి ఒకప్పుడు ఇంటి పెద్ద మీద ఆధారపడే వాళ్లు. అదంతా గతం, ఇప్పుడంతా మారిపోయింది. పురుషులతో సమానంగా చిరువ్యాపారాలు చేస్తున్నారు. ఒకరి మీద ఆధారపడకుండా రుణాలు తిరిగి చెల్లిస్తూ, కుటుంబానికి తమ వంతు సాయం అందిస్తున్నారు. తమను తాము నిరూపించుకుంటూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారే గ్రామీణ ప్రాంతాల్లోని రాస్ పొదుపు సంఘాల మహిళలు.
న్యూస్‌టుడే, తిరుపతి(గ్రామీణం)

వర్రలే వరంలా..

నా పేరు డి.భారతి. పద్మావతీ కల్యాణ మండపాల వద్ద నివాసం ఉంటున్నాం. రాస్ అభిలేలు పొదుపు సంఘంలో 20 సంవత్సరాలుగా సభ్యురాలిగా ఉన్నా. ఒకప్పుడు మా బంధువుల వర్రల తయారీ యూనిట్‌లో పని చేశాను. ఆతర్వాత పెళ్లి చేసుకున్నాను. అనారోగ్యంతో భర్త చనిపోయాడు. సంఘంలో రుణం తీసుకుని వర్రల తయారీ యూనిట్‌ను నేనే నిర్వహిస్తున్నాను. ఇద్దరు కూతుళ్లను డిగ్రీ, కుమారుడిని ఇంటర్ వరకు చదివించాను. వర్రల యూనిట్‌లో మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నా. ఆన్‌లైన్‌లోనూ ఆర్డర్లు తీసుకుని సప్లై చేస్తున్నాం. నెలకు రూ.30వేలు సంపాదిస్తున్నాను.

బుట్టలే భరోసా..

నా పేరు వి.వెంకటమ్మ. వద్ద పురమ్మ పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. బుట్టలు అల్లడం మా వృత్తి. సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. ముడి సరుకులు కొనుగోలుకు సంఘంలో రుణం తీసుకున్నాను. మా వద్ద మరో ముగ్గురు బుట్టలు అల్లుతున్నారు. వాటిని బెంగళూరుకు సరఫరా చేస్తున్నాం. మాకు ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తోంది. మరో అమ్మాయి బీఎస్సీ నర్సింగ్ చదువుతోంది. నెలకు రూ.15వేలు సంపాదిస్తున్నాను.

ఆలయాలే ఆసరాగా...

నా పేరు బి.లక్ష్మి. ఎర్రమరెడ్డిపాళ్యంలో నివాసం ఉంటున్నాం. లక్ష్మీవెంకటేశ్వర సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. సంఘంలో చేరిన తర్వాత ఇంటి వద్ద ఉండేవాళ్లం. సంఘంలో రుణం తీసుకుంటే నా భర్త చెల్లించేవారు. ఆ తర్వాత వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాం. సంఘంలో రుణం తీసుకుని రాగి చెంబుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశాం. నా భర్త మార్కెటింగ్ చూసుకుంటారు. తిరుపతి, తిరుమల, కాణిపాకం, చెన్నై నుంచి వ్యాపారులు వచ్చి రాగిచెంబులు కొనుగోలు చేస్తుంటారు. ఇద్దరు కుమారులను బీటెక్ చదివించాను, కుమార్తెను డిగ్రీ చదివించి పెళ్లి చేశాం. మా యూనిట్‌లో ఆరుగురికి ఉపాధి కల్పిస్తున్నాం.

అవగాహన కల్పిస్తున్న సీఐలు హరిప్రసాద్, శ్రీరాముడు

పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు అప్రమత్తంగా వ్యవహరించాలని తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ సూచించారు. స్థానికంగా ఎస్ఎన్‌సీ ఏరియాలోని హెల్త్ అండ్ శానిటరీ వర్కర్స్‌తో సమావేశమైన ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తిరుమల టూటౌన్ పీఎస్ సీఐ శ్రీరాముడు తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

తిరుపతి(నగరం), చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను మంత్రితో ఆయన చర్చించారు.

మంత్రి లోకేశ్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే నాని

బ్రహ్మోత్సవ శోభ

తిరుచానూరు విద్యుత్తుకాంతులతో ధగధగలాడుతోంది. ఈనెల 17 నుంచి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు.
-న్యూస్‌టుడే, తిరుచానూరు

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తితిదే ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం స్థానిక గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. 16 మంది విద్యార్థులకు రూ.3 వేలు చొప్పున అందించినట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురామిరెడ్డి, కార్యదర్శి చక్రపాణి, వైస్ ప్రిన్సిపల్ పరమేశ్వర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సులోచనరాణి పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ సత్యనారాయణ, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రఘురామిరెడ్డి, చక్రపాణి

న్యాయవాదుల నిరసన

తిరుపతి(లీగల్): తిరుపతి న్యాయవాదుల సంఘం సభ్యుడు సీనియర్ న్యాయవాది ఎ.రాజశేఖర్‌పై పుత్తూరు కోర్టు ప్రాంగణంలో హత్యాయత్నం ఘటనని నిరసిస్తూ తిరుపతి న్యాయవాదుల సంఘం సభ్యులు మంగళవారం నగరంలో ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ కూడలిలో నిరసన చేపట్టారు. అనంతరం ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసి న్యాయవాదులకు రక్షణ కల్పించాల్సిందిగా కోరారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు గల్లా సుదర్శనరావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గొట్టి గజేంద్ర, ఉపాధ్యక్షులు ఓరుగంటి మునెయ్య, ప్రధాన కార్యదర్శి విద్యానాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పీపీపీ విధానంపై వైకాపాది దుష్ప్రచారం'

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారం పూర్తిగా అబద్ధాల పర్వమేనని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ అన్నారు.

ఫుట్‌వేర్ వార్షికోత్సవం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతి టీకే స్ట్రీట్‌లోని శ్రీవెంకటశివ ఫుట్‌వేర్ 26వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. షోరూంలో అధినేత రాటకొండ బాబునాయుడు, శారద దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఒక్కరోజు చెప్పులు, షూలు కొనుగోలుపై 10 శాతం అధిక తగ్గింపు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

అనుమతులు లేని నిర్మాణాల కూల్చివేత.. తిరుపతి(నగరపాలిక): రెడ్డిగుంట ప్రాంతంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తు నిర్మాణాన్ని మంగళవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది తొలగించారు. అదనపు అంతస్తుల నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో తొలగించామని, నిర్మాణాలు చేయదలచిన వారు టీడీఆర్ బాండ్లతో చేసుకోవచ్చని ప్రణాళిక విభాగం ప్రధాన అధికారి ఖాన్ తెలిపారు.

వరద బాధిత విద్యార్థులకు చేయూత.. తిరుపతి(విద్య): కేవీబీపురం మండలం కళత్తూరు గ్రామంలో వరదల్లో నష్టపోయిన 140 మంది విద్యార్థులకు జిల్లా ఎస్ఎఫ్ఐ తరపున మంగళవారం రాత పుస్తకాలు, విద్యాసామగ్రి అందజేసినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, భగత్ రవి తెలిపారు.

నిందితులపై చర్యలు తీసుకోండి.. భాకరాపేట, న్యూస్‌టుడే: చిన్నగొట్టిగల్లులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నకిలీ బంగారం తాకట్టు పెట్టి రుణాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం సింగిల్‌విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాఘవేంద్ర సహకార సంఘం కార్యాలయాన్ని పరిశీలించారు.

దారిని తవ్వి.. కష్టాలకు వదిలి

తొండవాడ పంచాయతీలోని స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన శ్రీఅగస్తేశ్వర ఆలయ రోడ్డుమార్గం గుంతలమయంగా మారింది. గతంలో వరదల ప్రభావంతో పేరూరు చెరువుకు వరదనీటిని మళ్లించే క్రమంలో సీసీ రోడ్డును తొలగించి పైపులను అమర్చి తాత్కాలికంగా మట్టితో ఏర్పాటు చేశారు. అప్పట్నుంచి ఎలాంటి పనులు చేపట్టలేదు. ఇటీవలి వర్షాలకు రోడ్డు ఛిద్రం కావడంతో కార్తిక పూజలకు వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - **న్యూస్‌టుడే, చంద్రగిరి**

క్రైం కార్నర్

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. స్థానిక పేరూరు గ్రామానికి చెందిన వెంకటరెడ్డి(25) తన సోదరుడు హనుమంతుడితో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. సోమవారం తొండవాడలోని ఎన్టీఆర్ కాలనీకి వెళ్లేందుకు పెరుమాళ్లపల్లి వద్ద వస్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. వెంకటరెడ్డి తీవ్ర గాయాలకు గురి కావడంతో రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. హనుమంతుడికి స్వల్ప గాయాలయ్యాయి.

ఇద్దరు బాలికల అదృశ్యం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: రూరల్ మండలం సాయి నగర్ పంచాయతీలోని మాతృశ్య బాలికల వసతి గృహంలోని ఇద్దరు బాలికలు అదృశ్యమైనట్లు రూరల్ సీఐ చిన్న గోవిందు తెలిపారు. సోమవారం ఉదయం యోగా తరగతుల అనంతరం బాలికలు వాష్ రూమ్ వెళ్తున్నామని గేటు బయటకు వచ్చారు. ఎంతసేపటికీ రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కపిలతీర్థంలో వివాదం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: స్థానిక కపిల తీర్థం పుష్కరిణిలో భక్తులు, అయ్యప్ప మాల ధరించిన వారిని మంగళవారం కోనేరులోకి స్నానాలకు అనుమతించలేదని కొందరు స్వాములు, భక్తులు గొడవ చేశారు. ఉదయం భక్తుల సంఖ్య తక్కువగా ఉండటంతో కోనేరులోకి స్థానాలకు అనుమతించారు. సాయంత్రం భక్తులు ఎక్కువగా రావడంతో అనుమతించలేదు. తర్వాత విడతల వారీగా కొందరిని స్నానాలకి అనుమతించడంతో సమస్య సద్దుమణిగింది.

చెక్కు బౌన్సు కేసులో జైలు

తిరుపతి(లీగల్): చెక్కు బౌన్సు కేసులో నిందితుడు తిరుపతి లక్ష్మీపురానికి చెందిన జి.మధుకు ఆరు నెలలు జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి కోటేశ్వరరావు మంగళవారం తీర్పు వెలువరించారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 46 మందికి జరిమానా

తిరుపతి(లీగల్): నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 46 మంది వాహన చోదకులు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సంధ్యారాణి మంగళవారం తీర్పు వెలువరించారు. నగరంలో ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో మరో 26 మందికి జరిమానా విధించారు.

నిందితులకు రిమాండ్

తిరుపతి(లీగల్): పోక్సో కేసులో ఉపాధ్యాయుడు జలపతిరెడ్డిని ఈనెల 24 వరకు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచాల్సిందిగా న్యాయమూర్తి కోటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. • చీటింగ్ కేసులో ఉప్పరపల్లికి చెందిన తితిదే ఉద్యోగి శంకరయ్యని ఈనెల 24 వరకు జ్యుడిషియల్ రిమాండ్ ఆదేశించారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

కమనీయం శ్రీకాళహస్తీశ్వరుని కల్యాణం

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబిక, శ్రీకాళహస్తీశ్వర స్వామి కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. భీమవరంలో మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాలతో ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ విశేషోత్సవాన్ని ఆద్యంతం కమనీయంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్ కల్యాణోత్సవ తంతును జరిపారు. అనంతరం కార్తిక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు ఆలయ డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, పురోహితులు అర్ధగిరిశర్మ, పర్యవేక్షకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలపై ఏఈ నిర్లక్ష్యం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: గతేడాదిగా మండలంలో పలు విద్యుత్ సమస్యలపై ప్రజాప్రతినిధులు ఏఈకి విన్నవిస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ప్రజాప్రతినిధులు ఏఈ తీరుపై ధ్వజమెత్తారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పద్మప్రియ అధ్యక్షతన జరిగింది. విద్యుత్‌శాఖ ఏఈ గైర్హాజరు కావడంతో లైన్‌మెన్ విద్యుత్‌పై మాట్లాడుతుండగా ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు. సమావేశానికి ఏఈ రాకుండా ఏమాత్రం అవగాహన లేని లైన్‌మెన్‌ను పంపడంపై అభ్యంతరం తెలిపారు. కార్యాలయ పాలనాధికారి ప్రసాద్, సింగిల్ విండో ఛైర్మన్ ఆణిముత్యం నందకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశానికి వైకాపా కన్వీనరు దయాకర్‌రెడ్డి వర్గానికి చెందిన ఆరు మంది ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు.

బాధితులకు రెట్టింపు స్థలంతో ఇళ్ల పట్టాలు

ఇంటి పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

రేణిగుంట, న్యూస్‌టుడే: రైల్వే బైపాస్‌లైన్ నిర్మాణం కోసం ఇళ్లు కోల్పోయిన పేదలకు నియోజకవర్గంలోనే విలువైన భూమిగా పేరుగాంచిన సీబీఐడీ కాలనీ సమీపంలో గత ఇళ్లతో పోల్చితే రెట్టింపుగా 3 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం మంజూరు చేశామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ 51 మంది నిర్వాసితులకు ఆయన మంగళవారం ఇళ్ల పట్టాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇక్కడే అంగన్‌వాడీ, ఆలయం కోసం సుమారు 20 సెంట్లు స్థలం కేటాయించామన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ రూ.14.96 లక్షల చెక్కును ఏడుగురికి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రశేఖర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబుబ్‌బాషా, తూకివాకం మాజీ సర్పంచి భాస్కర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తులను ఇబ్బందులకు గురి చేయొద్దు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ సూచించారు. మంగళవారం ఆలయ ఆవరణలోని దుకాణాలు, లగేజీ కేంద్రాలు, సెల్‌ఫోన్ కౌంటర్లను సందర్శించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తులకు అవసరమైన సమాచారాన్ని తెలపాలన్నారు.

విజేతల స్ఫూర్తి.. వెల్లివిరుస్తోన్న కీర్తి

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: భారత మహిళల క్రికెట్‌లో 47 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సాధించిన ప్రపంచ కప్ స్ఫూర్తి గ్రామీణ బాలికల్లో క్రీడాసక్తిని పెంచుతోంది. ఆటల్లో అంతంతమాత్రంగా ఉన్న గ్రామీణ బాలికలకు అందివచ్చిన సుశిక్షిత పీడీల సారథ్యంతో పలు విభాగాల్లో రాణిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలకు చేరుకుంటున్నారు. బేస్‌బాల్, రగ్బీ, నెట్‌బాల్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర ఆటల్లో మెరుగైన ప్రతిభను కనపరుస్తున్నారు పిచ్చాటూరు మండల బాలికలు.

నెట్‌బాల్‌లో రాష్ట్ర స్థాయి

పిచ్చాటూరు ఉన్నత పాఠశాలలో పీడీ రమాదేవి శిక్షణతో నెట్‌బాల్‌లో మెలకువలు నేర్చుకున్నాను. అథ్లెటిక్స్‌లోనూ నిత్యం సాధన చేయిస్తుండటంతో రెండు అంశాల్లోనూ ఆసక్తి పెరిగింది. చదువుతో పాటు మా పాఠశాల మైదానంలో నిత్యం జరిగే శిక్షణతో జిల్లా స్థాయి పోటీల్లో రాణించగలిగాను. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన నేను త్వరలోనే జాతీయ స్థాయి నెట్‌బాల్, పరుగు పందెంలలో రాణించి క్రీడా కోటాతో మా గ్రామం పేరును అందరికీ సుపరిచితం చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాను. - **దర్శిని**

యోగాతో ఆరోగ్యం

శారీరక, మానసిక ఆరోగ్యంతోనే చదువు, ప్రశాంతత సాధ్యమవుతుంది. ఇందుకు అత్యుత్తమంగా తోడ్పాటునందించే యోగాను మా పీడీ స్వర్ణ సూచనలతో నిత్యం సాధన చేస్తున్నాను. యోగాతో చురుకైన శారీరక ఆరోగ్యంతో పీడీ శిక్షణతోటే హైజంప్‌లోనూ శిక్షణ తీసుకున్నా. యోగా, హైజంప్ విభాగాల్లో డివిజనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన నేను భవిష్యత్తులో మరిన్ని పతకాలతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యురాలిగా స్థిరపడతాను. - **జాస్మిత**

బేస్‌బాల్‌లో ప్రతిభ

సిద్ధిరాజుకండ్రిగలో పీడీగా బాధ్యతలు తీసుకుని మూడు నెలల వ్యవధిలో ఉపాధ్యాయుడు దశరథ విద్యార్థులకు బేస్‌బాల్‌లో శిక్షణ అందించారు. తమలోని క్రీడాసక్తికి పీడీ తోడ్పాటు లభించడంతో పదవ తరగతి విద్యార్థినులు మౌలిక, హేమలతలు నిత్యం బేస్‌బాల్‌లో శిక్షణ తీసుకున్నారు. అతి స్వల్ప వ్యవధిలోనే వారిరువురూ డివిజనల్, జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. గ్రామీణ బాలికలకు పీడీల సహకారం తోడయితే అద్భుతాలు చేస్తామంటున్నారు.
- **మౌలిక, హేమలత**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని వెంకటాపురం గ్రామంలోని పలు వీధుల్లో రోడ్డుపై మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా తయారైంది. - **అంకయ్య, స్థానికుడు.**
సమాధానం: రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించి, మురుగునీరు రోడ్డుపై పారకుండా చర్యలు చేపడుతాం. - **మధురాజు, సర్పంచి.**

నారాయణవనం: సమస్య: తిరువట్యం ఎస్టీ కాలనీలో కాలువలు దుస్థితికి చేరడంతో మురుగు ఇళ్ల వద్దే నిల్వ చేరడంతోఇబ్బందులు పడుతున్నారు. - **శ్రీనివాసులు, స్థానికుడు**
సమాధానం: మురుగు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపడుతాం - **అరుణ, ఎంపీడీఓ**

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: రేణిగుంట పంచాయతీలోని జ్యోతినగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు.
- **స్వామి, స్థానికుడు**
సమాధానం: సిబ్బంది పంపించి శుభ్రత చర్యలు చేయిస్తాం. - **నాగేశం, సర్పంచి రేణిగుంట**

నూతన దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

నాగలాపురం: నాగలాపురంలోని నటరాజుగుంటలో పంచాయతీ సిబ్బంది మంగళవారం పాడైన వీధి దీపాల స్థానంలో నూతనంగా ఏర్పాటుచేశారు. నెలరోజులుగా పనిచేయక స్థానికులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 10వ తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఈవో రాధిక స్పందించారు.

శ్రీకాళహస్తిలో అప్రమత్తం

లగేజీ కేంద్రంలో తనిఖీలు జరుపుతున్న బృందాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దిల్లీ ఎర్రకోట సమీపంలో సంభవించిన బాంబు పేలుళ్ల దృష్ట్యా అధికారులు శ్రీకాళహస్తిలో అప్రమత్తమయ్యారు. డీఎస్పీ నరసింహమూర్తి ఆదేశాలతో మంగళవారం బాంబ్‌స్క్వాడ్ బృందాలు, పోలీసులు విస్తృతంగా తనిఖీలు జరిపారు. లగేజీ కేంద్రాలు, దుకాణాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో జాగిలాల ద్వారా పరిశీలనలు చేశారు.

విమానాశ్రయం, రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

రేణిగుంట, న్యూస్‌టుడే: దిల్లీ బాంబు దాడి ఘటనతో దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించడంతో రేణిగుంటలో విస్తృత తనిఖీలు చేపట్టారు. పట్టణ సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో బాంబుస్క్వాడ్, జాగిలాలు రైల్వేస్టేషన్, కారు పార్కింగ్ ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. గ్రామీణ సీఐ మంజునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో విమానాశ్రయం వద్ద తనిఖీలు చేపట్టారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

ఏర్పేడు, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంకు 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏర్పేడు బ్యాంకు మేనేజరు పండుబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఉద్యోగులు ఏర్పేడు బ్రాంచిని అలంకరించి.. వ్యవస్థాపకుల చిత్రపటానికి నివాళి అర్పించారు. బ్యాంకు ఉద్యోగులు పరమేశ్వరి, ప్రసాద్‌రావు, ధరణి, మునిరెడ్డమ్మ, సంధ్య, రమేష్ పాల్గొన్నారు.

పీఎఫ్‌సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ప్రతిఊరిలో పారిశ్రామికవేత్త ఉద్భవించాలి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధికల్పనే ధ్యేయంగా ప్రతి ఊరి నుంచి ఒక్క పారిశ్రామికవేత్త ఉద్భవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించిన ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా) పరిశ్రమల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నపాండూరు వద్ద రూ.17 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (పీఎఫ్‌సీ) నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు. ఏపీఐఐసీ అధికారులు, తహసీల్దార్ సుధీర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచి శ్యామలమ్మ, ఎంపీటీసీ సామర్ల భువనేశ్వరి, భాజపా నేత, డీసీఎంఎస్ సభ్యుడు గుత్తిత్యాగరాజు, సామర్ల హరి, పాల్గొన్నారు. ● వరదయ్యపాళెంలో వరద బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ● **కేవీబీపురం:** రైతుల శ్రేయస్సు కోసం తెదేపా ఎల్లవేళలా కృషిచేస్తోందని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. మంగళవారం రాయపేడులో కాళహస్తీశ్వర రైతు ఉత్పత్తుదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు వేరుసెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘం ఛైర్మన్ రెడ్డివారి బత్తిరెడ్డి, ప్రాజెక్టు సమన్వయకర్త జగదీష్‌కుమార్, గంగాధర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పేలుళ్ల మృతులకు నివాళి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లలోని మృతులకు కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో మంగళవారం కొవ్వొత్తులతో మృతులకు నివాళి అర్పించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దామోదరంరెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, ఆంటోని, మునికృష్ణయ్య, అజిత్, వినాయక పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కాకినాడ ఎమ్మెల్యే

కాకినాడ ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందజేస్తున్న ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ(వెంకటేశ్వర రావు) కుటుంబ సభ్యులతో కలిసి వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఈయనకు మంగళవారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ దగ్గరుండి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయం తరపున జ్ఞాపిక అందజేశారు. ఆలయ ఏపీఆర్‌వో రవి పాల్గొన్నారు.

శ్రీ పరశురామేశ్వరస్వామి సేవలో.. ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయాన్ని కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ దర్శించుకున్నారు.

విద్యార్థులతో హెచ్‌ఎం కస్తూరయ్య, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నాగలాపురం : రాష్ట్రస్థాయి పోటీలకు నాగలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగా విభాగంలో యశస్విని, మౌనిక, భీమేష్, రగ్బీ విభాగంలో మీనాక్షి, లోకేష్‌లు ఎంపికైనట్లు హెచ్‌ఎం కస్తూరయ్య తెలిపారు. పీడీలు బాబు, సీఆర్పీ శివయ్య పాల్గొన్నారు.

హన్స్‌రాజ్ గంగారామ్‌కు ఘన స్వాగతం

రేణిగుంట : జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్‌పర్సన్ హన్స్‌రాజ్ గంగారామ్ అహిర్‌కు రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. జిల్లా పర్యటన నిమిత్తం మంగళవారం రాత్రి ఆయన ఇక్కడికి చేరుకున్నారు. ఆయనకు ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య స్వాగతం పలికారు.

సమస్యలనేకం.. స్పందించాలి పాలకగణం

నేడు పల్లికొండేశ్వరాలయ పాలకవర్గ తొలి సమావేశం

సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయం

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో పలు సమస్యలు ఏళ్లతరబడి నానుతూనే ఉన్నాయి. ఇటీవలే ప్రమాణస్వీకారం పూర్తిచేసిన నూతన పాలకవర్గం బుధవారం తొలి సమావేశాన్ని నిర్వహించనుంది. రెండు సంవత్సరాలుగా ఆలయానికి పాలకవర్గం లేకపోవడంతో అధికారులు వచ్చామా.. వెళ్లామా అన్న ధోరణికే పరిమితమవడంతో నీరుగారిన ఆలయ ప్రగతిని పురోభివృద్ధిలో నడిపేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నెలకొన్న సమస్యలిలా ..

● భక్తులు విడిది చేసేందుకు అనువుగా ఎనిమిది అతిథిగృహాల నిర్మాణం దాతల విరాళాలతో పూర్తయినా తుదిమెరుగులు దిద్దుకోవడంలో మూడేళ్లుగా జాప్యం నెలకొంది. అతిథిగృహాలు ప్రారంభిస్తే రాత్రుళ్లు భక్తులు ఆలయావరణలో నిద్ర చేసేందుకు అనువుగా ఉంటుంది.

● ఆలయ పుష్కరణికి గతంలో సుమారు రూ.10 లక్షలను వెచ్చించినా జాప్యం కొనసాగటంతో ఆరు నెలల కిందట నంది విగ్రహం వెనుక పుష్కరణి నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి భూమిపూజ నిర్వహించారు. పనులు ప్రారంభించి శివరాత్రికి త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించాలన్నది భక్తుల మనోభావం.

● ప్రదోష పూజల్లో సామాన్యులు రూ.500 టికెట్ కొనుగోలు చేసి వస్తుండగా రాజకీయ నేతలు ఎలాంటి రుసుం చెల్లించకుండానే నందీశ్వర సేవలో ముందువరుసలు ఆక్రమిస్తున్నారు. ఈపంధాను అరికట్టి సేవా టిక్కెట్టును తీసుకున్న భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాల్సి ఉంది.

● రెండు సంవత్సరాల కిందట సిద్ధమైన ఆలయ రథం నేటికీ స్వామిసేవకు వాడటం లేదు. రథగమనానికి అనువుగా చుట్టూ స్థలాన్ని సిద్ధం చేయటంలో అధికారులు వెనుకంజ వేశారు. దాతలు స్థలసేకరణకు అనువుగా రూ.25 లక్షలు విరాళంగా అందించిన నేపథ్యంలో పనులు త్వరితగతిన పూర్తి చేసి రానున్న మహాశివరాత్రికి రథోత్సవం నిర్వహించాల్సి ఉంది.

● పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటుచేసిన ఉద్యానవనం పూర్తిగా దెబ్బతింది. ఇక్కడ చిన్నపిల్లల పార్కులోని ఆట వస్తువులు పాడయ్యాయి. నూతన సామగ్రితో పార్కును ఏర్పాటుచేయాల్సి ఉంది.

● నందీశ్వరాభిషేకాలను ఎక్కువ సంఖ్యలో భక్తులు తిలకించేలా ప్రత్యేక ఏర్పాట్లపై శ్రద్ధ తీసుకోవాలి.

● పర్యాటకాభివృద్ధిలో నిర్మితమైన ఆలయ కల్యాణ మండపం నిర్వహణకు నోచుకోక దెబ్బతింటోంది. మరమ్మతులను నిర్వహించి వసతులు కల్పించాల్సి ఉంది.

అంగన్‌వాడీల పూర్వవైభవానికి చర్యలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: కళత్తూరు, కళత్తూరు ఎస్సీ కాలనీల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వవైభవానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటానని జిల్లా స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారిణి వసంతాబాయ్ పేర్కొన్నారు. రాయలచెరువుకు గండిపడి అంగన్‌వాడీలో బురద పేరుకుపోయిన తీరు, అక్కడ చేపడుతున్న సహాయక చర్యలను ఆమె మంగళవారం పరిశీలించారు. జేకే కన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజెస్, పిచ్చాటూరు ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తల సహకారంతో ఈరెండు అంగన్‌వాడీ కేంద్రాలకు కావల్సిన వస్తువులను, వితరణగా అందించారు.

ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేస్తున్న బీఈపీసీ సభ్యులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని సీఎల్ఎన్‌పల్లి ప్రాథమికపాఠశాలలో మంగళవారం బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 48 మంది విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు రియాజ్, అబ్దుల్లా, ప్రధానోపాధ్యాయుడు ముజీబ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY
E.A No. 86 OF 2025
IN
E.P No. 540 OF 2022
Between:
M/s. The Irrigation Employees Co-Operative Housing Society Ltd. ...Petitioner/DHR
AND
Ch. Madusudhan Rao & Another ...Respondent/JDR's
To
Smt. Bole Vasanthi, W/o B.V.S. Prasad Rao, Engineer-in-Chief, Telugu Ganga Project, I&CAD Department, Srikalahasthi, Chittoor District. ...Respondent/JDR No. 2
The DHR has filed the above Executive Petition for recovery of arrears pending in the Petition Schedule Property which is against you and the said matter is posted to 19.11.2025 for your appearance in E.A.No: 86 OF 2025. You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- S. NAGESH REDDY, ADVOCATE
Somajiguda, Hyderabad – 82.

మొక్కలు పంపిణీ చేస్తున్న సేవ్ ఆక్సిజన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

మొక్కలే విలువైన కానుకలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మొక్కలు విలువైన కానుకలతో సమానమని సేవ్ ఆక్సిజన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కేశవులు తెలిపారు. పాపానాయుడుపేట బస్టాండ్ ఆవరణంలో మంగళవారం ఉచితంగా మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన ప్రాణవాయువు కోసం విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.

పాఠశాలకు వితరణ

స్పీకర్ అందజేస్తున్న హెచ్‌ఎం సురేష్

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే ఆధునిక స్పీకర్‌తోపాటు రెండు వైర్‌లెస్ మైకులను హెచ్‌ఎం సురేష్ మంగళవారం వితరణగా అందించారు. ప్రత్యేక సమావేశాలు, వ్యాయామం, ర్యాలీ వంటి సమయాల్లో ఈపరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు విజయభాస్కర్, ప్రకాష్, విజయ, వసుందర, గాయత్రి, నాగరాజు, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీభత్సం బాధాకరం

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాధురీగోల్డ్ నిర్వాహకులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాయల చెరువుకు గండి పడటంతో కళత్తూరు గ్రామ పరిస్థితి దయనీయంగా మారిందని మాధురీగోల్డ్ నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులకు అండగా నిలవాలన్న సంకల్పంతో మంగళవారం సుమారు 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

మైనర్ల మధ్య ఘర్షణ.. రేణిగుంట: మైనర్ల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు గాయపడ్డారు. ముగ్గురు మైనర్ల మధ్య సరదా సంభాషణ కాస్త ఘర్షణకు దారి తీసింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఒక బాలుడు తలకు గాయమైంది. బాలలు తల్లిదండ్రులు గాజుల మండ్యం పోలీసులను ఆశ్రయించారు.

మారని తీరు.. వ్యర్థాలతో బేజారు

సువర్ణముఖి నదిని ఆనుకుని ఉన్న కరకట్టపై పలుమార్లు వ్యర్థాలు తొలగించారు. జరిమానా విధిస్తామంటూ సూచికలు ఏర్పాటు చేశారు. అయినా జనం తీరు మారడం లేదు. ఎక్కడి వ్యర్థాలను ఇక్కడి కరకట్టపై పడేయడంతో ముక్కంటి దర్శనార్థం వచ్చే భక్తులు ఈ వ్యర్థాలు స్వాగతం పలుకుతున్నాయి. మళ్లీ వ్యర్థాలు వేసే వాళ్ల విషయంలో కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నదీ తీర ప్రాంతాన్ని సుందరంగా ఉంచేలా పుర అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ఇరువర్గాలపై కేసు.. సత్యవేడు: భూ తగాదాల్లో రెండు కుటుంబాలు దాడికి పాల్పడటంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. మోటుపాళెంకు చెందిన శైలజ, కుటుంబసభ్యులకు అదే గ్రామానికి చెందిన సుశీల, కుటుంబసభ్యులకు కొంతకాలంగా భూ విభేదాలు ఉన్నాయి. ఆదివారం పొలం పనులకు వెళ్లిన ఇరు కుటుంబాల ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మంగళవారం ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామస్వామి తెలిపారు.

మూడు టిప్పర్ల స్వాధీనం.. పిచ్చాటూరు: పిచ్చాటూరు-ఊత్తుకోట మార్గంలో అధిక లోడుతో వెళ్తున్న మూడు కంకర టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. పిచ్చాటూరు శివారులో మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన టిప్పర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు.

చెట్టును ఢీకొన్న వాహనం.. నాగలాపురం: అనంతపురం నుంచి చెన్నై వెళ్తున్న ఈచర్ వాహనం నాగలాపురం బైపాస్ వద్ద చెట్టును ఢీకొంది. ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

యువకుడికి గాయాలు.. రేణిగుంట: స్థానిక వంతెనపై ఓ యువకుడు మద్యం మత్తులో కింద పడటంతో గాయపడ్డాడు. వంతెనపై ఉన్న యాచకులు మాత్రం శంకర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు వెనుక నుంచి దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు.

రెండు లారీలు ఢీ.. స్తంభించిన ట్రాఫిక్

రేణిగుంట-కడప మార్గంలోని కుక్కలదొడ్డి వద్ద వంతెనపై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ట్రాఫిక్ స్తంభించింది. మంగళవారం రేణిగుంట నుంచి కడప వెళ్తున్న లారీ, కడప వైపు నుంచి రేణిగుంటకు వస్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ఘటన వంతెనపై జరగడంతో వాహనాలు ఎటూ వెళ్లలేకపోయాయి. దీంతో కి.మీటర్ల పొడవుగా ట్రాఫిక్ స్తంభించిపోవడంతో 6-7 గంటలు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. - **న్యూస్‌టుడే, రేణిగుంట**

శుభస్వీకరణ



కీ॥శే॥ శ్రీమతి ఊటి సుబ్బమ్మ గారు
మాకు ప్రేమానురాగాలు పంచి, మాకు బంగారు భవిష్యత్తును అందించిన అమృతమూర్తి
శ్రీమతి ఊటి సుబ్బమ్మ గారు 02.11.2025వ తేది ఆదివారం స్వర్గస్తులైనారు.
కర్మక్రియలు : 12.11.2025వ తేది బుధవారం ఉ॥ 10.00 గం॥లకు స్వగ్రామం
అమందూరు గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా నందు జరుగును అని తెలియజేయుచున్నాము.
భర్త: ఊటి సుబ్బయ్య మరియు కుటుంబ సభ్యులు
కుమారుడు: ఊటి చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎం.పి.టి.సి., అమందూరు
తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏర్పేడు మండలం

గూడూరు
•గూడూరు •వెంకటగిరి •సూళ్లూరుపేట

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

✦ న్యూస్‌టుడేతో ఏడీఏ ముఖాముఖి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు అధిక దిగుబడులు పొందేందుకు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు సాగాలని గూడూరు వ్యవసాయ శాఖ ఏడీఏ బి.గోపీనాయక్ అన్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులోనే ఉందని చెప్పారు. నాణ్యమైన విత్తనాలు విక్రయించేలా, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలు విక్రయించకుండా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. సోమవారం న్యూస్‌టుడేతో ముఖాముఖిలో పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇలా..

న్యూస్‌టుడే: గూడూరు వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలో రబీ సాగు విస్తీర్ణం ఎంత?

ఏడీఏ: గూడూరు, చిల్లకూరు, ఓజిలి మండలాల పరిధిలో 8 వేల హెక్టార్లలో రబీ సాగు చేస్తున్నారు.

బి.గోపీనాయక్

న్యూ: రబీలో రైతులు ఏ వరి రకాలు సాగు చేస్తున్నారు?

ఏడీఏ: రైతులు ప్రస్తుతం ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం- 1638, బీపీటీ-5204, ఎంటీయూ-1010 వరి రకాలు సాగు చేస్తున్నారు. రైతులు సలహాలు, సూచనల కోసం రైతు సేవా కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్‌లను సంప్రదించవచ్చు.

న్యూ: యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు? ఎన్ని టన్నులు అవసరమవుతుంది?

ఏడీఏ: యూరియా కోసం ఎక్కడా రైతులు ఇబ్బందులు పడటం లేదు. అవసరమైన యూరియాని ప్రభుత్వం సొసైటీలు, రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నాం. 3 వేల టన్నుల యూరియా అవసరమని భావిస్తున్నాం. ప్రస్తుతానికి వెయ్యి టన్నులు అందుబాటులోకి తీసుకొచ్చాం. మిగిలిన 2 వేల టన్నులు రైతులు నాట్లు వేసే సమయానికి అందుబాటులో ఉంచుతాం. యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

న్యూ: ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి?

ఏడీఏ: రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు కొన్ని విత్తనాలు మొలక కట్టి చూడాలి. అప్పుడే నాణ్యమైనవా కాదా అనే విషయం తెలుస్తుంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించే దుకాణాలపై రైతులు నేరుగా ఫిర్యాదు చేయాలి. విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

న్యూ: రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని రైతులు అంటున్నారు?

ఏడీఏ: రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందరూ అందుబాటులోనే ఉండాలి. లేని వారి వివరాలు తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం. మూడు మండలాల పరిధిలో 30 మంది సిబ్బందికిగానూ 28 మంది అందుబాటులో ఉన్నారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

అభివృద్ధి చేస్తేనే అన్నదాతకు ఊరట

నాయుడుపేట, న్యూస్‌టుడే: కోట్ల రాబడి ఉన్నప్పటికీ నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు ఆశించిన స్థాయిలో సేవలు అందడం లేదు. కూటమి ప్రభుత్వంలో బుధవారం కొలువుదీరనున్న పాలకవర్గంపై రైతులు ఆశలు పెంచుకున్నారు. కమిటీకి గోదాములు, యార్డు వసతులు ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు తక్కువగా ఉంది. కమిటీకి విశాలమైన ప్రాంగణం ఉంది. ధాన్యం నిల్వతో పాటు, ఉద్యాన పంటలు నిల్వ చేసుకునేందుకు శీతల గిడ్డంగి అభివృద్ధి చేసుకునే వెసలుబాటు ఉంది. ఇక్కడ పండించిన పంటలు అన్నీ రైతులు స్థానికంగా మార్కెట్ వసతి లేక చెన్నై, బెంగళూరు మార్కెట్‌కు తరలిస్తుంటారు. చిన్న, సన్నకారు రైతులు నాయుడుపేట పట్టణ పరిధిలో ఉన్న మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కమిటీ ప్రాంగణంలో రైతు బజారు ఏర్పాటు చేయడం ద్వారా రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు.. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఇక్కడ క్రయ విక్రయాలు జరుపుకునే అవకాశం ఉంటుంది. ఎరువులు, విత్తనాలు వ్యవసాయ పరికరాలు విక్రయించే ఏర్పాటు చేయడం ద్వారా రైతులు నిర్ణీత ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ దిశగా నూతన పాలకవర్గం దృష్టి పెడతారని రైతులు ఆశిస్తున్నారు.

నాయుడుపేట ఏఎంసీ కార్యాలయ ప్రాంగణం

వివరాలిలా..
మండలాలు : 03
రాబడి: రూ3.5 కోట్లు
గోదాములు :04
నిల్వ సామర్థ్యం : 3,600టన్నులు
విస్తీర్ణం: 05 ఎకరాలు

విధులపై సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం

చిల్లకూరు, న్యూస్‌టుడే: స్థానిక సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్థానిక శంకరన్ గిరిజన కాలనీకి చెందిన దివ్యాంగుడైన మానికల పోలయ్య 7న శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో వైకల్య పునఃపరిశీలనకు వెళ్లాల్సి ఉంది. సచివాలయ సంక్షేమ సహాయకుడి నిర్లక్ష్యం కారణంగా పోలయ్యకు 10న నోటీసును జారీ చేశారు. గడువు దాటిపోవడంతో లబ్ధిదారుడు బావురుమంటున్నారు.

యూరియా బస్తాల పంపిణీ

కోట: చిట్టేడు, చెందోడు రైతు సేవా కేంద్రాల వద్ద మంగళవారం వాకాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ ప్రమీల చేతుల మీదుగా రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. సింగిల్ విండో ఛైర్‌పర్సన్ శ్రీనివాసులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రేపు పాలిచర్ల రాజుపాలెంలో గ్రామసభ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామకంఠం భూములకు సంబంధించి పాలిచర్ల రాజుపాలెంలో గ్రామసభను గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభలు పూర్తి అయిన తర్వాత స్థలాల యజమానులకు ప్రాపర్టీ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.

సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయంలో గడప గడప కార్యక్రమం ద్వారా పురపాలక సంఘంలో పలు ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్ల నాణ్యతను విజిలెన్స్ అధికారులు మంగళవారం పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.

ఆయకట్టు రైతుల ఆందోళన

కోట, న్యూస్‌టుడే: నెల్లూరుపల్లి సమీపంలో సాగరమాల రోడ్డు నిర్మాణం వల్ల సప్లయ్‌ఛానల్ ద్వారా పొలాలకు సాగు నీరు అందడంలేదని, పైపులు వేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆయకట్టు రైతులు ఆందోళన చేపట్టారు. వాహనాలను అడ్డుకొని న్యాయం చేయాలని కోరారు. తహసీల్దారు జయజయరావును వివరణ కోరగా సాగర మాల రోడ్డు నిర్వాహకులకు చెప్పి రైతుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

వెంకటగిరి, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి నిరుపేదలకు పెన్నిధి లాంటిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గం లోని 58 మంది బాధితులకు రూ. 34,30,660 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, నేతలు రాజేశ్వరరావు, ఆనంద్, సత్యనారాయణ, చంగారావు పాల్గొన్నారు. **వెంకటగిరి గ్రామీణం (బాలాయపల్లి), న్యూస్‌టుడే:** బాలాయపల్లి మండలం తిక్కవరం నుంచి కాట్రగుంట కొత్తూరు మీదుగా తాళ్లపల్లికి తారు రోడ్డు నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు.

బాధితులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకి ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. కొమ్మనేటూరు గ్రామంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ పార్కు శిలాఫలకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు మండలంలో 43.10 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసి, మొదటి విడతగా రూ.9.65కోట్లతో పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో భానుప్రకాశ్‌రెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, కొండూరు వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, రహీమ్, పెంచలయ్య పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీల్ కుమార్, నాయకులు

సమస్యలపై నిమ్మలకు వినతి

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో జలవనరులు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. సాగునీటి సమస్యలపై మంత్రితో చర్చించారు. పలువురు తెదేపా నాయకులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం, ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మాజీ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పుర వైస్ ఛైర్మన్ ఎస్కే రఫీ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మంత్రి రామానాయుడుకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ఆలయ భూముల ఆక్రమణపై ఫిర్యాదు.. చిల్లకూరు, న్యూస్‌టుడే: కడివేడు రెవెన్యూ పరిధిలో ఓడూరు చెన్నకేశవస్వామి ఆలయానికి చెందిన భూములను కొందరు ఆక్రమిస్తున్నారంటూ మాజీ ఎంపీటీసీ సభ్యుడు బి. సుబ్రహ్మణ్యం మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారి పక్కన విలువైన భూములకు కంచె వేసి సొంతం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు.

ఆధార్ నమోదుకు ప్రత్యేక కేంద్రం.. వాకాడు, న్యూస్‌టుడే: మండలంలో ఆధార్‌పై అవగాహనలేని ఎస్సీ, ఎస్టీ నిరుపేద కుటుంబాల వారిని గుర్తించి వారి కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తూపిలిపాలెం ఎస్టీ కాలనీని వారు సందర్శించారు.



జాతీయ రహదారిపై బాధితుల నిరసన

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం అర్ధమాల గ్రామ వాసి శివ (35) ద్విచక్రవాహనంపై సోమవారం శ్రీకాళహస్తి రోడ్డుపై ఎదురుగా వస్తున్న ప్రైవేటు బస్సు ఢీకొనడంతో యువకుడు అక్కడిక్కడే మృతి చెందారు. మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఘటనకు కారణమైన బస్సుకు సరైన పత్రాల్లేవని, బస్సు యజమాని నిర్లక్ష్యంగా మాట్లాడటంపై మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు రహదారిపై నినదించారు.

భద్రతా బలగాల తనిఖీలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: దిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో షార్‌లో ప్రత్యేక నిఘా, బందోబస్తు, సీఐఎస్ఎఫ్ బలగాలతో భద్రత ఏర్పాటు చేశారు. షార్, సూళ్లూరుపేట పరిధిలోని వివిధ ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు. **తడ, న్యూస్‌టుడే:** రాష్ట్ర సరిహద్దు తడ మండలం భీములవారిపాళెం చెక్‌పోస్టు వద్ద పోలీసు బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీ కేంద్రం వద్ద చెన్నై- నెల్లూరు మధ్య రాకపోకలు సాగించే వాహనాల్లో పోలీసులు సోదాలు జరుపుతున్నారు. సోమవారం రాత్రి ఒక కారులో తరలిస్తున్న రూ.10లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ర్యాలీ విజయవంతం చేయండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం చేపట్టే ర్యాలీని విజయవంతం చేయాలని నేదురుమల్లి కార్యాలయ వర్గాలు మంగళవారం తెలిపారు. సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నేదురుమల్లి నివాసం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు.

నేడు ఏఎంసీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

నాయుడుపేట, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలవర్గం బుధవారం ఉదయం 11 గంటలకు కమిటీ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌తోపాటు, 15 మంది డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు, మరో 5 మంది ప్రమాణస్వీకారం చేస్తారు. సూళ్లూరుపేట, తిరుపతి ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ, ఆరణి శ్రీనివాసులు, కూటమి నాయకులు హాజరు కానున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ ప్రవీణ్ తెలిపారు.

తెదేపా విస్తృతస్థాయి సమావేశం

వెంకటగిరి, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ స్థాయి విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. పట్టణంలోని ఎస్ఆర్ఎల్ కల్యాణ మండపంలో ఆరు మండలాలు, పురపాలక పరిధిలోని ప్రధాన కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లతో సమావేశం జరుగుతుందన్నారు.

ఉద్యాన పంటలకు రాయితీ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: నిమ్మ, మామిడి తదితర ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ఉద్యానశాఖ అధికారి ఆనంద్‌రెడ్డి తెలిపారు. రైతులు కొత్తగా సాగుకు సమయాత్తం అయితే సంబంధిత భూవివరాలతో రైతుసేవా కేంద్రాల్లో దరఖాస్తులు నమోదు చేస్తే అర్హులను గుర్తించి రెండేళ్లపాటు నిర్దేశిత మొత్తాలను పొందవచ్చన్నారు.

సభ్యత్వ నమోదు

కోట, న్యూస్‌టుడే: కోట ప్రభుత్వ కార్యాలయాల వద్ద మంగళవారం ఏపీఎన్జీవోల ఎన్‌జీవోల అసోసియేషన్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ శాఖతోపాటు పలు కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు చేశారు. జిల్లా ఛైర్మన్ సురేష్‌బాబు, కన్వీనర్ రఘు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఒకరికి గాయాలు

వాకాడు: పంబలి నుంచి కోటకు వస్తున్న ఆటో వాకాడు బ్యారేజీ వద్ద ప్రమాదవశాత్తు మంగళవారం బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న రాఘవరెడ్డి కాలుకు బలమైన గాయమైంది. మరో నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం.. సూళ్లూరుపేట: సూళ్లూరు గ్రామంలో నెల్లూరు నారాయణ ఆసుపత్రి వారు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు.

(c) eenadu

'మొంథా' తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. 'తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ. 11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి' అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తామన్నారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు.. తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలను సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారు.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్ యూనిట్
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్

ఈనాడు, ఒంగోలు: "కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్ యూనిట్ రిలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఇదొక ఉదాహరణ" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో చురుగ్గా చేస్తున్నామని రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు అర్పన్ బసు ముఖ్యమంత్రితో చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి కూడా పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు

వేస్ట్ ఆయిల్‌ను రీసైక్లింగ్ చేసే యూనిట్ ప్రారంభించాం. 'వన్ ఉమెన్- వన్ ఆంత్రప్రెన్యూర్' కింద దరఖాస్తు చేస్తే అవకాశం లభించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపింది: టి.అనుదీప్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త

బీటెక్ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి. అప్పట్లో ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్ బాటిల్ తయారీ యూనిట్ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్ అండ్ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

'భాగస్వామ్య' పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై లోగో

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'భాగస్వామ్య సదస్సు' పండుగకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదో 'పార్టనర్‌షిప్ సమిట్'కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్) నినాదంతో నిర్వహించే సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్ హ్యాంగర్లతో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లు, బీచ్ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతోపాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళితం, స్థిరత్వం, నమ్మకం అనే ఇతివృత్తాల్ని సూచిస్తోంది. భాగస్వాముల వ్యూహాత్మకతను ఎలా నడిపిస్తాయి? ఆర్థికాభివృద్ధిని ఎలా పెంపొందిస్తాయో భారతదేశానికి సంపన్న భవిష్యత్తును ఎలా నిర్మిస్తాయో అర్థమయ్యేలా లోగోకు రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ అవకాశాలను ప్రాధాన్యపరిచారు. ఆకర్షణీయ పెట్టుబడి అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఏడు చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించేలా రంగులున్నాయి. మధ్యలో తిరుగుతున్న గ్లోబ్ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవోటెల్ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. ఆరోజు ఉదయం గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు సెషన్లలో కీలక ఉపన్యాసాలిచ్చేందుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరంతా 13 సెషన్లలో ప్రసంగిస్తారు. మరో 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులొస్తున్నారు. తూర్పు, ఈశాన్య ఆసియాతో పాటు అరబ్ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ.9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీల విభాగంలో తొలి 2 స్థానాలను సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణకు అద్భుతంగా పనిచేసిన వ్యక్తుల కేటగిరీలో అవార్డుకు రాష్ట్రానికి చెందిన పోలిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగాల్లో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్ సంజయ్ జన్ భాగీదారి కార్యక్రమం అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబర్ 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్ షీట్లు, బార్‌కోడ్, కంట్రోల్ బండిల్స్ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణపత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకపైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. ఏదైనా తప్పు జరిగినట్లు తేలినా సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరినాథ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపుర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపుర్, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్(స్టేట్ టాస్క్‌ఫోర్స్) బలగాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు, ఇన్సాస్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయుధాలు దొరికాయని, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్ రాజ్ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం

✦ మంత్రి నిమ్మల రామానాయుడు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే : ఇంటికో పారిశ్రామికవేత్తను చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పనిచేస్తున్నారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం పెళ్లకూరు మండలంలో శిరసనంబేడు వద్ద ఏపీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 22 ఎకరాల ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కు, పాలచ్చూరు రెవెన్యూ పరిధిలో రూ.137 కోట్లతో నిర్మించిన త్రీఎక్స్‌ఫెర్ ఇనోవెంచర్ పరిశ్రమ, రూ.245 కోట్ల పెట్టుబడులతో తలపెట్టిన దమ్ము బయోఫ్యూయెల్స్, ఇథనాల్ పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యక్షంగా పాల్గొని ప్రసంగించారు. అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. రాయలసీమ జిల్లాల్లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ డ్రోన్ సిటీలతో పాటు, ఆటోమొబైల్ కారిడార్లు, ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ జి.నరసింహయాదవ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఆర్డీవో కిరణ్మయి పాల్గొన్నారు.

పారిశ్రామికీకరణ వైపు రాష్ట్రం అడుగులు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేయిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో రాష్ట్రంలో రూ.11.20 లక్షల కోట్లు పెట్టుబడులు రావడంతో పాటు 9.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలను మెగా సిటీలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ ప్రారంభం

హోటల్ ప్రారంభోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: రాష్ట్ర పర్యాటకాభివృద్ధిలో భాగంగా తిరుపతిలో కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. హోటల్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రారంభోత్సవంలో జిల్లా ఇన్‌ఛార్జి జేసీ, నగరపాలక కమిషనర్ మౌర్య, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ హరిప్రసాద్, తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి హాజరయ్యారు. కోర్టుయార్డ్ బై మారియట్ హోటల్ రూ.220 కోట్ల పెట్టుబడితో, 130 అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గదులతో నిర్మించినట్లు యాజమాన్యం తెలిపారు. త్వరలో మరో ఆధునిక సౌకర్యాలతో 5 స్టార్ హోటల్స్ తిరుపతికి వచ్చే యాత్రికులు, పర్యాటకులకు ప్రపంచ స్థాయి ఆతిథ్య సేవలు అందించనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

శ్రీసిటీ సందర్శనలో జర్మనీ బృందం

పారిశ్రామిక ప్రగతిని బృందానికి వివరిస్తున్న ఎండీ

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: జర్మనీకి చెందిన 18 మంది వాణిజ్య ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. సాక్సోనీ రాష్ట్ర వాణిజ్య కార్మిక, ఇంధన వాతావరణశాఖ మంత్రి డిర్క్ పాంటర్ నేతృత్వంలో విచ్చేసిన ప్రతినిధులకు శ్రీసిటీ ఛైర్మన్ శ్రీనిరాజు, ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి స్వాగతం పలికారు. వారికి ఇక్కడి పారిశ్రామిక ప్రగతి, వ్యాపార, వాణిజ్య అనుకూల పరిస్థితులు, అనువైన వాతావరణం, మౌలిక సదుపాయాల గురించి విశదీకరించారు. అనంతరం శ్రీసిటీ ఎండీ, ఛైర్మన్‌లతో సమావేశం అయ్యారు. సాక్సోనీ వాణిజ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సాగిన ఈ పర్యటనలో ప్రధానంగా దుస్తులు, మెటల్ ఉత్పత్తులు, వైద్యపరికరాల తయారీ, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామ్య అవకాశాలను వారు పరిశీలించారు.

గస్తీ.. నాస్తి

❖ పర్యాటకుల అప్రమత్తతకే మెరైన్ సిబ్బంది పరిమితం

జిల్లాలో మెరైన్ స్టేషన్లు	మండలాలు 9	మొత్తం గ్రామాలు	స్టేషన్ల పరిధి	పనిచేస్తున్న సిబ్బంది:
దుగరాజపట్నం, శ్రీహరికోట	(నెల్లూరు జిల్లాతో కలిపి)	49	125 కి.మీ	66 మంది

తూపిలిపాలెం తీరం ఒడ్డున కూర్చొన్న మెరైన్ పోలీసులు

గూడూరు (గ్రామీణం), వాకాడు, న్యూస్‌టుడే: సముద్ర మార్గంలో ఉగ్రవాదుల కదలికలు, అక్రమ రవాణా, చొరబాటుదారులను గుర్తించడం, ఇతర దేశాల బోట్ల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టాలని 2007లో దుగరాజపట్నం తీర గ్రామంలో మెరైన్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కోస్టల్ సెక్యూరిటీ స్టేషన్‌గా మార్చారు. అయితే ఇక్కడి సిబ్బంది ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సముద్ర తీరం వెంబడి ఉన్న బీచ్‌లకు వచ్చే పర్యాటకులను అప్రమత్తం చేసే విధుల్లో ఉండడం గమనార్హం. సోమవారం సాయంత్రం దిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్ల ఘటన జరిగినా తీరంలో అప్రమత్తత లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది.

సిబ్బంది విధుల్లో ఉండేది ఇక్కడే

జిల్లాలోని శ్రీహరికోట షార్ కేంద్రం, వాకాడు మండలంలోని ఓడపాలెం, తూపిలిపాలెం, కోట మండలంలోని శ్రీనివాసపత్రం, నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం, మైపాడు, కోడూరు బీచ్‌లలో పర్యాటకులను సముద్రంలోకి వెళ్లకుండా సిబ్బంది అప్రమత్తం చేస్తూ ఉంటారు. ఇటీవల స్టేషన్లలో గస్తీ శిక్షణ లేని సిబ్బందిని నియమిస్తున్నారని కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

నిరుపయోగంగా బోట్లు

మెరైన్ స్టేషన్లలో కొంతమందికి అప్పట్లో ఉన్నతాధికారులు విశాఖలో శిక్షణ ఇచ్చి రూ.7.50 కోట్లు విలువ చేసే మూడు సాంకేతికత బోట్లను కొనుగోలు చేసి అయిదేళ్లు తిప్పారు. తర్వాత మరమ్మతుకు గురికావడంతో ఏడేళ్లుగా కృష్ణపట్నం ఓడరేవులోని స్టేషన్ వద్దనే నిరుపయోగంగా ఉంచారు. దుగరాజపట్నం మెరైన్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లురెడ్డిని వివరణ కోరగా సిబ్బందికి దశల వారీగా శిక్షణ ఇస్తున్నారని, తీర గ్రామాల్లో అన్నింటిపై నిఘా ఉంచామన్నారు.

విద్యార్థినిపై ఉపాధ్యాయుడి అఘాయిత్యం

రోడ్డుపై నిందితుడిని తీసుకెళ్తున్న పోలీసులు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు వక్రబుద్ధితో బాలికను వంచించాడు. మూడేళ్లుగా మాయమాటలు చెప్పి లోబరుచుకుని అఘాయిత్యానికి పాల్పడిన ఘటన తిరుపతిలో వెలుగులోకి వచ్చింది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. తిరుపతి వైకుంఠపురానికి చెందిన చెన్నంపల్లి జలపతిరెడ్డి(55) నగరంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. అదే స్కూల్లో 8వ తరగతి చదువుతున్న బాలికను వంచించి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఉపాధ్యాయుడు తరచూ అఘాయిత్యానికి పాల్పడేవాడు. ప్రస్తుతం బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. బాలికలో మార్పును గమనించిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి నిందితుడు జలపతిరెడ్డిని అరెస్టు చేసి.. పోక్సో అత్యాచారం కేసు నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం అరెస్టు చేసి నగరంలోని రోడ్లపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు.

భక్తులను మోసగిస్తున్న తితిదే ఉద్యోగి అరెస్ట్

శంకరయ్య

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులను దర్శనాలు, వసతి పేరుతో మోసగిస్తూ పోలీసులకు దొరక్కుండా తప్పించుకుని తిరుగుతున్న తితిదే ఉద్యోగిని తిరుమల టూటౌన్ పీఎస్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. తితిదేలోని ఇంజినీరింగ్ విభాగంలో మజ్దూర్‌గా మాలే శంకరయ్య పనిచేసేవాడు. ఇతను కొందరు దళారులతో కలిసి భక్తులకు తాను తితిదే ఉద్యోగినని నమ్మించేవాడు. శ్రీవారి బ్రేక్ దర్శనం, అర్చన సేవ, తోమాలసేవ, వసతి గదులు ఇప్పిస్తామని భారీగా మొత్తంలో నగదు వసూలు చేసి మోసగించేవాడు. ప్రజాప్రతినిధుల పీఆర్వోలు, పీఏలతో సన్నిహిత సంబంధాలు పెంచుకుని తప్పుడు సిఫార్సు లేఖలు తయారుచేసి భక్తుల నుంచి నగదు వసూలు చేసేవాడు. రెండేళ్లుగా ఉద్యోగానికి హాజరుకాకుండా పరారీలో ఉంటూ భక్తులను మోసగించడం, వచ్చిన నగదుతో జల్సాలు, బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించేవాడు. ఈ క్రమంలో దీర్ఘకాలంగా పరారీలో ఉన్న మోసగాడిని తిరుమల టూటౌన్ పీఎస్ సీఐ శ్రీరాముడు అరెస్ట్ చేసి అతని నుంచి ఫోన్, రెండు బ్యాంక్ పాస్ పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి సహకరించిన పీఆర్వోలు, ప్రజాప్రతినిధుల పీఏలపైన దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. దళారులు, మోసగాళ్లను గుర్తిస్తే తిరుమల వన్‌టౌన్ పీఎస్ సీఐ నం.94407 96769, టూటౌన్ పీఎస్ సీఐ 94407 96772 లేదా 112 నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

తిరుపతి జిల్లా వార్తలు

అలిపిరిలో విస్తృత తనిఖీలు

దిల్లీ పేలుడు నేపథ్యంలో తిరుమల, తిరుపతిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. శ్రీవారి దర్శనార్థం నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుండటంతో సాయుధ తనిఖీలు పెంచారు. అలిపిరిలోని టోల్‌గేట్ వద్ద తిరుమలకు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్నంగా తనిఖీ చేశాకే అనుమతిస్తున్నారు. దీంతో మంగళవారం ఉదయం వాహనాలు బారులు తీరాయి. తగిన పత్రాలు లేకపోతే వెనక్కి పంపుతున్నారు. కాలినడక మార్గంలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. బస్టాండుతో పాటు రైల్వే స్టేషన్‌లోనూ ప్రత్యేక దళాలు తనిఖీలు చేపట్టాయి.

- ఈనాడు, తిరుపతి

రెప్పపాటులో అంతులేని శోకం

✦ ప్రమాదంలో తల్లీకుమారుడి దుర్మరణం

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని చిదిమేసింది. మృత్యురూపంలో దూసుకొచ్చిన ఓ లారీ అంతులేని శోకం మిగిల్చింది. ఘటనలో తల్లీకుమారుడు మృతిచెందడం.. భార్య, కుమార్తె ఆసుపత్రి పాలుకావడం క్షణాల్లో జరిగిపోయాయి. రేణిగుంట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం అందరినీ కలచివేసింది... పట్టణ పోలీసుల కథనం మేరకు... కర్నూలు నగరానికి చెందిన కె.ఎన్.చంద్రభానుసింగ్ (37) చెన్నైలోని సిప్లా మెడికల్ పరిశ్రమలో, శ్రీదివ్య బ్యాంకులో పనిచేస్తున్నారు. వీరికి త్రీక్షణసింగ్ అనే కుమార్తె ఉంది. ఈ ముగ్గురితోపాటు చంద్రభానుసింగ్ తల్లి సరస్వతీబాయి (63) సోమవారం రాత్రి కారులో చెన్నైకి బయలుదేరారు. సరిగ్గా మండలంలోని శ్రీనివాసపురం చెక్‌పోస్టు దాటాక అర కిలోమీటరు దూరంలో వీరి కారును రేణిగుంట నుంచి కడప వైపు వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా చంద్రభానుసింగ్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన సరస్వతిబాయితోపాటు స్వల్ప గాయాల పాలైన శ్రీదివ్యను, త్రీక్షణసింగ్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తరలించగా మధ్యలో సరస్వతిబాయి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీదివ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా కుమార్తె క్షేమంగా బయటపడినట్లు వారు వెల్లడించారు. మృతదేహాలను పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు. సీఐ జయచంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గొడవలో పసికందు మృతి

క్రైం కార్నర్

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. చంద్రగిరి మండలం మిట్టపాలెంకు చెందిన కృష్ణానాయక్ ఏడాది క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కృష్ణానాయక్ భార్య ప్రసన్న తన ఇద్దరి పిల్లలతో పాతపేటలోని శ్రీమూలస్థానమ్మ గుడివీధిలో నివసిస్తోంది. తిరుపతి కొర్లగుంటకు చెందిన సుబ్రహ్మణ్యంతో ఏడు నెలల క్రితం పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న సుబ్రహ్మణ్యం భార్య ఉమ, మరదలు దుర్గ మంగళవారం చంద్రగిరిలోని ప్రసన్న ఇంటికి వచ్చారు. ప్రసన్నపై ఉమ, దుర్గ దాడి చేశారు. ఈ సమయంలో ప్రసన్న చేతిలోని ఏడాది వయసు పసికందు దీక్షిత కింద పడి తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిత తెలిపారు.

అరుణ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

విజయవాడ(సూర్యారావుపేట), న్యూస్‌టుడే: ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఓ వృద్ధుడిని రూ.24.5 లక్షల మేర మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. గత నెల 13న విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం ఆమెను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సూర్యారావుపేట పోలీసులు ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది మంగళవారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. అనంతరం కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు న్యాయమూర్తి బుధవారానికి వాయిదా వేశారు.

అఖిలాండం వద్ద అగ్నిప్రమాదం: యువతికి గాయాలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం ఎదుట ఉన్న అఖిలాండం వద్ద మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన ఓ జంటలోని యువతి దుస్తులు అంటుకుని స్వల్పంగా గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కర్నూలుకు చెందిన ఓ యువతి భర్తతో కలిసి అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి, కర్పూరం వెలిగించే సమయంలో ఆమె చీర కొంగు దీపానికి తగిలి అంటుకుంది. సమీపంలోని భక్తులు మంటలు ఆర్పేశారు. అనంతరం ఆమెను వైద్య చికిత్సల నిమిత్తం తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఆమె కుడి కాలికి స్వల్పంగా కాలిన గాయాలు కాగా చికిత్స అందించి పంపేశారు.

(c) eenadu

డాక్‌యార్డు వంతెనపై ట్రయల్ రన్

నేటి నుంచి రాకపోకలకు అనుమతి

వంతెనపై పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా, న్యూస్‌టుడే: నేవల్ డాక్‌యార్డు వంతెనపై మంగళవారం రాత్రి 9.30 గంటల నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లను ప్రయోగాత్మకంగా రాకపోకలకు అనుమతించారు. మరమ్మతులు చేపట్టిన నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు ఒకటి నుంచి పూర్తిగా వాహనాలను నిలిపివేశారు. గాజువాక, సింధియా, పారిశ్రామిక ప్రాంతంతో నగరానికి అనుసంధానమయ్యే మార్గంలో ఈ వంతెన చాలా కీలకం. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలకు ఆధారం. పలు దఫాలు వంతెన ప్రారంభం అనుకున్నా వాయిదా పడుతూ వచ్చింది.

★ ఇటీవల పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు బ్రిడ్జి పనులను పరిశీలించి 14, 15న జరిగే భాగస్వామ్య సదస్సుకు ముందుగానే పనులు పూర్తయ్యేలా చూడాలని పోర్టు అధికారులకు సూచించారు. గత మూడు రోజులుగా వంతెనపై లోడ్ టెస్టింగ్ ప్రక్రియను పూర్తిచేయగా.. మంగళవారం ఉదయం నుంచి పెయింటింగ్ పనులను పూర్తిచేశారు. దీంతో రాత్రి నుంచి తేలికపాటి వాహనాలతో ట్రయల్ రన్‌కు శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం నుంచి పూర్తిస్థాయిలో ప్రయాణాలకు అనుమతించనున్నారు.

ఉపాధిలో ప్రధాన 'భూమి'క!

★ ఎంఎస్ఎంఈ పార్కులకు స్థలాలు
★ యువతకు అవకాశాలెన్నో
★ ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు

ఈనాడు, విశాఖపట్నం

ఇంటికో పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలని, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దశల వారీగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ)లను అభివృద్ధి చేయనున్నారు.

★ భూములు అందుబాటులో ఉన్న చోట పారిశ్రామిక పార్కుగా, తక్కువ భూమి ఉంటే ఎఫ్ఎఫ్‌సీగా నిర్మిస్తున్నారు. గాజువాక నియోజకవర్గంలోని పెదగంట్యాడలో నిర్మించిన ఎఫ్ఎఫ్‌సీని తాజాగా ప్రారంభించారు. విశాఖ పశ్చిమం, పెందుర్తి నియోజకవర్గాల్లో ఎఫ్ఎఫ్‌సీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా పార్కుల్లో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో..

1 70 శాతం కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వీటి నిర్మాణం చేపట్టనున్నారు. ఆయా పార్కుల్లో అభివృద్ధి చేసిన దుకాణాలను అద్దె ప్రాతిపదికన కేటాయించనున్నారు.

2 ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసే పార్కులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది. ఇవి అందుబాటులోకి వస్తే.. పెట్టుబడులు రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. చిన్న పరిశ్రమల నిర్వాహకులపై పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.

3 వెంకటాపురం, ముడసర్లోవలో ఎఫ్ఎఫ్‌సీలు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి రావొచ్చు. విశాఖ ఉత్తరం, దక్షిణ నియోజకవర్గాల్లో ఏర్పాటుకు స్థలాలు గుర్తించే పనిలో ఉన్నారు.

4 'పెదగంట్యాడ ఎఫ్ఎఫ్‌సీలో మొత్తం 29 దుకాణాలను నిర్మించాం. వాటి వివరాలను ఏపీఐఐసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. అవసరమైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి కేటాయిస్తాం' అని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం తెలిపారు.

'భీమిలి'లో రెండు నెలల్లో..: భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు 63 ఎకరాలు ఎంపిక చేశారు. రూ.12.4 కోట్లతో పనులను ఈ ఏడాది మేలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు.

● మొదటి విడతగా 23.72 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. 12.83 ఎకరాల్లో 163 ప్లాట్లు, మిగిలిన స్థలాన్ని రోడ్లు, పార్కింగ్, ఇతర సదుపాయాలకు కేటాయించనున్నారు. ప్రస్తుతం రోడ్లు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. రెండు నెలల్లో అందుబాటులోకి రావొచ్చు.

జిల్లాలో అభివృద్ధి చేస్తున్న పార్కుల వివరాలు..

నియోజకవర్గం: గాజువాక
పేరు: పెదగంట్యాడ ఎఫ్ఎఫ్‌సీ
విస్తీర్ణం: 1.22 ఎకరాలు
నిర్మాణ వ్యయం: రూ. 8.14 కోట్లు
దుకాణాలు: 29

నియోజకవర్గం: తూర్పు
పేరు: ముడసర్లోవ ఎఫ్ఎఫ్‌సీ
విస్తీర్ణం: 2.18 ఎకరాలు
అంచనా వ్యయం: రూ. 14.85 కోట్లు
దుకాణాలు: 31

నియోజకవర్గం: పశ్చిమం
ఎక్కడ: వెంకటాపురం
మొత్తం విస్తీర్ణం: 1.45 ఎకరాలు
అంచనా వ్యయం: రూ. 15.20 కోట్లు
దుకాణాలు: 23

పెదగంట్యాడ ఎఫ్ఎఫ్‌సీలో నిర్మించిన దుకాణాలు

నియోజకవర్గం: పెందుర్తి
పేరు: జె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (ప్రైవేటు పారిశ్రామిక పార్కు)
స్థలం: గుర్రంపాలెం
విస్తీర్ణం: 63.37 ఎకరాలు
ఉద్యోగాలు (అంచనా): 5000
పెట్టుబడి అంచనా: రూ. 237.71 కోట్లు

అవంతి వేర్‌హౌసింగ్ సర్వీసెస్ (ప్రైవేటు)
స్థలం: గుర్రంపాలెం
విస్తీర్ణం: 16.47 ఎకరాలు
ఉద్యోగాలు (అంచనా): 1200
పెట్టుబడి అంచనా: రూ. 114.37 కోట్లు

గాజువాక మండల విద్యాశాఖ అధికారి సస్పెన్షన్

గాజువాక, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాజువాక మండల విద్యాశాఖ అధికారి-1 **బి.విశ్వనాథం**పై సస్పెన్షన్ వేటు పడింది. 2023, జులై 3న ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన ఆయన పనితీరు పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేశాయి. మరణానంతర ఉపాధ్యాయుల ప్రయోజనాల ప్రతిపాదనలు సమర్పించడంలో జాప్యం చేయడం, మహిళా ఉపాధ్యాయులకు వేధింపులు, ఉపాధ్యాయుల ఏఏఎస్ స్కీం మంజూరులో జాప్యం, నిధుల వినియోగంలో అలసత్వం, తదితర కారణాలపై వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని విచారణ జరిపిన పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ ... మంగళవారం ఎంఈఓ విశ్వనాథంను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు.

బీచ్ రోడ్డులో ఓపెన్‌టాప్ బస్సు పరుగులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో త్వరలో తిరగనున్న ఓపెన్‌టాప్ డబుల్ డెక్కర్ బస్సు ట్రయల్‌రన్ మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు టూరిజం సిబ్బంది పర్యవేక్షణలో సంబంధిత బస్సును సాగర్‌నగర్ సమీప విద్యుత్తు ఛార్జింగ్ కేంద్రం నుంచి తొట్లకొండ వరకు నడిపారు. అనంతరం యథావిధిగా స్థానిక పార్కింగ్ ప్రదేశంలో నిలిపివేశారు. ప్రస్తుతం బీచ్‌రోడ్డులో రెండు డబుల్‌డెక్కర్ బస్సులు నడుస్తున్న సంగతి తెలిసిందే.

గమ్యనగరి... పెట్టుబడులపై గురి..!

భాగస్వామ్య సదస్సుకు ముమ్మర ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో 14, 15 తేదీల్లో జరిగే 'భాగస్వామ్య సదస్సు' నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు దాదాపు కొలిక్కి వచ్చాయి. కలెక్టర్ హరేంధిరప్రసాద్ నేతృత్వంలో సంయుక్త కలెక్టర్ మయూర్‌అశోక్, వివిధ శాఖల అధికారులు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉప కలెక్టర్లు, ఐఏఎస్ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

బీచ్ రోడ్డులో అల్లూరి సీతారామరాజు కూడలిలో వెలుగులు

అల్లిపురం వద్ద రైల్వేస్టేషన్ కూడలిలో ఆకట్టుకునేలా...

సీఎంకు ప్రత్యేక గది..

● సదస్సు ప్రాంగణంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండేందుకు వీలుగా ప్రత్యేక గది సిద్ధం చేశారు. అక్కడ సేవలు అందించేందుకు సీఎంఓ అధికారులు రానున్నారు. కేంద్రమంత్రికి మరో గదిని ఏర్పాటు చేశారు.

● పారిశ్రామిక ఒప్పందాలకు ఓ హాలు, చర్చలకు మరో 3 హాళ్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. అల్పాహారం, భోజనాలకు సువిశాల ప్రాంగణాలు, అతిథులు, ప్రతినిధుల రిజిస్ట్రేషన్లకు, కిట్ల పంపిణీకి కౌంటర్లు సిద్ధం చేశారు.

కాన్వాయ్‌లు సిద్ధం..: ఉపరాష్ట్రపతి, గవర్నర్, సీఎంకు ప్రత్యేక కాన్వాయ్‌లు సిద్ధం చేశారు. అతిథులు బస చేసే హోటళ్ల నుంచి సదస్సు ప్రాంగణానికి తరలించేందుకు వీలుగా 500 వాహనాలు కేటాయించారు. ఎక్కడికక్కడ ఆన్‌లైన్ సేవలకు వీలుగా కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అతిథులకు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికేందుకు కళా బృందాలను సిద్ధం చేస్తున్నారు.

సమావేశ ప్రాంగణంలో పోలీసుల తనిఖీలు

ఐదోసారి.. : విశాఖ వేదికగా గత తెదేపా ప్రభుత్వ పాలనలో 2016, 2017, 2018లో వైకాపా పాలనలో 2023లో భాగస్వామ్య సదస్సులు జరిగాయి. ఇప్పుడు ఐదోసారి జరిగే సదస్సు ఏర్పాట్లలో దాదాపు 500 మందికిపైగా ఉద్యోగులు, అధికారులు పాల్గొంటున్నారు.

వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా 'తేజ్ భరత్'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా ఎన్.తేజ్‌భరత్‌ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం మెప్మా మిషన్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన్ను మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖకు బదలాయించి, వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా పని చేసిన కేఎస్.విశ్వనాథన్ ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకునిగా బదిలీ అయిన విషయం తెలిసిందే.

ఎంవీపీ కాలనీ స్పోర్ట్స్ ఎరీనాలో అఖిల భారత టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం పోటీలు ఆసక్తికరంగా సాగాయి. -న్యూస్‌టుడే, మద్దిలపాలెం

VAIBHAV® JEWELLERS
Across Andhra Pradesh & Telangana
WALK-IN
VISAKHAPATNAM & GAJUWAKA SHOWROOMS
▶ Counter Mgrs. (05 Nos.) | ▶ Sales Promoters (20 Nos.)
▶ BDE / Sr. BDE (05 Nos.) | ▶ Cashiers (05 Nos.)
▶ Gold Appraisers(05 Nos.) | ▶ Office Boys (05 Nos.)
Require Graduate / Inter with a minimum 1 to10 years experience in JEWELLERY / RETAIL Field. Preferable Male candidates only.
"WALK-IN" for interview along with "CERTIFICATES, AADHAR & RESUME" on 13th & 14th November, 2025 from 10 AM to 2 PM at V-SQUARE Building, Railway Station Road, Visakhapatnam.
▶ COMPANY SECRETARY (01 No.): Qualified / Semiqualified CS Fresher or 1 to 2 years experience.(Send Resume by Email / WhatsApp)
Contact:70329 64432 / 91774 03020
email: recruitment@vaibhavjewellers.in

'క్లాప్ లోడర్ల' కాంట్రాక్ట్ రద్దు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) ప్రాజెక్టులో భాగంగా నగరంలో చెత్త సేకరణ వాహనాలతో ఇంటింటికీ వెళ్తున్న కార్మికుల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ నిర్ణయం తీసుకున్నారు. మరోసారి టెండర్లలో పాల్గొనకుండా, దుర్గ కన్సల్టెన్సీ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ప్రధాన ఇంజినీర్ సత్యనారాయణరాజుకు ఆదేశాలు ఇచ్చారు. 'క్లాప్‌లో గంప గుత్తగా అక్రమాలు' శీర్షికతో సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కమిషనర్ స్పందించారు. తిరిగి టెండర్లు ఆహ్వానించే వరకు మహిళా సంఘాల ద్వారా కార్మికులకు వేతనాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

'రాశా'కు నోటీసు అందజేత

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పాతనగరం, గాజువాక చెత్త తరలింపు కేంద్రాల నుంచి సీసీఎస్ (క్లోజ్డ్ కాంపాక్షన్ సిస్టం) ప్రాజెక్టు ద్వారా చెత్తను తరలిస్తున్న గుత్తేదారు సంస్థ 'రాశా'... టెండర్ నిబంధన ప్రకారం పని చేయకపోవడంతో మరో నోటీసు అందజేశామని జీవీఎంసీ మెకానికల్ విభాగం సహాయ ఇంజినీర్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈనెల 7న 'రాశా... కుటిల వ్యూహం' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సదరు సంస్థకు ఇదే చివరి నోటీసు అన్నారు.

విశాఖలో మరో కిడ్నీ రాకెట్ కలకలం!!

★ శస్త్రచికిత్స సమయంలో అపశ్రుతి
★ మదనపల్లెలో మధురవాడ మహిళ మృతి

ఈనాడు-విశాఖపట్నం: పేదల ఆర్థిక అవసరాలే ఆసరాగా చేసుకొని కిడ్నీలు కొట్టేసే ముఠాలు విశాఖలో పాగా వేశాయి. రూ.లక్షలు ఆశ చూపి కిడ్నీలు అమ్మేస్తున్నారు. తాజాగా మరో కిడ్నీ రాకెట్‌తో నగరంలో కలకలం రేగింది. మధురవాడకు చెందిన యమున అనే మహిళ కిడ్నీ తీసుకునేందుకు అన్నమయ్య జిల్లా మదనపల్లె తీసుకువెళ్లారు. అక్కడ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేసి కిడ్నీ తీస్తుండగా ఆమె మృతి చెందింది. ఈ విషయం తిరుపతిలో ఉన్న భర్తకు తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కిడ్నీ రాకెట్ వెలుగులోకి వచ్చింది. ఓ ముఠా ఏకంగా విశాఖ నుంచి జిల్లాలు దాటించి కిడ్నీలు అమ్మే స్థాయిలో నెట్‌వర్క్ ఏర్పాటు చేయడంపై పోలీసులు దృష్టిసారించి ముఠా సభ్యులపై ఆరా తీస్తున్నారు.

దళారి... గాజువాక మహిళ: కిడ్నీకి రూ.8 లక్షలు ఇస్తామని ఆశ చూపి యమునను మదనపల్లె తీసుకెళ్లారు. ముఠాలో గాజువాకకు చెందిన పద్మ కీలక దళారిగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లెలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి సిబ్బందితో ముందుగా ఒప్పందం చేసుకొని ముఠా రంగంలోకి దిగింది. యమునను ఒప్పించి మదనపల్లెకు తీసుకెళ్లగా అనుకోని రీతిలో ఆమె ప్రాణాలు కోల్పోయింది.

ఎన్నో ఘటనలు: ★ రెండేళ్ల క్రితం కిడ్నీ ఇస్తే రూ.8.50 లక్షలు ఇస్తామని మధురవాడ వాంబే కాలనీకి చెందిన డ్రైవర్‌ను నమ్మించారు. పెందుర్తిలోని ఓ క్లినిక్‌లో కిడ్నీ తీసి రూ.2.50లక్షలే ఇచ్చారు. డ్రైవర్‌కు సరైన వైద్యం అందక ఆరోగ్యం క్షీణించడంతో పోలీసులకు జరిగిందంతా చెప్పారు. ★ అదే కాలనీలో ఓ యువకుడు ఇంట్లో గొడవపడి మద్యం మత్తులో ఆరుబయట నిద్రిస్తుండగా, రూ.లక్షలు ఆశచూపి, బైకు కొనిస్తామంటూ ఎర వేసి కిడ్నీ తీసేసుకున్నారు. ★ ఇదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ నుంచి కిడ్నీ తీసుకుని రూ.4లక్షలే ఇవ్వడంతో ఆమె పోలీసులనాశ్రయించింది. ★ గతేడాది జులైలో ద్వారకా స్టేషన్ పరిధిలో ఓ ప్రైవేటు నెఫ్రాలజిస్టు రూ.27 లక్షలకు బేరం కుదుర్చుకొని కిడ్నీ సమకూర్చకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మిగిలిన వారి లెక్క తేలేదెన్నడు?

నిధుల స్వాహాపర్వంలో 11 మందికే నోటీసులు

అధికారులకు జారీలో ఆలస్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీతమ్మధార ఉప ఖజానా కార్యాలయం పరిధిలో పింఛన్ల సొమ్ము స్వాహా కుంభకోణంలో నోటీసుల పర్వం మొదలైంది. అయితే కొందరికే వీటిని జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. 2017లో ఈ కుంభకోణం వెలుగు చూడగా రూ.6 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ వర్గాలు తేల్చాయి. అప్పట్లో కొంతమందిపై చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు విజిలెన్స్ నివేదిక ఆధారంగా తదుపరిచర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తం స్వాహా పర్వంలో కేవలం 11 మంది సీనియర్ అకౌంటెంట్లకు మాత్రమే నోటీసులు జారీ చేసి, మిగిలినవారి విషయంలో జరుగుతున్న జాప్యం ఆ శాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ★ నిధుల స్వాహాలో ప్రమేయం ఉన్న 35 మంది ఉద్యోగులు, అధికారులకు ఛార్జి మెమోలు జారీ చేసి చర్యలను చేపట్టాలని విజిలెన్స్ విభాగం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. 35 మందిలో నలుగురు చనిపోయారు. మిగిలిన వారిలోని 11 మంది సీనియర్ అకౌంటెంట్లకు విశాఖ జిల్లా ఖజానా శాఖ డీడీ ఇటీవల నోటీసులు జారీ చేశారు. అందుకున్న తరువాత నిర్ణీత వ్యవధిలో వివరణ ఇవ్వాలన్నారు. మిగిలిన వారిలో ఇద్దరు, ముగ్గురు పదవీ విరమణ చేశారు. మరికొందరు పదవీ విరమణకు దగ్గరలో ఉన్నారు. కొందరు ఎస్టీఓ, ఏటీఓ, ఏడీలుగా ఖజానా శాఖలో సేవలందిస్తున్నారు. వీరంతా గెజిటెడ్ అధికారులు. ఖజానా శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి ఛార్జిమెమోలు రావాలి. కానీ, ఇంతవరకు జారీ కాలేదని సమాచారం. పదవీ విరమణ ప్రయోజనాలకు గండిపడే అవకాశం ఉన్నందునే కాలయాపన చేస్తున్నారనే విమర్శలొస్తున్నాయి.

అందం...ఆహ్లాదం

రుషికొండ సమీప బీచ్‌రోడ్డులోని ఓ రిసార్ట్ వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన వివిధ అలంకరణలు మంగళవారం చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంబంధిత ప్రాంగణంలో మూడు చక్రాల బండి, వివిధ రకాల ప్లాస్టిక్ పుష్పాల సామగ్రితో తీర్చిదిద్దిన వేర్వేరు ఆకృతులు వీక్షకులకు ఇలా కనువిందు చేశాయి.
–న్యూస్‌టుడే, సాగర్‌నగర్

పెట్టుబడుల సాధనకు వినూత్న విధానాలు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడానికి వినూత్న విధానాలతో ముందుకు సాగుతోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి పథకంలో భాగంగా 'పరిశ్రమలు-ఉపాధి' పేరుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పెదగంట్యాడ, పెందుర్తి, ముడసర్లోవ, గోపాలపట్నం ఏపీఐఐసీ ప్రాంతాల్లో రూ.కోట్ల వ్యయంతో ఎంఎస్ఎంఈ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు(ఎఫ్ఎఫ్‌సీ) నిర్మాణాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల శిలాఫలకాలను ఆవిష్కరించారు. సమావేశంలో మంత్రి డీబీవీ స్వామి మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 400లకు పైగా పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకుంటున్నామన్నారు. ఈనెల 14 నుంచి విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సుల ద్వారా రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రవ్యాప్తంగా 87 ప్రదేశాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. దీనిద్వారా సుమారు లక్షమందికి ఉపాధి దొరుకుతుందన్నారు. పెదగంట్యాడలో 1.22 ఎకరాల విస్తీర్ణంలో ఎఫ్ఎఫ్‌సీ నిర్మాణానికి ప్రతిపాదించామని, ఇందుకు రూ.8.14 కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ.. ఊహించని విధంగా విశాఖ పారిశ్రామిక వికాసంతో వెలుగొందుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఈ ఛైర్మన్ శివశంకర్, నగర తెదేపా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు, ఐలా సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. తొలుత ప్రకాశం జిల్లా కనిగిరిలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశ్రమల ప్రోత్సాహక సదస్సును అతిథులు డిజిటల్ తెరపై వీక్షించారు.

శిలాఫలకం ఆవిష్కరణలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్, విశాఖ ఎంపీ శ్రీభరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

ప్రధాన ఆలయాల్లో అప్రమత్తత అవసరం

సింహాచలంలో వివిధ శాఖల సిబ్బందికి అవగాహన

సింహాచలం, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాన దేవాలయాల్లో అప్రమత్తత అవసరమని ఆక్టోపస్ డీఎస్పీ ఐ.తిరుపతయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆక్టోపస్ ఆధ్వర్యంలో సింహాచలంలో భద్రత చర్యలపై మంగళవారం సింహగిరిపై అవగాహన సదస్సు జరిగింది. ఈవో ఎన్.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, ఆక్టోపస్ సీఐ శివాజీ, అగ్నిమాపక, వైద్య, పోలీసు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో అనుకోని దాడులు, ఘటనలు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై తిరుపతయ్య సిబ్బందికి వివరించారు. అలాంటి సందర్భాలు తలెత్తితే అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పూర్తి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ తిరుపతయ్య

నూతన నియామకం

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : విశాఖకు చెందిన న్యాయవాది యర్రా రేవతిని 12వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జి.విజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయస్థానంలో విచారించే అన్ని క్రిమినల్ కేసుల్లో ఆమె ప్రభుత్వం తరపున వాదిస్తారు. ఆమె నియామకంపై న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రేవతి

'రెండు రోజులు దుకాణాలు మూసేస్తాం'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : భాగస్వామ్య సదస్సు దృష్ట్యా బీచ్‌రోడ్డులో రెండు రోజుల పాటు స్వచ్ఛందంగా తమ దుకాణాలు మూసేస్తామని విశాఖ నగర బీచ్ వీధి చిల్లర వర్తకుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రధాన పట్టణ ప్రణాళికాధికారికి వినతి అందించారు. ఐదు రోజుల పాటు దుకాణాలు మూసేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, రెండు రోజులు మాత్రమే దుకాణాలు మూసివేతకు అనుమతించాలని కోరారు. సంఘం నాయకులు శ్రీనివాసరావు, శంకర్రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

'22ఏ నుంచి మైనార్టీల భూములకు మినహాయింపు'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేంద్ర మాజీ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లో జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, ఇతర అతిథులు హాజరై అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "ఆనందపురం మండలం పేకేరు గ్రామంలో ముస్లిం బరియల్ గ్రౌండ్‌కు 4 ఎకరాలు, పెందుర్తిలోనూ ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. 22ఏ పరిధిలో ఉన్న మైనార్టీల భూములకు మినహాయింపు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాం. మైనార్టీలకు మతపెద్దలకు వివిధ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశాం.." అన్నారు. కార్యక్రమంలో డీఎంఓ సత్యవర్ధ, ఇతర ప్రతినిధులు మహమ్మద్ నజీర్, గౌస్ మహమ్మద్, సుబానీ, కార్పొరేటర్ సాదిక్, ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, ముస్లిం మైనార్టీ నేతలు

ప్యాసింజర్ రైళ్లు రద్దు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : దక్షిణ మధ్య రైల్వే పరిధి తుని-రాజమహేంద్రవరం సెక్షన్‌లో ఆటో సిగ్నలింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనుల నేపథ్యంలో ఈనెల 20న కాకినాడ- విశాఖ (17267/68), రాజమహేంద్రవరం- విశాఖ (67285/86) రైళ్లను రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

[illegible]

భాగమైన అవిభాజ్యపు, అవిభాజ్యతవు వాటా 43.656 చ॥గజాలు లేక 36.50 చ॥మీ॥లు స్థలము అందలి "A... ARCADE" పస్తు ఫ్లోరులో ఫ్లాట్ నెం. 201, ప్లింత్ ఏరియా 1125 చ॥అడుగులు గల ఫ్లాట్ మరియు స్టిల్ట్ ఫ్లోరులో ... పార్కింగు 60 చ॥అడుగుల సహితమైన ఆస్తికి హద్దులు :- మొత్తము స్థలానికి హద్దులు : తూర్పు : ప్లాటు నెం. 4, పడమర ... నెం.1, దక్షిణం: 40 అడుగుల రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.22 & 23 పార్టు. ఫ్లాట్ నెం.201 హద్దులు: తూర్పు : ... స్పేస్, దక్షిణం: ఓపెన్‌టు స్పై 40 అడుగుల రోడ్డు వైపు, పడమర: కామన్ కారిడార్, స్టెయిర్ కేస్ & లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ ...

కె. శంకర్, అడ్వకేట్, డి.నెం.49-38-13, N.G.G.O's కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం. ఫోన్ : 98489 55228

'బాటిల్' బయటకెళ్తోంది...

న్యూస్‌టుడే, సింధియా, గాజువాక

➡ తరచూ పట్టుబడుతున్న 'రక్షణ మద్యం'
➡ బహిరంగ మార్కెట్లోకి వస్తున్న వైనం

'రక్షణ మద్యం ఇచ్చే కిక్కే వేరప్పా'... అంటారు మందుబాబులు. అందుకే బయట ఎంత మద్యం దొరికినా రక్షణ మద్యం కోసం అర్రులు చాస్తుంటారు. ధర కూడా బయటి మార్కెట్‌తో పోలిస్తే చాలా తక్కువగా ఉండటం కూడా వీరి ఆశకు మరో కారణం. అలాగని మందుబాబులందరూ రక్షణ ఉద్యోగులు కాదు. మరి వీరి చేతుల్లోకి 'రక్షణ' బాటిళ్లు ఎలా వస్తున్నాయనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. [illegible] ఎక్సైజ్ పోలీసులు డిఫెన్స్ మద్యం స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ వివరాలు తెలుసుకుందాం.

సైన్యంలో సామాజిక బాధ్యత పెంపొందించడానికి... సైనికులు మానసిక ఒత్తిడిని జయించడానికి... భౌగోళిక వాతావరణ పరిస్థితులను తట్టుకోవడం వంటి పలు లక్ష్యాలతో సైన్యంలో పనిచేసే సిపాయి మొదలు ఉన్నతాధికారుల వరకు రాయితీతో కూడిన మద్యం నిర్దేశిత మొత్తంలో అందిస్తారు. విశ్రాంత సైనిక ఉద్యోగులకు కూడా ఈ మద్యం అందుతుంది. క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్(సీఎస్‌డీ) ద్వారా దీన్ని కేటాయిస్తున్నారు. సబ్సిడీతో లభించే ఈ మద్యం మార్కెట్ ధరల కన్నా తక్కువ. రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ లేనందున దీన్ని చౌకగా పొందుతుంటారు.

పట్టుబడ్డ డిఫెన్స్ మద్యంతో ఎక్సైజ్ పోలీసులు

ఎవరెవరికి ఎంతంటే... (నెలకు బాటిళ్లు)

రక్షణ ఉద్యోగుల కేటగిరీ..	సర్వీసులో ఉన్నవారికి	మాజీ సైనికులకు
సెయిలర్, సిపాయి, ఎయిర్‌మెన్	4	6
జేసీవో స్థాయికి సమానంగా	6	8
అధికారి స్థాయిలో..	10	12
కమోడోర్, కమాండర్ స్థాయిలో	12	12
వైస్/రియర్ అడ్మిరల్స్ స్థాయిలో	కావాల్సినన్ని	కావాల్సినన్ని

బయటకు ఎందుకు వస్తుందంటే..: రక్షణ/విశ్రాంత సిబ్బంది ఏదైనా వస్తువులు కొన్నప్పుడు డబ్బుల బదులు మద్యం ఇస్తుంటారు. ఇది తెలిసిన వారికే ఉదారంగాను.. రోజూ ఇంట్లో పాలు పోయించుకునే.. పాలకు డబ్బులు బదులు.. మద్యం బాటిళ్లు ఇస్తారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ఈ తరహా మార్పిడి ఎక్కువ. రెండో విధానంలో.. ఎవరైనా దీన్ని అమ్ముకుంటారని అనుమానం ఉండో మందుబాబులు, బెల్టుషాపుల యజమానులు వారిని సంప్రదిస్తారు. ఒకసారి అమ్మితే ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సమాచారం బయటకు వస్తున్నపుడు ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి పట్టుకుంటున్నారు.

గాజువాక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇలా...

జనవరి నుంచి అక్టోబరు వరకు నమోదైన కేసులు : 18
గుర్తించిన నిందితులు : 22
స్వాధీనం చేసుకున్న మద్యం : 338 లీటర్లు
బీర్లు : 12 లీటర్లు

ఆ మద్యమే ఎందుకంటే..

★ త్రివిధ దళాల సైనికులకు మద్యం నేరుగా తయారీ కంపెనీల నుంచే డిఫెన్స్ క్యాంటీన్లకు చేరుతుందనే నమ్మకం. ★ బయటి మద్యం కల్తీకి ఆస్కారం ఉంటుందనే భావన ★ డిఫెన్స్ క్యాంటీనులో లిక్కర్ ధరకు బయటి దుకాణాల్లో రెండు నుంచి మూడున్నర రెట్లు వరకు తేడా ఉండటం

ధరల్లో తేడా ఇలా..		క్యాంటీన్ ధర రూ.లలో	బయటి మార్కెట్ ధర రూ.లలో	వ్యత్యాసం రూ.లలో
రకం	పరిమాణం			
బీర్	500 ఎం.ఎల్.	58-71	180-190	122-119
విస్కీ	750 ఎం.ఎల్.	1000-1450	2500-2630	1500-1180

బీచ్‌ల్లో పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యం

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బీచ్ అందాలు వీక్షించేందుకు వచ్చే పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు రేంజ్ డీఐజీ, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఇన్‌ఛార్జి గోపీనాథ్‌జెట్టి అన్నారు. కోస్టల్ సెక్యూరిటీ పోలీసు అధికారులతో కలిసి మంగళవారం ఆయన రుషికొండ బీచ్‌ను సందర్శించారు. సముద్ర స్నానాలకు దిగే పర్యాటకులను నిరంతరం అప్రమత్తం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారంగా త్వరలో 'పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం' ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోని 21 మెరైన్ పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని బీచ్‌ల్లో దశల వారీగా దీన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఇందు కోసం మైక్రోఫోన్ల సాయంతో పర్యాటకులకు హెచ్చరిక సందేశాలు, భద్రత సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు. తద్వారా పర్యాటకులు సముద్రంలో దిగినపుడు లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా, ప్రమాదకరంగా ఈత కొట్టకుండా చూసి ప్రాణ నష్టాన్ని అరికడతామన్నారు. ప్రజలు సైతం పోలీసు అధికారుల సూచనలు తప్పక పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. రుషికొండ మెరైన్ పోలీసు స్టేషన్ సీఐ వి.శ్రీనివాసరావు, ఎస్సైలు జి.మురళీకృష్ణ, పి.మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ బీచ్‌లో రేంజ్ డీఐజీ గోపీనాథ్‌జెట్టి తదితరులు

బిర్సా ముండా యువతకు స్ఫూర్తి ప్రదాత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించడం గొప్ప విషయమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. 22ఏళ్ల వయసులోనే బ్రిటీషువారితో యుద్ధం చేశారన్నారు. ఆయన పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో మంగళవారం సాయంత్రం జాతీయ గౌరవ దివస్ పేరుతో బిర్సాముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సంతను సందర్శించి గిరిజన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం గిరిజన బాలికలు, మహిళలు ధింసా, కోలాటం, కొమ్ము నృత్యాలతో అలరించారు. ప్రభుత్వ ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాణిమంద, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల వేషధారణలో మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా, ఎమ్మెల్యే వెలగపూడి

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో విశాఖ జిల్లాకు చెందిన జి.కృష్ణమోహన్ దొర ప్రతిభ చూపారు. పోటీలు ఈనెల 9న శ్రీకాకుళం జిల్లాలో ముగిశాయి. 600 మీటర్లు, 400 మీటర్ల పరుగులో రెండు స్వర్ణ పతకాలు సాధించిన కృష్ణమోహన్ వచ్చే నెల 4 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. అతడిని కోచ్ కె.బ్రహ్మాజీ అభినందించారు.

కృష్ణమోహన్‌దొరతో కోచ్ బ్రహ్మాజీ

సింహగిరి మెట్లమార్గంలో జారి పడిన బాలిక

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి మెట్ల మార్గంలో మంగళవారం ఓ బాలిక జారి పడింది. స్థానికులు తెలిపిన వివరాలిలా.. నాయుడుతోటకు చెందిన ఓ కుటుంబం అప్పన్న స్వామికి మొక్కుకుని మెట్లమార్గంలో సింహగిరికి బయలుదేరింది. ఆ సమయంలో నాచు పట్టిన మెట్లపై బాలిక జారి పడిపోవడంతో తలకు గాయమైంది. కుటుంబ సభ్యులు సింహగిరిపై అంబులెన్సు వద్దకు తీసుకెళ్లగా అక్కడ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వేచి చూడాల్సి వచ్చింది. తర్వాత డ్రైవర్ ప్రథమ చికిత్స చేశాక బాలికను ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఉక్కు అధికారి సస్పెన్షన్

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలోని బ్లాస్ట్ ఫర్నేస్ విభాగంలో జనరల్ మేనేజర్(ఆపరేషన్స్)గా పనిచేస్తున్న ఉద్దం నాగ్‌ను సస్పెన్షన్ చేస్తూ మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీఅయ్యాయి. వెంటనే ఆయన స్థానంలో జీఎంగా ఎస్.వి.వెంకటేశ్వర్లు(మెకానికల్)కు బాధ్యతలు అప్పగించారు. బ్లాస్ట్ ఫర్నేస్‌లో ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీ తాను నిర్ణయించిన లక్ష్యాన్ని నాగ్ చేరుకోలేదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ఉద్యోగవర్గాలు ఆరోపిస్తున్నాయి. బ్లాస్ట్ ఫర్నేస్‌లో అపార అనుభవం ఉన్న వ్యక్తిని లక్ష్యాల పేరుతో సస్పెండ్ చేయటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. విశాఖ ఉక్కులో జరుగుతున్న పరిణామాలపై ఉక్కు మంత్రిత్వశాఖ తక్షణం స్పందించి పరిస్థితి చక్కదిద్దాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ డిమాండ్ చేశారు.

అప్పన్న సన్నిధిలో ఐఆర్ఎస్ అధికారి

సింహాచలం, న్యూస్‌టుడే: ఆదాయపు పన్నుల శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మంగళవారం సతీసమేతంగా సింహాద్రినాథుడిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద ఆదాయపు పన్నుల శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ దంపతులు

ఉత్సాహంగా అఖిల భారత టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఎంవీపీకాలనీ స్పోర్ట్స్ ఎరీనాలో ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండోరోజు మంగళవారం పురుషులు, మహిళల విభాగంలో పోటీలు జరిగాయి. పురుషుల విభాగంలో మొదటి సెమీఫైనల్‌లో తమిళనాడు జట్టు పశ్చిమబెంగాల్‌పై (3-2)తేడాతో గెలిచింది. రెండో సెమీఫైనల్‌లో తెలంగాణ జట్టు అసోం జట్టుపై (3-1)తేడాతో విజయం సాధించింది. మహిళల విభాగంలో మొదటి సెమీఫైనల్‌లో పశ్చిమబెంగాల్ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టును(3-0) తేడాతో ఓడించింది. రెండో సెమీఫైనల్‌లో గుజరాత్ జట్టు తమిళనాడు జట్టుపై (3-1)తేడాతో విజయం సాధించిందని విశాఖపట్నం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ ఎన్.వి.ఎస్.ఎన్.రాజు తెలిపారు.

పురుషుల విభాగంలో తలపడుతున్న క్రీడాకారులు

17 నుంచి కుష్ఠువ్యాధి గుర్తింపు

సీతంపేట, న్యూస్‌టుడే : జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుంచి 30 వరకు జిల్లాలో కుష్ఠువ్యాధి గుర్తింపు కార్యక్రమం చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు కుష్ఠు నిర్ధారణపై శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా 920 బృందాలు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ పద్మజ, ప్రసాదరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ జగదీశ్వరరావు

అటవీశాఖకు రూ.2.59 కోట్ల విరాళం

గ్రామీణభీమిలి, ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ వద్దనున్న రాడిసన్ బ్లూ యాజమాన్యం అటవీశాఖకు రూ.2,59,15,269 విరాళంగా సమకూర్చింది. ఈ మేరకు సంస్థ మేనేజింగ్ పార్టనర్ ఉమేశ్, తదితరులు మంగళవారం అటవీశాఖ డిప్యూటీ కన్జర్వేటర్ మంగమ్మకు చెక్కును అందజేశారు. అటవీ శాఖ చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధిత మొత్తాన్ని వినియోగించాలని వారు కోరారు.

అటవీశాఖ అధికారిణి మంగమ్మకు చెక్కు అందిస్తున్న రాడిసన్ బ్లూ మేనేజింగ్ పార్టనర్ ఉమేశ్, తదితరులు

దక్షిణ ఆసియా ఎల్‌పీజీ సంస్థ చేయూత

ఏజ్ కేర్ ఫౌండేషన్‌కు రూ.2కోట్ల సీఎస్ఆర్ నిధులు

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం ఐఐఎం రోడ్డులో నిర్మించిన ఏజ్ కేర్ ఫౌండేషన్(ఏసీఎఫ్) భవనంలో దక్షిణ ఆసియా ఎల్‌పీజీ సంస్థ అందించిన రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పూర్తయిన రెండో అంతస్థును ఆ సంస్థ సీఈవో రిచాషిండే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవగా భావించి ఏసీఎఫ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఏసీఎఫ్ ఛైర్మన్ డాక్టర్ జి.సాంబశివరావు మాట్లాడుతూ దక్షిణ ఆసియా ఎల్‌పీజీ సంస్థ అందించిన నిధులతో రోగుల చికిత్స కోసం 18 ప్రత్యేక గదులు నిర్మించి ఫర్నిచర్ సమకూర్చామని, ఒక మినీ బస్సు కొనుగోలు చేసినట్లు చెప్పారు. 2012లో స్థాపించిన స్నేహసంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వృద్ధులను, దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి సేవలందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ ట్రస్టీ డాక్టర్ ఎన్.ఎస్.రాజు, సభ్యులు కె.కుమార్ రాజా, నరేష్‌కుమార్, డీఎస్.వర్మ, ఎం.శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ ఆసియా ఎల్‌పీజీ సంస్థ సీఈవో రిచా షిండే, ఏసీఎఫ్ ప్రతినిధులు

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు అన్ని ప్రభుత్వ శాఖా గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు తెలిపారు. మంగళవారం సూర్యబాగ్ సమీప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. Contact Ph: 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

Give your home a fresh new look complete Home Renovation, Painting & Interior work quality, Timely & Budget. ✆ 9885824528.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ. ✆ 93969 99669.

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

HEALTH & CARE

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనున్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే

ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే
ప్రతీ ఆదివారం శెలవు

REAL ESTATE

GENERAL

విశాఖలో ఫ్లాట్స్/ప్లాట్ కొనాలన్నా లేదా అమ్మాలన్నామరియు ఓపెన్ ప్లాట్స్, కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నా, సంప్ర॥ AP RERA ఏజెంట్. Contact: 9948477979.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

PLOT FOR SALE

ANANDAPURAM

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఉడా ప్లాట్స్ అన్ని డెవలప్మెంట్స్‌తో బ్యాంక్ లోన్ సదుపాయంతో తక్కువ ధరకే అమ్మకం స్పాట్ రి. & భోగాపురం దగ్గర ప్లాంటేషన్‌తో కేవలం 6 లక్షలకే ప్లాట్ 9398216663.

BHOGAPURAM

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ ఐనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటితో సేల్ Contact Phone: 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. Contact: 8686997700.

MADHURAWADA

2250 Sq.Y Plot 65 Ft Road @ Near to Narayana IAS Academy, IT Hub Junction, Madhurawada. Contact Cell: 6303650549.

600/1200 Sq.Y. 33 Ft. Rd. Prime Resi. Bit @ Madhura wada Midhilapuri Clny, VSP 50 Mtrs. Near to 100 Ft Road. ✆ 7731819589.

GENERAL

363.77 గజాలు, 2వ బిట్ జరుగుతున్న 80/100 Ft రోడ్ ఇళ్ల స్థలం అమ్మబడును @ మునగపాక, అనకాపల్లి జిల్లా. Contact Phone: 9666796999.

TO LET

COMMERCIAL

GENERAL

VZM Town, Siddartha Nagar, (Opp) CTO (GST), Near RTC complex Road Suitable Banks & Offices 5600sft Total ✆ 9701129889.

JOBS

JOB OPPORTUNITY
A Fast Growing Org. No.1 Position in AP Shortly Open New Branches at Vizag.
★ CHIEF MANAGERS: 5 Nos. - M/F
Qlf: Working, Retd., State, Central and Private / Public Ltd., Companies
Yearly Package : 10 Lakhs (As per Company Norms)
This Packages decided at the time of Interview on 12-11-2025
Con: B. CHANDRA SEKHAR-GM Doctors Colony, VSP
Ph: 8309310521 9246674326

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైఫ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. ✆ 9462555999.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ: 18-35. Contact Ph: 77309 58410.

శ్రీతిరుమల ఆటో ఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15K+ పెట్రోల్ అలవెన్స్. వర్క్ లొకేషన్: పాయకరావుపేట. Contact Ph: 9100960677.

వాంటెడ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ 10 M/F DTP/Tally ఫ్యాకల్టీ-1 M/F ఎగ్జిక్యూటివ్స్ (F) 5 cmsvizag.com@gmail.com Contact Ph: 8465870102.

టోల్‌గేట్‌వద్ద పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, స్టాఫ్ ఇన్‌ఛార్జ్, ఫైర్&సేఫ్టీ, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. Qlf: 10th-డిగ్రీ, ITI, B.టెక్. జీతం: 18K to 25K. Contact Ph: 9121044796, 9573635594.

కౌంటర్ సేల్స్‌మెన్స్ Q: ఇంటర్ /డిగ్రీ, వ॥ 30 సం॥లోపు భువనేశ్వరీ పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, మర్రిపాలెం, వైజాగ్. Contact Ph: 9703009555.

కళాసీలు కావలెను. భువనేశ్వరీ పెయింట్స్ & హార్డ్‌వేర్, మర్రిపాలెం, పెందుర్తి, వైజాగ్. Contact Phone: 8886571718.

స్టార్ హోటల్ (బీచ్)లో పనిచేయుటకు రూమ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ కావలెను. జీతం: 12,500+PF - ESI / 10hrs/26డేస్ / ఫుడ్, యూనిఫామ్ ఫ్రీ. Contact: 8500248956.

FACULTY/ TEACHERS

Required Content Writer and Fluent English Speaker for the reputed Junior Colleges. Contact Phone: 8978271399.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- శబరిమల మరియు అరుణాచలానికి ప్రత్యేక రైలు, 10.12.25న ప్రారంభం. ₹ 8,500- 2SL, 3AC, 2AC, 1AC కలవు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్. 93550 21516, www.tourtimes.in

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర

స్క్రీన్-2
ది గర్ల్‌ఫ్రెండ్

శునకాల దాడిలో నలుగురికి గాయాలు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం గండివారి వీధిలో మంగళవారం శునకాలు రెచ్చిపోయాయి. రోడ్డులో నడిచి వెళ్తున్న నలుగురిపై దాడి చేశాయి. గాయాలపాలైన దుర్గ (45), గంగేంద్ర(12), మోక్ష (7), దీపిక (6)లను స్థానికులు పీహెచ్‌సీకి చికిత్స నిమిత్తం తరలించారు. వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేడు వేపగుంటలో ఎమ్మెల్యే పర్యటన

వేపగుంట, న్యూస్‌టుడే : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం వేపగుంటలో పర్యటిస్తారని 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు కార్యాలయ వర్గం మంగళవారం తెలిపింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ (పీఎంఏవై) బీఎల్‌సీ 2.0 కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10.30 గంటలకు వేపగుంట ముత్యమాంబకాలనీలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు హాజరుకావాలని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం పంచాయతీ పరిధి కళాకారుల కాలనీలో చెత్త పేరుకుపోయింది. – **రమేశ్.** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

?: పెదగొల్లలపాలెం పంచాయతీ కార్యాలయం వెనుక గెడ్డలో వ్యర్థాలు పడేస్తున్నారు. – **కె.శ్రీను.** ✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. –**వై.రాజేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ ఇన్‌ఛార్జి, సబ్బవరం**

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వ వార్డు శేషాద్రినగర్‌లోని పలు రోడ్లు నిర్మాణానికి నోచుకోవడం లేదు. మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నాం. – **మహేశ్.** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం, ఈఈ**

అద్దంలాంటి దారులు.. అధ్వానంగా తవ్వేస్తున్నారు..

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన నూతన రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. ప్రణాళిక, ముందుచూపు లేని యంత్రాంగం పనితీరుతో డబ్బు వృథా అవుతోంది. దీంతో ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. జీవీఎంసీ జోన్-8 పరిధిలోని పలు కాలనీల్లో కొత్తగా నిర్మించిన రహదారులను భూగర్భ మురుగు నీటి వ్యవస్థ పనులకు తవ్వేస్తున్నారు.

ధ్వంసమైన పెందుర్తి జనచైతన్య లేఅవుట్ - చినముషిడివాడ రోడ్డు కూడలి

ఎప్పటికి పూర్తవునో..?

జోన్-8 పరిధిలోని పలు వార్డుల్లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ పనులు 2018లో ప్రారంభమయ్యాయి. ఏడేళ్లు పూర్తవుతున్నా ఇంకా పలు ప్రాంతాల్లో పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూగర్భ పైపుల ఏర్పాటుకు బాగున్న రోడ్లను తవ్వేశారు. గొట్టాలు అమర్చిన తర్వాత మట్టితో పూడ్చి కొన్నాళ్లు వదిలేశారు. అనంతరం కాంక్రీటుతో గోతులు పూడ్చారు. ఆయా పనులు సక్రమంగా జరగకపోవడంతో పలుచోట్ల కాంక్రీటు కుంగిపోయి ఇప్పటికీ రోడ్లు గోతులుగానే ఉన్నాయి.

కొన్ని చోట్ల తారు రోడ్లను సైతం కాంక్రీటుతో మరమ్మతులు చేశారు. పైపులు అమర్చే పనులు ఎట్టకేలకు పూర్తయితే మరో కొత్త సమస్య వచ్చిపడింది. భవనాలకు యూజీడీ కనెక్షన్లు ఇచ్చేందుకు మరోసారి తవ్వకాలు జరుపుతున్నారు. 95, 96, 97 వార్డుల పరిధిలో ఎక్కడ చూసినా ఇవే పనులు కనిపిస్తున్నాయి.

యూజీడీ కనెక్షన్లకు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు కాలనీల్లో రహదారుల నిర్మాణ పనులు చేపట్టింది. అయితే తాజాగా యూజీడీ కనెక్షన్ల కోసం రెండేళ్ల క్రితం నిర్మించిన అద్దంలాంటి దారులను తవ్వేస్తున్నారు. దీంతో పరిస్థితి మొదటికొచ్చేసిందని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. గోతుల దారుల సమస్య పరిష్కారానికి కొత్త నిర్మాణాలు చేస్తే మళ్లీ వాటిని తవ్వేసి ధ్వంసం చేస్తున్నారని వాపోతున్నారు. కొన్ని చోట్ల యూజీడీ మ్యాన్‌హోళ్లు కుంగిపోయి మురుగు బయటకు వస్తోంది. అలాంటప్పుడు కూడా మరమ్మతులు చేపట్టేందుకు రోడ్లు తవ్వేస్తున్నారు. తవ్వకాలు చేసిన తర్వాత వాటిని శాస్త్రీయ పద్ధతిలో ప్రమాణాలు పాటించి మరమ్మతు చేయడం లేదు.

ముందే మేల్కొంటే ప్రయోజనం

ఏళ్లుగా జరుగుతున్న యూజీడీ పనుల నేపథ్యంలో రహదారి నిర్మాణానికి ముందే కనెక్షన్లు మంజూరు, ఇతర తవ్వకాలు పనులు చేపడితే మేలని పలువురు అభిప్రాయపడుతున్నారు. శాఖల మధ్య సమన్వయం లోపించడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకపై జరగబోయే పనులను ప్రణాళికతో చేపట్టి ప్రజాధనం వృథాగా పోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

ఉపాధి కల్పనే లక్ష్యం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: ఉపాధి కల్పన లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఏపీఐఐసీ ఫేజ్-2 పరిశ్రమలు-ఉపాధి కల్పనలో భాగంగా ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరవాడలో పరిశ్రమలు స్థాపించడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్నారు. దీంతో చిన్న వ్యాపారులకు ఊతం లభిస్తుందని అన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. పారిశ్రామిక వాతావరణం సృష్టించి నిరుద్యోగ సమస్య తీర్చడమే ప్రభుత్వం ఎజెండా అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ సూర్యనారాయణ, పరవాడ మండల స్పెషల్ ఆఫీసర్ సరోజిని, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్లిరామునాయుడు, తానాం సర్పంచి కన్నూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుష్కర వార్షికోత్సవం

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం మారుతి జంక్షన్‌లో కొలువైన అభయాంజనేయ స్వామి 12వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆయనను ఆశీర్వదించి గోత్ర నామాలతో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా హనుమత్ పంచక శాంతి కల్యాణం, మహా కుంభాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పంచకర్ల ప్రసాదరావు, స్థానిక, 84, 85వ వార్డుల కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసరావు, మాదంశెట్టి చిన్నతల్లి, ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

భారీ వృక్షం తొలగింపు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయం వెనుక నేలకొరిగిన భారీ వేపచెట్టును జీవీఎంసీ సిబ్బంది తరలించారు. చెట్టుపడిపోయి స్థానికులకు అసౌకర్యంగా మారడంతో ఈనెల 10న 'నేలకొరిగిన భారీ వృక్షం' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి జోనల్ ఇన్‌ఛార్జి జడ్సీ శంకర్రావు స్పందించి చెట్టు తొలగించాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సిబ్బంది చెట్టును తొలగించారు.

★ మొంథా తుపాను కారణంగా రవినగర్‌లో నేలకొరిగిన చెట్లను రహదారుల పక్కనే వదిలేయడంతో ఈనెల 8న 'ఎక్కడి చెట్ల కొమ్మలు అక్కడే' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఎంహెచ్‌ఓ అప్పలనాయుడు స్పందించి సిబ్బందితో వాటిని మంగళవారం తొలగించారు. రెండు ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గాలిలో దీపం.. తప్పదు ప్రమాదం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరానికి సమీపంలో విద్యుత్తు స్తంభానికి ఉన్న విద్యుత్తు దీపం గాలిలో వేలాడుతోంది. దీనిని సరిగ్గా బిగించకపోవడంతో అవి ఊడిపోయి ప్రస్తుతం విద్యుత్తు వైర్లపై ఆధారపడి ఉంది. ఏమాత్రం పెద్దగా గాలి వీచినా పడిపోయే ప్రమాదం ఉంది. ఈ మార్గంలో నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మురుగు కూపంగా రహదారి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తి నగర్ పోర్టు కాలనీలోని మూడవ లేఅవుట్ రహదారిపై మురుగు తిష్ట వేసింది. పది రోజులుగా ఈ ప్రాంతంలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థకు సంబంధించిన మ్యాన్‌హోల్ నుంచి మురుగు బయటకు ప్రవహిస్తుందని కాలనీవాసులు తెలిపారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జీవీఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా మాకు సంబంధం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై పెద్దఎత్తున నిలిచిపోయిన మురుగు అపరిశుభ్రంగా మారింది. తీవ్రమైన దుర్వాసనతో నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

గుంతలు పూడ్చండి సారూ..!

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మీదుగా వెళ్తున్న పినగాడి- కోటపాడు రహదారి దారుణంగా ఉంది. అడుగడుగునా గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు సమస్య తీవ్రత ఇంకా పెరిగింది. గుంతల్లో నీరు నిలిచిపోయి రహదారి చెరువును తలపిస్తుంది. దీంతో ద్విచక్రవాహనాలు అందులో కూరుకుపోయి ముందుకు కదలడం లేదు. దేవరాపల్లి, కె.కోటపాడు, మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారి మీదుగానే నగరానికి ప్రయాణం సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో చోరీ

పరిశీలిస్తున్న సీఐ మల్లికార్జునరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి పెదముషిడివాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాల మేరకు.. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి 1200 గ్రాముల వెండి ఆభరణాలు, హుండీలోని రూ.3వేల నగదును దొంగిలించారు. ఈ మేరకు మంగళవారం స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పిల్లలు రోజూ పోషకాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని డాక్టర్ చక్రవర్తి పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో చినముషిడివాడ లక్ష్మీనగర్‌లోని ఎస్‌బీఐ ఇండియన్ స్కూల్ పాఠశాలలో పోషకాహారంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నిపుణులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని చైతన్య, ఐటీసీ సంస్థ ప్రతినిధి సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న ఐటీసీ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: లారస్ ల్యాబ్ యూనిట్ -3లోని ఉద్యోగులకు పోలీసులు మంగళవారం సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ.. డిజిటల్ అరెస్టు, తప్పుడు పెట్టుబడి యాప్‌లు, వర్క్‌ఫ్రం హోం ఆఫర్స్ ద్వారా జరిగే మోసాలను వివరించారు. నేరస్థులు తప్పుడు లింకులు పంపించి బ్యాంకు అకౌంటులో డబ్బులు దోచుకునే విధానాన్ని తెలిపారు. ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబరుకు ఫోన్ చేసి తెలపాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ మహిళా ఎస్సై విజయకుమారి, పోలీసు సిబ్బంది లారస్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, పి. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. విష్వక్సేన పూజ, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల నిత్య కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

12 నుంచి వాహనాల మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో 12 నుంచి 16 వరకు పలు ప్రాంతాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని సీపీ శంఖబ్రతబాగ్చీ మంగళవారం తెలిపారు. మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనదారులకు ప్రవేశం ఉండదని, విశాఖ కంటి ఆసుపత్రి నుంచి సిరిపురం వరకు ఉన్న రహదారిలో వాహన రాకపోకలు ఉండవన్నారు. నగరంలోని ముఖ్య హోటల్స్ పరిసరాల్లో సందర్భానుసారంగా ట్రాఫిక్‌ను నిలిపేస్తామన్నారు. 14 నుంచి 15 వరకు శ్రీకాకుళం, విజయనగరం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా, అలాగే అనకాపల్లి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి మీదుగా ప్రయాణించాలన్నారు.

ఉగ్రదాడి నేపథ్యంలో పోలీసుల అప్రమత్తత

పెందుర్తి, న్యూస్‌టుడే: దిల్లీలో ఉగ్రదాడి నేపథ్యంలో పెందుర్తి పోలీసులు అప్రమత్తమయ్యారు. సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ప్రధాన రహదారుల్లో వాహనాల తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరించే వారిపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పరిచయం లేని వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వడం, ఆశ్రయం కల్పించడం చేయవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 112 నంబర్ ద్వారా పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

పనులు ప్రారంభిస్తున్న సర్పంచి అమ్మలు

పరవాడ (సబ్బవరం), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని గొర్లెవానిపాలెం సర్పంచి గొర్లి అమ్మలు అన్నారు. పంచాయతీ నిధులు రూ. 5 లక్షలతో పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో రోడ్డు నిర్మాణానికి మంగళవారం పనులు ప్రారంభించారు. మిగిలిన పంచాయతీ నిధులతో గ్రామంలోని విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తరుణశ్రీ, ఉప సర్పంచి రామారావు, గొర్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని చీమలాపల్లి గ్రామపెద్దలు పిలుపునిచ్చారు. గోపాలపట్నం ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరాల నిర్వహణలో భాగంగా మంగళవారం కాలనీలోని పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రోగ్రాం అధికారి గణపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎర్రయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న స్థానికులు, విద్యార్థులు

విద్యార్థులకు అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ, అధ్యాపకులు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులు ఎన్.ఆనంద్‌బాబు, టి.పయానిలు భువనేశ్వర్‌కు చెందిన ఎస్పీ లీక్ టెస్టింగ్, ఆటోమేషన్ ఎలక్ట్రికల్ కోర్ కంపెనీలో ఉద్యోగ అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ, అధ్యాపకులు సత్కరించి అభినందించారు.

ఫార్మా ఉద్యోగి ఆత్మహత్య

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. ఆ వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం దూసి గ్రామానికి చెందిన చందక శ్రీనివాస్ (33)కు ఏడాది కిందట వివాహం జరిగింది. చిప్పాడ ప్రాంతంలోని ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ తగరపువలసలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా కొద్ది నెలల కిందట భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పట్నుంచి శ్రీనివాస్ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందాడు. ఈక్రమంలో చిట్టివలస రామాలయం మలుపు వద్ద సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తన సమీప బంధువుకు ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబీకులు హుటాహుటిన చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను సమీప ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం వేకువజామున మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నరవ కాలనీలు.. అపరిశుభ్రతకు ఆనవాళ్లు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవలోని పలు కాలనీలు అపారిశుద్ధ్యంగా ఉంటున్నాయి. ఈ ప్రాంతంలోని కాలనీలు నగరానికి దూరంగా ఉన్న గాజువాక జీవీఎంసీ జోనల్ కార్యాలయం పరిధిలో ఉన్నాయి. దీంతో అధికారులు పట్టించుకోవడం లేదు. గండిపేట, దుర్గానగర్, ఎల్‌జీనగర్, శివాలయం, పైడిమాంబ కాలనీలు ఒక్కరోజు కూడా పారిశుద్ధ్యానికి నోచుకోవడం లేదని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రధాన రహదారులను, కాలువలను మాత్రమే శుభ్రం చేసి కాలనీలను కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

ఇదీ పరిస్థితి..

ప్రధాన వైద్యాధికారి, శానిటరీ సూపర్‌వైజర్లు ఆయా కాలనీలను సందర్శించిన సందర్భాలు ఎక్కడా కనిపించడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు మాత్రమే కాలనీలకు వస్తున్నారు. తరువాత మరి రావడం లేదు. శివారు ప్రాంతాలు కావడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడా ప్రణాళిక ప్రకారం శుభ్రత చర్యలు చేపట్టడం లేదని. నచ్చిన చోట ఏదో తూతూమంత్రంగా పనులు చేయించి వెళ్లిపోతున్నారని స్థానికులు తెలిపారు.

నరవ గండిపేట కాలనీలో కాలువ దుస్థితి

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

కాలనీల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

–మొల్లి ముత్యాల నాయుడు, 88 వార్డు కార్పొరేటర్

ప్రథమ వర్ధంతి

మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి,
మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం స్వర్గస్తులై
నేటికి సంవత్సరం పూర్తయిననూ మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో....

కీ॥శే॥ శ్రీమతి సుఖవాసి రాజేశ్వరి గారు
జననం : 10-10-1944 మరణం : 24-11-2024
Wo కీ॥శే॥ సుఖవాసి సత్యనారాయణ
(చిట్టిబాబు) గారు

కుమారులు - కోడళ్ళు
సుఖవాసి గోపాల్ (లేటు) - విజయలక్ష్మి
సుఖవాసి కిరణ్‌కుమార్ - లావణ్య
సుఖవాసి లీలాకుమార్ (లేటు) - రోజారమణి
సుఖవాసి సతీష్‌కుమార్ - రమాదేవి
కీ॥శే॥ సుఖవాసి వెంకటరమణ గారు, కుటుంబసభ్యులు
కీ॥శే॥ సుఖవాసి నారాయణరావు గారు, కుటుంబసభ్యులు

మనుమలు
సుఖవాసి రవిసత్య - రాజ్యలక్ష్మి
సుఖవాసి పవన్‌సాయి దినేష్
సుఖవాసి చైతన్యగోపాల్

ముని మనుమరాలు, ముని మనుమలు:
సుఖవాసి అధ్యశ్రీ, సుఖవాసి తన్విక రాజ్, చౌదరి లౌక్య,
రాంపిళ్ళ జీయాన్ష్, రాంపిళ్ళ రుద్విక్ మురారి, పోతిన ధన్విశ్రీ

మనుమరాళ్ళు: చౌదరి రాజ్ - చౌదరి నరేష్
రాంపిళ్ళ చందన - రాంపిళ్ళ స్వరూప్
పోతిన దీప - పోతిన అభిషేక్‌రాజ్
గరి సాయిరాజ్ మౌనిక - గరి సాయి రాహుల్
గరి నాగరమణి - గరి శ్రవంత్
సుఖవాసి ప్రియాంక

సంవత్సరీకం: తేది: 12-11-2025 బుధవారం ఉదయం 10.00 గం॥లకు పెందుర్తి మండలం, గుర్రమ్మపాలెం గ్రామంలో మా స్వగృహము నందు జరుగును.
విందు: మధ్యాహ్నం 12-00 గం॥లకు

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- ది గర్ల్ ఫ్రెండ్
రాములమ్మ- ది గ్రేట్ ప్రి వెడ్డింగ్ షో
తాతా- జటాధర
సప్తగిరి- మాస్ జాతర

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో తూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. వైద్యురాలు మనస్వి, ఆప్త మాలజిస్టు గణపతి పంచాయతీలోని బసవపాలెం, తూడెం, పరిసర గ్రామాల్లోని మండల, జిల్లా పరిషత్తు పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివీస్ సీఎస్ఆర్ అధికారులు సురేశ్‌కుమార్, నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

12 నుంచి వాహనాల మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో ఈనెల 12 నుంచి 16 వరకు పలు ప్రాంతాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని సీపీ శంఖబ్రతబాగ్చీ మంగళవారం తెలిపారు. మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనదారులకు ప్రవేశం ఉండదని, విశాఖ కంటి ఆసుపత్రి నుంచి సిరిపురం వరకు ఉన్న రహదారిలో వాహన రాకపోకలు ఉండవన్నారు. నగరంలోని ముఖ్య హోటల్స్ పరిసరాల్లో సందర్భానుసారంగా ట్రాఫిక్‌ను నిలిపేస్తామన్నారు. 14 నుంచి 15 వరకు శ్రీకాకుళం, విజయనగరం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా, అలాగే అనకాపల్లి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి మీదుగా ప్రయాణించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: గాయత్రీనగర్ (పీఎంపాలెం) రోడ్డు నంబరు 9లో పందుల బెడద తీవ్రంగా ఉంది. -పీఎంపాలెం వాసులు
✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. -రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: విజయనగర్ టీచర్ లేఅవుట్ (మధురవాడ)లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. -లేఅవుట్ వాసులు ✓: కాలువల్లో పూడికలు తొలగిస్తాం. -సాయికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: పీఎంపాలెం ఆఖరి బస్‌స్టాప్ నుంచి బాబా కళాశాలకు వెళ్లే దారిలో విద్యుత్ దీపాలు వెలగడం లేదు. -జగదీశ్వరరావు, పీఎంపాలెం ✓: విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపడతాం. -గాయత్రి, విద్యుత్ ఏఈ

?: గణేష్‌నగర్(ఎండాడ) నుంచి దసపల్లా లేఅవుట్ దారిలో పలుచోట్ల మంచినీటి పైప్‌లైన్ మరమ్మతుల కోసం గోతులు తవ్వి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. -వర్మ, దసపల్లా లేఅవుట్ ✓: తవ్విన గోతులు పూడ్చేందుకు చర్యలు చేపడతాం. -శ్రీనివాస్, ఏఈ.

?: రామాలయం వీధి (పీఎంపాలెం)లోని ఎంఐజీ గృహ సముదాయంలో రోడ్డు గుంతలు పడి అధ్వానంగా ఉన్నాయి. -పీఎంపాలెం వాసులు. ✓: త్వరలో రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. -కనకమహాలక్ష్మి, జేఈ.

?: ఎండాడ పెట్రోల్ బంక్ సమీపంలో భారీ వాహనాలు పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. -యోగి, ప్రయాణికుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -ప్రభాకర్, ఆరిలోవ ట్రాఫిక్ సీఐ.

అందని ఇళ్ల పట్టాలు.. కానరాని మౌలిక వసతులు

ఆనందపురం, న్యూస్‌టుడే

గత తెదేపా ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల కోసం ఆనందపురం బీసీ కాలనీకి ఆనుకుని ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద లేఅవుట్ వేసి వందలాది ఇళ్లు నిర్మించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఆనందపురంలోని ఎన్టీఆర్ కాలనీ దుస్థితి

▌2019 ఎన్నికలకు ముందు లేఅవుట్ వేసి లబ్ధిదారులకు స్థలాలిచ్చారు. ఇళ్లు నిర్మించాక పట్టాలు ఇచ్చే సమయానికి ఎన్నికల కోడ్ ఆటంకం కారణంగా పట్టాల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది.

▌ఈ కాలనీలో రోడ్లు మొదలు.. మంచినీరు, విద్యుత్తు తదితర కనీస వసతులు లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళ అంధకారం, పాముల బెడదతో భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

▌ఈ విషయం పంచాయతీ కార్యదర్శి రమణబాబు వద్ద ప్రస్తావించగా ఈ కాలనీ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

▌వీరి సమస్య పరిష్కరించేందుకు పలు సాంకేతిక సమస్యలు వెంటాడుతున్నాయి. జీవో30 కింద ఇక్కడి ఇళ్లు క్రమబద్ధీకరించాలంటే ఇంటిపన్ను, విద్యుత్తు మీటర్ లేదు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద సాయం చేద్దామంటే ప్రభుత్వ భూమిలో ఇళ్ల నిర్మాణాలున్నాయి. స్వర్ణ పంచాయతీలో చేర్చి సమస్య పరిష్కరిద్దామంటే ఇక్కడి ఇళ్లకు ఇంటి పన్ను వేయలేదు. ఇంటి పట్టా లేకుండా పన్ను వేయడానికి వీలు పడదు.

విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: జీవీఎంసీ నాల్గోవార్డు బీచ్‌రోడ్డు పరిధిలోని విలీన గ్రామాల్లో రూ.3.05 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కాపులుప్పాడ సమీప పాత పరదేశిపాలెంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నిధులతో కాపులుప్పాడ, కె.నగరపాలెం, చేపలుప్పాడ, నిడిగట్టు, జేవీఅగ్రహారం గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు నిర్మించనున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది జీవీఎంసీ వార్డుల్లోనూ దాదాపు రూ.200 కోట్ల జీవీఎంసీ నిధులతో పెద్ద ఎత్తున అభివద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షులు పాసి నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బోర బంగారరెడ్డి, రాధాకుమారి, నాయకులు పాసి త్రినాథ్‌కుమార్, దేవాడ బుజ్జి, మాజీ సర్పంచులు దుంప నర్సింహమూర్తి, నారు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

అరుదైన విష సర్పాలు, మూడు ముళ్ల చేపలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్‌లో మంగళవారం మత్స్యకారుల వలకు అరుదుగా కనిపించే విషపూరిత సముద్ర పాములు చిక్కాయి. సాగర జలాల్లో చాలా లోపల మనుగడ సాగించే ఈ పామును 'సీ స్నేక్'గా పిలుస్తారని, వీటి శాస్త్రీయ నామం హైడ్రోఫోస్ సైనోసిట్యాస్ అని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఆహార అన్వేషణలో భాగంగా చిన్న చేపల కోసం తీరం వైపుగా వచ్చినపుడు వలలకు లభ్యమవుతుంటాయన్నారు. ఇవి కాటు వేస్తే తక్షణమే వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ జీవుల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో మత్స్యకారులు వీటిని తిరిగి సముద్రంలోకి విడిచిపెట్టారు.

★ అదే వలలో మూడు ముళ్ల బలిరి చేపలు కూడా చిక్కాయి. ఈ చేప పైభాగంలో ఒకటి, కింది భాగంలో రెండు ముళ్లు ఉంటాయి. ఏవైనా పెద్ద జీవులు వీటిపై దాడికి యత్నం చేటప్పుడు ఆయా ముళ్లతో ప్రతిఘటించి రక్షణ పొందుతాయని, వీటిని తినడానికి ఎవరూ ఆసక్తి చూపరని పేర్కొన్నారు.

నూతన విద్యా విధానంపై ర్యాలీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ-2025)పై గీతం డీమ్డ్ వర్సిటీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గీతం ప్రో-వీసీ ఆచార్య వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ దేశంలో విద్యను మెరుగుపరచడానికి నూతన విద్యావిధానం దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా మాతృభాషలో విద్యాబోధన, విద్యలో సాంకేతికతను అనుసంధానించడం, ప్రపంచ స్థాయి ప్రమాణాల్ని నెలకొల్పడం, అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించడం వంటివి ప్రయోజనకరంగా నిలుస్తున్నాయన్నారు. ఆయా అంశాలపై ప్లకార్డుల ప్రదర్శన ద్వారా నినాదాలు చేసి గోడపత్రికను ఆవిష్కరించారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

నేడు ఉచిత క్యాన్సర్ శిబిరం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడానికి వీలుగా గీతం ఆసుపత్రి గైనకాలజీ విభాగంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నట్లు గీతం ఆపరేషన్స్ విభాగాధిపతి డాక్టర్ కార్తిక్ తెలిపారు. 21 నుంచి 65 ఏళ్ల మధ్య వయసు గల మహిళలు ప్రతి మూడేళ్లకోసారి ఈ తరహా పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యకర జీవితం గడపవచ్చునన్నారు.

ఫార్మా ఉద్యోగి ఆత్మహత్య

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. ఆ వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం దూసి గ్రామానికి చెందిన చందక శ్రీనివాస్(33)కు ఏడాది కిందట వివాహం జరిగింది. చిప్పాడ ప్రాంతంలోని ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ తగరపువలసలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా కొద్ది నెలల కిందట భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పట్నుంచి శ్రీనివాస్ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందాడు. ఈక్రమంలో చిట్టివలస రామాలయం మలుపు వద్ద సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తన సమీప బంధువుకు ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబీకులు హుటాహుటిన చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను సమీప ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం వేకువజామున మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

శ్రీనివాస్ (పాతచిత్రం)

ప్రజా సమస్యలు పరిష్కరించరూ..

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాలమహానాడు వ్యవస్థాపక కార్యదర్శి బి.గోపాలరావు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు విన్నవించారు. ఈ మేరకు మంగళవారం వినతిపత్రం అందించినట్లు ఆయన చెప్పారు. చిట్టివలస, తగరపువలస ప్రాంతాల్లో భారీ ఏసీ కల్యాణ మండపం, కొండపేటలో దళిత భవన్ నిర్మించాలని, భీమిలి-కుమ్మరిపాలెం రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరినట్లు చెప్పారు.

ముగిసిన కార్యశాల

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస అవంతి ఇంజినీరింగు కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో హైడ్రోజన్ ఎనర్జీపై మూడ్రోజుల పాటు జరిగిన కార్యశాల మంగళవారం ముగిసింది. చెన్నై ఐఐటీ ఆచార్యులు కె.శ్రీనివాసరెడ్డి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఆచార్యులు డా.పి.శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు హైడ్రోజన్ ఎనర్జీ ఎంతో కీలకమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.మురళీకృష్ణ, డైరెక్టర్ డా.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే యువతకు జనసేనలో గుర్తింపు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: పార్టీ కోసం కష్టపడే యువతకు జనసేనలో గుర్తింపు ఉంటుందని ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డా.పంచకర్ల సందీప్ అన్నారు. నాగవంశం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా భీమిలికి చెందిన అప్పికొండ అనంత్‌కుమార్ మంగళవారం సందీప్‌ను మర్యాదపూర్వకంగా కలవగా సత్కరించి అభినందించారు. తనకు డైరెక్టర్ పదవి రావడానికి కృషి చేసిన సందీప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్కరమాని దివాకర్, వాసుపల్లి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో షూటింగ్ సందడి

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: తొట్లకొండ సమీప రెస్టారెంట్ పార్కులో ఇంకా టైటిల్ నిర్ణయించని చిత్రం షూటింగ్ మంగళవారం రాత్రి జరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నూతన నటీనటులు ఈ చిత్రంలో నటిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. పబ్‌లో యువత నృత్యాలు చేస్తూ ఆటపాటలతో కేరింతలు కొడుతున్న సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు.

ఎమ్మెల్యే గంటాకు ప్రసాదం అందిస్తున్న ఈవో సుజాత

విప్ గణబాబుతో పాదయాత్రలో పాల్గొన్న మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు

సంప్రదాయాలు కాపాడుకోవాలి

సింహాచలం, న్యూస్‌టుడే: పూర్వీకుల నుంచి కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అభిప్రాయపడ్డారు. ఆయన కుటుంబ ఆచారం ప్రకారం మంగళవారం గోపాలపట్నం నుంచి తోడ పెద్దులతో కాలినడకన సింహగిరికి వచ్చి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాలకు పూర్వీకుల సంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పన్న స్వామి కులదైవంగా తాత, తండ్రి అనుసరించిన పద్ధతిని అనుసరిస్తూ ఈ పాదయాత్ర చేసినట్లు వివరించారు. పాదయాత్రగా వచ్చిన ఆయనకు పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. తొలిపావంచా వద్ద స్వామిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టారు. ఘాట్‌రోడ్డు మార్గంలో సింహగిరికి చేరుకుని సతీ సమేతంగా స్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. గణబాబు ఆహ్వానం మేరకు పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు సింహగిరికి వచ్చి అతిథి గృహాల వద్ద జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు. * భీమిలి, మాడుగుల, పెందుర్తి, విశాఖ ఉత్తరం ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేశ్‌బాబు, విష్ణుకుమార్‌రాజు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీజీ కుమార్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. పాదయాత్రలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, 93, 94వార్డుల కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కప్పస్తంభం వద్ద ఎమ్మెల్యేలు బండారు, పంచకర్ల

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల నిత్య కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

రాసపోలమ్మకు జేజేలు

తగరపువలస, న్యూస్‌టుడే: భీమిలి మండలం మజ్జివలస గ్రామదేవత శ్రీరాసపోలమ్మను మంగళవారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

డే పాస్ గడువు ఇక 24 గంటలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో అమలులో ఉన్న ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ (డే పాస్) గడువును 24 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ప్రవీణ మంగళవారం తెలిపారు. పర్యాటకులు, సాధారణ ప్రయాణికులు ఈ టికెట్ తీసుకున్న సమయం నుంచి మరుసటి రోజు అదే సమయం వరకు నగర పరిధిలో ప్రయాణించవచ్చన్నారు. గతంలో ఈ టికెట్‌ను ఏ సమయంలో తీసుకున్నా.. రాత్రి 11.59 గంటల వరకే చెల్లుబాటు అయ్యేదని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్ల వద్ద, బస్ స్టేషన్లలో ఈ టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

ఘనంగా స్వాగతోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు డా.పి.సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలలో కొత్తగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులను సీనియర్ విద్యార్థులు స్వాగతించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దివీస్ కంపెనీ జనరల్ మేనేజర్(హెచ్.ఆర్) ఎం.ఎస్.ఎన్.రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్య సాధనకు ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ హ్యాండ్‌బుక్, మల్టీ డిసిప్లినరీ జనరల్ పుస్తకాలను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జెడ్పీటీసీ సభ్యుడు జి.వెంకటప్పుడు, వార్డు కార్పొరేటర్ జి.చిన్నికుమారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దివీస్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్.రావు

వల 'పండింది'

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ తీరంలో మంగళవారం మత్స్యకారుల వలకు అధిక సంఖ్యలో కొంగమూతి కదుర్లు చేపలు చిక్కాయి. రుచికరమైన ఈ చేపల ముందు భాగం ఆకృతిని అనుసరించి వీటిని కొంగ మూతి కదుర్లుగా పిలుస్తారని జాలర్లు పేర్కొన్నారు.

కొంగమూతి కదుర్లు

సమ్మెటివ్ పరీక్షలపై అలసత్వం వద్దు

ఆనందపురం, న్యూస్‌టుడే: సమ్మెటివ్ పరీక్షల విషయంలో అలసత్వం తగదని పాఠశాల విద్యాశాఖ విశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ) కె.విజయభాస్కర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన మంగళవారం ఆనందపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షల మాదిరిగానే సమ్మెటివ్ పరీక్షలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. చిన్నప్పటి నుంచే పరీక్షల పట్ల అవగాహన ఏర్పడేలా వీటిని నిర్వహించాలన్నారు. ఎంఈవో గంగరాజు, ప్రధానోపాధ్యాయుడు కె.కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఆర్జేడీ విజయభాస్కర్

సేవలకు సత్కారం

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం బోని గ్రామానికి చెందిన సురాల సత్య వరప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ నాగ వంశీయుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలుసుకోగా ఘనంగా సత్కరించారు. రెండుసార్లు బోని సర్పంచిగా గెలుపొందిన ఆయన ప్రస్తుతం ఆనందపురం మండల తెదేపా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగవంశీయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి కాపలాదారు మృతి

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం-పెందుర్తి సేవా మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. గోపాలపట్నం సమీప ప్రాంతానికి చెందిన ఇరుసు సోమేశ్వరరావు(40) చిల్లపేటలో నివాసముంటూ ఓ కంపెనీలో వాచ్‌మేన్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం గోపాలపట్నం వెళ్లేందుకు తన బంధువు ప్రసాద్‌తో కలిసి ద్విచక్రవాహనంపై చిల్లపేట నుంచి బయలుదేరారు. మామిడిలోవ వేగ నియంత్రిక వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి వెనుక కూర్చున్న సోమేశ్వరరావు రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని పెందుర్తి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. శవ పరీక్షల కోసం మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

సోమేశ్వరరావు (పాతచిత్రం)

చిత్రలేఖన పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ (దిల్లీ) ఆధ్వర్యంలో టీసీఆర్ అండ్ టీఎమ్ కార్యాలయం వేదికగా జరుగుతున్న జన జాతీయ గౌరవ దివస్(జేజేజీడీ) వేడుకల్లో భాగంగా రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో మంగళవారం నుంచి రాష్ట్రస్థాయి గిరిజన చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జీవీపీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, సంబంధిత ఈడీ డాక్టర్ ఎం.రాణి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వివిధ జిల్లాలకు చెందిన గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో ఆక్రమణల తొలగింపు

పద్మనాభం, న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణాపురం ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సుమారు 9 సెంట్ల ప్రభుత్వ భూమిలోని ఆక్రమణను తొలగించినట్లు తహసీల్దార్ కె.ఆనందరావు పేర్కొన్నారు.

రేపు ఆలయ వార్షికోత్సవం

పద్మనాభం, న్యూస్‌టుడే: మండలంలోని మద్ది గ్రామంలో కొలువుదీరిన శ్రీసాగరదుర్గా అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ప్రత్యేకంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

క్రీడా పరికరాల భద్రతకు చోటేదీ!

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జీవీఎంసీ మినీ స్టేడియంలో క్రీడా పరికరాలు భద్రపర్చేందుకు 20 ఏళ్ల క్రితం నిర్మించిన క్రీడా సామగ్రి గది శిథిలావస్థకు చేరి క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆటలు ముగిశాక క్రీడా పరికరాలను ఇంటికి తీసుకెళ్లి మర్నాడు మళ్లీ తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. స్టేడియం అభివృద్ధి పనుల్లో భాగంగా దీనిని కూల్చివేసి కొత్త గది నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన గది



విశాఖ తూర్పు

'బాలల దినోత్సవం రోజున పరీక్షలు సరికాదు..'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం రోజున పరీక్షలు నిర్వహించడం బాలల హక్కులను నిరాకరించడమే అని వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.రామప్రభ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లల హక్కులను కాపాడుతూ, వారిలో సృజనాత్మకత, చైతన్యం పెంపొందేలా బాలల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆ రోజున పాఠశాలల్లో సమ్మేటివ్ పరీక్షలు నిర్వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఆరోజున పరీక్షను రద్దుచేసి పాఠశాలల్లో వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలని కోరారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. మంగళవారం ఎంపీ శ్రీభరత్ తన కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన ముక్కా శ్రీనుకు రూ.1.21లక్షలు, సింగంపల్లికి రూ.5వేల మంజూరు పత్రాలను అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో సీఎం చంద్రబాబునాయుడు ముందంజలో ఉంటారన్నారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఆరిలోవ రెండో సెక్టార్ బాలాజీనగర్, గాంధీనగర్ మధ్యలోని ప్రధాన గెడ్డలో వ్యర్థాలు పేరుకున్నాయి. మురుగు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. – చిన్నారావు, శ్రీహరినగర్. ✓: త్వరలో గెడ్డలో వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – బంగార్రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు వివేకానందనగర్ జీవీఎంసీ వాణిజ్య సముదాయం వద్ద గల హైమాస్ట్ దీపంలో ఒకటే వెలుగుతోంది. కాడలలో చీకటిగా ఉంటోంది. – శివ ప్రకాష్, వివేకానందనగర్. ✓: దీపాన్ని పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – గాయత్రి, ఏఈ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు గాంధీనగర్ రోడ్ నెం.10 నుంచి 15 వరకు కాలువల్లో వ్యర్థాలు ఉండటంతో మురుగు ముందుకు కదలడం లేదు. – సత్యవతి, గాంధీనగర్ ✓: సిబ్బందిని పంపించి కాలువల్లో పూడిక తొలగిస్తాం. – ఎస్.బంగార్రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే ?: 16వ వార్డు భానునగర్ ప్రాంతంలోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం. – నాగరాజు, భానునగర్. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – సూరిబాబు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే ?: 19వ వార్డు దళాయివారి వీధిలో చెత్త పేరుకుపోయింది. ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. – లక్ష్మణ్, దళాయివారి వీధి. ✓: సిబ్బందితో చెత్తను తొలగించి శుభ్రం చేయిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లలో జీవీఎంసీ కుళాయిల నుంచి నీటి ధార తక్కువగా వస్తోందని మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మంచినీటి సరఫరా విభాగ ఏఈ శ్రీనివాస్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది కుళాయిలను పరిశీలించి నీటి ధార పెరిగేలా చర్యలు తీసుకున్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: డాక్టర్స్ కాలనీ జీవీఎంసీ రామ్‌రాజ్ పార్కులో చెత్త పేరుకు పోయిందని ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తకు 20వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. సిబ్బందితో పార్కు ఆవరణలోని చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.

శుభ్రం చేసిన పార్కు పరిసరాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 19వ వార్డు లాసన్సుబేకాలనీలో రహదారిపై చెత్త పోరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించారు. వెంటనే సిబ్బందితో చెత్త తీయించి శుభ్రం చేయించారు.

గుర్రపుశాల పార్కును ఏమి చేస్తారో..!

★ రూ.కోట్ల ప్రజాధనం వృథా
★ ఏళ్లయినా పట్టించుకోని పాలకులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: పాలకులు ముందు చూపులేమితో, స్వప్రయోజనాల కోసం పనిచేస్తే రూ.కోట్ల ప్రజాధనం వృథా అవుతుంది. దీనికి ఉదాహరణ గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన గుర్రపుశాల పార్కు. సున్నిత పర్యావరణ ప్రాంతంలో పార్కు నిర్మించొద్దని ఎవరెన్ని అభ్యంతరాలు పెట్టినా పట్టించుకోలేదు. ఫలితంగా రూ.కోట్ల ప్రజాధనం వృథాగా మారింది. దీనికి బాధ్యులను గుర్తించి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

నిరుపయోగంగా ఉన్న గుర్రాల శాలలు

▶▶ వందలాది చెట్లు తొలగించి నిర్మాణం: ముడసర్లోవ ఉద్యానవనం పక్కనే ఉన్న తోట సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో.. పెద్ద పెద్ద వృక్షాలతో పర్యావరణ కేంద్రంగా విరాజిల్లేది. ఈ తోటలో గుర్రాల పార్కు నిర్మించేందుకు 2022లో అప్పటి జీవీఎంసీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. రూ.3 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు ఖరారు చేశారు. గుర్రాలు ఉంచేందుకు షెడ్లు, గుర్రాల రైడింగ్ రింగ్‌లు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. దీని కోసం వందలాది చెట్లను తొలగించారు. గుర్రాల పార్కుతో పర్యావరణ హానికి విఘాతం కలుగుతోందని నగర ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో జీవీఎంసీ పాలకవర్గం ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది. అప్పటికే రూ.కోటి వరకు నిధులు గుత్తేదారుకు చెల్లించేశారు. అప్పటి నుంచి ఆయా నిర్మాణాలు వృథాగా పడి ఉన్నాయి.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..

గతంలో గులాబీ తోటగా పిలిచే ఈ ప్రాంతంలో స్థానికులు సేద తీరేవారు. కార్తిక మాసంలో నగరం నలుమూలల నుంచి వివిధ సంఘాలు ఇక్కడ వన భోజనాలకు వచ్చేవి. సుందర్యం కలు చెట్లెంత దసముఖాలతో జీవీఎంసీకి ఆదాయం కూడా వచ్చేది. గుర్రపు శాల ఏర్పాటుకు చెట్లు మొత్తం తొలగించడంతో ప్రస్తుతం ఈ పార్కు ఎందుకూ పనికి రాకుండా ఉంది. నిర్మాణాలు తుప్పు పట్టి పాడవుతున్నాయి. ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటి పడితే గంజాయి బ్యాచ్‌లు, మందుబాబులు తిష్ట వేస్తున్నారని స్థానికులు తెలిపారు.

పర్యాటక ప్రాంతంగా మార్చొచ్చు..

★ ప్రజాధనం ఖర్చు పెట్టి మూడేళ్లుగా గుర్రాల పార్కును నిరుపయోగంగా వదిలేయడంపై స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16నెలలైనా దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడంపై విమర్శలొస్తున్నాయి. కౌన్సిల్, స్థాయీ సంఘ సమావేశాల్లో కార్పొరేటర్లు దీని గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, న్యూస్‌టుడే: పైనాపిల్ కాలనీలోని 2.18 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంగణంలో 31 చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ఈ పార్కుతో యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అదే విధంగా యువత సొంతంగా చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తోందన్నారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ఇక్కడ పరిశ్రమలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె.సునీత, ఎం.రామలక్ష్మి, జిల్లా కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

12వ వార్డులో అభివృద్ధి పనులకు..

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు పాత ఆరిలోవ బీసీ కాలనీ కొండవాలులో రక్షణ గోడల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.1.21కోట్ల వ్యయంతో ప్రమాదకరంగా ఉన్న కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడలు నిర్మిస్తామని ఎమ్మెల్యే వెలగపూడి తెలిపారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ ఎ.రోహిణి, డీఈ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

కేకే లైన్‌లో డీఆర్ఎం తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూ.కో.రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా మంగళవారం కేకే లైన్ సెక్షన్ జోరి- జగదల్‌పూర్- కొరాపుట్ సెక్షన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్స్, వాణిజ్యం, సిగ్నల్ అండ్ టెలికాం, ఎలక్ట్రికల్, మెకానికల్, సెక్యూరిటీ, మెడికల్, నిర్మాణ తదితర విభాగాల సీనియర్ అధికారులతో కలిసి యార్డులు, స్టేషన్లు, కాలనీలు, ఎల్‌సీ గేట్లు, వంతెనలు, క్రాసింగ్‌లు, సిగ్నల్ పరికరాలు, ఎలక్ట్రికల్ యూనిట్లు, ఓహెచ్ఈ సరఫరా, వైద్య సిబ్బంది సౌకర్యాలతో పాటు అన్ని విభాగాలను తనిఖీ చేశారు. పలు స్టేషన్లలో ప్రయాణికులతో మాట్లాడి పలు అంశాలపై ఆరా తీశారు.

కొత్త పైపులైను వేసి.. పాతవి వదిలేసి..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: శాంతినగర్ కొండవాలులో మురుగు కాలువల్లో మంచినీటి కుళాయి పైపులు వెళ్తుండటంతో జీవీఎంసీ వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసింది. పాతపైపులను మాత్రం అలాగే వదిలేశారు. ఈ కారణంగా వాడుక నీరు, చెత్త చెదారాలు కాలువల్లోనే ఉండిపోతున్నాయి. ఎలుకలు, పందికొక్కులు వస్తున్నాయని కొండప్రాంతం కావడంతో ఎలుకల కోసం పాములు కూడా పైపుల మధ్య ఉంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై మంచినీటి సరఫరా విభాగ ఏఈ శ్రీనివాస్ వివరణ కోరగా ఇంకా కొంతమందికి పైభాగంలో కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఆయా పనులు పూర్తయిన అనంతరం పాతవి తొలగిస్తామని చెప్పారు.

ఇరుకుదారి..ఆపై గుంతలు..!

తోటగరువు నుంచి రవీంద్రనగర్ వెళ్లే రహదారిలో గాంధీనగర్ ప్రాంతంలో నాలుగు నెలల క్రితం మంచినీటి పైప్‌లైన్ కోసం గోతులు తవ్వారు. ఇంతవరకు వాటిని పూడ్చక పోవడంతో స్థానికులు రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. అసలే ఇరుకుదారి ఆపై వాహనాల పార్కింగ్ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణం గోతులను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.
– విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

ట్రాన్స్‌ఫార్మర్.. చేతికందే ఎత్తులో...!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోవార్డు ఎస్‌బీఐ నగర్ రామాలయం ప్రధాన రహదారిలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. పాదచారుల చేతికి తగిలే ఎత్తులో ఇది ఉంది. దీని పక్క కేబుల్ ఏర్పాటు చేశారు. తరచూ పలుమార్లు రోడ్డు వేయడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు తగ్గింది. తరచూ మంటలు వస్తుండటంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, దేవాలయానికి వచ్చే భక్తులతో నిత్యం ఈ మార్గం రద్దీగా ఉంటుంది. ప్రమాదం జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచడం గాని, లేదా వెనుకకు జరపడం గాని చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మత్స్యకారుల వలలో విష సర్పాలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్‌లో మంగళవారం మత్స్యకారుల వలకు అరుదుగా కనిపించే విషపూరిత సముద్ర పాములు చిక్కాయి. సాగర జలాల్లో చాలా లోపల మనుగడ సాగించే ఈ పాములను 'సీ స్నేక్'గా పిలుస్తారు, వీటి శాస్త్రీయ నామం హైడ్రోఫిస్ స్పైరలిస్ అని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఆహార అన్వేషణలో భాగంగా చిన్న చేపల కోసం నీటి పైభాగానికి వచ్చినపుడు వలలకు లభ్యమవుతున్నాయన్నారు. ఇవి కాటు వేస్తే తక్షణం వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ జీవుల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో మత్స్యకారులు వీటిని తిరిగి సముద్రంలోకి విడిచిపెట్టారు.

★ అదే వలలో మూడు ముళ్ల బవిరి చేపలు కూడా చిక్కాయి. ఈ చేప పైభాగంలో ఒకటి, కింది భాగంలో రెండు ముళ్లు ఉంటాయి. ఏవైనా పెద్ద జీవులు వీటిపై దాడికి యత్నించేటప్పుడు ఆయా ముళ్లతో ప్రతిఘటించి రక్షణ పొందుతాయని, వీటిని తినడానికి ఎవరూ ఆసక్తి చూపరని పేర్కొన్నారు.

మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటిని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. అబుల్ కలాం ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఎంవీపీకాలనీలోని ఐఐఏఎం కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్య..వ్యక్తి జీవితాన్ని మార్చగలిగే అత్యంత శక్తిమంతమైన ఆయుధమన్నారు. అదే విధంగా సామాజిక స్థితిగతులు మారుతాయన్నారు. విద్యార్థులు పోటీతత్వం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యలో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, అబుల్ కలాం ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: దేశ ప్రథమ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం విద్యా రంగం అభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివని డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు. మంగళవారం కళాశాలలో మౌలానా అబుల్‌కలాం జయంతి వేడుకలు, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు రవిబాబు, ఎం.రాజేశ్వరరావు, కె.సుభాషిణి, టి.రామకృష్ణ, బి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: గ్రామీణ తహసీల్దార్ కార్యాలయం పక్కన గల బాలికల వసతి గృహంలో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, గృహం పర్యవేక్షణాధికారి నయోమి, రమణమ్మ, సరస్వతి, డాక్టర్ బాబ్లీ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

★ మద్దిలపాలెంలోని వైకాపా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, నియోజకవర్గాల సమన్వయకర్తలు మళ్ల విజయప్రసాద్, మొల్లి అప్పారావు, మహిళా విభాగ అధ్యక్షురాలు పి.రమణికుమారి తదితరులు అబుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు.

నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు పనుల కేటాయింపు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: జోన్ల వారీగా వీఎంఆర్డీఏ చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంస్థ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ మంగళవారం సమీక్షించారు. సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో మంగళవారం ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ఎస్సీ, ఎస్టీలకు ఇంజినీరింగ్ పనులు కేటాయించాలని సూచించారు. మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిష్కరించాలని ఆదేశించారు. గడువులోగా పనులు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్లు భవానీశంకర్, మధుసూదనరావు, పర్యవేక్షక ఇంజినీర్లు రాంబాబు, రాజు, సుధీర్, దుర్గాప్రసాద్, రామరాజు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్

● 12 నుంచి వాహనాల మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో 12 నుంచి 16 వరకు పలు ప్రాంతాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని సీపీ శంఖబ్రత బాగ్చీ మంగళవారం తెలిపారు. మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనదారులకు ప్రవేశం ఉండదని, విశాఖ కంటి ఆసుపత్రి నుంచి సిరిపురం వరకు ఉన్న రహదారిలో వాహన రాకపోకలు ఉండవన్నారు. నగరంలోని ముఖ్య హోటల్స్ పరిసరాల్లో సందర్భానుసారంగా ట్రాఫిక్‌ను నిలిపేస్తామన్నారు. 14 నుంచి 15 వరకు శ్రీకాకుళం, విజయనగరం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా, అలాగే అనకాపల్లి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి మీదుగా ప్రయాణించాలన్నారు.

మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో మర్యాదపూర్వక భేటీ

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మంగళవారం ఎంవీపీకాలనీలోని శెట్టిబలిజ సంఘం నాయకులు అప్పారి గిరిబాబు నేతృత్వంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖలో జనవరి 4న నిర్వహించే వనసమారాధనకు హాజరు కావాలని కోరారు. 15వ వార్డు కార్పొరేటరు అప్పారి శ్రీవిద్య, సంపంగి శ్రీను, కె.మల్లేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వరరావు, మధు, కన్నారావు, శంకర్, కనకశేఖర్, వాసంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● రంగోత్సవ్ పోటీల్లో ప్రతిభ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ముంబయికి చెందిన రంగోత్సవ్ సంస్థ నిర్వహించిన పోటీల్లో ఎంవీపీకాలనీలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని పాఠశాల హెచ్ఎం ఎం.పద్మజ తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 71మంది పాల్గొనగా 20 మంది విద్యార్థులు తదుపరి స్థాయికి అర్హత సాధించారన్నారు. వీరిలో ఎన్.జీవన్‌కుమార్ జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబర్చాడన్నారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీఈఓ జ్యోతి, డీన్ రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

● భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కార్తికమాసం మూడో మంగళవారం పురస్కరించుకుని కొత్త వెంకోజీపాలెం శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వరస్వామి దేవస్థానంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ఎ.సూర్యప్రకాష్‌శర్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి పాల్గొన్నారు.

అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

హోటళ్లలో ముమ్మర సోదాలు

జగదాంబకూడలి: దిల్లీ పేలుళ్ల నేపథ్యంలో మంగళవారం రాత్రి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలు, హోటళ్లలో రికార్డులు పరిశీలించి, బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానితుల వివరాలపై ఆరా తీశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శిగా ఎ.కె.శివాజీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) జిల్లా కార్యదర్శిగా ఎ.కె.శివాజీ ఎన్నికయ్యారు. మంగళవారం మద్దిలపాలెంలోని రామ్మోహన్‌భవన్‌లో ఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు పి.ఎన్.మూర్తి నేతృత్వంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా ఎ.కె.శివాజీని ఎన్నుకున్నారు. ఆయనకు పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఎన్ఎంయూ రాష్ట్ర కోశాధికారి పి.వి.వి.మోహన్, నాయకులు శ్రీనివాసరాజు, పి.జి.పతి తదితరులు పాల్గొన్నారు.

శివాజీని అభినందిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

డే పాస్ గడువు ఇక 24 గంటలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో అమలులో ఉన్న ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ (డే పాస్) గడువును 24 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ప్రవీణ మంగళవారం తెలిపారు. పర్యాటకులు, సాధారణ ప్రయాణికులు ఈ టికెట్ తీసుకున్న సమయం నుంచి మరుసటి రోజు అదే సమయం వరకు నగర పరిధిలో ప్రయాణించవచ్చన్నారు. గతంలో ఈ టికెట్‌ను ఏ సమయంలో తీసుకున్నా.. రాత్రి 11.59 గంటల వరకే చెల్లుబాటు అయ్యేదని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు, బస్ స్టేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

మార్కెట్‌లో మరుగుదొడ్లు అధ్వానం..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీ కూరగాయల మార్కెట్‌లో మరుగుదొడ్లు అధ్వానంగా మారాయి. వాడక నీరు లేకపోవడంతో శుభ్రత కొరవడిందని, దుర్వాసనలతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మహిళలు వాపోతున్నారు. సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పలువురు రైతులు తెలిపారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి మరుగుదొడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే ప్రయోజనం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) యూజీ మొదటి ఏడాది కోర్సులో చేరిన వైద్య విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మానసిక ఒత్తిడి ఎలా అధిగమించాలి..? ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి..? ఎలాంటి మెలకువలు పాటించాలి..? ఆత్మహత్యల నివారణ చర్యలు... ఇలా పలు అంశాలపై వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమోషనల్ ఎసెస్‌మెంట్ స్టూడెంట్స్ ఆఫ్ ఎడ్యుకేటర్ (ఈఏఎస్ఈ) సంస్థ ప్రతినిధి నెల్సన్ వినోద్ మోసెస్ మాట్లాడారు. విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉంటూ, లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ కృష్ణవేణి, ఈఏఎస్ఈ ప్రతినిధి నెల్సన్ తదితరులు

కార్యశాలలతో సామర్థ్యాల పెంపు

మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రెక్టార్ ఆచార్య కింగ్ తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకుల సామర్థ్యాలను పెంపొందించడానికి కార్యశాలలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ (ఎఫ్.డి.పి.) కార్యక్రమాలు దోహదపడతాయని ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్ అన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన పరిశోధనలు పెరగాలన్నారు. విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రావాలంటే నిరంతరం మథనం జరగాలన్నారు. అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పించారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, విద్యా విభాగాధిపతి ఆచార్య షారోన్‌రాజు, ఎస్‌వీ వర్సిటీ విద్యా విభాగ పూర్వ ఆచార్యులు ఎస్.పద్మనాభయ్య, ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం విద్యా విభాగాధిపతి ఆచార్య ఎం.టి.వి.నాగరాజు, ఏయూ స్టాటిస్టిక్స్ విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్య ధర్మారావు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఐఏఎస్ఈ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్) ప్రాంగణంలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇగ్నో రీజినల్ డైరెక్టర్ ఆచార్య జి.ధర్మారావు పాల్గొన్నారు. 'జాతీయ విద్యా విధానం - సవాళ్లు' అంశంపై ప్రసంగించారు. ఐఏఎస్ఈ ప్రిన్సిపల్ ఆచార్య నగరాజకుమారి మాట్లాడుతూ నేటి అభ్యాసకులే రేపటి బోధకులుగా ఎదుగుతారన్నారు. ప్రోగ్రాం సమన్వయకర్త వై.శ్రీదేవి మాట్లాడుతూ వ్యక్తిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టేది విద్య మాత్రమే అని పేర్కొన్నారు.

ఏయూ సమాచారం

జియాలజీ విభాగం సందర్శన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మంగళవారం ఏయూలోని భూగర్భ విజ్ఞాన శాస్త్ర విభాగాన్ని సందర్శించారు. జియోలాజికల్ మ్యూజియానికి వెళ్లి వివిధ ప్రాచీన శిలలను పరిశీలించారు. వాటిని విశిష్టతను విభాగ ఆచార్యులను అడిగి తెలుసుకున్నారు.

అంతర కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు అన్నారు. ఏయూ సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానంలో అంతర కళాశాలల బాస్కెట్‌బాల్, వాలీబాల్ పురుషుల పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. డిగ్రీ, పీజీ విద్యార్థులు వ్యాయామానికి ప్రాధాన్యత ఇస్తూ ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. ఏయూ వ్యాయామ విద్య విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ ఈ రెండు పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను సౌతిండియా యూనివర్సిటీల పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, డాక్టర్ ఎల్.బి.కళాశాల పీడీ లక్ష్మణ్ రెడ్డి, ఏవీఎన్ కళాశాల పీడీ గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. మంగళవారం కళాశాలలో 'జాతీయ విద్యా దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యతో కలిగే ప్రయోజనాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో అధ్యాపకులు బి.సంతోషి, అనూష, ఆర్.కిరణ్మయి, ధరణి, టి.వరలక్ష్మి, బి.రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 29వ వార్డు దండుబజార్‌లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. –రమణి. ✓: పరిశీలించి, దీపాలు మరమ్మతులు చేయిస్తాం. – అప్పలనాయుడు, విద్యుత్తు దీపాల నిర్వహణ అధికారి

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – రామారావు, బాలయ్యశాస్త్రి లేఅవుట్ ✓: వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – వీధి దీపాల విభాగ కార్యదర్శి

మాధవధార, న్యూస్‌టుడే: ?: 51వ వార్డు పంజాబుహోటల్ సేవా రహదారిలో మురుగునీరు ప్రవహిస్తోంది. చోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. – పి.అప్పారావు, స్థానికుడు ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

వ్యర్థాలు తరలించారు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 36వ వార్డు ఘోషాసుపత్రికి వెళ్లే రహదారిలోని చెత్తకుండీల్లో వ్యర్థాలను సకాలంలో తరలించక పోవడంతో స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు.

ఆగని అక్రమాలు.. అడగని అధికారులు

దుకాణాల ఏర్పాటు పేరిట డబ్బులు వసూలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో అక్రమార్కుల దందాలు కొనసాగుతున్నాయి. రహదారుల పక్కన నడక మార్గాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే చర్యల్లో భాగంగా ఇటీవల జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పర్యవేక్షణలో ఎక్కడికక్కడ దుకాణాలు తొలగించారు. అయితే కొందరు వ్యక్తులు నిబంధనలు అతిక్రమించి యథావిధిగా దుకాణాలు ఏర్పాటు చేయడం విశేషం.

డబ్బులు వసూలు..! ఒక్కో దుకాణం ఏర్పాటుకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేయడంతో పాటు, ప్రతి నెలా రూ.6 వేలు నుంచి రూ.8 వేలు వరకు వసూలు చేస్తున్నారు. నగరంలో ఈ తరహా అక్రమాలకు పాల్పడే బృందాలు దాదాపు పది వరకు ఉన్నాయి. చిరు వ్యాపారులు ఎక్కడ కొత్త దుకాణం పెట్టాలన్నా, అక్రమార్కులను కలిసి ఎంతోకొంత ముట్టచెబితే గాని, వ్యాపారాలు చేసుకోనివ్వడం లేదు.

బీచ్‌రోడ్డులో జీవీఎంసీ ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్

బెదిరిస్తున్నారు..! మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమయ్యేలా, ప్రభుత్వ ఆధ్వర్యంలో నగరంలో పలు ప్రాంతాలలో పైలట్ ప్రాజెక్టుగా తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని పట్టణ విభిన్నత్తిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మొదటి దశలో తృప్తి క్యాంటీన్‌ను బీచ్ రోడ్డులో ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు నుంచి రుణం తీసుకుని.. దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే కొందరు వ్యక్తులు క్యాంటీన్ వద్దకు వచ్చి మామూళ్ల కోసం డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వమని నిరాకరించడంతో బెదిరింపులకు పాల్పడుతున్నారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఇప్పటికే జీవీఎంసీ యూసీడీ అధికారులకు ఫిర్యాదు అందింది.

చర్యలకు డిమాండ్

ప్రభుత్వానికి, జీవీఎంసీకి సంబంధం లేని వ్యక్తులు కొంతమంది ఆర్కేబీచ్, రుషికొండ, భీమిలి, సాగర్‌నగర్ ప్రాంతాల్లో సందర్శకుల ఫొటోలు తీస్తామంటూ కెమెరాలు చేతపట్టుకుని తిరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం కనీసం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి... తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గర్భగుడిలో ఇనుప జాలీ తొలగింపు

జాలీ తొలగించిన తర్వాత....

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం గర్భగుడిలో పాలు, శుద్ధజలాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించేందుకు వీలుగా రెండు వారాల కిందట ఏర్పాటు చేసిన ఇనుప జాలీని ఆలయ అధికారులు మంగళవారం తొలగించారు.

★ ఇన్నాళ్లు అమ్మవారి విగ్రహంపై నేరుగా పాలు, శుద్ధజలాలు పోసేవారు. అయితే అలా పోస్తున్న సమయంలో భక్తుల ముఖాలపై జల్లులు పడుతున్నందున అమ్మవారి విగ్రహంపై జాలీ ఏర్పాటు చేసి, అందులో పోసి అభిషేకాలు చేయాలని ఆలయ వర్గాలు సూచించాయి.. ఆలయ సంప్రదాయానికి ఇది విరుద్ధమని, జాలీ తొలగించాలని స్థానికులు పట్టుబట్టారు.

★ ఇదే విషయాన్ని ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఆలయ పూజాదికాల విషయంలో ఎటువంటి మార్పులు చేయవద్దని పాత పద్ధతి ప్రకారమే కొనసాగించాలని సూచించారు. ఎమ్మెల్యే సూచనతో మంగళవారం ఆలయ గర్భగుడిలో ఏర్పాటు చేసిన ఇనుప జాలీని అధికారులు తొలగించారు.

కేజీహెచ్‌లో మొరాయించిన లిఫ్ట్

సూపర్ స్పెషాలిటీ విభాగంలో లిఫ్ట్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయినిగా గుర్తింపు పొందిన కేజీహెచ్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో మంగళవారం కొద్దిసేపు లిఫ్ట్ మొరాయించింది. దీంతో పైఅంతస్తుల్లో చికిత్స కోసం వెళ్లే రోగులు, వారి సహాయకులు ఇబ్బంది పడ్డారు.

★ సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో నెఫ్రాలజీ, ఎండోక్రైనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, యూరాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ తదితర 11 విభాగాలు ఉన్నాయి. నాలుగు అంతస్తులతో విస్తరించిన భవనంలో రెండు లిఫ్టులు ఉన్నాయి. వైద్యులు, వైద్య సిబ్బంది, రోగులు, వారి సహాయకుల రాకపోకలకు వాటిని వినియోగిస్తుంటారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ఓ లిఫ్ట్‌లో సాంకేతిక పరమైన ఇబ్బందులు ఏర్పడింది. దీంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడ్డారు.

★ ఆసుపత్రి సాంకేతిక సిబ్బంది స్పందించి. . మరమ్మతులు చేయడంతో, కాసేపటి తర్వాత లిఫ్ట్ పని చేసింది. అయితే ఇటీవల తరచూ ఇదే సమస్య ఎదురవుతుందని, అధికారులు సంపదించి... మెరుగైన నిర్వహణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

బాలుడిని అప్పగిస్తున్న సీఐ సింహాద్రినాయుడు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఇంటి నుంచి తప్పిపోయిన బాలుడిని హార్బర్ పోలీసులు చేరదీసి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. మంగళవారం సీఐ సింహాద్రినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కయ్యపాలెం ప్రాంతంలో నివాసం ఉంటున్న గోవింద్ కుమార్ మిశ్రా కుమారుడు రిషి మిశ్రా(5) ఇంటి బయట ఆడుకుంటూ, అక్కడ నుంచి తప్పిపోయి కాన్వెంట్ కూడలిలోకి వచ్చేశాడు. హార్బర్ పోలీసులు సీహెచ్.మూర్తి, ఎస్.సురేష్‌కుమార్ బాలుడిని గుర్తించి స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత కంట్రోల్ రూంకు సమాచారం ఇచ్చి, అన్ని స్టేషన్ల సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇంతలో బాధిత తల్లిదండ్రులు స్టేషన్‌కు రావడంతో బాలుడిని అప్పగించారు.

కేకే.లైన్‌లో డీఆర్ఎం తనిఖీలు

అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో. రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా మంగళవారం కేకే.లైన్ సిలక్‌జోరి- జగదల్‌పూర్- కొరాపుట్ సెక్షన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్స్, వాణిజ్యం, సిగ్నల్ అండ్ టెలికాం, ఎలక్ట్రికల్, మెకానికల్, సెక్యూరిటీ, మెడికల్, నిర్మాణం తదితర విభాగాల సీనియర్ అధికారులతో కలిసి యార్డులు, స్టేషన్లు, కాలనీలు, ఎల్‌సీ గేట్లు, మలుపులు, క్రాసింగ్‌లు, సిగ్నల్ పరికరాలు, ఎలక్ట్రికల్ యూనిట్లు, ఓహెచ్ఈ సరఫరా, వైద్య సిబ్బంది సౌకర్యాలతో సహా అన్ని విభాగాలను తనిఖీ చేశారు. పలు స్టేషన్లలో ప్రయాణికుల మాట్లాడి పలు అంశాలపై ఆరా తీశారు. ఎక్కడికక్కడ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

డే పాస్ గడువు ఇక 24 గంటలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో అమలులో ఉన్న ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ (డే పాస్) గడువును 24 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ప్రవీణ మంగళవారం తెలిపారు. పర్యాటకులు, సాధారణ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ప్రవీణ కోరారు.

12 నుంచి వాహనాల మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో 12 నుంచి 16 వరకు పలు ప్రాంతాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని సీపీ శంఖబ్రతబాగ్చీ మంగళవారం తెలిపారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనదారులకు ప్రవేశం ఉండదని, విశాఖ కంటి ఆసుపత్రి నుంచి సిరిపురం వరకు ఉన్న రహదారిలో వాహన రాకపోకలు ఉండవన్నారు. నగరంలోని ముఖ్య హోటల్స్ పరిసరాల్లో సందర్భానుసారంగా ట్రాఫిక్‌ను నిలిపేస్తామన్నారు. 14 నుంచి 15 వరకు శ్రీకాకుళం, విజయనగరం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా, అలాగే అనకాపల్లి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి మీదుగా ప్రయాణించాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మురళీనగర్, న్యూస్‌టుడే : 49వ వార్డులో వీధి దీపాలు, పారిశుద్ధ్యం, గెడ్డల్లో పూడికలు, గుంతలు పడిన రహదారులకు మరమ్మతులు చేయించాలని వార్డు తెదేపా అధ్యక్షుడు సంగు వాసు కోరారు. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ఆయన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నాణ్యతా ప్రమాణాల తనిఖీ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : అక్కయ్యపాలెం, నరసింహనగర్ ప్రాంతాల్లో ఉన్న హోటళ్లలో మంగళవారం జీవీఎంసీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అప్పారావుఆధ్వర్యంలో ఆహార పదార్థాల నాణ్యత తనిఖీ చేశారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని, వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపించామని అప్పారావు తెలిపారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

నిందితుడిపై కేసు నమోదు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆస్తుల ధ్వంసం ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహారాణిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వివరాలు.. మహారాణిపేటలో నివాసం ఉంటున్న ఏ.శ్రీనివాసరావు సెప్టెంబరు 15న స్థానికంగా కొన్ని దుకాణాలను ధ్వంసం చేశాడు. బాధితుడు కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

పీఎస్ నాయుడుకి అభినందనలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన పి.ఎస్.నాయుడుని నగరానికి చెందిన నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గొర్లె చందు, తదితరులు మంగళవారం అభినందించారు. న్యాయవాది శ్రావ్య పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో యాత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను హోటల్ డాల్ఫిన్‌లో కలిసి వినతిపత్రం అందించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో శివరామకృష్ణ, అప్పారావు, కన్నారావు, కనకశేఖర్, శ్రీవిద్య, శ్రీనివాసరావు ఉన్నారు.

'బయోపైథాన్'పై అవగాహన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవశాస్త్రం, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మధ్య బయోపైథాన్ కోర్సు వంతెనలా ఉంటుందని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవికుమార్ అన్నారు. మంగళవారం ద్వారకానగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బయోపైథాన్ కోర్సులపై 15న సాయంత్రం 6 గంటలకు వెబినార్ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కరించారు.

జోన్-4 కార్యాలయంలో స్వల్ప అగ్నిప్రమాదం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సూర్యాబాగ్ సమీప జోన్-4 కార్యాలయంలో మంగళవారం స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఉదయం 11 గంటల సమయంలో భవనం మూడో అంతస్తులోని పబ్లిక్‌హెల్త్ కార్యాలయంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో స్విచ్ బోర్డు నుంచి మంటలు వ్యాపించాయి. ఆ మంటలు సీలింగ్‌కు అంటుకుని పొగ కమ్ముకుంది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై మంటల్ని అదుపు చేశారు.

హోటళ్లలో ముమ్మర తనిఖీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దిల్లీ పేలుళ్ల నేపథ్యంలో మంగళవారం రాత్రి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలు, హోటళ్లలో రికార్డులు పరిశీలించి, బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానితుల వివరాలపై ఆరా తీశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

'యాజమాన్య వైఖరి మార్చుకోవాలి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులను, అధికారులను భయాందోళనకు గురి చేస్తున్న యాజమాన్యం వైఖరి మార్చుకోవాలని సిటూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింగరావు మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో పని చేస్తున్న జీఎంను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమన్నారు. అనుభవం కలిగిన వ్యక్తిని తొలగించడం ద్వారా ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందని నరసింగరావు అన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యార్థులు ఉన్నత చదువులు చదివితేనే... సమాజంలో గుర్తింపు దక్కుతుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం రాత్రి ఆయన విశాఖ సెంట్రల్ పార్కు సమీప ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. గృహంలో ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిర్వాహకులను ఆదేశించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి డీఎస్‌బీవీ. స్వామి

ఒత్తిడిని అధిగమిస్తే ప్రయోజనం

కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ కృష్ణవేణి, ఈఏఎస్ఈ ప్రతినిధి నెల్సన్ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) యూజీ మొదటి ఏడాది కోర్సులో చేరిన వైద్య విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మానసిక ఒత్తిడి ఎలా అధిగమించాలి..? ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి..? ఎలాంటి మెలకువలు పాటించాలి..? ఆత్మహత్యల నివారణ చర్యలు... ఇలా పలు అంశాలపై వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమోషనల్ ఎసెస్‌మెంట్ స్టూడెంట్స్ ఆఫ్ ఎడ్యుకేటర్ (ఈఏఎస్ఈ) సంస్థ ప్రతినిధి నెల్సన్ వినోద్ మోసెస్ మాట్లాడారు. విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉంటూ, లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీలకు ఎంపిక

బి.శ్రీహర్ష

పి.జగన్నాథ్

సీతంపేట, న్యూస్‌టుడే : జీవీఎంసీ 25వ వార్డు మధురానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నగరంలో నిర్వహించిన పోటీల్లో 52 మంది విద్యార్థులు పాల్గొనగా, నలుగురు విద్యార్థులు పెయింటింగ్ విభాగంలో ఎంపికయ్యారు. వారిలో మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బి.శ్రీహర్ష జూనియర్ విభాగంలో, 9వ తరగతి చతువుతున్న పి.జగన్నాథ్ సీనియర్స్ విభాగంలో ఎంపికయ్యారు. వారు ఈనెల 19న పరవాడ ఎన్టీపీసీ కంపెనీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్ఎం బి.లక్ష్మీనరస, చిత్రలేఖనం ఉపాధ్యాయులు ఎం.భాస్కర్ తెలిపారు.

ఆజాద్ సేవలు మరువలేనివి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేంద్ర మాజీ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతిని మంగళవారం నగర తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. కేంద్రమంత్రిగా విద్యారంగం అభివృద్ధికి ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు. నాయకులు మహమ్మద్ నజీర్, రఫీ, చినరెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న తెదేపా నాయకులు

జీవీఎంసీ కార్యాలయంలో..

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ డీవీ.రమణమూర్తి, ఏడీసీ ఎస్ఎస్ వర్మ, వ్యయ పరిశీలకులు వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొని..నివాళి అర్పించారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

నిరంతర నిఘాతో.. భద్రత కట్టుదిట్టం

అధికారులతో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలో జరిగే భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను మంగళవారం సీపీ శంఖబ్రత బాగ్చీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సదస్సు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. దేశ, విదేశాల నుంచి పలువురు ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు రానున్న సందర్భంలో నిరంతరం నిఘాతో భద్రత చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, పర్యవేక్షిస్తున్నామన్నారు.

ఆలయంలో మంత్రి పూజలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జగదాంబకూడలి సమీప శ్రీ విశ్వేశ్వర ఆలయంలో స్వామిని మంగళవారం మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్లు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అర్చకులు విశ్వేశ్వరరావు, సదాశివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్‌లోని హరిహర క్షేత్రంలో వెలిసిన స్ఫటిక లింగం శివుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. . మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వామిని దర్శించుకొన్నారు.

మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా అమ్మవార్ల పండగ

అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 38వ వార్డు బుక్కావీధిలో కొలువైన భూలోకమ్మ, పోలేరమ్మ, పోతురాజు పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు.

నిత్యాన్నదానం..అభినందనీయం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : రోజూ వేలాది మంది మాలధారణ భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేయడం అభినందనీయమని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము పేర్కొన్నారు. మంగళవారం ఆయన పోర్టు ఆసుపత్రి ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఖాళీ మైదానంలో అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పూజలు చేసి, తర్వాత అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జెడ్సీ బొడ్డేపల్లి రాము, తదితరులు

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

మురళీనగర్, న్యూస్‌టుడే : సెక్టార్-13 భరద్వాజ క్షేత్రంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన అమరావతి విశ్వసాహితీ కవి సమ్మేళనం ఆద్యంతం ఆకట్టుకుంది. తెలుగుభాషకు విశేష కృషి చేసిన సి.పి.బ్రౌన్ జయంతి సందర్భంగా కవులు, రచయితలు ఆయనకు నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి సి.హెచ్.చినసూర్యనారాయణ మాట్లాడుతూ వేమనపద్యాలను తెలుగు సమాజానికి అందించడంతోపాటు వసుచరిత్ర, భారతం, భాగవతం, రంగనాథ రామాయణం వంటి తెలుగు గ్రంథాలకు రూపమిచ్చిన మహనీయుడు సి.పి.బ్రౌన్ అని పేర్కొన్నారు. పి.ఎల్.వి.ప్రసాద్ కవి సమ్మేళనం నిర్వహించగా, రొంగలి రాములు అధ్యక్షత వహించారు. కవులు పిల్లా అర్జునుడు, చల్లా రాంబాబు, బి.వి.రమణమూర్తి, పి.చెల్వారాజు, ఆర్.తిరుపతిరావు, పి.సింహాచలం, రాంతాత, డి.ఎస్.కుమార్, కొల్లూరి కృష్ణ, పెంటకోట రామారావు, ఆర్.దుర్గాప్రసన్న, బి.వెంకటేశ్వరరావు కవితలను వినిపించి సభికులను అలరించారు.

కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు, రచయితలు

తెలుగుభాష పరిరక్షణకు కృషి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : తెలుగుదండు ఆధ్వర్యంలో తెలుగుభాష పరిరక్షణ కోసం చేపట్టిన సత్యాగ్రహ దీక్ష రెండో రోజు కొనసాగింది. మంగళవారం పలువురు భాషాభిమానులు, కవులు, కళాకారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తెలుగుదండు వ్యవస్థాపకుడు ఫణిశయన సూరికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సహజకవి అందెశ్రీకి నివాళి అర్పించారు. తెలుగు భాషను పరిరక్షించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టే వరకు ఉద్యమం కొనసాగుతుందని సూరి పేర్కొన్నారు.

బాలలు ఉన్నత జీవితం పొందడమే దత్తత లక్ష్యం

గురుద్వారా, న్యూస్‌టుడే: పిల్లలు ఉన్నత జీవితాన్ని పొందడమే దత్తత కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా బాలల రక్షణ అధికారి కె.హరికృష్ణ అన్నారు. జాతీయ దత్తత మాసంలో భాగంగా సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని బాలికల పాపాహోంను మంగళవారం ఆయన సందర్శించారు. వసతిగృహాల్లో ఉన్న పిల్లల్లో అర్హులైన వారిని గుర్తించి దత్తత ప్రక్రియలో పెడతారన్నారు. ఈ నెలంతా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ప్రొటెక్షన్ అధికారి దాసరి చంద్రశేఖర్, పాపాహోం సిబ్బంది రాధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'పరిశ్రమలు పెట్టరు... ఉపాధి కల్పించరు..'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సదస్సుల పేరిట రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేట్ సంస్థలకు వరాలు కురిపిస్తూ, కార్మికులపై భారం మోపుతుందని ద్రవిడ యూనివర్సిటీ మాజీ వీసీ కేఎస్.చలం అన్నారు. నగరంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు వ్యతిరేకంగా మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 'ఆంధ్రప్రదేశ్ లేబర్ సమ్మిట్ 2025' పేరిట సదస్సు నిర్వహించారు. కేఎస్.చలంతో పాటు మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్.శర్మ, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ మూర్తి మాట్లాడారు. గతంలో ఇలాంటి సదస్సులు జరిగాయని, కాని ఎక్కడా పరిశ్రమలు ఏర్పాటు కాలేదని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రాలేదని వారు ఆరోపించారు. ప్రభుత్వ భూముల్ని తక్కువ ధరలకు కార్పొరేట్ సంస్థలకు కేటాయించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆర్‌కేఎస్‌వీ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ వీసీ కేఎస్.చలం

(c) eenadu

గాజువాక
•గాజువాక •విశాఖ పశ్చిమం

కాలుష్య పరిశ్రమలు వద్దు

రాష్ట్ర కార్మిక శాఖమంత్రికి వినతి

గాజువాక, న్యూస్‌టుడే: పెదగంట్యాడలో కాలుష్య కారక పరిశ్రమలకు ఎట్టిపరిస్థితిల్లోనూ అనుమతులివ్వ వద్దని మంగళవారం పెదగంట్యాడ వచ్చిన రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఉక్కుని ర్వాసిత సంఘం, అఖిలపక్ష కార్మిక సంఘాలు వినతులు అందజేశారు. అదానీ సిమెంటు కంపెనీ వల్ల లక్షలాది కుటుంబాలు కాలుష్యానికి బలైపోతాయని నాయకులు పులి వెంకటరమణా రెడ్డి, కురందాస్ వంశీకృష్ణయాదవ్, ములకలపల్లి పెంటయ్య తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

మంత్రి సుభాష్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉక్కు నిర్వాసిత నాయకులు

శ్రీ సీతా సమేత కోదండ రామచంద్ర స్వామి మరియు శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ, డ్రైవర్స్ కోలనీ, గాజువాక, విశాఖపట్నం

టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం సిటీడ్రైవర్స్ కోలనీలో వేంచేసియున్న శ్రీ సీతా సమేత కోదండ రామచంద్ర స్వామి మరియు శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవస్థానము నందు ఈ క్రింది తెలిపిన వద్దులకు తేది 21-11-2025 శుక్రవారం మధ్యాహ్నం 2 గం॥లకు టెండర్-కమ్-బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

వ.నెం.	వద్దు వివరం	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	దేవాలయ ముందు భాగంలో గల 4 చిన్న షాపులు (10X11)	తేది 01-12-2025 నుండి తేది 30-11-2028 నుండి (3 సం॥లు)	ఒక్కొక్క షాపునకు రూ.5,000/-

పై వేలంపాటలో పాల్గొనదలచినవారు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావలెను. పై వేలంపాటకు సంబంధించి పూర్తి వివరములకు ఫోన్ నెం.6281635677లో సంప్రదించవలెను.
తేది: 07-11-2025 - కార్యనిర్వహణాధికారి

శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానం
దేవాదాయ ధర్మాదాయ శాఖ, అగనంపూడి గ్రామం, గాజువాక (మం), విశాఖపట్నం

టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం జిల్లా, గాజువాక మండలం, అగనంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానము హక్కుభుక్తములో ఈ దిగువ తెలిపిన ఐటమ్‌కు తేది. 21-11-2025 శుక్రవారం ఉ॥ 10 గం॥లకు టెండరు కం బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

వ.నెం.	వివరము	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1.	సర్వే నెం. 98/2లో గల ఖాళీ స్థలం నందు ప్రతీ బుధవారం జరుగు సంతలో ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రెండు సంవత్సరములు అనగా తేది. 15-12-2025 నుండి తేది. 14-12-2027 వరకు	1,00,000/-

పై వేలం పాటలో పాల్గొనదలచినవారు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావలెను. పై వేలంపాటకు సంబంధించి పూర్తి వివరములకు ఫోన్ నెం. 6281635677లో సంప్రదించవలెను.
తేది. 07-11-2025 - కార్యనిర్వహణాధికారి

చిన్న పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నతరహా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నియోజకవర్గాల వారీగా ఎంఎస్‌ఎంఈ పార్క్‌లను ఏర్పాటు చేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. పరిశ్రమలు-ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో సుమారు రూ.15.20 కోట్ల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్క్‌కు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం, డిప్యూటీ ఇంజినీర్ కిశోర్, కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, తెదేపా నాయకులు ఎన్.సోములు, రమేశ్‌నాయుడు, ఆనంద్, బి.విజయ్‌కుమార్, వై.తిరుమలరావు, మంగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మెగా వైద్య శిబిరానికి స్పందన

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్): ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో తుంగ్లాంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. దంత, సాధారణ, గుండె, కంటి, క్యాన్సర్ తదితర సమస్యల పరీక్షలు ఉచితంగా నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు ప్రదీప్‌కుమార్, సత్యప్రకాశ్, శ్రీనివాస్, పాత్రుడు, సిబ్బంది, ఎన్‌సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నేడు ప్రారంభోత్సవం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించనున్నారు. ఓపీ విభాగంలో రోగుల సౌకర్యం కోసం లుపిన్ ఫార్మా పరిశ్రమ సదుపాయాలను కల్పించింది. సామాజిక బాధ్యతగా రూ. 9 లక్షలతో ఎల్‌ఈడీ టీవీలు, కుర్చీలు ఏర్పాటు చేసి ఓపీ విభాగాన్ని ఆధునికీకరించింది. ఈ సదుపాయాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్టు ఆసుపత్రి ఏవో రవిరాజు తెలిపారు.

నేడు ప్రమాణస్వీకారం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : పశ్చిమ నియోజకవర్గం తెదేపా వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ సభ్యులను ఇటీవల ప్రకటించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు బుధవారం గోపాలపట్నంలోని వార్డులవారీగా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేపడుతున్నారు. అందులోభాగంగా మంగళవారం ఎమ్మెల్యే గణబాబు పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు.

పేద విద్యార్థులకు అండగా..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నడుపూరు హైస్కూల్లో మంగళవారం దత్తత విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ సంస్థ ఛైర్మన్ చాంద్‌పాషా అవసరమైన విద్యా సామగ్రి, ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ప్రతిభ కనబర్చిన 50 మంది విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డులను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్, కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, ఎంఈఓలు శ్రీనివాస్, రమణాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేసిన చాంద్‌పాషా, హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్, తదితరులు

IN THE HON'BLE COURT OF THE 8th ADDL. DISTRICT JUDGE AT : GAJUWAKA
E.P. 4/2024 in O.S.36/2017

Between :
Pallela Satyanarayana ...D.Hr/Plaintiff
And :
1) Moturi Naidu Veeranna
2) Smt. Moturi Bharathi ...J.Drs/Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటార్ల యొక్క ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని **తేది: 02-12-2025**న వేలం వేయుటకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది: **02-12-2025 ఉదయం 10.30 నిమిషాల నుండి సా॥ 5.00 గంటల మధ్య** సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తి గలవారు పై తేదీన, పై తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని యిందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

SCHEDULE PROPERTY

House Property measuring 99.46 Sq. yards situated in D.No. 11-25-10, Near Nawab Nagar, Azamabad, New Gajuwaka, Visakhapatnam bounded by: **East:** House of BNS Reddy, **South:** House property of Tiruveedula Krishna Murthy and Janaki, **West:** House of Teja Mohammad, **North:** 10 Feet Road.

DHR Value: Not mentioned
Ameen Value: Rs. 40,00,000/-
JDR Value: Not Furnished

P. T. MADHAV, J. Shyamala Rao, D.L. Sudha, Advocates
Visakhapatnam. Cell: 98482 57381

స్టీల్‌సిటీ డిపో తరలింపు నిలిపివేతకు కృషి : ఈయూ

మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదరరావు, చిత్రంలో సంఘం నాయకులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విశాఖ స్టీల్‌సిటీ డిపో తరలింపు నిలిపివేతకు ఈయూ చేస్తున్న కృషి ఫలించనుందని ఈయూ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు అన్నారు. మంగళవారం స్టీల్‌సిటీ డిపో ఈయూ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఆర్టీసీ ఎండీ, విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్, ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ డిపో కొనసాగించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. స్టీల్‌సిటీ డిపో లీజు గడువు పొడిగింపునకు సంబంధించిన ఆదేశాలు వెలువడనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.శ్రీనివాసరావు, బి.కృష్ణమూర్తి, కేఎస్ఎస్ మూర్తి, పి.పద్మ, ఎంఎస్ రావు, జి.తాతాలు, కేఎంఎస్ఏ స్వామి, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



'మొంథా' తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు ఇప్పించండి

- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి
- ఆర్టీజీఎస్ ముందస్తు హెచ్చరికలతో నష్టాన్ని తగ్గించారు
- సీఎంను ప్రశంసించిన కేంద్ర బృందం

మొంథా తుపాను ప్రభావాన్ని కేంద్ర బృందానికి చూపుతున్న చంద్రబాబు

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం జరిగిందని, దాదాపు 10 లక్షల మందిపై ప్రభావం పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రహదారులు, విద్యుత్, మౌలిక సౌకర్యాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. 'తీరప్రాంత కోత నివారణ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో పనులకు రూ.203 కోట్లు, శ్రీకాకుళానికి రూ.98 కోట్లు కేటాయించేలా చూడాలి. పిడుగుపాటు హెచ్చరికల వ్యవస్థ, లైటెనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించాలి' అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు నేతృత్వంలోని కేంద్రబృందం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన తర్వాత మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి వారికి మొంథా తుపాను నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. తుపాను నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి.. ఉదారంగా రాష్ట్రాన్ని ఆదుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. తుపాను నష్టానికి సంబంధించిన తుది అంచనాల్ని రెండు రోజుల్లో కేంద్రానికి పంపిస్తున్నామని, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలు సవరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలన్నారు.

★ వైకాపా హయాంలో విపత్తు నిధిని కూడా దారి మళ్లించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు నిలిపేశారని.. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

★ ఆర్టీజీఎస్ సాయంతో తుపానుపై ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో శంకుస్థాపన.. ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం

- కర్నూలులో సిద్ధమవుతున్న ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బెవరేజెస్ యూనిట్
- మా ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం
- పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 87 ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో అనుసంధానం

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్త అనుదీప్

ఈనాడు, ఒంగోలు: "కర్నూలు జిల్లాలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద బెవరేజెస్ యూనిట్ రిలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరులో శంకుస్థాపన జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రారంభోత్సవం చేసేలా పనులు సాగుతున్నాయి. మా ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఇదొక ఉదాహరణ" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచే రాష్ట్రంలోని 87 ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచంలో రెండోది, దేశంలో అతి పెద్దదైన బెవరేజెస్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో వేగంగా చేస్తున్నామని రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు అర్జున్ బసు ముఖ్యమంత్రితో చెప్పారు. ఐదు వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే నలభై శాతం పూర్తయ్యాయని వివరించారు. విద్యుత్తు, నీరు, రహదారి సౌకర్యం వంటివి కూడా పూర్తయితే వచ్చే ఫిబ్రవరి నాటికే ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

20 మందికి పని కల్పిస్తున్నా: మైథిలి, చిత్తూరు
వేస్ట్ ఆయిల్‌ను రీసైక్లింగ్ చేసే యూనిట్ ప్రారంభించా. 'వన్ ఉమన్- వన్ ఆంత్రప్రెన్యూర్' కింద దరఖాస్తు చేస్తే అవకాశం లభించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 మందికి ఉపాధి కల్పించడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు: మైథిలిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలంతా రాణించాలి.

ఏపీఐఐసీ దారి చూపింది: టి.అనుదీప్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త
బీటెక్ చదివాక వ్యాపారం చేయాలని ఆసక్తి ఉన్నప్పటికీ ఏ దారి కనిపించలేదు. ఏపీఐఐసీ వారిని సంప్రదిస్తే, ప్రాజెక్టు గురించి సవివరంగా చెప్పి సహకరించారు. ఈ నెలలో వాటర్ బాటిల్ తయారీ యూనిట్ పెడుతున్నాను.

చంద్రబాబు: ప్లగ్ అండ్ ప్లే విధానంలో షెడ్లు వేయడంతో పాటు అన్ని రకాల యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నాం. వ్యాపారం చేయాలని సంకల్పంతో అడుగులు వేస్తున్న అనుదీప్‌కి శుభాకాంక్షలు.

'భాగస్వామ్య' పండుగకు సిద్ధం

నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు ప్రాంగణ ముఖద్వారంపై లోగో

అతిథులకు సిద్ధం చేస్తున్న హాలు

ఈనాడు-విశాఖపట్నం, వన్‌టౌన్-న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'భాగస్వామ్య సదస్సు' పండుగకు విశాఖ సిద్ధమైంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏపీ పార్టనర్‌షిప్ సమిట్‌కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం (టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్) నినాదంతో నిర్వహించే సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ మైదానం వేదిక కానుంది. ఇక్కడ జర్మన్ హ్యాంగర్లతో 8 భారీ ప్రత్యేక హాళ్లను సిద్ధంచేశారు. దేశ, విదేశాల ప్రతినిధులు సందర్శించే ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, నగరంలో కూడళ్లు, బీచ్ రోడ్డును సుందరీకరించారు. విశాఖలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రముఖ హోటళ్లలో అతిథుల కోసం 1,200 గదులతోపాటు, 800 కార్లను సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా లోగో: సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లోగో.. పోటీతత్వాన్ని వేగవంతం చేయడం, ప్రపంచీకరణ, సమ్మిళితం, స్థిరత్వం, నమ్మకం అనే ఇతివృత్తాల్ని సూచిస్తోంది. భాగస్వామ్యాలు వ్యూహాత్మకంగా ఎలా నడిపిస్తాయి? ఆర్థికాభివృద్ధిని ఎలా పెంపొందిస్తాయో? భారతదేశానికి సంపన్న భవిష్యత్‌ను ఎలా నిర్మిస్తుందో అర్థమయ్యేలా లోగోకు రూపకల్పన చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ అవకాశాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆకర్షణీయ పెట్టుబడి అవకాశాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ), పునరుత్పాదక శక్తి, వేగవంతమైన అనుమతులు, వనరులను తెలిపేలా ఏడు చిత్రాలను పొందుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైనదని సూచించేలా ఆరెంజ్, ఆకుపచ్చ(భారతీయ జెండా) ప్రతిబింబించే రంగులున్నాయి. మధ్యలో తిరుగుతున్న గ్లోబ్ దర్శనమిస్తోంది.

ప్రతినిధులకు సీఎం విందు: నేటి రాత్రికి సీఎం చంద్రబాబు విశాఖ చేరుకుంటారు. పోర్టు అతిథిగృహంలో బసచేస్తారు. 13న నోవోటెల్ హోటల్లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశం, సదస్సు ఏర్పాట్లపై సమీక్షల్లో పాల్గొంటారు. అదేరోజు రాత్రి రాడిసన్‌బ్లూ హోటల్లో నిర్వహించనున్న మెగా డిన్నర్‌కు హాజరవుతారు. సదస్సును ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ 14న ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో దిల్లీ నుంచి విశాఖ రానున్నారు. అదేరోజు ఉదయం గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తారు.

33 మంది విదేశీ మంత్రులు: సదస్సు సెషన్లలో కీలక ఉపన్యాసాలిచ్చేందుకు 47 మంది స్పీకర్లు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. వీరంతా 13కల్లా విశాఖ చేరుకుంటారు. మరో 47 మంది రాయబారులు, 33 మంది విదేశీ మంత్రులొస్తున్నారు. తూర్పు, ఈశాన్య ఆసియాతో పాటు అరబ్ దేశాల నుంచి భారీ సంఖ్యలో పారిశ్రామికవేత్తల బృందాలు రానున్నాయి.

◆ సదస్సు జరిగే తేదీలు	: నవంబరు 14, 15
◆ ఒప్పందాలు చేసుకునే రంగాలు	: 11
◆ పాల్గొననున్న దేశాలు	: 45
◆ ఒప్పందాలు	: 410
◆ పెట్టుబడులు	: రూ.9.76 లక్షల కోట్లు
◆ ఉద్యోగ అవకాశాలు	: 7.48 లక్షలపైగా
◆ ఇప్పటి వరకు అయిన రిజిస్ట్రేషన్లు	: సుమారు 2 వేలు

దుబ్బిగానిపల్లి, మురుగుమ్మిలకు జాతీయ జల అవార్డులు

18న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

ఈనాడు, దిల్లీ: కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో ఏపీలోని అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లి, ప్రకాశం జిల్లా మురుగుమ్మి.. ఉత్తమ గ్రామ పంచాయతీల విభాగంలో తొలి 2 స్థానాలనూ సొంతం చేసుకున్నాయి. నీటి సంరక్షణకు అద్భుతంగా పనిచేసిన వ్యక్తులకు కేటాయించిన అవార్డుకు రాష్ట్రానికి చెందిన పొదిలి రాజశేఖర్‌రాజు ఎంపికయ్యారు. ఈనెల 18న దిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్తమ రాష్ట్రం, జిల్లా, పట్టణ స్థానిక సంస్థలు, సంస్థలు, నీటి వినియోగ సంఘాలు, పౌర సంఘాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, వ్యక్తిగత విభాగంలో 46 అవార్డులు ప్రకటించగా రాష్ట్రానికి 3 దక్కాయి. జల్ సంజయ్ జన్ భాగీదారి కార్యక్రమం అమలులో ప్రోత్సాహకర పనితీరును కనబరిచిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి రూ.2 కోట్ల నగదు బహుమతిని దక్కించుకుంది. జిల్లాల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.. దక్షిణ జోన్‌లో 12వ ర్యాంకు సాధించి రూ.25 లక్షల బహుమతి గెలుచుకొంది.

హాయ్‌ల్యాండ్‌కు తరలింపు నిర్ణయంపై రికార్డుల్లేవు

- ఏపీపీఎస్సీ తరఫున హైకోర్టుకు నివేదించిన ఏజీ
- కమిషన్ అధికారుల తీరుపై ధర్మాసనం ఆగ్రహం
- సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో నిర్వహించాలని ఎవరు నిర్ణయం తీసుకున్నారో చెప్పేందుకు ఏపీపీఎస్సీ వద్ద రికార్డులు లేవని ఏపీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. 2021 డిసెంబర్ 5న జవాబుపత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లి.. 2022 ఫిబ్రవరి 26న తిరిగి ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకొచ్చారని చెప్పారు. సొమ్ము చెల్లించేందుకు జారీ చేసిన చెక్కుల జిరాక్స్‌లు ఉన్నాయని, ఎందుకోసం ఆ సొమ్ము చెల్లించారనే వివరాలు లేవని వివరించారు. ఏపీపీఎస్సీ కార్యాలయంతోపాటు మరో రెండు ప్రభుత్వ కళాశాలల్లో 2022 మార్చి నుంచి మే వరకు మూల్యాంకనం నిర్వహించారని, అందుకోసం అదనంగా ఓఎంఆర్ షీట్లు, బార్‌కోడ్లు, కంట్రోల్ బండిల్స్ ముద్రించారని తెలిపారు. కోర్టు లేవనెత్తిన సందేహాలకు స్పష్టత ఇస్తూ.. అదనపు కార్యదర్శి అఫిడవిట్ వేయడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కార్యదర్శి ఎందుకు ప్రమాణ పత్రం వేయలేదని ప్రశ్నించింది. స్వీయ ప్రమాణపత్రంతో అదనపు అఫిడవిట్ వేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ అధికారులు ఇకనైనా పారదర్శకంగా వ్యవహరించాలని.. ఏదైనా తప్పు జరిగితే సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024లో తీర్పిచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టుల మృతి

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని బీజాపుర్ జిల్లా నేషనల్ పార్క్ అడవుల్లో మంగళవారం ఉదయం నుంచి భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీజాపుర్, దంతెవాడ జిల్లాల నుంచి డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్(స్టేట్ టాస్క్‌ఫోర్స్) బృందాలు సంయుక్తంగా అక్కడి అడవుల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఇరువర్గాల నడుమ భారీగా కాల్పులు కొనసాగాయి. బలగాలు.. ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు, ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో దాక్కున్న, పరారైన మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. బలగాలు వెనక్కి వచ్చిన తరువాత పూర్తి సమాచారం వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్‌కౌంటర్లో మద్దేడు ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి బుచ్చన్నతోపాటు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ మృతి చెందినట్లు తెలుస్తోంది.

రైళ్లల్లో పోలీసుల తనిఖీ

గోపాలపట్నం, న్యూస్‌టుడే : దిల్లీ పేలుడు ఘటనతో కేంద్ర ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గోపాలపట్నం పోలీసులు సంయుక్తంగా మంగళవారం రాత్రి సింహాచలం(గోపాలపట్నం) రైల్వేస్టేషన్‌లో, రైళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో మర్రిపాలెం ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

దువ్వాడలో..

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన బాంబు పేలుడు ఘటనతో అప్రమత్తమైన ఆర్పీఎఫ్ మంగళవారం దువ్వాడ రైల్వేస్టేషన్, రైళ్లలో తనిఖీలు చేపట్టారు. స్టేషన్‌లో కార్యకలాపాలు, రైళ్లలో అనుమానితులను నిశితంగా పరిశీలించారు. దువ్వాడ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బీవీ రమణ ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

రైల్లో తనిఖీ చేస్తున్న రైల్వే పోలీసులు

నాయీ బ్రాహ్మణులకు ప్రభుత్వం పెద్దపీట

ప్రమాణస్వీకారం చేస్తున్న నాయీబ్రాహ్మణ నూతన కార్యవర్గ సభ్యులు

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 52వ వార్డు కరాసలోని శ్రీదుర్గా వేమన సంక్షేమ కల్యాణ మండపంలో విశాఖపట్నం జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గసభ్యుల నియామకం జరిగింది. గౌరవ అధ్యక్షులు ఎం.రమణ, అధ్యక్షులుగా కె.గణపతిరావు, ప్రధాన కార్యదర్శిగా నరవ పైడిరాజు, అధికార ప్రతినిధిగా బి.వెంకట్రావు, మహిళా అధ్యక్షురాలిగా కళావతి, వర్కింగ్ అధ్యక్షుడిగా సీహెచ్ సూర్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌ఛార్జులుగా జి.కరుణాకర్, బి.సన్యాసిరావు, టి.సుందరరావు, కె.సన్యాసిరావు, కె.ప్రసాద్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, రాష్ట్ర తెదేపా కార్యదర్శి డి.రామారావు, జిల్లా భాజపా అధ్యక్షులు పరశురామరాజు, కార్పొరేటర్ బొమ్మిడి రమణ, పారిశ్రామికవేత్త సంజయ్‌కుమార్, డీఎస్పీ పీపీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి.గిరీషా ఎంపికైనట్లు పాఠశాల పీడీలు ఇస్మాయిల్, నర్సింహమూర్తి తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో గిరీషాను హెచ్‌ఎం కాంతం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. పదో తరగతి చదువుతున్న గిరీషా ఇటీవల జరిగిన స్కూల్ ఫెడరేషన్ 17 ఏళ్ల లోపు బాలికల విభాగంలో అద్భుత ప్రతిభ చూపిందని పేర్కొన్నారు. త్వరలో విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు గిరీషా ఎంపికవడం సంతోషంగా ఉందన్నారు.

ఖోఖో పోటీలకు ఎంపికైన డి.గిరీషాతో హెచ్‌ఎం కాంతం, పీడీలు ఇస్మాయిల్, నర్సింహమూర్తి

ఘనంగా గరిడీ ఉత్సవం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆధ్వర్యంలో గరిడీ ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గోపాలపట్నంలోని ఆయన నివాసంలో తోడపు ఎద్దుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాదయాత్రగా సింహాచలం శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి బయలుదేరారు. కార్యక్రమంలో మేయర్ పి.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, వెంకటరమేశ్‌లతోపాటు నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. మంగళవారం మర్రిపాలెం వుడాలేవుట్‌లోని పీఎఫ్ కార్యాలయం వద్ద విశాఖ రీజియన్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్రావు, వి.వి.కె.రాయ్, పైడిరాజురెడ్డి, శ్రీరాములు, జోగారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అధికారుల ఆరా

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం ఏడు వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై జీవీఎంసీ వర్క్స్ విభాగం అధికారులు ఆరా తీశారు. ఈ మేరకు గుల్లలపాలెం వార్డు కార్యాలయంలో ఈఈ ప్రసన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న భవనాలు, డ్రైనేజీ నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయో వాకబు చేశారు. సమావేశంలో డీఈ రామసుబ్బారావు, ఇన్‌ఛార్జి డీఈ సంతోష్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

డే పాస్ గడువు ఇక 24 గంటలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో అమలులో ఉన్న ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్ (డే పాస్) గడువును 24 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ప్రవీణ మంగళవారం తెలిపారు. పర్యాటకులు, సాధారణ ప్రయాణికులు ఈ టికెట్ తీసుకున్న సమయం నుంచి మరుసటి రోజు అదే సమయం వరకు నగర పరిధిలో ప్రయాణించవచ్చన్నారు. గతంలో ఈ టికెట్‌ను ఏ సమయంలో తీసుకున్నా.. రాత్రి 11.59 గంటల వరకే చెల్లుబాటు అయ్యేదని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు, బస్ స్టేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

వృద్ధుడిపై దాడి కేసులో నలుగురి అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే : పాత విభేదాల కారణంగా వృద్ధుడిపై దాడిచేసిన కేసులో నలుగురు నిందితులను మంగళవారం గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. క్రైం సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 6న నాతయ్యపాలెంలో అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్న డి.వెంకటరావు మద్యం తాగుతున్న సమయంలో నలుగురు వ్యక్తులు అక్కడికొచ్చి కత్తులతో దాడి చేసి గాయపర్చారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు పాత కక్షలతో వెంకటరావును చంపడానికి ఇదే ప్రాంతానికి చెందిన కె.మల్లేశ్వరరావు, సురేశ్, రాజు, జగన్నాథంలు పథకం వేసినట్లు తేలింది. ఎట్టకేలకు వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. గాజువాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంప్రదాయాలు కాపాడుకోవడం కీలకం

విప్ గణబాబుతో పాదయాత్రలో పాల్గొన్న మేయర్ పీలా శ్రీనివాసరావు

సింహాచలం: పూర్వీకుల నుంచి కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అభిప్రాయపడ్డారు. ఆయన కుటుంబ ఆచారం ప్రకారం మంగళవారం గోపాలపట్నం నుంచి తోడపెద్దులతో కాలినడకన సింహగిరికి వచ్చి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాలకు పూర్వీకుల సంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గణబాబు ఆహ్వానం మేరకు పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు సింహగిరికి వచ్చి అతిథి గృహాల వద్ద జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు.

పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ధర్మ సత్రం కూడలిలో శ్రీ బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు భోజన పొట్లాలు పంపిణీ చేశారు. సంఘ సభ్యురాలు పప్పల చంద్రకళ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సంఘ ప్రతినిధులు బలిరెడ్డి పద్మావతి, తలారి లలిత కుమారి, పద్మ, చిత్త శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బీసీ.. ఓబీసీల సంక్షేమానికి కృషి

ఎన్ఏడీకూడలి: జీవీఎంసీ 52వ వార్డు శాంతినగర్‌కి చెందిన పాండ్రంగి రుక్మాకరరావు ఉమ్మడి విశాఖ జిల్లా బీసీ, ఓబీసీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మంగళవారం నగరంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయనను కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల పిల్లలకు వివిధ రకాల క్రీడల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తానన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

అగనంపూడి, న్యూస్‌టుడే : యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆ బ్యాంకు అగనంపూడి శాఖ నిర్వహణాధికారిణి గుడివాడ సుధారాణి తెలిపారు. మంగళవారం బ్యాంకు 107 వార్షికోత్సవాన్ని ఆమె ప్రారంభించారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ, డ్వాక్రా సీఈవో ఎం.కొండమ్మ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని దువ్వాడ శాఖ యూనియన్ బ్యాంకు మేనేజర్ జి.అప్పారావు అన్నారు. బ్యాంకు 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం కూర్మన్నపాలెం వద్దనున్న బ్రాంచిలో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అగనంపూడిలో వేడుకలను ప్రారంభిస్తున్న సుధారాణి

చట్టివానిపాలెం బ్రాంచిలో..

చట్టివానిపాలెంలో..

గాజువాక: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) 107వ వ్యవస్థాపక దినోత్సవం గాజువాక చట్టివానిపాలెం బ్రాంచిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచి సీనియర్ మేనేజర్ పల్లా ప్రసాద్ కేక్ కోసి మిఠాయిలు పంచి పెట్టారు. వీఈపీ జెడ్ బ్రాంచిలోనూ బీఎం అప్పారావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పండూరు గోవిందరావు, వెంకటబాబు, గౌరీ, శంకర్, నాగేశ్వరరావు, జయ పాల్గొన్నారు.

శివలింగానికి వెండి నాగాభరణం బహూకరణ

కూర్మన్నపాలెం(వడ్లపూడి), న్యూస్‌టుడే: వడ్లపూడిలో వేంచేసిన సీతా రామలింగేశ్వర ఆలయంలో కొలువుదీరిన బ్రహ్మసూత్ర శివలింగానికి నాలుగు కిలలో వెండి నాగాభరణం మంగళవారం దాత నెక్కంటి శ్రీనివాస్ బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించి శివునికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అబుల్ కలాంకు నివాళులు

నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నేతలు ఘన నివాళులర్పించారు. తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు తమిరె శివప్రసాద్‌లు కొనియాడారు. ★ గాజువాక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలోనూ కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు అధ్యక్షతన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా జరిపారు.

(c) eenadu

వెనుక నేత.. ముందు మేత

ఉంగరాడమెట్ట గ్రామ సమీపంలో కంకర అక్రమ తవ్వకాలతో ఏర్పడిన బావి

కొండలు కనిపిస్తే కాజేస్తారు.. కంకర దొరికిందా క్షణాల్లో తరలిస్తారు.. రాత్రయితే చాలు వాహనాల్లో వాలిపోతారు.. రేగిడి మండలంలోని పలు గ్రామాల పరిధిలో కొన్నేళ్లుగా ఈ తంతు సాగుతోంది. నేతల అండ.. అధికారుల సహకారంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

పోలీస్ స్టేషన్ సమీపంలోనే..

మండలంలోని ఉంగరాడమెట్ట సమీపంలో పెద్దఎత్తున కంకర నిల్వలున్నాయి. భారీగా రాళ్లు దొరుకుతాయి. దీంతో కొందరి కళ్లు పడ్డాయి. ఇప్పటికే పెద్దఎత్తున తవ్వేశారు. రెండు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన కొండ ప్రాంతంలో భారీ గోతులు ఏర్పడ్డాయి. పోలీస్‌స్టేషన్‌కు కిలోమీటర్ల దూరంలోనే ఈ పరిస్థితి ఉంది. రాజాం పురపాలికకు తాగునీరు అందించే ఓవర్‌హెడ్ ట్యాంకుకు వెళ్లే దారిలో తవ్వకాల కారణంగా పైపులైన్ దెబ్బతింది. చెరువుల్లా ఏర్పడిన గుంతల్లో నీరు చేరి, ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మరోవైపు ఒక్కో లోడును రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు అమ్మేస్తున్నారు. ఇంత జరుగుతున్నా నిఘా కొరవడుతోంది. పోలీసులకు సమాచారం ఇచ్చామని, అడ్డుకుంటామని తహసీల్దారు కృష్ణలత తెలిపారు. – న్యూస్‌టుడే, రేగిడి

జనవరి 27న పోలమాంబ ఉత్సవం

శంబర(మక్కువ), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ జాతర తేదీలను మంగళవారం ఖరారు చేశారు. చదురుగుడి ఆలయ ఆవరణలో ఈవో బి.శ్రీనివాస్, పెద్దల సమక్షంలో తేదీలను నిర్ణయించారు. జనవరి 26న తొలేళ్లు, 27న సిరిమానోత్సవం, 28న అంపకోత్సవం నిర్వహించనున్నారు. అంతకుముందు పోలమాంబ మేనత్త అయిన పెద పోలమాంబను డిసెంబరు 29న గ్రామానికి తీసుకువచ్చి వారంపాటు పూజలు చేస్తారు. జనవరి 5న పెద్దమ్మవారి తొలేళ్లు, 6న ప్రధాన ఉత్సవం, 7న అంపకోత్సవం చేపడతారు. అదే రోజు చిన్నమ్మవారిని(పోలమాంబ) గ్రామానికి తీసుకొచ్చేందుకు చాటింపు వేస్తారు. జనవరి 12 నుంచి రెండు వారాల పాటు పూజలు సాగనున్నాయి. అదే నెల 26, 27, 28న జాతర జరుగుతుంది. సర్పంచి వి.సింహాచలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పోలినాయుడు, ఉప సర్పంచి అల్లు వెంకటరమణ, ధర్మకర్త నైదాన తిరుపతిరావు, మాజీ ఛైర్మన్లు పూడి దాలినాయుడు, గెంజి కాశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

1 'మీ వద్ద అసైన్డ్ భూములున్నాయని తెలిసింది. ఎంతకాలం ఉన్నా పెద్దగా ఉపయోగం ఉండదు. సాగు చేసి ఫలసాయం అనుభవించడానికే పనికొస్తాయి. మాకు అమ్మేస్తే అన్నీ చూసుకుంటాం. మీకు ఇబ్బంది లేకుండా చూస్తాం.'

2 'మీరు అంగీకరిస్తే ఒప్పందం చేసుకుందాం. ఎకరాకు రూ.40 లక్షలిస్తాం. అడ్వాన్స్‌గా రూ.8 లక్షలు చెల్లిస్తాం. రాయలసీమకు చెందిన ఓ సారు కొనడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక మీ ఇష్టం.'

3 'మాకు పెద్ద దిక్కు సర్పంచే. అన్న చెప్పినట్లే వింటాం. మాకు పదెకరాలుంది. మీరు నలభై ఎకరాల వరకు కావాలంటున్నారు. మిగిలిన వారితోనూ మాట్లాడండి. ఎకరానికి రూ.10 లక్షలైనా అడ్వాన్స్‌గా ఇస్తే ఒప్పంద పత్రం రాసుకుందాం'

4 ఇదీ భోగాపురం, డెంకాడ మండలాల్లోని పలు గ్రామాల్లో ఉన్న అసైన్డ్ భూముల యజమానులకు, భూ దళారులకు మధ్య ఇటీవల జరిగిన సంభాషణలు.

అసైన్డ్‌లో వాలిపోతారు.. అక్రమంగా కాజేస్తారు!!

– ఈనాడు, విజయనగరం

జిల్లా సరిహద్దు మండలాల్లోని అసైన్డ్ భూములకు రోజురోజుకూ గిరాకీ పెరుగుతోంది. విశాఖకు గూగుల్ సంస్థ వస్తుండడం, అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధం కావడంతో దళారీలు వాటిపై కన్నేశారు. రూ.లక్షల్లో ముట్టజెపుతూ రాయించేసుకుంటున్నారు. భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో ఈ అక్రమాలు సాగుతున్నాయి.

భోగాపురం సమీపంలో గుర్తించిన అసైన్డ్ భూములు

జిల్లాలో పరిస్థితి ఇదీ..(ఎకరాల్లో)	★ గుర్తించిన ఫ్రీహోల్డ్ భూములు: 7767.67	ఈ మూడు మండలాల్లో: 2వేలు	గత ప్రభుత్వ హయాంలో రిజిస్ట్రేషన్లు: 48	చేతులు మారేందుకు సిద్ధమైన అసైన్డ్ ల్యాండ్స్: 1200	తాజాగా ఒప్పందాలు: 40

ముందుగా ఒప్పందాలు..

సాధారణంగా ఈ భూములను అమ్మేందుకు వీలు లేదు. వ్యవసాయం చేసుకోవచ్చు. కానీ చేతులుమారిపోతున్నాయి. ఇప్పటికే ఫ్రీహోల్డ్ ల్యాండ్స్ అమ్మకాలపై నిషేధించారు. దీంతో వీటిపై కన్నేశారు. కొందరైతే నేతలు, అధికారుల సహకారంతో వారసులు, కుటుంబ సభ్యుల పేరిట రాయించుకుంటున్నారు. ఈమేరకు ముందుగానే ఒప్పంద పత్రాలు సిద్ధం చేస్తున్నారు. అడ్వాన్స్‌లు చెల్లిస్తున్నారు.

యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

అరసాడలో బయోగ్యాస్ ప్లాంటుకు సీఎం శంకుస్థాపన

శిలాఫలకం వద్ద మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ తదితరులు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, ఉపాధి కల్పించే స్థాయికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వంగర మండలం అరసాడలో రూ.102 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంట్‌కు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. పేదరికంలో పుట్టి, కష్టపడి ఉన్నత చదువులు చదివానని, చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఈ స్థాయికి వచ్చానని యువ పారిశ్రామికవేత్త, పీవీఎస్ గ్రూప్ ఎండీ పేడాడ రామ్మోహనరావు పేర్కొన్నారు. ఆయనను సీఎం అభినందించారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ 13.8 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంటుతో ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 5 వేల మంది రైతులకు ఉపాధి కలుగుతుందన్నారు. తొమ్మిది నెలల్లో పూర్తిచేసి వచ్చే దసరాకు ప్రారంభిస్తామన్నారు. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోండ్రు మురళీమోహన్, అదితి గజపతిరాజు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు. వీరంతా రాజాం తహసీల్దారు కార్యాలయం నుంచి వీక్షించారు.

భూమిని కాపాడే బొమ్మ.. బహుమతులు తెచ్చిందమ్మ


శ్రీహిత వేసిన బొమ్మ


దీపక్ కుమార్ గీసిన సేవ్ ఎనర్జీ చిత్రం

ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో బాలలు

భారత ప్రభుత్వం, విద్యుత్తు మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ పెయింటింగ్ కాంపిటేషన్ ఆన్ పవర్ కన్జర్వేషన్-2025 పోటీల్లో విజయనగరానికి చెందిన శ్రీహిత(ఏడో తరగతి), దీపక్‌కుమార్(తొమ్మిదో తరగతి) సత్తాచాటారు. విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి, జాతీయస్థాయికి అర్హత సాధించారు. 'సేవ్ ఎనర్జీ-సేవ్ ఎర్త్' అంశంపై వీరు గీసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రం నుంచి 119 మందిని ఎంపిక చేయగా జిల్లా నుంచి వీరిద్దరున్నారు. మంగళవారం పాఠశాలలో అభినందించారు. – న్యూస్‌టుడే, విద్యావిభాగం

చెత్త వేస్తే రూ.లక్ష జరిమానా

ఈనాడు, విజయనగరం: పట్టణాల్లో రోడ్ల పక్క చెత్త వేస్తే రూ.లక్ష జరిమానా విధించాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలన్నారు. మంగళవారం నగరపాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీ అధికారులతో తన కార్యాలయంలో సమావేశమయ్యారు. పారిశుద్ధ్యం, సిబ్బంది, వాహనాలు, చెత్త నిర్వహణ, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణం, అన్న క్యాంటీన్లపై సమీక్షించారు. వ్యర్థాల కారణంగా పర్యావరణానికి నష్టం జరుగుతోందని చెప్పారు. ప్రజలకు రక్షిత నీరు అందించాలని ఆదేశించారు. మురుగు శుద్ధి, చెత్త రీసైక్లింగ్‌పై ఆరా తీశారు. వర్షపు నీటి నిల్వకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్లు నల్లనయ్య, అప్పలరాజు, రామలక్ష్మి, శ్రీనివాసరావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

రహదారుల స్థితిగతులపై వారంలో నివేదిక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పంచాయతీల్లో రహదారుల స్థితిగతులపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. సీసీ, బీటీ, డబ్ల్యూబీఎం, మట్టిరోడ్ల పరిస్థితిపై వెంటనే సర్వే చేయాలన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. రక్షిత నీరు, పరీక్షలు, జల్‌జీవన్ మిషన్ తదితర అంశాలపై సూచనలు చేశారు. సీపీవో పి.బాలాజీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు శ్రీనివాసరావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

నేడు 8,793 ఇళ్లలో గృహ ప్రవేశాలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పూర్తయిన 8,793 ఇళ్లలో బుధవారం గృహప్రవేశాలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు బొండపల్లి మండలం అంబటివలసలో జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్ధిదారులకు తాళాలు అప్పగిస్తారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని గృహనిర్మాణశాఖ పీడీ మురళీమోహన్ తెలిపారు. మిగిలిన నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు. కొత్తవారికి మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.

TSR & TBK DEGREE & PG COLLEGE
(Affiliated to Andhra University, Recognised by APSCHE, Approved by UGC & AICTE)
D.NO. 27-1-235/1, MANGO GROVE, SRINAGAR, GAJUWAKA, VISAKHAPATNAM -530026
FEW SEATS ARE AVAILABLE IN PG & UG COURSES FOR 2025-26
PG COURSES
M.Sc.
M.Sc. Computer Science
M.Sc. Analytical Chemistry
M.Sc. Organic Chemistry
M.Sc. Microbiology
APPGCET - 2025 & WITHOUT APPGCET ARE ALSO ELIGIBLE
UG COURSES
BBA BCA
B.Com Computers
B.Sc Chemistry, Microbiology, Artifical Intelligence, Computer Science, Data Science, Quantam Technology, Bio-Technology
FOR SPOT ADMISSIONS CONTACT 9346434347, 9000451803

సింగపూర్ పాఠం.. నేర్చేందుకు పయనం

విదేశీ పర్యటనకు మన గురువులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సింగపూర్‌కు పంపించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు చెందిన పారశాం జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సిద్ధాంతం త్రినాథరావు, రావాడ జడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న పీడీ సూర్యనారాయణ వెళ్లనున్నారు. ఈనెల 27 నుంచి డిసెంబరు 2 వరకు అక్కడే ఉండనున్నారు.

మార్పు తెచ్చేలా..

విద్యావ్యవస్థలో వినూత్నమైన మార్పులు తీసుకురావాలన్నది ప్రభుత్వం ఆలోచన. అందుకోసమే మమ్మల్ని సింగపూర్ పర్యటనకు పంపేందుకు మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. వారం రోజుల వ్యవధిలో అక్కడి పాఠశాలలను సందర్శించి, వాళ్లు అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, నైపుణ్యాలు, పరిపాలనలో మెలకువలపై అధ్యయనం చేస్తాం. మన విద్యావిధానంలో మార్పు తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తాం.
– త్రినాథరావు, ప్రధానోపాధ్యాయుడు

మంచి అవకాశం..

మాకో మంచి అవకాశాన్ని కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్య, క్రీడల్లో వినూత్నమైన మార్పులు అవసరం. ఆ దిశగా అడుగులు వేసేందుకు సరికొత్త విధానాలు రావాలి. ఈ పర్యటన కొత్త అధ్యయనానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. అక్కడ అవగాహన పెంచుకుని, మా విద్యార్థులకు తెలియజేస్తాం. – ఎన్.సూర్యనారాయణ పీడీ

'స్టూడెంట్స్ అసెంబ్లీ'కి 21 మంది

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీ' నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఎంపికైన వారందరికీ ఈనెల 24న రిజిస్ట్రేషన్, 25న శిక్షణ, 26న అమరావతిలో ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గతనెల 21 నుంచి ఈనెల 1 వరకు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల వారు పాల్గొన్నారు. మండలస్థాయిలో పౌరహక్కులు-పౌరుల బాధ్యత, మానవ అభివృద్ధికి చట్టాల రూపకల్పన, స్వాతంత్ర్య ఉద్యమం అంశాలపై పోటీలు పెట్టారు. నియోజకవర్గస్థాయిలో రాజ్యాంగ రూపకల్పన వెనుక చరిత్ర, వికసిత్ ఆంధ్రప్రదేశ్ అంశాలపై నిర్వహించారు. వీటిల్లో ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేశారు. జిల్లాలోని ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురు చొప్పున 21 మందిని ఎంపిక చేశారు. ఇందులో ఏడుగురు పాల్గొనేందుకు అవకాశం దక్కనుందని డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు.

తాగి బండి నడిపితే జైలుకే

ముఖాముఖి

ఎస్పీ దామోదర్

ఈనాడు, విజయనగరం: మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్పీ ఏఆర్.దామోదర్ హెచ్చరించారు. ఇలా పట్టుబడిన వారికి ఇప్పటికే రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తున్నట్లు చెప్పారు. జైలుకు పంపిస్తే మార్పు వస్తుందని భావిస్తున్నామన్నారు. మంగళవారం ఆయన 'ఈనాడు'తో మాట్లాడారు. గంజాయి అక్రమ రవాణా, అమ్మకం, వినియోగం, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల అదుపునకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు.

వారిపై రౌడీషీట్లు..: గంజాయి అమ్మినా.. కొన్నా.. తాగినా.. కేసుల నమోదుతో పాటు రౌడీషీట్లు తెరుస్తాం. ఇలా గత రెండు నెలల్లో పది మందిని గుర్తించాం. కొన్నిచోట్ల చిరు దుకాణాల్లో సిగరెట్లు, చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతోంది. పట్టుబడితే ఉక్కుపాదం మోపుతాం. ★ మహిళలు, బాలికల భద్రతపై దృష్టిసారించాం. పోక్సో కేసు నిందితులకు యావజ్జీవ శిక్ష పడేలా న్యాయస్థానాలకు సాక్ష్యాలు సమర్పిస్తున్నాం.

చలానా కట్టాల్సిందే..

విజయనగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నట్లు గుర్తించాం. నగరపాలిక అధికారుల సహకారంతో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. చాలా మంది నిబంధనలు పాటించడం లేదు. సిగ్నల్స్ ఉన్నా వెళ్లిపోతున్నారు. చలానాలు వేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక నుంచి అక్కడికక్కడే వసూలు చేయాలని భావిస్తున్నాం. శిరస్త్రాణం ధరించకపోయినా, లైసెన్స్ లేకపోయినా, సిగ్నల్ దాటి వెళ్లినా, కారు సీటు బెల్టు పెట్టుకోకపోయినా, మితిమీరిన వేగంతో నడిపినా విధిగా జరిమానా కట్టిస్తాం.

వాహనాలు ఇవ్వొద్దు..

కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తున్నారు. అలాంటి వారే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వాహనాలు నడిపే మైనర్లను పట్టుకుని వారి కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తాం. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారుల్లో నిఘా పెట్టాం. ఆకతాయిలు, అర్ధరాత్రి వేళ విచ్చలవిడిగా తిరిగేవారిపై చర్యలు తప్పవు.

స్టేషన్ల సుందరీకరణ..

పోలీస్‌స్టేషన్ల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంచాలని ఆదేశించాం. చక్కటి వాతావరణంలో పనిచేయాలి. అప్పుడే ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అవకాశం ఉంటుంది. అన్నిచోట్లా మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు ఉండేలా చూస్తున్నాం. మహిళా హెల్ప్ డెస్క్‌లను బలోపేతం చేశాం.

కష్టాలు కనపడవా!!

వంగర మండలం గీతనాపల్లి గ్రామస్థులకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. మండలం మొత్తం సువర్ణముఖి నదికి ఒకవైపు ఉంటే.. గీతనాపల్లి మరోవైపు ఉంది. దీంతో కొండచాకరాపల్లిలోని సచివాలయానికి రావాలంటే బలిజిపేట, నారాయణపురం, గౌరీపురం మీదుగా సుమారు 20 కిలోమీటర్లు.. వంగర మండల కేంద్రానికి 35 కిలోమీటర్లు తిరిగి రావాల్సిన దుస్థితి. మడ్డువలస జలాశయం ఏర్పాటు కాకముందు నది దాటుకుంటూ కొప్పర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువుకునేవారు. జలాశయం నిర్మించాక.. నీరు నిల్వ ఉండడంతో వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో పడవ ప్రయాణమే దిక్కవుతోంది. ప్రతి సోమవారం కొప్పర గ్రామస్థులు గీతనాపల్లి మల్లేశ్వర దేవాలయానికి పడవపై వెళుతున్నారు. రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వంగర

నాటు పడవపై కొప్పర గ్రామస్థులు

(c) eenadu

తెలంగాణ రాష్ట్ర జట్టుకు జిల్లావాసి

శివరామకృష్ణ

తెర్లాం, న్యూస్‌టుడే: బీసీసీఐ నిర్వహించే బాలుర అండర్‌- 19 కూచ్‌ బిహార్‌ ట్రోఫీ 2025- 26 పోటీలకు తెర్లాం మండలం అమిటి గ్రామానికి చెందిన తెర్లి శివరామకృష్ణ తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఎంపికయ్యారు. ఈనెల 16 నుంచి 19 వరకు.. 23 నుంచి 26 వరకు బిహార్‌, ఝార్ఖండ్‌ జట్లతో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నట్లు తండ్రి శివుడునాయుడు చెప్పారు. శివరామకృష్ణ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటర్‌ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. తండ్రి హైదరాబాద్‌లో నార్కోటిక్‌ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్నారు.

పోలీసు కుటుంబాలకు చేయూత

చెక్కు అందిస్తున్న ఎస్పీ ఏఆర్‌ దామోదర్‌

విజయనగరం నేరవార్త విభాగం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో పనిచేస్తూ మరణించిన ఎస్సై వి.శ్రీనివాసరావు, అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్‌ నాగభూషణరావు కుటుంబాలకు 'చేయూత', కో-ఆపరేటివ్‌ చెక్కులను ఎస్పీ ఏఆర్‌ దామోదర్‌ మంగళవారం పోలీసు కార్యాలయంలో అందజేశారు. పూసపాటిరేగ స్టేషన్‌లో పనిచేస్తూ విజయవాడలో బందోబస్తు విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వి.శ్రీనివాసరావు కుటుంబానికి రూ.1.48 లక్షలు, బాడంగి స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నాగభూషణం కుటుంబానికి కో-ఆపరేటివ్‌ క్రెడిట్‌ సొసైటీ దామాషాన్ని రూ.1,18,794 చెక్కును, ఇతర ఖర్చుల నిమిత్తం మరో రూ.30 వేలు ఎస్పీ వారికి అందజేశారు.

సిక్కోలులో పుస్తక పండగ

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

పుస్తకాలను పరిశీలిస్తున్న యువత

సిక్కోలు పుస్తక మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్‌ మున్సిపల్‌ మైదానం సాహితీ ప్రియులతో సందడిగా మారింది. ఎమ్మెల్యే గొండు శంకర్‌ ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం పుస్తకాలు, ఇతర ప్రదర్శనలను తిలకించారు. సిక్కోలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్‌ కణుగుల సుధీర్‌, మాజీ ఎంపీ డా.దీవీజీ శంకరరావు ప్రసంగిస్తూ నేటి తరం వికాసానికి ఇలాంటి పుస్తక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. రచయిత నల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగిన సభలో నిర్వాహకులు కేదవరపు శ్రీనివాస్‌, గొంటి గిరిధర్‌, కంచరాన భుజంగరావు, సుధాకరరావు, అతిథులు మానాపురం రాజ చంద్రశేఖర్‌, ప్రొఫెసర్‌ డి.విష్ణుమూర్తి, రచయిత సికిలె స్వామినాయుడు, పలువురు కవులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

విజయనగరం అర్బన్‌, న్యూస్‌టుడే: ప్రైవేటు బ్యాంకులు తమ ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ మంగళవారం ఫెడరల్‌ బ్యాంకు బ్రాంచి వద్ద ఏఐబీఈఏ(ఆల్‌ ఇండియా బ్యాంక్‌ ఎంప్లాయిస్‌ అసోసియేషన్‌) సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకు శాఖల ఉద్యోగులు ధర్నా చేశారు. సిబ్బందిపై వేధింపులు ఆపాలని, ప్రైవేటు బ్యాంకులను జాతీయకరణ చేయాలని, వాటిలో ఉద్యోగుల నియామకాలు చేపట్టాలని డిమాండ్‌ చేశారు. కమిటీ అధ్యక్షుడు బి.వి.ప్రసాద్‌, కార్యదర్శి మురళీ శ్రీనివాస్‌, వివిధ ప్రైవేటు బ్యాంకుల నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న వివిధ బ్యాంకు శాఖల ఉద్యోగులు

రాజ్యాధికారంతోనే బహుజనుల సంక్షేమం

బీసీవై వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌

ఐక్యత చాటుతున్న రామచంద్రయాదవ్‌, వెంగళరావుయాదవ్‌, ఇతర నాయకులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: బహుజనుల రాజ్యాధికార దిశగా భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) ధర్మ పోరాటం చేస్తుందని వ్యవస్థాపకుడు బోడె రామచంద్రయాదవ్‌ చెప్పారు. విజయనగరం కొండకరకం సమీపంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్తిక వనభోజన మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌, తెలంగాణ రాష్ట్రాల్లో 85 శాతం ఉన్న బహుజన ప్రజలు రాజ్యాధికారం లేకపోవడంతో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారమే ముఖ్యమన్నారు. ప్రజాధనం దుర్వినియోగమైనా, సహజ వనరులు దోపిడీ చేసినా ప్రశ్నిస్తాని.. అణగారిన ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు మహేష్‌యాదవ్‌, రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావుయాదవ్‌, జిల్లా అధ్యక్షుడు మన్నాల కృష్ణయాదవ్‌, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇసరపు శేఖర్‌యాదవ్‌, ముమ్మురామలింగస్వామి తదితరులు పాల్గొని సంఘ ఐక్యతపై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు మన్నాల కృష్ణయాదవ్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వనసమారాధనకు శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించారు. ఇసరపు శేఖర్‌ యాదవ్‌ ఆధ్వర్యంలో బోడె రామచంద్రయాదవ్‌కు మద్దతుగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, గజమాలతో సత్కరించారు.

అమ్మకు అండగా..

గర్భిణులకు ప్రభుత్వ ప్రోత్సాహకం

న్యూస్‌టుడే, కొత్తవలస

గర్భిణులకు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన(పీఎంఎంవీవై) అమలు చేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడం, మరణాల సంఖ్య తగ్గించడం, పేద మహిళలకు కాన్పు సమయంలో ఖర్చులకు సాయం చేయడమే ఈ పథకం లక్ష్యం. అర్హత కలిగిన మహిళలు వారి పేర్లను నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. గతంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో దీన్ని తీసుకొచ్చారు.

తొలిసారి గర్భం దాల్చిన మహిళలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలి. మొదటి కాన్పులో మొత్తం రూ.5 వేలు నేరుగా మహిళ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. గర్భధారణ జరిగాక నమోదైతే రూ.3 వేలు, ఆరు నెలలకు పరీక్షలు చేసుకున్నప్పుడు రూ.2 వేలు, బిడ్డ పుట్టాక రూ.2 వేలు చెల్లిస్తారు. రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే రూ.6 వేలు పొందే అవకాశముంది. దీంతోపాటు పోషకాహారం కూడా అందిస్తారు.

గర్భిణుల వివరాలు తెలుసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్త

వీరు అర్హులు..? గర్భిణులు 18 ఏళ్లు నిండినవారై ఉండాలి. గర్భం దాల్చిన మూడు నెలల్లోపు పేర్లను సమీప అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి. తెల్ల రేషన్‌ కార్డు, ఆధార్‌, బ్యాంక్‌ ఖాతా జిరాక్స్‌ కాపీలు తప్పనిసరిగా ఉండాలి. తిరస్కరణకు గురైతే అంగన్‌వాడీని సంప్రదించాలి.

జిల్లాలో వివరాలు ఇవీ..

ఐసీడీఎస్‌ ప్రాజెక్టులు	11
అంగన్‌వాడీ కేంద్రాలు	2,499
గర్భిణులు	6,997
బాలింతలు	6,811
ఆరు నెలల లోపు పిల్లలు	6,678
మొత్తం లబ్ధిదారులు	72,773
పీఎంఎంవీవైకి ఇంతవరకు నమోదైనవారు	1919

అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కావాలి

ఈ పథకం గతంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలయ్యేది. కొన్నాళ్ల కిందట ఆ బాధ్యతను స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖకు అప్పగించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలను సంప్రదిస్తే కార్యకర్త లాగిన్‌ నుంచి పర్యవేక్షకురాలికి వివరాలు పంపుతారు. అవసరమైన మార్పులు చేసి ప్రాజెక్టు అధికారికి చేరవేస్తారు. జిల్లా అధికారులకు సమాచారం వెళ్లిన తర్వాత పథకం లబ్ధి మంజూరుకు చర్యలు తీసుకుంటారు. ఈ పథకం కింద లబ్ధికోసం జిల్లాలో సోమవారం నాటికి 1919 మంది పేర్లు నమోదుచేసుకున్నారు.

- విమలకుమారి, ఐసీడీఎస్‌ పీడీ, విజయనగరం

14న వెయిట్‌ లిఫ్టింగ్‌ పోటీలు

నెల్లిమర్ల: రాష్ట్రస్థాయి వెయిట్‌ లిఫ్టింగ్‌ పోటీలను మండలంలోని కొండవెలగాడలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెదేపా విశాఖ ఉత్తర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌, మండలాధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌ మంగళవారం తెలిపారు. అంతర జిల్లాలకు చెందిన మహిళలు, పురుషుల జూనియర్‌, సీనియర్‌ విభాగాల్లో పాల్గొనవచ్చన్నారు.

సీటీయూలో తరంగ్‌

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న విద్యార్థి ప్రతినిధులు

విజయనగరం విద్యావిభాగం: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో ఈ నెల 14న తరంగ్‌ 2025(ఫెస్ట్‌) నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం విద్యాలయంలో విద్యార్థి ప్రతినిధులు గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సాంకేతికతతోనే సుస్థిర అభివృద్ధి

మాట్లాడుతున్న జేఎన్‌టీయూ వీసీ సుబ్బారావు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధికి ఎంఎస్‌ఎంఈ రంగం కీలకపాత్ర పోషిస్తుందని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం ఉపకులపతి వి.వి.సుబ్బారావు అన్నారు. 'సాంకేతిక ఆవిష్కరణల ద్వారా ఎంఎస్‌ఎంఈల బలోపేతం- మేధోసంపత్తి హక్కులు, సాంకేతిక బదిలీ-వాణిజ్యీకరణ' అంశంపై విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యశాలలో ప్రధాన అతిథిగా ప్రసంగించారు. విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు సృజనాత్మకతను పెంపొందించుకుని, కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్‌ జి.జయసుమ మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లకు సాంకేతిక సహకారం అందించడంలో జాతీయ సంస్థ ఎన్‌ఆర్‌డీసీ తోడ్పాటు, విశ్వవిద్యాలయం సంస్థతో కొనసాగిస్తున్న భాగస్వామ్యాన్ని వివరించారు. జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ, ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌, జేఎన్‌టీయూ జీవీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌ఆర్‌డీసీ విభాగాధిపతి బి.కె.సాహు, ఛాంబర్‌ ఆఫ్‌ కామర్స్‌ అధ్యక్షుడు కపగంటి శ్రీనివాస్‌, ఎంఎస్‌ఎంఈ ప్రతినిధులు, వ్యాపార వేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీ వారీగా రైతుల కోసం ప్రణాళిక

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్‌ నాగార్జున

విజయనగరం అర్బన్‌, న్యూస్‌టుడే: సొసైటీల ద్వారా రైతులకు లబ్ధిచేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) ఛైర్మన్‌ కిమిడి నాగార్జున తెలిపారు. జిల్లాలో నూతనంగా నియమితులైన 46 పీఏసీఎస్‌ అధ్యక్షులకు మంగళవారం ఓ ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయాలన్నారు. రాబోయే కాలంలో వ్యవస్థ బలోపేతానికి పాలక వర్గాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిపాజిట్లపై అధిక వడ్డీ విషయమై గ్రామస్థాయి నుంచి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్‌, డీసీసీబీ సీఈవో సి.హెచ్‌.ఉమామహేశ్వరరావు, జీఎం బీఎస్‌ఎస్‌ ప్రసాద్‌, రిజిస్ట్రార్‌ ఈశ్వరరావు, ఆప్కాబ్‌ సీటీటీ డైరెక్టర్‌ జి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. కృషిచేస్తామన్నారు.

మద్దతు ధర దక్కేలా.. రైతు కష్టాలు తీరేలా

రాజాంలో నేడు పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజాం, న్యూస్‌టుడే: పత్తి రైతులు దళారుల వద్ద మోసపోకూడదని, మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా జిల్లాలో రాజాం వ్యవసాయ మార్కెట్‌ కమిటీలో భారత పత్తి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారు. రాజాం, బాడంగి, బొబ్బిలి, తెర్లాం, దత్తిరాజేరు, గజపతినగరం, మెరకముడిదం, మెంటాడ, వేపాడ, నెల్లిమర్ల, రామభద్రపురం, రేగిడి, సంతకవిటి, తెర్లాం మండలాల్లో 6,234 ఎకరాల్లో పత్తి సాగవగా.. 5,298.70 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు.

క్వింటా రూ.8,110.. పొడుగు పింజ రకం పత్తి మద్దతు ధర క్వింటాకు రూ.8,110.. పొట్టి పింజ రకం క్వింటా రూ.7,710గా ప్రకటించారు. తేమ 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలి. కపాస్‌ కిసాన్‌ యాప్‌లో నమోదు చేసుకుని, స్లాట్‌ బుకింగ్‌ చేసుకోవాలి. సూచించిన సమయానికి తీసుకెళ్లి విక్రయించాలి. గుడ్డి పత్తి కాయలు, రంగుమారిన, పురుగుపట్టిన, ముడుచుకుపోయిన కాయలను వేరుచేసి తేవాలి. శుభ్రం చేసుకోవాలి. పంట విక్రయించిన రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారు. మార్కెట్లో పత్తి రేటు మద్దతు ధర కంటే తక్కువ ఉన్నంత కాలం సీసీఐ కొనుగోలు చేస్తుంది. రాజాంలో అధికారికంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ ప్రారంభించనున్నారు. దీనికి అనుబంధంగా రామభద్రపురంలోని జన్నింగ్‌ మిల్లులోనూ కొనుగోలు చేస్తారు. రైతులకు రవాణా భారం తగ్గించేందుకు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్‌ అధికారి రవికిరణ్‌ తెలిపారు.

యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

అసెట్‌ రికవరీ బ్రాంచ్‌, డోర్‌ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్‌ బిల్డింగ్‌, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆం.ప్ర. ఫోన్‌ నెంబర్‌: 0891-2537792/2537782, మొబైల్‌ నెంబర్‌: 9324517291, ఇ-మెయిల్‌ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్‌ & రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అస్సెట్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్‌ చేసిన, యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా (సెక్యూర్డ్‌ క్రెడిటార్‌) అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-పూచీదారు/తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే'' ''అక్కడ ఏమి ఉన్నదో అదే'' మరియు ''అక్కడ ఏది ఉన్నా'' పద్ధతిలో తేది. 28.11.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-పూచీదారు/తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్‌ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీతలు : (1) M/s. శ్రీనివాస జ్యూట్‌ మిల్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌, కొత్త వీధి, గర్భాం గ్రామం, మెరకముడిదం మండలం, విజయనగరం జిల్లా-535102. (2) శ్రీ బాదం లక్ష్మణరావు (డైరెక్టర్‌), డి.నెం.132, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (3) శ్రీ బాదం వెంకట రాజు (డైరెక్టర్‌), డి.నెం. 127, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (4) శ్రీ బాదం కాశీ విశ్వనాథం (డైరెక్టర్‌), డి.నెం.131, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (5) శ్రీ బాదం వెంకట బద్రి నారాయణ మూర్తి (డైరెక్టర్‌), డి.నెం. 126, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. హామీదారులు : (1) శ్రీ బాదం లక్ష్మణరావు, డి.నెం.132, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (2) శ్రీ బాదం వెంకట రాజు, డి.నెం. 127, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (3) శ్రీ బాదం కాశీ విశ్వనాథం, డి.నెం.131, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (4) శ్రీ బాదం వెంకట బద్రి నారాయణ మూర్తి, డి.నెం. 126, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102. (5) శ్రీ బాదం సాంబమూర్తి, డి.నెం.139, గర్భాం కొత్త వీధి, భైరిపురం పోస్టు, గర్భాం, విజయనగరం జిల్లా-535102.

బకాయి మొత్తం : తేది. 30.09.2025 నాటికి బకాయి రూ.57,23,169.65 (అక్షరాల యాభై ఏడు లక్షల ఇరవై మూడు వేల నూట అరవై తొమ్మిది రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్‌ స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : విజయనగరం జిల్లా, మెరకముడిదం మండలం, గర్భాం గ్రామపంచాయతీ, గర్భాం గ్రామం, సర్వే నెంలు. 625/2,3,4,5,6,23,25 మరియు మరియు భైరిపురం గ్రామ పంచాయితీ, భైరిపురం గ్రామం యొక్క సర్వే నెంలు. 131/1,4,9,10,11,12,13,14,15 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5.15 సెంట్లు (2.75 + 2.40) ఇండస్ట్రియల్‌ భూమి నందు ప్లింత్‌ ఏరియా 38371 చ॥అ॥లుతో నిర్మించబడిన ఫ్యాక్టరీ భవనం, షెడ్‌ ఆస్తి M/s. శ్రీనివాస జ్యూట్‌ మిల్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్‌ శ్రీ బాదం కృష్ణ మూర్తి గారికి చెందినది. 1) సర్వే నెం. 625-2 లోని విస్తీర్ణం 0.73 సెంట్లు, సర్వే నెం.625-3 లోని విస్తీర్ణం ఎకరా 0.29 సెంట్లు, సర్వే నెం.625-4 లోని విస్తీర్ణం ఎకరా 0.29 సెంట్లు, సర్వే నెం.625-5 లోని విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు, సర్వే నెం.625-6 లోని విస్తీర్ణం ఎకరా 0.52 సెంట్లు, సర్వే నెం.625-23 లోని విస్తీర్ణం ఎకరా 0.10 సెంట్లు, సర్వే నెం.625-25 లోని విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు, మొత్తం ఎకరా 2.75 సెంట్లు. 2) సర్వే నెం.131-1 లోని విస్తీర్ణం ఎకరా 0.07 సెంట్లు, సర్వే నెం.131-4 లోని విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు, సర్వే నెం.131-9 లోని విస్తీర్ణం ఎకరా 0.12 సెంట్లు, సర్వే నెం.131-10 లోని విస్తీర్ణం ఎకరా 0.30 సెంట్లు, సర్వే నెం.131-11 లోని విస్తీర్ణం ఎకరా 0.30 సెంట్లు, సర్వే నెం. 131-12 లోని విస్తీర్ణం ఎకరా 0.32 సెంట్లు, సర్వే నెం.131-13 లోని విస్తీర్ణం ఎకరా 0.21 సెంట్లు, 131-14 లోని విస్తీర్ణం ఎకరా 0.18 సెంట్లు, సర్వే నెం.131-15 లోని విస్తీర్ణం ఎకరా 0.40 సెంట్లు, మొత్తం ఎకరా 2.40 సెంట్లు. ఎ. 2.75 సెంట్లుకు హద్దులు: తూర్పు: రాగోలు రాములు, ససపతి అప్పలస్వామి & ఇతరులు మెట్ట భూమి, దక్షిణం: హక్కుదారులు యొక్క మెట్టభూమి, పడమర: నలవు అప్పలస్వామి & ఇతరులు మెట్టభూమి, ఉత్తరం: గర్భాం నుండి కోమటిపల్లి రోడ్డు. ఎ. 2.40 సెంట్లుకు హద్దులు: తూర్పు: గర్భాం గ్రామం మెట్ట భూమి, దక్షిణం: సిహెచ్‌. నారాయణమ్మ & కె. మీనాక్షి గార్ల ఆస్తి, పడమర: హక్కుదారులు యొక్క ఆస్తి, ఉత్తరం: గర్భాం గ్రామం మెట్ట భూమి.

* అమ్మకపు పన్ను & విద్యుత్‌ శాఖ భారాలు కలదు.

రిజర్వు ధర: రూ. 1,89,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 18,90,000/- బిడ్‌ పెంపుదల మొత్తం: రూ. 1,89,000/-

ఆస్తి-2: విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్‌-జిల్లా, మెరకముడిదం మండలం, గర్భాం గ్రామం, పట్టా నెం.1734, సర్వే నెం.631/4 ప్రకారం విస్తీర్ణం ఎకరా 0.31 ½ సెంట్లు లేదా 1524.60 చ॥గ॥లోని స్థలం శ్రీ బాదం కృష్ణ మూర్తి గారికి చెందినది. హద్దులు : తూర్పు: పెనుమజ్జి లక్ష్మ & ఇతరులు యొక్క మెట్ట భూమి, దక్షిణం: రోడ్డు, పడమర: నీటి కాలువ, ఉత్తరం: బి. లక్ష్మణ గారికి చెందిన మెట్ట భూమి.

* అమ్మకపు పన్ను & విద్యుత్‌ శాఖ భారాలు కలదు.

రిజర్వు ధర: రూ. 19,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,90,000/- బిడ్‌ పెంపుదల మొత్తం: రూ. 19,000/-

2 ఋణగ్రహీతలు : (1) M/s. 4S ఫార్చ్యూనర్స్‌ ఎంటర్‌ప్రైజెస్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌, ఫ్లాట్‌ నెం. 401, భరత్‌ టవర్స్‌, 5వ లైన్‌, ద్వారకానగర్‌, విశాఖపట్నం -530016, (2) శ్రీ ముకెళ్ల అశోక్‌ కుమార్‌ దొర (మేనేజింగ్‌ డైరెక్టర్‌), తండ్రి: శివ ప్రసాద్‌ దొర, ఫ్లాట్‌ నెం. 159, శ్రీ వెంకట దుర్గా నిలయం, రోడ్డు నెం. 6A, తిరుమల నగర్‌, వడ్లపూడి, దువ్వాడ, విశాఖపట్నం-530046. (3) శ్రీ పతి శివ సత్యనారాయణ (డైరెక్టర్‌), డి. నెం. 49-26-3, సాయి సుందర్‌ రెసిడెన్సీ, మధురానగర్‌, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. హామీదారు(లు): (1) శ్రీ ముకెళ్ల అశోక్‌ కుమార్‌ దొర, తండ్రి: శివ ప్రసాద్‌ దొర, ఫ్లాట్‌ నెం. 159, శ్రీ వెంకట దుర్గా నిలయం, రోడ్డు నెం. 6A, తిరుమల నగర్‌, వడ్లపూడి, దువ్వాడ, విశాఖపట్నం-530046. (2) శ్రీ పతి శివ సత్యనారాయణ, డి. నెం. 49-26-3, సాయి సుందర్‌ రెసిడెన్సీ, మధురానగర్‌, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.

బకాయి మొత్తం : తేది. 31.10.2025 నాటికి బకాయి రూ.3,17,93,357.80 (అక్షరాల మూడు కోట్ల పదిహేడు లక్షల తొంభై మూడు వేల మూడు వందల యాభై ఏడు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్‌ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, తాజ్‌బాబానగర్‌, జరజాపుపేట గ్రామం, ఎస్‌.నెం. 96/29, 96/32, 96/33, 96/35 మరియు 96/38 నందు M/s 4S ఫార్చ్యూనర్స్‌ ఎంటర్‌ప్రైజెస్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ చెందిన 528.55 చ॥గ॥ విస్తీర్ణములోని ఖాళీ ప్లాట్‌ నెం. 528 (తూర్పువైపు). హద్దులు: తూర్పు: లే-అవుట్‌ రోడ్డు, పడమర: ప్లాట్‌ నెం. 528 (పశ్చిమంవైపు), ఉత్తరం: ప్లాట్‌ నెం.527, దక్షిణం: ఇతరుల భూమి.

రిజర్వు ధర: రూ. 9,10,000/- ధరావత్తు సొమ్ము: రూ. 91,000/- బిడ్‌ పెంపుదల మొత్తం: రూ. 9,100/-

ఆస్తి నెం.2 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, తాజ్‌బాబానగర్‌, జరజాపుపేట గ్రామం, ఎస్‌.నెం. 96/29, 96/32, 96/33, 96/35 మరియు 96/38 నందు M/s 4S ఫార్చ్యూనర్స్‌ ఎంటర్‌ప్రైజెస్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ చెందిన ప్లాట్‌ నెం. 528 (పశ్చిమంవైపు) 255.55 చ॥గ॥ మరియు ఖాళీ ప్లాట్‌ నెం. 528 (దక్షిణంవైపు) 71.52 చ॥గ॥ విస్తీర్ణము. హద్దులు: తూర్పు: లే-అవుట్‌ రోడ్డు, పడమర: ప్లాట్‌ నెం. 524, ఉత్తరం: ప్లాట్‌ నెం. 527 మరియు బహిరంగ స్థలం, దక్షిణం: ఇతరుల భూమి.

రిజర్వు ధర: రూ. 5,64,000/- ధరావత్తు సొమ్ము: రూ. 56,400/- బిడ్‌ పెంపుదల మొత్తం: రూ. 5,700/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్‌ ఇ-వేలం వెబ్‌పోర్టల్‌ / వెబ్‌సైట్‌ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్‌ మరియు లాగిన్‌ మరియు బిడ్డింగ్‌ రూల్స్‌ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్‌ & రిజిస్ట్రేషన్‌ కొరకు వెబ్‌సైట్‌ హోమ్‌పేజీలో ''బయ్యర్‌ రిజిస్ట్రేషన్‌'' లింక్‌ను దయచేసి క్లిక్‌ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్‌: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 05.11.2025 & 06.11.2025 స్థలం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

క్రికెట్‌ విజేత విజయనగరం

115 పరుగులు చేసిన విఘ్నేష్‌

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: ఆంధ్ర క్రికెట్‌ అసోసియేషన్‌(ఏసీఏ) ఆధ్వర్యంలో రెండు రోజులుగా విజ్జీ మైదానంలో జరుగుతున్న అండర్‌-14 క్రికెట్‌ పోటీలు మంగళవారం ముగిశాయి. ఇందులో శ్రీకాకుళం జట్టుపై విజయనగరం జట్టు విజయం సాధించింది. విజయనగరం జట్టు బ్యాట్స్‌మెన్‌ పి.విఘ్నేష్‌ 115 పరుగులతో నాటౌటుగా నిలిచాడు.

చికెన్‌ ధరలు

రకం	(బ్యాగ్‌)లైవ్‌	డ్రెస్‌డ్‌	స్కిన్‌లెస్‌
బ్రాయిలర్‌	125	220	230

ఉద్యోగినిని వేధిస్తున్న ఒకరి అరెస్టు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగిని వేధిస్తున్న వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కొట్టాం పీహెచ్‌సీ పరిధిలో ఓ మహిళా ఉద్యోగిని ఎల్‌.కోట మండలం ఖాసాపేట గ్రామానికి చెందిన కొటాన ఎర్నాయుడు కొద్ది రోజులుగా వేధిస్తున్నాడు. ఉద్యోగం పోయేలా చేస్తానని బెదిరించాడు. దీంతో గత నెల 26న ఎస్‌.కోట పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై చంద్రశేఖర్‌ కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

ఏమార్చి.. ఏటీఎం కార్డు మార్చేసి!

కొత్తవలస, న్యూస్‌టుడే: బ్యాంకు ఏటీఎం కార్డు మార్చేసి రూ.47 వేలు కాజేసిన ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడి వివరాల మేరకు.. కొత్తవలసకు చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఈ నెల 3న నగదు తీసేందుకు ఏటీఎం వద్దకు వెళ్లారు. పక్కనే ఉన్న వ్యక్తికి కార్డు ఇచ్చి రూ.వెయ్యి డ్రా చేశారు. తర్వాత ఆగంతకుడు వేరే కార్డు ఇచ్చి వెళ్లిపోయాడు. విశ్రాంత ఉపాధ్యాయుడు 7న నగదు తీసేందుకు ప్రయత్నించగా రూ.163.31 మాత్రమే ఉన్నట్లు తెలిసి ఆశ్చర్యపోయారు. దుండగుడు విశాఖలో నగదు ఉపసంహరించినట్లు గుర్తించారు. దీనిపై పోలీసులను అడగ్గా ఫిర్యాదు అందలేదన్నారు.

దీక్షా వస్త్రాలతో వెళితే అడ్డుకున్నారు..

పాఠశాల వద్ద విద్యార్థికి చేదు అనుభవం

విద్యార్థిని బయట అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు

గరివిడి, న్యూస్‌టుడే: మాల ధరించి పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని గేటు బయటే సెక్యూరిటీ గార్డు అడ్డుకుని లోపలకు పంపని ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వీడియో వైరల్‌ కావడంతో దీనిపై వివాదం తలెత్తింది. గరివిడి మండల కేంద్రంలోని గోదావరి దేవి సరాఫ్‌ సీనియర్‌ సెకండరీ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న కె.ఢిల్లీశ్వరరావు మాలధారణతో మంగళవారం పాఠశాలకు వెళ్లగా సెక్యూరిటీ గార్డు గేటు బయటే నిలిపివేశారు. స్థానికులు ప్రశ్నించగా.. మాలధారణతో వస్తే పంపించవద్దని ప్రిన్సిపల్‌ చెప్పారని తెలిపారు. సమాచారం అందుకున్న విశ్వహిందూ పరిషత్తు సభ్యులు పాఠశాల వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యం అనుమతించడంతో వివాదం సద్దుమణిగింది. సెక్యూరిటీ గార్డులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, అలా ఎందుకు చెప్పారో తెలీదని ప్రిన్సిపల్‌ బి.రవి అన్నారు. విద్యార్థులు మాల ధరించి వస్తే అనుమతించాలనే ఉత్తర్వులున్నాయని, అనుమతించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని గరివిడి ఎంఈవో పి.రామారావు హెచ్చరించారు.

ప్రేమపాశం పంచారు.. ప్రాణాలకు ఊపిరిపోశారు..

అభిషేక్‌ (పాతచిత్రం)

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: అందివచ్చిన కుమారుడు అండగా నిలుస్తాడని ఆ తల్లిదండ్రులు ఎన్నో కలలు కన్నారు. కొడుకు ఎదుగుదల చూసి ఎంతో సంబర పడ్డారు. ఆశలన్నీ రోడ్డు ప్రమాదం రూపంలో ఆవిరయ్యాయి. గాయపడిన తమ కుమారుడు బ్రెయిన్‌ డెడ్‌కు గురయ్యాడని వైద్యులు వెల్లడించడంతో శోకసంద్రంలో మునిగిపోయారు. వైద్యులు తమ కుమారుని అవయవాలు దానం చేయాలని సూచించగా దుఃఖం దిగమింగి అతి కష్టం మీద అంగీకరించారు. వివరాల్లోకి వెళితే..

మండలంలోని పెదమానాపురం గ్రామానికి చెందిన గొటివాడ అభిషేక్‌(18), చింతాడ సుశాంత్‌(15) అనే ఇద్దరు యువకులు మరడాం గ్రామ సమీపంలో లారీ, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అభిషేక్‌ బ్రెయిన్‌ డెడ్‌కు గురయ్యాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో అక్కడి వైద్యుల సూచన మేరకు శ్రీకాకుళం జిల్లాలోని ఓ ఆసుపత్రిలో అవయవదానం చేయడానికి కుమారుడి భౌతికాయాన్ని తరలించారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మంగళవారం రాత్రికి అవయవాలను వైద్యులు తీయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అభిషేక్‌ తండ్రి సురేష్‌ తాపీ పని చేస్తుంటారు. తల్లి విజయ గృహిణి. అభిషేక్‌ ఇంటర్‌ పూర్తి చేసి ఐటీఐలో చేరాడు. దీనిపై ఎస్‌.బూర్జవలస ఎస్సై రాజేష్‌ వద్ద ప్రస్తావించగా అవయవదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాన్‌ను ఢీకొన్న లారీ

15 మందికి గాయాలు

డివైడర్‌ పైకి దూసుకెళ్లిన వాహనం

నరసన్నపేట, పోలాకి, న్యూస్‌టుడే: నరసన్నపేట సమీపంలో జాతీయ రహదారిపై జడూరు కూడలి వద్ద మంగళవారం సాయంత్రం ఓ లారీ వ్యాన్‌ను ఢీకొనడంతో 15 మందికి గాయాలయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సిరిపురం గ్రామానికి చెందిన 17 మంది వ్యాన్‌లో రావివలస, కోటబొమ్మాళి ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించేందుకు బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో జడూరు కూడలి వద్దకు చేరుకునే సరికి.. వెనక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో వ్యాన్‌ అదుపు తప్పి అవతలి రోడ్డులో డివైడర్‌ పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. వ్యాన్‌లో ఉన్న సూరిబాబు, విజయ, అప్పారావు, ఈశ్వరరావు, సాయి, శ్యామలరావు, లక్ష్మీకాంతం, లక్ష్మీతులసి తదితరులు గాయపడ్డారు. క్షతగాత్రులను శ్రీకాకుళం, నరసన్నపేట ఆసుపత్రులకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రంజిత్‌ చెప్పారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్‌ ఫైనాన్స్‌ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్‌/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్‌ లేదా లోన్స్‌ టేకోవర్‌ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్‌ లోన్స్‌ కలవు. నో సిబిల్‌/ నో బ్రోకర్స్‌. M.S.R. గ్రూప్‌, వైజాగ్‌. ✆ 7095718191.

REAL ESTATE

HOUSE FOR SALE

విజయనగరం-ప్రియనగర్‌ కాలనీ D-మార్ట్‌ దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్‌ ఇల్లు అమ్మకం. బ్యాంక్‌ లోన్‌ సౌకర్యం. సం॥ 9441749727.

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్‌ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

మేము‌న్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) బొబ్బిలి - 80085 74367 గజపతినగరం - 80085 74332 రాజాం - 80085 74308 గరివిడి - 80085 74348

? కొప్పరవలస- కొండదాకరపల్లి మట్టి దారి అధ్వానంగా తయారైంది. - **స్థానికులు** ★ సిమెంటు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **రాజారావు, ఎంపీడీవో** - వంగర

? రాజాం పట్టణ పరిధిలోని గాయత్రీకాలనీలో ప్రభుత్వ పాఠశాల పక్కన కాలువలో చెత్త నిండిపోయింది. దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉంది. - **స్థానికులు** ★ చెత్త తొలగించేలా పారిశుద్ధ్య కార్మికులకు సూచిస్తాం. - **సీహెచ్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, రాజాం పట్టణం**

? గరివిడి బ్రహ్మప్రసాద్ కాలనీ రెండో వీధి రహదారి దెబ్బతింది. వర్షం కురిస్తే బురదమయమవుతోంది. - **కె.కిశోర్** ★ సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. - **సుబ్బన్నాయుడు, ఎంపీడీవో - న్యూస్‌టుడే, గరివిడి**

? అలజంగి, అలంకారాయణపురం- కమ్మసిగడాం దారిలో మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేవు. ప్రమాదాలు జరుగుతున్నాయి. - **వాహనదారులు** ★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **మురళి, ర.భ.శాఖ జేఈ - న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం**

? నర్సాపురం రహదారి అధ్వానంగా ఉంది. ప్రభుత్వ నిధులు మంజూరు చేసినా పనులు ప్రారంభించలేదు. - **స్థానికులు** ★ పనులు ప్రారంభిస్తాం. - **రమేష్, ఏఈ - రామభద్రపురం**

? కాకర్లవలస దారి దారుణంగా ఉంది. - **స్థానికులు** ★ ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ - న్యూస్‌టుడే, రామభద్రపురం**

పోలీసు తనిఖీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఢిల్లీలో పేలుడు ఘటన నేపథ్యంలో బొబ్బిలి పోలీసులు అప్రమత్తమయ్యారు. రైల్వే, బస్‌స్టేషన్లలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం వేపజాము నుంచి రైల్వేస్టేషన్లో సోదాలు నిర్వహించారు. ప్రయాణికుల బ్యాగులు తనిఖీ చేశారు.

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో మంగళవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ● టమాటా: 42 ● వంకాయలు: 62 ● దొండ: 60 ● బీర: 58 ● బెండ: 62 ● కాకర: 55 ● చిక్కుడు: 52 ● ఉల్లిపాయలు (ఒలిచి): 25 ● ఆలివ్ (ఒత): 20 ● ముల్లంగి: 70 ● ఉల్లి: 30 ● బంగాళదుంప: 30 ● ఆలు: 80 ● దెబ్బల: 70 ● పచ్చిమిర్చి: 65 ● క్యాబేజీ: 45 - న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ సీతారామా: మాస్ జాతర ★ ఎస్వీసీ సీతారామా మినీ: జటాధర ★ ఎస్వీసీ అప్సర: ది గర్ల్ ఫ్రెండ్ - న్యూస్‌టుడే, రాజాం బొబ్బిలిలో.. ★ లక్ష్మి: జటాధర ★ వాసవి: మాస్ జాతర ★ టీబీఆర్ స్క్రీన్-1: ది గర్ల్ ఫ్రెండ్ ★ టీబీఆర్ స్క్రీన్-2: ప్రిడేటర్ బ్యాడ్ ల్యాండ్స్ - న్యూస్‌టుడే, బొబ్బిలి

సమయపాలనలేని సిబ్బంది.. సేవలకు ఇబ్బంది

న్యూస్‌టుడే - సంతకవిటి

గ్రామ సచివాలయాల ఉద్యోగులు సమయానికి విధులకు హాజరుకాకపోవడం, నచ్చినప్పుడు వెళ్లిపోతుండటంతో ప్రజలు సేవలకు ఇబ్బంది పడుతున్నారు. గంటల తరబడి వేచిఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి తోడు సచివాలయాల్లో అయిదేళ్ల కిందట ఏర్పాటు చేసిన కంప్యూటర్లు, ప్రింటర్లు, నెట్ పరికరాలు పనిచేయడం లేదు. ద్రువపత్రాల మంజూరు, ఆధార్, రైతులకు సంబంధించిన సేవలకు అంతరాయం కలుగుతోంది.

సంతకవిటి: గుళ్లసీతారాంపురంలో ఉదయం 11 గంటలైనా హాజరుకాని ఉద్యోగులు

● రాజాం మండలం కంచరాం- 1 సచివాలయంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు, కంచరాం- 2లో ఒక ఉద్యోగి సమయపాలన పాటించడంలేదని కారణంతో ఎంపీడీవో సోమవారం మెమోలు జారీ చేశారు. సంతకవిటి మండలం కొండగూడెం, మండువిపల్లి, మంతిన, గరికిపాడు సచివాలయాల్లో విధులకు హాజరుకాని సిబ్బందికి గతంలో ఎంపీడీవో మెమోలు ఇచ్చారు. అయినప్పటికీ మార్పు లేదు.

● **పనిచేయని పరికరాలు..:** సంతకవిటి సచివాలయంలో నెల రోజులుగా ఫైబర్ నెట్ పనిచేయడం లేదు. సిరిపురం, గుళ్లసీతారాంపురం, తమరాం, మామిడిపల్లిలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరికరాలు పనిచేయక పనులు నిలిచిపోయాయి. ★ రేగిడి మండలం అంబకండిలో సిబ్బంది సొంత కంప్యూటర్లతో పనిచేయాల్సిన పరిస్థితి. రాజాం నియోజకవర్గం పరిధిలో 85 రైతుసేవా కేంద్రాలు ఉన్నాయి. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసి, మిల్లులకు తరలించాలి. వివరాలు అంతర్జాలంలో నమోదు చేయడానికి కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేయడంలేదు. దీంతో రైతులకు సతాలు ఇవ్వడంలేదు.

రేషన్ కార్డు ఈ-కేవైసీ కోసం సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం గ్రామానికి చెందిన ఎల్.రామలక్ష్మి మంగళవారం ఉదయం 10 గంటలకే సచివాలయానికి వచ్చారు. ఎనిమిది మంది ఉద్యోగుల్లో ఇద్దరు మాత్రమే 11 గంటలకు వచ్చారు. సర్వే పనులపై వెళ్లారని కార్యదర్శి అనూష చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

సచివాలయాల ఉద్యోగులు ఉదయం 10.10 గంటలకు విధులకు హాజరుకావాలి. సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయి. పర్యవేక్షించాలని ఎంపీడీవోలకు ఆదేశాలిచ్చాం. అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టి పరికరాలు వినియోగంలోకి తెచ్చేలా జిల్లా అధికారులకు నివేదిస్తాం.

- హేమసుందరరావు, డీడీవో, చీపురుపల్లి డివిజన్

వంతెన నిర్మాణానికి కృషి

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలం గొల్లాది ప్రజలకు ఇచ్చిన మాట మరువలేదని, త్వరలో వంతెన మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. మంగళవారం గ్రామంలోని ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వేగావతి నదిలో మోకాళ్ల లోతులో దిగి నడుచుకుంటూ వెళ్లారు. వంతెన లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తల్లిదండ్రులు పిల్లలని భుజాలపై ఎక్కించుకొని పాఠశాలలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని, త్వరలోనే వంతెన వస్తుందని భరోసా ఇచ్చారు.

నదిలో నడుచుకుని వెళ్తున్న ఎమ్మెల్యే

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు

బొబ్బిలి, న్యూస్‌టుడే: కొత్త రేషన్ కార్డుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ తెలిపారు. మంగళవారం బొబ్బిలి తహసీల్దారు కార్యాలయంలో మాట్లాడారు. స్మార్ట్ కార్డుల పంపిణీ 90 శాతం పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బియ్యం, చక్కెర మాత్రమే అందజేస్తున్నామని, పండగ నాటికి మరికొన్ని రకాలు వచ్చే అవకాశముందన్నారు. పట్టణంలోని కోరాడవీధి డిపోలో తడిసిన బియ్యం అందజేస్తున్నారని వినియోగదారులు ఫిర్యాదు చేయగా.. పరిశీలించారు. సరుకుల నిల్వల కేంద్రంలో తూనిక యంత్రం చేయక బియ్యం తూయడం లేదని తెలిసిందని, చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దారు శ్రీను, ఉప తహసీల్దారు సాయికృష్ణ పాల్గొన్నారు.

అత్యవసరమైతే అవస్థే!

మెంటాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో ప్రస్తుతం 254 మంది విద్యార్థులున్నారు. వారిలో సగానికి పైగా బాలికలు. ఉన్న ఒక్క ఒక్క మరుగుదొడ్డిని బాలికలు అతికష్టం మీద వినియోగించుకుంటున్నారు. గతంలో మరో రెండు మరుగుదొడ్ల మంజూరైనా.. అవి అసంపూర్తిగానే నిలిచిపోయాయి. సమస్యను హెచ్ఎం రమణారావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. - న్యూస్‌టుడే, మెంటాడ

షట్టరు ఊడింది.. పంట మునిగింది

గొల్లవలసలో పంట పొలాల్లో చేరిన నీరు

సంతకవిటి, న్యూస్‌టుడే: మద్దువలస 24 ఎల్ కాలువ షట్టరు ఊడిపోయి ప్రధాన కాలువలో పడింది. దీంతో ప్రధాన కాలువలోని నీరు 24 ఎల్ కాలువకు పరిమితికి మించి చేరింది. దీంతో గొళ్లవలస, ఎంఆర్ అగ్రహారం తదితర గ్రామాల్లోని పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఏటా కోతకొచ్చినా, అధికారులు మాత్రం షట్టరును తీసి ఉన్నారు. ప్రధాన కాలువ నీరు నిలుపుదల చేశామని తెలిపారు.

పట్టణం.. కాలువలు అస్తవ్యస్తం..!

రాజాం పట్టణంలోని కొండంపేట ప్రధాన వీధిలో కాలువల వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద అధికంగా ఉంటోందని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని వాపోతున్నారు. రోగాల బారిన పడే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

ఏదీ బహుళ ప్రయోజనం..?

దత్తిరాజేరు మండలం పోరలి సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రెండేళ్ల కిందట రూ.40 లక్షలతో బహుళ ప్రయోజన గోదాము నిర్మాణం ప్రారంభించారు. పనులు కూడా పూర్తయ్యాయి. వినియోగానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు ప్రారంభించలేదు. పరిసరాలు పూర్తిగా పనికిరాని మొక్కలతో నిండిపోయాయి. విషయం పీఏసీఎస్ సీఈవో బలరాంనాయుడు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాన్నారు. - న్యూస్‌టుడే, దత్తిరాజేరు

అక్షరాస్యత పెంచేందుకు చర్యలు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని 15 నుంచి 40 ఏళ్ల వయసు గల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు వాలంటీర్లు కృషి చేయాలని వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మహిళా సమాఖ్య, ఉపాధిహామీ సిబ్బందికి ఉల్లాస్ రెండో విడతపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో కిశోర్‌కుమార్, ఎంఈవో వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్

ఏకగ్రీవంగా మత్స్య సహకార సంఘాల ఎన్నికలు

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం కొట్టిశ లోని ఫిషర్‌మెన్ సహకార సంఘం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడితో పాటు 8 మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్ దుర్గారావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి సీహెచ్ సంతోష్‌కుమార్ ధ్రువపత్రం అందజేశారు. మజ్జి గణపతిని ఉపాధ్యక్షుడిగా, మల్లేడ కవిటిచిన్నారావు ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ★ గజపతినగరం: గజపతినగరంలోని అగ్నిగుండ్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అధ్యక్షుడిగా ఎం.రాము, ఉపాధ్యక్షుడిగా ఎం.రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎ.శేషమ్మ తెలిపారు. ★ బొబ్బిలి: బొబ్బిలి, పారాదివద్ద, కలవరాయి మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. బొబ్బిలి సంఘానికి కంది వెంకటరావు, పారాది కలవరాయి, కలవరాయి సంఘం అధ్యక్షులుగా సింగిరోతు శంకరరావు, పాగిరి బలరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్నికైన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎన్నికల అధికారి

ఉపకరణాలకు 96 మంది ఎంపిక

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం భవిత కేంద్రం ఆవరణలో మంగళవారం బాడంగి, రామభద్రపురం, తెర్లాం, బొబ్బిలి మండలాల్లోని ప్రత్యేకావసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీకి ఎంపిక శిబిరం నిర్వహించారు. 130 మంది హాజరవగా.. 96 మందిని ఎంపిక చేశారు. త్వరలో ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాలు అందిస్తామని అధికారులు తెలిపారు. సహిత విద్య రాష్ట్ర పరిశీలకుడు అమ్మినాయుడు, జిల్లా అధికారి సిరికి సూర్యారావు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లా సహాయ సమన్వయకర్త భారతి, అలంకో ప్రతినిధి విక్రమ్ మోహన్‌రావు, ఎంఈవో పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సహిత విద్య రాష్ట్ర పరిశీలకుడు

మైనార్టీల సంక్షేమానికి తోడ్పాటు అవసరం

బొబ్బిలి, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమానికి సహకారం అందించాల్సిన అవసరముందని ఉప ఖజానాధికారి వేంకట పద్మనాభం, రోటరీ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు అన్నారు. మంగళవారం ఎన్‌జీవో హోంలో కారుణ్య, రోటరీ సంస్థల ఆధ్వర్యంలో మైనార్టీ సంక్షేమ, విద్యాదినోత్సవం నిర్వహించారు. అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. హుదా ముస్లిం సంక్షేమ సంఘ సభ్యులు ఎండీ రఫీ, ఇంతియాజ్ సాబ్, సాహిక్ అబ్దుల్ హమీద్, సయ్యద్ బాబ్జి, సాహిక్ జాఫర్, రహీమ్ ఖాన్, సాహిక్ మదీనా, ఉపాధ్యాయులు సాహిక్ మోరీష్, సాహిక్ రెహమాన్, ఎండీ ఫరీత్‌భాను తదితరులను సత్కరించారు.

పల్లెదారులు.. నరకానికి ఆనవాళ్లు

గరివిడి, గంట్యాడ గ్రామీణం, రామభద్రపురం, రాజాం పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు దారుణంగా తయారయ్యాయి. గజానికో గుంతతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. వర్షాలు పడితే దారులు బురదమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆరు కిలోమీటర్లు అవస్థలే.. చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రం నుంచి గరివిడి మండలం కొండలక్ష్మీపురం మీదుగా కందిపేట వరకు వెళ్లే ఆరు కిలోమీటర్ల బీటీ రహదారి గుంతలతో నిండి ఉంది. వర్షం పడితే చెరువును తలపిస్తోంది. ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే పనులు చేపడతామని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి హరికృష్ణ తెలిపారు.

ప్రతిపాదనలకే పరిమితం.. గంట్యాడ మండలం బుడతనాపల్లి నుంచి బి.రాజేరు, మరువాడ కొత్తవలస, పెనసాం- నీలావతి, ఆర్ అండ్‌బీ నుంచి గొడియాడ, కిర్తుబర్తి, చినమానాపురం, మోకాలుపాడు, బోనంగి- మదనాపురం రోడ్లు గోతులమయంగా ఉన్నాయి. గొల్లలపాలెం, రావివలస- రామవరం, రామవరం- అయ్యన్నపేట, దిగువకొండపర్తి- కాటేజీ, కొర్లాం- పెంటశ్రీరాంపురం గ్రామాలకు వెళ్లే దారుల్లో వాహనదారులు, ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ప్రతిపాదనలు పంపించామని పీఆర్ ఏఈ కృష్ణమూర్తి చెప్పారు. రామభద్రపురం- ఇట్లామామిడిపల్లి ప్రధాన రహదారిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. 5 కిలోమీటర్ల దారి పూర్తిగా పాడైపోయింది. రూ.1.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, నిధులు రాగానే పనులు చేపడతామని ఏఈ నాయుడు చెప్పారు.

గరివిడి: కందిపేటకు వెళ్లే దారి దుస్థితి ఇదీ..

గుంతలతో చింత.. రాజాం పట్టణం పరిధిలోని బుచ్చెంపేట వద్ద రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఈ మార్గంలో గడ్డిముడిదాం, అమరాం, దోసరి, రామినాయుడువలస, తెర్లాం మండలం సుందరాడ గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. సమస్య పరిష్కరిస్తామని ఆర్అండ్‌బీ జేఈ నాగభూషణ్ అన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

బొండపల్లి, న్యూస్‌టుడే: పోలీసులు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ దామోదర్ అన్నారు. మంగళవారం రాత్రి బొండపల్లి స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, దస్త్రాలను పరిశీలించారు. డీఎస్పీ భవ్యారెడ్డి, ఎస్సై మహేష్ పాల్గొన్నారు

బొండపల్లి స్టేషన్ వద్ద ఎస్పీ తదితరులు

ఈపీఎఫ్ పింఛనుదారుల నిరసన

బొబ్బిలి, న్యూస్‌టుడే: కనీస పింఛను రూ.9 వేలు చెల్లించాలని ఈపీఎఫ్ పింఛనుదారులు మంగళవారం బొబ్బిలి తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈపీఎఫ్ మొత్తాలపై కేంద్ర ప్రభుత్వానికి నెలకు రూ.25 లక్షల కోట్లు వడ్డీ వస్తుంటే.. కనీస పింఛను ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అసోసియేషన్ నాయకులు గోపాలం, శేషగిరిలు, భుజంగరావు, అప్పారావులు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం అండర్-19 జిల్లాస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రస్థాయి జట్లను బుధవారం వెల్లడిస్తామని పీడీలు తెలిపారు. హెచ్ఎం వంగపండు గోపాల్‌నాయుడు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు వెంకటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు.. చీపురుపల్లి: చీపురుపల్లి ప్రాంతీయా సుపత్రి ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి మండల పరిషత్తు నిధులు మంజూరు చేసినట్లు నాయకులు ఇప్పిలి అనంతం తదితరులు తెలిపారు. పనులను పరిశీలించారు.

13న వాలీబాల్ పోటీలు.. గరివిడి: బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 13న శ్రీరాం జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అండర్-17 నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పి.సత్యనారాయణ తెలిపారు. 12వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో బొబ్బిలి పరిసర ప్రాంతాల్లో వర్క్ చేయుటకు టెలీకాలర్స్ కావలెను.
అడ్రస్: ఆదిత్య రెసిడెన్సీ
రైల్వేస్టేషన్ రోడ్, బొబ్బిలి
Contact: 7569438333, 8978801423

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

గజపతినగరం, న్యూస్‌టుడే: రైతులు ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు అన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిన్నాం గ్రామంలో రైతులతో మాట్లాడారు. ఏడీఏ నిర్మలజ్యోతి, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్, నాయకుడు రామునాయుడు, రైతులు పాల్గొన్నారు. ★ బాడంగి: ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ సహాయకులకు బాడంగి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో, తహసీల్దారు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

సాయం కోరితే నగదు మళ్లించాడు

రాజాం, న్యూస్‌టుడే: వంగర మండలం మరువాడ గ్రామానికి చెందిన సింగిరెడ్డి పైడిరాజు కుమారుడి ఖాతాలో నగదు వేసేందుకు సోమవారం రాజాంలోని ఎస్‌బీఐ ప్రధాన బ్రాంచి ఏటీఎంలో నగదు జమ యంత్రం వద్దకు వచ్చాడు. ఎలా జమచేయాలో తెలియకపోవడంతో పక్కనున్న వ్యక్తి సాయం కోరాడు. అతను రెండు విడతల్లో రూ.50 వేలు చొప్పున యంత్రంలో ఉంచాడు. ఇందులో రూ.1,500 వెనక్కి వచ్చాయని, నమ్మబలికి నగదు మళ్లించాడు. డబ్బులు వేసినట్లు ఆర్మీలో పనిచేస్తున్న కుమారుడు అశోక్‌కు ఫోన్‌లో చెప్పగా.. రాలేదని గుర్తించారు. అపరిచితుడి కోసం గాలించినా ఫలితం లేకపోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

యువకుడి ఆత్మహత్య

గంట్యాడ గ్రామీణం: రామవరం పంచాయతీ పరిధి కరకవలస గ్రామానికి చెందిన షిండే తేజ (29) గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. తల్లి ముంబైలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఇంట్లో ఎవరూ లేకపోవడతో మానసికంగా కుంగిపోయి ఉరేసుకున్నాడు. పరిసరాల్లో తీవ్ర దుర్వాసన వస్తుండడతో మేనత్త పోలీసులకు సమాచారం ఇచ్చారు. తలుపులు పగులగొట్టి చూడగా.. కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యమైంది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయికృష్ణ తెలిపారు.

ఇరువర్గాలపై కేసు

రేగిడి: పోరాం గ్రామంలో ఈనెల 10న రాత్రి ఇరుకుటుంబాల మధ్య ఘర్షణ కొట్లాటకు దారితీసింది. గ్రామానికి చెందిన లెంక సత్యంనాయుడు, బొక్కేల పట్టాభి కుటుంబాలు ఒకే వీధిలో ఎదురెదురుగా ఉంటున్నాయి. చిన్నపాటి విభేదాలు ఉండడంతో ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. ఇరుకుంటుంబాల్లోని ముగ్గురికి గాయాలయ్యాయి. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

రైతుకు పాముకాటు

గంట్యాడ గ్రామీణం: పెణసాం గ్రామానికి చెందిన కునుకు అప్పలనాయుడు పాముకాటుకు గురైనట్లు గంట్యాడ పీహెచ్‌సీ వైద్యాధికారి వందన తెలిపారు. చినమానాపురం గ్రామంలో పంటకు పురుగుమందు పిచికారీ చేస్తుండంగా కాలుపై పాము కాటేసిందన్నారు. జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారన్నారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

రాజాం: రాజాం పురపాలికలోని డోలపేటలో కాలువపై చేపట్టిన గోడ నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మంగళవారం తొలగించారు. ఇంటి ముందు కాలువపై గోడ కట్టి, నిర్మాణానికి అనుసంధానించే పనులు చేపడుతుండగా.. అడ్డుకున్నట్లు పట్టణ ప్రణాళికాధికారి శాస్త్రి తెలిపారు. మురుగునీటి కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం నేరమన్నారు.

మాజీ సర్పంచి మృతికి నివాళి

బాడంగి: గొల్లాది గ్రామానికి చెందిన మాజీ సర్పంచి బంటు సత్యం సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే బేబీనాయన, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు, జనసేన ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

20 వరకు గ్రామసభలు

మెంటాడ: మండలంలో ఇప్పటివరకు రీసర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20 వరకు జాయింట్స్ ఎల్‌పీఎమ్స్ పరిష్కార గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దారు అరుణకుమారి తెలిపారు. మంగళవారం వంకసోమిద, వానిజల్లో నిర్వహించామని, 12న రాబంద, మీసాలపేట, 13న కొంపంగి, ఇద్దనవలస, 14న గుర్రమ్మవలస, బుచ్చిరాజుపేట, 15న ఉద్దంగి, పోరాంలోవ, 17న ఇప్పలవలస, అమరాయవలస, 18న కైలాం, చింతలవలస, 19న బడేవలస, చల్లపేట, 20న జక్కువ గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు.

నగదు దుర్వినియోగంపై విచారణ

రేగిడి: మునకలవలసలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పి.సుధీర్‌కుమార్ ఇంటిపన్నుల నగదు దుర్వినియోగం చేశారని అప్పాపురం గ్రామానికి చెందిన కరణం శ్రీనివాసరావు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీవో శ్యామలాకుమారి, ఈవోపీఆర్డీ జగన్నాథరావు మంగళవారం విచారణ చేపట్టారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

ఘనంగా కార్తిక దీపోత్సవం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం రాత్రి కార్తిక దీపోత్సవం ఘనంగా జరిగింది. గరివిడి బ్రహ్మకుమారి సేవా కేంద్రం, వాసవీ వనితా క్లబ్, సహాయ్ స్వచ్ఛంద సంస్థ, లయన్స్ క్లబ్‌లు కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యాయి. కార్తిక దీపోత్సవం విశిష్టతను బ్రహ్మకుమారి లత తెలియజేశారు. ప్రిన్సిపల్ జె.బాలభాస్కరరావు, ఉప ప్రిన్సిపల్ వెంకటరమణ, ఏవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు, ప్రజలు

బాడీ బిల్డింగ్‌లో సత్తా

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం మండలం పొగిరి గ్రామానికి చెందిన కె.బాలాజీ మంగళవారం బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి సత్తాచాటాడు. రాజాంలోని జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదివే సమయంలో పలు పతకాలు కైవసం చేసుకున్నాడు.



వ్యాధులపై రైతులకు అవగాహన.. గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: పశువులకు సకాలంలో టీకాలు వేస్తే వ్యాధులు దూరమవుతాయని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం గింజేరు గ్రామంలో ఏడీ రెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ★ సంతకవిటి: జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యనిర్వాహక అధికారి సీహెచ్ సత్యప్రకాష్ సంతకవిటి మండలం ముకుందాపురంలో అవగాహన కల్పించారు.



(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

బాలాలయంలో పైడితల్లికి పూజలు

తల్లి దర్శనానికి బారులుదీరిన భక్తులు. బాలాలయంలో పైడితల్లి (అంతర చిత్రం)

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం పైడితల్లి అమ్మవారిని మంగళవారం భక్తులు పెద్దఎత్తున దర్శించారు. క్యూలైన్లలో బారులుదీరి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి వేకువజామున పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా తల్లిని పక్కనున్న బాలాలయంలో సోమవారం ప్రతిష్ఠించిన విషయం తెలిసిందే. మంగళవారం భక్తుల తాకిడి పెరగడంతో క్యూలైన్లు పెంచి దర్శనం కల్పించారు.

పథకాల్లో పురోగతి సాధించాలి

విజయనగరం అయ్యన్నపేట: వెలుగు, బ్యాంకు లింకేజీ తదితర పథకాల్లో పురోగతి సాధించాలని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం డీఆర్డీఏ సమావేశ మందిరంలో 27 మండలాల మహిళా సమాఖ్య అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షించారు. లబ్ధిదారుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ సావిత్రి, బీపీఎంలు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాంకు నివాళి

చిత్రపటానికి పూలమాల వేస్తున్న యశస్వి తదితరులు

రింగ్‌రోడ్డు, బాబామెట్ట, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశాభివృద్ధికి, విద్యారంగ బలోపేతానికి కృషి చేశారని ఎస్పీ దామోదర్ కొనియాడారు. పోలీసు శాఖ కార్యాలయంలో 'మైనార్టీస్ వెల్ఫేర్ డే' మంగళవారం నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అదనపు ఎస్పీలు జి.నాగేశ్వరరావు, పి.సౌమ్యలత తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో పాలవలస యశస్వి, కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఎం.విద్యాసాగర్ తదితరులు నివాళులర్పించారు.

నాడు-నేడు.. సమస్యలు బోలెడు

అసంపూర్తిగా నిర్మాణాలు

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పాఠశాలలను అభివృద్ధి చేసి అన్ని సదుపాయాలు సమకూర్చామని వైకాపా ఊదరగొట్టింది. నాడు-నేడు పేరిట చేపట్టిన పనులకు నిధులు చెల్లింపులో నిర్లక్ష్యం వహించింది. దీంతో ఎక్కడివక్కడే అక్కడే ఆగిపోయాయి. అసంపూర్తి నిర్మాణాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం అవస్థలతో కాలం వెళ్లదీస్తున్నారు.

సరస్వతీ ప్రాథమిక పాఠశాల దుస్థితి

రక్షణ కరవు..

నగరంలోని 50వ డివిజన్‌లోని సరస్వతి ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక మందుబాబులు, పశువులు లోపలికి ప్రవేశిస్తుండడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యార్థులకు రక్షణ లేకుండా పోతోందన్నారు. తలుపులు లేకపోవడంతో ఉపాధ్యాయులే సొంతంగా వేయించారు. ముళ్ల చెట్లు, పొదలు ఏపుగా పెరిగి పాముల బెడద వేధిస్తోందన్నారు. పూర్తి స్థాయిలో భవనాలు లేక తరగతుల నిర్వహణకు ఇక్కట్లు తప్పడం లేదు. ఫూల్‌బాగ్ కాలనీలోని జిల్లా పరిషత్ పాఠశాల పనులు మధ్యలో నిలిచిపోయాయి. ఎన్నికల నేపథ్యంలో అట్టహాసంగా ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు మాత్రం చేపట్టి చేతులు దులిపేసుకున్నారు. ఏయే పనులకు ఎంత ఖర్చు చేశారో తెలుసుకునేందుకు అధికారిక సైట్ తెరుచుకోవడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

మధ్యలోనే ఆగాయి..

నగరపాలక సంస్థ పరిధిలో 39 పాఠశాలలను రెండో విడతలో ఎంపిక చేయగా, 38కి మంజూరు చేశారు. ప్రహరీ, తరగతి గదుల నిర్మాణానికి 18.02 కోట్లతో ప్రతిపాదించి, పనులు ప్రారంభించగా సిమెంట్, ఇసుక లభ్యం కాకపోవడం సకాలంలో జరగలేదు. చేసిన కొన్ని పనులకు బిల్లులు చెల్లించలేదు. భవనాలు శ్లాబ్ దశలోనే కనిపిస్తున్నాయి. అప్పట్లో నిర్మాణ, ఇతర సామగ్రి ఎక్కువ ధర ఉండడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో నేటికీ తలుపులు కూడా అమర్చలేదు. ఇప్పటివరకు రూ.5.22 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

నివేదిక అందజేశాం: నగరపాలక సంస్థ పరిధిలో నాడు-నేడు రెండో విడతలో నిలిచిపోయిన పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ఎక్కడెక్కడ ఏయే స్థాయిల్లో ఆగిపోయాయో ఉన్నతాధికారులు వివరాలు అడిగారు. ఆ మేరకు పరిశీలించి నివేదిక పంపాం. శిథిలావస్థలో ఉన్నవి గుర్తించి తెలియజేస్తాం.

– టి.లలితకుమారి, ఎంఈవో

రాష్ట్రస్థాయి పోటీలకు రావాడ విద్యార్థులు

ఉపాధ్యాయులతో ఎంపికైన విద్యార్థులు

భోగాపురం: రావాడ ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ అధ్యాపకుడు ఎన్.సూర్యనారాయణ మంగళవారం తెలిపారు. బేస్‌బాల్‌కు బి.వరలక్ష్మి, జె.దేవి, ఎ.కార్తిక, డి.కృష్ణకుమారి, హరీష్, సాఫ్ట్ బాల్‌కు ఎ.భీష్మ, కె.రమణమ్మ, బి.కార్తీక్, కె.సంజయ్, సీహెచ్.హేమలత ఎంపికయ్యారన్నారు. వారిని హెచ్‌ఎం ఎంఏ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? ఎస్.కోటలోని జగనన్న కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ● కొత్త దీపాలు వేసి, సమస్య పరిష్కరిస్తాం. - **నారాయణరావు, ఇన్‌ఛార్జి.** – న్యూస్‌టుడే, శృంగవరపుకోట ? గుంకలాంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతో దోమలు విజృంభిస్తున్నాయి. - **స్థానికులు** ● శుభ్రం చేయిస్తాం - **శంకరరావు,కార్యదర్శి.** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం ? దాసన్నపేట ట్రాన్సిట్ స్టేషన్ దారిలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. - **స్థానికులు** ● సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయిస్తాం. - **డా. కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి** – విజయనగరం పట్టణం

ఎంఈవో ఆకస్మిక తనిఖీ... విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ పరిధిలోని కస్పా ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారిణి టి.లలితకుమారి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలకు సరఫరా అవుతున్న గుడ్లు పాడైనవి ఉండడంతో గమనించి.. వాటి స్థానంలో కొత్తవి తీసుకురావాలని ఆదేశించారు.

తుప్పలతో రాకపోకలకు చిక్కులు

ఎస్.కోట మండలం సీతంపేట-తామరాపల్లి(టీఎస్) ముక్కువానిపాలెం రహదారుల్లో ఇరువైపులా తుప్పలు, డొంకలు ఏపుగా పెరిగిపోయాయి. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ప్రమాదాలకు ఆస్కారం ఉందని, అధికారులు స్పందించి పనికిరాని మొక్కలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. సమస్య గురించి ఆర్‌అండ్‌బీ జేఈ వీరభద్రస్వామి వద్ద ప్రస్తావించగా నిర్వహణ పనుల్లో భాగంగా తుప్పలు, డొంకలు తొలగించి శుభ్రం చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ఆర్ఎస్‌కే భవనం.. నిరుపయోగం

వియ్యంపేటలోని రైతు సేవా కేంద్రం నిరుపయోగంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చినా కొన్నిసార్లు మాత్రమే తెరిచారు. ఎప్పుడూ తాళాలు వేసి ఉండడం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. క్లస్టర్ వ్యవస్థ రావడంతో ఇలా నిరుపయోగంగా మారిందని పలువురు చెబుతున్నారు. దీంతోపాటు ఆర్బీకే పేరు మార్చకపోవడం శోచనీయం. ప్రజా ప్రయోజనానికి వినియోగించాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి కె.వి.రాంప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

రహదారి ఛిద్రం.. చోదకా భద్రం

నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి గ్రామానికి వెళ్లే రహదారి దారుణంగా ఉంది. తంగుడిబిల్లి నుంచి పూసపాటిరేగ మండలం కుమిలికి నిత్యం వందలాది మంది ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఎక్కడికక్కడ గోతులు, రాళ్లు తేలి అధ్వానంగా మారింది. దీంతో చోదకులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నామని, బాగు చేయాలని కోరుతున్నారు. మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, నిధులొస్తే పనులు చేస్తామని ర.భ. శాఖ ఏఈ నందకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

స్తంభాలు ఒరుగుతున్నాయి..!

నగరంలో విద్యుత్తు స్తంభాలు భీతిగొల్పుతున్నాయి. ఏది ఎప్పుడు కూలుతుందో అన్న చందంగా తయారయ్యాయి. 11 కేవీ విద్యుత్తు స్తంభాలకు ఉన్న ఎంగ్యుల్లు ఊడిపోయి కనిపిస్తున్నాయి. కేఎల్‌పురం ఆర్టీవో కార్యాలయానికి వెళ్లే దారి పొడవునా ప్రమాదకరంగా ఒరిగిన స్తంభాలు, వేలాడుతున్న తీగలు కనిపిస్తున్నాయి. వాటికి లతలు అల్లుకున్నాయి. విషయాన్ని ఈఈ పి.త్రినాథరావు వద్ద ప్రస్తావించగా.. సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

గుంతలతో గుండె గుభేల్!

నగరంలో పలుచోట్ల రహదారులు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద ఈ పరిస్థితి ఉంది. ఐస్ ఫ్యాక్టరీ దరి నాలుగు రోడ్ల కూడలి వద్ద ధర్మపురి వైపు వెళ్లే మార్గం ఛిద్రమైంది. విపత్తుల నిర్వహణ నిధులు కింద రూ.2 కోట్లతో ప్రతిపాదించిన పనుల్లో ఇది కూడా ఉందని ర.భ.శాఖ ఏఈఈ రౌతు విక్రమ్‌కుమార్ చెప్పారు. త్వరలో మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోండి

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరామమూర్తి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: యువత తమ కాళ్లపై తాము నిలబడి కుటుంబానికి అండగా ఉండాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి, అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని సాయి ఆసుపత్రి అధినేత, సామాజిక సేవకుడు డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు. యువజన కార్యాలయ భవన్(ఎన్‌వైకే)లో ఎస్వీ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో పరిశ్రమ తెరవడం అసాధ్యం

డీసీఎల్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్మిక నాయకులు

కొత్తవలస, న్యూస్‌టుడే: ముడిసరకు ధర అధికంగా ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల్లో జిందాల్ పరిశ్రమ తెరవడం సాధ్యం కాదని యాజమాన్య ప్రతినిధి, డీజీఎం జె.గోపాలకృష్ణ విజయనగరం డీసీఎల్ ఎస్.డి.వి.ప్రసాదరావుకు వివరించారు. పరిశ్రమ మూసివేతపై టీఎన్‌టీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం గ్రీవెన్స్‌లో ఇచ్చిన అర్జీ మేరకు మంగళవారం ఇరు వర్గాలతో విజయనగరంలో సమావేశం నిర్వహించారు. పరిశ్రమ తెరవకుంటే లేఆఫ్ చెల్లించాలని కార్మికులు కోరారు. లేదంటే జాజ్‌పూర్ బదిలీ చేసి రెట్టింపు వేతనం ఇవ్వాలన్నారు. యాజమాన్య ప్రతినిధి చేయలేమని చెప్పడంతో డీసీఎల్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం గౌరవాధ్యక్షుడు ఎల్.శ్రీను, భీమయ్య, బి.అప్పారావు, జె.రామునాయుడు, పి.శ్రీను ఉన్నారు.

తెదేపా మండలాధ్యక్షుల నియామకం

ఈశ్వరరావు



వెంకటరమణ

వెంకటరావు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కష్టపడి పని చేసిన వారికి పార్టీలో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే లలిత కుమారి తెలిపారు. ఆయా మండలాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించినట్లు మంగళవారం పేర్కొన్నారు. ఎల్.కోట అధ్యక్షుడిగా కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా గండి శ్రీరామమూర్తి, కొత్తవలసకు కోళ్ల వెంకటరమణ, కనకాల శివ, వేపాడకు గొంప వెంకటరావు, కొట్యాడ రమణమూర్తి, ఎస్.కోటకు డోకుల అచ్చెన్నాయుడు, కొట్యాడ జగదీష్ నియామకమయ్యారు. పార్టీ అధిష్ఠానం ప్రజాభిప్రాయాన్ని సేకరించి ప్రకటించిందన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రత్యేకాధికారిగా వెంకటేశ్వరావు

విజయనగరం బాబామెట్ట: భోగాపురం మండలం ప్రత్యేకాధికారిగా మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు ఎన్.వెంకటేశ్వరావును నియమిస్తూ కలెక్టరు ఎస్.రాంసుందర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు.

జిల్లా మహాసభలు ప్రారంభం

మయూరి కూడలి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా 4వ మహాసభలు మంగళవారం విజయనగరంలోని ఎన్‌పీఆర్ భవనంలో ప్రారంభమయ్యాయి. సీనియర్ నాయకుడు పి.శంకరరావు జెండాను ఆవిష్కరించారు. నాయకులు భాస్కరరావు, లక్ష్మి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

కొత్తవలస: ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన ఎం.శ్రీను, సింగామపల్లికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1,21,329, రూ.50 వేలు చెక్కులను విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అందజేశారు.

తిరుగుబాటు యోధుడు బిర్సా ముండా

ఎస్.కోట: బ్రిటిష్ దోపిడీ పాలనపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన యోధుడు బిర్సా ముండా అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు అన్నారు. ఆయన 151వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బిర్సా చిత్రపటానికి నివాళులర్పించారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, ఏఎస్‌ఐ గోవింద, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యనారాయణ వ్రతాలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామదేవత పట్టాలమ్మ ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. వేదపండితులు అక్కాజోస్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

విజయనగరం పట్టణం: మున్సిపల్ గుత్తేదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య స్పష్టం చేశారు. కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నా శిబిరం వద్దకెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన విధి విధానాలు రూపొందిస్తామన్నారు.

డైరెక్టర్‌కు అభినందన

కంటోన్మెంట్: రాష్ట్ర నాగవంశ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కె.శ్రీనివాసరావును భాజపా జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ మంగళవారం తన కార్యాలయంలో సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, ఉపాధ్యక్షులు డి.కామేశ్వరి తదితరులు అభినందించారు.

ఆక్రమణల తొలగింపు

శృంగవరపుకోట: పట్టణంలోని జాతీయ రహదారిలో కాలువ దాటి నిర్మించిన ఆక్రమణలను పంచాయతీ ఈవో అనురాధ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం తొలగించారు. దీనిపై 'లెక్క చేయరు.. ఆక్రమణలు ఆపరు' శీర్షికతో ఈనాడులో వచ్చిన వార్తకు స్పందించి చర్యలు చేపట్టారు. 16 మందికి నోటీసులు ఇచ్చామన్నారు.

చెత్త తరలింపు

విజయనగరం పట్టణం: స్థానిక రంగిరీజు వీధిలో పేరుకుపోయిన చెత్త కుప్పలను సిబ్బంది తొలగించారు. మేమున్నాం.. మీకు తోడుగాకు స్థానికులు సమస్యను తెలియజేశారు. ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

కల్వర్టుల నిర్మాణానికి రూ.1.34 కోట్లు

రైవాడ కాలువను పరిశీలిస్తున్న ఈఈ మురళీకృష్ణ

స్పందనకు వందనం

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని బల్లంకి, కృష్ణారాయుడుపేట వద్ద రైవాడ కాలువపై కొత్తగా కల్వర్టుల నిర్మాణానికి రూ.1.34కోట్లు మంజూరైనట్లు జీవీఎంసీ ఈఈ మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ ఏడాది జనవరిలో బల్లంకి రోడ్డులోని కల్వర్టు కూలిపోయింది. కృష్ణారాయుడుపేట వద్ద కొత్తవలస -దేవరాపల్లి మార్గంలోని కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో వెలువడిన వార్తలకు అధికారులు స్పందించారు. ఈఈ మురళీకృష్ణ, డీఈ వీరయ్య, ఏఈ మోహన్, పని పర్యవేక్షకులు పోలినాయుడు, అప్పారావు పరిశీలించారు. త్వరలో పనులు చేపడతామన్నారు.

సాగునీరు పారేలా చర్యలు

ఎల్.కోట: పంట పొలాలకు సాగు నీరు పారేలా అధికారులు చర్యలు చేపట్టారు. రంగాపురం పంచాయతీ కూర్మవరం సమీపంలో అప్పన్నబంద చెరువు కాలువను కొంతమంది రైతులు అక్రమంగా తవ్వేయడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడులో 'సాగు నీరందేదెలా?' శీర్షికతో వార్త రావడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు కాలువ బాగు చేశారు.

కలప పరిశీలన

ఎస్.కోట: తాటిపూడి గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో చెట్టు నరకడంతో స్థానికులు అడ్డుకున్నారు. దీనిపై ఈనాడులో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. అటవీ శాఖ ఎఫ్‌బీవో శ్రీనివాసరావు సిబ్బందితో మంగళవారం పరిశీలించి, చర్యలు చేపట్టారు.

ఆవరణ శుభ్రం

కొత్తవలస: మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఆవరణలో నిలిచిపోయిన నీటిని మంగళవారం తొలగించారు. సమస్యపై 'నీరు నిలిచి ఇక్కట్లు' శీర్షికతో ఆదివారం 'ఈనాడు'లో వెలువడిన చిత్ర వార్తకు ఎంపీడీవో ఎస్.రమణయ్య స్పందించారు.

మహిళ ఆత్మహత్య కేసులో ఒకరి అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: బాబామెట్ట ప్రాంతానికి చెందిన శ్యామల(32) గత నెల 25న ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సతీష్ అనే వ్యక్తిని రెండో పట్టణ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. మూడులాంతర్లు సమీపంలోని వస్త్ర దుకాణంలో పనిచేసే ఈమె తల్లితో కలిసి ఉంటోంది. 13ఏళ్ల క్రితం ఒకరితో ప్రేమ వివాహం కాగా మనస్పర్థలతో విడిపోయారు. ఏడాది కిందట వివాహితుడు సతీష్‌తో పరిచయం ప్రేమగా, ఆ తరువాత పెళ్లి వరకూ వెళ్లింది. పిల్లల విషయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో దూరమయ్యారు. ఇష్టపడి పెళ్లి చేసుకున్న రెండో వ్యక్తి కూడా మోసం చేశాడని మనోవేదనకు గురైన ఆమె ఆత్మహత్య చేసుకుంది. శ్యామల సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ సీఐ టి.శ్రీనివాసరావు తెలిపారు.

నీటి శుద్ధి కేంద్రాలపై కేసులు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: బీఎస్‌ఐ లైసెన్స్, నీటి నాణ్యత ప్రమాణాలు లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణం మధ్య నడుస్తున్న ఆరు నీటి శుద్ధి కేంద్రాలపై ఆహార కల్తీ నియంత్రణ శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. నగరంలో మంగళవారం ఇన్‌స్పెక్టర్ నాగుల్ మీర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నీటి ప్లాంట్లు నడుపుతున్నట్లు గుర్తిస్తే 87906 03489 నంబరును సంప్రదించాలన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

నేరవార్తా విభాగం, జామి: జామి మండలం కొట్టాం గ్రామానికి చెందిన ఎస్.ఎర్నాయుడుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నేరం రుజువు కావడంతో వారంపాటు జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువడినట్లు పోలీసులు తెలిపారు.

ఈపీఎఫ్ పింఛను రూ.9 వేలు ఇవ్వండి

ఉప తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ఈపీఎఫ్ పింఛనుదారుడికి కనీసం రూ.9 వేలు పింఛను ఇవ్వాలని ఆ సంఘ నాయకులు ఎం.పాపారావు, కె.రామారావు, కె.పద్మనాభం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉప తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈపీఎఫ్ సంస్థ వద్ద రూ.10 లక్షల కోట్ల నిధులున్నాయని, వీటిని షేర్ మార్కెట్‌కు తరలిస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విజయనగరం గ్రామీణం: ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నిస్ పోటీల్లో కోరుకొండలోని ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎమ్.జ్ఞానదీప్, ఎల్.హరీష్‌కుమార్ సత్తా చాటి, విశాఖలో ఈనెల 17న జరగనున్న టోర్నమెంటుకు ఎంపికైనట్లు ఛైర్మన్ సీతయ్య, డైరెక్టర్ టి.వీరాస్వామి, ప్రిన్సిపల్ బి.లక్ష్మణమూర్తి తెలిపారు.

సమాజానికి సేవ చేయడంలో సంతృప్తి

విజయనగరం పట్టణం: సమాజానికి సేవ చేయడం సంతృప్తినిస్తుందని జైత్ర కన్‌స్ట్రక్షన్స్ ఛైర్మన్ ఆల్తి శ్రీనివాసరావు అన్నారు. ఆయన జన్మదిన వేడుకలు కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. 200 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కుసుమంగి వృద్ధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, డాక్టరు మంచు కుమారస్వామి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వస్త్రదానం చేస్తున్న శ్రీనివాసరావు

రీసర్వేలో అనుభవదార్ల పేర్లు నమోదు చేయాలి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కొత్తవలస, న్యూస్‌టుడే: చిన్నిపాలెం రెవెన్యూలో రీసర్వే ద్వారా భూమిపై ఉన్న వాస్తవ సమాచారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి తమను అనుభవదార్లుగా నమోదు చేయాలని రైతులు కోరారు. ఈ మేరకు రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు పి.అప్పలరాజుకు వినతిపత్రం ఇచ్చారు. దస్త్రాల ట్యాంపరింగ్‌పై సమగ్ర దర్యాప్తు చేసి తప్పుడు పేర్లు తొలగించాలన్నారు. రైతులు తగిన ఆధారాలు సమర్పిస్తే న్యాయం చేస్తామని తహసీల్దారు హామీ ఇచ్చారు. అధ్యక్షుడు టి.అప్పారావు, కార్యదర్శి ఎం.దేముడు బాబు, బి.వెంకట రమణమూర్తి ఉన్నారు.

జిందాల్ నిర్వాసితులకు రైతుల మద్దతు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిందాల్ నిర్వాసితులకు మండలానికి చెందిన రైతులు, మహిళలు మద్దతుగా తెలిపారు. మంగళవారం బొడ్డవరలో నల్ల జెండాలు చేతబట్టి నిరసన తెలిపారు. రైతులు కన్నీరు పెడుతున్నా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేదల పక్షాన నిలబడాల్సిన ప్రజాప్రతినిధులు మౌనం వహించడం విచారకరమన్నారు. మోసం చేసిన జిందాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకున్నా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలపడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు.

నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న నిర్వాసితులు, మద్దతుదారులు

(c) eenadu

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో తణుకు పట్టణంలోని నూలి గ్రౌండ్స్, జ్యూయల్ హోమ్స్ పక్కన, ఎస్ఎన్‌వీటీ జూనియర్ కాలేజ్ వద్ద పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

–ఈనాడు, తణుకు

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం: ఈ నెల 13న (గురువారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: నూలి గ్రౌండ్స్, జ్యూయల్ హోమ్స్ పక్కన, ఎస్ఎన్‌వీటీ జూనియర్ కాలేజ్ వద్ద, తణుకు

ఆంధ్ర ప్రదేశ్ | తెలంగాణ | Life

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 13న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

గమనిక: ఈ నెల 4న జరగాల్సిన కార్తిక దీపోత్సవం వర్షం కారణంగా వాయిదా పడినందున ఆ కార్యక్రమం నిమిత్తం పంపిణీ చేసిన ఎంట్రీ పాసులు 13వ తేదీ నిర్వహించే కార్తిక దీపోత్సవం కార్యక్రమానికి చెల్లవు. కొత్త పాసులు తీసుకోవాలి.

రైతేరాజు

పాడి పంటలతో సిరులు

బంతి సాగులో.. సస్యరక్షణ చర్యలు

పసుపు వర్ణంలో ఉంటే కోతకొచ్చినట్టే

6లో

రాయండి లేఖ.. అందుకోండి బహుమతి

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

ఏలూరు : డిస్క్‌త్రో ఎంపికల్లో ఉత్సాహంగా..

భీమవరం : చదరంగం పోటీలో..

కాసేపు ఆటాపాటా

భీమవరం పట్టణం, ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వారంతా ఉన్నత ఉద్యోగులు.. నిరంతరం ఒత్తిడి, బాధ్యతలతో.. తీరిక లేకుండా విధి నిర్వహణలోనే సమయం గడిచిపోతుంది. వీరందరికీ కాస్త ఉపశమనం కలిగేలా.. అఖిల భారత సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలు కొనసాగాయి. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మంగళవారం శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14 క్రీడా అంశాల్లో పోటీ పడ్డారు. భీమవరంలోనూ ప్రారంభమయ్యాయి. 19 విభాగాల్లో జరుగుతాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.మోహనదాస్ తెలిపారు. తొలిరోజు కొన్ని విభాగాల్లో మాత్రమే పోటీలు జరగ్గా మిగిలిన వాటికి బుధవారం నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

పదో తరగతి పరీక్ష రుసుములు చెల్లించండి: డీఈవో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మార్చి-2026లో జరిగే పదో తరగతి, ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష రుసుమును గడువులోగా చెల్లించాలని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. అపరాధ రుసుము లేకుండా ఈ నెల 25 వరకు గడువు ఉందన్నారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబరు 3 వరకు, రూ.200తో డిసెంబరు 12 వరకు, రూ.500తో డిసెంబరు 15 వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

నేడు సామూహిక గృహ ప్రవేశాలు

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం సామూహిక గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం తెలిపారు. జిల్లాలో 6,770 ఇళ్లకు 6,600 పూర్తయినట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో ఆకివీడు మండలం కుప్పనపూడి లేఅవుట్‌లో గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకంలో 595 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

మృత్యువే పెడుతోంది స్పాట్

☛ 216 జాతీయ రహదారి మొగల్తూరు-ముత్యాలపల్లి మధ్య రొయ్యల రవాణా వాహనం కారును ఢీకొట్టడంతో ఓ ప్రభుత్వ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందారు. నల్లవారితోట సమీపంలో వేగంగా వస్తున్న ఓ వాహనం అదుపు తప్పి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపైకి దూసుకెళ్లడంతో ముగ్గురు మృతి చెందారు.

☛ గతంలో 216ఏ జాతీయ రహదారిలో తేతలి కూడలి వద్ద రోడ్డు దాటుతుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఓ కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకు, మరో కుటుంబంలో ఇంటి పెద్దను కోల్పోయారు. దువ్వలో జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు కాలు విరిగి మంచాన పడ్డాడు.

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, తణుకు, న్యూస్‌టుడే: వాహన చోదకుల నిద్రమత్తు, నిర్లక్ష్యం, అతివేగం, అనుసంధాన మార్గాలు సరిగా లేకపోవడం ఇతరత్రా కారణాలతో జాతీయ రహదారులు నిత్యం రక్తమోడుతున్నాయి. దీనికి గల కారణాలను, బ్లాక్‌స్పాట్లను గుర్తించినా సంబంధిత శాఖల ఉదాసీన వైఖరితో ప్రమాదాలు ఆగడం లేదు.

జిల్లాలో జాతీయ రహదారులు: 216, 216ఏ, 165

సంవత్సరాల వారీగా ప్రమాదాలు / మృతులు

	ప్రమాదాలు	మృతులు
2024	538	219
2025	115	85

గుర్తించినవి

➤ **216:** నరసాపురం మొదలు జగన్నాథపురం, కొత్తూట, రుస్తుంబాద, మొగల్తూరు, కాళీపట్నం కూడళ్లు. ఆయా చోట్ల నెలలో కనీసం రెండు మూడు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

➤ **216ఏ:** తాడేపల్లిగూడెంలో వై జంక్షన్, అలంపురం కూడలి, తణుకు వద్ద దువ్వ, తేతలి, తేతలి వైజంక్షన్, మహిళా కళాశాల కూడళ్లు. ఇక్కడే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో తేతలి వైజంక్షన్, ఉండ్రాజవరం కూడళ్లను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు.

➤ **165:** పామర్రు-పాలకొల్లు వరకు భీమవరం పోలీసు బొమ్మ సెంటర్, బుధవారం మార్కెట్, పై వంతెన, లంకలకోడేరులో ఎస్ టర్నింగ్, పాలకొల్లు వైజంక్షన్.

➤ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు.

కారణాలు ఇవిగో

- బ్లాక్ స్పాట్లను గుర్తిస్తున్నారు గానీ.. హైవే పెట్రోలింగ్ పోలీసులు ఆయా ప్రాంతాల్లో గస్తీ, భద్రతా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.
- వేగాన్ని నిరోధించేందుకు ఆయా ప్రాంతాల్లో దాతల సహకారంతో డ్రమ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వాటి నిర్వహణ లేకపోవడంతో కొంతకాలానికి కనిపించడం లేదు.
- లారీలు, ట్రక్కులను రహదారి పక్కనే నిలుపుతున్నారు. వాటిని ఢీకొని ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.
- రాత్రివేళ వాహన డ్రైవర్ల నిద్ర పోగొట్టడానికి ఫేస్ వాష్, రహదారిపై నిలిపిన వాహనాలను పక్కకు తీయించడం, వాహనం మరమ్మతులకు గురైతే ఎన్‌హెచ్ సిబ్బంది సహకారంతో హెచ్చరిక బోర్డులు, రక్షణ చర్యలు చేపట్టడం వంటివి చేయాలి. ఇవేమీ కనిపించడం లేదు.

మోడు చిగురేసినట్లు హరితం విరబూసినట్లు!

పాలకొల్లు-నరసాపురం ప్రధాన రహదారి వెంబడి ఉన్న భారీ వృక్షం ఎండిపోగా.. స్థానికంగా పెరిగి పాదులు ఇలా కొమ్మకొమ్మకూ దట్టంగా అల్లుకుపోయి జీవం లేని మోడిని సైతం పచ్చగా మార్చేశాయి. దూరం నుంచి చూస్తే ఆకురాల్చి చిగురిస్తున్న చెట్టులా కనిపిస్తోంది. - న్యూస్‌టుడే, పాలకొల్లు

సందడంతా.. మాదే

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే యువతకు కాస్త ఆటవిడుపు లభించింది. అంతే తమ కళానైపుణ్యాలను ప్రదర్శించారు. ఆటపాటలతో అలరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచారు. జిల్లా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఏలూరులో సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో యువత సందడి ఇది. ముఖ్యఅతిథిగా జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ హాజరై మాట్లాడారు.

-న్యూస్‌టుడే, ఏలూరు అర్బన్

ఉండికి దన్ను మూడో కన్ను..

ఆకివీడు, న్యూస్‌టుడే: నేటి ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. అదే స్థాయిలో నేరాలు ఎక్కువ అయ్యాయి. వీటిని అదుపు చేయడానికి పోలీసులకు డ్రోన్లు, సీసీ కెమెరాలు ఎంతో సహకరిస్తున్నాయి.

నేరాల కట్టడికి సీసీ కెమెరాలు

ఉండి నియోజకవర్గంలో నేరాల కట్టడికి ఎమ్మెల్యే, ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు చర్యలు చేపట్టారు. దాతలు సహకారంతో 74 గ్రామాల పరిధిలో 1,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. వాటిని ఆకివీడులోని సీఐ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తున్నారు. తొలివిడతగా ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల్లో రూ.25 లక్షల విలువైన వెయ్యి కి.మీ మెయిన్ కేబుల్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం కంట్రోల్ రూమ్‌లో సాంకేతిక పరికరాలు బిగిస్తున్నారు. ఆకివీడు నుంచి సీసీ కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభించారు.

రూ.78 లక్షలతో..

కంట్రోల్ రూమ్‌లో రూ.78 లక్షలతో అధునాతన సాంకేతిక ఫైబర్ ఆప్టికల్ పరికరాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలకు అనుసంధానించనున్నారు. ఈ కంట్రోల్ రూమ్ నుంచే నాలుగు మండలాల పరిధిలో పాతనేరస్థుల కదలికలు, అనుమానితుల సంచారం, రాకపోకలు సాగించే వాహనాలు, వాటి నంబర్లతో సహా అన్ని గమనిస్తారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు రూ.2 కోట్లకు పైగానే ఖర్చు అవుతుంది. ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన నియోజకవర్గ అభివృద్ధి నిధులు, దాతల సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయని సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు.

కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేయనున్న సాంకేతిక యూనిట్

క్షీరారామలింగేశ్వరుడికి లక్ష బిల్వార్చన

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం లక్ష బిల్వార్చన చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు, అయ్యప్ప, భవానీ మాల ధారణ భక్తులు స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

ఖర్చు గెలంత.. ఆదాయం కాయంత

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: అరటి సాగు సంక్షోభంలో పడింది. కార్తిక మాసం వచ్చిందంటే రైతుల కళ్లలో ఆనందానికి హద్దులుండవు. కానీ ఈ సారి పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. మొంథా తుపాను ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలకుతోడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో సరైన గిట్టుబాటు ధర లేక అరటి రైతులు విలవిల్లాడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి మార్కెట్‌కు గెలలు తీసుకొచ్చే రైతులకు చేదు అనుభవం ఎదురవుతోంది. మరోవైపు వాతావరణం అనుకూలించక గెలలు తోటల్లో ముగ్గిపోయి పాడవుతున్నాయని.. కనీసం పెట్టుబడులైనా వస్తాయోరావోనని పలువురు రైతులు వాపోతున్నారు.

పెట్టుబడికి ఆదాయానికి పొంతనే లేదు.. నేను అయిదెకరాల్లో కర్పూర రకం సాగు చేశాను. ఎకరాకు రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరా తోటకు 700 నుంచి 800 వరకూ గెలలు తెగుతాయి. కారణాలేవైనా గిట్టుబాటు ధర లేక గెలకు రూ.100 లోపు మాత్రమే వస్తోంది. దీంతో పెట్టుబడి కూడా రాక నష్టం చవిచూడాల్సి వస్తోంది. కనీసం రూ.200 నుంచి రూ.300కు కొనుగోలు చేస్తేనే రైతులకు ధర ఆశాజనకంగా ఉంటుంది. చిల్లర వర్తకులు మాత్రం హస్తం రూ.40 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు.

- పసుపులేటి రాంబాబు, ముక్కామల, పెరవలి మండలం

జిల్లాలో సుమారు 2000 ఎకరాల్లో అరటి పంట సాగు చేస్తున్నారు. ఇందులో ఎక్కువ భాగం కర్పూరం రకం పండిస్తున్నారు. తణుకు, పోడూరు, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, పాలకొల్లు మండలాల్లో ఎక్కువగా అరటి సాగు చేస్తున్నారు. అనేక గ్రామాల్లో కొబ్బరికి అంతరపంటగా అరటి పండిస్తున్నారు.

ఎరువులు, కిరాయి ఖర్చులూ రావడం లేదు.. నేను రెండు ఎకరాల్లో కౌలుకు సాగు చేస్తున్నాను. పంట చేతికి రావాలంటే కనీసం నాలుగు సార్లు ఎరువులు వినియోగించాలి. ఈ మేరకు రూ.27,200 ఖర్చవుతుంది. ఎకరాకు కౌలు రూ.35 వేలు చెల్లించాలి. వెదురు ఖర్చు ఉండనే ఉంది. ఇంత మొత్తంలో ఖర్చవుతున్నా సరకు మార్కెట్‌కు తరలిస్తే కిరాయి కూడా రావడం లేదు.

- కాకరపర్తి కిరణ్, తాడిపర్రు, ఉండ్రాజవరం మండలం

అండర్-14 క్రికెట్ ఎంపిక పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-14 క్రికెట్ బాలుర ఎంపిక పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు గత నెల 22న జరగాల్సి ఉండగా వర్షాలతో వాయిదా పడ్డాయి. భీమవరంలోని డీఎన్నార్ కళాశాల- గన్నాబత్తుల క్రీడా మైదానంలో జరుగుతున్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు.

ఇంటి వద్దే కొలువు ఆసక్తి ఉంటే రండి..

యువతకు చక్కటి వేదిక కౌశలం

పథకం: కౌశలం

ఉద్దేశం: యువతకు విద్యార్హత ఆధారంగా ఇంటి వద్దే ఉపాధి కల్పిస్తారు. ఇందుకు చేపట్టిన కౌశలం సర్వేలో ఉమ్మడి జిల్లాలో 2,03,329 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,49,029 మంది వివరాలను పరిశీలించారు. వీరిలో ఆసక్తి చూపిన వారు విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలనకు ముందుకొచ్చారు.

- న్యూస్‌టుడే, భీమవరం వన్‌టౌన్

18 ఏళ్లు పైబడి, పదో తరగతి, ఆపై విద్యార్హతలున్న వారు సర్వేలో తమ వివరాలు అందజేశారు. వీరిలో ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్, పీజీ డిప్లొమా, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారు ఉన్నారు. వీరి విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలను పరీక్ష ద్వారా తెలుసుకుని అవసరమైన వారికి నైపుణ్య శిక్షణ ఇస్తారు. తర్వాత ఇంటి నుంచే ఆదాయం పొందేలా ఉపాధి కల్పిస్తారు.

నైపుణ్య శిక్షణ

జిల్లా	గుర్తింపు	నమోదు
పశ్చిమ	1,09,347	83,524
ఏలూరు	93,982	65,800

జిల్లాలో విద్యార్హతల ఆధారంగా నమోదు వివరాలు

ఐటీఐ 510 | డిప్లొమా 601 | గ్రాడ్యుయేషన్ 8,214 | పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1786 | పీజీ డిప్లొమా 11 | పీహెచ్‌డీ 5

నమూనా పరీక్ష

ఈ నెల 10, 11 తేదీల్లో సచివాలయాల్లో కౌశలం మాక్ టెస్ట్ పెట్టినట్లు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఇంకా ఉంటే నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డబ్బులిస్తే మీకే ముందు!

- ప్రైవేటు ఆస్పత్రుల రోగులకు వెంటనే నివేదికలు
- జీజీహెచ్‌లో ఎమ్మారై.. సీటీస్కాన్ పరీక్షల్లో మతలబు

● ఏలూరుకు చెందిన ఓ యువతి బైకుపై నుంచి పడి తీవ్ర గాయాలుపాలవగా జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. కాలి బొటన వేలు తెగిపోయింది. తలకు గాయమై నెత్తురోడుతోంది. వైద్యులు మెదడుకు సీటీ స్కాన్ చేయించుకుని రావాలని సూచించటంతో చాలా సేపు క్యాజువాల్టీలోనే ఉండిపోయింది. తీరా ఆ యువతికి సీటీ స్కాన్ వద్దకు తీసుకెళ్లి పరీక్ష చేయించటానికి సిబ్బంది లేక సకాలంలో వైద్యసేవలకు నోచుకోలేదు.

● ఆకివీడుకు చెందిన లక్ష్మి చేయి లాగేస్తోందని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా ఎమ్మారై రాసి జీజీహెచ్‌లో తక్కువ ఫీజుకే చేస్తారని చెబితే.. అక్కడి నుంచి వస్తే రూ.3500 తీసుకుని మధ్యాహ్నానికి రిపోర్టు ఇచ్చారని వివరించారామె.

ఈనాడు-ఏలూరు

ప్రైవేటు ఆస్పత్రుల నుంచి వచ్చినా డబ్బులిస్తే ఏలూరు జీజీహెచ్‌లో.. వెనువెంటనే వైద్య పరీక్షల సేవలు అందుతాయనడానికి నిదర్శనాలు ఇవి. మరో పక్క పరీక్షల నుంచి ఫిల్ములు, రిపోర్టుల వరకు రోజుల తరబడి జీజీహెచ్ రోగులకు జాప్యం జరుగుతున్నా ఆసుపత్రి అధికారులు పట్టించుకోవడం లేదు.

ఎమ్మారై పరీక్షలు చేయించుకుంటున్న రోగి

సగటున రోజుకు 20-30 ఎమ్మారై, సీటీ స్కాన్లు 50-60 దాకా జీజీహెచ్ వైద్యులు రాస్తారు. వీటికి 2-3 రోజులు ఆగి రావాలని సూచిస్తున్నారు. బాగా అత్యవసరమైతేనే వెంటనే చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల రోగులకు ఒక రోజులోనే పరీక్షలు చేసి రిపోర్టులు, ఫిల్ములు చేతికిస్తున్నారు. గుంటూరు జీజీహెచ్‌లో ఒక్కో ఫిల్మ్‌కు రూ.300 తీసుకుని రోగికి ఇస్తారు. ఏలూరులో రోగి ఫోన్‌లో వీడియో షేర్‌చేస్తున్నారు.

పరీక్షల కోసం వేచి చూస్తున్న రోగులు

పీపీపీ విధానంలో సేవలు..

ఏలూరు జీజీహెచ్‌లో 2018 నుంచి ఎమ్మారై, సీటీస్కాన్ పరీక్షలు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో కొనసాగుతున్నాయి. జీజీహెచ్ రోగులకు ఇవి ఉచితమే. పరీక్షల నిర్వహణలో వీరికే తొలి ప్రాధాన్యమివ్వాలి. ఆ తర్వాతే ప్రైవేటు రోగులకు చేయాలి. ఎంత ఛార్జి వసూలు చేయాలో ఒప్పందంలో ఉంది.

చర్యలకు సిఫార్సు చేస్తాం..

'జీజీహెచ్ రోగులకు ఎమ్మారై, సీటీ ఏదైనా ఉచితంగానే చేయాలి. ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి వచ్చే రోగులకు ఎంత ఛార్జి చేయాలో ఒప్పందంలో ఉంది. జీజీహెచ్ రోగులకు పరీక్షలు ఆలస్యంగా చేస్తే సహించేది లేదు. రోగులు, వైద్యుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసినట్లు తేలితే చర్యలకు సిఫార్సు చేస్తా' అని జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజు తెలిపారు.

స్మార్ట్‌గా వల.. బాధితులు విలవిల

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

అరెస్టు చూపుతున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: అతనో క్రికెట్ ప్లేయర్. ఆడుదాం ఆంధ్రా టీమ్‌లో కూడా ఉండి ప్రశంసలు పొందాడు. ఏలూరు గ్జేవియర్ నగర్‌కు చెందిన స్మార్ట్‌గా ఉండే ఈ కుర్రాడు అంతే స్మార్ట్‌గా సోషల్ మీడియాలో పలువురు యువతులకు వల విసురుతూ ఉంటాడు. అతని మాయమాటలు నమ్మి మోసపోతుంటారు.. చివరకు వారిని బెదిరించి ఈ యువకుడు సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తుంటాడు.. ఇతనిపై ఏలూరు మహిళా పోలీసుస్టేషన్‌లో కొందరు యువతులు ఫిర్యాదు చేయటంతో సైబర్ క్రైం కేసు నమోదు చేసిన మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణ్ కుమార్ కేసు వివరాలు వెల్లడించారు.

ప్రేమిస్తున్నానంటూ వేధిస్తూ..

గ్జేవియర్‌నగర్ ప్రాంతానికి చెందిన వెంపాటి జస్విన్ క్రికెట్ క్రీడాకారుడు. సోషల్ మీడియా వేదికగా చేసుకుని పలువురు అమ్మాయిలను పరిచయం చేసుకుంటూ ప్రేమిస్తున్నానంటూ నమ్మిస్తుంటాడు. వారితో అశ్లీల వీడియో కాల్స్ చేయించుకుంటూ వాటిని స్క్రీన్ రికార్డింగ్ చేస్తుంటాడు. ఆ తర్వాత వాళ్లను బెదిరిస్తుంటాడు. ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానని మీ తల్లిదండ్రులకు పెడతానని పరువు బజారుకు ఈడుస్తానని బ్లాక్‌మెయిల్ చేస్తుంటాడు. అలా చేయకుండా ఉండాలంటే డబ్బు ఇవ్వాలని లేదంటే బంగారమైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తాడు. ఇలా కొంతమంది యువతులు బంగారం, డబ్బు ఇచ్చి మోసపోయారు. ఇతనిపై ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి, నిందితుడైన జస్విన్‌ను అరెస్టు చేశామన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో హద్దులు మీరొద్దని సూచించారు.

పరిశ్రమల ఏర్పాటుకు సహకారం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ నాగరాణి అన్నారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గం పెద ఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశానికి భీమవరం పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన ప్రాంగణం నుంచి కలెక్టర్ నాగరాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశలోనే పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశామని చెప్పారు.

పారిశ్రామికవాడలో స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

ఈ నెలాఖరుకు ఇల్లు అప్పగింత

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం పైపుల చెరువు లేఅవుట్‌లో ఆప్షన్-3 కింద చేపట్టిన ఇంటి నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తిచేయడం లేదని చోడిపల్లి భాగ్యలక్ష్మి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు వచ్చారు. ఆమె సమస్యపై 'ఈనాడు'లో 'తిరిగి తిరిగి.. కాళ్లు అరిగి' శీర్షికన ప్రచురితమైన కథనానికి గృహ నిర్మాణ శాఖ పీడీ జి.పిచ్చయ్య స్పందించారు. ఈ నెల 30లోపు అప్పగిస్తామన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి



ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

రాయండి లేఖ.. అందుకోండి బహుమతి

తపాలా శాఖ ఆధ్వర్యంలో పోటీలు

ఆచంట, నూజివీడు, న్యూస్‌టుడే: ఉత్తరం కనుమరుగవుతున్న నేపథ్యంలో 'ఢాయి అఖర్' పేరిట నాలుగేళ్లుగా తపాలా శాఖ జాతీయ స్థాయిలో లేఖల పోటీలు నిర్వహిస్తోంది. ప్రథమ రూ.50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ స్థానంలో నిలిచినవారికి రూ.10 వేలు అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో వరుసగా రూ.25 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తారు. ఈ ఏడాది 'నీ రోల్ మోడల్‌కు ఉత్తరం రాస్తే' అనే థీమ్ ప్రకటించింది.



పోటీల లోగో

రెండు విభాగాలుగా..
✦ రోల్ మోడల్ అనుకుంటున్న వ్యక్తులకు హిందీ, ఆంగ్లం, తెలుగులో ఉత్తరం రాయొచ్చు. ✦ ఎన్వలప్ విభాగంలో ఏ4 పేపరుపై వెయ్యి పదాలు, ఇన్‌ల్యాండ్ లెటర్ విభాగంలో 500 పదాలు మించకుండా రాయాలి. ✦ ఏ వయసు వారైనా పోటీలో పాల్గొనవచ్చు. స్వదస్తూరితో సొంతంగా రాయాలి. ✦ తపాలా శాఖ 18 ఏళ్ల లోపు, ఆపై విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తుంది. ✦ ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి. ఎంట్రీలను డిసెంబరు 8 లోపు చేరేలా పంపాలి.

ఈ కార్యాలయాలకు పంపండి.. జిల్లాలో రెండు తపాలా డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి. ఎస్‌ఎస్‌పీ భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా- 534201, లేదా తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా- 534101, చిరునామాలకు నిర్ణీత గడువులోగా లేఖలు పంపాల్సి ఉంటుంది. లేఖపై 'ఎంట్రీ ఫర్ ఢాయి అఖర్ - 2025-26' అని రాయాలి.

పాడి పంటలతో సిరులు

రైతేరాజు

సాగులో సాంకేతికతతో సత్ఫలితాలు

జంగారెడ్డిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: వ్యవసాయంలో నూతన ఒరవడి తీసుకురావాలనే తపన ఆయనది. ఆరు పదుల వయసులోనూ సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామానికి చెందిన దల్లి చంద్రశేఖర్‌రెడ్డి. వ్యవసాయ కుటుంబం కావడంతో సుమారు 40 ఏళ్ల కిందట పొలం బాట పట్టారు. తనకున్న 20 ఎకరాల్లో వాణిజ్య పంటలైన కోకో, ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. అది నుంచి మిశ్రమ వ్యవసాయం చేయడం చంద్రశేఖర్‌రెడ్డికి అలవాటు. సాగుతోపాటు పాడి పశువులు, నాటు కోళ్ల పెంపకంపై దృష్టి సారించారు. తన వ్యవసాయ క్షేత్రంలో నాటు కోళ్లను పెంచుతూ చిన్నపాటి షెడ్డును వేసి పదుల సంఖ్యలో వాటిని పోషణ ప్రారంభించారు. అయితే వ్యవసాయానికి తోడు కోళ్ల పెంపకం సైతం తోడ్పాటు అందిస్తుందని గుర్తించిన ఆయన వాటి సంఖ్యను మరింత పెంచాలని అనుకున్నారు. జాతి కోడి గుడ్లను పొదిగించడమే అసలు సమస్యగా మారింది. గుడ్లు పొదిగే యంత్రాలు (ఇంక్యుబేటర్) అందుబాటులో సరిగా లేకపోవడం, ఒకవేళ ఉన్నా ఖర్చు ఎక్కువ కావడంతో ప్రత్యామ్నాయంగా సొంతంగా ఇంక్యుబేటర్లు తయారు చేసుకున్నారు.

చంద్రశేఖర్‌రెడ్డి ఇంట తయారుచేసిన సొంతంగా తయారు చేసుకున్న ఇంక్యుబేటర్లు ★ గుడ్డు పొదిగిన అనంతరం బయటకు వచ్చిన కోడిపిల్లలు

రెండు వేలతో ఇంక్యుబేటర్: రైతు చంద్రశేఖర్‌రెడ్డి సుమారు రూ.6 వేలతో 3 ఇంక్యుబేటర్లను ఆయిడ్లెక్స్ కిందట సొంతంగా తయారు చేసుకున్నారు. థర్మోకోల్ బాక్సును సేకరించిన ఆయన అందులో గుడ్డు పెట్టేందుకు ట్రేలను అమర్చారు. ట్రే అటూ ఇటూ తిరిగే విధంగా కంట్రోలర్ మీటర్‌తోపాటు గుడ్లకు వేడి వచ్చేలా 60 క్యాండిల్ బల్బును పెట్టారు. పెట్టె లోపల గుడ్లకు 37.5 సెంటీగ్రేడ్ వేడి ఉండేలా టెంపరేచర్ మీటర్, కూలింగ్ ఫ్యాన్‌ను, టైమర్లను ఏర్పాటు చేశారు. దీంతో పెట్టెలో ఉష్ణోగ్రత పెరిగితే లోపల అమర్చిన బల్బు ఆటోమేటిక్‌గా ఆగిపోవడం.. ఉష్ణోగ్రత తగ్గితే వెలగడం జరుగుతుంది. దీనివల్ల గుడ్లకు సరైన ఉష్ణోగ్రత అందుతుంది. ఒక్కో బాక్సులో 154 గుడ్లు పట్టే విధంగా రైతు తయారు చేశారు. సుమారు 21 రోజుల్లో కోడిపిల్లలు బయటకు వస్తాయి.

మరింత ఆదాయం.. 'వ్యవసాయానికి సాంకేతికత జోడిస్తే మంచి ఫలితాలు వస్తాయి. రైతులు పంటల సాగుతోపాటు కోళ్ల పశువులను పెంచుకుంటే మరింత ఆదాయం వస్తుంది. కోళ్ల పెంపకంతో ఏడాదికి రూ.2 లక్షల అదనపు ఆదాయాన్ని పొందుతున్నా.' అని రైతు చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు.

బంతి సాగులో.. సస్యరక్షణ చర్యలు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బంతిసాగు రైతులకు సిరులు కురిపిస్తోంది. ఈ సాగులో సస్యరక్షణ చర్యలు సక్రమంగా పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని ఏలూరు ఉద్యానశాఖాధికారి కె.సంతోష్ తెలిపారు. సాగు ప్రారంభించే రైతు దుక్కిలో ఎకరాకు 100 కిలోల సూపర్‌ఫాస్పేట్, 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ వేసి కలియదున్నాలి. బంతి మొక్కలు 30/60 సెం.మీ., పొడవు వెడల్పులో నాటుకోవాలి. నాటిన మూడు రోజుల్లోపు నేలపై లాసో కలుపు మందు పిచికారీ చేయడం ద్వారా నెల రోజుల వరకు కలుపు రాకుండా ఉంటుంది. మొక్కనాటిన 15 రోజులకు బోరాన్ ఎకరాకు 4 కిలోలు పిచికారీ చేస్తే పూత బాగా వస్తుంది. 30 రోజుల తర్వాత కొమ్మ కత్తిరింపులు చేయడం వల్ల కొమ్మలు ఎక్కువగా వచ్చి పూలు అధికంగా పూస్తాయి. ఈ సమయంలో అమ్మోనియా, పొటాష్ ఎరువులను ఎకరాకు అరబస్తా చొప్పున వేయాలి. ఈ పంటకు ముఖ్యంగా ఆకుమచ్చ, పచ్చపురుగు బెడద ఉంటుంది. ఇవి ఆకులు, మొగ్గలను తినడం ద్వారా దిగుబడి తగ్గుతుంది. వీటి నివారణకు ప్రొఫెక్స్ 100 గ్రాములు లేదా కొరాజెన్ 60ఎంఎల్ లేదా డెలిగేట్ 250ఎంఎల్ మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తెగుళ్లలో ముఖ్యంగా పాముపొడ తెగులు దీనివల్ల ఆకులపై పొక్కులు ఏర్పడి ఎండిపోతాయి. నివారణకు అబాసిన్ 100ఎంఎల్ లేదా ట్రైజోఫాస్ 400ఎంఎల్ మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆకుమచ్చ, తుప్పు తెగులు వల్ల ఆకులపై ఎరుపు, పసుపు మచ్చలు ఏర్పడి నెమ్మదిగా ఎండిపోతాయి. నివారణకు బావిస్టిన్ 200గ్రాములు లేదా సాఫ్ 300 గ్రాములు లేదా కస్టోడియా 250ఎంఎల్ మందు 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు ఇది వర్షాలకు, శీతాకాలంలో మంచు వల్ల వస్తుంది. దీనివల్ల పూలు మాడిపోతాయి. నివారణకు అమిస్టాటాప్ 200ఎంఎల్ లేదా కస్టోడియా 250ఎంఎల్ మందు 200లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయి.

పుట్రేపులో తోట

ప్రశ్న: అధిక వర్షాల తర్వాత కూరగాయల పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు తెలపండి?
- గన్నమని సతీశ్, తాడేపల్లిగూడెం

సమాధానం: వర్షాలు ఆగిన వెంటనే 19-19-19 లేదా 13-0-45 లేదా యూరియా 10 గ్రా. లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలి. నేల ఆరిన తర్వాత సిఫారసు చేసిన ఎరువుల మోతాదు అందించాలి. మొక్కలకు ఊతం ఇవ్వాలి. పూత, పిందె రాలకుండా ప్లానోఫిక్స్ 4.5 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. నారు కుళ్లు, ఎండు తెగులు, మచ్చలు, కాయకుళ్లు రాకుండా ట్రైకో... 3 గ్రా. లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్లలో పోయాలి. రసం పీల్చు పురుగుల నివారణకు వేపనూనె 5 మి.లీ.+ ఎసిటామిప్రిడ్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 3 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

డా. పి.విజయలక్ష్మి
ప్రధాన శాస్త్రవేత్త
కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

పసుపు వర్ణంలో ఉంటే కోతకొచ్చినట్టే

మార్టేరు, న్యూస్‌టుడే: 80 నుంచి 90 శాతం వెన్నులు పసుపు రంగులోకి మారుతున్నప్పుడు మాత్రమే వరి పంట కోత కోయాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ రైతులకు సూచించారు. వరి పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. గింజలో తేమ శాతం తగ్గించడానికి పనలను రెండు నుంచి మూడు రోజులు చేనుపైనే ఎండనివ్వాలి. ఎక్కువగా ఎండితే మిల్లింగులో నూక శాతం పెరుగుతుంది. నూర్చేటప్పుడు గింజలలో 12 నుంచి 13 శాతం తేమ ఉండేలా చూసుకోవాలి. తూర్పారబెట్టడం ద్వారా నూర్చిన వరి నుంచి మట్టి, ఇతర వ్యర్థాలను వేరు చేయాలి. తూర్పారబట్టిన వరిలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని 12-13 శాతం తగ్గించడానికి బాగా ఆరనివ్వాలి.

బ్రహ్మసూత్రంతో రాజేశ్వరుడు

కార్తికం.. దర్శనీయం

రాజేశ్వరస్వామి దేవాలయం

స్వయంభూగా వెలిసిన శివలింగం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో తణుకు మండలం తేతలిలోని రాజేశ్వరస్వామి దేవాలయం ఒకటి. ఇక్కడి శివలింగం బ్రహ్మ సూత్రంతో స్వయంభూగా వెలిసిందిగా చెబుతారు. ఏటా మహా శివరాత్రికి ఇక్కడ రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు.

ఇదీ స్థలపురాణం: అప్పట్లో అటవీ ప్రాంతమైన ఈ దేవాలయ ప్రాంతానికి వేట కోసం రాజరాజనరేంద్రుడు రాగా గుర్రం ముందుకు నడవలేక ఆగిపోయింది. కొంత సేపటి తరువాత రాజు ఎదుట ఒక కృష్ణసర్పం కనిపిస్తుంది. దీంతో గుర్రంతోపాటు రాజు తన నివాసానికి తిరిగొచ్చారు. ఆ రాత్రి రాజుకు కలలో ఆదిశేషుడు కనిపించి గుర్రం ఆగిన ప్రదేశంలో శివలింగముందని.. దాన్ని వెలికితీసి ఆలయం నిర్మించాలని చెప్పగా రాజు ఆలయం నిర్మించి శివలింగాన్ని ప్రతిష్ఠించారు. రాజరాజనరేంద్రుడు ప్రతిష్ఠించినందున శివుడికి రాజేశ్వరుడని నామకరణం చేసినట్లు స్థల పురాణంలో ఉంది. ఈ శివలింగంపై బ్రహ్మసూత్రం చిహ్నం ఉండటం, శివలింగానికి ఎదురుగా రెండు నందులు ఉండడం విశిష్టత.

అలుగోత్సవం: శివరాత్రి ఉత్సవాల తొలి రోజున, కల్యాణమైన తరువాత రెండో రోజున ఈ అలుగోత్సవం నిర్వహిస్తారు. అలుగులను (బాణాలు, కత్తులు, శూలాలు) శరీరమంతటా గుచ్చుకుని వివిధ వేషాలు ధరించి స్వామిని ఊరేగిస్తారు.

ఇలా చేరుకోవచ్చు.. ఏలూరు - రావులపాలెం జాతీయ రహదారి మీదుగా బస్సులు, ప్రైవేటు వాహనాల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. తణుకు నుంచి 2 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. బస్సు, రైలు మార్గం అందుబాటులో ఉంది.

వేగంగా కేసుల దర్యాప్తు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశించారు. అక్టోబరు నెలకు సంబంధించి నేర సమీక్షను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన నిర్వహించారు. గ్రేవ్, పోక్సో కేసులు, రహదారి ప్రమాదాలు, శాంతి భద్రతలు, క్రిమినల్ కొత్త చట్టాల అమలు వంటి అంశాలపై సమీక్షించారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు. * జిల్లా పోలీసు కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పీ వి.భీమారావు పూల మాల వేసి నివాళులర్పించారు.

రైతులకు ఇబ్బందులు కలగకూడదు: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఆయన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోలుపై సంబంధిత జిల్లా అధికారులతో మంగళవారం సమీక్షించారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో ఉంచాలని, మిల్లర్ల వద్ద ఉన్న తేమ శాతం పరీక్షించే పరికరాలను నవీకరించాలన్నారు. మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలను త్వరితగతిన ఇవ్వాలని సూచించారు.

ఆక్వాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

ఆక్వా ఎక్స్‌పో సదస్సుకు వెళ్తున్న రైతులతో కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆక్వా ఉత్పత్తుల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు రైతులు కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం నుంచి ఈ నెల 13 వరకు నిర్వహించే ఇంటర్నేషనల్ ఆక్వా ఎక్స్‌పో సదస్సుకు జిల్లా నుంచి 40 మంది ఆక్వా రైతులు వెళ్తున్నారు. వారితో బయల్దేరిన బస్సుకు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. సదస్సులో వివిధ ప్రాంతాల్లో రైతులు అవలంబిస్తున్న మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. మత్స్యశాఖ సహాయ సంచాలకుడు ఎల్ఎల్ఎన్.రాజు, ఆర్.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థకు పునాది ఆజాద్

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: భారతదేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆజాద్ జయంతిని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జేసీ పూలమాల వేసి నివాళి అర్పించారు. డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ, ఏపీ ఫైనాన్స్ మైనార్టీ కార్పొరేషన్ సభ్యురాలు ఎండీ షబీనాబేగం పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తదితరులు

సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య

కిరణ్‌కుమార్

వనస్థలిపురం, న్యూస్‌టుడే: సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య చేసుకున్న ఘటన వనస్థలిపురం ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. .పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మండలం అరుంధతిపేటకు చెందిన కిరణ్‌కుమార్(33) సెక్యూరిటీ గార్డుగా పని చేసేవాడు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఏ టైప్ క్వార్టర్స్‌లో భార్యతో కలిసి ఉంటున్నాడు. సోమవారం రాత్రి ఇంట్లో భార్య లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

దర్జాగా వచ్చి.. నగదు కొట్టేసి!

నరసాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ట్యాంకు కవర్లో ఉంచిన రూ.2 లక్షల నగదు చోరీకి గురైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. నరసాపురం మండలం వేములదీవి పడమరకు చెందిన ఉంగరాల శ్రీను మంగళవారం పట్టణంలోని ఎస్‌బీఐ ప్రధాన శాఖకు వెళ్లి ఖాతా నుంచి రూ.2 లక్షలు డ్రా చేశారు. ఆ నగదును తన వాహనం (బుల్లెట్) ట్యాంకు కవర్లో ఉంచారు. మధ్యలో అల్పాహారం చేసేందుకు ఓ హోటల్ వద్ద ఆగారు. తిరిగి వచ్చి చూసేసరికి కవర్లో నగదు మాయమైంది. సమీప సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించగా తలపై టోపీ ధరించిన యువకుడు దర్జాగా నడుచుకుంటూ వచ్చి నగదు అపహరించినట్లు గుర్తించారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ● పట్టణంలోని మరో ప్రాంతంలో ద్విచక్ర వాహనం డిక్కీలో ఉంచిన రూ.18 వేల నగదును దుండగులు అపహరించుకు పోయినట్లు తెలిసింది.

ద్విచక్ర వాహనం వద్ద దుండగుడు (సీసీ కెమెరా చిత్రం)

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ విజేతలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: విజయవాడలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ నెట్‌బాల్ క్రీడలో గొరగనమూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా జట్లను విజయ పథంలో నిలపడంలో కీలకపాత్ర వహించారు. రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ అండర్-17 విభాగంలో పశ్చిమ గోదావరి బాలికల జట్టు ప్రథమ స్థానం, బాలుర జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు పీడీ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం పాఠశాలలో విజేతలకు మెడల్స్, ట్రోఫీలు అందజేసి సత్కరించారు.

విజేతలతో ఉపాధ్యాయులు

యువతి సజీవదహనం కేసులో కొత్త కోణం

మూడేళ్ల తర్వాత మళ్లీ తెరపైకి

తణుకు, న్యూస్‌టుడే: సరిగ్గా మూడేళ్ల కిందట ఇదే నెలలో తన గదిలో నిద్రిస్తున్న యువతి తెల్లారేసరికి సజీవదహనమైన ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఈ ఘటనను అందరూ మర్చిపోయారనుకుంటున్న తరుణంలో కథ మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసులో విస్తుపోయే సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. తణుకు మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన ముళ్లపూడి నాగహరిత(19) నిద్రిస్తుండగా సజీవ దహనమైన ఘటన 2022 నవంబరు 12న చోటుచేసుకుంది. యువతి మేనమామ, అమ్మమ్మ మాత్రం ఇది హత్యేనంటూ అప్పట్లో ఆరోపించారు. వారి ఆరోపణల్ని పరిగణనలోకి తీసుకోకుండా పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకొన్నారు. ఈ కేసుకు సంబంధించి తాజాగా ఫోరెన్సిక్ నివేదికలో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. యువతి తల పగలగొట్టి ఆపై పెట్రోలు పోసి హతమార్చినట్లు నివేదిక రావడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.

పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు.. యువతి సజీవ దహనం కేసులో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆస్తి తగాదాల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఇక్కడ పని చేసిన పోలీసుల వ్యవహారంపైనా అనుమానాలు తలెత్తుతున్నాయి. కుటుంబ సభ్యుల నుంచి కాకుండా వీఆర్వో నుంచి ఫిర్యాదు తీసుకొని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి సరిపెట్టారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను మరో రెండు రోజుల్లో అరెస్టు చేసే ఆస్కారం ఉంది.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నర్సపూర్, సికింద్రాబాద్, అనకాపల్లి, సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ✦ రైలు నంబరు 07455 నర్సపూర్–సికింద్రాబాద్ ప్రత్యేక రైలు.. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నరసాపురంలో బయలుదేరి 13వ తేదీ ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.
✦ 07179 అనకాపల్లి–సికింద్రాబాద్ ప్రత్యేక రైలు.. 15వ తేదీ సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి 16 తేదీ ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

20న రెండు రైళ్ల రద్దు.. విజయవాడ డివిజన్ పరిధిలోని తుని, హంసవరం, అన్నవరం, రావికమతం స్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఈ నెల 20న రైలు నంబరు 17267/17268 కాకినాడపోర్ట్-విశాఖపట్నం, 67285/67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Rapaka Suneetha W/o Rapaka Ravi Kumar Dr No. 3-19-9/a, Bhopal nagar, TPGudem, W.G Dt, A.P. I have changed my name from Rapaka Suneetha (Old Name) to Rachapolu Suneetha (New Name). Therefore, I am being referred as Rachapolu Suneetha for all purposes.

JOBS

Wanted Collection Field Executives for Bank. Experience and Freshers can WhatsApp your details 7207502157.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోలు బంక్‌లో పార్ట్‌టైమ్ మార్నింగ్/ నైట్‌షిఫ్ట్ వర్క్‌చేయుటకు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 93921 80560

ప్రముఖ సోలార్ కంపెనీలో Openings కలవు. ఎకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ (BVM), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (BVM, TPG, ELR). ✆ 90634 95764.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16- 18K ✆ 9705297788, 9515108830.

TO LET

భీమవరం ఆదివారం బజారు G.V.R. కాంప్లెక్స్‌లో 2BHK ఫ్లాట్స్ (రెసిడెన్సియల్/ కమర్షియల్) అద్దెకి ఇవ్వబడును. Cont: 98491 33995.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.00 పైః
తణుకు ఆఫీసు: 08819-224254

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 246 చికెన్ స్కిన్‌లెస్ - 256.

ప్రధానోపాధ్యాయిని సస్పెన్షన్

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాడైన గుడ్లు వండిన ఘటనపై ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న ఈ విషయమై పాఠశాలలో జరిగిన సంఘటనపై జిల్లా విద్యాశాఖ విచారణ చేపట్టింది. దీనికి సంబంధించిన నివేదికను ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్యాశాఖ కాకినాడకు అందించారు. ఈ మేరకు ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని డీఈవో చెప్పారు.

దాడి కేసులో ఒకరి అరెస్టు

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొల్లలకోడేరు శివారు తుమ్మలగుంటపాలెంలో భార్య, మామ, బావమరిదిపై భర్త దాడి చేసిన ఘటనలో ఏ-2 నిందితుడు మట్టపర్తి కృష్ణను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఎం.రవివర్మ తెలిపారు. ఈ కేసులో ఏ-1 నిందితుడు వీరవల్లి రామచంద్రరావుకు గాయాలు కావడంతో చికిత్స పొందుతున్నాడని, త్వరలోనే అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. ఘటనలో గాయపడిన ముగ్గురు ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఎస్సై వివరించారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

అదనపు కట్నం కేసులో భర్తకు జైలు

తణుకు, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో భర్తకు 15 నెలల జైలు శిక్ష, రూ.4,500 జరిమానా విధిస్తూ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.వి.నాగరంజిత్ కుమార్ మంగళవారం తీర్పునిచ్చారని ఇరగవరం ఎస్సై జానా సతీష్ తెలిపారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామానికి చెందిన బాదంపూడి సునీత రాణికి తాడేపల్లిగూడెం పాతూరుకు చెందిన బాదంపూడి శ్రీనివాస్‌తో 2004లో వివాహమైంది. అనంతరం అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తుండడంతో సునీత రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జానా సతీష్ 2021 మార్చి, 18న శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

కొనసాగిన టెన్నిస్ పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు రెండో రోజున మంగళవారం కొనసాగాయి. 45, 55, 65, 70 ఏళ్ల విభాగాల్లో సింగిల్స్ పోటీలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు తెలిపారు. 45 ఏళ్ల విభాగంలో రమేశ్‌బాలు, శంకర నాయుడు, ఆర్.రాంబాబు, ఎంఎస్ కిరణ్, టి.రామారావు, భాస్కర రావు, ఎంవీఎల్ఎన్ మధు, 55 ఏళ్ల విభాగంలో ఆర్.ఎన్.రమేష్, పాల్ మనోహర్, కోటేశ్వరరావు, బాబూరాజు, ఎస్.బెహర, ఎ.వెంకటేశ్వర్లు, సీహెచ్ శివ, సెంథిల్‌కుమార్, 65 ఏళ్ల విభాగంలో వి.శ్రీనివాసరెడ్డి, వి.పార్థసారథి, సి.శ్రీనివాస్, 70 ఏళ్ల విభాగంలో ఎస్.సేతు, సి.అశోక్‌రెడ్డి, జీవీ సన్యాసిరాజు, ఎం.సాయిరాంబాబు విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు.

ఐఎన్ఎం పద్ధతులు అత్యంత అవసరం

ధ్రువ పత్రాలతో శిక్షణ పూర్తి చేసుకున్న సహకార సంఘాల సభ్యులు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: సమగ్ర పోషకాహార నిర్వహణ (ఐఎన్ఎం) పద్ధతులు భారతీయ వ్యవసాయానికి అత్యంత అవసరమని అంబేడ్కర్ కోనసీమ జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో సమగ్ర పోషక యాజమాన్యంపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులకు 15 రోజులుగా ఇస్తున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ ప్రసంగించారు. విస్తరణ సంచాలకుడు గోవిందరాజులు మాట్లాడుతూ 'మన గ్రామం-మన పంట- మన రైతు' అనే ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి మాట్లాడారు. అనంతరం శిక్షణార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. శాస్త్రవేతలు పెదబాబు, రేఖ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

డబ్బు కోసం వేధించటంతోనే ఘాతుకం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటీవల ఏలూరు రూరల్ పరిధిలో హత్యకు గురైన నమ్మి హరికృష్ణ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మద్యానికి డబ్బులు ఇవ్వాలని హతుడు తన స్నేహితుడితో కలిసి వేధించటంతోనే కక్షగట్టిన నిందితుడు ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణ్ కుమార్ నిందితుడి అరెస్టు చూపి కేసు వివరాలను వెల్లడించారు. ✦ హరికృష్ణ, అదే ప్రాంతానికి చెందిన టీ మాస్టర్ నాయక్ దీపక్, ఓ హత్య కేసులో నిందితుడైన మామిడి నాని ముగ్గురూ స్నేహితులే.. కలిసి మద్యం తాగుతుంటారు .. ఈ క్రమంలోనే నాని, హరికృష్ణ కలిసి దీపక్‌ను మద్యం తాగటానికి డబ్బులు ఇవ్వాలని వేధిస్తుండేవారు .. ఈ విషయంలోనే ఇటీవల గొడవపడ్డారు. దీన్ని మనసులో పెట్టుకుని హరికృష్ణపై దీపక్ కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 7 సాయంత్రం నాయక్ దీపక్ హరికృష్ణ ఇంటికి వెళ్లి గొడవపడ్డాడు. తనతో తెచ్చుకున్న చాకుతో హరికృష్ణను పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశాల మేరకు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మంగళవారం పెదపాడు రోడ్డులోని పెట్రోలు బంక్ వద్ద తచ్చాడుతున్న నిందితుడు నాయక్ దీపక్‌ను సీఐ సత్యనారాయణ, రూరల్ ఎస్సై నాగబాబు తమ సిబ్బందితో వెళ్లి అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడి వద్ద ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

(c) eenadu

భీమవరం

● భీమవరం ● ఉండి

అడిగారు.. అక్కడే పరిష్కరించారు

✦ సమస్య ఉంటే నా దగ్గరకు రండి ✦ 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చెత్త తీయడానికి పారిశుద్ధ్య కార్మికులు రోజూ వస్తున్నారా.. తాగునీటి సరఫరా సక్రమంగా ఉందా..?, డ్రెయిన్లను శుభ్రం చేస్తున్నారా అని ఇంటింటికీ పుర కమిషనర్ వెళ్లి అడిగారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమాన్ని రెండో పట్టణంలోని శ్రీరామపురంలో మంగళవారం నిర్వహించారు. సుబ్బారాయుడి గుడి వీధి, చెట్టు కింద సాయిబాబా గుడి వీధి, రాజరాజేశ్వరి పాఠశాల, హన్సీ కల్యాణ మండపం తదితర ప్రాంతాల్లోని సమస్యలను కమిషనర్ కె.రామచంద్రారెడ్డి స్వయంగా చూసి పరిష్కరింపజేశారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, ఆయన చరవాణి నంబరు స్థానికులకు ఇచ్చారు. మీ సమస్య పరిష్కారం కాకపోతే పురపాలక కార్యాలయానికి వస్తే తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ రామచంద్రారెడ్డి

ఆయన వెంట డీఈ వై.శ్రీను, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, అధికారులు పాల్గొన్నారు.

స్థానికులు తెలిపిన సమస్యలు ఇవీ

✦ డ్రెయిన్లలో కుళాయి పైపులైన్లు ఉన్నాయి. ✦ పూడిక, చెత్త తీయడం లేదు. డ్రెయిన్ల వెంబడి ఉన్న పాదులు, చెట్లతో దోమల ఉద్ధృతి పెరిగింది. ✦ రహదారుల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండిపోయాయి. ✦ ఖాళీ స్థలాల్లో మొక్కలు పెరిగి చిట్టడివిలా మారిపోయాయి.

తక్షణం చర్యలు

డ్రెయిన్లలో పూడికను అధికారులు అప్పటికప్పుడు తీయించారు. డ్రెయిన్ల పక్కన ఉన్న మొక్కలను వెంటనే తొలగించి పనుల తీరును ఫొటోలు తీసి పంపాలని కమిషనర్ రామచంద్రారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. రహదారుల పక్కన అడ్డదిడ్డంగా వదిలేసిన పాత ద్విచక్ర వాహనాలను తీసేయాలని సంబంధిత వాహన యజమానులకు సూచించారు. పురపాలక ఖాళీ స్థలాలను శుభ్రం చేస్తే చిరు వ్యాపారులు అక్కడ పండ్లు, కూరగాయలు విక్రయించుకుంటారన్నారు. మార్కెట్ నుంచి వచ్చే చెత్త, వ్యర్థాలను డబ్బాల్లో వేసి ఎరువుగా తయారు చేయాలని ఆదేశించారు.

అధిక ధరలకు కూరగాయలు విక్రయిస్తే చర్యలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూరగాయల దుకాణాల వద్ద ధరలను సూచించే బోర్డులు, యజమాని పేర్లు, దుకాణ నంబర్లు విధిగా ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి పుర అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జేపీ రోడ్డు పురపాలక రోజువారీ కూరగాయల మార్కెట్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధిక ధరలకు కూరగాయలు విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 50 నుంచి 100 మంది వినియోగదారులను ధరలపై అడిగి తెలుసుకోవాలని పురపాలక, మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. అధిక ధరలపై ఫిర్యాదు చేసేందుకు డీఎస్‌వో, మార్కెటింగ్ శాఖ ఏడీ, పురపాలక కమిషనర్ చరవాణి నంబర్లు బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏడీ కె.సునీల్‌వర్మ, పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డీఎస్‌వో ఎస్.సరోజ ఉన్నారు.

వ్యాపారితో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

మానసికంగా కుంగిపోవద్దు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ లక్ష్మణ్ జితానంద్ అన్నారు. మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో డాక్టర్ మాధవి కల్యాణి, ఎం.సరళ తదితరులు పాల్గొన్నారు. మనిషి మానసికంగా కుంగిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సిబ్బందికి సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: తాడేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మంగళవారం ప్రారంభించారు. ఆయన వెంట ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాత, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, తెదేపా నాయకుడు మెంటే పార్థసారథి, సొసైటీ ఛైర్మన్లు కె.సురేష్, జి.బాలాజీ పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ఖో.. గెలుపు తీరాలు చేరుఖో

ఉండి, న్యూస్‌టుడే : ఎన్నార్పీ అగ్రహారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖో-ఖోలో మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారు. ఇటీవల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గోపన్నపాలెం వ్యాయామ విద్యా కళాశాలలో నిర్వహించిన పాఠశాలల ఆటల పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో ముగ్గురు విద్యార్థులు సత్తాచాటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టులో వీరు చోటు దక్కించుకున్నారు.

మైదానంలో సాధన చేస్తున్న బాలికలు

ఆటంటే ప్రాణం

ఖోఖో అంటే నాకు ప్రాణం. 2024-25లో హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి అండర్-17 విభాగంలో ఆడాను. అదే ఏడాది నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ఖోఖోలో ద్వితీయ స్థానాల్లో నిలిచాను. ఈ ఏడాది అండర్-17 రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ఆడాను. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉంది.
- పాలవలస సురేఖ, పదో తరగతి

తొలిసారే అవకాశం

మా పాఠశాలలో అందిస్తున్న ప్రత్యేక శిక్షణతో అండర్-17లో తొలిసారి ఆడాను. మంచి నైపుణ్యాన్ని కనబరిచానని అందరూ అభినందిస్తున్నారు. ఈ నెల 23-25 తేదీల్లో విజయనగరంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-17 ఖోఖో పోటీల్లో ఆడి మెరుగైన ఫలితాలు సాధించేందుకు పాటుపడతాను.
- కర్రి సాయి శ్రీ అంజలీదేవి, తొమ్మిదో తరగతి

అదృష్టంగా భావిస్తున్నా

ఖోఖో ఆడితే ఏ క్రీడలోనైనా రాణించవచ్చనే ఉపాధ్యాయుల సూచనలు పాటించా. నిత్యం సాధన చేస్తున్నా. అండర్-14 పోటీల్లో జిల్లాస్థాయిలో రాణించాను. ఈ నెల 21, 22 తేదీల్లో అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకలపాలెం పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా.
- గోపవరపు మోహన్

ఏడాదిన్నరగా ప్రత్యేక శిక్షణ

ఏడాదిన్నరగా 20 మంది విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక సాధన పొందుతున్నారు. రోజుకు రెండు గంటలకు తక్కువ కాకుండా కష్టపడుతున్నారు. తద్వారా జిల్లా జట్టులోకి చోటుదక్కించుకోవడం అభినందనీయం.
- ఎస్.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు

ప్రమాణ స్వీకారం చేసిన నాయకులతో రఘురామకృష్ణరాజు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఉపసభాపతి

పాలకోడేరు, ఆకివీడు, న్యూస్‌టుడే: అనుబంధ కమిటీలు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉండాలని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు పిలుపునిచ్చారు. భీమవరం ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉండి నియోజకవర్గ తెదేపా మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. పాలకోడేరు, ఆకివీడు, కాళ్ల, ఉండి మండల కమిటీ అధ్యక్షులుగా కొత్తపల్లి సూర్యనారాయణరాజు, కోపల్లి సాయిబాబు, ఆరేటి వెంకటరత్నప్రసాద్, కరిమెరక నాగరాజు, ఆకివీడు పట్టణ అధ్యక్షుడిగా గంధం ఉమాసత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఉపసభాపతి మాట్లాడుతూ ఎన్నికైన కమిటీ కార్యవర్గం ఐకమత్యంతో ముందుకు వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. మిత్రపక్షాలైన జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కూటమి కార్యకర్తలకు భరోసాగా నిలవాలన్నారు.

17 వరకు సదరం శిబిరాలు

కాళ్ల, న్యూస్‌టుడే: దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల నిమిత్తం ఈ నెల 10 నుంచి 17 వరకు వైకల్య నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో స్వాతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉండి ఎంపీపీ ప్రత్యేక ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో శిబిరం జరుగుతుందని చెప్పారు. అర్హులైన వారు ఫొటో, ఆధార్, సదరం ధ్రువపత్రం, రేషన్, ఆధార్ అనుసంధానమైన ఫోన్ తీసుకురావాలని పేర్కొన్నారు.

పరుగు.. ఖోఖో పోటీల్లో సత్తా

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.ధరణి స్కూల్ గేమ్స్ ఖోఖో, పరుగు పందెంలో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఇటీవల పెదవేగిలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పరుగు పందెంలో మొదటి స్థానంతో రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడంతో పాటు తాజాగా మంగళవారం గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో జరిగిన ఖోఖో అండర్-17 బాలుర విభాగంలో సత్తా చాటి అర్హత సాధించాడు.

ధరణి

ఆదాయ వనరులు పెంచేందుకు కృషి

ఉండి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులు పెంచేందుకు కృషి చేయాలని ఎంపీడీవో ఎంపీఎస్ శ్రీనివాస్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో సర్పంచులు, గ్రామాభివృద్ధి అధికారులకు శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. వనరులు పెంచేందుకు ఉన్న అవకాశాలపై పాలకవర్గ తీర్మానంతో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో సీఎస్వీ రెడ్డి మాట్లాడారు.

గొయ్యి.. చూడకుంటే ప్రమాదమోయి

రెస్టుహౌస్ ప్రధాన రహదారి నుంచి జీటీపీ మహిళ కళాశాల హాస్టల్, మున్సిపల్ సిబ్బంది కాలనీకి వెళ్లే రోడ్డు ప్రారంభంలో ఎంతోకాలంగా ఉన్న భారీ గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. చిన్నపాటి వర్షం కురిసినా వాటిలోకి నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి.

రోజుల తరబడి నీరు ఉండడంతో రాత్రి సమయంలో ఇళ్లకు వచ్చేటప్పుడు ప్రమాదాలకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పురపాలక ఏఈ వి.మణి మాట్లాడుతూ మరమ్మతులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, భీమవరం గునుపూడి**

దారుల్లో బురద

పట్టణంలోని బలుసుమూడి, శ్రీరామపురంలోని అంతర్గత దారులు మురుగుతో నిండిపోయాయి. డ్రెయిన్లను శుభ్రం చేయకపోవడంతో మురుగు, పూడిక పేరుకుపోయి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. ప్రధాన రహదారుల కంటే అంతర్గత దారులు పల్లంగా ఉండటంతో మురుగు నిలిచిపోతుందని ఎం.ఇ పి.త్రినాథరావు తెలిపారు. కల్వర్టులు నిర్మించి మురుగు వెళ్లేలా డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేశామని చెప్పారు.
- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

వంతెన.. ప్రమాద ఘంటిక

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేండ్ర, వేండ్ర అగ్రహారం గ్రామాలను అనుసంధానం చేస్తూ జీఅండ్‌వీ కెనాల్‌పై ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. పిల్లర్లు, శ్లాబు బీటలు బారి పెచ్చులూడుతున్నాయి. ఇరువైపులా రెయిలింగ్ ధ్వంసం కావడంతో ఇటీవల ఇనుప రెయిలింగ్ ఏర్పాటు చేసినా.. అనతి కాలంలోనే ఊడిపోయిందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రెయిలింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ.. వంతెన మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే : ? పట్టణంలోని శ్రీరామపురంలో అంతర్గత దారుల్లో చెత్త తీయడం లేదు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే ముక్కు మూసుకోవాల్సిందే.
- సత్యనారాయణ, స్థానికుడు

? బలుసుమూడిలో ఇంటింటికి వచ్చి చెత్త సేకరించడం లేదు. వాహనాలు రావడం లేదు.
- దుర్గారావు, ప్రైవేటు ఉద్యోగి

✔ చెత్తను వెంటనే తొలగించాలని కార్మికులకు చెబుతాను. **- శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కాళ్ల, న్యూస్‌టుడే: ? సీసలి ఆంజనేయ స్వామి గుడి సమీపంలో రాష్ట్రీయ రహదారిని ఆనుకుని విద్యుత్తు స్తంభాలపై పిచ్చి మొక్కలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. **- రామకృష్ణ**

✔ ఎప్పటికప్పుడు తొలగిస్తున్నా మళ్లీ పెరుగుతున్నాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- రాంబాబు, ఏఈ**

స్పందనకు వందనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పోలీసు బొమ్మ కూడలి, విస్సాకోడేరు వంతెన దగ్గర నుంచి ఎఫ్‌సీఐ గోదాముల వరకు రహదారిపై ఉన్న గుంతలను అధికారులు పూడ్పించారు.

ఉండి, న్యూస్‌టుడే: ఎన్నార్పీఅగ్రహారం నుంచి వాండ్రం వెళ్లే రహదారిలో భారీ గుంతలను ఎట్టకేలకు పూడ్పించారు. ఈ నెల 9న 'మేమున్నాం మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు వాండ్రం సర్పంచి దాసరి వెంకట కృష్ణ స్పందించి పనులు చేయించారు.

✦ కోలమూరు ఉప కేంద్రానికి సమీపంలో రాష్ట్రీయ రహదారి అంచుల్లో ఇరువైపులా వేసిన విద్యుత్తు స్తంభాలను ఆ శాఖ అధికారులు పక్కకు నెట్టించారు. ఈ నెల 10న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు విద్యుత్తు శాఖ ఏఈ పి.శ్రీనివాసరావు స్పందించి తీయించారు.

సోమేశ్వరునికి లక్ష బిల్వార్చన

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని బ్రహ్మసూత్ర సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి లక్ష బిల్వార్చన మంగళవారం నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, సాయంత్రం విశేషాలంకరణ, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, రుద్ర హోమం, దీపోత్సవం జరిగాయి.

అలంకరణలో స్వామి

హరహర మహాదేవ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామివారికి మహా రుద్రాభిషేకం అనంతరం లక్ష బిల్వార్చన, అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన, రాత్రి రుద్రహోమం, జ్యోతిర్లింగార్చన నిర్వహించారు.

చెన్నమల్లేశ్వరస్వామికి అభిషేకాలు

ఉండి, న్యూస్‌టుడే: కార్తిక మాసం మూడో మంగళవారం పురస్కరించుకొని ఉండి రాజులపేటలోని చెన్నమల్లేశ్వర స్వామికి వివిధ పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అర్చకుడు సన్నిధిరాజు చలపతిరావు, ఈవో సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

కనకదుర్గమ్మకు అభయహస్తం

మత్స్యపురి (వీరవాసరం), న్యూస్‌టుడే: మత్స్యపురి కనకదుర్గమ్మకు యర్రా ఆదినారాయణ, సూర్యకుమారి రూ.90 వేలు విలువ చేసే 700 గ్రాముల వెండి వరదహస్తం, అభయహస్తం మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మత్స్యపురి సొసైటీ అధ్యక్షుడు జవ్వాది బాలాజీ పాల్గొన్నారు.

దాసాంజనేయస్వామికి పూజలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేండ్రలోని దాసాంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, సిందూర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

బోదె తవ్వారు.. మట్టి వదిలేశారు!

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి అయిభీమవరం కూడలి వరకు ఇటీవల పొక్లెయిన్‌తో మురుగు పారుదలకు బోదెను తవ్వారు. ఈ క్రమంలో తాగునీటి పైప్‌లైన్లు పలు చోట్ల పగిలిపోయాయి. దీంతో కలుషిత నీరు పంపుల్లోకి చేరి కుళాయిల ద్వారా వస్తున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. మురుగు పారక దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని వాపోతున్నారు. మట్టిని పూర్తి స్థాయిలో తొలగించకపోవడంతో బోదె పూడిపోతుంది. దీనిపై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు, ఏఈ విజయకుమార్‌ను సంప్రదించగా మట్టిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పలు చోట్ల పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించామని, ఇంకా ఉంటే సరిచేయిస్తామని తెలిపారు. పక్కా డ్రెయినేజీ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంఘాల బలోపేతానికి కృషి

ఉండి, న్యూస్‌టుడే: క్రైస్తవ సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాస్టర్ ఫెలోషిప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిద జాన్సన్ పిలుపునిచ్చారు. చినపుల్లేరు గ్రామ పరిధిలోని తల్లమ్మచెరువులో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. జాన్సన్ మాట్లాడుతూ.. దేవుడి మార్గంలో పయనించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడాలన్నారు. ఫెలోషిప్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పీటర్, యోనాతాను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాన్సన్

ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మరోసారి పోరుబాట

వీరవాసరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది మరోసారి పోరుబాటకు సిద్ధం కానున్నారని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.ఆంజనేయులు అన్నారు. వారికి ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు, పని ఒత్తిడి తగ్గించాలని, చరవాణులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వీరవాసరంలో మంగళవారం ఆందోళన చేశారు. ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల అంగన్‌వాడీలకు ఆన్‌లైన్ యాప్‌ల పనులు ఎక్కువగా ఉంటున్నాయని, ప్రస్తుతం పాత చరవాణులు సరిగా పనిచేయక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినా స్కీం వర్కర్లకు, కాంట్రాక్టు సిబ్బందికి పైసా కూడా వేతనాలు పెంచలేదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే మరోసారి పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు

మహదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలు విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ కృషి చేస్తోందని ఉండి క్లబ్ అధ్యక్షుడు గాదిరాజు రంగరాజు అన్నారు. మహదేవపట్నంలోని వృద్ధాశ్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దాత గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు, అనాథలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్లబ్ పరిపాలనాధ్యక్షుడు రుద్రరాజు నరసరాజు, కార్యదర్శి రంగ ప్రసాదరాజు, డీసీ మెంబర్లు రూత్‌కళ, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షుడు రంగరాజు

చెట్టును ఢీకొట్టిన వ్యాన్

కాళ్ల, న్యూస్‌టుడే: భీమవరం నుంచి పాతాళ్లమెరక వెళ్తున్న రొయ్యల వ్యాన్ సీసలిలోని సాయిబాబా గుడి సమీపంలో గుంతలో పడి అదుపు తప్పడంతో చెట్టును ఢీకొట్టింది. ఆ సమయంలో గుడి వద్ద భక్తులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

క్రీడా సామగ్రి అందజేత

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: పెదకాపవరం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించే దిశగా పూర్వ విద్యార్థి, బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ (హైదరాబాద్) మేనేజింగ్ డైరెక్టర్ పాపోలు రాజశేఖర్ రూ.26 వేల విలువ చేసే క్రీడా సామగ్రి అందించారని ప్రధానోపాధ్యాయులు ఎన్‌వీ సత్యనారాయణ మంగళవారం తెలిపారు.

గర్భిణులకు పండ్లు పంపిణీ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం పీహెచ్‌సీలో గర్భిణులకు స్థానిక కొల్లా భాస్కరమ్మ, వీరరాఘవులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆసుపత్రి వైద్యురాలు శిరీష, కుటుంబ సభ్యులు మద్దాల గోవిందమ్మ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణం అడ్డుకున్న అధికారులు

బొండాడ(కాళ్ల), న్యూస్‌టుడే: బొండాడలో నూతనంగా నిర్మించనున్న ఆలయ పనులను మంగళవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. గ్రామ దేవతలైన పోలేరమ్మ, మహాలక్ష్మమ్మ వార్ల ఆలయం ఎదుట శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి ఓ వర్గం పూనుకొంది. దీనిని మరో వర్గం వ్యతిరేకించడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో.. ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని, కలెక్టర్ అనుమతి ఉండాలని కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో రమ తెలిపారు.

ఏర్పాట్లను తొలగిస్తున్న అధికారులు

సమతానగర్.. ఇక్కడ జీవనం దుర్భరం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని సమతానగర్ ప్రాంత వాసులు రహదారులు, తాగునీరు, మురుగునీరు, విద్యుత్తు తదితర సమస్యలతో నిత్యం సతమతం అవుతున్నారు. ఇక్కడ సుమారు 3 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలోనే పట్టణ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఉంది.

✪ కంకర రోడ్డుగా ఉన్న ప్రధాన మార్గం అధ్వానంగా ఉంది. కొన్ని నెలల క్రితం స్థానికుల సహకారంతో యువకులు కొంతమేర మరమ్మతులు చేసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోతులమయంగా తయారైంది. ✪ కుళాయిల ద్వారా కొన్ని నివాసాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతోంది. అది కూడా అరకొరగా పూర్తిస్థాయిలో శుద్ధి కాని నీటినే అందిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మిగిలిన నివాసాలకు ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. ✪ ఈ ప్రాంతానికి ఆనుకుని ఉన్న చినకాపవరం డ్రెయిన్ గట్టు ఎత్తు తక్కువగా ఉంది. దీంతో భారీ వర్షం కురిసినప్పుడల్లా డ్రెయిన్‌లో నీరు గట్టు దాటి ముంచుతోంది. గట్టు ఎత్తు పెంచమని విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ముంపు సమయంలో ప్రజలను పునరావాస కేంద్రానికి బలవంతంగా తరలిస్తారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ✪ వర్షం కురిసినప్పుడు జారుడు బల్లగా మారే రోడ్లపై పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ కాలనీలో కనీసం కచ్చా కాలువలు కూడా లేవు. ✪ అల్ప విద్యుత్తు సమస్య వెంటాడుతోంది. పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు ఒక వైపునకు ఒరిగి, తీగలు దిగువకు వేలాడుతూ ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ✪ ఈ విషయాన్ని కమిషనర్ కృష్ణమోహన్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా దశల వారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

గోతులతో కంకర రోడ్డు

సమతానగర్ ప్రాంతంలోకి చేరిన నీరు

అద్దెకు ఇవ్వబడును

భీమవరం పట్టణంలో, టూ టౌన్‌లో, DNR కాలేజ్ రోడ్డులో ఉన్న 32,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన G+4 అంతస్తుల భవనం విద్యా సంస్థలకు/హోటల్స్‌కి/కళ్యాణ మండపాలకి/ఆసుపత్రికి/శారీ/రిటైల్/హోల్‌సేల్ షోరూములకు అద్దెకు ఇవ్వబడును.

Contact : 88264 93863

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దు

ప్రదర్శనలో విద్యార్థులు, అధ్యాపకులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా పరస్పరం గౌరవించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని పాలకొల్లులోని ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వి.యామిని పేర్కొన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్ ఒక నేరమని దానివల్ల దారుణాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. అనంతరం పుర వీధుల్లో చైతన్య ప్రదర్శన నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ బి.కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

వనరుల సద్వినియోగంతో ప్రగతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో వనరులను సద్వినియోగం చేసుకొంటూ ప్రగతి సాధించాలని ఎంపీడీవో సీహెచ్ త్రిశూల పాణి కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచులు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఆచంట, పెనుమంట్ర, నరసాపురం, న్యూస్‌టుడే: ఆచంట, పెనుమంట్ర, నరసాపురం మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. నరసాపురంలో జిల్లా రీసోర్సు పర్సన్ ఐఎన్ రాజు పాల్గొని పలు అంశాలపై సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రచార హోర్డింగులు, వారపు, రోజు వారీ సంతలు, పండగలు, జాతరల్లో ఏర్పాటు చేసే దుకాణాల నుంచి పన్నులు వసూలు చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం :80085 74504	ఆచంట :90631 44737
పాలకొల్లు :80085 74510	పెనుగొండ :80085 74469
పోడూరు :90631 44741	పెనుమంట్ర :91212 29087

నరసాపురం, న్యూస్‌టుడే: ? బీసింగ్ వారి వీధి ప్రాంతంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. మరమ్మతులు చేస్తున్నా రెండు, మూడు రోజుల్లో పరిస్థితి మొదటికొస్తుంది. - బాలాజీ

✔ వెంటనే మరమ్మతులు చేయిస్తాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? సమగ్ర రక్షిత నీటి పథకం నుంచి కొత్తకాయతిప్ప, మోడి గ్రామాలకు వెళ్లే పైపులైను వాల్వుకు జంగిల్ చానల్ వద్ద లీకేజీ ఏర్పడి తాగునీరు వృథాగా పోతున్నాయి. - ఏడుకొండలు, కేపీపాలెం

✔ వాల్వుకు మరమ్మతులు చేయిస్తాం. - మోహనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? యర్రమిల్లి వారి వీధిలో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - జె. వీరాంజనేయులు, నరసాపురం

✔ చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? అచ్యుతాపురంలో ముఖద్వారమ్మ ఆలయం ఎదురుగా రహదారిపై కొండల చెత్తను వేస్తున్నారు. పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. - బాబి

✔ పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పాత బ్యాంకు కాలనీలో వీధి దీపాల సమస్యపై 'ఈనాడు- మేమున్నాం.. మీకు తోడుగా'లో ఈ నెల 11న ప్రచురితమైన వార్తకు పురపాలక డీఈ రాజ్‌కుమార్ స్పందించారు. మంగళవారం సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

ఆ నలుగురూ.. నడిచేదారీ లేదు!

డంపింగ్ యార్డుల్లా మారిన శ్మశాన వాటికలు

ఆచంట, నరసాపురం గ్రామీణ, పోడూరు, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి ఎలాంటి నిర్వహణ లేకపోవడంతో పల్లెల్లో శ్మశాన వాటికలు అధ్వానంగా మారాయి. ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో స్థానికులు, దాతల సహకారంతో వసతులు కల్పించిన చివరి మజిలీ మినహా మిగిలిన శ్మశాన వాటికలు దుస్థితిలో ఉన్నాయి. గ్రామాల్లో సేకరించిన చెత్తను శ్మశాన దారుల్లో వేస్తున్నారు. ప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరిగి చిట్టడవుల్లా మారాయి. అంత్యక్రియలకు వెళ్లిన వారు నిరీక్షించేందుకు షెడ్లు కూడా లేకపోవడంతో గ్రామీణులకు అవస్థలు తప్పడం లేదు.

నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లే రహదారిపై ఇలా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. అంతిమయాత్రతో పాడె మోసే వారు అడుగు ముందుకు వేసేందుకు అవకాశం లేని విధంగా ఈ మార్గంలో వ్యర్థాలు వేయడంపై గ్రామస్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మల్లవరం పెదలంక, సరిపల్లి, ఎల్బీచర్ల, లక్ష్మణేశ్వరం, దర్భరేవు, మర్రితిప్ప, వేములదీవి గ్రామాల్లో రుద్ర భూములు ముళ్ల పొదలతో చిట్టడవులను తలపిస్తున్నాయి.

కూలిన షెడ్డు నిర్మించ లేదు

ఆచంట మండలం కొడమంచిలి శ్మశాన వాటికలో షెడ్డు కూలి ఏళ్లు గడుస్తున్నా దానిని పునర్నిర్మించలేదు. చెత్త ఆ ప్రాంతానికి తరలించి తగులబెడుతున్నారు. ప్రాంగణంలో కనీసం నిలబడేందుకు కూడా చోటు లేని పరిస్థితి నెలకొంది. ఏ.వేమవరం గ్రామంలోనూ ఇదే పరిస్థితి. కరుగోరుమిల్లిలో వంతెన లేకపోవడంతో అంత్యక్రియలకు కాలువలోంచి వెళ్లాల్సి వస్తోంది.

అన్ని చోట్లా ఇదే తీరు..

పోడూరు మండలం కవిటం శ్మశాన వాటిక వద్ద డొంకలు పేరుకుపోయి దారి కనిపించకుండా పోయింది. పెనుమంట్ర మండలం మార్టేరులోనూ మరుభూమి వద్ద చెత్త కొండలా పేరుకుపోయింది. ఈ అంశాన్ని డీఎల్‌పీవో ఐ.జ్యోతిర్మయి దృష్టికి తీసుకెళ్లగా శ్మశాన వాటికల నిర్వహణ బాధ్యత పంచాయతీలదేనని స్పష్టం చేశారు. కనీస సౌకర్యాలు కల్పించేలా గ్రామ కార్యదర్శులకు ఆదేశాలిస్తామన్నారు.

ప్రత్యక్షంగా చూసి.. పరిష్కారం చూపి

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

చెత్త తరలింపు పనులను పర్యవేక్షిస్తున్న అంజయ్య

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు పురపాలక కమిషనర్ ఎం. అంజయ్య క్షేత్ర పరిశీలన చేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. నరసాపురం పట్టణ పరిధి పీచుపాలెం, పంజా కూడలి ప్రాంతాల్లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డుల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

● పీచుపాలెం ప్రాంతంలో అయిదు రోజులుగా చెత్తను తొలగించడం లేదని స్థానికుడు శామ్యేలు బాబు ఫిర్యాదు చేశారు. కమిషనర్ స్పందించి అప్పటికప్పుడు చెత్త తరలింపు పనులు చేయించారు.

● వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదని.. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని చంద్రరావు (ఎన్టీఆర్ కాలనీ) షేక్ మస్తానీ, తోట హరి(పంజా కూడలి) కమిషనర్‌కు తెలియజేయగా.. వెంటనే మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.

● డ్రెయిన్లలో పూడిక, రహదారుల పక్కన చెత్తను సక్రమంగా తొలగించడం లేదని.. దీంతో పారిశుద్ధ్యం క్షీణించి దోమల బెడద పెరిగిపోతోందని రాజరాజేశ్వరి వీధికి చెందిన షేక్ వలీ ఫిర్యాదు చేశారు.

● పలువురు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత విభాగాల సిబ్బందిని ఆదేశించారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు డ్రెయిన్లలో పూడిక తొగించారు.

గడువులోగా వ్యర్థాల తరలింపు: ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో వశిష్ఠ గోదావరి తీరాన సీఆర్‌జడ్ పరిధిలో వేసిన వ్యర్థాలను హరిత ట్రైబ్యునల్ విధించిన గడువులోపు తరలించేలా చూడాలని ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులకు సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తరలింపుపై ఆయన మంగళవారం పురపాలక కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. డీఈ ఆర్జీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

నరసాపురం, న్యూస్‌టుడే: కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పురపాలక వార్డు సభ్యుడు బాబ్జిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళవారం అభినందించారు. జనసేన పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ దేశినీడి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జిందాల్ సంస్థతో ఒప్పందం .. నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని సేకరించిన చెత్తను తీసుకునేందుకు జిందాల్ సంస్థ ప్రతినిధులు అంగీకరించారని పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య తెలిపారు. హిందూ శ్మశాన వాటిక సమీపాన వశిష్ఠ గోదావరి గట్టు వద్ద వేసిన, ప్రస్తుతం సేకరిస్తున్న చెత్తను పురపాలక సంఘ నిధులతో గుంటూరులోని జిందాల్ ప్లాంటుకు తరలించేలా ఆ సంస్థ ప్రతినిధులు చారి, రవిశంకర్‌లతో ఒప్పందం కుదిరిందని కమిషనర్ తెలిపారు.

రేపు తెదేపా కమిటీల ప్రమాణస్వీకారం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ స్థాయి కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం పట్టణంలో తెలగా కల్యాణ మండపంలో నిర్వహించనున్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ఈ వేడుక జరుగుతుందని ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్, పలువురు శాసనసభ్యులు, ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు.

కళల్లో రాణిస్తే ఉత్తమ గుర్తింపు

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆచంట, న్యూస్‌టుడే: చదువుతో పాటు కళల్లో రాణించే వారికి ఉత్తమ గుర్తింపు ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆచంట మండలం వల్లూరు పరిధి ఎంపీపాలెం జడ్పీ ప్లస్ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'ప్రకృతి అందాలు' అంశంపై నిర్వహించిన చిత్ర లేఖన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ఇంటర్ విదార్థులు ఉండవల్లి సౌమ్య, కట్టా వర్షిణి, ఉందుర్తి బ్లెస్సీ శాంతి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు ఎ.రామకృష్ణ, ఎం.చంద్రమౌళి, సీహెచ్ త్రిలోక సుందరి తదితరులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

రుస్తుంబాద డ్రెయిన్ ప్రక్షాళనకు చర్యలు

తూడును పరిశీలిస్తున్న రామరాజు, నాయకులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేలాది ఎకరాల ఆయకట్టు భూముల్లో మురుగును గోదావరిలోకి మళ్లించే రుస్తుంబాద డ్రెయిన్ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు రైతులకు హామీ ఇచ్చారు. స్థానిక రైతులతో కలిసి ఆయన మంగళవారం ఈ డ్రెయిన్‌ను పరిశీలించారు. దీనిలో గుర్రపు డెక్క, తూడుతో పాటు ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలని మురుగుపారుదల శాఖ అధికారులను కోరారు.

పాత ఇనుము దుకాణాల్లో తనిఖీలు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పాత ఇనుము దుకాణాలు నిర్వహించే వారు కచ్చితంగా అనుమతులు పొందాలని తహసీల్దారు జి. అనితకుమారి సూచించారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో అందిన ఫిర్యాదుల మేరకు ఆమె మంగళవారం సిద్ధాంతం శివారు ఘటాలదిబ్బలో ఉన్న పాత ఇనుము దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ దుకాణాల కారణంగా ధ్వని, వాయు కాలుష్యం ఏర్పడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శి కిశోర్‌బాబుకు ఆదేశాలిచ్చామన్నారు. సర్పంచి సీహెచ్ గనిరాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

క్షీరారామంలో ప్రహరీ నిర్మాణం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రహరీలో కొంతభాగం ఇటీవల వర్షాలకు దెబ్బతిని కూలిపోయే స్థితికి చేరింది. ఆ ప్రాంతంలో గోడ పునర్నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

పాస్‌పోర్ట్ పోయినది

కోడి రాంబాబు S/o పోతురాజు అను నేను మోడి గ్రామంలోని మా ఇంటి నుండి నరసాపురం జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళు చుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ G1478223 నెంబర్ గలది పడిపోయినది దొరికిన వారు సంప్రదించగలరు.

కోడి రాంబాబు S/o.పోతురాజు
D.No.1-140 మోడి, నరసాపురం మండలం

న్యాయవాదుల సంక్షేమానికి కృషి

పాలకొల్లు: బార్ అసోసియేషన్ సభ్యులతో చలసాని

పాలకొల్లు మార్కెట్, నరసాపురం, న్యూస్‌టుడే: బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్ కుమార్ (విజయవాడ) మంగళవారం పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో పర్యటించారు. స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి తొలి ప్రాధాన్య ఓటు వేయాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తామని, జూనియర్ న్యాయవాదులకు గ్రంథాలయ నిధి పెంచేలా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఐఏఎల్ రాష్ట్ర సభ్యుడు నెక్కంటి క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు చల్లా దానయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే : ఆర్డీవో

నరసాపురం, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు చూడాల్సిన బాధ్యత పిల్లలదేనని నరసాపురం ఆర్డీవో దాసి రాజు స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆయన మంగళవారం వయోవృద్ధుల ట్రైబ్యునల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి వివాదాలపై ఆయన విచారణ జరిపి పరిష్కార మార్గాలు సూచించారు.

శివానంద.. నయనానంద!

యలమంచిలి, న్యూస్‌టుడే: కార్తికమాసోత్సవాల్లో భాగంగా శివాలయాల్లో అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. యలమంచిలిలోని ఉమా సోమేశ్వరస్వామిని మంగళవారం అరుణాచలేశ్వరుడి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. బుధవారం ఆలయంలో లక్ష బిల్వార్చన జరుగుతుందని అర్చకుడు నరేంద్రశర్మ, దేవస్థానం ఛైర్మన్ అడబాల శ్రీమన్నారాయణ తెలిపారు.

నగరేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలో కొలువైన నగరేశ్వర స్వామికి మంగళవారం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని కపిల మల్లేశ్వర, పార్వతీ బసవేశ్వర, అమరేశ్వర స్వామి ఆలయాల్లో రుద్రాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం శివాలయాల్లో ఆకాశ దీపాలు వెలిగించారు.



దాసాంజనేయుడికి తమలపాకుల పూజలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తికమాస మంగళవారం సందర్భంగా పాలకొల్లు కెనాల్ రోడ్డులో ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులు పూజలు, గంధం, సిందూరంతో అభిషేకాలు చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి అభిషేకాలు.. పోడూరు, పెనుగొండ, న్యూస్‌టుడే: రావిపాడు, పెనుగొండ గ్రామాల్లోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో మంగళవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.



భయపెడుతున్న శిథిల భవనాలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో శిథిల భవనాలు కుప్పకూలే స్థితికి చేరి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే టేలరు పాఠశాల రోడ్డులో ఓ ప్రైవేటు భవనం శిథిలావస్థకు చేరింది. దీని వల్ల ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆ భవనం చుట్టూ పొదలు పెరిగిపోవడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పురపాలక కమిషనర్ అంజయ్య స్పందిస్తూ శిథిల భవనాలను తొలగించేలా వాటి యజమానులకు నోటీసులు జారీ చేస్తామన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఎంపిక

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పాలకొల్లు శాఖా గ్రంథాలయ అధికారిణి వర్ధనపు శాంతకుమారి తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా వంగా నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా పీతల వెంకట ఆనంద్, కార్యదర్శిగా కేపీవీ సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా జి. సీతారాం, కోశాధికారిగా వి.శాంతకుమారి నియమితులయ్యారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మార్టేరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. పెనుగొండ మండలం కొఠాలపర్రు పరిధి వీరప్పచెరువు గ్రామానికి చెందిన యువకుడు పి.బాబు ఈ నెల 8న పెనుమంట్ర మండలం మాముడూరులో ఓ ఇంటి వద్ద విద్యుత్తు పని చేసేందుకు వచ్చారు. అక్కడ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడిపోవడంతో గాయపడ్డారు. అతడిని తొలుత భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి.. అక్కడి నుంచి గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి పొన్నపల్లిలోని ఓ ఇంట్లో గతంలో రూ.1.50 లక్షల విలువైన సొత్తు అపహరణకు గురైంది. ఈ కేసులో పోలీసులు గతంలోనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో పరారీలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం తుమ్మలపల్లి వాసి యాలంగి కృష్ణబాబు(20)ను తాజాగా అరెస్టు చేసినట్లు నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండు విధించారని ఎస్సై పేర్కొన్నారు.

కంటైనర్ బోల్తా.. తప్పిన ముప్పు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి పాలకొల్లు వస్తున్న కంటైనర్ లారీ మంగళవారం పెంకుళ్లపాడు సమీపాన అదుపు తప్పి పంట కాలువలోకి బోల్తా పడింది. ఈ మార్గం నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో లారీ చోదకుడికి గాయాలయ్యాయి. అతడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అవీ ఇవీ అన్నీ

ఆలయ నిర్మాణానికి సిమెంటు బస్తాల వితరణ..

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం సత్యనారాయణపురంలో వినాయక ఆలయ నిర్మాణానికి మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలోని ధర్మారావు ఫౌండేషన్ తరఫున మంగళవారం 30 సిమెంటు బస్తాలు అందజేశారు. ఇటీవల మంత్రిని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన సిమెంటు బస్తాలు సమకూర్చినట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

16న కార్తిక వనసమారాధన

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులో ఈ నెల 16న శెట్టిబలిజ, గౌడ కార్తిక వనసమారాధన నిర్వహించనున్నామని ఆ సంఘం మండల అధ్యక్షుడు మామిడిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఏషర్ పెట్రోలు బంకు సమీపాన జాతీయ రహదారి పక్కన ఉన్న లేఅవుట్‌లో నిర్వహించే వనసమారాధనకు సంఘీయులంతా హాజరు కావాలని కోరారు.

వైఎన్ కళాశాలలో కార్యశాల

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటే పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్(విశాఖ) డైరెక్టర్ ఎస్. వీరభద్రరావు అన్నారు. నరసాపురం వైఎన్ కళాశాల పీజీ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యశాలలో పాల్గొని మాట్లాడారు.

పోషకాహారంతో రక్తహీనత దూరం..

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకొంటే రక్తహీనత బారిన పడకుండా రక్షణ పొందవచ్చని లంకలకోడేరు పీహెచ్‌సీ వైద్యురాలు ఎం.నవ్యజీవన్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా పీహెచ్‌సీలో మంగళవారం గర్భిణులకు రక్త, వైద్య పరీక్షలు చేశారు. అనంతరం గర్భిణులకు రోటరీ క్లబ్ పాలకొల్లు శాఖ సౌజన్యంతో పోషకాహార కిట్లు పంపిణీ చేశారు.

కిడ్నీ వ్యాధి బాధితుడికి ఆర్థిక సాయం..

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పరిధి కాపులకొడపకు చెందిన ఉంగరాల మురహరి వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. అతడి చికిత్స నిమిత్తం స్థానిక యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు రూ.80 వేల నగదు సమకూర్చి మంగళవారం అందజేశారు.

రేషన్ డిపోల్లో సరకులు లేవంటూ ఆందోళన

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలోని కొన్ని రేషన్ డిపోల్లో నిత్యావసర సరకులు నిండుకున్నాయి. 39, 40, 41 డిపోల్లో బియ్యం, ఇతర సరకులు లేవని నిర్వాహకులు చెప్పడంతో కార్డుదారులు వారితో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వాగ్వాదాలు జరిగాయి. ఈ అంశంపై తహసీల్దార్ వై.దుర్గాకిశోర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఇతర ప్రాంతాల వారు ఇక్కడి దుకాణాల్లో సరకులు తీసుకోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

14న పెయ్యదూడల అందాల పోటీ

పెనుగొండ, న్యూస్‌టుడే: వడలిలోని పశు వైద్యశాలలో ఈ నెల 14న ఉదయం 8 గంటలకు రాష్ట్రీయ గోకుల్ మిషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెయ్య దూడల అందాల పోటీ నిర్వహించనున్నట్లు ఆశాఖ సహాయ డైరెక్టర్ బొడ్డు ప్రసాద్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే వైద్య శిబిరంలో పాడి పశువులకు పరీక్షలు, చికిత్స చేస్తామన్నారు. దూడలకు డీవార్మింగ్ మందులు అందిస్తామన్నారు.

గట్టు జారి.. దారి కుంగి!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో పిల్ల కాలువ గట్టు రహదారి ఇలా కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. గట్టు పటిష్ఠంగా లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు కోతకు గురై రోడ్డు క్రమంగా కాలువ వైపు కుంగిపోతోందని స్థానికులు చెబుతున్నారు. 2015 పుష్కరాలకు ముందు సిద్ధాంతం వద్ద గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తుల కోసం ఈ రహదారిని నిర్మించారు. తరువాత ఈ రోడ్డు నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి తలెత్తిందని.. ఇక్కడ ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై సర్పంచి సీహెచ్ గనిరాజు స్పందిస్తూ స్థానిక ప్రజాప్రతినిధి, సంబంధిత అధికారులకు నివేదించినట్లు తెలిపారు.

ఆగుతూ.. భారంగా కదులుతూ!

వడలి (పెనుగొండ), న్యూస్‌టుడే: పెనుగొండ- సిద్ధాంతం రహదారిలో భారీ వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించిన లోడుతో రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ మార్గంలో ఊక లారీల కారణంగా వెనుక వచ్చే వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఊక దిగుమతి కోసం వాటిని రోడ్ల పక్కన నిలిపేస్తున్నారని, వాహనం క్యాబిన్ కంటే ఎత్తుగా పరదాలు కట్టి లోడు వేస్తుండటంతో విద్యుత్తు తీగలు, చెట్ల కొమ్మలను తాకుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ అంశంపై పెనుగొండ ఎస్సై కె.గంగాధర్ స్పందిస్తూ ఈ మార్గంలో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అధిక లోడు రవాణా చేస్తున్న వాహనదారులకు జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు.

శ్రద్ధాంజలి

శ్రీ మంచిరాజు నాగ సత్య సూర్య సీతారామారావు గారు
(గ్రేడ్ - I పంచాయతీ కార్యదర్శి, పెనుమంట్ర)

పెనుమంట్ర గ్రామానికి తనవంతు కృషి చేసిన మా పంచాయతీ కార్యదర్శి శ్రీ మంచిరాజు నాగ సత్య సూర్య సీతారామారావు గారి మరణానికి చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

గ్రామ పంచాయతీ - పెనుమంట్ర

భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ | తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్, సర్పంచ్

మరియు వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

శ్రీ అనంతపల్లి రాధాకృష్ణ గారు
మాజీ అధ్యక్షులు: మొగల్తూరు మండల ఆర్యవైశ్య సంఘం

జననం: 28-05-1952 · మరణం: 03-11-2025

చెదరని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, మా మార్గదర్శకులు శ్రీ అనంతపల్లి రాధాకృష్ణ గారి మరణానికి చింతిస్తూ..

శోకతప్త హృదయాలతో.. భార్య: శేషారత్నం

కుమారులు: అనంతపల్లి రంజిత్‌కుమార్ (Software Engineer) · కోడళ్ళు: సుష్మ (Software Engineer)
అనంతపల్లి అయ్యప్ప (Software Engineer) · సూర్య (Software Engineer)

కుమార్తె: పాబోలు చిత్ర · అల్లుడు: ఆదినారాయణ (Software Engineer)

సోదరులు: అనంతపల్లి హనుమంతురావు (లేటు) - నాగమణి
అనంతపల్లి రామ్మోహనరావు (లేటు) - ముత్యాలకుమారి (లేటు)
అనంతపల్లి సర్వేశమ్ - మాణిక్యాంబ
అనంతపల్లి సత్యనారాయణమూర్తి - పర్వతవర్ధనీ
అనంతపల్లి సూర్యనారాయణమూర్తి - పద్మావతి

దశాహము (ధర్మోదకాలు): ది. 12-11-2025 (బుధవారం)
సపిండీకరణము: ది. 13-11-2025 (గురువారం) మొగల్తూరు గ్రామములోని మా స్వగృహమునందు జరుగును

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఉమాసిద్దేశ్వరుడికి లక్షపత్రి పూజ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మంగళవారం సందర్భంగా అత్తిలి ఉమాసిద్దేశ్వర స్వామి ఆలయంలో గొర్ల సన్యాసరావు, రాము, వెంకట్రావు ఆధ్వర్యంలో స్వామికి లక్షపత్రి పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయ పండితులు స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు చేశారు.

పంచముఖ ఆంజనేయుడికి పుష్పాలంకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి నుంచి పెద్ద వంతెనకు వెళ్లే మార్గంలో కొలువైన పంచముఖ ఆంజనేయుడికి ఆలయ అర్చకుడు వాడపల్లి రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామికి విశేష సేవలు చేశారు. భక్తులు సమర్పించిన పుష్పాలు, తమలపాకులతో స్వామిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు.

సాయినాథుడు కొలువుదీరిన వాహనం

వైభవంగా శిర్డీసాయి గ్రామోత్సవం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శిర్డీ సాయిబాబా గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. రకరకాల పుష్పాలతో అలంకరణ చేసిన వాహనంలో సాయినాథుడి ప్రతిమను కొలువుదీర్చి గ్రామంలో ఊరేగించారు. బ్యాండు మేళాలు, గరగ నృత్యాలు, వివిధ వేషధారణలతో ఈ క్రతువు కనువిందుగా సాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సందడిగా వన సమారాధనలు

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా తాడేపల్లిగూడెం వాణిజ్య మండలి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వనసమారాధనలు ఘనంగా నిర్వహించారు. ఆయా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు వలవల బాబ్జీ, ఇతర నాయకులను సంఘ సభ్యులు సత్కరించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి వనసమారాధన ప్రారంభించారు.

జట్లపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం జట్లపాలెంలోని పారుపల్లి అమ్మవారు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ముందుగా అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రెండు వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.2.11 లక్షల విరాళం సమకూరింది. హైదరాబాద్ బేగంపేటకు చెందిన జి.ఎం.పి. రామారావు రూ.లక్ష, తాడేపల్లిగూడెనికి చెందిన వెంకాయమ్మ రూ.1.11 లక్షల విరాళాన్ని అన్నదానం విభాగ కార్యాలయంలో మంగళవారం జమ చేశారు.

దాత వెంకాయమ్మకు పత్రాన్ని అందజేస్తున్న కిశోర్

స్వచ్ఛ పల్లెలు సాకారమయ్యేనా..?

● నిర్లక్ష్యంగా గ్రామస్థాయి అధికారులు ● పర్యవేక్షణ కొరవడి పేరుకుపోతున్న చెత్త గుట్టలు

వచ్చే జనవరి నుంచి రాష్ట్రంలో ఎక్కడా వ్యర్థాలు కనిపించరాదు. వీధుల్లో చెత్త కుప్పలు కనిపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రజలకు భారం కాకూడదని చెత్తపై పన్ను రద్దు చేశాం. స్వచ్ఛత అంటే శుభ్రత ఒక్కటే కాదు. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చి రాష్ట్రం ఆదర్శంగా నిలవాలి.

\- సెప్టెంబరు నెలలో కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

తణుకు, న్యూస్‌టుడే

ముఖ్యమంత్రి చెప్పిన గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉన్నప్పటికీ గ్రామస్థాయి అధికారుల్లో ఏ మాత్రం చలనం లేదు. పల్లెల్లో వ్యర్థాలు సేకరించడం మాట ఎలా ఉన్నా కనీసం ప్రజలకు అవగాహన కల్పించలేకపోతున్నారు. దీంతో కంపుకొడుతున్న వ్యర్థాలతో గ్రామాలు స్వాగతం పలుకుతున్నాయి. పలు గ్రామాల్లో రహదారులు, కాలువగట్ల వెంబడి చెత్త కొండలుగా పేరుకుపోతున్నా అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బురిడీ కొట్టిస్తున్నారు.. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది, ఆయా పంచాయతీలకు ఆదాయ వనరులు అభివృద్ధి చేసేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రతి పంచాయతీలోనూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు రూ.లక్షలు వెచ్చించి షెడ్లు నిర్మించారు. గత వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిగా గాలికొదిలేయడంతో గ్రామాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని వినియోగంలోకి తీసుకొచ్చి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సంకల్పించినా క్షేత్రస్థాయిలో కార్యదర్శులు నీరుగారుస్తున్నారు. తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో 48 పంచాయతీలున్నాయి. చాలా మంది కార్యదర్శులు ఉన్నతాధికారుల ఒత్తిడితో ఎరువు తయారు చేస్తున్నట్లు రెండు తట్టల మట్టి పోసి ఏడాది పొడవునా ఏ అధికారి వచ్చినా దాన్నే చూపిస్తూ ఉన్నతాధికారులను బురిడీ కొట్టిస్తున్నారు.

ఏలేటిపాడులో సంపద కేంద్రం వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు

కొమరవరంలో ఖాళీగా తొట్టెలు

నిర్వహణ అస్తవ్యస్తం

ప్రధానంగా తణుకు మండలంలో కొమరవరం, వేల్పూరు, కోనాల, దువ్వ, మండపాక, ఇరగవరం మండలం ఏలేటిపాడు, పేకేరు, రేలంగి, రాపాక, కె.కుముదవల్లి, అత్తిలి మండలంలో మంచిలి, అత్తిలి, కె.సముద్రపుగట్టు, వరిఘేడుతో పాటు ఆయా గ్రామాల్లో చెత్త నిర్వహణ దయనీయంగా ఉంటోంది. గుట్టలు పోసి తరచూ నిప్పు పెట్టడంతో పొగ వ్యాప్తి చెంది అనారోగ్యాలపాలవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం జుబ్లీరోడ్డులో మురుగుబోదె నిండిపోయి భరించలేని దుర్వాసన వస్తోంది. దోమల బెడద కూడా తీవ్రంగా ఉంది - **కిరణ్**

✔ పూడిక తీయించి మురుగు సాఫీగా ముందుకు సాగేలా చేస్తాం - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు మొలిచి విషపురుగులకు నిలయంగా మారాయి - **గోపి**

✔ ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులిచ్చి సమస్య పరిష్కరిస్తాం. - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

విద్యార్థి దశ నుంచే సేవాభావం

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవా మార్గం అలవరచుకుని, ఉన్నత భావజాలంతో ముందుకు సాగాలని గోటేరు గ్రామ సర్పంచి కిశోర్ అన్నారు. మంగళవారం స్థానిక మహిళా కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ ట్రస్టు సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ సుందరీ బాయ్ మాట్లాడుతూ.. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అంకిత భావంతో పని చేయాలన్నారు. గుండె, కంటికి సంబంధించిన సమస్యలపై వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి చికిత్స చేశారు. రాజమండ్రికి చెందిన కిమ్స్ ఆసుపత్రి గుండె సంబంధిత వైద్యులు జి.ఎస్.పాత్రుడు, నేత్ర వైద్యురాలు అశ్విని, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రమేశ్ బాబు, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న వైద్యులు, వాలంటీర్లు

రైతుల గురించి మాట్లాడే అర్హత కారుమూరికి లేదు : ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికారమదంతో పలు మార్లు రైతులను ఇబ్బందులకు గురిచేసిన మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నేడు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఎద్దేవా చేశారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి మాటల వీడియోను ప్రదర్శించారు. మొంథా తుపాను సమయంలో హైదరాబాద్‌లో ఉన్న కారుమూరి ఇప్పుడొచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. తణుకు నియోజకవర్గంలో మొత్తం 3253 ఎకరాల్లో 3373 మంది రైతులకు చెందిన పంట నష్టపోయినట్లు గుర్తించి వారికి రూ.3.45 కోట్ల మేర పరిహారం అందించేందుకు సిద్ధం చేశామని చెప్పారు. వారిలో వైకాపా నాయకులు సైతం ఉన్నారన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

రాష్ట్రానికి అదనంగా 220 మెడికల్ సీట్లు

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీపీపీ విధానంతో మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ విధానాలతో అయిదేళ్లలో అన్ని రంగాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అప్పట్లో 17 వైద్య కళాశాలలు నిర్మించామని చెబుతున్న జగన్ రూ.1500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయంతో రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు పొందే అవకాశం లభించిందన్నారు. ఫీజులకు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయన్నారు. పీపీపీ విధానంలో కేంద్ర కోటాలో 15 శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

సొంత ఆదాయ వనరులతో గ్రామాల అభివృద్ధి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామంలో లభించే సొంత ఆదాయ వనరులను ఉపయోగించుకొని గ్రామాభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అత్తిలి ఎంపీడీవో శామ్యూల్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ సూచించారు. మంగళవారం అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు, గ్రామ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

మాట్లాడుతున్న ఎంపీపీ సూర్యనారాయణ

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించాలని డిప్యూటీ ఎంపీడీవో, శిక్షణ కోఆర్డినేటర్ పీవీ నరసింహమూర్తి అన్నారు. ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ అభివృద్ధి అధికారులకు 'సొంత వనరుల పెంపు'దలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి చెట్లు, చెరువులు, పంచాయతీకి చెందిన ఖాళీ స్థలాల్లో దుకాణాల ఏర్పాటు, ప్రకటనలు, ఇంటి పన్నుల వసూళ్లు సక్రమంగా నిర్వహించడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చన్నారు.

బాలిక విద్య ప్రాధాన్యతపై అవగాహన

ఆరుగొలను(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఆరుగొలనులో మంగళవారం బాలల హక్కులు, బాలికల విద్య ప్రాధాన్యతపై జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా కలిగే అనర్థాలు, విద్య ద్వారా సమాజంలో కలిగే ప్రయోజనాలు వివరించారు.

తాడేపల్లిగూడెం టూటౌన్(పెంటపాడు) న్యూస్‌టుడే : బాల్య వివాహాల కారణంగా అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఐసీడీఎస్ పెంటపాడు మండల పర్యవేక్షణాధికారి సుజాత అన్నారు. దర్శిపర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బాల్య వివాహాల అనర్థాలపై మంగళవారం అవగాహన కల్పించారు.

కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు విడుదల చేయాలి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకుడు మామిడి దాన వరప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. శేషమహల్ రోడ్డులో సోమవారం నిర్వహించిన ప్రగతి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం కార్మిక బోర్డు నిధులను ఇతర పథకాలకు వినియోగించి కార్మిక బోర్డును నీరుగార్చిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు మంజూరు చేయాలని, కార్మికులకు 58 సంవత్సరాలకు పింఛను ఇవ్వాలని, పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే తక్షణ సాయం అందజేయాలని కోరారు. సంఘ సభ్యులు బి.దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ పాండురంగారావు, ఆదినారాయణ, చిన్ని రాము, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కవితాక్షరం అందెశ్రీ

తణుకు, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ ప్రజాకవి, తెలంగాణ రాష్ట్రగీత రచయిత అందెశ్రీ భౌతికంగా ఇక లేరనే వార్త సాహితీలోకాన్ని కలచివేసిందని తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత రసరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందెశ్రీ అక్షరాలలో ఒక నిజాయతీ కనిపించేదన్నారు. ఇటీవల కాలంలో ఆయనతో మాట్లాడిన సంభాషణలు, తనకున్న అనుబంధాన్ని రసరాజు గుర్తు చేసుకున్నారు.

ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు బి.గోవిందరాజులు కొనియాడారు. వర్సిటీ పరిపాలనా భవనంలో మంగళవారం ఆజాద్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీన్‌లు మాధవి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు కోటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల ఆధ్వర్యంలో ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ పి.నాగవేణి పాల్గొన్నారు.

'తణుకు కేంద్రంగా గోమాంసం ఎగుమతి'

తణుకు, న్యూస్‌టుడే: తణుకు ప్రాంతాన్ని గోమాంసం ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వైకాపా పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి ఆరోపించారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నంలో ఒక ఎమ్మెల్యే అనుచరుడి శీతల గిడ్డంగిలో వేల కిలోల గోమాంసాన్ని కేంద్ర నిఘా అధికారులు పట్టుకున్నారన్నారు. అందులో అత్యధికంగా తణుకు నుంచి ఎగుమతి అవుతున్న మాంసం ఉందన్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ఎల్.అగ్రహారం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం టిడ్కో గృహంలో ఒంటరిగా ఉంటూ ఉద్యోగం లేదని ఆత్మన్యూనతకు గురై పురుగుమందు తాగి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు అత్తిలి మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన ముప్పిడి కార్తీక్(37) భార్య సునీత జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్లారు. దీంతో ఒక్కడే టిడ్కో గృహంలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 7న పురుగుమందు తాగాడు. వెంటనే అతడ్ని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో విజయవాడకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. భార్య సునీత ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ వై.శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అద్దె గదుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

అసౌకర్యాల మధ్య నలిగిపోతున్న చిన్నారులు, కార్యకర్తలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:

చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచి వారి అభివృద్ధికి బాటలు వేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు ఇరుకైన అద్దె గదుల్లో కొనసాగుతున్నాయి. సొంత భవనాలు లేక చిన్నారులు, కార్యకర్తలు అవస్థలు పడుతున్నారు. ఫలితంగా చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడక ప్రభుత్వ సంకల్పం నీరుగారుతోంది. నూతన భవనాల నిర్మాణానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అరకొర వసతులతో అవస్థలు

అంగన్‌వాడీ కేంద్రాలకు గరిష్ఠంగా గ్రామాల్లో రూ.2 వేలు, పట్టణాల్లో రూ.6వేలు అద్దె ఇస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే అద్దెకు అన్ని సౌకర్యాలున్న భవనాలు లభించక చాలీచాలని అద్దె గదుల్లోనే కేంద్రాలు నిర్వహించాల్సి వస్తోంది. చాలా కేంద్రాలకు ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోక తామే భరించాల్సి వస్తోందని కార్యకర్తలు వాపోతున్నారు.

కంతేరులో పునాది స్థాయిలో ఆగిన భవనం

మండలాల వారీగా ఇలా..

మండలం	మొత్తం	సొంత భవనాలు	అద్దెవి	అద్దె లేనివి
అత్తిలి	70	29	28	13
తణుకు	55	24	11	20
తణుకు పట్టణం	37	3	17	17
ఇరగవరం	71	26	31	14

నిర్మాణాలు చేపట్టక

అద్దె గదుల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు గత ప్రభుత్వంలోనే స్థలాలు కేటాయించినప్పటికీ కొన్నింటిని మాత్రమే పనులు చేపట్టి మధ్యలోనే ఆపేశారు. నిధులు మంజూరు చేయకపోవడంతో కేంద్రాల పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. కొన్నింటికి స్థలాలున్నా నిధులు లేక నిర్మాణాలు చేపట్టలేదు.

పూడిక తొలగక. నీరు కదలక

పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలో పలుచోట్ల డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. రోజుల తరబడి పూడిక, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దుర్వాసన రావడంతోపాటు దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు.

\- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్(పెంటపాడు)

బహిరంగ ప్రకటన

నా క్లయింటున్ను, కృష్ణా జిల్లా, కుంటముక్కల గ్రామ కాపురస్తులు పల్లెర్లమూడి వెంకట రాజేంద్రప్రసాద్ గారి భార్య జయలక్ష్మి గారు నాకు ఇచ్చిన సంజాయిషీపైన ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా. నా క్లయింటుకు చెందిన యీ దిగువ ఉదహరించిన ఒరిజినల్ దస్తావేజు ది. 2-11-2025 తేదీన తణుకు పట్టణంలోని సూర్యాలయం వీధిలోని జిరాక్స్ సెంటర్ వద్ద పోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల తెలియపర్చగలరు.

దస్తావేజు వివరం: ది. 08-09-1987వ తేదీ గల తణుకు స.రి.ఆ.లో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు నెం. 4334/1987గా రిజిష్ట్రీ కాబడిన సెటిల్‌మెంట్ దస్తావేజు.

Sd/- K.S.L.N.Prasad, Advocate
Suryalayam Street, Tanuku
Cell: 98481 42794

ఉపాధి పనులు నిర్వీర్యం చేస్తే సహించేది లేదు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ మంగళవారం అత్తిలి షాదీఖానా భవనంలో కార్మిక నాయకులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి వెంకటలక్ష్మి, బళ్ల చిన వీరభద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తే సహించేది లేదన్నారు. కేతా గోపాలన్, క్రాంతిబాబు, జుత్తిగ నరసింహమూర్తి, బత్తుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు

నిఘా నీడలో జంతు వధశాల

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి నుంచి బొంతువారిపాలెం వెళ్లే మార్గంలోని జంతు వధశాల ఇకపై సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని పంచాయతీ కార్యదర్శి జి.భాస్కర్ తెలిపారు. ఇటీవల వ్యాధికి గురైన, మృతి చెందిన గొర్రెల మాంసాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించిన అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎలక్ట్రీషియన్ వృత్తి విలువైనది

తణుకు, న్యూస్‌టుడే: ఎలక్ట్రీషియన్ వృత్తి ఎంతో విలువైందని ఎలక్ట్రికల్ లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్స్ అండ్ అప్రెంటిసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కేతా విజయకుమార్, బళ్ల నాని అన్నారు. మండపాకలో మంగళవారం నిర్వహించిన సంఘం కార్తిక వనసమారాధనలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ ఎలక్ట్రీషియన్లను సత్కరించారు. సంఘం ఉపాధ్యక్షుడు ఉన్నమట్ల రామారావు, కార్యదర్శి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి పోతురాజు, కోశాధికారి జాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బళ్ల నాని

వరి కోతకు ముందే నీరు తొలగించాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: వరి కోతకు పది రోజుల ముందుగానే చేలల్లో నీరు బయటకు తొలగించాలని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు సూచించారు. మంగళవారం ఇరగవరంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. 17శాతం తేమ తగ్గకుండా ఆరబెట్టాలన్నారు. తాలు గింజలు, మట్టి బెడ్డలు తొలగించిన తర్వాతే ధాన్యం అమ్మడం ద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధర దక్కుతుందన్నారు.

ప్రమాద సూచికలేవీ..?

పెంటపాడు నుంచి పడమర విప్పర్రు వెళ్లే దారిలో కె.పెంటపాడు విద్యుత్తు ఉప కేంద్రం సమీపాన ఉన్న మలుపులో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాద హెచ్చరికగా రేడియం సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్(పెంటపాడు)

గ్రంథాలయం.. అసౌకర్యాలమయం

చదువరులు, నిరుద్యోగులు, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, విజ్ఞానాన్ని పంచే అత్తిలి శాఖా గ్రంథాలయం అసౌకర్యాల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ప్రహరీ శిథిలావస్థకు చేరి ఒక వైపు ధ్వంసమైంది. ప్రాంగణంలో మద్యం తాగిన గ్లాసులు అధికంగా ఉన్నాయి. ప్రహరీ లేకపోవడంతో రాత్రి సమయాల్లో ఈ ప్రాంగణం తాగుబోతులకు అడ్డాగా మారింది. మరో వైపు ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండి విష సర్పాలు సంచరిస్తున్నాయి.

ఇక్కడికి రావాలంటే ఇబ్బందికరంగా ఉంటోందని పాఠకులు, విద్యార్థులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక ఈ ప్రాంగణం అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై గ్రంథపాలకుడు కృష్ణారావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, అత్తిలి గ్రామీణం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

ఇ-వేలం తేదీ&సమయం: 28-11-2025, ఉ. 12.00 గంటల నుండి సా. 05.00 గంటల వరకు

[illegible]

Google Co ordinates :16.818152 , 81.546683

రిజర్వు ధర: రూ.15,56,100/-, ధరావత్తు: రూ.1,55,610/-, బిడ్ పెంపుదల: రూ.15,561/-

[illegible] www.unionbankofindia.co.in [illegible] Mail ID : arb.vijayawada@unionbankofindia.bank [illegible]

తేది : 11.11.2025
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ

ఈనాడు
వైఎస్సార్ కడప
బుధవారం నవంబరు 12, 2025

అభయాంజనేయం

కార్తిక మాసాన్ని పురస్కరించుకుని కొండాపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ఆకు పూజ, అర్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెందారు. భజన బృందం ప్రదర్శించిన కీర్తనలు, భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

- న్యూస్‌టుడే, కొండాపురం

నేడు చిన్నమండేనికి సీఎం చంద్రబాబు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- చిన్నమండెం: ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నమండెం మండల పర్యటనకు బుధవారం రానున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో దేవగుడిపల్లి చేరుకుంటారు. ఆ తర్వాత పేదలకు ప్రభుత్వం నిర్మించిన గృహ ప్రవేశాల్లో పాల్గొంటారు. ఇక్కడి నుంచే రాష్ట్రంలో 3 లక్షల ఇళ్లను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. ఆ తర్వాత ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడతారు. మధ్యాహ్నం తర్వాత ప్రజావేదిక వద్ద సామాజిక మాధ్యమ ప్రతిభావంతులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి పార్టీ కార్యకర్తలతో భేటీ అవుతారు. ఈ మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కర్నూలు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.

భద్రతా ఏర్పాట్లపై సూచనలిస్తున్న డీఐజీ ప్రవీణ్.. చిత్రంలో ఎస్పీ ధీరజ్

అక్రమానికి అడ్డొస్తే తొక్కిస్తాం!

ప్రొద్దుటూరులో బియ్యం మాఫియా బరితెగింపు

నానాటికీ మితిమీరుతున్న అక్రమార్కుల ఆగడాలు

పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం వాహనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

ప్రొద్దుటూరు పట్టణం అక్రమాలకు అడ్డాగా మారుతోంది. అక్రమార్కులు తమ కార్యకలాపాలను యథేచ్ఛగా సాగించేందుకు ఎంతకైనా తెగబడుతున్నారు. తమ దందాకు అడ్డొస్తే ఎవరినైనా వదిలేది లేదంటూ దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఈ క్రమంలో పోలీసులనూ లెక్క చేయడం లేదు. ఈ ధోరణి తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. రేషన్ బియ్యం వాహనాన్ని ఇటీవల ఎస్‌బీ పోలీసులు పట్టుకోగా వారిని ఢీకొట్టి తీసుకెళ్లడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

● **రూ. కోటి సరుకు పక్కదారి:** ప్రొద్దుటూరు నుంచి ప్రతి నెలా దాదాపు పది వేల బస్తాల రేషన్ బియ్యాన్ని మైదుకూరు, జమ్మలమడుగు రేషన్ మిల్లులకు అక్రమార్కులు తరలిస్తున్నారు. 50 కిలోల బస్తా రూ.1,800కు కొనుగోలు చేసి పక్కదారి పట్టిస్తున్నారు. ఈ సరుకు విలువ దాదాపు రూ.కోటి ఉంటుంది. టీచర్స్ కాలనీ, గిడ్డంగి వీధి, కాలేజీ రోడ్డు, [illegible] ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు ఏళ్లుగా బియ్యం అక్రమ వ్యాపారం చేస్తున్నారు.

వైకాపా హయాంలో పునాదులు

పోలీసులను అక్రమార్కులు లెక్కచేయడం లేదు. వారి పైనే దౌర్జన్యాలకు దిగుతున్నారు. వైకాపా పాలనలో ఇందుకు పునాదులు పడ్డాయి. అప్పట్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగింది. అడ్డుకునేందుకు వెళ్లిన వారిపై దాడులకు తెగబడ్డారు. విధుల్లో ఉన్న మహిళా ఎస్సైపై దాడి చేయడం అప్పట్లో తీవ్ర దుమారం రేపింది. ఆ కేసులో నిందితులెవరన్నది పోలీసులు ఇంకా గుర్తించలేకపోయారు. పెన్నా నదిలో అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వెళ్లిన అప్పటి సెబ్ కానిస్టేబుల్ పైనా ఇసుకాసురులు దాడికి యత్నించారు. ప్రొద్దుటూరులోని నంగనూరుపల్లె అటవీ ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వెళ్లిన అటవీ శాఖ అధికారుల జీపును ఇసుక ట్రాక్టర్‌తో ఢీకొట్టారు. తాజాగా మూడు రోజుల క్రితం పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం వాహనాన్ని అక్రమార్కుడు తమదంటూ దౌర్జన్యంగా వాహనాన్ని తీసుకెళ్లిపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు కఠినంగా వ్యవహరించి అక్రమ ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే మరిన్ని విశృంఖల పోకడలు చూడాల్సి వస్తుంది.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత.. చిత్రంలో కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి, మాధవి, పలువురు పారిశ్రామికవేత్తలు

కడప.. కానుంది కొలువుల గడప

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని.. అందులో భాగంగానే పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత అన్నారు. పరిశ్రమలు.. ఉపాధి కల్పన కార్యక్రమం కడప కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, మాధవి, కృష్ణచైతన్యరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 1,179 ఎకరాల్లో రూ. 4,322 కోట్ల పెట్టుబడులతో ఏడు యూనిట్లు ఏర్పాటు చేసి ఐదు వేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీధర్, ఏపీఐఐసీ జడ్‌ఎం శ్రీనివాసమూర్తి, పరిశ్రమల శాఖ జీఎం చాంద్‌బాషా, జిల్లా పర్యాటక శాఖాధికారి సురేష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలను సత్కరించారు.

పశు సంవర్ధక శాఖలో ఉద్యోగోన్నతులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖలో అధికారులకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో ఖాళీగా ఉన్న డీడీ స్థానాలను భర్తీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కృష్ణా జిల్లాలో ఏడీగా పనిచేస్తున్న శామ్యూల్ ఆనంద్ దివాకర్‌ను పులివెందుల డీడీగా నియమించారు. వెలిగోడులో ఏడీగా పనిచేసే వెంకటేశ్వర్లును కడప డివిజన్ డీడీగా నియమించారు. ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలో పనిచేసే సీహెచ్ రాజతిమ్మారెడ్డిని కడప డీఎల్‌డీఏ ఈవోగా నియమించారు.

నాలుగడుగుల రాకెట్లు

ఏపీ స్టేట్ మినీ బ్యాడ్మింటన్(అండర్-11) ఛాంపియన్‌షిప్ పోటీలు కడపలో మంగళవారంతో ముగిశాయి. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 11 వరకు ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400 మందికి పైగా బాలబాలికలు హాజరై సత్తా చాటారు. పలువురు తమ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

- న్యూస్‌టుడే, కడప క్రీడలు

ఈ కార్యాలయానికి కావాలి చికిత్స

నాలుగు జిల్లాల వైద్య ఉద్యోగులకు సేవలందించాల్సిన ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఇది. రెండు అంతస్తుల్లో పైకప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఏ నిమిషమైనా కూలేలా ఉంది. దీంతో ఇక్కడ విధులు నిర్వహించే ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. మొదటి అంతస్తులోనూ [illegible] ఇదే పరిస్థితి. జోన్‌-4లోని నాలుగు జిల్లాల వైద్య ఉద్యోగులు బదిలీల కౌన్సెలింగ్, ఇతర పాలనాపరమైన పనులకు ఇక్కడికి వస్తుంటారు. నూతన నియామకాలకు ఇంటర్వ్యూలు కూడా ఇక్కడే నిర్వహిస్తారు. కీలకమైన కార్యాలయం ప్రమాదకరంగా మారినా.. ఖాళీ చేయడం లేదు.. సరికదా మరమ్మతులూ మరిచారు.

- న్యూస్‌టుడే, కడప వైద్యం, ఈనాడు కడప

గమ్యం చేరని ప్రయాణం

ఇటీవల కురిసిన వర్షాలకు పోరుమామిళ్ల - కమ్మవారిపల్లి మార్గంలో రహదారి గుంతలమయంగా మారింది. నీరు నిలిచి గోతులు కూడా కనిపించడం లేదు. దీంతో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. బి. కోడూరు మండలానికి ఇనుప చువ్వలతో వెళ్తున్న ఓ ఆటో నీటి గుంతలో పడి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. అక్కడే ఉన్న కొందరు డ్రైవర్‌ను వెంటనే బయటికి తీశారు. రహదారికి మరమ్మతులు చేయకుంటే ఈ మార్గంలో రాకపోకలు సాగించే పరిస్థితి ఉండదని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పోరుమామిళ్ల**

విద్యతోనే సమాజంలో గుర్తింపు

అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ శ్రీధర్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ముస్లిం మైనార్టీలు

జిల్లా సచివాలయం, కడప విద్య, న్యూస్‌టుడే: విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. మొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని కడప కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. తొలుత కలెక్టర్ శ్రీధర్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్లు దావూద్, జాకీర్‌హుసేన్, పాదర్ శామ్యూల్‌బాబు, మైనార్టీ సంక్షేమాధికారి హిదాయతుల్లా తదితరులు ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అందరూ విద్యావంతులైతే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, పేదరికం దూరమవుతుందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో పేరొందిన మైనార్టీలను సత్కరించి జ్ఞాపికలు అందించారు.

జల సిరులకు జై కొట్టారు

రాయచోటి, సుండుపల్లి, మదనపల్లె గ్రామీణం- న్యూస్‌టుడే: పరుగెత్తే నీటికి నడకలు నేర్పి భూగర్భ జలాల వృద్ధికి తోడ్పడేలా సంరక్షణ పనులు చేపట్టినందుకు జిల్లాను అవార్డులు వరించాయి. మదనపల్లె మండలం దుబ్బిగానిపల్లె మైక్రో వాటర్‌షెడ్‌కు జాతీయ స్థాయిలో అందిస్తున్న జన్ భాగిదారి అవార్డుకుగాను మొదటి స్థానంలో నిలవగా.. సుండుపల్లి వాటర్‌షెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. వాటర్‌షెడ్ మహోత్సవంలో భాగంగా విజయవాడలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) పీడీ వెంకటరత్నం కేంద్ర మంత్రి శివాజీరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వాటర్‌షెడ్‌లో భాగంగా సుండుపల్లిలో నిర్మించిన నీటి కుంట

కేంద్ర మంత్రి చౌహాన్ నుంచి అవార్డు అందుకుంటున్న డ్వామా పీడీ వెంకటరత్నం

మానవుడు X భైరవుడు

బద్వేల్‌లో శునకాలు స్వైర విహారం చేస్తున్నాయనేందుకు ఈ చిత్రం ఓ నిదర్శనం. పట్టణ జనాభా 1,00,000 ఉండగా.. ఇక్కడ కుక్కల సంఖ్య 1,000కి పైగా ఉంది. గత ఏడాది కాలంలో కుక్కలు 1,345 మందిపై దాడి చేసి గాయపర్చాయి. అయినా కట్టడికి అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసువడం లేదు. ప్రజల భద్రత, ఆరోగ్యం దృష్ట్యా ఇటీవల సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసమ్మర్ద బహిరంగ ప్రదేశాల్లో వీధి శునకాలు సంచరించకుండా చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనైనా అధికారులు కదిలి కట్టడికి చర్యలు చేపడతారేమో వేచి చూడాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, బద్వేలు, గోపవరం**

మాజీ సైనికులకు కేంద్రం కానుక

పిల్లల వివాహాలకు ఆర్థిక అండ ● జిల్లాలో 4.239 మందికి లబ్ధి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించేది సైనికులు. అటువంటి వారికి పదవీ విరమణ తర్వాత అండగా నిలిచేందుకు కేంద్రం నిర్ణయించింది. గతంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత పెంచింది. మాజీ సైనికులకు చెందిన పిల్లల వివాహాలకూ ఆర్థిక సాయం అందించనుంది.

● జిల్లాలో ఆర్మీ(2,092), నేవీ(77), ఎయిర్ ఫోర్స్(280)లో పనిచేసిన మాజీ సైనికులున్నారు. వితంతువులు ఆర్మీ(920), నేవీ(15), ఎయిర్ ఫోర్స్(39) కూడా ఉన్నారు. గతంలో మాజీ సైనికుల పిల్లల(యువతులు) వివాహాలకు ఇంట్లో ఇద్దరుంటే ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున ఆర్థిక సాయం ఇచ్చేవారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ. లక్షకు పెంచారు. ఏడాదికి ఇద్దరు పిల్లలకు గతంలో ఉపకార వేతనాల కింద రూ. 12 వేలు ఇచ్చేవారు.. ప్రస్తుతం మరో రూ. 12 వేలు పెంచుతూ రూ. 24 వేలు అందించనున్నారు. మధ్యలో వచ్చేసిన వారికి నెలకు రూ. 4 వేలు చొప్పున పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ. 8 వేలకు పెంచారు. జిల్లాలో ఉన్న 4,239 మంది ఈ పథకాలకు అర్హులు కానున్నారు.

జిల్లా ఉపాధ్యాయులకు పురస్కారాలు

కడప విద్య, న్యూస్‌టుడే: మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రభుత్వం పలువురికి పురస్కారాలు అందించింది. విజయవాడలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వీటిని అందించింది. జిల్లాకు సంబంధించి మౌలానా ఆజాద్ నేషనల్ అవార్డు విభాగంలో షేక్ సయాద్‌బాషా అందుకున్నారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అన్వర్ హుస్సేన్, మహమ్మద్ మునీమ్ పొందారు. ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ విభాగంలో కరీమున్నీసా(కడప గౌస్‌నగర్ ఆదర్శ ఉర్దూ ప్రాథమిక పాఠశాల), హఫీజ్ కె. రఫీఖ్ అహ్మద్(శంకరాపురం ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాల), మహబూబ్‌ఖాన్(చింతకొమ్మదిన్నె మండలం ఇందిరానగర్ ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాల), షేక్ గౌసున్నీసా బేగం(కమలాపురం మండలం పెద్దచెప్పలి ఎంపీపీ ఉర్దూ పాఠశాల), ఫరీదాభాను(వేంపల్లి ఎంపీపీ ఉర్దూ పాఠశాల మెయిన్), రహీమ్‌బకాష్(చింతకొమ్మదిన్నె మండలం అంగడివీధి జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల) పొందారు. ఉత్తమ ఉర్దూ అధ్యాపకుడి అవార్డును యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సర్దార్‌ఖాజామొయినుద్దీన్ పొందారు.

నిబంధనలు గాలికొదిలేశారు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు పెట్రోల్ బంకుల్లో ప్రభుత్వ నియమాలు అమలు కావడం లేదు. ప్రతి బంకులో తాగునీరు, మరుగుదొడ్లు, వాహనాలకు గాలి సౌకర్యం ఉండాలి. ప్రథమ చికిత్స కిట్లు, ధరల పట్టిక, ఇంధన నాణ్యత, కొలతల పరిశీలన చేసుకునే వెసులుబాటు కల్పించాలి. ఇవన్నీ కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. తహసీల్దార్ నుంచి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల వరకు తనిఖీ చేసే అధికారం ఉన్నా పట్టించుకోవడం లేదు. ఆయా కంపెనీలకు సంబంధించి సేల్స్ ఆఫీసర్ ఫోన్ నంబరు బంకుల వద్ద ప్రదర్శించాలి. వారు కూడా తరచూ పరిశీలించాలి. ఇవేమీ ఎక్కడా అమలు కాకపోవడం గమనార్హం.

జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో అమలవ్వని నియమాలు

జమ్మలమడుగులోని ఓ పెట్రోల్ బంకులో పనిచేయని గాలి యంత్రం

● **ఏవీ కనీస సదుపాయాలు!:** ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, నయారా(ఎస్సార్), జియో మొత్తం కలుపుకొని కడప జిల్లాలో 163, అన్నమయ్యలో 120 పెట్రోల్ బంకులు ఉన్నాయి. చాలా వాటిల్లో వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పించడం లేదు. గాలి యంత్రాలు చెడిపోతే సంబంధిత బంకు నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. చల్లని తాగునీరు ఏర్పాటు చేయాలి, వాటర్ ఫిల్టర్లు, ఆర్వో ప్లాంట్లు అందుబాటులో ఉండాలి. ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలి. ఇవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి. మరుగుదొడ్లు ఉన్నా.. తాళాలు వేసి కనిపిస్తుంటాయి. దూరప్రాంతాల నుంచి ప్రయాణించే మహిళలు వినియోగించుకునే వీలు లేక వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల అధ్వానంగా ఉండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. జమ్మలమడుగు చుట్టుపక్కల ప్రాంతాల్లో పది బంకులున్నాయి. వీటిలో కొన్ని చోట్ల కనీస సౌకర్యాలు లేవు. పట్టణంలోని ఓ పెట్రోల్ బంకులో గాలి యంత్రం పనిచేయక చాలా రోజులవుతున్నా పట్టించుకోవడం లేదు.

● **వినియోగదారులు ఫిర్యాదు చేయొచ్చు:** ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. అవి లేకపోతే సంబంధిత సంస్థల టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి వినియోగదారులు ఫిర్యాదు చేయొచ్చు. మాకు ఫిర్యాదు చేసినా పరిశీలించి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

- రఘురామ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, కడప

అన్నదాత.. వేరే దారి లేక!



రాజుపాళెం: వెల్లాల వద్ద రహదారిపై ఆరబోసిన మొక్కజొన్నలు

ప్రయాణానికి ఉద్దేశించిన రహదారులు కల్లాలుగా మారుతున్నాయి. ధాన్యం ఆరబోతకు వేరే దారి లేక అన్నదాత వరి నూర్పిడి సమయాల్లో పరిసర ప్రాంత రోడ్లనే ఆరబోత కల్లాలుగా వినియోగిస్తున్నారు. ఈ తీరు ఇప్పుడు ప్రమాదకరంగా పరిణమించింది. ఈ పరిస్థితి చాలాచోట్ల కనిపిస్తోంది. పగలు ఆరబోసి రాత్రిళ్లు కుప్పలుగా పోసి పట్టలు కప్పి ఉంచుతున్నారు. వాహన చోదకులు ఏమాత్రం జాగ్రత్తగా లేకున్నా వీటిని ఢీకొని ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.. రోడ్లను కల్లాలుగా మార్చకుండా ధాన్యం ఆరబోతకు స్థలాలు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- న్యూస్‌టుడే, కడప గ్రామీణ, రాజుపాళెం

నిత్యం రద్దీగా ఉండే వేముల - పులివెందుల రోడ్డుపై ప్రమాదకరంగా ధాన్యం

(c) eenadu

విజయవాడకు నకిలీ మద్యం నిందితులు

నిందితులను కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేసుకు సంబంధించిన పది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి మదనపల్లె సబ్ జైలులో ఉంచారు. వీరిలో నలుగురిని విజయవాడ కోర్టులో హాజరుపరిచేందుకు పీటీ వారెంట్‌పై ఎక్సైజ్ పోలీసులు మంగళవారం తీసుకెళ్లారు. గత నెల 3న ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు దాడులు నిర్వహించారు. నకిలీ మద్యంతో పాటు పరికరాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటి వరకు 25 మందిపై కేసు నమోదు చేయగా 21 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఏ1 అయిన అద్దేపల్లి జనార్దన్‌రావు ప్రధాన అనుచరుడు నకిలీ మద్యం తయారీలో కీలక వ్యక్తిగా వ్యవహరించినట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. దీంతో ఇబ్రహీంపట్నంలోను దాడులు నిర్వహించిన జనార్దన్‌రావుతో పాటు మరికొందరిపై 171/25 కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో ఇబ్రహీంపట్నంతో పాటు ములకలచెరువు కేసులోనూ నిందితులుగా ఉండి మదనపల్లె సబ్‌జైలులో ఉన్న కట్టా రాజు(ఏ2), ఇబ్రహీంపట్నంకు చెందిన సయ్యద్‌హాజీ(ఏ9), ఒడిశా రాష్ట్రానికి చెందిన మిథున్ దాస్(ఏ10), అంతాదాస్(ఏ11)లను విజయవాడకు ఎక్సైజ్ పోలీసులు తీసుకెళ్లారు.

లక్ష్య సాధనకు బ్యాంకుల ప్రత్యేక దృష్టి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: వ్యవసాయం, వ్యాపారం, సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి బ్యాంకు సిబ్బంది కృషి చేయాలని లీడ్ బ్యాంకు మేనేజరు ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక మంగళవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటి వరకు 20 వేల దరఖాస్తులను అందాయని, ఇందులో 800 పరిష్కరించామన్నారు. మిగిలిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మూడు నెలలకోసారి ఈ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ మధ్యలో సాధించిన ప్రగతిని పరిగణలోకి తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న మూడు నెలల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయడానికి బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. మెప్మా సీఎంఎం మధుసూదనరెడ్డి మాట్లాడుతూ పీఎం స్వనిధి దరఖాస్తులు బ్యాంకుల్లో చాలా కాలం పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం విజయవిహారి, పలు బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లీడ్‌బ్యాంకు మేనేజరు ఆంజనేయులు

కూరవ్వని పంట.. గొర్రెలకు మేతగా

గొర్రెలకు ఆహారమవుతున్న ఈ క్యాబేజీ తోట రామసముద్రం మండలం కాప్పల్లెలోనిది. ఇటీవల కురిసిన వర్షాలతో తోటల్లో తేమ శాతం ఎక్కువైంది. మొక్కల్లో ఎదుగుదల లోపించడంతో పాటు తెగుళ్లు ఆశించాయి. గడ్డ పెరుగుదల లోపించింది. నాణ్యత పడిపోయింది. దీంతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన రైతులు దిగుబడి తోటల్లోనే వదిలేయాల్సిన దురిస్థితి తలెత్తింది. గిట్టుబాటు ధరలున్నా దిగుబడి లేకపోవడంతో జీవాలకు మేతగా తోటలను కొందరు రైతులు వదిలేస్తున్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఇదే పరిస్థితి కనిపిస్తోంది. - న్యూస్‌టుడే, రామసముద్రం

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం వాయిదా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు ఈ నెల 12న నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక సమావేశం వాయిదా పడింది. సీఎం చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 14వ తేదీ సమావేశం నిర్వహించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ అబ్దుల్ షుకూర్ మంగళవారం సబ్ కలెక్టర్ నుంచి ఆదేశాలు అందాయి. ఇదే విషయాన్ని ఎంపీటీసీ సభ్యులకు ఎంపీడీఓ సమాచారాన్ని పంపారు. బి. కొత్తకోట మండల పరిషత్తులో 11 మంది వైకాపా ఎంపీటీసీ సభ్యులు ఉండగా అందులో పది మంది ఎంపీపీపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని సబ్ కలెక్టర్‌కు లేఖను అందించిన నేపథ్యంలో అవిశ్వాస తీర్మానానికి ఇటీవల అనుమతి లభించిన విషయం తెలిసిందే.

బహిరంగ వేలం

నవంబర్ నెల తేది : 12-11-2025, 19-11-2025 & 26-11-2025

Vehicle No.	Description	Year
KA51AF3901	TATA HEXA-P	2018
AP03TE7435	AL DOST	2017
AP39UD3374	EICHER 11.10 FBT	2012
KA07N7412	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TC7258	TATA ACE	2014
AP04TX6151	MAHINDRA BOLERO PICK UP	2017
KA07A5059	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2014
AP27UA1182	TATA ACE XL	2017
AP09CV4959	SWIFT DZIRE ZDI DIESEL 5 SEATER	2014
AP03TC2198	TATA LPT 909 FBT	2012
AP03TE8595	AL DOST	2017
AP03TE0068	TAFE 241	2015
AP03X9519	AL TUSKER SUPER 2214 FBT	2010
AP03CW5629	TAFE 241	2018
AP03TE9679	TATA LPT 3718 CUMMINS FBT	2017
AP03BK6549	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
AP03TE9153	TATA ACE	2017
AP07TC6273	TAFE 241	2016
AP26TT5610	TATA LPT 1109 FBT	2010
AP40CZ8373	SONALIKA DI 740	2024
AP31BS3339	INNOVA EURO 4 2.5 V DIESEL 8 SEATER	2011
AP39UY8129	TATA SUMO GOLD-P	2017
AP07CB3334	XUV 500 W8 FWD DIESEL 7 SEATER	2014
AP03BL3469	TAFE 1035 DI	2014
AP39TE7274	MAHINDRA BOLERO CITY PIK-UP	2019
AP04AC6789	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2010
AP39UX2408	TATA INTRA V70 BS6	2024
AP03BT6179	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2013
AP39UB5698	TATA INTRA V30 BS6	2021
AP16CC3238	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2011
AP40DK4325	ETIOS VX D DIESEL 5 SEATER	2011
AP16BR4569	INNOVA EURO 3 2.5 V DIESEL 8 SEATER	2010
AP27TX4729	EICHER PRO 1095 FBT	2015
AP39X7056	EICHER PRO 1110 FBT	2019
AP09CP8056	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2013
AP03TD6366	SWARAJ 744	2016
AP39UP3929	AL 3116 IL FBT	2014
AP27TT2579	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP03TH1673	MAHINDRA BOLERO PICK UP	2018
AP26TV2283	MARUTI DZIRE TOUR DIESEL-P	2015
AP39KA8385	SWARAJ 843 XM	2021
AP03BX1156	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP16TY7657	AL 3116 H FBT	2011
AP03TE7446	TAFE 241	2015
AP39VE7174	TATA SUMO GOLD-P	2015
AP39VB7629	TATA LPT 3118 CUMMINS FBT	2016
AP39UF2681	FORCE TEMPO TRAVELLER-P	2012
AP03TD7893	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2016
AP02AF8282	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2009
AP16TE2557	TATA LPT 3118 CUMMINS FBT	2015
AP16TS2164	AL DOST PLUS	2018
AP39TN3706	MAHINDRA 275 DI TU	2020
AP39JV6937	SWARAJ 735	2016
AP39UC9546	MAHINDRA 275 DI XP PLUS	2021
AP28DU0144	INNOVA EURO 4 2.5 V DIESEL 7 SEATER	2013
AP39T-3822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క ఋణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసుటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్థాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517320

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

ఎంసెట్, నీట్‌లో తర్ఫీదుకు అవకాశం

● ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలు

పీలేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాపరంగా వినూత్న మార్పులు తీసుకొస్తున్న క్రమంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ప్రభుత్వం ఎంసెట్, నీట్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేస్తోంది. జిల్లాలో 30 మండలాల్లో 25 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. మొదటి ఏడాదిలో చేరిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు పంపిణీ చేసేందుకు నాలుగు రోజుల కిందట కళాశాలలకు పుస్తకాలు పంపారు. ఈ పుస్తకాల్లో ఎంపీసీలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బైపీసీలో బోటనీ, జువాలజీ, బయాలజీ సబ్జెక్టులకు సంబంధించిన ఎంఎసెట్, నీట్ సంబంధించిన ప్రశ్నలను ముద్రించారు. ప్రవేశ పరీక్షలకు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టును ఏ విధంగా బోధించాలన్న విషయాలను ఇప్పటికే అధ్యాపకులకు రాయచోటిలో విడతల వారీగా శిక్షణ కూడా ఇచ్చారు. బోధనకు ప్రత్యేకంగా కళాశాల సమయంలో ఒక పిరియడ్‌ను కేటాయించారు. గతంలో ఇంటర్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేటు శిక్షణ సంస్థలకు వెళ్లి సొంత నిధులతో శిక్షణ పొందేవారు. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు శిక్షణ పొందిన అధ్యాపకులు కూడా అందుబాటులో ఉన్నందున విద్యార్థులు ఎంసెట్, నీట్‌లో తర్ఫీదు పొందేందుకు అవకాశం వచ్చింది. విద్యాశాఖ మంత్రి లోకేశ్ చొరవతో వినూత్నంగా ప్రవేశ పరీక్షలకు పుస్తకాలు సరఫరా చేయడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పీలేరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తొలిసారి సైన్సు విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసేందుకు ప్రభుత్వం పుస్తకాలు సరఫరా చేయడం వల్ల అదనంగా శిక్షణకు వెళ్లి వేల రూపాయాలు ఖర్చు చేసే ఇబ్బంది విద్యార్థులకు తప్పిందన్నారు. కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు కూడా ప్రవేశ పరీక్షలకు సంబంధించిన శిక్షణ పూర్తి చేసినందున తొలిసారి ఎంఎస్‌ట్, నీట్‌లో మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి

15 నుంచి గురువులకు క్రీడా పోటీలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఈ నెల 15 నుంచి ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, ఎంఈఓ రాజగోపాల్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వ్యాయామ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు జరుగుతాయన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో 22, 23న, జిల్లా స్థాయిలో 28, 29వ తేదీల్లో పోటీలు జరుగుతాయన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబరు 13 నుంచి 15 వరకు జరుగుతాయన్నారు. ఈ క్రీడా పోటీల్లో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు హాజరు కావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేశ్‌బాబు, మండల, డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్, భద్రయ్య, తాజ్‌బాషా, మహేంద్ర, జోహర్, గౌస్, అన్వర్‌బాషా, లత, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, ఎంఈఓ రాజగోపాల్ తదితరులు

అభ్యంతరాల పరిష్కారానికి గ్రామసభలు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : స్వామిత్వ సర్వేలో అభ్యంతరాల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేశ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రాచవేటివారిపల్లె పంచాయతీలో సర్పంచి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన స్వామిత్వ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

చింతపర్తిలో ఐదు ఇళ్లలో చోరీ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : మండలంలోని చింతపర్తిలో సోమవారం తెల్లవారుజామున ఐదు ఇళ్లల్లో గుర్తు తెలియని దుండగులు వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇళ్లల్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి ఇంటి తాళాలు పగులగొట్టి చొరబడి దుండగులు చోరీకి పాల్పడ్డారు. చింతపర్తి బీసీ కాలనీకి చెందిన టైలర్ మురాషా ఇంట్లో రూ.20 వేలు నగదుతో పాటు 20 గ్రాముల నల్లపూసల హారం, 200 గ్రాముల వెండి పట్టీలు చోరీ చేశారు. అలాగే ఇదే ప్రాంతానికి చెందిన ప్రసాద్ ఇంట్లో 15 గ్రాముల బంగారం, రూ.15 వేలు నగదు, చింతపర్తి ఆర్ఎస్ఎస్ రోడ్డుకు చెందిన సచివాలయ ఉద్యోగి దుర్గా ఇంట్లో రూ. 25 వేలు నగదు, 12 గ్రాముల బంగారు వస్తువులు, అలాగే మరో ఇద్దరి ఇళ్లల్లో సైతం తలుపులు పగులగొట్టి విలువైన దుస్తులు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలిపై అత్యాచారం.. కేసు నమోదు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలంలో ఓ వృద్ధురాలిపై అత్యాచారం చేసిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల తొమ్మిదో తేదీ అర్ధరాత్రి సమయంలో ఈశ్వర్ తన ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారం చేసినట్లు బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు కేసు చేసి విచారణ చేపట్టామన్నారు. వృద్ధురాలు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మదనపల్లెలోని సైదాపేటకు చెందిన కార్పెంటర్ జాఫర్ హుస్సేన్ (37) మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంపై వస్తుండగా బైపాస్‌రోడ్డులో కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని మొదట మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం తిరుపతికి తీసుకెళ్లారు. రెండో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

★ మదనపల్లె మండలం జౌకుపల్లెకు చెందిన రామచంద్ర (47) సోమవారం రాత్రి రాయల్పాడు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కారు ఢీకొంది. గాయపడిన ఆయన్ను గౌనిపల్లె 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తీసుకెళ్లారు.

పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యం

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడంతోపాటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తహసీల్దారు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని కుక్కరాజుపల్లి సచివాలయం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రూ.770 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మదనపల్లె ఏపీఐఐసీ ఐపీవో శంకర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుతో తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి నాగార్జున, జిల్లా ఉపాధి కల్పనాధికారి దోనప్ప మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుతో స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి రామరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మదన్‌మోహన్, శేఖర్‌రెడ్డి, ఏపీఎం గంగాధర్, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

మదనపల్లె గ్రామీణ : ఈ నెల 16న మదనపల్లెలో జరగనున్న మాలమహానాడు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శనం కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణంలోని మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేసి ఆయన మాట్లాడారు.

భయపెట్టి కేసును తారుమారు చేస్తున్నారు

● సీఎంవో కార్యదర్శి, హోంమంత్రి, ఎస్పీలకు ఫిర్యాదు

ములకలచెరువు, న్యూస్‌టుడే : భయపెట్టి కేసును తారుమారు చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారని.. ఫిర్యాదు చేసేందుకు వెళ్తే తమను భయపెట్టారని, తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని రోడ్డు ప్రమాద బాధితుడు సుల్తాన్ కుటుంబీకులు మంగళవారం సీఎంవో కార్యదర్శులు పి.ఎస్.ప్రద్యుమ్న, ముద్దాడ రవిచంద్ర, కార్తికేయ మిశ్రా, హోంమంత్రి అనిత, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పత్రాలను మెయిల్, ఫ్యాక్స్ ద్వారా పంపారు. బాధితుడు సుల్తాన్ తండ్రి దస్తగిరి ఫిర్యాదు మేరకు.. తాను 15 ఏళ్లుగా వైకల్యంతో బాధపడుతున్నానని, ఎంతో కష్టపడి చదివించిన ఒక్కగాన ఒక్క కుమారుడు సుల్తాన్‌ను పీటీఎం ఎస్సై వాహనం ఢీకొందని దస్తగిరి పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన తన కుమారుడిని మానవత్వంతో అయిన ఆసుపత్రికి చేర్చాల్సింది పోయి ఎస్సై కారు నంబర్ ప్లేట్లను తొలగించి ఘటనా స్థలాన్ని తారుమారు చేశారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ఆదివారం ములకలచెరువు పోలీస్‌స్టేషన్‌కు తాను కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన సమయంలో పోలీసులు అవమానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. కారు పీటీఎం ఎస్సై హరిహరప్రసాద్ పేరుపై ఉందని, ఈ కారుకు ఎలాంటి ఇన్స్యూరెన్స్ లేదని తెలిపారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా ఎస్పీ ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధితుడి తండ్రి దస్తగిరి కోరారు. కేసును నీరుగార్చేందుకు పోలీసులు ప్రమాద ఘటన స్థలంలో వాహనాన్ని పక్కన పెట్టారు. దీనిపై కూడా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసేందుకు ములకలచెరువు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితుడి తండ్రి దస్తగిరి

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

WANTED

రాజంపేట శ్రీ సత్యా గార్డెన్‌లో టెలీకాలర్స్, ఆఫీసు ఇన్‌ఛార్జ్, అకౌంటెంట్‌లుగా పని చేయుటకు ఆసక్తిగల యువతీ యువకులు కావలెను. #9688888179.

JOBS

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp: 5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

డేటా విశ్లేషణ విధానాలపై అవగాహన అవసరం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఇంజినీరింగ్ విద్యార్థులకు డేటా విశ్లేషణపై అవగాహన అవసరమని బెంగళూరుకు చెందిన మైండ్ ఎక్స్ సొల్యూషన్స్ సీఈఓ ఎం.నాగభూషణం, సొనాటా లిమిటెడ్ డేటా సైంటిస్ట్ పి.లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, మిట్స్ అల్యూమిని వెల్ఫేర్ అసోసియేషన్ డేటా, సైన్స్ అండ్ డేటా ఎనాలిసిస్ అనే అంశంపై హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డేటా విశ్లేషణ, డేటా సైన్స్ ప్రాముఖ్యత, పరిశ్రమల్లో వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. మోషిన్ లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి సాంకేతికతల సమన్వయం ఎలా జరుగుతుందో విద్యార్థులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో వైజాగ్ ప్రాంతంలో గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయన్నారు. అందుకు డేటా సైంటిస్టుల అవసరం ఎంతైనా ఉందన్నారు. పైతాన్, జావా, బేసిక్స్ వంటి కోర్సులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిలేషన్స్ అధికారి డాక్టర్ జి.నాగశ్వేత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఆర్.కిరణ్‌కుమార్, జి.చరణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మైండ్ ఎక్స్ సొల్యూషన్స్ సీఈఓ నాగభూషణం

మహమ్మద్‌ఖాన్‌కు ఉర్దూ సేవా పురస్కారం

జిల్లా రెవెన్యూ అధికారి నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న మహమ్మద్‌ఖాన్

రామసముద్రం, న్యూస్‌టుడే : రామసముద్రం మండలం ఎన్.కమతంపల్లె పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఇటు విద్యా రంగానికి.. అటు సాహితీ ప్రపంచానికి సేవలు అందిస్తున్న ఉర్దూ కవి మహమ్మద్‌ఖాన్‌కు సేవా పురస్కారం వరించింది. రాయచోటిలో జరిగిన దేశ తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఆయన సేవలను అభినందించారు. అవార్డు స్వీకరణపై రామసముద్రం మండల విద్యాశాఖ, ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.

ఆర్.ఓ.సి.నెం. 1394/MGF/E1/2025 తేదీ: 11.11.2025

మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	కాల్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Est. మొత్తము
1	1st Call	సాధారణ నిధులు & SAC Funds (పనులు)	863164, 863135, 863118, 863099, 863049, 863046, 863042, 863033,	రూ.87.15 లక్షలు
02	2nd Call	సాధారణ నిధులు (పనులు)	863182, 863174, 863169	రూ.13.48 లక్షలు
03	3rd Call	సాధారణ నిధులు (పనులు)	863362, 863365, 863369	రూ.14.75 లక్షలు
04	1st Call	సాధారణ నిధులు (పనులు)	863026, 860321	రూ.9.97 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం. 1 to 03

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 11.11.2025: 11.00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేదీ : 26.11.2025: 11:00 AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేదీ : 26.11.2025: 11:15 AM

వరుస నెం. 04

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 11.11.2025: 11.00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేదీ : 14.11.2025: 11:00 AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేదీ : 14.11.2025: 11:15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు /నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కమిషనర్, మదనపల్లె పురపాలక సంఘము

ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మూడు సార్లు ఎంపీగా గెలిచిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మదనపల్లెకు చేసింది శూన్యమని తెదేపా నాయకులు ఆర్.జె.వెంకటేశ్, మోడెం సిద్ధప్ప, ఆర్.మధుబాబు, నవీన్‌చౌదరి, నాగూర్‌వలి, నాగయ్య అన్నారు. మదనపల్లె జిల్లా కాకుండా ఆయన అడ్డుకున్నారని ఆరోపించారు. ఆయన ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తారని వారు ప్రశ్నించారు. మంగళవారం మదనపల్లెలో వారు విలేకరులతో మాట్లాడారు. మదనపల్లె వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేస్తున్నారని నేడు వైకాపా ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి ఎంపీ రావడం సిగ్గు చేటన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు నుంచి రోడ్లు వేశారా..? లేక ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన మదనపల్లె జిల్లా ఏర్పాటుపై ఏనాడైనా మాట్లాడారా..? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్‌చౌదరి, మహేశ్, మహాలక్ష్మి, రాధ, కృష్ణ, వెంకటరమణారెడ్డి, నాగవేణి, జాన్‌బాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చరవాణి అతి వినియోగంతో అనర్థం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలని గుంటూరుకు చెందిన వెల్‌నెస్ ట్రైనర్ పి.విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ సంసిద్ధత, చరవాణి వ్యసనాన్ని అరికట్టడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం యువత చరవాణిపై అధికంగా ఆధారపడటం వల్ల చదువుపై, వ్యక్తిగత సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికతను పూర్తిగా నిరాకరించకుండా దాన్ని సమతుల్యంగా వినియోగించడం నేర్చుకోవాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, డిజిటల్ పరికరాల వినియోగం తగ్గించడం అలవాటు చేసుకోవడం, వృత్తి అభివృద్ధి దిశగా అత్యుత్తమ ఆలోచన పద్ధతులను అవలంబించడమే బంగారు భవిష్యత్తుకు, విజయానికి కారణమవుతుందన్నారు. ఎక్కువగా చరవాణిపై ఆధారపడటం వల్ల మానవ సామర్థ్యాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, విభాగాధిపతి డాక్టర్ టి.అమర్‌నాథ్‌రెడ్డి, అధ్యాపకులు ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ నాగార్జునలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఆదిత్య ఇంజినీంగ్ కళాశాల అధ్యాపకులు

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

రణభేరి సభ గోడపత్రాల ఆవిష్కరణ

గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నాయకులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: హలోమాల చలో హైదరాబాద్ మాలల రణభేరి సభను విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు జేష్టది భాస్కర్, ఉమెన్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు మేకల వెంకటన్నలు కోరారు. ఈ మేరకు ఎన్జీవో హోంలో మంగళవారం గోడపత్రాల ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో నరూర్నగర్ స్టేడియంలో నవంబరు 23న నిర్వహించే ఈ సభకు అందరూ హాజరవ్వాలన్నారు.

ఇన్‌ఛార్జి మంత్రి సవితను కలిసిన భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితను నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి మంగళవారం కడప ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీలు, గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వివరించినట్లు చెప్పారు.

బాలికల సంక్షేమానికి కృషి

ఖాజీపేట, న్యూస్‌టుడే: బాలికలాభివృద్ధి, విద్య ప్రోత్సాహానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మైదుకూరు ప్రాజెక్టు సీడీపీవో శ్రీదేవి తెలిపారు. మంగళవారం మండలంలోని తుడుమలదిన్నె గ్రామంలో సీడీపీవో ఆధ్వర్యంలో నిర్వహించిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమానికి తహసీల్దార్ రమణమ్మ పాల్గొని మాట్లాడారు. బాలికలను రక్షించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

CHANGE OF NAME

I, YAPARALA CHARAN TEJ ROYAL, S/o YAPARALA LAKSHMI NARAYANA, Residing at D.No.15, Nandyala Road, Mydukur Town & Municipality-516172, Y.S.R. District, hereby inform that I am having Indian Passport bearing No.AE469837. In that passport my father name was mentioned as YAPARALA LAKSHMI NARAYAN. Where as my father's correct name as per Aadhar Card & Educational Certificates YAPARALA LAKSHMI NARAYANA.

ఇంటింటా పారిశ్రామికవేత్తలే ప్రభుత్వ ధ్యేయం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం: ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. సూక్ష్మ, స్థూల మధ్యంతర పారిశ్రామికాభివృద్ధి పార్కును (ఎంఎస్ఎంఈ) వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక పురపాలక కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ పార్కులు గ్రామాభివృద్ధికి నూతన దిశను కల్పిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మ, ఆర్డీవో సాయిశ్రీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, రాజుపాళెం, ప్రొద్దుటూరు ఎంపీడీవోలు రామనాథరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, డివిఎల్‌డివో రామాంజనేయులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

కార్యకర్తలే తెదేపా బలం: ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక భారత్ ఫంక్షన్ హాల్లో ప్రొద్దుటూరు, రాజుపాలెం మండల కమిటీలలో ఎంపికైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పార్టీ, కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులంతా రాష్ట్ర ప్రజలను దోచుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం ఆర్‌ఎఫ్ కింద సుమారు రూ.7 కోట్లు ప్రొద్దుటూరుకు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కార్పొరేషన్ల డైరెక్టర్లు నల్లబోతుల నాగరాజు, శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్‌నాయుడు, సర్పంచ్ శివచంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఒకటి వచ్చినా ఓర్చుకోవాల్సిందే!

మైదుకూరు : పోస్టాఫీసు వద్ద తాళం వేసిన మరుగుదొడ్డి (పాత చిత్రం)

మైదుకూరు, న్యూస్‌టుడే: మైదుకూరు పురపాలకలో 55,403 మంది నివసిస్తున్నారు. జనాభాకు అనుగుణంగా 25 మరుగు దొడ్లు పురుషులకు మరో 25 మహిళలకు ఉండాలి. అయితే పురపాలక ఏర్పాటై 12 ఏళ్లు అవుతున్నా ఒక్క మరుగుదొడ్డి కూడా లేదు. స్థానికులతో పాటు వివిధ పనులపై పట్టణానికి వచ్చే గ్రామీణులు మరుగుదొడ్ల సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ఆర్టీసీ బస్టాండుకు పరుగులు తీసే పరిస్థితి కనిపిస్తోంది. ఎనిమిదేళ్ల కిందట కడప రోడ్డులోని పోస్టాఫీసు వద్ద ఎర్రచెరువు అలుగు వంకపై సులభ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేశారు. కొన్నాళ్లకే మూతపడి పోగా ఇటీవల దాన్ని ధ్వంసం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిరంగ మల, మూత్ర విసర్జన సామాజిక నేరంగా పరిగణించడంతో చెల్లించు, ఉపయోగించు ప్రాతిపదికన పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి 2015 జనవరి నెలలో నిర్ణయం తీసుకున్నారు. బద్వేలు రోడ్డులో అనకుంట, సిండికేట్ సొసైటీ, ప్రొద్దుటూరురోడ్డులో పశువైద్యశాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి సంస్థలకు స్థలం కేటాయిస్తూ 2015జనవరి 31న నిర్వహించిన పురపాలక కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసింది. అధికారులు దృష్టి సారించక పోవడంతో నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ఏళ్లు గడుస్తున్నా వాటిని నిర్మించడానికి సంస్థలు ముందుకు రావడం లేదు. దీంతో ప్రజలు ఎక్కడ చాటు కనిపిస్తే అక్కడ మల, మూత్ర విసర్జన చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. పరిసరాల అపరిశుభ్రతకు కారణమవుతోంది. ఈ విషయమై కమిషనర్ వై.రంగస్వామిని వివరణ కోరగా పరిశీలన చేసి మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థినులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

ధర్మతేజను అభినందిస్తున్న హెచ్ఎం నరసింహశాస్త్రి, పీడీ ప్రశాంతి

చాపాడు, న్యూస్‌టుడే: నరహరిపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి డి.ధర్మతేజ రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో ప్రతిభ చూపి కాంస్య పతకం గెలిచినట్లు హెచ్ఎం నరసింహశాస్త్రి మంగళవారం తెలిపారు. ఈ నెల 9న అనంతపురం జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో కురష్ మార్షల్ ఆర్ట్స్ 40కిలోల విభాగంలో ఈ పతకం సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ప్రొద్దుటూరు: ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14, 17 బాలికల క్రీడా పోటీలకు వైవీఎస్ పురపాలక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్, ఎస్ఏపీఈ లక్ష్మీదేవి మంగళవారం తెలిపారు. ఇటీవల కడప, రాయచోటీ, రైల్వే కోడూరు, బద్వేలులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఖో ఖోలో పి.చిన్ని, పి.లావణ్య, బి.రెహానాబి, జి.ప్రసన్న, ఎన్.రాధ, కబడ్డీలో కె.కీర్తన, సి.ప్రణిత, ఎన్వీ.అక్షయ, ఎం.అశ్విత, నవదీప్తి, కె.సాయికీర్తన, బ్యాడ్మింటన్(షటిల్)లో జి.కె.సంకీర్తన ఎంపిక అయ్యారన్నారు.

'వారిని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు'

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను విమర్శించే నైతిక హక్కు వైకాపా నాయకుడు సతీష్‌రెడ్డికి లేదని జమ్మలమడుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రిపబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెదేపా నుంచి వైకాపాలో చేరిన ఆయన సీఎంను ఎలా విమర్శిస్తారని ప్రశ్నించారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఆదినారాయణరెడ్డి, బీటెక్ రవిపై కేసు పెట్టారని, ఎవరు ఆరోపించారో వారికే అది చుట్టుకుంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఒక్క ఓటు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లికార్జున పాల్గొన్నారు.

సీఎం దృష్టికి బ్ర.మఠం భూ ప్రక్షాళన


సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, న్యూస్‌టుడే: బ్రహ్మంగారి మఠంలో చేపట్టిన భూ ప్రక్షాళన అంశాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం అమరావతిలోని కార్యాలయంలో సీఎంని ఆయన కలిసి పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఆక్రమణదారుల నుంచి భూములను వెనక్కు తీసుకుని పేదలకు పంపిణీ చేసేందుకు అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటుకు అనుమతితో పాటు పట్టాల పంపిణీకి రావాలని సీఎంను ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మైదుకూరు పర్యటనతో పురపాలకకు ఇచ్చిన హామీల అమలుకు నిధులు మంజూరు చేయాలని, కేసీ కాలువ ఆయకట్టు కింద ఇరుకారు పంటల సాగునీరు అందించేలా నంద్యాల జిల్లాలోని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఉద్యోగుల అవినీతిపై దర్యాప్తునకు ఫిర్యాదు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సురేంద్ర బాబుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పథకంలో జరిగిన అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈఈ సురేంద్రబాబుకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కుళాయి కనెక్షన్ బిగించామంటూ అధికారులు దొంగ లెక్కలు చూపించుకొని బిల్లులు దోచుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాంప్రసాద్, నాగేంద్ర, సంతోష్, పవన్ పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలకు డిమాండ్

మైదుకూరు: చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మృతికి కారకులపై చర్యలు తసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ డిమాండు చేశారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థినులతో కలిసి నిరసన తెలిపారు. చదువులు, మార్కుల పేరుతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచడంతోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.



మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంఈవో శోభారాణి, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కొత్తకొట్టాల ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఈవో శోభారాణి, ఎంపీజే నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9, 10వ తరగతి విద్యార్థులకు కలాం ఆజాద్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్‌సలీం, అయూబ్‌ఖాన్‌లు మాట్లాడుతూ... ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలని విన్నపం

మాట్లాడుతున్న మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర బాబు, పక్కన కార్మికులు

బద్వేలు, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈ నెల 15, 16వ తేదీలలో నిర్వహించే మున్సిపల్ ఫెడరేషన్ మహా సభలకు విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రబాబు కార్మికులను కోరారు. బద్వేలు పాత పురపాలక కార్యాలయం వద్ద మంగళవారం కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పనిచేసే కార్మికుల హక్కుల సాధనకోసం కృషిచేస్తూ సత్ఫలితాను సాధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

అడుగుకో గుంత.. వాహనదారులకు చింత!

కొండాపురం పరిధిలోని తిమ్మాపురం నుంచి పొట్టిపాడు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా ఉంది. ఆ రహదారిలో అడుగుకో గుంత ఉండటంతో ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌ఆర్ ఏఈ సంజీవ్‌కుమార్‌ని వివరణ కోరగా గుంతలు లేకుండా మరమ్మతుల చేయిస్తాం అన్నారు. **-న్యూస్‌టుడే, కొండాపురం**

వైకాపా ర్యాలీ జయప్రదానికి పిలుపు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలకు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని వైకాపా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక వైకాపా కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. నాయకులంతా హాజరుకావాలన్నారు.

In the Court of the Senior Civil Judge Court, Proddatur

IP No. 6/2025

M.Nagendra, S/o M.Subbarayudu, D/No. 24/333-126C, BC Colony, Jammalamadugu, Kadapa District. **- Petitioner**

V/s

1) Shaik Mahaboob Basha, S/o Akbar, D.No. 1/546, Yetta puvari Colony, Jammalamadugu Mandal. 2) K.Nageswara Rao, S/o Venkateswarlu, D.No. 9/126, Near Danalakshmi Theatre, Jammalamadugu Mandal. 3) G.Ramanjaneyulu, S/o G.Sanjeeva Rayudu, D.No. 24/920, BC Colony, Jammalamadugu Mandal. 4) Gani Ramakrishna, S/o G.Ramudu, D.No. 3/49, S.P.G. Church Quarter, Jammalamadugu Mandal. 5) G.Chinna Devadasu, S/o Chinna Mohan, residing at Tirupaladinne Village, Peddamudiam Mandal. 6) B.Obula Reddy, S/o B.Obula Reddy, D.No. 26/1/303, Kanneluru Village, Jammalamadugu Mandal. 7) P.Sreenivasulu, S/o P.Lakshmi Narayana, D.No. 27/23, Netaji Nagar, Jammalamadugu Mandal. 8) D.Jayaramudu, S/o D.Narayana, D/No. 26/5/99, Netaji Nagar, Kanneluru, Jammalamadugu Mandal. **- Respondents**

పబ్లిక్ నోటీసు

పై తెలిపిన పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో IP No. 6/2025గా పిటీషన్ను దాఖలు చేసి ఉన్నాడు. గనుక రెస్పాండెంట్స్ మరియు ఇతరులకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తేదీ 18.11.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై వారి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షము సందు తీర్మానించబడును.

వాయిదా తేదీ : 18.11.2025

(బై ఆర్డర్ ఆఫ్ ద కోర్టు)

Sd/- **G.Rajesh Reddy,** B.A, LL.B.,

Advocate, Proddatur.

ఆసుపత్రిలో దాడి ఘటనపై విచారణ

చాపాడు, న్యూస్‌టుడే: ఈ నెల 4న చాపాడు పీహెచ్‌సీలో మండలంలోని ఓ ఏఎన్ఎంపై ఎంఎల్‌హెచ్‌పీ దాడి చేసిన ఘటనపై జిల్లా వైద్యాధికారి నాగరాజు విచారణకు ఆదేశించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి నోడల్, గణాంక, అదనపు మలేరియా అధికారులను మంగళవారం విచారణ చేశారు.

ట్రాక్టర్ దొంగ అరెస్ట్

కాశినాయన, న్యూస్‌టుడే: ఇటీవల సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ట్రాక్టర్‌ను దొంగతనం చేసిన పులి అంజనకుమార్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకన్నారు.



నేడు కమిషనర్‌తో వాక్ విత్ ఈనాడు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు బుధవారం తొమ్మిదో వార్డులో పర్యటించనున్నారు. వార్డు సచివాలయ పరిధిలోని గుంతబజారు, బలిజసంఘం కల్యాణ మండపం, స్వామి వివేకానంద హైస్కూలు వీధి, శివాలయం వీధుల్లో ఆయన పర్యటిస్తారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు రావచ్చు.

బుధవారం 12-11-2025 ఉదయం 07.00 గంటల నుంచి 09.00 గంటల వరకు

పంచాయతీ కార్యదర్శికి తాఖీదు

కమలాపురం: చదిపిరాళ్లలో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొనకున్నా.. పాల్గొన్నట్లు తప్పుడు ఫొటోలు నమోదు చేయడంతో గుర్తించిన డీపీవో రాజ్యలక్ష్మి పంచాయతీ కార్యదర్శి పెంచలయ్యకు షోకాజ్ నోటీసులు మంగళవారం జారీ చేసినట్లు ఎంపీడీవో గోపీనాథ్ తెలిపారు. ఎందుకు ఇలా చేశారో సంజాయిషీ ఇవ్వాలని అందులో సూచించినట్లు వివరించారు.

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

16న తొగట వీర క్షత్రియుల కార్తీక వన భోజనాలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఈ నెల 16న రాజంపేట రోడ్డులోని మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర శాఖ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరసింహారావు తెలిపారు. కడపలోని వారి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు.. చిన్నారులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు.

సమావేశమైన తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న సీడీపీవో శ్రీలత

కమలాపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసినా.. ప్రోత్సహించినా రెండేళ్ల పాటు జైలు శిక్ష పడుతుందని సీడీపీవో శ్రీలత అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం బాల్య వివాహాల నివారణ.. బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో ప్రతి వెయ్యి మంది బాలురకు 918 మంది అమ్మాయిలులే ఉన్నారని.. దీనికి కారణం గర్భంలోనే ఆడపిల్లలను చంపేయించడమేనన్నారు. ఎంఈవో సుభాషిణి, వెలుగు ఏపీఎం గంగాధర్, న్యాయవాది ఉమ, వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

వేంపల్లె: బాలికల భవితే దేశ భవిష్యత్తు అని సీడీపీవో సునీత అన్నారు. స్థానిక పక్కీరుపల్లెలో మంగళవారం బాలికే భవిష్యత్తు అనే కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రహంతుల్లా ఖాన్, ఎంఈవో వెంకట్రామిరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. ప్రాణాంతకం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలో రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో వాహనదారుల సౌకర్యార్థం రోడ్డు మధ్యలో ఇనుప చువ్వలతో డివైడర్లను ఏర్పాటు చేశారు. ఈ డివైడర్లు సంధ్యా కూడలి నుంచి హిమాలయ ఆసుపత్రి వరకు ఉన్నాయి. డివైడర్లకు వివిధ రకాల కేబుల్ తీగలు తగిలించారు. అవి ప్రస్తుతం ప్రమాదకరంగా మారాయి. కేబుల్ తీగలే అయినా పొరపాటున అవి వాహనదారులకు తగిలితే ప్రాణాంతకమే.

■ గతంలో పీఎస్ కార్యాలయం ఎదుట రోడ్డు మధ్యలో ఇలాగే వాహనదారుడికి కేబుల్ తీగ తగిలి కిందపడి ప్రాణాలు కోల్పోయారు. కేబుల్ తీగలు వైర్లు సైతం వాహనదారులకు తగులుతున్నాయి. పగటి వేళలో స్పష్టంగా కనిపిస్తాయి. రాత్రి వేళల్లో కనిపించవు.. వాహనదారులు తెలియక కేబుళ్ల వద్దకు వెళ్తే అవి తగిలి కిందపడతారు. డివైడర్లు తగిలించే వారు కాస్త ఎవరికీ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి కానీ ఇలా అడ్డదిడ్డంగా తగిలించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

■ రోడ్డు మధ్యలో ఉన్న ఇనుప డివైడర్లు సైతం దెబ్బతిన్నాయి. కడ్డీలు వాహనదారులకు అడ్డంగా ఉన్నాయి. కడ్డీలను గుర్తించలేని వాహనదారులు వాటిని ఢీకొడితే ప్రమాదానికి గురయ్యే ప్రమాదం ఉంది. పైగా రైల్వేస్టేషన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. నగరపాలక అధికారులు స్పందించి దెబ్బతిన్న డివైడర్లకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా డివైడర్లకు కట్టిన వివిధ రకాల తీగలు

ప్రమాదకరంగా ఇనుప డివైడర్లకు వేలాడుతున్న ఇనుప చువ్వలు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి వినతుల వెల్లువ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు ప్రజా సంఘాలు, తెదేపా నేతలు మంత్రి సవితకు వినతి పత్రాలు అందించారు. దివ్యాంగులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సదరం ధ్రువీకరణ పత్రాల్లో అర్హులకు అన్యాయం జరుగుతోందన్నారు. ● కడప నగరంలోని కొందరు తెదేపా కార్యకర్తలకు తీరని అన్యాయం చేస్తున్నారని దీనిపై ఆరా తీసి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు తెదేపా నాయకులు వినతి పత్రం అందించారు. ● మంజూరైన బీసీ రుణాలకు తక్షణమే రాయితీ విడుదల చేసేలా చూడాలని కోరుతూ బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసు నేతృత్వంలోని పలువురు నాయకులు మంత్రికి వినతి పత్రం అందించారు. జిల్లాలో బీసీలు రుణాల రాయితీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ● ఎస్సీలకు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి వినతి పత్రం అందించింది. దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి కల్పించేలా చూడాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మునెయ్య కోరారు.

మంత్రి సవితకు వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఉద్యోగోన్నతుల ఉత్తర్వులివ్వాలి

కడప విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యలో ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ పూర్తయిన బోధనేతర సిబ్బందికి అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కడప నగరంలోని ఆర్జేడీ కార్యాలయంలో మంగళవారం ఏవో రూపలనాయక్‌కు చిత్తూరు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనేతర సిబ్బంది సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఏవోను కలిసిన వారిలో సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి, మాధవ్‌రావు, మనోజ్‌రెడ్డి, సుబ్రమణ్యం, భరత్‌కుమార్‌రెడ్డి, యోగేంద్ర తదితరులున్నారు.

పోలీసుల పల్లె నిద్ర తప్పనిసరి

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

వేంపల్లె, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. వేంపల్లె పోలీసు స్టేషన్‌ను మంగళవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన పోలీసులతో మాట్లాడారు. గ్రామాల్లో పల్లెనిద్ర చేయడంతో పాటు తరచూ గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు.

నూతన ఒరవడి సృష్టించాలి

పులివెందుల, న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయంలో కొత్త ఒరవడి సృష్టించాలని వ్యవసాయాధికారి చెన్నారెడ్డి కోరారు. పులివెందుల మండలం పెద్దరంగాపురంలో మంగళవారం రైతులకు సంబంధించిన వ్యవసాయ పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎఫ్‌పీవో కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు.

అన్నా క్యాంటీన్‌లను పరిశీలించిన కమిషనర్

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: భోజన తయారీలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. నగరంలోని మార్కెట్ యార్డు వద్ద ఉన్న అన్న క్యాంటీన్, పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌లను మంగళవారం ఆయన పరిశీలించారు. రుచికరమైన ఆహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో రమేష్, శానిటరీ అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి

ధరల సూచిక.. నిర్లక్ష్యానికి ప్రతీక

నగరంలోని రైతు బజారులో ధరల పట్టిక నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. వినియోగదారులు బయట నుంచి లోపలికి ప్రవేశించేటప్పుడు కూరగాయల ధరలు కనిపించేలా ప్రధాన ద్వారం వద్ద గతంలో ఏర్పాటు చేసినా కాల క్రమేణా దాని నిర్వహణను గాలికొదిలేశారు. ఇటీవల రైతుబజారు సీఈవో రైతుబజారు పరిశీలనకు వచ్చిన సందర్భంలో హడావుడిగా తయారు చేసి ఆ ఒక్క రోజు ప్రదర్శనగా పెట్టారు. ఆ తరువాత పని చేయడం లేదు. మార్కెటింగ్ అధికారులు చొరవ తీసుకుని వినియోగంలోకి తీసుకు రావాలని వినియోగదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కడప గ్రామీణ**

రహదారి పక్కనే పొంచి ఉన్న ప్రమాదం

కడప శివారులోని ఆలంఖాన్‌పల్లె జాతీయ రహదారి పక్కనే మురుగు కాలువ ప్రమాదకరంగా మారింది. కాలువ పక్కన ఎలాంటి మోరీ నిర్మించలేదు. దీంతో వాహనదారులు అదుపు తప్పితే నేరుగా మురుగు కాలువలో పడే అవకాశం ఉంది. జాతీయ రహదారి కావడంతో నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువ వద్ద రక్షణ గోడ నిర్మిస్తే ప్రమాదాలను కట్టడి చేయొచ్చు. **- న్యూస్‌టుడే, చిన్నచౌకు (కడప)**

ఆసుపత్రికి వెళ్లాలంటే అడుసు తొక్కాల్సిందే!

నగరంలోని పాత రిమ్స్ ఆవరణలో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నేటికీ గుంతల్లో నీరు నిలవడంతో ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాత రిమ్స్ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం, ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, విద్యుత్తు ఉపకేంద్రం, బీసీ భవన్‌లు ఉన్నాయి. వీటి వద్దకు వెళ్లాలంటే మార్గ మధ్యలోని గుంతలు, వాననీటిని దాటుకుని వెళ్లాల్సిన వస్తోందని నగరవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అరవిందనగర్ (కడప)**

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. 11 ఏళ్ల పాటు విద్యాశాఖామంత్రిగా పని చేశారని తెలిపారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య

కడప విద్య: కడప నగరంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో మౌలానా జయంతి వేడుకలు నిర్వహించారు. వివిధ పోటీల్లో సత్తా చాటిన విజేతలకు కడప నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి

చెన్నూరు, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులంతా కృషి చేయాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మంగళవారం జిల్లా స్థాయిలోని ఎంపీడీవో, ఈవోపీఆర్డీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర ఉత్తమ పంచాయతీగా చెన్నూరు ఎంపికైన సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యం, ఎస్‌డబ్ల్యూపీసీ నిర్వహణ తీరుపై క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీపీవో రాజ్యలక్ష్మి, డీఎల్‌డీవో శేషయ్య, జిల్లా సమన్వయ అధికారి రమణారెడ్డి, ఎంపీడీవో మహబూబ్‌బీ, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఘనంగా రాహుకాల పూజలు

ప్రత్యేక అలంకరణలో విజయదుర్గాదేవి అమ్మవారు

మారుతీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని బిల్టప్ సమీపంలో వెలసిన విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాల పూజలు ఘనంగా నిర్వహించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి స్వరూపిణీ అయిన విజయదుర్గాదేవి అమ్మవారికి తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

రాహుకాల పూజలు చేస్తున్న మహిళలు

విత్తనశుద్ధితో తెగుళ్లు దూరం

కమలాపురం, న్యూస్‌టుడే: శనగ పంట వేసే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని ఏవో సరస్వతి అన్నారు. మండలంలోని పందిళ్లపల్లె, ఎర్రగుడిపాడు గ్రామాల్లో మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. అందుబాటులో జిప్సం ఉందని కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు.

వైకాపా ర్యాలీ నేడు

కమలాపురం, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని గ్రామ చావిడి నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు నరేన్ రామాంజులరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వైకాపా ప్రజాఉద్యమ ర్యాలీకి సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-45, క్యాబేజి-25, క్యారెట్-78, బీన్స్-50, బీట్‌రూట్-55, కీర-35, దోస-40, దొండకాయలు-58, ముల్లంగి-50, అల్లం-60, 80, కాలీఫ్లవర్-55, క్యాప్సికం-70, టమాట-18, 20, మిరపకాయలు 40, వంకాయలు-50, బెండకాయలు-35, బీర-50, కాకర- 50, మటిక్కాయ-50, చిక్కుడు-50, అలసందకాయలు-50, అనపకాయలు-60, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఒత్తిడికి గురి చేయడం తగదు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటి గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, వీరపోగు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఈవో కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలల యాజమాన్యాలు వసతి గృహం నిర్వహిస్తున్నారని.. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర అధ్యక్షుడు జాల సుమంత్, నగర ఉపాధ్యక్షుడు నవీన్, నాయకులు పాల్గొన్నారు.

పేదలు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల, న్యూస్‌టుడే: నివాస గృహాలు లేని నిరుపేదలు అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని పులివెందుల నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బీటెక్ రవి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పలువురు మహిళలు, పేదలు ఆయన వద్దకు నివాస గృహాలు మంజూరు చేయించాలని కోరారు. నివాస గృహాలకు సంబంధించి వెబ్‌సైట్ ప్రారంభమైందని.. సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఆర్జేడీ శామ్యూల్‌ను కలిసిన ఎస్టీయూ నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కడప నగరంలోని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) కార్యాలయంలో ఆర్జేడీ శామ్యూల్‌ను కలిసి ఎస్టీయూ నాయకులు విన్నవించారు. నూతనంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు ఆర్జేడీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెలలో బదిలీలు జరిగినా జిల్లాలో ఇంకా 179 మంది ఉపాధ్యాయులు రిలీవర్లు లేక ఎక్కడికక్కడ ఆగిపోయారన్నారు.

నిబద్ధత గల వారికే ఉత్తమ పురస్కారాలు

పులివెందుల, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకిత భావం, నిబద్ధతతో వ్యవహరిస్తే ఉత్తమ సేవలకు పురస్కారాలు అందుతాయని ఎంఈవో రామానాయుడు అన్నారు. పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎన్నికైన షాహీన్ అనే ఉపాధ్యాయురాలిని సన్మానించారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంఈవో రామానాయుడు, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైల్వే గేటును ఢీకొన్న పాల వ్యాన్

కమలాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వే గేట్‌ను మంగళవారం సాయంత్రం ఓ పాల వ్యాను ఢీకొట్టడంతో అది మరమ్మత్తులకు గురై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రత్యామ్నాయ మార్గం లేక పోవడంతో ఇరు వైపులా వాహనాల రాకపోకలు స్తంభించాయి. విషయం తెలుసుకున్న పోలీసులు, రైల్వే సిబ్బంది అక్కడికి మరమ్మతులు చేయించడంతో అర గంట తరువాత యథావిధిగా రాకపోకలు సాగాయి.

వ్యవసాయ మోటార్ల తీగలు చోరీ

లింగాల, న్యూస్‌టుడే: మండలంలోని మురారిచింతల, దిగువపల్లి గ్రామాల్లోని వ్యవసాయ పంటల పొలాలకు సాగునీరందిస్తున్న మోటార్లకు కరెంటు సరఫరా చేయడానికి ఏర్పాటు చేసిన కేబుల్ తీగలను దొంగలు కత్తిరించి సోమవారం రాత్రి తీసుకెళ్లారు. ఈ రెండు గ్రామాల్లో 35 మందికి చెందిన వైర్లు చోరీకి గురయ్యాయి. పంటలకు నీటి తడులు ఇవ్వడానికి పొలాల వద్దకెళ్లిన అన్నదాతలు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నూరు, న్యూస్‌టుడే: కడప-కర్నూలు జాతీయ రహదారిలో సోమవారం లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. బెస్త కాలనీకి చెందిన వెంకటయ్య (50) అనారోగ్యం కారణంగా సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా.. మైదుకూరు వైపు వెళ్తున్న లారీ వెనుక వైపు ఢీ కొట్టింది. స్థానికులు రిమ్స్‌కు తరలించారు.

ఆర్టీసీ ఉద్యోగులను ఆదుకోండి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కడప ఆర్టీసీ ఎన్ఎంయూ డిపో కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు కడప ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ కార్యాలయంలో ఛైర్మన్ పూల నాగరాజుకు మంగళవారం ఎన్ఎంయూ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గతంలో పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎన్ఎంయూ డిపో అధ్యక్షుడు జయరాం పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, GURRAMKONDA SIVA NARAYANA, S/o G.Krishnaiah, R/t D.No.3/60, Temple Street, Vontimitta, Y.S.R. Kadapa Dist., AP - 516152, Passport No.G3817678, declare that I have changed my name from GURRAMKONDU SIVA NARAYANA (Old Name) to GURRAMKONDA SIVA NARAYANA (New Name). Henceforth, I shall be known as GURRAMKONDA SIVA NARAYANA for all purposes.

ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయండి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, ఇతర నాయకులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: భవననిర్మాణ కార్మికుల కూలీల రేట్లను జనవరి నుంచి పెంచనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ బాదుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా గౌరవాధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని జిల్లా సమితి ఆధ్వర్యంలో నవంబరు 30 న పాత రిమ్స్‌లో రాయలసీమ నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, మల్లేష్, బ్రహ్మయ్య, నరసన్నగౌడ్, కష్టప్ప, నరసమ్మ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని ఎంఈవో లావణ్య, ఎంఈవో-2 వల్లూరు బ్రహ్మయ్య పేర్కొన్నారు. మండలంలోని సీతాపురం, సాలాబాదు మెయిన్, ఎస్సీ కాలనీలో బడులను వారు మంగళవారం తనిఖీ చేశారు. సీతాపురంలో మన బడి-నాడు-నేడులో చేపట్టిన పనులన్నీ అసంపూర్తిగా ఉన్నాయని గుర్తించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆరా తీశారు.

అగమ్యగోచరంగా బీఈడీ కళాశాలల వ్యవస్థ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యావ్యవస్థ సక్రమంగా లేదని.. అంతా అవినీతిమయంగా మారిందని భాజపా జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. కడప ఎన్జీవో కాలనీలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు.. జిల్లాలోని కొన్ని బీఈడీ కళాశాలలపై పలు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఓ కళాశాల గురించి సమాచారహక్కు చట్టం ద్వారా వివరాలు కావాలని కోరగా.. స్థానిక అధికారులు సమాచారం ఇవ్వలేమని చెప్పడంతో అనుమానాలకు తావిస్తోందన్నారు. బీఈడీ కళాశాలలన్నీ ఒక మాఫియాలా మారాయని ఆరోపించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌నాయుడు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్‌కుమార్ ఉన్నారు.



(c) eenadu